



జ్ఞాన యోగం


విచారణ

వేద భూగోళము-2









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

అస్మద్గురు పంచబ్రహ్మలు



పరమహంస బ్రహ్మ
శ్రీ సచ్చిదానంద
యోగీంద్ర స్వాములు.




వేదబ్రహ్మ
శ్రీ లూటిమర్రు క
(అగ్నిహోత్రి యోగీంద్ర



పరబ్రహ్మ శ్రీ జగద్గురు ఆదిశంకర
భగవత్పాదాచార్యులు.



జ్ఞానబ్రహ్మ
మిక్కిల్లి గరిమెళ్ల వెంకటనృసింహశాస్త్రి
యోగీంద్రులు.



కర్మబ్రహ్మ
శ్రీ తెలికోట గుండు వెంకటప్పశా

ము ఖ్య సూ చ న.

ఇందులోఁ జిత్రపటములగురించిన విశేష విషయములుగలచోట వివరణములు జతపరచఁబడినను మధ్యలో సందర్భానుసార విషయాదులీచిత్రపటములకు సంబంధించిన విషయాదులందుఁగూడఁ జూడవలెను.

ఒకపుడు శాస్త్రతంత్ర పురాణభేదములతోఁ గొందరికిఁ గొన్నివిషయాదులం దీచిత్రపటములు భిన్నములుగాఁ దోఁచవచ్చును. సర్వులకు సమానార్థభావములకుసరిగాఁ గుదురుట దుర్లభము. అయినను దీర్ఘాలోచనతోఁ గొంతవరకైనన ట్లున్నదా యని యాలోచించి తుదకుకుదరకపోయినచోఁ దమకుఁదోఁచిన సర్వసమంజసాభిప్రాయము లొసంగినచో లోకోపకారమగును. కాని వృథా వివాదాక్షేపణల కవకాశ మియ్యకుందురని ప్రార్థన. నూతనములో నొకరు ప్రారంభించిన దానినిఁ జూచినవెనుక సర్వులకు సవరణలుదోఁచుట సహజము. అందుచేత విజ్ఞానాభివృద్ధినిఁ గోరి లోకోపకారమార్గదర్శకులగుదురనిప్రార్థన.

గ్రంథాపేక్షకుల తీవ్రమగు వొత్తడిచేతను నాకునువీలులేని అసందర్భముల చేతను గ్రంథములో తప్పొప్పులనుజూచి సవరణచేసి పట్టికవేయనందుకు క్షమించి సమన్వయముచేసుకొందురనిప్రార్థప

కాగితమువెల లతిశయించినవి. చిత్రపటముల బ్లాకులకును మరికొన్ని విషయములకును ఖర్చులెక్కువగుటచేతను గ్రంథబాహుళ్యముచేతను గ్రంథమూల్యమధికమైనది. గ్రంథస్థవిషయాదరాభిమానులగుదురనిప్రార్థన.

గ్రంథప్రశస్త్య మెటులుండునోయని యైదువందల ప్రతులుమాత్రమే ప్రారంభములో ముద్రించితిని. గ్రంథపోషకుల కొకప్రతి నుచితముగాఁబంపగాఁ గొద్దిప్రతులుమాత్రమే మిగులును. అందులోమరల పండితులకు నాప్తులకుగూడ కొన్నిప్రతులుపోవును. అందుచేత మిగతప్రతులకు మాత్రమే విక్రయమునకు వంపవీలగును. ముద్రణాదిఖర్చుల మొత్తములో పోషకులనుండివచ్చిన ధనములో బుస్తకముల విక్రయమొత్తముతోగా మిగిలినదానిని మరల ముందు ముద్రణకై వినియోగింతును. ఇప్పటికి మొదటిభాగప్రతులు లేవు. అనేకులపేక్షించుచున్నారు.

ఇంకను మూడవభాగమును ముద్రించవలసిన విషయాములనేకములున్నవి. వార్ధక్యముచేతను, ఇతరసహాకారములు తక్కువగుటచేతను ద్రవ్యము ప్రధానమగుట చేతను నెటులముద్రణమగునోయని యాలోచనలోనున్నది. శ్రీ ఈశ్వరానుగ్రహమెటులున్నదో తెలియదు.

ఇట్లు,

శు భ్రి వే టి తి పా జ్యో శ్యు లు.

ఆధ్యాత్మిక విషయసూచిక.

3. శింశుమార చిత్రపట వివరము

—o—

ఓం శ్రీః

॥ श्री गुरुचरणं ॥

శ్రీపరదేవతాయైనమః

వేదభూగోళము

రెండవభాగము

భూతాదిబ్రహ్మాండ భువనకోశ విన్యాసము

ఆధ్యాత్మికము,

ప్రార్థన

శ్లో॥ యస్మాజ్జాతం జగత్సర్వం యస్మిన్నేవ ప్రలీయతే।
యేనేదం ధార్యతేచైవ తస్మై జ్ఞానాత్మనేనమః॥

తా॥ ఎవనివలన నీజగమంతయు నుత్పత్తియైనదో, ఈజగమంతయు నెవనిచేత ధరింపబడి స్థితినందుచు నున్నదో, మరల ఎవనియందు లీనమగునో, (శాంతినిపొందునో) అట్టిజ్ఞానస్వరూపుఁడగు పరమాత్మను నమస్కరించుచున్నాను.

విశేషసూచన:- సృష్టిస్థితిలయాదులు ఒక్కనియందే యున్నవను విషయము స్పష్టము. ఇతనిని విడిచి బొత్తిగా నేమియును లేదు. అప్పటికిటుచూచినను అతఁడు సంపూర్ణుఁడుగానే యున్నాఁడనుట స్పష్టము. అతనికిఁబ్రత్యేకించి యేమియును లేదు. ఇట్టివిషయమును స్పష్టముగా దెలియుటకే జ్ఞానమత్యావశ్యకము. జ్ఞానముతోనే సంపూర్ణత్వము గలుగుచున్నది. జ్ఞానముతప్ప మరేదానితోను దెలియలేము. అందుచేత జ్ఞానమే ప్రధానస్వరూపమని "తస్మైజ్ఞానాత్మనేనమః"అని స్పష్టముగ వ్రాయఁబడియున్నది. అజ్ఞానముతో భిన్నత్వమును బ్రత్యేకతయు, అధ్యారోపాపవాదములును గలుగును. ఆదిలో నొకటిపూర్ణముగ నుండినందుచేతనే మరల మధ్యలో భిన్నములకవకాశము గలుగును.

ఇందులో మరొకవిశేషము. "యస్మాజ్జాతం జగత్సర్వం"అని యున్నది.

అజ్ఞానమునకును, భిన్నములకును, సృష్టిస్థితిలయాదులకును స్వతంత్రతాశక్తిబాత్రిగా లేదు. అయితే ఆత్మకుమాత్రము సృష్ట్యాది శక్తులున్నవాయని ప్రశ్నించిన అది బాత్రిగ అసంభవమే. ఆత్మకే పైశ్లోకమునందు సృష్ట్యాదిగుణములుగలవని చెప్పిన వారనిన నది సంపూర్ణాత్మకుఁగాని, ఆత్మస్వరూపత్వమునుబొందిన వారివిషయమైన ప్రశంసగాదు. ఆత్మను బొందఁదలఁచినజ్ఞానులు ఆత్మవిషయ విమర్శనతో నాలోచించిన "అప్రాప్యమనసాసహ, అవాఙ్మానసగోచరమ్, అరూపమవ్యయం, అచలం, భూమ" యిత్యాదిలక్షణములున్న ఆత్మస్వరూపమునకు నివేవియు సంబంధించినవి కావని తెలియును. ముముక్షువునకు జ్ఞానోదయము గలిగినపుడు సృష్టిస్థితిలయాదులమూలమును దెలిసి ఆత్మయొక్క సంపూర్ణజ్ఞానముగలిగి "ఆత్మసన్నిధితోగలిగిన" వని ఆత్మజ్ఞానముతోఁ దెలిసినవారలు వచించిన స్తుతివాక్యములు. ఆదిత్యప్రకాశముతో సర్వచరాచరవస్తువులకుఁ బ్రకాశముగలిగించిన విధానమువలెఁ గలుగునని జ్ఞానులు వచించిరని (భావము) తెలియును. అజ్ఞానులు వస్తువులకే స్వప్రకాశమున్నదనెదరు. ఆత్మజ్ఞానస్వరూపుఁడు, జ్ఞానైకగమ్యుఁడుగాన ఉభయమునకు, జ్ఞానప్రకాశమే పరమావధియై ముఖ్యముగ నున్నందుచేత "తస్మైజ్ఞానాత్మనేనమః"అని నమస్కారమును అట్టిజ్ఞానప్రధానాత్మకే చేసినవారైరి.

లేక మరొకఅర్థముగఁ దలంచవచ్చును. "యస్మాజ్జాతం"అనుటచేతను దేనివల్లజగత్తు సృష్టిస్థితిలయాదులతో నున్నదోఅని అనవచ్చును. అప్పటికి మూలప్రకృతికే అన్వయము. అట్టిమూలప్రకృతియుజడమే. జడమున కీగుణములెట్లుగలిగినవనిన ప్రకృతిఆత్మలో నొకఅంశముగ నున్నందుచేత ఆత్మప్రకాశముతోఁగలిగినదనితేలును. అందువలన నమస్కారము (అంశియగు) ఆత్మకేయనికూడ తెలియవలెను. ఆత్మసర్వాధారము. సర్వాధిష్ఠానము. సృష్టిస్థితిలయాదులందు ఆత్మ అంతర్గతముగా నున్నందుచేత ఏనాటికైనను ఆత్మకే పూర్ణత్వ ప్రధానత్వములుగలుగును. ఆత్మఅంతర్గతముగ నున్నందుచేతనే జడాదులకుఁగూడ స్వప్రకాశత్వము సామాన్యజ్ఞానముగనున్నది. మరల శుద్ధసంపూర్ణజ్ఞానమునకును స్వరూపమునకు నవకాశకారణములు నున్నవి. ఆత్మప్రధానముతోనైనను, ప్రకృతిప్రధానముతోనైనను ఆదిలో వచించి తుదకు ఆత్మప్రధానమునకే నమస్కారముచెప్పినను నొకటేయగును. విపరీతమేమియును లేదు.

శ్రీభాగవతములో గజేంద్రమోక్షములో శ్రీపోతనమహర్షి పరమభాగవతోత్తముఁడు దీనిననుసరించియే యీపద్యమువ్రాసెను.

అష్టమస్కంధము 23.

ఉ॥ ఎవ్వనిచే జనించు, జగమెవ్వనిలోపలనుండు, లీనమై
యెవ్వనియందుఁ డిందు, పరమేశ్వరుఁ డెవ్వఁడు, మూలకారణం
బెవ్వఁ, డనాదిమధ్యలయుఁ డెవ్వఁడు, సర్వముఁ దానయైన వాఁ
డెవ్వఁడు, వాని, నాత్మభవు, నీశ్వరు నే శరణంబు వేఁడెదన్॥

క॥ ఒకపరిజగముల వెలినిడి
యొకపరిలోపలికిఁ గొనుచు నుభయముదానై
సకలార్థసాక్షియగు న
య్యకలంకుని నాత్మమయుని నర్థింతుమదిన్. ౨౮

క॥ లోకంబులులోకేశులు,
లోకస్థులుఁ దెగినఁదుదినలోకంబగు పెం
జీఁకటి కవ్వలనెవ్వం
డేకాకృతి వెలుఁగునతని నే సేవింతున్। ౨౯

మనకు ప్రకృతిలో నజ్ఞానదశలో ప్రకృతివిస్తారావరణములుగ భిన్నములై యగపడుచున్నదే కాని జ్ఞానమునకు నెంతమాత్రము నగపడజాలదు. జ్ఞానులు జ్ఞానముతో ఆత్మప్రధాన సంపూర్ణభావముతో నున్నవారలగుటచేత వారికి సర్వదా సర్వత్ర ఆత్మప్రధానమైయుండగలదు.

శ్లో॥ యంబ్రహ్మావరుణేంద్రరుద్ర మరుతః స్తున్వంతి దివ్యైః స్తవై
ర్వేదైస్సాంగ పదక్రమోపనిషదైర్గాయంతి యం సామగాః।
ధ్యానావస్థిత తద్గతేనమనసా పశ్యంతియం యోగినో।
యస్యాంతం నవిదు స్సురాసురగణాః దేవాయతస్మైనమః॥

ఈశ్లోకము బ్రహ్మాండమునకు సంబంధించినదైనందుచేత ఈ బ్రహ్మాండమునకు మూలకారణ మాధిదైవతమగు బ్రహ్మ వరుణేంద్ర, మరుత్తులు, సామగాయకులు, యోగులు, సర్వదా కేవల దివ్యస్తవ వేదగాన షడంగోపనిషత్తులచేతను, పరమధ్యానయోగముతో అద్వితీయముతో తమమనస్సులయందు తదాకారచిత్తవృత్తితో నుండినపుడుమాత్రమే చూడగలిగిరేగాని లేకున్న పరమాత్మయొక్క ఆద్యంతమును దేవతలుగాని దానవులుకాని మరెవ్వరైనకేమి తదితర వేద విరుద్ధభావములతో నెన్నటికి జూడజాలరు. అంతదనుక నేల? శ్రోత్రియులైన వారలు కూడ ప్రసన్న చిత్తవృత్తులుకాకున్నపుడు చూడఁజాలరు. పొందఁజాలరు. ఇందుకు

శ్రీభాగవతములోని బ్రహ్మనారద సంవాదము తార్కాణము.

ఈ బ్రహ్మాండమునలో నొకవిశేషమున్నది. ప్రయత్నపూర్వకముగ సర్వమునుద్యజించి తదేకనిష్ఠతో శుద్ధజ్ఞానముతోఁగాని పరమాత్మను జూడజాలరు. పొందజాలరని తీర్మానము.

ఈబ్రహ్మాండములో మధ్యవికల్పములు, విక్షేపముల కవకాశకారణములు ద్వంద్వవిధానముతోనున్నవి. ఈ బ్రహ్మాండాతీతము నీ ఆవరణ విక్షేపాదులు వికల్పాదులులేని కేవలశుద్ధజ్ఞాన వైరాగ్యులకెక్కువగా అవకాశములున్నవని స్పష్టము. ఇటులనే క్రిందినుండి క్రమక్రమముగాఁ గేవల శుద్ధసాత్వికాంశమునకే ప్రబలత గలిగినఁగాని ఆత్మస్వరూపత్వము ఏకత్వము, పూర్ణత్వము సిద్ధింపజాలదు. మనమెంతమాత్రములో గేవలము తమస్సులో శుద్ధతమోగుణావరణముతో నున్నామనునది ఎవరికి వారే ఆలోచించవలెఁగాని వివాదముతోఁబనిలేదు. శుభేచ్ఛగలిగిననాటికైన నీవిధానము తెలియకమానదు. సృష్టిక్రమముతోఁ బరంపరలుగా నింతదూరము రాఁగలిగితిమి· మరల నికెంతదూరమువరకు పోఁగలుగుచున్నామో మనకేమాత్రము తెలియదు. మనకుఁదెలిసినది ప్రళయమువరకు బోఁగలుగుదుమనుట స్పష్టముఁగాని స్వస్వరూపాత్మవరకుఁబోఁగలవారలగుదుమా అను విషయము మాత్రము ప్రకృతకాలస్థితిలో సందేహమే. ప్రళయమును బొందుటమాత్రము తప్పదు. ఈలాగున మనకుఁబరలోకాదులగు పుణ్యభూమిలో నున్నవారలకు సహితము కేవల శుద్ధజ్ఞాన వైరాగ్యాదులతోనున్నగాని స్వస్వరూపానుసంధానముకానేరదు. పుణ్యరాశిఫలముతో ఉత్తమలోకప్రాప్తిగలిగి మనకంటె దీర్ఘాయువుతో మనకంటె నధిక సుఖానందము పరిమితికిలోనై,యున్నవాటిఁమాత్రమే పొందియున్నారేగాని శాశ్వతముగానున్నదానిని మాత్రము పొందలేరు. దీనినిఁజూడ, మనమీలోకములోఁ బుణ్యకర్మలతో స్వర్గలోకాదుల ననుభవించి మరల పుణ్యక్షయముతో నీలోకమునకే మరలివచ్చెదమేకాని తదుపరి బ్రహ్మలోకాదులనుగూడ బొందనేరము. ఇందుకుఁ బ్రమాణము గీతలో "క్షీణేపుణ్యేమర్త్యలోకంవిశంతి" పుణ్యకర్మలతోనే చాలననిచో నీవిధఫలమునే పొందగలుగుదుమేగాని దీనికిఁబైనున్న బ్రహ్మలోకాదులను వీటికతీతమగు ఆత్మనుబొందలేము. దీనిమార్గమే ధూమాదిమార్గము. కేవల పుణ్యకర్మలను నిష్కామముగఁజేసి యీకర్మలనాత్మసంయోగముతో ఈశ్వరార్పణబుద్ధితోఁ జేసినవారలు అర్చిరాదిమార్గముద్వారా ధ్రువమండలమును భేదించుకొని ఆవల బ్రహ్మలోకాదులగు ఉభయమధ్యస్థ మహర్లోకము, ఆవల జన, తప, స్సత్యలోకా

దులను బొందగలరు. దీనికిఁ బైన సదాశివ స్వరూపమగు తత్త్వము, స్వరాట్టు మార్గముతో ఈశ్వరుఁడుగా నున్నాఁడుగాన అతనిప్రీతికొఱకై ఈశ్వరార్పణ బుద్ధితోఁ జేసినచో స్వస్వరూపముఁ బడు దారివిడుచును. అందులకే ఈశ్వరార్పణ బుద్ధితోఁ జేయవలెను. సంధులు మూడున్నవి. ఒకటిధ్రువమండలము. ఇదే సూర్యమండలము. తేజోలోకము. రెండవది బ్రహ్మలోకమగు సత్యలోకము. ఇదివాయుసంబంధము. మూడవది సదాశివమగు స్వరాట్టుసంబంధము. ఇది ఆకాశతత్వము. ఈమూటితో సర్వాతీతము. సదాశివతత్త్వముతో శక్త్యైక్యమగును. ఇదేప్రకృతికి అధిష్ఠానము. ప్రకృతిఅధిష్ఠానమగుటచే సర్వములీనమగు" "తస్యప్రకృతి లీనస్యయః పరస్సమహేశ్వరః"అని ఉపనిషద్వాక్యము. తుదకు సదాశివమగు ఆత్మయేమిగులును. ఈలాగున విమర్శించినకొలది యుండును.

శ్లో॥ యైరిమే గురుభిఃపూర్వం పదవాక్యప్రమాణతః।
వ్యాఖ్యాతాస్సర్వ వేదాంతాస్తాన్నిత్యం ప్రణతోస్మ్యహమ్।

ఈసర్వవేదాంతోపనిషత్తులను వివేకపూర్వక పదవాక్య ప్రమాణపూర్వక విస్తృతవ్యాఖ్యానముల నెవరొనర్చిరో అట్టిపరంపర గురువులనుగూర్చి నేనల్లప్పుడను నమస్కరించుచున్నాను.

విశేషార్థము. శ్రీగురుశబ్దము సర్వాతీతాత్మకేఅన్వయముగాని మఱిదేనికినిగాదు. ప్రత్యేకించి మిగిలినదే శిష్యత్వము. శిష్యత్వమున్నంతకాలము గురువు మిగిలియే యుండును. శిష్యుఁడే లేనిచో గురువుచ లేఁడు. తుదకు శిష్యుఁడేగురువు, గురువే శిష్యుఁడని శ్రీగురుసాంప్రదాయపద్ధతి. దీనినే జీవేశ్వరైక్యమని, మరొకపద్ధతిగను ప్రకృతి పురుషైక్యమని మరొకపద్ధతిగను సాంప్రదాయభేదములతో నుండునేకాని చివరకు అన్నియునొకటే. ఇట్టిన్యాయము లనేకములున్నవి.

దేవతలకును శ్రీగురువునకును నొకవిశేష తారతమ్యమున్నది. దేవతలు తన్నుస్తుతించి కర్మలనాచరించి పూజించినఁగాని, ఫలమునొసంగరు. శ్రీగురువు లటులకాదు. కరుణాసముద్రులు, శిష్యోద్ధారకులు, మహోపరమోపకారులు, అజ్ఞానమును నాశనముఁజేయుటలోఁ బరమసమర్థులు. ఇదేవారికిఁ బ్రధానగుణము. దేవత లజ్ఞాననాశనమం దంతటిసహకారులుగారు. సర్వదా సేవలను జేయించుకొనఁ జూతురు. దేవతలకు గుణత్రయాది బాధలున్నవి. శ్రీగురువులు గుణాతీతులు. దేవతలు కాముకులు, శ్రీగురువులు తదతీతులు. నిరంతర తపనోపాయము వెనక

జీవుల నిరంతరము నుద్ధరించు సహజగుణయుక్తులు, శాంతులు, అజ్ఞానమును నాశనమును జేయు సమర్థులు దేవతలతో అజ్ఞాననివృత్తి కాఁజాలదు. దేవతలు సపత్నీకులు, సరాగులు. శ్రీగురువులు అపత్నీకులు విరాగులు. ఇట్టియనేక భేదములు గురుదేవతలకున్నవి. ధన్యునిఁగాఁజేయువారలు తామేవిధముగ గుణాదులతో నుందురో తద్విధముగనే వారిపరివర్తనలుండును. శ్రీగురువులు నిరంతరము జీవులనుద్ధరించుటకై అవతరించి నిష్కామముతో జీవులలోనుండు అజ్ఞానదోషజనిత దుఃఖములను దెలిసి తన్నివారణోపాయ సాధనములనే నిరంతరము జీవులకొరకు పరితపించుచు సాధనలను బోధించి ఆచరింపఁజేయుసమర్థులు. శ్రీప్రశ్నోత్తర రత్నమాలలో "కోగురుః అధిగత తత్త్వశ్శిష్యహితాయోద్య తస్సతతమ్"అని శ్రీఆదిశంకరులు వచించిరి. మొదటి గురువు శ్రీసదాశివుఁడు. తర్వాత శ్రీమహావిష్ణువును, బ్రహ్మయు, తర్వాతఋషులు. తర్వాత అవతారమూర్తులు. అవతారమూర్తులవతరించి తమకార్యము కొనసాగిన తక్షణమే నిరంతరబ్రహ్మచర్యముతోనేయుండి జీవన్ముక్తులగుదురు. వీరలేయధికారములను పదవులను ఆశించరు. ఆశించినచో మరలకాలగుణాది సంబంధములతో నేనాటికైనా పరంపరలప్రాప్తిగా జన్మములు తప్పవని తెలిసినవారలు శ్రీగురువులు. వారికి పదవియుబ్రహ్మము, స్థానమును బ్రహ్మము, రూపము బ్రహ్మము. పరంపరలుగాఁగల శ్రీగురువు సర్వులకును బరమగురువు పరాపరగురువులని తెలియవలెను. భేదములులేవు. సర్వులకు పదమొక్కటే. అందుచేత భేదములులేవు. దేవతలు, లోకనాథులు, లోకాదులను బెంచువారలు పరిమితమగు నాత్మను బొందువారలును సేమియును జేయజాలని యశక్తులు. ఆత్మనువిడచి లోకాదులను బొందదలఁచినవారలందు వీరిశక్తిని బాగుగాఁ బ్రయోగించి వచింతురు. దేవతలనగా బ్రహ్మాండములో నున్నవారనియే తెలియవలెను, ఇది శ్రీమూర్తులకుమాత్ర మన్వయించదు. వీరలు పంచబ్రహ్మలలోఁ జేరినవారలు. సూర్యుఁడుగూడ నీదేవతలలోఁజేరఁడు. ఆత్మస్వరూపమే ఈ బ్రహ్మాండములో తేజోరాశిగా జగదాత్మగా ఆదిత్యుఁడుగా నున్నాఁడు. "సూర్యఆత్మాజగతః" ధ్రువుఁడునంతే. ధ్రువసూర్యులకు భేదములులేవు. శ్రీవిష్ణుపురాణములోఁగల ప్రమాణములు, ద్వితీయాంశ నవమాధ్యాయమున "ధ్రువశ్చ శింశుమారశ్చ ధ్రువేభానుర్వ్యవస్థితః। ౬ ॥ తదాధారం జగచ్చేదం సదేవాసురమానుషం"అని ఈబ్రహ్మాండములో ముఖ్యముగ మనము దెలియవలసినవి, ధ్రువసూర్యులు, మేరువును, బ్రహ్మమును మాత్రమే. తక్కినవాటితో ముముక్షువులకు నిష్ప్రయోజనము.

సర్వవిషయాదులు నీబ్రహ్మాండమునకుఁ జేరినవై బ్రహ్మాండాంతరములో నున్నవి. బ్రహ్మాండమునువిడిచి బాహ్యగ నేమియును లేవు. వినఁబడునవి, కనఁబడునవి, చేయఁబడినవి. చేయఁబడునవన్నియును బ్రహ్మాండములోనివే: ఆవలనతీతములో నేమియును బాహ్యగా లేవు. ఆత్మయొక్కటే అద్వితీయసంపూర్ణముతో నున్నది. ఏమి యుండినను బ్రహ్మాండమును ఆశ్రయించి బ్రహ్మాండములో నుండవలసినదే అని స్పష్టముగాఁ దెలియవలెను.

హరిః ఓం తత్సత్,

ప్రార్థనతోఁ బరమాత్మకేమిసంబంధము.

ప్రార్థనలోఁ ద్రివిధకర్మలున్నవి. ఈత్రివిధకర్మల కతీతకర్మలులేవు. మనస్సునను, వాక్కునను, కాయముతోను జేయఁబడు కర్మలకుఁ ద్రివిధకర్మలని పేరు. కాయముతో స్థూలేంద్రియ కర్మలుగను వాక్కుతో శబ్దోచ్చారణతో జ్ఞానేంద్రియ సూక్ష్మకర్మలుగను అంతఃకరణముతో ధ్యానధారణాదులతోఁ గారణకర్మలుగను జేసిన ద్రివిధకర్మలగును. ఈత్రివిధకర్మల కతీతముగా మనమీదేహముతో మరే విధములుగాఁ దేనిని జేయలేము. ఈవిధముగ మూఁడుకర్మ లేకకాలములో సమష్టిగాఁ జేయునపుడితరేంద్రియాదులన్నియుఁ గ్రమముగా స్వాధీనములై ఏకముఖముకాఁగలవు. ఏకముఖముగాఁ గలుగుటచే ధ్యానయోగాదులగు సాధనలకు ముఖ్యావకాశము కలుగును.

కొందరు నేత్రేంద్రియము ప్రధానముగదా? దానిసంబంధము లేనందువలన ధ్యానయోగాదుల కభ్యంతరమగునని సందేహించవచ్చును. సర్వేంద్రియకారణము మనస్సు. కాన మనస్సే నేత్రేంద్రియము. నేత్రేంద్రియమే మనస్సు. మనస్సు లేకున్న నేయింద్రియము ఏపనినిఁ జేయజాలని జడములే. అన్నియింద్రియములతో సమష్టితోఁ గాయముతోఁ జేసిన కర్మలు స్థూలేంద్రియకర్మలనియు జ్ఞానేంద్రియ సమష్టివల్లనైనవి సూక్ష్మేంద్రియ కర్మలనియుఁ బిలువఁబడును. శబ్దప్రధాన కారణమగు వాగింద్రియముచ్చారణతోఁ బ్రేరితము. సూక్ష్మేంద్రియకర్మలు కర్మేంద్రియములకును జ్ఞానేంద్రియములకు మూలకారణమైన మనస్సుతో స్వరూపధ్యానయోగముతో జింతావిమర్శన నిశ్చయాత్మకకారణత్రివిధములగును. పరంపరగాఁ బరమావధి పరమాత్మను బొందగలిగిన సంబంధము గలుగఁజేయునది ప్రార్థనయగును. ఇవితప్ప మరేసాధనములుగాని ఉపాయములుగాని లేనందునఁ బ్రార్థనతో నీత్రివిధ కర్మల కవకాశము ప్రణాడిగఁ బరమాత్మకుఁ బరమావధి కసంబంధమై స్వరూపప్రాప్తి తప్పక సిద్ధించునని మహర్షులు తామనుభవించి మనకుబోధించినవారలైరి.

బాహ్యభోగాదులకును ద్రివిధకర్మలే ముఖ్యములు. అంతరములో ఆత్మయోగమన నీత్రివిధకర్మలే. ప్రవృత్తితో బాహ్యాదులకు నివృత్తితో ఆత్మయోగమునకు గార్యకారణ భావమున్నది. ప్రార్థన పరమావధిగాఁగల ధ్యానయోగము బాహ్యవ్యవహారాదులకుఁ బ్రవృత్తి లేనిదై నివృత్తికిఁగారణమయిన యీనివృత్తితో స్థూలదేహమునుమరచి సూక్ష్మతైజస దేహమునుబొంది తర్వాత

మనసొక్కటిమాత్రము మిగిలి క్రమముగ స్వరూపధ్యానయోగాదులతోఁ దదాకారవృత్తియగు కారణమున నొకసమయమందు లీనతబొందగాఁ ద్రివిధకర్మల కవకాశములేకయుండును. ఈలాగున స్థిరాభ్యాసముతో దీర్ఘకాల మనుభవముతో షడ్విధసమాధి భూమికలనంది తుదకు శాశ్వతస్వరూపానంద ప్రాప్తిగననగు. కనుక ప్రాప్తినయే ప్రధాన ప్రారంభకార్యము.

"మన ఏవమనుష్యాణాం కారణంబంధమోక్షయోః"

బంధమోక్షములకును మనస్సేముఖ్యకారణము. మనస్సుమిగిలినచో బాహ్యముప్రవృత్తి గలిగి సర్వబంధములకు నీత్రివిధకర్మలు తప్పనివగును. మరల మనోలీనతకు నీత్రివిధకర్మలు మనస్సునకుఁ బరమావధిగాఁగల స్వరూప ధ్యానయోగాదుల సంబంధముతో నివృత్తిమార్గము ననుసంధించి మోక్షదాయకమగును. మనస్సుమిగిలినచో ఉభయకర్మలకుఁ గారణముగానుండును. మనస్సున్నంతకాలము నీత్రివిధకర్మలు త్రివిధదేహములు మిగిలియుండును. సర్వాశ్రయము మనస్సు. మనస్సుతోను ద్రివిధకర్మలతో సర్వకార్యకారణ సంబంధములున్నవి. ప్రవృత్తి నివృత్తి మార్గభేదములతో ఫలభేదములుగ నున్నవి.

నేత్రేంద్రియము బాహ్యనేత్రమేకాని అంతర్నేత్రముగాదు. ఇదిస్థూల నేత్రముగాన స్థూలాదులను మాత్రమే చూడగలదు. ఈస్థూలాదులను మనస్సుతోఁ జేరియుండినచోఁ జూడగలుగునేకాని మనస్సులేనపుడుమాత్రము మీ నేత్రము నిష్ప్రయోజనము. సహజముగ గుడ్డివారున్నారు. వారికిబాహ్యనేత్రములుండవు. అట్టి వారికి మనోనేత్రమే ప్రధానము. కనుక వారు ధ్యానాద్యంతఃకర్మల నాచరింతురు. సందర్భానుసారముగ నేత్రమును సమన్వయము చేయవలెను. చూపు దేనికి సహజముగ సర్వదాయుండి యితరాధారములులేకయే స్వయముగా చూడగలుగునో యదియేనేత్రము. మన నేత్రము బాహ్యములోఁగల సహకారగోళముగాని మూల నేత్రముగాదు.

ఆదిలో నీమనస్సు అగోచరమగు ఆత్మలో నేమియును లేనిదిగానున్నందుచేత అవ్యక్తస్థితికి వచ్చి అవ్యక్తములుగా నున్నవన్నియు వ్యక్తములుకాగా అనంత నామరూపగుణ వికారాదుల నంతను. ఆవరించినదై మరల వెనుకకుఁ గ్రమముగా ఉపసంహారముతో అవ్యక్తస్థితికివచ్చి తానొక్కటే మిగులును. ఈ అవ్యక్తముతో ఆవల వ్యక్తమునకు అవ్యక్తమునకును అతీతముగనున్న ఆత్మను ప్రార్థనతోఁ బొందఁ గలుగును. ఈఅవ్యక్తస్థితికి సంబంధించిన దృష్టాంతము మననిత్యానుభవములోఁగల

సుషుప్తియే. మననిత్యానుభవములో ఁబరమాత్మధ్యానయోగాదులు పూర్తిగా లేనం దుచేత సుషుప్తినుండి మరలవెనుకకు మరలివచ్చుచున్నాము. ఇది సుషుప్తియని తెలుసుకొనునది విజ్ఞాత. విజ్ఞానముదెలిసికొన్నగాని సుషుప్తిని దాటలేము. అందుచేత సుషుప్తిలో మనస్సులీనమయినను స్వప్రకాశజ్ఞానముగాని ఆత్మధ్యానయోగముగాని లేనందున సుషుప్తినుండి పునరావృత్తిగ ఁబ్రపంచవ్యవహారవాసనలతో వెనుకకేవచ్చున్నాము. అందుచేత ముముక్షువులగు సర్వులకును, ధ్యానయోగ మత్యావశ్యకము.

ఈమనస్సు ప్రథమములో ఆవరణయుక్తమైనందుచేత బంధము ను బొందను. ఆవరణము లేకపోవుటే బంధనివృత్తి. మోక్షము. ఈ ఆవరణములు సర్వత్ర బంధమునకును మోక్షమునకును ముఖ్యకారణములు ఈ ఆవరణములు క్రమముగా నొకదానిలో నొకటిగా మరల మరల కాలగుణ భూతాది సంయోగముతో అనంతావరణము లాయెను. ఈ ఆవరణములతో అనంతసృష్టిగా అనేకభేదములు గలిగెను. ఈ ఆవరణములు సర్వత్ర సర్వమునకును ఁబరమాత్మకును సంబంధముగా నుండుటచేత మనప్రార్థనలతో ఁజలనములుగలిగి చిన్నఆవరణము నుండి మహదావరణమునుదాటి తుదకు బ్రహ్మాండములుదాటి విరాట్స్వరూపేశ్వరతత్వములో జేరి ఏకావరణపరమావధి నతిక్రమించి నిరావరణముతో ఆత్మచేరును.

మనకు ప్రథమములో ఁబంచభూతావరణములున్నవి. వీటినే సైన్సుశాస్త్రవేత్తలు అలలని (వైబ్రేషన్సు) యందురు. ఇందుకు దృష్టాంతము మనరేడియోలే చాలును సర్వభూతములకు కారణము వాయువు. వాయువు సర్వభూతములందును జలనముతో నలలయి అంతమువరకు ప్రాకుచునేయుండును అందుచేతనే దూరశ్రవణాదులకును దూరదర్శనములకును అవకాశములున్నవి. ఈవాయువుతో దూరములోనున్న శబ్ద, స్పర్శ,రూప, రస, గంధాదులను గ్రహించఁగలుగుచున్నాము ఈలాగుననే మనప్రార్థన త్రివిధకర్మలతో ఁజలనముతో ఁబృథివ్యాది పంచభూతములుదాటి అవలగల పరమాత్మలోఁజేరును. ఒకఆవరణ అలప్రారంభమైనదనిన అదితుదకు అంతముగువరకు ఁజలనముతోఁ బోవుచునేయుండును తుదకు నిరావరణలో లీనమగును. అందుచేతఁ బ్రార్థనలోఁగల త్రివిధకర్మలగు మనోవాక్కాయకర్మలు అలలుగా ఁజలనముతో ఁబంచభూతాదుల నతిక్రమించి అవల పరమాత్మనే తప్పకచేరును. తుదకు ఆకాశములో సర్వము లీనమగుననుట సర్వవిదితము. పరమాత్మ ఆకాశస్వరూపుఁడని ప్రమాణములున్నవి. కాన ఆకాశములోఁజేరి లీన

మయిన పరమాత్మలోఁజేరినట్లే యగుము. నిస్సందేహము. ప్రారంభములో ఆవరణల దాటి అలలచేత నెట్లువచ్చినదో అట్లే మరల వెనుకకుఁబోయి మూలముచేరును. ఈ ఆవరణములు ఉభయత్ర కార్యకారణ సంబంధములు. వాయువు సర్వవ్యాపి. వాయువేమనస్సు. వాయువునకును, మనస్సునకు భేదములేదు. వాయువునకుఁగల గుణములన్నియును మనస్సునకునున్నవి. ఇందుకనేక ప్రమాణములు గూడనున్నవి. ఈ ఆవరణల యల లాయాభూతాదుల ననుసరించి స్థూల, సూక్ష్మ కారణరూపా రూపములుగఁ గ్రమముతో ఊర్ధ్వములో మార్పుచెందును. తుదకు లీనముగూడ నగును.

పరమాత్మ అనంతరూపముతోనుండుటచేత మనప్రార్థనలు అనంతములుగా దీర్ఘకాలమపరిమితముగఁ జేయుటచేతఁ గ్రమముగా ఒకదానితోనొకటి అవినాభూతములై యెడతెగనివియై పరమాత్మతో సంబంధ మేనాఁడగునో ఆనాఁడే మనము ధన్యులమగుదుము. దూరముగ నున్న వారిని మనము పిలుచుటలో కొంతసేపు ఎడతెగని ధ్వనితోఁగల ప్లుతోచ్చారణతో నెట్లుక్రమముగా ధ్వనిప్రాకి పిలిచిన వానిఁజేరునో యటులనే దీనిని సమన్వయము చేసుకొనవలెను. ఈ ప్రార్థనలు సర్వమతములవారును దప్పక ఆచరించుచున్నారు. ప్రార్థనయొక్క ప్రాముఖ్యత నీలాగున అత్యంతములకు సంబంధించిన సంధిసంబంధముగ నున్నది. మనప్రార్థన లెవరినిగురించి చేయుదుమో వారినే యవి చెందును. నిష్కామముతోఁ జేసినవారు జ్ఞానోదయమయి ఆత్మానుభవముఁ బొందుదురు కామాదులతోఁజేసినఁ గామరూపలోకాదులను బొందుదురు.

ఈ ప్రార్థనలు ఉపరిలోకాదులకెట్లు పోగలుగునో ఆలోచింతము. సృష్టిప్రారంభ ముపరిలోకాదులనుండి క్రమముగా నీలోకమునకును మనక్రిందిలోకాదులకును రాగలిగినది. సర్వసృష్టి వ్యవహార పరిశోధనలు సర్వవిషయాదులు సర్వసౌకర్యములు ఉపరిలోకాదులలో మొదటగలిగి క్రమముగా మనలోకాదులకు సంబంధములుగలిగి వచ్చినవేగాని మనలోకమే మొదటపుట్టినదని మనము కనిపెట్టినవారలని యెంతమాత్రము తలఁచరాదు. ఈ సర్వలోకాదులును, బ్రహ్మాండమంతయును బంచభూతాత్మకమయినందుచేత సృష్టిఅంతయు బంచభూతాత్మిక సమష్టి పంచీకరణముచేతను, ఏలోకములోఁ జేసినను అన్నిలోకాదులకును సంబంధములుగానే యున్నవగును. సమష్టివిరాడీశ్వర సంబంధముతో సర్వసంబంధమగును. ఇందుకు మన దేహమే దృష్టాంతము. మనసమష్టిదేహముతోనే త్రివిధకర్మలు చేసినను నవి మన

దేహమునకంతయు వాయుభూత సంబంధముతోఁ దెలియును. తుదకు త్రివిధదేహములకునుగూడ ఒకదేహముతోఁ జేసినవి సంబంధవ్యాప్తితో అనుభవములుగా నున్నవి. వివరింపనేల. మననూతన పరిశోధనలన్నియును మనకంటెముందుగ ఉపరిలోకాదులలో గలిగినవై మరల మనకు గలిగినవే. మనలోకము స్థూలమైన భూత పదార్థలోకము. ఊర్ధ్వలోకాదులు భూతగుణభేదములతో రూపాంతరభేదములుగ సూక్ష్మకారణములుగనుండగలవు సమష్టిలోకసంబంధముతోను. బ్రహ్మాండ సంబంధముతోను, విరాడ్దేహముతోను, మనము వ్యష్టిగాఁ జేసిన ప్రార్థనలు సమష్టితో బ్రహ్మలోకమువరకును బ్రహ్మకును బ్రహ్మాండాతీతమగు ఆత్మకునుజేరును.

సృష్టిలో అనంతజీవులు చేసిన ప్రార్థనలు మరల ప్రత్యేకించి ఫలముల నెట్లనుభవించు ననినచో మనసామాన్యమానుష లోకాదుల వ్యవహారములలో చిన్న అధికారిమొదలు చక్రవర్తివరకు ప్రతివ్యక్తి కోరి ప్రత్యేకించిచేసిన వ్యవహారాదికములన్నియును, మరల ఫలములను ఎవరెవరి ప్రార్థనల ననుసరించి ప్రారబ్ధ ఫలానుభవములుగ నిత్యవ్యవహారములందు బొందునో అటులనే దీనిని బొందగలము. మనప్రార్థనలో మనకులగోత్ర గ్రామదేశములను వంశముల నుదహరించియుండుటచేత మరలనవి మనకేవచ్చుచున్నవని భావించి సంకల్పాదులతో సర్వకార్యములను ప్రారంభముచేసిన వారలమగుటచేత ఫలములు మనలనేపొందును. అందుచేతనే మనము ప్రతికార్యమునకును ప్రారంభ సంకల్పములో కులగోత్రనామదేశ కల్పమును త్రికాలము లందుఁదిథి వారనక్షత్ర సంబంధముతోఁ జేయుచున్నవారలమయితిమి. ఇది మహర్షుల ఉపకారము. ఆత్మయోగముతో లీనులగువార లిహపరసంబంధ త్యాగులుగా నున్నవారలగుటచేతఁ దేహాభిమాన రహితులగుటచేత సంకల్పాదులు వారికిలేవు.

ఈ ప్రార్థనలు సప్తాహ యజ్ఞ జయంత్యారాధనా సంధ్యావందనోపాసన ధ్యానయోగోత్సవాదులుగ ననేకవిధములుగనున్నవి. ఎవరో ఒకరిమూలమునఁ తుదకు సర్వులకును సంబంధించిన ఫలకారిణిగ నున్నదగును ఇదేమానవధర్మము.

దేహము కర్మజన్యముగాన దేహసంబంధమున్నంతకాలము కర్మంబుచేయని క్షణముగూడనుండదు. కర్మతో దేహము కలిగినందుచేత మరల కర్మలతోనే ప్రారంభించి ఆకాశాంతమగు శబ్దములో స్తుతివాక్యముతోను, ధ్యానయోగముతో బరమాత్మలో లీనమగుటే త్రివిధ త్రిపుటిగాగల త్రికరణమార్గము. సంపూర్ణలీనమగువరకు భేదరూపముతో నేదో చేయుచుండవలెనేకాని ఏమియును జేయనివా

రలుగ నెంతమాత్రముండరాదు. ఉండలేరు. ఇదే గీతావాక్యము. "నహికశ్చిత్ క్షణమపిజాతు తిష్ఠత్యకర్మకృత్ కార్యతేహ్యవశఃకర్మ" కర్మలనేకవిధములుగా రూపకల్పనతో ఆయా దేహాదుల ననుసరించి వాయువున్నంతకాలము చేయుచుండవలెను. తాను మిగిలియున్నంతకాలము వాయుభూతము ననుసరించిన విధాన ధ్యానయోగముతో నిరంతరముండుటయే ప్రధానము. కర్మలు కర్మలస్వరూపములు, కర్మమూలమును మనముకనిపెట్టలేనందుచేత కర్మలెందుకు? కర్మలే లేవని నిర్ధారణ త్రివిధదేహాదులున్నంతకాలము జేయలేము.

ఇటులనే దుష్కర్మలతో దుష్కర్మఫలములను,సుకర్మలతో సత్ఫలములను, నిష్కామముతో ఆత్మస్వరూపమును బొందగలుగుదుము. సర్వము కారణాంతములతో కార్యనాశనము గావలెను. కాన కారణముండువఱకు మరల కార్యములుండియేతీరును. కార్యములుండిన కారణములుండితీరును. ఈ లాగుననే అర్చనాదులు, అభిషేకాదులు, నివేదనలు, తీర్థప్రసాదములు విమర్శించినచో నన్నిటికిని సమన్వయములున్నవి.

హరిః ఓం తత్సత్.

త్రివిధధ్యానముల వివరములు.

౧. ధ్యానము.

ధ్యానము మూడువిధములుగనున్నది. దేహములు మూడువిధములుగ స్థూల సూక్ష్మ కారణములతో నెటులున్నవో దేహముననుసరించి ధ్యానాదులున్నవి. స్థూలశరీర మగ్నిప్రధానమయి బాహ్యములోనున్నదికాన మొదట నీస్థూలదేహముతో బాహ్యధ్యానము చేయవలెను. ఈ బాహ్యధ్యానము ముఖ్యముగ వైదికముగాఁ జేయవలెననిన అగ్నిసాక్షిగా అగ్నిముఖముగాఁ జేయుటే మిక్కిలి ప్రశస్తము. ఈధ్యానము కర్మలననుసరించినదై యుండును. కర్మలతోఁ గర్మలననుసరించి అగ్నిసాక్షిగ అగ్నిప్రధానముగాఁగల కర్మలను జేయుటచే నీస్థూలశరీరము పరిశుద్ధమై తద్ద్వారా చిత్తశుద్ధిగలుగును. స్థూలశరీరము మొదటిది. ఇది కర్మప్రధానభూతమైన క్రిందనుండు ఆదిభూతము. దేహమాధారభూత మగుటచేత యజ్ఞరూపిణియగు నగ్నియందు వైదికకర్మలగు సమిదాజ్యచరు హోమయజ్ఞాదులతోఁ జేయవలెను. ఇది మన వైదికధర్మము. ఆర్షసాంప్రదాయము. ధార్యాగ్నినుంచుకొనుట శ్రేష్ఠము. దీనినే గార్హపత్యాగ్నియనియు మన అంతర దేహములో జఠరాగ్నియనియు నందురు. వీటిని గాపాడుట ప్రధానము. ద్యులోకములోనున్న సూర్యునికి నిది ప్రతిరూపము. ఈ లోకములో అగ్నిసాక్షితోనే సర్వకర్మలు చేయవలెను. త్రిభువనములకుఁ గర్మసాక్షి సమష్టిగ ఆదిత్యుఁడున్నాఁడు. ఈ భూలోకములోఁగల కర్మలకు సాక్షిరూపుఁడు అగ్నియని తెలియవలెను. తుదకు రెండును ఒక్కటే. దేహములో జఠరాగ్ని ధార్యముగానుండిన నెంతప్రయోజనమో యటులనే బాహ్యములో గృహస్థునకును, బ్రహ్మచారికిని ధార్యాగ్ని ప్రయోజనకారిగనుండును. ఉభయులకును, సాయంప్రాతస్సమయములందే హోమాదులున్నవి. వీటితో వాయుభూతాగ్నులు చైతన్యవంతములై కాపాడఁబడుచుండును. ఎల్లరు "యావజ్జీవ హోష్యామి" యను వచనసారమును గ్రహించి హోమాదుల నిరంతరము చేయవలెను. ఈ అగ్నికి ననేకపర్యాయ పదములు ననేకార్థకార్య ఫలములతోనున్నవి శుచ్యగ్ని, పావకాగ్ని, వైద్యుతాగ్ని, ఆదిత్యాగ్ని దహ్యాగ్ని ఇత్యాదులాపర్యాయపదములు. రాత్రులందు సూర్యుఁడులేనందున గర్మలులేవు. ఈయగ్న్యుపాసనతోను శ్రీవేదమాతయగు శ్రీగాయత్ర్యుపాసనతోను ఫలము సిద్ధించును

గాయత్రి సూర్యునియందున్నదని ప్రమాణములున్నవి. ఉపరిబ్రహ్మాండములో ఆదిత్యోపాసనగను, నిచ్చట అగ్న్యుపాసనగను మనకు నిరంతరోపాస్యములుగ నున్నవి. ఇట్టిఅగ్నిని నేడు సర్వహేయకార్యములందు అతినీచముగ, మనకు సేవకునిగఁ జూచుకాలము గలిగెను.

మనమహర్షులు జాతవేదుడని, యజ్ఞపురుషుఁడని యగ్నిముఖమునందు సర్వదేవతలున్నారని "అగ్నిముఖావై దేవా"యని అగ్ని ప్రథమదేవతయని అధిదైవతముగ ఉపాసింపఁజేసిరి నేటికవి దూరములైనవి. గాయత్రి యెటులనిత్యసంధిగా సర్వదా నున్నదో యాఅగ్నిగూడ నిత్యసంధిగా సర్వకర్మలకునున్నది. కర్మలతో అగ్నిగను ఉపాసనతో గాయత్రిస్వరూపముగను రెండును విహితములైయున్నవి. ఇవిమనకు ప్రథమసంస్కారోపాస్యములు, సంధిదైవతములు. ఇవిమనకు బ్రహ్మోపాసనలుగా నుండుటచేతనే మనము బ్రాహ్మప్రతులమై బ్రాహ్మణశబ్దవాచ్యులమయి ప్రథమసృష్టిలో బ్రహ్మముఖముననే వేదవిహితాచార కర్మప్రధానులమై, విరాట్పురుషుని ముఖమునందు ఆవిర్భవించి క్రమగతముగా నింతవరకు రాఁగలిగితిమి మనకుఁగల ఆధిపత్యమును స్థానమును ఆలోచించిన ఈప్రపంచమెంతటిదో తెలియును.

మనము యజ్ఞయాగాదులచేసమస్త దేవతలకు హవిస్సులను ఆహుతులొసంగుటచే దాతలుగా నగుదుము. అందుచేతనే బ్రాహ్మశక్తికి దేవతలు, రాక్షసులు సర్పాలు భయపడుచుండిరి. ఇక రాజులెంతటివారలు? జనులెంతటివారలు? ఇట్టి శక్తులు తపస్సులు మనకు జన్యములుగానున్నవి, "పరశురాములను దలంచినఁజాలును" భగవంతుని సోమసూర్యాగ్ని లోచనుఁడని చెప్పిరిగాన మొదటిదగ్ని. రెండవదాదిత్యుఁడు. మూడవది సోముఁడు

అగ్న్యుపాసనగ రాత్రియందును, బగటియందును, దీపారాధన ప్రథమమునఁ జేసిన వెనుకనే సర్వకార్యములను జేయుచున్నాము. ఇంతకంటె నిదర్శనము లేల! మనఅంతరములోఁగూడ ప్రారంభములోఁ దేజోధ్యానమునే చేయుచున్నాము. ఇదియే అగ్నితత్వము. ఈలోకములోఁ బ్రారంభములో అగ్న్యుపాసన చేసిన తర్వాతనే ఉపాసనాధ్యాన యోగాదులను జేయవలెను. అగ్నియేరూపము. రూపమేఅగ్ని. ఉభయత్ర సగుణములకును, ధ్యానాదియోగములకును, గర్మలకును నిది ప్రధానము. దేహము కర్మజన్యముగాన గర్మలకు అగ్నిప్రధానము. అగ్నియును బరస్పరసంబంధములుగా విడువరానిదిగా నన్నది. ఇది వైదికార్ష సాంప్రదాయ ప్రథమ బాహ్యధ్యానము. ఇది తమోలోకము. తమోనాశ

నార్థముగ అగ్న్యుపాసనయందు వహ్నిస్థానము. ఇదిఅధోలోకముగాన అగ్నివహ్నిస్థానముగ నున్నది.

ఈ లాగునవిడిచి మేముబ్రహ్మను ఉపాసించుచున్న జ్ఞానులమై జ్ఞానకోటిలో జేరినామని మాకివి అనావశ్యకములని అనుకొన్న నది స్వప్నతుల్యమే. ఎండగుఱ్ఱ ములనుజూచి సర్వము నీరేయనెడి భ్రాంతియేకాని సత్యములుకాజాలవు. అట్లైన మహాపాతకికూడ నీలాగుననే క్షణములో ముక్తిపొందవచ్చును. మాటలు చెప్ప వచ్చునుగాని భోజనాదులందును సుఖాదులందుమాత్రము సమత్వగుణము అణువైన నగుపడదు. గుడిలో కాని తైలముతో దీపారాధనముచేసి చూచి యెఱుగని వారలు నిర్గుణ నిరాకారాత్మను సర్వదా వెలుగింతుమన్నచో నెంతటిసమర్థులో తెలియదు.

ఈధ్యానమునకు మొదటిస్థానముహృదయము. రెండవది భ్రూమధ్యము. మూడవది తదుపరిస్థానము.

—♦—

౨. ధ్యానము.

—♦ ఆదిత్యోపాసన రెండవది. ♦—

ఆదిత్యుఁడు మనకత్యంతదూరములో నుండుటచేత నాదిత్యోపాసన కర్మమున కంత యనుకూలముగ నుండఁడు. ఇదియొకకారణము. దీనిని ఆ క్రమములో జేయవలెను. మొదటిది బాహ్యవస్తుజయము. రెండవది అంతర్జయము. మొదటిది స్థూలదేహజయము రెండవది సూక్ష్మదేహజయముకాన దీనినిఅంతరములో ధ్యానాగ్నితోనే జయించవలెను. సూక్ష్మదేహము అనంతరములోనున్నది. ఇది కేవలము తేజస్సంబంధ తేజోభూతలోక దేహముగాన ధ్యానాగ్నితోనే ఇది సిద్ధినిఁబొందవలెను స్థూలదేహము జలపృథివీభూత సంబంధము. సూక్ష్మశరీరము తేజోవాయు భూతసంబంధము. మొదటిది ఉదయకాలమందును నిది తదనంతరమును జేయ వలయును. ఉదయమందు నిత్యకర్మలను దీర్చుకొనినపిమ్మట ధ్యానము సలుపవలెను దీనికి మధ్యశరీరము హృదయము. హృదయమనగా స్థూలశరీరాంతము, సూక్ష్మశరీరాదియని తెలియవలెను. ఇచ్చటి ఆదిత్యుఁడు విద్యుల్లేఖగా ప్రకాశించియున్నందునఁ దత్స్వరూపముగా ధ్యానముచేయవలెను. ఏ దేవతనైనను నీస్వరూపముగానే

ధ్యానించవలెను. బాహ్యములో స్థూలములో శరీరభేదములుగ బ్రహ్మ విష్ణు రుద్రులవి అంతరములో త్వంబ్రహ్మా, త్వంవిష్ణు, త్వంరుద్రః అని త్వంపదవాచ్యములతో సూక్ష్మశరీరము సర్వులకునుసమానమేగాన నిచ్చట, నేదేవతనైనను ఆదిత్యస్వరూప విద్యుల్లేఖగానే ధ్యానించవలెను. ఇదిస్థూలమునకు కారణమునకు మధ్యలోగలధ్యానము. సగుణమునకును నిర్గుణమునకు మధ్యలోనిదే ధ్యానము ఇచ్చట శబ్దస్పర్శరూప రసగంధ తన్మాత్రలకే అవకాశము. బాహ్యములోనుండి నవి తనఅంతరములో సూక్ష్మముగ సంబంధము. ఇదిసూక్ష్మశరీరము. మరల నిచ్చట నుండి తదుపరిభ్రూమధ్యస్థానమువరకు ఒకేవిధసంబంధముగ ధ్యానము. తదుపరికారణములో సహస్రారములోలీనము. మరల అధోముఖముతో క్రిందికిపతనము. ఇటులనే శరీరములను, అవస్థలను తెలియవలెను. అందుచేత సర్వకేంద్రముగనున్న హృదయధ్యానమునుండి భ్రూమధ్యమువరకు రాగలిగి యిచ్చటమరల ఉపాసించినవాడై మరల సూక్ష్మతరమగు కారణధ్యానము నవలంబించినచో కారణములో సమాధిగ నిలుచును.

ఇచ్చట ఆహవనీయాగ్ని యున్నదిగాన ఈ మార్గముతోను సంబంధమేయున్నది. ఇదిహిరణ్యగర్భోపాసన. ఇచ్చట రజోగుణ నాశనమగును. జలపృథివీరూపములిందులో లీనమగును. తేజోభూత సూక్ష్మదేహమే అనుభవముగనిలుచును, దీనిపైన ఆదిత్యభేదనమేను. ఇచ్చటనుండి జ్ఞానప్రధానమత్యావశ్యకము. లేకున్న నీతేజస్సు లీనముకాజాలదు. ఇచ్చటఆజ్ఞచక్రమున్నది. తదర్థమునే దెలియజేయును. త్రివిధలింగమునుజయించి ద్విపాదస్వరూపమగు హంసరూప ప్రణవముతో ముందుకు వెళ్లవలెను. నిచ్చట దక్షిణాగ్నిజయముగూడ నగును. యజ్ఞములోగూడ ఉత్తర వేదికలు, దక్షిణవేదికలున్నవి. అగ్నిదక్షిణములోనుంటచేత నీపేరుగలిగెను దీనికి పైన హంస ఏకపాదమగును. అందుచేతనే సూర్యునికిని హంసస్వరూపుడని పేరు గలిగెను. వాయుస్వరూపుడనిఅర్థము. వాయుతత్త్వస్వరూపదేహమును జెందును. ఇచ్చట అశ్వమేధాంతములో సర్వయజ్ఞకర్మలు ముగియును. స్వమేధమగు ఆత్మయజ్ఞమే మిగులును. ఇది ఏకాహాత్మకయజ్ఞము. మిగిలినవి యనేకహోత్రకయజ్ఞములు. ఈవిషయము చిత్రిపన్నములో విమర్శగాయున్నది. చూడవలెను.

—•—

ధ్యానము 3.

—♦ ధ్యానయోగము మూడవది. ♦—

ఇచ్చటనుండి కేవలము బ్రహ్మోపాసనగల ఆత్మోపాసనమేను. "తేబ్రహ్మలోకేతు పరాంతకాలే" అను ప్రమాణరీత్యా అన్వయము. పరమహంసోపాసనము. ఆత్మయందు లీనోపాసనమేను. త్యాగముతో సర్వసంహారము సర్వకర్మలు కర్మఫలములు బొత్తిగాయుండవు సంకల్పమే లేదు.

యాజకులకు (ఆహితాగ్నులకు) జీవితమువరకు గార్హపత్యాగ్నిసంబంధముగను, మరలజీవికి, నిదేయగ్నిసంబంధముతో దక్షిణాగ్నిగను ఉపయోగింతురు. అగ్నులుఎడతెగనివిగా దేహాంతమువరకును, ఆవలదేహమునకును మరలసంబంధముగా నెటులున్నవో ఇదేవిధముగా ఉపాసనలు ధ్యానయోగాదులు సర్వదేహములకును సంబంధములుగనున్నవి. అగ్ని ఇహపరసాధకము.

మనవేదములో నెక్కుడజూచిన అగ్నిమహిమను, ఆదిత్యమహిమను తేజోమహిమనేచాల విపులముగవర్ణించిరి. సప్తద్వీపములలోగూడ నివిధముగ పంచభూతాత్మక దేవతాప్రధానముతో ఉపాసనలున్నవి. "సూర్యఆత్మజగతః" యాజగత్తునకు సూర్యుడే ఆత్మయని వేదములుపలికెను. సర్వకార్యకారణుడు సూర్యుడేను. సూర్యునివల్లనే లోకము, లోకనము, లోచనము, ఇహపరములు.

వేదములుజదువనివారలకు కర్మలమహిమలు ఫలములు ప్రయోగములు, ప్రయోజనము లెట్లుదెలియును. దెలియజాలరు. అందుచేత వేదబాహ్యులైనవారలు కర్మల నావశ్యకములని వాదింతురేగాని వేదములను జదివినవారలెప్పటికైనను వాదించరు. తుదకు గీతనైనను కొంతవఱకు చదివినను కర్మలందాసక్తి గలుగును. బొత్తిగా వేదములను, గీతయును బఠించనివారికి బొత్తిగానీవిషయములు బధిరునికి శంఖారావము లేను. మనతో యజ్ఞేశ్వరుడును చెడి మనమెట్లు సర్వనింద్యహేయకార్యములను అభిమానించి జీవించుచున్నామో అటులనే యజ్ఞేశ్వరుడు సహితమనుభవించుచున్నాడు. ఇందుకుకారకులుమనమేను. ముందుబ్రాహ్మణుడు సర్వవిధములనువిడుచుటచేతనే సర్వముచెడిపోవుచు ప్రమాదములసమీపించును. బ్రాహ్మణుడు స్వధర్మనిష్ఠలోయున్నంతకాలము, వేదపురాణశాస్త్రములకును కర్మలకును ఉపాసనాదులకును దేవతలకును యజ్ఞేశ్వరునికి దేనికిగాని ప్రమాదములు క్షామములు విపరీతములు సంభవింపవు. మొదట బ్రాహ్మణ్యముచెడిననే ఆవలసర్వముజెడును.

అగ్నిప్రతిష్ఠలులేవు, చరుఆజ్యసమిధహోమాదులులేవు. ఇష్టులులేవు. దర్శపూర్ణిమాసాదులులేవు, యజ్ఞములులేవు. యాగములులేవు. హవిస్సులులేవు. పర్జన్యుడులేడు. అన్నియుఅసంభవములు. తుదకు బలిదానములకు ప్రాణాహుతులకు అభావమాయెను. మనప్రాణమే ఆహుతిగా నగుకాలము సంభవించినది.

సోమోపాసన 3 వది.

ఇదిమూడవఉపాసన కారణోపాసన. శుద్ధసాత్వికోపాసన- ఇదిప్రాజ్ఞఉపాసన. లీనోపాసన- భ్రూమధ్యమునుండి తదుపరి బ్రహ్మరంధ్రాంతములోగలది సోమోపాసన- అమృతతత్వోపాసన. సుధాసింధు రసోపాసన. దీనిపైన తురీయోపాసనే నిర్వాణము. ఇంతవరకూ సూక్ష్మతర ఆవరణములు దీనిపైన నిరావరణము. ''తేసోమంప్రాప్నువంతి" అని ప్రమాణమున్నది. అనగా మనోలీనోపాసన శివశక్తిసమ్మేళనము. ఐక్యము, లీనము, ప్రకృతిపురుషైక్యము అన్నియు పర్యాయపదములు. "చంద్రమామనసోజాత" ఇది ధృవసప్తదశీకళాత్మక సోమోపాసన. ఈ ప్రపంచములోగల వృద్ధిక్షయకళాత్మక సోముడని తలంచగూడదు- ఇదిపంచదశీకళాత్మక అనిత్యకళలు. మొదటిది కేవల శుద్ధమూలజ్ఞానప్రకృతిలోగల శుద్ధఆత్మకళాంశసప్తదశీ ధృవకళాంశమే శుద్ధప్రకృతిలో ప్రతిబింబితము. దీనిఅంతముతో సంపూర్ణఆత్మేను. అందుకే మనచంద్రుడు పై ధృవకళలో అంశాంశముతో అమృతస్వరూపుడుగా నున్నందుచేతనే సర్వులకు సర్వమునకు అమృతస్వరూపుడు. మనకు ఓషధులతో ఆత్మతత్వమునుగలుగజేయుచున్నాడు. దైవతలకు స్వరూపముతో అమృతమునిచ్చుచున్నాడు. అమృతాంశముగా అనిత్యకళలతో తాత్కాలిక అమృతాంశ రూపుడుగనున్నాడు. మనమున్న బ్రహ్మాండమే శాశ్వతముకానిదైనందుచేత దీనిదృష్టాంతముతో ధృతకళనుదెలిసి బొందవలెను. సర్వమునీలాగుననే సర్వదృష్టాంతము లింపులోనుండి ఆవల ఉపరిలో శాశ్వతములుగానున్నవనే తెలియుచేజ్ఞానము.

హరిః ఓం తత్సత్.

అధ్యాత్మ పీఠిక.

ప్రతిసృష్టియును ఆత్మలోనే యగుచున్నది. మరల అంత్యము ఆత్మలోనే లీనమగుచున్నది. ఈ లాగున సర్వచరాచరసృష్టి యంతయును సర్వదా సమష్టితో సర్వబ్రహ్మాండాదులుగను, విరాడీశ్వరులుగను, వ్యష్టితో సర్వలోకాదులుగను పిండాండాది సర్వజీవరాసులుగను, సమానతత్వములతో సర్వసమన్వయముగ నొకే విధానముతో, కాలగుణభూతాదులతో ఆవరణములతో స్థూల, సూక్ష్మ, కారణములననుసరించి ఉపాధి దేహత్రయములతోను, బ్రహ్మాండాదిలోకాదులతో సర్వదా నగుచుండును. సమష్టితో విరాట్‌హిరణ్యగర్భ అవ్యాకృతులుగ త్రివిధ విరాట్టులుగను, వ్యష్టితో విశ్వ, తైజస, ప్రాజ్ఞులుగ త్రివిధజీవులుగను సత్త్వ రజస్తమోగుణములతో ఉత్తమ మధ్యమ కనిష్ఠులుగ నొక్కస్వరూపమునందే లెక్కింపరాని యనేకబ్రహ్మాండములును, చరాచర అనంతనామరూప జీవరాసులును సర్వసాధారణ లీలగా నిమిత్తమాత్రములుగ నగుచున్నవి. ఇవి శాశ్వతములని తలంచువారలకు శాశ్వతములుగను, అశాశ్వతములనినిశ్చయించిన జ్ఞానయోగధీరులకు శాశ్వతములుగను అభ్యాసములుగను, స్వప్నతుల్యముగను, భయభ్రాంతివ్యామోహాదులు లేక స్వస్వరూపమే సర్వదా సర్వత్ర సంపూర్ణానందమే అనుభవమైయుండును. ప్రపంచమే శాశ్వతసత్యమని తలంనువార లట వారిస్వేచ్ఛానుసారముగనే శాశ్వతముగనే నిరంతర మెడతెగని పగంపగలలోగల జన్మములుగ మిశ్రిత ద్వంద్వములతో ననేక భేదములుగ, విపరీతవింతలుగ వ్యామోహితులై విడువరానిదిగనుండును. ఎవనికేనాడు బాధయని దుఃఖమనితోచునో విచారముతోనే యెవరిదుఃఖమును వారే పోగొట్టుకొనే సదుపాయములను తెలుసుకొని చేసుకొనగలరు. ఇది సత్కర్మపరిపక్వదశతోను, ఈశ్వరానుగ్రహముతోను గలుగునేగాని సామాన్యముగ లభింపదు

అనేక బ్రహ్మాండములను గురించి యెక్కువవివరములతోగాని, విషయాదులతోగాని లెక్కపెట్టియోచించువారలకు నిరంతరము ఆజన్మావధిగ నాలోచనలతోనే తాను అంత్యమగునేగాని యీ విచారము లెంతమాత్రము సాంతములుగావు. ఇటులనే జీవరాసుల విషయాదులందుగాని యీలోకాది సర్వలోకాదుల విషయవివరములందుగాని యెక్కువగా నిరంతరవివరములతోనే ప్రధానప్రమేయమని పరమావధియని తలంచి కొంతవట్టును విచారముతో తృప్తిజెందవలెను. సత్యముతోచుట

కష్టతరము. ఏలననిన యెడతెగని ఎండమావులవలె నిరంతరం చూచువారికిని ప్రత్యక్షానుభవ ప్రమాణప్రకాశములుగ అభిమాన వ్యామోహితులై చూచుచు న్నంతకాలము సత్యములుగ నేయుండును. నీవు బాహ్యములో బాహ్యుడవైయు న్నందుచేత బాహ్యములే అభిమానసత్యములాయెను. నీ అంతరములోగల ఆత్మ నెన్నడునుచూడని దోషముచేత ప్రత్యక్షానుభవముగాకపోయెను. ఇదే ప్రమాదము అవ్యక్తము. తననిశ్చయజ్ఞానముతో సర్వము నిశ్చయమేయగును. ఉన్నదే నాటికైననుండితీరును, లేనిదే నాటికైనను లేకపోవును. మధ్యలోనే అనర్థములు.

ఆదిలో నేమియునులేని మనఆత్మలో మననిత్యసర్వవ్యవహారములు నేమియును లేని అరూపమనస్సులో మధ్యలో అవ్యక్తముతో వెనుకటిఅనుభవమును మరపించి ఏవో లేనివిగ అనంతసంకల్ప వికల్పనతో యెడతెగనివిగ విడువరానివై తుదకెక్కడికి వత్తువో మనకే తెలియరాని యనుభవములుగ నున్నవగుచుండును. ఇవిమొదట నెటులనో యనేకజన్మాగులుగ అనుభవములైనందుచేత వాసనలతో రాగలుగుచు న్ననేగాని శాశ్వతములుగ నెంతమాత్రము కాజాలవు. ఇందుకు అవ్యక్తదశయే కారణములు. ఈలాగున నివి సుషుప్తికాలమురాగానే యన్నియును లీనములై పూర్వమువలె నేమియునులేనివై స్వసుఖానందముమాత్రము తప్పకనిలిచి యనుభవింతుము. ఇది అవ్యక్తదశసంధిలో నుండుటచేత ముందుకు పోనివ్వక మరల బాహ్యములోనికే తోయును. ఇదే మననిత్యసంధి సంధ్యావందనము. ఇదిసర్వులకు నిత్యానుభవము. ఈలాగుననే సర్వసృష్టియున్నది.

ఆత్మను నిశ్చయించుటలో అవాఙ్మానసగోచరని, అప్రాప్యమనసాసహ, అద్వితీయమని, సంపూర్ణమని, నైనంఛిందంతిశస్త్రాణి యిత్యాదిగను, అరూపమవ్యక్తమని, నిత్యసత్య శాశ్వతానందమని ఏవిధములుగ అవకాశములులేనివిగ శ్రుతిస్మృతి శాస్త్రములు నిర్ణయించెను. వీటని అన్వయవిధానానుభవములతో ఆలోచనలతో తెలుసుకొనలేక త్రిప్రకాలములోనే సిద్ధఫలితమునకు రాలేదని ప్రత్యక్షమేలకాలేదని ప్రశ్నలతో వాగ్వివాదములతో యెట్లనుభవమునకు రాగలదు. మనకీ స్వరాజ్య సంపాదనమటులనే సులభముగ అనాయాసముగ సుఖముగ వెంటనే రాగలిగినదా? సామాన్యమైనదానికే యింతప్రయాసలుగనుండగ కేవలస్వస్వరూపానంద ప్రాప్తివెంటనే యెట్లురాగలుగును. ఉదాసీనభావముతో నింకను దూరమేయగును. మన స్వరాజ్యసంపాదన మెంతదీర్ఘకాలముతో నెంతఘోరదుఃఖ పరంపరలతో నెంతత్యాగముతో నెంతశాంతముతో యెంతటిధీరతతో నప్పటికిగలిగెను ఆలోచించవలెను,

నన్నియును నటులనేను. శుభేచ్ఛగలుగవలెను. లేకున్న ప్రారబ్ధములు తప్పనివై యున్నవనే తలంచవలెను. శుభేచ్ఛ ఆస్తిక్యతగలవారుతప్పక ఏనాటికైనను ముక్తులగుదురు.

కొందఱ్ఱీలోకములో అనర్థపాపభూయిష్ఠమగు నీసృష్టినేల ప్రారంభములో జేసెను. లేకున్న సర్వదాసుఖానందమేయుండెనుగదాయని ప్రశ్నింతురు. ఆత్మానుభవములో నీప్రశ్న కవకాశమేలేదు. సృష్టితోఆత్మకు సంబంధములేదు. ఆత్మ నిర్లిప్తుడు. నీవీస్వరూపములోనుండునప్పుడీసంబంధ బాధలులేవు. శ్రీశంకరులందుకే జగన్మిథ్యాభ్రాంతితో నున్నదని మొదటనేతీర్మానించిరి. ఇదెట్లుండినను నీకేమి సంబంధము. అందులో నీవేలప్రవేశించవలెను. లోకములో నొకనేరములో సర్వులకు శిక్షలుసంబంధములుండునా. అసంభవము. నేరస్థునికి మాత్రము శిక్షలు తప్పవు. స్వయంకృతాపరాధముతో నన్నియునుగలుగును. మొదటనేఆత్మను నిశ్చయించుటలో నీప్రశ్నకెంతమాత్రమవకాశమేలేదు. సృష్టినీతోనే అంతమొందించక మరలనీవేల సృష్టిని చేయుచున్నావో అదినీకే తెలియలేదు. తెలిసినవెంటనే విరమించితివా? మిథ్యావాదప్రశ్నలేగాని యదార్థమేలేదు. ఈ విషయమునే శ్రీశంకరులు చాలావివరించిరి, ఏమియునులేనిదానిలో యున్నదిగానీవుకల్పించి నీవే ప్రశ్నించుచున్నవాడవుగ నున్నావు. నీవెట్లుకల్పితుడవైతివో నెట్లుకల్పించితివో నీదినీకే దెలియదు. నీవిషయము నీకే తెలియక అధ్యారోపాపవాదము లేల ఆత్మయందు కల్పించితివో నీకే ఆలోచించితే తెలియును. ఆత్మయేలేదంటాము. నీవే యున్నావనుకొనుము. నీకుసర్వముదెలిసినది. ఇప్పటినుండి నీవుసర్వమును దుఃఖమని త్యాగముజేసి యేల ఒక్కడవే సంపూర్ణముగ నుండరాదు. నీవునీమనస్సుతో బొత్తిగాచేరక క్షణమాత్రముండు అవకాశశక్తియే బొత్తిగాలేదు. ఆత్మకేసంబంధము సృష్టితోలేదని సర్వవేదపురాణ శాస్త్రములు మొదటనే సిద్ధాంతములుజేసియుండగ నీస్వకల్పనలతో నేమియునులేని ఆత్మకేల సంబంధములుకల్పించెదవో ఆలోచించుము. నీవుఅనునది నిశ్చయములో నీఅంతరములో అంతరాంతరములో నెంతవరకువెళ్లి తుదకేదియేమియగునో యనినెఱుగకమఱచి అవ్యక్తమగు అజ్ఞానదశతో నీవీబాహ్యములో నెక్కడినుండి యెట్లుదేనితోరాగలిగితివో, యట్టినీయజ్ఞానకారణ మెఱుగక ప్రశ్నించిన నేమిఫలము. నీఅభిమాన వ్యామోహాదులతో నీకివి బంధములై నీతోనివియే నీకే దుఃఖపరంపరా వర్ధములుగ నున్నవేగాని ఆత్మకెంతమాత్రము సంబంధములేవు. ఏమియునులేని నీమనస్సులో నీవుచేయునేకసంకల్పా

వికల్పాది పరిణామ భ్రమణభ్రాంతిని తెలుసుకొని త్యాగముచేయలేక నీతప్పుచు నీవు తెలియక ఆరోపించగనుతో ఆత్మకెంతమాత్రము అపవాదములేదని స్పష్టము. అభిమాన వ్యామోహాదుల నేక్షణములో త్యాగము జేయుదువో యప్పుడే నీకీబంధము లంటనేరవు. కర్తయు, కర్మయు, క్రియయు, భోక్తయు, సర్వమునీవేను. ఎవరితప్పిదమును వారేదిద్దుబాటుచేసుకొనుటే ధర్మయుక్తము, సాధనము, ముక్తియు, స్వరూపము, ఆనందము. ఇందుకుప్రమాణము "మనఏవమనుష్యాణాం కారణం బంధమోక్షయోః" నీవు నేనున్నంతకాల మీప్రశ్నలుండియేతీరును. ఇద్దఱితోనే ప్రమాదము. ప్రమాదముతోనే ప్రపంచము. ప్రపంచముతోనే దుఃఖము. రెండవదేలేనపుడు ఒక్కటేమిగులును. అపుడేభయకంపాది దుఃఖములులేక సంపూర్ణముగనుండును. ఉభయులు మౌనమును ధరించిననాడేముక్తి. ఇందుకు దృష్టాంతమే శ్రీగురుదక్షిణామూర్త్యవతారము. శిష్యులందరును మౌనవ్యాఖ్యతోనే ధన్యులయిరి. మౌనమే మనోజయము. ఉపాసకుడుగావలెను. దీనినే శాస్త్రములందు "ద్రష్టవ్యశ్శ్రోతవ్యోమంతవ్యోనిదిధ్యాసితవ్యః" యనిముఖ్యముగ వ్రాసిరి. విశేషించి వ్రాయుటలో ఆస్తికులు, నాస్తికులును విసుగుజెందవచ్చును.

చైతన్య వివరము.

చైతన్యమనగా సంపూర్ణసచ్చిదానందాద్వితీయ ఆత్మయొక్క జ్ఞానస్వరూపమే చైతన్యము. ఈచైతన్యము సృష్టిప్రకృతిలోచేరిన ప్రాణమగును. ప్రాణమన భూతసంజ్ఞతోగలవాయురూపము. పైచైతన్యము జ్ఞానరూపముతోనున్నది ప్రకాశ భూతగుణముతో తేజస్స్వరూపమగును. చైతన్యమనగ కేవలజ్ఞానస్వరూపమని తుదకు ఆత్మయని సమన్వయము. ప్రకృతి ప్రవృత్తిచే భేదములగును. చైతన్యము సర్వత్ర సర్వదా ప్రకాశరూపముతో నుండునదియనిభావము. ప్రకృతిఆవరణముతో భిన్నమేగాని సహజముగ సంపూర్ణము శాశ్వతముసత్యము. ఆత్మనిర్గుణస్వరూపుడైనందుచేత రూపనామవ్యవహారాదులు లేనందుచేత ఇదేసృష్టిలో ప్రకృతితో చైతన్యముగా మార్పుజెంది భూతాదులలో మధ్యభూతమగు తేజోభూతముగను భూతాతిక్రమణముతో జ్ఞానస్వరూపముగను, సర్వాతీతమున ఆత్మగనున్నది. జ్ఞానేం

ద్రియ, కర్మేంద్రియ, అంతఃకరణములున్న భూతావయవంబులందధిక చైతన్యము ప్రకాశము గను, స్థిరస్థావరాదులందు నిమిత్తమాత్రముగనున్నది. చైతన్యములేనిదే సృష్టిస్థితి లయాదుల కవకాశమేయుండదు. జడస్వరూపప్రకృతికే సర్వాధిక్యతయగునుగాన నిదిఅసంభవము. ప్రకృతికి చైతన్యసంబంధ ప్రకాశమేలేనిచో ప్రకృతికి ప్రవృత్తి ధర్మమేలేక స్థిరస్థావరములకంటె నధోగతిగను సర్వవ్యవహారములును నేవియును బాత్రిగా నుండ నేరక స్వతఃప్రకాశములేక పరప్రకాశమునులేక నేమియును తెలియరానిదై వచించుట కవకాశమేలేనిదై ఏలాగుండునో ఎవరునూహించివచింపలేని దిగనుండునో లేక లేనిదిగనే అగునేమో తెలియజాలము ప్రకృతిలో చైతన్యము న్నందుచేతనే ఆద్యంతములతో పరిణామాది వికారగుణములతో భూతములతో ప్రవృత్తిగానున్నది.

చేతతీతి చేతనః = చితసంజ్ఞానే = ఎఱుగునది. తెలివి, ప్రాణమనిఅర్థము. సృష్టిలోనిచైతన్యము చేతనమని, అచేతనములని రెండువిధములుగ వ్యవహారములు న్నవి. ఈ రెండువిధములకు కారణము పైవిధముననుసరించి గలిగినది. అచేతనములు సాధారణములుగ ఉద్భిజ్జములుగ సృష్టిగనగుచుండును. చేతనములు జరాయుజములుగను, అండజములుగను, స్వేదజములుగ ఉద్భిజ్జములుగ నగుచుండును. పరిపక్వదశలతోను, కర్మఫలములతోను, ప్రారబ్ధానుసారముగ సృష్టిలోచేరి ప్రకాశించుచుండును. నిర్ణయించుట కసాధ్యము. చైతన్యభేదములకు నిదే కారణము. చైతన్యమేలేనిచో పరిణామమేయుండదు. సృష్టియునుండదు స్థిరస్థావరలోహ శిలా పర్వతాదులకు సహితము పరిణామమున్నది. పంచీకరణ పంచభూతాదులకే నీగుణములున్నపుడు తజ్జన్యములకేల లేకపోవును సందేహమేలేదు. ఆవరణాతిశయములతోను స్థూలసూక్ష్మకారణములతోను భూతాదులగుణాధిక్యముతోను చైతన్యము క్రమముగ తెలుసుకొనునంతటి భేదములతో నుండునేగాని చైతన్యము బాత్రిగలేదని తలంచకూడదు. ఇందుకు వాయుస్వరూప సంచారముగూడ కొంతముఖ్యముగ నున్నది. దీనివివరము తత్త్వసృష్టివిమర్శయందింకను విశదమగును. అచేతనములకు నీతత్త్వసాంఖ్యవివరముల కాస్పదములేదు. ఇవిసామాన్యసృష్టి అంత్యసృష్టి. అందుచేత మనుష్యజన్మము సర్వవిధముల శ్రేష్ఠమని దుర్లభమని జ్ఞానప్రధానము చైతన్య విశిష్టాధిక్యమని బోధించిరి. మనుష్యజన్మము ఆత్మస్వరూప జ్ఞానచైతన్యముగలది.

మనదేహములో చైతన్యము రెండువిధములుగనున్నది. ఒకటి క్షేత్రస్వరూప ప్రకృతిచైతన్యము. రెండవది జీవస్వరూప చైతన్యము. క్షేత్రజ్ఞస్వరూపము. చిదా

భాస ఈశ్వరస్వరూప తత్త్వమునను సరించి తదాదిగ జీవపర్యంతము క్రమగతముగ రాబడిన చైతన్యము క్షేత్రజ్ఞచైతన్యము. క్షేత్రచైతన్యము ప్రకృతిప్రధానముతో క్రమగతముగా రాబడిన జడాత్మకచైతన్యము దేహరూపముగ దేహసంబంధములోను పృథివీజల రసస్వరూప మిశ్రిత ఓషధీఫలరూపముగ వ్రీహ్యాది ఫలసార పరిపక్వవీర్య రూపముగ సప్తధాతువులతో పరిణామక్షేత్ర (దేహ) రూపచైతన్యము అందుచేతనే మొదట దేహముకు కారణమగు పితృగర్భములో నింద్రియరూపమున జీవాణువులేర్పడి తర్వాత తల్లిగర్భములోజేరి దేహముగ పెరుగుచున్న సమయములో జీవుని ప్రవేశ మగునని కపిలదేవహూతి సంవాదములోను మరికొన్నిగ్రంథములలో వినియేయు న్నాము. ఈ ఈశ్వరచైతన్యము మనదేహములో హృదయాకాశము వలనకే వచ్చిని లచి మెరుపువలె ప్రకాశించుచుండును. దీనికిప్రాణవాయువాధారము వాయుస్పం దనముతోనిలిచి ప్రకాశించుచుండును. తుదకు వాయుస్పందనము నిలువగానే నిది మాయమగును. దీనిప్రతిబింబమే దేహములో జఠరములో అధోలోకముతో జడ రూపదేహములో జఠరాగ్నిగా దాహక పాచనశక్తి గలిగి జీర్ణింపజేయుచుండును. హృదయములోనున్నదే చైతన్యస్వరూపము. ఈచైతన్యము కాలమునాశ్రయించి యుండుటచేత కాలమాతముతో అంతరించగనే జఠరాగ్ని దీనిప్రతిబింబమగుటచేత నిదియు అంతరించును. ఈ చైతన్యమే మార్గముగుండా, జ్ఞానేంద్రియాదులనుండి నీదేహములో జీవుడు కర్మానుసారము చేరియుండునో కాలాంతముతో మరల నీజ్ఞానేం ద్రియములద్వారా వెళ్ళును. ఈచైతన్యము వాయువులో అంతర్హితమగును. వాయువు వాయురూపముతో బయలుదేరివెళ్లును. జీవన్ముక్తిదశలో నీరెండునుచేరి బ్రహ్మరంధ్ర భేదనముగా వెళ్ళును. అప్పటికి దేహాతీతుడు ముక్తుడగును. దేహాదులబంధములు తప్పును. క్షేత్రిదేహము క్షేత్రములోనే సజాతీయత్వలీనమగుచుండును. క్షేత్రిచైతన్య ము క్షేత్రిములోలీనమగును. ఈశ్వరచైతన్యము ఈశ్వరాంశవిరాట్టులోచేరును. మరల నిరుపలనే పూర్వకర్మల ననుసరించి దేహములు సంప్రాప్తములై పరివర్తనము లతో మార్పులుగజెందుచుండును.

ఈదేహాంతర్గత చైతన్యమునకు స్వస్వరూప ఆత్మజ్ఞానములేక దేహమే ఆత్మ యని నిశ్చయించి దేహమేస్వరూపమని అభిమానించి అనాదిజన్మపరంపరలచేత వాసనారూపముతో దేహాత్మగా నొందుచుండును. దేహముచేత దీనికికర్మలే ప్రధా నములుగనుండును. కర్మజన్యమే దేహముగాన మరల కర్మలవాసనలతోనే దేహము పరివర్తించును. రెంటికి నెడతెగనిసంబంధము విడవలేవు. ఏనాడు యీదేహము

తనకు మధ్యలోతటస్థించి బంధమైనదని, తనస్వస్వరూపము నీ దేహమెప్పటికినిగాదని స్వస్వరూప విజ్ఞానమును జ్ఞానేంద్రియాదులతో క్షీణముతో దెలిసి ప్రయత్నించి తుదకు నిశ్చయజ్ఞానముతో కర్మలను విడిచి తనస్వస్వరూప జ్ఞానముతో సర్వదా ప్రకాశరూపుడైనిలిచి దీర్ఘకాలమనుభవముతో చైతన్యము ఊర్ధ్వముఖమయి సహస్రారముదాటి (అనగానిదేసూర్యమండలిభేదనము) బ్రహ్మరంధ్రముద్వారా స్ఫోటనముతో దేహత్యాగమగును. అనగా జరాసంధ కథవలె. జరయనురాక్షసిచే సంధింపబడినదానిని మరలభాగించి వేరుగాచేసినచో సంధిరాహిత్యముతో జరాసంధుగను రూపములేనట్టుగనగును. పురాణములింకు కేమనకు బోధనలుగ లక్ష్యములుగ భావములుగ పరమోపకారములుగ సగుణములుగనున్నవని నిశ్చయించినచో పురాణములు నిరర్థకములని కల్పనలని యనజాలము.

చైతన్యముసర్వదా చైతన్యముగనే యేమార్పులునులేక నిత్యసత్యశాశ్వత సంపూర్ణ సచ్చిదానంద మేయగును. చైతన్యము జ్ఞానస్వరూపముగనుక నే జ్ఞానేంద్రియ ప్రధాన దేహాదులందుండుట ముఖ్యకారణము. జడాదులకు నివిలేనందున చైతన్యమునకెక్కువ యవకాశములేదు. ఆత్మ ఆకాశస్వరూపుడగుటచేత శబ్దస్వరూపుడు, శబ్దమేబ్రహ్మము. ఈ లాగుననే జ్ఞానతన్మాత్రలగుస్పర్శము, రూపగ్రహణము, రసగ్రహణము, గంధగ్రహణములు, తేజోభూత వాయుభూతము ఆకాశగుణభూత జ్ఞానేంద్రియగుణకర్మలు జడాదులకవకాశములేదు. స్థూలముతోనున్నచోటుననే చలనములేక గమనములేక ప్రవృత్తిగుణ జ్ఞానాదులులేకయున్నవి. చైతన్యప్రధానమున నివన్నియుగలుగునేగాని క్షేత్రమున నెప్పటికిని గలుగనేరవు.

ఇట్టిజ్ఞానస్వరూపచైతన్యమును దెలిసి తానుజ్ఞానస్వరూపుడైనగాని ఆత్మస్వస్వరూపుడుకాజాలడు.

ఓం హరిః తత్సత్.

ఆత్మ- జగత్తు- సత్యము.

ఆత్మయేమియును లేనిదై సర్వసంపూర్ణముతో సర్వదాసత్యమైయున్నది. ఇట్టిదానిలో కల్పిత కల్పాంత కల్పనలుగ యేమియునులేని ఆత్మనుండి యేమియునులేని మూలప్రకృతితో ప్రవృత్తిగా నీజగత్తు పరిణామముజెందెను. మరల అం

తముతో నీజగత్తంతయును ఏమియును లేని మూలప్రకృతిలో లీనమయి తుద కామూల ప్రకృతియును ఆత్మలో లీనమగును. ఒకప్పుడుండి మరొకప్పుడుండనందుచేత జగ దసత్యమనియు సర్వదా జగత్తున ఆద్యంతములందు ఆత్మసంపూర్ణముతో సర్వదా నున్నందుచేత ఆత్మ సత్యమనియు చెప్పవలెను. సృష్టితో స్థితియు, స్థితితో లయము నేనాటికైనను బొందకతప్పదు.

ఇట్టికల్పవలో మనమేమియును లేనిభావయోగముతోగల ఉపాసనలతో కన బడుచున్న కల్పితాదులన్నియునుగూడ తుద కేమియును లేనివిగ నేఅగును. ప్రతీతి ప్రకాశములుగా సృష్టిజాలమున్నంతవఱకుమాత్రము ఉపాసనాదియోగములుగూడ నున్నట్టుగానే తెలయవలెను. అనంతరము ఆత్మయోగలీనముతో నిప్ర యకల్పితములై యేమియును లేనివిగ నేయగును. ఈలాగున విచారవివేకముతో దెలిసి నిశ్చయించి నవాడై నిశ్చయజ్ఞానయోగముతో నిలిచినవాడే తానులీనుడగును.

జగత్తని, ప్రపంచమని, సృష్టియని, నామాంతరములు. జగత్తున మూలప్రకృతి ముఖ్యకారణముతో తదాదిగ కాల, గుణ, భూతాదులతో ప్రపంచముగా పంచ భూతముల ప్రవృత్తితో కృతకములుగానైనవి. మరల నివృత్తితో సర్వము ఒక దానిలోనొకటి లీనముగా తుదకు మూలప్రకృతితోసహా ఆత్మలోలీనమగును. ఆత్మ సర్వదాయున్నదున్నదిగనే సత్యమయి నిలుచును.

ఆత్మ తేజః ప్రధానమగుటచేత పంచభూతముల మధ్యలో ఆత్మచైతన్యమే తేజోభూతముగను, పంచీకృత పంచభూత సంబంధమయిన దేహమధ్యలో హృదయ మునందు ఆత్మస్వరూపము, అంతరాత్మగనున్నది. ఏలననగానన్నియు జడాదుల గుటచేత వీటికి చైతన్యతగలుగుటకును, తుదకివి చైతన్యఆత్మలో నీఅంతరాత్మచేరు టకును ఆత్మసర్వసంపూర్ణమగుటచేతను, సత్యమగుటచేతను, సర్వత్ర సర్వదా ప్రకాశించుచుండును. ఆవరణాగులచేత భిన్నములతో అంతరాత్మగ ప్రతీతిగా అధ్యారోపముగ జగత్తులోనున్నదే గాని సత్యమెంతమాత్రముగాదు. ఆత్మస్వజ్ఞాన రూపుడుగనుక వీటికన్నిటికిని ప్రధానము జ్ఞానమత్యావశ్యకము.

ఆ:లో జగత్తుభూతసంజ్ఞతో నున్నందుచేత తేజఃప్రభావోపాసనతోను, మరలఆత్మజ్ఞాన ప్రధానస్వరూపమగుటచేత జ్ఞానప్రధానముతో తుదకుముక్తి., భూ తాదులస్థూలసూక్ష్మ కారణరూపములతోనున్నందుచేత స్థూలభూతలోకాదులలో స్థూలనివృత్త్యర్థము అగ్నిప్రధానకర్మోపాసనలతోను, "అగ్నిప్రథమోదేవతా" అగ్ని ముఖావైదేవాః" సూక్ష్మలోకాదులలో తేజోరూపోపాసనలతోను, కారణభూత

లోకాదులలో వాయ్వాకాశ సంబంధములగు హంసస్వరూప ప్రణవోపాసనతోను భూతాతీతముతో జ్ఞానప్రధానోపాసనతో ముక్తి.

తేజస్సును నిర్ణయించుట కష్టతరము. జ్ఞానము తేజస్సేను. ఆత్మ తేజస్సేను. భూతాదులలోను తేజస్సేను. ఉదకగ్నియు తేజస్సేను. సూర్యుడు తేజస్సేను. చంద్రుడు తేజస్సేను. ఈ తేజస్సు ఆత్మస్వరూప సంబంధమగుటచేత పరంపరగా సాదర్భానుసారముగ నన్నిటియందును అనుసరించి యెడతెగని ధారగా ప్రనాడిగా బాహ్యములోను అంతరములోను భూతాదులననుసరించియు భూతాతీతముతో ఆత్మననుసరించి యెడతెగని ఆత్మస్వరూపముగ ఆత్మలక్షణముగనున్నవి. తేజస్సులేనిదే సృష్టిస్థితిలయాదులు గానేరవు. ఆత్మయెటుల సర్వాధారసత్యమో తేజస్సునటులనేను.

ఈ ఆకాశము పంచభూతాత్మకాకాశము. ఇందులో మిగతనాలుగు భూతాదులంతర్గ్రాతములు. మిగతనాలుగు భూతాదులలో నీయాకాశము అంతర్గ్రాతము. దీని కతీతము ఆత్మాకాశము. ఆకాశమనగా సర్వావకాశ అరూపమే ఆకాశము. భూతములకు సర్వావకాశము భూతాకాశముగను, సర్వమునసర్వావకాశము ఆత్మాకాశము. ఈ ఆకాశమే ఆత్మయని ఉపనిషత్తులుపలికెను. ఇంద్రియాదులలో తేజస్సనే తేజేంద్రియముగనున్నది. ఆత్మచైతన్యస్వప్రకాశమీలాగున విరాజాది సర్వజీవరాసులంగన్నది. మానవుల దేహాదులందు తేజోరూపచైతన్యము అంతరాత్మగను ఆత్మస్వరూపముతో జ్ఞానరూపముగను పరంతుముక్తిమార్గముగనున్నది. అందుచేత మానవజన్మముశ్రేష్ఠము దర్లభము. జ్ఞానముగలిగిన శ్రేష్ఠముగాని అటులలేక నజ్ఞానముతోనున్నచో నిరర్థకమేగాక విపరీతములకు కారణమగును.

కల్పితాదులు, మూలప్రకృతి. సృష్టిజగత్తుగాన అసత్యజడములుగను, కల్పితములేని ఆత్మస్వరూపము సత్యముయియున్నదని తీర్మానము. అదియునుగాక జగత్తు తమోగుణముతోను మలినభాగముతోను, రూపనామాది వికారపరిణామములతోను భయకంపాదులతోను. సుఖదుఃఖద్వంద్వములతోను వ్యామోహాది అభిమానవాసనలతోనునున్నది. ఇట్టిగుణాదులేవియును ఆత్మకులేవు. సర్వవిషయ విచారవివేకములతో ఆత్మయే సత్యసుఖానంద అద్వితీయసంపూర్ణస్వరూపము.

—o—

విద్య వివరము.

విద్య కేవల స్వస్వరూప ఆత్మనుదెలుసుకొనునట్టివిద్యకే విద్యయని స్పష్టము. నిది వేదమూలముగాన వేదమని చెప్పవలెను. నీవిద్యసత్యజ్ఞానానంద మనంతము, పరిపూర్ణము. ఇదిఏనాటికైనను ఆద్యంతములందు సర్వమూలముతో కేంద్రవిద్య గానున్నది. కేవల స్వస్వరూప ఆత్మజ్ఞాన విద్యయని తీర్మానము. క్రమాగతముగ కాలగతితో, నీవిద్యస్వరూప మనేకవిధములుగా మార్పులుజెందినదైనది. కాబట్టి మిగతవిద్యలు సామాన్యములు, తాత్కాలికవిద్యలు. తుదకు శాస్త్రపురాణాది విద్యలైనను కొంతవఱకు మేలుగానగును. కేవల విషయపదార్థవస్తుజ్ఞానవిద్యలు, జీవనములుగాగల కృషి వాణిజ్య వ్యవహారాది విద్యలనుగుఱించి విమర్శించుటనవ సరము. ఇవి జీవితాశయమాత్రవిద్యలు. ఇంకను అక్షరసముదాయములతో వాచికములుగాను వ్రాయుటకనుకూలముగా నున్నదానిని విద్యయనేచెప్పుదుము. ఇవి సర్వవిద్యలను దెలుసుకొనునట్టి మూలస్థూలధనవిద్య. వీటిసహాకారముతో సర్వమును దెలుసుకొనశక్తిగలవారలగుదుము. విద్యలు యిహలోక సాధనవిద్యలు, పరలోక సాధనవిద్యలు, స్వస్వరూపఆత్మప్రాప్తి విద్యలు ముఖ్య ప్రధానములని దెలి యవలెను. పరలోకప్రాప్తిసాధనవిద్యలు కేవల ఉపాసనాదియోగములు, యజ్ఞ యాగాదిఅర్చనాదులు దానధర్మములుగాగల కర్మక్రియాదివిద్యలు. ఇవికోరికల ననుసరించి ఫలములొసంగుచుండును. ఇవినిష్కామములైనచో స్వస్వరూప ఆత్మ జ్ఞానప్రాప్తిగాగల ఆధ్యాత్మిక విద్యగనేర్పడి తద్వారా ఆత్మస్వరూపుడేయగును. ఇవిచైతన్యసంబంధవిద్య. మిగిలినవి జడస్వరూపవిద్యలు.

ఆదిలో సర్వవిద్యలకు సంస్కృతమే మూలము. తర్వాత ననేకవిద్యలు క్రమముగాగలిగెను. వేదములను, శాస్త్రములను, సూత్రములను పురాణములను మొదలుగాగల ఆర్షవిద్యలనుదెలుసుకొనుటకు సంస్కృతభాషయే ప్రధానము. ఇటీ వల సంస్కృతవిద్యకెక్కువ వ్యాప్తిలేక సుబోధకములు గాజాలని స్థితియేర్పడినది. (కారణం జీవనములకు నీవిద్యతో ప్రధానములేనందునను రాజకీయవిద్యగాక బోవు టచేతను, విదేశముల వారిరాజ్యపరిపాలనముతో నాదేశవిద్యకెక్కువ ప్రాముఖ్యత, విలువయుగలిగెను.) మనకుజన్మహక్కుగా మాతృభాషగానున్న సంస్కృతభాషకాల గతిచే నెటులనో పరహస్తగతమయి తద్వారావిదేశభాషలతో నిండలి రహస్యము

లను పరిశోధించి సాధనలమార్పులతో ప్రచారమునకు దేబడుచున్నవి. సంస్కృతమునే దెలిసి సహజముగానున్నదానిని శ్రద్ధతో నభ్యసించినచో మనము మరెంత ముందుకు రాగలిగియుందుమో తెలియుదాయె. కాలభేదముచేత నన్నియును కొంతకాలము పరాధీనములగుట సృష్టిప్రకృతి సహజము. ఎన్నిమార్పులుజెందినను మూలముమాత్రము మార్పుజెందదు. ప్రకృతివిద్యలన్నియును స్థిరములుకానివి జడస్వరూపవిద్యలు. వీటికిచైతన్యవిద్యతోనే ప్రకాశముగలుగవలెను. ప్రకృతిస్వరూప విద్యలకు సర్వదా కృషిచేయుచుండవలెను ఎడతెగని క్రియాకర్మాచరణలతో నుండును. ప్రకృతియేస్థిరములేనిదిగానున్నపుడు ప్రకృతివిద్యలు మాత్రము స్థిరములెట్లగును. ఈవిద్యలు ప్రవృత్తినివృత్తులతో, సృష్టిస్థితిసంహారములతో త్రిగుణముల ననుసరించియుండును. ఏది శాంతము, శాశ్వతము, అమృతము, ఆనందమో అట్టి విద్య తుదకు యేనాటికైన ముఖ్యవిద్యగానగను. పండితులనినను చైతన్యవిద్యను తెలిసినవారలకే సమన్వయముగాని యితరవిద్యలను దెలిసినవారలు సామాన్యులేను. తారతమ్యములనుదెలిసి యేవిద్యప్రధానమో వారలావిద్యను తమయిచ్ఛానుసారమభ్యసించి అనుభవింపవచ్చును. భ్రాంతిగానేవిద్యయునులేక యుండరాదు విద్య సర్వమూలముగాన సర్వముబొందవచ్చును, అందుకువిద్యయే ప్రమాణము. విద్య కల్పితముగాదు. సహజస్వరూపము దుఃఖమును గలుగజేయునవి మాత్రము విద్యలుగావు. వాటితో సర్వదాబాధములు, ఆవర్తులుతప్పవు.

ప్రతివిద్యను మనముక్రమించి చదివియేతెలియుటకంటె ఆధ్యాత్మికశక్తితో అంతర్వాణిగా స్వోపజ్ఞానముగ చూచినంతమాత్రముననే ప్రవేశముగలుగునట్టి శక్తిని సంపాదించుటే విద్యగాని మిగతమార్గములతో సంపాదించుట సామాన్యవిద్యగానగును. సర్వవిద్యలు చైతన్యమునుండి బయలువెడలినవిగాన చైతన్యవిద్యనే సాధించినచో "ఏకంవిజ్ఞానేన సర్వవిజ్ఞానభవతి" అనుప్రమాణానుసారము విజ్ఞానసర్వస్వము సులభమగును. మన వేదఋషులవిద్య సర్వముమనలోనేయున్నది మనలోలేనిది లేనేలేదు. సర్వబ్రహ్మాండము మనబుద్ధితత్త్వములో నణగియున్నది. అందుచేతనే మనకు బాహ్యములోగల విద్యలన్నియు చూడగనే అంతరములో స్మృతిలోనిలుచుచున్నవి. ఇదియెఱుగవలెను. ఇదిసర్వదా స్వప్రకాశముతో చైతన్యరూపముగ ప్రకాశించుచునేయుండును. మనమాలోచించికొంతసేపు అంతరములో మనస్సునిలిపినచో నచ్చట సర్వవిషయములు శ్రవణముగా మనకుగలుగును. ఇప్రడీమార్గములు దూరములైనవి. ఏవిద్యలకైనను ప్రారంభము అభ్యాసముతోగాని

కలుగవు. ఇది అధ్యాత్మశక్తితో కలుగును. మనమువినవివి చూడనివి విద్యలు విను చూడము. మనవిద్యలు మనఃప్రధానవిద్యలు. మనస్సుపడముగాన దీనిసంబంధ విద్యలు జడములు తాత్కాలికములు.

విద్యకు రూపనామాదులెట్లు గలిగినవనినచో మనముస్వరూపముతో నేవిధముగనుండినవారలకు నీరూపనామాది వ్యవహారభిన్నము లేవిధముగా కల్పితకల్పనలుగానైనవో నటులనే సప్తావరణములలో చేరిన పంచభూతాదులతో రూపనామాదులు వ్యవహారాదికములకునిమిత్తమాత్రముగ అక్షరశబ్దస్వరసముదాయమేర్పడినది. సృష్టిలో సర్వమునకు నానేకతంత్రవిధానములతో గలిగినవి. మనకుచూచుటకు వ్యవహారములో భిన్నములుగా సహజస్వభావ ప్రకృతి వికృతముతో నగుచున్నవి. కారణాతీతమునుండి కారణసూక్ష్మస్థూలాగులుగా మనవలె సమానములుగా సర్వమునుత్పత్తిగానైనవి. భేదమేలేదు.

శక్తిస్వరూపవివరము.

ఆత్మనుండి ప్రత్యేకించి ద్వైత్వరూపమును జెందినందుచేతనే శక్తియని పేరు గలిగెను. ఇదిఆదిలో కేవలము అణురూపమయినను పరిణామములో మహదాకారముతో ప్రత్యేకప్రకాశ విమర్శనాణువులనంతములతో అనంతావరణములుగ ప్రవృత్తిజెంది పరిణమించి వ్యాపించెను. ఈశక్తికికారణము మొదటిది. స్ఫోటనముతో గంభీరధ్వని. ధ్వనితో చలనము. చలనముతో తేజస్సు. తేజస్సుతో మహత్తరబలము. ఈలాగున ప్రవృత్తిగ సృష్టిస్థితి తుదకు సంహారముతో నున్నందుచేత కార్యకారణాదులనుబట్టి బలమునుబట్టి శక్తిరూపనామ ప్రతీతిగలిగెను. ఇదిప్రమాదమునకే ముఖ్యముగా నుత్పత్తిగానైనదనే తప్పకచెప్పవలెను. దీనికింతటిశక్తికి కారణమేమనిన యిదిజడమయినను ఆత్మలోలీనముగానున్నది. బయటికిరాపడమొకశక్తి. ఆత్మలోనుండి యుత్పన్నమగుటచేత ఆత్మలోగల సర్వశక్తిని తనలోనుంచుకొన్నందుచేతనే దీనికింతటి అత్యద్భుతశక్తిగలిగి శక్తిగానామరూపాది కార్యములతో వ్యవహారికముగలిగెను. శక్తితోనే రెండవదిగా నగుటకు కారణము. ఈశక్తి అవకాశాకాశ మధికముగానున్నంతకాలది ప్రమాదములంతంత అతిశయించి క్షణములో సర్వమును నాశనమును తప్పకచేయును. ఆకాశాధిక్యముతో విస్తృతిగ

అతివ్యాప్తిగ నాశనమును జేయును.

శక్తియనగా ఆదిలో కేవల అణురూపమేను మధ్యలో భూతాదులసంయోగముతో మహత్తుగా పరిణమించినందుచేత మరల అంత్యములో మధ్యలో సంయోగమయిన భూతాదులనే నాశనముజేసి తుదకు తానుమిగులును. ఇది ప్రకృతిసహజశక్తి. దీనికణురూపమే ప్రమాదము. ఆత్మలోనుండి నుత్పన్నమైనందుచేత ఆత్మశక్తినట్లుపొందినదో మరల నీశక్తిలోనుండి యుత్పన్నమయిన వాటి యందంతటను దీని శక్తి అందులో సహజముగ వ్యాపించియుండును. అనంతావరణపరిణామ ప్రవృత్తి చలనముతో నున్నందుచేత మరల ప్రమాదప్రళయములకు వీటిమూలకారణముతో సర్వావరణ పరిణామాదులకును నాశనముతప్పదు. రెండువిధములకును నొకేకారణము. ఈ అణుశక్తి సర్వకార్యకారణమహాశక్తి. ఇంతటిఅత్యంతాణువుగలదానికే నింతటిమహాద్భుతశక్తియుండగా దీనికతీత అధిష్ఠానముగ సర్వసంపూర్ణముగ నిత్యసత్యముగానున్న ఆత్మకెంతటిశక్తియున్నదని యెవరూహించి చెప్పగలరు? విమర్శింపగలరు? ఈఅణుశక్తి కింతటిశక్తికికారణము ప్రమాదప్రళయమేగాని మేలుగాదు. లోకములో సహజముగ బలమధికమయినంత తుదకు నాశనమునకే ముఖ్యకారణ దృష్టాంతముగనున్నది. ఆవరణములుండుటచేతనే శబ్దములో స్ఫోటనము గావించును. నిరావరణములో శబ్దములేదు. స్ఫోటనములేదు. ఆవరణములే ప్రమాదములకు కారణము. ఏలనన్గా ఆవరణాంతరములో ఆత్మచైతన్యమంటరించి యుండుటచేత నిదిశాశ్వతసత్యప్రకాశమగుటచేత అణువు ఆవరణమేగాన ఈ అణువుతో మధ్యేకల్పితావరణములకు నాశనముసహజముగతప్పదు. లేనివిగాన యేనాటికైనను ప్రళయముతప్పదు.

శబ్దస్ఫోటనములతో మొదటిఉత్పత్తిగానగుటచేత మరల అంత్యములోను శబ్దస్ఫోటనములతోనే ప్రమాదప్రళయములతప్పవు. ఈశబ్దస్ఫోటనము లెంతెంత అధికములో అంతంత విశాలవ్యాప్తితో ప్రమాదప్రళయములుతప్పవు. ఉత్పత్తిగానైన భూతాదులకు మరల నాశనభూతాదులతోనే ప్రమాదప్రళయములగ భూతములంతవరకు గలుగును.

ఇందకుదాహరణము:- ఒకతుపాకిగుండుగాని, అగ్నిగోళముగాని పేలినచో దేనికి ప్రమాదములు? ఆవరణములకే ప్రమాదప్రళయములు గలుగునుగాని నిరావరణకే ప్రమాదప్రళయములును గలుగవు. శక్తియెప్పటికి అంతర్గతము లోనుండియే బాహ్యాత్మములోనికి రాగలుగును, శక్తిలేనిదే యేపనియును జరుగవు. శక్తిసర్వ

మూలప్రధానకారణము. శక్తి రెండువిధములు. ఒకటి ఆత్మశక్తి రెండవది ప్రకృతి రూపశక్తి. ప్రకృతము ప్రకృతిప్రత్యక్ష ప్రమాణములో ఆత్మశక్తిని తెలియజా లము. ప్రకృతిశక్తి వస్తుగుణకాలభూతాదులనాశ్రయించియున్నందుచేత ప్రత్యక్ష ప్రమాణానుభవములుగానున్నది. ప్రకృతిశాస్త్రవేత్తలు ప్రకృతిజన్యభూతాదులలో గలశక్తినే ప్రధానమని పరిశోధించిరి. వీటిలో క్రమాదగుణములున్నవని దెలిసియు ఆధ్యాత్మికశక్తిని అభిమానించి యెఱుంగనిదోషముతో ఆదరించరైరి. ప్రకృతిశక్తి క నేక ఉపకరణాదులు బాహ్యములో భూతాదిరూపములతో సజాతీయత గాకావలెను.

సర్వశక్తి శబ్దమూలములోనున్నది శబ్దము సర్వాధారమూలశక్తియని శబ్ద స్వరూపబీజాక్షరములతోగల మంత్రరూపముతో అధ్యాత్మికశక్తితో ఉపాసనాది యోగవిధానముతో మనమహర్షులుకనిపెట్టి సర్వమునకును మనస్సుకారణమని మన శ్శక్తితో నిచ్చటనే సర్వశక్తులను సాధించి ప్రయోగబలముతో అస్త్రములుగను, శాపములుగను, వాగధీనములోనుంచుకొని మరల అనుగ్రహమునకును తమస్వాధీ నతిలోనే నుంచుకొని ఉభయసామర్థ్యములతో మహర్షులై దేవతలకును రాక్షసుల కును భయమునుగలిగించినవారలై తమకధీనులుగ జేసుకొన్నవారలైరి. సంహార శక్తి ఉపసంహారశక్తుల రెండిటిని గలిగిన స్వతంత్రులైరి. ప్రకృతిశక్తిలో నీఉప సంహారశక్తులు దుర్లభము. ఇదే ఉభయభేదము. ఇట్టిశక్తిని సామాన్యముగనే మన మహర్షులు తలంచి ఉదాసీనులై అధ్యాత్మిక ఆత్మశక్తినే ప్రధానమని తలంచి నిరం తరము, సర్వమూలకారణప్రకృతిరూప తనుమనస్సును ఆత్మయందే లీనమార్గముతో నుండగలిగిరి.

శక్తికి స్త్రీవాచక మెటులగలిగెననిన, సర్వసృష్టికి మూలకారణముజనని. ఈజననియేమూలమాయ సృష్టికిపూర్వరూపము జనని. మరల సర్వజీవరాసులకు జననియేను. ఈజననియే సర్వశక్తిస్వరూపము. ఈజననిలో సర్వశక్తులున్నందుచేతనే సృష్టికిని సర్వశక్తులుగలిగినవి. ఇవిప్రత్యక్షములు. మనకును సర్వసృష్ట్యాదికిని పూర్వరూపముమాయ మాయగ జనని శబ్దవాచికముగాన, దీనికి ఉత్తరరూపము ఆత్మగాన ఆత్మకు నిదిరెండవదిగాను సృష్టిజన్యగుణముగా నుండుటచేత దీనికి శక్తి వాచకముగ స్త్రీవాచక లింగచిహ్నముగా వ్యవహారికమాయెను.

శబ్దముతోసర్వమూల మెటులనిన శబ్దస్ఫోటనముతో వాయుచలనము, వా యుచలనముతో రూపతేజస్సు. తేజస్సుతో రసరూపజలము జలముతో గంధగుణపృ థివిగమార్పులు జెందుచున్నవి. ఇవేఆవరణములు. మరల శబ్దస్ఫోటనముతోగల

వాయుచలనముతో సర్వములకు స్పర్శగాగలిగి స్ఫోటనముగలుగును. స్ఫోటనముతో ప్రవృత్తియు నివృత్తియునగును. తదకీశబ్దము ఆత్మలోలీనమగును కాబట్టిశబ్దమేసర్వాధారము. ఒకశబ్దముతోనే సర్వశక్తియునుగలుగుచున్నందుచేత శబ్దశక్తి నెఱుగక మిగతవాటిని ఆశ్రయించుట సామాన్యమగును.

మూలప్రకృతిమాయలో నెంతఆత్మశక్తియున్నదో మనమనశ్శక్తిలో నంత యునున్నది. సర్వసృష్టిసమష్టితో బ్రహ్మాండములో మాయగను వ్యష్టిసృష్టిలో ప్రత్యేకించినందుచేత మనస్సుగామాఱ్పడెను. మనకుమనశ్శక్తి ప్రధానముగను, విరాడీశ్వరత్వమునకు మాయప్రధానముగనున్నది ఏ ఒకశక్తిని జయించినను తుదకు రెండునొకటేయగును. మనస్సుమాయ, అరూపమయినందుచేత సృష్టిలో రూపమునకును ఆత్మతోఅరూపమునకును ఉభయత్రిసాధనములు. ఇవి ఆత్మలో విజృంభింపవు. ఇందుకు దృష్టాంతము జడభగతోపాఖ్యానమేచాలును. ఇతను శక్తికతీతఆత్మయోగముతో నుండటచేత శక్తియేమియును జేయజాలక భయకంపాదులనొంది శక్తిప్రదానోపాసకుని నే సంహరించెను. శక్తితో నెప్పటికైనను స్నేహము ప్రవర్తనముగాదు సర్వదావర్జ్యము సర్వధాప్రమాదము విషసర్పమునుపోషించి పెంచిన నెంతఫలమో తుదకట్టిఫలముతప్పదు

ఈవిషసర్పస్వరూపముతోనే మన దేహములో కుండలినీశక్తిగనున్నదని అన్వయముగబోధించిరి. దీని నిరోధమార్గమే జ్ఞానమార్గమని ఆత్మమార్గమని బోధించిరి. సర్పముకుండలాకృతితో వృధివిలింగమును సార్థత్రివలయముగ చుట్టుమార్గమివ్వక నిరోధించుటచేత అధః కుండలీనిరోధమని ఉపాయములుగ బోధించిరి. అన్నియుచు సమన్వయములతో పురాణములు, వేదములు, శాస్త్రములు, తంత్రములు అనుకూలములగును. విరుద్ధార్థములెన్నటికిని కానేరవు. ప్రకృతకాలము విప్లవముతోవిసుగుకుకారణముగనున్నది. ఈశక్తి ఉభయమధ్యస్థ కార్యకారిణిగ సృష్టికిని, ఆత్మకును సంధిగ మహాశక్తిగనున్నది శుద్ధజ్ఞానవైరాగ్యముతో స్వస్వరూపాత్మకును త్రిగుణములతో సృష్టిజగత్తుకును తమస్సుతో ప్రమాదమునకును కార్యకారిణిగనున్నది.

మూలప్రకృతికే శక్తియనిపేరు. శక్తియన అణువాదిగ నెంతటిమహత్తరకార్యములనైనను సంకల్పతృణమాత్రములోనే అవలీలగా కల్పించి సృష్టిస్థితిసంహారములతో మహామాయతో వ్యామోహింపజేసి తుదకేమియును లేకుండజేయును. వర్ణనాతీతము. మొదటనేమియును లేనిదిగానుండి అనంతరమింతటి అత్యద్భుత

విచిత్రకార్యకారణముగ అపరిమితమయి ఊహింపరానిదిగనున్నదో అందుకే శక్తియని పేరుగలిగెను. ఇదితుదకు మన దేహములో మనస్సుగాయున్నది.

—o—

నాదబిందు కళాస్వరూప వివరము.

కళాతీతమే ఆత్మ. కళయనగా శాంత అమృతానంద ప్రకాశస్వరూపముతో శుద్ధమూలప్రకృతిలో ప్రతిబింబితము వర్ణింపరానిది. ఇది కేవలశుద్ధమాయలోని ధృవకళ. ఇది సంపూర్ణానంద ఆత్మలోని యొకయంశమేను. ఇదె మొదటి సప్తదశీకళ. ఈకళ కేవల శుద్ధప్రకృతిలో మహదంశగానున్నది. దీనికే శ్రీరాజరాజేశ్వరీయని శ్రీవిద్యతో నామముగలిగెను. ఇదివృద్ధస్వరూపిణి. మరలనిదే కళయే రెండవరూపముతో షోడశీకళతో యవ్వనస్వరూపిణిగా త్రిపురసుందరిగను మూడవరూపముతో పంచదశీకళగ బాలరూపిణిగ లలితగను శ్రీవిద్యలో మహావిద్యోపాసనగ రహస్యవిద్యగానున్నది. రహస్యమనగా కేవలఆత్మవిద్యకే సమన్వయము. కేవలపరిశుద్ధాంతఃకరణజ్ఞానికే నీవిద్యబోధకాగలదని చెప్పుటకుబగులుగ రహస్యమనిరి. గుప్తమనస్సుగలవాణికే లభించువిద్యయనిఅర్థము. కేవల తామసాహంకార వర్జితునికే, రహస్యమనికూడఅర్థము. ఈకళాంశ చంద్రకళగా ప్రతిశక్తిస్వరూప దేవికిని శిరస్సునందు తప్పకధరింపబడియుండును. ఇదేనిదర్శనము. మనకుగూడ శిరస్సున సహస్రారమందు చంద్రకళాంశమున్నది. ఈచంద్రకళ కేవల సోమాంశఅమృతస్వరూపము. ఇదేరసరూపముతో సుధాసింధువు. ఇదేయజ్ఞాదులలో సోమోత్పత్తిగ సోమలతగాగల క్రియాదులుగ జేయుదురు. యజ్ఞముతో సోమపానఫలముగూడనున్నది. ఆగమతంత్ర వేదభాగములతో భేదరూపనామములతోనున్నదేగాని తుదకు సర్వమునొకేయంశము. ఈచంద్రకళను ధరించినదేవియే దేవిగాని తదితర దేవతలు దేవినులుసామాన్యులు. శ్రీమహావిద్యలో ఆత్మాంశమును కళాంశముతో అతిప్రాముఖ్యతగా గ్రహించినందుచేత నీకళాంశము అత్యధికాధిక్యతగా వర్ణించి ఉపాసించిరి యోగులైరి. ఇదిఆత్మచైతన్యశాంతకళాంశము కేవలశుద్ధాంశము అమృతాంశము.

ఈ శ్రీమహావిద్యను పంచబ్రహ్మలు, బ్రహ్మమానసపుత్రులు ఋషుల

సంఘము, దేవతలసంఘము, పరమ భాగవతసంఘము, యక్షరాక్షసాదులు శ్రీరామాద్యవతారమూర్తులు, వీరువారలనియనసేల సర్వులు ఉపాసించి వైరాగ్యముతో జ్ఞానముతో ముక్తులైరి. తుదకు సన్యాసులు జ్ఞానులు యోగులుగూడ ఉపాసించి మార్గదర్శకులైరి. కామాదులతో ఉపాసించినవారలు హతులైరి. ఇందుకు కారణము తామసగుణమే. దానివల్లనే చెందిరి ప్రమాదము. తామసగుణరాక్షసాదులు నీవిద్యారహస్యమెఱుగక అహంకారవ్యామోహాదులతో అప్రమత్తులై మార్గమధ్యలోనే హతులగుచున్నవారలైరి ఇందుకుసప్తదశీ శ్రీలలితాపురాణములే తార్కాణములు. మూలమురు శ్రీవిద్యారహస్యమెఱుగనిమూర్ఖులు తామసమనస్సుతో సర్వప్రమాదము దుఃఖము ప్రళయమునుబొందిరి. శాంతశుద్ధసాత్వికమనస్సుతో ప్రమోదానందము ను బ్రహ్మముమహొందిరి. మనస్సును కనిపెట్టుట దుస్సాధ్యము. ఇందుచేతనే శ్రీశంకరభగవత్పాదులు, మనఃప్రసాదమే ముఖ్యమని సర్వవేదాన్తసిద్ధాంతసారగ్రంథములో,

శ్లో॥ మనఃప్రసాద సిధ్యర్థం సాధనం శ్రూయతాంబుధైః।
మనఃప్రసాదో యత్నస్స్యాద్యదభావే నసిధ్యతి ॥ ౧౦౫ ॥

శ్లో॥ మనోఽప్రసాదః పురుషస్యబన్ధో
మనఃప్రసాదో భవబన్ధముక్తిః
మనః ప్రసాదాధిగమాయతస్మా
న్మనో నిరాసం విదధీతవిద్వాన్ ॥ ౩౭౮ ॥

వివరించిరి. వేదములోగూడ అంతములో ఓంశాంతిఃయని ముమ్మారువచించిరి. శ్రీవిద్యతో జ్ఞానముతో సద్యోముక్తినిజెందుదురు. కామాదితమోగుణములతో దీర్ఘకాలముతో ఏనాటికి ముక్తులగుదురో? ఇందులో ఆచార భేదములతో అధికానర్థప్రమాద ప్రళయసన్నిహితులైరి. కలియుగములో చెప్పనవసరమేలేదు. మిగత ఉపాసనలకు విద్యయని నామకరణములేదు, గాని యీవిద్యకే శ్రీమహావిద్యయని నామకరణముగలిగెను. శ్రీయనగ, కేవలమోక్షమునకే సమన్వయముగాని యితరములకుకాదని స్పష్టము. శ్రీవిద్యామహిమాతిశయములు నీపురాణములనుచదివినవారలకు స్పష్టమగును.

ఈశక్తియేబిందువుగా చలనముతో మార్పుజెందెను. ఈబిందువు ప్రణవమునకు ముఖ్యప్రాణస్వరూపము. బిందువుతోనే ప్రణవమునకుశక్తిగలిగెను. ఈ బిందువే సర్వసృష్టికి కారణము. బిందువు తేజోంశము బుధ్యంశమును రూపాంశ

మునుకూడ బిందువేను. బిందువుతో కాలగుణభూతాదులు, బ్రహ్మాండములు, సర్వవాఙ్మయముగలిగెను అధోముఖముతో నివన్నిటికికారణము. ఊర్ధ్వముఖములో లీనమునకు కారణము.

బిందువుతో వాయుప్రధానముతో కాలమునను సరించి భూతాదులతో శబ్దనాదముగలిగెను. ఈనాదమునకు ఆకాశమాధారము. ఇదిసర్వదా కేవలశుద్ధాకాశములో నాదముగలుగుచుండును. ఇదినిరంతరము నొకేవిధముగ త్రికాలములందు స్వయముగ మ్రోగుచునేయుండును. తమోగుణములో దీనినికనిపెట్టజాలము. వినజాలము. ఇదేశబ్దము మనహృదయాకాశమునందు నిరంతరము ప్రాణాగ్నియున్నంతకాలముండును. ఇదేఅనాహతము. ఈనాదమును సర్వదా ఎవడు తనచెవులతోవినునో లేక చెవులలో ధ్వనిగా నిరంతరము గలుగుచున్నదగునో అట్టివారలు కొంతవరకు ధన్యజీవులు, అధికారులు. ఈనాదమే సర్వవ్యవహారములకు ముఖ్యకారణము. ఈనాదము ఆత్మస్వరూపముగాన చరాచరములందన్నిటియందున్నది. ఆకాశమెచ్చటనుండునో నాదమచ్చటనే తప్పకయుండును, సిద్ధాంతము నాదములో సన్నియును లీనములగును. నాదముబ్రహ్మముగాన ప్రణవమునకును నాదప్రధానముతో తుదకు ఆత్మనుబొందును. నాదముక్రిందినుంచి (మూలాధారమునుండి) ఆత్మవరకును ప్రధానముగనున్నది. ఉపాసనాయోగముగగూడనున్నది. నాదముస్వరప్రధానము ఆత్మస్వరూపము మనలో నాదరూపముతో నున్నది. కాబట్టి సర్వవ్యవహారములకు నీనాదమే ఆధారము. నాదోపాసనక్రమముగ బాహ్యాదులను వినకుండ కేవలము హృదయాంతర్గతనాదమునే అభ్యాసయోగముతో వినగ దశవిధనాదములను తెలిసి తుదకు నిరంతర ప్రణవనాదముగలిగి యితరాదులను వినుటకవకాశములేక నీనాదముతోముక్తినిజెందుదురు, కళాస్వరూపమే శక్తిస్వరూపము. బిందువే ఆసనము, క్షేత్రము. నాదమేరూపము. ఇచ్ఛాజ్ఞానక్రియాశక్తులివేను. తమోలోకములో శాంతికళాంశమే చంద్రుడుగను తేజోంశమే ప్రకాశసూర్యుడుగనున్నది. ఈలాటివిశేషాంశములురహస్యములు, విచారపరిశోధనాంశములు తత్త్వములు శ్రీవిద్యలో అపారములుగనున్నవి. శ్రీవిద్యయనగ ప్రకృతియొక్క అద్యంతములను పరిపూర్ణముగ తెలుసుకొనదగిన మహావిద్య. మహాగుప్తగామిసీ గంగాయమునతో సరస్వతివంటిది. అంతరజ్ఞానరూపిణి. రహస్యమనగా కేవలశ్రమతో జ్ఞానములో విచారశ్రద్ధలతో గురుముఖముగ తెలుసుకోదగినదేగాని (కేవల) స్వయముగా ప్రారంభములో తెలియవలసినదికాదు, అది ప్రమాదమునకే కారణము. సాంప్రదాయ

నుసారముగ పరంపరగా శుద్ధ వేదమార్గముగా అనుసరించవలసినందుచేత రహస్య
మని వదించిరి. స్వేచ్ఛగా బాహ్యములో విసువదగినది కానందుచేత గుప్తవిద్యయని
పలికిరి. రహస్యశబ్దముమనకుకూడ సర్వవ్యవహారములందును జాగ్రతకొరకు భద్ర
తకొఱకు మననిత్యమువాడుకలోనున్నది. రహస్యమనువచనము నూతనము, విరు
ద్ధముకాదు ప్రకృతినిదాటవలెనననినవారలు సత్యములో నీవిద్యాఉపాసనతోనే
క్రమముగ దాటిననేముక్తులగుదురు. ఈ విద్యతో జయించిదాటినవారలే పరమ
హంసలు, సన్యాసులు, త్యాగులు, జ్ఞానయోగులు, ముక్తులు. దీనిసంపుటీకరణమే
మనకు వేదమాతగాయత్రిగా ఉపదేశించిరి. శ్రీవిద్యపరమసాధనము. దీనిసంపూర్ణ
తతో ఆత్మప్రాప్తి అతిసులభము. నాదబిందుకళలలో అమృతరసస్వరూపమున్నది.
ఆత్మరసస్వరూపుడు" రసోవైసః

ఇత్యాదిఉపనిషద్వాక్యములున్నవి. ఈఅమృతరసముతోనే ఆనందమును
గలుగజేయును. నాదముతో శ్రోత్రానందము, కళతో నేత్రానందము, బిందువుతో
సర్వానందమున్నది. శుద్ధప్రకృతిమిగిలియున్నంతకాల మివిప్రకాశించును కేవల ఆత్మ
లోదేనికిని ఆస్పదములేదు. ప్రకృతి కేవల శుద్ధస్వరూపముతో ఆనందస్వరూపిణి
యగును. తమోగుణముతో ప్రమాదరూపిణియగును. ఇదేమనస్సుగ మనలోతలంచ
వలెను. ఆత్మరసస్వరూపుడుఅని యనగా ఆత్మలోనేమియును లేదుగాని కేవలశుద్ధప్ర
కృతిలో రసస్వరూపమున కవకాశముగలిగెను. ఈనాదబిందుకళలు లేనిచో నిర్జీవమే
యగును. సృష్టియోజనమగును బిందువేయిచ్ఛాశక్తి. కళయేజ్ఞానశక్తి. నాదముక్రి
యాశక్తి. ఈమూడును ప్రకృతియందున్నందుచేత ప్రకృతిసంభవములందంతటను నివి
యుండును. నాదమేసత్తు. బిందువేచిత్తు. కళయేఆనందముగాన నీమూటితో సచ్చి
దానంద స్వరూపసమన్వయము. నాదముత్రిగుణము. (అ. ఉ. మకారములు)
ప్రణవము. దీనిసంపూర్ణమే బిందువుఏకము. దీనిస్వరూపమేకళ. శుద్ధప్రకృతిలో
కళ విరాట్టులోబిందువు జీవాంతమునాదము. నాదస్థానము హృదయాకాశము
బిందుస్థానము సహస్రారము. కళ తదుపరిచంద్రమండలములోనిది. కేవలసుద్ధస
త్వాంశము. జ్ఞానాంశము. ఈకళతో సంపూర్ణఆత్మస్వరూపమగును. ఈనాదబిందు
కళలు శుద్ధసత్వములో జ్ఞానరూపమగును. రజోగుణములో శ్రీవిద్యలో శ్రీచక్ర
రూప ఉపాసనవిద్యగను తమోగుణములో బాహ్యములో ఉత్పత్తిస్థితులుగ సమన్వ
యము. శుద్ధమూలప్రకృతి జ్ఞానములోగల అమృతకళాంశమే బ్రహ్మాండములో
ఈదంశప్రతిబింబితముగా మనకు చంద్రుడుగానున్నాడు. ఆకళాంశములోని సర్వగుణ

ములింకలో అంశాంశములుగ నిలిచియున్నవి. చంద్రిణిలో అమృతాంశమునకార ణమిదేను. ఈ అమృతాంశమే మ లోకములో ఓషధులందు అమావాస్యయందు శోషించిన చంద్రికళాంశము సుషుమ్నారూపముతో సూర్యుణిద్వారా ఓషధులలో చేరి మనకు ఓషధరూపఫల సారాంశములో జీవుల కుత్పత్తికిని జీవితములకు కారణ మయియున్నది. ఈ చంద్రిణిలో శుద్ధఅమృతాంశ కళలతో అపరపక్షములో స్వర్గములో దేవతాగణములకు నీఅమృతస్వరూపరసాస్వాదనముతో అమృతరూపు లుగ దేవతలుండుటకు ముఖ్యకారణము. ఈచంద్రికళల నిత్యకళగా వృద్ధిక్షయా దులతో పంచదశికళలుగానున్నవి. ప్రకృతివికృతులతో నీలాగున నుండుటకు కార ణము శుద్ధమూలప్రకృతిలోగల ఆత్మాంశకళయే ధృవకళగానున్నది. క్రమగత ముతో మనకీచంద్రికళలు ఈశ్వరత్వముగలవాడు అనిత్యజీవుడుగానున్నట్లుగా నున్నది. శుద్ధఅమృతమునకు బదులుగా మనలోకములో క్షీరములకు సహిత మీ సంజ్ఞగా కల్పించినట్లుగానున్నది. క్షీరములకును చంద్రిణికిని సంబంధములుగా పుట్టుకగా అంశాంశములతో వేదశాస్త్రపురాణములు బోధించెను. క్షీరములందు చంద్రిణిలోగల శుద్ధశ్వేతరూపము, అమృతగుణము రసమున్నందుచేతనే క్షీర ములు మనకు అమృతాంశముగనుండుటకు కారణము. అధోముఖముతో సృష్టి క్రమముతో క్రమముగా మార్పులతో మూలములోని గుణములు తదాంశములు గానున్నవి. మార్పులకు త్రిగుణములే కారణము. ఈచంద్రికళల విమర్శనలు ముందీగ్రంథములో చిత్రపటముతో విమర్శనలు చూచినబోధకాగలదు.

నాదస్థానముహృదయమగుటచేత జీవునికి ఆకాశస్థానమగును. ఆకాశము జీవాంతభూతము, ఇందుకొకదృష్టాంతము. పాశ్చాత్యఆయుర్వేదవైద్యులు మన అంతరములోగల శబ్దము ను దేహమును పరీక్షించునపుడు యంత్రముద్వారా హృద యస్థానమునందేచూచి గ్రహించుచున్నారు. శబ్దమునకు ఆకాశమునిలయము. శబ్దము బయటికివచ్చుటకుకారణము వాయువు. వాయుసంధానముతో మనజ్ఞానేంద్రియ మగు శ్రోత్రముతో గ్రహింతుము. మనవేదఋషులు ఉపాసనాదియోగాదులతో యంత్రసహకారములేకనే స్వయముగ వినగలిగిరి. ఆంతరదృష్టి, ఆంతరవిద్యలు, ఉపాసనాది యోగవిధానములు ఇటీవలవారలకెట్లు తెలియును. వేదమువల్ల సం ప్రదాయసిద్ధ యోగమువల్లను తెలియదగినవి. ఇట్టిసర్వవిద్యలకు నిలయముగా గలమనము ఉదాసీనతతో పరవిద్యలతో ప్రత్యక్షప్రమాణములతో బాహ్యముతో దూరస్థులై పరాధీనులమయితిమి. మనసంస్కృతవిద్య నభ్యసించనికారణముతో

సర్వస్వతంత్రిత శక్తిని విడచి అతంత్రులమయితిమి. బిందువు తేజోరూపము, ఈశ్వర స్థానము ప్రణవస్వరూపము, నాదాంతముతో తెలుసుకొనగలుగుదుము. బిందువే బుద్ధిస్థానము ప్రకాశము శ్రీవిద్యకు బిందువుముఖ్యము. శ్రీవిద్యయనగా కేవల మోక్షవిద్యయేయని తెలియవలెను. ఉపాసనాదియోగములకు సాధనగా షడాధారకమలములతోను వీటికి సంధిరూప కోణములతో చేరి ఉపరిబిందువుకో శ్రీపరమేశ్వరికి స్థాననిలయము శ్రీవిద్యారహస్యముయియున్నది. బాహ్యపూజగోనిని ప్రారంభకులకు భూప్రస్థారముతో శ్రీచక్రయంత్రరాజముగను, అంతరోపాసకులకు జ్ఞానరూపముతో దేహమందే సన్నిసాధనలతో శ్రీచక్రరూప మేరుప్రస్థారముతో నాదబిందురూపమయియున్నది బిందువు స్థిరసంజ్ఞగ బుద్ధిస్థానముగ తేజోరూపముతో వుపాసనాదియోగముతో చూడగలము. నాదము మనఃప్రధానముతో చలనసంజ్ఞగాగల ఉపాసనాయోగము. ఇది జీవపంచభూతములతోను, బిందువు యొక్క ఉపాసన ఈశ్వరి పంచభూతములోచేరిన ఆత్మచైతన్య తేజోరూపోపాసనగనున్నది. ఆవల సర్వపరములతో మహాతత్త్వములో సహస్రారాంతముతో ఆత్మస్వరూపము అమృతసోపానతో సుధాసిధువుగ ప్రారంభమయి సమాధినిశ్చలమైన తర్వాత స్వస్వరూపముతో కళాస్వరూపమేర్పడును. తుదకీకళాంశము సంపూర్ణముతో స్వస్వరూపమగు ఆత్మప్రకాశమగును. శ్రీవిద్యతోతప్ప మరేవిద్యతోను సంపూర్ణవిద్యకాజాలక శేషించును. అప్పుడయినా మరల శ్రీవిద్యలభించి శ్రీవిద్యతోనే సంపూర్ణతగలుగవలెను. లేకున్న శేషించిన సమాధిలోనుండును. శ్రీవిద్యతో మూలప్రకృతిఅంతమగను. మూలప్రకృతిని సంపూర్ణముగా శ్రీవిద్యతో దెలిసినవారలై అతితులుగావలెను. కేవలజ్ఞానముతో ఆత్మజ్ఞానముమాత్రము గలుగునేగాని మూలప్రకృతి ఆవరణబంధముతొలగదు. బంధమోక్షవిద్య నిరావరణవిద్యయగు శ్రీవిద్యనుదెలియనిదే నెట్లతీతులగుదురు. తుదకు జ్ఞానులయినందుచేత నిమిత్తమాత్రముతోనైనను శ్రీవిద్యారహస్యమునైనను దెలిసినచాలును వీరలు కేవలశుద్ధులుగాన జ్ఞానరూపముతో తెలుసుకొన్ననుచాలును. ఇదే రహస్యమునకర్థము. విద్యకర్థము జ్ఞానము. శ్రీపదమునకర్థము మోక్షము కేవలజ్ఞానులకు నీవిద్యయొక్క రహస్యము సూక్ష్మము తెలియడమేచాలును. పరిపూర్ణులయినందుచేత నిమిత్తమాత్రము అందుచేత కేవల తురీయాశ్రమ స్వీకారముగల శంకరానులకును మహర్షులసంఘములవారికిని, దేవతాసంఘములకును తుదకు త్రిమూర్తులకును పంచబ్రహ్మలకును నీవిద్య మూలవిద్యగనున్నదని ప్రసిద్ధప్రమాణములతో దెలియుచున్నది. సర్వమూలముతోగణా

మూలప్రకృతిగానైనది. ఆత్మకు రెండవదిగానున్నది. పంచబ్రహ్మల కలితముతో మూలముగ మూలప్రకృతి ఆసీనురాలై యున్నది. సర్వముసృష్టిలోనిదేగదా. ఆదిలో నిదేసృష్టిగానైనది. తర్వాత దీనిమూలముతో సర్వసృష్టియైనది. ప్రతిదియు కష్టపడి అభ్యాసముతో కాలముగడిపినగాని యేదియు ఫలానుభవములుగానేరవు. నిష్కారణముతో నేదియు సులభముగాలభించదు. స్వారాజ్యములభించవలెనన్న సామాన్యముగ లభించెనా? ఎంతకాలము, ఎన్నిశ్రమలు ఎన్నిప్రాణనష్టములతో నిశ్చలతత్త్వముతోగదా నీలో అల్పక్షణిక సుఖసంపత్తియగు స్వారాజ్యములభించెను. సర్వాతీత శాశ్వతస్వరూపానంద ప్రాప్తిగావలెనన్న, నెంతటి ఏకాగ్రవిచారముతో లభించగలదు? అశాశ్వతములకును, శాశ్వతములకును తారతమ్యములను దెలియవలెను అభిమానులు గ్రహింతురు. ఎంతవివరించినను, చదువుటకును వినుటకును ఆనందముగానున్న నేమిప్రయోజనము. ప్రవృత్తి అభ్యాసయోగులుగా నగుటముఖ్యము, సాధనతోగాని సర్వసంపత్తి పూర్ణతస్వానుభవము గలుగదు. ఇందుకు శుభతీవ్రేచ్ఛావాసనలు ప్రధానములు, ఇవిరెండువిధములు. ఇహలోకసంబంధవాసనలు, పరలోకసంబంధవాసనలు. ఎవరెవరు వారియిచ్ఛానుసారము అభిమానించి అనుసరించవచ్చును. వాసనలు మనస్సునాశ్రయించి ప్రవర్తించును రెంటికిని యెడతెగని సంబంధబంధము.

సర్వజగత్కారణమునకును, మోక్షమునకును నాదబిందు కళలేముఖ్యములు. ఇవిగుణభేదములతో మార్పులతో సృష్టిలో అధోముఖములుగను, మోక్షములో ఊర్ధ్వముఖములుగనున్నవి. సర్వకారణకార్యములుగనున్నవి. బహిర్ముఖబాహ్యములో సర్వవ్యవహారకారణ కార్యరూపములుగ అధోలోకమగు మనలోకములో స్థూలాకారములుగను, సృష్టిస్థితిలయాదులుగనున్నది. అంతరములో సూక్ష్మములో తేజోరూపముతో ఉపాసనాదియోగాదులుగ స్వస్వరూపానందప్రాప్తికారణ కార్యములుగనున్నది. కారణములో సర్వము స్వస్వరూపానంద స్వానుభవముతో దీర్ఘకాలమనుభవామృత రసస్వరూపముగనున్నది. అతీతమున భేదమేలేక సర్వసంపూర్ణకళతో అద్వితీయముగ శాశ్వతి నిత్య సత్యముగనున్నది. ప్రయత్నములేనిదే యేదియును సంభవింపదు. ప్రయత్నమే ప్రబలము. నాదబిందుకళలు మూడు దేహములందనుసరించి తదనుసార అవస్థలుగ సర్వమూలముగనున్నవి. తుదకు జడాదులందు సహితము అంశాంశగానున్నవి. ఇవిఆత్మస్వరూప ప్రకృతితోచేరిన చిహ్నములుగానుండుటచేత ప్రకృతిస్వరూపానందములుగ మనకగుపడుచున్నవి జడమగు

ప్రకృతిస్వరూపగుణములుగావు. ఆనందము, నాదబిందుకళలు చైతన్యప్రకాశ ఆత్మస్వరూపములుగా తెలియవలెను. ప్రకృతి భేదములకుకారణము. జ్ఞానముతో సర్వమును దెలుసుకొనుచున్నాము. జ్ఞానమేచైతన్యము. చైతన్యమే ఆత్మస్వరూపము. ఆనందము. ఈజ్ఞానము బాహిర్గతముతో ప్రత్యక్షవస్తుదర్శనముతో వస్తుజ్ఞానముగా భ్రాంతిచెందినది. దీనికికారణమెక్కడిది మూలమెక్కడిదియని అంతరములోనాలోచించినగదా తుదకెక్కడికిచేరినిలుచునో తెలియగలదు. దూరమాలోచించక అల్పసంతుష్టులగుదురు. ఎవరితరము. నాదములో పంచభూతములుత్పత్తిగలిగినవి. బిందువుతో ఆనందముగలిగినది. కళతోస్వస్వరూపముగలుగును. కళతో ఆనందరసముత్పత్తితో చలనముగలిగి నాదముతో భూతమయినది.

ఓం హరిః తత్సత్.

—♦—

అవ్యక్తతత్త్వము.

ఈ అవ్యక్తతత్త్వము సర్వమూలము. సృష్టిస్థితిలయాదులకు అవ్యక్తమే కారణము. దీనిపేరునుబట్టి తెలుసుకొనదగిన ముఖ్యాంశమనేతోచును. అవ్యక్తమనగా స్పష్టముగ తెలియరానిది. తెలియరానిదానిని తెలుసుకొనుటే ముఖ్యాంశము దీనిని తెలుసుకొనుటకు జ్ఞానమత్యావశ్యకము. ఇదిజ్ఞానముతోపరిసమాప్తియగును. దీనిని తెలియనివో సర్వమునకు ప్రతిబంధకములుగనుండును. దీనిం తోచనివ్వకుండా జేసి ముందుకుపోనివ్వక మరలవెనుకకు త్రోయుచుండును. అనగా అజ్ఞానమని చెప్పవచ్చును. ఏతుదకైనగాని దీనిం తెలిసికొనిననే స్వస్వరూప సచ్చిదానందప్రాప్తి అనుభవము. ఇది ఆదిలోనేమియును లేనిదిగాన, అంత్యములోను యేమియునులేనిదే యగునుగాని నిలువజాలదు. ఏమియునులేనిదిగా నుండుటచేతనే దీనినామూలాగ్రమును దెలియుట దుర్లభమగును. ఇదిపరిణామములో తుదకనంత రూపనామ వికారాది సర్వగుణ క్రియాకర్మలుగ మార్పుజెందును. ఈ అవ్యక్తము ఆత్మకును జీవునికిని మధ్యలోసంధిగా పొరవలెనుండుటచేత ననేకపొరపాటులకును ప్రమాదములకును కారణరూపముగనున్నది. ఇది ఆత్మకు కేవలము రెండవదిగను సమీపముగనున్నది. ఇది కేవల పరిశుద్ధముతోచేరిన అవ్యక్తము. క్రమ

ముగ త్రిగుణములతో మరల ప్రతిగుణమందును నిది అంత్యావరణముగ స్థూలసూక్ష్మకారణ రూపాంతరములుగ అంతర్గతమై యుండును. కేవల తమస్సులో వర్ణనాతీతము. ఈ అవ్యక్తమునకే తమస్సులో సుషుప్తియందును. ఇదిపునరావృత్తులను సర్వదాగలుగజేయుచుండును. ఈ అవ్యక్తము తుదకు జడాదులను సహితమావరించియున్నది. ఈఅవ్యక్తముతోనే మహత్తు, అహంకారాదిగ నితరావరణములు గలిగెను. ఈ బ్రహ్మాండము ఈలాగుననే ఆవరణములతో ఆవరించియున్నది. సృష్టి జగత్తుకును జీవత్వమునకు నిదేముఖ్యకారణము. ఇది చాలాప్రమాదములకు కారణముగ నున్నందుచేత వ్యవహారములకును ఆత్మకును సర్వప్రతిబంధకముగా నుండుటచేత రెండువిధముల తెలుసుకొనవలసిన ముఖ్యాంశము. ఆలస్యముతో నమిావప్రమాదములకే సర్వదాయున్నది. దీనినే అజ్ఞానమనికూడ చెప్పవలెను. ఇది క్షణక్షణము ఆవరించుచునేయుండును. దీనినే చీకటియనికూడ జెప్పవలెను. దీనిని జయించుటకే జ్ఞానమే సర్వత్రసులభము. ఇది ఆవరించకముందే జ్ఞానమును సంపాదించినచో సర్వత్ర దీనిప్రమాదములు బాధలు తప్పకతొలగును. అవ్యక్తము శాశ్వతముకానిది. కొంతవఱకు మాత్రమేయుండగలదు. ఆద్యంతములందు బొత్తిగాలేనిది. లేనిదిగనుకనే మాయయనికూడ జెప్పవచ్చును. దీనికింతటి బలమెక్కడిదని ఆలోచించినచో ఆత్మసన్నిధిలో అధిష్ఠానములో నుండుటచేత మధ్యలోదీనికింత బలమురాగలిగెను మనలోగలమనస్సు కేవిధమయిన రూపాదులులేకున్నను, నిరాకారముగనున్నను, బుద్ధిబలముతో నిమనస్సుకు సర్వవ్యవహారములందు అపరిమితశక్తి గలిగినట్లుగనే యనితలంచవలెను. మనస్సెటుల శాశ్వతముకాదో అటులనే నీ అవ్యక్తము శాశ్వతముకాదు. నీరెండుగూడనొకటేను.

—♦ వి శే షా ర్థ ము. ♦—

శాశ్వతసత్యప్రకాశమగు మనఆత్మను తెలియకుండాజేయడము, అశాశ్వతమగు జడ, దుఃఖ, అనర్థప్రమాద హేతువుగానున్నజగత్తును కనుపడునట్లుగాజేసి భ్రాంతివ్యామోహాదులతో ఆవరించి యనేకజన్మమరణ క్లేశములపాలుజేయడము తెలుసుకొనరానిది యనిఅర్థము. ఇది ఆద్యంతములందు యీలాగున నేమియును లేనిదిగా నున్నందుచేతనే బంధవిముక్తిని స్వస్వరూపప్రాప్తికి ముఖ్యావకాశకారణముచేత మిక్కిలిప్రయోజనకారిగ నున్నందుచేత తెలుసుకొనదగిన ముఖ్యాంశము. ఉభయసాధనాంశముగమధ్యలోసంధిగా అవ్యక్తముగనున్నది. జ్ఞానముతోనిది ప్రకృతము వ్యక్తముగానున్నదానిని (జగత్తును) అవ్యక్తముగ జేయడము, అవ్యక్తమును

జ్ఞానముతో నిది అవ్యక్తమనిదెలిసి అవ్యక్తమును వ్యక్తముగానున్న ఆత్మగా తెలిసి చూడడము అనుభవించడమే ముఖ్యసారము. అందుచేతనే వ్యక్తావ్యక్తములకతీతమై ఆత్మ యేగుణమునులేక సంపూర్ణఅద్వితీయానందముతో నున్నదని మన వేద పురాణాదులందు వర్ణించిరి.

శ్లో॥ వ్యక్తావ్యక్తగుణోత్తరం సువిమలం షట్త్రింశ తత్త్వాత్మకం ।
తస్మాదుత్తర తత్త్వమక్షర మితిధ్యేయం సదా యోగిభిః ।
వన్దే తామసవర్జితం త్రిణయనం సూక్ష్మాతి సూక్ష్మాత్పరం ।
శాన్తంపఞ్చమ మీశ్వరస్య వదనం ఖవ్యాపి తేజోమయం ॥

ఈఅవ్యక్తముతో ఉభయపక్షములు పరిసమాప్తి. ఆలోచించివిచారించినచో చాలసులభముగనే అరచేతిలోని మోక్షమువలెనున్నది. శాశ్వతముగా సర్వదాయున్న జ్ఞానమున్నచో అవ్యక్తమెక్కడిది? భ్రాంతి గాలేదు. ప్రమాదములు, పొరబాటులులేవు. ఈ అవ్యక్తమునకే సంధియని, దీనివల్ల సృష్టియగుటచే మాతయని జననియని (జాయయని) మూలప్రకృతియని, అందుచేతనే సంధ్యాదేవిగ, గాయత్రిగ, జ్ఞానమునకు వేదమాతగా, దీనిదాటుటకే నిత్యోపాసనగా. సంధులు సమష్టితో మూడువిధములుగనున్నవని దీని అన్వయక్రమముతో త్రిసంధ్యలుగ, జననాదులు జననితోగదా గలుగుటకు ముఖ్యకారణమని ఆత్మకును సృష్టిగానగుచున్న జీవునికిని జననసంధిగా మూలకారణముగా నున్నదని మాతయని, తల్లిఅనుగ్రహముతో జన్మాదులుండనేరవని ప్రథమములో మనకు ఉభయసంధిరాహిత్యమునకే నిత్యసంధ్యోపాసనగా జననితో సర్వకారణమని ఆత్మతోనేమియునులేదని సంధిగాగల జననిలేనపుడు జగత్తునకు జన్మాదులకవకాశమేయుండదని తప్పనిఉపాసనగా అవ్యక్తసంధిని తెలుసుకొనుటే వేదముసు అవ్యక్తమే జననియని యీ ఉపాసనే జ్ఞానమని జననిగాన, మూలప్రకృతి ప్రవృత్తితో కృతిగానున్నదని వేదమాతగాయత్రియని స్త్రీరూపిణిగ తాత్కాలిక నిమిత్తమాత్రముగ సంధిరాహిత్యమునకై ఉపాసింపజేసిన మహర్షులెరి. "మాతాపూర్వరూపం పితోత్తరరూపమ్" అని సంధి తల్లి యనంతరమేమియునులేదని సర్వకారణము తల్లియని శ్రీమాతా గాయత్రి దేవిగా గాయంత్రతాం్రయాతేః ఇతిగాయత్రీ)అని ప్రథమోపాసనగా ఉపాసింపజేసిరి. ఇదిజ్ఞానరూపమేగాని వేరుగాదు, మాయయగు జనని మధ్యలో కారణమయియుండగా దీనినతిక్రమించి యితరఉపాసనలతో నీసంధితొలగుటకు కారణములేదు. తొలగదు. స్త్రీరూపమువ్యవహారికము. త్రిమూర్తులకును మూలకారణము. గుణములు,

రూపనామాది వ్యవహారములు త్రిమూర్తులకు గల్పించినచో వ్యవహారదశతో సృష్టిస్థితిలయాంశతో నొకజననీ మూలకారణము గావలసివచ్చును. ఇట్టిస్థితులు లేని నిర్గుణముతో నేవిధముగా నుపాసించినచో అప్పుడే భేదములుండవు. భేదములతోనే ప్రశ్నలు. మూలప్రకృతిలేనపుడు సృష్టిజగత్తే లేదు. శక్తియే లేదు. శక్తి యని యనినచో శక్తికి కార్యకారణము లుండితీరును. ఇవిలేకున్న శక్తితో ననావశ్యకము. భ్రాంతి గావనియేయుండదు. శక్తితోనే త్రివిధగుణరూపములకు త్రిమూర్తులకు ముఖ్యకారణము. ఏకరూపముతో నిర్వివాదము. ఏకముతో పూర్ణముతో నేమియునులేదు. అప్పుడీగాయత్రీ ప్రశంసయే లేదు. తల్లిలేనపుడు తండ్రియుండడు. ఏకమే పూర్ణమేను, స్వస్వరూపమేను. అంతవరకు సర్వవిధములుగ సర్వకర్మలందను. సర్వమంత్రములందును, గాయత్రీమూలము మనకుతప్పనిది. సర్వదాసర్వత్ర ఉపాస్యము.

ఓం హరిః తత్సత్.

—o—

క్షేత్ర, క్షేత్రజ్ఞ వివరము.

సృష్టిపరంపరలో క్షేత్రసృష్టి మూలప్రకృతి ప్రధానముతోనొకటి. క్షేత్రజ్ఞసృష్టి ఆత్మచైతన్యప్రకాశ ప్రధానముతో నొకటిగ రెండువిధానములతో నున్నవి. సంపూర్ణఆత్మలో మూలప్రకృతితో ఆవరణరూపాదులుగ క్షేత్రసృష్టిజడములుగను, ఆత్మచైతన్య స్వస్వరూప ప్రకాశముతో జీవాదులుగ క్షేత్రజ్ఞసృష్టిచైతన్యములుగను రెండువిధములుగనగుచున్నవి. క్షేత్రసృష్టి క్షేత్రాంశాధిక్యతాసార గ్రహణముతో దినదిన ప్రవర్ధమానముగ అచరరూపాదులగు పర్వతపాషాణాదులును, లోహాదులును, పృథివిజలాంశాధిక్యరసముతో వృక్షతరు గుల్మ లతాదులును నగుచున్నవి. చరములగు సర్వజీవరాసుల దేహాదులు, పృథివీజలాంశాధిక రససార ఓషధీవ్రీహ్యాది ఫలసారాంశగ్రహణముతో నివి దినదిన ప్రవర్ధమానములగుచున్నవి. చరరూప జీవదేహాదులందు ఆత్మచైతన్య తేజోంశ అగ్నిరూపముతో క్షుత్పిపాసాది గుణములతో అశనాదులను గ్రహించుచు చరసంజ్ఞగ వృద్ధియగుచున్నవి. జీవత్వమునకును, జీవితమునకును, వాయుస్పందనముతో ప్రాణాపాన

ములుగ చలనముతో ఉచ్ఛ్వాస నిశ్వాసలుగలిగి చైతన్యస్వరూపాగ్నిని ప్రకాశింప జేసి సర్వవ్యవహారములకు జ్ఞానేంద్రియ, కర్మేంద్రియములతోను. మనశ్చతుష్టయ ముతోను వచనాదానగమనాది క్రియాదులతో సర్వవ్యవహారములతో నడిపించు చున్నది. జీవత్వమునకు, జీవితమునకు అగ్నిప్రధానము: అగ్నిప్రధానమునకు వాయువుప్రధానము. ఈ వాయువునిలిచినచో అగ్నియుప్రకాశించక వాయువు లో లీనమగును. ఈ రెండనులేనిచో జీవత్వమునకు జీవితమునకు ప్రమాణము గలుగును. ఈ రెంటితోనే క్షుత్పిపాసాది జీర్ణశక్తులుగ జీవదేహాదులకు గలిగినవి. అచరాదులందు నిట్టి అవకాశకారణములు లేనందుచేత భేదములుగ స్థిరములుగ నున్నవి.

ఇట్టిచరరూపప్రకాశదేహాదులందును క్షేత్రజ్ఞస్వరూపము కేవల సాత్వికగుణాం శాధిక్య దేహాదులతో మహదంశగా విరాడీశ్వరులుగను, క్రమముగ దేవతాదు లుగను, ఋషులుగను, తుదకు కేవల అల్పాంశముతో జీవాది దేహాదులందున్నది. ప్రమాణము, "మమైవాంశో జీవః, క్షేత్రజ్ఞంమాంవిద్ధి, క్షేత్రంప్రకృతిసంభవః"

పంచభూతములుగూడ క్షేత్రములకు ముఖ్యాధారములు పంచభూతముల లో ఆత్మాంశ చైతన్యాంశ తేజోభూతముగ ఉభయభూతమధ్యలో నున్నందుచేత సద్భావవికారములతో అచరాదులకును ఆత్మసంబంధ మంతమాత్రమే పంచభూ తాదులు సంబంధములుగనుండి ప్రకాశించుచున్నవి. (మిగతవిశేషములు ప్రథమ భాగములో చూడతగును.)

ఈదేహాదులు క్షేత్రరూప ప్రకృతిసంబంధములై మరలక్షేత్రముతో నుత్ప త్తియైనందుచేతను, మరలక్షేత్రసారములతోనే వృద్ధిగానైనందుచేత, ఏనాడీ క్షే త్రసారమును గ్రహించలేనిదిగానగునో ఆనాడేక్షీణించును. గ్రహించుటకు ఆత్మ చైతన్యరూప జఠరాగ్ని ప్రధానకారణము. ఈజఠరాగ్నితో నీజడరూప క్షేత్రదే హాదులకు చైతన్యతగలిగినది. నశించుటకు భూతత్వమే కారణము. ఆత్మచైత న్యాగ్ని అంతరించుటకు పంచభూతాదులలో అగ్నియు నొకభూతరూపాగ్నిగ నేర్పడి నందుచేత మార్పుజెందుటకుకారణము. భూతసంజ్ఞతో నన్నియు మధ్యలో కల్పిత కల్పనలుగా నుత్పత్తిగానైనందుచేత కల్పిత కల్పనల కేనాడైనా ప్రళయముతప్పదు.

మూలప్రకృతితో క్షేత్రదులేలాగువ మరల కల్పితములుగానైనవో అటుల నే ఆత్మస్వస్వరూపచైతన్య ప్రకాశముతో పంచభూతాదులలోగల తేజోభూతము అగ్నిభూతముగ కల్పితముతోనైనందుచేత భూతత్వగుణముతో అగ్నికి ప్రళయము

సంభవించెనేగాని ఆత్మస్వరూపచైతన్య అంతరాత్మకెంతమాత్రమీ సంబంధములు లేవు. కల్పితాదులకే ప్రమాదములు. క్షేత్రముతో ప్రత్యేకించి అంతరాత్మగా ప్రతీతిగా అధ్యారోపమైనదేగాని వాస్తవమెంతమాత్రమునుకాదు. సృష్టి యీవిధముగ క్షేత్రక్షేత్రజ్ఞ సంబంధముతో విరాడాదిగ సర్వజీవరాసుల పర్యంతము దేహములతో పరిణామాది వికారగుణములతో సర్వవ్యవహార హేతుభూత, జ్ఞానేంద్రియ గుణాదులగు, శబ్ద, స్పర్శ, రూప. రస, గంధములతోను కర్మేంద్రియ క్రియాకర్మలగు వచనాదాన గమనమాత్ర పురీషోత్సర్జనాదులతోను జీవభోగ్యములుగను, వీటికిమూలము, మనోబుద్ధి చిత్త అహంకారాదులతోను ఆత్మాంశము చిత్స్వరూపముతో క్షేత్రజ్ఞసంజ్ఞగా అంతరాత్మగను ప్రాణాగ్నితో క్షుత్పిపాస నిద్రాదుల క్రియాకర్మలతో జీవుడుగా నీలోకాదులలో ప్రకృతిస్వరూప క్షేత్ర సంజ్ఞగ జడదేహములతో జన్మించుతూ మరణించుతూ నీలాగున అజ్ఞానసంసార వ్యామోహాది దేహత్రయాద్యవస్థలతో నుండుచున్నాడు. ఏనాటికో ఉత్తమపుణ్యకర్మాచరణతో దైవానుగ్రహముగలిగి ధన్యుడగుటకంటే, స్వయముగా నిపుడే జ్ఞానముగలిగి తెలిసి సర్వకర్మలనాచరించి వెంటనే ముక్తిగాననగుట ఉత్తమము ప్రకృతితో క్షేత్రముగను, క్షేత్రావరణములో ఆత్మాంశక్షేత్రజ్ఞుడుగను రెండువిధములకుకారణము క్షేత్రమున్నంతవరకు క్షేత్రజ్ఞుడుగను, క్షేత్రజ్ఞుడున్నంతవరకు క్షేత్రముగను యెడతెగని సంబంధములుగ అజ్ఞానదశతో నుండగలవు. క్షేత్రదేహము లీపృథివీ భూతలోకములో కల్పితాగ్నిప్రధానముతో వాయుస్పందనముతో ప్రకాశించి దేహాంతరములో అధోభాగము నాశ్రయించి ప్రకాశించుచున్న దేహములుగను, జలభూత చంద్రలోకములో రసాంశతో జ్యోత్స్నప్రకాశముతో తేజోరాశిని ఆశ్రయించిన సర్వకార్యములతోగల దేహములుగను, స్వర్గలోకములో, సూర్యాంశమగు తేజస్సుతో ప్రధానభూతగుణ ప్రకాశాంశతో కేవల అమృతపానమాత్రముతో స్వప్రకాశభూతగుణ దేహములతో సర్వకార్యములతోను, తదూర్ధ్వమగు ధృవునిపైనగల మహర్లోకాదిగ సత్యలోకాదులలో వాయుప్రధానముతో హంసలు పరమహంసలస్వరూప వాయుప్రధాన దేహాదులతో ప్రణవశబ్ద ప్రకాశసోమాంశతోగల శాంతకళాంశ ప్రకాశముతో సర్వకార్యములతో ఆత్మలోలీనాంశగాగల ప్రతీతులుగ నీలాగున నానాభూతలోకాదుల గుణానుసారదేహ జీవచైతన్యస్వరూపములతో స్థూల, సూక్ష్మ, కారణముల ననుసరించి, రూపారూపములతో కృతకాకృతకములతో, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమ

యాదికోశస్వరూపులుగ భూరాది సత్యలోకములవరకు నీబ్రహ్మాండములోనొక దేహమును విడువగానే మరల తదుపరి భూతలోకగుణ దేహములతో క్రమముగా సత్యలోకమువఱకు పోగలిగిన వారలగుచూ తుదకు ఆనందమయముతో దేహాతీతులుగ ఆత్మస్వరూపులగుదురు. ముక్తియనగా కాలభూతగుణాది ఆవరణవిక్షేపాదుల త్యాగమునకే ముక్తియని తెలియవలెను.

ఇటులనే బ్రహ్మాండములోనున్న విధానమువలెనే ప్రతిమానవజీవ దేహములో పై అంశములన్నియును పిండీకృతసారముతో నీపిండదేహములో మూలాధారాది ఆజ్ఞాంతముగను ఆవల ఆనందముతో అమృతక్వసహస్రముతో నిరంతర మీ పిండాండములో నీజీవచైతన్య ముండువరకు అభ్యాసముతో పోగలిగిన అనుభవవాసనలతో మరలనీదేహ పాతానంతర మీవాసనలతో బ్రహ్మాండములోగల భూతలోకాదులలో సమష్టితో సర్వవ్యవహారములుగలిగి అనుభవింతుము. ఆవల నీకారణబ్రహ్మాంతముతో బ్రహ్మాండభేదనముతో సదాశివముజేరి ఆత్మానంద మనుభవింతుము. ఈ లోకములోగల నీపిండదేహ స్ఫోటన ప్రథమకారణముతో తగుపరిలో సర్వావరణ బ్రహ్మాండస్ఫోటనముగలుగును. స్ఫోటనములేకున్న కేవల అనుభవములతో ఆయాదేహాంతములందు కొంతకాలపరిమితివఱకు తిరుగుచుండి పరిపక్వదశతో తుదకుగలిగి ఆనాడుస్ఫోటనశక్తితో సర్వాతీతుడగును. స్ఫోటనముప్రధానము. మొదటస్ఫోటనతో రాబడినందుచేత మరల అంత్యమునకు స్ఫోటనమే కావలెను.

—♦—

ఊర్ధ్వ రేతస్సు వివరము.

ఈవిషయము శింశుమారములో "అష్టాసీతిసహస్రాణాం మునీనాం ఊర్ధ్వరేతసాం" అని మునులనుగుఱించి చెప్పబడినది అందుచేత పూర్వభాగములో వివరించితిని. ఇది ఆధ్యాత్మికములో జేరును.

రేతస్సునమార్గములు రెండువిధములు. ఈ రేతస్సు అధోముఖముతో అధోలోకములో అధోగతిగ స్థూలరూపముతో మలస్థానమునాశ్రయించినదై జీవత్వమునకు కారణము. దీనికి ఇంద్రియాదుల సంయోగముతో స్థూలకర్మేంద్రి

యాదుల ప్రబలముతో స్థూలేంద్రియ స్థూలదేహములు సంప్రాప్తమాయెను. దీనికి అధోముఖత్వమే సర్వకారణకార్యము. అధోముఖమే మలరూపము. మలమే మృత్యురూపము. ఇదియొకసారి ప్రారంభముతో సర్వదానిటులనే అధోగతి గామినిగా స్వాభావికముగ నగుచుండును. నిలువజాలదు రేతః=రియతి స్రవతౌ రేతసః, రి=గతౌ (స్రవించునది) (స్త్రీసందర్శనాదులతో) తనువును జేయునది. లేక కృశునిగా జేయునది.)

ఇది మొదటి సంకల్పాదులతో ఊర్ధ్వములోనున్నదానిని జ్ఞానేంద్రియములలోనికి దించి తద్వారా జ్ఞానేంద్రియాంశము లందులో జేరి, యింతవరకు సూక్ష్మరూపముతోనుండి తద్వారా అధోలోక కర్మేంద్రియాదుల కర్మలతో స్థూలరూపమయి తద్వారా రజోగుణముతో రజోగుణాశ్రయక్షేత్ర అధోలోకమగు తమోలోకమునుజేరి తమోగుణమాయతో రజోగుణసారముతో ప్రత్యేకించిన జ్ఞానేంద్రియ కర్మేంద్రియాదులతో అంతరములో అణగియున్న యింద్రియాదులు భిన్నక్షేత్ర రజోంశతో అన్నియు భిన్నయింద్రియగోచరము. రూపనామాది వ్యవహారము లేర్పడెను. ఇది జడస్వరూపము. ఇది యింతటితో లీనముగాక మరల వెనుకటివలెనే ప్రవృత్తినాశ్రయించి అపరిమితస్థూలాదుల కవకాశమగును. దీనికి లీనమార్గ గుణము లేదాయెను. స్థూలాదుల నాశ్రయించుటచేతనే నిట్టిప్రమాదములకు కారణము. దీనికి ఉపరిభాగములోగల సూక్ష్మమును కారణమును నాశ్రయించినచో తుదకిది అరూపముతో లీనమగుచుండెను. అట్టియవకాశకారణము లుగలుగలేదు. దీనినే అధఃకుండలీమార్గముగను ఊర్ధ్వకుండలినీమార్గముగను సమన్వయము జేయవచ్చును. జీవమార్గముగను స్వస్వరూప ఆత్మమార్గముగను గూడనున్నది. ఈ స్థూలరేతస్సుఎప్పటికిని ఊర్ధ్వముఖమునకు పోజాలదు. దీనిని విచారవివేకయోగాదుల మార్గములతో అధోముఖగామినిగాకుండ జేయవలెను. చలనముతో పతనముతప్పదు. ఇది జీవరేతస్సు. ఈశ్వరతత్త్వముతో ఊర్ధ్వరేతస్సుగావలెను. ఇది అతీంద్రియము. అమలము. అమృతము. ఊర్ధ్వముఖముగనే యుండును. మనస్సుముఖ్యకారణేంద్రియము. ఇదిబుద్ధిలోజేరిన ఊర్ధ్వరేతస్సగును. బుద్ధిమనస్సులోజేరిన అధోరేతస్సగును. ఉభయసంధిమనస్సు. మనస్సు అధోముఖముతో అధోముఖరేతస్సుగను, ఊర్ధ్వముఖముతో ఊర్ధ్వముఖమగును, వివరింపనేల మనశ్శక్తి ప్రధానముతో కుండలినీశక్తియను సంజ్ఞగను, మనస్సుదేహాదులకు కారణమగు ఇంద్రియరేతస్సులతో అధోరేతస్సుగను వ్యావహారికములు,

ఊర్ధ్వరేతస్సుదేహాతీతము. కేవల సత్వగుణ మనఃప్రధానము. ఊర్ధ్వరేతస్కులు సూర్యమండలముపైన సప్తర్షిమండలసమీపములో శింశుమార పుచ్ఛములోనుండి తమూర్ధ్వలోకాదులనుపొందు యెనుబదివేల మహర్షులని దెలియవలెను. ఇంకను సూర్యునాశ్రయించిన అరువదివేల వాలఖిల్యాదిమహర్షులు సహితము ఊర్ధ్వరేతస్కులేను. మనస్సు అంతఃకరణముగాన బాహ్యకరణాదులతో జేరిన కర్మలతో అధోరేతస్సుకు పతనమునకు కారణము. ఉభయత్ర స్వస్వరూపకారణమే వీర్యము.

ఊర్ధ్వరేతస్సనగా ఊర్ధ్వస్థానముతో ఊర్ధ్వగమనముతో సూక్ష్మరూపముగు కేవల తేజస్సునాశ్రయించి క్రమముగ వాయువులో చేరుటకే ఊర్ధ్వరేతస్సు జల పృథివీఅంశములతో అధోభూతములలో జేరుటచే అధోభూతములు స్థూలములగుట చేత అధోముఖకారణము. వాయుప్రధానముతో తేజస్సునాశ్రయించి వాయురూపమును జెందుటే సూక్ష్మరూపముతో అరూపమగుట ఊర్ధ్వరేతస్సు. దీనికి ఆకాశసమీపవాయువు ముఖ్యకారణము. ఈ వాయువునెటుల సాధించవలెనో నావిధానము నాశ్రయించవలెను. చేతనస్వరూపము క్షీణింపదు. అతీంద్రియము, దీనికిచైతన్యమే (జ్ఞానమే) వీర్యము. ఇవి దీనిసహజగుణములు. దానివి కల్పితములు, చైతన్యగుణములు అంతర్హితములు. దీనిలో అంతర్హితచైతన్యాంశముతోనే మరల ఊర్ధ్వరేతస్సుకు ముఖ్యకారణము మూలము. ఊర్ధ్వరేతస్సుకు ఆశ్రయము, శుద్ధవిద్య, తపోయోగాదులు. దీనిని అవిద్యసంబంధము లంటజాలవు. దీనికిశుద్ధ మాయా సత్వాంశజ్ఞానమే యోని. ఆత్మాంశచైతన్యముతో ధృవకళతో జ్ఞాన ప్రణవ బిందుప్రధానముతో దేహాదులనతిక్రమించి స్వస్వరూపములోజేరును. నాద మేరూపము ఆనందసంతతియే సంతానము. ఇది ఈశ్వరత్వము. ఊర్ధ్వరేతస్సు ఋషులకు స్వాభావికము. "ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయవైనమో నమః" ఇదే ఊర్ధ్వకుండలినీమార్గము, మనః ప్రధానముతో దీనికి మొదటిది తేజో పాసన, వాయుధారణతో, చలనము, స్పర్శయులేకుండా శమాదులతోను జ్ఞానముతోను సాధనము. భూతరూపముకాగూడదు. కాలగుణాదులను బొందగూడదు. సంకల్పవికల్పాదు లెంతమాత్రము నుండగూడదు. ఇవేపతనకారణములు. శరీరమున్నచో తేజోరూప వాయురూపముతో నుండవలెనుగాని జలపృథివీరూపములను మాత్రము బొందకూడదు. వీటితోనే అధోముఖమునకు స్థూలతకు కారణము. ఊర్ధ్వరేతస్సుతో శమాదులను జయించుట కవకాశమగును. ఊర్ధ్వరేతస్సుగలవాడే యోగి. ఊర్ధ్వరేతస్కుడే గీతలోని వాక్యానుసారము యోగారూఢుడగుచున్నాడు.

"యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మసు, యుక్తస్వప్నావబోధస్య యోగోభవతి దుఃఖ" ఊర్ధ్వరేతస్కుడే యమాది అష్టాంగయోగసిద్ధి, సమాధిస్థితి ఇత్యాదులను సాధించగలడు ఊర్ధ్వరేతస్కుడే నిస్సంగుడు, త్యాగి, ఋషి, సన్యాసి, స్వరూపుడు, ఆనందుడు- ప్రకృతిబద్ధముతో అధోరేతస్సుగామారును, ప్రకృతితో ఆవరణప్రధానము బంధము. ప్రకృతి అతీతముతో ఊర్ధ్వరేతస్కుడు ము క్తుడు ఊర్ధ్వరేతస్కునికి నిద్ర, క్షుత్పిపాసాది గుణములును మలోత్పత్తియు నుండవు. శుద్ధవాయుభూతప్రధానదేహముతో వాయులోకముననుందురు. స్వర్గమునకంటే అతీతలోకము, బ్రహ్మలోకము. కేవల శుద్ధసాత్విక నిష్కామకర్మలతో దేహపరిశుద్ధిద్వారా మనశ్శుద్ధిగలిగి, ఉపాసనాదులతోను యోగ నియమాదులతోను, నిరంతరము ఊర్ధ్వమనస్కుడై బాహ్యేంద్రియ నిగ్రహముతో సాత్వికాహారాది నియమముతో ధ్యానముతో క్రమముగా సహస్రారమందు మనస్సునూ లీనముగావించుచూ నిరంతర దృఢాభ్యాసముతో తైజసదేహమేర్పడి నీతేజస్సేనాడు వాయురూపమును జెందునో ఆనాటికి ఊర్ధ్వరేతస్కుడగును. రూపముండువఱకూ రేతస్సుకు చలనముతో అధోముఖమునకు కారణమగును. రూపరస గంధగుణజయముతోను స్పర్శగుణమార్పుతో మనస్సునిస్సంగమగును. మనస్సు సర్వకారణకార్యము. దీని నిగ్రహమే ఊర్ధ్వరేతస్సు. స్థూలశరీరమునకు అధోరేతస్సుగామార్గము, ఊర్ధ్వరేతస్సుకు అరూపముగువాయువుతో ముఖ్యకారణము. తైజసశరీరమునకు మధ్యదేహరేతస్సుకుకారణము రూపమునకు అధోముఖరేతస్సుగా తేజోభూతమునుండి ప్రారంభము. దేవతలకుగూడ నిజయములేదు. ఋషులు శింశుమారములో ధృవమండల సమీపములో నున్నవారలకే ఊర్ధ్వరేతస్సు లభించును. కామనలుగూడ అధోరేతస్సుకవకాశము. దేవతలు కాముకులు. రేతస్సులో రసగంధరూపగుణాములుండకూడదు. గుణాదులతిశయముతో స్థూలతతో అధోముఖమగును. ఆహారాదులున్నంతకాలము అధోముఖమేను. వీటిననుసరించిన తపోయోగాదులతోను నియమాదులతోను మనోనిగ్రహముతోను స్థూలదేహసంబంధము త్యాగముతో తైజసదేహము ప్రాప్తించి మరల వాయుభూతలోక సంబంధముతో ధృవమండలాదుపరిలోచేరి ఊర్ధ్వరేతస్కులుగావలెను ప్రారంభముతో క్రమముగ నన్నియును లభించును. మనస్సుతోనే సర్వముగలిగినది. మరల మనస్సుతోనే సర్వము త్యాగమగును. మనస్సుమహిమ వర్ణింపరానిది. ఉభయకార్యకారణరూపిణి. ఇంకను కొన్నివిషయములిందుకు సంబంధించినవి. తత్త్వసృష్టిక్రమము

లో లింగదేహవిషయ వివరములో పూర్వభాగమునందు చూడవలెను.

ఓం హరిః తత్సత్.

—o—

వ్యష్టి, సమష్టి, వివరము.

ఈవ్యష్టి సమిష్టివిచారమును కొంతవరకైనను విచారించి తెలుసుకొనవలెను. ఈ బ్రహ్మాండములో సర్వవిషయాదులంమను వ్యష్టిసమష్టి రూపములతో సృష్టిగా నున్నది. ఈ రెంటిభేదములను దెలిసినగాని సర్వముబోధకాజాలదు. అందుచేత నిదియు ప్రాముఖ్యమునే తలంచి తెలియవలెను. కర్మ, భక్తి, జ్ఞాన, ధ్యాన, తపోయోగాదుల నభ్యసించువారలకును నీవ్యష్టి, సమష్టి విచార్యముగనున్నది.

మనముసాధారణముగా, సమష్టిఈశ్వర శరీరమునుండి వ్యష్టిదేహముగా మార్పుజెందినందుచేత, వ్యష్ట్యుపాధిబుద్ధ్యాదులుగలిగి సమష్టిలోని అంశములను ఏమియును తెలియకపోవడమేగాక శాశ్వతపతనమును పొందుచున్నాము. వ్యష్టితో చాల ప్రమాదములకే కారణములుగనున్నది. ఇటులనే మనలోకాదులలోను పదవులలోను, సర్వమునందు నీలాగుననే వ్యష్టి, సమష్టిభేదములతోనున్నవి. ఇది తెలియక యెంతటిధ్యాన తపోయోగాదులనుచేసినను, ఆత్మనుబొందుట దుర్లభము. తుదకుజ్ఞానములోకూడ నీవివరమును ముఖ్యముగ దెలుసుకోవలసియున్నది. దేహత్రయాదులు తమోగుణావరణప్రధానముతో నున్నవి. మనవేద, శాస్త్రపురాణాదులందు సహితము నీమూడుశరీరములను వివరించుటలో, సమష్టిఈశ్వర శరీరమందు, విరాట్టు, హిరణ్యగర్భ, అవ్యాకృతులుగను, దీనికతీతఅత్మగను, దీనిలోనిదే మరలననేక భిన్నభిన్నరూపాంతరములతో వ్యష్టిగతంగాగల జీవదేహాదులలోను, విశ్వ, తైజస, ప్రాజ్ఞులుగను, భాగించివివరించిరి. జీవత్వముపోవలెననినచో మొదటి సమష్టి ఈశ్వరోపాసనతో సమష్టి ఈశ్వరత్వములభించి తర్వాత ఆత్మను పొందవలెననినచో నీ ఈశ్వరత్వదేహాతీతముతో అత్మలభించును. ఇదిక్రిమసముచ్చయము. లేక కేవలము నేరుగా ఆత్మోపాసనతో ఆత్మనుగూడ పొందవచ్చును. కేవలము ఆత్మోపాసనను జేసినయెడల క్రిమముతో ఈశ్వరదేహముగుండానే పొందవలెను.

దీనికిప్రమాణము వేదములో "తే బ్రహ్మలోకేతు పరాంతకాలే పరామృతాత్పరిముచ్యంతిసర్వే" యనియున్నది. ఎటులనైననేమి? ప్రారంభములో నొకశరీరమును అతిక్రమించినచో క్రమముగానన్నిశరీరములను నీమార్గసిద్ధితో జయమునుబొందదగును. ప్రయత్నముతో సర్వముతప్పక లభించును

ఈమూడుదేహములనే అవస్థాత్రయములతో స్థూల, సూక్ష్మ, కారణదేహములుగ సమష్టిలోను వ్యష్టిలోను వివరించిరి. ఇవిదేహాదులు రూపాంతరములతో బొందుచున్న అవస్థలుగా తెలియవలెను. ధ్యానాది తపోయోగాదులన్నియు ఆత్మోపాసనగా తుదకుకావడమే బంధవిముక్తిమోక్షము. "వ్యష్ట్యుపాధికోజీవః, సమష్ట్యుపాధిక ఈశ్వరః" అని ప్రమాణవచనానుసారముగ జీవేశ్వరభేదములున్నవి. చక్రవర్తికిని, సామాన్యరాజునకుగల తారతమ్యముగ తెలియవలెను. ఇటులనే పదవులలోను, అవస్థలలోను, దేశ లోకాదులతోను బ్రహ్మాండములలో వ్యష్టిసమష్టిబేధములున్నవి. ఆత్మచైతన్యము ఈశ్వరునియందు మహత్తుగను, జీవునియందు అణుత్వముగను భేదములుగ దేహాదులయొక్క ఆవరణవిశాలమునుబట్టియు, సూక్ష్మమునుబట్టియున్నవి. ఇందుకు మరొకకారణము. త్రిగుణములననుసరించి సూక్ష్మతను, మహత్తునను, కారణముగనున్నదగును. కాన మనము సర్వప్రయత్నముతో వ్యష్టిభావనలుముందు బోగొట్టు నుపాయమును ఆశ్రయించవలెను. వ్యష్ట్యుపాసనతో మరలవ్యష్టిఫలమునే బొందుదుమేగాని తదుపరినున్న సమష్టిఅధికతగాగల ఈశ్వరశరీరమెట్లులభించగలదు? లభించజాలదు. సర్వజ్ఞాజీవత్వప్రాప్తియే శాశ్వతబంధముగా నుండనగును. ఆవరణమేఅజ్ఞానముగాన యీ ఆవరణములగు దేహాద్యుపాధులను తెలియుటకే సర్వసాధన లవలంబించవలెను.

సమష్టిఅనగా నొకవనముగను, వ్యష్టియనగా ఆవనములోని వృక్షముగ నెఱుంగవలెను. సమష్టియనగా చక్రవర్తిగను, వ్యష్టియనగా నొకమనుష్యునిగను, సమష్టియనగా నొకగొప్పఖండముగను, వ్యష్టియనగా నొకగ్రామముగను, నీలాగున జీవభేదముతోను అవస్థభేదములతోను దేశభేదములతో సర్వమును తెలియవలెను. సమష్టితో విరాట్టు. సృష్టికర్త బ్రహ్మదేహముగను అందులోని అంశాంశగ వ్యష్టిజీవరూప దేహముగను తెలియవలెను. ఆత్మభిన్నోపాసనే వ్యష్టిజీవదేహాత్మోపాసనయగును. దేహమనగ, అనృత, జడ, దుఃఖరూపాత్మకమనే తెలియవలెను. ఇవన్నియుచు ఆత్మనుండి జీవునికిమధ్యలోగల అంతరకక్ష్యలుగానున్నవి. మొదటివ్యష్టిజీవదేహములోగల విశ్వదేహమునుండి తైజసదేహముజేరి మరలతైజసదేహమునుండి ప్రాజ్ఞ

దేహముతో దీనిఅతీతముతో వ్యష్టిదేహాతీతమయి తదనంతరముసమష్టివిరాట్టు ఈశ్వరదేహములో విరాట్టునుబొంది సమష్టివిరాట్టులోనుండి హిరణ్యగర్భ దేహముచు బొంది తర్వాత అవ్యాకృతమునుబొంది తదనంతరము ఉభయాతీతము, కేవల శుద్ధజ్ఞానావరణముతో తుదకు నిరావరణ ఆత్మస్వరూపమును జెందను. జీవుడీశ్వరుడుగను, ఈశ్వరుడే ఆత్మగను గావలెను. ఈవిధమునను సరించే మన వేదవిహిత కర్మలలో సహితమున్నది. మనముఆరాధనలందును శ్రాద్ధాదులందును రూపత్రయములతో మొదటివ్యష్టిగా గతించినవారికి సపిండీకరణముగావించినగాని ఆవలగతించినవారలకు శ్రాద్ధాదులందు రూపత్రయములతో సమష్టివిధాన పిండప్రదాన మాచరింతుము. ఇదిలోకాంతర ప్రాప్తికై చేయుదుము. ఏలననగాలోకములు లోకాంతరములు సమష్టిబ్రహ్మాండవిరాడ్దేహములోనివిగా నున్నందుచేత సమష్ట్యాచరణగాగల విధానమునను సరించిన సపిండీకరణము ను మన వేదమహర్షులుదెలిసి వేదమతాను సారముగ ఉత్తమమార్గావలంబులుగ జేసిరి. ఇదిగొప్ప మహోపకారము. (సపిండీకరణమనగా సమష్టిసమానత్వ పిండీకృత సపిండీకరణమనిఅర్థము.) దీనిని అన్నముతోను పిష్టాదులతోను జేయుట మరొకముఖ్యకారణమున్నది. ఆదిలో అన్నరూపముతోనైనదే నీదేహము. అన్నములేనిదే దేహము సంభవించదు. "అన్నాద్భూతానిజాయంతే జాతాన్యన్నేనవర్ధంతే, అద్యతేత్తిచభూతాని తస్మాదన్నంతదుచ్యతిఇతి. తస్యైషఏవశారీరఆత్మా" అందుచేత అన్నము తోనేఉద్భవించి మరల అన్నమునేభుజించి అన్నముతోనే వృద్ధియగుచున్నది. ఏనాడు అన్నమునుతినుట మానునో ఆనాడే మృతిబొందును గాన నీలోకములో అన్నమేమూలమైనందుచేత అన్నప్రధానరూపముతో అంశాంశముగ సమన్వయించి అన్నముతో పిండప్రదానము నాచరింపజేసిరి. పిష్టముగూడ నిందులోజేరినదేను. ఈ రూపత్రయములు కర్మలతోను, భక్తితోను, జ్ఞానముతోను, ఆధ్యాత్మభావముతోను సర్వవిధముల సమంజససార్థకమగు విధానమనే మన వేదమహర్షులమతము.. ఇందులోనిరూపాదులు, వసురూపము, రుద్రరూపము, ఆదిత్యరూపములు. వసురూపముతో దేవత్వము, రుద్రరూపముతో సమష్టిరూపమును ఆదిత్యరూపముతో సర్వసంపూర్ణ ఆత్మప్రకాశమే ఆదిత్యరూపమనిభావము. ఇవివర్గత్రియు, లోకత్రియు, కర్మత్రియాదులకు సంబంధములు. ఈ సమష్టిసంయోజన సపిండీకరణముతో మృతికి ప్రేతత్వవిముక్తి రూపత్రయాత్మక సపిండీకరణసిద్ధితో దేవత్వము, ఈశ్వరత్వము, ఆత్మత్వస్వరూపముగానగును. సపిండీకరణమే లేనిచో రూపత్వసిద్ధిలేక దైవత్వములభిం

చక మానుషత్వములభించక మధ్యవర్తిత్వముగు పైశాచికదేహరూపమునుబొంది కల్పాంతమువరకుగూడ నివసించవచ్చునేమో ఎవరికి తెలియును.

ఇందులో మరొకవిశేషాంశమున్నది. కొన్ని సమయసందర్భాదులందు గతించినవారలకు క్రమసాపిండ్యముజరుగక వ్యుత్క్రమసాపిండ్య మాకాలములో విధిలేక దీనికిపైనున్నవారు బ్రతికియుండుటచేత జరిగియుండవచ్చును. మరల ఏకాలమున్నకైన యపుడుగతించినవారిపైనున్నవారలు గతించినానంతరము మరల తప్పక క్రమసాపిండ్యమును జేసేతీరవలెను. ఇటులనే శ్రీగురుపూలారాధనలలో శ్రీగురు, పరమగురువు, పరాపరగురువులతో జేయుచున్నాము. అనగా కార్యగురువు, కారణగురువు, మహాకారణగురువులని ఊహించవలెను. ఈగురువర్గత్రయము మనశరీరమందేయున్నారనికూడ చెప్పవలెను. ప్రత్యేకముగావెతుకవలసినవనేలేదు. దీనిని తెలియకను బోధకాకున్నచో బాహ్యములోయున్నారనితలంచి పొందవచ్చును. మనదేహములోనే దేహత్రయాదులుండగా గురుత్రయమేల లేకపోవును. ఈదేహములో వ్యష్టిత్రయదేహము లున్నవి. సమష్ట్య సమష్టిఈశ్వర విరాడ్దేహాంశయున్నందుచేతసర్వసంబంధముతోఅన్నియును సంబంధములుగానే యొకదానిలోనన్నియును, అన్నిటియందు ప్రతియొకటియు వ్యష్టిదేహములో సమష్ట్యంశమును, సమష్టిలో వ్యష్ట్యంశమును ఆద్యంతములందు సర్వసంబంధ బంధములుగనున్నవి. గురుస్వరూపమును వ్యష్టిదృష్టితో చూచిన వ్యష్టిగను, సమష్టిదృష్టితో సర్వవ్యాపకముగనున్నపుడు ఎచ్చటనైనను తప్పకయుండితీరును. గురశబ్దమే గుణాతీతము. గుహాతీతము. సర్వాతీతస్వరూపమేను. పరిపూర్ణవాసుదేవస్వరూపముతో నున్నపుడు దేహయందుండకపోదు? అన్నిటియందుండితీరును. దీనినేవ్యూహచతుష్టయముతో భాగవతసాంప్రదాయముగ అన్వయించిరి. భేదములెంతమాత్రమును లేవు. పదభేదములేగాని లక్ష్యభావబోధతో నేభేదములులేవు. ఒకసంతతిలో మూలకూటస్థపురుషుడాదిగా ప్రపౌత్రునివరకు అంశమేకమయినను మధ్యలో క్షేత్రభేదముతో రూపనామభేదములున్నట్టుగా అన్వయించవలెను. అజ్ఞాన, అభిమాన, వ్యామోహవాసనలే సర్వభేధములకును ముఖ్యకారణము.

ఇందుకొకలోకానుభవదృష్టాంతమును చెప్పెదను. భార్యకు భర్తయేదైవమని అధికపూజ్యుడని, సర్వాధికుడని యిట్టిసంపూర్ణ అతీతభావలక్ష్యయోగముతో భార్యభర్తను పూజించుట ఉపచరించుట యిత్యాదిభావమునకు సమానముగనే శ్రీగురువునందు దేవునియందు సమభావము పురుషునకున్నచో మహాపతివ్రత

సర్వాధికురాలై సర్వసిద్ధిజయమును పొందినట్లే మనముకూడ తప్పకపొందుదుము. అట్లులేక భర్తను సామాన్యమానవునిగ తనకుసమానునిగజూచి నడచిన భార్య యెంతటి ఫలవంతురాలగునో మనకు తెలియకపోలేదు ఇకనుభర్త విరూపియైనను కురూపియైనను వికలాంగుడైనను లక్ష్యముజేయక తనపాతివ్రత్యధర్మబుద్ధితో నిట్టిభర్తను అనంతవిశాల ఈశ్వరదృష్టి లక్ష్యభావబోధలతో పూజించినచో అత్యుత్తమ పదవికేమైనా భంగమగునా? అన్నియును వనభావనలో లక్ష్యములో బోధలోనున్న వేగాని యెదుటివస్తుతత్త్వముతో నేమియు ప్రయోజనమే లేదు. ఇట్టిభావనలేనపుడు భర్తయెటువంటి మహాత్ముడైనను వ్యతిరేకముతో దుష్టురాలగుభార్య తనస్వబుద్ధి అజ్ఞానముతో నిష్ఫలమునే జెందును. ఇందుకు గీతలో మరొకదృష్టాంతమున్నది. భగవదంశ సంభూతుడును, బంధువుగానున్న అర్జుననికే విశ్వరూపమును చూచునట్టి యోగ్యతగలనేత్రము నీదికాదని సమష్టిదివ్యనేత్రము ప్రసాదమునిచ్చిన సమష్టి అనంతవిరాట్స్వరూపమును చూడగలిగెనుగాని తనవ్యష్టిగలనేత్రముతో చూడ శక్తిలేనివాడాయెను. ఇంకను ఏకలవ్యునిచరిత్రమును, మార్కండేయమహాముని దివ్యచరిత్రమును, జడభరతునిచరిత్రమును, శ్రీప్రహ్లాదచరిత్రమును, ముఖ్యనిదర్శనములుగనున్నవి. మొదటి యీవ్యష్టిదేహములోనే సర్వము సంపాదించి దీనిద్వారా ప్రనాడిగా సమష్టివిరాడ్దేహములో చేరి విరాట్స్వరూపులై తుదకుఆత్మలో చేరుదుము. ఒక్కటితోచును. నిజములో బాల్యములో జ్ఞానముగలిగి తోడనే సన్యసించి తుదకు ఆకులలములభిక్షతో కొంతకాలముగడపి మరల జలాశయభిక్షతోను వాయుభిక్షతో దేహయాత్రగడపి ప్రాణమెట్లుపోయినను తలంచక జ్ఞానముగలిగిన ధన్యుడగుటే నిక్కలియుగమునకు తగినసాధనముగ నున్నది. లేకున్న అనర్థపరంపరలే అతీతముగనున్నవి. లేకయిపుడీజ్ఞానముతో వాసనతో ముందుజన్మమైనా నిట్టిదే సంప్రాప్తముగావలెనని తపస్సుజేసినను ఫలమేయున్నది. లేకున్న ఇంధనజడరూపాదులుగనైనను జన్మించి తుదకు అగ్నితో సర్వసంపూర్ణభస్మమై అట్టిభస్మము ఏ శివలింగమునకైనను ధారణగా నెవరైనను జేసినచో ముక్తిగాకే యగుచుండెనేమో? .తుదకు (స్త్రీలకు సహగమనముతోనైనను ముక్తిమార్గమున్నది. అదియునుగూడ మనకు లేదాయెను.) ఇదితెలిసే బ్రహ్మమానసపుత్రులగు సనకాదులు బాల్యముతో త్యాగముతో ఇహమువదలి బ్రహ్మలోజేరిరి. తుదకు పశురూప గజేంద్రుడు ధన్యుడాయెను. పౌరుషములేనిపురుషజన్మమేల, తుదకు పరిక్షిత్తుగూడ ప్రాయోపవేశమార్గము ననుసరించెను. శ్రీశుకయోగివంటి

బ్రహ్మార్చితోసమగ్రమముగావినినను తుదకు మరల మరణభీతితో భయకంపాదులు కలిగెను. ఈవ్యష్టిదేహలక్షణములివియని దెలిసి జ్ఞానముతోసమష్టి ఈశ్వరదేహము సంపూర్ణముతో స్వరూపజ్ఞానముతో మృత్యుపునకు చలింపక అమృతత్వరూపమున బొందుదుము. ఈస్థూలశరీరమున్నంతకాలము పృథివిని, జలమును విడువజాలదు. ఆకర్షించియుండును. సూక్ష్మదేహము తైజసముగాన తైజసలోకాదులతో వాసనగలుగును. ఈ దేహము సర్వవ్యాపకము, సర్వసమము. సూక్ష్మము. స్థూలదేహమువిడుచువరకు పైలోకాములగు తైజస భూతదేహములంట నేరవు. ఆవల తైజస దేహానంతరం వాయుభూతదేహము ధృవమండలముపైనగాని లభించదు.

భూతములలోను, సమష్టివ్యష్టి భేదములున్నవి. సమష్టిపంచమహాభూతములలోనుండే వ్యష్టిపంచభూతములుత్పన్నములైనవి. అన్నియును మిశ్రితభూతములే. వీటికతీతముగ కేవలశుద్ధముతో అపంచీకృత పంచమహాకారణ భూతాదులున్నవి. ఇవి సదాశివతత్త్వమునకు చేరినవిగానున్నవి. అన్నియుపర్త్యేకించినగాని లీనములుగాజాలవు. ఏకీభవించినచో సృష్టిరూపమును జెందును. అందుచేతనే సృష్టియనగా సర్వమిశ్రితముప్రకృతి, వికృతితోను గలిగియుండును.

అన్నియును బ్రహ్మాండముతో సంబంధములై తదంతర్గతములై తదంశములైప్రాపకములుగా మనకు నిత్యసన్నిహిత సంబంధములై క్షేత్రరూపకములుగాను దేహరూపకములుగను పంచభూతసంబంధములుగ నుండుటచేత భూసంబంధముతో ఆపైనుండి అధోభాగముతో స్థూలతగా క్రమమున భూతానుగుణరూపాంతరములుగ ఆభూతలోకాదులను స్థూలసూక్ష్మకారణములతో ఊర్ధ్వములోబొంది తుదకు ఆత్మలో లీనముగానగుటచేత భూగోళములో నిది యొకముఖ్యాంశముగ జేర్చితిని. లోకాంతరగమనములకు సూక్ష్మశరీరము ముఖ్యావశ్యకము. ఇది సమష్టిశరీరము. ఇదేసూక్ష్మశరీరము. తైజసశరీరము. ఇదిసర్వులకు సమానశరీరము. ఈసూక్ష్మశరీరము చేతికి చిక్కనదికాదు. అందుచేత ఏబాధలకు సంబంధములేనిది. సర్వసమానత్వముగ నుండునదిగనే చెప్పవలెను. స్థూలములోనే భేదములకవకాశములు. సహజముగ మనోనిగ్రహము, ప్రాణనిగ్రహము, పంచభూతముల నిగ్రహము, గుణనిగ్రహము, సర్వనిగ్రహములు, సమష్టిసూక్ష్మశరీరముతోనే గలుగవలెనుగాని వ్యష్టిగాగల స్థూలశరీరముతో గలుగనేరవు. పూజలలోను ధ్యానాదులలోను యోగాదులలోను సమష్టిధ్యానముతోనే ఏకరూప సమానత్వముగలుగునని సమష్టి ధ్యానమును అధికముగాబోధించిరి. వ్యష్టిధ్యానాములు సర్వత్రసామాన్యములు.

దీనిననుసరించే శ్రీశంకరలు సమష్టిధ్యానాదులు సర్వత్రిసామాన్యములు. దీనిననుసరించే శ్రీశంకరులు సమష్టిపంచాయతనపూజాధికమునే అధికముగా బోధించిరి. ఈ సమష్టిపూజాదులలో ప్రత్యేకించిన పూజాదులెంతమాత్రము జేయగూడదనే నియమము ననుసరించిరి. ఈ పంచభూత పంచాయతన దేవతలకు విరుద్ధములగు పూజాదులవస్తువులతో సమష్టిలో చేసినను ప్రత్యవాయముమాత్రము లేదని అన్నిటితోను పూజాదులు సమష్టిలోనున్న పంచాయతన దేవతలకు విరుద్ధములైనను అర్చించవచ్చుననిరి. ఇంకను ఒకసభయందు గూడ ప్రత్యేకించి ప్రతివారికిని వేరువేరుగా నమస్కరింపగూడదనే ధర్మశాస్త్రవచనములున్నవి. సమష్టిలో భేదములు లేవు. శంఖోదకముతో శివాభిషేకముగాని, తులసితో విఘ్నేశ్వరునికిని అక్షతలతో విష్ణువునకును అర్చించగూడనివి అనేకములున్నవి. సమష్టిలో నీభేదముల కవకాశము లేదు. వ్యష్టిపూజాదులలో మాత్రమే భేదములు. ఇటులనే ఊర్ధ్వముఖములో గల సాధనలన్నియును సమష్టిలో చేరును. అధోముఖములో అధోలోకములో క్రమముగా వ్యష్టిగతమునకే ముఖ్యకారణములగును. ప్రతిగుణములోను ఉత్తమాంశమగు సత్వాంశమే చివరకు సమష్టిగానగును. ప్రతిగుణములోను రజోగుణ తమోంశములు అధోముఖప్రవృత్తితో వ్యష్ట్యంశములుగానగును. కొందరికివి మధ్యలో చేర్చినందుకు విపరీతాంశాధిక్య అసంబంధములని తోచవచ్చు.

ప్రకృతిలో మొదటిసృష్టి సమష్టిగను వికృతిలో ప్రకృతికి ప్రతిసృష్టే వ్యష్టిగనుగూడ తలంచవచ్చును. భూతాదులలో ఆకాశవాయుసృష్టి సమష్టిగను జల పృథివీభూతములు వికృతిసృష్టి ప్రతిసృష్టిగను ఉభయమధ్య కారణమే, తేజోభూతముగను తెలియవలెను. కేవల శుద్ధప్రకృతిలీనముగను తెలియవలెను. సర్వభేదములకు గుణములే కారణములు. ప్రత్యేకించిన ఏకసాఖ్యతో ప్రకృతితో వ్యష్టిజీవునిగను పూర్ణముతో విరాట్టుతో ప్రకృతితో బ్రహ్మాండముతో ఈశ్వరునుగను అతీతముతో సంపూర్ణ అద్వితీయముతో ప్రకృతి అతీతముతో ఆత్మగనునగును. ఈ వ్యష్టిసమష్టి భేదములు సంరాట్టునుండియే. స్వరాట్టగు సదాశివతత్వముల కేమియు నుండవు.

ఉపాసకుడు మొదట తానువ్యష్టియని తెలిసి తనకుబాహ్యములో సమష్టి బ్రహ్మాండమున్నదని తెలిసి, ఈసమష్టిబ్రహ్మాండాత్మయగు ఆదిత్యోపాసనతో ప్రారంభించి మరల నీబ్రంహ్మాండములోని ఆదిత్యుని తనలోనికి తెచ్చుకొని ప్రకాశింపజేసుకొని ఆవల తనలో సమష్టిగాగల విశ్వవిరాట్టు ధ్యానయోగము

తో తనవ్యష్ట్యావరణదేహమునువిడిచి తనలో ముందుసమష్టివిరాట్టు ధ్యానముతో తనవ్యష్టిదేహమును త్యజించినగాని మరల తనకు బాహ్యములోగల సమష్టి బ్రహ్మాండవిరాట్టులోజేరి ఆవలదీనితో బ్రహ్మాండవిరాడతీతముతో స్వరాట్టు సదాశివతత్త్వముతో ఆత్మనుపొందవగును. విరాట్టువరకు ఉపాసనాయోగములు విరాట్టుతో కేవలధ్యానయోగాదులు ఆవల స్వస్వరూపమునుగలుగును. విషయమనంతము. అనంతమార్గములు. తుదకు ఆత్మయోగముతో అన్నియు ఏకీభవించును. ప్రమిదలోనున్న నేతిని, వత్తిని, ఏమియును లేకుండా జేయవలెననినచో వత్తియగు మనస్సుకు చివరలో తేజస్సంబంధముతో వత్తిని ప్రకాశింపజేసినచో ప్రమిదలోని నేతినిత హించి (ఇవేకర్మలు) ఆవలవత్తినిగూడ సంపూర్ణముగ దహించి తుదకేమియును లేని దేయగును. అటులనే మనసాధనలగును.

మూలముసమష్టి. దీనిలో భిన్నమేవ్యష్టి. బంగారుసమష్టి. ఆభరణములు వ్యష్టి. మృత్తుసమష్టి. పాత్రలువ్యష్టి. ఈశ్వరుడు సమష్టి. జీవులువ్యష్టి. బ్రహ్మాండముసమష్టి. పిండాండమువ్యష్టి. వనముసమష్టి, అందులోని వృక్షాదులువ్యష్టి. జనని సమష్టి. అందులోనుండి యుత్పత్తిగానైనవారలువ్యష్టి. దేహముసమష్టి. అందులోని సర్వాంగములువ్యష్టి. చక్రవర్తిసమష్టి. ప్రజలువ్యష్టి. సముద్రముసమష్టి. ఇతరజలాశయములు, నదులు వ్యష్టి సమష్టియే కారణము. వ్యష్టిఅందులోభిన్నావరణములుగా తెలియవలెను.

వా స నా స్వ రూ ప వి వ ర ము.

ప్రకృతిమూలముతో మనస్సు, వాసన, దేహము క్రమముగా రాబడినవి. ఇట్లురాబడుటచేతనే మరలనివి లీనమార్గములో వెనుకకు బోవుచు తుదకుమూలప్రకృతిలోచేరి ప్రకృతిఆత్మలో లీనమై ఆత్మస్వస్వరూపమునిల్చును. సర్వులకును తమస్వస్వరూపము ఆత్మయనునిశ్చయమేమో తప్పకయున్నది. ఇదిసర్వులకు బాగుగా దెలిసినవిషయమయినను వివేకవిచారములులేక, సత్యమును దెలియక, పొరబాటునకు లోనైనవారలై ప్రకృతితో ప్రకృతము ప్రత్యక్షబాహ్యాదులందు వ్యామోహితులై బాహ్యదులే తనఆత్మకు ముఖ్యసుఖములుగానున్నవని నిశ్చ

యించి అనుభవించుచున్నవారలైరి. వాస్తవములో నివి నిజసుఖానందములు గావని ఏదో ఒకానొకప్పుడు మాత్రము తమకు మంచిభక్తి జ్ఞానవైరాగ్యములు కలిగినమనస్సుతో కొంచెము స్వస్వరూపజ్ఞానమున్న సమయములందుదెలిసి దెలియనివారలై నిమిత్తమాత్రముగ దలంచుచున్నాము. ఈ సిద్ధాంతమును ధారణగా యుంచుకొనలేకున్నాము. ఈలాటి విషయాదులతోను అనేకప్రాపంచిక విషయాదులతోను మనస్సులో నున్నవాటినే వాసనలనిచెప్పవచ్చును. ఈవాసనలు క్రమగతముగా ప్రకృతినుండి వాసనలుగారాబడినవి. ఆదిలోనొకదాని నిశ్చయముతో ననుసరించి అన్నియునున్నవి. ఆదిలో నీవాసనలు ప్రకృతిమూలముతో చేరినందుచేత కల్పితములుగాబాహ్యములో సృష్టిలో క్రమాగతముగా కారణమాదిగ సూక్ష్మస్థూలాదులగుటకు అన్నిటివలె దీనికిని ముఖ్యావకాశముగలిగెను. ఆదిలోనొకఆకాశభూతముతో మిగతభూతాదులెట్లైనవో నటులనే దీనిని దెలియవలెను.

ప్రకృతము మనలోనున్నవాసనలను లెక్కించిచెప్పుటకు సాధ్యములుగానివై యనేకజన్మాదులతో నతిశయించి నిలయములై యున్నందుచేత వాసనల మూలమును సామాన్యముగ నూహింపలేని వారలమైతిమి. ఇట్టివాసనలధికముతో ఆత్మస్వరూపజ్ఞానము మరుగుపడియున్నదేగాని లేకపోలేదు. మణులలోని సూత్రమువలె నీవాసనలు ప్రతివిషయాదులందుచేరినవై మనమనస్సునాశ్రయించి అంతరములోనున్నవి. సుఖదుఃఖాదులకు వాసనలేకారణము. దీనికిమూలము మనస్సు. ఈమనోవాసనలు రెండును యెడతెగనిసంబంధముగలవి.

ఈవాసనలు శ్రీగీతావాక్యప్రమాణానుసారముగ సత్వగుణప్రధానముతో ఊర్ధ్వముఖగమనముగను నివృత్తిమార్గముగను తమోగుణప్రధానముతో అధోముఖప్రవృత్తిగ రెండుమార్గములుగనున్నవి. ఊర్ధ్వముఖముతోగలవాసనలు ఆధ్యాత్మికఆత్మయోగ విధానముతోను అధోముఖముతో కారణాదిగ స్థూలాకారముజెంది సృష్టిపరిణామ రూపనామవికారాదులతోను కాలగుణభేదములతో త్రివిధదేహములకు వాసనలతో నిరంతరవాసములుగ పెరుగుచునేయుండును. నాశనముకాజాలవు. కనిపెట్టుటకు కష్టసాధ్యముగాని సులభసాధ్యముగాదు. అనుభవించుట తప్పదు. వాసనలు ఆద్యంతములోనుండజాలవు. ఏమియునులేని ప్రకృతిరూపమనస్సునాశ్రయించి స్థానముగా నేర్పరచుకొని కల్పితమయినందుచేత లేనిదానిలోనెంతకాలముండినను తుదకు తనఆశ్రయమువలె లేనిదేయగును. భ్రమతో భ్రమిం

ఏమియును లేనిదెట్లుండిన నేమి యని ప్రశ్నింపవచ్చును. కాని విషయాదులందు సంకల్పవికల్పములతో పూర్వాపరములందు నిరంతరము శ్రమలుగలుగజేసి ఈవాసనలు బాధించుచుండును. దీనికిమధ్యలో నీయవస్థమాత్రముండి బాధించుచుండుటచేత పోగొట్టుకొనవలెను. మనస్సున్నంతకాల మీలాగున నుండును. ఆత్మవిషయములో సస్వరూపములో నీమనోవాసనలకు అవకాశములుండవు. సృష్టి పరిణామాది వికారాదులు ప్రకృతిమూలముతో గలిగినందుచేతను, వాసనలకెక్కువగ నిలయకారణమగుటచేతను, జీవస్వరూపము ప్రకృతిబద్ధమగుటచేతను వాసనలకవకాశముగలిగి వశీకృతులైనవారిని మిక్కిలిగ బాధించును. వ్యామోహముతో స్త్రీకి వశీకృతుడైనవానివలెయని భావము. వాసనతో వాసనలుగా కార్యపరిణామముతో క్రియాకర్మలుగను భోగములుగను, విషయాసక్తితో పూర్వోత్తరములందుండును. కాబట్టి వేదాంత శాస్త్రికులు ముందుమనోనాశనమును వాసనాక్షయమునుగావలెనని సిద్ధాంతము జేసిబోధించెను మనోవాసనలేకములైనను కార్యరూపముతో భిన్నములుగనుండును. ఈ వాసనలే గుణానుసారముగ నే భూతదేహాదులతోనుండునో దానిననుసరించిన యవస్థలుగను గుణములుగను 'అభిమానములుగ నుండును. ఒకవాసనమరొకవాసనతోగదా అంత మొందవలెను. అటులలేక సజాతీయాంశములతో నెంతమాత్రమంత మొందజాలదు. వాసనలు దేనితోఅంతమగునో అట్టిమార్గముతో తెలియడమే జ్ఞానముగాని తదితరములన్నియు నజ్ఞానములేను. ఆదిలోనిఅజ్ఞానముతోనే నివన్నియు గలుగుటగాన అజ్ఞాన నివృత్తితో నీయవస్థమంతయు నివర్తియగును. దీనినే అవ్యక్తమనియు చెప్పుదురు. అహంకారియై అభిమానించినచో దీనికి అంతమే లేదు. వాసనతో అహంకారముతోనున్నది. విషయాదులయనుభవములంతమయినను మరల వాసనలతో ప్రారంభములగుచుండును. అధోముఖముగానున్నంతకాలము వాసనలకవస్థలు తప్పవు. ఎండమావులేలాగున ఏమియును లేకున్నను చూచుటకు పరంపరలుగా రూపాదులతో నున్నట్టుగానే కన్పట్టుచున్నవో వాసనలటులనేయుండును. వివేకవిచారములతో నిలిచినదే సత్యమగును. మనోవాసనలు రూపములుగానుండినచో సులభముగా పోగొట్టుకొనుచుంటిమి. అరూపములుగానున్నందుచేత కష్టతరసాధ్యములుగనున్నవి. అందుచేతనే వాసనలని నామకరణముగలిగెను. ఇవి బాహ్యములోనున్నటికిని అంతముగానేరవు. తనఅంతరములో కొంతవరకు అంతమగును. మరల అంతరాంతరములోమిగిలినవి అంతమయి తుదకేకముఖముతో జ్ఞానాధికముతోనదియు

అంతమగును. ఊర్ధ్వములో వాసనల కవకాశముండదు. ఊర్ధ్వమనగా మనలోని జీవస్థానా దూర్ధ్వభాగమనియర్థము. ఆవరణలబంధము చేత అంతరమనిచెప్పవలసి వచ్చెను. జీవేశ్వరులవలె నీవాసనలు సమన్వయమగును. బాహ్యములోనున్నం తకాలము శాశ్వతములుగ నేయుండును. ఆత్మనిశ్చయజ్ఞానము లేనప్పుడు మనోవాస నలునశించవు. ఈ వాసనలతోనే దేహాదులకును జన్మాదులకును లోకాదులకును ముఖ్యకారణము. సర్వమునకు వాసనయేమూలము. వాసన, (మనస్సు) ఆత్మకును సృష్టికిని ఉభయమధ్యలో బీజరూపముగనున్నది. ఇవే కోశములు, క్షేత్రములు, బ్రహ్మాండములు, పిండాండములు. ఏతుదకైనను ఇది తెలుసుకొనకతప్పనిది. లేకున్న అంతములేని అనంతములతో అనంతుడవై (యనంతములైన జన్మకర్మలు కలవాడవై) అనుభవించుటయేలాయని ఆలోచించవలెను సుఖానందమనిన ఆత్మనుదెలిసి ఆనం దించుటే శాశ్వతనిత్యసత్యసుఖము. ఈ వాసనయే కుండలినీశక్తిగా (ఊర్ధ్వకుండ లినీఅధఃకుండలినిగాకూడ) సమన్వయమగును వాసనతో వాసుకిగా కుంభలా కృతితో కుండలినిగానున్నది. ఈవాసన లేమనకు సర్వదాసర్వప్రమాదములకు కారణము. వాసనలు త్రిగుణములతో నాయాగుణానుసారములగు ఆకారవికార ములతో నిరంతరము మనస్సులో క్షోభనుకలుగజేసి ప్రేరేపించి యెంతటికార్య మునైనను జేయించును. రెండవదానికితో వనివ్వదు. సర్వదాకార్యము అంత మగువఱకు వాసనామయముతో వాసనాస్వరూపమే సర్వదానిలిచి బాధించుచుం డును. వాసనాబలము వర్ణింపజాలము. ఇది అంతరములో శేషించియున్నయో ఎట్టివారినైనను తప్పక బాధించునేగాని విడువదు. కేవలదుర్వాసనగల యొక్క పాత్రను శుద్ధిగాజేయదలచినచో దుర్వాసనపదార్థమును పాత్రలోనుండి తీసివేసి నను దానిమూలవాసనలింకను నదూపముతో శేషించియేయుండును. శేషించిన వాసనను శ్రమతో ననేకసారులు కడిగినను కొన్నివాసనలు పోకనిలుచును. దానినిదెలిసి మరలప్రయత్నముతో తుదకు నిశ్శేషముగ జేసినట్టుగా మనప్రయత్న ములటులనేజేయవలెను. శుద్ధసత్వవాసనలు గలుగువఱకు శ్రమతప్పదు. తరు వాత శుద్ధసత్వవాసనలతో ముందుకుపోగలిగి జ్ఞానసంపాదనతో నిశ్శేషమగును. వివేకవిచారము లెక్కువగాకావలెను.

—o—

భ్రమణ వివరము.

భ్రమణము సర్వసృష్టిజగత్కారణము. భ్రమణమే లేనిచో సృష్టిక్షణమాత్రమునిలువజాలదు. భ్రమణముతో త్రికాలము లేర్పడెను. సృష్టిస్థితిలయాదులు భ్రమణముతో గలుగుచున్నవి. ఏనాడు భ్రమణమునిలుచునో ఆనాడే ప్రళయముసంభవించును. భ్రమణముతో గతిగలుగుచున్నది. ఆదిలోనొకదాని భ్రమణతో క్రమముగ సృష్టిబ్రహ్మాండములోచేరిన సర్వమునకు సంబంధముగలిగి భ్రమణములుగలుగుచుండును. ఈబ్రహ్మాండము భ్రమణముతోనున్నది. భ్రమణము లేని ఉత్తరక్షణమే దీనికిప్రళయము సంభవించును. భ్రమణమనగా స్థిరము లేనిది. సముద్రములోనితరంగములవలె ఒకదానికొకటి సంబంధముగ ఒకదానిచలనముతో నన్నిటికీ యెడతెగని చలనముగలిగియుండును. సముద్రములోనిఅలలవలె నీబ్రహ్మాండములో సర్వమునకును భ్రమణమున్నది. అన్నిటికి స్వపరిభ్రమణములున్నవి. మహత్తుగానున్న భూతముల భ్రమణమును మనముసామాన్యముగ కనిపెట్టలేము. ఒకసర్కసులో బైసికిలును నడుపువారలు తొట్టిలో అతివేగముతో తిరుగునంతకాలము ఎంతఏటవాలుగా బైసికిలును నడిపినను పడదు. ఇందుకుకారణము తీవ్రభ్రమణమేను. భ్రమణము లేనిచో బైసికిలు నిలువజాలదు. దానిమీదనున్నవారు సహితమునిలువజాలరు. మరొకఉదాహరణము. నాగులచవుతిపండుగమాసములో వేడుకగా కొబ్బరగిన్నను త్రిప్పుచుందురు. ఇదితిరుగు సమయములో కొబ్బరగిన్నెఅడుగునకు ఒకచిన్న రాయినందులో వేసినచో, నది కరుచుకొని కొబ్బరగిన్నె తిరుగుచున్నంతకాలము క్రిందపడదు. తిరుగుటతక్కువైనచో నదిక్రిందపడును. అటులనే భ్రమణముతో సర్వప్రపంచవ్యవహారమున్నది. ప్రళయకాలమున భ్రమణమాగును. లేకున్న సర్వదా భ్రమణముండును. ప్రారంభములో యేయొక్కటి తిరిగినను మిగిలినవి తిరుగకున్నను తిరుగునట్టుగనే తోచుచుండును. ఇందుకుకుమ్మరి సాలదృష్టాంతము. ఇదియొకవిధమైనభ్రమ. భ్రమణముతో గతిగలిగి భూత భవిష్యద్వర్తమానకాలము లేర్పడును. సృష్టి, స్థితిలయాదులు పరిణామాదులేర్పడును. సృష్టిజగత్కారణభ్రమణముతోనేయని తెలియవలెను. సముద్రములోని తరంగముల భ్రమణమువలె సర్వమునకు నుండుటచేత నూహించిచెప్పుట కెవరికినిశక్తి చాలదు. దీనిలో నేదిముందో ఏదిమధ్యమో ఏదిఅంతమో ఊహించలేము. వీటిచలనముతో

సముద్రములోస్థిరాదులుగనున్న నావలు మొదలగు జలచరాదులగువాటికిని నొకసమయములో భ్రమణముగానే కనబడుచుండును. మనమనస్సే భ్రమగానున్నది. మనస్సున్నంతకాలము భ్రమలు భ్రాంతులు భయకంపాదులుతప్పవు. మనస్సుకు సిద్ధాంతములేదు. మనస్సులేనివారు లేనేలేరు. దీనికే జీవత్వము, జీవుడు. ఇట్టి మనస్సుజడరూపముగను, మార్పులుగను, ఊహించి చెప్పునదిగనుండుటచేత సిద్ధాంతమెక్కడిది. ఉన్నంతకాలము చర్చలు, వివాదములు తప్పవు. ఆదిలో మనమేవిధముగ నిట్లుంటిమో యదిమనకే తెలియదు. వీటికిముఖ్యాధారములు వేదశాస్త్రపురాణములు. వీటిసహకారముతో మనమూహించి సిద్ధాంతమును జేసుకొనవలెను. వీటికి మనభరతదేశమే ముఖ్యము. సర్వవేదశాస్త్రపురాణములకు నిలయము. సృష్ట్యాదినుండిగల సర్వవిషయాదుల వివరములిందులోనున్నవి. ఇతరులకు వీటి మూలముతోనే విజ్ఞానముగలుగుటకు ముఖ్యకారణము. మనము, మనభూమి, మనవేదశాస్త్రములు అనాదిసిద్ధములు. సనాతనధర్మములు పరంపరాప్రాప్తములు. విహితములు. వీటికిమూలపురుషులు త్రికాలవేత్తలు, దివ్యదృష్టిగలవారలు, సర్వలోకసంచారశక్తివంతులు, సర్వశక్తివంతులు, కల్పాంతపురుషులు అతీతులు సిద్ధులుమనఋషులేను. వారుమంచిగనే వ్రాసిరి సృష్ట్యాదినుండి ప్రళయమువరకును మరల సృష్టిని యీలాగు ననేకములను విశదీకరించి సిద్ధాంతములుజేసిన దివ్యఋషులు. సృష్టికికారణము మాయ, మాయకుకారణముభ్రమ. ఈలాగున పరస్పరబంధభ్రమణములతో నీసర్వము పరిభ్రమణముగానున్నది. ఒక మిల్లులో ఆదిలో నొకగొప్పచక్రము తిరుగుటచేత మరల దీనిభ్రమణముతో మిగత యనేకపనులకు సందర్భానుసారము మిగతయంత్రములకు సవ్యాపసవ్యములుగ భ్రమణములుగలిగి కార్యములుజరుగుచున్నవో అటులనే బ్రహ్మాండములోనివియును భ్రమణములతోనున్నవి. దీనినేకాలచక్రమనికూడ జెప్పవచ్చును. ఎటుజెప్పిననొకటేను. ఈభ్రమణముతో భ్రాంతియుగలిగెను. భ్రాంతితో భిన్నములకు భిన్నాభిప్రాయములకు నవకాశముకలిగెను. దీనికనుగుణ్యముగననేక ప్రమాణములున్నవి. "భ్రామయన్ సకలాన్ లోకాన్ యంత్రారూఢానిమాయయా" (భగవద్గీత) పంచభూతములకును భ్రమణములున్నవి. వీటికికారణము ప్రధానవాయుభూతమే. ఈవాయువుతో నన్నిభూతములకును భ్రమణములుగలిగెను. భ్రమణమేలేనిచో నిదే శాశ్వతమగుచుండెను. ఆత్మకే ఆస్పదముండియుండజాలదు.

మనఊహాలన్నియును క్రిందినుండియే ఊహించిచెప్పునవిగాని నీబ్రహ్మాండమెంత

వఱకునున్నదో అంతవఱకుపోయిచూడజాలని వారలమయితిమి. ఉపరిలో ధృవమండలమున నిలిచి క్రిందికిజూచినవారలుసహితము కాకపోతిమి. దీనివిమర్శనలు సిద్ధాంతములుజేయవలెననినచో సర్వాతీతమగు ఊర్ధ్వస్థానములోనిలిచి పూర్వాపరములు జూచినగాని నిజముతేలదు. దర్పణాదులతో జూడవచ్చుననెదరేమో అదియు మనచేత కృత్రిమమైనదేగాక కేవలజడపదార్థము. మరల మనమనస్సుతోనే దానిని జూచి ఊహించవలసినదేను. దర్పణాదులకు పరిమితికిలోనైన దృశ్యబింబగ్రహణముండునేగాని అపరిమిత అదృశ్యబింబగ్రాహక శక్తియెక్కడిది. తుదకేమియును గనబడదు. ఊహించిజెప్పవలెనేగాని నిజముజెప్పలేము. మనశక్తి మనచేకల్పిత దర్పణాదులశక్తి పరిమితికిలోనైనదేగాని బ్రహ్మాండమును ఆద్యంతమునుజూడ శక్యముగాదు. తుదకుహిమాలయ శిఖరమునుజూడ నింతవరకు ఎన్నిప్రయత్నములు జేసినను కొనసాగక నిష్ఫలములైనవి. అతీతలోకాదులు అపరిమితయోజనాంతరములలో నున్నవాటిని సూక్ష్మరూపముతోను, అమితతేజస్సుతోనున్నవాటిని అన్నిటిని ఆవరించి లోకాలోకపర్వతముదాటి పైనున్నమహర్లోకాదిగ ననేకలోకాదులెన్నియోయున్న వాటినెట్లుచూడనగును. అవిమానవమాత్రునికి బొత్తిగా సాధ్యముకానివి. మనదేహముకేవల స్థూలదేహము. క్షణికము. మనకుదూరములో నున్న పర్వతములు ఆకాశమువలె స్నిగ్ధముగ నీలముగ గానవచ్చుచున్నవి. దాని వెనుక అతిదూరములోనున్న పర్వతములు దీనికి ఆనుకొనియున్నట్టుగనే భ్రమగలిగింపజేయుచున్నవి. పర్వతము సహజముగ వృక్షములు, శిలలు వాగులు వంకరలు లోయలు, సందులు హెచ్చుతగ్గులతో సహజముగ నుండినను మనచూపునకు నలుకనుపించదు. దీనిస్థితిదెలిసినను మనకు మరలచూచినపుడు భ్రాంతితప్పదు. సముద్రమును జూచిన ఆకాశమునంటినట్టు భ్రాంతితప్పదు. ఆకాశముగుడారమువలె వంపుగానున్నదను భ్రాంతితప్పదు. ఎండమావులనుజూచిన నీటిభ్రాంతితప్పదు. త్రాడునుంజూచిన సర్పమనుభ్రాంతితప్పదు. సమీపములోనివాటినే సిద్ధాంతము జేయలేము. సమాధానములుజెప్పవచ్చునేగాని వాస్తవము కుదలుగలుగదు. కొందరికి పరదేశమునకుబోయినచో దిగ్భ్రమగలుగును. దీనిసత్యమెంత నిరూపించి చూపించినను భ్రమణపోనేరదు. ఆకాశములోజూచిన నన్నియును ధృవాంతమువఱకును సమానకక్ష్యలుగ సమానపరిధిగనున్నటుల కనుబడునేగాని సత్యమాలోచించిన సంబంధమేయుండదు. ఎవరికితోచినట్టు వారిసిద్ధాంతమును బోధింతురుగాని ప్రత్యక్షములో సమగ్రముగ జూచిఎఱుగరు. అన్నియును ఊహించిచెప్పిన

విషయూదులేను. దీనిని శ్రీపుష్పదంతాచార్యులవారు శ్రీశివమహిమ్నస్తోత్రములో నొక శ్లోకమందీలాగునచెప్పిరి.

శ్లో॥ ధృవంకశ్చిత్సర్వం సకలమపర స్త్వధ్రువమిదం।
పరోధ్రౌవ్యాధ్రౌవ్యే జగతిగదతి వ్యస్తవిషయే॥
సమస్తేప్యే తస్మిన్ పురమథన తైర్విస్మితఇతి।
స్తువన్ జహ్రేమిత్వాం నఖలునను ధృష్టాముఖరతా॥

దీనికి మానుషప్రయత్నమెంతటిది. "నక్కయెక్కడ నాగలోకమెక్కడ" అనుసామెత గానగును. గొప్పప్రతిబంధకము భ్రమ. భ్రమతోనన్నియు భ్రాంతిమయములుగ నుండునేగాని సత్యమెక్కడిది. అందుచేతనే సర్పరజ్జుభ్రాంతిగ భయకంపాదులతో నున్నది. భ్రాంతితోనే భయము, కంపము, దుఃఖము సర్పమునందిగుణములుం డుటచేతనే నీఉదాహరణమిచ్చిరి. రజ్జువునం దేభయకంపాదులు లేనందుచేత రజ్జుసర్పభ్రాంతిగాచెప్పలేదు. దేనివల్లభయకంపాదుల కాస్పదమో దానికేభ్రాంతి యనిచెప్పిరి. మనవేదమహర్షుల సిద్ధాంతమట్టిదికాదు. మొదటనీసిద్ధాంతాధారములతోగ్రహించినవారలై అవలంతమబుద్ధిబలముతో స్వయముగ గ్రహించి తెలుసుకొంటిమని చెప్పుచున్నారేగాని ఇటీవల కొన్నిశతాబ్దములవారికి, అనాదిగ యుగాంత కల్పాంతములనాటి విషయగ్రహణము లెట్లు తెలియగలిగెను. ఆధారములేవి? అతీతాంశములను ఏఆధారములనుజూడనిదే యెట్లుకనిపెట్టగలిగినవారలైరని సందేహము గలుగకమానదు. మన స్వపరిభ్రమణ మనకే తెలియదు. ఇతరభ్రమణల నెట్లు కనిపెట్టగలము. భ్రమణములతో నున్నందుచేత ననేకసిద్ధాంతములకు ముఖ్యావకాశకారణములుగలిగెను. భ్రమతోను భ్రమణములో భ్రాంతితో జేసిన సిద్ధాంతములన్నియును క్షణభ్రాంతులుగనే తాత్కాలిక సిద్ధాంతములైయుండి మరల మార్పులు సర్వసాయుండునేగాని సిద్ధాంతసత్యమెన్నటికి నెట్లుకుదురును. ఇటులనే సర్వప్రళయములు దాటుచునేయుండును. వానిలోను నిరంతరమార్పులునుతప్పలేదు. సంపూర్ణసిద్ధాంతములేదు. యెడతెగనిమార్పులేయున్నవి. ధృవసూర్యులకుగూడ స్వపరిభ్రమణములు తప్పలేదు. సర్వముకాలబద్ధము వాయుబద్ధముగానుండుటచేత భ్రమలతో భ్రాంతితోనే గడుపవలెను. తుదకు వీటి సిద్ధాంతములో నేమియును ఫలములేదు. వృథాకాలహరణము. వివాదములు, జన్మమరణాదులుతప్పవు. బంధముక్తిలేదు. కాబట్టి ముఖ్యముగ దెలియవలసినవి నీబ్రహ్మాండములో త్రివర్గములో మేరువు, సూర్యుడు, ధృవుడు, శింశుమారము

ఆకాశగంగ ఇవేముఖ్యములు. వీటిద్వారా ముందుమార్గమును జూచుకొని ఆవల వీటిత్యాగముతో ముందుపరమావధిని జూడవలెను. ఎక్కువగవిమర్శింపనేల. విమర్శించినంత విసుగునకే కారణము. ఇంకను భూభ్రమణాది విశేషములను గుఱించి ముందువ్రాసినదానినిచూడగలరు.

—o—

అండపిండ బ్రహ్మాండముల వివరము.

సృష్టికికారణము అండమేను. అండముతోనేసృష్టి. అండముతోఉపరిలోని అంశములన్నింటిని ఆకర్షింపబడి సర్వసృష్టియు నగుచున్నది. అండముతోనే ప్రత్యేక సృష్టికవకాశమార్గము. అందుచేతసృష్టికిని అండమునకును అవినాభావసంబంధము. ఎడతెగనిది యని అర్థము.

ఈఅండము మూడువిధములుగనున్నది. ఇవే అండపిండబ్రహ్మాండములు. ఇవిస్థూల సూక్ష్మకారణములతోగల ఆకారావరణములుగనున్నవి. ఈఅండము స్థూలమునకు జలాధారముతో ఘనీభవించి పృథివీరూపముతో స్థూలాకారమును బొంది స్థూలసృష్టిగా జేయుచుండును. దీనికికారణము కాల, గుణ, భూతాదులును సంయోగశక్తియు ముఖ్యములు. ఈసంయోగశక్తియే మరల వియోగమునకు అనగా ప్రళయమునకును కారణమేయగును. ఆద్యంతములకును శక్తియే ప్రధానము. దీనినేప్రకృతియని, మాయయని, మనస్సని చెప్పుదురు. ఈ ప్రకృతి అనేక విధములుగాగల మార్పులతో పరిణామాదులతో వికృతాకారములనుజెందును. ఇందులకు సృష్టికారణము. మధ్యేభిన్నస్వరూపాదులతో పరస్పర భేదములుగ నొకదానికొకటి పంచభూత తంత్రముగా నగుచుండును. స్థూలాండములోనుండి మరలప్రత్యేకించి తమోగుణముతో గలిగినదే మనసృష్టి. ఈలాగున ఒకఅండము లోనుండి మరొకఅండముగా అనంతానంతాండములకు ముఖ్యకారణమాయెను. మనదేహమే పిండాండము. ఉపరిగాగల హిరణ్యాండములోని సర్వసారపిండీకృతముతో పిండాండముగ జీవరాసులకు భోగ్యముగ ప్రత్యేకించిన వ్యష్టిగతసూక్ష్మాండమే పిండాండము. ఇదేవిక్షేపశక్తి. మొదటిది ఆవరణశక్తి. ఒకసమష్టి మహదావరణలోనుండి మరల వ్యష్టిగాప్రత్యేకించి పరిణామాదులతో అణ్వాదిగ అందు

లోనుండే అధోముఖముతో అధోముఖాండముగ కావడమే పిండాండము సర్వాంశ
ములతో నొకటేగాని గుణాదుల భేదములతో కనిపెట్టగలుగుట కష్టసాధ్యముగనున్న
దగును.

పిండాండమునకు పైనున్నదే సృష్టికర్తయున్నదే, హిరణ్యాగర్భాండము. దీనికే
అండమని పేరు. ఇదిరజోగుణముతో బాహ్యములో, అంతరములోను సాత్వికముగ
నుండును. ఈ అండకర్త స్థూలసంబంధమగు గుణాదులుండుటచేత మనపురాణా
దులలో నీఅండము జలార్ణవములో శ్రీమహావిష్ణ్వంశ శ్రీమన్నారాయణ నాభీకమ
లములోనుండి ఉత్పత్తిగానైనదని జలమును సృష్టికర్త బ్రహ్మనుద్దేశించి జలసంబంధ
కమల ముఖమానముతో పురాణములు బోధనారూపములుగవ్రాసిరి. నాభి జల
భూతతత్త్వాంశస్థానము. విశాలవ్యాప్తితో జలమునకేసమన్వయము. పృథివీరూప
స్థూలాండమునకు జలమధిష్ఠానభూతము. కేవల వ్యవహారిక దృష్టితో వివాదము
లకు అనర్థములకేఆస్పదము. హిరణ్యాండమనగా ప్రకాశమునకే హిరణ్యశబ్దవాచ
కము ఉత్తమాంశము. తేజఃప్రధానస్వరూపము. ఇది అండస్వరూపము.

మూడవది బ్రహ్మాండము. ఈబ్రహ్మాండములో ననేకహిరణ్యాండముల
కవకాశకారణమున్నది. ఇట్టిబ్రహ్మాండములు ఆత్మలో ననేకమారులు సృష్టిస్థితి
ప్రళయాదు లగుచుండుటచేత అనేకాండములుగ సర్వములకు సమన్వయము. ఈ
బ్రహ్మాండముతో పరాంతమేను. లేకున్న అనవస్థదోష సంప్రాప్తమగును. నిర్ణయ
మే లేకపోవును. ఒకదానిమూలముతో ఆదియును, మరొకదానితో మధ్యముగను,
మరొకదానితో అంతముగనుండి మరలప్రారంభముగావచ్చును. వీటినేఆదిమధ్యాం
తములని అండపిండ బ్రహ్మాండములనియు తుదకన్నియును ఆదిమధ్యాంతలయుడుగా
నున్నఆత్మలో లీనమగునని జ్ఞానశాస్త్రములు బోధించెను. ఇదేతత్త్వశాస్త్రము
ఈలాగుననే మనదేహములోను సమష్టిఈశ్వరదేహములోను త్రివిధదేహములుగ
నున్నవని నిర్ణయించిరి.

అండములనగా జడస్వరూపక్షేత్రములుగా కాలగుణభూతాదులతోనైనవే
అండములు. ఈలాగున సర్వదా సృష్ట్యాదినుండి ప్రళయమువఱకు నగుచుండును
మరల ఉత్పత్తియగుచుండుటసహజము. ఇవిప్రళయములో పిండాండము అండము
లోను అండముబ్రహ్మాండములోను, బ్రహ్మాండము ప్రకృతిలోను ప్రకృతిఆత్మలోను
లీనములుగ క్రమముగా నగుచుండును. అండములన్నియును బ్రహ్మాండములో
నేకమై బ్రహ్మాండము శుద్ధమూలప్రకృతిలో లీనమై శుద్ధప్రకృతిఆత్మలో మాయ

గా నేమియునులేని దేయగును. ఏక్షకేపళయ భేదములతో అండములకు సంబంధించి ప్రకృతిప్రళయమువఱకును కాలభేదములతో నిర్ణయించిరి.

ఇవి తెలియక సాత్విక యోగాదులతో నిష్కామముతో పరమావధిగ తలంచి చేయనివారలు శాశ్వతముగ అండసంబంధముతో మహాప్రళయములోను శేషించియుండి మరల నుత్పత్తిలో జన్మాదులుగ అనంతానంతములగు పరివర్తనములతో ప్రళయములను జెందుచుండుదురు. పరమావధియే లేదనిస్పష్టము.

ఇందులకు దృష్టాంతము. మనపొలములో క్రిమికీటకాదులు పైరుకాలములో అనంతానంతములుగ నుత్పత్తిగానగుచూ మరల వెంటనే కాలభేదముతో యెండకాలములోను వర్షాకాలములోను సర్వసమాప్తిగానగుచు కొన్ని భూమి నెరియలలోను మరికొన్ని వర్షపాతజలములోను సమాప్తిని జెంది మరల సృష్టికాలములో సృష్టిగానగుచున్న విధానమే ఉదాహరణము. మనముగూడ నేయుగముతో నుత్పత్తిగానైన వారలమయియున్నామో మరల మధ్యలో ఆవర్తులుగా రాబడిన యుగాదులలో సృష్టిసంబంధములేక మరల మనసంబంధయుగమువచ్చువఱకు లీనావస్థతో అనంతానంతకాలము లీనముతోనేయుండవలెను. ఉత్తమయుగాదులలో మనకేలాటి సృష్టిసంబంధముండదు. ఇందులకు గుణకర్మలే కారణము.

ఈఅండపిండ బ్రహ్మాండములు అంశాంశ భేదములతో ప్రత్యేకించి పరస్పర భేదములతో క్రమముగా కావడమే కారణము. పూర్ణములోనుండి క్రమముగా యనేక సంఖ్యలకెటుల అవకాశకారణమో నటులేను. సృష్టి మొదటి తండ్రిలోనుండి భిన్నమయి తల్లిలోచేరగా ద్వివిధరూపముల కారణమై మరలనిటులనే పరస్పర భేదములతో క్రమముగ అనంతానంత భేదములకు కారణము ఇది బాహ్యములో ప్రకృతి వికృతులతో విరుద్ధములుగా పరిణామవికారాదులు జెందెను.

ఈ అండములు, ఆకాశవాయుభూతముతో నొకఅండముగను తేజోరూపముతో మరొకఅండముగను జలముతో మరొకఅండముగ భూతమిధునములతో పంచీకృతముతో కాలగుణభేదములతో అండత్రయమాయెను. బ్రహ్మాండమే సదాశివతత్త్వముగను హిరణ్యాండము విరాట్టుతత్త్వముగను పిండాండము జీవాంశతత్త్వముగను తెలసిఉపాసయోగులుగావలెను. పిండాండస్ఫోటనముతో క్రమముగా ఉపరి ఆవరణాండములు క్రమముగ స్ఫోటనములుకాగలవు. ఆదిలోస్ఫోటనముతోనే అండములు ప్రారంభముగాన అంతమునకు స్ఫోటనమే కారణము. ఇదే శబ్దస్వరూపము. ఆకాశములోనున్న శబ్దము వాయువుతో శబ్దోత్పత్తికి కారణము.

వాయువుసర్వమూలము, సర్వాధారము. సర్వకారణము. పంచభూతములు అండస్వరూపములేను. అండమనగ గోళాకారము. అండమనగాసర్వగర్భము. గర్భము గోళస్వరూపము.

ఈలాగున అండపిండబ్రహ్మాండములను బ్రహ్మాండాతీతము నుదెలసి ఉపాసకుడుగా నగుటే ఉత్తమజ్ఞానము.

—•—

పిండరూపదేహ ముఖ్యస్వరూప వివరము.

పిండముదేహస్వరూపమేను. బీజప్రాయమువంటిది. స్థూలదేహస్సృష్టికి ముందును స్థూలదేహానంతరము నిదిముఖ్యకారణరూపముగనున్నది. పిండస్వరూపము ముందువెనుకలకు మధ్యరూపమే పిండరూపము.

జీవులమరణానంతరము కర్మలులేనివారలకు పిండరూపత్వము లేనందుచేత మరలజన్మాదులకును స్వర్గలోకనివాసమునకు నవకాశకారణములుండవు. మధ్యలో ప్రేతపిశాచాది జన్మములు సంప్రాప్తించి దీర్ఘకాలము బహుక్లేశము లనుభవించవలెను. మరల నెన్నటికో యేమహాపురుషునివల్లనో గతిగలిగినగాని ప్రేతపిశాచాది జన్మములు వదలవు. ఈజన్మమునిరంతరము కేవలక్షుత్పిపాసాదులతో సర్వదా తీరనిబహుబాధలుగలిగి యితరులనుబాధించే తీరవలసినట్టి (జన్మాదులు)ఇవి. క్రూరమృగములవంటివి. ఏవిధములైన మంచికర్మల కవకాశములులేవు. ఉభయమధ్యజన్మాదులివి. మనకును, స్వర్గమునకును మధ్యలో అంతరిక్షలోకములో సంచరించునవి. వీటితో సర్వులకు తఱచుగాబాధలేను.

జీవులమరణాంతరము కర్మలతోపిండరూపమేర్పడును. మరణానంతరముబొందిన ప్రేతపైశాచికజన్మల నివృత్త్యర్థముగ మనముచేయు వేదవిహితకర్మలతో విముక్తిగల్గి గతిగలిగి స్వర్గలోకనివాసయోగ్యమగు దేవత్వముసంభవించును. దీనికి ముఖ్యాధారరూపమే పిండరూపము. పిండరూపములద్వారా మరణించినవారల నుద్దేశించి ఆవాహనాది ఉపచారాది క్రియాకర్మలతో నీప్రతిబింబ పిండరూపమునందు భావనాయోగముతో చేయుట శ్రీభగవంతుడు సర్వాంతర్యామిగ నున్నందుచేత సంబంధముగలిగి వారికిముక్తిలోకమగు స్వర్గలోకనివాసమును గలుగజేయును.

మనలోకమునందు నిటులనేపరస్పర సంబంధములతో మనసర్వకార్యములు వ్యవహారములును మనమున్నచోటుననే దూరస్థులకు చెందుచున్న యవకాశాద్యనుకూలాది విశేషక్రియాది వ్యవహారములు మననిత్యవాడుకలోనన్నియు ప్రత్యక్షానుభవములో నుండగా దీనినిగుఱించి నాలోచింప నవసరములేదు. దీనిననుసరించే దేవతలనీలోకాదులలో శిలాదారులోహాది మృణ్మయముల మూర్తులుగజేసి దేవతలనావహింపజేసి అర్చింతుము. నిదియు నీవిధానముననుసరించినదేయగును. ఇంకను శ్రాద్ధాదులందు మనబిడ్డలకు మనపితరులు ప్రత్యక్షులైయున్నట్టుగనే వారికిచూపిబోధింతుము.

పిండరూపముతో దేవలోకనివాసరూపములగు వసు, రుద్ర, ఆదిత్యరూపములుగలిగి నీరూపములతో నాయామూర్తులున్న లోకాదులందుచేరి సుఖింతురు. దీనికి మరొకముఖ్యకారణమున్నది. మనకు మొదటిది పితృలోకము. తర్వాతమిగత లోకములు. మరణించినవారలకుముందుగా అతనితండ్రి కిదేవిధముగజరిగి అతనికి సద్గతికలిగినందుచేతనే అతనిద్వారా త్రిపురుషులందును దేవత్వముచేత త్రివిధరూపులగు వసు, రుద్ర, ఆదిత్యరూపులుగను రెండువిధములతో సంబంధరూపములుగ ఉచ్చరించిచేయుటచేత నేలోకమైనను సంభవించును. ఇందులోగల ఆదిత్యరూపముతో గతించినవారికి పుణ్యకర్మలతో జ్ఞానవిశేషముతో ఆదిత్యునిద్వారా బ్రహ్మలోకమునైనను జేరునట్టి ముక్త్యవకాశములుగూడానున్నవి. మనకర్మలతో స్వర్గాదులకు మార్గమును అహ్నాతను చూపినవారలమయితిమి. ఇదివిశేషము.

ఇటులకొంతకాలము స్వర్గలోకసుఖమనుభవించి "క్షీణేపుణ్యేమర్త్యలోకం విశంతి". యనుగీతావాక్యానుసారము స్వర్గలోకసుఖపుణ్యముమాత్రము క్షీణించి మిగిలిన పుణ్యముతో ఇలావృతవర్షములో జంబూద్వీపములో భూస్వర్గమనుభవించి తర్వాత పుణ్యశేషముతో నీలోకములో "శుచీనాం శ్రీమతాంగేహే యోగభ్రష్టోభిజాయతే" యను గీతావాక్యప్రమాణానుసారముగ జన్మించవచ్చును. ఇందుకు ముఖ్యకారణము స్వయముగతాను జేసుకొన్న కర్మఫలితములేను.

తుదకు సర్వసన్యాసముతో జ్ఞానులై ముక్తినిచేరువారలనైనను నీదేహపతనానంతరము మధ్యలోని ప్రేతత్వజన్మము తప్పనిదని నిదిజ్ఞానాదులతో దీనికి సంబంధములులేనిదని కేవల కర్మప్రధానముతోనే ముక్తిగానున్నందుచేత సన్యాసస్వీకారమునకు ముందుగానే ప్రేషోచ్చారణకర్మను తప్పకజేసి సన్యాసస్వీకారమును జేయుదురు. కర్మలెంత ప్రయోజన ప్రమేయములో నాలోచించ

వలెను కర్మలవావశ్యకములనినచో వృథావాగ్వివాదమేయగును. కర్మలచే ఉత్తమజన్మాదులకును ఇహపరసాధనలకును ముఖ్యకారణములు మార్గములు. కర్మలుసర్వదా సర్వవిషయాదులందును దేహాదులున్నంతకాలము నత్యావశ్యకర ముఖ్యసాధనములు. కర్మలు రెండువిధములు. శుభకర్మలని శుభేతరకర్మలని భేదములుగనున్నవి జీవులు బ్రతికియుండునప్పుడు జేయుకర్మలు శుభకర్మలుగను, జీవుల మరణానంతరముజేయుకర్మలు శుభేతరకర్మలని పేరు. కర్మలమూలస్వరూపము దెలియనందుచేతను కర్మలఫలములను దెలియకను బొత్తిగనేకర్మలను జేయకుండనట్లుగా నీదేహము క్షణమాత్రముండజాలదని కనిపెట్టలేక వృథా వాదింతురు. ఈవాదనలతో స్వపతనమూలచ్ఛేదనమునకే ముఖ్యకారణములై తుద కేఅచరజడస్థిరస్థావర జన్మాదులు సంప్రాప్తమగునోయని యోచింపజాలరైరి. అట్టివారి కేకర్మలులేవనినచో సమాధానపడవచ్చును. సృష్టిప్రకృతిసహజమని వాదింతురేమో. సహజమెట్లుగలిగెననినచో ప్రకృతిస్వరూపమేకర్మగాన కర్మఫలమునసుసరించే సహజసృష్టిలోనే సహజముగచేరవచ్చును విచారమే లేదు. వివేకములేదు. శాశ్వతము తప్పదు. ఎవరికేమిప్రమాదము కర్మలమూలస్వరూపవిషయమును "వేదభూగోళ" ప్రథమ భాగములో మొదటిభాగములో 3౬ పుటలో విమర్శించినాను చూడవచ్చును.

సర్వసాధనములకే కర్మలు. ఆదిలోకర్మలతోనే దేహముసంప్రాప్తమయినది. దేహముకర్మజన్యము. కర్మలఫలస్వరూపమే దేహము. కర్మలకును దేహములకును యెడతెగని అవినాభావసంబంధములు. ఇటులనేపరస్పర సంబంధములతో పరంపరప్రాప్తములుగనున్నవి. కర్మలతో పిండరూపత్వము, తద్వారా ఉత్తమలోక నివాసము మరల ఉత్తమజన్మములుగలుగును.

మరల నీలోకములో జన్మాదులకును పిండమేముఖ్యకారణము. మృతిజెందినవారలకు స్వయంకర్తృత్వాధికారములు పైశాచికప్రేతజన్మముతో లేనందున వారిసంతతివారలచే కర్మలుచేయబడినగాని ముక్తిగలుగదు. లేకముందుగా తన జీవితములోనే ప్రేతత్వముక్తికై ప్రిషోచ్చారణాది యితరవిధానములతోనైనను జేసుకొనవలెను. కర్మసంస్కారములుబొత్తిగాలేకున్న సృష్టిలోనేదానికిని పరిపక్వదశలేక ప్రకాశించనేరదు. సంస్కారరూపములేకర్మలు. ఇవిసర్వదా సర్వులకును, సర్వవస్తువులకు నత్యంతావశ్యకరములు. చేయనిచో పతనమునకే ముఖ్యకారణమగును. మానుషజన్మములకే ఇట్టికర్మలున్నవి. ఇంతకుతక్కువగాగల జీవరాసులకిట్టి కర్మలులేవు. అవిసామాన్యజన్మములు. వీటికి పరిపక్వదశ ఉత్తమజన్మము

మానుషజన్మసంప్రాప్తమేను

కర్మల సంకల్పములోనే ప్రేతత్వవిముక్తి సాధనము, దేవత్వప్రాప్తి ఉల్లేఖింప బడుచు. ఇంకను దేహమును దహింపజేసినందుచేత, అగ్నిసంబంధ దాహ, తాప, క్షుత్పిపాసాదుల శమనమునుగూడ నందులోనే విమర్శింపబడియున్నది. ఈప్రేతసంబంధకములు బాధలుగూడ కర్మలతో తొలగును. రోగికిఔషధసేవ యెట్టిదో జీవులకు కర్మలట్టివి. ఇదిదేహపతనానంతర విషయము.

మరల జీవోత్పత్తికి మొదట తల్లిగర్భములో పిండరూపమునే బొందును. పిండమనగా సర్వసారపిండీకృతముతో వ్యష్టిగా రసరూపముతో బిందువుగా సూక్ష్మగోళరూపమును జెందినదేపిండము. మనదేహము వ్రీహ్యాది ఓషధీఫలసారముతోను, వీటిపరిపక్వ అన్నరసముతో సప్తధాతురూపముతోను నీసర్వరససార మేకరూపముతో మొదటతండ్రిదేహమున జీవాణురూపముగ ద్రవరూపపిండమై తర్వాత తల్లిగర్భములో బిందువుగజేరి మరల తల్లిభుజించిన ఆహారాది పరిపక్వ రససారముతో రజోగుణ రుధిరముతో స్థూలపిండాకృతిగా దినదిన ప్రవర్ధమానమగును. తండ్రిగర్భములో నిదిచైతన్యరూప సత్వగుణవీర్యమయి యింద్రియాదులతోచేరి ఇంద్రియమయి తర్వాత క్షేత్రరూపతల్లిగర్భములో చైతన్యరూపరజోగుణ రుధిరముతో తమోగుణావరణ స్థూలదేహరూపమునకు కారణమగును. తల్లిగర్భములోగూడ పిండశబ్దోచ్చారణ వాడుకగనున్నది. ఇదిప్రత్యక్షమగుటచేత పిండమని వచించుటకు నవకాశముగలిగెను. ఇవేపరస్పరభేదములు. తర్వాత క్రమముగ ప్రతిమాసము మార్పులతో సర్వాంగములేర్పడి తుదకు సంపూర్ణదేహమగును. ఈదేహమునకు మొదటిరూపము పిండరూపముగాన దేహానంతరము పిండరూపమునే బొందుచున్నదగును. సర్వేంద్రియాదులన్నియు నీపిండరూపములో లీనములైయున్న వేను. తుదకు పంచభూతములన్నియును గోళరూపముతోనున్నవి. అణువులకు పిండరూపములుగను మహదాదులకు గోళరూపములుగనున్నవి. రెండిటికిని భేదములేదు. ఈకారణాంతరములతో వ్రీహ్యాదులతో జన్మమునకు పిండముగానైనందుచేతనే మరల మరణానంతరము కర్మలలోగల పిండమును వ్రీహ్యాదుల పిష్టముతోను పరిపక్వాన్నముతో జేయుచున్నవారలైరి. జీవస్థూలదేహాదులకు వ్రీహ్యాదులే ముఖ్యములు. ఈకర్మలను సర్వలోకవాసులును తప్పక కొంతవఱకైన, ననుసరించినవిగనే యున్నవిగాని భ్రాంతిగాలేకపోలేదు. మనవేదశాస్త్రపురాణములందు గణించినవారలకు కర్మలులేనిచో వారివంశములో నెవరైనను గయాదిమహాపుణ్యక్షేత్రములందు

వారి నామోచ్చారణతో పిండమును శ్రీవిష్ణుపాదమునందు వేసినంతమాత్రముతోనే ప్రేతపిశాచత్వాదులకు తత్క్షణమేముక్తిగలిగి ఇతరజన్మములభించునని ప్రమాణవచనములనువ్రాసిరి. దానిచేతనే ప్రేతపిశాచరూపముల నొందినవారలు తమవంశములో నెవరైనను గయాదితీర్థయాత్రలుచేసి తమకు పిండప్రదానము చేయుదురాయని నిరంతరము కాచుకొని స్మరించుచుందురు. అట్టివారలు పుట్టుదురాయనిగూడ కనిపెట్టుకొనియుందురు. ఇంకను శ్రాద్ధాదులలో నరకలోకాదులలో యనేకవిధములుగా ననుభవించుచున్నవారలకును, కర్మలులేనివారలకును ముక్తికి కారణముగాగల యనేక క్రియాకర్మలను చేయునవకాశములను కల్పించినందుచేత శ్రాద్ధము యజ్ఞమనిగూడ వచించిరి. శ్రాద్ధములో త్రివిధకర్మలు. మొదటిది అగ్నౌకరణము. అగ్నిలో ఆహుతులుగ వేయుటచేత మనపితరులు దేవలోకములోనున్నచో అచ్చటివారితృప్తిగను, రెండవది బ్రాహ్మణభోజనముతో నీలోకరూప సజాతీయత్వముతో తృప్తిగను, మూడవది పిండప్రదానముతో జంతుజలచరాది రూపములతోనుండినచో పిండముల విసర్జనముతో తృప్తిగనున్నది. దీనితో నీత్రిభువనములో నెచ్చటనుండినను నీమూడు కర్మలతో గతించినవారలకు తృప్తిగలుగును. కర్మలు నీత్రిభువనములవరకేను. అవల నీకర్మల కవకాశములులేవు.

—♦ శ్రీగురుగీతలలో నిందుకుసంబంధ ప్రమాణములు. ♦—

శ్లో॥ పిండేపదే తథారూపే ముక్తోసౌనాత్రసంశయః॥ ౧౫౦

పార్వత్యువాచ - పిండంకింతు మహాదేవపదంకిం సముదాహృతమ్।
రూపాతీతంచ రూపంకిం ఏతదాఖ్యాహిశంకర॥ ౧౫౧

శ్రీమహాదేవః - పిండంకుండలినీశక్తిః పదంహంస ఉదాహృతః।
రూపంబిందు రితిజ్ఞేయం రూపాతీతం నిరంజనః॥ ౧౫౨
పిండేముక్తాః పదేముక్తాః రూపేముక్తాః వరాననే।
రూపాతీతేచయేముక్తా ముక్తాస్తే నాత్రసంశయః॥ ౧౫౩

—♦ ఒకవిశేషలోకసామెత. ♦—

లోకసంభాషణలో "నీపిండమని" సహజముగవాడెదరు. చాలవిశేషార్థములున్నవి. ఈస్థూలదేహమునుగుఱించి యనినట్టిదనిగాదు. ఈ స్థూలదేహానంతరముకర్మలుగలిగి పిండరూపమును జెందుమని అనుటగానగును. ఈపిండరూపముతో

స్వర్గమనుభవించి మరల ఉత్తమమానుషజన్మమును బొందుమనిభావము. దీనితో మధ్యేగల ప్రేత పిశాచ జన్మములు తప్పిపోయెను. ఇదివిశేషము. పుట్టినవెనుక మరణముతప్పదుగాని, పిండరూపమేర్పడుట దుర్లభము. ఈవాచికము ఇహపరక్షేమ సూచకఉత్తమవాచకముగనున్నది. పిండపద ముభయముక్తిపదవాచికము. మరొకవిధ మయినఅర్థము. పిండరూపముతో నున్నంతకాలము స్వర్గలోక సుఖమనుభవించుచుం దురని మరొకవిశేషార్థము ఈ త్రివర్గములో నున్నంతవరకు కర్మలు, దేహములు, పిండములు, మరణములు, జన్మములు పరంపరలుగా సహజమని, పిండముసర్వకార్య కారణరూపమనిగూడ భావింపవచ్చును. పిండముయొక్క రూపకారణములు, వర్ణ నాతీతములు. కర్మలచేతను, వేదఋషుల బోధచేతను అనుసరించినవారలమయి ధన్యులగుదుమని సిద్ధాంతము. పిండరూపమేదేహము, దేహమేపిండరూపము, కాలభేదముతో రూపపదభేదమేర్పడును. పిండము ముక్తిరూపము. దేహము కర్మరూపము. పిండముసామాన్యముకాదు.

—o—

ప్రధానకర్తృత్వమేది.

సర్వవేదాన్త సిద్ధాంతసార సంగ్రహము:-

౧౦౫॥ మనఃప్రసాదసిద్ధ్యర్థం సాధనం శ్రూయతాంబుధైః ।
మనః ప్రసాదోయత్సత్వే యదభావే నసిధ్యతి॥

౨౭౮॥ శివప్రసాదేన వినానసిద్ధిః ।
శివప్రసాదేన వినానలబ్ధిః శివప్రసాదేన వినానయుక్తిః॥

౩౭౪॥ మనోఽప్రసాదః పురుషస్యబన్ధో। మనఃప్రసాదో భవబన్ధముక్తిః ।
మనః ప్రసాదాధిగమాయతస్మా। న్మనోనిరాసం విదధీతవిద్వాన్॥

ప్రధానప్రమేయ ప్రమోద కర్తృత్వసంపాదనమే జ్ఞానము. జ్ఞానముతో సర్వప్రాప్తియు మోక్షము స్వస్వరూపానందము గలుగును జ్ఞానములేనిదే నేమియు నుదెలియజాలము పొందనేరము. జ్ఞానసంపాదనమెటులనిన-

జ్ఞానమునకొకలక్ష్యముగావలెను. లక్ష్యములేనిదే జ్ఞానముసిద్ధించదు. ఈ లక్ష్యమునకొకసాధనముండవలెను. సాధనలులేనిదే సిద్ధికానేరదు. సిద్ధికొన్ని ధర్మనియమాచారములుండవలెను. వీటికొకగురువు, అధిదైవతముండవలెను. దైవతమునకొకఉపాసన, తపస్సు, యోగము లుండవలెను. వీటికి తీవ్రశుభేచ్ఛయుండవలెను. వీటికిసత్సంగ, సత్సంపత్తి, సదాచరణలుండవలెను. వీటికి సత్కర్మలుండవలెను. వీటికిశాంతయుత మంచిమనస్సుండవలెను. మంచిమనస్సునకు సుగుణములుండవలెను. సుగుణములకు దేహముమంచిదికావలెను. మంచిదేహమున శమ దమాదులేర్పడును. వీటికికారణము నియమాదులు. నియమాదులకు సాత్వికధర్మబుద్ధి మితాహారము లుండవలెను. వీటికిభక్తిశ్రద్ధలు బాగుండవలెను. వీటికి నియమవ్రతాదులుండవలెను. వీటికి ఉపదేశములు శ్రవణాదులుండవలెను. వీటికిసంస్కారములుండవలెను. సంస్కారములకు ఉత్తమమతము జన్మము. సంప్రాప్తముబాగుండవలెను. వీటికి పుణ్యభూప్రదేశముండవలెను. పుణ్యభూమి యనిన తీర్థరూప పుణ్యనదులు, సరోవరములు, తీర్థాదులు, క్షేత్రములు, క్షేత్రదేవతాదులమూర్తులు, శైలములు, అరణ్యములు, వనములు, ఆరామ దేవాలయములు, మహర్షులు, సిద్ధులు, తపస్వినులు, మహావిరాగులు, యోగులు, జ్ఞాననిష్ఠులు, యజ్ఞయాగాదికర్మనిష్ఠులు, భక్తులు, చతురాశ్రమములు, ఆశ్రమములు, సంస్కారములు వేదశాస్త్రపురాణేతిహాసాదులు, ఋతుధర్మములు, మంత్రతంత్రములు, కల్పములు, విద్యలు, ఉపాసనలు ఇత్యాదులన్నియు నుండవలెను. అన్నిటికిని పూర్వసుకృతముండవలెను. పూర్వసుకృతమెటులనిన ఈజన్మములోగాని లేక వెనుకటిజన్మములోగాని యీకొన్ని కొంతవరకు యెప్పుడైనను లభించియుండవలెను. ఇదెటులప్రారంభమగునో తెలియరానిది ప్రకృతఫలానుభవము వెనుకటివేఫలమని తీర్మానము కాన ప్రశ్నలతోపనిలేదు. సంస్కారములులేనిదే ఏప్రపంచలోకాదులలోగాని ఏమియును లభింపజాలవు. సంస్కారబలముతో సర్వము సులభసాధ్యము. ఈసర్వమునకు నిలయస్థానము, సర్వోత్కృష్టము పవిత్రపుణ్యభూమి మహిమలతో జేరిన మహాపుణ్యక్షేత్రభూమి మనభారతభూమియేయని నిశ్చయము. తుదకు మహాప్రళయములోగూడ నిది శివత్రిశూలముపైన సర్వదాబీజప్రాయముగ నిలిచియుండును. వర్ణనాతీతము. విదేశీయుల అభిప్రాయములుగూడ సాక్ష్యములున్నవి.

తమస్సుల వివరము.

తమస్సులనగా ఆవరణములతో సర్వవిషయాదులందును ఆవరించి ముందుకు తోచనివ్వకుండా ప్రతిబంధకములై యుండునవి. ఈతమస్సులకే అజ్ఞానమని, రాత్రియని, పర్వతములని యనేకవిధములుగా సందర్భానుసారము చెప్పుదురు. సృష్టికి కారణముతమస్సేయైనందుచేత తద్వారా సర్వవిధములతో సర్వవిషయాదులందు జన్యముగ సహజములుగానుండును. మొదటనీతమస్సు సమష్టిమహదావరణముతో ప్రారంభమై తర్వాత ననేకావరణములతో భిన్నములుగా మరల ప్రత్యేకించిన ఆవరణములతోనే సృష్టిగావలెనేగాని ఆవరణములులేనిదే సృష్టికానేరదు. ప్రారంభ మావరణముతోనే యైనందుచేత సర్వదా ప్రతిసృష్టికిని ఆవరణములే యుండవలెను. సృష్టియన ప్రత్యేకముగాన ఆవరణములేనిదే ప్రత్యేకించదు. తమస్సుగూడ సంపూర్ణశుద్ధసత్వతేజస్సునందు జన్యమైనందుచేత భిన్నముతో ఆవరణముగానేర్పడెను. స్వకీయమైన శుద్ధతేజస్సులో మరలప్రత్యేకించి శుద్ధతేజస్సుగానట్లుకాగలదు. అసంభవము. మొదటిప్రకాశమునకు భిన్నరూప మొకటేర్పడినగాని. అందులో ప్రత్యేకించి సృష్టికాజాలదు. భిన్నరూపమే తమస్సు. ఆవరణము. మధ్యలో నీతమోఆవరణమేర్పడి నందుచేత మరల ప్రయత్నముతో నివారించుననేగాని నిలువజాలదు. ఇందుకు దృష్టాంతము, సినీమాలోని చిత్రపటము లేవిధముగా యంత్రముతో ప్రారంభ ప్రకాశములో నావల చీకటిలో మీరుచూడబడుచున్న ఉభయ మిశ్రిత చిత్రరూపములే ఉదాహరణ నిదర్శనము. ఈతమస్సులు గుణములతో కేవలశుద్ధమాదిగ సత్వ రజ స్తమోగుణములతో మరలనీఅన్నిటిలో అన్నియునుచేరి మరల నీగుణములతో ప్రత్యేకించిన 'గుణాదుల సృష్టిగానైనవి. అనగా ప్రారంభము కేవల శుద్ధసత్వసంపూర్ణసృష్టి, సత్వసృష్టి, రజోసృష్టి, తమోసృష్టిగానున్నవి. ఇవన్నియును తమస్సులోనైన సృష్టులు. గుణభేదములతో నానావిధరూపములుగా నగుటకు కారణము ఆత్మచైతన్య ప్రకాశమిందులో నిలిచియున్నందుచేత ప్రకాశమధికముతో కేవల శుద్ధసత్వముగను ప్రకాశముకొంచెము తక్కువతో సత్వసృష్టిగను, మరల ప్రకాశము కొంచెము అందులో తక్కువచేత రజోసృష్టిగను కొంచెము తక్కువచేత తమోసృష్టిగను క్రమముగా నీలాగున తుదకు తమోగుణములో అంతములో కేవల తమోగుణ ప్రధానముతో ప్రకాశము (ఆత్మచైతన్యము)

చాలసూక్ష్మముతో సృష్టిగానున్నదగును. ఇందుకు దృష్టాంతము దీపముయొక్క వెలుగు దీపసమీపములోనుండిదూరముగ పోగలిగినంత దీపప్రకాశ మేవిధముగా నుండునో నదేవిధముగనుండును. ప్రారంభము తమోగుణావరణ పూర్ణములో ప్రకాశించిన తేజస్సెంతవరకు ప్రకాశించగలదు. దీనిచేతనే ద్వివిధములకు ముఖ్యకారణము. మరల నీతమస్సులు పంచభూతాదుల ననుసరించిన ఆవరణముల భేదములతోగూడ నున్నవి. ఈతమస్సులోగల ప్రకాశము శాశ్వతముగా సర్వదా యుండదు. వీనిచేతనే మనకు రాత్రి, పగలని జ్ఞానమని అజ్ఞానమని రెండువిధములు. ఈరాత్రి పగలుగూడ పంచభూతాదులను గుణముల ననుసరించిన స్వరూప భేదములతో నుండును.

—• ఇందులోగల సృష్టి భేదము వివరము. •—

కేవలశుద్ధసత్వజ్ఞానావరణముతో స్వరాట్టుసృష్టియు సత్త్వగుణముతో సంరాట్టుసృష్టియు రజోగుణముతో విరాట్టుసృష్టియు నిదిప్రథమసృష్టివర్గము. మరల సత్వగుణములో త్రివిధగుణములతో మహామూర్తులుగ బ్రహ్మ విష్ణు రుద్రులుగ రెండవ సృష్టి. మరలరజోగుణములో త్రివిధగుణములతో, సామాన్యత్రిమూర్తులుగ బ్రహ్మ విష్ణు రుద్రులుగ మూడవసృష్టి. మరల ప్రతియొక్కమూర్తితో ననేక విధములుగ దేవతలు మొదలుగాగల సృష్టి మనవరకూగలిగి తర్వాత యింకననేకవిధములగు ఋషులాదిగ, జీవరాసులసృష్టియును అచేతనములగు జడాదుల సృష్టియును గలిగెను. ముందుసృష్టిక్రమమును వివరింతును. మిగతవిషయములందు చూడనగును. ఈతమస్సులనేకవిధములుగ గుణభేదములతోనున్నవి. తెలియుటదుర్లభము. ఈతమస్సునే శక్తియని ప్రకృతియని, మాయయని, మనస్సని నామాంతరములుగ కార్యభేదములతోవచింతురు. తమస్సున్నంతకాలము సృష్టిబంధముతప్పదు. అందుచేతనే మన మహర్షులిది తెలిసి మన కనేక ఉపాసనాది యోగములు, కర్మలును బోధించి వీటితో విమోచనముగావించిరి. తమస్సుచేత నుత్పత్తిగానైనందుచేత ఉపాసనాదులందును కర్మలందును తేజస్సునకు ప్రధానమిచ్చి క్రమముగా అభ్యాసయోగముతో నీ తేజస్సు అభివృద్ధిచెంది తుదకు మనలో తేజస్సే సంపూర్ణముగనిలిచి తుదకే తేజస్సుతో మనకు మహదావరణముగాగల ఆదిత్య ఆత్మస్వరూపతేజస్సంబంధముగలిగి తద్వారా తమోలోకావరణ సంబంధముతొలగి కేవల శుద్ధపరిపూర్ణ స్వస్వరూప ఆత్మ తేజోవంతులమగుదుము. ఏమియునుచేయునిదే నీలోకములో మాత్రమెట్లు ఫలసిద్ధియగును. కాజాలదు. ఈలోకములోమాత్ర మేదియెట్లుసిద్ధించును? మిగత

లోకాదు లంతమాత్రము లేను. మనకంటె అత్యధికముతో సూర్యుడెంత ప్రకాశముగలవాడైయున్నాడో చూడవలెను. మనజాతి మానవుడే చక్రవర్తిగానున్నాడు. ఈలాటిభేదముకు స్వకర్మల ఫలములే నిదర్శనములు. ఏమియును లేవని నిమిషమాత్రములో చెప్పవచ్చునేగాని ఆవలఅనుభవములను చూడుము. మనముచూడగ నొకడు నిరంతర మహాదుఃఖములతోను దారిద్ర్యముతోను దేహబాధలతోను తుదకు దుర్మరణములతో ననుభవించుచున్నాడు. వారలకివే శాశ్వతములుగా నుండునని యనినచో నెవ్వరైనా సమ్మతింతురా? అట్టివారలకు నివారణోపాయ మేవిధముగా నగును? ఆలోచించవలెను రాజ్యములో నేరస్థుడు రాజునాశ్రయించి మంచిగుణములతో క్రియాదులతో నైనను తనదుఃఖనివృత్తి చేసుకొనుచున్నాడు. అదేవిధముగ దైవము సర్వాధికుడును సర్వకారణుడునుగాన నతనినాశ్రయించి మంచిగుణకర్మలతోను ఉపాసనాది యోగాదులతోను భక్తిజ్ఞానవైరాగ్యములతోను ధర్మములతోను శాశ్వతసుఖము ననుభవించుము.

ఈతమోగుణావరణములు సర్వదాప్రతిబంధకములై అజ్ఞానముతో నేమియును తోచనివ్వకుండా జేయుచున్నవి. తుదకు మనలోకములో దూరవస్తువులను తెలియనివ్వకుండా నీలముగా సర్వసామాన్యముగ ఆకాశములో నగుపింపజేయుచున్నవి. ఇదేఅవ్యక్తము, తమస్సు: ఇవేలోకాలోక పర్వతము. పర్వతము గొప్పదిగాన తమోఆవరణము మహదాకారముతో నున్నందుచేత పర్వతోపమానముగా బోధించిరి. అన్నియును తత్త్వశాస్త్రములతో నొకవిధముగ ఉపమానబోధనలతోను పురాణములతో నొకపథబోధనలతోను కర్మలతో నొకవిధబోధనలుగను భక్తి జ్ఞాన వైరాగ్యములతో నొకవిధభేదములతోను వాటిక్రమానుసారముగ బోధించిరేగాని ఆలోచించితే నన్నియును తుదకొకటేయగును. తెలియకపోవడమే భేదము. ఈవిధములుగ మనవేదశాస్త్ర పురాణాదులను కర్మ భక్తి జ్ఞాన వైరాగ్యాదులను ఉపాసనాది యోగాదులను తంత్రమును స్త్రీపురుషదేవతాది భేదములను లోకాదులను సమన్వయముతో దెలియవలెను. ఉదాసీనముచేయరాదు. శాంతముతో వివేకముతో ఆలోచించి సిద్ధాంతముచేయువలెను. మనమెట్లుభిన్నములుగ నొకరికొకరున్నామో అటులనే మనల ననుసరించిన భేదములతో సర్వములున్నవని మననిమిత్తమునకే ఉపకారముగ నున్నవని దెలియవలెను.

వేదభూగోళ నామకరణ విశేషము - వివరము (నిర్వచనము.)

వేదభూగోళనామకరణముతోనే సర్వసమన్వయ సమంజసము. విమర్శించి ఆలోచించినచో స్పష్టముగనే అర్థమగుచున్నను లోకహితార్థముగ కొందఱుమిత్రులు నాశ్రేయమునకే విమర్శింపగోరినందుకు వారిహితమును శిరసావహించి సవినయముగ తోచినంత విమర్శింపదలచినాను. ఆదిలో వేదశబ్దముతో సర్వమూలము సర్వసమన్వయ సర్వస్వరూపము సర్వసమామ్నాయము. వేదపదమనంతనిలయము. వేదము సర్వాధారము. సర్వవిజ్ఞానమయము. సర్వసృష్టిజగత్తు సర్వబ్రహ్మాండములును సర్వవాఙ్మయమును నీవేదశబ్దములో జ్ఞానస్వరూపముతోనున్నవి. ఇందులో లేనివెప్పటికిని యెచ్చటనులేనివిగ నున్నవి. సర్వదానిందులోనే యున్నవేను. విచారించుట అనవసరము.

రెండవదియగు భూగోళపదముతో నీసర్వము చతుర్దశభువనములు సహితము భూగోళముతోజేరి సంబంధించియున్నవే గాని భూగోళాతీతములో ప్రత్యేకించియుండినవిలేవు. సర్వసముదాయసమష్టి స్వరూపమేభూగోళము. లోకములో సహజముగా "ఇదేమి పెద్దభూగోళముగనున్నదే"యని వచింతురు. అనగా అనంతవిషయవిస్తారముతో నిండియున్నదనే తెలియుచున్నది. అందుచేత సర్వవిషయాదులను విస్తరించి విమర్శించుటకొఱకు ముఖ్యకారణము. ఏదోయొక కారణముతో అనేక అపూర్వవిషయాదులను విమర్శించుటచేత లోకజ్ఞానమునకు ముఖ్యకారణమగును.

ఇందులో పూర్వభాగములో కాలాంతరేణ యుగధర్మానుసారము వేదవిద్యలు క్రమముగ మాసిపోవుటచేత పునరుద్ధరణకై పూర్వభాగముగను, ఉత్తరభాగముగను, గ్రంథవిషయాదులుగను విమర్శించితిని. మనభారతభూమిలో తుదకే నాటికైనను వేదములు, వేదవిద్యలు తప్పనివి. సృష్టికి ఆద్యంతములందు తప్పక అధ్యాత్మవిద్యలే మార్గదర్శనములు. సృష్ట్యాదిలో నీవిద్యలు ప్రధానాంశములుగ నుండి క్రమముగ ప్రకృతి వికృతి విస్తారముతో దూరములాయెను. ప్రకృతివిస్తారముతో విషయవిస్తారములు ఎడతెగని అభిమాన వ్యామోహాదులతో భేదములతో తాత్కాలికములై తర్వాత అనృతజడ దుఃఖప్రమాద ప్రళయములగునని మనవేద ఋషులు తెలిసి ప్రకృతిని ప్రకృతసంబంధవిద్యలను సామాన్యముగ నిమిత్తమాత్రముగ తలంచి ఆధ్యాత్మిక విద్యలనే విస్తరించి అనుభవించినవారలైరి. ప్రత్యక్ష

ప్రమాణవాదములతో నీఆధ్యాత్మికవిద్య ప్రకృతివిస్తారములో రాదాయెను. ఈకాలములో నీప్రకృతి ప్రమాదము లిటీవల కొంత అనుభవములకేవచ్చినవి. ఆధ్యాత్మికముతో శాంతి సర్వసుఖము. అభేదము సృష్టివిస్తారమునకు నవకాశము లేదు. ఆదిలోగలిగిన సుఖాదులన్నియును, అంత్యములోనివే. దుఃఖములకును ప్రమాదప్రళయములకు ముఖ్యకారణములగును. స్వర్గభూమిసుఖ మత్యధికముచేత సర్వులు తప్పక అపేక్షింతురు. దీనిసాధనలు వేదవిహితమార్గములేగాని అన్యమార్గములతో లభించవు. దీనిపై ఆత్మను బొందదలచినవారికిని నీవేదవిద్యయే గావలెను. ఇదిజ్ఞానస్వరూపము. రెంటికిని వేదమే ముఖ్యాధారము. మనమున్న భూమిని సాధించుటకు, కృషివాణిజ్య వ్యాపార, వ్యవహార రాజ్యపదవులతో లభించును. అన్నియునను భవించుభూములేను. సాధనాసంపత్తి విధానములు వేరు. అధిలోకాదులకు అధివిద్యలే సహకారములు. ఎవరెవరి ఇచ్చానుసారము నడువ వచ్చును. తమింతునుగాకయని ప్రార్థన.

—o—

సృష్టికి కారణము తమస్సు.

పరిపూర్ణఅద్వితీయ స్వప్రకాశమగు ఆత్మలో నేమియును లేని శుద్ధచ్ఛాయారూపములో భిన్నముగా నొకటికల్పితమై ఆవరణముతో ఆవరించినదగును. సత్యము గానిది కల్పితముగాన నీలాగుననే ప్రారంభము. ఇది మనలోకములోగల సహజ దృష్టాంతము. ఇదిక్రమముగ ఊర్ధ్వమునుండి అధోముఖముగ ప్రవృత్తి పరిణామ వికారాదులతో క్రమముగా కేవల మలినరూపచ్ఛాయగా నేర్పడెను. ఇదియే తమస్సుఅని చెప్పబడును. ఇదిప్రారంభములో నెటులఆవిర్భవించునో తెలుసుకొనుటకు అసత్యమయినందుచేత కష్టతరము. సత్యమేమైనచో శాశ్వతముగనే యుండెను. ఇదే ప్రమాదముపొరబాటు. అజ్ఞానమని, జ్ఞానముతో దెలుసుకొనదగును. అందుచేత ఆదిలో తెలియుట కష్టతరము. తర్వాత స్థూలముతో తెలిసినదగును. సమాన స్వస్వరూపములో రెండవది కారణములేనిదే యుత్పత్తికవకాశమేర్పడదు. సృష్టియనగామూడవది. మూడవదానికి మొదటరెండువస్తువులులేనిదే కానేరదు. ఈరెంటినే మొదటిది ఆత్మయని, రెండవది మాయయని

చెప్పుదురు. ఈమాయ ఆదిలో శుద్ధచ్ఛాయగను తమోగుణముతో మలినముగను త్రిగుణములతో త్రివిధరూపములుగ సృష్టినిగలుగజేయును. ఈ కారణములచేతనే సృష్టిగుణభేదములతో స్థూల సూక్ష్మ కారణములతో తమస్సులో భేదములుగ నుండుటచేత సర్వసృష్టి తమోరూపమేయని సృష్టికి కారణభూతమన్నని శాస్త్రములు నిరూపించెను. ఈతమస్సులో ఆత్మస్వప్రకాశము జేరియుండుటచేత ద్విత్వమునకారణముగలిగి చిజ్జడముగ నేర్పడెను. లేకున్న కేవల తమస్సుకు ప్రకాశమెట్లుకలుగును? కలుగనేరదు. తమస్సునకే జడమనిచెప్పుదురు. జడమునకేశక్తియును స్వయముగ గలుగనేరదు. ఆత్మప్రకాశచైతన్యముతోనే గలుగవలెను. చైతన్యమే జ్ఞానరూపము జీవరూపము. తమస్సునకే అజ్ఞానమనిచెప్పవలెను. ఈ రెంటితో నొకటి జ్ఞానమని రెండవది అజ్ఞానమని, రాత్రియని పగలని, చరాచరములని ప్రకృతి (స్త్రీ) పురుషులని, వ్యతిరేకముల కవకాశముగలిగెను.

ఆదిలో తమస్సే ప్రధానముగ నుండినచో మరల తేజస్సుతో పనియే లేకయుండెను. తేజస్సులేనిదే సర్వమునకు చాలకష్టతరముగను ప్రమాదముగను స్థిరస్థావరముగను యెడతెగనిదిగను బొత్తిగ ముక్తియేలేక సర్వదా బంధమే శాశ్వతముగానుండెను. విజ్ఞానమునకుబొత్తిగానవకాశమే లేకయుండెను. ఇది అనుభవములోలేదు. విరుద్ధముగనున్నది. తమస్సుతో సర్వప్రమాదముబంధము, దుఃఖమని తత్త్వశాస్త్రములు బోధించెను.

ఆదిలో ఆత్మతేజస్సుతోనే సృష్టికి కారణమనినచో తమస్సుకు, అంధకారమునకు, అజ్ఞానమునకు ద్విత్వమునకు నవకాశమేయుండదు. ఏకస్వరూపమేయుండవలెను. ఇదియు అసంభవము. విరుద్ధము. తమస్సుతోనే సృష్టికికారణమగుటచేతనే సర్వవ్యవహారములకు, మరల ఉపరిగా తేజస్సుకావలసిన అవసరమేర్పడెను. తేజస్సుతోనే సృష్టిగలిగియుండినచో మరల ఉపరితేజస్సుతో అంధకార తమోనివృత్తికి అనావశ్యకతగాయుండెను. తమస్సేలేకయుండెను. ఉపరితేజస్సుతో బొత్తిగాపనేయుండదు. ఈకారణములచేత మొదట ఆత్మస్వప్రకాశములో మధ్యేకల్పిత తమోరూపిణిగాగల మాయయేర్పడినందుచేత రెంటికిని మిథునీభావమేర్పడుటచేత సృష్టి జగత్కారణమాయెను. మనలోకములోనిదే యనుభవము. తమస్సుతో జగత్కారణమైనందుకే చంద్ర సూర్య నక్షత్ర అగ్నిరూపములతో ప్రకాశములు ముఖ్యావసరములుగనున్నవి. రాత్రులు తమోరూపములు, అంధకారములుగాన ఉపరితేజస్సు ముఖ్యావసరములు. పగలుఆత్మప్రకాశస్వరూపుడగు

ఆదిత్యునిగను తెలియవలెను. "సూర్యఆత్మజగతః"యని ప్రమాణము. ఇదిఉదాహరణము బాగుగా నేత్రదృష్టిగలవారికి ఉపరిఅర్థము లనావశ్యకములగును. ఇందుకు దృష్టాంతరము. సృష్టికికారణము తమస్సని ప్రత్యక్షప్రమాణముతో సిసీమాలే చాలును. వివరించనేల.

సృష్టియనగాభిన్నము. భిన్నమునకు మధ్యేఆవరణరూపమేర్పడినగాని కాజాలదు. ఆవరణము మొదటిఅధిష్ఠానముగనున్నదానికి విరుద్ధముగ నుండిననే సృష్టి ప్రత్యేకించికాగలదు. సమానప్రకాశముతో ఆవరణముండజాలదు. భిన్నరూపముతో నుండేతీరవలెను. ప్రకాశమునకుభిన్నమే. తమస్సుతప్ప మరేదియును లేదు ఒకవేళ ఇతరరంగులను చెప్పినను తమస్సంబంధములేయగును. దీనికి శబలమని గూడ పర్యాయపదమున్నది. ఈతమస్సుచేతనే సృష్టిస్థితిప్రళయాదులేర్పడెను. ఇవేబంధములు, దుఃఖములు, భయభ్రాంతులు.

మనకు స్వానుభవములో స్వాభావికములుగ ప్రారంభమాలోచనలో శుద్ధజ్ఞానములో, ధ్యానాదియోగములో నున్నవారలకు మధ్యలో తెలియకానిదిగ ప్రవేశమయి పూర్వానుభవములో ఏకరూపముగ నున్నదానిని మరిపించి మాయగ నేదియోకల్పితమై తదాదిగ అనంతానంత వికారసృష్టిగ నెడతెగనిదిగా గలుగుచు నేయుండునేగాని నిలువజాలదు. మరల జ్ఞానదృష్టితో దీనిని తెలిసి నివారించుకొనవలెను. మనలోగల ఆత్మస్వరూప జ్ఞానములో మాయారూపమనస్సుతో నిందులకుకారణము మాయేమనస్సు తమస్సు. ఇదిత్రిగుణములతో త్రివిధరూప గుణకర్మలుగ మనోవాక్కాయములందు జేర జేయుంచుచుండును. జ్ఞానములోనన్నియు సామ్యావస్థజెంది ఏకరూపమగును ప్రత్యేకించినపుడు భిన్నరూపములగును. ఈ తమోనాశనమునకే తేజోరూప ధ్యానాదియోగము లత్యావశ్యకములు. గీతలో "ఊర్ధ్వంగచ్ఛంతి సత్వస్థాః, మధ్యేతిష్ఠంతిరాజసాః అధోగచ్ఛంతి తామసాః" మన మున్నది తమోలోకమగుటచేత, ఉపాసనలు, కర్మలు, యోగాదులు, భక్తిజ్ఞానాదులవకాశమార్గములై వీటితో తమోరాహిత్యమయి ఊర్ధ్వాది ఉత్తమతేజోలోక ప్రాప్తికాగలదు. తమోలోకముచేత మనమనస్సుగూడ, మలిన అజ్ఞానగుణముల కెక్కువ అవకాశములాయెను. దీనిచేతనే శ్రీపురుషసూక్తములో "ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్"అని ప్రమాణమున్నది. తమస్సుతో సృష్టికల్పితమైనందుచేతనే "తథాలోకాగ్ం అకల్పయన్" శ్రీపురుషసూక్తములోను "ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోర్జున" గీతలోను ప్రమాణములనుబట్టి సృష్టికల్పితమని, కల్పితముతో

ప్రళయమగుని. మరల ప్రళయానంతరముసృష్టిప్రారంభమని, ఈప్రళయమాద్యంతము లందున్నందుచేత తమస్సే ప్రళయరూపమని సృష్టికి కారణమని తెలియవలెను. మనకు నీప్రళయమే సుషుప్తియని, అజ్ఞానమని, తమస్సని తెలియవలెను. దీనినే అవ్యక్తమనిగూడ చెప్పుదురు.

సృష్టిప్రారంభము, అవ్యక్తము, మహత్తు, అహంకారము, పంచభూతములతోగల ఆవరణములతో క్రమముగ కారణసృష్ట్యాదిగా స్థూలసృష్టివరకు గలిగెను. అసత్పదార్థమేజడము. సత్పదార్థమేచైతన్యము రెండునుచేరినందుచేత వీటినే సదసత్తనిచెప్పుదురు.

ఏనాడు శుద్ధతమోగుణ స్వరూపాధిక్యమేనిలిచి ఆత్మాంశములేనినాడే తమోప్రళయమగును. ఆత్మాంశమున్నంతకాలము ప్రళయము సంభవింపదు. ప్రకృతిపెరిగివిస్తరించుకొలది మలినాంశభారమతిశయించినగాని తమస్సునకు ప్రళయము సంభవించదు. ఇందులోని చైతన్యమే బ్రహ్మత్వము. ఇది నిత్య సత్య శాశ్వతము. గీతలో "నైనంఛిందంతి శస్త్రాణి, నైనందహతిపావకః" ఇత్యాదిప్రమాణములున్నవి. బ్రహ్మత్వము బ్రాహ్మ్యమునకు హానిగలిగినచో ప్రకృతి తమస్సువ కెక్కు-వనవకాశముగలుగుచూ ప్రళయసమీపమునకు వచ్చినవారలమే యగుదుము. దీనినికాపాడి మిగిలియున్నంతకాలము ప్రళయభయము, ప్రమాదభయములేదు. చైతన్యముపైన ఆవరించినదానికే స్వకారణముచేతనే తనకేప్రళయము సంభవించును. ఇది కల్పితముతో ప్రమాదమునకు కారణము.

—o—

మ ల స్వ రూ పా ద్యం త వి వ ర ము.

(౧) ఆత్మమలము = మాయ, (౨) మాయామలము = మనస్సు, (3) మనోమలము = అజ్ఞానము, త్రిగుణములు, (౪) వీటిమలము = చిత్తము. అహంకారము, (౫) వీటిమలరూపము = జీవుడు, (౬) జీవమలము = దేహము, (౭) దేహమలము = అభిమానవ్యామోహాధివాసనలు, (౮) వీటిమలము = కామక్రోధాదులు, (౯) వీటిమలము = ఇంద్రియాదులు, (౧౦) వీటిమలము = తామసగుణ

కర్మలు, (౧౧) వీటిమలము=భోగేచ్ఛ, (౧౨) దీనిమలము=దుఃఖము తృప్తి తీరనిది, (౧౩) దుఃఖమలము=మృత్యువు. (౧౪) మృత్యుమలము=మరల జన్మాదులు, (౧౫) దీనిమలము=మరల జీవులయుత్పత్తి, (౧౬) దీనిమలము= సంసారము, (౧౭) సంసారమలము=జాయ, (౧౮) జాయమలము=సంతానము, (౧౯) దీనిమలము=ఇహసంబంధవాసనలు, (౨౦) వీటిమలము—మరల ననేకజన్మములు, (౨౧) దీనిమలము=పాపకృత్యములు, (౨౨) దీనిమలము= ప్రేతత్వము, (౨౩) దీనిమలము=యమలోకానుభవశరీరము, (౨౪) దీని మలము=నరకములు, (౨౫) వీటిమలము=మరలమాతృగర్భనరకము జన్మాది పరంపరలు, (౨౬) సర్వమలము=ప్రమాదము, అజ్ఞానము, అహంకార, మమకార వ్యామోహాదులు, అభిమానములు వాసనలు.

—♦ (ప్రకృతి) క్షేత్ర స్వరూపముల వివరము. ♦—

[౧) క్షేత్రమలమునకు కారణము=అవ్యక్తము, (౨) అవ్యక్తమలము= మహత్తు, (౩) మహత్తుమలము=అహంకారము, (౪) అహంకారమలము= ఆకాశభూతము, (౫) ఆకాశభూతమలము=శబ్దము, (౬) శబ్దమలము=వాయువు, (౭) వాయుమలము=స్పర్శ, (౮) స్పర్శమలము=రూపము, (౯) రూపమలము= తేజస్సు, (౧౦) తేజోమలము=రసము, (౧౧) రసమలము= జలము, (౧౨) జలమలము=గంధము, (౧౩) గంధమలము=పృథివి; మనకు దృష్టాంతరముగ మన దేహములో వీటిస్థానములో మలోత్పత్తియగుచున్నది. (౧౪) పృథివీమలము=ఓషధి, (౧౫) దీనిమలము=ద్రవరూపరసము, (౧౬) దీని మలము=క్షేత్రరూపదేహము, (౧౭) దీనిమలము=వీర్యము, (౧౮) దీని మలము=ఇంద్రియము, (౧౯) దీనిమలము=మరలక్షేత్రరూపప్రకృతి వికృతి క్షేత్రగర్భప్రవేశము, (౨౦) దీనిమలము=రుధిరము, (౨౧) దీనిమలము= దేహము, (౨౨) దేహమలము=స్త్రీ పురుషరూప ద్వంద్వరూపాదులప్రాప్తి, (౨౩) వీటిమలము=అధోముఖ మలస్వరూప స్థాననిరంతరప్రాప్తి, (౨౪) తుదకు మహాపాపకార్యములతో స్థిరస్థావర లోహ, పాషాణాది పర్వతరూపప్రాప్తి, (౨౫) కేవల జడరూపమే ప్రళయాంతమువరకు అవధి. చైతన్యత కవకాశమే లేనిది. సాత్విక వేదకర్మలతో కొంతవరకు స్థూలదేహ మలశుద్ధిగలుగును. తదనంతరము ఉపాసనాది ధ్యాన యోగాదులతో సూక్ష్మదేహమలశుద్ధియగును. పిమ్మట

జ్ఞానముతో కారణ దేహ సంబంధ మలశుద్ధిగలిగి జ్ఞానస్వరూపుడగును. ఆయాగుణానుసారదేహాదు లనుసరించి మలములుండును. దేహమే మలస్వరూపము. క్షణక్షణము మలోత్పత్తియగుచు నేయుండును. సృష్ట్యాదిగా సత్వరజోగుణానంతరము తమోగుణ సృష్టిగాగలిగి, మరల నీతమోగుణముతో కేవల తమోగుణ సృష్టిగా మనదేహాదు లుత్పత్తిగానైనవి ఎటులనగా మనముభుజించు ఆహారాదు లన్నియును మలముతో నుత్పత్తిగానగుచున్నవి. ఆద్యంతములందు మలముతప్ప లేదు. ఇదిలేనీదేపండవు. మార్పులతో రూపభేదములుగానుండును. కాబట్టి మనకెట్లుమలవిమోచనమగు నుపాయ మాలోచించవలెను. ఇట్టిమొదతెగని మలముతో సర్వదా సృష్టిస్థితిలయాదులతోనున్న దేహమును గమనించక నింతకంటె అతిశయమేలేదని నిరంతరమాశ్రయించి అభిమానించి ముందువెనుకలు దెలియని ప్రవృత్తులమై శాశ్వతమనిదలంచి మరల మలదేహాదులనే బొందుచున్నవారలమగుచున్నాము. త్రిగుణానుసారమలములను మనసమష్టివ్యష్టిదేహములోనే చూచుచున్నాము. జ్ఞానేంద్రియముల మలములకును కర్మేంద్రియమలమునకునుగల భేదములే దృష్టాంతరములు. సదాచారసంపత్తితో వ్రతాదులతో, ఆహారాది నియమములతో, ప్రాణాయామాది యోగాదులతో స్థూలదేహమలవిమోచనము గావించి పరిశుద్ధస్థూలదేహముతో సూక్ష్మతైజస శరీరమును బొందవలెను. సూక్ష్మతైజసశరీరముతో ఉపాసనాదులతోను, ధ్యానధారణాదులతోను, యోగాదులతో నీసూక్ష్మదేహ మలవిమోచనముతో కారణదేహమును బొందవలెను. ఈమూడు విధములగుదేహము త్రివృత్కరణముగ ప్రతిదేహమందును మరల నీమూడుగుణముల దేహము లంతరములో నొకదానిలో నొకటిగానున్నవి. గుణభేదములతో స్థూలసూక్ష్మకారణరూపములుగ నాయాగుణానుసార దేహములనుబట్టి అంశాశములుగానుండును. మన దేహములోగల త్రివిధ దేహములు మనకు నిత్యానుభవములుగానున్నవి. జ్ఞానముతో కారణరూపదేహమునుదెలిసి కారణరూపదేహమలమునంటినవాడై సమాధినిశ్చలతతో జ్ఞానప్రధానుడై దేహాతీతుడుగావలెను.

దేహ మే మలరూపము, స్థూలము, వాసనలకు నిలయము, అధోముఖప్రవృత్తితో మొదతెగనిపరంపరలు, అజ్ఞానగుణములు, కామక్రోధాదులకును అహంకారాది వ్యామోహాదులకు నిలయరూపము, మలములు స్థూలసూక్ష్మకారణరూపముతో నాయాగుణాదుల నాశ్రయించియుండును. ఇవిత్రివృత్కరణముతో త్రివిధములుగ నన్నిటియందుండుటచేత నన్ని దేహమలములు తొలగువిధానముల

నాశ్రయించి పరిశుద్ధుడుగావలెను. క్రిందిగుణపరిశుద్ధితో ఉపరిగుణదేహాదులను బొందదగును. సంపూర్ణమలనాశనముతో సర్వదేహాతీతుడగును. మలమున్నంత కాలము జ్ఞానమునకు ప్రతిబంధకము. మలముతోనజ్ఞానము తప్పదు. వీటియందు నమ్మకముగలిగినగాని చేయుటకు బుద్ధిపుట్టదు. బుద్ధిపుట్టలేదని చెప్పుటకునిదే ముఖ్యకారణము. ప్రత్యక్ష తేజస్సు కానరాదని వచించువారలకు దృష్టిదోషమున్నదనే స్పష్టమగును. దృష్టిగలుగుటకు నేత్రపరిశుద్ధతగావలెను. అందులోని మాలిన్యముతొలగవలెను. మలము ప్రారంభములో శుద్ధచ్ఛాయగా ప్రారంభమయి కడపటికి అతిస్థూలకఠిన స్థిరస్థావరరూపమగును. ఉదాహరణము. స్వచ్ఛమైన దీప సమీపములోగల వెలుతురునాచ్ఛాదించిన శుద్ధచ్ఛాయకును సమీపచ్ఛాయకును, స్థలాంతరదూరస్థచ్ఛాయకునుగల ఛాయాభేదములే మధ్యేఆవరణ పంచభూతాదులతో కఠిన, స్థిర, స్థావరమలరూపములకు కారణమగును. తనమలమును తానేనాడు నశింపజేయునో ఆనాడే తానుముక్తుడు. ఇది సర్వదా ఈలాగున నుండవలెనని ఆత్మస్వస్వరూపమును బొందినవారని అర్థము. ఇది సంభవించకున్నను తుదకు మన శాస్త్రధర్మములరీత్యా పక్షమున కొకరోజు సంభవించు నేకాదశినాటి శుద్ధఉపవాస వ్రతముతో ప్రాయశ్చిత్తుడై ద్వాదశినాడైనా తనమలమును తానుజూడనిచో అంతటితోనైనను ధన్యుడగుటకు అవకాశములేనివారల మగుచున్నాము. ఇట్టి వారలకు సంపూర్ణమలవిమోచనమెట్లు లభించునో ఊహింపజాలని పరిస్థితులు గలిగినవి. శ్రీభగవానుడేకరక్ష్యము. విచారమనంతము. వివేకమగుపడదు. మలవిమోచనముకొఱకేస్నానము. ప్రతిరోజు నీలాగుననేయునని అర్థమేమి విచారమేమి. ఇదిస్థూలముతో ప్రతిరోజున కన్వయము. కాని కేవలఆధ్యాత్మిక చింతనతో ముముక్షువునకు సామాన్యము. దేహాదులభిమానించువారలకు నిత్యస్నానము, నిరంతరమలవిమోచనము తాత్కాలిక పరిశుద్ధములుగా నగుచుండును. ముముక్షువులకిది విరుద్ధము.

మలము కల్పితమాయతో నుత్పత్తిగానైనది. మరల అందులో కల్పితాది పదార్థములతో కల్పితములు గాగలిగిన నీదేహాదులకు మలసంబంధముగలిగి మల స్వరూపమేర్పడెను. ప్రారంభముకల్పితము. మహదంశతో ధీర్ఘకాలముగ మలోత్పత్తిగను తదనంతర మనంతకాలవ్యవధిసృష్టితో క్షణికములుగాను కేవల అణువంశగా వ్యష్టిగా మనదేహాదులైనందుచేత నిత్యనిరంతర క్షణికకాలములో సర్వదామలోత్పత్తులకు కారణముగలిగెను. మలముశాశ్వతముగాదు. మధ్యేకల్పి

తముగాన నివారించుకొనుట కవకాశమున్నది.

నిరంతరబాహ్యశ్రమలతో విమోచనాది క్రియలకంటె మూలమునుదెలిసి మూలచ్ఛేదన క్రియాకర్మలతోను ఉపాసనాదియోగాదులతోను నియమవ్రతాదులతోను వేదవిధిరీత్యావిమోచనముగావించి జ్ఞానముతో నిరంతరపరిశుద్ధమగు స్వస్వరూపుడవగుటే ముఖ్యము. నిరంతరశ్రమలతో కల్పాంతములతో కల్పితసృష్టిలో నేలచేరవలెను. కల్పితమేమలము. మలమేఅజ్ఞానము, జీవత్వము, మనస్సు ఇత్యాదులు. మలము లనేకవిధములుగనున్నవి. దేహమలము, మనోమలము, వాఙ్మలము, అజ్ఞానమలము, అశ్రద్ధామలము, అనాచారమలము. వాసనామలము, ఇత్యాదులు. అచేతనములగు ప్రకృతిసంబంధములన్నియును మలములేను. చైతన్య సంబంధములన్నియును నిర్మలము. అమృతత్వము. దేహాదివాసనలతో అభిమానించి మలస్వరూపములనే నిరంతరము పొందుటకంటె చైతన్యస్వరూపజ్ఞానమునుదెలిసి దేహాతీతుడై స్వస్వరూపుడగుటే ఏనాటికైనను ముఖ్యము. మలమెప్పటికిని అధోముఖమేను. నిర్మలమెప్పటికి నూర్ధ్వముఖమేను.


త్రిశంకుస్వర్గము మనదేను వేరులేదు. ఇది దక్షిణదిశలోనుండునది. అంత్యభాగమధోభాగము· మనమున్నది దక్షిణదిశగ నధోభాగములో నీబ్రహ్మాండములోనున్నది. ఇంకను కొన్నివిషయాదులతో త్రిశంకుస్వర్గ కారణాంశములతో నున్నవి మనము కేవలము దేహమే పరమార్థిగా నభిమానించి నడిచినచో నిరంతరముమనకు అధోముఖముగాగల త్రిశంకుస్వర్గముతప్పదు. దీనిసుఖముచు వర్ణించి వ్రాయనేల. దూరమాలోకనతో ప్రత్యక్షానుభవముతో ఏనాటికైనను అనుభవముతో విసుగురాకమానదు.

మనచైతన్యప్రకాశము గోడనడ్డముగ నున్న దీపమువలె కానరాకున్నది కేవల ప్రయత్నముతోగాని దెలియరాకున్నది అందుచేత వేదశాస్త్రపురాణములెంత వివరించినను అగుపడనిదిగా నున్నందుచేత అలక్ష్యభావముగలిగినది. మనకుమనస్సే ప్రధానముగ సర్వకార్యాదులందున్నది. ఇదిప్రకృతిసృష్టి ప్రపంచసంబంధమేగాని ఆత్మసంబంధ మెంతమాత్రముగాదు ఇదియున్నంతకాలము ద్వంద్వములు జన్మాదులు తప్పవు. వాసనలిందులోనివేను. అందుచేతనే జ్ఞానశాస్త్రము మనోనాశనము వాసనాక్షయము రెండును మలములే నాశనముకావలెననిరి. ఉత్పత్తికి మలమే కారణము. మలగుణభావమేలేనిచో నుత్పత్తిబాత్తిగానుండదు. మలమనిన మనస్సనకే అర్థము వేఱుకాదు. మలముబొత్తిగాలేనిదే జ్ఞానము. జ్ఞానముతో

సంపూర్ణము ఏకమగును. భిన్నమే మలము. దేహాభిమానముతో చైతన్యప్రకాశ మడుగంటియున్నది. అందుచేత సులభముగా బోధకును అభ్యాసమునకును చాల ప్రయత్నముగావలెను. అందుయుగముకూడ అట్టిదేయున్నది. గుణములననుసరించే యుగములుక్రమముగానున్నవి. ముందుసృష్టిక్రమముజూచిన మనసృష్టిగోచర మగును. శ్రీభగవానులేశ్వరణ్యము. జ్ఞానదృష్టిగోచరములోనున్నవాటిని! స్థూల ప్రకృతిలో ప్రత్యక్షప్రమాణముగా తమకుసమానముగ నగుపడవలెననిన సాధ్యము కాదు. రాత్రికాలములో పగటిసూర్యుని అగుపడవలెనని యిచ్ఛయించినట్టుగా నగును. అసంభవము. మనసమీపములోనున్న స్థూలవస్తువులే మధ్యలో అంత రాయములతో నిచ్చటనే స్థూలములోనే కానరావు. ఇటులనే నన్నియును మనకధీనములోనే సులభముగానున్నవా లేవాయని తెలిసినను ఆక్షేపణలుమానరు. ఈ స్థూలలోకములో సూక్ష్మములుగాగల వస్తుదర్శనమున కితరసాధనాంశ ములతోగాని నీస్థూలములోనే అగుపించనపుడు కేవల జ్ఞానగోచరములో నున్నవాటి విషయమై బొత్తిగాలేవని యెట్లనదగును. మనస్సునే గుర్తెరుగనివారలకు జ్ఞాన మెట్లుగోచరించును. స్థూలసూక్ష్మకారణరూపములు త్రివృత్కరణముతో ప్రతి గుణమునందును రూపాదులాగుణప్రధానాంశము ననుసరించి త్రివిధములతోనున్నవి. అందుచేత స్థూలరూపాదులకును, సూక్ష్మరూపాదులకును, కారణములోగల రూపాదులకును జ్ఞానములోను చాలభేదములుగనుండును. సర్వము కారణములో జ్ఞానరూపములోనుండి క్రమముగా స్థూలమునకు రాబడినవి. మరలస్థూలములో నుండి తుదకు నన్నియును కారణములోనే జేరును. మన స్థూలకార్యములన్నియు ఆలోచనలో మొదటిఅరూపాంశములుగ జ్ఞానస్వరూపముగనేయుండి క్రమముగా మనోవాక్కాయ త్రివిధములతో కారణసూక్ష్మస్థూలాంశములుగా క్రమముగా యింద్రియాదుల గుణానుసారముగనున్నవి మనదేహాంతర్భాగములోనున్న లోపాదు లను విద్యుచ్ఛక్తి తేజస్సాధనతో ప్రకాశములో చూడగలుగుచున్నారేగాని ప్రత్యక్ష నేత్రముతో చూడనేరరైరి. ఇంకను అంతరములో కేవలము జ్ఞానముతో నాలో చించవలసినదే గాని తేజస్సునకుగూడ సాధ్యముగానేరదు. వీటినిగురించి యాక్షేప ణలులేవుగాని ఆధ్యాత్మిక విషయాదులలో ఆక్షేపణల కవకాశము మాత్రమతిశ యము. ఇది మలరూపజ్ఞానముతో గలిగినది.

తత్త్వ సృష్టి క్రమ వివరము.

అధ్యారోప అపవాదములతో కల్పితముగ సృష్టిప్రారంభమాయెను. ఈ రెంటికిని కారణము అజ్ఞానము. ఈఅజ్ఞానమునకే ప్రకృతియనియు, తమస్సనియు, మాయయనియు, మనస్సనియు, శక్తియనియు ననేకవిధములుగా జెప్పబడును. గుణములయొక్క సామ్యావస్థకు ప్రకృతియని పేరు. ఇదియే ప్రళయావస్థయనియు మహాసుషుప్తియనియు జెప్పబడును. మాయయనిన నేమియును లేనిదనేదిస్పష్టము. కాబట్టి మాయతోనే సృష్టియని సిద్ధాంతముగచెప్పుట అసంభవము. ఆత్మవల్ల సృష్టియనిచెప్పుదమా. ఆత్మస్వరూపలక్షణ ప్రమాణములనుబట్టి యిదియు అసంభవమేను. ఇందుచేత నేమియునుతోచక అనిర్వాచ్యమని చెప్పవలెను. ఈ లాగున చెప్పినచో ప్రకృతకాలికులు ఒప్పుకొనరు. మనమాలోచించినను సృష్టి ప్రత్యక్షానుభవముతో కనుబడుచున్నది. వేదశాస్త్రముల వచనములప్రమాణము లెన్నటికిని కాజాలవు. తత్త్వవేత్త మహర్షులు ఉభయసంధిగా మిధ్యయని నిర్ణయించిరి. ఈమిథ్యాశబ్దార్థానుభవము బాగాఆలోచించి విమర్శింపవలెను. దీనితో నొకపర్యాయము పూర్వోత్తరములందు నీసృష్టిజాలముండదనేది సర్వులకు స్పష్టముగ విదితము. కాబట్టి మధ్యలోనుండినను శాశ్వతసత్యము కాదని మిధ్యగా చెప్పవచ్చును. మరొకపక్షమున ఆత్మనిర్వికారుడైనందుచేత అట్టినిర్వికార ఆత్మ స్వస్వరూపములో మధ్యలో సృష్టియైనదనినచో స్వస్వరూప ఆత్మకేవిధసంబంధము గాని బాధగాని యుండనేరదు సంబంధములు బాధలు దుఃఖములు మిధ్యాకల్పిత సృష్టికే. నాబడులుగలిగి అనుభవించియే తుదకైనాననే శాంతించుటచేత నిదిమిథ్య గా స్వకల్పితముతో జడముగానుంచి ఆత్మచైతన్య అధిష్ఠానములో నుండుటచేత ప్రకాశవంతమయి తనకుతానే సర్వవ్యవహారములు గలిగించుకొని మరలతనకుతానే యేమియునులేకుండా నగుటచేత భ్రాంతియని మిథ్యయని దీనితో స్వస్వరూపమున కే విధసంబంధ బాధలులేవని ఉదాసీనమని చెప్పవచ్చును. ఆదిలోనొకటి సంపూర్ణముగ మార్పులులేని శాశ్వతసత్యముగ నున్న దానిలో ప్రత్యేకించినను అందులోనే యుండుటచేత అధిష్ఠానకారణములో ఉపాదాన కారణమని ఆత్మనువిడువ లేక మనవివేకార్థమునకును బంధముక్తికిని ఆత్మనిత్యసత్యశాశ్వతముచేత ఆత్మను పొందదలచి దేనితో దుఃఖముగలిగినందుచేత దానిని దెలిసినందుచేత నిదిశాశ్వత



1. త్రివిధ త్రిలింగ స్వరూప సమష్టి వ్యష్టి వివరము.

(I) త్రివిధ త్రిలింగ స్వరూప సమష్టివ్యష్టి వివరము.

ఒకసమష్టిదేహమునఁద్రివిధదేహములున్నవి. ప్రతిదేహమునకును బంచ భూతము లాధారాధేయములు. ప్రతిదేహమునకును సృష్టిస్థితిలయాదులున్నవి. సృష్టికొకవిధ పంచభూతముల వరుసక్రమమును, స్థితికొకవిధ పంచభూతముల వరుస క్రమమును లయమునకొకవిధ పంచభూతముల క్రమముండును, మూఁడు దేహములకు మూఁడుద్వారములున్నవి. వీటిద్వారా ఉత్పత్తులు గలుగుచుండును. దేహాంతమందు జీవుఁడు క్రిందిదేహమునుండి తనుపరిదేహములోఁజేరి యాదేహాంతమునఁగలద్వారముగుండా వెడలిపోవుచుండును. సృష్టియందుఁ గారణదేహ పంచ భూత తన్మాత్రల నుండి సూక్ష్మదేహ పంచభూతములలోఁ బ్రవేశించినవాఁడై మరల స్థూలదేహ పంచకర్మేంద్రియములతో మిధునీభూతమగును. స్థూలభోగాయన స్థూలదేహము మరొకసమష్టి స్థూలదేహమునందుఁజేరి తద్వారా స్థూలప్రపంచములోపలికి స్థూలరూపుఁడై సమష్టి త్రివిధ దేహ గుణాదులతోవచ్చి లోకవ్యవహారముండగును. (ఇందులో మరొకవిమర్శన)

మొదటిసమష్టికారణ దేహక్షేత్ర మీ విశ్వబ్రహ్మాండము. రెండవతైజస దేహ మీ విశ్వములో వ్యష్టిగానున్న పురుష దేహము. మూఁడవది వ్యష్టిరూప క్షేత్రము. అదియే మాతృభూగర్భము. ఈవిధముగాఁ ద్రివిధ దేహోత్పత్తి స్థితిలయములగుచుండును. ఇట్టివ్యష్ట్యాత్మక సమష్టి జీవ దేహములో మూఁడుద్వారములున్నవి. అధోముఖసృష్టి కధోముఖ ద్వారములును, ఊర్ధ్వముఖసృష్టి కూర్ధ్వ ముఖద్వారములునున్నవి. వీనిఁదెలసి వేవియుందానక్తి కలవార లాద్వారములను బ్రియత్నీకృతాభ్యాసముతో సమీపించి చేరుదురు. ఒకయింటి మూఁడువాకిండ్లలో నొకటిసమష్టి. అది బాహ్య విశ్వవిరాట్టులోనికిఁబోవు తలవాకిలి. రెండవది లోకాంతరములఁ బ్రవేశించుటకు మధ్యలోఁగలదారి (సోపానము). ఇది తానున్న యింటికిఁబైఁగల మేడలలోనికిఁజేర్చునది, ఈ మేడలే యూర్ధ్వలోకాదులు. మూఁడవది యింటలోఁగల యధోముఖద్వారము. దానితోనే ప్రధానసంబంధము కలవాఁడై నిత్యక్రియా కర్మాదులతో నవకాశముగలవాఁడై యుండును. స్వర్గసుఖాదుల నాసించువాఁడు మధ్యలోఁగల (సోపానము) మేడలనుబొంది (ఊర్ధ్వలోకాదులను) మరల నింటిలోనికి వచ్చుచుండును. మూఁడవవాఁడు అన్నిటికూర్ధ్వములోనున్న దేహాంతములోనున్న బ్రహ్మరంధ్రద్వారమునుజేరి భేదించుకొని దేహాభిమానికాక విరాట్టులోఁజేరును. ఇతఁడే వ్యష్టి దేహాద్యావరణ విముక్తుఁడై సమష్టి విరాడ్దేహములో నిమిత్తమాత్రుఁడైయుండి ముక్తుఁడగును.

లోకాదులను, దేహాదులను నాసించువాఁడీస్థూలదేహ పాతానంతరమున
మధ్య దేహములోఁగల ద్వారమునందు బయలుదేరినవాఁడై తనపుణ్యపాప లోకాను
భవాంతమున మరల నీమధ్య తైజసదేహముతో నీటిస్థూలదేహము నధోముఖమున
నాభినాళముద్వారా నధోక్షజుఁడై పొందును. ఉత్క్రాంతిలోఁ దైజసదేహాంత
మగు నేత్రాదీంద్రియ ద్వారములద్వారా మనోవాయురూపముతో బహిర్గతుఁడగు.
ఈస్థూలదేహముతో నెంతమాత్రము పోఁజాలఁడు అపుడు సూక్ష్మదేహమగు
తైజసమధ్యదేహము నాశ్రయించి తైజసరూపుఁడై వెళ్ళునుగాని స్థూలముతో నెంత
మాత్రము పోఁజాలఁడు. వెళ్ళఁదలచినవార లాయాలోకసంబంధ దేహాదుల నాశ్ర
యించియే వెళ్ళవలెనుగాని తదితర దేహాదులతో నెంతమాత్రము వెళ్లఁజాలరు.
కారణదేహాదులకుఁగాని దీనిసంబంధివిరాడ్విశ్వలోకాదులకుఁగాని వెళ్ళువాఁడీసం
బంధ స్వస్వరూప దేహాంతరప్రాప్తితో వెళ్లవలెను అందుచేత రూపములు,
దేహములు, నవస్థలు, క్రియాకర్మలు, అనుభవములు భేదములుగ నుండును. ఆ
హారాదులుగూడ వీటిననుసరించియేయుండును. దీనిని సమగ్రముగాఁ దెలిసి
యాలోచించి యాద్వారములచెంతఁ జేరినవాఁడై నిరంతరాభ్యాసియైన యోగ
యుక్తుఁడగును. ఇట్లగుటకు ధ్యానయోగాదులు కర్మభక్తిజ్ఞాన వైరాగ్యాదులు
నుండవలెను. అందుచేత సర్వదా విచార వివేక విజ్ఞానము లత్యంతావశ్యకములు.

మనము స్థూలదేహాభిమానులమై స్థూలదేహసంబంధ దేహములో నున్న
పుడు సర్వము తేజస్సంబంధములుగ నేయుండును. మనము కారణదేహముతో
నున్నపుడన్నియు కారణదేహసంబంధములుగ నుండును. ఏదేహముతో నెంత
దృఢచిరాభ్యాసయోగముతో నుండిన నంతమాత్రానుభవములై తదితర గుణాదుల
కవకాశము లెక్కువలేకయుండును. ఈలోకములో నిరంతరము జన్మాదులతో
స్థూలసంబంధాదులతోఁ బరంపరగానున్నందుచేత నివి స్థిరములై యెడతెగనివై పర
మావధిగ విశువరాశి ప్రబలానుభవైక భూతములగులున్నవి. వీనినామూలాగ్రము
-గఁ దెలియకను, శ్రవణముచేయకను, నభ్యాసముజేయకను నున్నందుచేత ననుకొన్న
తక్షణమే యవి యనుభవమునకు రాఁజాలవు. అందుచే స్థూలాదులందు విసుగు
చెంది విముఖులై యిటనుండియైనను యోగాదులఁ బ్రారంభించుటలో పుణ్యాంశమే.
లేనిచో హీనులమనియే నిశ్చయించవలెను.

—o—

ంత్యాసత్యమని ఆగంతుకమనిదెలిసినది. నిమిత్తకారణముగాదు ఉపాదాన కారణ
మును గాదని తెలిసి మిథ్యగా దలంచినను సరేయగును. సృష్టియెందుకు గలిగినదో
యని ఆలోచించినచో తనకుతానే దెలుసుకొనలేనట్టి అజ్ఞానస్థితిలో అజ్ఞానస్వరూ
పముతో తానున్నందుచేత మరలతాను సృష్టినిగురించిన సత్యమును శాశ్వతము
నెవరి నడుగుచున్నాడని అలోచించినచో తనలోతానే తననే తనవంటి వానినే తానే
అడుగుచున్నాడేగాని ఆలోచించి యితరుడెవ్వడును లేడు. తానులేడు అడుగునది
లేదు. సృష్టిజాలము ప్రకృతిలో ప్రకృతమునొకరిని సృష్టిచేసినచో తద్వారామరల
నొకనితో పరంపరలుగ నీలాగుననే సృష్టికొకరికొకరు అధోముఖములో సంబంధు
లుగానున్నవారలైరేగాని మరెవ్వరును వృథాగా కల్పించి ఏమ్మెలను దుఃఖింప
జేయలేదు. ఇది తెలిసియైనను యింతటితోనైనను తూష్ణీంభావమునొందినచో
మరేవిధమయిన దుఃఖములు బాధలును లేవు. ఈలాగున నాలోచించితే కారణ
ముగాని కార్యముగాని యేమియునుండవు. అన్నియునాలోచించగా స్వస్వరూప
ఆత్మను బొందదలచిన తీవ్రేచ్ఛగలవారికి నీకారణములతో నేమియును ప్రయోజన
మే లేదు. వీటితో వృథాగా కాలహరణముగను, మరలమధ్యలో తీవ్రశుభేచ్ఛకు
భంగముగూడ గలుగవచ్చునేగాని నీవిచారముతో ప్రాముఖ్యతేలేదు. ఇచ్ఛలేని
వారికిని దీనితో విచారసిద్ధాంత మనవాశ్యకమేను. కొంతవ్యవధిగా తటస్థునికి
బోధనార్థముగ లోదారిగలిగినగాని నిశ్చయజ్ఞానముగలిగి ఉద్యుక్తుడగు. అందుచేత
ప్రారంభము ఎటులనో నొకదానిమూలముగా నెంచి తదాదిగా మనవరకుగల
తత్త్వవిచారముతో తత్త్వజ్ఞానము గలుగుటకే అనగాతత్త్వమసి స్వరూపవిజ్ఞాన
మునకే తత్త్వసృష్టిగా తత్త్వముతో జ్ఞానమాత్రముగ తత్త్వసృష్టిగా తత్త్వశాస్త్ర
ములతో బంధవిమోచనార్థముగ వ్యవహారజ్ఞానములేకుండా నన్నియును నివృత్త
ములు, అధ్యారోపములు, అపవాదములు, భ్రాంత్యాదులుగ మిథ్యల నివృత్తి
కొఱకు తత్త్వసృష్టితో సాంఖ్యముగా కేవల జ్ఞానేంద్రియాత్మక ప్రధానభావములు
గా తత్త్వశాస్త్రము ముఖ్యమయినదిగా సర్వులకు అత్యావశ్యక సాధనామార్గ
ములుగ నున్నవని సిద్ధాంతము. ఆదుచేత విశేషముగ విమర్శించుటకంటె ముందు
ప్రయోజన ప్రమేయ విషయముునాలోచించుట ముఖ్యకర్తవ్యమని విరమింపవలెను.
లేకున్న నిదియెడతెగని వివాదమయి తుదకేదియును లేక ఉన్నది. తప్పనిబాధ్యత
యై దుఃఖముశాశ్వత సత్యమేయగును. అనేకవాదములు ప్రశ్నలు ప్రబలి
యుండుటచేత సమాధాన నిమిత్తముగా నీలాగున వ్రాయవలసినదాయెను.

ఏమతమునకుగాని యేసిద్ధాంతమునకుగాని యేశాస్త్రమునకుగాని విరుద్ధమని సర్వాత్మనా దయచేసి భావించక మన్నించుదురని ప్రార్థన. ఎవరికి తెలిసినదాని వారవలంబులగుటలో నెవరియడ్డము లెంతమాత్రముండజాలవు. ఇందుకొకముఖ్యోదాహరణము. అనుభవము నిత్తును. విశేషించి తరచనేల. మనలో ఆత్మఅనేది యున్నదని సర్వులకు విదితమేను. ఇది సూక్ష్మముతో అంతరాత్మగానున్నదానిని సంపూర్ణముగ నున్నదనే అనుకొందము. ఇదియెటుతిరిగి ఏనాటికైనను సంపూర్ణ ఆత్మేను. ఆదిలోనుండినదేను. అంతములోను తప్పక కాబోవుచున్నదేను. నిర్వివాదము. ఇది అధిష్ఠానముగనున్నది. దీనిలోకదా మాయాంశమనస్సొకటుండి ఆదిలో సంపూర్ణముతో లీనముగా నేమియు లేనిదిగానుండి మధ్యలో సూక్ష్మరూపముతో తైజసరూపమును గలిగించుకొని మరలస్థూలాకృతినిజెంది సర్వవ్యవహారము జేయుచూ మరలవెనుకకు క్రమముగనే టురల పూర్వమువలె నేమియును లేనిదిగనే యగుచున్నది. ఈలాగున నిరంతరమగుచుండుటను దెలిసి ఏలనివారించలేకపోతిమి. దేనివల్ల ఈసర్వానర్థములు దేనికికలిగినవి. ఇవిదేనికిసంబంధములైయున్నవి. ఒకవేళ తెలియలేదని వచింతురేమో ఇపుడు సంపూర్ణతను, సత్యమును దెలిసినది. మిధ్యగా లీనముగా నేమియును లేనిదిగానుండి మధ్యలోని వ్యవహార సృష్టిజాలమునంతయును దెలిసినది. ఈ తక్షణమే దీనినేల నిగ్రహించి నిలుపరాదు. సర్వస్వాతంత్ర్యమున్నదేకదా? నిలుపను శక్తిలేనివారలైనను దీనినామూలాగ్రమునైనాదెలిసి నీసిద్ధాంతమునైన సర్వసమంజసముగా నేల వివరించి నిర్ణయింపరాదు. మించిపోయినదిలేదు. ఎప్పుడైననేమి? మనముగూడ సాధ్యముగాదనే చెప్పుదుమేగాని నిరూపించి సందేహములేని సిద్ధాంతము చేయలేము. ఆలోచించితే మన తత్త్వవేత్తలగాగల మహర్షులేమి, శ్రీగురువులేమి, ఆలోచనలుచేయకనే అనిర్వాచ్యమని వ్రాసిరేగాని వేరుగాదు. ఏలయన మిథ్యాస్వరూపిణి, జడస్వరూపిణి స్వశక్తిలేనిదని ఏదిసంపూర్ణముగ సాక్షిగ నిత్యసత్యశాశ్వతముతో చైతన్యముతోనున్నదానికే నిమిత్తమాత్రముగ కారణములు ఔపచారికముగ నుండని దానిని చెప్పినలోపమేఅని జ్ఞానమునకై నొకనిర్ణయమునుగావించి తుదకేమియును లేనిదని అవాఙ్మానసగోచరమని అప్రిష్ణమనసాసహాయుని సిద్ధాంత వాక్యములనేచూపిరి. ఆత్మాధిష్ఠానసన్నిధిలోలేని దేమిజరిగినదని చెప్పినంత మాత్రమున నేమిప్రమాదమని బోధనార్థము జ్ఞాననిమిత్తమయి తుదకేమియును నిలవజాలదనే బోధించిరి. మరలఅంత్యములో తుదకేమియును లేదని శ్రీఆదిశంకర

దేశికేంద్రులే అనేకస్తోత్రములనువ్రాసిరి. కొన్ని విధములుగ ఆదిలోను మరికొంత భేదములుగ మధ్యలోను తుదకు సిద్ధాంతమే కడపటిదిగను తెలియుట ముఖ్యము. సహజము. లేనిదాని నిరూపించి యెవరేమియెట్లుచెప్పతగును? తుదకు అనిర్వాచ్యమనే సర్వసాధారణముగ చెప్పినగాని అంతముగాదు. ఎండమావులను వివరించి నిరూపించుటనెటులనో నటులే నిదియగును. సర్వమాలోచించిచూడగ అన్నిటికంటెను ఆత్మనిత్యసత్యశాశ్వతముగ సంపూర్ణముగ అద్వితీయముగ నున్నదనేదానికి నిరూపణగా ముఖ్యముగా సర్వాధికముగానున్నదనేదానికి ఆత్మకేముఖ్యకారణముగా చెప్పిరని తోచుచున్నది. మాయ (మనస్సు) నెటులవిజృంభించి సృష్టిజగజ్జాలమును చేసిననేమి చేయక ప్రళయావస్థలో లీనముగనున్ననేమి? మిధ్యగానున్ననేమి? సత్యముగానున్ననేమి? ఎటులైనను దుఃఖగుణముగాగలదని ప్రమాదమని దెలిసినదానితో మనకు సంబంధమును గలుగజేసికొనక మనస్వరూపముతో మనమున్నచో నేదియెటులుండిననేమి లేకున్ననేమి? సంబంధమే లేనపుడు మనమందులో చేరనపుడు సృష్టిజగజ్జాలముతో అవి ప్రత్యక్షప్రమాణానుభవములగును. ఇందుకు దృష్టాంతము స్వప్నావస్థేను. స్వప్నావస్థలో ప్రకృతిసంబంధమున్నందుచేత పునరావృత్తులున్నవి. దానికతీతములో స్వస్వరూపములోనున్నచో నేయవస్థలులేవు. మొదటనే ఆత్మయుండినందుచేతను మాయ రెండవదిగా నందులో కల్పితమగుటచేతను మొకటిఆధారములేకున్న మాయకు అవకాశములేనందుచేత ఆత్మకేప్రధాన కారణముగను మాయకు చైతన్యములేనందున చైతన్యము సర్వదా సర్వములందు ప్రధానముగ నుండుటచేత చైతన్యము ఆత్మసంబంధముచేతను సృష్టికిప్రధాన కారణత్వము ఆత్మకేయుండిననేమియుప్రమాదముండనేరదని వేదాంత తత్త్వశాస్త్రములు పలికినవాయెను. ఆత్మ, మాయ, ఈరెండులేనిదే సృష్టికానేరదు. అందుచేత ఒకటిముఖ్యకారణము రెండవది సామాన్యకారణముగ మనము గ్రహించవలసివచ్చెను. ముందు సృష్టిక్రమమును విచారింతము. మనఃప్రసాదముతో మనోనిశ్చయముతో సర్వసమన్వయమగును. అనర్థములుండవు.

—♦ తత్త్వసృష్టిక్రమము. ♦—

అధిష్ఠాన ఆత్మఆధారముతో రెండవదియగు మాయలో లీనముతోనున్న సృష్టిగుణములతో బహిర్గతముగా గలిగినవి. ఎట్లనిన సత్వగుణప్రధాన మాయయందు ప్రతిఫలించిన చైతన్యము ౧, మాయ ౨, ఈరెంటికిని అధిష్ఠానము

పరిపూర్ణముగాగల ఆత్మ 3. ఈమూడును జేరినతత్త్వమునకే ఈశ్వరుడనబడును. ఈ యీశ్వరునికే అంతర్యామి, అవ్యాకృతుడు, సాక్షి జగత్స్రష్టయని పర్యాయ పదములు. అందుచేత సృష్టికి మొదటిది ఉపాదాన కారణముగను, రెండవదినిమిత్త కారణముగను చెప్పవలెను.

—♦ అధ్యారోపము. అపవాదము. ♦—

అధ్యారోపమనగా నిష్ప్రపంచ స్వరూపుడైన ఆత్మయందు ప్రపంచ మున్నట్లుగ ఆరోపించుటకే అధ్యారోపము. దృష్టాంతము. రజ్జువునందు సర్ప భ్రాంతియు, మరుమరీచికలయందు జలాధ్యారోపము యిత్యాదులు. ఇదియొందు చేత గలిగినదనిన అజ్ఞానమేను. అజ్ఞానమనగా స్పష్టముగానున్నదాని విడచి మరొకదాని నందు ఆరోపించడమేను. ఈ అజ్ఞానమునే ప్రకృతియనియు, తమ స్సనియు, మాయయనియు, అవ్యక్తమనియు, ననేకవిధములుగా జెప్పుదురు. అధ్యారోపముతో అపవాదమేర్పడెను.

ఆత్మలో అణువంశగానున్న ప్రకృతితో మహత్తు అహంకారములు ఆవరణ ములుగా గలిగెను. ఇదివరకు స్వస్వరూప ఆత్మప్రతిబింబిత చైతన్యస్వరూప ఈశ్వరుడు సత్త్వగుణ ప్రధానమయిన మాయతో గూడినవాడై నీమాయలో నున్న తమోగుణప్రధాన యుక్తమాయెను. వీక్షించెను. అందుచేత నీతమోగుణ మాయలో ఈశ్వరచైతన్యము ప్రతిఫలించినందుచేత మరల త్రిగుణాత్మకమయిన యాకాశభూతము పుట్టెను. మరల నీఆకాశములో విశిష్టమయిన చైతన్యము వలన త్రిగుణాత్మక వాయ్వాదిగా తేజోభూతమును, జలభూతమును, పృథివీభూత మును త్రిగుణయుక్తముతో పుట్టెను. ఇవి మొదటి అపంచీకృత భూతములుగా దెలియవలెను. ఇందులోని త్రిగుణములు ముందు సృష్టిస్థితిలయాదులకు కారణ ములుగ దెలియవలెను. ఈ అపంచీకృత భూతములు సూక్ష్మభూతములనియు, తన్మాత్రలనియు జెప్పబడును. క్రమముగా నీభూతములవలన ద్వివిధభేదములుగ వ్యష్టి, సమష్ట్యాత్మకమయిన లింగశరీరము గలిగెను.

—♦ లింగశరీరము. - (సాత్త్వికగుణసృష్టి.) ♦—

లింగశరీరము పదియేడు పదార్థములతో జేరియున్నది. అదెటులనిన ఆకాశముయొక్క సాత్త్వికాంశమువలన శ్రోత్రేంద్రియమును వాయువుయొక్క

సాత్వికాంశమువలన త్వగింద్రియమును తేజస్సుయొక్క సాత్వికాంశము వన చక్షు రింద్రియమును జలముయొక్క సాత్వికాంశమువలన జిహ్వేంద్రియమును పృథ్వి యొక్క సాత్వికాంశమువలన ఘ్రాణేంద్రియమును బుట్టెను.

ఈపంచభూతములయొక్క సాత్వికాంశసమష్టివలన అంతఃకరణము పుట్టినదై యిది వృత్తిభేదములతో మనోబుద్ధి చిత్తాహంకారంబులాయెను. ఇవి బుద్ధియం దహంకారమును మనస్సునందు చిత్తమును అంతర్భావములు.

—♦ రజోగుణసృష్టి. ♦—

ఆకాశముయొక్క రజోంశగుణమువలన వాగింద్రియమును వాయువు యొక్క రజోంశమువలన పాణీంద్రియమును, తేజస్సుయొక్క రజోంశము వలన పాదేంద్రియమును అప్పుయొక్క రజోంశమువలన పాయ్వింద్రియమును పృథ్వి యొక్కరజోంశమువలన నుపస్థేంద్రియంబుగా నేతత్ప్రకారముగ కర్మేంద్రియంబు లైదు నుత్పత్తిగాగలిగెను.

ఈపంచభూతముయొక్క రజోంశ సమష్టివలన ప్రాణంబుపుట్టెను. ఈ ప్రాణము వృత్తిభేదములతో ప్రాణాపానవ్యానోదానసమానంబు లన నైదువిధంబు లైనవి. వీనిలో నుపవాయులంతర్భూతములైయున్నవి.

కర్మేంద్రియములైదును జ్ఞానేంద్రియములైదును, పంచప్రాణములు, అహంకారము, మనస్సునుజేరి యీపదియేడు తత్త్వములు సమష్టివ్యష్ట్యాత్మకంబైన లింగ శరీరమని చెప్పబడును. ఆ యీశ్వరుడే లింగశరీరంబునం దభిమానముజేసి హిరణ్య గర్భుండాయెను. ఇతనికే సూత్రాత్మయనియు, ప్రాణుండనియు, రెండువిధములుగ పేరులుగలిగెను. ఇదియే సూక్ష్మసృష్టి.

మొదటచెప్పినది కారణముతో ఈశ్వరసృష్టి. కేవలజ్ఞానస్వరూపముతో వ్యాపకత్త్వమధికము. ప్రకృతికి వ్యాపకత్వము అతిసూక్ష్మనిమిత్త 'శుద్ధావరణము. ఈశ్వరుడు సర్వస్వతంత్రుడు. మాయకధిపుడు. భూతాతీతుడు. మహత్తత్వ స్వరూపుడు. కేవలము తత్ త్వం అసి గాసిద్ధస్వరూపుడు. ఈ స్వరూపము రెండు విధములు. ఒకటికేవల ఆత్మతో స్వరూపత్త్వము. రెండవది భూతాదులతో గలిగిన స్వరూపత్వముగాను కాలగుణ వస్తుభేదముగా దెలియవలెను. భూత స్వరూపము ప్రాణముతో సృష్టిస్థితిలయాది ప్రళయపరంపరలతో భూతాదుల ప్రమాణముతో కాలగుణవస్తువులతో భూతాదులు కార్యాపేక్షకన్న కారణములు

నిత్యమైనవి. పరతంత్రము. ఇదేలింగశరీరము. అనగా కనుబడనట్టి శరీరములకు నొకగుర్తుగా ప్రారంభముతో మూలముగానున్న దానికే లింగశరీరము. లేక శరీరములకు పూర్వరూపకారణ చిహ్నము. దీనితోముందు స్థూలశరీరమునకు ముఖ్యకారణము. అందుచేతనే అతీతులకు నీలింగశరీరము భంగముగావలెనని తత్వశాస్త్రములు బోధించెను. అనగా నీలింగశరీరము గుణములతో భూత తన్మాత్రలుగాగల సూక్ష్మాంశముతో జ్ఞానేంద్రియ కర్మేంద్రియములతో వ్యష్టిగను యిందులో సమష్టిసాత్వికాంశముతో మనోబుద్ధ్యాదులును, ప్రాణమునుబుట్టెను. భూత పంచీకరణముతోగలిగినవి. భూతగుణాదు లేకములై పంచీకృతములై వ్యష్టి సమష్టితో మిశ్రమమైయున్నంతకాలము దేహాదులుతప్పవు. ప్రాణముతప్పదు. సృష్టి స్థితిలయాదులుతప్పవు. ఇచ్చట గమనించవలసిన యొక ముఖ్యాంశమున్నది. మనస్సు ప్రధానముగ సమష్టిపంచభూతముల సాత్వికాంశముతోగలిగినందుచేత సమష్టిమనస్సుచేత సర్వభూతగుణాదులను ప్రతిశరీరసంబంధమునకు సూత్రప్రాయమై గ్రహించుట కొకముఖ్యకారణము. దీనికారణముగా సమష్టిగుణరజోంశముతో వాయురూపప్రాణముపుట్టెను. అనగా ఆకాశప్రధానముగ మనస్సుగను, వాయు ప్రధానముగ ప్రాణముగను తేజస్సుప్రధానముతో రూపముగలిగెను. ఆద్యంతములకును ప్రాణమన్ననకును వాయుసర్వప్రధానమై సర్వాధారమయి సర్వ స్వరూపమయి సర్వకార్యకారణమయి స్ఫోటనశక్తిగలిగి సృష్టికిని సృష్టిగాగలిగిన లింగదేహభంగమునకును సాధనాంశమూలముగ సమష్ట్యాత్మకముగ నున్నదని ముఖ్యముగా సాధకులు ముముక్షువులు ప్రాణులుగ్రహించి ముందుఆలోచనాంశముగా తెలియవలెను. ఇవిసమష్టిస్వరూపముగా చేరినందుచేత వ్యష్టిస్థూల దేహమునకును సమష్టిసర్వస్వరూప అభేదలింగదేహమునకును సర్వదేహములకును సర్వమునకు సంబంధముగానున్నందుకు ముఖ్యకారణమని స్పష్టముగాదెలియవలెను. ఈలింగదేహ భంగమే బహుకష్టతరసాధనము. వాయువు ఊర్ధ్వముఖముతో గతి గలిగినగాని కానేరదు. మనకు బహిర్గతముగాగల ఇడాపింగళనాడులను కుంభనముతోబంధించి ఏకముగా సమానముగాజేసి సమానవాయువును కుంభకమయిన దానిని అధఃకుండలినిగ దలంచి దీనిని సుషుమ్నగామినిగా (ఆకాశముగా) ఊర్ధ్వ ముఖముగా ఊర్ధ్వకుండలినిగా గావించి అచ్చటదీనికంతమగు శబ్దరూప ప్రణవ నాదముతో నిదిమొదట నధస్ఫోటనముగా వచ్చినదానిని ఊర్ధ్వస్ఫోటనముగావించుటే కపాలస్ఫోటనము. లింగదేహభంగము బ్రహ్మరంధ్రభేదనము ఆదిత్యమండలభేదనము

యిత్యాదులు. ఈలాగున శ్రమించిన సాధించిన గాని స్థూలదేహనివృత్తిగాదు. స్థూల కర్మాంగములతోను సూక్ష్మజ్ఞానాంగములతోను కారణమనస్సుతో నుండుట చేత స్థూలకర్మాంగ కర్మలతోను సూక్ష్మజ్ఞానాంగములతో జ్ఞానముతోను కారణ మనస్సుతో (వాయువుతో) స్ఫోటనముగావించినగాని ప్రాణశబ్దముపోదు. దేహ శబ్దముపోదు. బంధమైనదానిద్వారముదెలిసి యాద్వారముద్వారా మరలబంధ విమోచనము గావించక అధోముఖద్వారముగా విమోచనాదులతో నిరంతరము గావించుచూ మరల బంధములుగాగల అనేక దేహాదులనే యుత్పత్తిగా జేయు చున్నామనిన నేమిప్రయోజనము. అధోముఖద్వార మందున్న నిరంతరాభి మానము. ఊర్ధ్వముఖద్వారమం దేనాడువెట్లుగలుగునో ఆనాడే ఊర్ధ్వరేతస్కుడు దేహాతీతుడు ఏకాంతుడవగుదువు. ముక్తుడవగుదువు. ఉపన్యాసములతో గానేరదు. సాధనలతోనగుదువు. వ్యవహారములతో వచించుటచే వంచకుడవగుదు ముగాని క్రియాశుద్ధిగలుగదు. అందుచేతనే మనదేహమునకు రెండుముఖ్యద్వార ములున్నవి. ఒకటి ఊర్ధ్వముఖద్వారము మరొకటి అధోముఖద్వారము. అధో ముఖద్వారము సర్వదా స్ఫోటనముతో విశాలముగ స్వేచ్ఛగ నేయున్నది. ఊర్ధ్వ ముఖద్వారము బొత్తిగా తెలియనందుచేత మూతబడినది. అధోముఖమే నిరంతర మయినది. ఈమార్గమే స్థూలదేహమార్గము. స్థూలకర్మలతో స్థూలాంగమార్గము. కర్మలతో దేహజన్యమో లేక కర్మలు లేకనే దేహముజన్యమాయెనో దెలియక కర్మలేలేవని సిద్ధాంతముజేయుట యెట్టిసాహసమో దెలియదు. ఈలాగున పంచీ కృతదేహమును స్ఫోటనముతో జరాసంధుని వధవలె పంచత్వమునుతొలగించి అపంచీకృత భూతాదుల నతిక్రమించినగాని ఈశ్వరుడవుకానేరవు. ఈశ్వరుడే ఆత్మస్వస్వరూపుడగును. ఈలింగదేహాభిమానియే హిరణ్యగర్భుడు. భూతముల కాదిదైవతము. "హిరణ్యగర్భస్సమవర్తతాగ్రే భూతస్యజాతః పతిరేక ఆసీత్" విరమింతము.

స్థూలతత్త్వసృష్టివివరము తమోసృష్టి - ఈశ్వరునియొక్క వీక్షణముచేతను తమోగుణప్రధానములైన యపంచీకృతభూతము లొక్కొక్కటి రెండేసిభాగములు విభజించి యిందులో మొదటిభాగము విడిచి మిగతపగభాగములో నొక్కొక్కటి నాలుగుభాగములతోగూడి పంచీకృతభూతములాయెను. ఇవేస్థూలభూతములు. వీటితో ఈశ్వరదృష్టితో బ్రహ్మాండమును, యిందులో చతుర్దశభువనములాయెను. ఆయాభూతలోకాదుల ననుసరించిన గుణాదులతో నాయాగుణభూతములను చతు

ద్విధభూత గ్రామాదులుబుట్టెను. ఇది స్థూలప్రపంచము. దీనియందభిమానియగు నీశ్వరునికి విరాట్టనిపేరు. ఇతనికే వైరాజసుండని వైశ్వానరుండని వ్యష్టిసమష్టి నామాంతరములు. వ్యష్టిశరీరము సమష్టివిరాట్టుదేహములో అంతర్భూతముగ నున్నది.

ఈవ్యష్టి స్థూలశరీరమందు జాగ్రదవస్థలో అభిమానించిన ఆత్మను విశ్వుడని వ్యవహారికుడని చిదాభాసుడని నామాంతరములు. ప్రతిశరీరమందును త్రివృత్కరణములో త్రివిధశరీరములుండును. ఆయాశరీరమునుబట్టి శరీరప్రధానముగను మిగతవి అంశాంశములుగనుండును.

స్వప్నావస్థయందును లింగశరీరమందును, అభిమానించిన ఆత్మను తైజసుండని, ప్రాతిభాసికుండనియు, స్వప్నకల్పితుడని నామాంతరము.

సుషుప్త్యవస్థయందును కారణ శరీరమందును అభిమానించిన ఆత్మను ప్రాజ్ఞుండనియు అవిచ్ఛిన్నుడనియు నామాంతరములు. ఇదిస్థూలప్రపంచముయొక్కయుత్పత్తి. దేహాదులు స్థూలబ్రహ్మాండము ననుసరించి గలిగినందుచేత స్థూలములో క్షేత్రములుగ జీవులకాధారనిలయములైనవి. కాబట్టి నీదేహాదులు స్థూలక్షేత్రములుగను యింగు లోని అంతర్యామిగనున్న ఆత్మ క్షేత్రజ్ఞుడుగను ప్రతీతికికారణము. అంతరాత్మ అంతర్వ్యాప్తముతో క్షేత్రావరణ బంధముతో నీ పేరుగలిగెను. మరల నీస్థూలప్రపంచముయొక్క అవాంతరసృష్టిప్రళయములకొఱకై త్రిమూర్తులుగ సత్వగుణముతో బాహ్యములో విష్ణువుగను రజోగుణముతో సృష్టికర్తగ బ్రహ్మగను, తమోగుణబాహ్యముతో సంహారకుండుగ రుద్రుడుగను నగుచున్నవారలైరి. త్రివిధసమష్టిలో విరాడంతర్భూతుండు బ్రహ్మయును, హిరణ్యగర్భాంతర్భూతుండు విష్ణువును, అవ్యాకృతాంతర్భూతుండు రుద్రుండును నీప్రకారము ప్రపంచోత్పత్తిగలిగెను.

మరల మనసృష్టి నీస్థూలములో దశవిధసర్గములతో స్థూలములో స్థూలముగను యుగాదులలో అంత్యయుగముగను, మానవులతోమరల కామాదులతో కేవల కామనాసృష్టిగ స్వయంకృతాపరాధముతో కేవలమలరూపుడుగను స్వేచ్ఛతో గలిగిన మనము దైవమేళసృష్టిగావించి నీలాగునందరినేల దుఃఖంపజేయవలెననినచో మనము ఈశ్వరసృష్టిలోను చేరక తత్వసృష్టిలోనుచేరక మొదటిభూతసృష్టిలోనుచేరక దేవఋషి గంధర్వాదులసృష్టిలోను చేరక కేవల కామాతురతతో వంశపరముగా సంతానేచ్ఛప్రధానముతో సంతుగాగలిగిన మనాక్షేపణలెంతటివో

తెలియజాలనివి. ఈశ్వరాదులుగా నవతరించిన మహనీయులు సిద్ధులు. మహర్షులు సహిత మీ యాక్షేపణలు చేయజాలనివారలై బంధవిమోచనమార్గ ప్రధానమునే వెతకి సాధకులైతరించిరి. కేవల ప్రమాదావస్థలోనున్న రోగి శత్రుపోరాటములో నున్నవాడును తమకు ప్రకృతప్రమాదావస్థలను తప్పించుకొను యుపాయమాలోచించక ఎవడుదీనికి కారకుడని నిందారోపణలుగావించి ప్రయత్నమేలేనిచో ప్రమాదములపాలెవరగుదురో దానినెఱుంగక నిర్వికార నిర్వికల్ప నిర్గుణపరిపూర్ణ ఆత్మయందారోపణలు అపవాదములుంచుటచే నెవరికిముప్పగలుగునో ఆలోచించక ధూర్తులతో దూరస్థులగుటకే అధికమాయెను. అజ్ఞానతమస్సుల బలమెంతటిది. ఎంతకాల మీకాలసర్పము కాచుకొనియున్నదో దెలియదు. ఏనాటికైనను ఈశ్వరుడే శరణ్యుడగుటతప్పదు. మాయను అనిర్వాచ్యమని తత్త్వశాస్త్రవేత్తలు జెప్పినందుకు మననిత్యానుభవములో మరొక ముఖ్యదృష్టాంతరమును జూపెదను. మనము సుషుప్తిలోచేరుటను రోజు అనుభవములోనున్న బొత్తిగా గ్రహించలేము. మరల సుషుప్తినుండి నెటు లింగశరీరములోనికివచ్చినది గమనించలేము. దీనిని గమనించి తెలుసుకొన్నచో ఆత్మలోనిమాయ ఎటులవచ్చినది లీనమగునది తెలుసుకొన్నవారలమే యగుదుము. ఏమియునులేనిదానిలో యేమియును లేనిదిగనే ప్రారంభమై తుదకు స్థూలమువఱకు రాబడి మరల లీనములోను తుదకేమియును లేనిదగనే నగుచు లీనము సంపూర్ణములోనగును. ఇట్టి నిత్యానుభవమైనదానిని కనిపెట్టుటెటులకాదో యటులనే మాయను అనిర్వాచ్యమని తత్త్వవేత్తలాలోచించి వ్రాసిరి. మూలప్రకృతి మాయతో తనంతకుతానే ప్రకృతము మిథ్యగానున్న దానిని దెలియక ప్రకృతిసంబంధక్షేత్ర రూపావరణమని దెలియకను, ఈ అంతరములో ఆత్మస్వరూపముగానున్న దానిని దెలియకను, నీవుజడస్వరూప ప్రకృతితో జేరిన దేహముతోను, ప్రకృతిసమష్టి భూతరూప మనస్సుతోను సృష్టిగాగలిగి దీనిని విడిచి అంతరాత్మకు ఆత్మకు సంబంధించిన సృష్టిగా సిద్ధాంతముతో అధ్యారోప అపవాదముగా మిథ్యగాభిన్నముతో దెలియక వృథా వచించిన జడక్షేత్రరూపుడవైతివిగాని చైతన్యస్వస్వరూపు డెంతమాత్రము కానివాడవైతివి. కాబట్టి నీ వాదములన్నియు యెండమావులవలె వృథా వాదములేగాని సత్యమెంతమాత్రము గాదని స్పష్టము. ఒకడు నాటకములో మరొక వేషము వేసి అభినయించి మాటలాడిన సర్వవ్యవహారమున్నది. సత్యమెంతమాత్రముకాదు. సంపూర్ణములో నేమియు నుండదు. ఉండినచో నది సంపూర్ణమేగాదు. మరొకదాని అంతరాయములో గుణ

ములచేత క్రమముగా స్థూలమువలెను రాగలుగును. గుణములయాధిక్యమే స్థూలము. తుదకు పంచతన్మాత్రలకు మూలమగు శబ్దమేనిలువను. "లోక సామెతలో అన్నియు నెటులవచ్చినవో మరలనటులనే పోవుననెదరు. ప్రకృతసైన్సు విధానమంతయు నిదేవిధానము ననుసరించినదిగానే యున్నదేగాని వేఱులేదు. ఆద్యంతములందన్నియును జ్ఞానస్వరూపములుగానే నిలిచియున్నవగును. మధ్యలో స్థూలాదులుగా కొంతకాలము మాత్రముండును. దీనికే మిధ్యయందురు. శబ్దము సంపూర్ణముతో చెప్పవలెను. మిధ్యలోనుండి మిధ్యలనిజెప్పుట జ్ఞానమాత్రమగును. అనుభవమును సంపాదించుకొనవలెను. తుదకేమో మిధ్యయనునది స్పష్టము. ఒకవిషయమునుగాని వస్తువునుగాని నిరూపించి సిద్ధాంతముచేయవలెననిన మానవ మాత్రునితో నెంతమాత్రముగాదు. మనస్సుతో సిద్ధాంతములుగాజేసిన మన స్మృతులు ఋషిత్వముతో దివ్యతేజస్సుతో సిద్ధితో దివ్యదృష్టితోజేసిన శ్రుతి స్మృతులుగావు శాస్త్రములుగావు. మనకు భయకంపాదులు భ్రమణలుడుగలేదు. కామక్రోధాదులణగలేదు. అభిమానములు వదలలేదు. వ్యామోహాదులు వదలలేదు. కాన ఇష్టమువచ్చినట్లు వ్రశ్నించుట సామాన్యమగును. ఎక్కువ వ్రాయనేల. సర్వము కాలాత్మకము. కాలాధీనము. కాలస్వరూపము. సర్వ విధములు కాలమేప్రధానప్రకృతి. అన్నియు తనకుతానేకారణము. మరొక టేదియునులేదు. లేకున్న సంపూర్ణస్వరూప జ్ఞానముతోను జ్ఞానానందముతోనున్న మనలో నదెటులనో ఊహింపను సాధ్యములేనిదిగా మాయ, మనస్సొకటియేమి యును లేనిదిగనే యుత్పత్తియై మరలనెటులనో గుణాదులుత్పత్తిగానై కారణ మాదిగా స్థూలకార్యకర్మలను గుణాదుల ననుసరించి చేయించి మరలఅంతములో అనంతపరిపూర్ణముతో నేజేరి ఏమియును లేనిదిగనే నిరంతరమగుచున్నది. మరల నదెటులనో ప్రారంభమగుచున్నది. వచింపను, నిర్వహింపను, ఊరకయుండు టకును, ఏవిధముగను సాధ్యముగానిదైయున్నది. ఇది మన నిత్యానుభవ స్వాధీ నములోనుండియు నివారించలేనివారలమైతిమి. సాధ్యముగాదని చెప్పుటకు వీలు లేదు. కష్టసాధ్యముగనున్నదేను. ఇటులనే మనకు దేహాదులు సంభవించు చున్నవి. తొందరపడి బాహ్యములోనిలిచి ప్రకృతిగుణాదుల ప్రమాదభ్రాంతితో అజ్ఞానమోహాజనకములతో స్వఘాతములుగ సర్వము జ్ఞానముతో నాలోచించక తొందరపడివచించి సర్వముచేయుట నాలోచించినచో నేమియును జెప్పజాలము. ఇది అనిర్వాచ్యము. అందుచేతనే అనిర్వాచ్యమనిరి. వాక్కునకతీతము. రెండు

విధములతో సమన్వయము. ఆత్మకుఅతీతమేను. అనగా అవాఙ్మానసగోచరము ఇచ్చట అటులనే వాక్కునకు అతీతముగనున్నది. ఎక్కువగావివరించనేల. బోధ కొక్కమాటచాలును. మనస్సుతోజేరక స్వస్వరూపజ్ఞానములోజేరుటకే కర్మ భక్తిజ్ఞానవైరాగ్య ఉపాసనాది యోగాదులనుచూపిరి. దేనితోనైనను ప్రారంభుడు గావచ్చును. తుదకదే నావగా దరిజేర్చును.

ఓం తత్సత్.

—o—

సృష్టిక్రమ వివరము.

సృష్టి అనడముతోనే ఏవిధముగనో నొకవిధమయిన ఆకారవిశిష్టప్రకాశ రూపముతో ఒకదానికొకటి సంబంధముతో మిథునీభావముతో మరలప్రత్యేకించి చూచువారికి, చూడబడునదిగా స్థూలముగను, సూక్ష్మముగను, కారణముగను, తోచునట్లుగాని, ఆలోచనతో అనుమానప్రమాణముగగాని, స్పష్టముగగాని నగ బడుచుండును. ఇదేలాగనిన మనస్సుతో ఆలోచనగ కారణరూపముగను బుద్ధితో జ్ఞానరూపముగ సూక్ష్మముగను స్థూలేంద్రియనేత్రముతో స్థూలరూపముగను మూడువిధములుగ నీసర్వమున్నది. అందుచేత చూపు, చూడబడునది, చూచు వాడును యీమూడును తప్పకయుండినగాని గనుబడవు. వీటికాధారముండేతీర వలెను. ఆధారమెట్లుండవలెననినచో ఆదిలోనొకవస్తువు సంపూర్ణ అద్వితీయ ముతో సర్వత్ర ఆక్రమించి యుండినగాని మరల మరొకవస్తువందులో కనుబడుటకు అవకాశముండదు. అందుచేత ఆధారమొకటి ఆధేయమొకటి యని యనదగును. ఇటులనే మరలస్థూలాదులకు సూక్ష్మమాధారము సూక్ష్మమునకుకారణ మాధా రము కారణమునకు సంపూర్ణముతో అద్వితీయముతో నొకసర్వ పరాపరముతో సంపూర్ణముగనుండుటచేత వచింపరానిదిగనుండును. ఇటులనే మరల స్థూలమునకు స్థూలమే ఆధారముగను, సూక్ష్మమునకు సూక్ష్మమేఆధారముగను, కారణమునకు కారణమేఆధారముగను సర్వాధార సంపూర్ణస్వరూపమునకు సంపూర్ణఅద్వితీయ స్వస్వరూపమే స్వయమాధారముగను నుండును. సంపూర్ణముతో నన్నియును

సంపూర్ణములేయగును. కాబట్టి సంపూర్ణము శాశ్వతముగను సత్యముగనుమిగిలినవి. అశాశ్వతములుగను అసత్యములుగ నుండును. ఇందుకు కారణము మొదటనున్న దానిలో మరల కల్పితముతో నుత్పత్తిగానైనందుచేతనేను. ఏనాటికైనను ఏతుదకైనను నొకటి తప్పక మిగులును. అదే శాశ్వతము. సత్యము పూర్ణము స్వస్వరూపము అవాఙ్మానసగోచరము. అద్వితీయముచేత నిరూపించజాలము. కల్పితముతో భూతాదికాలములుగను, భూతాదిపంచభూతములుగను భూతాదిగుణములుగనున్నవి. ఈలాగు నెంతవివరించినను బోధకుకష్టముగనుండును. ఆత్మను దెలియనందుచేత అనర్థములకును వివాదములకును, సందేహములకును, ప్రశ్నలకును ముఖ్యకారణము.

సృష్టికి మూడువిధములతో సర్వకారణ కార్యములుగ నునవి. ఈమూటినే, త్రిపుటియని, త్రికాలములని, త్రిగుణములని, త్ర్యవస్థలని, త్రిదేహములని, అండపిండ బ్రహ్మాండములని చేతనాచేతనములకును క్షేత్రక్షేత్రజ్ఞునికిని సమన్వయ సంబంధములుగనున్నవి.

మొదటి అపంచీకృతభూతములుగ నున్నవాటిని పంచీకృత పంచీకరణముతో సృష్టికిప్రారంభము. పంచీకృతమేమిధునము. ఈమిధునముతో మరల నన్నియును మిధునీభూతములై మిధునీభావ క్రియాకర్మలతో అంతమువరకునుతప్పక జరుచుగునే యుండును. సృష్టిక్రమమెటులనో లయక్రమమటులనేను. ఒకదానిలోనొకటి ఉపరి భూతాదులలో లీనముకావడముతో ఈరెండు నెడతెగని పరంపరలుగా నుండుట చేత మనమెంత ఆలోచించినను యెడతెగనివిగానే స్వభావగుణానుసారముతో అంతముతోచదు. తోచనికారణముననే అజ్ఞానమనిజెప్పిరి. అజ్ఞానములో నెంత జ్ఞానమును సంపాదించినను అజ్ఞానముతోచేరిన జ్ఞానమేయగును. ఆధ్యాత్మిక జ్ఞానముతో నీయజ్ఞానము నశించునవకాశమగును. ఈ ఆధ్యాత్మిక జ్ఞానము మన భారతభూమిలో సహజముగా అనుభూతమైనందుచేత మనభారతభూమి మహాపుణ్యభూమి. ఇతరులకు ప్రథమములో బోధకావడమే మహాదుస్తరము. మనకుబోధకావడము సహజభావముతో సులభము.

ఎప్పటికిని స్వాభావికముతో సర్వదానున్నదానిలో ప్రత్యేకించి భిన్నముగా సృష్టికానేరదు. దీనికి భిన్నముగా మరొకటేర్పడినగాని సృష్టికవకాశముండదు. భిన్నరూపమునకే ఛాయయని, మాలిన్యమని, అజ్ఞానమని, ప్రకృతియని, మాయయని సృష్టియని, కల్పితమని రెండవదియని నామాంతరములు. రెండవదానితోనే సృష్టికి

అవకాశము. దీనికేభిన్నమనియందురు. భిన్నముచేత అశాశ్వతమనియు భిన్నము లేనిదిసర్వదా యేకరూపముతో నుండుటచేత శాశ్వతమని ఆత్మయని స్వస్వరూపమని సత్యమని జ్ఞానస్వరూపమని మనతత్త్వశాస్త్రములు, వేదములు, నిరూపించినవై మనభరతదేశములో అనాదియముగ ప్రకాశించి సులభబోధకములై సహజములై సర్వసామాన్యములుగ మనకు సర్వమూలముగ నున్నందుచేతనే మనజన్మభూమి సర్వవిధములుగ అన్నిటితోను సర్వోత్కృష్టత జెందినది. మనవేదశాస్త్రపురాణములు సహితము స్వప్రకాశములై సృష్ట్యాదియందును, సృష్టిమధ్యలోను, సృష్ట్యంతమందును సర్వదాప్రకాశ ప్రమాణములై మధ్యలోనే మార్పులులేని సత్యములై సర్వులకు సర్వమూలమయి సర్వవిజ్ఞానావకాశములై శాశ్వతములుగనున్నవి. ఆధ్యాత్మికదృష్టితోను, ప్రకృతిప్రపంచదృష్టితోను ముఖ్యావకాశ మూలాధారములై యేనాటికైన నివే ఆశ్రయములైయున్నవి. మహాప్రళయములోసహితము ప్రళయ శ్రీరుద్రమూర్తి యున్నంతకాలము ప్రళయములో మిగిలియుండి ప్రళయముపసంహారానంతరమందు మరల బయలుదేరి సృష్ట్యారంభమగును. ప్రళయమూర్తి శ్రీరుద్రుడే బొత్తిగాలేనిచో ఆనా డివిలేకపోవునేమోయని తలంచవచ్చును. ప్రళయములో శ్రీరుద్రమూర్తి హస్తగత త్రిగుణరూప త్రిశూలమందు నీభరతభూమి గుణసామ్యముతో కారణరూప బీజప్రాయమయి అణువుగానుండి ప్రళయాంతమందు మరల త్రిగుణరూపములతో కారణ, సూక్ష్మ, స్థూలాదుల ననుసరించి ప్రవృత్తిపరిణామముతో అణువాదిగా మహత్తు బ్రహ్మాండమగుచుండును. బ్రహ్మాండములో మనభరతభూమియే అంత్యభూమి. విరాట్టనపాదము. ఇదేమూలాధారకమలము. శిరస్సే సహస్రము. ఆదికారణభూమి. ఆద్యంతములతో అణురూపమును బొందియుండును. కాబట్టి మనభరతభూమి సర్వకార్యకారణ విశిష్టశేషభూమి. సర్వనిలయభూమి. సర్వాశ్రయభూమి. మహాపవిత్రపుణ్యభూమి. క్రమముగా దీనిమూలముతో సర్వమునకు సర్వులకు సర్వాధార మూలకారణభూమి. ప్రళయములో నిదిబొత్తిగా నశించినచో మరల సృష్టికి నేమాత్రమవకాశమే లేకపోవును. సృష్టికి కారణభూమి యుండేతీరవలెను. కారణనాశనముతో కార్యముండదు. కాబట్టి మనభరతభూమి కారణభూమి. వేదశాస్త్రపురాణములలో ప్రమాణము లనేకములుగలవు. వేదశాస్త్రపురాణములు భరతభూమియును పరస్పర సంబంధములై శాశ్వతములై సత్యధర్మ సాంప్రదాయ సనాతనములై పరంపరానుగత ప్రమాణములైయున్నవి. ప్రళయమూర్తియే ఈశ్వరుడు. ప్రకృతే శ్రీ

రూపముతో సృష్టికి కారణభూమి. ఈ రెంటిని ప్రకాశింపజేసినదే వేదము. నిదే జ్ఞానస్వరూపఆత్మ. ప్రకృతితోనే ప్రళయము. ప్రకృతితోనే సృష్టి. ఇంతటి మహావిమర్శనలు విద్యలు విజ్ఞానమునకు మనవేదమే సర్వమూలము, సర్వులకు నిదే ప్రారంభములో ఆధారము. వేదమే లేనిచో నీజడప్రకృతితో నేమియును బొత్తిగా దెలియజాలనివారలమే అగుచుంటిమి. వేదములు స్వతఃప్రమాణములు. సృష్టిలో చేరినవిగావు. శాశ్వతప్రకాశములు. వేదముల ననుసరించే శాస్త్రపురాణాదు లుత్పత్తిగాబోధకములైనవి. ఇదియొకవిధముగా సృష్టిక్రమమునకు వివరకారణము.

—o—

సృష్టతోగల మార్పుల వివరము.

సృష్టియనుటచేతనే కాలగుణభూత పరిణామవికారాదులతో సర్వవిధములుగ మార్పులుండితీరును. కాబట్టి ప్రతివస్తువునకును పదార్థమునకును స్థిర చరాదులకును నిరంతరము క్రమముగ ఆద్యంతములందు ఆవరణములతో అనంతానంతావకాశములతో ప్రకృతి వికృతులతో నున్నదున్నట్టుగా నుండక సర్వదా మార్పుజెందుచుండును. ఇదిసహజము. మనమింతవరకు రాగలిగినందుకును మరల మనతో ముందెంతవరకు నీలాగున పరస్పరకార్య కారణాదులతో పోగలుగుచున్నదో తెలియరానిదిగనున్నది. ఇటులనీబ్రహ్మాండగోళముగూడ ఆదినుండి నింతవర కనేకపరిణామవికారాది ప్రళయమార్పులతో వచ్చినదేయని తెలియవలెను. అందుచేత కాలభేదములతో రూపుమార్పులతో భేదములుగ పురాణసృష్టికిని నిప్పటికిని ముందు కాలమునకును విపరీతాంశ రూపనామక్రియాభేదములతో ప్రళయమువఱకును భేదములుగ నగుచునేయుండును ఇదిప్రకృతితోగల సృష్టివిచిత్రసహజము. వీటికి సహకారము భ్రమణతోను భ్రాంతితోను మరొక కారణము.

భూమి నీరుగామార్పుజెందవచ్చును. నీరు తేజస్సుగా మార్పుజెందవచ్చును. తేజస్సువాయువుగా మార్పుజెందవచ్చును. వాయువుఆకాశముగా మార్పుజెందవచ్చును. ఆకాశము ఆత్మగాకావచ్చును. మరలక్రమముగ నన్నియునుమార్పులతో ప్రారంభముగావచ్చును. ఇట్టిమార్పులతో నిరంతరమగుచున్నదానికి మనవేద

పురాణాదులలో చెప్పబడినవాటికిని నేటివర్తమానకాలమునకును ముందురాబోవు కాలమునకును క్రమముగా భిన్నరూప పరిణామాదులతో సహజమార్పులతో నగుచున్న బ్రహ్మాండములోని లోకాదులను గుఱించి పరిశీలించి విమర్శించినచో నేలాగున సర్వమునకు సమన్వయము కుదురును. రాజ్యములమార్పులతో అల్పకాలములోనే సర్వమును మనముచూడగ ననేకమార్పులుగ మారుచున్నవి. యుగములభేదములతో గలమార్పులను తెలియుట చాలదుర్లభము. అవగాహనముగనుండును ముందురాబోవుకాలమువారలకు మనవి వారలకు భేదములుగనే నుండును భూమిద్వీపములుగ మారవచ్చును. సముద్రములుగను మారవచ్చును. ఇటులనే సముద్రము భూమిగ మార్పుజెందవచ్చును. జలమునకును, భూమికిని పరస్పరసంబంధ సంయోగముతో మార్పులు సహజములు. ఇదియునుగాక చిన్నప్రళయములాదిగ మహాప్రళయములవఱకు గలుగుచుండుటచేత ప్రళయములతో మరలమార్పులు రూపనామాదులకు వికారములుగ మార్పులు గలుగవచ్చును. ఊహింపరానివి మూలప్రకృతికే మార్పులుగగలగుణాదులతో నున్నందుచేత ప్రకృతిసంభవములన్నింటికిని పరిణామవికారాది మార్పులు సహజములు.

అందుచేతనే వేదపురాణాదిశాస్త్రములు పరిణామ, భ్రమణ, భ్రాంతి, ప్రళయాదులు, సృష్ట్యాది వికారగుణములున్నవని మొదటనే వివరించిరి. దీనికే జగన్మిథ్యయనిరిగాని బొత్తిగాలేదని యర్థముకాదు. ఉన్నంతవరకేసత్యముగాని శాశ్వతసత్యముగాదనిరి. ప్రకృతినిఆశ్రయించియున్నదేగాని స్వయముగా నెంతమాత్రములేదు. ప్రకృతితోప్రపంచము. ప్రకృతిగుణాదులే ప్రపంచమునకుండును. సిద్ధాంతము సత్యమెప్పటికిని ఒక్కటేను. అసత్యమనేకములు. ఇట్టిసిద్ధాంతములు దెలిసియును మమతతోగల మనస్సుతోను మతముతోను మనమున్నంతకాలము మన అనంతరమున్నవారలకును పరస్పరభిన్నతా జనిత దోషముతో భిన్నవాదములు తప్పవు. సత్యముదెలిసినను వాదములు సహజములుగ మరెవ్వరితోనైనను గలుగుచుండవచ్చును. ఏతుదకైనను ఆద్యంతములొక్కటేను. అవే మనమహర్షుల సిద్ధాంతములు. అవే వేదశాస్త్రపురాణావసారములు. ఇందుకుదాహరణము. ఒకస్వప్నములోనున్న వానినిజూచి జాగ్రదవస్థలోనున్నవాడు స్వప్నగతావస్థుని ఏమి కలువరించుచున్నావని హెచ్చరించి స్వప్నసత్యమని అపుడుదెలసియు మరలతాను స్వప్నావస్థాగతుడుకాగా నిదివరకు స్వప్నావస్థయొక్క అసత్యమునుదెలిసియు మరల తాను ఆస్వప్నభ్రాంతినే సహజముగ జెంది కలువరించినట్లుగనే నీఅసత్యభ్రాంతి

సర్వులకును క్రమముగ నావరించి సత్యజ్ఞానమును తెలుసుకొనునంతవరకు భ్రమింపజేయుచుండును.

సృష్టితోగలమార్పులు సహజముగ సంపూర్ణఅద్వితీయ స్వప్రకాశ ఆత్మలో మరొకప్రకాశముగలుగదు. ఇట్టిస్వప్రకాశములో మఱొక ప్రకాశమునకు అవకాశముగలుగవలెననినచో నది భేదముగను, ప్రకాశహీనముగను మరొకదానితో కల్పితముగ నుండినగాని గనుబడదు. ఈమధ్యలో కల్పితభేదముతోగలిగినదే తమస్సు. మాయ, అజ్ఞానము మనస్సు మూలప్రకృతియని నామాంతరములు. ఈలాగున నొకఆవరణము రెండవదిగానేర్పడి మరల అందులో మొదటిస్వప్రకాశ ఆత్మతేజస్సుభిన్నముతో మాలిన్యముతో మిశ్రితతేజస్సుగా ప్రతీతిగానగును. మొదటిస్వప్రకాశతేజస్సే లేకున్న సర్వము శుద్ధమాలిన్యముగ నొకేవిధముగ భిన్నస్వరూపములే బొత్తిగ లేకుండ సమానముగనేయుండునుగాని మధ్యలో తేజస్సునకవకాశముండదు. మొదటిది స్వప్రకాశతేజస్సు సత్యముగను మరల కల్పితముతో భిన్నప్రకాశ మిశ్రితతేజోరూపాదులుగ మార్పులతో క్రమముగ సృష్టిమార్పులగుచుండును. కల్పితములో నేదియున్నుండక మరల స్వస్వరూప ఆత్మనిలుచును. ఇందుకు ప్రకృతము మనమురోజు చూచుచున్న సినీమాదృష్టాంతరమే చాలును. సినీమాప్రారంభము స్వప్రకాశ తేజస్సులో మధ్యలోతమస్సు ఆవరించినగాని చిత్రములకవకాశముగలుగవు. మొదటితేజస్సహకారమే లేక తమస్సుతోనే ప్రారంభించదలచినచో భిన్నమే లేక శుద్ధతమస్సే అద్వితీయముగనేనుండును. సినీమా అనంతరము మరల స్వప్రకాశతేజస్సే మిగులును. ఆద్యంతములందు స్వరూప స్వప్రకాశ తేజస్సుసత్యముగనున్నది. మనము తమస్సులోగల ప్రకాశమునేజూచి యంతకంటె ప్రకాశమే లేదని మూలమును దెలియక భ్రమపడుచున్నాము. ఇది స్వస్వరూప ఆత్మప్రకాశ మెంతమాత్రమును గాదనిస్పష్టము.

మరొకదృష్టాంతమునుజూడుడు. ఒకజననిలో మరల సృష్టికావలెననినచో మరల ఆజననిగర్భములో మధ్యలో ఆవరణముగా మాయయొక్కటేమియును లేనిది మధ్యకాలములో కల్పితమై అందులో మరల మధ్యేకల్పితముగ తత్స్వరూపసృష్టి తదంతగా నీలాగున సృష్టిగామార్పులతోనగుచు తుదకు బాహ్యముతో నేమియును లేనిదిగనగును. ఉభయత్ర మాయ. మాయలేనిదేసృష్టి. మార్పులుగలుగవు. మొదటితండ్రినుండి, తల్లిగర్భముతో పరంపరలుగా మార్పులతో గలుగుచున్నవి. ఈలాగున ప్రళయమువఱకును మధ్యేకల్పితావరణములతో కల్పితరూపాదులుగ

నగుచుండును. ప్రకృతియొక్క విచిత్రచిత్రమును కనిపెట్టుట దురవగాహకమును, అనంతభేదములు ప్రకృతికిసహజము. భ్రాంతియే సర్వకారణము. అభిమాన వ్యామోహితము సత్యమునకు బాధాకరము. ప్రకృతిప్రబలించి విస్తరించి నంత ప్రళయ ప్రమాదములు సమీపించుటతప్పదు. ఆధ్యాత్మజ్ఞానమువిస్తరించి ధృఢపడినకొలది ప్రకృతివిస్తారము ప్రబలముకానేరదు. ఈసంజ్ఞచే యుగాదుల రూపములుగనున్నదని తెలియవలెను.

—♦—

సైన్సుకును తత్త్వమునకునుగల సంబంధవివరము.

ఈవిషయ మతిసూక్ష్మముతో విమర్శింపదలచితిని. ప్రకృతకాలానుసార మీవిషయమును కొంతవిమర్శించడముతో ప్రయోజనము ప్రమేయముకూడనున్నది.

సైన్సుకును తత్త్వమునకును కొంతవరకు భేదములులేవు. రెండును ఉత్పత్తినే గోరుచున్నవి. అనుభవమును ఆసించుచున్నవి. ఈ రెంటికిగల విధానములు నొకటి ఊర్ధ్వగతిమార్గముగను తుదకు సర్వములీనముతో శాశ్వతమగు స్వస్వరూపముతో అంతమొంది తుదకు ఆనందముతో ఏవిధములైన క్రియలు, కార్యములు, అన్యవస్తువులు లేకపోవడము తూష్ణీంభావమేను. ఇది తత్త్వవిధానము. సైన్సుకు బాహ్యవిధాన పరికరాదు లావశ్యకములు. ప్రారంభములో కొంతవరకు రెంటికిని త్రిపుటిసంబంధముమాత్రమున్నది. తత్త్వత్రిపుటికి చూపుచూడబడునది చూచువాడుముఖ్యము. ఈలాగున ప్రారంభముతో తనఅంతరములో ప్రారంభించి తుదకు బ్రహ్మాండముతోను అతీతుడై ఆవలపరాపరముతో సర్వాతీతుడగును. అంత వరకు ఆవరణసంబంధములతో బంధములుగానుండును. ఇవిఒకదానిలోనొకటిగా లీనముతో తుదకు నివారణములగును.

సైన్సువిధానమునకును త్రిపుటియున్నది. రెండుపదార్థములు చేయువాడు చేరి త్రిపుటియగును. సైన్సు సృష్టిలోనుండి మరల బాహ్యములో అనంతసృష్టిగా చేయడమేను. ఈలాగున అంతములేకుండా ప్రళయమువరకును చర్విత చర్వణముగా చేయుచుండుటే సైన్సువిధానము. ఇదిస్థూలవిధానము; మొడతెగనివిధానముతో అనంతనామరూప వికారాదుల కాస్పదమగునది. తుదకిది ప్రళయముతో నేఅంతము.

ఇదేఫలితము. ఇదిప్రారంభములో అభిమానప్రేమలుగాగలిగి అంతములో దుఃఖమునుగలిగించును. ఏనాటికైనను శాశ్వతము సుఖానందములు గాజాలవు. వస్తువులు నిస్సారమయినను విడువజాలనివి. చేయువారలకేదోయొకవస్తుగుణ సారరూపములుగనె తోచుచుండును. ఇదిఅధోదృష్టి. ఆవరణపరంపరలుగ కాగలమార్గము. జడపదార్థములతో సంబంధవిధానమేగాని చైతన్యసంబంధ మెంత మాత్రమునుగానేరదు. స్థూలమార్గము మలమార్గము.

ఈసైన్సు భూతకాలములోజేసినవి వర్తమానకాలములవారికి భిన్నములుగను పురాతనములుగను మరలమార్పులతో భవిష్యత్కాలములవారికి భేదములుగను స్థిరములులేని భ్రమలతో సర్వదా చేయుచుండువారలేయగుచుందురు. నిలుకడ లేనివిధానమార్గము. తృప్తిలేనిమార్గము. నశింపుమార్గము. తుదకు సర్వనాశన మగును. ఇది స్వతంత్రముగా నిది. అన్యతంత్రము. తత్త్వము స్వతంత్రము. సైన్సు ఆవరణ విధానములతో అనంతావరణములతో ప్రత్యేకములుగా గలుగును. రెంటికిని జ్ఞానముప్రధానము. సైన్సుకు పదార్థప్రకృతికి విజ్ఞానముప్రధానము. తత్త్వమునకు అధ్యాత్మవిజ్ఞానము స్వస్వరూపప్రధానము. ఆత్మసంపూర్ణు డగుటచేతనే నిత్యుడు సర్వవస్తుగతుడగుటకు ముఖ్యావకాశకారణము. అనంతావరణములతో తుదకు అత్యంత సూక్ష్మముగా ఆవరణమగుటచేత అందులో అతిసూక్ష్మదశగాగల అణుత్వముగా ఆత్మఅగుటకు ముఖ్యకారణము. మహదావరణముతో అధ్యాత్మిక విద్యతో మహత్తుగా కాగలిగి తుదకు నిరావరణముతో సంపూర్ణుడుగానగును. ఈ రెండువిధానములకివే భేదములు.

సైన్సుకు కర్తృత్వభోక్తృత్వప్రధాన విధానము. అధ్యాత్మవిద్యకేదియును లేదు. భిన్నముతోనే దుఃఖము. అభిన్నముతో ఆనందము. అమృతము. జ్ఞానముతో సర్వసంబంధముగా ఆత్మయున్నది. అజ్ఞానముతో పరస్పరభేదముగా ప్రకృతి యున్నది. ఏదిప్రతివస్తువునందును ఉన్నదియని అనుచున్నామో అదిఆత్మస్వరూపమేను. అందుచేత మనమెంత ఉత్పత్తిగాచేసినను యెడతెగని సారముతో అన్నిటి యందుండును. ఇందుకు నిత్యసత్యత్వము లేకారణము. ఇదిసంపూర్ణముగాతెలిసిన వారలే మనమహర్షులు. సైన్సుతో నెప్పటికైనను ప్రమాదము దుఃఖమనే తెలిసి దీనినిదూరముజేసి అధ్యాత్మవిద్యనే యధికముగా సాధనపరులై సుఖించి ఆనంద మూర్తులైరి. అమృతస్వరూపులైరి.

ప్రకృతకాలానుసారముగ సైన్సువిధానముతో ఆత్మతత్త్వమునకు వ్యత్యాస

ప్రమాణములకును చాలసహాకారములుగ నున్నందుచేత చాలసంతోషసహాకా
ముగనున్నది. ఈసైన్సువిద్యాపండితుల మహోపకారముతో అధ్యాత్మికవిద్య
నిలుచుటకును వ్యాప్తికిని ప్రకృతకాలమునందు చాలసహాకారమొనర్చినదాయెను
సృష్టియంతయు సైన్సునను సరించినదేను. ఈ రెంటికిని భేదమే లేదు. మనవిజ్ఞా
మును కేవలము ప్రకృతిక్షేత్రరూప జడపదార్థవస్తువిజ్ఞానమునందే సర్వదానిమగ్ను
లగుటకంటె చైతన్యమునందు ఉపయోగించి సాధించులే ఉత్తమముక్తిమార్గము
ఎక్కువవివరింపజాలము. సర్వదాఅవస్థలుపడుట కష్టతరమార్గమగుటచేత అధ్యాత్మ
తత్త్వము ననుసరించుటఉత్తమము.

—o—

పురాణముల వివరము.

వరుస సంఖ్య.	పురాణములు	శ్లోకసంఖ్య	ముఖ్యఫలవివరములు ఫలప్రాప్తి.
౧	బ్రహ్మపురాణము	౧౦,౦౦౦	జలధేనువును వైశాఖపూర్ణిమయందు దానమిచ్చిన బ్రహ్మలోకప్రాప్తి.
౨	పద్మపురాణము.	౫౫,౦౦౦	సువర్ణలేఖినిని జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమియందు దానమిచ్చిన అశ్వమేధఫలసంప్రాప్తి.
3	వైష్ణవము.	౨3,౦౦౦	ఘృతధేనువును ఆషాఢశుద్ధ ౧౫లు నాడు దానమిచ్చిన విష్ణులోకప్రాప్తి.
౪	శైవము. ఇదే వాయవీయము	౧౨,౦౦౦	గుడధేనువును. శ్రావణశుద్ధ పౌర్ణమియందు దానమిచ్చిన శివలోకప్రాప్తి.
౫	భాగవతము.	౧౮,౦౦౦	బంగారుసింహమును భాద్రపద శుద్ధపౌర్ణమియందు దానమిచ్చిన పరమపదప్రాప్తి.
౬	నారదీయము.	౨౫,౦౦౦	ప్రత్యక్షధేనువును ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమియందు దానమిచ్చిన ఇష్టలోకప్రాప్తి.
౭	మార్కండేయము	౯,౦౦౦	స్వర్ణగజమును కార్తీక శుద్ధపౌర్ణమియందు దానమిచ్చిన పౌండరీకయజ్ఞఫలప్రాప్తి.

వరుస సంఖ్య.	పురాణములు	శ్లోకసంఖ్య.	ముఖ్యఫలవివరములు ఫలప్రాప్తి.
౮	ఆగ్నేయము.	౧౬,౦౦౦	స్వర్ణపద్మసహితములగు రెండుతిలధేనువులను మార్గశిర శుద్ధపౌర్ణమియందు దానమిచ్చిన సర్వక్రతుఫలప్రాప్తి.
౯	భవిష్యత్పురాణము	౧౪,౫౦౦	గుడధేనువును పుష్యశుద్ధపౌర్ణమిరోజున దానమిచ్చిన అగ్నిష్టోమయాగ ఫలప్రాప్తి.
౧౦	బ్రహ్మకైవర్తము	౧౮,౦౦౦	గృహదానము మాఘశుద్ధపౌర్ణమిరోజున దానమిచ్చిన బ్రహ్మలోకప్రాప్తి.
౧౧	లైంగపురాణము.	౧౧,౦౦౦	తిలధేనువును ఫాల్గుణ శుద్ధపౌర్ణమిరోజున దానమిచ్చిన శివలోకఫలప్రాప్తి.
౧౨	వరాహపురాణము	౨౪,౦౦౦	బంగారుగరుత్మంతుని, తిలధేనువును చైత్రశుద్ధపౌర్ణమియందు దానమిచ్చిన విష్ణులోకఫలప్రాప్తి.
౧౩	స్కాందపురాణము	౧,౦౧,౦౦౦	బంగారుత్రిశూలమును దానమిచ్చిన శివలోకఫలప్రాప్తి.
౧౪	వామనపురాణము	౧౪,౦౦౦	విషువత్పుణ్యకాలమున ఏదియైనను దానమిచ్చిన శ్రీవిష్ణులోకప్రాప్తి.
౧౫	కూర్మపురాణము	౬,౦౦౦	ఉత్తరాయణపర్వ పుణ్యకాలమున బంగారుతాబేలును దానమిచ్చిన గోసహస్రదానఫలప్రాప్తి.
౧౬	మత్స్యపురాణము	౧౪,౦౦౦	ఉగాదిరోజున గోదానమిచ్చిన సకలపృథివీదానమొసగిన ఫలప్రాప్తి.
౧౭	గరుడపురాణము	౧౯,౦౦౦	బంగారుహంసను దానమిచ్చిన శ్రీశివలోకప్రాప్తి.
౧౮	బ్రహ్మాండపురాణం	౧౨,౨౦౦	సువర్ణసహితముగ కంబళమును వ్యతీపాతాదులందు దానమిచ్చిన సహస్రరాజసూయఫలప్రాప్తి.
		౪,౦౧,౭౦౦	

—♦ శ్రీస్కాందపురాణవివరము - సంహితలారు, ఖండములారు. ♦—

సంహితల వివరము.

౧ సనత్కుమార సంహిత	పంచపంచాశత్సాహస్రిక	శ్లోకములు	౫౫౦౦౦
౨ సూత సంహిత	షట్సాహస్రిక	,,	౬౦౦౦
౩ శాంకర సంహిత	త్రిసాహస్రిక	,,	౩౦౦౦
౪ వైష్ణవ సంహిత	పంచసాహస్రిక	,,	౫౦౦౦
౫ బ్రాహ్మ సంహిత	త్రిసాహస్రిక	,,	౩౦౦౦
౬ సౌర సంహిత	ఏకసాహస్రిక	,,	౧౦౦౦

వీటిలోగల ఆరు ఖండముల వివరము.

౧ పంచనాగర ఖండము
౨ కమలాలయ ఖండము
౩ రేవా ఖండము
౪ ఏకవీర ఖండము
౫ మైలార ఖండము
౬ గోదావరీ ఖండము

ఇవిఆదిగాగల పంచాశత్ఖం (౫౦) డములున్నవి.

—♦ ఉపపురాణముల వివరము. ♦—

౧ సనత్కుమారపురాణము
౨ నరసింహపురాణము
౩ నందికేశ్వరపురాణము
౪ శివధర్మపురాణము
౫ దూర్వాసపురాణము
౬ నారదీయపురాణము
౭ కపిలపురాణము
౮ ఉశనశపురాణము
౯ బ్రహ్మాండపురాణము
౧౦ వరుణపురాణము
౧౧ కాళీపురాణము
౧౨ వాసిష్ఠపురాణము
౧౩ లైంగపురాణము
౧౪ సాంబపురాణము
౧౫ సౌరపురాణము
౧౬ పారాశరపురాణము
౧౭ మారీచపురాణము
౧౮ గంగాఖ్యపురాణము

అన్నిపురాణములలోచేరి ఒకలక్ష శ్లోకములు.

వేదశాస్త్రపురాణములకు ముఖ్యప్రయోజనము.

వేదశాస్త్రపురాణములకు ప్రయోజనము ఈ సర్వస్వరూపమంతయు మొదటనేమియును లేని జ్ఞానస్వరూపముతో నుండి క్రమముగా ప్రకృతి గుణభేద విస్తారముతో కారణమూదిగ సూక్ష్మ స్థూలములుగా అగుపడుచున్నదాయెను. వీటి బోధనారూపమార్గములే వేదశాస్త్రపురాణాదులు. వీటిసహాకారముతో తెలుసు కొనుటయును సాధించుటకును, అనుభవించుట కనుకూల మూలకారణములుగ విద్యలుగను వాఙ్మయస్వరూపముగ ఆధారములైయున్నవి. మొదటికారణస్వరూ పముగు జ్ఞానములో నన్నియు జ్ఞానస్వరూపములతో సమష్టిగ లీనములుగానున్నవి. అట్టివాటిని బోధించినవే వేదములు. వేదములనగా కేవల జ్ఞానస్వరూపాత్మక బోధనారూపములతో స్వయముద్భవములగుట అనాదిగనున్నవి. జ్ఞానమెట్లు స్వస్వ రూపమో వేదములట్లనే స్వస్వరూపములేను. కల్పించినవికావు. సృష్టిక్రమముతో సర్వమేవిధముగా కారణసూక్ష్మస్థూలాది నామరూప పరస్పర భిన్నములుగా గుణ భేదములతోగలిగిన విధానమువలె వీటివిమర్శనార్థము ఆయాభేదరూప నామా దులుగ విస్తరించెను.

ఈసర్వప్రపంచమునంతయును జ్ఞానస్వరూపముగ తెలియుటకు వేదముల తోనే తెలియవలెను. ఇతరాదులతో దెలుసుకొనలేము. అందుచేత వేదములు. వేదశాస్త్రపురాణములకు ముఖ్యప్రయోజనము. అతిప్రశస్తములై మూలవిద్యగా జ్ఞానస్వరూప బోధాత్మకముగా కేవల సత్వగుణ ప్రధానములుగ మొదటివిద్యగా నున్నవి. వేదములోలేనివి మరేమిటియందుగాని బొత్తిగానుండనేరవు. ఇందులో నుండియే క్రమగతముగా స్థూలమువఱకు రాగలిగినవి. సర్వమునకు మూలము జ్ఞానము. జ్ఞానమే వేదము.

రెండవరూపము శాస్త్రములు. ఇవిసూక్ష్మస్వరూప నామాదులతో వాఙ్మయరూపములుగా వైఖరిగా బోధనాత్మకములుగా వేదములనుండి తదనుసార ముగ నేర్పడినవి. ఇవేస్మృతులుగా సృష్ట్యాదిలో సత్వగుణప్రధాన బ్రహ్మ మానసపుత్రులు వివరించిరి. మానసపుత్రులనగా మన్వాదులు. మహర్షులు సాత్త్విక మనస్సుతో లోకోపకారార్థములుగ స్మృతితో అనగా తమ అంతర్వాణితో జ్ఞాన స్ఫురణతో దివ్యదృక్పథములో నగుపడినవాటినివ్రాసిరి. ఇవేశాస్త్రములు. శాసనతో

శాస్త్రములు. ఇవి తత్త్వస్వరూపములో సూక్ష్మరూపనామక్రియాదులుగా బోధనారూపములుగను వాఙ్మయములుగనున్నవి.

మూడవస్వరూపములు పురాణాదులు. ప్రపంచము స్థూలాకారముగ పరిణామముతో జెందినందుచేత వీటివిజ్ఞానమునకై పురాణరూపములుగ స్థూలముతో రూపనామ గుణకర్మల భేదములుగా ననుసరించి స్థూలరూపాత్మక వ్యవహారములకు సమన్వయముగ యితిహాసాదులుగ బోధనాత్మకములైయున్నవి. మనము మొదట ఆత్మస్వస్వరూప జ్ఞానరూపముతో నున్నవారలము కడపటి కేవిధముగ నీస్థూలరూప నామాదివ్యవహారములను బొందితిమో నటులనే మనకు సహాకారములుగ విజ్ఞానములుగ త్రివిధగుణ భేదములతో భోదనాత్మకములుగా స్వస్వరూపకారణములుగా నున్నవని స్పష్టముగా దెలియవలెను. పురాణములందలి విషయ విజ్ఞానాదులు కల్పితములుగావు. వీటికి వేదములే మూలములు. వేదశాస్త్రపురాణములు త్రిగుణ భేదములను దెలిపినవి. వేదములలో త్రిగుణభాగములనుదెలిపినది వేఱు. కేవల జ్ఞానస్వరూపములను బోధించిన భాగము వేఱు. ఇవే ఉపనిషత్తులు జ్ఞానస్వరూప బోధకములు. గుణాతీతములు.

సృష్టిప్రపంచము ననుసరించి లోకవిజ్ఞానమునకై పరాపశ్యంతి మధ్యమవైఖరీ రూపకములుగ శ్రీభగవదనుగ్రహముతో వేదశాస్త్రపురాణములుగ బోధనారూపములుగ జగదుపకారములుగనున్నవి. విస్పష్టముగ దెలియవలెను. మందాధికారులకు పురాణములుగను సూక్ష్మాధికారులకు తత్త్వశాస్త్రములుగను జ్ఞానస్వరూపులకు వేదములుగను బోధనాత్మకములుగ నున్నవి. అన్యభావముతో ఉదాసీనులుగాక స్వస్వరూప సోపానయోగములని దలంచవలెను. ఈసృష్టిబ్రహ్మాండములో నన్నియును జేరినవేగాని ప్రత్యేకించి వేరుగానేమియును లేవు.

యజ్ఞములు యజ్ఞఫలములు త్రివిధములు.

యజ్ఞములనుగుఱించి ఇదివరకే ప్రథమభాగములో వివరించియున్నందుచేత నిచ్చట మరలవిమర్శింపలేదు. యజ్ఞములు త్రివిధములు. యజ్ఞఫలములు త్రివిధములు. త్రిగుణములనాశ్రయించి కార్యక్రమాదులు ఫలములుండును. సాత్విక

నిష్కామముతో జేసిన యజ్ఞమునకుఫలము సోమపానమనిన సామాన్యముగాదు. ఇది పునరావృత్తి లేని అమృతత్వము. తమనిష్కామ సాత్త్విక ఆత్మయజ్ఞముతో తనయందే సోమోత్పత్తిగానగును. అట్టిస్వాతంత్ర్యస్వరూప ఆనందరససానమే సోమపానము గాని సామాన్యముగ స్వర్గలోకములో లభించునట్టి చంద్రికళామృతపానముగాదు ఇదికృతకము. అది అకృతకము. ఈసోమపానార్హులు, ఊర్ధ్వరేతస్కులు. బ్రహ్మనిష్ఠులు, జితేంద్రియులు, త్యాగులు బ్రహ్మమానసపుత్రులు మొదలుగాగల వారలుండు మహర్లోకాదిగాగల సత్యలోకమువఱకు గల లోకాదులు యీలోకవాసులకే నీసోమపానము లభించును. ధృవమండలమును సూర్యమండలమును ఛేదించి వెళ్లినవారల కీ సోమపానము ప్రాప్తించును. వీరలగుణాతిశయములు వివరములు నీలోకాదుల విమర్శనలో చూడతగును. ఇది ఏకమహాత్మపశుయజ్ఞము. సర్వము తానే అన్యపస్తువులేదు. దీనినే ఆత్మయజ్ఞమనికూడ నందురు. వీరలు నిమిత్త కారణ శరీరములతో ఆభాసగా శేషించియుందురు.

రెండవది రజోగుణసంబంధము. దేవతలనాహ్వానించి ఆహుతులివ్వడము. దీనికి అన్యపరికరాదులతోను అన్యపశువుతో ప్రధానముగాజేయు యజ్ఞము. ఇది కామనాయజ్ఞము. దీనికిలోకము ధృవమండలము క్రిందుగాగల స్వర్గలోకము. కృతకము. ఆత్మసంబంధమేమియునులేక కేవల తేజోలోక తేజోభూత తేజశ్శరీరసంబంధము సావధికము. కాలపరిమితితోనుండునది. వీరలకు మిధునసంబంధముతో సర్వవ్యవహారాదులన్నియునుండును. ఈయజ్ఞమునకు దేవతలు ప్రధానులధిదేవతలు. మనభూలోకములోజేసిన యజ్ఞానంతరము మరొకదేహముతో కొంత దీర్ఘకాలపరిమితితో జేరిన రజోగుణయజ్ఞ ఫలసంబంధలోకము. వీరలకు అమృతపానము చంద్రకళలేను. ఇదిగుణభేదముతో సోమపానమునకు బదులుగా లోకానుసారము రజోగుణముతో చంద్రిస్వరూప అమృతోత్పత్తిగా ఆదిత్యునితో సంబంధముగానున్నది. ఇది కృతకము. పరాధీనము. కాలము ననుసరించి అపుడపుడు పాన మనేకపర్యాయములు కాలపరిమితివఱకు జేయుచుండవలెను. సోమాపాన మిటువంటిదికాదు. ఇది స్వస్వరూప ఆత్మసంబంధ ధృవాంశ. సోమధృవకళయని తెలియవలెను. అన్నియును వేదవిహితయజ్ఞములేను. మనముగాని మనపితరులుగాని యేవిధ గుణప్రధానముతో జేసిన వారల కాలోకప్రాప్తితో సోమపానముగూడ భేదరూపములతో అంశాంశములుగ లభించును. ఈపితరుల భేదములను వారిస్థానములను గణములను ధృవాదూర్ధ్వములో జితేంద్రియులుగాన యజ్వలను ధృవమునకు క్రిందిలోకాదులలో

గల వారలను పితృసంబంధవిషయములో విమర్శించియున్నాను. ఇదివఱకు ప్రథమ భాగములో బ్రహ్మయజ్ఞ విషయములోను చాలవివరించినాను. పితృగణభేదము లనేకవిధములుగనున్నవి. ఈదృష్టాంతముచేత సోమపానము చంద్రుని నిత్యకళాంశ అమృతపానము. ఈ భేదములకు ప్రమాణములగుచున్నవగును. యజ్ఞములనేకము లైనను గుణములతోమాత్రము త్రివిధములుగనే ఫలవంతములుగ నున్నవి. ఈ యజ్ఞములు దేవీపరముతో శ్రీవిద్యాసంబంధములుగను ప్రధానాధిదేవతలు స్త్రీ పర్యాయములుగను నివియు త్రివిధగుణభేదములతోనున్నవి. వేదయజ్ఞములు త్రిగుణ భేదములతోను, జ్ఞానయజ్ఞములు త్రివిధగుణభేదములతోను, భక్తియజ్ఞములు నీవిధ ముగనేయుండును. యజ్ఞస్వరూపమును గుణభేదములను కర్మభక్తి జ్ఞానభేదములను మార్గములను గమ్యములను కనిపెట్టలేక భేదములను కల్పించి పరస్పరకక్ష్యల వివా దములతో మూలమునుదెలియక ఆలోచించక నిందితులగుచున్నాము. ఈవిషయ ములో శ్రీశంకరాదులు చాలవిమర్శనలతో కొన్నిసిద్ధాంతములనువ్రాసిరి. ఋషు లనేకసూత్రములనువ్రాసిరి. వీటినన్నిటి ననుసరించి గీతలోను విపులముగనున్నవి. ఏవిధముతోనైనను యజ్ఞముమాత్రము ప్రధానకర్తవ్యము. ఆచరితము. గుణము లను గ్రహించినచో నన్నియు విశదమగును. ఈ యజ్ఞస్వరూపము శ్రీవిష్ణుసహస్ర నామస్తోత్రములో అంతమందు విపులవిమర్శనతోనున్నది. యజ్ఞము సర్వసాధన సర్వస్వరూపము. దీనిఅర్థమును మూలమునుదెలిసి ధన్యుడవుగమ్ము. వివాద మేల. ఈలాటి సర్వవిధయజ్ఞములకన్నిటికి మనభరతభూమి నిలయము. ఈలోక ములో నేవిధగుణకర్మలతో నాచరించిన నాయావిధలోకాదులను నీదేహపాతానం తరము తప్పక బొందుదుము. పరస్పరభావనాయోగ ప్రధానములు. యజ్ఞము శాశ్వతధర్మము. రజోగుణప్రవృత్తియజ్ఞముతో నీవిధముగ సోమపానము లభించును.

మూడవది తమోగుణయజ్ఞము. ఇది కేవల హింసాత్మకము. కామాది సర్వగుణప్రధానము. దీనిఫలమీలోకములో నీదేహముతోనే యనుభవింపవచ్చును. ఈ తమోగుణయజ్ఞములో సత్త్వసంబంధమున్నచో నదికొంతవఱకైనను దేవతలచే యితరులకును సుఖమార్గహేతువుగానగును. లేక కేవలస్వప్రయోజనముగా అహం భావనతో జేసినచో తుదకువృష్టికిని సంబంధములేపడగును. అటులలేక నీతమో లోకములో వేదవిహితమార్గముతో కామ్యేష్టిగాజేసినచో నీలోకసంబంధ సోమ పానము ఓషధీరూప రసముతో నీ దేహమునకు అమృతత్వముగా జీవించుటకు పర్జన్య

స్వరూపముతో చంద్రునియందు అమృతకళాంశము తమోగుణముతో రూపాంతరముగ వ్రీహ్యాదిధాన్యాదులందుగల అమృతస్వరూపఫలముతో నీస్థూలలోకములో స్థూలదేహముతోనైనను యజ్ఞరూప సోమఫలపానము తప్పకలభించును. గుణభేదములతో రూపాంతరభేదములతో లోకభేదములతో దేహభేదములతో సుఖభేదములతో కాలభేదములతో యజ్ఞఫలరూప సోమపానమును తప్పకబొందుదుము. యజ్ఞము సర్వదా ఫలస్వరూపము. ఫలప్రదము. ఫలితాంశము. గీతావాక్యానుసారముగ యజ్ఞశిష్టాశనముతో సర్వకిల్బిషములు నాశనమైపోవుచుండగా యజ్ఞముచేసినవారి ఫలమెంత యతిశయమో యోచింపవలెను. యజ్ఞస్వరూపుడే దైవమైనచో మనమెంత యతిశయమో దానినిగుర్తెరుగవలయును. సోమస్వరూపము మూడువిధములుగ నున్నది. కేవలబ్రహ్మలోకాదులలో ధృవమైనఆత్మసంబంధ సోమకళాంశ స్వరూపముగనున్నది. స్వర్గలోకములో ఆత్మచైతన్యాంశ ప్రతిబింబిత ఆదిత్యసంబంధ కల్పితచంద్రరూపముతో సోమాంశముగనున్నది మనలోకములో ఆదిత్యాంశసంబంధ చైతన్య అగ్నిసంబంధ కల్పితాంశ వ్రీహ్యాదిగా ఫలరసాంశగా సోమాంశముగ నున్నది. క్రమముగ కల్పితములతో గుణాములననుసరించి అధోముఖముతో సామాన్యాంశముగ నున్నది. ఇదితెలిసి యేదిముఖ్యాంశమో దానినాలోచించి యజ్ఞముజేయుట యుత్తమము. ధర్మములును, దానములును, తపోయోగాదులును, ఉపాసనాదులును, అర్చనాదులును, పరోపకారములును, సర్వకార్యక్రియా కర్మలన్నియును యజ్ఞరూపములు. యజ్ఞములు. సర్వదా మనధన్యతకొఱకే ఈశ్వరుడు సృజించినాడని దెలిసి సాంప్రదాయ శిష్టాచార వేదయుక్తములుగాగల యజ్ఞముల నాచరించి ముక్తుడవుకమ్మ. యజ్ఞఫలమే సోమము. యజ్ఞములు, సోమములు, త్రిగుణములననుసరించిన భేదములతోనుండును. చేయడము నిశ్చయమయినచో ఉత్తమఫలస్వరూపమును దెలసిచేయుట పురుషార్థమగును. అంశాంశముగాజేసి అంశాంశఫలమును బొందుటకంటె పూర్ణముతో పూర్ణఫలమును బొందుటే యుత్తమము.

—o—

శాంతి పాఠము.

ఓం తచ్ఛంయో రావృణీమహే। గాతుం యజ్ఞాయ గాతుం యజ్ఞపతయే।
దైవీస్స్వస్తిరస్తునః। స్వస్తిర్మానుషేభ్యః। ఊర్ధ్వంజగాతు భేషజమ్।
శన్నో అస్తు ద్విపదే। శంచతుష్పదే॥

ఓంశాన్తి శ్శాన్తి శ్శాన్తిః
ఓం తత్సత్.

సర్వము యజ్ఞమయము. యజ్ఞముభయకార్యకారణము. ఈశ్వరుడు యజ్ఞమూర్తి. చేయవలసినదియజ్ఞము. చేయువాడు యాజకుడు. త్రిపుటితో సర్వము చేరియున్నది. సాధనములన్నియును యజ్ఞరూపములుగనున్నవి. కేవలశుద్ధసాత్విక యజ్ఞవిధానముతో నన్నియును సిద్ధించును. సర్వప్రాణికిని సర్వలోకములకును యజ్ఞముతోనే సర్వసిద్ధి నిరంతరసుఖము సచ్చిదానందప్రాప్తి, త్రివిధశాంతులతో త్రివిధతాపములుడుగును.

శాంతిపాఠముతో సర్వశాంతికరముగా గమనించవలసిన అనుభవ ముఖ్యతాత్పర్యమును వ్రాయుచున్నాను. శాంతులు త్రివిధములు. బంధములు (గ్రంథులు) మూడువిధములుగనున్నవి.

(౧) బాహ్యములో విషయవాంఛ వ్యామోహాతిశయానుభవ మిచ్చటను మఱల దేహపాతానంతరము బ్రహ్మాండములో లోకాదులందును వీటిననుసరించిన త్రివిధరూపావస్థల దేహాదులబంధములు. వీటిని బొందుటకు స్థూలరూపముగ బాహ్యములో కర్మ, భక్తి, జ్ఞానాది యోగాదులతోను దానధర్మ పరోపకారములతో నాచరించుచేను. ఇవి పరంపరలుగా ప్రాప్తములగుచుండును. ఈ గ్రంథి బంధ నివారణోపాయ మూలము నాలోచించక తొలగలేదు. ఇవేశాశ్వత పరివర్తనములని నిశ్చయించడమే మొదటి గ్రంథిబంధము. స్థూలము.

రెండవ గ్రంథిబంధము మనఅంతరములో సూక్ష్మతైజస దేహముతో కర్మ భక్తి జ్ఞాన ధ్యానయోగాదులతోను సాత్వికదానధర్మ పరోపకారములతో అంతరము జేసిన బాహ్యస్థూల రూపాదుల సంబంధ గ్రంథితొలగి అంతరములోగల సూక్ష్మరూపగ్రంథిని తెలియడము. ఇది తొలగువఱకు బాహ్యాదులను త్యాగముతో తన

అంతరములోనే నిరంతరానందముతో బాహ్యస్థూలలోకాదులను దేహాదులను పొందక నిరంతరము తనసూక్ష్మ తైజసదేహ స్వాధీనవంతుడై శ్రమలేక మనఃప్రసాదముగలిగి తనలోనే చూడడము. ఉపరి పరికరాదులు లేకనే సాధనానుభవము.

మూడవది ఈలాగున నుండగ కారణదేహ సంబంధ గ్రంధి నిష్కామముతో రెండవగ్రంధి బంధముతొలగి మనస్సమాధితో సంపూర్ణముతో అమనస్కయోగము స్వయముగాలభించి ఆనందరూపముతో సంకల్పవికల్పాదులు లేనివాడుగా నిశ్చలముతో నుండడము.

మూడవది ఈలాగున దీర్ఘకాలావధితో ధృఢ చిరాభ్యాస యోగముతో నీకారణరూప అజ్ఞానబంధ గ్రంధి జ్ఞానముతో స్వస్వరూపముతో జ్ఞానముగలిగిన వెంటనే నీ అరూప అవ్యక్త తమోగ్రంధి కారణగ్రంధి బంధముతొలగుటతో నీసమష్టిగాగల జీవదేహములో సహస్రముపైన బ్రహ్మరంధ్రపుటభేదనముతో సహస్రముతో ఆదిత్యభేదనము బ్రహ్మరంధ్రముతో ధృవమండల భేదనముతో సర్వగ్రంధి బంధములు దేహాదులునుతొలగి శాశ్వత సచ్చిదానంద స్వరూపమే నిలుచును. ఈ గ్రంధి త్రయములే బ్రహ్మగ్రంధి, విష్ణుగ్రంధి, రుద్రగ్రంధి గుణత్రయగ్రంధి, దేహత్రయగ్రంధి, అవస్థాత్రయగ్రంధి, త్రికరణగ్రంధులు. వీటినే శాంతిత్రయముగా వేదములు బోధించెను.

ఓం తత్సత్.

॥ श्री गुरुचरणं ॥

వేదభూగోళము

రెండవ భాగము

భూతాదిబ్రహ్మాండ భువనకోశ విన్యాసము.

ద్వితీయ ప్రకరణము.

విజ్ఞాపన.

గ్రంథమునకు విజ్ఞాపనప్రధానము. విజ్ఞాపనస్వస్తివాచనము. ఈవేద భూగోళమనునది మహార్ణవము. ఇందులో తరంగములు, ఫేనములు, బుద్బుదములు ననంతములు. బ్రహ్మాండమను పేరుతోనే చాలగొప్పదనుటయేకాక సర్వవిజ్ఞాన మునకును, ప్రకృతిపరిశోధనాది సర్వవిషయములకును సర్వవేదశాస్త్రపురాణాది తంత్రముల విషయ విజ్ఞానమునకును కర్మ, భక్తి, జ్ఞాన, యోగాదులకును సృష్టి (Sceince) పరిశోధన విషయాదులకును చరాచరసృష్టికిని, క్షేత్రక్షేత్రజ్ఞ విషయా దులకును సంబంధించియున్నందుచేత సర్వులు విమర్శించివ్రాయ నవకాశములున్నవి. ఇట్టిసర్వవిషయాదులన్నిటికిని నావంటి అల్పజ్ఞుడు వ్రాయుటన నెట్టిదో గోచరము గాను. ప్రారంభములో దీనిఆలోచనయే బొత్తిగా తెలిసినదిగాదు. దీనిని సమగ్ర ముగ ప్రత్యేకించివ్రాసిన పండితమహాశయులకృతులు నాపూర్వపుణ్యాలోపముతో లభించలేదు. దైవప్రేరణచేదగితిని. ఇట్టిమహాసముద్ర మధ్యలోనున్న నావంటి బాలుని అన్నిటిని దప్పించి శ్రీపరమేశ్వరుడెట్లు దరిజేర్చునో తెలియదు. ఎందులకు ప్రేరేపించెనో తెలియదు. ఆదిలో చతుర్ముఖబ్రహ్మ శ్రీమన్నారాయణ నాభికమల ములోనుండి ఆవిర్భవించిచూడగా దిక్కులు పరదిక్కులై యేమియునుదోచక భయ భ్రాంతులతో మఱల శ్రీమహావిష్ణుస్వరూప శ్రీమన్నారాయణాంతరములోజేరి ప్రార్థించగ అనుగ్రహమునుబొంది సృష్టినిజేసినట్లుగా శ్రీభగవదనుగ్రహముతో

గావలెను. బాహ్యములో అనంతభయవిస్తృతియున్నది. అంతరములో శ్రీభగవదనుగ్రహముతో అంతర్వాణి ప్రవృత్తి విస్తృతి అతిశయించి ఆనందముతో విడువక ప్రేరేపించుచున్నది. అందుకు శ్రీభగవదనుగ్రహముచేతను, శ్రీగురువులయనుగ్రహముచేతను పండితుల యభిమానాదరములచేతను ప్రారంభించితిని.

గ్రంథములో విషయాదుల విమర్శనలో క్రమములు లేకున్నందుకు, విషయాదులు స్ఫురించినప్పుడే వ్రాసిననేతప్ప జ్ఞాపకమునకు రాజాలవు. బుద్ధిబలము జ్ఞాపకశక్తియు తక్కువతోడుగా ఉత్తరవయస్సంప్రాప్తియు కారణము. ఆయువృత్క్షణికమని యేదియోప్రారంభించి యుండినచో ముందెవ్వరైనను విమర్శింపగలరనే భావముతో త్వరపడితిని, ఇదిసర్వప్రపంచమునకుజేరిన ఆర్షప్రాచీన విజ్ఞానము. సర్వులుతోడ్పడి యెక్కువ అభిప్రాయములను జేర్చివ్రాసినచో సర్వలోకోపకారము గాగలదు. కొన్నివిషయములు ప్రశ్నలతో తర్కించినగాని బయటికిరాజాలవు. ఈప్రాచీన ఆర్షవిజ్ఞానమును అడుగంటనివ్వకుండ కేనాటికైన నిదిప్రయోజనకారిగ నుండగలదనే అభిమానముతో దీనినభివృద్ధిజేయుటలో సర్వులకు సంబంధమున్నదని విజ్ఞాపనజేయుచున్నాను.

వెనుకటిప్రథమభాగములో కొన్నివిషయాదు లిందుకుసంబంధించినవి యుండుటచేత నిందులో నుదహరించలేదు. ప్రథమభాగములో గ్రంథపరిచయము, మున్నుడి అభిప్రాయములను హితవులను, సవరణలను, నిష్పక్షపాతముతో పండితమహాశయు లొసంగినందులకు వారిహితవులనే శిరసావహించి నాకుదోచినంత నిందులో సమాధానమొసంగితిని. ఇంకను లోపములుండవచ్చును. క్షమింతురుగాత.

ఈపరిశోధన విజ్ఞానముతో నేమిప్రయోజనమని కొందఱుప్రశ్నింపవచ్చును. ఈశ్వరసర్వసృష్టినిదెలిసి ప్రతిసృష్టిలో నేమేమియేవిధముగ నుత్పత్తి స్థితిలయాదులతో నున్నదనియు, మనకేనాటికైనను ప్రయోజనకారిగ నుండుననియు బ్రపంచమునకు మంచిచెడుగుల కేమైనను దెలుసుకొను నవకాశములున్నవా? యఘియు ఉత్పాతముల కేమైనను కారణములున్నవా? అనియు నూతనోత్పత్తికి సాధనవిధానమార్గము లేవైనయున్నచో మనముకల్పించిచేయు నవకాశములుండునా? యనియు నాలోచింపవలెను. ఈశ్వరసృష్టిలో ప్రథమముననే సర్వవిషయాదులు భూతభవిష్యద్వర్తమాన కాలములననుసరించి రాబోవునవన్నియును జేరియుండినగాని మెఱుల మనకవిగోచరించి లభించవు. ప్రకృతము మనకు లభించిన విద్యుచ్ఛక్తి

మొదలగునవి మనకుపైనున్న తేజోలోకమగు శింశుమారమున నుండినందుచేతనే దానినిదెలిసి సాధించి మనలోకమున కుపకారార్థము సృష్టించుకొంటిమి. మఱల ముందేమి విశేషాలు కనిపెట్టవలసియున్నదో దెలియదు. సర్వసృష్టికి కారణము తేజోభూతము. దీనినే శింశుమారమని యందురు. శింశుమారములో నూతన నక్షత్రములు గ్రహములాదిగ ననేకవిషయాద లిందులో బయలుదేరుచున్నవని దూరదర్శన యంత్రములతో పరిశోధనలు జరుగుచునేయున్నవి. ఇట్టివిషయాదు లనేకములు మనవేదశాస్త్రపురాణములందున్నవి. సృష్టికి ప్రతిసృష్టిగాజేసిన మహర్షుల చరిత్రములనుబట్టి అత్యద్భుత ఘనకార్యములను సర్వలోక గమనాదులనేకములను జేసినట్టు వినినవి యిటీవల జరిగినయుద్ధములతో అనేకవిషయములు దృష్టములై నమ్మకముగలిగెను. మనవేదపురాణశాస్త్రములే సర్వులకు ఆధారములుగ నున్నవని యిటీవలవార్తలను వినుచున్నాము. అన్నియును మనప్రాచీన సాంప్రదాయములై సుప్రసిద్ధములుగా నున్నవని దెలుసుకొంటిమి. అధర్వణవేదములోను శ్రీవిద్యలోను ఋగ్వేదములోను సర్వవిషయాదులకు సాధనాంశమార్గములను విదేశీయులు గమనించి కొంతవఱకుసాధించిరి.

మనప్రాచీన సంస్కృతవిద్య కెక్కువయవకాశము లేనందుచేత వేదశాస్త్రపురాణములలోని రహస్యములు దెలియక దూరమాయెను. విదేశీయులు వీటిపరిశోధనలతో చాలముందుకురాగలిగిరి. మఱల మనప్రాచీనార్షవిద్యల నెప్పుడు గ్రహించు నవకాశమురాగలదో దెలియదు. మనవేదములు సర్వమూలములు. వేదవిద్యలెప్పటికిని వృథాకాజాలవు. వేదములను కాండలుగావిభజించి మహర్షులు కాండర్షులైరి. ఇవి సప్రయోగములుగనున్నవి ప్రకృతిలో సర్వమున్నది. మనవిజ్ఞాన మతిశయించినంత ప్రకృతియు విస్తరించి ముందుకుబోవుచునేయుండును గాని అంతమెప్పటికిఁగానేరదు. మనమే అంతమొందుదుము. సృష్టిప్రారంభము ఊర్ధ్వలోకాదులనుండి. అచ్చటలేనిది మనలోకములో నుండజాలదు. అందుచేత బ్రహాండ వివరమత్యావశ్యకము. బ్రహ్మాండమును నందలిలోకాదులను అతీంద్రియములను మనమహర్షులు సహితముకనిపెట్టి అనేకవిషయాదులను పురాణరూపములుగ వ్రాసియుంచిరి. విద్యలెప్పటికిని నిష్ప్రయోజకముగాజాలవు. ప్రతివిద్యయందును ఫలములున్నవి. కాలగతి పరిణామముతో ప్రతివస్తువునకును సృష్ట్యాదికిని స్థితికిని క్రమముగ కాలభేదముతోను జలముతోను ఆకారవికారాదులు యుగాదులు జరుగుటచేత మిక్కిలిమార్పులగుచుండును. సృష్టిస్థిరముగాదు.' అందుచేత పురాణ

భూములకును వర్తమానభూమికిని సర్వవిధముల భేదములు తప్పక గలుగును. సముద్రము భూమిగావచ్చును, భూమిసముద్రముగావచ్చును. ఇటులనే పర్వతాదులు మార్పులు జెందవచ్చును. మనుష్యప్రయత్నముతోనే భూమికి మార్పులుగలుగుచుండగ ఈశ్వరప్రయత్నముతో భేదములు, మార్పులుగలుగుట సహజము. సప్తద్వీపములుగూడ ప్రియవ్రతుని రథముతో మధ్యలోనేర్పడినట్లు పురాణచరిత్రల వలన దెలియుచున్నది. మనముచూడగనే పట్టణములు ప్రదేశములు మార్పులు జెందుచున్నవి. వానికనిపెట్ట గష్టతరము. మనమహర్షులు కేవలప్రకృతి విజ్ఞానముననే గాక అధ్యాత్మ విజ్ఞానమును సాంప్రదాయానుభవములను చాల ససూక్ష్మముగ గనిపెట్టి ధన్యమార్గములనుజూపిరి. దీనిలో మనతత్త్వశాస్త్రములు చాల విమర్శించి యితరులకు మార్గదర్శకులైరి. సర్వసాధనలకు కేవల జడములగు కృషి వాణిజ్య వ్యవహార వస్తు విజ్ఞానసాధనములకంటెను స్వశక్తితో నితరసాధనాంతరములు లేకనే అధ్యాత్మవిద్యలో మంత్ర యంత్ర తంత్ర ఉపాసనాది యోగములతోను అక్షర సముదాయ బీజబిందువులతో సాధించి సర్వశక్తిమంతులైరి. అట్టిచైతన్య విద్యలు నేటికి నామమాత్రావశిష్టములైనవి. కారణము కేవలము ప్రత్యక్ష ప్రకృతివిజ్ఞాన సాధనబలమే. ఇది అధ్యాత్మశక్తివిజ్ఞానము చైతన్యతను బాత్రిగదెలియని మనఃప్రధానముగలవారి విజ్ఞానము. ప్రకృతివిజ్ఞానముతో యేనాటికైనను ప్రమాదము తప్పదు. ప్రకృతిసంబంధమే మనస్సు. క్షేత్రరూపాదులు దేహము. అందుచేతనే ప్రకృతివిద్యలు జడములు. మనస్సునకును దేహమునకు అధికవ్యామోహాద్యభిమానములున్నవి. ఇవిప్రమాదములనుజెందుచున్నవి. వీటిస్వభావమే ప్రళయప్రమాదము. చైతన్యవిద్యలట్లుకావు. స్వరూప నిత్యసత్య శాశ్వతప్రకాశములు. ప్రకృతివిజ్ఞానమునకంటె అధ్యాత్మక చైతన్య విజ్ఞానమే మేలు.

ఉన్నతవిద్యతో విజ్ఞానముతో అత్యుత్తమ పదవులనెట్లాసించి సుఖములను అధికముగనెట్లు బొందనపేక్షించుచున్నామో అటులనే అధికోత్తమసాత్విక పుణ్య కర్మలతో ఉత్తమలోక సుఖమును దీర్ఘకాలముతో కర్మఫలానుభవమును బొందవలెగదా. సర్వులకు తారతమ్యమేలేక సమానఫలము లనుభవించవలెననినచో ఉత్తమ పుణ్యకార్యములెట్లుచేయగలరు. వృథాశ్రమలేయని విసుగుజెంది విరమింతురు. ఎక్కువపాపకార్యముల కవకాశములుగలుగును. ఇదిప్రత్యక్షవిరుద్ధము

ఉత్తమలోకాదులను దెలసినగాని నాలోకప్రాప్తిగాగల పుణ్యకర్మలతో బొందలేము. కేవల కనిష్ఠుడును మధ్యముడును శాశ్వతముగా నటులనేయుండుటకు

నెప్పటికిని నిచ్ఛయింపరు. ఈలాటియనేక కారణాంశములతో నీవిజ్ఞానము ప్రాధాన్యమని వివరించితిని. కొన్ని యిందుకు సంబంధించిన వచ్చటచ్చట సందర్భానుసారము వివరించియున్నాను. మనలోకములో కర్మభక్తి జ్ఞానాదులు దానధర్మాదులున్నవి. వీటిననుసరించి యీాజేసిన స్థూలదేహులు నీస్థూలలోకమును విడువగానే ఉత్తమలోకాదులను బొందుటకు నాలోకానుకూలదేహములబొంది యీాలోకఫలములను బొందుదుము. కాబట్టి భూగోళవిజ్ఞానము సర్వవిధములుగ అన్నిలోకాదులనుదెలిసి యెవరియిచ్ఛానుసార మనుభవించుటకు నాయా కర్మలనుజేసి ఉత్తమ మధ్యమ కనిష్ఠ భూమిక లోకాదులను బొందు ముఖ్యావకాశము యొసగును. ఎక్కువవ్రాయనేల. నమ్మకమేప్రధానము.

మొదటిభాగమునకు పండిత మహాశయులందరు తమతమ అభిప్రాయములను వెల్లడించి బంపినందులకు వారలకునేను కృతజ్ఞుడను. వారిహితవులను భగవదాజ్ఞగా శిరసావహించినాను. మఱల నీరెండవభాగమును బంపుచున్నాను. దయచేసి విమర్శించి దీనికిని తమయభిప్రాయములనివ్వప్రార్థన. వెనుకటి ప్రథమభాగములో అభిప్రాయములను ముద్రించుటలో కొన్ని సకాలమునకు చేరనందున ననేకములగు నచ్చుపొరబాటులుండును. నాకీపని నూతనమగుటచేతను దెలసిదెలియకను గలిగినలోపాదులను విజ్ఞులు మన్నింతురని ప్రార్థన.

వేదరహస్యములను అపూర్వశాస్త్రవిషయ సాంప్రదాయములగు ధర్మములను సమన్వయముతో విమర్శనలఁదెలియఁజేసి మహోపకారులైన (శ్రీ) వేదచతుర్ముఖ స్వరూపానరావతార బ్రహ్మవేత్తలును, శ్రౌత స్మార్తాదులందు అధ్వర్యనిపుణులునగు తూర్పుగోదావరిజిల్లా రాజోలుతాలూకు లూటకుఱ్ఱుగ్రామం కఱ్ఱ అగ్నిహోత్రశాస్త్రులవారు మహాప్రేమవిశ్వాస సాదరాభిమానములతో గ్రంథమును సవరణజేసినందులకు నేనెంతో కృతజ్ఞుడను. వారిఋణమునుదీర్చలేను. వారికివే నాసహస్ర ప్రణామంబులు. వీరు కేవల వైదికసాంప్రదాయులైనందున ఆధునికప్రపంచములో ప్రకాశింపరైరి. వీరు సర్వవిషయ రహస్యాదులందు సర్వజ్ఞులని అనుభవైకవేద్యులని తప్పక చెప్పితీరవలెను. వీరుఉదారనిర పేక్షులు. వీరినిదెలిసి కదలించినవారలులేరైరి. ప్రాచీనార్షసాంప్రదాయ ధర్మములను వేదరహస్యములను శాస్త్రములను చాలపరిశోధించిన అపరావతార బృహస్పతులు. వీరితోనే సర్వరహస్యములు ధర్మములు అంతరించునేమోయనికూడ భయముగలుగుచున్నది. వీరివయస్సుదాదాపు డెబ్బదిసంవత్సరములు. కాలపరిస్థితులనుబట్టి వారివల్ల వేదవిజ్ఞా

నాపూర్వవిషయాదులను గ్రహించుట మనకర్తవ్యమనినాతలంపు. వారుకీర్తిప్రతిష్ఠలనాశించువారలుగారైరి.

ఈగ్రంథమును కడపజిల్లా ప్రొద్దుటూరుతాలూకు అరకటవేముల శ్రీ "శిరోమణి విద్వాన్" వెల్లాల చిదంబరశాస్త్రులవారును, (గుత్తిలండన్‌మిషన్ హైస్కూలు పండితులు.) లేపాక్షి శ్రీవిద్వాన్ పంచాంగం సూరప్పగారును (యాడికిబోర్డుహైస్కూలు తెలుగుపండితులు) అవ్యాజప్రేమతో ఆద్యంతము కడుశ్రద్ధతో దిలకించి సవరణలు జేసినందుకు వారికి నాధన్యవాదములు.

శ్రీ విద్వాన్ మద్దులపల్లి వెంకటసుబ్రహ్మణ్యశర్మ శాస్త్రులవారు, (మునిసిపల్ హైస్కూలు ప్రధానాంధ్రపండితుడు, నంద్యాల) ఆదరాభిమానులైశ్రద్ధతో హితవొసంగి గ్రంథసహకారులైనందుకు వారికిని నాసహస్రవందనములు.

వేద పీఠిక.

వేదముసర్వమూలము. వేదములోసర్వము జ్ఞానస్వరూపముతో లీనముగ నుండును. వేదము నాదబిందు కళస్వరాక్షర స్వరూప వాఙ్మయముతో ప్రారంభమయి తదనంతరము ఆకాశాదిగ పంచభూతముల స్వరూపములతో గుణాదుల ననుసరించి పరిణామక్రమముతో స్థూలాదులవఱకు రాగలిగినది. తుదకు సర్వము మరల మూలస్వరూపమునకు రాగలదు. స్థూలాదులకు సృష్టిస్థితిలయాదు లుండుట చేత వీటిలయమునకు బ్రళయమనిపేరు. వీటికి పునరావృత్తిగలదు. సూక్ష్మతన్మాత్రల లయము లీనము. అయ్యవి కారణాతీతముతో స్వస్వరూపమందు పునరావృత్తి లేదు. స్థూలాదులకు స్థూలకర్మలతోను, సూక్ష్మాదులకు వాక్కుతోను కారణము. కారణాతీతము మనస్సుతోను లీనస్వరూపములుగ నున్నవి. సర్వము శబ్దస్వరాక్షరమూలముగా ప్రారంభమయి తుదకు మరల సీసర్వము శబ్దస్వరాక్షరమునే జేరి స్వస్వరూపమును జెందును. అందుచేత వేదవిహితశబ్ద స్వరాక్షరములతో స్థూలాదుల నివృత్తికొఱకు స్థూలకర్మాదులతోను, సూక్ష్మాదుల నివృత్తికొఱకు శబ్దస్వరాక్షరనామరూప మంత్రోచ్చారణతో జపాదిధ్యానయోగాదులతోను తరువాత శబ్దస్వరాక్షర నామరూప మంత్రమూలమగు ప్రణవమూల యోగములతో

నీసర్వము ప్రణవమందే లీనమయి తుదకు స్వస్వరూపపరబ్రహ్మవాచిక ప్రణవముతో లీనమగు. ఈసర్వము నామరూపాత్మకముగ శబ్దస్వరాక్షరమూలముతో చేరియున్నవి. ఇవిలేనివ్యవహారమే లేదు. మనసర్వవ్యవహార కార్యములన్నియు వీటిమూలముననే జరుగుచున్నవి. కొన్ని సమయములందు నీసర్వము సమక్షములో లేకున్నను వీటిమూలముగు శబ్దాక్షరస్వరనామముల నుచ్చరించి వాటిసంబంధమునఁ దుదకు ఫలప్రాప్తు లగుచున్నారము. అప్పటి కీస్థూలాదులు ప్రత్యక్షముగ నుండజాలవు. స్థావరములుదలఁచినంతన రాకున్నను వీటివ్యవహారాదులను మనమున్నచోటుననే జరుపుకొని తత్ఫలములను బొంది సుఖించుచున్నాము. ఇవెట్లు సంబంధవ్యవహారమున మనకు గార్యసిద్ధిగా గలిగెనో యటులనే వేదమంత్రలతో నీస్థూలబ్రహ్మాండాది భువనకోశములు సర్వవ్యవహారములు క్షేత్రదేహాదులు జేరినవై వ్యాహృతులతో లీనములగును. మనలోకవ్యవహారాదులవలెనే ఆధ్యాత్మికములో స్వస్వరూపమున కనుగుణ్యములుగ నీభూరాది సప్తలోకములు భూరాదిసప్తవ్యాహృతులలో అంతర్హితములై సంబంధ సంబంధులై నీవ్యాహృతుల స్వరూపముతో స్థూల ఫలకాములకు ఆత్మకు ప్రతినిధిగాగల ఆదిత్యునియందుఁగాని లేక ఆదిత్యప్రతినిధిగాఁగల నీలోకములోని అగ్నియందుగాని వ్యాహృతులుగా ఆహుతులచే యిష్టఫలసిద్ధిని బొందవచ్చును. వీటినే ధ్యానయోగాదులతో స్వరూపతేజస్సునందు నీవ్యాహృతులతో లీనముచేయవలయు మరల నీవ్యాహృతులు ప్రణవమూలముతోఁ జేర్చి బ్రహ్మమందు లీనము జేయుటయే స్వస్వరూపము. ఈమార్గమునకే అధ్యాత్మికమని పేరు. సర్వవ్యవహారములును, నాధ్యాత్మికములును, శబ్దాక్షరస్వరవాఙ్మయములో అంతర్హితమయి సర్వకార్యక్రియాకరణ సాధనప్రయోజన ఫలసిద్ధి గనున్నవి. అందుచేతనే యజ్ఞయాగాది జపతపహోమాదులు, ధ్యానాదియోగాదులు ముఖ్యకార్యములైయున్నవి. వీటికి సర్వమూలముగ శ్రీగాయత్రీరూపకముగ అధిదైవతోపాసనగ నున్నందుచేతనే నిత్యనిరంతరవిధిగ సంధ్యగా మహర్షులు మనల నుపాసింపఁజేసిరి. శ్రీవేదమాతగాయత్రికి భూరాది నీసప్తవ్యాహృతులు అందులో ముఖ్యముగా సర్వత్రవచింపబడుచున్నది. ఇవే సర్వమంత్రములందును యజ్ఞయాగాది హోమాదులందును ధ్యానాదియోగాదులందును ముఖ్యములయి ఉచ్చరింపబడుచున్నవి. ఈసప్తవ్యాహృతులలో సర్వబ్రహ్మాండములు నందులోని సర్వలోకాదులును నందులోనేచేరియున్నవి. ఈలాగునదెలిసి ఉపాసించువారల పుణ్యఫలమనంతము. ఈమార్గము వేదవిదులకుఁదప్ప మరెవ్వరికిని దుర్లభగహనము.

అందుచేతనే నేను మొదటిభాగము నాధ్యాత్మికముగ వ్రాసితిని. సర్వకార్యక్రియాకరణాది సాధనలన్నియును భూగోళములోనున్నట్టివే. ఆయాలోకాదుల ననుసరించి మనము చేయవలసిన విధానములు వేరువేరుగానున్నవి. వీటిని తెలియుటకు వేదమే ముఖ్యసాధనము. ఇతరాదులతో వీలుపడదు. భూగోళమనునది ఆద్యంతములెటులున్నవో? దీనికి స్వరూపమేదో? మార్గమేదో? కర్తవ్యమేదో? వేదవిదులు గ్రహించి క్షమింతురుగాత. ప్రకృతివిజ్ఞాన విధానము భేదములకు, నిరంతరప్రమాద ప్రళయ దుఃఖములకు, పునరావృత్తులకు శాశ్వతమార్గమగును. భూగోళమాద్యంతమును ప్రకృతివిజ్ఞానముతో నిర్ణయించలేము.

లోకములో మన మొకరినుద్దేశించి జననాదియందే నామకరణముజేసినచో తదాదిగ జీవితమున్నంతకాలము నాపేరునకు సంబంధించినవై సర్వకార్యకారణములు ఫలితములు ననుభవములై సాధనములుగ నెటులజరుగుచు వ్యవహారికములుగనున్నవో నటులనే వేదవిహిత భూరాది సర్వమంత్ర వ్యాహృతులు వాటివాటికి సంబంధములై కార్యకారణ క్రియలకు సాధనములై ఫలవంతములగుచున్నవి. దూరాలోచనలతో నన్నియుఁ దుదకు నొకేయంశమునకే తప్పకవచ్చును.

ఇందుకు ముఖ్యకారణము పంచభూతప్రవృత్తిధర్మమే. భూతములకాది ఆకాశము. ఆకాశము శబ్దగుణకము. శబ్దముశ్రోత్రగ్రాహ్యము. శబ్దాదిగ వాయువుతో స్పర్శము. స్పర్శముతో ఆవరణచర్మము. వాయువువలన తేజముగ రూపము. రూపముతో నేత్రము. తేజస్సుతో రసముగుజలము. రసముతో రసన. జలముతో గంధగుణమగు పృథివి. గంధగుణగ్రాహ్యావయవమే నాసికము. వీనిననుసరించినవే స్థూలాదులు. అందుచేతనే యాదిభూతము శబ్దాదులతో సర్వకార్యకారణక్రియాది సాధకమై ఫలసిద్ధిగనున్నది. వేదము శబ్దాక్షర సర్వజ్ఞాన సముదాయమూలస్వరూపము. వేదముతో సర్వసిద్ధి గలుగుచున్నది.

—o—

స్థూల బ్రహ్మాండ భువనకోశోపోద్ఘాతము.

ప్రకృతముమనమున్న బ్రహ్మాండవివరము నామూలాగ్రమును బాగుగ తెలియవలెను. బ్రహ్మాండము స్వరాట్టు సత్వగుణదృష్టిలో కేవల సూక్ష్మములో స్థూలబ్రహ్మాండముగ నున్నది. ప్రకృతమీబ్రహ్మాండను స్వరాట్టుతమోగుణములో

మరల కారణమాదిగా స్థూలమిశ్రిత త్రయీగుణాత్మక స్థూలబ్రహ్మాండముగ దెలియవలెను. త్రివిధగుణ త్రివిధావస్థలతో త్రివృత్కరణముగ నన్నిటియందుండును. అందుచేత ఈశ్వర విరాట్టుల దృష్టిలో నొకవిధముగను మనదృష్టిలో మరొకవిధముగ సమన్వయముజేయవలెను. సృష్టిక్రమము ఈశ్వరునినుండి క్రమముగ క్రిందికి వచ్చుటచేత మొదటిది కారణసృష్టిగను, రెండవది సూక్ష్మసృష్టిగను, మూడవది స్థూలసృష్టిగనుండుటచేత నీబ్రహ్మాండము స్థూలముగ వ్యవహరింపబడెను. మరల నిందులోనుండి నూర్ధ్వభాగములో కారణసృష్టిగను, మధ్యలోసృష్టిగను, అంత్యములో స్థూలసృష్టిగ నున్నవారలమే మనము. ఈలాగున గుణములనుబట్టి భూతములలో నాగుల యవస్థ లుండును. మనచుట్టునున్న సర్వజీవరాసులు మనసమానభూతసృష్టిలోఁజేరినవే. ఈ విధముగ పంచభూతములు ప్రారంభమునుండి అనగా ఆకాశమునుండి పృథివివఱకు కేవలశుద్ధసాత్వికాంశముతో స్వరాడంశముగ ఈశ్వరుని యందును, మరలనిదే ఈశ్వరునియందే సంరాడంశములో సూక్ష్మగుణానేక బ్రహ్మాండములుగ ప్రతిబ్రహ్మాండము విరాడంశముగను; మరల నీవిరాడంశములో రుద్ర, విష్ణు, బ్రహ్మలతో స్థూలముగ మనమున్న బ్రహ్మాండముగనుండును. మనమున్న ఈస్థూల బ్రహ్మాండసృష్టి కారణకర్తబ్రహ్మగాన హిరణ్యగర్భబ్రహ్మాండమని వ్యవహరింపఁబడెను. ఈబ్రహ్మాండములో బ్రహ్మసృష్టి మొదటిఅంశము; ప్రధానము, కారణమునైనది. ఇది బ్రహ్మమానసపుత్రులనుండి మనువులవఱకునున్నది. ఇది సాత్వికసృష్టి. రెండవది రజోగుణసృష్టితో సూక్ష్మతైజస ప్రధానముతో దేవతల సృష్టియు, మూడవది తమోగుణముతో మనుజలోకసృష్టియునైనది. మరల మనుజలోకములో నీలాగుననే త్రివిధగుణములతో చరాచర సృష్టియున్నది. ఈలాగున ప్రతిలోకమునందును త్రివిధగుణములతో సృష్టియగుచుండును. దీనినేత్రివృత్కరణమనియందురు. ఈలాగున ప్రకృతిజడ ప్రధానముతో క్షేత్రసృష్టియు, ఈశ్వరచైతన్య విజ్ఞానప్రధానముతో క్షేత్రజ్ఞసృష్టియు సర్వదాసంభవించుచుండును ఈ రెండునుచేరినదే జీవతత్వము సమష్టిసృష్టిలో మహాత్రిమూర్తులు త్రిగుణంబులుఁగలుగుచుందురు. సమష్టిమహాత్రిమూర్తులలో బ్రత్యేకంబుగ వ్యష్టిమూర్తిత్రయంబు గుణత్రయంబుల వ్యవహరింతురు. భేదములెంతమాత్రమునులేదు. ఈశ్వరదృష్టిలో నన్నియుసమానులు. భూతాదులుగూడ నీవిధముగనే ఆకాశాదిగ పృథివివరకు మొదటకారణ మహాపంచభూతములుగను, మరల కార్యపంచభూతములుగను నొకదానిలో నన్నియును, అన్నిటియందన్నియును పంచీకరణప్రధానములై ప్రకృతి

వికృతులై ఆకాశాదిగ పృథివివరకును మరల పృథివ్యాదిగ ఆకాశమువరకు ద్వంద్వ విధానముతో మిథునీభూతములై యొకటి ఆధారముగను మరొకటి ఆధేయముగ నగుచుండును.

మనబ్రహ్మాండము జలమునందుప్రకృతిభూతాంశక్షేత్రరూపముగను, ఈశ్వర చైతన్యాంశముతో ఆధ్యాత్మిక శ్రీమన్నారాయణాంశమున నుత్పత్తియైనట్లు మనవేదశాస్త్ర పురాణములందు విశదీకరింపబడియె. ఈవిధముగ బ్రహ్మతో ప్రకాశాంశముగ హిరణ్యాండమని, నారాయణాంశముతో నారాయణాండమని ప్రకృతిభూతాదులతో క్షేత్రమనియు నామాంతరములుగ నచ్చటచ్చటచెప్పబడెను.

ఆకాశవాయ్వంశములు అరూపముతో (లీనముతో) కారణముగ రుద్రుడు గను, తేజస్సు జలాంశము ప్రకాశప్రధానముతో రూపకారణస్థిత్యంశముగ విష్ణు రూపముగను, జలపృథ్వులతో స్థూలసృష్టిగ బ్రహ్మాంశముగనుగూడ దెలియవలెను. ఈవిధముగ త్రిగుణములతోను, అన్వయించవలెను. సర్వమునకు లీనమే జన్మ స్థానము. మొదటిది ఆత్మగను, రెండవది శుద్ధసత్వగుణముగను (జ్ఞానస్వరూప ముగను) మూడవది రుద్రస్వరూపముగను దెలియవలెను. తమోగుణసృష్టికి తమోగుణలయముతో రుద్రుడుగను రజోగుణసృష్టికి లయముతో శుద్ధసత్వజ్ఞాన ముతో లీనముగను, శుద్ధసత్వముతో స్వరూపముగ ఆత్మగను, దెలిసికొనుట క్రమ పద్ధతి ననుసరించినదగును.

ప్రకృత కాలానుసారము మనము కేవల దూరస్థులమయినందుచేత చర్విత చర్వణముగా వివరించుటకు ముఖ్యకారణము. వివరించినంత వివేకమునకే ముఖ్య కారణమగుననే దలంచి క్షమించవలెను.

దీనిననుసరించి ప్రకృతసృష్టి పృథివిభూతమున కుపరిగానున్న జలభూతముతో శ్రీమన్నారాయణ నాభీకమలమునందు బ్రహ్మగను మరల నీబ్రహ్మతో నీబ్రహ్మాం డముగను సృష్టికి కారణమాయెనని పురాణాదులందు వివరింపఁబడెను. ఇవి మహ దాకారముతో సమష్టిబ్రహ్మాండముగను, పృథగాకారవ్యష్టితో లోకాదులుగను, దేహాదులుగనున్నవి. మహత్తుతో ఈశ్వరుడుగ సమష్టిగను, పృథగ్వ్యష్టితో అణ్వంశముతో జీవులుగనుగూడ దెలియవలెను. ఈవిధముగ బ్రహ్మాండసమష్టి రూపక్షేత్రముతో మహదాకార బ్రహ్మాండజడరూపముగను, అణ్వంశముతో పిం డాండవ్యష్టిగ జీవదేహాదులుగను దెలియవలెను.

బ్రహ్మయొక్క-యుత్పత్తివలె నుదరజలరాశిలో నాభీకమలములో మనఉత్ప

త్తియునున్నది "ధాతాయథాపూర్వ మకల్పయత్" అనెడి వేదప్రమాణముగ నొక జరిగిన ప్రకారమే సర్వదా సృష్టియగుచుండును. సర్వకారణ కార్యములుగ జలాంశముతో సప్తధాతువులు సర్వమునుత్పత్తియయ్యెను ఈజలమందు సర్వము అంతర్వ్యాప్తమైయున్నందుచేతనే సర్వకారణకార్యమాయెను. "ఆపోవా ఇదగ్ం సర్వం.........భూర్భువస్సువరాప ఓం" అను వేదప్రమాణమున్నది. జలప్రధానముతో కొబ్బరికాయపైగల యావరణభాగము చిప్పగను రెండవభాగము కొబ్బరిగను నానావిధముగనున్నది. ఈప్రకారము అండరూపముతో నున్నందుచేత అండమని ప్రసిద్ధిగాంచెను. ఈప్రకారమే అండజములు, స్వేదజములు, ఉద్భిజ్జములు సర్వసృష్టియునయ్యెను. సృష్టిఅధోముఖముతోను అంత్యభూతముతో నత్యంత స్థూల స్థావర కఠినాంశములతోనిలిచె. శింశుమారము స్థూలభాగముతో నుత్పత్తిగా తలక్రిందుగానున్నది. తలక్రిందుగా నున్నందుచేత నేనాటికైనను నాశనము జెందును. ఇది అజ్ఞానస్వరూపమైనందుచేతనే శింశుమారమని శిశుమారమని (అజ్ఞానమే శిశుప్రాయము) దెలియవలెను. గీతలో "ఊర్ధ్వమూల మధశ్శాఖం" అనుప్రమాణమున్నది. శింశుమారమే శిరస్సుగా మూలముగ నెంచవలెను. మన శిరస్సులో నీవిధముగనే తలక్రిందుగా పంచభూతగుణ తన్మాత్రలున్నవి.

ఇట్టికారణ శ్రీభగవత్స్వరూప జలాంశమును ఉపాసనగా మార్గగతిగముఖ్య ప్రధానముగ ఆధ్యాత్మికదృష్టితో నారాయణాంశ శబ్దవాచక స్వరూపముతో యతీంద్రులకు సహితము సర్వకాల సర్వావస్థలందు ప్రణవపూర్వక మంత్రస్వరూపముగ ప్రవచనీయమాయెను. పృథివీభూతమునకు మాతృభూమి జలభూతము. సర్వకార్యక్రియాకరణములందు జలముచే పరిశుద్ధాంశముగ మనవేదఋషులు తమ దివ్యదృష్టితో తీర్థప్రధానములుగను అభిషేకప్రధానములుగను, స్నానప్రధానములుగను ఆచమనప్రధానముగ పవిత్రప్రధానముగ సర్వాధారమని సర్వకర్మల నాచరింప మార్గదర్శకులైరి. ప్రాణికోటి కాద్యంతముల జలమాధారము. అంత్యమయినవేళకను జలమే ముఖ్యాధారము. సర్వదాజలమే ముక్తికాధారము. ఈ లాగున దెలిసినచో ధన్యులమగుదము. దీనినిప్రకృతిగా దలంచినచో ప్రళయమును జేరుదుము. ఈ రెండే ముఖ్యమార్గములు. ఇందకు వేదప్రమాణము లనేకము లున్నవి. ప్రకృతకాలము ప్రకృతిదృష్టిప్రధానమయి ప్రమాదములకు కారణమాయెను. కేవల భూతరూపజలమునకే ఇంతపవిత్ర ప్రాశస్త్యమున్నచో వేద

మంత్రప్రణవ ప్రధాన మంత్రోచ్చారణ సముచ్చయముతో నాచరించిన క్రియా కర్మలు దాయుదక మెంత చైతన్యయుతంబో చెప్పనేల?

వేదభూగోళనామకరణ ముఖ్యఫలితాంశము.

మహాశయులారా,

మనమెంతవఱకు మిగిలియుందుమో అంతవఱకు క్షేత్రము క్షేత్రజ్ఞత్వము మిగిలియుండును. క్షేత్రమేభూమి. క్షేత్రమేదేహము. క్షేత్రమేప్రకృతి. ఇవన్నియును మిగిలియున్నంతవఱకు అన్యోన్యాశ్రయములైయుండును. భూగోళమునకుఁ గారణము పంచభూతములు. పంచభూతములు గోళాకారములు. భూశబ్దము గోళశబ్దము సర్వభూతములం దనువర్తించుచుండును. గోళమన స్థూల, స్థిర, స్థావర రూపము. దీనికి సూక్ష్మరూపము, కారణరూపముగూడనున్నది. కారణరూపము బిందువు. ఇది ప్రణవాకృతికంబు. సూక్ష్మరూపము. వాయుభూత తరంగావరణంబు. ఇదే తేజోభూతములో బింబరూపముతో బ్రకాశమునుజెంది కొంత స్థూలముగనుండును. భూతాదుల గుణాధిక్యములతోఁ గ్రమముగ స్థూలతనుజెందుటకుఁ గారణమగును. ఈలాగున జలపృథివీభూతములుకాగా స్థిరస్థావర స్థూలములను బొందును. పృథివీ జలభూతములు తమోరూపములు. అందుచేత రజోగుణ తేజోభూతంబును సత్వగుణవాయు భూతంబును ఆకాశములో ఆత్మస్వరూపముగ నీలాగున నాయాభూతములు నాయాగోళములతోఁగల సంబంధక్రియా కర్మలతో వ్యావహారికములుగా నుండును. వీటికిగుణములే కారణములు. మనమున్నది కేవల తమోరూప భూతగోళమగుటచేత కృషి వాణిజ్య వ్యవహారాదులే ప్రధానములుగ నున్నందుచేత వీటినేకొందరు నిశ్చయించుకొన్నవారైరి. ఇవన్నియు ఊర్ధ్వలోకాదుల కెంతమాత్రము సంబంధములుకావు. తన్నిశ్చయుల కీలోకము శాశ్వతముగ నేయుండుటచేత వీటినేనమ్మి ఆశ్రయించి తదనుసారముగ వర్తింపవలసియుండును. ఊర్ధ్వలోకాదులను బొందనిశ్చయించిన వారలకీకృషి వాణిజ్యవ్యవహార వ్యాపారాదులతో నంతగా నగత్యముండదు. కేవలము శరీరపోషణకు మాత్రమే

తాత్కాలిక సంబంధముగాఁగొని ఊర్ధ్వలోకప్రాప్తిగాగల వేదవిహిత కర్మభక్తిజ్ఞానాదియోగాదుల నభ్యసింపవలసియుండును. భూగోళశబ్దము పంచభూతములకు ననువర్తించునేకాని కేవలము నీలోకమునకుమాత్రమేయని నిర్ణయముగాదు. ప్రవర్తనకు వ్యవహారమున కేదిసంబంధమో దానినే ప్రధానముగాఁదలంచి తదనుసార ప్రవర్తనులుగావలెను.

దీనిననుసరించి తాపత్రయాదులున్నవి. వీటిని విమర్శింప విషయము స్పష్టమగును. తాపత్రయములు, ౧. ఆధ్యాత్మికము, ౨. ఆధిదైవికము, 3. ఆధిభౌతికము. ఇవితివ్రృత్కరణముతో అనేకావర్తులుగ సంబంధములైయుండును. వీటినిబోగొట్టుకొనఁదలఁచిన వారలీలోకములోనే కేవల కృషి వాణిజ్య వ్యవహారాది వ్యాపారాదులే పరమావధులని తలంచి నడచినచో నివర్తించునా? కానేరదు. ఏసంబధ తాపములుగలుగునో యాసంబంధ క్రియాకర్మలతో నదినివారణమగునేకాని యితరాదులతో నివర్తించదు. భూశబ్దము, గోళశబ్దము నన్నిభూతములకును సంబంధించినదై యనువర్తించునేకాని యొకదానినే తీర్మానముచేయజాలదు. భూమియననేమి? మనముండుట కాధారభూతముల కనవన్నియును భూములేయగును. ప్రతిభూతంబునందును దదితరభూతంబు లంతర్భూతంబులైయుండు. దీనినేపంచీకృత పంచమహాభూతములనియందురు. ఆబ్రహ్మాండాద్యణుపర్యంతంబును, నాబ్రహ్మాద్యతిసూక్ష్మప్రాణిపర్యంతంబు పంచభూత సంయోగ విలసితంబు. తదనుసారముగనే క్రియాకర్మలుండును. అన్నియును సంబంధసన్నిహితములని తలంచవలెను.

వివేకవిచారముతో జ్ఞానవైరాగ్యములతో నీలోకములోనే చర్వితచర్వణములుగా జననమరణాదులనుబొంది నిరంతరమిచ్చటనే యుండనొల్లక క్రమముగ ఊర్ధ్వలోకాదులద్వారా స్వరూపమువఱకు పోదలంచినవారలు క్షేత్రములు, దేహములు లోకాదులు, భూతాదులు, ప్రకృతిసంబంధములని దుఃఖమయములని అశాశ్వతములని పరంపరలని తెలిసి ఉపాసనాదియోగములతోను కర్మభక్తి జ్ఞానవైరాగ్యములతోను వేదవిహితోపాస నానుగాములై బంధవిముక్తులై స్వస్వరూపమును జెందగలరు. లేకున్న నిచ్చటనే వీటినేనమ్మి శాశ్వతులైయుందురు. అందుచేత నిదే భూగోళమనియు తదితరభూతాదులు భూగోళసంబంధములుగావనియు నిశ్చయింపరాదు. ఇదంతయును మహర్షులచేపూర్వమే యాలోచింపఁబడి నిర్ణయింపఁబడి పురాణ, శాస్త్ర, స్మృతి, యజ్ఞ, యాగాదులు కర్మభక్తి జ్ఞానయోగాదులు నిశ్చయింపబడి నిరంతర మాచరణయోగ్యంబుగఁజేయంబడియె. ప్రకృతి సంబంధములను సామా

న్యములని తాత్కాలికములని ఉదాసీనభావమును జూపిరి. మన మనోనిశ్చయము ననుసరించి యన్నియు ననువర్తించును. మనోనిశ్చయముతో నభిప్రాయభేదముల గుచు. మనస్సుతోనే ద్వంద్వములు. ఆత్మస్వరూప జ్ఞానముతో నివి సామాన్యములగును.

మనభరత భూధర్మ మెంతమాత్రము ప్రకృతిధర్మప్రాధాన్యత నంగీకరింపదు. మహాప్రళయావసరంబునను మహాపవిత్రాత్మ సంపద్యుతంబగు భరతఖండంబవిముక్త క్షేత్రంబగు. కాశికాక్షేత్రాంతర్భూతంబై శివరాత్రిశూలాగ్రంబుననిలిచి భవిష్యత్ప్రవృత్తి బీజభూతంబైయుండుట సప్రమాణంబు "కాశీసర్వంప్రకాశతే". ప్రవృత్తి నివృత్తి ధర్మములని రెండువిధములుగ వివరించిరి. ప్రకృతివిజ్ఞానశాస్త్రజ్ఞులు ప్రకృతి ప్రధాన క్షేత్రముతో క్షేత్రధర్మమునే పరమావధిగఁ దలంచి క్షేత్రసంబంధాదరాభిమానులై యున్నారేకాని ఆధ్యాత్మిక మెంతమాత్రము పరమావధి ప్రమాణముగాఁ గొనరు. ఇది చైతన్యమెంతమాత్రమునుగాదు. శాశ్వత నిత్యసచ్చిదానంద సంపూర్ణాద్వితీయానందముగాదు.

ప్రకృతితో సర్వదాఘోరదుర్మరణానర్థ ప్రమాదములుదప్పవు. ప్రళయములుదప్పవు. ప్రకృతియనగా మహాకాలకూట విషసర్పమువంటిది. ఇది సర్వదా మృత్యుర్రూపము. ప్రకృతివ్యవహార సంబంధములన్నియును గోళసంబంధములే. వేదభూగోళము మనము ప్రకృతితో సంబంధించియున్నంతకాలము పంచభూతసంబంధముతో గోళరూపముతోఁజేరిన ఆత్మస్వరూపకారణ విజ్ఞానరూపములతోఁబ్రవృత్తి నివృత్తిధర్మయుత జగత్తును నళినీదళ జలములట్లు లంటియు నంటకుండు నేటి విజ్ఞాన శాస్త్రజ్ఞులు నిశ్చయించకపోయినను లోపమెంతమాత్రముండజాలదు.

మనోనిశ్చయము, భావనయు సర్వత్ర ప్రధానము. ఈ నిశ్చయముతో సర్వమును బొందఁదగును కాఁబట్టి ఆధ్యాత్మికజ్ఞాన ప్రధానముతో ఆధ్యాత్మిక భూగోళముగను, ఆధిదైవిక వేదవిహితకర్మలతో ఆధిదేవత్వ లోకసంబంధాధిదైవికభూగోళముగను, ఆధిభౌతిక కృషివాణిజ్య వ్యవహారాదుల ప్రధానముతో ఆధిభౌతిక భూగోళముగను త్రివిధములుగ వేదభూగోళమును దలంచవలెను.

నీలోకములోనున్నవారలు వేదవిహిత కర్మలతో దేవలోక సంబంధములును, దేవలోకములో నున్నవారలు జ్ఞానప్రధానముతో అధ్యాత్మిక సంబంధముతో స్వస్వరూపమును బొందగలుగుదురు. ఈ లోకములోనే నీరెండువిధముల నాచరించి ఉభయలోకాదులను బొందవచ్చును. లేక కేవలజ్ఞానముతో నిచ్చటినుండియే స్వస్వ

రూపమును బొందవచ్చును. లేక కేవల కర్మలతో దేవత్వమును బొందవచ్చును. దేవత్వము, ఋషిత్వము, బ్రహ్మత్వము సర్వవిధములతో నీలోకములోనుండి సాధించు మహాదవకాశము మనభరతభూమియందు మాత్రమేకలదు. మరెచ్చటను నిట్టియవకాశములులేవు అంగుచేత భరతభూమి చాలప్రశంసనీయముగ బురాణాదులందు వివరించిరి. ఇట్టిసర్వావకాశములను వర్తమానకాలములో కేవల ప్రత్యక్ష ప్రమాణదర్శన ప్రకృతిసంబంధములనుజూచి వ్యామోహితులుగాక వేద విజ్ఞానదృష్టితో దూరమాలోచించి ఉత్తమలోకప్రాప్తినిగాని స్వస్వరూపమునుగాని బొంద నిశ్చయించుటకే నేనీగ్రంధమునకు వేదభూగోళ నామకరణ మొనరించితిని.

భూరాది సర్వభూతగోళములకు వేదశాస్త్రపురాణాదులును విద్యలును ఉపాసనాది యోగాదులును సమాధులును ఆధ్యాత్మిక విద్యలుగా సర్వము నీభూరాది గోళములనాశ్రయించియేయున్నవి. కృషి వాణిజ్య వ్యవహారవ్యాపారాది స్థూల కర్మలుకేవల మీపృథివీలోక సంబంధ విద్య లే వేదభూగోళమును జేరినవని తక్కుంగల విద్యలు బొత్తిగసంబంధములేదని తలంచరాదు, అటులందలంచితే దేవలోకమందును, ఋషిలోకమందును, బ్రహ్మమానసపుత్ర బ్రహ్మలోకాదులందున్నవారికి గతియేమి? విధానమేమి? విద్యయేమి? మార్గమేమి? యని ప్రశ్నించినచో సమాధానమేమిచెప్పవలెను? వారలు మనవలె జీవరాసులలోను లోకాదులలోను విజ్ఞానములోను జేరినవారలుగనే యున్నారు. మనకంటె నెంత అతీతులైనను దేహాదులు వ్యవహారధర్మములు ప్రతితిగానున్నవి. స్థూలక్రియా కర్మాదులు లేకపోయినను విద్యలు ఉపాసనాదియోగాదులు, సమాధినియమములున్నవి. వేద శాస్త్రపురాణములన్నియును, కాలమును, గర్మలను, ఉపాసనాదియోగాదులను సమాధులను, యజ్ఞయాగాదులను, విద్యలను, కృషివాణిజ్య వ్యవహారాదులను, యంత్ర మంత్ర తంత్రాదులను, ధనుర్వేద గాంధర్వవేదాయుర్వేద విద్యాది సర్వ విద్యలను అనేకముఖములుగా సమష్టితో బోధించియుండగా నవన్నియును నీపంచ భూత భూగోళలోకాదులకు సంబంధించినవై ప్రవృత్త నివృత్తి ధర్మములుగా నున్నందుచేత సర్వవిషయాదులు సర్వవిద్యలు భూగోళమునకు జేరినవై వారివారి యిష్టానుసారము పొందదగినవిగను, అనుష్ఠింపదగినవిగను నున్నందుచేత సృష్టిలో ఆదివిద్య ఆధ్యాత్మిక విద్యయగుటచేత నేను నచ్చటినుండియే ప్రారంభించితిని.

—•—

ॐ श्रीः

॥ श्री गुरुचरणं ॥

శ్రీపరదేవతాయైనమః

వేదభాగోళము

రెండవభాగము

భూతాదిబ్రహ్మాండ భువనకోశ విన్యాసము

ప్రారంభము.

—♦ ప్రార్థన. ♦—

—♦ వేదమునందుఁగల సృష్టిప్రమాణ మంత్రరూప హిరణ్యగర్భాష్టసూక్తులు. ♦—

హరిః ఓం.

సహనావవతు । సహనౌభునక్తు

సహవీర్యం కరవావహై । తేజస్వినావధీతమస్తు మావిద్విషావహై

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

—♦ పురుషసూక్తమందుగల ఉత్తరనారాయణ ఉపనిషత్తు. ♦—

అద్భ్యస్సంభూతః పృథివ్యైరసాచ్చ। విశ్వకర్మణస్సమవర్తతాధి

తస్యత్వష్టా విదధద్రూపమేతి తత్పురుషస్య విశ్వమాజానమగ్రే ॥ ౧ ॥

వేదాహమేతంపురుషంమహాన్తమ్ ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్

తమేవం విద్వానమృత ఇహభవతి। నాన్యః పంథా విద్యతేऽయనాయ॥ ౨ ॥

ప్రజాపతిశ్చరతిగర్భే అంతః। అజాయమానో బహుధావిజాయతే

తస్యధీరాః పరిజానన్తియోనిమ్। మరీచీనాం పదమిచ్ఛన్తి వేధసః ॥ 3 ॥

యోదేవేభ్య ఆతపతి యో దేవానాం పురోహితః ।
పూర్వోయో దేవేభ్యో జాతః । నమోరుచాయ బ్రాహ్మయే ॥ ४ ॥
రుచం బ్రాహ్మం జనయంతః దేవా అగ్రే తదబ్రువన్ ।
యస్త్వైవం బ్రాహ్మణో విద్యాత్ తస్య దేవా అసన్వశే ॥ ५ ॥
హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ అహోరాత్రే పార్శ్వే నక్షత్రాణి రూపమ్ ।
అశ్వినౌ వ్యాత్తమ్ ఇష్టం మనిషాణ। అముం మనిషాణ। సర్వం మనిషాణ ॥ ६ ॥

తా॥ తత్పురుషముఖస్వరూపుడగు ఆదినారాయణుడు జలమునుండియు వాటి రసమునుండియు భూమికొఱకు అవతరించి త్వష్టప్రజాపతిని రూపమాత్ర సృష్టిచేయ నియమించెను. అందువలన అతనికి విశ్వమనునది సృష్ట్యాదియందే జన్మసిద్ధమని మొదటిమంత్రార్థము॥ ౧ ॥

ఆమహాపురుషుని నేనెరుగుదుననియు, స్థూలజగత్సృష్టిహేతువగు తమస్సునకు పరమందు ఆదిత్యవర్ణుడైయున్నాడనియు అతని నీలాగు తెలుసుకొన్నవాడు నీసృష్టియందు అమృతస్వరూపుడేయగుననియు నీజ్ఞానముతప్ప మోక్షమునకు మరొకమార్గమే లేదని రెండవమంత్రార్థము॥ ౨ ॥

ఈసృష్టిగర్భమందు ప్రజాపతిరూపుడై జన్మయనునది లేకయే తనమాయచే బహువిధముల జాయమానుడగుచున్న ఆతత్పురుష నారాయణుని యోనినిధీరులగు వారే తెలుసుకొనుచున్నారని మూడవమంత్రార్థము. మరియు కార్యబ్రహ్మరూపులగువారతని కిరణములయొక్క పదమునుమాత్రమే సంకల్పించుకొనుచున్నారని మూడవమంత్రార్థము॥ 3 ॥

ఏ తత్పురుషనారాయణుడు దేవతలకొఱకే ప్రకాశించుచు వాటికిపురోహితుడై ఆదేవతలకంటె ముందుపుట్టియుండెనో, మూలబ్రహ్మకు కిరణరూపుడో యాయాదినారాయణునకొఱకు నమస్కారము॥ ४ ॥

ఇట్లు పరబ్రహ్మ కిరణస్వరూపుడగు నీత్వష్ట నే కర్మదేవతలును, బ్రాహ్మణులును తెలుసుకొందురో వారిస్వాధీనములో సమస్తదేవతా చక్రముండును॥ ५ ॥

కావున ఓతత్పురుష నారాయణా! వెలుపల దుష్కర్మలయందు లజ్జయు

లోపల త్రియీవేద్యమగు వైదికలక్ష్మియు నీకుభార్యలు. అహోరాత్రములు రెండును దక్షిణోత్తరపార్శ్వములు. నక్షత్రములే నీస్వరూపము. అశ్వినీదేవతలే నీముఖవ్యాప్త్యాతిస్వరూపము. కావున ఇష్టముచే (యాగముచే) సంకల్పింపుమా యనియు సర్వసంకల్పమాత్రమును సత్యమునుగా జేయుమనియు సారవమాత్రార్థము. ఇట్టీయుత్తరనారాయణ మంత్రార్థమును విమర్శించగా దీనికి పూర్వమందుగల పురుష సూక్తము కార్యబ్రహ్మాభూతిని చెప్పుచున్నదై పూర్వనారాయణస్వరూపమును చెప్పకయే తెలియుచున్నది. ఇందలివిశేషార్థంబులు ప్రథమభాగమందు గననగును.

—♦ నాలుగవకాణ్డ ప్రథమప్రశ్న - ౮-వ అనువాకము - మహాగ్నిచయనము. ♦—

౧. హిరణ్యగర్భస్సమవర్తతాగ్రేభూతస్య జాతః పతిరేక ఆసీత్
సదాధార పృథివీంద్యామ్ ॥౩౧॥ ఉతేమాం కస్మైదేవాయ
హవిషా విధేమ॥

౨. యః ప్రాణతో నిమిషతో మహిత్వైక ఇద్రాజా జగతో బభూవ।
య ఈశే అస్యద్విపదశ్చతుష్పదః కస్మైదేవాయ హవిషావిధేమ॥

౧. ప్రజాపతిసృష్ట్యాదియందే ప్రవృత్తిధర్మముగలవాడై పుట్టినభూతముల కెల్ల దానేభూతపతియై అద్వితీయుడై ద్యావాపృథ్వుల రెంటికి ఆధారభూతుడైయున్న ప్రజాపతికి హవిస్సుచేత యజ్ఞముచు జేయుచున్నాము.

౨. జీవించుచున్నట్టియుఁ గనుమూసియున్నట్టియు జగత్తునకంతకు నధిపతియై ద్విపాద, చతుష్పాద భూతములకంతకు నియామకుడైన ప్రజాపతికొఱకు యజ్ఞమును జేయుచున్నాము.

3. య ఆత్మదా బలదా యస్యవిశ్వ ఉపాసతే ప్రశిషం యస్య దేవాః।
యస్యఛాయాఽమృతం యస్యమృత్యుః కస్మైదేవాయహవిషా విధేమ॥

తా॥ యేప్రజాపతిజగత్తునకంతకు ఆత్మయు బలమునిచ్చుచుండునో, యెవని యాజ్ఞను దేవతలందరు శిరసావహించుచుందురో, యెవనిశుక్లకృష్ణఛాయయే అమృతమనియు మృత్యువనియు చెప్పబడునో అతనికొఱకు యజ్ఞమునుజేయుచున్నాము.

౪. యస్యేమే హిమవన్తో మహిత్వా యస్యసముద్రగ్ం రసయాసహ ॥3౨॥
ఆహుః। యస్యేమాః ప్రదిశోయస్య బాహూకస్మై దేవాయహవిషా
విధేమ॥

తా॥ హిమవత్పర్వతములతోఁగూడిన భూమియు జనులు సముద్రము నెవని శరీరమై దిశలు విదిశలుగూడ యెవనికి బాహువులగుచున్నవో ఆప్రజాపతికై యజ్ఞముచేయుచున్నాము.

౫. యంక్రన్దసీ అవసాతస్తభానే అభ్యైక్షేతాంమనసా రేజమానే।
యత్రాధిసూర ఉదితౌ వ్యేతి కస్మైదేవాయహవిషావిధేమ॥

తా॥ ఏప్రజాపతి నుద్దేశించి మొఱపెట్టుచున్న నీద్యావాభూములు మనస్సుచేతనే ప్రకాశింపుచున్నవో ఏమనస్సునందు సూర్యుడుదయించుచుండగా మొఱపెట్టెడు ధ్వనిసూర్యరూపమై పోవుచున్నదో ఆప్రజాపతికొఱకు యజ్ఞమునుజేయుచున్నాము.

౬. యేనద్యౌరుగ్రా పృథివీచదృఢేయేనసువస్స్తభితం యేననాకః
యోఅన్తరిక్షే రజసో విమానః కస్మైదేవాయ హవిషావిధేమ॥

తా॥ ఏప్రజాపతిచేత ఉగ్రమగు అంతరిక్షమున్ను పృథివియు దృఢములైయున్నవో ఎవనిచే స్వర్గలోకము స్తంభితమైయున్నదో ఏప్రజాపతి అంతరిక్షమందు రజస్సువల్ల నవిమనస్కుడైయుండెనో అతనికొఱకు యజ్ఞమునుజేయుచున్నాము.

౭. ఆపోహయన్మహతీర్విశ్వమ్॥ 33 ॥ ఆయన్దక్షం దధానా జనయన్తీ
రగ్నిమ్। తతోదేవానాం నిరవర్తతాసురేకః కస్మైదేవాయహవిషా
విధేమ॥

తా॥ జలదేవతలచే నప్పులనృజింపబడిన యగ్నియందు సంసారనివృత్తికై కర్మదేవతలే ప్రజాపతికై హవిస్సుల వేల్తురో యాప్రజాపతికై యజ్ఞమాచరించుచున్నాము.

౮. యశ్చిదాపో మహినాపర్యపశ్యద్దక్షం దధానా జనయన్తీరగ్నిమ్।

యోదేవేష్వధిదేవఏక ఆసీత్కస్మైదేవాయహవిషావిధేమ॥ ౩౪ ॥

"అగ్నిస్సరస్వతీద్యాగ్ం సహవిశ్వం చతుస్త్రిగ్ంశచ్ఛ॥ ౮ ॥

ఊర్ధ్వాయః ప్రాణతోయఆత్మదాయస్యేమేయంక్రన్దసీయేనద్యౌరాపోహాయ

త్తతోదేవానాం యశ్చిదాపోమోదేవేషునవ

తా॥ చిన్మయుడగు యేప్రజాపతి సమర్థుడగు అగ్నినిపుట్టించుచున్న ఆపో దేవతలను సాక్షిభూతుడై చూచుచున్నాడో దేవతలందరికంటెను నధికుడగు దేవతయగుచున్నాడో అట్టిప్రజాపతికొఱకు యజ్ఞమునుజేయుచున్నాను.

—◆—

మహత్తత్వ వివరము.

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - సప్తమోధ్యాయం.

పాదగమ్యంతు యత్కించిద్వస్త్వస్తి పృథివీమయం। సభూర్లోక స్సమాఖ్యాతో విస్తారోస్యమయోదితః॥ ౧౬ ॥ భూమిసూర్యాంతరంయత్తు సిద్ధాదిముని సేవితం। భువర్లోకస్తుసోప్యుక్తో ద్వితీయోమునిసత్తమ॥ ౧౭ ॥ ధ్రువసూర్యాంతరం యత్తునియుతాని చతుర్దశ। స్వర్లోకస్సోపిగదితో లోకసంస్థాన చింతకైః॥ ౧౮ ॥ త్రైలోక్యమేతత్కృతకం మైత్రేయ పరిపఠ్యతే। జనస్తపస్తథా సత్యమితిచాకృతకత్రయమ్॥ ౧౯ ॥ కృతాకృతయోర్మధ్యే మహర్లోక ఇతిస్మృతః॥ శూన్యో భవతి కల్పాంతే యోఽత్యంతం నవినశ్యతి॥ ౨౦ ॥ ఏతేసప్తమహాలోకా మైత్రేయ కథితాస్తవ। పాతాళానిచసప్తైవ బ్రహ్మాండస్యైషవిస్తరః ౨౧ ॥ ఏతదండకటాహేన తిర్యక్చోర్ధ్వమధస్తథా। కపిత్థస్యయథాబీజం సర్వతోవైసమావృతమ్॥ ౨౨ ॥ దశోత్తరేణ పయసామైత్రేయాండంచ తద్వృతమ్। సర్వోఽంబుపరిధానో సౌవహ్నినావేష్టితోబహిః ౨౩ ॥ వహ్నిశ్చవాయునా వాయుర్మైత్రేయ నభసావృతః। భూతాదినా నభస్సోఽపి మహతాపరివేష్టితః। దశోత్తరాణ్యశేషాణి మైత్రేయైతాని సప్తవై॥ ౨౪ ॥ మహాంతంచ సమావృత్యప్రధానం సముపస్థితమ్। అనంతస్యనత

స్యాంత స్సంఖ్యానం నాపి విద్యతే॥ ౨౫ ॥ తదనంతమసంఖ్యాత ప్రమాణంచాఽపి
వై యతః। హేతుభూతమశేషస్య ప్రకృతిస్సాపరా మునే॥ ౨౬ ॥ అండానాంచ సహ
స్రాణాం సహస్రాణ్యయుతానిచ। ఈదృశానాం తథాతత్ర కోటి కోటిశతానిచ ॥ ౨౭॥
దారుణ్యగ్ని ర్యథా తైలం తిలేతద్వత్పుమానపి। ప్రధానేఽవస్థితో వ్యాపీ చేతనాఽఽ
త్మాఽఽత్మవేదనః॥ ౨౮ ॥ ప్రధానంచ పుమాంశ్చైవ సర్వభూతాత్మభూతయా।
విష్ణుశక్త్యా మహాబుద్ధే వృతౌ సంశ్రయధర్మిణౌ॥ ౨౯ ॥ తయోస్సైవ పృథగ్భావ కార
ణం సంశ్రయస్యచ। క్షోభ కారణభూతాచ సర్గకాలే మహామతే॥ ౩౦ ॥ యథా
సక్తం జలేవాతో బిభర్తి కణికాశతమ్। శక్తిస్సాఽపి తథా విష్ణోః ప్రధానపురుషాఽఽ
త్మకమ్॥ ౩౧ ॥ యథాచపాదపో మూలస్కంధశాఖాది సంయుతః। ఆదిబీజాత్ప్ర
భవతి బీజాన్యన్యానివైతతః ॥ ౩౨ ॥ ప్రభవంతి తతస్తేభ్యస్సంభవంత్యపరేద్రుమాః
తేఽపితల్లక్షణద్రవ్య కారణాఽనుగతాముమనే॥ ౩౩ ॥ ఏవమవ్యాకృతాత్పూర్వం జాయం
తే మహదాదయః। విశేషాఽంతాస్తతస్తేభ్యస్సంభవంతి సురాదయః। తేభ్యశ్చపు
త్రాస్తేషాంచ పుత్రాణా మపరేసుతాః॥ ౩౪ ॥ బీజవృక్షప్రరోహేణ యథానాప
చయస్తరోః। భూతానాం భూతసర్గేణనైవాఽస్త్యపచయస్తథా। ౩౫ ॥ సన్నిధానా
ద్యథాకాశ కాలాఽద్యాఃకారణంతరోః। తథైవాపరిణామేన విశ్వస్యభగవాన్
హరిః॥ ౩౬ ॥ వ్రీహిబీజే యథామూలం నాళం పత్రాఽంకురౌతథా। కాండం
కోశస్తథాపుష్పం క్షీరం తద్వచ్చతండులం॥ ౩౭ ॥ తుషః కణాశ్చసంతోవైయాం
త్యావిర్భావమాత్మనః। ప్రరోహ హేతుసామగ్ర్యమాసాద్యమునిసత్తమ॥ ౩౮ ॥
తథాకర్మస్వనేకేషు దేవాఽఽద్యాస్సమవస్థితాః। విష్ణుశక్తిం సమాసాద్య ప్రరోహ
ముపయాంతివై॥ ౩౯ ॥ సచవిష్ణుః పరంబ్రహ్మ యతస్సర్వమిదంజగత్ జగచ్చయో
యత్రచేదం యస్మింశ్చలయమేష్యతి॥ ౪౦ ॥ తద్బ్రహ్మపరమంధామ సదసత్పరం
పదమ్। యస్యసర్వమభేదేన జగదేతచ్చరాచరమ్॥ ౩౧ ॥ సఏవమూలప్రకృతి
ర్వ్యక్తరూపీజగచ్చసః। తస్మిన్నేవలయంసర్వం యాతితత్రచతిష్ఠతి॥ ౪౨ ॥ కర్తా
క్రియాణాం సచఇజ్యతే క్రతుస్సఏవ తత్కర్మఫలంచతస్య। స్రుగాదియత్సాధనమప్య
శేషం హరేర్నకించిద్వ్యతిరిక్తమస్తి॥ ౪౩ ॥

—♦ మ హ త్త త్త్వ ము. - విష్ణు. ద్వితీ. అధ్యా ౭. ♦—

పార్థివాంతమగు శరీరముతో ఏకపాద్విభూతిగ వ్యవహరింపబడుచున్న వస్తు
మాత్రములన్నియును భూర్లోకమని, దీనివిషయవిస్తారమును నాచేత మీాకిదివరకే

చెప్పబడెను. ఇట్టిభూర్లోకమునకును, సూర్యునికిఁగల అంతరాళమే సిద్ధాదిమునిసేవితమయి రెండవదియగు భువర్లోక వ్యాహృత్యర్థరూపముగా లోకమనియును జెప్పబడెను. సూర్యుడు మొదలు పరభాగములోఁగల ధ్రువగ్రహమువఱకు పదునాలుగు లక్షల పరిమాణముగలదియును లోకసంస్థానచింతకులచే స్వర్గలోకమనియు సువః అనెడు వ్యాహృతిగ మూడవదిగ జెప్పబడుచున్నది. వీటికే త్రైలోక్యమనిపేరు. ఇవికృతకములని యుపనిషత్తులందుఁ బఠింపబడుచున్నవి. ఇటులనే వీటికావల లోకాదులగు జన, స్తప, సత్యములనెడి వ్యాహృతినామములతో జెప్పబడుచున్న యీ లోకత్రియ మకృతకమని చెప్పబడుచున్నవి. ఇట్టికృతాకృతక లోకత్రయములకు మధ్యలోనున్నది మహావ్యాహృత్యర్థమగు మహర్లోకమని స్మృతులచే జెప్పబడుచున్నది. ఈ రెండును కల్పాంతమందు శూన్యమగునుగాని అత్యంతవినాశనము (సంపూర్ణ) మాత్రముగా నేరదు. ఓమైత్రేయా! యేడుమహాలోకములనుగుఱించి నీకిదివఱకే చెప్పబడినది. ఇటులనే సప్తపాతాళాదిలోకాదులుగూడ నున్నవి. ఇదే బ్రహ్మాండముయొక్క విస్తారము. ఈచతుర్దశభువనములుకలిసి అడ్డముగను, ఊర్ధ్వముగను, పరిణామముతో అండకటాహముగనున్నది ఇవి వెలగపండులోని బీజములవలె సర్వవిధములుగ నావరింపబడియున్నవి. ఇట్లావరింపబడిన యీభువనబ్రహ్మాండమునకు బదిరెట్లధికముగాఁగల పరిణామముతో జలభూతముచే నావరింపబడియున్నది. ఇట్టిపద్మాంబు పరిధానమగు నీజలభూతమును బహిరావరణముగా బదిరెట్లధికముగా వహ్నిభూతముచే చుట్టుచుట్టియున్నది. ఇటులనే యావహ్నిభూతమునకు వాయుభూతమును నీవాయుభూతమున కాకాశభూతము చుట్టుచుట్టియొకదానికొకటి ఆవరణముగా బదిరెట్లధికముతోనున్నది. మరల నీయాకాశమునకు భూతాదులహంకారముచేతను నాఅహంకారము మహత్తత్వముచేతను చుట్టుచుట్టబడి యొకదానికంటె మరొకటి పదిరెట్లధికముగ నున్నవి. ఈపదిరెట్లు ఔపచారికముగ దెలియవలెను. ఇట్టిమహత్తత్వాహంకారమును అవ్యక్తమూలప్రకృతియని జెప్పబడుచున్న మూలతత్త్వమావరించియున్నది. దీనికిఁగారణముగ అనంతము నాద్యంతరహితమునగు పరమాత్మయేయున్నదవి తెలియవలెను. ఇట్లుసకలసృష్టికిని అంతమునకును, అతీతమునకును మూలకారణమగుచున్నదే పరాప్రకృతియనియు జెప్పబడుచున్నది. ఇట్టిబ్రహ్మాండ సహస్రములు అయుత, నియుత, ప్రయుతార్బుద సంఖ్యాకములనేకములుగనున్నవి, దారువునందగ్నివలెను, దిలలయందు దైలమువలెను గూఢప్రధానుడని జెప్పబడుచున్న. పురుషచైతన్య మాపరాపర ప్రకృతి

యందే సర్వవ్యాపియు, చేతనాత్మకుడుగ స్వయంప్రకాశ జ్ఞానరూపుడుగ నున్న వాఁడు. ఇట్టిప్రధానపురుష సర్వభూతాత్మ భూతాత్మకమగు విష్ణుశక్తిచే నావృతమై ఆశ్రయాశ్రయ భావములచే ధర్మాధర్మివ్యవహారమునుగూడ బొందుచున్నాడు. అట్టిప్రకృతి పురుషులకు నాపగాప్రకృతియే వారిపృథగ్భావమునకును ఆశ్రయాశ్రయి భావమునకును గారణభూతమగుచు సృష్టికాలమందు ఆత్మక్షోభ కారణ భూతమగుచున్నది.


అదెట్లన ఒకగుహాపరమాణు శతవాయువును భరించునటు లావిష్ణువు ప్రకృతి పురుషోభయాత్మికముగూడ తానేయగుచున్నాడు. ఒకవృక్షమెట్లు మూల, ప్రకాండ శాఖాదులతోగూడి అదిలో బీజమువల్లఁదాను సృష్టియై తరువాత ననంతములగు బీజములను దననుండి పుట్టించునో తదుపరి నాయనంత బీజములవల్ల మరికొన్ని సజాతీయ విజాతీయ, స్వగతభేదయుక్తములగు వృక్షములనుబుట్టించు చుండునో యటులనే యీపరాప్రకృతులు రెండును ద్రవ్యకారణానుగతములై యున్నవి. ఇట్లవ్యాకృతమగు మూలప్రకృతి సృష్ట్యాది క్రమసృష్టిచే మహదాదులతో గ్రమక్రమముగ మూలమునుండి రాబడినవని తెలియవలెను. అన్నియును దమతమ విశేషములచే అంతమగునవగుటచే బీజాంకురన్యాయముగ నీసంసారవృక్షమున కెప్పటికిని క్షయము లేకయే పెరుగుచుండును. ఆమూలప్రకృతి పురుషునివలన నెట్లు ఆకాశ, కళాదులు వృక్షమునకు కారణభూతములో యాప్రకారము పరిణామము లేకయే విశ్వమున కంతకు బరమపురుషుడు భగవంతుఁడునగు శ్రీహరి సర్వకారణభూతుడగుచున్నాడు. అదెట్లన వడ్లగింజ మూలము, నాళము, స్తంభము, పత్రాంకురములు, కాండ, కోశాదులు, పుష్పము, క్షీరము (రసము) వృద్ధిజెంది ముదిరి పరిపక్వమగుటచే తండులముగుచుండును. ఆతండులమునకు పైపొట్టుకణములు నకురముగల్గి మఱల సస్యప్రరోహమునకు సమాశ్రయమగుచున్నది. అటులనే శ్రీవిష్ణుశక్తియని జెప్పబడుచున్న నామూలప్రకృతినిబొంది నానాకార జగత్తులు ప్రరోహము (అంకురించుట) బొందుచున్నవి. అందువలన నావిష్ణువే పరబ్రహ్మము, జగత్తనియు, జగత్కారణమనియు, జెప్పబడు ఎవనివలన జగత్తులు సృజింపబడుచున్నవో యెచ్చట స్థితిలయాదులగుచున్నవో యాప్రకృతి పురుషోభయరూప మావిష్ణువేయని చెప్పబడుచున్నది. ఈచరాచరాత్మకమగు జగత్తంతయు నెవనియందు నభేదముగనుండునో అదే శ్రీమహావిష్ణువు మూలప్రకృతియు జగత్తునదేయని నామత్రయములచే వ్యవహరింపబడుచున్నది. అందువలన సర్వమాతనియందే యుండుటచేత సర్వమతడేయని

చెప్పబడుచున్నది. యజ్ఞమును జేయించువాడును, యజ్ఞమును, యజ్ఞరూపుడు కారణ క్రతువు, కాలము (సంవత్సరాత్మకము) యజ్ఞకర్మఫలస్వరూపుడు. సాధనములగు, సృక్స్రువములు సర్వము శ్రీమహావిష్ణువునకంటె వేరేదియును లేదని భావము.

దేవగృహాగ్నుల వివరణము.

వాయుపురాణం - అధ్యా. ౫౩ - పుట ౭౯.

ఋషయః ఊచుః యదేతదుక్తం భవతా గృహాణ్యేతాని విస్తృతం॥ కథం దేవగృహాణిస్యుః కథంజ్యోతీంషి వర్ణయ॥ ౨॥ ఏతత్సర్వం సమాచక్ష్వ జ్యోతిషాంచైవ నిశ్చయం। శ్రుత్వాతు వచనం తేషాం తదాసూతః సమాహితః॥ ౩॥ అస్మిన్నర్థే మహాప్రాజ్ఞైర్యదుక్తం జ్ఞానబుద్ధిభిః। తదోఽహం సంప్రవక్ష్యామి సూర్యాచంద్రమసోర్భవం। యథా దేవగృహాణీహ సూర్యాచంద్రమసోగృహం॥ ౪॥ అతఃపరం త్రివిధాగ్నే ర్వక్ష్యేఽహం తుసముద్భవం। దివ్యస్యభౌతికస్యాగ్నే రథాగ్నేః పార్థివస్యచ॥ ౫॥ వ్యుష్టాయాంతు రజన్యాంవై బ్రహ్మణోఽవ్యక్తజన్మనః। అవ్యాకృతమిదంత్వాసీన్నైశేన తమసావృతం॥ ౬॥ చతుర్భాగావశిష్టేఽస్మిన్ పార్థివః సోఽగ్నిరుచ్యతే। యశ్చాసౌ తపతేసూర్యే శుచిరగ్నిస్తు సస్మృతః॥ ౭॥ వైద్యుతాఖ్యాస్తు విజ్ఞేయస్తేషాం వక్ష్యేఽథలక్షణం। వైద్యుతో జారరః సౌరో హ్యపాంగర్భాస్త్రయోఽగ్నయః। తస్మాదపః పిబన్ సూర్యో గోభిర్దీప్యత్యసౌదివి॥ ౮॥ వైద్యుతేన సమావిష్టో వార్క్ష్యోనాద్భిః ప్రశామ్యతి। మానవానాంచ కుక్షిస్థోనాద్భిః శామ్యతి పావకః॥ ౯॥ అర్చిష్మాన్ పరమఃసోఽగ్నిః ప్రభవో జారరస్స్మృతః। యశ్చాయం మండలీశుక్లో నిరూష్మా సంప్రకాశతే॥ ౧౦॥ ప్రభాహిసౌరీపాదేన హ్యస్తంయాతి దివాకరే అగ్నిమావిశతే రాత్రౌతస్మాద్దూరాత్ప్రకాశతే॥ ౧౧॥ ఉద్యంతంచ పునఃసూర్యమౌష్ణ్యమాగ్నేయ మావిశత్। పాదేనపార్థివస్యాగ్నే స్తస్మాదగ్ని స్తపత్యసౌ॥ ౧౨॥ ప్రకాశశ్చ తథౌష్ణ్యంచ సౌరాగ్నేయేతు తేజసీ। పరస్పరానుప్రవేశాదాప్యాయేతే దివానిశం॥ ౧౩॥ ఉత్తరేచైవ భూమ్యర్ధే తస్మాదస్మింశ్చ దక్షిణే ఉత్తిష్ఠతిపునఃసూర్యే రాత్రిరావిశతేఽప్యపః। తస్మాత్తామ్రా భవంత్యాపో దివారాత్రిప్రవేశనాత్॥ ౧౪॥ అస్తంయాతి పునఃసూర్యే అహర్వైప్రవిశత్యపః।



2. స్థూల బ్రహ్మాండగోళవివర చిత్రపటము.

(2) స్థూలబ్రహ్మాండగోళ చిత్రపట వివరము.

1=సప్తదశ్యాత్మస్వరూపామృత ధ్రువచంద్రకళ. 2=ఉభయమధ్య సంధిరూపబిందువు, 3=సృష్టిరూపకారణాధోముఖ చంద్రషోడశీకళ. 4=పరాశక్తిలోకము. 5=శివకైలాసము, 6=గోలోకము, 7=విష్ణులోకము, 8=ఈబ్రహ్మాండ సృష్టికర్తయగు బ్రహ్మయుండు సత్యలోకము 9=తపోలోకము, 10=జనలోకము, 11=మహర్లోకము, 12=వియన్మార్గ స్వర్గగామిని, జ్ఞానరూపగంగను, [illegible]ముతో మహాపవిత్రరూపిణిగ క్రిందిలోకాదులలో తోయభూతరూపగంగను సమన్వయము. ఇది ధ్రువరూప విష్ణుపదమునుండి శింశుమారములో ప్రవహించి మేరుశిరముతోనున్న బ్రహ్మసరస్సులోఁజేరి, చతుర్దిశలద్వారములనుండి ప్రవాహరూపములతో మేరువుపైనుండి క్రిందికి నాలుగుదిక్కులందు నాలుగుపేరులతో జలపాతధారలై యీజంబూద్వీపములోఁ జతుర్దిశలందుఁబడి సర్వమును మహాపవిత్రవంతముగఁజేసి సముద్రమును జేరును. ఈ ప్రవాహరూప జలపాతధారయే దక్షిణదిశలోనున్న మనభారతభూమిలోని హిమాలయపర్వత శిఖరముపైఁబడి ప్రవహించి శ్రీప్రయాగ కాశీక్షేత్రములందు శ్రీగంగానది యనుపేరుతో ప్రవాహరూపమై తుదకు కాళీఘట్ట పట్టణమున (కలకత్తా)గల సముద్రములో తొమ్మిదిశాఖలుగ, నవద్వీపముల[illegible]సముద్రములోఁజేరును. ఇందులో శ్రీ కాశీక్షేత్రములోగల బ్రహ్మనాళమునుండి పాతాళవాహినిగా సప్తపాతాళాదులందును ప్రవేశించి తుదకు శ్రీఅనంతరూప ఆదిశేషునివఱకుజేరెను. ఇచ్చట నీత్రివర్గములనావరించి ధ్రువమండలమునకు సమానకక్ష్యగాఁ బరిధిగానున్న దేవాలయాకారరూప సీమాపర్వతమే లోకాలోకపర్వతము. దీనిమీద నాలుగుకరీంద్రములున్నవి. 1=వృషభము, 2=పుష్పదంతము, 3=వామనము, 4=అపరాజితము. ఒకప్పుడు యీకరీంద్రముల తొండములనుండి పగటిపూట జలధారలు మేఘములుబొత్తిగాలేని కాలములో సూర్యప్రకాశమున్నపుడు క్రిందబడును. ఇవి మనమున్న భారతభూమిలోఁగూడఁబడును. ఈజలధార బిందువులు బడినవారలపుణ్య మతిశయము. దీనినే దివ్యస్నానమని వేదపురాణములందు వచించిరి. శ్రీవిష్ణుపురాణములో నీవిషయప్రమాణములుఁగూడనున్నవి. ఇచ్చటికూర్ధ్వములోఁగల బ్రహ్మలోకాదులు [illegible]లుగు ముగిసెను.

13=ధ్రువమండల ధ్రువస్థానమని విష్ణుపదమని దీనికి నామాంతరములు. 14=శింశుమారము. సర్వతారాగణయుక్త దివ్యతేజోమండలము, సువర్లోకము.

దీనినే శ్రీవిష్ణు దివ్యస్వరూప కుండలీభూత దేహమనియు దీనిని ప్రాతఃకాలము సంధ్యా
యందు ధ్యానించువారలపుణ్యము వర్ణనాతీతమనియు పురాణములందును వేదములం
దును జెప్పఁబడెను. ఈశింశుమారము రెండుభాగములుగనున్నది. 15=ఎఱుపు
రంగుతోనున్నదే ఉత్తరాయణార్చిరాది మార్గమనియు దేవయానమనియు దేవతలకు
పగలనియు, 16=నీలిరంగుతోనున్నదే దక్షిణాయన ధూమాదిమార్గము పితృయా
నము, దేవతలకు రాత్రికాలమనియును శ్రీగీతాదులలో నుదహరించిన ప్రమాణ
ములకు సంబంధించినవిగా తెలియవలెను. 17=మేరుపీఠముపైనున్న అష్టదిక్పాలుర
పురములు. మధ్యలో బ్రహ్మపురియున్నది. మనము శాంతిమొదలగు సర్వవిష
యాదులందు వాడుకగానున్న ఆవాహన కలశస్థాపనచేయు మండలయంత్రమిదే.
18=రాహుకేతువుల మండలము, 19=కిన్నర కింపురుషాది దేవగంధర్వులమండ
లము, 20=రాక్షసులమండలములు, 21=ఋషులమండలము, 22=మేఘమం
డలము, 23=సూర్యరథము, రథచక్రము, సప్తఛందాశ్వములు. (గుర్తులు 0000000)
రథముపైన సారథి అనూరుడు, రథపీఠముపైన శ్రీసూర్యభగవానుఁడున్నారు.

— క్రిందిభాగములోఁగల సంఖ్యలవివరము —

1=శుద్ధోదకసముద్రము. ఈ శుద్ధోదకసముద్రమునకును లోకాలోక ప
మునకును మధ్యలోఁగలది సైకతస్వరూపస్నిగ్ధ స్వర్ణభూమి, 2=పుష్కరద్వీ
3=పుష్కరద్వీపములోఁగల మానసోత్తరపర్వతము. ఇదిసూర్యమండలమ
ఉన్నతమైయుండుటచేత సూర్యరథచక్రమున కాధారమార్గభూమిగ మేరువ
నకు జుట్టువలయాకారముగనున్నది. పుష్కరద్వీపమధ్యభాగములో నిది సీమి
తముగ రెండుభాగములకు విభజనగానున్నది. 4=క్షీరసముద్రము, 5=
ద్వీపము, 6=దధిసముద్రము, 7=శాకద్వీపము, 8=సర్పిసముద్రము, 9
ద్వీపము, 10=సురాసముద్రము, 11=కుశద్వీపము. 12=ఇక్షురస
13=ప్లక్షసముద్రము, 14=జంబూద్వీపము దీనిచుట్టుచుట్టినదే లవణసము
సముద్రములు, ద్వీపములు వలయాకారముతో నొకదానిపైనొకటి యంత
ఉపరిలో నధిక విశాలముతో మేరువుపరిధివరకునున్నవి. జంబూద్వీపము
భాగములుగ విభజింపఁబడినది. అవే నవవర్షములు. అందులో దక్షిణ
గడపటనున్నదే మనభారతభూమి. ప్రతివర్షభూమికిని మధ్యలో విభజనగ
ర్వతములున్నవి. మనకుఁగల సీమాపర్వతమే హిమాలయపర్వతము,

జంబూద్వీపమధ్యలోనున్నదే మేరుపర్వతము. ఈపర్వతముక్రింద విశాలము కొంచె ముగను ఊర్ధ్వములో నెక్కువగనున్నది. 16=మానసోత్తరపర్వతముపైన మన పశ్చిమదిశలోనున్నది వరుణపురి, 17=తూర్పుదిశలో నింద్రపురి, 18=దక్షిణ దిశలోని యమపురి, దీనికెదురుగ ఉత్తరదిశలోఁ గుబేరపురమున్నది, 19=నుండి 25 సంఖ్యలవరకు సప్తపాతాళ లోకములు, 26=మహాజలము, 27=అగ్ని, 28=ఆది శేషుని శిరస్సుననున్న మహాకాలాగ్ని, 29=అనంతరూప బ్రహ్మాండాధారాది శేష సంకర్షణుఁడు, 30=శ్రీభగవత్స్వరూప మహాయజ్ఞవరాహావతార విశేషము. 31=శ్రీభగవత్స్వరూప మహాకూర్మావతార విశేషము, 32=మూలాధారమహా శక్తి. ఆదిశేషుని కెదురుగ భూభారమును, గొంతవహించియున్నవే అష్టదిగ్గజ ములు. 1=ఐరావతము, 2=పుండరీకము, 3=వామనము, 4=కుముదము, 5=అంజనము, 6=పుష్పదంతము, 7=సార్వభౌమము, 8=సుప్రతీకము. ఈ సర్వమునుజుట్టి వలయాకారముగనున్నవే సప్తావరణములు. ఈసప్తావరణములకును బ్రహ్మాండగోళమునకును మధ్యలోనున్నది అగమ్యలోకము. మహర్షులకు, దివ్యజ్ఞా నులకు దేవతలకు సాధ్యమైనదిగాని మానవసాధ్యముగానిది.

మనముండునది భూర్లోకమనియు, మేఘమండలములాదిగనున్నది భువర్లోక మనియు శింశుమారమంతయు సువర్లోకమనియు మన వేదపురాణములందుఁ బ్రమా ణములున్నవి. ఇదియొక బ్రహ్మాండము.

—o—

తస్మాన్నక్తం పునః శుక్లాఆపోవిశ్యంతి భాస్కరే॥ ౧౫॥ ఏతేన క్రమయోగేన భూమ్యర్ధే దక్షిణోత్తరే। ఉదయాస్తమయే నిత్యమహోరాత్రం విశత్యపః॥ ౧౬॥ యశ్చాసౌ తపతే సూర్యః పిబన్నంభో గభస్తిభిః। పార్థివో హి విమిశ్రోఽసౌ దివ్యశ్శుచిరితిస్మృతః॥ ౧౭॥ సహస్రపాదః సోఽగ్నిస్తు వృత్తః కుంభనిభశ్శుచిః। ఆధత్తే తత్తురశ్మీనాం సహస్రేణసమంతతః॥౧౮॥ నాదేయీశ్చైవ సాముద్రీః కౌప్యాశ్చైవసధాన్వనీః। స్థావరాజంగమాశ్చైవ యశ్చసూర్యో హిరణ్మయః। తస్యరశ్మిసహస్రంతు వర్షశీతోష్ణనివస్రవం॥ ౧౯॥ విశంతిసర్వదేవాస్తు స్థానాన్యేతాని సర్వశః॥ మన్వంతరేషు సర్వేషుఋక్షసూర్యగ్రహాశ్రయాః ౨౦॥ తాని దేవ గృహాణ్యేవ తదాఖ్యాస్తే భవంతిచ॥

ఇట్లుసర్వదేవతలు సర్వమన్వంతరములందును నీస్థానములలో ఆవేశించిన వారలై నక్షత్రసూర్య గ్రహాశ్రయులగుచుందురు. అందువలన నియ్యది దేవ గృహమని చెప్పబడెను. వేదప్రమాణం.

-♦ సంహితః తైత్తరీయము, ఆరవకాండ, నాలుగవప్రశ్న పదియవ అనువాకము. ♦-

బృహస్పతి ర్దేవానాం పురోహిత ఆసీచ్ఛణ్డామర్కా వసురాణాంబ్రహ్మాణ్యౌ

న్తోదేవాఆసన్బ్రహ్మాణ్వన్తోఽసురాస్తేఽన్యోన్యం నాశక్నువన్నభిభవితుం తేదేవాశ్చ

ణ్డామర్కా వుపామన్త్రయన్త తావబ్రూతాంవరం వృణావహైగ్రహ వేవనావత్రాపి

గృహ్యేతామితి తాభ్యామేతౌ శుక్రామన్థినావగృహ్ణన్తతో దేవాఅభవన్పరాఽసురా

యస్యైవం విదుషశ్శుక్రామన్థినా గృహ్యేతే భవత్యాత్మనాపరా

భారతములో శ్లో॥ "అన్యాతు దానవానాంహి సూర్యాచంద్రమసౌస్మృతౌ" అనియుగలదు. శుక్రుడు, సూర్యుడు మంథియను పేరుగల-సోమగ్రహముచంద్రుడు.

-♦ తైత్తరీయ బ్రాహ్మణము-ప్రథమకాణ్డం-అయిదవప్రశ్న- రెండవఅనువాకం ♦-

"దేవగృహావై నక్షత్రాణి। యఏవం వేద। గృహ్యేవభవతి।

యానివా ఇమాని పృథివ్యాశ్చిత్రాణి। తానినక్షత్రాణి"

పృథివియందుండు చిత్రములే నక్షత్రములనియు దేవగృహములనియుఁ జెప్పబడుచున్నవి.

— దేవగృహాగ్నులు. —

"ఓసూతా! నీవుచెప్పిన విశ్రుతదేవగృహములగు ఖగోళజ్యోతిస్సులెట్లున్న వో విస్తరించి వర్ణింపు"మని ప్రశ్నించిన ఋషులవచనములకు సూతులవారిట్లు చెప్పిరి. దేవగృహమనగా సూర్యచంద్ర గ్రహనక్షత్రాదులుగల ఖగోళము.

ఈవిషయమై మహాప్రాజ్ఞులు సూర్యచంద్రులయొక్క సంసారమునుగూర్చి చెప్పినచరిత్ర మీకు విస్తరింపబడుచున్నది. ఈఖగోళములుగా కనబడుచున్న దేవ గృహములన్నియు సూర్యచంద్రులయొక్క గృహములనియేచెప్పిరి. ఇటుపైన త్రి రూపుడగు అగ్నియొక్క సముత్పత్తి చెప్పబడినది. అగ్ని దివ్యభౌమాంతరిక్ష భేద ములచే మూడువిధములుగ నున్నది. అవ్యక్తప్రాదుర్భావముగల బ్రహ్మకు (దెల్ల వారుచుండ రాత్రిసంబంధమైన తమస్సుచేవ్యాపింపబడిన యీఅవ్యక్తజగత్తునుజూచి నప్రుడు చతుర్భూత రూపముగ పృథివియందుండిన నీయగ్నియే చెప్పబడుచున్నాడు. సృష్ట్యాదియందు సూర్యునియందుండి తపించుచున్న అగ్నియే "శుచి"యని జెప్పబడు చున్నాడు. ఇట్లువైద్యుతాగ్నినిగూడ తెలియవలెను. వైద్యుతాగ్ని జఠరమందుండి సూర్యగర్భోద్భవక ఆపోజ్యోతి స్వరూపాగ్నిత్రయాత్మకమని చెప్పబడుచున్నది. అందు వల్ల ఈ అప్పులను తనకిరణములచేత పానముజేయుచు నాకాశమందు ప్రకాశించు చున్నది. ఈవైద్యుతాగ్నియొక్క సమావేశమునుపొందియు పూర్వముజెప్పిన సూర్యచంద్రులయొక్క సంసారవృత్తము ఉదకములచే శాంతినిబొందుటలేదు. మానవుల జఠరాగ్ని పానీయములచే నుపశమింపబడుటలేదు. ఆపావకాగ్నియుత్కృ ష్టమగు జ్వాలలుగలిగి జన్మప్రదమగుచుండుటచేత జాఠరమని చెప్పబడుచున్నది. మండలాకృతిగలిగి వేడిమిలేనిదై శుక్లవర్ణముతో అనగా చంద్రమండలరూపముతో నేదిప్రకాశించుచున్నదో అది పాదవిభూతితో సూర్యకాంతియేయయి దివాకరుని యందు హస్తగతమగుచున్నది. రాత్రియందు అగ్నియందుప్రవేశించి ప్రకాశించు చున్నది. సూర్యోదయముకాగా నీయగ్నియొక్క ఉష్ణత్వము తిరిగి సూర్యునే పొందుచున్నది. అందువలన పార్థివాగ్నియొక్క యొకపాదమాత్రముచేతనే అగ్ని స్వరూపుడై సూర్యుడును ప్రకాశించుచున్నాడు. అందువలన ప్రకాశము, ఉష్ణ త్వము క్రమముగా సూర్యునియొక్కయు అగ్నియొక్కయు తేజస్సులైయున్నవి. ఇట్లు పరస్పరానుప్రవేశమువలన దివారాత్రములందు సూర్యాగ్నులే ప్రకాశించుచున్నవి భూమియొక్క ఉత్తరార్థమందున్ను దక్షిణార్థగోళమందున్ను సూర్యుడు పర్యాయ ముగ నుదయించుచుండగా రాత్రి నీటియందుప్రవేశించుచున్నది. అందుచేత నీటి

దేవతలు పగటియందు తామ్రవర్ణముగలవారై యుగపడుచుందురు. సూర్యుడస్త మింపగా నీఆపోదేవతలే పగటియందుఁ బ్రవేశించుచున్నారు. అందువలన రాత్రి యందు శుక్లవర్ణముగల భాస్కరునియందు ప్రవేశించుచున్నారు. ఈక్రమయోగ ముచేత భూమ్యర్ధభాగములగు దక్షిణోత్తరగోళములు ఉదయాస్తమయములందు ఆపోదేవతలే నిత్యము అహోరాత్రములందు బ్రవేశించుచుందురు.

ఈసూర్యునియందీయాపోదేవతలను గిరణములచే పానముచేయుచున్న యీ పార్థివాగ్నియే మిశ్రరూపముతో దివ్యమగు శుచ్యగ్నియని చెప్పబడుచున్నది. ఇట్లు సహస్రపాదుడగు నాఅగ్నియే కుంభమువలె వృత్తాకారముగలిగి శుచియను పేరు గలవాడై రశ్మలయొక్క సహస్రముచే నంతటను రసమును గ్రహించుచున్నాడు. ఇందుకు వేదప్రమాణములు.

తైత్తిరీయసంహిత- ఆరవకాండ- నాలుగవప్రశ్నయొక్క ద్వితీయానువాకములో-

యద్వైదివా భవత్యాపోరాత్రిః ప్రవిశతి తస్మాత్తామ్రా ఆపోదివాదదృశ్రే యన్నక్తం భవత్యపోహాః ప్రవిశతి। తస్మాచ్చాంద్రా ఆపోనక్తందదృశే"

—o—

సూక్ష్మముగ ఆత్మనుండి బ్రహ్మాండపువరున కక్ష్యలవివరములు.

—♦ ఆత్మ ♦—

సంవితు - బిందువు (కారణము)

చంద్రకళా - పరాశక్తి -

అవ్యక్త తత్త్వము (ప్రకృతి)

మహాత్త్వం - సదాశివాదిగ పంచబ్రహ్మలు (స్పష్టాస్పష్టం) కేవలశుద్ధజ్ఞాన స్వరూపావరణము. స్వరాట్‌స్వరూపము అంతరము శుద్ధసాత్వికజ్ఞాన స్వరూపము బాహ్యము సాత్వికము.

అవిద్య - మహదహంకారము, మాయస్పష్టము శుద్ధచ్ఛాయ.

తన్మాత్రస్వరూపము, ఆకాశాదిపంచభూతములు, గుణత్రయములు, సమష్టి సంరాట్‌స్వరూపము ఇందులో మహాకారణత్రిమూర్తులు.

విరాట్ - పైవిరాట్టులకు వ్యష్టిగను, మనకు సమష్టిబ్రహ్మాండ విశ్వరూపుడు. ఇది శుద్ధసాత్వికములో అధోభాగమగు తమోంశము. మనకు శుద్ధసత్వ గుణాంశము ఇచ్చటినుండి ఆవరణలోకాదులు.

మహాశివకైలాసము - దేవీపురము. దీనికిందనిటులనే వరుసలుగ క్రింది లోకాదులను గ్రహించవలెను.

గోలోకము	అనంతము.
మహావిష్ణులోకము	౧౬,౦౦,౦౦౦
సత్యలోకము - హిరణ్యగర్భబ్రహ్మలోకము దీనికెదురుగ యోజనవిస్తీర్ణములున్నవి. హిరణ్యగర్భబ్రహ్మాండమునకు ప్రారంభము	౮,౦౦,౦౦౦
తపోలోకము - ఇవన్నియు ఛత్రాకారమున సప్తవరాసివలె నున్నవనిప్రమాణము.	౪,౦౦,౦౦౦
జనలోకము	౨,౦౦,౦౦౦
మహర్లోకము - (ఇదిఉభయమధ్యలోకము) దీనికిరుపార్శ్వములందు ఉభయలోకాదులున్నవి.	౧,౦౦,౦౦౦
ధ్రువస్థానమండలము, (విష్ణుపధము) దీనికిసమానకక్ష్యలో ఆవరణముగ లోకాలోకపర్వతము, దీనిపైనే నాలుగుకరీంద్రములు, లోకపాలురునున్నారు.	౧౩,౦౦,౦౦౦

— దీనిక్రిందనే శింశుమారము. —

ఇదిసర్వతారాగణమయ స్వరూపతేజోలోకస్వర్గము దీనిమధ్యలో అంతరసుషుమ్నగ ఆకాశగంగ. దీనిక్రింద మేరుపురియొక్క ఉపరిపీఠము. దీనిఅంతరములో నీక్రిందవరుసలుగ కక్ష్యలున్నవి.

దీనిమూలపుచ్ఛము ధ్రువునంటియున్నది. ధ్రువునకు సమానముగఁగ్రింద శింశుమారపుచ్ఛాగ్రమందు ప్రజాపతి, ఇంద్రుడు, అగ్ని, వరుణుడు, ధర్ముడు గలరు వీరిక్రింద శింశుమార పుచ్ఛములో ధాత, విధాతయుగలరు,

సప్తఋషిమండలము	౧౧,౦౦,౦౦౦
శనిమండలము	౨,౦౦,౦౦౦
గురుమండలము	౨,౦౦,౦౦౦
కుజమండలము	౨,౦౦,౦౦౦

బుధమండలము	౨,౦౦,౦౦౦
శుక్రమండలము	౨,౦౦,౦౦౦
నక్షత్రమండలము	౧,౦౦,౦౦౦
చంద్రమండలము	౧౨,౦౦౦
సూర్యమండలము	౧౦,౦౦౦
రాహు కేతువులమండలము	౧౩,౦౦౦
సిద్ధవిద్యాధర చారణాదులమండలము	౧౦,౦౦౦
యక్ష రాక్షస ప్రేతపిశాచాదిమండలములు	౧౦,౦౦౦
మేఘమండలము	౧౦౦
మేరువుప్రమాణము	౧,౦౦,౦౦౦
పృథివిలోపల బునాదియోజనములు	౧౬,౦౦౦
పృథివిపై నెత్తుగనున్న యోజనములు	౮౪,౦౦౦
మేరువుఉపరిపీఠవిశాలము	౩౨,౦౦౦

దీనియందు అష్టదిక్పాలకులపురములు, మధ్యబ్రహ్మపురియున్నది.

లోకాలోకపర్వతము (దీనికావల అలోకము)	౧౨,౫౦,౦౦,౦౦౦
స్వర్ణభూమి (అగ్నిమార్గము)	౧,౫౭,౫౦,౦౦౦
శుద్ధోదకసముద్రము	౬౪,౦౦,౦౦౦
పుష్కరద్వీపము	౬౪,౦౦,౦౦౦
క్షీరసముద్రము	౩౨,౦౦,౦౦౦
శాకద్వీపము	౩౨,౦౦,౦౦౦
దధిసముద్రము	౧౬,౦౦,౦౦౦
క్రౌంచద్వీపము	౧౬,౦౦,౦౦౦
సర్పి (నెయ్యి) సముద్రము	౮,౦౦,౦౦౦
కుశద్వీపము	౮,౦౦,౦౦౦
సురసముద్రము	౪,౦౦,౦౦౦
శాల్మలీద్వీపము	౪,౦౦,౦౦౦
ఇక్షుసముద్రము	౨,౦౦,౦౦౦
ప్లక్షద్వీపము	౨,౦౦,౦౦౦
లవణసముద్రము	౧,౦౦,౦౦౦
జంబూద్వీపము	౧,౦౦,౦౦౦

—♦ పాతాళాదులు. ♦—

అతలము	౧౦,౦౦౦	౭౦,౦౦౦
వితలము	౧౦,౦౦౦	
సుతలము	౧౦,౦౦౦	
తలాతలము	౧౦,౦౦౦	
మహాతలము	౧౦,౦౦౦	
రసాతలము	౧౦,౦౦౦	
పాతాళము	౧౦,౦౦౦	

—♦ నరకాదులు. ♦—

భూగర్భములో నొకభాగములోనున్నవి. ఇవి అసంఖ్యాకములులనగా దక్షిణదిశలో పితృలోకమునకు, యమపురికి క్రింద భూగర్భములోనున్నవి.

జలము

అగ్ని

జలం

బ్రహ్మాండాధారాష్టదిగ్గజములు (అష్టప్రకృతులు)

ఆదిశేషుడు (సంకర్షణస్వరూపరుద్రుడు వాయుస్వరూపుడు 30,000 వైశాల్యము

కూర్మము (ఆకాశస్వరూపము)

యజ్ఞవరాహము (పృథివీస్వరూపము)

ఆధారశక్తి (మూలప్రకృతి)

మరల ఆవరణములు (ఇదియొకబ్రహ్మాండము)

బ్రహ్మాండమంతయును ౫౦,౦౦,౦౦,౦౦౦ (ఏబదికోట్ల) యోజన విస్తీర్ణమని ప్రమాణములున్నవి. వాటిని విమర్శించి యిందులోగల సర్వభాగముల విస్తీర్ణములను దీసుకొని గణించి పై మొత్తములకు సరిపోవునా? లేదా? యని యోచింపవలెను. ఇందులో తీసుకొనవలసినవేవి? విడువవలసినవేవి? యని కొన్ని సందేహములున్నవి. లోకాలోక పర్వతమును దీసుకొనవలెనా? విడువవలెనా? యని మొత్తముపై నేబదికోటుల విస్తీర్ణమురావలెను. ప్రమాణములనుబట్టి విరుద్ధములుండవు. మనము తెలిసికొనలేకపోవడమే పొరపాటు. దానినింకను ఆలోచించి మనస్సునకు సంపూర్ణ

ముగఁ దెలిసినఁగాని సిద్ధాంతమునకురాగాదు. అవకాశము, ఆధారములు, సంపూర్ణముగా దొరకక విమర్శించివ్రాయనందుకు క్షమింపవలెను.

—♦—

ఆ వ ర ణ ము లు.

శ్రీవాయుపురాణము - అధ్యా ౫౦

ఏతేసప్తకృతాలోకాః ఛత్రాకారావ్యవస్థితాః ।

శ్లో॥ స్వకైరావరణైః సూక్ష్మైర్ధార్యమాణాః పృథక్ పృథక్॥ ౮౦ ॥ దశభాగాధి కాభిశ్చ తాభిః ప్రకృతిభిర్బహిః । ధార్యమాణా విశేషైశ్చ సముత్పన్నైః పరస్పరం॥ ౮౧ ॥ అస్యాండస్య సమంతాచ్చ సన్నివిష్టో ఘనోదధిః । పృథివీమండలం కృత్స్నం ఘనతోయేన ధార్యతే॥ ౮౨ ॥ ఘనోదధి పరేణాథ ధార్యతే ఘనతేజసా । బాహ్యతోఘనతేజస్తు తిర్యగూర్ధ్వంతు మండలం॥ ౮౩ ॥ సమంతాద్ఘనవాతేన ధార్యమాణం ప్రతిష్ఠితం । ఘనవాతాత్తథాకాశ మహాకాశంచ మహాత్మనా॥ ౮౪॥ భూతాదినా, వృతంసర్వం భూతాదిర్మహతావృతః । వృతో మహానసం తేన ప్రధానే నావ్యయాత్మనా॥ ౮౫ ॥

శ్రీవాయుపురాణము - భువనవిన్యాసము. అధ్యా. ౪౯ - పుట. ౭౧.

కారణైః ప్రాకృతైస్తత్రి హ్యావృతం ప్రతిసప్తభిః॥ ౧౫౧ ॥ దశాధిక్యేన నచాన్యోన్యం ధారయంతి పరస్పరం । పరస్పరావృతా స్సర్వేఉత్పన్నాశ్చ పరస్పరాత్॥ ౧౫౨ ॥ అండస్యాస్య సమంతాత్తు సన్నివిష్టో ఘనోదధిః । సమంతాద్యేన తోయేన ధార్యమాణ స్సతిష్ఠతి॥ ౧౫౩॥ బాహ్యతో ఘనతోయస్య తిర్యగూర్ధ్వను మండలం । ధార్యమాణం సమంతాత్తు తిష్ఠతే ఘనతేజసా॥ ౧౫౪॥ అయోగుడని భోవహ్నిః సమంతాన్మండలాకృతిః । సమంతాద్ఘనవాతేన ధార్యమాణః సతిష్ఠతి । ఘనవాతస్తథాకాశ న్ధారయాణస్తు తిష్ఠతి॥ ౧౫౫ ॥ భూతాదిశ్చతదాకాశం భూతాద్యాం చావ్యసౌమహాః । మహావ్యాప్తో హ్యవం తేన అవ్యక్తేనతుధార్యతే॥ ౧౫౬ ॥ అనంతమపరివ్యక్తం దశధా సూక్ష్మఏవచ । అనంతమకృతాత్మానం మనాది నిధనం చతత్ ॥ ౧౫౭॥ అతీత్య పరతో ఘోర మనాలంబ మనామయం ।

నైకయోజనసాహస్రం విప్రకృష్టం తమోవృతం॥ ౧౫౮ ॥ తమఏవనిరాలోక మమర్యాద మదేశికం । దేవానామస్య విదితం వ్యవహార వివర్జితం॥ ౧౫౯ ॥ తమసోఽతేచ విఖ్యాతమాకాశాంతే చభాస్వరం । మర్యాదాయామ తస్తస్య శివస్యాయతనం మహత్ ॥ ౧౬౦ ॥ త్రిదశానా మగమ్యంతుస్థానం దివ్యమితి శ్రుతిః । మహాతోదేవదేవస్య మర్యాదాయాం వ్యవస్థితం॥ ౧౬౧ ॥

ఆవరణములు

సప్తలోకంబులు ఛత్రాకారంబున నున్నవి. ఇయ్యవి వేరువేరుగా నొక్కొక్కటిసూక్ష్మమగు నిజావరణంబున నొప్పియుండును. పంచభూతమయము లైన యీ లోకము లొక్కొక్కటి దశాంశాధిక మైన యూర్ధ్వలోకంబులచే నావరింపఁబడి యాకర్షింపబడియున్నవి. పంచమహాభూతములుకూడ నిటులనేయున్నవి. మహత్తీ పంచభూతముల నావరించి యాకర్షించియున్నది ఈ మహత్తునవ్యయుండగు ననంతు నావరించి యాకర్షించియున్నది. ఒక్కొక్కటి క్రిందివానికిఁ గారణభూతమై యున్నది. అనంతము సూక్ష్మమై యవ్యక్తమై దశభాగంబులుగనుండును. ఇది యనేక సహస్రయోజనవ్యాప్తితమావృతంబు దీనిపై నాత్మస్వరూపంబుతప్ప మరేమియులేదు. ఈవిషయంబు పోతన, ..."లోకంబులు...... తెగిన తుదిన లోకంబగు పెంజీఁకటికవ్వల నెవ్వండేకాకృతివెలుఁగు"నని భాగవతమున సప్తమస్కంధమున దెలిపియున్నాడు. ఇది కేవల జ్ఞానగోచరమయినది.

బ్రహ్మాండముల అవిర్భావవిషయం.

శ్రీదేవీభాగవతం స్కంధం ౯ - అధ్యా. 3.

శ్రీనారాయణ ఉవాచ

అథడింభోజలే తిష్ఠన్యావద్వైబ్రహ్మణోవయః । తతస్సకాలే సహసాద్విధా భూతో బభూవహ॥ ౧ ॥ తన్మధ్యే శిశురేకశ్చ శతకోటి రవిప్రభః । క్షణంరో రూయమాణశ్చస్తనాన్ధః పీడితఃక్షుధా॥ ౨ ॥ పితౄమాత్రా పరిత్యక్తో జలమధ్యే నిరాశ్రయః । బ్రహ్మాండానేకనాథో యోదదర్శోర్ధ్వమనాథవత్ ॥ 3 ॥ స్థూలాత్స్థూలతమస్సోఽపి నామ్నాదేవో మహావిరాట్ । పరమాణుర్యథాసూక్ష్మ

త్వరస్థూస్సలాత్తథాప్యసౌ॥ ౪ ॥ తేజసాం షోడశాంశోఽయం కృష్ణస్య పరమాత్మనః।
అధారస్సర్వ విశ్వానాం మహావిష్ణుశ్చ ప్రాకృతః॥ ౫ ॥ ప్రత్యేకం లోమకూపేషు
విశ్వాని నిఖిలానిచ॥ అస్యాపి తేషాం సంఖ్యాచ కృష్ణో వక్తుం నహిక్షమః॥ ౬ ॥ సంఖ్యా
చేద్రజసామస్తి విశ్వానాం నకదాచన। బ్రహ్మవిష్ణుశివాదీనాం తథాసంఖ్యా
నవిద్యతే। ౭ ॥

ఇదేవిధముగనే బ్రహ్మవైవర్త పురాణములో ౭౬౨ పుటలోనున్నది.

—०—

శ్రీమద్దేవీభాగవతము. స్కంధం. ౯ - అధ్యా 3.

ప్రతివిశ్వేషు సంత్యేవం బ్రహ్మవిష్ణుశివాదయః పాతాళాద్బ్రహ్మలోకాంతం
బ్రహ్మాండం పరికీర్తితం॥ ౮ ॥ అతఊర్ధ్వంచ వైకుంఠో బ్రహ్మాండాద్బహిరేవసః।
తతఊర్ధ్వంచ గోలోకః పంచాశత్కోటియోజనః॥ ౯ ॥ నిత్యస్సత్య స్వరూపశ్చ
యథాకృష్ణస్తథాప్యయం। సప్తద్వీప మితాపృథ్వీ సప్తసాగరసంయుతా॥ ౧౦ ॥
ఊనపంచాశచ్చద్వీప సంఖ్యా శైల వనాన్వితా। ఊర్ధ్వంసప్తస్వర్గలోకా బ్రహ్మలోక
సమన్వితాః॥ ౧౧ ॥ పాతాళానిచసప్తాధశ్చైవం బ్రహ్మాండమేవచ। ఊర్ధ్వంధరా
యా భూర్లోకో భువర్లోకస్తతః పరం॥ ౧౨ ॥ తతః పరశ్చ స్వర్లోకో జనలోకస్తథాపరః।
తపః పరస్తపోలోక స్సత్యలోకస్తతః పరః॥ ౧౩ ॥ తతఃపరం బ్రహ్మలోకస్తప్తకాం
చనసన్నిభః। ఏవం సర్వం కృత్రిమంచ బాహ్యాభ్యంతరమేవచ॥ ౧౪ ॥ తద్వినాశే
వినాశశ్చ సర్వేషామేవ నారద। జలబుద్బుదవత్సర్వం విశ్వసంఘ మనిత్యకం॥ ౧౫ ॥
నిత్యౌ గోలోక వైకుంఠౌ ప్రోక్తౌ శశ్వదకృత్రిమౌ। ప్రత్యేకం లోమకూపేషు
బ్రహ్మాండం పరినిశ్చితం॥ ౧౬ ॥ ఏషాం సంఖ్యాం నజానాతి కృష్ణోఽన్యస్యాపికాకథా।
ప్రత్యేకం ప్రతిబ్రహ్మాండం బ్రహ్మవిష్ణు శివాదయః॥ ౧౭ ॥

— బ్రహ్మాండముల వివరము. —

బాల రూపముతో దైవయోగముచే మహాజలమందు కార్యవిరాడ్బ్రహ్మగా ప్రణవాక్షర రూపమాత్రుడై ఆవిర్భవించి అనంతకాలము బాలరూపముతో యోగయుక్తుడైయుండగా ఆకస్మికముగ ద్యావాభూములు ద్వివిధములుగ స్ఫురించెను. ఈలాగున రెండువిధములుగ స్ఫురించిన తనప్రతిబింబ భూతశిశువు తనకంటే వేరైనట్టుగను, ఆకలిచే పీడింపబడుచున్నట్టుగను క్షణకాలమేడ్చుచున్నట్టుగను, తనసంకల్పముతో తనలో తోచుచుండెను. "ఉపనిషత్తులో" "అహమన్న మహమన్న

మహామన్నాదోహమన్నాదః" యని యున్నది. దేవీపురాణములో సర్వసంహారానంతరము పరాప్రకృతి (శక్తి) త్రిమూర్తులను, త్రిశక్తులను, త్రివిధఅండములందు జేర్చి తనయొడిలోనుంచుకొని సర్వసంహారానంతరము నీమూడండములనుబయట దీసినవెనుక అవియింపగా నవివగిలి నొకయండమందు బ్రహ్మయు, లక్ష్మీదేవియును, మరొక అండమందు విష్ణువు గౌరీదేవియును, మరొకఅండమున రుద్రుడు సరస్వతీదేవియును; బయటికిరాగా మరలనాదిశక్తి లక్ష్మికి విష్ణువును, బ్రహ్మకు సరస్వతిని, రుద్రునకు గౌరీదేవిని జతపరచి లోకసృష్టినిఁ జేయుమని యాజ్ఞాపించెను. అందరికంటెఁదన కళలను శక్తిని యెక్కువగా నీగౌరీదేవియందమాత్రము గలుగజేసి అంతర్ధానమొందెను. అందుచేత పార్వతీపరమేశ్వరులాదిదంపతులైరి. ఇందుకు శ్రుతిప్రమాణము. "త్రివృద్వైజైష్మ్యం। మాతాపితా పుత్రః। త్రివృత్ప్రజనం। ఉపస్థోయోనిర్మధ్యమా।" అనియున్నది. ఇట్లావిర్భవించి మాతాపితరులచేవిడువబడి జలములందాడింభకుడు దీర్ఘాలోచనతో నీఅనంత బ్రహ్మాండముల నాయకుడెవడని యూర్ధ్వదృష్టితో యనాథునివలె దిక్కుతెలియక తపించుచుండెను.

ఇట్లుండఁ గొంతకాలమున కాశిశువు మహత్తుకంటె మహదాకార శరీరముగలిగి విరాట్టనుపేరుగలవాఁడయ్యెను. ఇయ్యది వృక్షబీజన్యాయము. ఒకస్థూలమునుండి అతిసూక్ష్మమగు పరమాణువుగలిగి మరల ప్రత్యేకప్రకాశ పరమాణువుల సంయోగముతో పరిణామమును జెందినవిధానమువలెనని యర్థము. ఈబాలుడు గోలోకనాథుడును, పరమాత్మరూపుడునగు కృష్ణపరమాత్మయందలి షోడశాంశకళతో తేజోరూపుడై విశ్వాధారుడును ప్రకృతిబద్ధుడుగ విశ్వమయ విష్ణువేయగుచున్నాడు. ఈ శిశువునకుగూడ ప్రతిరోమకూపములందు ప్రత్యేకముగ అఖిలవిశ్వరూపములున్నవి. కాని స్వరూపజ్ఞానముగలిగినగాని గోచరింపవు. అర్జునునికి విశ్వరూపసందర్శనమెటుల దివ్యచక్షువు నిచ్చువరకు గలుగలేదో యటులనే తలంచవలెను. కాబట్టి విశ్వములన్నియును అవ్యక్తములుగనే యున్నవగును. దివ్యజ్ఞానముతో నన్నియును గలుగును. పరమాణువులనైనను లెక్కజేయవచ్చునుగాని యీశిశువు రోమకూపములందుగల విశ్వములనులెక్కింప శక్యములుగానివైయున్నవి. ఇకత్రిమూర్తుల విషయమాలోచనే లేదు. ఇదే ప్రమాణమే బ్రహ్మవైవర్తపురాణమందునుగలదు. ఈలాగుననే ప్రతివిశ్వజీవులయందును త్రిమూర్తులనంతసంఖ్యలుగ త్రిగుణములతో నున్నారనియే చెప్పవలెను. బ్రహ్మాండమున పాతాళము మొదలుకొని బ్రహ్మలోకమువరకని చెప్పబడెను. దీనికుపరిలో బహిర్భాగమందు దీనికి

గారణముగ వైకుంఠముగలదు. దీనికంటె బహిర్భాగములో ఊర్ధ్వమున గోలోక మును దనుపరిభాగములో శివలోకము పరాశక్తిలోకములుగూడనున్నవి. గోశబ్ద మునకుఁ బదునాలుగర్థములు. అచ్చటపదునాలుగు లోకాదులుగూడనున్నవి. గోలోకము గాయత్రీలోకమనియుఁ జెప్పబడును. ఇదియు పంచాశత్కోటియోజన విస్తీర్ణమై సప్తసాగర ద్వీపాదులతో గుణభేదతారతమ్యులుగలదై యుండును. స్వరూపజ్ఞానము గలుగునంతవరకు నీలాగుననే కల్పితములుగా నుండుననిగూడ దలం చవలెను.

మరొకవిధముతో గోలోకము ఊనపంచాశత్కోటి యోజనమనికూడ జెప్ప బడుచున్నది. దీనిపైభాగమందు వాస్తవబ్రహ్మలోకములగు వేదు స్వర్గలోకము లతో ప్రకాశించునదే గోలోకమని విశేషించి చెప్పఁబడియున్నది. అది హాంతముగా ఊనపంచాశన్మాత్రాక్షర విశేషము. సూత్రము:- "ఆదిరంత్యేనసహేతా"అనెడి శాబ్దికాక్షర ప్రత్యాహార నియముచే ఏకపంచాశత్కోటికాక్షాంతముగా విభిన్న స్వరూపములుగల అక్షరప్రత్యాహారమువలె అభిన్నస్వర్గస్వరూపముగ మంత్ర యోగ మర్యాదచే సిద్ధించునదే గోలోకమని యంతరార్థము. ఈలాగున గోభూమి మొదలుగ నేడవదియగు సత్యలోకమున కూర్ధ్వమందు సువర్ణాక్షరములతోఁబ్రకా శించుచున్న వేదబ్రహ్మలోకముగలదని ప్రమాణములున్నవి. ఈలాగున స్వరూప సాక్షాత్కారమగునంతవరకు తనయందేవిధముగ అభిమానాధిక్యతగా నుండునో అదే ఉత్తరోత్తర కేంద్ర ప్రధానలోకముగ నగపడుచుండుట సహజముగా కల్పిత ములుగానుండును. అంతవరకునివి సత్యములుగనేతోచి స్వస్వరూప సాక్షాత్కార మైన వెనుక మిథ్యలుగాదోచును.

అట్టిగోలోక భూమితో సహాసప్తలోకాదుల వినాశము సర్వలోకవినాశన మునకు మూలమగును. ఇదియవిష్ణుకల్పమగును. కల్పాదియందు గలిగినజలములో బ్రహ్మాండములు జలబుద్బుదములవలెనుండి యనిత్యములైయుండును. మనుజుడు కర్మోపాసనాది వైదిక శాస్త్రీయ విధివిహితాచార యుక్తుడై నిష్కాముడై యున్నచో నెప్పటికైనను తప్పక ఈలోకముచేరి తుదకు ధన్యుడగును. ఇతరమా ర్గముల సర్వదా బద్ధుడగును.

దీనిననుసరించి శారీరక సంస్కారములగు కర్మసంస్కారములు చత్వారింశతి గాని, పంచదశసంస్కారములుగాని, తరువాత జ్ఞానసంస్కారములుగాని చేయుటే గోశబ్దార్థరహస్యము. కేశశబ్ద విశ్వవిరాట్ హిరణ్యగర్భాదులగు జీవేశ్వరులు

వ్యోమకేశ శబ్దముతో శ్రీరుద్రునందుఁ జెప్పఁబడియున్నారు. అందుచేత మహేశ్వరుని రోమకూపములందు కూడ బ్రహ్మాండము లిమిడియున్నవనేభావన ప్రధానమైనది. దీనిచేతనే గోవుయొక్క రోమములను వ్రేలునట్టుగా జేయగూడదని పెద్దలుజెప్పుదురు. అందువలన గోవుచాలాపూజనీయము. సర్వబ్రహ్మాండములకు నిలయస్వరూపము. గోప్రదక్షిణముతో సర్వబ్రహ్మాండముల ప్రదక్షిణ సమస్కార ఫలము, గోదానముతో అనంతపుణ్యఫలముగలిగి గోలోకప్రాప్తియుఁ గలుగునని ప్రమాణములున్నవి. ధేనువు భూస్వరూపమనియు భూరాది సర్వలోక స్వరూపమని తెలియవలెను. ఉపనిషత్తులో నారాయణమునందు "భూమిర్ధేనుర్ధరణీ లోకధారిణీ" అనియున్నది.

భాగవతములో పృథుచక్రవర్తికథలో నిందుకుసంబంధించిన అంతరార్థమున్నది. గోరూపధారిణియగు భూమియందు ఓషధులను పిదుకుటయను చరిత్రమునుగురించి సూక్ష్మార్థములు దీనికిసంబంధించినదిగ నున్నది.

—♦—

బ్రహ్మాండములోని అంతర్విభాగములు.

ఈబ్రహ్మాండములో మూడుభాగములు ముఖ్యములైనవున్నవి. మనమున్న భూలోకము, మనక్రిందగల పాతాళాదులన్నియుచు జేరి యొకభాగము. ఇదే బ్రహ్మాండమునకు క్రిందిభాగము. మనకు పైనగల భువర్లోకమగు యక్ష, గంధర్వ, కిన్నర, కింపురుషాది రాక్షసలోకమంతయును జేరినది అంతరిక్షము. దీని పైన స్వర్గలోకము ధ్రువమండలము వరకును నొకభాగముగ మధ్యభాగము, రెండవ భాగము దీనిపైన చుట్టుఆవరించి తమోరూపముతో మహదాకార పర్వతరూపముగను ఎల్లగను లోకాలోక పర్వతమావరించియున్నది. దీనికిపైన మహర్లోకాదిగ జనలోకము, తపోలోకము, సత్యలోకముచే మూడవభాగముగ నున్నదగును. ఇది సత్వగుణలోకము, రెండవది రజోగుణలోకము, మూడవది తమోగుణప్రధాన లోకము. ఈ లోకగుణానుసారముగ నాయాలోకములు లోకస్థులు, వారిఆహారాది వ్యవహారములు స్వభావములుగ నుండును. పైభాగము సత్వగుణలోకాదులు బ్రహ్మలోకాదులుగను నిచ్చటివారలు కేవలధ్యానతపో యోగాదులతోను సమాధి

నిశ్చలతతోను జలాన్నాది వర్జితులును, కేవల వాయుప్రధానాహారాది వ్యవహార భూత దేహులుగను, సూక్ష్మశరీరులుగను, జితేంద్రియులుగను, ఊర్ధ్వరేతస్కులుగను గార్హస్థ్యధర్మ వర్జితులుగను బ్రహ్మచర్యులుగను బ్రహ్మనిష్ఠులుగ నుందురు. ఈలోకములో మనువులుతప్ప మరెవ్వరెను గృహస్థధర్మమునుస్వీకరించరైరి. ఈ మనువులు వంశములకును సంతానములకును గ్రిందిలోకాదుల నాశ్రయించిరి. దేవతలు లోకనాథులైరి కాబట్టి వీరిఆయువులు బ్రహ్మయువులోజేరి మనకంటె అపరిమిత దివ్యయుగముల సంఖ్యలతో పరమాయువుగ గణింపబడియె. పైలోకములు బ్రహ్మలోకాదులైనందుచేత బ్రహ్మగణాది సంబంధ సంపత్తితో చేరినవారలైరి, ఈలోకాదులలో, క్రిందిలోకాదులలోగలిగినటువంటి చరిత్రలు అవతారములు నితరవ్యవహారములును రాగద్వేషాద్యాస్పదములు లేనివారలుగ నున్నారు. వీరలు సత్త్వగుణ ప్రధానలోక ధర్ములు.

రెండవభాగమగు స్వర్గలోకము రజోగుణప్రధానలోకము సర్వవ్యవహారములును రజోగుణానుసారముగ నుండును. ఇది దేవతాగణములకు నిలయము. ఇది తేజోలోకభూమి. వీరిఆహారాదులు కేవల తేజస్సంబంధ రసస్వరూపము. ఈ పానముతో సర్వపదార్థస్వరూపసార తృప్తికంటె నతిశయించిన అమృతస్వరూపముతో వీరికి తృప్తిసంభవించుచున్నది. దీనికిఁదోడుగ దివ్యగంగయున్నది కాబట్టి వీరు జరామరణములును నిద్రాదులును, వలీపలితాదులును స్వేదదుర్గంధాదులును మనలోకములోవలె లేక మనకంటె అత్యుత్తమస్థితిలో సర్వవిషయాంశలందు నధిక సంతృప్తిగలవారైరి. వీరి ఆయువులు మనకంటె దీర్ఘములు. వీరలకాలమానము మనవలె శీఘ్రగమనముగ నుండదు. మనసంవత్సరము వారలకొకదినముగ గణన జేయవలసియుండును. మనవలె కృషివాణిజ్య వ్యవహారాది వ్యాపారములు లేవు. మనకీదేవతల సంబంధము లెటుల ప్రీతివిషయాదులనున్నవో వీరలకు త్రిమూర్తులసంబంధము ప్రీతివిషయాదులందధికములుగ నుండును. ఈలోకములో కొందరు ఋషులున్నారు. వీరలు జితేంద్రియులు. ఊర్ధ్వరేతస్కులు, ఉత్తరోత్తర బ్రహ్మలోజేరి ముక్తులుగా దగినవారలు. వీరలీలోకములో ధ్రువమండల సమీపస్థులుగాగల స్థానములోనున్నారు. మిగతవారలందరు వివాహాదులతో స్త్రీసంబంధములుగలిగి సంతానవంతులై పై బ్రహ్మలోకాదులకంటె రజోగుణముతో నతిశయించినవారలైరి. పైలోకము కేవల మనువులకుమాత్రమేయుండినది. ఈలోకములో క్రమముగ నతిశయించెను. అనగా ఉత్తమసత్త్వలోకములో సృష్టికిగార

ణముగ కేవల మనువులకును నీలోకములో రజోగుణవ్యాప్తితో దేవతలకును మన తమోలోకములోనికి వచ్చునప్పటికి సర్వులకు గుణాదులతిశయవ్యాప్తినిగాంచెను. అన్నిలోకములలోను విరక్తివైరాగ్య విజ్ఞానసంపత్తిగాగల మహర్షులును కామాపేక్షగల పత్నీవంతులునున్నారు. ఊర్ధ్వలోకములో సత్వగుణముతో మహర్షులు జ్ఞానులు బ్రహ్మనిష్ఠులధికముగను రజోగుణస్వర్గములో మధ్యమముగను మనలోకములో నత్యల్పముగనున్నారని దెలియవలెను. ఈగుణత్రయములు విరాడ్దేహసంబంధ బ్రహ్మాండములోనివిగ దెలియవలెను. ప్రతిలోకములోను నీగుణత్రయాదులు త్రివృత్కరణములో నుండును. ఈ విమర్శనను సమష్టివిరాడ్దేహసంబంధ బ్రహ్మాండవిమర్శనముగా భావించవలెను. ఈ రజోగుణ లోకములో గొందరు ఋషులు సహధర్మచారిణీయుతులై ఉత్తమాశ్రమ వేదకర్మలతో ముక్తిసాధన యజ్ఞయాగాదులతో తపోయోగాద్యుత్తమ మార్గానువర్తులై ముందు బ్రహ్మలోకాది ప్రాప్తికాములుగ నున్నవారలు. ఇటులనే దేవతలలోను గొందరిని గణించవలెను. కొందఱు కేవల కామముతో నధోముఖలోకాదులను జేరినవారలైరి. ఇటులనే మనలోకములోను కొందఱు ఊర్ధ్వలోకానువర్తన ప్రాప్తకర్మానుష్ఠాతలుగను కొందఱుమరల నిదే లోక ప్రాప్తిగలవారలుగను గుణాదుల ననుసరించిన వారలుగ నున్నారని దెలియవలెను. క్రమగతముతో క్రిందికి తమోగుణాతిశయ మధికముగను ఊర్ధ్వములో సత్త్వగుణాతిశయ మధికముగనుండును. గుణభేదములతో లోకభేదములుగను లోకస్థులున్నారు.

ఇందుకుదాహరణము. మనలోకములోగల రాజ్యములో ఉత్తమాధికార వర్గసంబంధరాష్ట్రములుగలవారికిని రాజులుండు ప్రదేశములవారికిని చక్రవర్తులుండు పట్టణనివాసులగువారికినిగల సంబంధసుఖాదులవలె నీబ్రహ్మాండములో క్రిందిలోకములవారికిని దారతమ్యములుండును. ఈప్రకారము మన తమోగుణప్రధాన భూలోకమునకు వచ్చునప్పటికి పైయుత్తమలోకాదులందరాని దూరములైయుండుటచేత ఉత్తమసంబంధములన్నియును దూరములాయెను. సంతతుల సంతానములతిశయించెను. ప్రతియొక్కరు మనువులైరి. ప్రజావతులైరి. ఉత్తమాశ్రమ ధర్మములు వైరాగ్యములు జితేంద్రియత్వములు ఊర్ధ్వరేతస్కులు బ్రహ్మనిష్ఠులు చాలా అరుదుగా దాగియుండవలసివచ్చెను. ధర్మములన్నియు ఆక్షేపణీయములాయెను. ఇదియు శాశ్వతముగాదు. మనకు మనలోకమునకు ప్రకృతిసంబంధ విషయాదులెక్కువ. నిరంతరసంబంధవ్యామోహిత విస్తారములుగలిగెను. వేదమా

ర్గములతిదూరముజేరెను. తమోగుణప్రాధాన్యతయు అధోలోకమగుటయు నిత్యటికిగారణము. ఈ లోకముతో సాత్వికాంశసంబంధ సంపదాదులు కేవల తీవ్రేచ్ఛాప్రయత్నబలముతో గలుగవలసినవే గాని సామాన్యముగ పైలోకాద లవలె లభించుట కష్టతరము. ఆహారాది వ్యవహారముల సంపాదనకే కాలప్రాముఖ్యతగన్నట్టి భాగమిది. కాబట్టి నీయంశభాగములో సత్త్వాదిగుణ సంపత్తిగల పురుషులు అరుదుగానుందురు. అందుచేత క్షణకాలతపోయోగ ధ్యానాదులతో నీతమస్సంబంధాధోలోకము త్వరలోవిముక్తమై ఊర్ధ్వలోకాదుల ప్రాప్తిగలిగి యచ్చటిదీర్ఘకాలప్రాప్తితో నిధ్యానాదియోగాదుల కెక్కువగా నవకాశములుగలిగి తదనంతరము సాయుజ్యము సులభముగా లభించును. ఇది ప్రథమకర్మాంగ ప్రధానకర్మలోకము. దీనిఫలముతో ఊర్ధ్వాదిలోక సంప్రాప్తిగలుగును. ఊర్ధ్వాదిలోకాములలో నీలోకములోవలె భంగములు లేక విరామముతో ననుకూల పరిస్థితులుగలిగి నిరంతరయోగులుగానుండుట కవకాశములు గలుగును. ఎవరైనను మొదట కష్టముతో సంపాదించిన ధనముతో తర్వాత సుఖింతురు. ఇదియునట్లే. ధనమున్నవారీలోకములో నిచ్చటనున్నను ఎట్లుసుఖింపగలరో అటులనే ధ్యానాదితపోయోగాది ధనసంపత్తితో పైలోకాదులందెచ్చటనున్నను పుణ్యపురుషుడై యోగాదిసంపత్తులతో సంపూర్ణానందుడై ముక్తుడగును. ఈలాగు నీసమష్టి బ్రహ్మాండములోని భాగాదులున్నవి. దీనికి పైన మరల స్వరాడ్బ్రహ్మాండము లో దీనికిపైన ఆవరణములుగ శ్రీమహావిష్ణ్వంశావరణముగను దీనికిపైన శ్రీమహాసదాశివాంశావరణముగను దానిపైన కేవల శుద్ధజ్ఞానావరణ ప్రకాశముతో సంపూర్ణావచ్ఛిన్నాత్మ స్వరూపమే. ఈ బ్రహ్మాండము సమష్టి విరాడ్దృష్టితో స్థూలముగను దీనికిపైవి సూక్ష్మకారణములుగనుండును. ఇదేవిధముగనే నీస్థూలబ్రహ్మాండములో మరల త్రివిధగుణయుక్తముతోను మరల నిందులో ప్రతిపిండాండములో త్రివిధగుణసంపత్తిగా బ్రతి జీవియుండును త్రివిధగుణ సంపత్తితోఁ దప్పకయున్నది. ఈ విధముగ దెలసి మనశరీరములో నేది యూర్ధ్వలోకమగునో యది నిరంతర ధ్యానయోగాది తపస్సాధనాంశమగును. అధోలోకభాగము నిరంతరాహారాది గుణసంపత్తి కర్మాంగభాగమగును మధ్యభాగము దేవతల లోకమగు స్వర్గలోకమగును. అందుచేత ఊర్ధ్వలోకభాగమగు శిరస్సు సర్వప్రధానసాత్వికాంశముగ నున్నది. ఇదిహృదయమాదిగ స్వర్గలోకాంశభాగముగను భ్రూమధ్యను డి సహస్రాంతము బ్రహ్మలోకాదులుగనున్నవి. ఇది తెలిసి యోగయుక్తుఁడు అభ్యాసియుగావలయు. ఈవ్యష్టిపిండ దేహ మార్గావలంబనముతో

పిండదేహపాతానంతరము లోపల సూక్ష్మశరీరముతో సమష్టివిరాడ్బ్రహ్మాండములో సూక్ష్మతైజస దేహముతో తేజోలోకమగు స్వర్గప్రాప్తి గలిగి మరల నచ్చట తేజస దేహానంతరము మనదేహములోగల కారణదేహ సమాధియోగాంశముతోను స్వర్గలోకాంశ తేజస్సుతో నుభయసంబంధముతో బ్రహ్మలోకాదుల సంప్రాప్తి గలిగి నీదేహములో కారణదేహ సహస్రారభాగములో సమాధ్యంశతో నీవాసనా బలముతో బ్రహ్మలోక ప్రాప్తిగలిగి యచ్చట సమాధియోగానందముతో నీగుణత్రియ సంబంధ దేహములులేక జ్ఞానముతో స్వస్వరూప ప్రాప్తిగాగల ముక్తులమగుదుము. కనుక మొదట మనమీలోకములోనుండి క్రమముగా ఊర్ధ్వాది లోకాంతరగమనప్రాప్తకాములై తుదకు నిరాలోకముగలిగి స్వస్వరూపులగుదుము. దీనికే నిర్వాణమనియు పర్యాయపదము. ప్రారంభములో పై లోకాదుల అంశాంశగాగల నీవ్యష్టిదేహములో స్థానముగలిగి నీవాసనలతో సమష్టిలోజేరి తుదకు ముక్తులగుదుము. మొదటనీదేహములో నీసర్వసంపత్తి గలిగించుకొని నిశ్చయులమై నిరంతరాభ్యాసులమయినంజాలును. ఆవల నేమార్గముతోనైన గ్రమముగా నీయోగసాధనబలముతో క్రమముగా తప్పక ముక్తులగుదుము. ఎక్కువవిచారమేల? ఈశ్వరునియందు సర్వభారమున్నదిగాన తప్పక ఆయనచేసితీరును. సందేహమువలదు. ప్రారంభకర్తృత్వము జీవునిది. ఈకర్తృత్వానంతరము ఈశ్వరునికర్తవ్యము తప్పనిదిగా నగును. మనవలెనె ఆయన సిద్ధముగానున్నాడు. ఉభయులకును సర్వదా సర్వసంబంధములున్నవి. ఒకరుప్రారంభించిచేసినచో మరొకరు తప్పక జేసితీరుదురు. దీనికే యోగమనిపేరు. గీతలో నీయోగమునే విపులముగా వివరించిరి. సాధనమిదియే అనుభవమిదే. ఒకయోగముతో సర్వదా యన్నియోగములకు సంబంధములుగలిగి వ్యష్టిగతదేహమునుండి సమష్టీశ్వర విరాడ్దేహమందు జేర్చును, యోగమున కమితవీర్యబలమున్నది. యోగయుక్తులము కావలెను. యోగమును వర్ణింపజాలము. అనుభవముతో సాధనముతో దెలియవలెను.

—o—

బ్రహ్మాండమునకు పిండాండమునకుగల సంబంధము.

బ్రహ్మాండమనఁగా సర్వలోకములతోఁ జేరిన సమష్టిరూప బ్రహ్మాండాకారముగాఁగలది. దీనినే సమష్టీశ్వర దేహమని చెప్పుదురు. ఇందులో సూక్ష్మరూప సర్వాంశములతోఁ జేరి ప్రత్యేకించి అణ్వంశగానున్నదే పిండాండ జీవులదేహము. వీటిని క్షేత్రములనియందురు. ఇవి మూడువిధముల ఉత్తమ, మధ్యమ, కనిష్ఠములుగను, సత్వరజస్తమోగుణములుగను స్థూల సూక్ష్మకారణములుగను దేహములో శిరస్సు హృదయము ఉదరమాదిగ అధోభాగముగను దెలియవలెను. బ్రహ్మాండములో బ్రహ్మలోకాదులగు మహర్లోక జనోలోక తపోలోక సత్యలోకాదులు శిరస్సుగను నుండును. శింశుమారమగు సువర్లోకమునకు దేవలోకమనియు ద్యులోకమనియు స్వర్గలోకమనియు జ్యోతిర్లోకమనియు నామాంతరములుకలవు. ఇది హృదయమువంటిది. అంతరిక్షమాదిగ భూలోకము పాతాళాదులు మనలో ఉదరమాదిగ పాద పర్యంతముగ సమన్వయింపవలెను, ఉదరభాగమగు భూలోకము కర్మాంగలోకమనియు, హృదయమగు సువర్లోకము (శింశుమారము) భక్తిజ్ఞాన తపోయోగాదులకు నిలయస్థానమనియు, శిరస్సు జ్ఞానలోకమనియు బ్రహ్మకు స్థానముగాఁగలదనియు అంతరములో నీలాగున దెలియవలెను. ఇందులకు శ్రీపురుష సూక్తమే ప్రమాణము. శ్రీపురుషసూక్తము విశ్వవిరాణ్ణ్యాసముగ నిరంతరము మనకు ఉపాసనాధ్యయన సృష్టిన్యాసములుగను సర్వకర్మలందు ముఖ్యముగనున్నది. శ్రీరుద్రము ఉపసంహారముగ నమస్తేఅనుపదముతో లీనమార్గముతో శాంతిస్వరూప బోధగ నిరంతర మధ్యయన యోగ్యమాయెను. వీటినే ప్రధానములుగ సర్వత్రి ముఖ్య వేదముగ (బఠిం)చుచున్నాము.

ఈ భావములతో విరాడ్యోగముతో నీజీవదేహమునుండి చాలించుకొని వెళ్లగానే ఈశ్వర దేహమగు బ్రహ్మాండములోఁ జేరి అచ్చట, నెక్కువకాల మధిక సుఖానందముతో నుండఁగలిగినవే ఊర్ధ్వలోకాదులు. అయ్యవత్యుత్తమములైన పుణ్యలోకములు కేవల దేహబుద్ధితో నీలోకవాసనలుగనే చేసినయెడల మరల వాసనానుసార మాలోకముననే జనింతుము. ఈ లోకము సామాన్యమనుష్యలోకాల్పానందమైనది. కేవల మీశ్వరార్పణబుద్ధితో జ్ఞానముతోఁ జేసిన ఆత్మస్వస్వరూపానందమును బొందుదుము. ఉత్తమమార్గము ననుసరించుట మేలు. మనవేదములయొక్క ఆధిక్యత ఈలాగుననున్నది. సమష్టివిరాడ్దేహములో విరాట్టు హిర

న్యగర్భావ్యాకృత దేహముల ననుసరించి మనవ్యష్టిదేహములో విశ్వతైజస ప్రాజ్ఞ దేహములున్నవి. వీటికనుగుణ్యములుగనే బ్రహ్మాండములో త్రివిధలోకములున్నవి. ఈదేహములే స్థూల సూక్ష్మ కారణములుగను, జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలుగ మనఅనుభవములోనున్నవి. ఇవి ఆవరణములుగ నుండుటచేత ఒకదేహమునుండి మరొకదేహమునకుఁ బోవుచువచ్చుచున్నాము. ఇటులనే బ్రహ్మాండములోను సీలోకమునుండి ఉపరిలోకాదులను బున్యాకర్మలతోఁ బొందునవకాశములున్నవి. మనస్సుతో నిశ్చయముతో సర్వసంబంధములున్నవి. ఈలోకములో మనముచేయు కార్యములన్నియును మొదట మనోనిశ్చయముతోనే మరలనవి స్థూలరూపానుభవములైయున్నవి. ఊర్ధ్వలోకాదులేరూప గుణాదులతోనున్నవో ఆయారూపగుణదేహాదులనుబొంది యనుభవించవలెను. స్థూలదేహముతో స్థూలలోకానుభవమే కలుగును. కాని తదివర లోకాదులెట్లనుభూతములగును. స్థూలదేహావరణము దేహత్యాగముతో వెంటనే సూక్ష్మదేహావరణమేర్పడి సూక్ష్మలోకానుభవముకలుగును. మనకు నీదేహత్రయాదులు ప్రత్యక్షానుభవములే. వీటికి స్థూలదేహసంబంధ బంధ మెక్కువగానుండుటచేత నితరదేహసుఖములు వాసనలుగ సూక్ష్మకాలావస్థతో నున్నవేగాని దీర్ఘకాలవ్యవధిలేనివిగా నున్నవి. మనకు నేదేహసంబంధ మధికముగానుండునో ఆదేహసంబంధ మధికానుభవములు కడపటివిగానుండును. మిగిలిన దేహసంబంధములు వాసనలుగనుండును. మనము మొదట యేసమష్టిబ్రహ్మాండములోనుండి మరల మధ్యలో నీజీవస్థూలదేహములో ప్రవేశించితిమో మరల దేహత్యాగానంతరము మరల బ్రహ్మాండములోనేచేరి మనస్వకర్మల ననుసరించిన లోకాదులలో గొంతకాలముందుము. ఏలనన మనకు స్థూలదేహ వాసనాబలమధికముగ నున్నందుచేత కర్మలఫలానుభవానంతరము మరల వాసనాబలముతో నీస్థూలముననే లాగును. ఇదిమనస్సుయొక్క సంకల్పప్రభావము. మనస్సంకల్పప్రభావముననుసరించి యన్నియు సుఖదుఃఖాదు లనుసరించినవై తప్పకనిశ్చయములైయున్నవి. ఉపరిలోకాదులు లేవని నిశ్చయించినవారికి ఉపరిలోకాదులు బ్రహ్మాండము నకు బిండాండమునకుగల సంబంధములులేవు. తత్ఫలానుభవములులేవు. ఈ లోకానుభవమే శాశ్వతముగనేయుండును. ఎవరికేమిప్రమాదములనిన ఈలోకములో సుఖాదులు పదవులు దేశములెట్లు ఒకదానికొకటి అధికతారతమ్యములుగ నున్నవో అటులనే లోకాదులున్నవి. మనకుఁజూడ ఉపరిలోకాదులు ప్రత్యక్షముగ గనుపించుచునేయున్నవి. స్వర్గలోకమనిన సర్వమతములవారును ఊర్ధ్వముననే

చూతురు. అచ్చట తేజోరూపములతో సూర్యచంద్రాదులు నక్షత్రములు సర్వమును నిరంతరము మనముచూచుచునేయున్నాము. లోకమే లేదనినచో నివియెట్లు నిలుచును? లోకనతో లోకములగుచు. మనముందు వెనుకలవారలు సర్వలోకనక్షత్రరూపములను ననేకయుగానంతర దివ్యసంవత్సరము లాయువుతో నున్నవారలను జూచుచున్నాము. సర్వవిధముల మనలోకముకంటె అత్యధిక సుఖములతో సర్వవిషయాదులందున్నవి. పాశ్చాత్యులుసహితము లోకాంతరగమన ప్రయత్నమును జేయుచుండుటను వినుచున్నాము. మనస్సుతో సర్వసృష్టి సర్వప్రపంచము, సర్వలోకాదులున్నవి. మనస్సే లేనిచో నేమియుచులేవని చెప్పినను గొంతవఱకు సమాధానమగును. మనోరూపమే క్షేత్రము మనస్సులో సర్వము ఆలోచనగాఁ గలిగినవెనుకనే పరిణామములో ప్రత్యక్షములగును. మనస్సులోఁ బొత్తిగా లేకున్న ప్రత్యక్షమున కవకాశమే లేదు. ఈలాగున వ్యష్టిపిండదేహమునుండి బ్రహ్మాండ సమష్టి విరాడ్దేహములోను నీదేహమునుండి మరల జీవదేహములోను బంధితులమై నిరంతరము తిరుగుచుండుము. కేవలజ్ఞానముతో నీబ్రహ్మాండావరణమునుదాటి నీ విరాడ్బ్రహ్మతో సహముక్తులగుదుము. "తేబ్రహ్మలోకేతు పరాంతకాలే పరామృతాత్పరిముచ్యంతిసర్వే" అని ఉపనిషత్ప్రమాణమున్నది. బ్రహ్మాండమునకు బిండాండమునకు నీలాగున దప్పని సంబంధము లెడతెగనివిగనున్నవి. మనసమష్టి జీవదేహములో నెట్లు త్రివిధదేహములఁబొందుచున్నామో అటులనే దేహపాతానంతరము బ్రహ్మాండములోను దప్పకపొందుచున్నాము. దేహము క్షేత్రమే. బ్రహ్మాండము క్షేత్రమే. బ్రహ్మాండములోనే సృష్టిస్థితిలయాదులుగ నున్నవి. ఈ లోకములో కృషి వాణిజ్య వ్యాపార వ్యవహారాది కర్మలతో నెట్లు సుఖమును బొందుచున్నామో అటులనే ఈలోకములోఁ జేసిన సాత్విక కర్మలతో దపోయోగాదులతో, యజ్ఞాదులతో దాన ధర్మములతో అతిశయించిన సుఖానందముతో దీర్ఘకాలవ్యవధి కర్మలకాస్పదము లేని కేవల సుఖానందస్వర్గమును మనము తప్పకపొందుచున్నాము. తాను జేయకపోయినను జేయువారలను భంగపరచకుండుట యొక ఉత్తమగుణమగును. ఈలాటి ప్రమాణానుభవము లెన్నింటినైనను బ్రశ్నయడుగువారలకు సమాధానము జెప్పవచ్చును. ఇప్పటి విజ్ఞానమే చాలాప్రశ్నలకు సమాధానమగును.

ప్రపంచ నిరూపణము.

“ఇదేమి పెద్దబ్రహ్మాండమా?” అనుమాట మననిత్యవ్యవహారములోనిది. దీనిని బట్టియే బ్రహ్మాండమనునది ఒక అకారగుణ విశిష్టమైయున్నదని విదితమగును. కాని దానిస్వరూపగుణ ప్రధాన ప్రయోజనములు విమర్శించినవారు చాలతక్కువ. “పొరిగింటి పుల్లగూరరుచి” అన్నట్లు మనకితర పాశ్చాత్య విజ్ఞాన సంస్కార నాగరకతల యందు వ్యామోహాతిశయ మెక్కువయగుటచేత, పరదేశీయులు మనవిజ్ఞాన సర్వస్వము నపహరించుట కారణములు. రాజకీయముగా ఆర్థికముగా మనదేశము చాలవేతపడి మనపూర్వవిజ్ఞానముపై నూతన పరిశోధనలు జేయునవకాశములు కొఱతపడినవి.

అఖండము, అద్వితీయము, ఆనందము సర్వశక్తిసంపన్నమగు ఈశ్వరతేజో విలాసములో ఒక్క అణుశక్తియగు మాయలోనుండి జన్యమైన అనంతాణువుల పరిణామమే యీ బ్రహ్మాండము. మన వేదఋషులు దీనివిచారము విశేషముగాఁ జేసియున్నారు. భౌతికములగు మనఇంద్రియముల కగపడు ప్రపంచమేగాక అనేక లోకాదులు మనపైనను క్రిందను గలవని తమసూక్ష్మ దివ్యదృష్టితోఁ బ్రత్యక్షానుభవముగనే కని పెట్టియున్నారు. కాలపరిణామముతోఁ బరిస్థితులన్నింటికి మార్పులగుచుండుటచేత ఋజువుపరచుట కొంతవరకు కష్టమేయయినను ఇటీవల ప్రాచ్య పాశ్చాత్యభూగోళ విజ్ఞాన శాస్త్రజ్ఞులు రెంటిసమన్వయమునకు మిక్కిలి కృషిచేసి కొంతవఱకు జయమును బొందగలిగిరి. మరికొన్ని విశేషములను నాకుఁ దెలిసినంత వెల్లడించుచున్నాను.

ఈశ్వరసృష్టి లీలాస్వరూపమగు నవ్యక్తతత్త్వమునుండి పంచభూతముల ప్రవృత్తి పరిణామమే పదునాలుగు భువనములు, శింశుమారము. వానిసమష్టినామమే బ్రహ్మాండము. విరాట్టు, విశ్వమని వానినామాంతరములు. వృక్షబీజన్యాయముగను, దల్లిగర్భములోని శిశువువలెను బ్రహ్మాండము పిండాండము బృహద్రూపముతోను సూక్ష్మరూపముతోనున్నవి.

మనముండు లోకమునకు ఆవరణములుగాఁజుట్టి సప్తసముద్రములు, సప్తద్వీపములు, అంతస్తులుగా పంచభూతానుగుణ రూపముతోఁ గ్రమముగాఁగల జీవరాసులతో మనకగపడనిదూరములో కష్టసాధ్యములుగా నున్నవి. మనకుఁబైనకూడ పం

చభూతగుణ స్వరూపముగా నే మేఘమండలము యక్షకిన్నర కింపురుషాది లోకములు రాహుమండలము అష్టదిక్పాలకుల పురములు, వీనికన్నిటి కాధారముగ మేరుపర్వతము దానిపైన శింశుమారమను పేరుతో నక్షత్రరూపముగ మహాతేజస్వరూపములో చంద్ర సూర్యాది నవగ్రహమండలములు, ఋషులమండలములునున్నవి. దేవగణ పితృగణములు, ఇంద్రాదులు సర్వలోక సంచార శక్తివంతులైయున్నవి. ఇవి కొంతవరకు మనకు దృష్టాంతరముగా నగుపడును. వానిప్రకాశముతోనే మనకు వెలుతురుగలిగి సర్వవ్యవహారములకు నవకాశమబ్బుచున్నది. వానినే తేజోలోకములనుచున్నాము.

అందుపైన లోకాలోక పర్వతము నల్లగాముగిసినది. మరల ధ్రువునిపైన కోట్యంశాధిక్యముతో మహర్లోక, జనోలోక, తపోలోక, సత్యలోకాదులగు బ్రహ్మలోకములున్నవి. వాయుభూతగుణములుగల దివ్యపురుషులు ఊర్ధ్వరేతస్కులు నారద, సనక, సనందనాది బ్రహ్మర్షులు సర్వదా ధ్యానముతోనే అన్నాదులులేని దివ్యదేహులైన బ్రహ్మమానసపుత్రులచట నివసించుచున్నారు.

అటుపైన శ్రీమహావిష్ణులోకము (వైకుంఠము) గోలోకము, శివలోకములున్నవి. అటుపైన సప్తావరణములను దానిపైన ఏమియునులేని బయలుగాఁగల ఆత్మస్వరూపములో ఒకచిన్నఅణువు మూలప్రకృతి అను మహాశక్తియున్నది. అదే సర్వజగత్కారణము. పైనవలెనే క్రిందఁగూడ కొన్నిలోకాదులున్నవి. అవి అతల వితల, సుతల, రసాతల, తలాతల, మహాతల, పాతాళలోకములు. ఈపాతాళమునందు బలిచక్రవర్తిగలఁడని అతఁడుముందు ఇంద్రుఁడగునని మనకు తెలిసినదే.

వానిక్రింద జలము అగ్నియునున్నవి ఇన్నిటికాధారము వాయురూపమగు ఆదిశేషుడును, ఆక్రిందకూర్మము (చక్రాకారముగ) ఆవల శ్రీయజ్ఞరూపమగు (వర+అహం) వరాహమును అధారశక్తి యున్నది. ఆవల సప్తావరణములున్నవి.

ఇక్కడినుండి మూలప్రకృతివరకుఁగల యీ విశ్వమంతయును గోడిగ్రుడ్డురూపముగ నున్నందున బ్రహ్మాండనామమున వ్యవహరింపఁబడుచున్నది. ఒకపనసచెట్టునకు పెక్కుపనసకాయలున్నట్టు ఇట్టివనేక బ్రహ్మాండములుగూడ కలవని నిర్ణయించినందుననే మనము అనేక బ్రహ్మాండనాయక యని స్తుతించుచున్నాము.

దీనివలన ప్రయోజనమేమనగా మనమున్న దేశముతోనే తృప్తిపడక ప్రపంచ స్వరూపమును చిత్రపటములద్వారా తెలిసి మనకుగల సుఖానందముకన్న మిన్నయగుదాని నపేక్షించుట సహజము. అల్పసుఖమును జీవకూడనాశింపదు. అత్య

ధిక స్వరాజ్యసౌఖ్యకాంక్షతో మనదేశవీరులు త్యాగముఁజేసి పడయునట్లే ఈలోక మునకన్న నధికలోకములు, ఇక్కడి ఆనందముకన్న నత్యధికానందము కలవనిఎరిగినఁ గాని శాశ్వతబ్రహ్మానంద సుఖానుభవాభిలాషులు కాజాలరు. ఆబ్రహ్మాండ విజ్ఞాన ప్రాప్తికై ప్రాచీనవేదశాస్త్ర పురాణ సమ్మతముగ అనేక చిత్రపటముల సహాయముతో వివరించియున్నాను. అధ్యాత్మికముగ మనదేహములో దీనిసమన్వయ పద్ధతిని నిరూపించితిని. ఈ వేదభూగోళమునగల పటములఁజూడఁ బోధపడఁగలదు.

—o—

భూతమన నేమి? వివరము.

సృష్టిస్వరూపమేభూతము. భూతమనఁగ బాహ్యదృష్టిలో స్థూలరూపముతో ఇంద్రియగోచరముగను, అంతరములో సూక్ష్మరూపముతో మనస్సేగ్రాహ్యముగను గారణములోఁ దీవ్రరూపముగనుండునది. భూతమే సృష్టిస్థితిలయాదులతో, భూత భవిష్యద్వర్తమాన కాలముగనున్నది. భూతము సర్వసృష్టికాధారము. చరాచర స్వరూపాదులన్నియు భూతములు. "భూయతే భవతీతిభూతం, భూప్రాప్తౌ భూస త్తాయాం"·పొందబడునది కలుగునదియును భూతం=పంచభూతములకును, సత్యమునకును, ప్రాణిమాత్రమునకును, అతీతకాలమునకును, సదృశవస్తువునకును అన్వయము. శ్రీపురుషసూక్తములో "యద్భూతం యచ్చభవ్యమ్"అని యున్నది. భూతముతోనే అన్నాదికములకు అన్నాదులకును గారణము. భూతముతో బుభుక్షుత్వాది సర్వకార్యకరణ కర్మలుగను గ్రియాదులుగను వ్యవహారహేతు భూతములుగ నున్నది. భూతమే కాలరూప పరిమాణాదులు. మూలప్రకృతే మరల వికృతాకారముతో భూతరూపముగ బ్రపంచమునకు గారణముగనున్నది. భూతముతోనే సర్వానర్థ పరంపర ప్రమాదములుకూడ. భూతమే లేనిచో నేమియునుండదు. భూతరూపమే జ్ఞానేంద్రియ, కర్మేంద్రియ, స్థూలదేహాది త్రయములు వీటియవస్థలు, పరిణామాదులు. భూతమే పంచభూతాది స్వరూపములతో నాయాగుణకర్మాదులుగనున్నది. సర్వబ్రహ్మాండము, పిండాండము భూతస్వరూపమే. అణ్వాదిగ మహత్తువఱకును భూతమే. భూతము సృష్టిస్థితిలయాదులతోఁజేరి అశాశ్వతముగ అసత్యముగ నున్నదికాన సత్యముగాదు. భూతము పంచభూతాది గుణప్రధానముతో

నాయాభూతాదుల ననుసరించిన భూతస్వరూపములకుఁ గారణముగనున్నది. భూతమనఁగ మనస్సే భూతమనఁగా మనోరూపముతో ఇష్టాదులతో సర్వకామప్రాప్తిగ నుండునది. సృష్టికి ముఖ్యకారణమే భూతము కాలస్వరూపమేభూతము. రూపాదులకును గామాదులకును మూలకారణమేభూతము.

భూభ్రమణచ్ఛాయల వివరము.

ఈఛాయను గురించి కొంతభాగము పూర్వభాగములో విమర్శించితిని. ఇచ్చట ప్రత్యేకించి భూచ్ఛాయను గురించి కొన్ని సందేహముల నివృత్తికొఱకు వివరించవలసిన విశేషాంశములను వివరింతును. గ్రహణాదులకును నీవివరము కొంత ఆవశ్యకమగును.

జగత్సృష్టి స్థితిలయాదులకు ఛాయ మూలకారణము. ఛాయతో దినము రెండుభాగములయ్యెను. అందొకటిపగలు, రెండవదిరాత్రి. తేజోభూత భాగదిశతోఁ బగలుగను జలభూతభాగ దిశతోఁగల ఛాయతో నాచ్ఛాదితభాగము రాత్రిగ నేర్పడెను. ఈరాత్రి పగలు భేదములు భూరాదిసత్యలోకాంతమగు బ్రహ్మలోకము వఱకును లోకస్థులకును దప్పనిదైయున్నది. ఆయాభూత గుణానుసారచ్ఛాయతో రాత్రి పగలు అనుభవములుగనుండును. కాలరూపమగు వాయుభూత భ్రమణతో నన్నిటికిని భ్రమణమేర్పడినందుచేత రెండువిధములుగా ఒకభాగదిశ పగలని మరొక భాగదిశ రాత్రియని యేర్పడెను. పంచభూతములలో పృథివీభూతమునకును స్వయముగా ఛాయగలిగియున్నది. కాబట్టి పంచభూతములతో నుత్పత్తిగానైన స్థావర జంగమములకును చేతనా చేతనములకును ఆదికారణ చ్ఛాయమూలముతో నన్నిటికిని ఛాయగలిగెను ఈ ఛాయతోనే జ్ఞానాజ్ఞానములకును ద్వివిధభేదములు అన్నిటికిని గలిగెను. ఛాయతోసంధి రెండుభాగములందేర్పడెను. ఇవే ఉదయాస్తమయములు. అందుచేత ఛాయరెండువైపుల కొనలందున్నది. ఉదాహరణము:- మనకు సూర్యోదయకాలమందు మనఛాయ మనకు పశ్చిమ దిశయందగపడును. సాయంకాలమందు మనఛాయ మనకుఁ బూర్వదిశయందగఁబడును. ఇది భ్రమణతోఁ గలిగినది. రాత్రికాలమందు సంపూర్ణచ్ఛాయతో నాచ్ఛాదితమైయుండును. పగటి

యందు సూర్యతేజో భాగదిశతో బగలుగను రాత్రికాలములో మనమున్న భూభాగార్ధము జలభూతభాగమగు పశ్చిమదిశలో జేరుటచేత నీటినీడతో (ఛాయతో) సంపూర్ణముగనాక్రమించినందుచేత రాత్రికాలముగలిగెను. నీటిదిశ భాగముతో రాత్రిగను సూర్యదిశ భాగముతో బగలుగను రెండువిధములేర్పడెను. ఛాయ ఉపరిభూతములనుండి క్రమముగ క్రిందిభూతములను ఆచ్ఛాదించుచుండుటచేత జలభూతచ్ఛాయ పృథివినిఁగూడ ఆచ్ఛాదించుటచేత రాత్రికాలసంజ్ఞగలిగెను. స్వపరిభ్రమణతో ఒకభాగార్ధము తదుపరి భూతదిశయందుఁ జేరుట సహజము. కాబట్టి ఉపరిభూతచ్ఛాయ క్రిందిభూమినాచ్ఛాదించును. మరొకభాగార్ధము సూర్యునిదిశలోనుండుట తేజఃప్రభావముతో బగలాయెను. దీనిని దెలిసి దివ్యదృష్టిగల మహర్షులు సంధ్యావందనములో ప్రాతస్సంధ్యోపస్థానము కేవలము సూర్యునుద్దేశించి "మిత్రస్యచర్షణీధృతః" యని వేదమంత్రముతో ప్రార్థించునట్లువిధించిరి. సాయంసంధ్యోపస్థానము మనమున్న భూభాగార్ధము మనకు బశ్చిమదిశయందుఁగల జలభూతాధిదేవతాత్మక వరుణ మంత్రమగు "ఇమంమే వరుణశ్రుధీహవ" యని వరుణోపాసనఁగా బ్రార్థనఁజేసిరి. వరుణుడు అపాంపతి. అదియునుగాక యీవరుణోపాసన మంత్రముగూడ సూర్యునికిని సమన్వయమగును. సూర్యస్వరూపము (తేజస్సు) జలమందు అగ్నిరూపముగ అంతర్వ్యాప్తమైయున్నది. ఉభయత్ర సమన్వయప్రార్థన మంత్రముగనున్నది. ఎవరిని సంబోధించినను ఉభయులకు సంబంధమగును. ఇంతకంటె ప్రమాణమేల, ఉదాహరణమేల!

ఈ పంచభూతములు పైనుండి క్రిందికి సూటిగలేవు. ఏటవాలుగానున్నవి. మనదృష్టితో ఒకభూత మొకదిశయందును మరొకభూతము దానికెదురుగ మరొకదిశయందుండును. ఇట్లుండుటకు వాటియందుగలదైవిక ఆకర్షణశక్తిబలమే ముఖ్యకారణము. ఈఆకర్షణశక్తిలో మేరువుగూడ నొకఆకర్షణశక్తిగనే ధ్రువాధారముతో బృథివిభూతమువఱకు వాయుతేజోరూపముతోనున్నది. కొన్ని పురాణములందు పంచభూతాత్మకముగ మేరువున్నదని వ్రాసిరి. మనపృథివీభాగము జలభూతమునకును తేజోభూతమునకును మధ్యలోనున్నది. 'అందుచేతనే ఒకభాగము పగలుగను మరొకభాగము రాత్రిగనున్నది. ఈరెండుభూతములయాకర్షణలతో మధ్యలో మనభూమి నిలిచియున్నది. భ్రమణలేనిచో సర్వభూతములకు బ్రళయమే సంభవించును. భ్రమణ త్రికాలసంజ్ఞ గనున్నది.

భూచ్ఛాయనుగుఱించి కొంతవివరింతము. పృథివీభూత మంత్యభూమియగుట

చేతను పృథివీభూతమునకుఁగ్రింద అంతరాయముండి మరొకటి ఆవల ఆధారముగ నుండినచో భూచ్ఛాయ దానిమీద పడుచుండెను. అటులలేనందుచేత భూచ్ఛాయ తదుపరిలోకమగు అంతరిక్షముపై వ్యాపించెను. ఈభూచ్ఛాయతో ఉపరిజలభూత చ్ఛాయగూడ నందులోచేరెను. ఛాయాభూతముల విస్తృతిలంబమునుబట్టి పరిమితి దూరమువఱకు వ్యాపించునేకాని యెక్కువదూరము వ్యాప్తినందనేరదు. అందు చేతనే భూచ్ఛాయ సూర్యచంద్రమండలములవఱకే వ్యాపించగలిగెను. తదుపరి గ్రహమండలముల నాచ్ఛాందించలేకపోయెను. భూతపరిమితి ననుసరించి ఛాయకు పరిమితివ్యాప్తియుండును. రాత్రియందీభూచ్ఛాయ సంపూర్ణజలభూతచ్ఛాయతోఁ జేరినందుచేత ప్రత్యేకించక రెండును మిశ్రితములై రాత్రికాలము సంపూర్ణతమస్సేర్పడెను. అధిష్ఠాన సంపూర్ణతేజస్సుండిననే రెండవదిగ ఛాయయేర్పడును. అధిష్ఠానముగూడ సంపూర్ణచ్ఛాయగానేయున్నచో నేభేదములేక సర్వము సమముగానేయుండును. ఈ ఛాయనే సూర్యునికిభార్యగా మన వేదశాస్త్రపురాణాదులందు దెలిపిరి. సూర్యోపాసనలో నతఛాయా ఉష అరుణన మేతయః ఉపాసింపబడును. సూర్యునికి ఛాయ వెనుకటిపార్శ్వముతో సంబంధముగ భార్యగను ఉషయనునది ముందుభాగమునను అరుణరూపము సూర్యోదయమునకుముందు సారధిరూపముగను బోధించిరి. ఇంకనురహస్యాంశములుండితీరును. భార్యయనగా స్వశరీరములో వామభాగార్ధమని తెలిపిరి. సూర్యునిఛాయ భూచ్ఛాయ యంతటితమోగుణమైనదికాదు. తేజస్సంబంధముతోఁ దేలికగానుండును. ప్రతిభూతములోను సగభాగము ఛాయయున్నట్లు దెలియుచున్నది. ఛాయయే లేకున్నచో నాయా భూతాదిలో కాదులందు రాత్రికాలమెట్లేర్పడగలదు? అసంభవము. ఛాయతోనే రాత్రియని తేజస్సుతోఁ బగలని భేదములకవకాశముగలిగెను. ఛాయయే లేనపుడు సర్వదాపగలేయుండును. ఇదిసృష్టిలో అసంభవము. సృష్టికిభేదకారణము ఛాయతోగలిగెను. ఇదిపూర్వభాగములోవ్రాసిన సినిమాదృష్టాంతము చూడవచ్చును. వివరము దెలియగలదు. ఛాయతోనేప్రపంచము. ఛాయలేనిచో ఆత్మస్వస్వరూపమే నిలుచును. ఈఛాయ త్రిగుణరూపాదులతోనుండును. మనది తమోలోకమగుటచేత ఛాయతమోగుణ రూపమునుబొందెను. ఈ భూచ్ఛాయ యొక్క రెండుకొనలే అంతరిక్షములో రాహుకేతువుల సంజ్ఞగా మండలమేర్పడెను. ఛాయచేతనే తమోగ్రహములని ఛాయాగ్రహములని జ్యోతిశ్శాస్త్రజ్ఞులేర్పరచిరి. ఈఛాయ రెండుకొనలందు సమానపరిధిలోను సమానాంతరాయముతో నుండుట

చేతనే మేషాదిద్వాదశ రాసులలో రాహుకేతువులు మధ్యే ఆరురాసులంతర ముగ సంచరించుచున్నవి. (అనగా రాహువునకు కేతువు ఏడవయింట నుండును. అట్లే కేతువునకు రాహువుగూడ) భూభ్రమణననుసరించిన ఛాయతో నీరాహు కేతువులకు అప్రదక్షిణముగ రాశిసంచారమేర్పడెను. ఛాయాగ్రహములగుట చేతనే సూర్యచంద్రుల నాచ్ఛాదించు నవకాశముగలిగెను. ఈగ్రహమండలము సూర్యునికి క్రిందిభాగమునందేయున్నవి. భ్రమణచేతనే నీఛాయపరిమితికి లోనైనకాలముమాత్రమే అల్పకాలముగ నాచ్ఛాదించెను. భూమికి భ్రమణ లేకున్న నెంతకాలమైనను ఆచ్ఛాదించియుండవచ్చును. కాలనియమమునకు పరిమితిని మించకుండా ఆచ్ఛాదించునదిగానున్నది నీఛాయాగ్రహముల అపసవ్య సంచారము మధ్యగతిలోఁజేరిన సమయమందే సూర్యచంద్రుల నాచ్ఛాదించునే గాని వీటిసంచారాపసవ్యమార్గ దిశ రాసులనువిడిచి యీవలరాసులతోనున్నచో ఉభయమధ్యగతులైనను ఆచ్ఛాదించుట కవకాశములేదు. ఇచ్చటఛాయయుండదు. గ్రహణవిషయమందు నింకనుకొన్నివిశేషాంశములను వివరింపవచ్చును. భూఛ్ఛాయ భ్రమణతో గతిగలిగి పోవుచుండుటచేత ఛాయతో గ్రహణమునకు పరిమితికాల మేర్పడెను లేకున్న సర్వదాగ్రహణమేయుండెడిది. వీటిఁమర్శనలను జ్యోతిశ్శాస్త్ర మందు గణితక్రమమున విపులముగా వివరించిరి. దీర్ఘాలోచనతో శాంతముతో సమన్వయము చేసిన సర్వలసిద్ధాంతము తెుదకేకమేయగును. బోధించడములో బుద్ధిభేదముతో మతభేదములుగా నుండవచ్చును.

ఛాయకు సంపూర్ణత, స్వతంత్రత లేదు. సంపూర్ణతేజస్సులో అంతర్హితమై యున్నను మరల నీఛాయలో సంపూర్ణాధిష్ఠాన తేజస్సంబంధము తప్పనిదైయున్నది. కాబట్టి ఛాయశాశ్వతము సత్యము స్థిరము కాదు ఛాయకు చలనముండితీరును.

రాహుకేతువులు సమష్టిరూప మొకటేయైనను ఉభయసంధికోనలతో భిన్న ముగా ద్వివిధరూపములుగ గోచరించును. శిరస్సు శూర్పాకారముగను, శరీరము దీర్ఘమగుటచేత సర్పాకారముగను, రాక్షసలోకమగుటచేత రాక్షసులుగను, తమో గుణముతో తమోగ్రహములుగను పర్యాయపదములుగలిగెను.

భూభ్రమణగూడ మనకు పూర్వదిశకే తిరుగుచున్నట్టున్నది. ఏలననగా భూమితూర్పుదిశ దిరిగినగాని తదుపరిభాగము పశ్చిమమునకు రాదు. దీనిచేతనే ఛాయ అపసవ్యముగ దిరుగుటచేత రాహుకేతువుల కపసవ్యప్రదక్షిణ దశగలిగెను. భూభ్రమణ పశ్చిమదిశకేయున్నచో పశ్చిమదిశ అస్తమయసమయములో మనకు

తూర్పుదిశయందే గలిగియుండెడిది. ఉదయము మధ్యాహ్నము సాయంకాలము వరుసలుగ పశ్చిమదిశగతిగా మనకు గోచరమగుచున్నది. భూభ్రమణ తూర్పుదిశ గానుండుటచేతనే మననిత్యానుభవముగా దిశలు సరిపోవును. పశ్చిమదిశయగు వరుణలోకమును జేరవలెననినచో భూభ్రమణ తూర్పుదిశకేయుండవలెను. ఉదయాస్తమయములు తూర్పునకే సంభవించును. ఇదిలోకవిరుద్ధము. రాహుకేతువుల సంచారకాలపరిమితి పదునెనిమిది మాసములేర్పరచిరి.

—o—

ప్రకృతిపురుషుల కక్ష్యల వివరము.

ఆత్మ సర్వసంపూర్ణమై సర్వాధిష్ఠానాద్వితీయమైయున్నది. కేవల శుద్ధసత్వముతో జ్ఞానాజ్ఞానావరణ కక్ష్యలురెండు. జ్ఞానావరణకక్ష్య శుద్ధసత్వప్రధానము. అజ్ఞానావరణకక్ష్య యవ్యక్తప్రధానము. వీనినుండి మరల రెండుకక్ష్యలుకలిగి సృష్టికారణభూతమయ్యెను. ఒకటిపురుషకక్ష్య. మఱొకటి ప్రకృతికక్ష్య. పురుష అనగా శ్రేష్ఠవాచకము. ఉత్తమము. తుదకు ఆత్మకేసమన్వయమగును. రెండవకక్ష్యప్రకృతికి, శక్తికి. అజ్ఞానమునకు సన్వయము. ఇవిక్రమముగా గుణాదులననుసరించి మార్పులతో అంతస్థులుగా కక్ష్యలుగా అధోముఖములో నామభేదములుగానగుచున్నవి. ఇవిమొదట సమష్టిసత్త్వగుణ ప్రధానముతో సమష్టిరజోగుణముతో సదాశివశక్తులుగను, విరాట్టుల కక్ష్యలావరణలో సమష్టితమోగుణముతో శివశక్తులుగను, మహావిష్ణులక్ష్ములుగను, బ్రహ్మసరస్వతులుగ నావరణోపర్యావరణములుగ బ్రతిబ్రహ్మాండమునను నుండును. ఇంతవఱకు సమష్టీశ్వరస్వరూపతత్త్వము. శక్త్యావరణముపైన పురుషావరణమున్నది. ఈ రెంటిని బ్రత్యేకించి వేఱుగాచేయుటే నివృత్తిమార్గము.

పురుషుడుప్రధానుడయ్యును సృష్టిప్రారంభమున నందులీనమగుట ప్రకృతి ప్రాధాన్యమువహించినది. సర్వము దీనస్త్రీవాచకపూర్వమై ప్రకృతిపురుష కక్ష్యయేర్పడినది. దీనికధోముఖసృష్టియే కారణము.

బ్రహ్మాండసృష్టికర్త బ్రహ్మయైనచో బ్రహ్మాండానంతరములో విష్ణుస్వరూ

పావరణ ముపరిలోనుండగలదు. దీనికుపరిలో శివస్వరూపావరణ ముండును. దీని కుపరిలో సదాశివ స్వరూపావరణముగను దర్వాత అవ్యక్తజ్ఞాన స్వస్వరూపాత్మావరణములో సర్వములీనము. ఈఅవ్యక్తస్వరూపము నిదివఱకే నిందులో వివరించితిని. అటులనే ప్రతిత్రిమూర్తుల బ్రహ్మాండములో నీత్రిమూర్తులవరుస క్రమములతో ద్రివృత్కారణములుగాగల యుపర్యావరణములుగ త్రిగుణస్వరూప భేదములతో ద్రిమూర్తి భేదస్వరూపములుగా రజోగుణములో నొకరినుండి మరొకరుత్పత్తిగా సృష్టిక్రమ మనుసరించిన విధానముతోనుండును. ఇవి వ్యవహారభేదములే గాని సమష్టితో నెంతమాత్రమును భేదములేనివి. తండ్రియొకడు కుమారులరూపములతో భేదమూర్తులుగ నున్నవిధానమగును. సమష్టిస్వరూపమునుండి ప్రత్యేకించి భేదముల కవకాశముగా గలిగినదే వ్యష్టిస్వరూపము. ఈ త్రిమూర్తులు మూర్తిస్వరూపముతో సమష్టిసత్వస్వరాట్టునుండి శక్తితో గలిగినవారలే. ఈస్వరాట్టు కేవల జ్ఞానావరణములో మూలప్రకృతితో గలిగినవాడే. ఈప్రకృతి ఆత్మలో లీనముకాగా సర్వములీనమగును.

—o—

కాలస్వరూపము.

విష్ణుపురాణము - ప్రథమాంశము - చతుర్థాధ్యాయము శ్లో॥ ౧౬. పుట ౨౦.

శ్లో॥ నిజేన తస్యమానేన ఆయుర్వర్ష శతంస్మృతమ్। తత్పరార్థం తదర్థం హిపరార్థ మభిధీయతే॥ కాలస్వరూపం విష్ణోశ్చయన్మయోక్తం తవానఘ। తేనతస్య నిబోధత్వం పరిమాణోప సాధనం॥ అన్యేషాం చైవ జంతూనా మచరాణాం చరాశ్చయే। భూభూభృత్సాగరాదీనా మశేషాణాంచ సత్తమ॥ కాలః కలయతే లోకం కాలః కలయతేజగత్। కాలః కలయతేవిశ్వం తేనకాలోఽభిధీయతే॥ కాలస్య వశగాస్సర్వే సిద్ధదేవర్షికిన్నరాః। కాలోహి భగవాన్ దేవ స్ససాక్షాత్పరమేశ్వరః॥ సర్గపాలన సంహర్తా సకాలస్సర్వతస్సమః॥ కాలేన కల్ప్యతేవిశ్వం తేనకాలోఽభిధీయతే॥ యేనోత్పత్తిశ్చ జాయేత యేనవైకల్ప్యతేకలా। సోఽన్తవచ్చ భవేత్కాలో జగదుత్పత్తికారకః॥ యః కర్మణి ప్రపశ్యేత ప్రకర్షే వర్తమానకే। సోఽపి ప్రవర్తకోక్షేయః కాలస్యాత్ప్రతిపాలకః॥ యేనమృత్యువశం యాతి కృతంయేన లయం

వర్జేత్। సంహర్తాసోఽపి విజ్ఞేయః కాలస్సాత్కలనాపరః॥ కాలస్సృజతి భూతాని కాలస్సంహరతే ప్రజాః కాలస్స్వపితి జాగర్తి కాలోహి దురతిక్రమః॥ కాలేదేవా వినశ్యంతి కాలేచాసురపన్నగాః। నరేంద్రాస్సర్వజీవాశ్చ కాలేసర్వం వినశ్యతి॥ అవేహి సర్వభూతేషు కాలస్యగతిరీదృశీ। కాలోభవాయ భూతానా మభవాయచ పాండవకాల మూలమిదం జ్ఞాత్వా భవస్థైర్య పరోర్జున॥ నద్యస్సముద్రాగిరయ స్సకలాచ వసుంధరా। దేవామనుష్యాః పశవస్థావరాశ్చ సరీసృపాః॥ సృష్టాఃకాలేన కాలేన పునర్యాస్యంతి సంక్షయం। కాలాత్మక మిదంసర్వం జ్ఞాత్వాశమ మవాప్నుహి॥ కాలస్వరూపీభగవాన్ కృష్ణః కమలలోచనః॥

శ్రీభగవత్స్వరూపమే సృష్టితో కాలస్వరూపమయినందుచేత సర్వము కాలాత్మకమయి కాలముతో బరిభ్రమణగా సృష్టిస్థితిలయాదులతో నున్నది. కాలస్వరూపము:- మొదటి బ్రహ్మాండసృష్టికర్తయగు బ్రహ్మయువనేక సహస్రదివ్యయుగములు. మనసంవత్సరమానము బ్రహ్మకొక క్షణముగూడ కానేరదు, ఇట్టిమనకాలముతో సహస్రదివ్యయుగముల పరిమితి సంఖ్యయైనగాని బ్రహ్మకొక పగలుగాదు, మరల నిటులనే రాత్రియుండును. కాలము అతిదీర్ఘవ్యాప్తితోను విశాలముతోను ప్రారంభముతోను బ్రహ్మాండమునకు దగినట్లుగా భగవదాజ్ఞగా నున్నది. ఈకాలము క్రమగతముగా వచ్చుటచే స్థూలమగుట పంచభూతగుణాదుల ననుసరించిన సృష్టిమేరకు మనువులాదిగా మనవరకువచ్చి అత్యంతసూక్ష్మకాలమేర్పడెను. మనకాలగతి మహాతీవ్రగతిగలదై క్రమముగ ఉపరిలోకాదులలో బంచభూత గుణాదుల ననుసరించి అతివ్యాప్తితో దీర్ఘముగను గేవలమందగతిగను, దుదకు బ్రహ్మలోకములో అధికమందగతిని గనుచున్నది. సర్వులకును ఎవరెవరి కాలపరిమితి సంవత్సరసంఖ్యతో ఆయువు నూరుసంవత్సరముల పరిమితిగానున్నది. మనమున్న పృథివీభూతగమనము మహాతీవ్రగతిని యన్నిటికిమించి యున్నదనుట స్పష్టము. మిగతభూతాదుల లోకములలో గాలగతి భూతాదులననుసరించి మందగతితో కాలభేదముతో సంవత్సరకాలపరిమితి మనకంటె దీర్ఘకాలవ్యవధితోనున్నది. ఈభేదవివరములను మన వేదశాస్త్ర పురాణాదులలో జక్కగావిమర్శించిరి. ఇందుకు దృష్టాంతము శింశుమారములోగల నక్షత్ర, గ్రహ[illegible]తితోను సప్తర్షులగతితోను సూర్యచంద్రులగతితోను శింశుమారగతితోను [illegible] ప్రత్యక్షనిదర్శనముగ నున్నది. గతులు (భ్రమణలు) కాలభేదములకుముఖ్యకారణము. భూతాదుల గుణ

ములననుసరించి గతులుగలుగును. ఒక ఉదాహరణము. గడియారములో సెకండ్ల ముల్లొకచుట్టుతిరిగిన నిమిషములముల్లు అరవదవభాగముమాత్రము కదలును. ఈ నిమిషములముల్లు ఒకచుట్టు సంపూర్ణముగ తిరిగిన గంటలముల్లు పండ్రెండవయంశము జరుగును. ఇటులనే దినములు వారములు, పక్షములు, నెలలు, ఋతువులు, సంవత్సరములాదిగ మీటరునుంచిన కాలగతిలాగున తీవ్రమధ్య మాంద్యగతుల భేదముల దిరుగును. ఈకాలగతియు భూతాదులగతి ననుసరించి తిరుగుచుండుటచేత కాలపరిమితిభేదములు కలుగును. ఎవరెవరిగతి భ్రమణానుసారము కాలగతిభేదములతో సంవత్సరభేదములుగ పరమాయువు నూరుసంవత్సరములు సర్వులకునొకటిగానున్నది.

ఈవిషయమును ముందుసందర్భానుసారము గమనించవలెను. ఇట్టిభేదములతో సర్వవిషయములందును మనకును మనలోకమునకును, ఉపరిలోకములకును లోకస్థులకును అనంత తారతమ్య గుణభేదములతోనున్నవి. ఒకచక్రవర్తికిని చక్రవర్తిదేశమునకును పురమునకును సుఖాదులకును కుగ్రామకుటీరాత్యల్ప జీవికినిగల భేదములు తారతమ్యానుసారములుగ నుండును. బ్రహ్మాయువుగూడ నేనాటికైన నంతమందునేగాని నిలువజాలదు. ఇట్లు బ్రహ్మాయువుగూడపరిమితికిలోనై యుండగా మానవుల జీవితాశయము లెంతటివి?

కాలమనగ గతితో అనుభవమయి పరిమితికాలము మీరగానే చిన్నదిగా దినప్రళయము మొదలుగా తుదకు బ్రహ్మకును బ్రహ్మాండమునకును ప్రళయమే నాటికైనను తప్పదు. మరలసృష్టి శ్రీమన్నారాయణ నాభీకమలము బ్రహ్మతో నారంభమగుచుండును. "ధాతాయథా పూర్వమకల్పయత్" సంకల్పములో "ఆద్యబ్రహ్మణః" అనుటలోనే తెలియుచున్నది. స్థూలబ్రహ్మాండకర్త స్థూల బ్రహ్మ శ్రీమన్నారాయణ నాభీకమలమునుండి జలభూతముతో బుట్టును. మనజననంబును నట్టిదియే. నాభినాళమే కమలనాళము. కమలమే మాయ (కోశము) అందులోని జలమే జలభూతముగా దెలియవలెను. బ్రహ్మాదిదేవతలాదిగాగల పదవులు మనరాజ్యములోని పదవులవలె నియమితస్థానములుగ నుండును. పదవుల నధిష్ఠించువారలు కల్పాంతము నశింతురు. మరియు కల్పాది నితరులధిష్ఠాతలు. అన్నియును సమానములు. బ్రహ్మసృష్టివలె మనసృష్టియున్నది. మన దేహాదులు ద్రవముతో నుత్పత్తిస్థితిలయాదులు గనుచున్నవి, ఈజలము రసస్వరూపముతోను ద్రవస్వరూపముతోను శీతగుణాంశముతోను సందర్భానుసారముగనున్నది. "ఆపోవా

ఇదగ్ంసర్వమ్"అను ప్రమాణానుసారము తుదకతి కఠినస్థిరస్థావరాదిలోహ పాషాణాదులకునుగారణముగ నున్నది. లోకములో నిందుకుదాహరణములు నిత్యానుభవములుగ మంచుగడ్డ, లవణము, గలకండ మున్నగునవి. తుదకు రసమే అమృతస్వరూపముగ మన సహస్రారములో సుధాసింధువుగనున్నది. రసముతోనే ఆనందము తుదకు జ్ఞానరూపముతో ఆనందమయాత్మగానున్నది పరమాత్మ రసస్వరూపుడని శ్రుతులుపలికెను ఇట్టిరసము మనకుపరిభాగములోను మనలోను లోకాదులలోను అమృతస్వరూపరసముతో నిరంతరమున్నందుచేత నవి ఉత్తమములైనవి. ఈరసము త్రిగుణముల ననుసరించి కాలగతితో తమోలోకములో జలముగామారెను.

ఉదాహరణము:- మనము క్షీరములచుద్రావినచో తుదకవి మూత్రముగా మారును స్వర్గలోకములో దివ్యగంగగను తదుపరిలోకమున జ్ఞానస్వరూపగంగగను మనలోకములో జలస్వరూప గంగయు నిల్చియుగును. ఈ గంగ మనజలమునకంటె సర్వవిధములుగ నన్నిగుణములందు నధికత్వముగలిగియున్నది. కాలము సర్వస్వరూపము. కాలముతో (బరిణామాది మార్పులు భూతాదులతోను గుణాదులతో నగుచుండును. కాలముతోనే పరిభ్రమణాలు.

లోకములో (గాలచక్రము తిరుగుచున్నదని వాడుకలో(జెప్పుదుము. కాలము వలయాకారముతో (బరిభ్రమణగా దేని చేతనో తిరుగుటచేతనే అతిసూక్ష్మతరాంశతర పరిమితికాలమునుండి సంవత్సరపరిమితి సంజ్ఞగానున్నది. సంవత్సరాంతముతో మరల ప్రారంభముగావలెను. "శతసంవత్సరం దీర్ఘమాయుః"అని వేదప్రమాణము. ఏకాలమానసంజ్ఞతోనైనను సరిపోవును. ప్రణ్యాతిశయముతో బ్రహ్మయుర్దాయమును బొందవచ్చును.

కాలమనగ శబ్దస్వరూపము. శబ్దమువాయుసంబంధముగాన చలనముతో ఆవరణములుగా అలలుగానుండును. పంచభూతములు కాలచలనముతో ఆకాశాదిగ శబ్దతన్మాత్రలతో పృథివ్యంతమువరకు రాగలిగెను. జలరూపసముద్రచలనముతో భూమికిని (జలనముగలిగెను. కాలచలనమే లేనిచో సృష్టిస్థితిలయాదులేయుండవు. సముద్రావరణములో భూమియున్నపుడు సముద్రమునకు గలిగినచలనమే భూమికిని గలుగును. సముద్రములోని బుద్బుదఫేనములకు (జలనమేకారణము. మూలప్రకృతి యాచలనముతోనున్నది. బ్రహ్మాండమునకు నిదేకారణము. మనకుచలనము మనస్సే. చలనమే లేనిచో మనకు ఆయుఃపరిమితి లేక ఆత్మస్వస్వరూప

శాశ్వత సత్యసంపూర్ణులుగానుందురు. కాలస్వరూప వాయుభూతమున్నంతకాల మదెట్లు తప్పును? యోగులు దీనిని దెలిసి అపరిమితాయువు నందుటకై మొదటవా యుధారణతో కుంభకమునుసాధించి స్వాధీనపఱచుకొని అమితాయువును బొంద గలిగిరి. వాయువే ప్రాణస్వరూపము. వాయువులోని తేజస్సే అగ్నిరూపము. ఈ రెంటిచేతనే జీవునకు దేహములోనికి రాకపోక లేర్పడును. సమాధిస్థితిలో నీ వాయునిగ్రహముతో చలింపక సజీవులై శాశ్వతముగ నుండగలరు. గడియార ములో Hair Spring ను ఆపించినచో గడియారమెన్ని సంవత్సరములైనను జెడక యుండును.

—♦—

కా ల మా న వి వ ర ము.

కాలము.

౧ త్రుటి అనగా వాడియైన సూదిమొనచే తామరపుష్పదళమును గ్రుచ్చినంత కాలము.

౧౦౦ త్రుటులు — ౧ లవము.

౩౦ లవములు = ౧ నిమేషము (ఱెప్పపాటుకాలము)

౧౮ నిమేషములు = ౧ కాష్ఠ

౩౦ కాష్ఠలు = ౧ కల (గుర్వక్షరోచ్చారణకాలము ప్రాణమనబడును)

౩౦ కలలు = ౧ క్షణము.

౧౨ క్షణములు = ౧ ముహూర్తము.

౧౦ గుర్వక్షరోచ్చారణకాలములు = ౧ ప్రాణమనబడును.

౬ ప్రాణములు = ౧ వినాడి (విఘటిక)

౬౦ విఘటికలు = ౧ ఘటిక

౬౦ ఘటికలు = ౧ దినము (అహోరాత్రము)

౭ దినములు = ౧ వారము.

౧౫ దినములు = ౧ పక్షము

౨ పక్షములు = మాసము.

౨ మాసములు = ౧ ఋతువు.

౩ ఋతువులు (౬ మాసములు) = ౧ అయనము.

౨ అయనములు (౧౨ మాసములు) = ౧ సంవత్సరము (సౌరాబ్దము)

—♦ పితృమానము. ♦—

శుక్లపక్షము = పితృదేవతలకు పగటికాలము

కృష్ణపక్షము = పితృదేవతలకు రాత్రికాలము

—♦ దేవమానము ♦—

౬ మాసములుగల ఉత్తరాయణము = దేవతలకు పగటికాలము

౬ మాసములుగల దక్షిణాయనము = దేవతలకు రాత్రికాలము.

౧ సంవత్సరము = అహోరాత్రమగుదినము.

—♦ కాలమానము. ♦—

౩౬౦ మానవసంవత్సరములు = దేవతలకు ఒకసంవత్సరము

౧౨౦౦౦ దైవిక సంవత్సరములు= దేవయుగము మనుష్యమానముతో ౪,౩౨,౦౦౦ మహాయుగము.

—♦ యుగప్రమాణము. ♦—

౪,౩౨,౦౦౦ మానవసంవత్సరములు = కలియుగప్రమాణము

౮,౬౪,౦౦౦ మానవసంవత్సరములు = ద్వాపరయుగప్రమాణము.

౧౨౯౬,౦౦౦ మానవసంవత్సరములు = త్రేతాయుగప్రమాణము.

౧౭,౨౮,౦౦౦ మానవసంవత్సరములు = కృతయుగప్రమాణము.

౪౩,౨౦,౦౦౦ సంవత్సరములు = మహాయుగప్రమాణము ౧ దేవయుగము.

౭౧ మహాయుగములు = ౧ మన్వంతరకాలము.

౪౩,౨౦,౦౦౦×౭౧=౩౦,౬౭,౨౦,౦౦౦ సంవత్సరములగును.

౧౪ మన్వంతరములు =౪౨౯౪౦౮౦౦౦౦ సంవత్సరములు కల్పబ్రహ్మమానము } బ్రహ్మదేవునిసృష్టి పగటికాలము.

౧౪ మన్వంతరములు లేక ౧౦౦౦ మహాయుగములు } బ్రహ్మదేవుని పగటి కాలము సృష్టికల్పము

౧౦౦౦ మహాయుగములు = రాత్రికాలము, ప్రళయకల్పము అహోరాత్రములు (దినము) కల్పమనఁబడును.

౧౪ మన్వంతరములు లేక ౧౦౦౦ మహాయుగముల కాలము } ౪,౨౯,౪౦,౮౦,౦౦౦ మానవసౌరాబ్దములు.

౬ మహాయుగములసంధికాలము = ౨౩,౯౨౦౦౦

బ్రహ్మదేవుని అహోరాత్రముగు దినము లేక కల్పము = ౮౬,౪౦,౦౦౦౦౦౦

౩౦ కల్పములగు మాసప్రమాణము = ౨౫౯౨౦౦౦౦౦౦౦౦

౧౨ మాసములుగల సంవత్సరప్రమాణము = ౩౧౧౦౪౦౦౦౦౦౦౦౦

౧౦౦ శతవత్సరముల పరమాయుఃప్రమాణము = ౩౧౧౦౪౦౦౦౦౦౦౦౦౦౦

ఇది బ్రహ్మమానము.

సంఖ్యాక్రమము - శ్రీవాయుపురాణం అధ్యా ౩౯.

ఋషయఊచుః:- కస్మాదేష పరార్ధశ్చ కశ్చైష పరఉచ్యతే। ఏతద్వేదితుమిచ్ఛామస్తస్మై నిగదసత్తమ॥ ౯౨ ॥ సూతఉవాచ:- శృణుధ్వం మే పరార్ధంచ పరిసంఖ్యాం పరస్యచ। ఏకం దశ శతంచైవ సహస్రంచైవ సంఖ్యయా॥ ౯౩ ॥ విజ్ఞేయమా సహస్రంతు సహస్రాణి దశాయుతం। ఏకంశత సహస్రంతు నియుతం ప్రోచ్యతే బుధైః॥ ౯౪ ॥ తథాశత సహస్రాణా మర్బుదం కోటిరుచ్యతే। అర్బుదం దశకోట్యస్తు హ్యబ్జంకోటి శతం విదుః॥ ౯౫ ॥ సహస్రమపికోటీనాం సర్వమాహుర్మనీషిణః। దశకోటి సహస్రాణి నిఖర్వమితితం విదుః॥ ౯౬ ॥ శతంకోటి సహస్రాణాం శంఖఇత్యభిధీయతే। సహస్రంతు సహస్రాణాం కోటీనాం దశధాపునః॥ ౯౭ ॥ గుణితాని సముద్రంవై ప్రాహుః సంఖ్యావిదోజనాః॥ ౯౮ ॥ కోటీనాం సహస్రమయుత మిత్యాయు మధ్యఉచ్యతే। కోటీసహస్రంనియుతా సచాంత ఇతిసంజ్ఞతః॥ ౯౯ ॥ కోటికోటి సహస్రాణి పరార్ధఇతికీర్త్యతే। పరార్ధద్విగుణంచాపి పరమాహుర్మనీషిణః॥ ౯౯ ॥ శతమాహుః పరిదృష్టం సహస్రం పరిపద్మకం। విజ్ఞేయ మయుతం తస్మాన్నియుతం ప్రయుతంతతః। ౧౦౦ ॥ అర్బుదం న్యర్బుదంచైవ ఖర్బుదం చతతఃస్మృతం। ఖర్వంచైవ నిఖర్వంచశంఖః పద్మం తథైవచ॥ ౧౦౧ ॥ సముద్రం మధ్యమంచైవ పరార్ధమపరం తతః। ఏవమష్టాదశైతాని స్థానాని గణనావిధౌ॥ ౧౦౨ ॥ శతానీతి విజానీయాత్ సంజ్ఞతాని మహర్షిభిః। కల్పసంఖ్యాప్రవృత్తస్య పరార్ధం బ్రహ్మణః స్మృతం॥ ౧౦౩ ॥ తావచ్ఛేషోఽపి కాలోఽస్య తస్యాం

తే ప్రతిసృజ్యతే। పరమేవ పరార్ధంచ సంఖ్యాతాః సంఖ్యయామయా॥ ౧౦౪ ॥ యస్మాదస్య పరంవీర్యం పరమాయుః పరంతపః। పరాశక్తిః పరోధర్మః పరావిద్యా పరాధృతిః॥ ౧౦౫ ॥ పరంబ్రహ్మ పరంజ్ఞానం పరమైశ్వర్యమేవచ। తస్మాత్పరతరం భూతం బ్రహ్మణోఽస్యన్నవిద్యతే॥౧౦౬॥ పరేస్థితో హ్యేషపరః సర్వాశ్రేషు తతఃపరః। సంఖ్యాతస్తుపరోబ్రహ్మ తస్యార్ధంతు పరార్ధకాం॥౧౦౭॥సంఖ్యేయం చాప్యసంఖ్యేయం సతతంచాపి తాంత్రికం। సంఖ్యేయం సంఖ్యయాదృష్ట మపరార్ధా ద్విభావ్యతే॥౧౦౮॥ రాశౌదృష్టేన సంఖ్యాస్తి తదసంఖ్యస్యలక్షణం। అసంఖ్యం సికతాభ్యేషు దృష్టవాన్ పంచలక్షణం॥ ౧౦౯ ॥ ఈశ్వరైస్తత్ప్రసంఖ్యాంతం శుద్ధత్వాద్దివ్యదృష్టిభిః। ఏవం జ్ఞాన ప్రతిష్ఠత్వాత్ సర్వంబ్రహ్మానుపశ్యతి॥ ౧౧౦ ॥ ఏతచ్ఛ్రుత్వాతు తేసర్వేనై మిశేయాస్తపస్వినః। బాష్పపర్యాకులాస్తు ప్రహృష్టాద్గద్గద స్వరాః॥ ౧౧౧ ॥ పప్రచ్ఛుర్మాతరిశ్వానం సర్వేతే బ్రహ్మవాదినః। బ్రహ్మలోకస్తుభగవాన్ యావన్మాత్రాంతరఃప్రభో॥ ౧౧౨ ॥

—♦ సంఖ్యామానము. ♦—

శ్లో॥ ఏకందశ, శతంచైవ సహస్రమయుతం తథాలక్షశ్చ నియుతశ్చైవ. కోటి రర్బుదమేవచ। బృందః ఖర్వో నిఖర్వశ్చ శంఖపద్మాచ సాగరః అంత్యం మధ్యం పరార్ధశ్చ దశవృద్ధ్యా యథాక్రమమ్॥

౧	= ౧ ఏకం
౧౦	= ౨ దశ
౧౦౦	= 3 శతం
౧౦౦౦	= ౪ సహస్రం
౧౦,౦౦౦	= ౫ దశసహస్రం (అయుతం)
౧,౦౦,౦౦౦	= ౬ లక్ష
౧౦,౦౦,౦౦౦	= ౭ నియుతం (కదిలక్షలు)
౧,౦౦,౦౦,౦౦౦	= ౮ కోటి
౧౦,౦౦,౦౦,౦౦౦	= ౯ అర్బుదమ్
౧,౦౦,౦౦,౦౦,౦౦౦	= ౧౦ బృందః
౧౦,౦౦,౦౦,౦౦,౦౦౦	= ౧౧ ఖర్వః
౧,౦౦,౦౦,౦౦,౦౦,౦౦౦	= ౧౨ నిఖర్వః

౧౦,౦౦,౦౦,౦౦,౦౦,౦౦౦	=	౧౩ శంఖః
౧,౦౦,౦౦,౦౦,౦౦,౦౦,౦౦౦	=	౧౪ పద్మం
౧౦,౦౦,౦౦,౦౦,౦౦,౦౦,౦౦౦	=	౧౫ సముద్రః
౧,౦౦,౦౦,౦౦,౦౦,౦౦,౦౦,౦౦౦	=	౧౬ అంత్యః
౧౦,౦౦,౦౦,౦౦,౦౦,౦౦,౦౦,౦౦౦	=	౧౭ మధ్యం
౧,౦౦,౦౦,౦౦,౦౦,౦౦,౦౦,౦౦,౦౦౦	=	౧౮ పరార్థం

త్రింశత్కల్పాస్తేషాం నామాని బ్రహ్మదేవుని మాసములోని ౩౦ తిధులు కల్పములని పేరు.

౧ శ్వేతవరాహకల్పము
౨ నీలలోహితకల్పము
౩ వామదేవకల్పము
౪ రథంతరకల్పము
౫ రౌరవకల్పము
౬ దేవకల్పము
౭ బృహత్ కల్పము
౮ కందర్పకల్పము
౯ సత్యకల్పము
౧౦ ఈశానకల్పము
౧౧ తమఃకల్పము
౧౨ సారస్వతకల్పము
౧౩ ఉదానకల్పము
౧౪ గారుడకల్పము
౧౫ కౌర్మ (పౌర్ణమాసీ) కల్పము
౧౬ నారసింహకల్పము
౧౭ సమానకల్పము
౧౮ ఆగ్నేయకల్పము
౧౯ సోమకల్పము
౨౦ మానవకల్పము
౨౧ తత్పురుషకల్పము
౨౨ వైకుంఠకల్పము
౨౩ లక్ష్మీకల్పము
౨౪ సావిత్రీకల్పము
౨౫ ఘోరకల్పము
౨౬ వరాహకల్పము
౨౭ వైరాజకల్పము
౨౮ గౌరీకల్పము
౨౯ మహేశ్వరకల్పము
౩౦ పితృకల్పము (అమావాస్య)

బ్రహ్మాయుః ప్రమాణము.

శ్లో॥ నిజేన తస్యమానేన చాయుర్వర్షశతంస్మృతమ్।
తత్పరాఖ్యం తదర్ధంచ పరార్థమభిధీయతే। (కౌర్మే ౫ అధ్యాయః)
శ్లో॥ శతంహి తస్యవర్షాణాం పరమిత్యభిధీయతే।

పంచాశద్భి స్తథాపరైః పరార్ధమితికీర్త్యతే॥
ఏవమస్యపరార్ధంతు వ్యతీతం ద్విజసత్తమ
యస్యాంతేzభూన్మహాకల్పః పాద్మఇత్యభివిశ్రుతః॥
(మార్కండేయే ౪౬. అధ్యాయే ౪౨, ౪౩ శ్లోకాః)

సర్వలోక సృష్టికర్తయుఁబితామహుఁడును, దేవతలలో జ్యేష్ఠుఁడునగు బ్రహ్మదేవునాయుఃప్రమాణము మార్కండేయ, కూర్మ, విష్ణుపురాణములయందు వివరింపఁబడియున్నది. పదునాలుగు మన్వంతరములుగల వేయిమహాయుగములు, బ్రహ్మదేవుడు సృజించునది పగటికాలమనియు వేయిమహాయుగములు లయించియుండునది రాత్రికాలమనియు రెండువేల మహాయుగములు, అహోరాత్రమగు కల్పమనియు నిట్లుబ్రహ్మమానము చెప్పఁబడెను. అట్టిమూడువందల యరువదిదినములు సంవత్సరము శతసంవత్సరములుగల పరమాయువునకు "పరము"అనిసంజ్ఞ. పరార్ధమనగ నేబది సంవత్సరములు. మొదటి యేబదిసంవత్సరములకు ప్రథమపరార్ధమని, రెండవయేఁబదిసంవత్సరములకు, ద్వితీయపరార్ధమని పేరు. ప్రకృతము మొదటిపరార్ధము (యేబదిసంవత్సరములు) గతించి, రెండవ (యేబదిసంవత్సరములు) గల ద్వితీయపరార్ధములో ప్రథమసంవత్సరములో ప్రథమమాస శుక్లపక్ష ప్రతిపత్తిథి జరుగుచున్నది. ఉదయాది ౧౩ ఘటికలు, ౪౨ విఘటికలు. ౨౧ కళలు ౧౬ నిమేషములు, ౨౨ లవలు, ౫౮ త్రుటికలకాలము జరుగుచున్నది. ఇంకను మధ్యాహ్నముకాలేదు. పైకాలమునకు సరిగా స్వాయంభువ, స్వారోచిష, ఉత్తమ, తామస, రైవత, చాక్షుష, సంజ్ఞికషణ్మన్వంతరములు గతించి ౭ వదియగు వైవస్వత మన్వంతరములో ౨౭ మహాయుగములు కడచి ౨౮-వ మహాయుగస్థ కలియుగములో ౫౦౫౦ సంవత్సరములు గతించినవి. ౬౦ సంవత్సరముల వరుసలు ౮౪ వ వరుసలో శ్రీవిరోధినామసంవత్సరము జరుగుచున్నది. ప్రతికల్పమునందు పదునాలుగు మనువులు, నలుబదియొక్క ఇంద్రులు, దేవగణములు, సప్తర్షులు, అవతారమూర్తులు పాలకులునుందురు. పదునాలుగుమన్వంతరములు పూర్తియైనంతట కల్ప ప్రళయముగలిగి రాత్రిప్రవేశించును. ఇదిబ్రహ్మకు నిద్రించుసమయము.

బ్రహ్మకును బ్రహ్మలోకమునకును మనకును మనలోకమునకెంతదూరమో యాలోచింపవలెను. ఇచ్ఛాశక్తికాలస్వరూపవాయువెంతటి మందచలనమో యోచింపవలెను. మనఉచ్ఛ్వాస నిశ్వాసములకును అచ్చటివారల ఉచ్ఛ్వాస నిశ్వాసలకునెంత తారతమ్యమున్నదో గమనించవలెను. మనకు పైనున్న అంతరిక్షలోకమునకుఁ

బోయినచో మనస్థూలదేహము నిలువజాలదు. ఊపిరివిడుచుటకు వాయువుచాలదు. శీతభాగమత్యధికము అటులనే తేజోలోకమగు స్వర్గములోనివారలు అసిమిషలోచనులు తైజసదేహులుగనున్నారు. వాయుభూతలోకాదులలో వాయుసంబంధభూతదేహులుగనుందురు. కాలముచేత మానభేదములు కాలగతులననుసరించియుండును. మనకుజూడగ స్వర్గము ధ్రువపథము. అచ్చటివారలు నక్షత్రరూపప్రకాశదేహములతో నుండుట మననిత్యానుభవగమునున్నది. వారలరూపము మనముకనిపెట్టలేనివారలము. పైనున్నలోకాదుల నెట్లు తెలియగలము? స్థూలలోకాదులుగాదు, వాయుభూతలోకాదులు. తేజోలోకమును తేజోరూపములుగలవారలే కనిపెట్టుట దుస్సాధ్యము. మనముజూడగ నక్షత్రరూపములతోనున్నను అనేకయోజనముల విశాలము పరిమితిగలవారైయున్నారు.

—o—

కాలపరిమాణము.—సంవత్సరభేదము.

శ్రీవాయుపురాణం. - అధ్యా. ౫౦.

కాష్ఠానిమేషాదశపంచచైవ త్రింశచ్చకాష్ఠా గణయేత్ కలాంతమ్। త్రింశత్ కలాశ్చైవ భవేన్ముహూర్తస్తై స్త్రింశతారాత్ర్యహనీసమేతే॥ ౧౮ ॥ హ్రాసవృద్ధి త్వహర్భాగే దివసానాం యథాక్రమం। సంధ్యాముహూర్తమానంతుహ్రాసే వృద్ధా సమాస్మృతా॥ ౧౯ ॥ లేఖాప్రభృత్యథాదిత్యే త్రిముహూర్తాగతేతువై। ప్రాతస్తనః స్మృతఃకాలో భాగస్త్వహ్నః సపంచమః॥ ౨౦ ॥ తస్మాత్ ప్రాతస్తనాత్కాలాత్ త్రిముహూర్తస్తుసంగవః। మధ్యాహ్నస్త్రిముహూర్తస్తు తస్మాత్కాలాచ్చ సంగవాత్॥ ౨౧ ॥ తస్మాన్మధ్యం దినాత్ కాలాదరాపహ్ణ ఇతిస్మృతః। త్రయఏవ ముహూర్తాస్తు తస్మాత్ కాలాచ్చమధ్యమాత్॥ ౨౨ ॥ అపరాహ్ణావ్యతీపాతేతు కాలః సాయాహ్న ఉచ్యతే। దశపంచముహూర్తాద్వై ముహూర్తాస్త్రయఏవచ॥ ౨౩ దశపంచముహూర్తంవై అహర్వైషువతిస్మృతం। దశపంచముహూర్తాద్వై రాత్రిందివమితిస్మృతం॥ ౨౪ ॥ వర్ధతేవాసతేచైవ అయనేదక్షిణోత్తరే। అహస్తుగ్రసతే రాత్రిం రాత్రిస్తుగ్రసతేత్వహః॥ ౨౫ ॥ శరద్వసంతయోర్మధ్యే విషువంతచ్చభా

వ్యతే। అహోరాత్రం కలాశ్చైవ సప్తసోమః సమశ్నుతే ॥ ౧౭౬ ॥ తథాపంచదశాహాని పక్ష ఇత్యభిధీయతే। ద్వౌపక్షౌచ భవేన్మాసో ద్వౌమాసావృతురావృతుః। ఋతుత్రయమయనం స్యాత్ ద్వేఽయనే వర్షముచ్యతే ॥ ౧౭౭ ॥ నిమేషాదికృతః కాలః కాష్ఠాయాదశపంచచ। కలాయాస్త్రింశతః కాష్ఠామాత్రాశీతిద్వయాత్మికా ॥ ౧౭౮ ॥ శతఘ్నోనకాస్త్రింశన్మాత్రా త్రింశత్షడుత్తరా। ద్విషష్ఠిభాక్ త్రయోవింశన్మాత్రాయాంచ చలాభవేత్ ॥ ౧౭౯ ॥ చత్వారింశత్ సహస్రాణి తతాన్యష్టౌచవిద్యుతిః। సప్తతించాపి తత్రైవనవతిం విద్ధినిశ్చయే ॥ ౧౮౦ ॥ చత్వార్యేన శతాన్యాహుర్విద్యుతౌ వైధసంయుగే। చరాంశో హ్యేషవిజ్ఞేయో నాళికాచాత్రికారణమ్ ॥ ౧౮౧ ॥ సంవత్సరాదయః పంచచతుర్మాన వికల్పితాః। నిశ్చయః సర్వకాలస్యయుగ ఇత్యభిధీయతే ॥ ౧౮౨ ॥

పదునేను కాష్ఠలు = ఒకనిమషము.

ముప్పది కాష్ఠలు = కల. ఇట్లుకలాంతము.

ముప్పదికలలు = ఒక ముహూర్తము.

ముప్పదిముహూర్తములు = ఒకఅహోరాత్రము.

హ్రాసవృద్ధులు పగటియందుండును. సంధ్యాకాలముమాత్రము హ్రాసవృద్ధులందు ముహూర్తకాల పరిమాణమేయుండును. పగటిభాగ మైదువిధములుగ భాగింపబడినది. ౧ ప్రాతస్తవము = తూర్పుదిశ సూర్యోదయాత్పూర్వము అరుణశిఖోదయము మొదలు మూడుముహూర్తములకాలమువరకు (సూర్యుడుఆకసము దూర్ధ్వభాగమునకువచ్చువరకు) అని తెలియవలెను. అనఁగా ఆరుఘడియలకాలమగును. అహఃపరిమాణ హ్రాసవృద్ధుల ననుసరించి కొంచెము ఇంచుమించుగనుండును. ఇది అహర్భాగములో అయిదవభాగమని తెలియవలెను. ఇటులనే వరుసగా మూడుముహూర్తములప్రకారము, ౨ సంగమకాలము, 3 మధ్యాహ్నకాలము, ౪ అపరాహ్ణము, ౫ సాయాహ్నము. ఈలాగున దినకాలమునకు మూడు ముహూర్తముల ప్రకారము అయిదుకాలములకు పదునైదుముహూర్తములగును. ఈలాగున సమకాలమునకు "విషు" సంజ్ఞతో మేష, తులామాసములు రెండున్నవి. వీటికి విషుసంక్రమణ మాసములనిపేరు. ఈలాగుననే రాత్రికాలపరిణామము పదునైదుముహూర్తముల కాలముతో సమానముగ నుండును. విషువత్సంక్రమణ మాసములనగా సమకాలరాత్రిందివసమాసములని యర్థము.

దక్షిణోత్తరాయణములందు క్రమముగా రాత్రికాలము వృద్ధిక్షీణము

లగుచును, పగటికాలము క్షీణవృద్ధులుగనుండును శరద్వసంతఋతువులమధ్యయందు విభాగింపఁబడు ఏడుకళలను అహోరాత్రసంజ్ఞతో సోమునకు బొందుచుండును. ఈలాగున ఁబదునైదుదినములొకపక్షమనియు, రెండుపక్షములొకమాసమనియు, రెండుమాసములొకఋతువనియు. మూడుఋతువులొకఅయనమనియు, రెండయనములొకసంవత్సరమనియుఁ జెప్పబడును.

నిమేషము మొదలు కాష్ఠపర్యంతము పంచదశసంఖ్యతోను, ముప్పదికళలు, ఒకకాష్ఠమాత్రిసుగ అశీతిద్వయాత్మకముగ (౮౨) పరిణామముగలిగియు, శతఘ్నియనియు నిరువదితొమ్మిది మాత్రలును, ముప్పదియారుమాత్రలును, రెండుమష్టులును (౧౨౦) భాగములై యిరువదిమూడు మాత్రలుగల కాలశక్తియందు చంచలమగు కాలమగుచున్నది. నలుబదివేలు నెనిమిదివందలు సంఖ్యగల కాలము విద్యులనబడును. ఇచ్చటనే డెబ్బదియునియు, తొంబదియనియు గూడ హ్రాసవృద్ధులను నిశ్చయింపవలెను. ఒకయుగమంతైన చలవిద్యుత్తుదినమంను (క్రాంతి) కార్యబ్రహ్మమానకాలచక్రము నాలుగునూర్ల పరిణామాంశలుగలిగియుండును. ఇదికాలము యొక్క చరాంశయని తెలియవలెను. (దీనిపైన లేదు) ఈచరాంశ విషయమునే నాడికయంత్రముగాఁ (Observator) జూపరులకుఁ గాలరూపమగుచున్నది ఇట్లు చెప్పుచున్న సంవత్సరాది కాలావయవములైదువిధములుగ నాలుగుమానములందుఁ గల్పింపఁబడియున్నది. ఇట్లుసర్వకాలయుగముగ మనకు యుగమును నిశ్చయించిన విధానమని శాస్త్రములందు జెప్పబడినది.

—♦—

సంవత్సరభేదములు.

శ్రీవాయుపురాణం - అధ్యా ౫౦

సంవత్సరస్తు ప్రథమో ద్వితీయః పరివత్సరః। ఇద్వత్సరస్తృతీయస్తు చతుర్థశ్చానువత్సరః। పంచమోవత్సరస్తేషాం కాలస్తుపరిసంజ్ఞితః॥ ౧౩॥ వింశశతం భవేత్పూర్ణం పర్వణాంతురవేర్యుగం। ఏతాన్యష్టాదశత్రింశదుదయా భాస్కరస్యచ॥ ౧౪॥ ఋతవస్త్రింశతః సౌరా అయనాని దశైవతు। పంచత్రింశత్ శతం

చాపి షష్టిర్మాసాశ్చ భాస్కరః॥౧౮౫॥ త్రింశదేవ త్వహోరాత్రం సతుమాస శ్చభాస్కరః। ఏకషష్టిస్త్వహోరాత్రా దనురేకో విభావ్యతే॥౧౮౬॥ అహ్నాంతు త్ర్యధికాశీతిః శతం చాప్యధికంభవేత్। మానం తచ్చిత్రభానోస్తు విజ్ఞేయం భువనస్య తు॥౧౮౭॥ సౌరసామ్యంతువిజ్ఞేయం నక్షత్రం సావనంతథా। నామాన్యేతాని చత్వారియైః పురాణం విభావ్యతే॥౧౮౮॥ శ్వేతస్యోత్తర తశ్చైవ శృంగవాన్నామ పర్వతః॥

" వేదప్రమాణములు "

పరాయతనం - బ్రాహ్మణము - కాఠకభాగం - చతుర్థప్రశ్నః
ప్రపాఠకః - ౬౯ పుట. ౫౭ అనువాకము.

అగ్నిర్వావసంవత్సరః। ఆదిత్యఃపరివత్సరః। చంద్రమా ఇదావత్సరః। వాయురనువత్సరః। యద్వైశ్వదేవేన యజతే। అగ్నిమేవ తత్సంవత్సరమాప్నోతి తస్మాద్వైశ్వదేవేన యజమానః। సంవత్సరీణాగ్ం స్వస్తిమాశాస్త ఇత్యాశాసీత యద్వరుణ ప్రఘాసైర్యజతే। ఆదిత్యమేవ తత్పరివత్సమాప్నోతి।

ఇందులోనింకననేకవిషయాదులున్నవి. వీటిప్రయోజనఫలాదులున్నవి. పూర్వము జెప్పిన పంచసంవత్సరముల సంజ్ఞతో ౧ సంవత్సరమనియు, ౨ పరివత్సరమనియు 3 ఇద్వత్సరమనియు, ౪ అనువత్సరమనియు, ౫ వత్సరమనియు, ఇటు ఐదవయవములుగాగల కాలముతో అరువదిసంవత్సరములును, దీనితోయుగసంజ్ఞగను వ్యావహారికములుగ జెప్పబడుచున్నది. ఇట్టికాలావయవములు నిరువదివందలు పూర్వముజెప్పిన అయనపర్వములతో పూర్ణమై పారమార్థికసూర్యుని కొకయుగమని జెప్పబడుచున్నది. ఇదేసౌరయుగము. ఇట్టియుగములు పదునెనిమిది పారమార్థిక భాస్కరోదయమునకు ముప్పదిసంఖ్యలు గలిగిన మాసమగును ఇట్టిముప్పది సౌరఋతువులు, పదిఅయనముల పరిమాణముగలదగును. నూటముప్పదైదు అయనములుగాని, లేక పూర్వముజెప్పిన సూర్యుని అరువదిమాసములుగాని పారమార్థికసూర్యుని పారమార్థిక కాలచక్రమగును. అతడు తత్ప్రవర్తకుడై భాస్కరుడగుచున్నాడు. అట్టిముప్పది అహోరాత్రముల కాలచక్రమే సౌరమాసమగుచున్నది. అరువది అహోరాత్రముల పరిమాణముగల కాలమైనచో భాస్కరమను కాల

మని భావింపబడుచున్నది. నూటయెనుబదిమూడుపగళ్ల కధికమగుకాలము (అయనము) పారమార్థికాగ్నిమానమునకు భువనకాలమని దెలియవలెను. ఈఅగ్నిభువనములలో సౌరమనియు, సౌమ్యమనియు, నాక్షత్రమనియు, సావనమనియు, నాలుగు నామముల క్రాంతిమానముగ జెప్పబడుచున్నది. ఏక్రాంతిమానముచే పురాణ వాఙ్మయము భావింపబడుచున్నదో దానికే క్రాంతిమానమని పేరు.

—o—

మహాకారణత్రిమూర్తులకు సామాన్యత్రిమూర్తులకు గలభేదములు.

సమష్టిసత్వగుణ స్వరాట్టులో సమష్టిరజోగుణములో మహాకారణ త్రిమూర్తులుగ సంరాట్టులుగ బ్రహ్మాండా దుపరిభాగమున నున్నారు. మరల సమష్టి తమోగుణములో ప్రతివిరాడ్బ్రహ్మాండములో అంతర్భూతులుగ త్రిగుణములతో సామాన్యత్రిమూర్తులుగ నాయాకార్యాదుల నిమిత్తముగ కార్యనిర్వహణమునకును నవతరించి కార్యాంతములో మరల మహాకారణత్రిమూర్త్యంశములో జేరుదురు. ఇటులనే ప్రతిబ్రహ్మాండములోను త్రివృత్కరణములతో నీత్రిమూర్తులవతరించుచు మరల స్వస్వరూపములో జేరుచుందురు. దీనినిముఖ్యముగా దెలుసుకొనవలెను. పురాణములలో సందర్భానుసారముగ నొకరిని యధికముగను మరొకరిని తక్కువగను గొన్నిసమయములందును, విషయాదులందును న్యూనాధికులుగ విధిలేక జెప్పవలసియుండును. ఈ విభేదములు సామాన్యములుగను తాత్కాలికములుగను సమన్వయించవలెను. లేకున్న విపరీతభావనలతో విపరీతఫలమునే తప్పక బొందవలసివచ్చును. సమష్టిలో సర్వులు సమానులె. ఇటులనే శక్తిత్రయములోను సమన్వయము జేయవలెను.

మరల నీత్రిమూర్తులు నీత్రివర్గములో అనగా భూర్లోక భువర్లోక సువర్లోకములో దేవతా సంఘములోను ఋషులసంఘములోను మనలోకములో మానవరూపావతారములుగ సత్వగుణాంశములో త్రిమూర్తులు త్రిశక్తు లనేకావతారులుగ సందర్భానుసారముగ కార్యనిర్వహణార్థముగ నవతరించి కార్యానంతరము కారణమగు తదూర్ధ్వ త్రిమూర్తుల స్వస్వరూపములో నాయామూర్తులు జేరుదురేకాని

మఱల మనవలె యవధిలేని జన్మాములుగ జన్మించరు. ఈయవతారములలో నెవరైనను తక్కువగా నవతరించినవారలైనను మనమువాటిని శాశ్వతసిద్ధాంతములుగను అధికులుగను తలంచరాదు. అభిమానులై తలంచినచో నుత్తమఫలమెంత మాత్రమునుబొందరు. ఒకఉదాహరణము:- విష్ణుపాదములో గంగపుట్టినది అట్టి గంగను శివుడు తనశిరస్సున ధరించినందుచేత శివుడువిష్ణువుకంటె నధముడనికొందరు తలంచవచ్చును. అదిసత్యమెట్లుగజాలని సామాన్యులతలంపు. శ్రీభాగవతాది గ్రంథములో విమర్శించిచూదినచో త్రివిక్రమ పాదాంగుష్ఠనఖముతో నూర్ధ్వకటాహమునకు తగిలినందుచేత కటాహముపగిలినదై యారంధ్రమునుండి పైనున్నగంగ ధారగా విష్ణుపాదాంగుష్ఠమూలముగ క్రిందికిబడినది దీనిదెలియ విమర్శించక దురభిమానులీవిధముగా నన్వయించిరి. గంగకు నుత్పత్తిస్థానము బ్రహ్మస్వరూపము నుండియే జనించి ప్రవహించినది. అట్టిగంగను మనత్రివర్గములోనికి భగీరథుని తపోమహిమతో మనభూలోకములో బడుటకుగాను నామహాజలపాత ధాటికి శివుడుతప్ప మరెవ్వరును ధరించలేరని (హాలాహలపానమువలె) శివుని బ్రార్థించగా లోకహితార్థముగ మహాకారణ మూర్త్యంశమునుండి నొకయంశముగా నీత్రివర్గములో శివమూర్తిగా నాకార్యార్థమై యవతరించి నిజజటాజూటమునందు ధరించి భూమిమీదికివిడిచెను. కార్యాంతమున స్వస్వరూపములోజేరెను. కాబట్టి త్రిమూర్తులావిర్భవించిరని వ్రాసిరేగాని మనజన్మాదులవలె సామాన్యులట్లు వ్రాయరైరి. సామాన్యజీవులవలె మరణాదులను బొందరైరి. స్వస్వరూపముతోనే మూలకారణాతీతదేహములోజేరి స్వస్వరూపులైరి. గాని మరల అనంతజన్మాములుగ ముక్తిలేని బంధములను బొందరైరి. అవతారాద్భుత మాహాత్మ్యశక్తులను గుఱించి వివరింపనేల? పురాణాదులే నిదర్శనాదర్శన ప్రమాణప్రసిద్ధములుగనున్నవి. ఇటులనే నితరమూర్తులాధిక్య మందుచు సిద్ధాంతము జేయక విమర్శనలతో నాలోచించి ధన్యులుగావలెను. భేదములెంతమాత్రము తలంపరాదు.

—o—

ఊర్ధ్వలోకాదుల వివరము.

శ్రీవాయుపురాణం - భువనకోశం - ఉపసంహారపాదః అధ్యా. 3౯.

ఋషయఊచుః:-

మహర్లోకేతి యత్ప్రోక్తం మాతరిశ్వం త్వయావిభో। ప్రతిలోకేచ కర్తవ్య

మన్వన్తరైః సమధిష్ఠితాః॥ ౭ ॥ యావన్తశ్చైవ తేలోకా దహ్యన్తే యేన తేప్రభో ఏ తన్నఃకథయ ప్రీత్యాత్వంహి వేత్థ యథాతథం॥ ౮ ॥ ఏవముక్తస్తతో వాయుర్మునిభిర్వనయాత్మభిః। ప్రోవాచమధురంవాక్యం యథాతత్త్వేన తత్త్వవిత్॥ ౯ ॥

వాయురువాచ:-

చతుర్దశైవస్థానాని వర్ణితాని మహర్షిభిః। లోకాఖ్యానితుయానిస్యుర్యేషు తిష్ఠంతిమానవాః॥ ౧౦ ॥ సప్తతేషు కృతాన్యాహు రకృతాఃతుసప్తవై। భూరాదయస్తుసంఖ్యాతాః సప్తలోకాః కృతాస్త్విహ॥ ౧౧ ॥ అకృతానితుసప్తైవ ప్రాకృతానితుయానివై। స్థానాని స్థానిభిః సార్థం కృతానితు నిబంధనం॥ ౧౨ ॥ పృథివీం చాంతరిక్షంచ దివ్యంయచ్చమహః స్మృతం స్థానాన్యేతాని చత్వారి స్మృతాన్యావర్ణవకాని చ॥ ౧౩ ॥ క్షయాతిశయయుక్తాని తథాయుక్తాని వక్ష్యతే। యాని నైమిత్తికాని స్యుస్తిష్ఠం త్వాభూత సంప్లవం॥ ౧౪ ॥ జనస్తపశ్చ సత్యంచ స్థానాన్యేతానిత్రీణితు ఏకాంతికాని సత్త్వాని తిష్ఠంతీహాప్రసంయమాత్॥ ౧౫ ॥ వ్యక్తానితు ప్రసిద్ధాని స్థానాన్యేతాని సప్తవై। భూర్లోకః ప్రథమస్తేషాం ద్వితీయస్తు భువస్స్మృతః॥ ౧౬ ॥ స్వస్తృతీయస్తు విజ్ఞేయశ్చతుర్థోవై మహాస్స్మృతః। జనస్తుపంచమోలోక స్తపఃషష్ఠో విభావ్యతే॥ ౧౭ ॥ సత్యంతుసప్తమోలోకో నిరాలోకాస్తతఃపరమ్। భూరితివ్యాహృతేపూర్వం భువర్లోకశ్చతతోఽభవత్॥ ౧౮ ॥ ద్వితీయంభువ ఇత్యుక్త్వా అంతరిక్షం తతోఽభవత్। తృతీయంస్వరితీత్యుక్తో దివంప్రాదుర్బభూవహ॥ ౧౯ ॥ వ్యాహారైస్త్రిభిరేతైస్తు బ్రహ్మాలోక మకల్పయత్। తతో భూః పార్థివోలోక అంతరిక్షం భువః స్మృతం॥ ౨౦॥ స్వర్లోకోవైదివంహ్యా తత్పురాణో సిశ్చయంగతం। భూతస్యాధిపతిశ్చాగ్నిస్తతో భూతపతిఃస్మృతః॥ ౨౧॥ వాయుర్భువస్యాధిపతిస్తేన వాయుర్భువపతిః భవ్యస్యసూర్యోఽధిపతిస్తేన సూర్యోదివస్పతిః॥ ౨౨॥ మహేతివ్యాహృతేనైవం మహర్లోకాస్తతోఽభవత్। వినివృత్తాధికారాణాం దేవానాంతత్రవైక్షయః॥ ౨౩ ॥ జనస్తుపంచమోలోకస్తస్మాజ్జాయంతివైజనాః। తాసాంస్వాయంభువాద్యానాం ప్రజానాం జననాజ్జనః॥ ౨౪ ॥ యస్తాఃస్వాయంభువాద్యాహి పురస్తాత్పరికీర్తితాః। కల్పదగ్ధేతదాలోకే ప్రతిష్ఠంతి తదాతకః॥ ౨౫॥ ఋభుఃసనత్కుమారాద్యాయత్ర సంత్యూర్ధ్వరేతసః। తపసాభావితాత్మానస్తత్ర సంతీతివాతపః॥ ౨౬ ॥ సత్యేతిబ్రహ్మణః శబ్దః సత్తామాత్రేస్తు సస్మృతః। బ్రహ్మలోకాస్తతః సత్యస్సప్తమః సతుభాస్వరః॥ ౨౭ ॥ మరీచిః కశ్యపో దక్షస్తథాస్వాయంభువోంగిరాః। భృగుః పులస్త్యః పులహః క్రతురిత్యేవమాదయః॥ ౩౫ ॥ ప్రజానాంపతయ స్సర్వేవర్తంతే తత్రవైకసహా। నిఃసత్వాన్నిర్మమా

శ్చైవ తత్రైతేహ్యూర్ధ్వరేతసః॥ ౩౬ ॥ ఋభుః సనత్కుమారాద్యావైరాజ్యాస్తే
తపోధనాః। మన్వంతరాణాం సర్వేషాం సావర్ణానాం తతఃస్మృతాః॥ చతుర్దశానాం
సర్వేషాం పునరావృత్తిహేతవః॥ ౩౭ ॥ యోగంతపశ్చ సత్యంచ సమాధాయ
తదాత్మని। షష్ఠేకాలే నివర్తంతే తత్తదాహార్విపర్యయే॥ ౩౮ ॥ సర్వేసూక్ష్మ
శరీరాస్తే తత్రస్థాస్తు భవంతి తే। ౫౩ ॥ తేషాం తేతుల్యసామర్థ్యాస్తుల్యమూర్తి ధరా
స్తథా। జనలోకేనివర్తంతే యావత్సంప్లవతే జగత్॥ ౫౪ ॥ వ్యుష్టాయాంతు రజ
న్యాంవై బ్రహ్మణోఽవ్యక్తయోగిన। అహరాదౌప్రసూయంతే పూర్వవత్క్రమ
శాస్త్విహ॥ ౫౫ ॥ స్వాయంభువాదయః సర్వేమరీచ్యంతాస్తుసాధకాః॥ దేవాస్తే
వైపునస్తేషాం జాయంతేనిధనేష్విహ॥ ౫౬ ॥ యామాదయః క్రమేణైవ శనిష్ఠా
ద్యాః ప్రజాపతేః। పూర్వం పూర్వం ప్రసూయంతే పశ్చిమే పశ్చిమాస్తథా॥ ౫౭
దేవాన్వయేదేవతాహి సప్తసంభూతయః స్మృతాః। వ్యతీతాః కల్పజాస్తేషాం త్రిస్రః
శిష్టాస్తథాపరే॥ ౫౮ ॥ ఆవర్తమానాదేవాస్తే క్రమేణైతేన సర్వశః। గత్వాచజాం
తవీభావం దశకృత్వః పునః పునః॥ ౫౯ ॥ తతస్తేవైగణాః సర్వేదృష్ట్వా భావేష్వ
నిత్యతామ్। భావినోర్థస్యచబలాత్ పుణ్యాఖ్యాతి బలేనచ॥ ౬౦ ॥ నివృత్త వృత్త
యఃసర్వే స్వస్థాః సుమనసస్తథా। వైరాజో తూపపద్యంతేలోకా మృత్సృజ్యతజ్జ
నం॥ ౬౧ ॥ తతోఽన్యేనైవకాలేన నిత్యయుక్తాస్తపస్వినః। కథనాచ్చైవధర్మస్య
తేషాంతే జజ్ఞిరేఽన్వయే॥ ౬౨ ॥ ఇహోత్పన్నాస్తతస్తేవై స్థానాత్పూరయంత్యుత॥
దేవత్వేచ ఋషిత్వేచ మనుష్యత్వేచ సర్వశః॥ ౬౩ ॥ ఏవందేవగణాః సర్వేదశకృ
త్వో నివర్త్యవై। వైరాజేపూర్వ పన్నాస్తే దశతిష్ఠంత్యుపప్లవాన్॥ ౬౪ ॥ పూర్ణే
పూర్ణతతః కల్పేస్థిత్వావైరాజకేపునః। బ్రహ్మలోకే నివర్తంతె పూర్వపూర్వక్రమే
ణతత్॥ ౬౫ ॥ ఏతస్మిన్ బ్రహ్మలోకేతు కల్పేవైరాజకోగతే। వైరాజం పునరప్యేకే
కల్పస్థాన మకల్పయన్॥ ౬౬ ॥ ఏవంపూర్వాను పూర్వ్యేణ బ్రహ్మలోక గతేష్వవై
ఏవంతేషు వ్యతీతేషు తపసాపరికల్పితే। వైరాజే తూపపద్యంతే దశకృత్వో నివర్త
తే॥ ౬౭ ॥ ఏవం దేవ యుగానీహ వ్యతీతాని సహస్రశః। నిధనం బ్రహ్మలోకేతు
గతానామృషిభిఃసహ॥ ౬౮ ॥

సూతఉవాచః-

నశక్యమానుపూర్వేణ తేషాంవక్తుం ప్రవిస్తరం। అనాదిత్వాచ్చకాలస్య
హ్యసంఖ్యానాచ్చసర్వశః। ఏవమేవ నసందేహో యథావత్కథితం మయా॥ ౬౯॥
తదుపశ్రుత్యవాక్యార్థ మృషయః సంశయాన్వితాః। సూతమూచుః పురాణజ్ఞం

వ్యాసశిష్యం మహామతిం॥ ౭౦ ॥

ఋషయ ఊచుః:-

వైరాజాస్తేయదాహారా యత్సత్వాశ్చ యదాశ్రయాః। తిష్ఠంతిచైవ యత్కాలం తన్నోబ్రూహి యథాతథమ్॥ ౭౧ ॥ తదుక్త మృషిభిర్వాక్యం శ్రుత్వాలోకార్థతత్వవిత్। సూతః పౌరాణికో వాక్యం వినయేనే దమబ్రవీత్ ॥ ౭౨ ॥ తతః ప్రాప్యం త తేసర్వే శుద్ధిశుద్ధతమాశ్చయే। అభూతసంప్లవాస్తత్ర దశతిష్ఠంతి తేజనాః॥౭౩॥ సర్వేసూత్మ్మ శరీరాస్తే విద్వాంసో ఘనమూర్తయః। స్థితలోకాస్థితత్వాచ్చ తేషాం భూతం నవిద్యతే॥ ౭౪॥ ఊచుః సనత్కుమారాద్యాః సిద్ధాస్తేయోగధర్మిణః। ఖ్యాతింనెమిత్తకీం తేషాం పర్యాయే సముపస్థితే॥ ౭౫ ॥ స్థానత్యాగో మనశ్చాపి యుగవత్సంప్రవర్తతే। ఊచుఃసర్వే తదాZన్యోన్యం వైరాజాంచ్ఛుద్ధబుద్ధయః॥ ౭౬ ॥ ఏవమేవమహాభాగాః ప్రణవం సంప్రవిశ్యవా। బ్రహ్మలోకేప్రవర్తా నస్తన్నః శ్రేయో భవిష్యతి॥ ౭౭ ॥ ఏవముక్త్వాత దాసర్వే బ్రహ్మాంతే వ్యవసాయినః। యోజయిత్వాతదాసర్వే వర్తంతే యోగధర్మిణః॥ ౭౮ ॥ తత్త్రైవసంప్రలీయంతే కాంతా దీపార్చిషోయథా। బ్రహ్మకాయ మవర్తంత పునరావృత్తిదుర్లభమ్॥ ౭౯ ॥ లోకంతం సమనుప్రాప్య సర్వేతే భావనామయమ్। ఆనందః బ్రహ్మణః ప్రాప్యహ్యమృతత్వాయతే గతాః॥ ౮౦ ॥ వైరాజో భ్యస్తథైవోర్ధ్వమంతరే పద్మజేతతః బ్రహ్మలోకః సమాఖ్యాతే యత్ర బ్రహ్మపురోహితః॥౮౧॥ తేసర్వే ప్రణమాత్మానో బుద్ధశుద్ధతపస్తదా ఆనందబ్రహ్మణః ప్రాప్యమృతత్వంచ భజంత్యుత॥ ౮౨ ॥ ద్వంద్వైస్తేనాభిభూయంతే భావత్రియ వివర్జితాః। ఆధిపత్యం వినాతుల్యా బ్రహ్మణస్తే మహాజనః॥ ౮౩॥ ప్రభావ విజయైశ్వర్య స్థితివైరాగ్య దర్శనైః। తేబ్రహ్మలౌకికాః సర్వేగతిం ప్రాప్య వివర్తనీమ్॥ ౮౪ ॥ బ్రహ్మణాసహ దేవైశ్చ సంప్రాప్తే ప్రతిసంచరే। తపసాంతే క్రియాత్మానో బుద్ధావస్థామనీషిణః॥

—♦ ప్రళయం. ♦—

అవ్యక్తో సంప్రలీయంతే సర్వేతేక్షణ దర్శినః॥ ౮౫ ॥ ఇత్యేతదమృతంశుక్రం నిత్యమక్షయమవ్యయం దేవర్షయో బ్రహ్మసత్రం సనాతన ముపాసతే॥ ౮౬ ॥ అపునర్మార్గగాదీనాం తేషాంచైవోర్ధ్వరేతసాం। కర్మాభ్యాసకృతాశుద్ధి ర్వేదాంతే షూపలభ్యతే॥౮౭॥ తత్రతేZభ్యాసినో యుక్తాః పరాంకాష్ఠాముపాసతే। హిత్వాశరీరం పాప్మావమృతత్వాయ తేగతాః॥ ౮౮ ॥ వీతరాగా జితక్రోధాః నిర్మోహాః సత్యవాదినః। శాంతాః ప్రణిహితాత్మానో దయావంతో జితేంద్రియాః॥ ౮౯ ॥

సిన్నంగాః శుచయుశ్చైవ బ్రహ్మసాయుజ్యగాస్స్మృతాః। అకామయుక్తాశ్చైవీరాస్త పోభిర్దగ్ధకిల్బిషాః। తేషామభ్రంసినోలోకా అప్రమేయ సుఖాస్స్మృతాః॥ ౯౦॥ ఏత ద్బ్రహ్మపదందివ్యం పరమంవ్యోమ్నిభాస్వరం। గత్వానయత్రిశోచంతి వ్యామరా బ్రహ్మణాస్సహ॥ ౯౧॥

—♦ ఊర్ధ్వలోకముల విశేష వివరము. ♦—

ఇందులోని కొన్నివిషయములు మహర్లోకవిషయములో వివరించియుండుట చేత నచ్చటచ్చట విడువబడియున్నవి (గమనించవలెను.)

మహర్లోకమని నీవుదేనినిగుఱించి చెప్పితివో దానినిగుఱించి సంపూర్ణయథార్థమును నెరుగుదువుగాన మరలవిస్తరించి చెప్పవలెనని మహర్షులు శ్రీవాయుదేవుని ప్రశ్నించిరి. ఏలోకములు మహర్లోకాధారములైయుండి మన్వంతర ప్రళయమందు దహింపబడునో వాటినిఁజెప్పఁగోరిరి. అంతవాయుదేవుఁడిట్లని ప్రత్యుత్తరంబొసఁగెను.

పదునాలుగుస్థానములే లోకములు, మనువులసంకల్పములచే జన్యులు. వారలేలోకములందు నివసించియున్నారో యవియే జన్యలోకములు. ఆపదునాలుగు లోకములలో నేడులోకములు కర్మసంబంధములు. ఇతరములుజ్ఞానసంబంధములు. క్రింది ఈయేడులోకములు మహర్లోకార్ధభాగముతోఁ జేరియున్నవి. ఊర్ధ్వలోకములేడు నట్లేమహర్లోకోర్ధ్వభాగముతోఁ జేరియుండును.

మహర్లోకార్ధభాగయుతోర్ధ్వలోకము లొక కోటిఖండములుగను, అధోలోకములట్టులే యొకకోటిఖండములుగ విభజింపఁబడినవి. ఈలోకము లయారోహణా గు
వరోహణ మార్గములు జ్ఞానాజ్ఞానమార్గములు. గను,

పృథివ్యంతరిక్ష ద్యులోకఖండములును మహర్లోకములోని సగముఖండము గ
గలసి నాలుగుస్థానములు ఋణత్రయములతో సంబంధించినవిగాఁజెప్పఁబడుచున్నవి. ఇవి క్షయాతిశయ యుక్తములై భౌతికప్రళయమగువఱకు నైమిత్తికములని చెప్పఁబడును. జనలోక, తపోలోక, సత్యలోకముల నెడి మూడును ఐకాంతికములై ప్రాణుల భూతసంప్లవమువఱకు నిత్యములనిచెప్పఁబడును. అనగా మన్వంతర ప్రళయమువఱకని తెలియవలెను. కాబట్టి వ్యక్తములైన నీయేడుస్థానములను జెప్పుచున్నాను.

౧ భూర్లోకము, ౨ భువర్లోకము, 3 సువర్లోకము, ౪ మహర్లోకము ౫ జనలోకము, ౬ తపోలోకము, ౭ సత్యలోకము, దీనిపైన సిరాలోకముం

దును. పరాయత బ్రాహ్మణము - ద్వితీయాష్టకము - ద్వితీయప్రపాఠకము - నాలుగవఅనువాకం. ఇందులో సర్వసృష్టిక్రమమున్నది.

ప్రజాపతిరకామయత ప్రజాయేయేతి। సఏతన్దశహోతార మపశ్యత్। తేన దశధాఽఽత్మానం విధాయ। దశహోత్రాఽతప్యత। తస్యచిత్తి స్స్రుగాసీత్। చిత్తమాజ్యమ్। తస్యైతావత్యేవ వాగాసీత్। ఏతావాన్ యజ్ఞక్రతుః। సచతుర్హోతారమసృజత। సోఽనన్దత్॥ ౨౧ ॥ అసృక్షివా ఇమమితి। తస్యసోమో హవిరాసీత్। సచతుర్హోత్రాఽతప్యత। సోఽతామ్యత్। సభూరితివ్యాహరత్। సభూమిమసృజత అగ్నిహోత్రన్దర్శపూర్ణమాసౌ యజూగ్ంషి। సద్వితీయ మతప్యత। సోఽతామ్యత్। సభువఇతి వ్యాహరత్॥ ౨౨ ॥ సోఽన్తరిక్షమసృజత। చాతుర్మాస్యాని సామాని। సతృతీయ మతప్యత। సోఽతామ్యత్। ససువరితి వ్యాహరత్। సదివమసృజత అగ్నిష్టోమ ముక్థ్యమతి రాత్రమృచః। ఏతా వైవ్యాహృతయ ఇమేలోకాః। ఇమాన్ఖలు వైలోకానను ప్రజాః పశవశ్ఛందాగ్ంసి ప్రాజాయన్త। యఏవమేతాః ప్రజాపతేః ప్రథమావ్యాహృతీః ప్రజాతా వేద॥ ౨౩ ॥ ప్రప్రజయా పశుభిర్మిథునైర్జాయతే। సపఞ్చహోతార మసృజత। సహవిర్నావిన్దత। తస్మైసోమస్తనువం ప్రాయచ్ఛత్। ఏతత్తే హవిరితి। సపఞ్చహోత్రాఽతప్యత। సోఽతామ్యత్। సప్రత్యఙ్ఙబాధత। సోఽసురానసృజత। తదస్యాప్రియమాసీత్॥ ౨౪ ॥ తద్దుర్వర్ణగ్ం హిరణ్యమభవత్। తద్దుర్వర్ణస్య హిరణ్యస్యజన్మ। సద్వితీయమతప్యత। సోతామ్యత్। సప్రాఙబాధత। సదేవానసృజత। తదస్యప్రియమాసీత్। తత్సువర్ణగ్ం హిరణ్యమభ

వత్। తథ్సువర్ణస్య హిరణ్యస్యజన్మ। య ఏవగ్ం సువర్ణస్య హిరణ్యస్య జన్మవేద॥౨౭॥ సువర్ణ ఆత్మనా భవతి। దుర్వర్ణోఽస్య భ్రాతృవ్యః। తస్మాథ్సువర్ణగ్ం హిరణ్యం భార్యమ్। సువర్ణ ఏవభవతి। ఐవం ప్రియగ్ం గచ్ఛతి నాప్రియమ్। స సప్తహోతార మసృజత। స సప్తహోత్రైవ సువర్గల్లోకమైత్। త్రిణవేనస్తోమేనైభ్యో లోకేభ్యోఽసురాన్ప్రాణుదత। త్రయస్త్రిగ్ంశేన ప్రత్యతిష్ఠత్। ఏకవిగ్ంశేనరుచమధత్త॥౨౮॥ సప్తదశేన ప్రాజాయత। య ఏవ విద్వాన్థ్సోమేన యజతే। సప్తహోత్రైవ సువర్గల్లోకమేతి। త్రిణవేన స్తోమేనైభ్యోలోకేభ్యో భ్రాతృవ్యాన్ప్రణుదతే। త్రయస్త్రిగ్ంశేన ప్రతితిష్ఠతి। ఏకవిగ్ంశేన రుచన్ధత్తే। సప్తదశేన ప్రజాయతే। తస్మాథ్సప్త దశస్తోమో ననిర్హృత్యః। ప్రజాపతిర్హ్యేష సప్తదశః। ప్రజాపతి మేవమధ్యతో ధత్తే ప్రజాత్యై॥౨౯॥
అగ్నిహోత్రాది శ్రౌతకర్మలతో సహా భూరాదిలోకసృష్టికూడ వేదములో వినబడుచున్నది.

భూః యని బ్రహ్మచేత వచింపఁబడగా భూలోకముగలిగెను. అటులనే, భువః అనుటచే అంతరిక్షమును, సువః అనుటచే స్వర్గమునుగలిగెను. ఈమూడు వ్యాహృతులచేతనే బ్రహ్మ, లోకములను గల్పించెను. ఈమూఁటిలోఁబదునాలుగు లోకములిమిడియున్నవని తెలియవలెను. భూర్లోకమనఁగా బృథివీసంబంధముగను, భువర్లోకమనఁగా అంతరిక్షసంబంధముగను, సువర్లోకమనఁగా స్వర్గలోకసంబంధముగ నీవ్యాహృతి త్రయమునే పురాణములందు లోకత్రయముగా జెప్పఁబడెను. భూతాధిపతి అగ్నిగనున్న రుద్రుఁడనియు, అంతరిక్షాధిపతి వాయువనియు భువర్లోకాధిపతియనియు, భవ్యమునకుఅనఁగా రాఁబోవులోకాధిపతి సూర్యుఁడనియు స్వర్గలోకాధిపతియనియు నీసూర్యునికే నానావిధ నామములు ఇంద్రాదిగా ప్రాజాపత్యాదిగా జెప్పఁబడుచున్నది. శింశుమారమనినను సూర్యుని తేజస్సంబంధమే ధ్రువుఁడన్నను సూర్యుఁడే. మహః అని వచింపఁబడగా నాలుగవదియగు మహర్లోకముగలిగెను.

నివృత్తినిబొందినదేవతలు మహర్లోకనివాస యోగ్యతాధికారముగలవారలై

యాలోకనివాసులగుదురు. అయిదవది జనలోకము. ఈలోకమునకు ద్వైవిధము గనే రాగలరు. ఈలోకములనుండి మరల క్రిందిలోకాదులకు నొకప్పుడు లోకానుగ్రహార్థమై అధికారావతార మహామూర్తులుగ వచ్చుచుందురు. కార్యానంతరము, మరల తమనిజస్వరూపమును జేరుదురు. జనలోకము స్వాయంభువాది మనువులయొక్కయు దజ్జనులయొక్కయు జన్మస్థానమగుటచే జనలోకమని ప్రతీతిగలిగినది. అట్టిజనలోకవాసను కొఱకు జన్మించిన స్వాయంభువాద్యాధికారిక ప్రజలు, మనువులు. మన్వంతరప్రళయమందు నాలోకము దగ్ధముకాగా దదూర్ధ్వమగు తపోలోకమునాశ్రయింతురు. సామాన్యముగా మనలోకములో ఉపద్రవాదులు సంభవించునపుడు మనముకూడ స్థలాంతరములకు మార్పుచెందినట్లేయని గ్రహించవలెను. తపోలోకమనఁగా ఋభువులు నూర్ధ్వరేతస్కులగు సనత్కుమారాదులు. తమతపోబలముచే సదానివసించు లోకము. సత్యమనునది బ్రహ్మపరమగు శబ్దము. అదిసత్తామాత్రమనియే చెప్పఁబడుచున్నది. అందుచేత బ్రహ్మలోకమనియు, దపోలోకమనియు, సత్యలోకమనియు నేడవసూర్యలోకమనియు చెప్పఁబడుచున్నది.(౩౧)

గంధర్వులు,అప్సరసలు, యక్షులు, గుహ్యకులు రాక్షసులతోఁగూడిన సర్వభూతపిశాచాదులు మనుష్యులతోఁగూడిన నాగులు, స్వర్లోకవాసులందరు భూలోకమునందుఁగూడ నివసింతురు. అటులనే మరుత్తులు, ఆవహుతాదిగావాయుసప్తమరుత్ప్రధానులు రుద్రాధిదేవతలు,అశ్వినులు, నియమితస్థానములేక భూర్లోక స్వర్గలోకములందు నుండగలరు (౩౨) ఇటులనే ద్వాదశాదిత్యులు, ఋభుగణములు,విశ్వేదేవతలు, సాధ్యదేవతలు, పితరులు, అంగీరసవంశఋషులు భువర్లోకమును, సువర్లోకమును నాశ్రయింతురు. వీరలేవైమానికులై తారాగ్రహములుగా, అంగారక, బుధ, బృహస్పతి, శుక్ర, శనిగ్రహములుగను పైనజెప్పబడిన ప్రకారము బ్రహ్మయొక్క వ్యాహృతులవలన బుట్టినవారలగుదురు.(33) వ్యాహృతిలోకములు భూర్లోకాదిగ మహర్లోకాంతములని చెప్పబడుచున్నవి. తన్మాత్రలచేతనే సృష్ట్యారంభము చేయబడి పరస్పరము అట్టితన్మాత్రశరీరములచేతనే పరిశుద్ధములగుచున్నవి. అనగా నొకశరీరములో అంతరమందు మరలశరీరములు వృత్కరణములుగానుండును. (33) ఇదిమహర్లోకవిషయములో వ్రాయబడినది. (3౪) భూర్లోకము మొదలు మహాదంతముగా ఆరోహణావరోహణ క్రమముతో నేవిలోకములుగా చెప్పబడినవో వాటిని సప్తప్రకృతులుగల సూర్యకిరణములు జ్వాలలచేఁ దపింపజేయుచుండుచు. (3౫) మరీచి, కశ్యప, దక్ష, స్వాయంభువు, అంగిరస, భృగు, పులస్త్య, పులహ క్రతువులు

నవప్రజాపతులై యాయాలోకవాసులైన ప్రజలతోసహా ఆయాలోకములందు నివసించుచుందురు. (3౬) శుద్ధసత్త్వులు, నిర్మలులు, ఊర్ధ్వరేతస్కులగు, ఋభువులును, సనకాదులును, మహావిరాట్సంబంధముచే దపోధనులై సావర్ణిమన్వంతముగా సకలమన్వంతరములకు నధిపతులని చెప్పబడుచు పునరావృత్తిలేనివారలగుచుందురు. (3౭) ఇతరులు స్మార్తయోగము, తపస్సు, సత్యము, ఆత్మయందు సమాధానపఱచుకొని ఆరవకాలమనగా షట్కైదుకాలములు గతించగా రాత్రి కాలమందు నివృత్తిధర్మముగల వారలగుటచేత నట్టిఊర్ధ్వరేతస్కులగు మహర్షులకు అహర్విపర్యయము లగా రాత్రిపగలను భేదములులేక ననుభవింతురు. గీతా వాక్యప్రమాణ మీయర్థమును సూచించును "యానిశాసర్వభూతాని యస్యాంజాగర్తి సంయమి। యస్యాంజాగ్రతిభూతాని సానిశాపశ్యతోమునేః" రాత్రిపగలుగను పగలురాత్రిగను మందృష్టికిభేదముగ నగపడుచుండును. రాత్రిభూత సృష్టికాలము ఇదివారలకు లయకాలము. భూతములకు జాగ్రత్కాలమగు పగలు యోగులకు జాగ్రత్తతోపనిలేనందున సంబంధములేనందుచేత లయకాలమగును. (3౮) సత్యమను వ్యాహృతియే సత్యలోకము. ఇదియేడవది. ఇదిపునరావృత్తిలేని అప్రతిహతమగు లోకమని చెప్పబడుచున్నది. ఈసత్యలోకములో సమష్టితో పరిమాణవైశాల్యాదులచే భూర్లోకమున్నది. దీనికిభూర్లోకసమితియని సాంకేతికము. భూమిమొదలు ఆదిత్యునివఱకుఁగల అంతరాళమే అంతరిక్షమని భువర్లోకమని చెప్పబడును. (౪౦-౫౬ వరకు) దీనివివరము మహర్లోకములో వ్రాయబడినది. (౫౬-౬౧) బ్రహ్మదేవునియొక్క కనిష్ఠాంగుళ్యాదిగా యామాదిదేవతా గణములను, ఋషిగణములును, బూర్వపూర్వముగా బ్రత్యగ్దృష్టిగలవారై ఆత్మయందే సంతానవంతులగుచుందురు. అవగా "నరఋషిదేవ ద్రుహిణవిష్ణు రుద్రాద్యుదీరితం। ఉత్తరోత్తరవైశిష్ట్యా త్పూర్వపూర్వప్రబాధకమ్॥" అను ప్రమాణరీతిగా షట్చక్రదేవతలలో నరాదిజన్మక్రమముచే, ఆజ్ఞాచక్రనేత్రవిద్యాసిద్ధిగల రుద్రదేవతా పదవివఱకు బూర్వపూర్వసంసార ప్రవృత్తి దుఃఖప్రదమగుచుండుటచే ఉత్తరోత్తర నివృత్తిజన్మసంసారముచే బాధితమగుచుండును. కావున కర్మసాధనమగు హస్తాంగుళులు కనిష్ఠాదిక్రమమున వ్యవహారికి జ్యేష్ఠపదప్రాప్తి పర్యంతముగా ననగానంగుష్ఠపర్యంతము గర్మజ్యేష్ఠత్వము నష్టమైనపిమ్మటగాని నీసృష్టిక్రమమునకు జన్మమే మొదలో లేక మరణమే మొదలగునో వేదాంతములయందు గ్రమసృష్టి అక్రమసృష్టి చెప్పబడుటచే సాధకుండు తెలియనేరఁడు దానిని దెలియుటకు నీపంచపదములు క్రమముగ బాధితము

లై నిజమగు రుద్రపదము ప్రాప్తించినవెనుక సాధకుడు తెలుసుకొనగలడు. ఈ రహస్యమునుగూర్చియే "నారుద్రః క్రమపాఠకః" అని ప్రమాణములున్నవి. ఇవ న్నియును తన ఆత్మయందే ఆధ్యాత్మయోగదృష్టితో నీసంతానపదవులన్నియును కనుగొని పొందుదురు. మనచేతియైదంగుళీయములకు నైదధికారదేవతాపద వులున్నవి. అన్నిటికిని బెద్దది అంగుష్ఠము. ఇదియేవిష్ణుపదబ్రహ్మము. ఆదిలోనర త్వమే కనిష్ఠాంగుళీయము. రెండవదిఋషిత్వము, మూడవది దేవత్వము, నాలు గవది ద్రుహిణత్వము (బ్రహ్మ), అయిదవది విష్ణుత్వము, ఆరవదే ఆజ్ఞాచక్రము రుద్రస్థానము. ఈలాగున షట్చక్రములకును సమన్వయము. మఱొకవిధానముతోఁ గనిష్ఠికము యామగణము, అనామికఋషిగణము, మధ్యమము మానవగణము, మను గణము, తర్జనీనవవిధమాన కాలమానములు, అంగుష్ఠము సనకాదులుగ నన్వయించ వలెను. దేవాన్వయమందు దేవతలు, ఋష్యన్వయమంద ఋషులు సప్తసంఖ్యాక గోత్రసంతతి గలవారలై యుండుటలో మూడుగతకల్పములు మిగిలిన నాలుగును వర్తమానములనియుఁ దెలియవలెను. (గీా, వీరుక్రమము చే ఆవర్తమానమైన దేవ తాభావముగలవారై జన్మమునకురాక జగన్ముఖత్వమాత్రము చేతనే (అనగా చూపు మాత్రము) మరల మరల జన్మముగలవారలవలె ఆభాసగా (డమభావములందనిగ్య త్వమునేచూచి భవితవ్యతా బలమువల్లను పుణ్యాధిక్యత ఖ్యాతిబలముచేతను నివృత్త సంసారవృత్తిగలవారలై స్వర్గస్థులై శాశ్వతమగు దేవత్వమును బొందగలరు. మహా విరాట్టునందు నాజనలోకమునుగూడ విడిచి గత్యుత్క్రమణములు లేనివారలై మహా విరాట్స్వరూపమునే పొందెదరు. శ్రుతిప్రమాణము, "నతస్యప్రాణా ఉత్క్రా మంతి అత్రైవ సమవలీయంతే" (౬౧) తర్వాతమరియొక కాలముచేగూడ తపో లోకమందు యోగాభ్యాస తత్పరులై ధర్మతత్త్వముయొక్క ఉపదేశమువలన తమ తమ వంశమునందే యవతరించుచుందురు. (౬౨) ఈమహావిరాట్టునందే ఆవిర్భ వించి తమతమవంశస్థానములగు దేవత్వమందుగాని, ఋషిత్వమందుగాని, మనుష్యత్వ మందుగాని, తమస్థానములను బూరించుచుందురు. ఈప్రకారము సర్వదేవతాగణ ములు పదిపర్యాయములు నివృత్తినిబొంది అనగా దశావతారులై ఏకవింశత్యవ తార లీలారూపులై విరాట్టుస్థానమునందే దశసంఖ్యాకములగు శ్రీశంకరుని అవ్యయ ములతో సమానములగు ఉపప్లవములను (యోగవిఘ్నములను) బొందుచుందురు. లోకజన్మాదిదుఃఖములతోఁ దపింతురు. (౬౪)

ఇట్లు తమతమ ఆయుఃకల్పము పూర్ణమగుచుండగా విరాట్టు ధారణోపాసన

యుందేయుండి పూర్వపూర్వక్రమముచే బ్రహ్మలోకవిషయమై నివృత్తినిబొందుదురు (౬౫). ఈప్రకారము బ్రహ్మలోకమందైన మహావిరాట్కల్పము గతించగా మరికొందరు సాధకులు ఉపాసకులగు ఋషులు విరాడవయకల్పమునుగూడ కల్పించుచున్నారు. జడచైత్యమును భాగాలుగ విభజించిరనియర్థము. సృష్టినిజేసిరి. దీనినే గీతలో "భూమిరాపో నలోవాయుః ఖంమనో బుద్ధిరేవచ। అహంకార ఇతీయుంమేభిన్నా ప్రకృతిరష్టధా॥ అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధిమేపరామ్। జీవభూతాం మహాబాహో యయేదంధార్యతేజగత్॥ ఏతద్యోనీనిభూతాని సర్వాణీత్యుపధారయ॥" చిజ్జడప్రకృతిభేద సృష్టిలోని ఆత్మయొక్క ప్రకృతిభేదమును గీతాచార్యుడు వివరించెను. ఎనిమిదిక్షేత్రములు ఎనిమిదియోనులని తెలియవలెను. జడములో ఎనిమిదియంశములు, క్షేత్రజ్ఞునిలో ఎనిమిదిఅంశలుకలసి పదునారంశములు. దీనికతీతుడు పురుషోత్తముడు. (౬౬)

ఈప్రకారముగ మొకటిక్రమము ననుసరించి బ్రహ్మలోకపర్యంతము క్రమముచే బూర్వకల్పములు గతించగా కేవల తపస్సుచే బరికల్పితమగు విరాడవయవకల్పమందు బదివర్యాయములు ప్రవృత్తిధర్మమును బొందుచుందురు. తదుపరి ఆత్మప్రవృత్తి ధర్మమునుండి నివర్తింతురు (౬౭) ఈప్రకారము వేలకొలది దేవయుగములు గతించెను. బ్రహ్మలోకమందు సనకాదిఋషులతోసహా నిధనమును బొందినవారియొక్క దేవయుగములు గతించినవి (౬౮). కాల మనాదికావున నాదేవయుగములయొక్కకాని యాదేవయుగములలోని ధనమునుబొందినవారియొక్కగాని విషయమును సామాన్యయముగ జెప్పితిని. విశేషించిచెప్ప వీలులేదని సూతుల వారు చెప్పుటచేత ఋషులు సంశయగ్రస్తులై మరలప్రశ్నించిరి (౭౦).

మహావిరాట్టునందుగల లోకాధికారఋషు లెట్టియాహార సత్వబలముగలవారలై యుందురో వారికాలమెట్టిదో చెప్పవలెనని ప్రశ్నించిరి.

అట్లు ఋషులవాక్యములనువిని సకలలోకార్థ హితతత్వ వేత్తయగు నా సూతుడు సవినయముగ బలికెను (౭౧).

ఆతపోలోకమునుండి పరిశుద్ధతపస్సుగల వారావిరాట్సత్యలోకమును బొందివారిపంచభూతముల పంచీకరణము నశించుపర్యంతము పదియుగములుమాత్ర ముచ్చటనుందురు (౭౨). వారలుసూక్ష్మశరీరులుగను, మహావిద్వాంసులుగను, మహామేఘస్వరూపులుగ నుండుటచేత వారిదృష్టిలో జడభూతమేయుండదు. అన్నియును చైతన్యములే. గతించినకాలమేయుండదు (౭౩). అచ్చటినిత్యులుగానుండెడి సన

త్కుమారాదులు యోగసిద్ధులగుటచేత గార్యబ్రహ్మయొక్క విపర్యయము సంభవించగా నైమిత్తిక ఖ్యాతినిబొంది యోగమునుండి వ్యుత్థానము నుబొంది యొకే పర్యాయము స్థానత్యాగముగూడ సంభవించగా నచ్చట తమతోసహా నివసించియున్న వైరాజకోపాసకులనుగూర్చి పలుకుదురు ౭౬. ఇదేప్రకారము ప్రణవమును ప్రవేశించుట శ్రేయస్సుకాగలదని యుపదేశించిరి, ఇట్లుసర్వలు నాకార్యవిరాడ్బ్రహ్మండమందు ప్రణవప్రవేశమునుగూర్చి ప్రయత్నముగలవారై ప్రణవయోగమందు యోగధర్మమవలంబించియుందురు (౭౮). ఆవిరాడ్బ్రహ్మ శరీరముగు ప్రణవమందే దీపజ్వాలలవలె ప్రకాశించువారలై పునరావర్తి దుర్లభమగు బ్రాహ్మశరీరముచే యవలంబించియుందురు. ఇట్లాబ్రహ్మలోకమునుబొంది బ్రహ్మయొక్క భావనా మయమగు ఆనందమునుబొంది శాశ్వతమగు మోక్షముకొరకై వెళ్లెదరు (౮౦ ఇట్లు వైరాజిలోకములకంటె నారురెట్లూర్ధ్వముగానున్నదే బ్రహ్మలోకము. అచ్చటబ్రహ్మయే పురోహితుడు అదియేబ్రహ్మలోకము (౮౧). కావున నట్టివారలందరు ప్రణవమే శరీరముగాగలవారలై తెలియబడిన శుద్ధవిద్యాతపస్సుగలవారలై బ్రహ్మనందము నుబొంది అమృతత్వమునుబొందుదురు. అటుపిమ్మట ఆధ్యాత్మికాది తాపత్రయవిముక్తిగలుగుటచే ద్వంద్వముచే నంటబడరు. ప్రభావము, విజయము, ఐశ్వర్యము, స్థితి, వైరాగ్యదర్శనము మొదలైనవాటిచే బ్రహ్మలోకాధికారులై తారుమారుగతిని గాలకర్మగతినిబొందక బ్రహ్మతోను, ఆబ్రహ్మయొక్క పరివార దేవతలతోను బ్రళయముసంభవించినను తమతమ తపస్సుయొక్క అంతమందు క్రియాత్మకులై బోధావస్థగల విద్వాంసులై అవ్యక్తకాలగతియందు యుగములను క్షణములుగా జూచుచున్నవారలై తమస్వరూపమందే లయించినవారలైయుందురు. (ప్రజ్ఞలేనివారలని) ఇదేతేజోమయమగు అమృతత్వము; నిత్యము; అక్షయము; అవ్యయము. ఇట్టిదానిని దేవఋషులగువారలే సనాతనబ్రహ్మసత్రముగ ఉపాసించుచుందురు (౮౬). పునరావృత్తిమార్గమును బొందనట్టియు, ఊర్ధ్వరేతస్కులగునట్టివారు కర్మాభ్యాసకృతమైన శుద్ధవేదాంతనులయందేయుందురు. అనగా నేమియునులేనివారలనియర్థము. ప్రణవోచ్చారణతో సర్వశుద్ధియగును. ఇతరాదులతో అట్టివారలకెంతమాత్రము నిమిత్తమేలేదు. ప్రణవమే సర్వమూలము (౮౭). అట్టిబ్రహ్మలోకమందే పరాకాష్ఠనుగూడ ఉపాసించుచు, యోగాభ్యాసకులగువారు పాశప్రధానమగు భౌతికశబ్దశరీరమునుగూడవిడచి అశబ్దమగు అమృతత్వమునే బొందుదురు (౮౮). అట్టివారలు వీతరాగులుగను, జితక్రోధులుగను.

(8) శింశుమార చిత్రపట వివరణము.

1 ఆత్మ,
2 పరాశక్తి,
3 మహాశివలోకము
4 గోలోకము (గాయత్రీలోకము)
5 మహావిష్ణులోకము
6 సత్యలోకము (బ్రహ్మలోకము)
7 తపోలోకము,
8 జనలోకము,
9 మహర్లోకము (కేంద్రము)
10 ధ్రువపదము
11 లోకాలోకపర్వతము
12 ధ్రువపదమునున్నవారలు: ధాత, విధాత, వరుణోపేంద్రేంద్ర ధర్ములు,
13 సప్తర్షిమండలము, అరుంధతి,
14 ధ్రువసప్తవాయుసూత్రములు: ౧. ధ్రువములు, ౨. ఆవహము. 3 ఉద్వహము, ౪ సంవహము, ౫
15 శింశుమారపుచ్ఛము,
16 శనిమండలము
17 గురుమండలము
18 కుజమండలము
19 స్వర్గపథగంగ
20 ఉత్తర, దక్షిణాయనములు
21 అర్చిరాదిమార్గము సూర్యజ్యోతి
22 ధూమాదిమార్గము. చాంద్రజ్యోతి
23 శుక్రమండలము
24 బుధమండలము
25 వీధిత్రయము: ౧ జరద్గవవీధి ౨ వైశ్వానరవీధి, 3 ఐరావతవీధి.
26 నవవీధులు
27 మేషాది ద్వాదశరాసులు
28 అశ్విన్యాది సప్తవింశతి నక్షత్రములు
29 సోమమండలము
30 రవిమండలము
31 పంచదశకాళాత్మక చంద్రమండలము
32 మేరుపర్వతోపరిపీఠము
33 సూర్యరథ చక్రాక్షము
34 ధ్రువమునంటిన రెండవయక్షము
35 సూర్యరథము
36 సూర్యుడు
37 సూర్యరథచక్రము
38 షడృతువులు, సూర్యరథచక్రపు వంపులు,
39
40 స్వర్ణభూమి
41 అలోకము
42 మహదావరణసప్తకము ౧ కరీంద్రములునాలుగు ౧ ఋషభము ౨ పుష్కరచూడము, 3 అపరాజితము ౪ వామనము

—o—

నిర్మోహులుగను, సత్యవాదులుగను, శాంతులుగను, ప్రాణిహితాత్ములుగను, భూతదయావంతులుగను, జితేంద్రియులుగను, నిస్సంగులుగను, నిత్యశుద్ధిర్యాభ్యాతులుగను నుండి బ్రహ్మసాయుజ్యమును బొందుదురు (౮౯). దీనిపైన కామయోగములేని సహజతపస్సులచే దగ్ధమగు వాసనామాత్ర పాపములుగలవారై యుండువారు. బ్రహ్మప్రళయమందుగూడ అప్రమేయ సుఖస్వరూపులై నశింపనివారలై యుందురు (౯౦). ఇదియే దివ్యమగు పరమవిష్ణుపదమందైన బ్రహ్మపదమని జెప్పఁబడును. ఇచ్చటికిఁబోయినవార లమరులై దుఃఖము నెంతమాత్రముబొందరు. ఇట్లు సూతవాక్యములవిని మరల ఋషులు ఎందువలన నిదిపరార్థమనియు ని దేవరమని కూడ జెప్పబడునని ప్రశ్నింప నతడు ఋషులార! పరబ్రహ్మ పరార్థమనియు, ఏకమనియు బూర్ణమనియు జెప్పబడును (౯౩). ఇట్లుబ్రహ్మసారస్వత భాషతో సంఖ్యాక్రమమును దెలియవలెను.

హరిః ఓంతత్సత్.

—o—

శి వ పు ర ము.

శ్రీవాయుపురాణం ఉపసంహారపాదము అధ్యా. ౩౯.

శ్లో॥ పురస్తాద్బ్రహ్మలోకస్య హ్యండా దర్వాక్చబ్రహ్మణః। తయోర్మధ్యే పురందివ్యం స్థానం యస్యమనోమయం॥ ౨౩౦ ॥ తద్వగ్రహావతః స్థానమీశ్వరస్యామితౌజసః। శివంనామ పురంతత్రశరణం జన్మభీరుణాం॥ ౨౩౧ ॥ సహస్రాణాం శతంపూర్ణం. యోజనానాం ద్విజోత్తమ। అభ్యంతరేతు విస్తీర్ణం మహీమండల సంస్థితం॥ ౨౩౨॥ మధ్యాహ్నార్క ప్రకాశేన పరతేజోఽభిమర్దినా। శాతకౌంభేనమహతా ప్రాకారేణార్క వర్చసా॥ ౨౩౩ ॥ ద్వారైశ్చతుర్భిః సౌపర్ణైర్ముక్తాదామ విభూషితైః। తపనీయనిభైః శుభ్రైర్గాఢం సుకృతవేష్టనం॥ ౨౩౪ ॥ తచ్చాకాశే పురంరమ్యం దివ్యంఘంటాదినాదితం। సతత్రక్రమతే మృత్యుర్నతపో నజరాశ్రమాః॥ ౨౩౫ ॥ నహితస్య పురస్యాన్యై రుపమాం కర్తుమర్హతి। సహస్రాణాంశతంపూర్ణంయోజనానాం దిశోదశ॥ ౨౩౬ ॥ తత్పురం గోవృషాంగస్యతేజసావ్యాప్యతిష్ఠతి। భావేన మనసా భూమిర్విన్యస్తా కనకామయీ॥ ౨౩౭ ॥ రత్నవా

లుకయాతత్రి విన్యస్తా శుశుభేఽధికం। శారదేందు ప్రకాశాని బాలసూర్యనిభాని
చ॥ ౨౩౮ ॥ అర్ధశ్వేతార్ధ రక్తాని సౌవర్ణాని తథైవచ। రథచక్రప్రమాణాని నానై
ర్మరకతప్రభైః॥ ౨౩౯ ॥ సౌకుమారేణ రూపేణ గంధినాప్రతిమేనచ। తత్రదివ్యాని
పద్మాని వనేషూప వనేషుచ॥ ౨౪౦ ॥ భృంగపత్రనికాశాని తపనీయాని యానిచ।
అర్ధకృష్ణార్ధ రక్తాని సుకుమారాంతరాణిచ॥ ౨౪౧ ॥ ఆతపత్రప్రమాణాని పంక
జైః సంవృతానిచ। భూయఃసప్త మహానద్యస్తాన్నామానిబోధత॥ ౨౪౨ ॥ వరా
వరేణ్యా వరదావరాగ్వా వరవర్ణనీ। వరమా వరభద్రాచ రమ్యాస్తస్మిన్పురోత్త
మే॥ ౨౪౩ ॥ పద్మోత్పలదలో న్మిశ్రఫేనా ద్యావర్తవిగ్రహం। జలం మణిదల
ప్రఖ్యామావహంతి సద్వరాః॥ ౨౪౪ ॥ నతుబ్రహ్మర్షయోదేవానాసురాః పితర
స్తథా। నఖల్వన్యేఽప్రమేయస్య విదురీశస్య తత్పురం॥ ౨౪౫ ॥ తత్రయేధ్యాన
మవ్యగ్రాః సుయుక్తావిజితేంద్రియాః పశ్యంతీహ మహాత్మానః పరంతద్గో వృషా
త్మనః॥ ౨౪౬ ॥ మధ్యేపురవరేంద్రస్య తస్యాఽప్రతిమతేజసః। సుమహాన్మేరు
సంకాశో దివ్యోభద్రశ్రియావృతః॥ ౨౪౭ ॥ సహస్రపాదః ప్రాసాదస్తపనీయ
మయఃశుభః। అనుపమేయై రత్నైశ్చసర్వతః సవిభూషితః॥ ౨౪౮ ॥ స్ఫటికైశ్చంద్ర
సంకాశైర్వైడూర్యైః సోమసంప్రభైః। బాలసూర్యప్రభైశ్చైవ సౌవర్ణైశ్చాగ్ని సంప్ర
భైః॥ ౨౪౯ ॥ రాజతైశ్చాపి శుశుభే ఇంద్రనీల మయైః శుభైః। దృఢైర్వజ్రమ
యైశ్చైవ ఇత్యేవం సుమహాహితైః॥ ౨౫౦ ॥ జలైశ్చవివిధాకారై ర్దీప్యద్భిరధివా
సితః। చంద్రరశ్మి ప్రకాశాభిః పతాకాభిరలకృతం॥ ౨౫౧ ॥ రుక్మఘంటానినా
దైశ్చ నిత్యప్రముదితోత్సవః। కిన్నరాణా మధివాసైః సంధ్యాభ్రాకారరాజితైః॥ ౨౫౨ ॥
పరివారసమంతాత్తు హేమప్రష్ఫోదకప్రభైః। యథాహిమేరుశైలేంద్రో హేమ
శృంగై ర్విరాజితే॥ ౨౫౩ ॥ చామీకరమయీభిస్తు పతాకాభిస్తథాపురం। ఏవం
ప్రాసాదరాజోఽసౌ భూమికాభి ర్విరాజతే॥ ౨౫౪ ॥

బ్రహ్మలోకాండమునకు మహావిరాడ్బ్రహ్మాండమునకు నడుమ సత్యలోకోపరిభాగమున మనోమయ దివ్యశివపురియుండు. ముముక్షువుల కిదిశరణ్యంబు. సహస్రశతయోజన విస్తృతంబై యొప్పుచుండును. మధ్యాహ్నసూర్యమండల నిభంబై తప్తకాంచన ప్రాకారవేష్టితమై వెలయు. ఈప్రాకారంబు నాల్గుద్వారములుగల్గి ముక్తాఖచిత సువర్ణహారములతో నలంకరింపఁబడియుండును. తత్పురోపరి నాకసంబున ఘంటాశబ్దంబులొసరింపఁ బడుచుండును. అందుమృత్యుదేవతకు జరకు

స్థానంబులేదు. దీనిమించిన పురంబు మఱిలేదు. గోవృషభంబు లంతటనిండి యుండు. భూభాగము రత్నసైకంబులతో బాలార్క శారదేందు నిభంబై యలరారు పాటల వర్ణసువర్ణమయ నాళములతో ఘ్రాణతర్పణ గంధంబుతో దివ్యపద్మ బులందలి యుపవనంబుల నలంకరించియుండును. తత్పత్తనమున భ్రమరపక్షనిభంబులు అర్ధకృష్ణార్ధరక్తవర్ణంబులు, నాతపత్రప్రమాణంబులునగు సుకుమార పంకజంబులుగల సప్తమహానదులు ప్రవహించుచుండు. అయ్యవి వరా, వరేశ్యా, వరదా, వరార్హా, వరవర్ణినీ, వరమా, వరభద్రానామకంబులు. వానియందు పద్మోత్పలఫేనావర్త యుత జలంబులలరుచుండు. దీనిఁబ్రవేశింప బ్రహ్మర్షిదేవాసుర పితరులకుఁగాదు. ధ్యానతత్పరులు, విజితేంద్రియులు, మహాత్ములునగు నీశభక్తులు దానిఁజూడఁ గలరు. పురమధ్యంబు దివ్యమేరుసంకాశ ప్రాసాదంబులు, నానావిధాలంకార మణిగణ విరాజితంబులై, చంద్రికాసంకాశ పతాకాసంయుతములై రుక్మఘంటా నినాద శోభితములై నిత్యప్రముదితోత్సవంబులుగలవై కిన్నరవాసయోగములై సంధ్యాకాలాభ్రవిరాజితంబులై యొప్పుచుండు.

శివపురవాసులు.

శ్రీవాయుపురాణం - భువనకోశం అధ్యా. ౩౯

వసంత ప్రీతిమాయత్రి త్ర్యియంబకస్య నివేశనే। లక్ష్మీః శ్రీశ్చ వపుర్మాయా కీర్తిః శోభా సరస్వతీ॥ ౧౫॥ దేవ్యావై సహితాహ్యేశా రూపగంధ సమన్వితాః। నిత్యాహ్యపరిసంఖ్యాతాః పరస్పరగుణాశ్రయాః। భూషణం సర్వరత్నానాం యోన్యః కాంతివిలాసయోః॥ ౧౬॥ కోటిశతం మహాభాగా విభజ్యాత్మాన మాత్మనా। భగవంతం మహాత్మానం ప్రీతిమోదం త్యతంద్రితాః॥ ౧౭॥ తాసాం సహస్రశశ్చాన్యాః పృష్ఠతః పరిచారికాః। రూపిణ్యశ్చ శ్రియాయుక్తాః సర్వాః కమలలోచనాః॥ ౧౮॥ లీలావిలాస సంయుక్తైర్భావై శ్రుతిమనోహరైః। గణైస్తాః సహమోదంతే శైలాభైః పావకోపమైః॥ ౧౯॥ కుబ్జాకామ నికామైశ్చ వరగాత్రాహయాననాః। పుండ్రాశ్చ వికటాశ్చైవ కరాలాశ్చ పిపాసనాః॥ ౨౦॥ లంగోదరా హ్రస్వభుజావినేత్రా హ్రస్వపాదికాః। మృగేంద్రవదనాశ్చాన్యా గజవక్త్రా

దరాస్తథా। ౨౬౧ । గజాననాస్తథైవాన్యాః సింహవ్యాఘ్రాననాస్తథా। లోహి
తాక్షా మహాస్తన్యః సుభగాశ్చారులోచనాః॥ ౨౬౨ ॥ హ్రస్వకుంచిత కేశాశ్చ
సుందర్యశ్చారులోచనాః। అన్యాశ్చ కామరూపిణ్యో నానావేషధరాః స్త్రియః॥ ౨౬3
అభ్యంతర పరిస్కంధా దేవావాస గృహోచితాః। తరామభగవాంస్తత్ర దశబా
హుర్మహేశ్వరః॥ ౨౬౪ ॥ నందినా చ గణైః సార్ధం విశ్వరూపైర్మహాత్మభిః। తథా
రుద్రగణైశ్చాపి తుల్యాదార్య పరాక్రమైః॥ ౨౬౫ । పావకాత్మజసంకాశైర్వ్యావ
దంష్ట్రోత్కటాననైః। వంద్యమానో విమానాశ్చ పూజ్యమానశ్చ తత్పరైః॥ ౨౬౬ ॥
సర్వర్తుకుసుమాం మాలాం జిఘ్రమాణోరసి స్థితాం। నీలోత్పలదళశ్యామం పృథు
తామ్రాయతేక్షణమ్॥ ౨౬౭ ॥ ఈషత్కరాల లంబోష్ఠం తీక్ష్ణదంష్ట్రా గణాంచితం।
మధూర్ధ్వనేత్రం దుష్ప్రేక్ష్యం రుచిరం చీరవాససం॥ ౨౬౮ ॥ అహావేష్టపరిక్లిష్టం
దేవానామరినాశనమ్। బాహునా బాహుమావేశ్య పార్శ్వే సఖ్యేఽతరే స్థితం॥ ౨౬౯
రరాజాపదిశం తస్య వామాగ్రకరగోచరమ్। మహాభైరవనిర్ఘోషం బలేనాప్రతిమా
జసమ్। దశవర్ణ ధనుశ్చైవ విచిత్రం శోభతేఽధికమ్। ౨౭౦ ॥ త్రిశూలం విద్యుతా
భాస మమోఘం శత్రునాశనం। జాజ్వల్యమానం వపుషా పరమం తత్ర్యపాయు
తమ్॥ ౨౭౧ ॥ అసిశ్చైవా జసాం శ్రేష్ఠః శితరశ్మిః శశీతథా। తేజసా వపుషాకాం
త్యా దేవేశస్య మహాత్మనః। శుశుభేఽభ్యధికం తత్ర వేద్యమగ్నిశిఖా ఇవ॥ ౨౭౨॥
స్థితః పరస్తాద్దేవస్య శాతకుంభమయో మహాన్। శుశుభే రుచిరః శ్రీమానోస్నదకః
సకమండలుః॥ ౨౭౩ ॥ అసిమావేశ్యచాంగేషు పాండురాంబరధారిణీ। ఉరశ్ఛదేన
మహతా మాక్తికేనవిరాజితా। చతుర్భుజా మహాభాగా విజయాలోకసమ్మతా॥ ౨౭౪
దేవ్యా అన్యః ప్రతీహారీ శ్రీరివాఽప్రతిమా పరా। విభ్రాజతీ స్థితా చైవ కృత్వా దేవ
స్య చాంచలిమ్॥ ౨౭౫ ॥ తస్యాః పృష్ఠాఽనుగాశ్చాన్యాః స్త్రియోఽప్సరోగణా
న్వితాః। తాః ఖల్వభినవైః కాంతై రుపతిష్ఠంతి శంకరమ్॥ ౨౭౬ ॥ సర్వలక్షణ సం
పన్నా వాదిత్రై రుపబృంహితాః। ఉపగాయంతి దేవేశం గణాగంధర్వయోన
యః॥ ౨౭౭ ॥ అభ్యున్నతో మహాహారస్కః శరన్మేఘ సమద్యుతిః। శోభతేనంద
మానశ్చ గోపతిస్తస్య వేశ్మని॥ ౨౭౮ ॥ స్కందశ్చ సపరివారః పుత్రోఽస్యామిత
వీర్యవాన్। రక్తాంబరధరః శ్రీమాన్వరాంబుజ దళేక్షణః॥ ౨౭౯ ॥ తస్యశాఖో విశా
ఖశ్చనైగమేయశ్చ చాష్టవాన్। వ్యపేత వ్యసనాత్క్రూరాః ప్రజానాం పాలనే
రతాః॥ ౨౮౦ ॥ తైః సార్ధం సమహావీర్యః శోభతే శిఖివాహనః। వ్యాళక్రీడనకై
స్తత్ర క్రీడతే విశ్వతోముఖః॥ ౨౮౧ ॥ యేన్యసా విబుధేంద్రాణాం కాంచనస్య

ప్రదాయినః। యేచస్వాయతనాధిపా గృహస్థా బ్రహ్మవాదినః॥ ౨౮౨ ॥ గూఢ స్వాధ్యాయ తపసస్తథాచైవోంఛ వృత్తయః। ఏతేన సభాసదస్తస్య దేవేశస్యచ సమ్మతాః॥ ౨౮౩ ॥ మన్వంతరాణ్యనేకాని వ్యావర్తంత పునః పునః। శ్రూయతాం దేవదేవస్య భవిష్యాశ్చర్య ముత్తమం॥ ౨౮౪ ॥ వ్యాఘ్రాశ్చైవానుగాస్తత్ర కాంచనాభాస్తరస్వినః। స్వచ్ఛందచారిణః సర్వేస్వయం దేవేన నిర్మితాః॥ ౨౮౫ ॥ మృత్యోర్మృత్యు సమాస్తేతు యదర్పాzపహారిణః। విభూతిమప్యసంఖ్యేయాం శౌనక వ్యభిధాస్యతే। ౨౮౬ ॥ అతః పరమిదం భూయోభవేనాప్యుతముత్తమం భూతానా మనుకంపార్థం యత్కృతం తన్నిబోధత। ౨౮౭ ||

—♦ శివపురవాసుల విశేషము. ♦—

త్ర్యంబక పురనివాసులు వసంతకాల సమానంబుగనుండు తమ నగరంబున శ్రీలక్ష్మీయుతులు, మంజులవాక్సమన్వితులు, రూపగంధసమన్విత సుదతీయుతులు, పరస్పరగుణమైత్రీ విరాజమానులు, మణిగణఖచిత భూషణాలంకృతులునై మహాత్ముండగు భగవంతుసంతత సమారాధన తత్పరమతి సమ్మోదింపఁజేయుచుందురు. వారల సహస్రసంఖ్య పరివార వారంబు వెన్నంటి సేవింతురు. అందలి సుందరులు లీలావిలాసయుక్త భావరతిమనోహర రూపవిరాజమానలై వికచాయత సహస్రపత్ర పత్రలోచనలై యలరుదురు. అందు శైలాభులు, పావకోపమానులునగు గణగణంబులుందురు, వారు కుబ్జాకారులు, హయాననులు, వికటులు, పుండరీకరాశ చిపిటాస్యులు. లంబోదరులు, హ్రస్వపాదభుజులు వినేత్రులు నైయుందురు. అందుఁ గొందరు మృగేంద్రముఖులు; కొందరుగజముఖులు. సింహవ్యాఘ్రాననులుకొందరు స్త్రీలు; చారులోహితాక్షులు; కుంభస్తనులు; సుభగులు హ్రస్వవక్త్రాలకసుందర వదనలు; నానా వేషధారిణులు. దేవనివాస సముచితంబగు నభ్యంతరమందిరంబున దశబాహుసంకాశుండగు మహేశ్వరుండు రుద్రగణంబులు నందితోఁగూడి సమానోదార్యపరాక్రమ క్రములు, పావకాత్మజ సంకాశులు, యూపదంష్ట్రోత్కటముఖులు, దేవారిభీకరమూర్తులు, పథూర్ధ్వనేత్రులు, నీపత్కరాళ లంబోష్ఠతీక్ష్ణ దంష్ట్రులు, నాహవదుర్నిరీక్ష్యులు, మహాభైర నిర్ఘోషులు ధనుర్విరాజితబాహులు, శత్రుధ్వంస త్రిశూలయుతులునై యొప్పుచుందురు.

నిజపరివారయుతుండై శశిధరుండై అగ్నిశిఖా సంకాశ వేదికాస్థలంబున పాండురాంబరధారులు,నసియుతకరులు, మౌక్తికహారధారులు, చతుర్భుజులునగు ద్వారపాలురు దారంబునందిరుగడలనుండ నప్సరోగణ సేవ్యమానుండై యుపవసించియుండు

మహాదేవునెదుట గంధర్వులు గానంబులదన్ను నుతింప నసమానపీన వక్షస్థలుండును, శారదనీరద సమాభుండును నగు శిఖివాహనుండు పరివారంబుతోఁగూడి సేవించుచుండు. గృహస్థులు బ్రహ్మవాదులుగూఢ స్వాధ్యాయతపోనిరతులు, నుంఛవృత్తులు నగువారలందలి సభాసదులు. మృత్యుంజయులోకమగుట నిందలివారు మృత్యుంజయులైయుందురు. అనేకమన్వంతరము లీలోకము పలుమారు వ్యావర్తమగుచుండును.

—o—

శివపురసన్నిధిలో నర్వులు శివసములు.

శ్రీవాయుపురాణ - భువనకోశం - అధ్యా. ౩౯.

ఋషయఊచుః:-

కేతుతత్రి మహాత్మానో యేభవస్యానుసారిణః। అనుగ్రాహ్యతమాః సమ్యక్ పమోదం తేప్రరోత్తమే। ఋషీణాంవచనంశ్రుత్వా వాయుర్వాక్య మథాబ్రవీత్॥ ౩౧౦

వాయురువాచ:-

శ్రూయతాం దేవదేవస్య భక్త్యైరనుకల్పితా। హిమవంతః సూర్జితాదాంతాః శౌర్యయుక్తాద్యలోలుపాః ॥ ౩౧౧॥ మథ్యాహారాశ్చ మాతాశ్చహ్యాత్మారామా జితేంద్రియాః। జితద్వంద్వా మహోత్సాహాః సామ్యావిగతమత్సరాః॥ ౩౧౨ భావస్థాః సర్వభూతానా మవ్యాపారా అనాకులాః। కర్మణా మనసావాచా విశుద్ధేనాంతరాత్మనా। అనన్యమాన సోభూత్వా ప్రపన్నాయే మహేశ్వరం। ౩౧౩॥ తైర్లబ్ధం రుద్రసాలోక్యం శాశ్వతం పదమవ్యయం। భవస్యరూప సాదృశ్యం నీతాశ్చైవ హ్యనుత్తమం। ౩౧౪॥ వైశ్వానరముఖాః సర్వేవిశ్వరూపాః కపర్దినః। నీలకంఠాః సితగ్రీవాస్తీక్ష్ణ దంష్ట్రాస్త్రిలోచనాః॥ ౩౧౫॥ ఊర్ధ్వచంద్ర కృతోష్ణీషా జటామకుటధారిణః। సర్వేదశభుజావీరాః పద్మాంతర సుగంధినః॥ ౩౧౬॥ తరుణాదిత్య సంకాశాః సర్వేతే పీతవాససః। పినాకపాణయః సర్వేశ్వేతగోవృషవాహనాః॥ ౩౧౭॥ శ్రియాన్వితాః కుండలినో ముక్తాహార విభూషితాః। తేజసాzభ్యధికాదేవైః సర్వజ్ఞాః సర్వదాక్షిణః॥ ౩౧౮॥ విభజ్యబహుధాత్మానం జరామృత్యువివర్జితాః। క్రీడంతే వివిధైర్భావైర్భోగానుప్రాప్యసుదుర్లభాన్॥ ౩౧౯॥ స్వచ్ఛం

దగతయః సిద్ధాః సిద్ధైశ్చాన్యైర్విబోధితాః। ఏకాదశానాం రుద్రాణాం కోటయోఽనేక మహాత్మనాం॥ 3౨౦ ॥ ఏభిః సహ మహాత్మా హి దేవదేవో మహేశ్వరః। భక్తానుకంపీ భగవాన్మోదతే పార్వతీప్రియః॥ 3౨౧ ॥ నాహం తేషాంతు రుద్రాణాం భవస్య చ మహాత్మనః। నానాత్వమను పశ్యామి సత్యమేతద్బ్రవీమి వః॥ 3౨౨ మాతరిశ్వాఽబ్రవీత్పుణ్యామిత్యేతామీశ్వరోఽద్భుతాం। అథ తే ఋషయః సర్వే దివాకర సమప్రభాః। శ్రుత్వేమాం పరమాం పుణ్యాం కథాం త్రైయంబకీం శుభాం॥ 3౨3 ॥ భృశంచానుగ్రహం ప్రాప్య హర్షం చైవాప్యనుత్తమం। సంభావయిత్వా చాప్యేనాం వాయుమూచుర్మహాబలం॥ 3౨౪ ॥

ఈశ్వరానుయాయులగువారలెట్లు శివసాయుజ్యమునొంది సంతసింతురని ప్రశ్నించిన ఋషులతో వాయుదేవుండిట్లనియె.

భక్తియుక్తులు, హ్రీమంతులు, దాంతులు, నాత్మారామ జితేంద్రియులు, ద్వంద్వాతీతులు, సౌమ్యులు, విగతమత్సరులు సర్వభూతహితులు, సనాతులులు మనోవాక్కాయ కర్మంబులం బరిశుద్ధులునగువారలు శివసాయుజ్యమునుబొందుదురు. అందలివారందరు సములు, భవరూపసదృశులు, సితాసిత కంధరులు, తీక్ష్ణదంష్ట్రాకరాళ వదనులు, ఊర్ధ్వచంద్రకృతోష్ణీషులు, జటామకుటధారులు, దశభుజావీర్యులు, తరుణారుణ కిరణసన్నిభులు, పీతవసనులు, పినాకపాణులు, శ్వేతగోవృషవాహనులు, శ్రీసమన్వితులు, మండితకుండల ముక్తాహారధరులు, జరామరణవివర్జితులు, స్వచ్ఛందగమనులునై శివసన్నిధి నమందానందంబునవర్తింతురు.

—o—

శివపురము - అష్టమస్వర్గము.

శ్రీవాయుపురాణం - అధ్యా. 3౯.

సూతఉవాచః:-

నఖలువాచభగవాన్ కింభూయో వర్తయామ్యహం। కింమయాచైవ వక్తవ్యం తద్వదిష్యామి సువ్రతాః॥ 33౨ ॥

ఋషయఊచుః:-

ఆదిత్యాః పారిపార్శ్వేయాః సింహావైకోధవిక్రమాః। వైశ్వానరా భూతగణా వ్యాఘ్రాశ్చైవాను గామినః॥ 333 ॥ అభూతసంప్లవే ఘోరే సర్వప్రాణ

భృతాంశ్చ యే। కిమవస్థా భవంత్యేతే తన్నో బ్రూహియథార్థవత్॥ 33౪॥ ఏతే యేవైత్వయాప్రోక్తాః సింహవ్యాఘ్రగణైఃసహ। యేచాన్యే సిద్ధిసంప్రాప్తా మాతరిశ్వా జగాదహ॥ 33౫॥ ఇదంచ పరమంతత్త్వం సమాఖ్యాస్యామి శృణ్వతాం। విజ్ఞాతేశ్వర సద్భావ మవ్యక్తం ప్రభవం తథా॥ 33౬॥ తత్రపూర్వ గతాస్తేషు కుమారా బ్రహ్మణః సుతాః। సనకశ్చ సనందనశ్చ తృతీయశ్చ సనాతనః। 33౭॥ వోఢుశ్చకపిలస్తేషా మాసురిశ్చ మహాయశాః। మునిః పంచశిఖశ్చైవ యేచాన్యేz ప్యేవమాదయః॥ 33౮॥ తతఃకాలే వ్యతిక్రాంతే కల్పానాం పర్యయేగతే। మహాభూత వినాశాంతే ప్రళయే ప్రత్యుపస్థితే॥ 33౯॥ అనేకరుద్రకోట్యస్తు యాఃప్రసన్నా మహేశ్వరీ। శబ్దాదీ న్విషయాన్భోగాం స్త్యక్త్వాస్యాప్త విధప్రియాత్॥ 3౪౦॥ ప్రవిశ్యసర్వభూతాని జ్ఞానయుక్తేన తేజసా। వైరాగ్య పదమవ్యగ్రం భూతానామనుకంపయా॥ 3౪౧॥ తత్రయాంతి మహాత్మానః పరమాణుం మహేశ్వరం। తరంతి సుమహావర్త్మాం జన్మమృత్యూదకాం నదీం॥ 3౪౨॥ తతః పశ్యంతి శర్వాణం పరం బ్రహ్మణమేవచ। దేవ్యావైసహితాః సప్తయాదేవ్యః పరికీర్తితాః॥ 3౪3॥ యత్రత్సహస్రం సింహానా మాదిత్యానాం తథైవచ। వైశ్వానరభూత భవ్య వ్యాఘ్రాశ్చైవాను గామినః॥ 3౪౪॥ ఆవేశ్యాత్మనితాః సర్వాః సంఖ్యాయోపద్రవాంస్తథా। లోకాః సప్తఇమాః త్సర్వాన్సహ భూతాని పంచచ॥ 3౪౫॥ విష్ణునాసహ సంయుక్తం కరోతి వికరోతిచ। సరుద్రోయః సామమయస్తథైవచ యజుర్మయః॥ 3౪౬॥ సఏవ ఓతః ప్రోతశ్చ బహిరంతశ్చ నిశ్చయాత్। ఏకోహిభగవాన్నాథః అభావీశాంత కృద్ద్విజాః॥ 3౪౭॥ తతస్తేఋషయః సర్వే దివాకర సమప్రభాః। స్వంస్వమాశ్రమ సంవాస మారోప్యాగ్నింతథాత్మని॥ 3౪౮॥ కర్మణా మనసావాచా విశుద్ధేనాంతరాత్మనా। అనన్యమానసోభూత్వా ప్రపద్యంతే మహేశ్వరం॥ 3౪౯॥ వ్రతోపవాస నిరతాః సర్వభూత దయాపరః। యోగం ధ్యానుపమం దివ్యంప్రాప్తం తైశ్ఛిన్న సంశయైః। 3౫౦॥ ప్రపద్య పరయాభక్త్యా జ్ఞానయుక్తేనచేతసా। తైర్లబ్ధం రుద్రసాలోక్యం శాశ్వతం పదమవ్యయం॥ 3౫౧॥ యఃఏతేత్తపసాయుక్తో వాయుప్రోక్తా మిమాంస్తుతిం। బ్రాహ్మణః క్షత్రియోవాః వైశ్యోవా స్వక్రియాపరః॥ 3౫౨॥ లభతేరుద్రసాలోక్యం భక్తిమాన్విగతజ్వరః। అమద్యపశ్చయఃశూద్రో భవభక్తో జితేంద్రియః॥ 3౫3॥ ఆభూతసంప్లవస్థాయీ వ్యాప్రతీఘాతలక్షణః। గాణపత్యం సలభతేస్థానం వా సర్వకామికం॥ 3౫౪॥ మద్యప్రో మద్యపైః సార్థంభూత సంఘైశ్చమోదతే। సోzర్చ్యమానో మహీపృష్టే మర్త్యై

నాం వరదో భవేత్ । ఇతి హోవాచ భగవాన్వాయుర్వాక్యమిదంవరః॥ ౩౯॥ ఇతిశ్రీమహాపురాణే వాయుప్రోక్తే శివపురవర్ణనం నామైకోనచత్వారింశోఽధ్యాయః॥ ౩౯ ॥

సూతుండు మునిగణంబులంగని మఱియేమి వినవలతురని ప్రశ్నింప వారలు శివపురంబును జేరి ప్రళయసమయంబున నేమగుదురో వివరింపఁగోరిరి. అంత నాసూతుండు మునులతో నిట్లనియె. ప్రళయకాలమునకుఁబూర్వమే తత్పురిఁజేరి యున్న సనకసనందన సనాతనాదులు శబ్దవిషయభోగాదుల జ్ఞానయుక్తతేజంబు నావేశించి సూక్ష్మరూపుననున్న మహేశ్వరీ మహేశ్వరులదయ జన్మమృత్యాదిక నదినిఁదరించి పరబ్రహ్మయగు శర్వుఁగాంతురు. ఆశర్వుండు సమస్త సృష్టిని దన యందు లీనముగావించుకొనును. అతండు విష్ణువును సృష్టించి లయంబు గావించు చుండు అతండు యజుస్సామమయుండు. ఓతప్రోత బహిరంతర వ్యాప్తుండై భగ వానుండై వెలయుచుండు.

సప్తోర్ధ్వలోకము (సప్తస్వర్గము)లపై సీలోకము కారణరూపమయి ప్రళయా నంతరమున దన్నివాసుల మృత్యుంజయుల నొనర్పఁగలదై యుండుటఁబట్టి యష్టమ స్వర్గంబునాఁబడు.

గో లో క ము.

ఇదిసర్వలోకాధిష్ఠాన గర్భలోకముగ ధేనుస్వరూపముగ లోకాదులతో నన్వ యక్రమముగను ఉపాసనతో గాయత్రీలోకముగను సర్వమంత్రార్థ వేదస్వరూప ముగ ప్రణవశబ్దమూలముగ నన్వయించవలెను. సర్వేంద్రియాధిష్ఠానాధిదేవత లోకముగను దెలియవలెను. లోకాదులన్నియు నొకపూర్ణములోఁ జేరియుండుట చేత విలోమానులోమములతో నొకసారి అధికముగను మరొకసారి సమముగను అంతముందును నున్నట్లుగానగుచుండును. తుదకు ఆద్యంతములు రెండునొక్కటే. ప్రకృతిలో భేదములుగ భ్రమగనుండును. ఎవరెవరి యభిమానసమ్మతానుసార ముగ నధికముగ అన్వయింపవచ్చును.

"పరిమాణములు"

శ్రీమద్దేవీభాగవతము. - నవమస్కంధం - అధ్యా. 3.

శ్లో॥ పాతాళాద్బ్రహ్మలోకాంతం బ్రహ్మాండం పరికీర్తితం॥ ౧ ॥ అతఊర్ధ్వంచ వైకుంఠో బ్రహ్మాండాద్బహిరేవసః। తతఊర్ధ్వంచ గోలోకః పంచాశత్కోటియోజనః॥ ౯ ॥ నిత్యసత్య స్వరూపశ్చ యథాకృష్ణ స్తథాప్యయమ్॥

—o—

శ్రీ మ హా వి ష్ణు లో క ము.

(వై కుం ఠ ము.)

శ్రీదేవీభాగవతము - నవమస్కంధము - తృతీయోధ్యాయము.

శ్లో॥ పాతాళాద్బ్రహ్మలోకాన్తం బ్రహ్మాండం పరికీర్తితమ్।
అతఊర్ధ్వంచవైకుంఠో బ్రహ్మాండాద్బహిరేవసః॥

పాతాళలోకంబునుండి బ్రహ్మలోకమువరకు బ్రహ్మాండంబనంబడు. దీనిపైన వైకుంఠనామక శ్రీమహావిష్ణుస్థానముకలదు. దీనివైశాల్యంబు బ్రహ్మలోకమున కద్వైగుణ్యము. ఇందు శ్రీమహాలక్ష్మియు, వసిష్ఠ గరుడోద్ధవానంతశేషనారదులు నుందురు.

(౧౬,౦౦,౦౦,౦౦౦ యోజనవిస్తృతి.)

—o—

ప్ర ద్యు మ్న స ం క ర్ష ణ వ్యూ హ ము.

—♦ వ్యూహములు. ♦—

(౧) పరవాసుదేవవ్యూహము, జగత్సాక్షియగు సర్వకారణ బ్రహ్మమునకు శ్రవణాధిష్ఠానదేవత అనంతుడనియు మహావిష్ణువనియు నామాంతరములు ఆబ్రహ్మ స్థూలసూక్ష్మకారణాధిష్ఠానము.

(౨) ఇదిసంకర్షణ ప్రద్యుమ్నో భయాత్మకగోళము. కార్యబ్రహ్మ జ్ఞానాజ్ఞానాధిష్ఠానదేవతయు నభిజిన్నక్షత్రాధిష్ఠానదేవతయు, మహావిరాట్టును స్థూలజగ

తాఁకరణుఁడునగు.

(3) విశ్వేదేవతలు సమష్టికార్య వసురుద్రాదిత్యాది భేదములుగఁ గర్మదేవతాగణములగను, స్థూలగోళము మహావిరాడంతరముగను అభిజిన్నక్షత్రాధిష్ఠాన దేవతలుగను నున్నవారలు. హస్తాది నక్షత్రచతుష్టయము యమనక్షత్రగణమునకు మూలాధారమగు అనూరాధయుఁ గలసి మహావిరాట్టునకు నైదవయవములై పంచాంగవిశిష్టమగు కార్యరూపముగనున్నవని వేదమందుఁ బేర్కొనఁబడినది.

శ్రుతి:- హస్త ఏవాస్యహస్తః। చిత్రా శిరః। నిష్ట్యా (స్వాతి) హృదయం। ఊరూవిశాఖే। ప్రతిష్ఠానూరాధాః। ఏషవై నక్షత్రియః ప్రజాపతిః। యఏవం వేద। ఉభయోరేనం లోకయోర్విదుః। అస్మింశ్చాముష్మింశ్చ। (ఇదినక్షత్రరూప ప్రజాపతియనియర్థము. దీనిపైన అసురనక్షత్రగణములుగలవు. జ్యేష్ఠాద్యపభరణ్యంతముగ యమనక్షత్రంబులనంబడు అయ్యవి యపసవ్యంబులుగను దేవనక్షత్రంబులు సవ్యంబులుగను నాకాశమందుఁ బ్రకాశించుచున్నవని వేదప్రమాణములున్నవి.

(తైత్తిరీయబ్రాహ్మణం - రెండవకాణ్డ - అయిదవప్రశ్న యొక్క రెండవ అనువాకంలో ఈవిషయమంతయు విశదముగనున్నది.)

నక్షత్రవిరాట్టుకు ధ్రువనక్షత్రము, అభిజిత్తు, దివ్యధృవాధిష్ఠాన దేవత, పరవాసుదేవము, కార్యధ్రువము, అభిజిన్నక్షత్రాధిదేవత, మహాకార్యవిరాడ్బ్రహ్మ యని నామాంతరములు. ఈఅభిజిన్నక్షత్రగోళమునుండి తలక్రిందుగాఁ గర్మదేవతాగణములు మొదలైన కార్యవర్గమంతయుఁ గాలకర్మచక్రమంతయు సృజింపఁబడెను. ఇది ప్రద్యుమ్నగోళము. ఈ ప్రద్యుమ్నగోళము ప్రవృత్తి ధర్మచక్రమునకంతకు అధిష్ఠాన దేవతగ నగుచున్నది ఇటులనే జ్యేష్ఠాధిష్ఠాన దేవతయగు ఇంద్రుఁడును కూటస్థజీవుఁడై నివృత్తిధర్మ చక్రప్రధానుఁడైయుండును. కనుకనే నివృత్తిధర్మచక్రమునకు వైవస్వత మన్వంతరాధిపతియు సూర్యపుత్రుఁడు నగుయముడధిష్ఠానదేవత. అధోమార్గకక్షకును నిటులనే అశ్వినీనక్షత్రమునకు అధిష్ఠానదేవతలు,సూర్యపుత్రులు, అగు అశ్వినీదేవతలు గతించిన చాక్షుషమన్వంతరమునకు అధిష్ఠానదేవతలగుచు ఊర్ధ్వదృష్టితోఁ బ్రవృత్తిధర్మనాయకులైరని వేదమంత్రార్థమందుఁగలదు. అయ్యది ధర్మతత్త్వరహస్యము. లోకాంగమగు జ్యోతిశ్శాస్త్రమందు అశ్విని మొదలు కృత్తికానక్షత్ర ప్రథమచరణమువఱకుఁ దొమ్మిదిపాదములుగల మేషరాశియగుచున్నది. అశ్విన్యాది కృత్తికాంత నక్షత్రత్రయములోఁ జాక్షుషమన్వంతరమున నక్షత్రచక్రము అశ్విన్యాదియగు ఈ వైవస్వత మన్వంతరమందుఁ గృత్తికాదియు నగుటచే డెబ్బది

యొక్క మహాయుగకాలచక్ర పరిమాణముగల నీవైవస్వత మన్వంతరమందుగల వేదములు కృత్రిమకాదిగఁ జెప్పఁబడును.

—o—

దేహాదులకు లోకాదులకుఁగల సంబంధము.

దేహాదుల ననుసరించి లోకాదులును లోకాదుల ననుసరించి దేహాదులును సర్వసంబంధములతోనున్నవి. మూడువిధములగుదేహములుగలిసి యొకసమష్టిదేహముగనుండును. మూడువిధములగు లోకములుగలిసి యొకసమష్టిబ్రహ్మాండ విరాడ్విశ్వముగనున్నది. దేహాదులు త్రిగుణములతో త్రివ్యయవస్థలుగ సూక్ష్మ, స్థూలకారణదేహములుగనున్నవి. లోకాదులటులనేయున్నవి. ఈమూడుదేహములకు మూడువిధములుగఁ గ్రియాకర్మలు, అనుభవములు, ఫలానులున్నవి. లోకత్రయములకును నాయాలోక సంబంధానుగుణానుసారముగఁ గ్రియాకర్మానుభవ ఫలములున్నవి. ఆహారాది సర్వవ్యవహారములును దేహాదులను, స్థూలలోకములో స్థూలములుగను తేజోలోకములో సూక్ష్మముగను, గారణలోకములో గారణముగనున్నవి. అవ్యక్తమునందవ్యక్తముగనేయుండును. త్రివృత్కరణముతో అన్నియు నొకదానిలోనుండును. కాలపరిమితిమాత్రము స్థూలముకంటె సూక్ష్మములో నధికముగను సూక్ష్మమునకంటె గారణములో నధికముగను సర్వవిషయానులందుండును. ఈలాగున నొకసమష్టిదేహమందే నాదేహసంబంధావస్థల ననుభవింతుము. త్రివిధావస్థలందు మిగతదేహములున్నట్టు ఆభాసగా స్వప్నతుల్యముగా ననుభవముండునేగాని ప్రబలముగ నుండజాలదు. ఈలాగుననే దేహములోనున్నను నేలోకాంతరములో నున్నను మిగతదేహములు, లోకాదులు నిమిత్తమాత్రానుభవగోచరములుగ నుండును.

ఇందుకనుభవ దృష్టాంతము:- కారణదేహానుషుప్త్యనుభవములో నాకారణదేహ సుషుప్త్యవస్థా గుణాదులుండునేకాని మిగతదేహాదులందులోనున్నను నాగుణములంతగా స్ఫురించవు. స్వప్నదేహముగూడఁ దదనుసారమే. ఇతరమవస్థ మణులహారములోని సూత్రమువంటిది. ఈమనస్సుతోనే సర్వసంబంధములు గుణములు స్థూలసూక్ష్మకారణములు అవస్థలుగలిగి సర్వము తానై వ్యవహారములను జేయుచున్నది.

లోకాదులందు కారణలోకము సత్యలోకమగు బ్రహ్మలోకము అది ఆనంద శాంతిసుఖ సమాధియుతము. స్వర్గలోకము సూక్ష్మతైజస స్వప్నలోకము. స్థూల లోకమే మనమున్న పృథివీలోకము. లోకములను లోకాంతరములను బ్రకృతము మనమున్న ఈసమష్ట్యాత్మక వ్యష్టిస్థూలదేహపాతానంతరము మనకర్మఫలముతోఁ బొందుదుము. కర్మలు లేవని లోకాదులు లేవనినవార లుత్తమసుఖానంద దీర్ఘకాల లోకాది ప్రాప్తిలేక కూపస్థమండూక న్యాయమున నిచ్చటనేయుందురు. లోచన ముండియు లోకములగపడుచుండియు లేవనుకొనువార లంధప్రాయులై యుత్తమసుఖాదులను బొందరు. వీరికంటె పుట్టుగ్రుడ్డివారలే యుత్తములు. పుట్టంధులుచూడక పోయినను చెప్పినదానిని గ్రహింతురు. ఊర్ధ్వలోకాదులలో నీస్థూలలోక సర్వగుణ వ్యవహారాదులకంటె సర్వవిధసుఖములు నత్యధికముగ నుండును. మనదేహములోను నీలాగుననే ఊర్ధ్వశరీరమునకును మధ్యశరీరమునకును గ్రిందిశరీరమునకును క్రియా కర్మగుణాది సుఖాదిభేదములు చాలయున్నవి. క్రిందిదేహము నిరంతరము కేవల క్రియాకర్మాచరణమే ప్రధానమై విరామములేకయుండును సుఖానంద శాంత సమాధి ధ్యానయోగాదులకు నూర్ధ్వశరీరమే ముఖ్యము. ఇటులనే లోకాదులను గ్రహించవలెను.

ఇవన్నియు ప్రత్యక్షదృష్టాంతానుభవములే. భూతద్వంద్వ యోగముతో లోకాదులును దేహములు గలుగును. ఊర్ధ్వగుణముతో నూర్ధ్వలోకసంబంధము నధోభూతగుణముతో నధోలోకసంబంధము దేహాదులందును, క్రియాకర్మాదులన్నియును ఉభయభూతగుణ మిశ్రితములైయుండును. కృషివాణిజ్య వ్యవహారాదులతో నీలోకములోనుండి యీవాసనలతో నిచ్చటనే శాశ్వతముగా నుందుము. కనుక నీభూలోకము కర్మలోకము. ఇందుండి తపోధ్యానయోగాదులతో బ్రహ్మాదిలోక ప్రాప్తినందవీలున్నది. ఈదేహముతో నేమియు నాచరింపనిచో నేలోకప్రాప్తియు లేక నీలోకముననేయుందుము. దీనిననుసరించి నిశ్చయితులై ప్రాప్తప్రవృత్తులు గావలెను. క్షేత్రములు లోకాదులు దేహములు కర్మసంబంధ జడస్వరూపములు. క్షేత్రజ్ఞచైతన్యస్వరూపము తపస్సు ధ్యానయోగాదులు. ఆత్మచైతన్యసంబంధములు. మనము రెండువిధములుగ నున్నందుచేత నీరెండువిధముల నాచరించి క్రమముగా ధన్యులుగావచ్చును. వేదవిహితసాత్త్విక కర్మలతో దేహవిముక్తియు ధ్యానాదియోగసమాధుల జీవస్వరూప బంధవిముక్తియు నందవచ్చును. ఏదివిడిచిన నదిమిగిలియుండును. ఇవన్నియును శాస్త్రపురాణాది శ్రవణాదులతో సంపా

దించి వివేకవంతుఁడై ఆచార్యునిసమీపమునఁజేరి సాంప్రదాయములనుదెలిసి అనుభవములతో వేదశాస్త్రాది నియమములతో క్రమాభ్యాసముతో దృఢాభ్యాసయుక్తులై స్థిరచిరాభ్యాసములతో దేవవాసనలను మనస్సును నాశంబుగావించిన పునరావృత్తిలేని స్వస్వరూపానంద ప్రాప్తికలుగును. మనుజుఁడీమార్గముదెలియక వేదశాస్త్రపురాణాదులనువినక మహాపాపకార్యముల నాచరించును. తుదకేనాటికైనను విసుగుజెంది అంత్యములో జ్ఞానముగలిగి ధన్యుఁడగునేకానితప్పదు. ఇంతదీర్ఘకాలావధితో మధ్యలోననేక జన్మములతో వృథాశ్రమతో నిరంతరదుఃఖములపాలుగాక యిప్పుడే వివేకవిజ్ఞానముగలిగి సదాచార సంపత్తితో ధన్యుఁడగుటమేలు. ఈలాగున సర్వవిధములతో సంబంధములుగ నీభూగోళమున్నందుచేత వేదభూగోళమను నామకరణముతో వ్రాయఁదలంచితినేకాని వేరుగాదు.

ఈస్థూలదేహ మీపృథివిలోక సంబంధమగుటచేత సర్వదాయెక్కువకాలము పృథ్వీసంబంధవ్యామోహాది వాసనాభిమాన వ్యవహారాదులఁబడియుండును.ఇవ్వియవి వాస్తవములుగావు. ప్రమాదములు. దీనికిఁగారణమభిమానమనస్సే. దేవలోకమగు తైజససూక్ష్మదేహముతోజేరిన వారలమైనచో మనకు నిరంతర ముపాసనాది ధ్యానయోగాదులందభిమానముండును.

—o—

సత్యలోకము.

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం అధ్యా. ౭.

శ్లో॥ షడ్గుణేన తపోలోకా త్సత్యోలోకోవిరాజతే। అపునర్మారకోయత్ర బ్రహ్మలోకో హిసస్మృతః॥ ౧౬ ॥

శ్రీవాయుపురాణం - అధ్యా. ౩౯ - పుట. ౧౪౮.

సత్యంతుసప్తమేలోకో హ్యపునర్మార్గగామినాం। బ్రహ్మలోకః సమాఖ్యాతో హ్యప్రతీఘాతలక్షణః। పర్యాసపారిమాణ్యేన భూర్లోకసమితిః స్మృతః॥ ౩౯ ॥ సత్యేతి బ్రహ్మణః శబ్దః సత్తామాత్రస్తు సఃస్మృతః। బ్రహ్మలోకాస్తతః సత్యం సప్తమః సతుభాస్కరః॥ ౨౬ ॥ షడ్గుణంతు తపోలోకా త్సత్యలోకాంతరం స్మృతం। అపునర్మారకాణామానాం బ్రహ్మలోకః సఉచ్యతే॥ ౧౪౧ ॥ యస్మాన్నచ్యవతేభూయో బ్రహ్మాణం సఉపాసతే। ఏకకోటి ర్యోజనానాం పంచాశన్నియుతానిచ॥ ౧౪౨ ॥

ఊర్ధ్వంభాగ స్తతోఽండస్య బ్రహ్మలోకాత్పరః స్మృతః। చతురశ్చైవ కోట్యస్తు నియుతాః పంచషష్టిచ॥ ౧౪౩ ॥ ఏషోర్ధ్వాంశ ప్రచారోస్య గత్యంతశ్చా పరఃస్మృతః। ధ్రువాగ్రమే తద్వ్యాఖ్యాతం యోజనాగ్రాద్యథా శ్రుతం॥ ౧౪౪ ॥

పునరావృత్తి లేనివారలుండు లోకమునకే బ్రహ్మలోకమని పేరు. తపోలోకము నుండి యారుకోట్లంతదూరమున బ్రకాశించుచుండును. ఇదిబ్రహ్మతో సభతోఁ గూడిన బ్రహ్మలోకము. దీనికిసత్తామాత్ర సత్యస్వరూప బ్రహ్మయుండుట చేత బ్రహ్మలోకమని సత్యలోకమని పేరుగలిగెను. ఇచ్చటివారలు యేబ్రహ్మ స్వరూపముతో చ్యుతిలేనిదిగానుందురో యట్టికూటస్థ బ్రహ్మోపాసకులుగ నిరంతరముందురు. ఈబ్రహ్మలోకముయొక్క ఊర్ధ్వభాగములోఁగల అండవైశాల్యమొకటి యేబదినియుతయోజనములుండను. నాలుగుకోట్లు అరువదియైదు యోజనముల నిడివిగలిగియుండును. దీనిపైన మరేమియును లేక నిరాలోకముగ నుండును. ఇదేధ్రువాగ్రమని వేదములఁజెప్పఁబడినది.

ఈకార్యబ్రహ్మలోకములో ౧. అచ్యుతులు=సవితర్క ధ్యాన సుఖము గలవారలును, ౨. శుద్ధనివాసులు=సవిచారధ్యాన సుఖముగలవారలును, 3. సత్యాభులు=ఆనందమాత్రధ్యాన సుఖముగలవారును, ౪. సంజ్ఞాసంజ్ఞులు= అస్మితాధ్యాన సుఖముగలవారలు నుందురు. బ్రహ్మసరస్వతితోఁగూడుకొనియుండును. దీనివిస్తారము యెనిమిదికోటుల యోజనములు.

—♦—

త పో లో క ము.

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. ౭.

శ్లో॥ చతుర్గుణోత్తరే చోర్ధ్వం జనలోకాత్తపస్స్మృతః। వైరాజే యత్రతే దేవాః స్థితాదాహ వివర్జితాః॥ ౧౪ ॥

వాయుపురాణం అధ్యా. 3౯

ఋభుః సనత్కుమారాద్యాయత్ర సంతూర్ధ్వరేతసః। తపసా భావితాత్మా నస్తత్ర సంతిత్రినాతపః॥ ౨౬ ॥ చతుర్గుణోత్తరాదూర్ధ్వం జనలోకాత్తపస్స్మృతం।

వైరాజేయత్రి తేదేవా భూతదాహ వివర్జితాః॥ ౧౪౦ ॥

ఈతపోలోకము జనలోకముకంటె నాలుగురెట్లధికముగాఁగల యోజనదూరములోనున్నది. ఇదియు వైరాజిక తపోలోకమగుటచేత (బ్రి)శయజ్వాలలు గలిగినను నిచ్చటి వారల నాబాధలుమాత్రము స్పృశించవు. ఇదిమహావిరాట్తపోలోకము. ఋభువులు, సనత్కుమారాదిగాఁగల యూర్ధ్వరేతస్క మహాఋషులుందురు. ఇచ్చట సర్వులు తపస్సుచేత సర్వదా ప్రకాశించుచున్నవారలగుటచేత దీనికి తపోలోకమని పేరుగలిగెను. దీనివిస్తారము నాలుగుకోటుల యోజనములు. ఇదిద్వితీయబ్రహ్మలోకము. ఇచ్చటివారలు, ౧. అభ్యాసకులు=విశ్వధ్యానరతులు, ౨. మహాభాస్వరులు=తైజసధ్యానరతులు, 3. సత్యమహాభాస్వరులు=ప్రాజ్ఞధ్యానరతులు, సూక్ష్మవ్యవహిత విప్రకృష్టులు వైరాజికనామ దేవతలు.

—o—

జనలోకము,

శ్రీవాయుపురాణం - భువనలోకము - అధ్యా. 3౯.

సర్వేసూక్ష్మశరీరాస్తే తత్రస్థాస్తు భవంతితే॥ ౫3 ॥ తేషాంతే తుల్యసామర్థ్యా స్తుల్యమూర్తి ధరాస్తథా। జనలోకే నివర్తంతే యతస్సం ప్లవతేజగత్॥ ౫౪॥ వ్యుష్టాయాంతు రజన్యాంవై బ్రహ్మణోzవ్యక్తయోనినః, అహారాద్యాప్రసూయంతే పూర్వవత్క్రిమశస్త్విహ॥ ౫౫ ॥ స్వాయంభువాదయస్సర్వే మరీచ్యం తాస్తుసాధకాః। దేవాశ్చైవ పునస్తేషాం జాయంతే నిధనేష్విహ॥ ౫౬ ॥ యామాదయః క్రిమేణైవ కనిష్ఠాద్యాః ప్రజాపతేః। పూర్వం పూర్వం ప్రసూయంతే పశ్చిమే పశ్చిమాస్తథా॥ ౫2 ॥ దేవాన్వయే దేవతాహి సప్తసంభూతయస్స్మృతాః। వ్యతీతాః కల్పజాస్తేషాంత్రిస శ్శిష్టాస్తథాపరే॥ ౫౮ ॥ ఆవర్తమానా దేవాస్తే క్రమేణైతేన సర్వశః। గత్వాచ జాంతివీభావం దశకృత్వః పునః పునః॥ ౫౯ ॥ తతస్తేవై గణాః సర్వేదృష్ట్వా భావేష్వ నిత్యతామ్। భావినోర్థస్యచబలాత్ పుణ్యాభ్యాసబలేనచ ౬౦ ॥ నివృత్తవృత్తయః సర్వేసవస్థాః సుమనసస్తథా। వైరాజేతూప పద్యంతే లోక ముత్సృజ్యతజ్జనం॥ ౬౧ ॥

శ్రీవిష్ణుపురాణము - ద్వితీయాంశము - అధ్యాయము 2.

ద్వేకోట్యాతు జనోలోకో యత్రతే బ్రహ్మణః స్మృతాః। సనందనాద్యాః కథితాః మైత్రేయాఽమలచేతసః॥ ౧3 ॥

—♦ జ న లో క ము. ♦—

ఈజనలోకమందు ప్రవృత్తి నివృత్తి గుణద్వయముతోఁ జేరిన కోటిద్వయగుణముగలవారలు నివాసులుగనుందురు. వీరలలోసనకాది చతుష్టయము నివృత్తిధర్మపరులు. "మహర్షయస్సప్తపూర్వే చత్వారో మనవస్తథా మద్భావామానసా జాతాః యేషాం లోకఇమేప్రజాః"అని గీతాప్రమాణముగూడనున్నది. సప్తఋషులు ప్రవృత్తిధర్మపరులని తెలియవలెను. ఇందుకుఁగారణము ప్రతిమన్వంతరమునందును మార్పుజెందుచుందురు. సనకాదులు పునరావృత్తిలేనివారలని తెలియవలెను. అనఁగా శ్రీమహావిరాట్టుయొక్క మనస్తత్త్వమువల్లనే ఆవిర్భవించి యచ్చటనే తిరోధానము నొందనటచే ఁబంచవార్షిక వయోధర్మములో సర్వదాయున్నారని పురాణములందు ఁజెప్పినదే ప్రమాణము. అందువల్ల వారలు ద్వికోటికమగు మహర్లోకము మొదలగు క్రిందిలోకములందు ఁబ్రవృత్తిధర్మయుక్తులుగ నుండరు ఇచ్చట కోటియనగ ప్రకృతిధర్మగుణములని సమన్వయము.

జనలోకవాసుల శరీరములతిసూక్ష్మములు. అనఁగావాయుభూతదేహులని తెలియవలెను ఈ లోకము వాయుభూతలోకము. సర్వులు సర్వసమాన సామర్థ్యము గలవారలు. మహర్లోకమునకుఁ బ్రళయజ్వాలలు గలిగినపుడు జనలోకమునకు వచ్చెదరు. బ్రహ్మయొక్కదైనందిన ప్రళయమందు నీజనలోకమునకు ఁబ్రళయజ్వాలలు గలిగినపుడు తపోలోకమున కేగుదురు. ఈలాగున గ్రిందిలోకముననున్న వారలు తమూర్ధ్వలోకములకు బ్రళయసంభవమునందుఁబోవుచు మరల ప్రళయకాంత్యనంతరము స్వలోకమునకుఁబోవుచుందురు. ఇదిమనలోకములోను సహజము.

ఇది అకృతలోకము. సర్షపరాశివలె ఛత్రాకారముగనుండును. ఇదిహిరణ్యగర్భ బ్రహ్మలోకమునకుఁ జేరియుండును. సూక్ష్మవ్యక్తతత్త్వముగనుండును. ఇది క్రిందిమహర్లోకమునకంటె ద్విగుణితముగనుండును. ఇదిప్రథమబ్రహ్మలోకము. ఇచ్చట సనక, సనందన, సనత్కుమార సనత్సుజాతులుందురు.

౧. బ్రహ్మపురోహితులు=వితర్కధ్యాన సుఖముగలవారలు.

౨. బ్రహ్మకాయకులు=విచారధ్యాన సుఖముగలవారలు.

3. బ్రహ్మమహాకాయకులు=ఆనందధ్యానముగలవారలు.

౪. అజరామరులు=అస్మితాధ్యానశ్లోకులు. అహంస్వరూపమే చరమా

వధిగాఁగల ధ్యానశ్లోకములు.

౫. ఆభాస్వరదేహులు=భూతేంద్రియపరిశృతివశ్యముగలవారలు (అధికద్వి గుణీకృతులు).

ఈజనలోకములోని క్రిందియర్ధభాగము వైజ్ఞానికకోశముగను, ఇందలి యూర్ధ్వభాగార్ధ మానందమయ కోశముగఁ దలంచవలెను. ఈజనలోకములోని జనులనే జనులని చెప్పవలెను. మనము మర్త్యులము; మనువులు మారు స్వాభావికముగ జన్మమరణాదిక్లేశములుగలవారమని తెలియవలెను. జనలోకము త్రిపాద్విభూతి లోకము. మధ్యమవాక్స్వరూపము, వైఖరీస్ఫోటరూపమును చెందగా పరిణామమును జెందిన గోళములే జనతపోసత్యలోకములు మహర్లోకము. భయాత్మకము.

మ హ ర్లో క ము.

ప్రమాణములు.

శ్రీవాయుపురాణము - భువనకోశం - అధ్యా. ౩౯.

శ్రీవాయురువాచ:-

అసాధారణవృత్తైస్తు హుతశేషాదిభిర్ద్విజైః। ధర్మవైశేషికైశ్చైవ హ్యాపూర్ణైస్సూనృతదర్శిభిః॥ ౧॥ తేదేవైః సహతిష్ఠంతి మహర్లోకనివాసినః। చతుర్దశైతే మనవః కీర్తితాః కీర్తివర్ధనాః॥ ౨॥ అతీతావర్తమానాశ్చ తథైవాzనాగతాశ్చయే। ఋషిభిర్దైవతైశ్చైవ సహగంధర్వరాక్షసైః॥ ౩॥ మన్వంతరాధికారేషు జాయంతీహ పునః పునః। దేవాః సప్తఋషయశ్చైవ మనవః పితరస్తథా॥ ౪॥ సర్వేవ్యాపికృమాతీతా మహర్లోకం సమాశ్రితాః। బ్రాహ్మణైః క్షత్రియైః స్వైస్స్వైర్ధార్మికైః సహితైస్సురాః॥ ౫॥ తైస్తథ్యకాలభిర్యుక్తైః శ్రద్ధావద్భిరదర్పితైః। వర్ణాశ్రమాణాం ధర్మేషు శ్రౌతస్మార్తేషు సంస్థితైః। వినివృత్తాధికారాస్తే యావన్మన్వంతరక్షయః॥ ౬॥

ఋషయ ఊచుః:-

మహర్లోకేతి యత్ప్రోక్తం మాతరిశ్వంస్త్వయావిభో। ప్రతిలోకేచకర్తవ్య మానసైః సమధిష్ఠితాః॥ ౭॥ యావంతశ్చైవ తేలోకాః దహ్యంతే యేనతే ప్రభో।

ఏతన్నః కథయ ప్రీత్యాత్వం హి వేత్థయథాతథం॥ ౮॥ మహర్లోకశ్చతుర్థస్తు తస్మింస్తే కల్పవాసినః॥ 33 ॥ సూర్యధ్రువాంతరం యచ్చ స్వర్గలోకో దివస్స్మృతః। ధ్రువాజ్జనాంతరం యచ్చమహర్లోకస్తదుచ్యతే. ౪౧ ॥ చతుర్థేయేపి వర్తంతే మహర్లోకం సమాశ్రితాః॥ ౪౩ ॥ విజ్ఞేయా మానసీ తేషాం సిద్ధిర్వై పంచలక్షణాః। సద్యశ్చోత్పద్యతే తేషాం మనసా సర్వమీప్సితం॥ ౪౪ । యేతే దేవాయజంతే వైయజ్ఞైః స్వైః పరస్పరం। అతీతాన్ వర్తమానాంశ్చ వర్తమానా ననాగతాన్॥ ౪౫ ॥ ప్రథమానంతరై రిష్ట్వాహ్యాంతరాః సాంప్రతైః పునః। నివృత్త్యతీత్యా సంబంధోఽతీతే దేవగణైస్తతః॥ ౪౬ ॥ వినివృత్తాధి కారాణాం సిద్ధిస్తేషాంతు మానసీ। తేషాంతు మానసీ జ్ఞేయా శుద్ధాసిద్ధి పరంపరా॥ ౪౭ ॥ ఉక్తాలోకాశ్చ చత్వారో జనస్యాపి విధిస్తథా। సమాసేన మయావిప్రా భూయస్తం వర్తయామివః॥ ౪౮ ॥

వాయురువాచ:-మరీచిః కస్యపోదక్షో వసిష్ఠశ్చాంగిరాభృగుః। పులస్త్యః పులహశ్చైవ క్రతురిత్యేవమాదయః॥ ౪౯॥ పూర్వం తే సంప్రసూయంతే బ్రహ్మణోమానసాఇహ। తతః ప్రజాః ప్రతిష్ఠాప్య జనమే వాశ్రియంతి తే॥ ౫౦ ॥ కల్పదాహ ప్రదీప్తేషు తదాకాలేషు తేషువై। భూరాదీషు మహాంతేషు భృశంవ్యాప్తే ష్వథాగ్నినా॥ ౫౧॥ శిఖాసంవర్త కాగ్నేయా ప్రాప్నువం... నాః। యామాదయో గణాః సర్వే మహర్లోక నివాసినః॥ ౫౨ ॥ మహర్లోకేషు దీప్తేషు జనమేవాశ్రియంతి తే। సర్వే సూక్ష్మ శరీరాస్తే తత్రస్థాస్తు భవంతి తే॥ ౫౩॥ తేషాం తేఽతులసామర్థ్యాస్తు ...యురూర్ధ్వరాస్తథా॥ జనలోకే వివర్తంతే యావత్సం ప్లవతే జగత్॥ ౫౪ ॥ ధ్రువాదూర్ధ్వం మహర్లోకో యస్మిన్ స్తే కల్పవాసినః। ద్వైకోట్యాతు మహర్లోకా ద్యస్మింస్తే కల్పవాసినః। యత్రతేఽప్రసూయంతే పూర్వవత్క్రమ శస్త్వహం॥ ౫౫ ॥

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా ౭.

ఏకయోజనకోటీస్యాదిత్యేవం నిశ్చయంగతః॥ ౧౮ ॥ ధ్రువాదూర్ధ్వం మహర్లోకో యత్రతే కల్పవాసినః। ఏకయోజనకోటీతు యత్రతే కల్పవాసినః॥ ౧౯ ॥ కృతా కృతకయోర్మధ్యే మహర్లోక ఇతిస్మృతః। శూన్యోభవతి కల్పాంతే యోత్యంతం నవినశ్యతి॥ ౨౦ ॥

—♦ మహర్లోకము. ♦—

మహర్లోకము ధ్రువమండలముపైనున్నది. దీనివైశాల్య మొకకోటి యోజన పరిమితముగలది. ఈలోకము స్వర్ణపరాశివలె ఛత్రాకారముగ నుండును. ఇది

క్రిందికటాహములోనున్న భూర్లోక భువర్లోక సువర్లోకములకును ఊర్ధ్వాండ కటాహములోనున్న జనలోక, తపోలోక, సత్యలోకములకును మధ్యలోకాలోక పర్వతముపైనున్నది.

ఇది అసమాన బ్రహ్మధర్మప్రవృత్తి గలవారలై హవిశ్శేషమునే భుజించుచున్న ద్విజులచేతను, విశేషధర్మజ్ఞులైన వారిచేతను జన్మముతోనే సిద్ధదేవత్వము గల ఆజానజానదేవలచేతను నిండియున్నలోకము. ఇది పదునాలుగు మనువులకుగూడ నివాసస్థానము. వీరలతీతులు, వర్తమానులు, అనాగతులుగ నుందురు. ఋషులతోడను, దేవతలతోడను, గంధర్వరాక్షసాదులతోడను ప్రతిమన్వంతరమందును దీనికిపైనున్న జనలోకమునకుఁ బోవుచుందురు. దేవతలు, సప్తఋషులు, మనువులు, పితృదేవతలు నెవరంతకువారు క్రమములేకయే నీమహర్లోకము నాశ్రయించియుందురు. ధార్మికులగు బ్రహ్మక్షత్రియ వైశ్యులతోసహా దేవతలగుచు యథార్థమగు కర్మలను జేయుచున్నవారలై శ్రద్ధావంతులై దర్పములేక శ్రౌతస్మార్త వర్ణాశ్రమ ధర్మములయందు క్రమముగా ప్రతిమన్వంతరాంతకాలమందు నివృత్తాధికారులగుదురు.

శుక్రాదిగ, నారుగ్రహములు(శుక్రబుధ, సోమ, సూర్య, రాహుకేతువులు) స్వారోచిషాది చాక్షుషమన్వంతర పర్యంతము మనువులై అతీతులై భూమినే యాశ్రయించియున్నారు. అనగా మనువులై స్థూలసృష్టికిఁ గారణభూతులై నాలుగవదియగు నీమహర్లోకమునందు కల్పాంతవాసులగు మనువులు నివసించుచుందురు. "మహర్షయస్సప్తపూర్వే చత్వారో మనవస్తథా, మద్భావామానసాజాతా యేషాం లోకయిమాః ప్రజాః" యని గీతావాక్యప్రమాణము.

సూర్యుఁడుమొదలు ధ్రువలోకపర్యంతముగల అంతరాళము కారణస్వర్లోకమని తెలియవలెను. ఈ ధ్రువుని అన్వయక్రమముతో బ్రహ్మగాగూడ సందర్భానుసారము గ్రహించవలెను. కాబట్టి సత్యలోక బ్రహ్మనుగూడ ధ్రువునిగ నిశ్చయించవలెను. ధ్రువసంజ్ఞలో నీలోకములన్నియు ధ్రువములని తెలియవలెను. అందుచేత ధ్రువసంజ్ఞతో సత్యలోకమునకుఁ గ్రిందుగాఁగల మహర్లోకోర్ధ్వభాగ పర్యంతము మహర్లోకమనియు జెప్పబడును. ఈలాగున నేడులోకములున్ను రెండేసిభాగములుగ విభజించి చెప్పబడినవి. ఆలోకములోని ప్రజలను లోకాధిపతులను సిద్ధులని చెప్పుచున్నారు. భూర్లోకవాసులందరు అన్నాత్మకులై అన్నరసాత్మకులగుచున్నారు. ఊర్ధ్వలోకవాసులు భూలోకజన్మకొఱకు స్వర్గమునందు సోమపా

నము జేయువారలయు, ఆజ్యపానములను జేయువారలయు,నాలుగవలోకమగు మహా ర్లోకమున నెవరుందురో వారలయు,సిద్ధిపంచలక్షణములుకలవి. వారలు మనస్సనందు సంకల్పమాత్రముతో సర్వసిద్ధులుగా నగుచున్నారు. వీరలే యవతారమూర్తులుగ భూలోకమున జన్మించి కార్యానంతరము తమనిజ నివాసములనుజేరుదురు. వారి జన్మాదులు మనజన్మాదులవలెఁ దలంపరాదు. వీరలందరు కర్మదేవతలు, అతీతులు, అందుచేత ప్రవృత్తిలో వీరలను, భూత, భవిష్యద్వర్తమాన కాలములందందరును యజ్ఞయాగాది క్రతువులతో శ్రాద్ధాదులతోను బూజించుచుందురు. అందుచేత కర్మదేవతలై ఫలములనొసంగుచుందురు. "మనుష్యావా ఈడేన్యాః పితరో నమస్యాః దేవాయజ్ఞియాః దేవతాఏవ తద్యథాభాగం యజతి"అని వేదప్రమాణము ఈశబ్దము పరస్పరార్థధర్మముగ ప్రవృత్తిగను నివృత్తిధర్మముగనున్నది. స్తుతితో సంతసించు వారలు మానవులుగను, నమస్కారముతోఁ దృప్తిపడువారలు పితరులుగను, యజ్ఞ యాగాదులతోఁదృప్తినిఁజెందువారలు దేవతలుగనున్నారు.

ప్రథమ ప్రారంభయజ్ఞము మొదలు అనంతవిధములగు యజ్ఞములకాలమున మందు నివృత్తిధర్మముతో అతీతులగు దేవగణములఁగూర్చి చేయుచు కోటియేబది గర్మలతో నివృత్తినిఁబొందినవారియొక్క సిద్ధమనస్సంకల్పముచే నన్నిరభూమి అర్ధము చుండగా అతీతులగు కర్మదేవతల సిద్ధమనస్సంకల్పములగుటచే యయుగ నుండును. లేదు. పంచయజ్ఞములందులోఁజేరినవి. ప్రత్యేకభూతపంచక పంచేత్స్వరూపము ములు, ప్రవృత్తియజ్ఞములు వీటిని ఫలాభిలాషలేక చేసినవారలకు అత్యజ్ఞచేయున్నది. శబ్దప్రణవయజ్ఞము జ్ఞానయజ్ఞములు లభించును. ఇదంతయు మీకుసంక్షేము. పంచ జెప్పితినని వాయువుచెప్పెను. తేజో

మరీచి, కశ్యపుఁడు, దక్షుఁడు, వసిష్ఠుఁడు, అంగీరసుఁడు, భృగువు, పులస్త్యుఁడు, పులహుఁడు, క్రతువు, వీరలు పూర్వము బ్రహ్మయొక్క మనస్సుచేతనే మానసిక ప్రవృత్తులై యీ భౌతికమందు తమ మానసిక సంతానమును బ్రతిష్ఠజేసి జనోవ్యా వృతి లోకమగు జన్మాదుల నాశ్రయించు చుందురు.

ప్రళయకాలమందు సంవర్తాగ్నిజ్వాలలచే నీభూరాది మహాదంతలోకములు నాశ్రమింపబడగా నీలోక సర్వగణములు జనలోకము నాశ్రయింతురు. ఇచ్చట సనకాదులుందురు క్రిందిలోకమువారలు నీ సనకాదులతో సమానసర్వధర్మ ములుగలవారలై తురీయమూర్తులై మన్వంతరప్రళయ రాత్రికల్పమువఱకు నిచ్చట నుందురు. తరువాత జగత్ప్రళయములో బ్రహ్మను బొందుదురు. ఇది మన్వంతర

రాత్రికల్పము. తదుపరి తెల్లవారినవెనుక అవ్యక్తయోనియగు మానవబ్రహ్మ యొక్క అహోరాదియందు ప్రవృత్తిధర్మరతులు పూర్వమువలె మరల సంతానవంతు లగుదురు. ప్రతిలోకములోను రెండుధర్మములుండును. ఇవిప్రవృత్తి, నివృత్తి ధర్మములు. వీటిననుసరించిన వార లాయాఫలములుగల లోకాదులను బొందుదురు. ఇదిమనదేహములో హృదయాది శిరఃపర్యంతము నన్వయము. తపస్సుచేత హృదయాదిగా క్రమముగ సహస్రారముచేరి మరల హృదయమును చేరుటొకవిధమగును. దృఢధ్యాస వైరాగ్యనివృత్తి యోగముతో దీక్షకాలము పరిపక్వముతో సహస్రారమందుండి స్ఫోటనతో బ్రహ్మరంధ్రాంతముతో ముక్తినిఁజెందినవారలుగను దెలియవలెను. (తపోగ్ని, కంఠరాగ్ని) కావున స్వాయభువ మనువులందరును అనగా మరీచ్యాదులందరు మానవబ్రహ్మలగుటచేత సాధకులని చెప్పఁబడుచుందురు వారే దేవతలై సామవైదికనాద నిధనమునందువలె తమతమ ఔపాధిక నిధనమందు మరల మరల జాయమానులగుచుందురు. దీనివివరము సామవైదికభాగమందు, ౧ వాది లేక శ్లో ౨ ఉద్గీతము, ౩ ప్రస్తావము, ౪ ప్రతిహారము, ౫ నిధనమని కాలమందు సామముయొక్క పంచావయవ లక్షణములు తెలుపఁబడినవి. వీటినే శ్రావముగాను, అంతమును ఉపద్రవముగాను జెప్పఁబడెను. దీనినే స్వారోచిపాదిమమని పిలుతురు. సామవైదిక స్వరము. సరిగమపదనిస యుంచియున్నవారలు, ౧ మహాభూతవశినులు, ౨ కుముదులు. ౩ ఋభువులు నీమహర్లోకులు, ౫ అంజనాభులు. దీనివిస్తృతి ఒకకోటి యోజనములుండును.

౧ మహాభూతవశినులు:- పంచభూతము స్వవశంబుగ గొన్నవారలు.

౨ కుముదులు:- లోకముల సంతసింపజేయువారు.

౩ ఋభువులు:- సత్యముతోఁ బుట్టినవారలు.

౪ ప్రతర్దనులు:- అనాదినుండియు మోక్షముగోరువారలు.

౫ అంజనాభులు:- కాటుకవంటి కాంతిగలవారు,

—♦—

కాంచనభూమి.

శ్రీవిష్ణుపురాణము - ద్వితీయాంసము - అధ్యా. ౪

శ్లో॥ స్వాదూదకస్యపరతో దృశ్యతే లోకసంస్థితిః। ద్విగుణా కాంచినీభూమి

స్సర్వజంతు వివర్జితా॥ ౯3 ॥

శ్రీదేవీభాగవతము - అష్టమస్కంధము - అధ్యా. ౧౪.

శ్రీనారాయణ ఉవాచ:-

అంతరాళే చలోకా లోకయోర్వ్యః పరికల్పితః॥ ౧ ॥ యావదస్తి చదేవర్షే హ్యన్తరం మానసోత్తరాత్॥ సువేరోస్తావతీ శుద్ధా కాంచనీ భూమిరస్తికా॥ ౨ దర్పణోదర తుల్యాసా సర్వప్రాణి వివర్జితా॥ యస్యాం పదార్థః ప్రహితోనకించ త్ప్రిత్యుదీయతే॥ 3 ॥ అతస్సర్వప్రాణి సంఘరహితా సాచనారద॥

శ్రీమద్భాగవతము - పంచమస్కంధము ౫ - అధ్యా ౨౦.

యావన్మానసోత్తర మేర్వోరంతరం తావతీభూమిః - కాంచన్యాదర్శతలోప మా - యస్యాంప్రతిహితః పదార్థో నకథం చిత్పునః ప్రత్యుపలభ్యతే - తస్మాత్స ర్వసత్వపరిహృతా - ఆసీత్॥ 3౫ ॥

ఈ కాంచనభూమి శుద్ధోదక సముద్రము నుండి లోకాలోక పర్వతమువఱకు వ్యాపించియున్నది. దీనికే అగ్నిమార్గమని పేరు. దీనివిస్తారము మేరుమూలమున నుండి మానసోత్తర పర్వతమువఱకు వ్యాపించియున్నది. భూవిస్తారము కోటియేబది యేడులక్షల యేబదివేలయోజన పరిమితికి సమానము. ఈ కాంచనభూమి అద్దము వలె స్నిగ్ధముగను నిర్మలముగను ప్రాణిశూన్యముగను, జలశూన్యముగ నుండును. ఈభూమియందుంచిన వస్తువును దేనినైనను మఱల బొందనేరము. తత్స్వరూపము గనే అగును. అట్టిమహిమాతిశయ మాభూమియందు భగవదాజ్ఞచేయున్నది. అచటికెవరునుబోఁజాలరు జ్ఞానులకు, బ్రహ్మర్షులకు, ౘద్రిమూర్తులకు సాధ్యము. పంచ భూతములెటుజూచిననున్నవి. కాబట్టి తత్త్వశాస్త్రము ననుసరించి ఈభూమి తేజో మయభూమి. కాంచనమనఁగఁ బ్రకాశస్వరూపమూలము. ఏవస్తువును బొంద జాలమనినందు కిదేకారణము. ఎవరును బోఁజాలరనిన జలపృథివీభూత ప్రధాన స్వరూపులకు (బ్రమాదముగ నుండునని యర్థము. తత్స్వరూపులకు సమానత్వముగ నుండును. అన్నిపురాణముల ప్రమాణములు సమానములుగ నున్నవి అగ్నిమార్గ మని మత్స్యపురాణమందుగలదు.

అ గ్ని మా ర్గ ము.

మత్స్యపురాణము - భూగోళవిషయము.

లోకాలోక పర్వతమునకును, శుద్ధోదక 'సముద్రమునకును మధ్యలోగల

హిరణ్మయ ప్రదేశమునకే అగ్నిమార్గమని పేరు. అగస్త్యుడీయగ్నిమార్గమునకును, శుద్ధోదకమునకును మధ్యలో దక్షిణదిశలోనున్నాడు. ఈ ఉభయముమధ్యమార్గమే పితృయానము. ఇచ్చట అగ్నిహోత్రపరులగుఋషులు లోకసంతాన వృద్ధికై హేతుభూతులై వసించియున్నారు.

—o—

పర్వతములవివరము.

మూర్తివంతములన్నియును భూతమయములు. మూర్తిమంతమునకే భూతమని సంజ్ఞగలిగినది. పంచభూతాదులతోఁ గలిగినందుచేత రూపమేర్పడినది. కాబట్టి భూతమన్నను రూపమన్నను నొకేయర్థము. ఇవి స్థూల సూక్ష్మకారణములుగా చరాచరసృష్టిజాల మంతయునున్నది. కారణరూపమే వాయుభూతము. ఇదిఛాయామాత్రరూపము. ఈఛాయ త్రివిధములుగ స్థూల సూక్ష్మ కారణాంతరములతో నున్నది. ఇంతకుముందే ఛాయనుగుఱించి వివరించితిని. చూడవచ్చును. తేజోభూతముతో సూక్ష్మ ప్రకాశముగలుగును. ఇదిహస్తగతము: దుస్సాధ్యము. జలపృథివీభూతములతో స్థూలభూతరూపముగను. ఉదాహరణము;- మనదేహములోఁగల శల్యాదులాదిలో బిందువునందెట్లుండి తుదకు పరిణామముతో మార్పుచెంది స్థూలరూపములాయెనో యట్టులాయాభూత ప్రధాన స్థానముతో నాభూతగుణానుసార రూపవంతిముగ నన్నియుచుండును.

క్రమముగ మఁభూమినుండి ఊర్ధ్వమున కే దిశకేగినను భూతాదుల పరుసలు ఆవరణములుగా నున్నవి. లోకాదులటులనే భూతాదిగుణాముల నాశ్రయించియున్నవి. అచ్చటి పర్వతాదులటులనే భూతానుగుణ్యరూపాదులుగనే యుండును. లోకాలోక పర్వతము కడపటిది. ఇది వాయుభూత లోకముగాన వాయురూపముతో తమోరూపముగానుండును దీనికావల ఆకాశమగుటచేత ఆకాశవాయువు మిశ్రితముగ ఉభయమధ్యభూత రూపచ్ఛాయతోనుండును. ఇందుకుఁ బ్రమాణములు త్రిపురాణమునందును దమోరూపములనే నిరూపించిరి. మన భూమిలోఁగల పర్వతాదులవంటివేనాయని సందేహింపఁబనిలేదు. మనమెట్లు ఊర్ధ్వలోకాదులలో భేదమూర్తులుగ నున్నామో యవియు నటులనేయుండును. మేరుపర్వతమును నీలాగే గ్రహించవలెను. ఇది కేవల తేజోవాయుభూత సంబంధము.

స్థూలాకారమును బర్వత సంజ్ఞగా నుడివిరి. ధ్రువసూర్యుల సంబంధముతో సర్వమునాకర్షించిన సూత్రరూపమే మేరువు. మేరువేలేకున్నచో సర్వలోకము సంబంధములులేక భిన్నములుగానుండి నిలుకడలేనివిగా నుండెడిది. మణులందు సూత్రమువలె మేరువున్నది. వస్తువులకు పదార్థములకు ఆవరణమువలె లోకాదులకుఁ బర్వతములున్నవి. సర్వచరాచర మంతయు నీలాగుననే లోకానుసారములగ భూతాదుల ననుసరించి చైతన్యములు జడాదులునున్నవి. ఈలాగున ఉత్పత్తియందును బ్రళయములందునున్నది. ఒకభూతములోనుండి అధోముఖముతో మరొకభూతమెటులుత్పత్తియైనదో యటులనే ప్రళయములో క్రిందిభూతముపరిభూతముతో ఆకర్షింపఁబడుచున్నవి. మనమెట్లు ఆహారాదుల నాకర్షించి తినుచున్నామో యటులనే. అందుచేతనే సర్వభూతములును భూతములచే నుత్పన్నములై తుదివాటిలోన లీనములగుచున్నవి. ఇదే బుభుక్షుత్వము. ఇదేప్రళయము. అగ్ని యెందునకు డాసేయుత్పత్తియై మణుల తనకుఁడానే నాశనముగానున్నవి. ఇవి మూల ప్రకృతి లక్షణముగాన తదనుసారమే యీ సర్వసృష్టియునున్నది. భూతముతోనే యుత్పత్తి భూతముతోనే ప్రళయము. ఆలోచనే తపస్సనఁబడును. తొందరపడి ఉదాసీనము చేయరాదు. ఉదాసీనత కజ్ఞానమే కారణము. వేదశాస్త్రపురాణాదులం దప్రమాణంబు లెంతమాత్రము లేవని తెలియవలెను అవి ఆధారాధేయములుగ సర్వదాప్రమాణముగ నున్నవి. ఈలాగుననే సముద్రములు, ద్వీపములు, లోకముల నన్వయించవలెను.

—o—

లోకాలోకపర్వతము.

శ్రీవాయుపురాణం - అధ్యా. ౪౨ - పుట ౭౮.

శ్లో॥ దక్షిణే నాగవీథ్యాయాం లోకాలోకస్య చోత్తరం। లోకసంతారకో హ్యేష వైశ్వానర పథాద్బహిః॥ ౧౫౬॥ వృష్ట్యేయావతు ప్రభాసారీ పురస్తాత్ సంప్రకాశతే। పార్శ్వయోః పృష్ఠతస్తావ ల్లోకాలోకస్య పర్వతః॥ ౧౫౭॥ యోజనానాం సహస్రాణి దశోర్ధ్వం తూచ్ఛ్రితోగిరిః। ప్రకాశశ్చా ప్రకాశశ్చ సర్వతః పరిమండలః॥ ౧౫౮॥ నక్షత్ర చంద్రసూర్యాశ్చ గ్రహాస్తారాగణైః సహ। అభ్యం

తరం ప్రకాశంతే లోకాలోకస్య నైగిరేః॥ ౧౫౯॥ ఏతావానేవ లోకస్తు నిరా లోకస్త్వతః పరం। లోకా లోక ఏకధాతు నిరాలోకస్త్వనేకధా॥ ౧౬౦॥ లోకా లోకంతు సంధత్తే యస్మాత్ సూర్యః పరిగ్రహం।

శ్రీవాయుపురాణము - భువనవిన్యాసము - అధ్యా. ౪౯ - పుట ౭౧.

కాంచనీ ద్విగుణాభూమిః సర్వాచైక శిలోపమా॥ ౧౪౩॥ తస్మాత్పరేణ శైలస్తు మర్యాదాంతేతు మండలం। ప్రకాశశ్చా ప్రకాశశ్చ లోకాలోకః సఉచ్యతే॥ ౧౪౪॥ అలోకస్తస్య చార్వాక్తు నిరాలోక స్తతఃపరం। యోజనానాం సహస్రాణి దశతస్యోచ్ఛ్రియః స్మృతః॥ ౧౪౫॥ తావాంశ్చ విస్తరస్తస్య పృధివ్యాం కామగశ్చసః అలోకే లోకశబ్దస్తు నిరాలోకే సలోకతా। లోకార్థం సమ్మితోలోకో నిరాలోకస్తు బాహ్యతః॥ ౧౪౬॥ లోకవిస్తర మాత్రంతు అలోకః సర్వతోబహిః సరిచ్ఛిన్నః సమంతాచ్చ ఉదకే నావృతశ్చసః॥ నిరాలోకాత్పరశ్చాపి అండమావృత్య తిష్ఠతి॥ ౧౪౭॥

శ్రీవిష్ణుపురాణము - ద్వితీయాంశం - అధ్యా. ౪.

శ్లో॥ స్వాదూదకస్యపరతో దృశ్యతే లోకసంస్థితిః। ద్విగుణా కాంచనీభూమి సర్వజంతు వివర్జితా॥ ౯౩॥ లోకాలోకాస్తతశ్శైలో యోజనాయుత విస్తృతః। ఉచ్ఛ్రియేణాపి తావంతి సహస్రాణ్యాచ లోహితః॥ ౯౪॥ తతస్తమస్స మావృత్య తంశైలం సర్వతస్థితమ్। తమశ్చాండ కటాహేన సమంతా త్పరివేష్టితమ్॥ ౯౫॥ పంచాశత్కోటి విస్తారా సేయ ముర్వీమహామునే।

శ్రీదేవిభాగవతం - అష్టమస్కంధం - అధ్యా. ౧౪.

శ్రీనారాయణఉవాచ:-

తతః పరస్తాదచలో లోకాలోకేతి నామకః। అంతరాళేచ లోకాలోకయోర్యః పరికల్పితః॥ ౧॥ లోకాలోక ఇతివ్యాఖ్యా యదత్ర పరికల్పితా॥ ౪॥ లోకాలోకాంతరే చాస్యవర్తతే సర్వదాస్థితిః। ఈశ్వరేణ సలోకానాం త్రయాణామంతగః కృతః॥ ౫॥ సూర్యాదీనాం ధృవాంతానాం రశ్మయో యద్వశాదిహ। అర్వాచీనాశ్చ త్రీన్ లోకా నాతన్వానాః కదాపిహి॥ ౬॥ పరాచీనత్వ భాజోహి నభవంతిచ నారద। తావదున్నహనా యామః పర్వతేంద్రో మహాహాదయః॥ ౭॥ ఏతావాన్ లోక విన్యాసేzయం సంస్థామానస లక్షణైః। కవిభిస్తు సపంచాశత్కోటి భిర్గణితస్యచ॥ ౮॥ భూగోళస్య చతుర్థాంశో లోకాలోకాచలోమునే॥

శ్రీమత్స్యపురాణము - అధ్యాయము ౧౨౩.

స్వాదూదకస్యపరితః శైలాస్తు పరిమండలః॥ ౪౬ ॥ ప్రకాశశ్చా ప్రకాశశ్చ లోకాలోకః సఉచ్యతే। అలోకస్తత్రచార్వాక్ చ నిరాలోకాస్తతః పరమ్॥ ౪౭ ॥

—♦ లో కా లో క ప ర్వ త ము. ♦—

ఈపర్వతము అలోకమునకును లోకమునకును మధ్యలో మర్యాదపర్వతముగ ఆవరణముగ నున్నందుచేత లోకాలోకపర్వతమని పేరుగలిగెను. ఈపర్వతమున కంతరములో భూర్లోక, భువర్లోక, సువర్లోకములున్నవి. సూర్యుడీ మూడులోకముల మధ్యలో నుండుటచేత సూర్యప్రకాశముచే నీమూడులోకములు ప్రకాశించుటచేత లోకాదులుగ కనుబడుచున్నవి. ఈ లోకాదులు మూర్తవంతములుగ నున్నవి. కాబట్టి యివిలోకాదులుగ లోచనతో లోకనతో లోకములుగను లోకస్థులుండుటచేత లోకాదులుగ ప్రకాశించియున్నవి. సూర్యప్రకాశస్వరూపాంశమే మన నేత్రములు. ఈలోకాలోక పర్వతమునకావల ఆకాశభూతముతో అలోకముగ నున్నది. ప్రకాశించులోకము తేజోభూతము. ఈ రెంటిమధ్యలో వాయుభూతమే లోకాలోకపర్వతము. ఈపర్వతమునుచూచి తెలుసుకొనలేనట్టి స్థితిలో నున్నది. వాయ్వాకాశభూత స్వరూపము. సూర్యరశ్మికి మార్గము, అలోకమునందు లేదు. లోకాలోక పర్వతావరణముతో నడ్డగింపబడియుండుటచేత సూర్యప్రకాశమున కవకాశములేదు. ఈలోకాలోక పర్వతము శుద్ధోదక సముద్రమునుండి ఉపరిలో ధ్రువమండలాంతమువరకు వ్యాపించి ఆవరణరూప పర్వతముగ నున్నది. లోకాలోక పర్వతపరిధి ధ్రువునకు సమానముగనున్నది. భూర్భువస్సువర్లోకములు లోకాలోక పర్వతమున కంతరాళ లోకములుగ నున్నవి. ఉదాహరణము:- టెంకాయ దానిపై రంధ్రమే ధ్రువమండలము లోపలిపదార్థములు లోకాదులు. మరొక ఉదాహరణము:- మనముండునింటి ఆవరణప్రాకారపుగోడయే లోకాలోక పర్వతముగను, నింటిలో మధ్యలోగల దీపమే సూర్యుడుగను నింటిగవాక్షమే ధ్రువమండలముగను లోపలిభాగమే లోకాదులుగ సమన్వయముచేసుకొనవచ్చును. లోకమునకును అలోకమునకును మధ్యలో విభాగముగ నీపర్వత మున్నందుచేత ఉభయ నామములతో లోకాలోక పర్వతమని ఖ్యాతిగాంచెను.

పర్వతములుగాని మరియేదియుగాని యనేకయోజనముల దూరమున నున్న నీలరూపాకాశముగను స్నిగ్ధముగను సమముగను మహదాకారముతో నేమియును దోచక కనబడుచుండును. కోట్లయోజనదూరమున భూతభేదములతోనున్నవాటిని

గూర్చి నాలోచింప నక్కరలేదు. పురాణప్రమాణము లటులనే యున్నవి. ఈ పర్వతమునకు చక్రవాళ పర్వతమని నామాంతరముగలదు.

ఈ యండభిత్తికి నూర్ధ్వభాగమునకును క్రిందిభాగమునకును మధ్యలో సూర్యుడుండును. ఈసూర్యుని కెటుచూచినను అండభాగము సమముగనుండును. ఈ యండము నశ్వరమైనది కాన మృతాండమని పిలువబడుచున్నది. ఈ మృతాండమువలన నైనవాఁడు గాన సూర్యుండు మార్తాండుడని పిలువబడుచున్నాడు ఈ యండమధ్యభాగము హిరణ్మయమైయున్నది. ఈ హిరణ్మయాండ ముత్పత్తిస్థానముగా గలవాడు కావున బ్రహ్మ హిరణ్మయ గర్భుడని చెప్పబడుచున్నారు. సూర్యబ్రహ్మల కీయండమువలననే ఈ రెండు నామములు గలిగినది. ద్విగ్విభాగము గూడ సూర్యునివల్లనే గలిగినది. సూర్యునవధిగాఁ జేసికొనియే ప్రాగాది చతుర్దిక్కులు మూలలు గగనంబు స్వర్గాంతరిక్షమర్త్య పాతాళాదు లేర్పడెను. సూర్యుండు సమస్త జీవరాశికంతయును నేత్రేంద్రియాధిష్ఠాతయై యున్నాడు.

—o—

లోకాలోకపర్వతమందు శ్రీమహావిష్ణు స్వరూపము.

శ్రీదేవీభాగవతము - అష్టమస్కంధము - అధ్యా, ౧౪.

శ్లో॥ విశుద్ధసత్త్వం చైశ్వర్యం వర్ధయన్భగవాన్హరిః। ఆస్తేసిద్ధ్యష్ట కోపేతో
విష్వక్సేనాది సంవృతః॥ ౧౨ ॥ నిజాయుధైః పరివృతో భుజదండై స్సమంతతః।
ఆస్తే సకలలోకస్య స్వస్తయే పరమేశ్వరః॥ ౧౩ ॥ ఆకల్పమేవం వేషం సగతో
విష్ణుస్సనాతనః। స్వమాయారచితస్యాస్యగోపీథాయాత్మసాధనః॥ ౧౪ ॥

శ్రీమద్భాగవతము - పంచమస్కంధము - అధ్యా. ౨౦.

తేషాం స్వవిభూతీనాం మహేంద్రాదీనాం లోకపాలానాం వివిధవీర్యోపబృంహణాయ - భగవాన్ పరమమహాపురుషో మహావిభూతి పతిరంతర్యామ్యాత్మనో విశుద్ధసత్త్వ ధర్మజ్ఞాన మహావైరాగ్యైశ్వర్యా ద్యష్టమహాసిద్ధ్యుపలక్షణం విష్వక్సేనాదిభి స్స్వపార్షద ప్రవరైః పరివారితో నిజవరాయుధోప శోభితై ర్భుజదండై స్సంధారయమాణస్తస్మిన్ గిరివరే సమంతాత్సకల లోకస్వస్తయ ఆస్తే॥ ౩౯ ॥ ఆకల్పమేవభగవానాత్మమాయా విరచిత వివిధలోకయాత్రా గోపీథాయేతి॥ ౪౦ ॥

—• శ్రీమహావిష్ణుస్వరూపము. •—

ఇంద్రాదిదేవతలకు నానావిధ సామర్థ్య ముకొఱకై సర్వోత్కృష్టుండును బరమ పురుషుండును, బ్రకృతిపురుషుల కధిపతియునగు శ్రీవాసుదేవుండు సర్వాంతరాత్మయై వర్ణాశ్రమాదికర్మయోగములచేతను ఆధ్యాత్మిక జ్ఞానముచేతను వైరాగ్యముచేతను అనుగృహీతమయి యణిమాద్యష్టైశ్వర్యపర్యంతమగు నుపాసనముచే దర్శనీయమగు శుద్ధసత్వస్వరూప దివ్యమంగళవిగ్రహమునుదాల్చి తనపరిచారక వరిష్ఠులగు విష్వక్సేనాదులతోఁ బరివృతుండై భుజాదండములందుఁ జక్రాది సాధనములతో బ్రకాశించి తనమాయచేఁ గల్పితమగు లోకముల రక్షణమందు అత్యాసక్తుండై సర్వలోకముల సుఖమును కల్యాణమునుగోరుచు లోకాలోక పర్వతమందు కల్పాంతము వఱకు శ్రీమహావిష్ణుస్వరూపుడు నివసించుచుండును.

—o—

లోకాలోకపర్వతమున లోకపాలురు.

శ్రీవిష్ణుపురాణము - ద్వితీయాంశము - అధ్యా. ౮.

శ్లో॥ లోకాలోకస్తు యశ్శైలః ప్రాగుక్తో భవతో మయా। లోకపాలాస్తు చత్వారః తత్రతిష్ఠంతి సువ్రతాః॥ ౮౨ ॥ సుధన్వా శంఖపాచ్చైవ కర్దమస్యాత్మజౌద్విజః। హిరణ్యరోమా చైవాన్యశ్చతుర్థః కేతుమానపి॥ ౮3 ॥ నిర్ద్వంద్వా నిరభిమానానిస్తంద్రా నిష్పరిగ్రహాః। లోకపాలస్థితా హ్యేతే లోకాలోకేచతుర్దిశం॥ ౮౪

శ్రీవాయుపురాణము - అధ్యా. ౫౦ - శ్లో॥ ౨౦౫, ౨౧౬, ౨౦౭.

ఇదేవిధముగనే శ్లోకాదులున్నందుచేత ఉదహరించలేదు. లోకపాలురు ౧ సుధన్వుడు, ౨ శంఖపాదుడు, 3 హిరణ్యరోముడు, ౪ కేతుమంతుడు. వీరలు ద్వంద్వరహితులు. అభిమాన శూన్యులు. పరిగ్రహములేనివారలు నిస్సంకల్పులు భగవదనుగ్రహ మునకు పాత్రులునై భగవదాజ్ఞతో లోకపాలురుగ నీలోకాలోక పర్వతశిఖరమునందు చతుర్దిక్కులయందునున్నారు. వీరలచే నీత్రివర్గమంతయు రక్షింపబడుచున్నది. కాబట్టి లోకపాలురని వీరికి పేరుగలిగెను. ఇదంతయు భగవద్విభూతిలీలావిశేషముగాఁ దెలియవలెను. భగవంతుఁ డనంతస్వరూపుడు. అన్ని పురాణములందు దీనిననుసరించిన ప్రమాణములేయున్నవి. భేదములులేవు.

లోకాలోకపర్వతమున కరీంద్రములు.

శ్రీదేవీభాగవతము - అష్టమస్కంధము - అధ్యా. ౧౮.

శ్లో॥ కవిభిస్తుసపంచాశత్కోటిభిర్గణితస్యచ॥ ౮ ॥ భూగోళస్య చతుర్థాంశో లోకాలోకాచలోమునే। తస్యోపరి చతుర్దిక్షు బ్రహ్మణా చాత్మయోనినా॥ ౯ ॥ నివేశితా దిగ్గజాయేతన్నామాని నిబోధత। ఋషభః పుష్పచూడోऽథవామనోऽథాపరాజితః॥ ౧౦ ॥ ఏతేసమస్తలోకస్య స్థితిహేతవ ఈరితాః। తేషాంచ స్వవిభూతీనాం బహువీర్యోపబృంహణమ్॥ ౧౦ ॥

శ్రీమద్భాగవతము - పంచమస్కంధం - అధ్యా. ౨౦.

సతుపంచాశత్కోటి గణితస్య భూగోళస్య తురీయ భాగోయం లోకాలోకాచలః తదుపరిష్టాచ్చ తస్సృష్ట్వాశా స్వాత్మయోని నాఖిలజగద్గురుణాధి నివేశితాయే దిగిభపతయః ఋషభః పుష్కరచూడో వామనోథ పరాజిత ఇతిసకలలోకస్థితి హేతవః॥ ౩౮ ॥ ఈలోకాలోక పర్వతోపరిభాగమున నాల్గుదిక్కులందును నిఖిలజగత్సృష్టికర్త బ్రహ్మ ౧ ఋషభము, ౨ పుష్కరచూడము, ౩ వామనము, ౪ అపరాజితమని పేరులుగల నాల్గుకరీంద్రములను సకలలోక క్షేమార్థముగ నిలిపెను. ఈ కరీంద్రములు లోకాదుల నియమిత స్థలములందుండునట్లునాకర్షించి స్వకీయవిభూతిబలముతో మహాబలము గలవైయున్నవి.

—o—

అలోకము.

శ్రీదేవీభాగవతము - అష్టమస్కంధం - అధ్యా. ౧౮.

శ్లో॥ యోంతర్విస్తార ఏతేన హ్యలోక పరిమాణకమ్। వ్యాఖ్యాతా యద్బహిర్లోకాలోక ఇతీరణాత్॥ ౧౫ ॥ తతః పరస్తాద్యోగేశ గతిం శుద్ధాం వదంతిహి॥

శ్రీవాయుపురాణము - భువనలోకము - అధ్యా. ౫౦.

అతః పరమనాలోక్య మగమ్యం సిద్ధసాధుభిః। దేవానామప్యవిదితం వ్యవహార వివర్జితం॥ ౫౫ ॥ పృథివ్యగ్న్యంబు వాయూనాం నభసశ్చ ద్విజోత్తమాః మహత్వమేవ మృషిభిర్వర్ణ్యతే నాత్రసంశయః॥ ౫౬ ॥

శ్రీమత్స్యపురాణం - అధ్యాయం ౧౨౩.

శ్లో॥ తథావ్యాలోక ఆకాశో పరిచ్ఛిన్నాని సర్వశః। పాత్రేమహతి పాత్రాణి యథావ్యాంతర్గతానిచ॥ ౫౭ ॥ 'ప్రకాశశ్చ ప్రకాశశ్చలోకాలోకః సఉచ్యతే। అలోకస్తత్ర చార్వాక్ చనిరాలోకాస్తతఃపరమ్॥ ౪౭ ॥

—♦ అ లో క వి వ ర ము. ♦—

భూతాదులతోను గుణాదులతోను వీటిసంబంధేంద్రియాదులకు నతీతమై స్థూలముతో అలోకమనియు అజ్ఞానముతో అవ్యక్తమనియుఁబిలువబడు నదియలోకము. ఇయ్యది అతీంద్రియులకు గోచరము. లోకాదులకుఁ గారణరూపమే అలోకము. అజ్ఞానమునకు కారణరూపమే అవ్యక్తము. ఈ అవ్యక్తమునుగుఱించి యిందులోఁ బూర్వభాగమగు నాధ్యాత్మిక ప్రకరణమున వివరించియున్నాను. సర్వబ్రహ్మాండములకును నీలాగుననే అలోకావరణమున్నది. సర్వజీవరాసులకును ద్రిమూర్తులకు సహితము అవ్యక్తమున్నది. ద్వంద్వమునకు నిదేకారణము. మనకు గలవ్యక్త ప్రపంచమంతయును అవ్యక్తావరణమునకులోనైనదే. ఈ అవ్యక్తమునుగాని అలోకమునుగానిఁ ప్రకృతివిజ్ఞానములో నెంతమాత్రము దెలియజాలము. కేవల స్వరూప జ్ఞానులు, తత్త్వవేత్తలు, అతీంద్రియులు, భూతాతీతులు ద్వంద్వరహితులు మాత్రము దీని తెలిసికొందురు. సంపూర్ణమేకముతో అద్వితీయాత్మయనియు భిన్నముతో రెండవ దవ్యక్తమనియు బిలుఁవఁబడును. మాయయని అజ్ఞానమని అలోకమని, తమస్సని రెండవదానికిఁ బర్యాయపదములు. ప్రతిదానికిని నీఆవరణ మంత్యములోనున్నది.

—o—

లో క వి వ ర ము.

శ్రీవాయుపురాణము - అధ్యా. ౫౦ పుట. 23

అండస్యాంతస్త్విమే లోకాః సప్తద్వీపాచమేదినీ। భూర్లోకశ్చ భువశ్చైవ తృతీయః స్వరితిస్మృతః। మహర్లోకో జనశ్చైవ తపఃసత్యశ్చ సప్తమః॥ ౭౯ ॥ ఏతేసప్త కృతాలోకా శ్ఛత్రాకారావ్యవస్థితాః। స్వైకైరావరణైః సూక్ష్మైర్ధార్యమాణ పృథక్ పృథక్॥ ౮౦ ॥

శ్రీవాయుపురాణము - భువనవిన్యాసము - అధ్యా. ౪౯. పుట. ౭౧

అండస్యాంస్త్విమే లోకాః సప్తద్వీపాచ మేదినీ। భూర్లోకోఽథ భువర్లోకః స్వర్లోకోఽథ మహాస్తథా॥ ౧౪౮॥ జనస్తపస్తథా సత్యమేతావాన్ లోకసంగ్రహః। ఏతావానేవ విజ్ఞేయో లోకాంస్త్వైవచ తత్పరః॥ ౧౪౯॥ కుంభస్థాయీ భవేద్యా దృక్ ప్రతీచ్యాం ఉశిచంద్రమాః। ఆదిత్యః శుక్లపక్షస్య వపురండస్య తద్విధం॥ ౧౫౦ అండానా మీదృశానాంతు కోటయోజ్ఞేయాః .సహస్రశః। తిర్యగూర్ధ్వమధస్తాచ్చ కారణ స్యావ్యయాత్మనః। కారణైః ప్రాకృతైస్తత్రిహ్యావృతం ప్రతిసప్తభిః॥ ౧౫౧ దశాధిక్యేవ చాన్యోన్యం ధారయంతి పరస్పరం। పరస్పరావృతాః సర్వే ఉత్పన్నాశ్చ పరస్పరాత్॥ ౧౫౨॥ చంద్రాదిత్యౌ ప్రవర్తస్తుయే లోకాః ప్రథితాబుధైః। తేలోకా ఇత్యభిహితా జగతశ్చనసంశయః॥ ౧౬౨॥

శ్రీమద్భాగవతము - పంచమస్కంధము - అధ్యా. ౨౦.

లోకాలోక ఇతిసమాఖ్యాయద నేనాచలేన లోకాలోక యోంతర్వర్తి నావ్యవస్థాప్యత ఇతి సలోకత్రయాంతే పరిత ఈశ్వరేణవిహితః యస్మాత్సూర్యాదీనాం ధ్రువాపవర్గాణాం జ్యోతిర్గణానాంగభస్తయోఽర్వాచీనాం స్త్రీన్ లోకానావిత న్వానానకదా చిత్పరాచీనా భవితు ముత్సహంతే॥ ౩౬॥ తావదున్నహమాయామః ఏతా వానేవ లోకవిన్యాసో మానలక్షణసంస్థాభిశ్చింతితః కవిభిః॥ ౩౭॥ సతువం చాశత్కోటి గుణితస్య భూగోళస్య తురీయభాగోయం లోకాలోకాచలః

శ్రీదేవీభాగవతము - అష్టమస్కంధము - అధ్యా. ౧౪.

అండమధ్య గతస్సూర్యో ద్యావాభూర్యోర్వ్యదంతరమ్॥ ౧౬॥ సూర్యాండ గోళయోర్మధ్యే కోట్యస్స్యుః పంచవింశతిః। మృతేఽడఏష ఏతస్మిన్ జాతోమార్తాండ శబ్దభాక్॥ ౧౭॥ హిరణ్య గర్భ ఇతి హిరణ్యాండ సముద్భవః। సూర్యేణహి విభజ్యంతే దిశఃఖం ద్యౌర్మహీభిదా॥ ౧౮॥ స్వర్గాపవర్గా నరకాఅసౌకాంసి చ సర్వశః। దేవతిర్య జ్మనుష్యాణాం సరీసృప సవీరుధామ్॥ ౧౯॥ సర్వజీవనికాయానాం సూర్యఆత్మాదృగీశ్వరః। ఏతావాన్భూమండలస్య సన్నివేశ ఉదాహృతః॥ ౨౦॥ ఏతేనహి దివోమానం వర్ణయంతిచతద్విదః। ద్విదళానాంచ నిష్పావా దీనాంచ దళ యోర్యథా॥ ౨౧॥ అంతరేణ తయోరంతరిక్షం తదుభయ సన్ధితమ్। యన్మధ్యగశ్చ భగవాన్భానుర్వై తపతాంవరః॥ ౨౨॥ ఆతపేన త్రిలోకీంచ ప్రతపత్యేవభాసయన్॥

దీనియభిప్రాయము లోకాలోక పర్వతమునందే వివరించినందుచేత నిట వ్రాయలేదు.

శింశుమార వివరము - వేదప్రమాణము,

ఈబ్రహ్మాండాకార విశ్వములో నీశింశుమారమునే సర్వులు ముఖ్యముగ దెలియవలెను. దీనితో ఇహపరసాధన ఫలములను బొంది తుదకు పరాపరమగు ఆత్మను బొందవచ్చును. ఈబ్రహ్మాండాకార విశ్వములో నీశింశుమారము మధ్యలో హృదయస్థాన కేంద్రముగ నున్నది. విశ్వవిరాడీశ్వర శరీరమునకు శింశుమారము హృదయస్థానము. ఆత్మప్రకాశ లోకహృదయ పుండరీకము. ప్రతిజీవశరీరమందును విరాడీశ్వర శరీరమందును నుండును. సమష్టి శరీరము హృదయస్థానము వ్యష్టిశరీరమునకు శిరస్థానము. మనహృదయస్థానమందు ఆదిత్యుడెటులనున్నాడో శింశుమారములోను జగదాదిత్యుడటులనే ప్రకాశించి సర్వాధారాత్మ స్వరూపచైతన్యుడుగ స్వప్రకాశుడై సర్వమూలముగనున్నాడు. శింశుమారములో ముఖ్యముగ గ్రహించవలసినది ఉపాసింపవలసినది నీఆదిత్యునే ఈ ఆదిత్యప్రధానముతో గాయత్రీస్వరూపముగ నీశింశుమారమునే సంధ్యలయందుపస్థానముగ విధిగ నిత్యమును మనవేద ఋషులు బఠింపజేసిరి. శింశుమారము సర్వదేవతాత్మకము. సర్వతేజోరూపము. సర్వతారారూపము. దీనిచే శ్రీమహావిష్ణు కుండలీభూత దివ్యరూప దేహమని పురాణములందు ప్రధానముగ దెలిపిరి శింశుమారమును నిత్యము సంధ్యలయందు ధ్యానించువారల పుణ్యము మహాతిశయమనికూడ వాకుచ్చిరి. మనమాలోచించి చూడ ప్రత్యక్షప్రమాణముగ నున్నది. ఇది సర్వులకు ధ్యానాదియోగాదులకును తత్త్వస్వరూపులకును, మూలస్థానగమ్యగతిగ కూడనున్నది. దీనియుపాసనా క్రమమును వేదమంత్రములతోను స్తావకములతోను నిందులోనే సహితము వివరించినాను శింశుమారము మొదటిస్వర్గము. ఈ బ్రహ్మాండములో సర్వభ్రమణలకు సృష్టిస్థితిలయాదులకునుగూడ శింశుమారమొక ముఖ్యకారణము. ఇది ప్రకాశముతోనుండు నంతకాలను సర్వమును బ్రకాశింపజేయుచుండును. జీవులహృదయములోనున్న ప్రాణచైతన్యమువలె నీబ్రహ్మాండములో నిదిప్రాణచైతన్య చిత్స్వరూపముగనున్నది. ఇదినేత్రస్వరూపము, జ్ఞానస్వరూపము. రాత్రింబగళ్లకు నిదేకారణరూపము. దీని చలనముతో ధ్రువునికిని ధ్రువాదూర్ధ్వములోగల బ్రహ్మలోకమువఱకు కాలగతికి నిదేకారణము దీనిచలనముతోనే మనుకల్పములు, బ్రహ్మకల్పములు, యుగాదులు పరివర్తనములు, భుక్తములగుచున్నవి. ప్రళయములు సృష్టియును దీనివలననే

గలుగుచున్నవి. ఈ బ్రహ్మాండమును గడియారములోని సెకండ్ల యంత్రము వంటిది. జీవులహృదయములో గుండెవంటిది. ఇది జీవేశ్వర సంబంధైక్య సంధిస్థానము. దీని యాకారము కుండలాకృతిగ నున్నందుచేత కుండలీభూతమని వర్ణించిరి. శ్రీమహా విష్ణు దివ్యదేహమనిన స్థితివ్యాప్తితో ప్రకాశముతో నున్నదని అర్థము. దీనిలో సర్వము ప్రారంభసృష్టిగా గలిగినవెనుక నే మనలోకము ద్వితీయమగు సృష్టిగ నేర్పడెను. ప్రకృతము మనకుగల సర్వాధార విద్యుచ్ఛక్తి శింశుమారములోనిదే ప్రణవస్వరూపమే శింశుమారము. ఇట్టిదివ్యరూపమునకు అధ్యాత్మికోపాసనాది ధ్యానయోగమే ముఖ్యమార్గము. గమ్యము.

శింశుమార నామకరణముతో సర్వులకుభయముగలుగవచ్చును. ఇది సామాన్యార్థముగాని. జ్ఞానార్థమగు వేదార్థముగాదు. శింశుమారమనినను శిశుమారమనినను నొకటే. "సంస్కృత శబ్దార్థకల్పతరు గ్రంథములోను నానార్థ రత్నమాలలో శింశుమారమనే యున్నది. సత్త్వరూపవిష్ణువని, వంకరగా ధనురాకారముగ నుండుట చేత కుండలీభూత శ్రీమహావిష్ణు దివ్యదేహమని వర్ణించిరి. శిశుమారమనగ పిల్లలను జంపునదని యర్థము. పిల్లలనగ తత్వార్థము అజ్ఞానులని స్పష్టముగాన అజ్ఞానము ను బోగొట్టునదనిఅర్థము. శింశుమారము తేజఃప్రధానమైనందుచేత స్వర్గలోకమన బడును. ఇది తేజోరాశిలోకము. శింశుమారము మకరాకారమనియు, వృశ్చికాకారమనియు, మీనాకారమనియు పురాణములందు వర్ణింపబడినది. శింశుమారములో కక్ష్యలు మండలాదులు క్రిందినుండి విశాలములతో వలయములుగ క్రమముగ పైకిపోనుపోను మండలవిస్తారములు చాలచిన్నవిగనే వంపులుగనుండుటచేత పైఆకారముల కవకాశము గలిగెను.

శింశుమారపుచ్ఛము ధ్రువమునంటి తలక్రిందై వ్రేలాడుచు తిరుగుచుండును. ఇది వంకరగా నుండుటచేత తిరుగుటకు సాధ్యమై అనుకూలముగనున్నది. చక్రగానుండి తిరుగుటకంటె మధ్యేవంపులుగ నుండి తిరుగుటలో చాలసులభసాధ్యము లుగ మనఅనుభవములోనున్నది. శ్రీమదాంధ్రభాగవతములో శ్రీమహాభక్త పోతనగారు వర్ణించుటలో తలక్రిందై వటుప్రవమైయున్నదని పంచమస్కంధములో రెండవఆశ్వాసములో గార పద్యమున వివరించినారు క్రమముగ శింశుమారములో విషయాదులన్నిటిని ముందువిమర్శించినదానిని చూడవచ్చును.

—◆ శింశుమార ధ్యానము - వేద ప్రమాణము. ◆—

ఆరణ్యకము, స్వాధ్యాయబ్రాహ్మణము. ఆరణ్యకం; ద్వితీయప్రశ్న రెండవది కడపటి ఖండము ౧౮ ది.

హరిః ఓం భూః ప్రపద్యే భువః ప్రపద్యేస్వః ప్రపద్యే భూర్భువస్స్వః ప్రపద్యే బ్రహ్మప్రపద్యే బ్రహ్మకోశం ప్రపద్యేఽమృతం ప్రపద్యే అమృతకోశం ప్రపద్యే చతుర్జాలం బ్రహ్మకోశం యంమృత్యుర్నావపశ్యతి తంప్రపద్యే దేవాన్ప్రపద్యే దేవపురంప్రపద్యే పరీవృతో వరీవృతో బ్రహ్మణా వర్మణాఽహం తేజసా కశ్యపస్య యస్మై నమస్తచ్ఛిరో ధర్మోమూర్ధానం బ్రహ్మోత్తరాహను ర్యజ్ఞోఽధరావిష్ణుర్హృదయగ్ం సంవత్సరః ప్రజనన మశ్వినా పూర్వపాదా వత్రిర్మధ్యం మిత్రావరుణావ పరపాదావగ్నిః పుచ్ఛస్య ప్రథమంకాణ్డం తత ఇన్ద్రస్తతః ప్రజాపతి రభయం చతుర్థగ్ం సవాఏషదివ్యశ్శాక్వర శ్శిశుమారస్తగ్ం హ య ఏవం వేదాప పునర్మృత్యుం జయతి జయతి స్వర్గం లోకం నాధ్వని ప్రమీయతే నాగ్నౌప్రమీయతే నాప్సుప్రమీయతే నానపత్యః ప్రమీయతే లఘ్వాన్నో భవతి ధ్రువస్త్వమసి ధ్రువస్యక్షిత మసిత్వం భూతానా మధిపతి రసిత్వం భూతానాగ్ం శ్రేష్ఠోసిత్వాం భూతాన్యుప పర్యావర్తన్తే నమస్తే నమస్తే నమస్సర్వంతే నమో నమ శ్శిశుమారాయ నమః ౧౯ ॥ ౨౩

ఇందులోపాఠభేదములు. నాప్సుప్రమీయతే నాగ్నౌప్రమీయతే నమస్తే నమస్సర్వంతేనమః ఇత్యేతావదేవ ద్రవిడపాఠః.

దీనిని ప్రధానముగఁజేసుకొని సంధ్యోపస్థానములో దీనికిఅనుగుణముగాఁగల క్రియాకర్మఫలమగు సీక్రింది మంత్రమును ముఖ్యముగా గ్రహింపఁజేసిరి. శింశుమారములోఁగల సర్వమునుద్దేశించి నమస్కారపూర్వకముగ నిత్యము నాచరింపఁజేసిరి.

ఓం నమః ప్రాచ్యైదిశే యాశ్చ దేవతా ఏతస్యాంప్రతివసంత్యేతాభ్యశ్చ నమోనమో దక్షిణాయైదిశే యాశ్చ దేవతా ఏతస్యా ప్రతివసంతి ఏతాభ్యశ్చనమో నమః ప్రతీచ్యైదిశే యాశ్చదేవతా ఏతస్యాం ప్రతివసంత్యేతాభ్యశ్చ నమోనమ ఉదీచ్యైదిశే యాశ్చదేవతా ఏతస్యా ప్రతివసం త్యేతాభ్యశ్చ నమోనమ ఊర్ధ్వాయైదిశే యాశ్చదేవతా ఏతస్యాం ప్రతివసం త్యేతాభ్యశ్చ నమోనమోఽధరాయైదిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతివసంత్యేతాభ్యశ్చ నమో నమోఽవాంతరాయైదిశే యాశ్చదేవతాఏతస్యాం ప్రతివసంత్యేతా భ్యశ్చ నమోనమో గఙ్గాయమున యో ర్మధ్యేయేవసన్తి తేమేప్రసన్నాత్మా నశ్చిరంజీవితం వర్ధయన్తి నమోగఙ్గాయమున యోర్మునిభ్యశ్చ నమోనమో గఙ్గాయమునయోర్మునిభ్యశ్చనమః॥ ౨౧ - ౨౮

దీనిని మనపృథివిలో భారతదేశములోఁగల సర్వమునుగుఱించి పైవిధమునననుసరించు నీలోకములోఁగల సర్వమును స్తుతినమస్కారపూర్వకముతోఁ బఠింపఁజేసిరి.

—♦ ధ్యానశ్లోకాదులు. ♦—

శ్లో॥ పీఠంయస్యాద్ధరిత్రీ జలధరకలశం లింగమాకాశమూర్తిం నక్షత్రం పుష్పమాలా గ్రహగణ కుసుమం నేత్రచంద్రార్కవహ్నా కుక్షేస్సప్త సముద్రం భుజగిరిశిఖరాం సప్తపాతాళపాదం వేదం వక్త్రం షడంగం దిశిదిశివదనం దివ్యలింగం నమామి॥

ఈశ్లోకమును వేదపఠనానంతరము చెప్పవలెను. రాత్రిలందు మాత్రము శింశుమార ధ్యానము ముఖ్యమని శ్రీవాయుపురాణమందు ప్రమాణమున్నది. ప్రాచీన సాంప్రదాయమటులనే యున్నది. శింశుమారము ప్రతిభూతములోనున్నది. మన మున్నపృథివీభూత లోకము లో శింశుమారము మన భరతభూమి. శింశుమారమనఁగా సర్వదేవతలు, ఋషులు, నక్షత్రములు. గంగ మున్నగునవి కలపవిత్రక్షేత్ర పుణ్యభూమి, ధ్యానభూమి, తీర్థభూమి, దర్శనీయపావనభూమిగా దెలియవలెను. ఇది వేదములు, ఉపాసనలు, కర్మలు, జ్ఞానము, భక్తియోగాదులన్నిటికి నిలయభూమి. అందుచేత

నిదియే శింశుమారాకారముగఁగూడ నున్నది. ఈలాగుననే శింశుమారమును సర్వత్ర సమన్వయము చేయవలెను.

శ్రీవాయుపురాణము - భువనకోశం - అధ్యా. ౫౨.

ఏవంధ్రువానిబద్ధోఽసౌ సర్వతేజ్యోతిషాంగణః సైష తారామయో జ్ఞేయః శిశుమారో ధ్రువో దివి, యదహ్నా కురుతే పాపం దృష్ట్వాతం నివిముచ్యతే॥ ౯౦॥ యావత్యశ్చైవ తారాస్తాః శిశుమారాశ్రితా దివి, తావంత్యేవతు వర్షాణి జీవంత్యభ్యధికానితు॥ ౯౧॥ శాశ్వతః శిశుమారోఽసౌ విజ్ఞేయః ప్రవిభాగశః, ఉత్తానపాదస్తస్యాథో విజ్ఞేయో హ్యుత్తరో హనుః॥ ౯౨॥ యజ్ఞోఽధరస్తు విజ్ఞేయో ధర్మో మూర్ధానమాశ్రితః, హృదినారాయణః సాధ్యః అశ్వినౌ పూర్వపాదయోః॥ ౯౩॥ వరుణశ్చార్యమాచైవ పశ్చిమే తస్యసక్థిని, శిశ్నః సంవత్సరస్తస్య మిత్రోఽపానే సమాశ్రితః॥ ౯౪॥ పుచ్ఛేఽగ్నిశ్చ మహేంద్రశ్చ మరీచిః కశ్యపో ధ్రువః తారకాః శిశుమారశ్చ నాస్తమేతి చతుష్టయం॥ ౯౫॥ నక్షత్రచంద్ర సూర్యాశ్చ గ్రహాస్తారాగణైః సహ, ఉన్ముఖాభిముఖాః సర్వే చక్రీభూతాశ్రితా దివి॥ ౯౬॥ ధ్రువేణాధిష్ఠితాః సర్వేధ్రువమేవ ప్రదక్షిణం, ప్రయాంతీహ పరం శ్రేష్ఠమేధీభూతం ధ్రువందివి॥ ౯౭॥ ధ్రువాగ్నికశ్యపానాంతు వరశ్చాసౌ ధ్రువః స్మృతః, ఏకఏవ భ్రమత్యేష మేరుపర్వతమూర్ధని॥ ౯౮॥ జ్యోతిషాంచక్రమేతద్ధి సదా కర్షత్యవాఙ్ముఖః। మేరుమాలోకయత్యేష ప్రయాతీహ ప్రదక్షిణం॥ ౯౯॥ ఇతి మహాపురాణే వాయుప్రోక్తే ధ్రువచర్యానామ ద్విపంచాశోఽధ్యాయః॥ ౫౨॥

—♦—

శింశుమారము - పురాణప్రమాణము.

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. ౯.

శ్రీపరాశరః

తారామయం భగవతశ్శింశుమారాకృతిప్రభోః, దివిరూపం హరేర్యత్తు తస్యపుచ్ఛే స్థితోధ్రువః॥ ౧॥ సైషభ్రమన్ భ్రామయతి చంద్రాదిత్యాదికాన్ గ్రహాన్, భ్రమంత మనుతంయాంతి నక్షత్రాణిచ చక్రవత్॥ ౨॥ సూర్యాచంద్రమసౌ తారా నక్షత్రాణి గ్రహైస్సహ, వాతానీక మయైర్బంధైః ధ్రువేబద్ధాని తానివై॥ 3॥ శింశుమారాకృతిప్రోక్తం యద్రూపం జ్యోతిషాందివి, నారాయ

ణోzయనం ధామ్నాం తస్యాధారస్స్వయంహృది॥ ౪ ॥ ఉత్తానపాదపుత్రస్తు తమా రాధ్యజగత్పతిం, సతారా శింశుమారస్యధ్రువః పుచ్ఛేవ్యవస్థితః॥ ౫ ॥ ఆధారశ్శింశు మారస్య సర్వాధ్యక్షో జనార్దనః, ధ్రువస్యశింశుమారశ్చ ధ్రువేభానుర్వ్యవస్థితః ౬ తదాధారం జగచ్చేదం సదేవాసుర మానుషం. యేన విప్రవిధానేన తన్మమైక మనా శ్శృణు॥ ౭ ॥ వివస్వానష్టభిర్మాసై రాదాయాపో రసాన్వితాః, వర్షత్యేవత తశ్చా న్నం అన్నాదప్యఖిలంజగత్ ॥ ౮ ॥ వివస్వా నం శుభిస్తీక్ష్ణైరాదాయ జగతోజలం, సోమేముంచత్యథే దుశ్చవాయునాడీ మహ్యోర్వ్జ॥ ౯ ॥ నాశ్రైర్విక్షిపతేzభ్రేషు ధూమాగ్న్యనిలమూర్తిషు॥ ౯ ॥ ఇదేవిధముగనే శ్రీదేవీభాగవతములో అష్టమ స్కంధం అధ్యాయం ౧౭ లో నున్నది.

శ్రీవిష్ణుపురాణము - ద్వితీయాంశం - అధ్యా. ౧౨.

శింశుమారస్తు యఃప్రోక్త స్సధ్రువో యత్రతిష్ఠతి, సన్నివేశంచ తస్యాపి శ్రుణుష్వమునిసత్తమ ॥ ౧౯ ॥ యదన్హాకురుతేపాపం దృష్ట్వాతం నిశిముచ్యతే, యావత్యశ్చైవ తారాస్తా శింశుమారాశ్రితాదివి, తావంత్యేవతు వర్షాణి జీవంత్య భ్యధికానితు॥ 3౦ ॥ ఉత్తానపాదస్తస్యాధో విజ్ఞేయోహ్యుత్తరోహనుః, యజ్ఞోధర్మ శ్చవిజ్ఞేయో ధర్మోమూర్ధాన మాశ్రితః॥ 3౧ ॥ హృదినారాయణశ్చాస్తే అశ్వినౌ పూర్వపాదయోః, వరుణశ్చార్యమాశ్చైవ పశ్చిమే తస్యసక్థినీ॥ 3౨ ॥ శిశ్నేసం వత్సరస్త్య మిత్రోపానం సమాశ్రితః॥ 33 ॥ పుచ్ఛేగ్నిశ్చ మహేంద్రశ్చ కాశ్య పోథ తతోధ్రువః, తారకాశింశుమారస్య నాస్తమేతి చతుష్టయం॥ 3౪ ॥ ఇత్యేష సన్నివేశోయః పృథివ్యా జ్యోతిషాంతథా, ద్వీపానా ముదధీనాంచ పర్వతానాంచ కీర్తితః॥ 3౫ ॥ వర్షాణాంచ నదీనాంచ యే చతేషు వసంతివై, తేషాంస్వరూప మాఖ్యాతం సంక్షేపశ్శ్రూయతాం పునః॥ 3౬ ॥ యదంబువైష్ణవః కాయస్తతో విప్రవసుంధరా, పద్మాకారాసముద్భూతా పర్వతాబ్ధ్యాది సంయుతా॥ 3౭ ॥ జ్యో తీంషి విష్ణుర్భువనానివిష్ణు ర్వనానివిష్ణుర్గిరయోదిశశ్చ, నద్యస్సముద్రాశ్చ సఏవసర్వం యదస్తియన్నాస్తిచవిప్రవర్య॥ 3౮ ॥ జ్ఞానస్వరూపో భగవాన్ యతోసావశేష మూర్తిర్నతువస్తుభూతః, తతోహిశైలాబ్ధి ధరాదిభేదాన్ జానీహివిజ్ఞాన విజృంభి తాన్॥ 3౯ ॥ యదాతుశుద్ధం నిజరూపి సర్వం కర్మక్షయేజ్ఞాన మపాస్తదోషం, తదా హిసంకల్ప తరోః ఫలానిభవంతినో వస్తుషువస్తుభేదాః॥ ౪౦ ॥ వస్త్వస్తి కింకుత్రచి దాది మధ్యపర్యంతహీనం-చసదైకరూపం యచ్చాన్యథాత్వం ద్విజయాతి భూయోన

తత్తథా తత్ర ఘటో హి తత్త్వం॥ ౮౧॥ మహీ ఘటత్వం ఘటతః కపాలికా కపాలికా చూర్ణరజస్తతోణుః, జనైః స్వకర్మస్తిమితాత్మ నిశ్చయైరాలక్ష్యతే బ్రూహి కిమత్ర వస్తు॥ ౮౨॥ తస్మాన్న విజ్ఞానమృతేస్తి కించిత్క్వచిత్కదాచి ద్ద్విజవస్తుజాతం, విజ్ఞాన మేకం నిజకర్మభేద విభిన్నచిత్తైర్బహుధాభ్యుపేతం॥ ౮౩॥ జ్ఞానం విశుద్ధం విమలంచ నిత్యమశేషశోకాది నిరస్తసంగం, ఏకస్సదైకం పరమః పరేశస్స వాసుదేవో నయతోన్యదస్తి॥ ౮౪॥ సద్భావ ఏవో భవతో మయోక్తో జ్ఞానం యథా సత్య మసత్యమన్యత్। ఏతత్తు యత్సం వ్యవహారభూతం తత్రాపి భోక్తం భువనాశ్రితం తే॥ ౮౫॥ యజ్ఞః పశుర్వహ్ని రశేష ఋత్విక్సోమస్సురా స్స్వర్గమయశ్చ కామః। ఇత్యాదికర్మాశ్రిత మార్గదృష్టం భూరాది భోగాశ్చ ఫలాని తేషాం॥ ౮౬॥ యచ్చైతద్భువనగతం మయా తవోక్తం సర్వత్ర వ్రజతిహి తత్ర కర్మవశ్యః। జ్ఞాత్వైతద్ధ్రువ మచలం సదైకరూపం తత్కుర్యాద్విశతిహి యేన వాసుదేవం॥ ౮౭॥ ఇతి శ్రీవిష్ణుపురాణే ద్వితీయాంశే ద్వాదశాధ్యాయః భువనకోశస్సమాప్తః॥

శ్రీమద్దేవీభాగవతము - అష్టమస్కంధం - అధ్యా. ౧౭.

జ్యోతిశ్చక్రం కేచిదేతచ్ఛింశుమారస్వరూపకం, సోపయోగం భగవతో యోగధారణ కర్మణి॥ ౧౧॥ యస్యావాక్శిరసః కుండలీభూత వపుషో మునే, పుచ్ఛాగ్రే కల్పితో యోఽయం ధ్రువ ఉత్తానపాదజః॥ ౧౨॥ లాంగూలేఽస్యచ సంప్రోక్తః ప్రజాపతిరకల్మషః, అగ్నిరింద్రశ్చ ధర్మశ్చ తిష్ఠంతే సురపూజితాః॥ ౧౩॥ ధాతావిధాతా పుచ్ఛాంతే కట్యాం సప్తర్షయస్తతః, దక్షిణావర్తభోగేన కుండలాకారమీయుషః॥ ౧౪॥ ఉత్తరాయణ భానీహ దక్షపార్శ్వేఽర్పితానిచ, దక్షిణాయన భానీహ సవ్యపార్శ్వేఽర్పితానిచ॥ ౧౫॥ కుండలాభోగ వేశస్య పార్శ్వయోరుభయోరపి, సమసంఖ్యాశ్చావయవా భజంతికజనందన॥ ౧౬॥ అజవీథిపృష్ఠభాగే ఆకాశసరిదాదరే, పునర్వసుశ్చ పుష్యశ్చ శ్రోణ్యోర్దక్షిణ వామయోః॥ ౧౭॥ ఆర్ద్రాశ్లేషే పశ్చిమయోః పాదయోర్దక్షవామయోః అభిజిచ్చోత్తరాషాఢా నాసయోర్దక్షవామయోః॥ ౧౮॥ యథాసంఖ్యంచ దేవర్షే శ్రవిష్ఠా జలభంతథా, కల్పితే కల్పనా విద్భిర్నేత్రయోర్దక్షవామయోః॥ ౧౯॥ ధనిష్ఠాచైవ మూలంచ కర్ణయోర్దక్షవామయోః, మఘాదీన్యష్ట భానీహ దక్షిణాయన గానిచ॥ ౨౦॥ యుంజీత వామపార్శ్వీయ వంక్రిషు క్రమతో మునే, తథైవమృగ శీర్షాదీ న్యుదగ్భానిచయానిహి॥ ౨౧॥ దక్షపార్శ్వీయవం క్రికేషు ప్రాతిలోమ్యేవ యోజయేత్, శతతారా తథా

జ్యేష్ఠాస్కంధయో ర్దక్షవామయోః॥ ౨౨ ॥ అగస్తిశ్చోత్తరహనా వధరాయాం హనౌ యమః, ముఖేష్వంగారకః ప్రోక్తో మన్దః ప్రోక్త ఉపస్థకే ॥ ౨౩ ॥ బృహస్పతిశ్చ కకుది వక్షస్యగ్రే గ్రహాధిపః, నారాయణశ్చహృదయే చంద్రో మనసి తిష్ఠతి॥ ౨౪॥ స్తనయో రశ్వినౌ నాభ్యా ముశనాః పరికీర్తితః, బుధః ప్రాణాపానయోశ్చ గళే రాహుశ్చ కేతవః॥ ౨౫॥ సర్వాంగేషు తథా రోమకూపే తారాగణాస్స్మృతాః, ఏతద్భగవతో విష్ణో స్సర్వదేవమయం వపుః॥ ౨౬॥ సంధ్యాయాం ప్రత్యహం ధ్యాయే త్ప్రయతో వాగ్యతో మునిః, నిరీక్షమాణశ్చోత్తిష్ఠే న్మంత్రేణానేన ధీశ్వరః॥ ౨౭॥ నమో జ్యోతిర్లోకాయ కాలాయా నిమిషాం పతయే, మహాపురుషాయాభి ధీమహీతి॥ ౨౮॥ గ్రహర్క్షతారామయ మాధిదైవికం పాపాపహం మంత్రకృతాం త్రికాలమ్, నమస్యతస్స్మరతో వా త్రికాలం నశ్యేత తత్కాల జమాశుపాపమ్॥ ౨౯॥ ఇతి శ్రీమద్దేవిభాగవతే మహాపురాణే అష్టమసంధే సప్తదశోఽధ్యాయః

—♦ శింశుమారము ♦—

శింశుమారమును గ్రహనక్షత్ర జ్యోతిశ్చక్రరూప పరమాత్మయని కర్మయోగులు సాధించుచున్నారు. ఇందులోఁగల సూర్యచంద్రులిద్దరు ప్రతిదర్శయందు భిన్నసంవత్సర మాసరాశి చక్రగతులయ్యుఁ గలియుదురు. సూర్యుఁడు సంవత్సరాది వ్యావహారిక పంచసంవత్సరమయు సమష్టియుగ కల్పము మొదలు పంచఋత్వాది ఋతుకల్పమువరకేకాక, "యత్పుణ్యం నక్షత్రం, తద్వత్కుర్వీతోపవ్యుషం" "దేవస్య సవితుః ప్రాతః ప్రసవః ప్రాణః, వరుణస్యసాయ మాసవోఽపానః"అను ప్రమాణములబట్టియుఁ గాలపంచక విభక్తమగు దినకాలావయములోని "సమానసాహ్నః పంచపుణ్యానినక్షత్రాణి"యను శ్రుతిప్రమాణమునుబట్టియు నక్షత్రమానపర్యంతము కాదిమావసానక స్పర్శఖండములోఁ బ్రతివర్గములోను వర్ణపంచకరూపుఁడై విభజింపఁబడినట్లే చంద్రుఁడుకూడ మాతృకాద్యంతములందు సాయంపద్వృతం వర్షకల్పాశ్రయముచేఁ ద్విశక్తిరూపుఁడై త్రినాభిచక్రమందు సంచారములుగలిగి ప్రవర్తకుఁడగుచున్నాఁడు. చంద్రుఁడు దేవిమాన మానసకల్పములోఁ ద్వరితగతిచే శుక్లకృష్ణగతి భేదములతోఁ దినమాసపూర్ణగతిని మార్పులతో సూర్యునివలెనే తనఋతుకల్పములో ఋత్వయనాది భేదములకుఁదానే హేతుభూతుఁడై దర్శయందు సూర్యునితో ఏకనక్షరాశిగతినిఁబొంది ఏకాకిగాఁజరించుచున్నాఁడు. శ్రుతి "సూర్యఏకాకీచరతి చంద్రమాజాయతేపునః"-(బ్రహ్మోద్యమంత్రము) కర్మసాక్షియు, జగజ్జనకుఁడు, వైదేహుఁడు

డునగు సూర్యునివలన మరల మరల మాసాదియందుఁ బుట్టుచున్నాఁడు. "పూర్వాపరం చరతో మాయయైతౌ శిశూ క్రీడన్తౌ పరియాతో అధ్వరం, విశ్వాన్యన్యో భువనాభిచష్టే, ఋతూనన్యోవిదధజ్జాయతే పునః" అని సూర్యాచంద్రమససూక్త మంత్రమునందున్నది. నక్షత్ర ధ్రువచక్రమును వేదోక్త యజ్ఞ కాలార్థ సిద్ధికొరకు వ్యావహారికులును, భౌమధ్రువమాత్ర సన్నివిష్టులునగు చంద్రసూర్యులు దివ్యధ్రువమునకుఁ బ్రతిరూపులైనట్లు కొన్నిమతములతో నక్షత్రధ్రువ శింశుమారమునుగూడ ధారణాయోగ సిద్ధికొరకై వర్ణించిరి. ఎటులన దేవ యమ నక్షత్ర చక్రములో దేవనక్షత్రములు దక్షిణముగఁ దిరుగునట్లును, యమనక్షత్రము లుత్తర మార్గములోఁ దిరుగునట్లును, దారుమారుగఁజేసి సృజించుటలో సూర్యవంశపురాజగు త్రిశంకుఁడు విశ్వామిత్రునియొక్క ప్రతిసృష్టిలో దక్షిణధ్రువ సమీపమున అర్వాక్ఛిరస్కునిగ నుంచిరి. అందుచేత నావిశ్వామిత్రసృష్టిలో భూరాది సప్త లోకములు, వైదికసత్యములనుగూడ తలక్రిందులుగా సృజించుట కుద్యమింపఁబడెను. బ్రహ్మాది దేవతల ప్రార్థనలచే నాప్రతిసృష్టి అంతట విరమింపఁబడెను. వసిష్ఠ పుత్రులశాపముతోఁ జండాలుఁడైన త్రిశంకున కిచ్చటనే ఇంద్రాదిభోగములను, దేవతల సమ్మతితోఁగల్పించినట్టు రామాయణాది పురాణములందున్నది. త్రిఖండ మాతృకాక్షర కుండలీభూత శరీరుఁడగు నీభౌమధ్రువుఁడు భూలోకమం దుత్తానపాదుఁడను పేరుగల తామసమన్వంతరములో మనువంశమందు బుట్టిన రాజకుమారుఁడై దివ్యరూపుఁడై యీదివ్యశింశుమార పుచ్ఛాగ్రమందు నిలిచెను. ఇట్లీనక్షత్ర శింశుమార పుచ్ఛాగ్రమందు నీధ్రువుఁడు మూలాధారుఁడగును. పూర్వమాఁదుఁజెప్పబడిన ధ్రువుఁడు కల్పితధ్రువుఁడు: ప్రజాపతియగుచున్నాఁడు. ఇతనితో సమానముగ అగ్ని, ఇంద్రుఁడు, ధర్మదేవత (యముడు) నక్షత్రరూపదేవతలుగ పూజితులగుచున్నారు. శ్రుతిలో "అగ్నిః పుచ్ఛస్యప్రథమం కాణ్డం తతఇంద్రస్తతః ప్రజాపతి రభయం చతుర్థగ్ సవాఏష దివ్యశ్శాక్వర శిశుమారస్తగ్ హాయఏవం వేద" అనియు నక్షత్రధ్రువచక్రమందు శ్రుతిలో "హస్తఏవాస్యహస్తః। చిత్రాశిరః। నిష్ట్యాహృదయం। ఊరూవిశాఖే। ప్రతిష్ఠానూరాధః ఏషవైనక్షత్రియః ప్రజాపతిః। యఏవం వేద। ఉభయోరేనం లోకయోర్విదుః, అస్మిగ్ శ్చా ముష్మిగ్గ్ శ్చ" అనియు ఉపాసకునికి యోగికి బ్రహ్మకపాల మోక్షమని జెప్పఁబడు సూర్యమండల భేదనము కూడ చెప్పఁబడియున్నది.

ధాతయు విధాతాదులు శింశుమార పుచ్ఛాంతమందును గటిప్రదేశమునఁ

గర్గ్యాది సప్తర్షులు ఉత్తరధ్రువమునకుఁ బ్రదక్షిణము చేయువిధముగనె దక్షిణ ధ్రువకటిప్రదేశమందుఁగూడ అగస్త్యుఁడని జెప్పఁబడుచున్న త్రిశంకునితోఁ గాని భూచ్ఛాయాగ్రహమగు రాహుమండలముతోఁగాని కలసి తీవ్రమధ్యమందగతి భేదములచే వక్రగ్రహములు, గ్రహయుద్ధాదులు మొదలుగ సప్తాష్టగ్రహకూట పర్యంతము దక్షిణధ్రువుని సూర్యాది గ్రహములుగూడ ప్రదక్షిణముగనో, అప్రదక్షిణముగనో తిరుగుచున్నట్టు మాత్రము మనకగపడుచుండుట స్పష్టము. ఇట్లు దక్షిణావర్త భోగముతోఁ దిరుగుచున్న తారాచక్రమంతయు దక్షిణోత్తర దిక్కుల యందుఁ దారుమారుగఁ దిరుగుచు పరస్పర సంబంధము కలిగియున్నదని తెలియవలెను. ఈలాగునఁ దెలసి ఆరాధించినవారలకుఁ బుణ్యఫలము వచ్చుచుండును.

ఇట్లు నక్షత్ర విషువచ్చక్రముల సంపాతగతిలో గ్రహస్థానములు కల్పించబడిన, భౌమచంద్రసూర్యులను నితర ఛాయాతారామండల గ్రహముల మండల కల్పనతో వ్యవహారిక దృక్కుచే కల్పించబడినను, పరమార్థదృష్టిచేఁ గృత్తికాది విశాఖాంతము పదునాలుగు నక్షత్రముల చక్రము దేవనక్షత్రములనియు। అనూరాధాది భరణ్యంతముగాఁగల నక్షత్రములన్నియు యమనక్షత్రచక్రమని తెలిపిరి. దేవనక్షత్రచక్రమంతయు మధ్యాక్షునకు ధ్రువమేరువునకు దక్షిణముగాఁ దిరుగుచున్నదనియు,యమనక్షత్ర చక్రమంతయు ఉత్తరపార్శ్వమందు పరిభ్రమించుచున్నదనియు నున్నది. మాసుషదినమందు, ప్రాతస్సంగమాది సాయాహ్నాంతముగ పంచకాల పరిమితితో దైవజీవయాత్రను నడుపుకొనఁదలఁచిన స్మార్తులకు నిత్యప్రసిద్ధకర్మలగు పంచయజ్ఞాదులను, దదనుకూలమగు కాలకర్మయోగాదులను విధించిచెప్పిరి. త్రిషాద్విభూతినిఁ జెప్పినపుడు త్రయీవిధ నిషేధములతో వేదమే తైత్తరీయ సంహితలో 'నిప్లుష్టేష్టక' మాత్రకాండయందును, గీతలో శ్లో॥ సహస్రయుగ పర్యంత మహర్యద్బ్రహ్మణోవిదుః, రాత్రింయుగ సహస్రాంతాం తేహోరాత్ర విదోజనాః॥ అని చెప్పబడియున్నది. ఒక బ్రహ్మపావన దిన పరిమాణములో ఁబంచోషస్సులు చెప్పఁబడినవి. అట్టిశాస్త్రీయ వ్యవహారిక పంచోషస్సులయొక్క కాలకర్మవిభాగముచేతనే సృష్టియంతయుఁ బంచీకరింపఁబడి ప్రపంచాకారముగ నిర్మింపఁబడెను. ఈ విషయము "ఇయమేవసాయా ప్రథమావ్యౌచ్ఛత్"అని ఆరంభించిన పదునారు మంత్రములుగల సూక్తములందున్నవి.

పైఁజెప్పిన దేవయమ నక్షత్ర చక్రవిభాగముగూడ తైత్తరీయ బ్రాహ్మణములోని ప్రథమకాండలో ఐదవప్రపాఠకముయొక్క ద్వితీయానువాకము మొదలుగ

రెండనువాకములందు విస్తరించి చెప్పఁబడినది. గ్రంథవిస్తరభీతితో విడచితిని.

-♦శింశుమారము-వీథీత్రయవిభాగము. దక్షిణోత్తరనక్షత్ర చక్రస్థానముల వర్ణనము.♦-

ఇదివరకుఁ జెప్పిన దక్షిణోత్తర నక్షత్రజ్యోతిశ్చక్ర కుండలీభూత శింశుమారములోఁగల మధ్యమార్గమే అజవీథి. ఈ అజవీథీ పృష్ఠభాగమందుఁగలభూమి హరిద్వారమనియు, మాయాపురియనియు, గంగాద్వారమనియుఁ బిలువఁబడును. భౌమ గంగానదియొక్క గర్భమువలెనే ఆకాశగంగా నదీగర్భముగూడనున్నది. దక్షిణ ధ్రువ శింశుమారమునకుఁ బునర్వసు, పుష్యమి నక్షత్రములు రెండు కుడియెడమ శ్రోణిభాగములు ఆర్ద్రాశ్లేష నక్షత్రములు దక్షిణవామపాదములూ అభిజిదుత్తరాషాఢలు దక్షిణోత్తర నాసాపుటులు శ్రవణపూర్వాషాఢలు దక్షిణవామనేత్రములు ధనిష్ఠ, మూలనక్షత్రములు, దక్షిణవామ శ్రోత్రములు, మఘమొదలు నెనిమిది నక్షత్రములు దక్షిణాయనగతములైయున్నవి. ఇవే దక్షపార్శ్వపు టెముకలై వామభాగపుఁ బ్రక్కవీపు వెన్నెముకల నంటియున్నవి. ఇటులనే మృగశీర్షాద్యాశ్లేషాంత పంచనక్షత్రములు దేవనక్షత్రగణసంబంధముగలవిగానున్నను దక్షిణదిక్పక్షపాతముచే మఘాది నక్షత్రత్రయమునకు దక్షిణగతిమార్గముచే. వామపక్షముననున్నటులనే యెడమప్రక్క వీపువెన్నెముకలనంటి గతిప్రాతిలోమ్యము గలిగియున్నవి. శతతార, జ్యేష్ఠలు శింశుమారమునకుఁ గుడియెడమభుజములు. అగస్త్యనక్షత్ర మూర్ధ్వహను ప్రదేశమునను, యముడు అధోహనుప్రదేశమునను, అంగారకుడు ముఖమందును, శనైశ్చరుండుపస్థస్థానమునందును గల్పింపఁబడియున్నారు. బృహస్పతి భుజద్వయమూలమునను, వక్షస్థలమున గ్రహరాజగు సూర్యుఁడును, హృదయమందు నారాయణుండును. మనస్సున చంద్రుడును గల్పింపఁబడియున్నారు. స్తనములం దశ్వినీదేవతలును, నాభియందు శుక్రుఁడును, ప్రాణాపానములందు బుధుడును, కంఠమునందు రాహువును, కేతువు ధ్వజాకారముతో సర్వాంగములందునున్నారు. ఇతర తారలన్నియు రోమకూపములందున్నవి. ఈ విధముగ వేదమునందుఁజెప్పిన ప్రకారము యజ్ఞపురుషుడగు విష్ణుమూర్తియొక్క దివ్యశరీరమే సర్వదేవతానిలయమై శింశుమారచక్రరూపముతో స్వర్గమందున్నవి. సంధ్యాకాలమందుఁ బ్రతిదినమందును వాఙ్నియమముతో నిందులోఁజెప్పిన వేదమంత్రములతోను ధ్యానశ్లోకాదులతోను నీధ్రువుని నిలబడిచూచుచు నెవఁడు నియమవ్రతుఁడై ధ్యానించునో యట్టివాని పుణ్యమును లెక్కింప శక్యముగాదు.

ప్రారంభమందు వేదమంత్రమును శ్లోకమునుదహరించినాఁడను. చూడవలెను. అదికాకున్న శ్లో॥ నమోజ్యోతిర్లోకాయ కాలాయా నిమిషాంపతయే మహాపురుషాయాభిధీమహి॥ అనుశ్లోకమును బఠింపవచ్చును. ఏమియుఁదెలియకపోయినను, భక్తిచేత నమస్కరించి భజించువారలకును, స్మరించువారలకును, కాలజనితదోషములు దొలఁగును. ఈలాగు మంత్రద్రష్టలగు ఋషులుజేయుచు ధన్యులైరి. ఆగామి సంచిత ప్రారబ్ధ పాపకర్మలుగూడ నశించును.

—o—

శింశుమారములోఁగల నవవీధులు.

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా॰ ౮ శ్రీధరభాష్యం.

త్రిభిస్త్రిభిరశ్విన్యాది నక్షత్రైః నాగవీధీ గజవీధీ ఐరావతీ చేత్యుత్తరమార్గే వీధిత్రయం - (ప్రత్యేకం వీధిత్రయేణ) ఆర్షభవీధీ - గోవీధీ - జరద్గవవీధీ చేతి మధ్యమమార్గే వీధీత్రయం - అజవీధీ మృగవీధీ వైశ్వానరవీధీ చేతి దక్షిణమార్గే వీధీత్రయం యదుక్తం తత్రైవ-

—♦ ఉత్తరమార్గములోఁగల వీధులు. ♦—

నాగవీధి, గజవీధి, ఐరావతవీధి.

అశ్వినీకృత్తికాయమ్యా - నాగవీధీతిశబ్దితా। రోహిణ్యార్ద్రా మృగశిరో గజవీధీ త్యభిధీయతే। పుష్యాశ్లేషేతదాదిత్యవీధీచైరావతీ స్మృతా। ఏతాస్తువీధయస్త్రిస్రొ ఉత్తరోమార్గ ఉచ్యతే॥

—♦ మధ్యమార్గములోఁగల వీధులు. ♦—

(౧) ఆర్షభవీధి, (2) గోవీధి, (3) జరద్గవవీధి

తథాద్వేచాపి ఫల్గున్యౌ మఘాచైవార్షభీమతా। హస్తశ్చిత్రా తథాస్వాతీ గోవీధీతిచ శబ్దితా। జ్యేష్ఠావిశాఖానూరాధా వీధీప్రోక్తా జరద్గవీ ఏతాస్తువీధయస్త్రిస్రః మధ్యమోమార్గఉచ్యతే॥

—♦ దక్షిణమార్గములోగల వీధులు. ♦—

(౧) అజవీధి (౨) మృగవీధి (3) వైశ్వానరవీధి.

మూలాషాఢోత్తరాషాఢా చా జవీధ్యభిశబ్దితా, శ్రవణంచ ధనిష్ఠాచ మార్గీ శత భిషక్తథా, వైశ్వానరీ భాద్రపదే రేవతీచైవకీర్తితా, ఏతాస్తు వీధయస్త్రిసో దక్షిణో మార్గఉచ్యతే॥

యామ్యా=భరణీ, ఆదిత్యా=అదితిదేవతా పునర్వసుః, మార్గీ=మృగవీధి. స్థానం జరద్గవం మధ్యం తద్ధైరావతముత్తరమ్॥౨॥ వైశ్వానరం దక్షిణతో నిర్దిష్ట మతితత్త్వతం॥

—♦ శింశుమారములోఁగల వీధులవివరము. ♦—

మత్స్యపురాణం.

అశ్వని, భరణి, కృత్తిక=నాగవీధి రోహిణి, మృగశిర, ఆర్ద్రి=గజవీధి పునర్వసు, పుష్యమి, ఆశ్లేష=ఐరావతవీధి	ఉత్తరమార్గము ఐరావతవీధి సమష్టినామము.
మఖ, పుబ్బ, ఉత్తర=ఆర్షభవీధి హస్త, చిత్త, స్వాతి—గోవీధి విశాఖ, అనోరాధ, జ్యేష్ఠ=జరద్గవవీధి	మధ్యమమార్గవీధి జరద్గవ వీధి సమష్టినామము.
మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢా=అజవీధి శ్రివణం, ధనిష్ఠ, శతభిషం=మృగవీధి పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి=వైశ్వానరవీధి	దక్షిణమార్గవీధి. వైశ్వానరవీధి సమష్టినామము

ఉత్తరాయణములో సూర్యుఁడు మండలమధ్యలో సంచరించును.

దక్షిణాయనములో ఈవీధికి వెలుపల సంచరించును.

దక్షిణోత్తరమార్గములకు మధ్యలో ౧౦౦,3౨౧ యోజనములు.

సూర్యమండల విష్కంభము ౯,౦౦౦ వలయం ౨౭౦౦

చంద్రమండలం ద్విగుణము ౧౮,౦౦౦ ,, ౫౭,౦౦౦

సూర్యుఁడు దక్షిణదిశలో ఁదిరుగునపుడు సూర్యమండలవైశాల్యము ౧౦,౦౫౮. దక్షిణాయనమున శీఘ్రగతిగాన పగలు ౧౨ ముహూర్తములు. ఉత్తరాయణమున మం

దగతిగాన పగలు ౧౮ ముహూర్తములు.

పుష్కరప్రదేశము = లోకాలోక పర్వతమునకు ఉత్తరమున అగ్నిమార్గమునకు వెలుపలనుండునదని తెలియవలెను. ఈపుష్కరప్రదేశమునకు దక్షిణవీధియందుండు సూర్యునికాంతి వ్యాపించును. లోకాలోకపర్వతము ౧౫,౦౦౦ ఔన్నత్యము ఆదేశములకొకభాగమందుమాత్రము సూర్యుడు గోచరించును.

—♦ సూర్యునితోడ నక్షత్రములు తిరుగును. ♦—

సూర్యుడు పుష్కరద్వీపమధ్యముననున్నపుడు భూమియందు రాత్రిపగలు సమకాలముగనుండును.

దక్షిణదిశయందు సూర్యగతి ప్రతిదినము ౯,౧,౧౪,౫,౦౦౦ యోజనములు ఉత్తరాయణంబున ౩,౧౧౨ ౧౦౨౦ ఈరెంటిమధ్యలో సమగతి. ఇదేవిషుసంజ్ఞ. విషుకాలములో గోమేధిక ద్వీపమందుండును.

—o—

శింశుమారములోగల దేవయాన పితృయానములు.

—♦ పితృయానవివరము. ♦—

శ్రీవాయుపురాణం - అధ్యా ౫౦ - పుట ౭౫.

ఉత్తరం యదగస్త్యస్య అజవీథ్యాశ్చ దక్షిణం పితృయానః సవై పంథా వైశ్వానరపథాద్బహిః॥ ౨౦౮॥ తత్రాసతే ప్రజావంతో మునయోహ్యగ్నిహోత్రిణః। లోకస్య సంతానకరాః పితృయానేపథిస్థితాః॥ ౨౦౯॥ భూతారంభ కృతంకర్మ ఆశిషాబుత్విగుచ్యతే। ప్రారంభతే లోకకామాస్తేషాం పంథాః సదక్షిణః॥ ౨౧౦॥ చలితంతే పునర్ధర్మం స్థాపయంతి యుగేయుగే। సంతత్యా తపసాచైవ మర్యాదాభిశ్శ్రుతేనచ॥ ౨౧౧। జాయమానాస్తు పూర్వేవై పశ్చిమానాం గృహేషుచ। పశ్చిమాశ్చైవ జాయంతే పూర్వేషాం నిధనేష్వపి। ఏవమావర్తమానాస్తే తిష్ఠంత్యాభూతసంప్లవాత్॥ ౨౧౨।

ఇట్లే విష్ణుపురాణ ద్వితీయాంశాష్టమాధ్యాయమందు భాష్యమందునున్నది.

అగస్త్యగోళమున కుత్తరముగను అజవీధికి దక్షిణముగను నున్నట్టి వైశ్వానరవీధికి వెలుపలభాగమందుగల మార్గమే పితృయానమనబడుచున్నది. ఆపితృయానమార్గమందున్నవారిహాలోకమును జయించినవారుగను, అగ్నిహోత్రాది కర్మలచే

దేవఋణ విముక్తులుగను నుండి లోకసంతానము వృద్ధిచేయుచుందురు భూతారంభకరమగు కర్మను గోరుటచే వారు ఋత్విక్కు లనఁబడుదురు. కావున లోకకాములగు నట్టివారికి దక్షిణమార్గ గతిగలవారలగుచున్నారు ఆచరణీయమగు నావైదికధర్మమును బ్రతియుగమందు సంతతిచేతను తపస్సుచేతను వర్ణాశ్రమ మర్యాదలచేతను దనుకూలమాత్రమగు విద్యచేతను బునరావృత్తిగలవారలగుచు, ధర్మస్థాపనమును జేయుచుందురు. పూర్వపితరులు తమ తర్వాతనుండు పుత్రులయొక్క గృహములందుఁ బుట్టుచుందురు. తమకుఁబూర్వమందుండినవారు తమగృహములయందే పుట్టుచుందురు. కార్యబ్రహ్మప్రళయాంతము వఱకు నిట్లుసంసార చక్రమందు దిరుగుచుందురు.

—♦ దే వ యా న ము. ♦—

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౦ - భువనవిన్యాసము.

నాగవీథ్యుత్తరే యచ్చసప్తర్షిభ్యశ్చ దక్షిణాః । ఉత్తరః సవితుః పంథాః దేవయానస్తు సస్మృతః॥ ౨౦౬ ॥ యత్రతే వాసినః సిద్ధావిమలాబ్రహ్మచారిణః। సతతం తే జుగుప్సంతే తస్మాన్మృత్యుర్జితస్తుతైః॥ ౨౦౭ ॥

నాగవీథికుత్తరమునను సప్తఋషులకు దక్షిణమునను గల, సూర్యుని ఉత్తర మార్గమే దేవయానమార్గమని చెప్పఁబడుచున్నది. అచ్చటనివసించుసిద్ధులు నిర్మలబ్రహ్మచారులై జననమరణాదులరోసి మృత్యువును జయించియున్నవారు.

—♦ పి తృ మా ర్గ వి వ ర ము. ♦—

మత్స్యపురాణము.

పితృమార్గ మగస్త్యునకును, అగ్నిమార్గమునకును వెలుపలఁగలదు అగస్త్యుఁడనగా దక్షిణధ్రువుఁడని తెలియవలెను. అగ్నిమార్గమన లోకాలోక పర్వతమునకును శుద్ధోదక సముద్రమునకును మధ్యగల స్వర్ణభూమి. అగస్త్యుఁడీఅగ్నిమార్గమునకును శుద్ధోదక సముద్రమునకునుమధ్య దక్షిణదిశ శింశుమార ముఖమునందొక హనువు నాశ్రయించియున్నాడు. ఈయుభయమధ్యమార్గమే పితృయానమార్గము. ఇచ్చటి అగ్ని హోత్రపరులగు ఋషులు లోకసంతాన వృద్ధికారణభూతులై నివసించియున్నారు.

—o—

ధ్రువమండలవిషయము.

ధ్రువమనఁ జ్యోతిలేని మండలము. ఇది వాయుభూత మండలస్థానము. క్రింది లోకాదులకాధారము. ఇది సువర్లోకముపైనగల మహర్లోకస్థానము. ఇదియుభయమధ్యలోకము. దీనికావలిపార్శ్వములో జన తపస్సత్యలోకములున్నవి. క్రింది భాగములో సువర్లోక, భువర్లోక, భూర్లోకములున్నవి. ఈధ్రువమండలమునకే విష్ణుపదమనికూడ పేరు. ఇది త్రివర్గలోకములకుఁ గేంద్రస్థానము. ఈత్రిభువనములంతటిని సూదిని సూదంటురాయివలె నాకర్షించి సప్తవాయుసూత్రములతో సంబంధముగావించి సర్వమును దనకును మేరువునకును జుట్టునుద్రిప్పుచుండును. మేరువునకును సూర్యునికిని తానే యాధారము. ఈవిషయప్రమాణములు శ్రీవిష్ణుపురాణము ద్వితీయాంశము నవమోధ్యాయము శ్లోకముఅయిదునుండి ప్రారంభమున్నది. ఇతర పురాణములందు ననేకప్రమాణములున్నవి.

త్రివిధశరీరములకును అండత్రయములకును త్రివిధ ధ్రువములున్నవి. ధ్రువమును జేరిన పునరావృత్తి లేదని తెలియవలెను. అందుచేతనే ధ్రువమనిపేరుగలిగెను. ధ్రువమహిమ వర్ణింపజాలని మహాపవిత్రపుణ్యపదలోకము. ఈధ్రువస్థానమునకు సమానపరిధిలో త్రిభువనముల కావరణముగా మహదాకార వాయురూప పర్వతముగ లోకాలోక పర్వతమావరించి లోకమునకును అలోకమునకును సంధిగా లోకాలోక పర్వతమున్నది. అలోకమునుగుఱించియు, నీలోకాలోక పర్వతమును గుఱించియు నిందులో విమర్శించినందుచేత మరల నిచ్చటవివరించలేదు. అలోకమనగా ఆకాశభూతాంశము. జ్ఞానులకు మహాత్ములకు దేవతలకుమాత్రమే గోచరముగాని మానవులకు దుస్సాధ్యము. మనమున్న భూతలోకసృష్టివలె దక్షిణభూతలోక సృష్టులెప్పటికిని నుండఁజాలవు. భూతాదుల ననుసరించి యాలోకాదుల సృష్టియుండును. అంతయునొకేవిధముగ నుండవలెననినచో భూతాదుల భేదములేక యొకే భూతనామముతో నుండెడిది. భూతనామభేదములతో లోకాదులు భేదములుగానుండవలసివచ్చెను. లోకాలోక పర్వతావరణమే లేనిచో లోకమునకు, అలోకమునకు బరస్పర బాధాకరముగనుండెను. పరస్పరగుణభేదము లందుకుఁగారణము. సరిహద్దులులేనిచో సముద్రములో చిన్నచేపలు పెద్దచేపలచేతను, పెద్దచేపలు తిమింగిలాదులచేతను నిటులనే పరస్పరబాధాకరములగుచుండెను. ఈలాగుననే ప్రళయ

ములందుఁగూడ నన్నిటికి నొకేసారి గలుగుచుండెను. సరిహద్దులతో గొంతకాలవ్య వధి కవకాశ కారణములున్నవి. ఇటులనే మనదేహములో గోశములు అంతరాయ ములుండుటచేత దేహరక్షణ కవకాశములున్నవి. లోకాలోక పర్వతావరణమువలె మనదేహమునకు వాయుభూత సంబంధ చర్మమావరణము. బాహ్యప్రపంచమునకు అంతరశరీరసంబంధ ప్రపంచమునకు ముఖ్యకారణముగ నున్నది. బ్రహ్మాండమునకుఁ పిండాండదేహమునకును సర్వసంబంధములతో సమానముగనున్నది.

ఈధ్రువస్థానమునకుఁ గ్రింద త్రిభువనములలోని మహాతపస్వులుగానున్న వారీ లోకమున కధికారులైవత్తురు ప్రతికల్పమునందు నీపదవి మార్పులగుచుండును. ఇదిస్థానపదవిగా సర్వులకు సంబంధ బాధ్యతలుగలదైయున్నది. లోకములోఁ బ్రతి వస్తువునకు నావరణమంతముగానున్నది. ఆవరణమే లేనిచో అనర్థమేయగుచుండెను. కరీంద్రములనుగురించి, లోకపాలురనుగుఱించి, విష్ణుపదదివ్యస్థానమునుగుఱించి ఇం దులో వివరించినాను. పాఠకులుచూడగలరు.

ధ్రువుఁడు నక్షత్రగణములకు మూలప్రకాశరూపుఁడు. ఆత్మస్వరూపమే ప్రకృతిలోకములో ధ్రువస్వరూప నక్షత్రరూపముతో మూలాధారముగఁ బ్రకాశిం చుచు లోకముల కొకమూలమైయున్నాడు. శిఖరమేధ్రువము. ధ్రువస్వరూప ప్రతి బింబమే సూర్యుఁడు. సూర్యస్వరూప ప్రతిబింబమే జలభూతమందు ఁబ్రతిబింబితచం ద్రుఁడు. సూర్యప్రతిబింబిత స్వరూపమే అగ్నిస్వరూపము. ఇదే పృథివిగాఁగూడ తలంచవలెను. ఇవన్నియు ఆత్మనుండి పరంపరానుక్రమముతోఁ బృథివీభూతము వఱకు వచ్చినవి. ఈశ్వరుఁడు జీవుఁడుగానైన విధానమువలె ఁదలంచవలెను. ఇప్పు డున్న ఉత్తానపాదపుత్ర ధ్రువుఁడీకల్పాంతములో ముక్తుడై బ్రహ్మస్వరూపుఁడగును. ఉత్తరకల్పములో మరల మరొక తపస్సంపూర్ణుఁడు రాగలడు. వసువులే మండల ములగును అధిష్ఠాతలే ధ్రువులగుచుందురు. ఉత్తానపాద పుత్రుండీకల్పములో బాల్యమునందే మహావైరాగ్యతపస్సంపన్నుండై ధ్రువమండలమున కధిపతియయ్యెను.

ఈత్రిభువనములోక కటాహమువంటిది. (గొప్పపాత్రవంటిది) లేక గృహము వంటిది. ఇంటికి గవాక్షరూపమే ధ్రువస్థానము. దీనినే రెండుభాగములతో ఊర్ధ్వక టాహాండభాగముగను గ్రిందిభాగాండ భాగముగను దలంచవలెను. గవాక్షమునుండి గృహములో గవాక్షరూపమునఁబడిన సూర్యతేజస్సునే బింబరూపసూర్యునిగ దలంచ వలెను. గవాక్షములోఁగల తేజస్సుకదలినది మనకుఁదెలియకున్నను గవాక్షములోని ప్రతిబింబము ఉదయాస్తములందు భ్రమణతో గతులుగలిగియున్న దానివలె నీసూర్య

బింబమును దెలియవలెను. గవాక్షములోనున్న తేజస్సు తిరుగుటను గనిపెట్టుట యెంత కష్టతరమో యటులనే ధ్రువుని భ్రమణను గనిపెట్టుట అంతకష్టతరము. ఈసూర్య ధ్రువమండల భేదనమే ముక్తిగా వ్రాసిరి. ఇదే బంధముక్తి. బంధమే అండము, దేహము. "ద్వావిమౌ పురుషౌ సూర్యమండలభేదినౌ" సంరాట్టు స్వరాట్టులే సూర్యమండలమును భేదింతురు. ఈతేజోలోకమగు తారామండల శింశుమార మూలము (పుచ్ఛము) ధ్రువునిదంటియున్నది. ధ్రువాధారములో శింశుమారము తిరుగుచున్నది. మనకిదే కాలచక్రముగనున్నది. కేంద్రములో నీధ్రువస్థానము న్నందుచేతనే మహత్తత్వములోనున్న ఆత్మచైతన్య స్వరూపప్రకాశము నీధ్రువమండలరూపముగా మూలముగా నీత్రిభువనములో ఆదిత్యప్రకాశముగా నుండుటకును మరల స్వరూపములో జేరుటకును శరీరమునకు బ్రహ్మరంధ్రమువలె సర్వాధారముగ నున్నది.

జీవునికి ధ్రువస్థానము హృదయమగును. దీనికిఁబైన ఈశ్వరదేహ ధ్రువస్థానము బ్రహ్మరంధ్రముగను దదనంతరము బ్రహ్మాండములోని ధ్రువమండలముగ నీలాగున విరాడ్దేహాంతమగును. మరల నిటులనే సమష్టి మహత్తత్వము విరాట్టు. సంరాట్టు స్వరాట్టుల స్వరూపముతో సమన్వయముగ దెలియవలెను. ఇవి వ్యష్టి సమష్టిరూప దేహాదులతో నాలోచింపవలెను.

త్రివిధాదిత్యులను ద్వివిధధ్రువములను అండపిండబ్రహ్మాండములలో వ్యష్టి సమష్టిభేదములతోఁ ద్రివిధములుగఁ దెలియుటమంచిది. ఈవిధానము ఉపాసనాయోగుల కత్యంతావశ్యకము: జ్ఞానులకుఁగూడ ముఖ్యమే. ధ్రువస్థానములు ఆదిత్యస్థానములు. జీవుడు అగ్నిస్వరూపాదిత్యునితోఁ బ్రారంభించి విరాట్టు బ్రహ్మలతోను దుదకు ఆత్మగను దెలిసి యోగాదులతో బొందవలెను. శ్రీపురుషసూక్తములో "ఆదిత్యవర్ణం తమసఃపరస్తాత్" "సూర్యఆత్మాజగతః మరీచీనాం పదమిచ్ఛంతి వేధసః" యని ప్రమాణము. మరొకఉదాహరణము ఫలములకుఁ దొడిమ టెంకాయకు రంధ్రమువలె ఊర్ధ్వధ్రువముముక్తికిమార్గము. దక్షిణధ్రువాధోముఖ త్రిశంకు స్వర్గప్రపంచమునకు ఉత్పత్తిమార్గమే దక్షిణధ్రువమని తలంచవలెను. ఇదిప్రవృత్తికి. దమోలోకమునకు మూలాధారము ఆధ్యాత్మికదృష్టితో ఊర్ధ్వలోకాదులతోఁ దుదకు ఆత్మస్వరూపములో లీనమార్గ మూర్ధ్వధ్రువము.

మనకు దక్షిణమున అధోముఖముగా మర్త్యలోక సృష్టిధ్రువుఁడైయుండు వాఁడగస్త్యుఁడు. ఇదిరాత్రికాల తమోగుణ స్వరూపాధోలోకసృష్టి ధ్రువము. దీనికి

చంద్రజ్యోతి ప్రధానము మఱియునిది దక్షిణాయనధూమమార్గము. ఇదియే త్రిశంకుస్వర్గము. మిధునమార్గము. అందుచేత నిది దక్షిణధ్రువ సంజ్ఞగానున్నది. "అగస్త్యఃఖనమాన ఖనిత్రైః ప్రజామపత్యంబలమిచ్ఛమానా। ఉభావర్ణా వృషి రుగ్రః పుపోష సత్యా దేవేష్వాశిషోజగామ।"

ఈధ్రువ మపసవ్యభ్రమణమార్గము. దీనికి మూలము యమలోకము. దీనికి రాత్రికాల ప్రధానము. మిధునకర్మప్రధానము. దీనికిఁదగిన నక్షత్రములు తార లనున్నవి. ఇది భూలోకస్వర్గ ధ్రువము. ఇదిమూలాధారమునుండి బాహ్యప్రపంచమునకు బాహ్యదేహమునకు అధోముఖద్వార సృష్టికికారణస్థానము,

—•—

ధ్రువవిషయప్రమాణము.

శ్రీవాయుపురాణము అధ్యా. ౫౦ - పుట. ౭౬ - శ్లో॥ ౨౨౧ నుండి.

ఊర్ధ్వోత్తర మృషిభ్యస్తు ధ్రువోయత్రాస్తివైస్మృతః। ఏతద్విష్ణుపదం దివ్యం తృతీయం వ్యోమ్నిభాస్వరం॥ ౨౨౧ ॥ యత్రగత్వానశోచంతి తద్విష్ణోఃపర మంపదం। ధర్మధ్రువాద్యాస్తిష్ఠంతి యత్రతేలోకసాధకాః॥ ౨౨౨ ॥

ఇతి శ్రీమహావాయుపురాణే వాయుప్రోక్తే జ్యోతిషప్రచారేనామ పంచాశోధ్యాయః॥

శ్రీవాయుపురాణం అధ్యాయం ౫౧.

సూతఉవాచ:-

స్వాయంభువే నిసర్గేతు వ్యాఖ్యాతాన్యంతరాణితు। భవిష్యాణిచ సర్వాణి తేషాం వక్ష్యామ్యనుక్రమం॥ ౧ ॥ ఏతచ్ఛ్రుత్వాతుమునయః పప్రచ్ఛుర్లోమహా ర్షణం। సూర్యాచంద్రమసోశ్చారం గ్రహాణాంచైవ సర్వశః॥ ౨ ॥

ఋషయఊచుః-

భ్రమంతేకథమేతాని జ్యోతీంషి దివిమండలం। తిర్యగ్వ్యూహేన సర్వాణి తథైవా సంకరేణచ। కశ్చభ్రామయతే తాని భ్రమంతి యదివాస్వయం॥ 3 ॥ ఏత ద్వేదితు మిచ్ఛామ స్తన్నోనిగదసత్తమ। భూతసమ్మోహనం హ్యేత చ్ఛ్రోతు మిచ్ఛా ప్రవర్తతే॥ ౪ ॥

శ్రీసూత ఉవాచ:-

భూతసమ్మోహనం హ్యేతద్వదతో మే నిబోధత। ప్రత్యక్షమపి దృశ్యం యత్తత్ సంమోహయతే ప్రజాః। ౫ ॥ యోఽసౌ చతుర్దిశం పుచ్ఛే శిశుమారో వ్యవస్థితః। ఉత్తానపాద పుత్రోఽసౌ మేఢీభూతో ధ్రువో దివి॥ ౬ ॥ సహి భ్రమన్ భ్రామయతే చంద్రాదిత్యౌ గ్రహైః సహ। భ్రమంతమనుగచ్ఛంతి నక్షత్రాణిచ చక్రవత్॥ ౭ ॥ ధ్రువస్యమనసా చాసౌ సర్పతే భగణస్స్వయం। సూర్యాచంద్రమసౌ తారా నక్షత్రాణి గ్రహైః సహ। ౮ ॥ వాతానీక మయైర్బంధైర్ధ్రువే బద్ధాని తాని వై। తేషాం యోగశ్చ భేదాశ్చ కాలచారస్తథైవచ॥ ౯ ॥ అస్తోదయౌ తథోత్పాతా అయనే దక్షిణోత్తరే। విషువద్గ్రహవర్ణాశ్చ ధ్రువాత్సర్వం ప్రవర్తతే॥ ౧౦ ॥ వర్షా ఘర్మో హిమం రాత్రిః సంధ్యాచైవ దినం తథా। శుభాశుభం ప్రజానాంచ ధ్రువాత్సర్వం ప్రవర్తతే॥ ౧౧॥ ధ్రువేణాధికృతాంశ్చైవ సూర్యోఽపావృత్య తిష్ఠతి తదేష దీప్తకిరణః సకాలాగ్నిర్దివాకరః॥ ౧౨ ॥

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. ౭.

సౌరిబృహస్పతేశ్చోర్ధ్వం ద్విలక్షే సమస్థితః సప్తర్షిమండలం తస్మాల్లక్షమేకం ద్విజోత్తమ॥ ౯ ॥ ఋషిభ్యస్తు సహస్రాణాం శతాదూర్ధ్వం వ్యవస్థితః। మేఢీభూతస్సమస్తస్య జ్యోతిశ్చక్రస్య వై ధ్రువః॥ ౧౦ ॥ త్రైలోక్యమేతత్కథిత ముత్సేధేన మహామునే। ఇజ్యాఫలస్యభూరేషా ఇజ్యాచాత్ర ప్రతిష్ఠితా॥ ౧౧ ॥ ధ్రువాదూర్ధ్వం మహర్లోకో యత్రతే కల్పవాసినః।

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యాయం ౮.

ఆభూతసంప్లవం స్థాన మమృతత్వం విభావ్యతే। త్రైలోక్యస్థితికాలోయ మపునర్మార ఉచ్యతే॥ ౯౫ ॥ బ్రహ్మహత్యాశ్వమేధాభ్యాం పాపపుణ్యకృతో విధిః। ఆ భూతసంప్లవాంతం తత్ఫలముక్తం తయోర్ద్విజం॥ ౯౬ ॥ యావన్మాత్రప్రదేశేతు మైత్రేయావస్థితో ధ్రువః। క్షయమాయాతి తావత్తు భూమేరాభూతసంప్లవాత్। ౯౭ ॥ ఊర్ధ్వోత్తరమృషిభ్యస్తు ధ్రువో యత్ర వ్యవస్థితః। ఏతద్విష్ణుపదం దివ్యం తృతీయం వ్యోమ్ని భాస్వరం॥ ౯౮ ॥ నిర్ధూతదోషపంకానాం యతీనాం సంయతాత్మనాం। స్థానం తత్పరమం విప్రపుణ్యపాప పరిక్షయే॥ ౯౯ ॥ అపుణ్యపుణ్యోపరమే క్షీణాశేషాప్తిహేతవః। యత్రగత్వా న శోచంతి తద్విష్ణోః పరమంపదం॥ ౧౦౦ ॥ ధర్మధ్రువాద్యాస్తిష్ఠంతి యత్ర వై లోకసాక్షిణః। తత్సార్ష్ట్యోత్పన్నయోగేద్ధాస్తద్విష్ణోః పరమంపదం॥ ౧౦౧ ॥ యత్రోతమేతత్ప్రోతంచ యద్భూతం సచరాచరం। భావ్యంచ

విశ్వంమై త్రియ తద్విష్ణోః పరమంపదం॥ ౧౦౨ ॥ దివీవచక్షురాతతం వితతం యన్మ
హాత్మనాం వివేకజ్ఞాన దృష్టంచ తద్విష్ణోః పరమంపదం। ౧౦౩ ॥ యస్మిన్ ప్రతిష్ఠి
తో భాస్వాన్ మేఢీభూతస్స్వయంధ్రువః, ధ్రువేచ సర్వజ్యోతీంషి జ్యోతిష్వంభో
ముఖోద్విజ॥ ౧౦౪ ॥ మేఘేషుసంగతావృష్టి ర్వృష్టే స్సృష్టేశ్చపోషణం। ఆప్యా
యనంచసర్వేషాం దేవాదీనాం మహామునే॥ ౧౦౫ ॥ తతశ్చాజ్యాహుతిద్వారా
పోషితాస్తేహవిర్భుజః। వృష్టేః కారణతాం యాంతి భూతానాం స్థితయేపునః॥ ౧౦౬
ఏవమేతత్పదం విష్ణో స్తృతీయ మమలాత్మకం। ఆధారభూతం లోకానాం త్రయాణాం
వృద్ధికారణం॥ ౧౦౭ ॥ తతఃప్రభవతి బ్రహ్మన్ సర్వపాప హరాసరిత్। గంగాదే
వాంగనాంగా నా మను లేపనపింజరా॥ ౧౦౮ ॥ వామపాదాంబుజాంగుష్ఠ నఖస్రోతో
వినిర్గతాం। విష్ణోర్బిభర్తి యాం భక్త్యాశిరసాహర్నిశంధ్రువః॥ ౧౦౯ ॥

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. ౯.

శ్రీపరాశరః

తారామయం భగవతశ్శింశుమారాకృతిప్రభోః। దివిరూపం హరేర్యత్తు
తస్యపృచ్ఛేస్థితోధ్రువః॥ ౧ ॥ సైషభ్రమన్ భ్రామయతి చంద్రాదిత్యాదికాన్
గ్రహాన్। భ్రమంత మనుతంయాతి నక్షత్రాణిచ చక్రవత్॥ ౨ ॥ సూర్యాచంద్ర
మసౌ తారానక్షత్రాణి గ్రహైస్సహ। వాతానీక మయైర్బంధైః ధ్రువేబద్ధానితాని
వై॥ ౩ ॥ శింశుమారాకృతిప్రోక్తం యద్రూపం జ్యోతిషాందివి। నారాయణోऽ
యనం ధామ్నాంతస్యాऽధారస్స్వయంహృది॥ ౪ ॥ ఉత్తానపాదపుత్రస్తు తమారా
ధ్యజగత్పతిం। సతారాశింశుమారస్య ధ్రువః పృచ్ఛేవ్యవస్థితః॥ ౫ ॥ ఆధారశ్శింశు
మారస్య సర్వాధ్యక్షో జనార్దనః। ధ్రువశ్చ శింశుమారశ్చ ధ్రువేభానుర్వ్యవస్థి
తః॥ ౬ ॥

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యాయం ౧౨,

సర్వేధ్రువే మహాభాగ ప్రబద్ధా వాయురశ్మిభిః॥ ౨౪ ॥ గ్రహర్క్షతారాధి
ష్ణ్యాది ధ్రువేబద్ధాన్యశేషతః। భ్రమంత్యుచిత చారేణ మైత్రేయానిలరశ్మిభిః॥ ౨౫॥
యావంత్యశ్చైవ తారాస్తాస్తావంతో వాతరశ్మయః। సర్వేధ్రువే నిబద్ధాస్తే భ్రమం
తో భ్రామయంతితం॥ ౨౬ ॥ తైలపీడాయథా చక్రం భ్రమంతో భ్రామయంతి వై।
తథాభ్రమంతిజ్యోతీంషి వాతవిద్ధాని సర్వశః॥ ౨౭ ॥ అలాతచక్రవద్యాంతి వాత
చక్రేరితానితు। యస్మాజ్జ్యోతీంషి వహతి ప్రవహస్తేన సస్మృతః॥ ౨౮ ॥ - శింశుమా

రస్తు యఃప్రోక్త స్సధ్రువో యత్రతిష్ఠతి। సన్నివేశంచతస్యాః శృణుష్వమునిసత్త
మ॥ ౨౯॥ యదహ్నాకురుతేపాపం దృష్ట్వాతం నిశిముచ్యతే। యావంత్యశ్చైవ
తారాస్తా శ్శింశుమారాశ్రితాదివి। తావంత్యేవతు వర్షాణి జీవంత్యభ్యధికానితు॥౩౦
ఉత్తానపాదస్తస్యాధో విజ్ఞేయోహ్యుత్తరోహనుః। యజ్ఞోధర్మశ్చవిజ్ఞేయో ధర్మో
మూర్ధానమాశ్రితః॥ ౭౧॥

శ్రీదేవీభాగవతం - అష్టమస్కంధం - అధ్యాయం ౧౭.

ధర్మేణసహచైవాస్తే సమకాల యుజాధ్రువః। బహుమానం దక్షిణతః కుర్వ
ద్భిః ప్రేక్షితైస్సదా॥ ౩॥ ఆజీవ్యః కల్పజీవానా ముపాస్తే భగవత్పదం। జ్యోతిర్గ
ణానాం సర్వేషాం గ్రహనక్షత్ర భాదినాం॥ ౪॥ కాలేనా నిమిషేణాయం భ్రామ్య
తామవ్యక్తరంహసా। అవష్టంభస్థాణురివ విహితశ్చేశ్వరేణసః॥ ౫॥ భాసతేభాస
యన్భాసాస్వీయ యాదేవపూజితః। మేధిస్తంభే యథాయుక్తాః పశవః కర్షణార్థ
కాః॥ ౬॥ మండలాని చరంతీమే సవన త్రితయేనచ। ఏవంగ్రహాదయస్సర్వే భగ
ణాద్యాయథాక్రమం॥ ౭॥ అంతర్బహిర్విభాగేన కాలచక్రనియోజితాః। ధ్రువమే
వావలంబ్యాశు వాయునోదీరితాశ్చరన్॥ ౮॥ ఆకల్పాంతం చంక్రమంతి ఖేశ్యేనా
ద్యాః ఖగాఇవ। కర్మసారథయోవాయు వశగా స్సర్వఏవతే ॥౯॥ ఏవంజ్యోతిర్గణా
స్సర్వే ప్రకృతేః పురుషస్యచ। సంయోగానుగృహీతాస్తే భూమావనిపతంతిచ॥౧౦
భూతలాద్యోజనలక్షే సూర్యః పంచదశలక్షేధ్రువః॥

సప్తవాయువులు.

౧ ప్రవహము=మేఘమండలమందుండును,
౨ పవనము=సూర్యమండలమందుండును,
౩ ఉద్వహము=చంద్రమండలమునందుండును,
౪ సంవహనము=నక్షత్రమండలమందుండును,
౫ వివహము=గ్రహమండలమందుండును.
౬ పరివహము=సప్తర్షిమండలమందుండును.
౭ పరావహము=ధ్రువమండలమందుండును.

ధ్రువపదము - వాయుపురాణము.

కార్యసప్తఋషులకంటె ఊర్ధ్వపదమే దివ్యవిష్ణుపదమనియు నదియేకార్యధ్రువ
మనియుం దెలియవలెను. అచ్చటకార్యధర్మదేవతయుం దత్కారణ ధ్రువుండును

ప్రజాపతియు, అగ్ని, వరుణుడు, ఇంద్రుడు, ఉపేంద్రుడు, వీరలందరు కార్యరూపులుగ నున్నారు. వీరలాయాలోక సాధకులని తెలియవలెను. స్వాయంభువ మన్వంతరముయొక్క స్వాభావిక ఉత్తరమార్గ ఖగోళములు నీలాగున జెప్పబడినవి. రాబోవుస్వారోచిషాది మన్వంతరముల ఖగోళములనుగూడ అనుక్రమముగా చెప్పుచున్నానని చెప్పిన సూతవచనములనువిని మునులు సూర్యచంద్రులయొక్కయు గ్రహములయొక్కయు సంచారములనడిగిరి. సూర్యచంద్రాది గ్రహనక్షత్ర జ్యోతిశ్చక్రములన్నియు అస్తముగానిచెడుకక్ష్యలమార్గముచే సాంకర్యములులేక నెట్లుతిరుగుచున్నవి? ఈజ్యోతిశ్చక్రముల నెవ్వరైనను త్రిప్పుచుందురా? లేక నవి తమంతకు దామే తిరుగుచున్నవా? అని ప్రశ్నించిరి.

ఈవిషయము ప్రత్యక్షదృశ్యముగానున్నను భూతములను వ్యామోహింపజేయుచున్న విషయమునను విస్తరింతునని సూతుఁడుచెప్పెను. శింశుమారపుచ్ఛమందు ఉత్తానపాదపుత్రుడగు ధ్రువుఁడు తనయోగమహిమచే విష్ణుపదమందుండు ప్రతియొకజ్యోతిర్గోళమునకు మేఢీభూతుఁడైయుండి తాను తిరుగుచున్నవానివలె సూర్యచంద్రులనుగూడ గ్రహములతో సహ త్రిప్పుచున్నాడు. ఇట్లు భ్రమతో ధ్రువుడుగూడ తిరుగుచున్నట్టుగా నక్షత్రమండలములనుసహా త్రిప్పుచున్నాడు. ధ్రువునియొక్క మనస్సుచేతనే నక్షత్రచక్రమంతయు సూర్యచంద్రాదిగ్రహములతో సహా తిరుగుచున్నది. సప్తవాయుసూత్రములచే ఈజ్యోతిశ్చక్రమంతయు ధ్రువునియందుబద్ధమై కాలచారము ఉదయాస్తమయములు దక్షిణోత్తరాయనములు విషువద్గ్రహవర్గములు జరుగుచున్నవి. వర్ష, గ్రీష్మ, హేమంత ఋతుత్రయములు రాత్రింబగళ్ళు సంధ్యలు శుభాశుభములును ధ్రువునినుండి కలుగుచున్నవి. ధ్రువునిచేఁ గర్భోపాసనాది జ్ఞానాధికారులకు సూర్యసావిత్రీశక్తిభిన్నముగా మానభేదములచేఁ దిరుగుచున్నది. కాబట్టి దివాకరుఁడే దీప్తకిరణుడై కాలాగ్నిరుద్రుడని జెప్పబడుచున్నాడు.

—◆ శ్రీవిష్ణుపురాణము ◆—

సప్తఋషులమండలముపైన నూరువేలయోజనముల దూరమున సకలజ్యోతిశ్చక్రమునకు మేఢీభూతుడై ధ్రువుడున్నాడు. ఈప్రకారము త్రిలోకముల ఊర్ధ్వపరిమాణమును జెప్పబడెను. ఈత్రైలోక్యమే యజ్ఞయాగాది కర్మఫలభూమి. కర్మలింతవరకే.

పంచభూతములు నాశనమువఱకు లెక్కింపబడునట్టి కాలముగూడ భూతప్ర

శయకాలమగుటచే మోక్షస్థానమని చెప్పబడుచున్నది. అనఁగా జ్ఞానులకు జ్ఞానముచే భూతభౌతిక దృష్టివినాశనమునుగలిగించును అజ్ఞానులగు నరకజీవులకుఁ దేజోమయభూత శరీరవినాశమై పాపఫలానుభవమునకుఁ దగిన జడభూతశరీర ప్రాప్తిగలిగించును. ఇది త్రైలోక్యస్థితికాలమై పుణ్యజీవులకుఁ బుణ్యఫలానుభవకాలమును పాపులకుఁ బాపఫలానుభవకాలముగూడ నగును. ఈఅర్థమునే ౫౬ శ్లోకమునఁ జెప్పుచున్నాడు. ఎంతప్రదేశములో శార్యధ్రువుఁడుండునో భూమిమొదలుఁగా నంతవఱకుగల ప్రదేశము ప్రళయకాలములో నశించును. సప్తఋషులకు పైభాగమందు నెచ్చట ధ్రువుఁడుండునో నదియే మహర్లోకము. ఉత్తరాండము మొదలుగా నిదియే మూఁడవదగు విష్ణుపదమని జెప్పబడును. అచ్చట నిర్ధూతకల్మషులును సంయతాత్ములునునగు యతులకు పుణ్యపాపములరెండు పరిక్షయమగును.

పూర్వాధ్యాయములోఁ గర్మఫలములకుఁ బరాకాష్ఠగాఁ జెప్పఁబడిన భూమికంటే నీభూమికర్మయోగులకును ఉపాసకులకును స్థానమగుటచే నిచ్చట సుప్రతిష్ఠుడగు సూర్యుడే ధ్రువరూపముతో మేఢీభూతుఁడైయున్నాఁడు. ఈధ్రువసూర్యునియందే సకలజ్యోతిశ్చక్రమును నాజ్యోతిశ్చక్రము నాశ్రయించి మేఘమండలమును నామేఘమండలమునుండియు సకల కామవర్షమును వర్షమువలన సకలసృష్టిపోషణయును దీనివలన సకలదేవతల కాప్యాయనముఁగలుగును. దీనివలన ఆజ్యాహుతులు గలిగి తద్వారా దేవతలు తృప్తిజెందుచుందురు. ఇట్లు భూతములయొక్క పునఃస్థితికొఱకు నిచ్చటదేవత్వమును బొందినవారలే సృష్టికిఁ గారణభూతులగుదురు. ఈప్రకారమీమూఁడవవిష్ణుపదమే లోకములకాధారభూతమై వృద్ధికారణమగును. ఈమూఁడవవిష్ణుపదమువలననే సకలపాపములను బోగొట్టునట్టి ఆకాశగంగ యాయాదేవతాస్త్రీలయొక్క అంగరాగముతో గౌరవర్ణముగలిగి మూఁడవవిష్ణుపదముయొక్క అంగుష్ఠనఖమునుండి ప్రవాహరూపముగఁ బడుచున్నది. ఏగంగను నాధ్రువుఁడు రాత్రింబగళ్ళు శిరసావహించుచుండునో దానియందు సప్తమహర్షులు ప్రాణాయామపరాయణులై తరంగపంక్తులచే ధరింపబడుచున్న జటాజూటములు గలవారలై యుందురు. మరియు నాయుదక ప్రవాహములచే వారివారి కాలమానములో పగటికాలము ముగియఁగనే చంద్రమండలము నాగంగోదకముచేతనే తడుపఁబడుచుండును. మరియు నాచంద్రమండలము నుండి మేరుపృష్ఠమునఁబడి చతుర్దిక్కులందు జంబూద్వీపమునం బడుచు.

ఇట్టిధ్రువస్థానములో ధ్రువునిఁగాని భూమినిఁగాని, సూర్యునిఁగాని గ్రహముల

మత్స్యకత్స్యలోనుంచి సర్వపురాణములందు వివరించఁబడెను. ఇట్టిధ్రువుని సాయం కాలమందు ధ్యానించువారల సర్వపాపములు నశించునని ఫలశ్రుతియున్నది. దీనినే గాయత్రీమంత్రోపస్థానములోఁగూడ చెప్పబడెను.

—o—

ధ్రువమండలమునగలవారలు.

శ్రీమద్భాగవతము - పంచమస్కంధము ౨౫ - అధ్యాయం ౨౨

శ్రీశుకః - అథతస్మాత్పరత స్త్రయోదశ లక్ష యోజనాంతరతో యత్తద్విష్ణోః పరమంపద మభివదంతి- యత్రమహాభాగవతో ధ్రువఔత్తానపాదే రగ్నినేంద్రేణ ప్రజాపతినా కాశ్యపేన ధర్మేణచ సమకాల యుగ్భిస్సబహుమానందక్షిణతః క్రియమాణ ఇదానీమపి కల్పజీవినా మాజీవ్యఉపాస్తే తస్యహావా అనుభావ ఉపవర్ణితః॥ ౧ ॥

శ్రీదేవీభాగవతము - అధ్యా. ౧౭ - పుట. ౮౨౮.

శ్రీనారాయణఉవాచ:-

అథర్షిమండలాదూర్ధ్వం యోజనానాం ప్రమాణతః। లక్షైస్త్రయోదశమితైః పరమంవైష్ణవంపదమ్। ౧ ॥ మహాభాగవత శ్శ్రీమా న్వర్తతేలోకవందితః। ఔత్తానపాదిరింద్రేణ వహ్నినాకశ్యపేనచ॥ ౨ ॥ ధర్మేణసహచైవాస్తే సమకాల యుజాధ్రువః। బహుమానం దక్షిణతః కుర్వద్భిః ప్రీతమైస్సదా॥ 3 ॥ జ్యోతిశ్చక్రోకేచిదేత చ్ఛింశుమారస్వరూపకం। సోపయోగం భగవతో యోగధారణకర్మణి। యస్యార్వాక్ఛిరసః కుండలీభూతవపుషోమునే। పుచ్ఛాగ్రే కల్పితో యోzయం ధ్రువఉత్తానపాదజః॥ ౧౨ ॥ లాంగూలేzస్యచ సంప్రోక్తః ప్రజాపతి రకల్మషః। అగ్నిరింద్రశ్చ ధర్మశ్చ తిష్ఠంతే సురపూజితాః॥ ౧3 ॥ ధాతావిధాతా పుచ్ఛాంతే కట్యాంసప్తర్షయస్తతః॥

—♦ దివ్యధ్రువమండల కత్స్యవివరము. ♦—

సప్తర్షిమండలమునకుపైనను మహర్లోకమునకుఁగ్రిందను దివ్యధ్రువమండల మున్నది. దీనినే విష్ణుపదమందురు. ఇది సప్తర్షిమండలమునకుఁబైన పదుమూడు లక్షల యోజనముల కుపరిలోనున్నది. ఈధ్రువుని సమీపములో తనతోసమాన

ముగ నన్నిటియందునుగల అగ్నీంద్ర, ప్రజాపతి, కశ్యప, ధర్మదేవతలుందురు. వీర లందరును శింశుమారపుచ్ఛమందు అగ్రభాగమున నున్నారు. ధ్రువుడు సర్వాధార మూర్తి, ధ్రువశబ్దముతో సర్వము సమన్వయము.

—♦ విశేష వివరము. ♦—

ధ్రువుడనగా సనకాది పంచనామరూపులలోను సద్యోజాతాది పంచబ్రహ్మ మంత్రరూపాత్మకముతోను కాలముతో కాలస్వరూపుడుగ పంచసంవత్సర స్వరూపుడుగను, అహోరాత్రస్వరూపుడుగను శేషించియుండుటచేతను పంచసంవత్సరముల వయస్సుచేతను, పంచబ్రహ్మాధికార పదవియగు విష్ణుపథమందుజేరి సర్వలోకాదుల కుపాస్యుడై స్థిరరూపముతో బ్రహ్మాండములోను సర్వదేహాదులందున్నాడని తెలియవలెను. శ్రీవిష్ణుపదమందు దక్షిణభాగములో శ్రీదక్షిణామూర్తి స్వరూపుడుగ బాలరూపముతో కల్పాయుష్యుడై కల్పాయుష్యులకు సహితము శ్రీగురుస్వరూపుడుగనున్నాడు. పద్మాసనముపైఁగూర్చుండి తపస్సుచేయుచు శుద్ధవిద్యాకూటస్థ జీవరూపమాతృకై ఉపాసించువారలకు పుత్రరూపముతో పున్నామనరకమునుండి కూడ తరింపజేయుచున్నాడనియుఁ దెలియవలెను.

—o—

సప్తవాయుసూత్రములు.

వాయుపురాణము - భువనకోశము - అధ్యా. ౫౨

శ్లో॥ ఏతేవాహగ్రహాణాంవై మయాప్రోక్తారథాఃసహ। సర్వేధ్రువేతి బద్ధాస్తే ప్రబద్ధావాతరశ్మిభిః॥ ౮౩ ॥ ఏతేవైభ్రామ్యమాణాస్తు యథాయోగం భ్రమంతివై। వాయువ్యాభి రదృశ్యాభిః ప్రబద్ధా వాతరశ్మిభిః॥ ౮౪ ॥ పరిభ్రమంతి తద్బద్ధాశ్చంద్రసూర్య గ్రహాదివి। భ్రమంతమనుగచ్ఛంతి ధ్రువంతే జ్యోతిషాంగణాః॥ ౮౫ ॥ యథానద్యుదకేనౌస్తు సలిలేన సహోహ్యతే। తథాదేవాలయాహ్యేతే ఉహ్యంతే వాతరశ్మిభిః॥ తస్మాత్సర్వేణ దృశ్యంతే వ్యోమ్నిదేవగణాస్తుతే। ౮౬ ॥ యావంత్యశ్చైవతారాస్తు తావంతో వాతరశ్మయః॥ సర్వాధ్రువనిబద్ధాస్తా భ్రామయంత్యో భ్రామయంతితం॥ ౮౭ ॥ తైలాపీడాకరం చక్రం భ్రమద్భ్రామయతే యథా। తథా భ్రమంతి జ్యోతీంషి వాతబద్ధాని సర్వశః॥ ౮౮ ॥ అలాతచక్రవద్యాంతి వాతచక్రే

రిదానితు। తస్మాజ్జ్యోతీంషి వహతే ప్రవహంస్తేన సస్మృతః ॥ ౨౯ ॥ ఏవంధ్రువని బద్ధోఽసౌ సర్వతేజ్యోతిషాంగణః॥

సప్తవాయుసూత్రములతో నీబ్రహ్మాండములో ధ్రువుండు సర్వమునకు గతినిఁ గలుగఁజేయుచున్నాఁడు. అవి (౧) ప్రవహము, (౨) ఆవహము, (3) ఉద్వహము, (౪) సంవహము, (౫) వివహము, (౬) పరివహము, (౭) పరావహము.

ఈసప్తవాయుపులకు ధ్రువుంజాధారుండుగ నిలచి నీసప్తవాయుసూత్రములతోఁ గ్రమముగ గతినిఁగలుగఁజేసి నడిపించుచుండును. ఈవాయుసూత్రములతో మండలములన్నియును బద్ధములై ధ్రువాధారముతోఁ దిరుగుచుండును అయస్కాంతమువలె నాకర్షించి నియమితస్థానమునందుంచి సర్వమునకు మేరువుమధ్యే నాధారభూత స్తంభమువలెనుండి దీనిచుట్టు తిరుగుచుండును. ఒక్క-సర్కసుడేరాలో మధ్యలోనున్న పోటిస్తంభమువలె భూమికిని అంతరిక్షమునకునుమధ్య స్వర్గమగు శింశుమారమునకు ధ్రువునకు సంబంధ సంధిబంధముతో నీమేరువు పంచభూతస్వరూపాత్మకముగ వాయుతేజఃప్రధానముతోనున్నది. తేజస్సుచేత సూర్యరశ్మికి సంబంధమున్నది. వాయుపురాణములో నీమేరువునకుఁగల ప్రమాణశ్లోకములు. భువనవిన్యాసము. అధ్యాయము 3౪ లోఁ గలదు.

శ్లో॥ తరుణాదిత్యవర్ణాభో హైరణ్యో నిషధస్మృతః॥ ౧౪ ॥ చాతుర్వర్ణస్తు సౌవర్ణో మేరుశ్చోచ్ఛ్రితమస్మృతః॥ వృత్తాకృతి ప్రమాణశ్చ చతురస్రః సముచ్ఛ్రితః॥ ౧౫ ॥ నానావర్ణస్తు పార్శ్వేషు ప్రజాపతి గుణాన్వితః॥ నాభిబంధన సంభూతో బ్రహ్మణోఽవ్యక్తజన్మనః॥ ౧౬ ॥ పూర్వతః శ్వేతవర్ణోసౌ బ్రహ్మణస్తస్య తేనతు। పీతశ్చదక్షిణేవాఽసౌ తేనవైశ్యత్వమిష్యతే॥ ౧౭ ॥ భృంగపత్ర నిభశ్చాసౌ పశ్చిమేన మహాబలః। తేనస్యసూత్రతా దృష్టామేరోర్నానార్థ కారణాత్॥ ౧౮ ॥ పార్శ్వముత్తరతస్తస్య రక్తవర్ణం స్వభావతః। తేనస్యక్షత్రతాచస్య ఇతివర్ణాః ప్రకీర్తితాః। వ్యక్తః స్వభావతః ప్రోక్తో వర్ణతః పరిమాణతః॥ ౧౯ ॥

—♦ స ప్త వా యు వు ల వి వ ర ము. ♦—

౧ ప్రవహము=ఈవాయుసూత్రము ధ్రువునినుండి సంబంధముతో మేఘమండలములో మేఘసమూహములను సంబంధించి వర్షమున కాధారమై వాయువు, అగ్ని, జలధూమ రూపములతో మేఘములను సంచరింపఁజేయుచు వర్షమునుగురిపించుచుండును.

౨ ఆవహము=సముద్రజలము నావిరిరూపముతో అంతరిక్షమున మేఘమండలమునఁజేర్చి వర్షము నుగురిపించుచుండును.

3 ఉద్వహము=సూర్యమండలమున సూర్యునికి సంబంధముగా నుండినదై సూర్యుని సంచరింపఁజేయుచుండును.

౪ సంవహము=ధ్రువసంబంధముతోఁ జంద్రమండలమున (జంద్రునితోఁజేరి త్రిప్పుచు శీఘ్రగతిని గలిగించుచు నక్షత్రములకును సంబంధించియుండును.

౫ వివహము—సర్వగ్రహములకు సంబంధముగలదై సర్వగ్రహములను ద్రిప్పుచుండును.

౬ పరివహము=ఈవాయువు సప్తర్షులకు సంబంధించి ధ్రువునికిని సంబంధించినదైన సప్తర్షులను ధ్రువునిఁజుట్టుచు బ్రదక్షిణము చేయుచుండును.

౭ పరావహము=ఇది ధ్రువమండలమున ధ్రువునికి సంబంధించినదై ధ్రువునిఁ దనచుట్టును దాఁబరిభ్రమించుచుండును.

—o—

స్వర్గపథగంగ వివరము.

కేవల జ్ఞానస్వరూప మూలరూపిణియగు గంగ సృష్టితో నధోముఖగామినియై ఈశ్వరుఁడే జీవస్వరూపుఁడైన విధానమువలె పంచభూతాత్మక స్వరూపిణిగ పంచభూత గుణానుసారరూపముతో స్వర్ధ్వలోకాదులనెల్ల మహాపవిత్ర వంతములుగఁ జేసి శ్రీమహావిష్ణుపథము నాశ్రయించి మనకగపడు నీధ్రువమండలములో జలరూప తేజస్సుతోఁగూడి మహాపవిత్రముగఁ జేసెను. అందుచేత స్వర్గపథయని, ఆకాశగంగయని, విష్ణుపథగామినియని, యనేక నామాంతరములఁబడసెను. ఇదియే శింశుమారములో దెల్లనిపాలవంటి ప్రకాశరూపముతో ఆకాశమున నొకకొననుండి మరొకకొనకు బ్రకాశించుచు గ్రమముగా దిరుగుచుండును. దీనిని రాత్రులందు మనము ప్రతిదినము చూచుచునేయున్నాము. దీననే పాశ్చాత్యులు Milky way యనుచున్నారు. దీని నిజప్రకాశము వర్ణింపరానిదిగనున్నది. ఇది వేదపురాణములందు మహాత్మ్యగా వర్ణింపఁబడినది. శ్రీమహాత్రివిక్రమ స్వరూపుఁడగు విష్ణువు వామనావతారములో భవిష్యదింద్రుడగు శ్రీమహాబలితో మూడడుగుల దానముఁగొని భూమినిఁదన ఏకపాదవిభూతితో నాక్రమించి, రెండవపాదవిభూతితో నీధ్రువమండలమును

స్పృశింపఁబోగా నాపాదాంగుష్ఠ నఖము సోకి దివ్యరూపిణియగు నాగంగ మహా ప్రవాహరూపముతో ఆపోజ్యోతిగా క్రమముగా ప్రవహించుటలో సప్తర్షుల మండలమాదిగ శింశుమారములోఁగల సర్వమండలములను మహాపవిత్రవంతములుగఁ జేసినందుచేతనే శింశుమారమునకు మహాచైతన్యరూపత్వము మహాపవిత్రత్వము కలిగి సంధ్యాకాలమందు సర్వులచేత స్తుతింపఁబడుచున్నది. దీనినే మనగాయత్రీ మంత్రానుష్ఠానములో ఉపస్థానములో "ఓంనమః ప్రాచ్యైదిశే"యను మంత్ర మాదిగఁ జెప్పుచున్నాము. దీనికిమూలములోఁగల యనువాకమే వేదములోఁగల శింశుమారమంత్రము. వేదములో "నమఃశిశుకుమారాయ"యని యున్నది. శిశుకుమారమనఁ బిల్లలను జంపునది యని సామాన్యార్థము. వ్యాఖ్యాతలు, అజ్ఞానము శిశుపదవాచ్యమని వివరించిరి. అట్టి జలప్రవాహరూపిణియగు నామహాదివ్య గంగ మేరుపీఠమున మధ్యలోఁగల బ్రహ్మకొలఁకునందుఁబడి, చతుర్ద్వారములందు బయలుదేరి నాల్గుశాఖలుగ ప్రవాహరూపముతో మేరుశిఖరమునుండి జంబూద్వీపములో నలుదిశలందు మహాజలపాతముగఁబడి ప్రవహించి నాలుగుపేరులతో నాయాదిశలందు ప్రఖ్యాతిగాంచి సర్వమును పవిత్రవంతముగఁజేసి తుదకు సాగరమును జేరెను. ఈమధ్యలో మన భారతభూమిలోఁగల అవిముక్తక్షేత్రమగు శ్రీవారణాసియందు (కాశి) గల బ్రహ్మనాళముగుండా పాతాళముఁజేరి యాలోకాదులను బునీతములుగఁజేసెను. ఈగంగాధార మేరుపర్వతశిఖరమునుండి మనహిమాలయ పర్వత శిఖరమందుఁబడి "అలకనంద"యను పేరుతో హిమాలయప్రాంతములోఁగల దివ్యక్షేత్రములఁదుఁ బ్రవహించి క్రిందికిఁదిగి ప్రయాగలో "యమున, సరస్వతినదులతోఁజేరి, మరలప్రత్యేకించి శ్రీవిశ్వేశ్వర క్షేత్రమగు కాశీపురముఁజేరి తుదకు కాళీఘట్టణపట్టణము (కలకత్తానగరము) ద్వారా తొమ్మిదిశాఖలుగా" నవద్వీపనామముతో సముద్రమును జేరెను. దీనియందుఁ జేయుస్నానమువకే గంగాస్నానమనియందురు. ఈగంగ స్మరణలోనే మహాపాపక్షయమగునని మనవేదశాస్త్రపురాణములు చెప్పుచున్నవి. ఈగంగ వియద్గంగ యగుటచే నెంతకాలము మనము తెచ్చి యింటిలో పెట్టినను గొంచెమైనను జెడకను దగ్గకను క్రిమికీటకాదులు చేరకను నిరంతరపానయోగ్యమై పవిత్రవంతముగనుండుట స్వానుభవమే. ముందెట్టి విపరీతకాలములు రాఁబోవుచున్నదో తెలియదు. ఇది వర్షసంబంధజలముగాదు. మనదేహములో సహస్రారమందును, వెన్నెముకయందు సుషుమ్నా నాడియందుఁగల సుధాసింధుప్రవాహినిది అమృతస్వరూపిణిగాఁ దలంచవలెను. జల, పృథివిలో దివ్యగంగయనియు స్వర్గ

ములో నాభోజ్యోతిరూపిణియైన స్వర్గపథమనియుఁ దదూర్ధ్వలోకాదులలో శబ్దరూపిణి యగు ప్రణవమనియుఁ దదూర్ధ్వమునఁ గేవల జ్ఞానస్వరూపిణియనియుఁ బిలువఁబడు చుండును.

మన దేహములోఁగూడ మొదట జ్ఞానస్వరూపముగను తరువాత శబ్దస్వరూప ప్రణవముగను మరల తేజోరూపముగను దుడళ్ సుద సింధువుతో జలరూపముగ (శ్లేష్మ) నున్నది. క్షేత్రాదులందావిధముగను దేహమునందీవిధముగ నున్నది. అందుచేతనే జపరూప క్షేత్రముతో క్షేత్రరూప గంగయందు స్నానము జేసిన నీక్షేత్రరూప దేహము పవిత్రమై క్షేత్రజ్ఞునకుఁ జైతన్యరూప ప్రకాశజ్ఞానోదయము గలుగుచున్నది. అందుచేత క్షేత్రస్వరూపముతో గంగయనియు క్షేత్రజ్ఞస్వరూపముతో జ్ఞానస్వరూపమనియుఁ దెలియవలెను. ఈగంగామహిమ వర్ణనాతీతము. పురాణములందు "గంగాగంగేతి యోబ్రూయా ద్యోజనానాం శతైరపి॥ ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణులోకం సగచ్ఛతి"యని యున్నది. మనస్సుతో జ్ఞానభావనతోను వాక్కుతో స్తావకమగు శబ్దస్వరూప భావనతోను గాయముతో గంగాస్నానభావముతోను త్రికరణఫలములు సిద్ధించును. ప్రత్యక్షస్నానముతో అనంతఫలము గలుగును. ఈఆకాశగంగధారలు జంబూద్వీపములోఁ దూర్పుదిశనుగల భద్రాశ్వవర్షమునందు "సీత"యను నామముతో గంగాప్రవాహముగను, పశ్చిమదిశలోఁ గేతుమాలవర్షములో "చక్షు"అను నామముతో గంగాప్రవాహముగను, ఉత్తరదిశలో "కురు" వర్షమునందు "భద్ర"యను నామముతో గంగాప్రవాహముగఁ బ్రకాశించి యావర్షములను బవిత్రములుగఁ జేసి యాదిశలందుఁగల సముద్రములను జేరెను.

ఈగంగ త్రివిధములగు స్థూల, సూక్ష్మరూపములతోను గారణాతీతముతోఁ దురీయముగను ఆత్మలో జ్ఞానస్వరూపముగనున్నది. ఈ గంగయందు ఆత్మచైతన్యము తేజస్సు, మహాపవిత్రముగ నున్నదని తెలియవలెను. స్మరణతోనే పాపవిముక్తి కావలెననిన సామాన్యముగాదు. శ్రీమహాశివుని జటాజూటములో నొకబిందువుగానున్నగంగ లోకపావనార్థముగ అనంతప్రవాహరూపముతో శివమహిమతో ప్రవహించినట్టుగూడ నున్నది. ఎటుచెప్పినను భగవద్విభూతియేయగును. గంగ శ్రీమహాబలిచక్రవర్తి కారణముగ వామన పాదాంగుష్ఠ నఖస్పర్శ చేఁగ్రిందికివచ్చి భగీరథుని ప్రయత్నముతో భారభూమికివచ్చి జహ్నుమహాముని యాపోశనముగాఁ గొనఁ దదుదరముచేరి యతని కుడిశ్రోత్రమునుండి యీవలకువచ్చి ప్రవహించినది. ఇవన్నియు మార్గమధ్యములో లోకభేదములతో నొకానొక కారణాంతరములుగను [illegible]

తోను మన్వంతరభేదములతో ననేకవిధములుగ బ్రతిసృష్టియందొకవిధముగ నుండ వచ్చును. వీటితో నేమియును బ్రమాదములులేవు.

—౦—

గంగమహిమ.

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యాయం ౯

తతఃప్రభవతి బ్రహ్మన్ సర్వపాపహరాసరిత్। గంగాదేవాంగనాంగానామనులేపనపింజరా॥ ౧౦౮ ॥ వామపాదాంబుజాంగుష్ఠనఖస్రోతోవినిర్గతాం। విష్ణోర్బిభర్తియాం భక్త్యా శిరసాహర్నిశంధ్రువః॥ ౧౦౯ ॥ తతస్సప్తర్షయోయస్యాః ప్రాణాయామపరాయణాః। తిష్ఠంతివీచీ మాలాభిరుహ్యమానజటాజలే॥ ౧౧౦ ॥ వార్యోఘైస్సంతతైర్యస్యాః ప్లావితం శశిమండలం। భూయోధికతరాం కాంతింవహత్యే తదహఃక్షయే॥ ౧౧౧ ॥ మేరుపృష్ఠే పతత్యుచ్చైర్నిష్క్రాంతా శశిమండలాత్ జగతః పావనార్థాయ యాప్రయాతిచతుర్దిశం॥ ౧౧౨ ॥ సీతాచాలకనందాచ చక్షుర్భద్రేతి సంస్థితా। ఏకైవయా చతుర్భేదా దిగ్భేద గతిలక్షణా॥ ౧౧౩ ॥ భేదం చాలకనందాఖ్యం యస్యాశ్శర్వోపి దక్షిణం। దధార శిరసాప్రీత్యా వర్షాణామధికం శతం॥ ౧౧౪ ॥ శంభోర్జటాకలాపాచ్చ వినిష్క్రాంతాస్థి శర్కరాః। ప్లావయిత్వా దివం నిన్యే యాపాపాన్ సగరాత్మజాన్॥ ౧౧౫ ॥ స్నాతస్యసలిలేయస్యా స్సద్యః పాపంప్రణశ్యతి। అపూర్వపుణ్యప్రాప్తిశ్చ సద్యోమైత్రేయజాయతే.౧౧౬॥ దత్తాః పితృభ్యో యత్రాపస్తనయైశ్శ్రద్ధయాన్వితైః। సమాశతం ప్రయచ్ఛంతి తృప్తింమైత్రేయ దుర్లభాం॥ ౧౧౭ ॥ యస్యామిష్ట్వా మహాయజ్ఞైర్యజ్ఞేశం పురుషోత్తమం। ద్విజభూపాః పరామృద్ధిమవాపుర్దివిచేహచ॥ ౧౧౮ ॥ స్నానాద్విధూత పాపాశ్చ యజ్జలేయతయస్తథా। కేశవాసక్త మనసః ప్రాప్తానిర్వాణముత్తమం॥ ౧౧౯ ॥ శ్రుతాభిలషితా దృష్టా స్పృష్టా పీతావగాహితా। యాపావయతిభూతాని కీర్తితాచ దినేదినే॥ ౧౨౦ ॥ గంగాగంగేతి యన్నామ యోజనానాం శతేష్వపి। స్థితైరుచ్చారితం హంతిపాపం జన్మత్రయార్జితం॥ ౧౨౧ ॥ యతస్సాపావనాయాలంత్రయాణాం జగతామపి। సముద్భూతా పరంతత్తు తృతీయం భగవత్పదం॥ ౧౨౨ ॥

ఇతి శ్రీవిష్ణుపురాణే ద్వితీయాంశే అష్టమోధ్యాయః.

—♦ గం గ వి ష య ము. ♦—

శ్రీమహావిష్ణువుయొక్క నిర్మలమగు తృతీయపదమునుండి సర్వపాపవినాశకర మగు గంగపుట్టుచున్నది. ఏగంగ దేవతాస్త్రీలయొక్క మైపూతవలన పింజరవర్ణముఁ గలిగి త్రివిక్రమునియొక్క వామపాదాంగుష్ఠనఖ శ్రీవాహమువల్ల బయలు దేరెనో యాగంగను శింశుమారపృచ్ఛస్థితుఁడైన ధ్రువుండు భక్తితో శిరసావహించుచు న్నాఁడు. గంగయొక్క తరంగపఙ్క్తులచేత వహింపఁబడుచున్న జటాజూటములుగల సప్తమహర్షులు ప్రాణాయామ పరాయణులైయున్నవారు. ఈ ధ్రువమానము యొక్క పగటిభాగము క్షయించగా యేగంగానదియొక్క సంతత ప్రవాహములచే ప్లావితమగు చంద్రమండలము మిక్కిలి యధికమైన కాంతినివహించెనో దానినే ధ్రువుఁడుకూడ ధరించుచున్నాఁడు. చంద్రమండలమునుండి మేరుపృష్ఠమందుఁబడి జగత్తును పావనముచేయుటకొరకు చతుర్దిక్కులందు నాలుగుధారలుగా మేరువు నుండి క్రిందికిఁబడుచున్నది. దిక్కులభేదముల ననుసరించి ౧ సిత, ౨ అలకనంద, 3 చక్షుః, ౪ భద్రయనునామములతో జంబూద్వీప వర్షములందుఁ బడుచున్నది. అలకనందయను పేరుగల దక్షిణదిశధారను శివుండు ప్రీతిచే శతాధికవర్షములుగ ధరించుచున్నాఁడు శివునిజటాకలాపములోని ధారకపాలా స్థితోఁగూడి యిసుకరా శ్యతోఁగూడినదై పాపాత్ములగు సగరపుత్రులనుదడిపి స్వర్గమును బొందించుచున్నది. ఆగంగాజలముచేఁబడిన అస్థులవలన సకలజీవులకుఁ దత్కాలమందే పాపమునశించి పుణ్యలోకప్రాప్తిగలుగును ఆగంగాజలముల శ్రద్ధాళువులచే శ్రాద్ధతర్పణములు జేయఁ బడినమాత్రమునఁ బితృదేవతలకు నూరుసవత్సరములు తృప్తినిచ్చును మఱియు గంగ యందు యజ్ఞములచే యజ్ఞపురుషుని యజించిన బ్రాహ్మణాదు లిహపరలోకము లందు శాశ్వతసుఖము ను బొందుదురు సన్యాసులుగూడ విష్ణుభక్తులై స్నానమా త్రముచే పాపవిముక్తులగుదురు. వినినను, స్మరించినను, స్పృశించినను, జూచినను పానముచేసినను, స్తుతించినను, దినదినము పవిత్రులగుదురు. గంగా గంగాయని నూరుయోజనములనుండి ఉచ్చరింపఁబడినవారలయొక్క మూఁడుజన్మముల పాపము లుడుగిపోవును. ఏవిష్ణుపదమునుండి మూఁడుజగత్తులయొక్క పవిత్రతకొఱకు గంగ పుట్టెనో యాపదము భగవంతుని మూఁడవపదము.

—♦—

దివ్యస్నానము.

ఆకాశగంగా సలిలం తథావాయుర్గభస్తిభిః। అనభ్రగతమేఘోర్వ్యాం సద్యః క్షిపతి రశ్మిభిః॥ ౧౨ ॥ తస్యసంస్పర్శ నిర్ధూతపాప పంకోద్విజోత్తమ। నయాతి నరకం మర్త్యో దివ్యస్నానం హితత్స్మృతం। ౧౩ ॥ దృష్టసూర్యంహి యద్వారి పతత్యభ్రైర్వినాదివః। ఆకాశగంగా సలిలం తద్గోభిః క్షిప్యతేరవేః॥ ౧౪ ॥ కృత్తికాదిషు ఋక్షేషు విషమేష్వంబుయద్దివః। దృష్టార్కపతితంజ్ఞేయం తద్గాంగం దిగ్గజోజ్ఝితం॥ ౧౫ ॥ యుగ్మర్క్షేషుచ యత్తోయం పతత్యర్కోజ్ఝితందివః। తత్సూర్యరశ్మిభిస్సమ్యక్సమాదాయ నిరస్యతే॥ ౧౬ ॥ ఉభయం పుణ్యమత్యర్థం నృణాంపాపహంద్విజ ఆకాశగంగా సలిలం దివ్యస్నానం మహామునే। ౧౭ ॥ యత్తుమేఘైస్సముత్సృష్టం వారితత్ప్రాణినాంద్విజ। పుష్ణాత్యోషధయస్సర్వా జీవయామృతం హితత్॥ ౧౮ ॥ తేనవృద్ధిం పరాంనీతస్సకలశ్చౌషధీగణః। సాధకః ఫలపాకాంతః ప్రజానాంద్విజజాయతే॥ ౧౯ ॥ తేనయజ్ఞాన్యథాప్రోక్తాన్ మానవాశ్శాస్త్రచక్షుషః। కుర్వంత్యహరహస్తైశ్చ దేవానాప్యాయయంతిచ॥ ౨౦ ॥

—♦ దివ్యస్నాన వివరము. ♦—

ఆకాశగంగాజలమును సూర్యుడు గ్రహించి ఆకాశమందు మేఘములేని సమయమందు భూమియందు హఠాత్తుగా దనకిరణములచే జిమ్ముచుండును. అట్టిగంగా శీకరస్పర్శచే మానవుడు నిర్ధూతపాపపంకము గలవాడై నరకమును బొందనేరడు. అందుచేత నిది దివ్యస్నానమని చెప్పబడును. సూర్యుడు చూడబడుచుండగా మేఘములు లేకయే ఆకాశమునుండి యేజలమువడనో యది సూర్యకిరణములచే జిమ్మబడుచున్న ఆకాశగంగా జలమేయగుచున్నది. విషమములగు కృత్తికాదినక్షత్రములయందు సూర్యుడుండగా ఆకాశమునుండి పడు జలము దిగ్గజములుగొని తమ తొండములచే మరల చిమ్ముచుండును, ఈజలముకూడ ఆకాశగంగాజలమని తెలియవలెను. సరినక్షత్రములయందాకాశమునుండి పడుజలమును సూర్యరశ్ములు గ్రహించి భూమిమీదికి విడుచుచుండును. ఈ రెండువిధములు ఆకాశగంగాజలమనియు వానివలనగలుగు స్నానము దివ్యస్నానమనియుఁజెప్పబడును మేఘములచే వర్షింపబడుచున్న జలము ప్రాణులయొక్క జీవనార్థమై ఓషధులకు బోషకమగు అమృతమగుచున్నది. దానిచే నోషధులు మిక్కిలి వృద్ధినిఁబొందును. మానవులలో

ఫలపాకాంతమగు సోమధుఁగాని వైదికోపాసనా సాధనపరులగువారలు ద్విజులనఁ బడుదురు. అందుచేత శాస్త్రచక్షువులగు నాద్విజులచేఁ జెప్పబడిన యజ్ఞములను బ్రతిదినము జేయ దేవతలు తృప్తినొంది ఫలమునొసంగుదురు.

మనకుఁ గనబడుచున్న వ్యావహారిక చంద్రుఁడు భూమికుపగ్రహమై భూమికిఁ ద్రినాభిచక్రముగఁ జెప్పఁబడుచున్న తనత్రికోణ పరిమితిలోనుండుటచేత బీజరేఖా గణితశాస్త్రములో త్ర్యంబకుఁడని చెప్పఁబడియున్నాఁడు. ఆత్ర్యంబకు డీశ్వేతవరాహ కల్పములో అఘోరమంత్రస్వరూప దక్షిణామూర్తి రూపముతోఁ ద్రిశిరస్కుఁడైన విశ్వరూపుఁడుగ వేదపురాణాదులలోఁ జెప్పఁబడిన త్వష్టప్రజాపతికిఁ బుత్రుఁడై జన్మించెను. ఈత్వష్టప్రజాపతియే ఇంద్రుఁడని చెప్పఁబడుచున్నాఁడు. ప్రపంచ పంచాననుఁడగు శంకరుఁడు బృహస్పతిస్థానములో దేవతాపౌరోహిత్యముఁ బొంది తాను అసురులకు దౌహిత్రుఁడైన హేతువుచేఁ గొంచెమసురపక్షపాతముగనుండెను. రాక్షస దౌహిత్రుఁడై దేవతల రహస్యమును అసురులకుఁ దెలియజేసినందుచేత ఇంద్రుని వజ్రాయుధముచే హతుఁడై మరల వృత్రాసురుఁడై పుట్టెనని పురాణములందును వేదములందునుగలదు. ఈచరిత్రలోని యింద్రుఁడు మంత్ర యంత్ర తంత్రాగమాది శాస్త్రములందును అథర్వణవేద పరిభాషతో వేదాంగములందుఁ జెప్పఁబడెను. సద్యోజాతాది పంచాంగమంత్రములుగల పంచాననుఁడగు శంకరునిభార్య తానే త్రిపాద చతుష్పాదాక్షరములు మొదలు అష్టాపదివరకు గాయత్రీరూపములోఁ బెరిగి బ్రహ్మసృష్టికిఁ బ్రతిసృష్టి విశ్వామిత్రరూపమునఁ జేసి సాంఖ్యాయన సగోత్రజరాలై ఇంద్రుఁడు వజ్రాయుధముతో అకారణముగ రాక్షస దౌహిత్రరూపుఁడగు తన భర్తను జంపినందుకై ప్రకోపించి "మహాకాళి"నామక మృత్యురూపిణియై అమావాస్యనాఁడు తనభర్తృమహిమచే నాయింద్రునిఁ జంపి తనదక్షిణపాదముతో శవప్రాయుఁడైయున్న తనభర్తపై నృత్యముఁ జేయ నారంభించెను. అప్పుడాతఁడు చైతన్యమందెను. త్ర్యంబకుఁడు గంగాభాగీరథీ సమానురాలైన యా "కాళిని" గంగానదీ రూపమునఁ దలకెక్కించుకొని మృత్యుంజయుఁడై ప్రకృతికే ప్రధాన్యమిచ్చినట్లు మంత్రశాస్త్రములందు వర్ణింపఁబడినది. ఆగంగాభవానియే కపిలమహర్షికోపాగ్నికి భస్మీభూతులైన సగరకుమారులపైఁ బ్రవహించి యుత్తమగతినిఁ బొందించినది. ఎల్లప్పుడు గంగాస్నానమాచరించువారలఁ బునీతచైతన్యులఁ జేయును. కావనే పురాణములందు గంగాస్నానమహిమను జాలవర్ణించియున్నారు. విశ్వామిత్రరూపమునఁ బ్రతిసృష్టినొనర్చి గాయత్రీమంత్రర్షిగ వ్యవహరింపఁబడుటచే నీగంగ గాయత్రీ

సమానమహిమాతిశయశక్తురాలు. ఈ లోకమునఁ బునీతులైయుష్ణులగుటకు గంగా గాయత్రులే సర్వులకు ముఖ్యోపాస్య దేవతలు.

—o—

సప్తర్షి మండలము.

శ్రీ దేవీభాగవతము - స్కంధము ౮ - అధ్యా, ౧౮.

శ్లో॥ తతఃఉత్తరతః ప్రోక్తమేకాదశ సులక్షకైః। . యోజనైః పరిసంఖ్యాతం సప్తర్షీణాంచ మండలం॥ ౩౬ ॥ లోకానాం శంఖావయన్తో మునయ స్సప్తతేమునే। యత్తద్విష్ణు పరంస్థానం దక్షిణం క్రమతేచ తే॥ ౩౭ ॥

—♦ సప్తర్షి మండలవివరం. ♦—

ఈసప్తర్షిమండలము శింశుమార పుచ్ఛములో ధ్రువమండలముక్రిందనే యున్నది. ఈమండలము పదునొకండులక్షల యోజనములని పురాణములందున్నది. జగత్కల్యాణ నిమిత్తమై సప్తర్షులు ధ్రువునిఁ బ్రదక్షిణము చేయుచుందురు. "చతుస్సాగరపర్యంత"మను శ్లోకార్థమునననుసరించి విష్ణుపదస్థానమగు ధ్రువుని అపరిహార భావముతో సత్యసంకల్పులై ప్రదక్షిణము జేయుటే వారినిరంతరకర్తవ్యము.

మంత్రపుష్పములో "అధోనిష్ట్యా వితస్త్యాంతే నాభ్యాముపరితిష్ఠతి." పురుష సూక్తములో "అత్యతిష్ఠద్దశాంగులం"అనినట్లు ఆకాశస్థ శింశుమారములో దివ్యధ్రువసంబంధ సప్తర్షిమండలాంతరాళ దూరము పదునొకండు లక్షలయోజనములున్నట్టు జెప్పబడినది. దీనినే మన దేహములో నాసాగ్రధ్రువ హృదయాంతరాళమునాలోచించగా మనస్సుతో సహాదశేంద్రియముల శక్త్యులయొక్క లక్ష్యములో బ్రతియొకటి మనకుపకారముగ నేయున్నది. శిరోభాగమందుఁగల "సప్తశీర్షణ్యప్రాణ రంధ్ర యోజనములతోను, మనోబుద్ధిచిత్తా హంకారములనెడి అంతఃకరణచతుష్టయ యోజన సంజ్ఞతో సప్తర్షిమండలము సమన్వయమగును. దీనిపైనున్న ధ్రువమండలమగు విష్ణుపదమును బొందవలెనని నచో యోగశాస్త్రముల ననుసరించి ఏకాదశేంద్రియములయొక్క సంయమయోగముతోను ధ్యానధారణ సమాధియోగములతోను మనమీస్థూలదేహము బొందవచ్చును. ఈవాసనతో దేహపతనానంతరం మీ బ్రహ్మాండములోఁగల దివ్యధ్రువము అభ్యాసయోగముద్వారా లభించును.

ఇక్కడ లేనిదే అచ్చట లభించుట కవకాశమార్గములు లేవు. ఇందుకు గీతలోఁగూడ ప్రమాణములు కొంతసమన్వయములుగనున్నవి "సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదంతి నపండితాః। ఏకమప్యాస్థితస్సమ్యగుభయోర్విందతే ఫలం॥" వైదికసాంఖ్య యోగములలో నేయొకదానిని సాధకుడవలంబించినను ముఖ్యఫలము తత్త్వజ్ఞానమే కావున తప్పకపొందితీరును మనమిప్పుడు హఠలంబికాదియోగ మార్గములను సాధించుట కష్టతరము అంతటి అనుభవైకవేద్యగురువులు దొరకుట దుర్లభము.

ఈలాటి ప్రమాణములే మిగతపురాణములందున్నవి. కొంచెము శబ్దభేదము లేగాని అభిప్రాయభేదము లేదు.

—o—

ఊర్ధ్వరేతస్కమునులు.

నాగవీథ్యుత్తరంయచ్చ సప్తర్షిభ్యశ్చదక్షిణం॥ ఉత్తరస్సవితుః పంథాః దేవయానస్తు సస్స్మృతః॥ ౯౦॥ తత్రతే వశినస్సిద్ధా విమలాబ్రహ్మచారిణః। సంతతిం తేజుగుప్సంతి తస్మాన్మృత్యుర్జితశ్చతైః॥ ౯౧॥ అష్టాశీతి సహస్రాణి మునీనా మూర్ధ్వరేతసామ్। ఉదక్పంథాన మర్యమ్ణ శ్శ్రితాన్యాభూతసంప్లవాత్॥ ౯౨॥ తేసం ప్రయోగా ల్లోభస్యమైథునస్యచవర్జనాత్। ఇచ్ఛాద్వేషా ప్రవృత్త్యాచ భూతారంభ వివర్జనాత్॥ ౯౩॥ పునశ్చాకామ సంయోగా చ్ఛబ్దాదేర్దోష దర్శనాత్। ఇత్యేభిః కారణైశ్శుద్ధాస్తేఽమృతత్వం హిభేజిరే। ౯౪॥ ఆభూతసంప్లవంస్థాన మమృతత్వం విభావ్యతే। త్రైలోక్యస్థితికాలోయ మపునర్మారగ ఉచ్యతే ౯౫॥

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. ౮.

బ్రహ్మహత్యాశ్వమేధాభ్యాం పాప పుణ్యకృతోవిధిః। ఆభూతసంప్లవాంతం తత్ఫలముక్తం తయోర్ద్విజ॥ ౯౬॥ యావన్మాత్రేప్రదేశేతుమైత్రేయావస్థితోధ్రువః। క్షయమాయాతి తావత్తు భూమేరాభూత సంప్లవాత్॥ ౯౭॥ ఊర్ధ్వోత్తర మృషిభ్యస్తు ధ్రువోయత్రవ్యవస్థితః। ఏతద్విష్ణుపదం దివ్యం తృతీయంవ్యోమ్నిభాస్వరం॥ ౯౮॥ నిర్ధూతదోషపంకానాం యతీనాం సంయతాత్మనాం। స్థానం తత్పరమం విప్రపుణ్యపాప పరిక్షయే॥ ౯౯॥ అపుణ్యపుణ్యో పరమేక్షీణాశేషాప్తి హేతవః యత్రగత్వానశోచంతి తద్విష్ణోః పరమంపదం॥ ౧౦౦॥

ఊర్ధ్వరేతస్కుల స్థానవివరం.

నాగవీథికుత్తరభాగమున సప్తర్షులకు దక్షిణమున సూర్యునకుత్తరమున (భౌమసూర్యునకు) నున్నమార్గము దేవయానమార్గము. అచ్చటజితేంద్రియులునిర్మలులునగు బ్రహ్మచారులు సంతానవిరక్తులైయున్నారు. అందువలనవారిచేత జననమరణాత్మకమగు సంసారమృత్యువు జయింపఁబడినది. ఎనుబదెనిమిది వేలమంది ఊర్ధ్వరేతస్కులగు మునులు సూర్యునియొక్క ఉత్తరమార్గమునాశ్రయించి (ఆభూతసంప్లవాంతమనగ) కార్యబ్రహ్మప్రళయాంతముండెదరు. వారులోభరహితులు మైథునవర్జితులు, నిస్సంకల్పులు, నిరహంకారులు విరాగులు శబ్దస్పర్శాది విషయవర్గ దోషరహితులునగుట అజన్మసుస్థులై అమృతత్వమునుఁ బొందిరి. అమృతత్వమనగా కార్యబ్రహ్మవసాన పర్యంతముండునట్టిస్థితియే ముల్లోకములు వాసనాత్మకముగా నుండుటచే నది అపున్మారస్థానమని చెప్పబడును ఇదియేత్రైలోక్యస్థితికాలము. ఇచ్చట కూడ బ్రహ్మహత్యాశ్వమేధములచేత నైన పుణ్యపాపములయొక్క విధినిషేధ శాస్త్రప్రవృత్తియున్నది. కావున కార్యవిరాట్ప్రళయ మగువఱకు వారలకు బ్రహ్మహత్యాశ్వమేధఫలము లనుభవింపవలసియున్నది. ఎంతప్రదేశములో నీకార్యవిరాడ్ధ్రువుఁడుండునో అంతప్రదేశమును కార్యవిరాట్ప్రళయ కాలమందు నశించుచున్నది. సప్తర్షులకు ఊర్ధ్వోత్తరమగు ప్రదేశమునందు నెచ్చట దివ్యధ్రువుఁడు వ్యవస్థితుఁడైయుండునో అది మహాకాశమందు విష్ణుపదమని చెప్పఁబడుచున్నది. నశించినదోషములు గలిగి సంయతాత్ములగు యతులకుఁ బుణ్యరూప పరిక్షయమైయుండగాఁ బరమ పవిత్రమగు నాస్థానము వాసభూమియగుచున్నది. ఇట్లు పాపపుణ్యములయొక్క వినాశమురాగాఁ బొందవఁలసిన శేషములేనివారై యేస్థానమును బొందుదురో అదియే శ్రీమహావిష్ణువుయొక్క పరమపదవియని చెప్పఁబడుచున్నది.

ఊర్ధ్వరేతస్సువివరము నాధ్యాత్మికభాగమందు గలదు.

—•—

ధూమార్చిరాదిమార్గములు.

ఈరెండుమార్గములనే గీతలోఁ జాలముఖ్యముగబోధించిరి, తుదకీరెండు మార్గములే జీవులకుఁ బ్రధానములు. ఇవి శింశుమారములోనున్నవి. మనము గీతా

దులను బఠించునప్పుడుగాని శ్రవణము జేయునప్పుడుగాని సామాన్యముగ అర్థమును మాత్రమే గ్రహింతుముకాని దానిస్వరూపమేమి? మార్గమననేమి? అది యెట్లున్నది? రెంటికినిగల భేదము లెట్లున్నవి? ఏమార్గ మెంతదూరము వ్యాప్తమయినది? ఈలోకములవా రెట్లు మార్గములననుసరింతురు. ఒకమార్గమునకుఁ బునరావృత్తి కల్గి మఱొక మార్గమునకుఁ బునరావృత్తి లేకుండు టెట్లు? అను విషయములు మనమనస్సునకు గోచరించి భావము సుబోధమగువరకు విమర్శించి యాలోచించి వివరముఁను సాంతముగా ముఖ్యముగఁ దెలుసుకొనుటకు "శింశుమార" స్వరూపచిత్రమును జూడవలయును. శింశుమారము శిరస్సువంటిది. సర్వసృష్టివిషయ కేంద్రీకరణమే శింశుమారము. సర్వమూలమే శింశుమారము. వేదములో అతిసూక్ష్మతత్త్వస్వరూపముగ నున్న దానిని మన వేదప్రాచీన మహర్షులు తమ తపోయోగ బలములచేతఁ దాముస్వయముగాఁ జూచి యనుభవించినవాటిని వేదములోనున్న వాటిని స్మృతిపురాణములుగా వ్రాసిరి. అందుకు గర్మలే సహకారములు. ఋణవిమోచనమునకు ఈలోకభూమి కేవలము ప్రథమములో గర్మ సాధనాగమ్యము.- ఆవల నితరములు సాధనామార్గములుగావచ్చును. తుదకన్ని మార్గములు కర్మక్రియాసంబంధములతో ఆత్మవరకున్నవియే. సందర్భానుసారముగ విషయము మార్పులతో అభ్యాసయోగములుగా నున్నవగును. అందుచేత నివన్నియు సూక్ష్మవిధములుగాక నొకక్రియాకర్మాంగము లేయగును. వాయువున్నంతకాలము చలనాదులున్నవి. చలనాదులేకర్మలుగా బ్రారంభమై తుదకు స్థూలభూతముతో స్థూలకర్మలుగను జలభూతముతో జలసంబంధములుగను దేజోభూతముతో దేజస్సంబంధములుగను, వాయుభూతముతో వాయుసంబంధములుగను, ఆకాశభూతముతో ఆకాశసంబంధములుగను, పంచతన్మాత్రలుగా ఆయాభూతగుణ తత్త్వదేహాదుల నాశ్రయించి మనస్సుమిగిలియున్నంతకాలము ద్వంద్వవిధానములతో గ్రియాకర్మాదులు సూక్ష్మముగానైనను మిగిలియుండును. అన్నియును మనస్సునాశ్రయించియుండును. సర్వమునాశ్రయించి మనస్సుండును. ఈరెంటికిని అవినాభావసంబంధము. మనస్సే ద్వైత్వము, మనస్సేవాయుభూతము. మొదటిస్వరూపమును బూర్తిగాఁ దెలియక రెండవదగు మూలప్రకృతి స్వరూపమును బూర్తిగా విమర్శించకయుండుట అనర్థములకు, వివాదములకు, ముఖ్యకారణమగును.

మొదటజీవుఁడు దేహమును విడువగానే దక్షిణదిశలోనున్న యమ సభాద్వారమునుండి పైలోకాదులను బొందవలెను. యమసభలో బుణ్యజీవులకుఁ

బాపజీవులకు మార్గద్వార భేదములుమాత్రమున్నవి. మొత్తముమీద యమదర్శనముతోనే సర్వలోకప్రాప్తికలుగును. ఈయముఁడు పుణ్యజీవులకు, కేవలశాంతుఁడుగను, ధర్మరాజుగను, నగపడును. వారికి సుస్వాగత మొసంగి వారి వారి సుకృతమార్గముల దానుఁజూపి ఆదరించి సత్కరించి పంపుచుండును. అంతమాత్రమేకాని అచట నెంతమాత్రము నిలుపుకొనజాలఁడు. పాపులకు ఘోరరూపముతో యముఁడుగానే యగపడుచు వారలపాపములను విచారించి వారలతో వాఙ్మూలాదులను గైకొని వారివారి దుష్కృతములనుబట్టి సామాన్యనరకములాదిగా అతిఘోరనరకములవరకు వారికి దండన విధించును. ఇవన్నియు నాలోచించిన మనలోకములోఁగల రాజ్యాంగమునన్న విధానమువలెనే యన్నియును సమన్వయక్రియాకర్మలుగానే శాస్త్రవిధులుగా సర్వమొకవిధముగానే జరుగుచున్నవి. మనలో మహాకోపతాపసమయములందు శాంతులైనవారు సహితము ఘోరరూపులైన విధముగనే యమునికిని రూపభేదములుగలుగునని తలంచవలెను.

మహాపుణ్యజీవులాదిగఁ బాపజీవులు సహితము ఈలోకమును విడువగానే యమపురి సభాద్వారమును జేరిన వెనుక సుకృతదుష్కృతముల ననుసరించిన లోకాదులను బొందవలెను. అందుచేత దక్షిణాయనకాలములో గతించిన జీవులకు శింశుమారములోఁగల ధూమాదిమార్గ భాగార్థము నొందవలసియుండును మనకు దక్షిణదిశలో యమపురినాశ్రయించి యీమార్గముండుటచేత దేవతలకు రాత్రికాలము ఆరుమాసములుగను ధూమవర్ణముగ నుండును. ఈమార్గమున సూర్యప్రకాశములేక చంద్రుని ప్రకాశముతో మనకు రాత్రి చంద్రప్రకాశమువలెనుండును. ఈమార్గమునకు చంద్రుఁడధిదేవతగా నున్నందుచేత మనపితరులీలోకమునఁ జేరియుందురు. ఈమార్గము శింశుమారములోఁ బుచ్ఛముకొనవరకు వ్యాపించక పృష్ఠమువరకే యుండినందుచేత ఈలోకమును జేరినవారలు మరల వచ్చెదరను ఈఅభిప్రాయమే గీతాదులందుఁ జెప్పఁబడెను. ఈమార్గము, ఈలోకము పునరావృత్తి నొసగునదనిస్పష్టము. గీతలో "ధూమోరాత్రిః తథాకృష్ణష్షణ్మాసా దక్షిణాయనం తత్రచాంద్రమసంజ్యోతిః"అనియున్నది అందుచేత దేవలోకమగు స్వర్గమును జేరుటకు వీలుకాలేదు. ఇంకనుఁ గొంతసహాకారముగ మనము గతించినవారలకు జేయుదాన ధర్మాది క్రియాకర్మలతో వారికి ఉత్తమగతు లవకాశమార్గములు గలుగుననియే మన వేదమహర్షులు మనకు విధిగా ఆచరింపఁజేసిరి. ఈలోకములోను నిర్బంధితులకును ఇతరవిధములతో శ్రమపడువారలకును మనముచేయు సహాకార

పాకర్యాదులు గలిగినటు లందనుగలుగును. శింశుమారములో ఉత్తరాయణమున నీధూమాది మార్గము ఆవలఅర్ధభాగమునఁజేరును. మనదిశకు ఉత్తరాయణ సంబంధార్చిరాదిమార్గ ముండును. ఉత్తరాయణమనిన అర్చిరాదిమార్గమనియు దక్షిణాయనమనిన ధూమాదిమార్గమనియు దెలియవలెను. వీటినే ధూమాదిమార్గము రాత్రియనియు, అర్చిరాదిమార్గము పగలనియు దెలియవలెను.

అర్చిరాదిమార్గము శింశుమారములో మిగతభాగార్థమును వ్యాపించియుండి సూర్యసంబంధములకు బ్రకాశముగనుండుటచేత దేవతలకు బగలుగాను స్వర్గసంబంధముగానుండుటచేత శింశుమారపుచ్ఛమువరకు గ్రమముగా వ్యాప్తిగానుండుటచేత ధ్రువునివరకుఁ జేరినదైయుండుటచేత ఇందులో అత్యుత్తమ త్యాగశీల మహాపుణ్యపురుషులు సూర్యమండలమును భేదించుకొని (అనగా మార్గముదాటి అని అర్థము) ధ్రువమును జేరుదురు. ఇట్టి వారలకు బునరావృత్తి బొత్తిగా లేదు. సూర్యమండలమును భేదించినవారలకే నీలోకఫలములభించును. సామాన్యముయోగులును త్యాగులు పుణ్యకర్ములు దేవస్వర్గమునఁ బుణ్యమునమసరించి నియమితకాలమువరకు దేవలోకసుఖానందమునుమాత్ర మనుభవించి ఆవల "క్షీణేపుణ్యే మర్త్యలోకం విశంతి"అను గీతా వాక్య ప్రమాణానుసారము దేవలోకములోమాత్రముండునట్టి పుణ్యము క్షీణించగానే మిగతపుణ్యవిశేషముతో జంబూద్వీపములో "ఇలావృత" వర్షములో (ఇదిభూస్వర్గము) మరల కొంత కాలము పుణ్యమనుభవించి పెనుకగీతలోని "శుచీనాం శ్రీమతాంగేహే యోగభ్రష్టోభిజాయతే"అను ప్రమాణరీతిగా మనభరతభూమిలో జన్మించి మరల యోగభ్యాసమువలన అతిపుణ్యులై మునుపటికంటె బునరావృత్తిలేని ధ్రువపదమును దప్పక చేరఁగలుగుదురు. ఇంకను సామాన్యపుణ్యకర్మల నాచరించినవారలు పుణ్యఫలానుసారము దేవలోకస్వర్గము ననుభవించి పుణ్యకర్మలఫలమునపేక్షించి చేసినందుచేత మరల మనభూలోకములో (మర్త్య) పుణ్యవంతులుగానే జన్మింతురు. ముఖ్యకర్మల ఫలాపేక్షానుసారముగ అనుభవములు, కర్మలు, యోగాదులు, నిష్కామఫలమును గోరువారలు క్రమప్రాప్తితో అత్యుత్తమపదవివలన ఒకజన్మములోఁ గాకున్నను మరొకజన్మములోనైనను నీవాసనాతిశయముతో ఆచరించి ధన్యులగుదురు.

ధ్రువపదమును జేరుటకు మధ్యలోఁ దేజోరాశియగు సూర్యమండలమున్నందుచేతఁ దేజోభూమికగాఁగల సూర్యమండల భేదనముచే శాంతశివమగు శాశ్వతవిశాలమగు ధ్రువపదమునుజేరుదురు. ధ్రువసూర్యులకు భేదములులేవని "శ్రీవిష్ణు

పురాణాద్యనేక పురాణములందు బ్రమాణములున్నవి. పుణ్యకర్మలతో అర్చిస్సున కవకాశముగా దేజస్సునిచటనే అనుభవముగా అభ్యాసికిఁదప్పక కాగలదు. ఈ అభ్యాస వాసనాబలమే గతించినను నీలర్చిస్సు జీవునికిగలిగి సహకారమై అర్చిరాది మార్గమును దప్పక చేరును. పుణ్యకర్మల ఫలమును గూర్చినవారలకుఁ దమ సంకల్పానుసారముగ చంద్రజ్యోతితో మిశ్రమఫలముగను పునరావృత్తిసహితమగు చంద్రసంబంధ ధూమాదిమార్గము చంద్రలోకమేర్పడును. ఇదియునుగూడ స్వర్గ లోకసంబంధమే ఫలభేదములుండునేకాని కేవల పుణ్యకర్మలను ధర్మముల నాచరించినవారలకు నీరెండుమార్గముల స్పర్శగలుగదు. రెండును బుణ్యకర్మలమార్గములే. పుణ్యకర్మలు ఫలభేదములతోనుండును. చంద్రలోకమనిన సామాన్యముగాదు. ఉత్తమదేవలోకస్వర్గము. ఇదియు నా శింశుమారములో నేయున్నది. శింశుమార మనిన స్వర్గభూమి.

శింశుమారము తనకుఁదానే సవ్యముగఁదిరుగుటచేత ఈమార్గము లారుమాసములొకదిశను, మరొకదిశ మిగత ఆరుమాసములునుండును. దీనిమధ్యలో సుషుమ్నగామినిగా స్వర్గపథమని (Milk path) వియన్మార్గమని ఈ రెంటికి మధ్యలో శింశుమారపుచ్ఛమునుంచి ముఖమువరకునున్నది. దీనినే ఆకాశగంగయనికూడ చెప్పుదురు దీనివిషయము ముందువిమర్శింతును.

నక్షత్రముల వివరము

శ్రీవాయుపురాణం - అధ్యాయం ౫౩ - పుట ౮ం

శ్లో॥ నక్షీయంతే పునస్తాని తస్మాన్నక్షత్రస్మృతా॥ ౫౦। క్షేత్రాణ్యేతాని వైపూర్వమాపతంతి గభస్తిభిః॥ తేషాంక్షేత్రాణ్యథావర్తే సూర్యోనక్షత్రతాం గతః॥ ౫౧। తీర్ణానాం సుకృతేనేహ సుకృతాంతే గ్రహాశ్రయాత్। తారాణాం తారకాహ్యేతాః శుక్లత్వాచ్చైవ తారకా॥ ౫౨। దివ్యానాం పార్థివానాంచ నైశానాంచైవ సర్వశః। ఆదానాన్నిత్యమాదిత్యస్తమసాం తేజసాం మహా॥ ౫౩॥ సువతిస్పందనార్థేచ ధాతురేష విభావ్యతే॥ సవనాత్తేజసోzపాంచ తేనాసౌ సవితా మతః॥ ౫౪। బహ్వర్థశ్చంద్ర ఇత్యేషహ్లాదనే ధాతురిష్యతే। శుక్లత్వేచామృతత్వేచ

శీతత్వేచ విభావ్యతే॥ ౧౬॥ సూర్యాచంద్రమసోర్దివ్యే మండలే భాస్వరేఖగే।
జ్వలత్తేజోమయేశుక్లేవృత్తకుంభ నిభేశుభే॥ ౧౭॥ తారానక్షత్రరూపాణి స్వవపుం
శీహ యాంతివై। బుధేన సమతుల్యాని విస్తారాన్మండలాదథ॥ ౧౮॥ ప్రాయశశ్చం
ద్రయోగాని విద్యాదృక్షాణి తత్వవితు తారానక్షత్రరూపాణి హీనానితు పరస్ప
రం॥ ౧౯॥ శతానిపంచ చత్వారి త్రీణిద్వేచైవ యోజనే। పూర్వాపర వికృష్టాని
తారకామండలానితు। యోజనాన్యర్థమాత్రాణి తేభ్యోహ్రస్వం నవిద్యతే॥ ౨౦॥

నాశనారహితమైనది నక్షత్రమండలము. క్షీణింపనిప్రకాశమే నక్షత్రమని
తెలియవలెను. ఈనక్షత్రమండల క్షేత్రములు మొదట తమకిరణములచే ప్రాచీన
మార్గము నాశ్రయించును. సూర్యుఁడు నక్షత్రత్వము నుబొంది ఆక్షేత్రముల నాకర్షిం
చును. పుణ్యముచే సంసారమును దాటినట్టివారలు గ్రహములయొక్క ఆశ్రయ
మువలనఁ దారాగ్రహములకుఁగూడ దారకులై శ్వేతచ్ఛాయగలుగుటవలనఁ దార
లనిగూడ చెప్పఁబడుచున్నవి. ఇట్లు దివ్యములగు తమస్సులను పార్థివతమస్సులను,
రాత్రితమస్సులను ఆధారముచేయుటవలనఁ (గ్రహించుటవల్ల) దేజస్సులకుఁ దమ
స్సులకుఁగూడ మహాత్ముఁడగు సూర్యుఁడుఆదిత్యుఁడని చెప్పఁబడుచున్నాఁడు. మరియు
యర్ధనిమిషమాత్రకాలమునందే జగత్తును గనుచుండుటచే సవితయగుచున్నాఁడు.
ఈవిషయము ధాతయగు బ్రహ్మదేవునికే జూడననువగును మరియు ఆపో దేవతల
యొక్క సవనముచే సవితయనికూడఁ జెప్పబఁడుచున్నాఁడు. ఇలాగనేకార్థములుగలిగి
ధాతకు నాహ్లాదకరుఁడగుటచే నీసూర్యుఁడే చంద్రుఁడగుచున్నాఁడు. శుక్లత్వవిషయ
ముగను, అమృతత్వవిషయముగను, శీతత్వవిషయముగనుగూడ సూర్యుఁడే చంద్రుఁ
డుగ భావింపఁబడుచున్నాఁడు. ఈలాగున సూర్యచంద్రుల దివ్యమండలములు ఆకా
శమును బొందినవై వృత్తాకారముగు కుంభములవలెఁ బ్రకాశించుచుఁ దేజోమయ
ములై శుభప్రదములగుచున్నవి. తారాగ్రహరూపనక్షత్రములు యోగ్యమైన
శరీరములుగలవై విస్తారముగనున్న మండలాధోభాగమందు సమభావముతో బుధుని
తోసమముగానున్నవి. బుధుఁడనగా "జ్ఞాతృచాంద్రిసురాబుధాః"యని యమర
నిఘంటువు. తత్త్వవేత్తయగువాఁడు తెలుచుగాగ్రహనక్షత్ర తారాదులన్నియుఁజంద్ర
యోగముగలవియనియే తెలియవలెను. తారాగ్రహనక్షత్రములు పరస్పరము
ముందుఁజెప్పఁబోవు సంఖ్యాపరిమాణముచే న్యూనాధికములుగానున్నవి. నక్షత్ర
పరిమాణములు అయిదువందలనియు, నాలుగువందలనియు, మూడువందలనియు,
రెండువందలనియు, యోజనపరిమాణములు గలిగి పూర్వ పూర్వ గోళముకంటె

బశ్చిమ పశ్చిమగోళములు తక్కువపరిమాణముగలిగిన తారకామండలములని చెప్పఁబడుచున్నవి. ఒకటిన్నరయోజన పరిమాణముగలిగి కొన్నియున్నవి. అంతకుఁదక్కువగాఁ దారకామండలమనునదే లేదు.

—♦ మరొక విశేషము. ♦—

మఃకరుదక్షిణ దిశయందు (గృష్ణపక్షరాత్రి)యాందొకతార సీసపులో హచ్ఛాయతో చలించునట్లు కనఁబడుచు ననేకచిత్రవర్ణములతోఁ గానవచ్చుచుండును. దానిని లుబ్ధనక్షత్రమని కొందరు చెప్పుదురు. మరికొందరిచే నిది ఏకలవ్య నక్షత్రగోళమనియును, భూతసంప్లవ నడకనక్షత్రమనియుఁజెప్పఁబడినది. ఏకలవ్యుని చరిత్ర భారతమునందుఁగలదు. ఈనక్షత్రములోని సూక్ష్మాంశఖండము మూడువందల మణువుల కధికముగా నుండునని చెప్పుదురు. ఇక నాగోళమెంత పరిమాణముండునో యాలోచించవలెను ఇట్టివెన్నియున్నవో తెలియఁజాలము.

—o—

దేవతాగణములు.

(౧) ఆదిత్యులు, (౨) విశ్వదేవతలు, (3) వసువులు, (౪) తుషితులు, (౫) భాస్వరులు, (౬) అనిలులు, (౭) మహారాజికులు, (౮) సాధ్యులు, (౯) రుద్రులనువారలు తొమ్మండుగురు.

(౧) ఆదిత్యులు పండ్రెండుగురు.

(౧) ఇంద్రుఁడు, (౨) ధాత, (3) పర్జన్యుఁడు, (౪) త్వష్ట, (౫) పూషుఁడు, (౬) అర్యముఁడు, (౭) భృగుఁడు (౮) వివస్వంతుఁడు, (౯) విష్ణువు, (౧౦) అంశుమంతుఁడు, (౧౧) వరుణుఁడు, (౧౨) మిత్రుఁడు.

(౨) విశ్వేదేవతలు అయిదుగురుజంటలు.

శ్రాద్ధాగ్రే విశంతీతి విశ్వేదేవాః=శ్రాద్ధాగ్రమందుఁ బ్రవేశించువారలు, విశ=ప్రవేశనే.

(౧) వసుబంధులు, (౨) క్రతుదక్షులు, (3) కాలకాములు, (౪) ధురివిలోచనులు, (౫) పురూరవార్ద్రవులు,

(౩) వసువు లెనిమిదిమంది.

వసవః - ఆహత్యవసంతీతి, వసవః=కూడుకొనియుండువారు, వస=నివాసె వీరలెనమండ్రు.

(౧) ఆపుఁడు, (౨) ధ్రువుఁడు, (౩) సోముఁడు, (౪) అధ్వరుఁడు, (౫) అనిలుఁడు, (౬) ప్రత్యూషుఁడు, (౭) అనలుఁడు, (౮) ప్రభాసుఁడు.

(౪) తుషితులు ముప్పదియార్వురు.

తుషితాః - తుష్యంతీతి తుషితాః=సంతోషించువారలు. తుష - తుష్టౌ. వీరలు ముప్పదియార్వురు.

(౫) భాస్వరులు=అఱువదినలువురు.

భాస్వరాః - ఆభాస్వరాః—భాకంత ఇతిభాస్వరా, అంతటఁబ్రకాశించువారు. భాసృదీప్తౌ - వీరలరువదినల్గురు.

(౬) అనిలులు - నలుబదితొమ్మండుగురు.

అనిలాః - అన్యంతే ప్రాణ్యంతే లోకా ఏభిరిత్యనిలాః వీరిచేలోకములు ప్రాణయుక్తములుగాఁ జేయఁబడును. కనుక అనిలులు. అన - ప్రాణనే. ఇలాయాం నచరం తీతివా=భూమియందు సంచరింపనివారలు నలుబదితొమ్మండుగురు.

(౭) మహారాజికులు - రెండువందలయిరువదిమంది.

మహారాజికాః - మహతీవాజిః పఙ్క్తిర్యేషాం తే=అధికమైన పఙ్క్తిగలవారలు. వీరలు రెండువందలయిరువదిమంది మహారాజశబ్దో యేషాం తే=మహారాజులనెడి శబ్దముగలవారు.

(౮) సాధ్యులు - పండ్రెండుగురు.

సాధ్యాః - సాధ్యంతే ఆరాధ్యంత ఇతిసాధ్యాః=ఆరాధింపఁబడువారు. సాధ్యం=సిద్ధిర్యేషా మస్తీతివా=సిద్ధిగలవారు. రాధసాధ సంసిద్ధౌ. వారలు పండ్రెండుగురు. మనుఁడు. హనుమంతుఁడు, విష్ణువు, ధర్ముఁడు, నారాయణుఁడు మొదలుగాఁగలవారలు.

(౯) రుద్రులు - పదునొకండుగురు.

రుద్రా - రోదయంతి దుష్టానితి రుద్రాః=దుష్టుల దుఃఖింపజేయువారు.

రుదిర్ అశ్రువిమోచనే. రుజం=దుఃఖం ద్రావయంతీతి వా=దుఃఖమును పోగొట్టువారు. ద్రుతత్వాయాంగతౌ - రుతం - వేదాత్మకం శబ్దం కల్పాదౌ రువంతీతి వా= కల్పాదియందు వేదస్వరూపమై శబ్దమును బలుకువారు. రు - శబ్దే. పేరలు - పదునొకండుగురు. ౧. అజుఁడు, ౨ ఏకపాదుఁడు, 3. అహిర్బుధ్న్యుఁడు, ౪. త్వష్ట, ౫. రుద్రుఁడు, ౬. హరుఁడు, ౭. శంభుఁడు, ౮. త్ర్యయంబకుఁడు, ౯. అపరాజితుఁడు, ౧౦. ఈశానుఁడు, ౧౧. త్రిభువనుఁడు.

—o—

గ్రహముల యుత్పత్తి వివరము.

శ్రీవాయుపురాణ - అధ్యా. ౫3.

వివస్వానదితేఃపుత్రః సూర్యో వైచాక్షుషేంతరే। విశాఖా సుసముత్పన్నో గ్రహాణాం ప్రథమో గ్రహః॥ ౧౦౪ ॥ త్విషిమాన్ ధర్మపుత్రస్తు సోమో వ్యై విశ్వావసుస్తథా। శీతరశ్మిః సముత్పన్నః కృత్తికాసు నిశాకరః॥ ౧౦౫ ॥ షోడశార్చిర్భృగోః పుత్రః శుక్రః సూర్యాదనంతరం। తారా గ్రహాణాం ప్రవరస్తిష్యర్క్షే సముత్థితః॥ ౧౦౬ ॥ గ్రహశ్చాంగిరసఃపుత్రో ద్వాదశార్చిర్బృహస్పతిః। ఫాల్గునీషు సముత్పన్నః సర్వాసుచ జగద్గురుః॥ ౧౦౭ ॥ నవార్చిర్లోహితాంగస్తు ప్రజాపతిసుతో గ్రహః। ఆషాఢాస్విహ పూర్వాసు సముత్పన్న ఇతిశ్రుతిః॥ ౧౦౮ ॥ రేవతీష్వేవ సప్తార్చిస్తథా సౌరిశ్శనైశ్చరః। రోహిణీషు సముత్పన్నౌ గ్రహౌ చంద్రార్కమర్దనౌ॥ ౧౦౯ ॥ ఏతేతారాగ్రహాశ్చైవ బోద్ధవ్యా భార్గవాదయః। జన్మనక్షత్రపీడాసు యాంతివైగుణ్యతాంయతః॥ స్పృశ్యంతే తేనదోషేణ తతస్తాగ్రహభక్తిషు॥ ౧౧౦ ॥ సర్వగ్రహాణామేతేషా మాదిరాదిత్య ఉచ్యతే। తారాగ్రహాణాం శుక్రస్తు కేతూనాంచైవ ధూమవాన్॥ ౧౧౧ ॥ ధ్రువః కాలోగ్రహాణాంతు విభక్తానాం చతుర్దిశం। నక్షత్రాణాం, శ్రవిష్ఠా స్యాదయనానాం తథోత్తరమ్॥ ౧౧౨ ॥ వర్షాణాంచాపి పంచానామాద్యః సంవత్సరః స్మృతః। ఋతూనాం శిశిరంచాపి మాసానాం మాఘఏవచ॥ ౧౧౩ ॥ పక్షాణాం శుక్లపక్షస్తు తిథీనాం ప్రతిపత్తథా। అహోరాత్రవిభాగానా మహశ్చాపి ప్రకీర్తితం॥ ౧౧౪ ॥ ముహూర్తానాం తథైవాది ర్ముహూర్తో రుద్రదైవతః। అక్ష్ణోశ్చాపి నిమేషాదిః కాలః కాలభిదో

వతః॥ ౧౧౫॥ శ్రవణాంతం శ్రవిష్ఠాది యుగంస్యాత్ పంచవార్షికం। భానోర్గతి విశేషేణ చక్రవత్ పరివర్తతే॥ ౧౧౬॥ దివాకరః స్మృతస్తస్మా త్కాలస్త్వం విద్ధి చేశ్వరం। చతుర్విధానాం భూతానాం ప్రవర్తక నివర్తకః॥ ౧౧౭॥ ఇత్యేషజ్యోతి షామేవ సన్నివేశోఽర్థనిశ్చయాత్। లోకసంవ్యవహారార్థ మీశ్వరేణ వినిర్మితః॥౧౧౮ ఉత్పన్నః శ్రవణేనాసౌ సంక్షిప్తశ్చధ్రువేతథా। సర్వతోంతేషు విస్తీర్ణో వృత్తాకార ఇతిస్థితిః॥ ౧౧౯॥ బుద్ధిపూర్వం భగవతా కల్పాదౌ సంప్రకీర్తితః। సాశ్రయః సోఽ భిమానీచ సర్వస్యజ్యోతిరాత్మకః। విశ్వరూపః ప్రధానస్య పరిణామోఽయ మద్భుతః॥ ౧౨౦॥ నైవశక్యం ప్రసంఖ్యాతుం యాథాతథ్యేన కేనచిత్। గతాగతం మను ష్యేషు జ్యోతిషాం మాంసచక్షుషా॥ ౧౨౧॥ ఆగమా దనుమానాచ్చ ప్రత్యక్షా దుప పత్తితః। పరీక్ష్యనిపుణం భక్త్యాశ్రద్ధాతవ్యా విపశ్చితా॥ ౧౨౨॥ చక్షుః శాస్త్రం జలం లేఖ్యం గణితం బుద్ధిసత్తమాః। పంచైతే హేతవోజ్ఞేయా జ్యోతిర్గణ విచింతనే॥ ౧౨౩॥ ఇతిమహాపురాణే వాయుప్రోక్తేజ్యోతిః సన్నివేశోనామ త్రిపం చాశోఽధ్యాయః॥

కాలకర్మలచే సృష్టి రెండువిధములుగఁ బరిణమించెను. మొదటిది ఆత్మ నుండి క్రమద్విధ విరాట్బ్రహ్మలసృష్టి. రెండవది త్రివిధగుణ బ్రహ్మసృష్టి. ఇవిస్వాభావికములు. సృష్టికిఁ బ్రతిసృష్టిగాఁ గారణాంతములచే, విశ్వామిత్ర మహర్షి తపోబలముచే మరియు సృష్టిచేసెను. అందుచేత మరల బ్రహ్మసృష్టి, విశ్వా మిత్రసృష్టియని సృష్టి రెండువిధములు ఈకారణాంతరములచేత సృష్టివివరమును, గాలవివరమును బ్రారంభక్రమమును దెలియుట బహుకష్టసాధ్యమై యోగదృష్టి లేమింజేసి నేటిశాస్త్రజ్ఞులిష్టానుసారము సిద్ధాంతము చేయఁగలిగిరి. దీనినింగని పెట్టవల సినచో వేదములను, శాస్త్రములను, పురాణములను బూర్తిగాశోధించినఁగాని తెలి యనేరము. వేదములను విచారించినచో సృష్టి అనంతపర్వత రాశిగానున్నదందురు. శాస్త్రపురాణాదులం దటులనేయున్నది. ఇవన్నియును కేవల సంస్కృతభాషలో దుర్గ్రాహ్యములుగనున్నవి. దీనిఁగన్గొనఁదపోబలము, విజ్ఞానబలము శాస్త్ర సాహిత్య జ్ఞానముగావలెను. ఇవన్నియుఁగలుగుటకు మానవాయుస్సెంతమాత్రముజాలదు. అందు చేత నెవరుకాలముచేత ప్రబలులగుదురో వారలసిద్ధాంతము తాత్కాలిక సిద్ధాంత ములగుచుండును. ఇవిసిద్ధాంతములుగావని నిరూపించి చెప్పుటకు మన వేదశాస్త్ర పురాణాదులను మనము సంపూర్ణముగఁ దెలిసినవారలముకాకపోయితిమి. ఏస్వల్ప మో చదవినంతమాత్రముతో సిద్ధాంతముచేయఁజాలము. ఈలాగున నుండుటచేత

సృష్ట్యాదిని కాలపురుషాదిని నితరాదులను స్పష్టముగ దెలియుటచాల దుస్తరము. ఇందుకుఁగారణముగా నీక్రింద నొక చారిత్రిక విధానమును దెలియఁజేయుచున్నాను. ఇది ప్రమాణప్రసిద్ధము

ఈబ్రహ్మాండములో నప్పడప్పుడు ప్రజాపతి బ్రహ్మలచేఁ బ్రళయానంతర మాదును, కల్పాంతరమందును. మన్వంతరములందును కశ్యపాది బ్రహ్మలచే సృష్ట్యారంభమగుచుండును. అందుచేత సూర్యాది నవగ్రహములు, నక్షత్రతారలు ధ్రువములు సర్వసృష్టియుఁ గశ్యపాది ప్రజాపతులచేఁ బ్రతికల్పమునందును మార్పు లగుచుండును. ప్రకృతము మనకగపడుసూర్యుఁడు కశ్యప ప్రజాపతి సంతతిలోఁ జేరినందుచేత గాశ్యపుఁడైనాఁడు. ఇటులనే నవగ్రహములన్నిటినిఁ దెలియవలెను. నక్షత్రములను, గాలారంభమును నిటులనే ఊహించి గ్రహించవలెను

కశ్యపప్రజపతికి భార్యలనేకులుండిరి. వీరలందరికిని సంతానముగలిగెను. వీరలలో అదితి జ్యేష్ఠపత్ని. ఈమెకుఁ గలిగినవారలు అధికారములనుబట్టి ఆదితేయులని, ఆదిత్యులనియుఁ బిలువఁబడిరి. వీరలే దేవతలై రాక్షసులకు శత్రువులై కలహింపఁదొడఁగిరి. వీరలుభయులు కశ్యపసంతతివారలే. తల్లులుమాత్రము భేదము. ఈఅదితియు, దితియు నామమాత్రభేదములతో నాకశ్యపసూర్యునికి భార్యలైరి. చాక్షుషమన్వంతరమునాఁడు విషువచ్ఛక్రసంపాతము అశ్వినీ నక్షత్రమాదిగ శ్రవణాంతమువరకుఁ బశ్చిమగతిగ నున్నట్లు దృక్సూత్రమునకుఁ గోచరించుచుండెను.

మన్వంతర సంధిగా శేషించిన వైవస్వత మన్వంతరముగాని, ఈవైవస్వతమన్వంతరములో గతించిన యిరువదేడు మహాయుగములు వెనుక యిరువదెనిమిదవమహాయుగములోని కృతయుగారంభముగాని మన్వంతర మహాయుగ సృష్టులలో నేయొకదానికైనఁగాని ఆరంభకాలము రాగా ఉత్తరధ్రువమునకు ప్రదక్షిణముగఁ దిరుగుచున్న సప్తర్షిమండలము వైదిక జ్ఞానయోగాది సృష్టకర్మలకు ఆధారములుగా బ్రహ్మచే సృజింపబడును. సృష్టిలో విశ్వామిత్రమహర్షి బ్రహ్మసృష్టికిఁ బ్రతిసృష్టి దానికెదురుగా దక్షిణదిక్కునఁ జేయదలంచి వైదికములకుఁ గొంత చేరికగాను గొంతసాంకర్యములుగను సర్వవిధకర్మలకును బ్రతిసర్గఁ జేసెను. ఇందుకుఁ గారణము:- త్రిశంకునకు స్వర్గమునందధికారనిషిద్ధశాపము. శాపానంతర మాతఁడు విశ్వామిత్రునాశ్రయించి అభయమునుబొందెను త్రిశంకునినిమిత్తమై ప్రతిస్వర్గమును నిర్మించుటకై విశ్వామిత్రుఁడు తూర్పుదిశఁ దపమాచరింపగా అప్సరసలచేఁ దపోభంగముగలిగెను. అతఁడుమరల దపమాచరించుటకు బశ్చిమదిశఁ జేరెను. అచ్చటను దపోభంగమప్సరసలచేఁ

గలిగెను. ఈలాగున సర్వదిక్కులందు ననేకభంగములుగలిగియుఁ దుదకతఁడు జయమునుబొంది ప్రతిసృష్టినిఁ జేయఁగలిగెను. అందుచేత రెండువిధముల సృష్టియు వైదికములలో రెండువిధముల కర్మాదులకు నవకాశముగలిగెను. ఇందుకు వేదప్రమాణము "ద్వేసృతీ అశృణవం పితౄణాం। అహందేవానా ముతమర్త్యానాం" అనియు, "యే దేవయానా ఉతపితృయాణా స్సర్వాన్పథో అనృణా ఆక్షియేమ। బహవో దేవయానాః పంథానః।" అనియున్నది. వేదములలో భిన్నమార్గములతోఁ జెప్పఁబడిన కర్మజ్ఞాన కాండద్వయమార్గమునే స్మృతులయందుఁగూడ శ్లో॥ కాండద్వయోపపాద్యాయ కర్మబ్రహ్మస్వరూపిణే। స్వర్గాపవర్గ రూపాయ యజ్ఞేశాయ నమోనమః॥ అవిస్వర్గాపవర్గ నామభేదములుగ ఇహపరలోకములనెడి భేదములుగ విశ్వామిత్ర బ్రహ్మసృష్టులను రెంటిమధ్య పవంబైన యజ్ఞనారాయణ స్వరూపమం దైక్యముజేసినట్లు స్ఫురించుచున్నది. మూడవది బ్రహ్మసాక్షాత్కారమని తెలియవలెను. ఇది భక్తిజ్ఞానవైరాగ్యయుక్తము ఇట్టిస్థితిలోఁ బూర్వమన్వంతరములో యజ్ఞాదికర్మలచే సిద్ధులగు సప్తమహర్షులు మొదలగువారలు దివ్యాధికార పదవులందు నివృత్తిధర్మమార్గ తత్పరులైనను, ఉత్తరధ్రువ మండలమునకుఁ బ్రదక్షిణ నమస్కారాదులనాచరించి పూజ్యులగుచున్నట్లున్నది. గీతలో "మహర్షయస్సప్త పూర్వే చత్వారోమునయస్తథా" యనియున్నది. మనుష్యజీవ వాసనాంకురము నశించువరకు దక్షిణధ్రువముతప్పదు. ఇది సర్వదా అధోముఖమార్గ గతిగా నెడతెగని పరంపరాప్రాప్తిగాఁ దమోలోకప్రాప్తిగానుండును. త్రిశంకుసృష్టియనగ వేరుగాజెప్పనేల? మననిత్యానుభవములో రాత్రికాలసృష్టిగానున్నదే మహాశ్మశానభావము . నొందువరకు దక్షిణధ్రువము అధోముఖ సహస్రకమలము సర్వవ్యామోహితమైయుండను.

దక్షిణధ్రువమండలమునకుఁ బ్రదక్షిణ నమస్కారాదుల నాచరించుచున్నట్లగపడుచున్న గ్రహనక్షత్ర తారాగణములు మనకు పూజనీయమగుచున్నవి. అట్టిమానుషోపాసన కొఱకై చాక్షుషమన్వంతరమునందేసూర్యుఁడు ఇంద్రాగ్న్యుభయ దేవతాత్మకమగు విశాఖానక్షత్రమందనగా తులావిషువదయప రాశియందు ధర్మునకుజనించెను ఆకాలమందే కృత్తికయందు శీతరశ్మియగు నిశాకరుడు పదునారుకళలతోఁ బుట్టెను. సూర్యునితరువాత భృగుపుత్రుఁడగు శుక్రుఁడు తారాగ్రహశ్రేష్ఠుఁడై రాక్షసులకు గురుండై ప్రజ్ఞావంతుఁడై పుష్యమీనక్షత్రమందుఁబుట్టెను, అంగిరసునిపుత్రుఁడగు బృహస్పతి ద్వాదశకళాసహితుడై సర్వప్రజలకు జగద్గురుండై ఉత్తరఫల్గునీ నక్షత్రమున సముత్పన్నుఁడాయెను. ప్రజాపతి సుతుండగు అంగార

కుండు నవకళాసహితుఁడై పూర్వాషాఢ నక్షత్రమునందు లోహితాంగుఁడుగ నీనుస్వాంతరములో గ్రహాధిపత్యమునం దభిషిక్తుఁడాయెను. సూర్యపుత్రుండగు శనైశ్చరుండు సప్తకళాసహితుఁడై రేవతీనక్షత్రమునం దగ్నితత్త్వరూపుఁడై యుద్భవించెను. రోహిణీనక్షత్రమునందు చంద్రార్కపీడితులై ఛాయాగ్రహరూపులగు రాహుకేతువు లుత్పన్నులై గ్రహాధికారమునుఁబొందిరి. ఈశుక్రాది గ్రహములు నైగుణ్యములతో జన్మనక్షత్ర వైగుణ్యులై తారాగ్రహములుగఁ జెలియఁదగియున్నారు. దీనిచేతనే ఆయానక్షత్ర గ్రహవైగుణ్య పీడా సమయావస్థాము లందుద్భవించిన ప్రజలుగూడ ఆయాగ్రహభుక్తుల దశలందాయా దోషములచే స్పృశింపఁబడుచుందురు. నవగ్రహములకు మొదటిగ్రహ సూర్యుఁడగుటచేత గ్రహరాజని పిలువఁబడుచున్నాఁడు. ఇటులనే తారాగ్రహములకు శుక్రుఁడును ఛాయాగ్రహములలో ధర్మధ్వజులగువారికి తమోగ్రహమగు రాహుగ్రహమును మొదటిగ్రహములు, గ్రహరాజులు, నగుచున్నారు.

నలుదిక్కులందు విభజింపఁబడిన గ్రహములకుఁ గాలచక్రప్రవర్తకుఁడుగా నున్న ధ్రువసూర్యుఁడే మృత్యురూపుఁడగుచున్నాఁడు. ఇటులనే నక్షత్రములకు ధనిష్ఠయు అయనములకు ఉత్తరాయణము, కాలరూపములుగనున్నవి. (మృత్యురూపములని) ఇటులనే పూర్వముచెప్పఁబడిన పంచసంవత్సరములకు మొదటచెప్పఁబడిన సంవత్సరము, ఋతువులకు శిశిరఋతువు, మాసములకు మాఘమాసము కాలాత్మకములని తెలియవలెను. ఈలాగుననే పక్షములకు శుక్లపక్షమును, తిథులకు ప్రతిపత్తిథియు, రాత్రింబగళ్ల విభాగములకుఁ బగటిభాగమును, మారకములని చెప్పఁబడినది. ముహూర్తములకు రుద్రదైవత్యమగు ఉదిత సూర్యముహూర్తమును నేత్రములయొక్క నిమేషాదికాలమును కాలభేదమునకు మృత్యువును లయమునకు గాని, సృష్టికిగాని మొదటిదిగాఁజెప్పబడుచున్నది.

ధనిష్ఠాది శ్రవణాంతముగా సూర్యగతివిశేషమును. బ్రహ్మాదినవవిధ విరాణ్మానములలో విషువద్భచక్ర సంపాతముయొక్క ప్రత్యగ్గతిచే వ్యావహారిక పితృదేవతాకమగు విరాట్ప్రజాపతి గణిత ప్రకారముగా వచ్చినగతిచేఁగాని, వ్యావహారిక పితృమానగతిచేఁగాని, వేదాంగజ్యోతి రయనోక్త గతిచేఁగాని దృక్సిద్ధగణితాగమ ప్రకారముగా (బంచసంవత్సరముల సమాప్తికాలమునకుఁ గొంచెము భేదములోఁ బ్రభవాది వ్యయాంతములో సకలలోకగురుండగు బృహస్పతియొక్క మధ్యమరాశి భోగముగల రాశ్యంతచక్రము నైనపర్యాయముల పరిమితిగల బృహస్పతిభోగము

చేఁగాని పైనఁజెప్పిన దివ్యమానసోత్తర ధ్రువమండలమును బరివర్తించుచున్న సప్తర్షి మండల కాంతిమానముచేఁగాని, ధ్రువసంవత్సరాది పంచబ్రహ్మల విరాణ్మానములో సంవత్సరాదులు యుగప్రతినిధిగాఁ గల్పించుటే కల్పితధ్రువసూర్యునిగతి విశేషమగును. ఇట్టిగతివిశేషముచేఁ బంచసంవత్సర పరిమితిగల వ్యావహారికయుగము కాలచక్రమువలెఁ బరివర్తించుచుండును. ఇట్టిచతుర్విధ భూతములలోఁ బ్రవృత్తి ధర్మరతులకుఁ బ్రవృత్తికరుఁడుగను నివృత్తిధర్మరతులకు నివృత్తికరుఁడుగనగు ధ్రువ దివాకరుఁడే కాలరూపుఁడగునని తెలియవలెను. ఇతనినే ఈశ్వరునిగాఁగూడ తెలియవలెను. ఈలాగున జ్యోతిశ్చక్ర సన్నివేశమంతయు పరార్థనిశ్చయముతో లోకవ్యవహారార్థముగ ఈశ్వరునిచే నిర్మింపఁబడెను. ఈచెప్పఁబడిన జ్యోతిశ్చక్ర సన్నివేశమంతయు శ్రుతిగోచరమగు శబ్దమాత్రశ్రవణముచే సర్వమును ధ్రువజ్యోతిస్థానమందే లయింపఁ జేయఁబడుచుండును ఈలాగున సర్వతంత్రములందును పారిభాషిక నామరూపములతో విస్తారముగఁ జెప్పఁబడినది. ఇదే సంసారవృక్షాకారము గలదైయున్నది. ఇదియే మానుషభువనము.

ఇట్లుకల్పాదియందు భగవానుఁడగు విరాడ్బ్రహ్మచేఁ జెప్పఁబడినందుచేత, జ్యోతిరాశ్రియ సహితుడును, జ్యోతిర్మాత్రాభిమానియు సర్వజగచ్చక్షువునగు నీ విశ్వరూప సూర్యుఁడు మూలకారణప్రధానమగు అవ్యక్తజ్యోతిస్సుయొక్క యద్భుతమగు పరిణామమని తెలియవలెను ఈలాగున సూర్యధ్రువముల విషయమును బ్రకృతము మనకగపడు ధ్రువసూర్యాదిగా ఉత్తరోత్తర సర్వవిరాడ్బ్రహ్మలయందు స్పష్టముగ అత్యధిక భావగుణలక్షణములతోఁ దెలియవలెను. ఈగ్రహనక్షత్రాది జ్యోతిస్సులయొక్క నిజమగుదివ్యస్వరూప గమనాగమనమును మాంసమయ దృష్టిమాత్రమేగల మనుష్యులు బ్రహ్మదేవుడింతటివాఁడని స్వానుభవ స్వరూపము దెలియక లెక్కపెట్టిచెప్పుటకును, జూచుటకును బొత్తిగాశక్యముగాదు, కావున శాస్త్రపురాణాదులవల్లను, నూహలవల్లను బ్రత్యక్షములవల్లను దెలిసికొనుట అర్ధములందు మనరూపమునుజూడఁగలుగు కుడియెడమభాగ భ్రమవలెనగునే కాని వాస్తవమును దెలియనగిది. వేదోపనిషత్తులచే ఉపాసనాదియోగయుక్తుఁడై భక్తిజ్ఞానాదులచే విద్వాంసుఁడైనచో విశ్వసించునుగాని తదితరులకు శక్యముగానిదని దెలియవలెను. వేరు ఉపాయమే లేదు.

ఈజ్యోతిర్గణ విషయమై (౧)చక్షువు, (౨) శాస్త్రము, (3) బుద్ధిబలము (౪)చిత్రరచనాజ్ఞానము, (౫)గణితము. అనెడియైదు హేతువులలో ఏయొకటి దుర్బల

మైనను అనుభవమునకు రానేరదు. బుద్ధిబలము ప్రధానము ఇంకను విషయవిస్తారముతో వేదశాస్త్రముల రహస్యము లనేకములున్నవి. విస్తరభీతితో నవకాశము లేదు.

—♦—

గ్రహాధిపత్యములు.

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫3 - పుట. ౮

నక్షత్రాధిపతిః సోమో గ్రహరాజో దివాకరః। శేషాః పంచగ్రహా జ్ఞేయా ఈశ్వరాః కామరూపిణః॥ ౨౯ ॥ పఠ్యతే చాగ్నిరాదిత్య ఉదకశ్చంద్రమాః స్మృతః। శేషాణాం ప్రకృతిం సమ్యగ్వర్ణ్యమానాంనిబోధత॥ 3౦ ॥ సురసేనాపతిః స్కందః పఠ్యతేఽంగారకో గ్రహః। నారాయణం బుధం ప్రాహుర్దేవం జ్ఞానవిదో విదుః॥ 3౧ ॥ రుద్రో వైవస్వతః సాక్షాద్ధర్మో లోకే ప్రభుః స్వయం। మహాగ్రహో ద్విజశ్రేష్ఠో మందగామీ శనైశ్చరః॥ 3౨ ॥ దేవాసుర గురూద్వౌతు భానుమంతౌ మహాగ్రహౌ। ప్రజాపతి సుతావేతావుభౌ శుక్రబృహస్పతీ। దైత్యోమహేంద్రశ్చ తయోరాధిపత్యే విసర్జితౌ॥ 33 ॥

సోముఁడు నక్షత్రాధిపతి సూర్యుడు గ్రహరాజు తక్కువగల యైదును రాజగ్రహములు. వీరలనే కామరూపులగు పంచబ్రహ్మలుగాఁ దెలియవలెను. వీరలె ఈశ్వరులు. మఱియు అగ్నియే ఆదిత్యుడనియు, ఉదకస్వరూపమే చంద్రుఁడనియు జెప్పఁబడుచున్నది. మిగిలినవారలయొక్క ప్రకృతి చక్కఁగా వర్ణింపఁబడినది. దేవసేనాధిపతి స్కందుఁడనియు, అంగారకగ్రహమనియుఁ జెప్పఁబడినది. బుధగ్రహము నారాయణాంశము వివస్వత్పుత్రుఁడగు శనైశ్చరుఁడు సాక్షాద్ధర్మ స్వరూపదేవత. రుద్రాంశముగలవాఁడు. గ్రహములకందరికి నియామకుఁడు. మందగామియగుటచే ద్విజశ్రేష్ఠుఁడై మహాగ్రహమనియుఁ జెప్పఁబడుచున్నాఁడు. దేవాసురగురువులగు బృహస్పతి శుక్రులిద్దరును మహాగ్రహములని చెప్పఁబడుచున్నారు. వీరలిద్దరు ప్రజాపతిపుత్రులు. దైత్యేంద్రుఁడు శుక్రునియొక్కయు, మహేంద్రుఁడు బృహస్పతియొక్కయు ఆధిపత్యములందు నిర్మితులైయున్నారు.

గ్ర హ స్థా న ము లు.

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౩.

సౌరంసూర్యో విశత్స్థానం సౌమ్యం సోమస్తథైవచ॥ ౫౯ ॥ శౌక్రం శుక్రో విశత్స్థానం షోడశార్చిః ప్రతాపవాన్ బృహద్బృహస్పతిశ్చైవ లోహితశ్చైవలోహితః శనైశ్చరం తథాస్థానం దేవశ్చైవ శనైశ్చరః॥ ౬౦ ॥ ఆదిత్యారశ్మిసంయోగాత్ సంప్రకాశాత్మికాస్స్మృతాః॥


—♦ అ ర్థ ము. ♦—

సూర్యతేజస్సే ప్రజ్వలస్థానముగను, సూర్యుఁడుగను, సౌమ్యతేజస్సే సోముఁడుగను శుక్రతేజస్సే శుక్రుఁడుగను, లోహితమగు రక్తతేజస్సే అంగారకుఁడుగను, మందగతితేజస్సే శనైశ్చరుఁడుగను, నివేస్థానములుగను, శనైశ్చరుఁడే దేవుఁడనియు నీలాగున సూర్యాదిరశ్మిలసంయోగముతో ప్రకాశస్థానములుగా గ్రహములగుచున్నారు. సూర్యప్రకాశభేదములే సర్వగ్రహరూపములు. గ్రహస్థానములు నగుచున్నవి.

—♦ మం డ ల వి స్తా ర ము. ♦—

నవయోజనసాహస్రో విష్కంభః సవితుః॥ ౬౧ ॥ త్రిగుణస్తస్యవిస్తారో మండలంచప్రమాణతః। ద్విగుణః సూర్యవిస్తారా ద్విస్తారః శశినః స్మృతః॥ ౬౨ ॥ తుల్యస్తయోస్తు స్వర్భానుర్భూత్వాధస్తాత్ ప్రసర్పతి। ఉద్ధృత్యపృథివచ్ఛాయాం నిర్మితో మండలాకృతిః॥ ౬౩ ॥ స్వర్భానోస్తు బృహత్స్థానా న్నిర్మితం యత్తమోమయం। ఆదిత్యాత్తచ్చ నిష్క్రమ్య సోమం గచ్ఛతిపర్వసు॥ ౬౪ ॥ ఆదిత్యమేతి సోమాచ్చ పునఃసోమంచ పర్వసు। స్వర్భాసానుదతే యస్మాత్తతః స్వర్భానురుచ్యతే॥ ౬౫ ॥ చంద్రస్యషోడశోభాగో భార్గవస్యవిధీయతే। విష్కంభాన్మండలాచ్చైవ యోజనాగ్రాత్తు ప్రమాణతః॥ ౬౬ ॥ భార్గవాత్పాదహీనస్తు విజ్ఞేయోవై బృహస్పతిః। బృహస్పతేః పాదహీనౌ కుజసౌరావుభౌస్మృతౌ। విస్తారాన్మండలాచ్చైవ పాదహీనాస్తయోర్బుధః॥ ౬౭ ॥

తొమ్మిదివేలయోజనములు సూర్యవిష్కంభము, దీనికిమూడురెట్లు సూర్యమండలపరిమాణము (౨౭౦౦౦) సూర్యునికంటె రెండురెట్లధికము విష్కంభమండల పరిమాణము సోముఁడుగలవాఁడనియుఁ (౧౮౦౦౦) జెప్పబడును. వీరిద్దరికి సమానపరి



ఉత్తరధ్రువము
उत्तर ध्रुवं
शिंशुमार गतिः
केतु
मंडलं
మండలము
राहु
कन्या
दक्षिण ध्रुवं
దక్షిణధ్రువము

(4) గ్రహకక్ష్యలను మండలాదులను దెలుపు చిత్రపటము.

పైనున్న శింశుమారపృచ్ఛ ముత్తరధ్రువమునంటియున్నది. మత్స్యాకారముగ నున్నది శింశుమారము. దానిఁజుట్టియున్నవి మేషాది పండ్రెండురాసులు. ఈరాసులు గ్రహములకక్ష్యల వరుస ననుసరించి యిరుపార్శ్వములందు సమానవరుసలుగ నొకదానికొకటికెదురుగ గ్రహసంబంధరాసులు, రాసులనామములు వ్రాయఁబడియున్నవి. శింశుమారగతితో రాసులసహితము దిరుగుచుండును. రాసులకాధారము నక్షత్రములే. గుండుసున్నలుగానున్నవి గ్రహములనియు. గ్రహములమధ్యలో నుభయపార్శ్వములందు బాణాకారపుగుర్తులున్న దంగారక గ్రహమండలమనియుఁ దెలియవలెను. పృథివి కంగారకుఁడు మధ్యగ్రహము. అందుచేతనే పుణ్యాహవాచనలో శుక్రాంగారక బుధాదిగాఁ జెప్పుట కొకకారణము. దేనిని మధ్యగ్రహముగా నుంచుకొనదలతురో దానినుండియు నారంభించవలెను. సర్వమూలమాదిత్యుఁడు. ఎటులచెప్పినను సందర్భానుసార మధిదైవతముగా నుంచుకొనవచ్చును. పృథివికిని నంగారకునికిని సంబంధములున్నవి.

(1) శింశుమారగతి దిశను దెల్పును, (2) శింశుమారోత్తరార్ధదిశా (అంతర్వలయము) భాగముత్తరాయణము. ఇది దేవతలకుఁ బగలు. (3) దక్షిణాయన సంధి, (4) రాశిచక్రవలయము. (5) రవిమండలము, (6) గ్రహకక్ష్యల వరుసలను దెల్పును. (7) శింశుమారమధ్యగల వియన్మార్గము, (ఆకాశగంగ) (8) రాహుకేతువుల మండలము గ్రహగతి, (9) శుక్రమండలముగ్రహగతి (10) బుధమండలముగ్రహగతి, (11) శింశుమారార్ధభాగ దక్షిణదిశ (బాహ్యవలయము) దక్షిణాయనము. ఇది దేవతలకు రాత్రిసంజ్ఞ, (12) సోమమండలము గ్రహగతి, (13) భూమికుపగ్రహమై పంచదశకళాత్మకమై వృద్ధిక్షయయుతమైయున్న చంద్రమండలము గ్రహగతి, (14) మనమున్నపృథివి, ఇందులో స్వచ్ఛమైన భాగార్ధముపగలు. ఇదిసూర్యదిశ మలినభాగార్ధము రాత్రి. ఇది వరుణ (అగ్ని) దిశ, (15) మన దక్షిణధ్రువమున కగస్త్యుఁడధిపతి. కల్పములచేఁ గారణాంతరములతో మార్పులగుచుండును. వేదప్రమాణము "అగస్త్య=ఖనమానః ఖనిత్రైః ప్రజామపత్యం బలమిచ్ఛమానః। ఉభౌవర్ణా వృషిరుగ్రః పుపోష సత్యా దేవేష్వాశిషో జగామ" ధ్యానశ్లోకములోగూడ 'దక్షిణాశాపతిం' అనియున్నది. ఇందుకుఁ బురాణములలో శివకల్యాణ చరిత్రములో నగస్త్యులవారిని దక్షిణదిశకుఁ బంపినట్టుగను అతఁడచ్చటనే ధ్రువముగానిలిచి భూభారమును వహించి సంరక్షించుచున్నాఁడనియుగలదు. ఇదియొక పురాణగాధ. కొన్నిసందర్భములలోఁ బ్రమాదము

లోకష్పుడు సంభవించును అపుడీలాగున నధికారుల నియమించుట స్వాభావికము. ధ్రువమనునది పదముగాని యధిష్ఠాతల పేరుగాదు. ఇది వాయుభూతాంశము. ఈ వాయువుక్రిందను బైనను సహజముగ సర్వత్రి యావరించియున్నదనుట సర్వ విదితము. నిర్వివాదము. ఇదేమహత్తు. మహర్లోకము. త్రివర్గములకుభయ ధ్రువములుగనున్నది. వాయువే సర్వాధార సర్వాధిష్ఠాన నిలయభూతధ్రువము.

—।—

మాణముగలిగి భూమికిఁగ్రిందుగా రాహుచ్ఛాయామండలము (స్వర్భాను) తిరుగుచున్నది. పృథివీచ్ఛాయ ననుసరించి మండలాకృతిగా రాహువునిర్మింపఁబడెను. బ్రహ్మస్థానమగు నారాహుమండలమువలన నిర్మింపబడిన యేతమస్సుగలదో యది పర్వములయందు సూర్యునివలన నిష్క్రమించి చంద్రునిఁ బొందుచుండును. దీనికే గ్రహణమనెదరు. మఱల సోమునివలన ఆదిత్యునిఁ బొందుచుండును. ఈపరివర్తనముతో నుభయులను బొందుచుండును. స్వయం ప్రకాశముచే నెందువలనఁ బీడించుచుండునో అందుచేత నారాహువు స్వర్భానుఁడని పిలువఁబడుచున్నాడు. శుక్రగ్రహముయొక్క పదునారవభాగమే చంద్రుఁడని విధింపబడుచున్నాఁడు. విష్కంభమునుండియు, మండలమునుండియు ప్రమాణమువలన యోజనాగ్రముగలదై చంద్రుఁడగుచుండును. శుక్రునికంటె విష్కంభమొకపాదము బృహస్పతి తక్కువ పరిమాణముగలవాఁడగుచున్నాఁడు. బృహస్పతికంటె కుజశనైశ్చరులిద్దరును పాదము తక్కువగాఁగల వారలగుచున్నారు. ఆకుజశనైశ్చరులకంటె విష్కంభవిస్తారము మండలాకృతియు పాదముతక్కువగ బుధగ్రహమున్నది. పాదమనగా నాలుగింట నొకభాగము. విష్కంభమనగ విస్తారము.

—♦—

మండలాదులు.

శ్రీవాయుపురాణము - అధ్యా, ౫౩ - పుట ౮౦.

సూర్యాచంద్రమసోర్దివ్యే మండలే భాస్వరేఖగే। జ్వలత్తేజోమయే శుక్లేవృత్తకుంభనిభేశుభే। ౫౮ ॥ ఘనతోయాత్మకం తత్రమండలం శశినస్స్మృతం। ఘనతేజోమయం శుక్లం మండలం భాస్కరస్యతు। ౫౯ ॥

సూర్యచంద్రుల భాస్వరములగు దివ్యమండలములాకాశమందు సంచలించుచున్న తేజోరూపములై వర్తులాకారమగు కుంభాకారముగలిగి శుక్లవర్ణములుగఁ జెప్పఁబడుచున్నవి మేఘజలాత్మకములగునవి చంద్రమండలముగను, మేఘతేజోమయశుక్లవర్ణముగాఁగల మండలము సూర్యమండలముగను నున్నవి.

—o—

గ్రహమండలములు.

శ్రీవాయుపురాణము - అధ్యా. ౫౩ - పుట ౫౯..

తథా సర్వగ్రహాణాం స సూర్యోఽధస్తాత్ ప్రసర్పతి॥ ౯౫ ॥ విస్తీర్ణం మండలం కృత్వా తస్యోర్ధ్వం చరతే శశీ। నక్షత్రమండలం కృత్స్నం సోమాదూర్ధ్వం ప్రసర్పతి॥ ౯౬ ॥ నక్షత్రేభ్యో బుధశ్చోర్ధ్వం బుధాదూర్ధ్వం బృహస్పతిః। తస్మాచ్ఛనైశ్చరశ్చోర్ధ్వం తస్మాత్సప్తర్షిమండలం॥ ఋషీణాంచైవ సప్తానాం ధ్రువశ్చోర్ధ్వం వ్యవస్థితః॥ ౯౭ ॥ ద్విగుణేషు సహస్రేషు యోజనానాం శతేషుచ। తారాగ్రహాంతరాణి స్యురుపరిష్టాద్యథాక్రమమ్॥ ౯౮ ॥ గ్రహాశ్చచంద్రసూర్యౌతు దివిదివ్యేన తేజసా। నిత్యమృక్షేషు యుజ్యంతి గచ్ఛంతినియమక్రమాత్ ॥ ౯౯ ॥ గ్రహనక్షత్రసూర్యాస్తు నచోచ్చంమృద్వవస్థితాః। సమాగమేచ భేదేచ పశ్యంతియుగపత్ ప్రజాః॥౧౦౦॥ పరస్పరస్థితాః హ్యేతేయుజ్యంతేచ పరస్పరమ్। అసంకరేణ విజ్ఞేయస్తేషాం యోగస్తువైబుధైః॥ ౧౦౧ ॥ ఇత్యేషసన్నివేశోవః పృథివ్యాం జ్యోతిషస్యచ। ద్వీపానాముదధీనాంచ పర్వతానాంతథైవచ। ౧౦౨ ॥ వర్షాణాంచ నదీనాంచ యేషుతేషు వసంతివై। ఏతేచైవ గ్రహాఃపూర్వం నక్షత్రేషు సముత్థితాః॥ ౧౦౩ ॥

సర్వగ్రహములకుఁ గ్రిందుగా సూర్యుఁడు తిరుగుచున్నాఁడు సూర్యుని కుపరిభాగమందు సోముఁడు మండల విస్తీర్ణముతో సంచరించుచున్నాఁడు. సర్వనక్షత్రములు నక్షత్రమండలములు వాసోమునికంటెపైన నడుచుచున్నవి. నక్షత్రములకుఁ బైభాగమందు బుధుఁడును, బుధునికిఁబైన బృహస్పతియు, బృహస్పతికిఁబైన శనైశ్చరుండు, శనైశ్చరునికిఁబైన సప్తర్షిమండలము, సప్తర్షిమండలమునకుఁబైన మాలధ్రువుండును వ్యవస్థితులై యీలాగున శింశుమార చక్రములోఁ దిరుగుచున్నారు. నక్షత్రమూపము కు ఒతరనక్షత్రములు రెండువందల యోజనముల దూరమునఁ దిరుగుచున్నవి. ఈలాగున గ్రహముగ నన్నియును దిరుగుచున్నవి. గ్రహములును జంద్రసూర్యులును ఆకాశమందు (శింశుమారమంగు) దివ్య తేజస్సుచే నక్షత్రములందు నిత్యమునుగూడుకొని సంబాధము గలవారలై క్రమనియమముతో నడుచుచున్నారు. గ్రహరూపనక్షత్రసూర్యులు (Solars) నీచోచ్చములు గలుగునట్లుగా మృదుగమనము గలవారలైయున్నారు. గ్రహసమాగమమందును, గ్రహభేదములందును ఒక్కమారుగఁ బ్రజలను జూచుచుందురు. ఇట్లు

పరస్పరము నీగ్రహములు యోగము నొందుచుండును. ఈ గ్రహములయొక్క పరస్పరయోగము విద్వాంసులచే సాంకర్యము లేకయే తెలియఁదగినది. ఈప్రకారము నీసన్నివేశము, బృథివియందున్నవారలకుఁ గనబడుచున్నది. జ్యోతిస్సన్నివేశముచే (ఉనికి) ద్వీప సముద్ర పర్వత వర్షములు ఆయానామ రూపాదులతో నుండు గ్రహములే పూర్వకల్పమందును నక్షత్రరూపస్థానములయందు బయలుదేరినవి. అనఁగానాయాకర్మ ఫలానుసారము అధికారములకు వచ్చుచుండును. అందుచేతనే ప్రతికల్పమునందు నీస్థానాధికారులు మార్పులు చెందుచుందురు. క్రొత్తవారు అధికారులై వచ్చుచుందురు. వీరలే నక్షత్రప్రకాశరూపులు.

—o—

గ్రహకక్ష్యల వివరము.

శింశుమారములో మనకనంతదూరములోఁగల గ్రహకక్ష్యలను మనమచ్చటి నుండిచూచి గ్రహించి నిర్ణయించుటలోఁ జాలభేదములుండును. సర్వమునకు భ్రమణ గొప్పప్రమాదకరముగు అభిప్రాయభేదములకు నొక ముఖ్యకారణము ఈబ్రహ్మాండములో సర్వమునకు భ్రమణత్వనిదై యున్నందుచేత నుభయభ్రమణలతో నూహించి చెప్పినవన్నియు భ్రమణలేయగును. సిద్ధాంతమెప్పటికిఁగానేరదు. సృష్టిస్థితిలయాద్యంతమందును భ్రమతప్పకయుండి సర్వమును భ్రమింపజేయుచున్నది. మూలకారణ ప్రకృతికే భ్రమణయుండగాఁ దజ్జన్యములకెల్లు లేకపోవును. అధ్యారోపాపవాదముచేతో సర్వదా నిండియున్నది. ఎవరుచెప్పిన నూహించియున్నవారలే గాని ప్రత్యక్షముతోఁజూచి యాస్థలమునుజేరి చెప్పువారలులేరు. కల్పిత సాధనాంతరములతో నిచ్చటినుండి భ్రమణదృష్టితో భ్రమణగానున్నవాటిని సిద్ధాంతమని చెప్ప సాహసించుట సామాన్యమగును. మనము స్వయం వేత్తలముకాము. ఇదివరకు గొన్నిశాస్త్రములనుజూచి మనస్సున నిరాధారముగ నాలోచించిచెప్ప వలసినవేకాని యచ్చటికిఁబోయి ప్రత్యక్షముగఁజూచి కొంతకాలముండి తెలుసుకొని మరల వచ్చినవారలముగాము. మనశాస్త్రములు అనాదిగ కల్పారంభమునుండి కల్పాంతమువఱకుఁగూడనుండి శాశ్వతములైనవి వేదములు వానికాధారములు. అపౌరుషేయములగు అట్టివియుండియు మరల నచంచలమగు యోగదృష్టితోఁ గల్పాంత జీవులును, సర్వలోకసంచార వేత్తలునునగు మహర్షులచేఁ గాంచఁబడి వ్రాయఁబడిన

శాస్త్రపురాణాధారములతో నెవరైనను జెప్పవలసినదే. ప్రకృత మీజన్మములో
స్వయంవేత్త లెప్పటికిని గానేరరు. వెనుకటిజన్మాంతర వాసనలు లేనిదే తుదకు
మాటలుగాని క్రియాకర్మాదులుగాని స్వయముగా నెప్పటికిని బొత్తిగా నేర్చుకొనఁ
జాలము.

మనమున్న లోకములోని విషయముల సిద్ధాంతముచేసి చెప్పలేనివారలు
దూరములో నున్నవాటిని సిద్ధాంతముచేసి చెప్పుట యెంతటిదో తెలియనేరము.
ఇందుకుఁగారణము భ్రమయే. ఇందుకుసాధనములగు యంత్రదర్పణాదులు మనచేఁ
గల్పితములు. జడములు. వాటికి స్వయంశక్తి లేదు. మరల మనమే చేరి చూచి
యూహించి చెప్పవలెనేకాని యవి చెప్పలేవు. విరాడ్బ్రహ్మాండమున మనుజసామాన్య
కర్మచక్షువులకుఁ గానరానంత సూక్ష్మాతి సూక్ష్మము లనంతములైయున్నవి. వాని
నఖండయోగ చక్షువులుగాన నగునేకాని యితరసాధనాంకలతో నశక్యము. మహర్షు
లతీంద్రియులై తపోమహిమ యోగశక్తిగల్గి జ్ఞాననేత్రముదెరిచి యున్నచోటినుండియే
సమస్తముగాంచఁగలిగినవారలు. కాననే మహర్షుల సిద్ధాంతములు ప్రసిద్ధములై
సప్రమాణములైయుండగా వాటియాధారములతో మనముదెలుసుకొన వలయు
ననుటే ముఖ్యతీర్మానాంశము. సర్వులకు వేదము మూలము. తరువాత మహర్షుల
సిద్ధాంతములు. అట్టిమహర్షులు ఆదిసృష్టిలోఁజేరిన వారలు మనభరతభూమి నివా
సులే. అనాదిసంబంధ సన్నిహితులు. మనకును వారికిని అనాదిగ సర్వసంబంధము
లున్నట్లు లనేకచరిత్రములు, పురాణములు, క్షేత్రతీర్థములు, అరణ్యములు, నివాస
పర్వతములే అనుభవసిద్ధాంతములుగ నున్నవి.

సర్వమునకుఁ బరమావధిగ సత్యనిత్య శాశ్వత సచ్చిదానందాత్మయుండగా
నట్టివిచారములేక అశాశ్వతములు కల్పితములునగు వానితో సిద్ధాంతనిశ్చయ జ్ఞాన
దృష్టితో ఆజన్మాదులవధిగా దీనియందే శ్రమించి వృథాకాలహరణముచేసి జన్మా
దులవ్యర్థపరచి ఈ వాసనలతో నీలోకమందే మరల పలుమారు పుట్టనేల,
కొంతవఱకుఁ దెలిసిఁజాలునని అధ్యాత్మదృష్టితో నేల ధన్యులుగారాదని నావిన్న
పము.

శింశుమార భ్రమతోను, గ్రహముల భ్రమతోను, మనభ్రమతోను, గ్రహ
ములు నొకప్పుడు దక్షిణపార్శ్వములందును నొకప్పు డుత్తరదిగూర్ధ్వభాగమునను,
నొకప్పుడు సమానముగను నీలాగునఁ దిరుగుచుండును గ్రహములన్నిటికిని సమాన
స్థిరగతులు లేవు. శని ముప్పదిమాసముల కొకరాశియందుండి యన్నిటికంటె

నూర్ధ్వములో నున్నాఁడు. గురువు. సంవత్సరమునకొకరాశి చూర్పుతో శనిక్రింద నున్నాఁడు. అంగారకుఁడు మూడుపక్షముల కొకరాశిచూర్పుతో గురువునకుఁ గ్రింద నున్నాఁడు. ఈగ్రహములు మనభూమికి నుత్తరపార్శ్వములో నుత్తరదిశన నున్నవి. అంగారకునకు సరిగా సూటిగ మనభూమి మిత్రావరుణుల మధ్యలో నున్నది. దీనినిఁ బట్టియే కుజునికి భూమికిని సంబంధమెక్కువని చెప్పుటకు గారణము. ఈలెక్కతో భూమికి దక్షిణ పార్శ్వముగ అంతరిక్షమున శింశుమారములో శుక్ర, బుధ, నక్షత్ర, చంద్రసూర్యులుండెలాగుఁ లున్నవి. సర్వము ఉత్తర ధ్రువమునుండి దక్షిణధ్రువము వఱకు ఏటవాలుగనున్నవి. ఈలాగున నొకదానిక్రింద మరొకటి కక్ష్యలుగా ఏటవాలుగా నుండుటచేత మనమావృతో గక్ష్యలను నిర్ణయించి చెప్పలేము. శుక్ర, బుధ, సూర్యులు మాసమున కొకరాశిని దాటుచుందురు. వీటినిఁబట్టి మనశింశుమారములోఁజూచి సిద్ధాంతీకరించలేము. గ్రహసంచారగతులు సమానకాలావధితో లేవు. కాలగతి భేదములుగ నున్నవి. గ్రహగతులు రాశిభేదములనుబట్టి భూమికి దక్షిణదిశలోఁ గ్రిందుగను, ఉత్తరదిశలోఁ బైనను నగపడును. ఈరాసులు ఉత్తరాయణదక్షిణాయన భేదములతో ఉత్తరదిశ నారురాసులును, దక్షిణదిశ నారురాసులున్నవి. గాన గ్రహకక్ష్యలకు గ్రహగతులకును, రాసుల ప్రవేశభేదములతోను, శింశుమార భేదముతోను గ్రహకక్ష్యలు మనము నిర్ణయించి చెప్పలేము. చంద్రకక్ష్యను నిర్ణయించి చెప్పలేము. ఇదిమనకు బ్రతిదినము ప్రత్యక్షముగనుండు గతిక్రమము. చూర్పునుగొంతవఱకు సామాన్యముగ దెలుసుకొననగును. సుమారు రెండుదినములు నెన్మిది గంటలును ఘాతికకొకతూరి రాశిభేదము గలుగుచుండును. చంద్రగతిని నీరాశిభేదముతోను, నతిసూక్ష్మదృష్టితోను మనము ప్రతిదినము కనిపెట్టి చూచినచో నొకప్పుడు మనకు గ్రిందుగా దక్షిణదిశయందును మరొక్కపుడు మనకుత్తరమున ఊర్ధ్వమునను, మరొకపుడు మనకు నేరుగా సంచరించుచున్నట్లుండును మనమున్నభూమి చంద్రునికంటె నతివేగముగ దినమునకొకతూరి ప్రదక్షిణము జేయుచుండును. ఈలాగున శింశుమారగతితోను, రాసులగతితోను, అయనభేదములతోను, గ్రహస్థితిగతి భేదములతోను, భూభ్రమణతోను, శింశుమారము ఏటవాలుగానుండుటచేతను, భూమియు నేటవాలుగనుండుటచేతను భేదభ్రమణలతో మన అన్నిటికంటె గ్రిందనుండి పైనున్నవాటిని, అనంతయోజనోన్నతములోనున్న కక్ష్యలను నిశ్చయించుట చాలకష్టముగ నుండును.

చంద్రకక్ష్య నిర్ణయించుటలో జాలయోచన చేయవలయును. కొందఱు

చంద్రకక్ష్యసూర్యునికంటె క్రిందుగా నున్నదందురు. గీతలో "నక్షత్రాణామహం శశీ"యని యున్నది. నక్షత్రములు సూర్యునిపై కక్ష్యలోనున్నందుచేత చంద్రుఁడు వీటిసంబంధముతో నున్నాఁడని చెప్పవలెను. అపుడే చంద్రుఁడగును? ఈచంద్రుఁడు షోడశీకళాత్మక ధ్రువచంద్రుఁడుగా అతీతునిగా గ్రహించినఁగాని గీతావాక్యము సమన్వయముగాదు. మనకు వృద్ధిక్షయాత్మిక నిత్యచంద్రుడు పైషోడశీ ధ్రువకళాత్మిక చంద్రుఁడు సూర్యునియందు బ్రతిఫలించి అంతరమందుఁజేరియుండిన ప్రతిబింబిత రూపకళాత్మిక పంచదశీకళాస్వరూపుఁడను చంద్రుఁడు సూర్యునిక్రిందుగఁ బ్రతిబింబితుఁడై యుండవచ్చునని తెలియవలెనుఁగాని ధ్రువచంద్రునిగా నిశ్చయింపరాదు. షోడశీకళతో సూర్యతేజస్సు మూలములోఁజేరి తేజోభూతసూర్యుని కుపరిలో నున్నదే గీతాప్రమాణచంద్రుఁడు. క్రిందనున్న చంద్రుఁడు జలభూతములో ప్రతిబింబితాంశోభయ మిశ్రిత కళాయుతుఁడై మనకు నిత్యము వృద్ధిక్షయము గనిపించుచున్నాఁడు. అమావాస్యనాఁడీ చంద్రశేషకళాంశములతోఁ సూర్యుని యందు శేషించునను ప్రమాణమే ప్రత్యక్షప్రమాణము. ఇదే కుహూకళ. ఇదిసూర్యునిపైనున్న షోడశీకళాంశ ధ్రువకళాంశముగాన సూర్యునియందుండును. ఇంకను దీనివివరములు ప్రత్యేకించి చిత్రపటముతోఁగల వివరములను జూచినఁ దెలియును

మనకుఁ బరిమాణకాలభేదముతో మాసభేదములు సంవత్సరభేదములు లోకాదుల ననుసరించి గ్రహగతిననుసరించిన మానభేదములతో "శంచసంవత్సరమయుం"అని యున్నది. ఆలోచించినఁ బ్రతిదానికిని భ్రమణయుండినగదా కాల పరిణామ గతితో మాససంవత్సర భేదములగును? భ్రమణభేదములే లేనిచో సర్వత్ర సర్వలోకాదుల కొకేకాలపరిమాణ మానమే సమముగా నుండవలెనేకాని భేదము శేల యుండవలెను? ఈ ప్రకారము చంద్రునిఁ బ్రతిదినము మాసకాలము చూచినచోఁ గొన్నిగ్రహములకు దక్షిణదిశను, మరికొన్నిగ్రహముల నుత్తరదిశ నున్నట్టు ప్రత్యక్షముగఁ జూడగలము. అన్నిగ్రహములను నీలాగునఁ జూచినఁ గొంతవఱకు విశదముకాఁగలదు. కాని దీర్ఘకాల పరిణామముతోఁ దిరుగుచున్న గ్రహముల చలనమును స్థితిని సవిమర్శగఁ గనిపెట్ట లేనందుచేత నిశ్చయింపఁజాలము. ఒకగడియారములో సెకండ్లముంటి గతిని బాగుగఁజూడగలుగుదుము. నిమిషముల ముంటినిఁ గొంతవఱకు గనిపెట్టసాధ్యమగును. గంటలముంటిగతినిఁ గనిపెట్టలేనంతటి మందగతితో నది జరుగుచుండును. దీనికిభైన దినవారముల ముండ్లగతిని బ్రాత్రిగాగని

పెట్టలేము. ఈలాగున గ్రహగతులతో గ్రహకక్ష్యలను విమర్శించి కనిపెట్టుట కష్టతరము.

పంచభూతముల కక్ష్యలుగూడ నీలాగుననే సూటిగలేక నొకపార్శ్వమునం దొకభూతము మరల మరొకపార్శ్వమునం దొకభూతము నున్నది. పృథివీభూతము మాత్రము అన్నిటికి మధ్యలోనున్నది. దీనికిసూటిగ వాయుభూతధ్రువమున్నది. తూర్పునఁ దేజోభూతము (సూర్యుఁడు) పశ్చిమమున జలభూతము (వరుణుఁడు) న్నది. ఇవే రాత్రింబగళ్లకు ముఖ్యకారణములు. పృథివి అంత్యభూతమగుటచేత నుభయ మధ్యలో ధ్రువునకు సూటిగనున్నది. దీని కితరభూతములు గ్రహము లిరుపార్శ్వము లందుఁగలవు. సూర్యుఁడే పృథివీరూపము పృథివికిని సూర్యునికిని సంబంధ మెక్కువగా నుండుటచేతనే సూర్యాంశయే పృథివియందు అగ్నిరూపప్రధానముగ నున్నదని వేదశాస్త్రములందుఁగలదు. కాన అగ్నిప్రధానముతో సర్వకర్మల నాచరింపఁజేసిరి. విజ్ఞానశాస్త్రరీత్యా పృథివీభూత మేర్పడుటకు సూర్యుఁడే (అగ్ని) ముఖ్యకారకుఁడు. ప్రాతస్సంధ్యలో మిత్రప్రార్థనయు సాయంసంధ్యలో వరుణప్రార్థనయునున్నది. తమోలోకమే పృథివీరూపము. అగ్నిప్రధానమైనది. వరుణునితో రాత్రి ప్రధానముగనున్నది. ప్రాతస్సంధ్యోపస్థానములోని ప్రమాణ వేదవచనము "మిత్రో దధార పృథివీ ముతద్యామ్" అని వేదములు బ్రహ్మాండముల సృష్టికిఁబూర్వమే వేదగర్భములో నీసర్వము నిమిడియున్నందుచేత సృష్టికర్త బ్రహ్మకు శబ్దరూపముతోను, తపోరూపముతోను, జ్ఞానరూపముతోను తన అంతరములోనుండి స్ఫురించెను. కావుననే యవి యపౌరుషేయము. "ధాతాయథాపూర్వ మకల్పయత్" ఈ వేదశబ్దోత్పత్త్యనంతరము బ్రహ్మపంచభూతముల సహకారముతో సూక్ష్మస్థూలసృష్టినిఁజేసెను. సర్వమునకు వేదము మూలకారణము. వేదములో లేనిదేదియును లేనేలేదు. తక్రమును వాడుటకంటె దీనికి మూలమగు అమృతస్వరూప మాధుర్య క్షీరమును వాడుటమేలుకదా! అందుచేత సర్వమూలమగు వేదమును తెలిసికొనుటే యుత్తమము. ఇట్టిసర్వవేదములను తెలిసి మనవ్యమహర్షు లనేక స్మృతిపురాణాదులను లోకహితార్థములుగ వెలయింపఁజేయ నవి రత్నాకరములైయుండగా భ్రమతో ఆధునికములు - ప్రమాణము లెప్పటికైన నగునా? తగునా? కొన్నిసందర్భములలో నెన్నియో అవకతవకలుగా నూహించి తోచినట్టు వ్రాసిన వెన్నిలేవు. వారితత్త్వములో ముఖ్యమైన ఉపాసనలేదు. యోగములేదు. ఆధ్యాత్మికసృష్టిగాని జ్ఞానముగాని బొత్తిగాలేదు. సర్వము కేవల ప్రకృతి ప్రత్యక్ష ప్రమాణముననే

భోగ్యముగా నున్నవారలైరి. ప్రకృతి నిత్యప్రళయ ప్రమాద దుఃఖ స్వరూపమని ఇంతవరకుఁ దెలియరైరి.

శింశుమారము ఈశాన్యదిశనుండి నైరుతిదిశవరకున్నది. ఈలాగున నుండి తిరుగుచుండును జలభూతము వాయువ్యదిశనుండి సంయమివరకున్నది. మనపృథివి వీటికి మధ్యలో ఉత్తరదిశనుండి దక్షిణదిశకు ఏటవాలుగ నున్నది. సప్తద్వీపములు అంతస్థులుగా నొకదానిపైన మరొకటి వరుసగా అధిక వైశాల్యముతో సూర్యమండలమువరకు నున్నవి. ఇవేజలభూత లోకాదులు. ఇవి మనకు అగ్రముగాఁ గొంత వరకున్నవి ఈలాగుననుండగా మనమేమిచెప్పినను మనః ప్రధానముతోఁ జెప్పినవిగా నగునేకాని స్థిర సత్యసిద్ధాంతములు గానేరవు. కాబట్టి వేద, శాస్త్ర, పురాణాదుల ననుసరించుటే మేలు.

—♦ పుణ్యాహవాచనములోఁగల ప్రమాణము. ♦—

"శుక్రాంగారక బుధబృహస్పతి శనైశ్చర రాహుకేతు సోమసహితఆదిత్య పురోగాస్సర్వేగ్రహాః ప్రీయంతాం" దీనిని మనము సర్వకర్మలందు ముఖ్యముగఁ బ్రథమమునఁజేయు పుణ్యాహ స్వస్తివాచకములోఁ జెప్పుచున్నాము. సర్వశాంతి స్వస్తినిమిత్తమై గ్రహతిథికరణ నక్షత్రముహూర్త దిగ్దేవతలాదిగాఁగల వారిలందరి తృప్తికొఱకుఁ జేయుచున్నాము. ఇందులో శుక్రాంగారకాదిగా గ్రహకక్ష్యల వరుసలనుజెప్పిరి. పురాణాదులందుఁ జెప్పఁబడిన గ్రహకక్ష్యలకిది విరుద్ధముగ నున్నది. అయితే ప్రమాణములను దోసివేయఁజాలము. ఆలోచించినఁగాని దీని విమర్శన దెలియఁజాలము. కొన్నిసందర్భములఁ గాలకర్మ గుణప్రయోజన ఫలము లనుబట్టి క్రియాదులనిమిత్తము ఋషులు మధ్యగ్రహములతోఁ బ్రారంభించుటొక ఆచారముగనున్నది. ఈఅండసృష్టికి జలోష్ణములు ముఖ్యకారణములు వీటితో క్షేత్రమూపచేర్పుదురు. కొన్నిసమయములందు సూర్యచంద్రులాదిగ గ్రహించిరి. శుక్రాంగారకులు జలోష్ణకారణ గ్రహము. కుజుఁడు పృథివీ సంబంధము కలవాఁడగుటచే మధ్యగ్రహముగ గ్రహించు నవకాశమున్నది. అధోలోకదులకు సోమ సూర్యులుముఖ్యము. ఊర్ధ్వలోకముల కుపరిలో సమీపమునున్న శుక్రాంగార కులుత్పత్తికి ముఖ్యులు. అందుచేత సందర్భానుసారము సర్వగ్రహములు నొకే యంశచే నెటులారంభించినను సమష్టిపరికాశముతో సరిపోవును. సర్వగ్రహముల

ఉపరిలో శని సర్వవిధము లధికముగనున్నాఁడు అందుచేత శనిమహాగ్రహము. ప్రవృత్తికి రెండుగ్రహముల మిథునము ముఖ్యము. దీనిననుసరించియే గోత్రగణములు ముఖ్యములైనవి రెండు. అవి ఆంగీరస (అంగిరస) భృగు (శుక్ర) గణములు. ఈరెంటితోనే జీవదేహముల సృష్టియగుచున్నది. ఆంగీరసగణమే దేహము. శుక్రగణమే వీర్యము, ఒకటి తేజస్సు మరొకటి రససంబంధ దేహము. ఎటుచూచినను ప్రమాణములు మాత్రము విరుద్ధములుగా నేరవు. మనము విమర్శించనిచో విరుద్ధములగును కక్ష్యలను మండలములను పైప్రమాణము ననుసరించి యీక్రింద వివరించుచున్నాము. బ్రహ్మాండమునందు గ్రహముల వరుస రాహుకేతువులాదిగాఁ గ్రిందినుండి (మననుండి, సూర్య, చంద్ర, బుధ, శుక్ర, కుజ, గురు, శనిగ్రహములతో నున్నది. రాసులవరుసలో సింహరాశ్యాదిగా తదూర్ధ్వములో నిటులనే శనిరాశి పర్యంతము (కుంభమీనములు) న్నది శుక్రాంగారకులను మధ్యగ్రహములుగఁ దీసుకొన్నచోఁ బైప్రమాణ ప్రారంభము సరిపోవును. ఇవి కేంద్రగ్రహములు. వీటికి సంబంధావరణకోశ కక్ష్యలుగ ఉపరిలో బృహస్పతియు, అధోభాగములో బుధుఁడును సమీపమున నున్నారు. పైప్రమాణములో శనైశ్చర రాహుకేతువుల వరుసను జెప్పిరి. ఉపరిలో శనైశ్చరుఁడు అధోభాగములో రాహుకేతువులు సంబంధావరణ సమానగ్రహములుగ నున్నారు. సోమసూర్యులను గడపటజెప్పిరి. వీరలు పైశుక్రాంగారకులవలె సృష్టికిఁగారణ గ్రహములైనందుచేత మధ్యగ్రహములుగ జెప్పిరి. రాహుకేతువు లొక్కటే.

మరొకవిధముగ ఈగ్రహరాసుల వరుసగలదు. ఉత్తరాయణములో ఊర్ధ్వవలయమునందు బుధగ్రహరాశియగు మిథునాంతముతోను నూర్ధ్వములో శనిగ్రహరాశియగు మకరాదిగను నున్నది. అందుచేత ఉత్తరాయణ సంజ్ఞతో శుక్రాంగారకులూర్ధ్వలోక సృష్టికిఁ గారణులు. దక్షిణాయన మధోలోకముగ నుండుటచేతఁ జంద్రరాశియగు కటకమునకును రవిరాశియగు సింహరాశికిని సంబంధముకలదు. అధోలోకసృష్టికిఁ దమస్సంబంధ ముండుటచేఁ జంద్రసూర్యులు ప్రకాశించుచు రాత్రింబగళ్ల కధికారులుగనున్నారు. ఇటులనే ఊర్ధ్వలోకాదులకు శుక్రాంగారకులగుదురు. అంగారకునిఁబట్టి మేషరాశినిఁబట్టి కృత్తిక ప్రథమచరణమునుబట్టి ఈత్రివర్గసృష్టియైనది అందుచేఁ బుణ్యాహవాచనములో శుక్రాంగారకాది గ్రహానామోచ్చారణ మొనర్చిరి. వేదములో నక్షత్రసృష్టిలోఁగూడ కృత్తికనుండియే ప్రారంభించిరి.

గ్రహదశలఁ గృత్తికాదిగ లెక్కించిరి. కాలకర్మలకు నిదే ప్రారంభము. దీనికుపరి లోకాదు లకృతకలోకాదులగుటచేతఁ గాలకర్మలకంత యవకాశమున్నట్టు నాలోకాదులందున్నవారల విధానములఁబట్టి చెప్పలేను. త్రివర్గములు కృతకములు. కాలకర్మలతోఁగూడుకొన్న లోకాదులు. దక్షిణాయన రాసులు ధనురాశ్యంతముతో ముగియును. ఉపరిలో సోమసూర్యులకుఁ గ్రమముగ గ్రహకృత్యలన్నియను వరుసగనుండును. ఉభయత్రి శని ఉపరిలోనుండుటచేత మహాగ్రహమాయెను. శింశుమారములోఁగూడ శనిగ్రహ మువరిలోనేయున్నది. దీనిగమనమటులనే మందముగ నున్నందుచేతనే మందగ్రహమనియు శనైశ్చరుఁడనియు పేరుగలిగెను. శనైశ్చరునితో తదూర్ధ్వలోకానలకు సమీపసంబంధమున్నది.

సర్వగ్రహములకు మూలముగఁ గ్రిందిభాగములో ఆధారభూత తేజోరూపముగ నుండుటచేత "ఆదిత్యపురోగాః సర్వేగ్రహాః ప్రియంతాం" అని చెప్పిరి. సూర్యుఁడధోలోకాదులకు శింశుమార వలయమున ముఖ్యుఁడుగ నున్నాఁడు. ఈకారణములచేత సూర్యశనులకుఁ బరస్పర సంబంధమున్నది. శనిరాసులుగూడ సూర్యరాశికి సూటిగనున్నవి. వీరిద్దరికి శత్రుత్వమును జెప్పుటకుఁగూడ ఊర్ధ్వముఖాధోముఖములే కారణము.

ఈ కారణాంతములచేత కాలగుణకర్మల ననుసరించి లోకాదుల ననుసరించి పూర్వాపరసృష్టి ననుసరించి గ్రహకృత్యలారంభములో నొకదానికొకటి భేదములుగ నున్నవి. అదినుండి. మధ్యనుండి సమయసందర్భానుసారము కార్యానుకూలముగఁ దాత్కాలికముగ నీలాగునఁజెప్పిరని తలంచవలెను. ఇదిసమన్వయక్రమము. మనసృష్టి కారకులగు రవిచంద్రులకుఁ గ్రింద రాహుకేతువులు ఛాయారూపముననున్నారు. ఊర్ధ్వసృష్టిలోఁ దేజోలోకమున సూక్ష్మసత్వ ఛ్ఛాయగా శనియావరణమున్నది. ఛాయయే రాత్రింబగళ్ళకుఁగారణము. మధ్యగ్రహములను గాలకర్మక్రియాకులకుఁ గారణముగాఁ దీసుకొనుటచేత వీటినే ఆదిగాఁ జెప్పవలసివచ్చెను. ఈకారణములచేత శుక్రాంగారక గ్రహములు ప్రధానములాయెను. దీనివివరము ప్రక్కగల చిత్రమునఁ గననగును.

గ్రహణముల వివరము.

సూర్యచంద్రులను దమోగ్రహములగు రాహుకేతువు లాచ్ఛాదించి గ్రహించు కాలము గ్రహణమనఁబడును. ఇవి తఱచుగా సందర్భానుసారము గలుగుచుండును. సూర్యచంద్రులిద్దరు సర్వదా స్వప్రకాశ తేజోవంతులు. రాహుకేతువులు సర్వదా తమోరూపవంతులు. వీరలు సహజముగ సర్వదా అపసవ్యముగ శింశుమారముక్రిందఁ దిరుగుచుందురు. వీరల యపసవ్యగతుల మధ్యలో సూర్యచంద్రులలో నెవరు సమీపములో నుందురో వారికి రాహుగ్రస్తమనిగాని, కేతుగ్రస్తమనిగాని సంజ్ఞతో గ్రహణము సంభవించును. ఈగ్రహణములు, రాహుకేతువు లేనక్షత్రమున నుందురో యానక్షత్రమున సూర్యచంద్రులున్నపుడు సంభవించును. ఉదాహరణము హస్తప్రథమ పాదమందు కేతువున్న, హస్తద్వితీయ పాదమునందు చంద్రుఁడుండునపుడు చంద్రగ్రహణమగును. చంద్రగ్రహణము కొంతపాడ్యమి ఘడియలుచేరిన పూర్ణిమాంత్య ఘడియలందు సంభవించును. సంపూర్ణచంద్రునకు గ్రహణముగా నేరదు. పూర్ణిమఘడియల యంత్యకాలములోఁ జంద్రకళ కొంచెముతగ్గును. ఈసమయమే గ్రహణము.

అమావాస్యరోజు చంద్రకళాశేషము సూర్యునియందుండుటచేత నాఁడుచంద్రగ్రహణ మసంభవము. సూర్యగ్రహణము అమావాస్యనాఁడు పాడ్యమిఘడియ లారంభముగల యమావాస్యాంత్య ఘడియలందు సంభవించు ప్రతినెలకు గ్రహణముతప్పక గలుగవచ్చునని యడుగుట కాస్పదముండును. ప్రతిపూర్ణిమయందును గల నక్షత్రమందు రాహుకేతువులలో నొకరైననుండి యానక్షత్రము పౌర్ణిమనాఁడే వ్యాప్తిగానుండి చంద్రుఁడానక్షత్ర మందుండినచో గ్రహణముగలుగును. ప్రతిపూర్ణిమకు నక్షత్రము మార్పుచెందుచుండును. ఒకేనక్షత్రమెప్పటికి నుండజాలదు. రాహుకేతువు లొకనక్షత్రమున నెనిమిదిమాసములుందురు నక్షత్రపాదమున రెండు మాసములుందురు ఈవిధమైనచారముతో వీరలు ఒకేనక్షత్రమం దెనిమిదిమాసములుండినను ప్రతిపూర్ణిమకు నీనక్షత్రముండఁజాలదు. చంద్రుఁడు రెండునునొకపాతికదినముల కొకరాశిని మారిపోవుచుండును. దినమున కొకనక్షత్రమును బొందుచుండును. నక్షత్రము లిరువదేడుమాత్రమేయున్నవి. అందుచేత నెలరోజులకు నక్షత్రసంఖ్య సరిపోదు. ప్రతినెల పూర్ణిమనాటికి కొంచెమించుమించు మూఁడు

నక్షత్రములెక్కువగా మార్పుచెందును. చైత్రపౌర్ణిమరోజు చిత్తకడనుండును. వైశాఖశుద్ధపౌర్ణిమ విశాఖనక్షత్రముకడ నుండును. ఇటులనే ప్రతిపౌర్ణిమకు మూడునక్షత్రము లధికముగా ముందుకు వెళ్లుచుండుటచేత గతిభేదముతోను నక్షత్ర భేదముతోను ప్రతిపౌర్ణిమయందు గ్రహణము రానువీలుండదు. ఇటులనే సూర్యగ్రహణమునకును సమన్వయము. చంద్రగ్రహణమునకు దిశభేదములు, స్పర్శ, నిమీలనము, మోక్షమునుగురించి ఆలోచింతము చంద్రుడు గ్రహణకాలమునందు శింశుమారములో నేఅయనమునుబొందియుండనో యా అయనదిశనుబట్టి చంద్రబింబమునకు గ్రహణస్పర్శ, నిమీలనములు తుదకు మోక్షదిశవచ్చును. చంద్రుడు సహజముగ బ్రతినెలకు బండ్రెండురాసులను దిరిగివచ్చుచుండును. ఒకపక్షమందు ఉత్తరాయణరాసులు పగలు సంచరించి రాత్రికి దక్షిణాయనరాసులు సంచరింపవచ్చును. మరొకపక్షమందు భేదగతులతో అయనభేదములు రాశిభేదములు గలుగవచ్చును. అందచేత గ్రహణసమయమందే అయనరాసులందుండనో యారాసులనుబట్టి గ్రహణస్పర్శాది విషయములను ఆలోచించి చెప్పనగును. సూర్యునికెదురుగనున్న చంద్రబింబభాగమును విడచి దానికెదురుపార్శ్వములందు గ్రహణ స్పర్శలు గలుగుచుండును ఒకదిశ స్పర్శఅయినచో మరల దానికి సమానవరుసదిశన మోక్షమగును. ఉదాహరణము:- ఆగ్నేయమున స్పర్శయయినచో మోక్షము నైఋతియందగును. ఈమధ్య కాలగతితో బింబమాదిశకు మోక్షకాలమునకు వచ్చియుండును. కాలగతితో దిశలభేదములు గలుగుచుండును. సర్వగ్రహములకు గతులుండుటచేత గ్రహణకాలము పరిమితికిలోనైయుండును. రాహుకేతువులగతి కొంచెముదహరింతును. విశాఖ ప్రథమచరణములోనున్న కేతువు తర్వాత వెనుకకు స్వాతి నాలుగవచరణమును బ్రవేశించును. ఈలాగుననే క్రిందికిదిగునేగాని ముందునక్షత్రమునకుబోడు. వెనుకనక్షత్రముననే గతిగలుగును. ఇందుచేతనే వీరలగతి అపసవ్యగతియని నిర్ణయించిరి. గ్రహగతులిట్లుగాదు. విశాఖ ప్రథమచరణమునుండి క్రమముగ రెండవ మూడవ, నాల్గవపాదములుజేరి తరువాత అనూరాధనక్షత్రము నాశ్రయింతురు. ఇది గ్రహముల సవ్యగతి. ఈరెండుగతుల సంధికాలములో రాహుకేతువులకును, సూర్యచంద్రులకును ఏకకాలములో సంధి గలిగినపుడే గ్రహణమగును. ఈసంధికాలము పౌర్ణమినాడుగాని, అమావాస్యనాడుగాని యుండవలెను సూర్యునకు, జంద్రునకును మధ్యలో రాహుకేతువు లెవరైన నుండినంగాని. చంద్రగ్రహణముగలుగనేరదు. సూర్యగ్రహణముగూడ పైవిధముగనే

గ్రహించవలెను ఇకను సిద్ధాంతభాగములో గ్రహణసాధన లనేకవిధములుగ నుండును. రాహుకేతువులు ఛాయాగ్రహములు. భూచ్ఛాయతోగాని మరేవిధముగనైనను ఛాయమాత్రము తప్పదు. భూమియపసవ్యముగనే తిరుగును. రాహుకేతువు లొకేఛాయాసంబంధితులైనను కొనలభేదములతో రెండుగ్రహములుగఁ బ్రతీతికిఁ గారణముగలిగెను వీరలు మేరువునకు అపసవ్యముగఁ దిరుగుటచేతను వీరిసంధికాలమే సందర్భమునుబట్టి గ్రహణముగను. దీనినే పురాణములందు అమృతమును బంచి యిచ్చుటలో మోసము జరిగినపుడు రాహుకేతువు లదిగ్రహించి దేవతలలోఁ జేరి విష్ణుచక్రహతులైనందుచేత మోక్షమును జెందిరని చెప్పిరి. మనస్సు చంద్రుఁడు. బుద్ధిసూర్యుఁడు. అజ్ఞానమే రాహుకేతువులు ఈ అజ్ఞానము దీనినావరించినను మాలిన్యముచెందును. కేతువు శిరస్సుగను, రాహువు మిగతదేహభాగములుగను దెలియవలెను. శిరస్సు ప్రయత్నముతో జ్ఞానప్రధానము గలదగుటచేత (కేతువు అమృతమునుదెలిసి దేవతలలోఁజేరి అమృతముగ్రహించి దేవత్వమునుజెంది స్వర్గమున నిలిచెను. రాహువునకు అమృతసంబంధములేక క్రిందనే నిలిచెను. ఛాయను సర్పాకారముగ వర్ణించిరి. తమస్సుచేత నిద్రచేతగూడ సర్పము సరియగు నుపమానము.

కేతువునుగురించి యనేకరహస్యములు వివరించవలసినవి యున్నవి కేతువు మహాజ్ఞానియనియు, జాతకాదులలో కేతువు వ్యయమందుండినవారికి మోక్షముండు ననియు ఫలభాగమునందుఁ జెప్పఁబడియున్నది. శరీరభాగ విషయానలు శిరస్సున నున్నంతకాలము అజ్ఞానముదప్పదు. లేకున్న జ్ఞానమునిండియుండును. తుదకువ్యవహార విషయములగూర్చిన యాలోచన తప్పకశిరస్సునందే జరుగును అందుచేత శిరస్సు సర్వప్రధానము. కేతువు నటులనేప్రధానుఁడు. ఇది ఆధ్యాత్మికభాగ విషయకేతువు. మనపురాణాదులందుఁగల రాహుకేతువులు క్రమముగ బ్రహ్మాండ సృష్టికల్పములో సర్వులు జేరినట్టుగనే చేసినవారలై కల్పాంతములో ముక్తులగుదురు. ఇదియొకమార్గము. అధ్యాత్మికము సర్వదా సర్వకల్పములందును మార్పుచెందనిదై జ్ఞానరూపముగ సర్వదాయుండును అట్టిదానినే కేతువుగ గ్రహించవలెను. కేతువన శుద్ధజ్ఞాన స్వరూపమే.

రాహుకేతువుల తమోచ్ఛాయతో నాచ్ఛాదింపఁబడుటచేత (దమఃప్రభావముతోఁ జంద్రబింబ మపుడెఱుప్రవర్ణముగ నుండును. తమస్సే అగ్నివర్ణమునకుఁ గారణము రాహుకేతువులఛాయపరిమితికిలోనై యుండుటచేత సూర్యచంద్రమండలముల

వలకుమాత్రమే నాచ్ఛాదించునేకాని తదుపరిగల గ్రహముల నాచ్ఛాదింపదు. అందుచేత నాగ్రహములకు గ్రహణసంజ్ఞ లేదు. గ్రహణకాలమందుఁగల ఛాయ విషసంబంధ తమోచ్ఛాయ యగుటచేతను సూర్యచంద్రుల తేజస్సు ప్రాణులందుఁ బడుటచేత గ్రహణబాధలు సంభవించును. సర్వదా జ్ఞానమువలె సూర్యచంద్రుల తేజస్సు ప్రాణులందుఁ బడుచుండుటచేత సర్వవిధముల ప్రకాశవంతులమై ఆరోగ్యవంతులమై యుందుము. అందుచేత నీతమస్సునకే సూతకమని వైదికపరిభాషగా ధర్మశాస్త్రములందువ్రాసిరి. ఇట్టి అపవిత్రకాలము జపతప హోమార్చనాదులకును దానధర్మములకు ముఖ్యకాలమని విధించి ఆచరింపఁజేసిరి. దీనితో విషసంబంధ తమోచ్ఛాయబాధను జెందక ధన్యతబడయఁగలుగుదుము. ఈఛాయ గర్భవతులకును, గ్రహణనక్షత్రము జన్మనక్షత్రముగాఁగల వారలకు నెక్కువబాధల కవకాశముండునని మీదఁబడనీయకుండఁ గాపాడుదురు. తచ్ఛాంతినిఁగూడఁ జేయుదురు. ఈఛాయతో నొకప్పుడు దైవికముగా గర్భవతులందు బడినచో వికలాంగులుగ జనింతురు. ఇది సర్వులకనుభవమే. గర్భాధానకాల నక్షత్రమునకును గ్రహణనక్షత్రమునకును బరస్పర సంబంధమున్నపుడు దప్పక వికలాంగులు జనించునవకాశముండును. సామాన్యతమశ్ఛాయకును గ్రహణకాలతమచ్ఛాయకును భేదమున్నది. రాహుకేతువులు సర్పరూపులగుటచేత విషపూరితులై యుందురు. ఇదియే ఉభయభేదము. తమస్సెప్పుడు మాదకరము. విషతమస్సైనచో అత్యంతాధిక్యమగును.

—♦—

మేషాదిరాసులవివరము.

ఖగోళమన మనకంటికిఁ బైన ప్రకాశమావముతోఁ గనుబడుచున్నదే. దీనికే శింశుమారమనియు, స్వర్గలోకమనియు, ద్యులోకమనియుఁ దేజోలోకమనియు, నామాంతరములు. ఇది మేషరూప పీఠమునుండి మనకుఁగనఁబడుచున్న ధ్రువనక్షత్రమువరకు వ్యాపించి పృచ్ఛము ధ్రువునితో సంబంధము కలదై వక్రటుపయాకారముతోఁ దలక్రిందుగా సర్వతారాగణ సమూహముతో రాత్రులందుఁ బ్రకాశవంతమై కనఁబడుచున్నది. ఈశింశుమారములో మనకు నిత్యము వాడుకలోఁగల అశ్విన్యాది సప్తవింశతి నక్షత్రములు పండ్రెండుభాగములుగ భాగింపఁబడినవి. అవియే మేషాదిరాసులు.

ఈరాసులు మనకత్యంత మహోపకారులై ప్రతిదినము ప్రతినిమిషమునకు సర్వవ్యవహారములకును, సర్వకార్యములకును ఫలములను నిర్ధారణచేసి తెలుసుకొన ముఖ్యకారణములైయున్నవి. ఈరాసుల హద్దులే లేనిచో ఏగ్రహ మేరాశిలోనున్నదియు గ్రహాదుల బలాబలములను, ధాతువులను, గుణములను, స్థితిని అవస్థను, గ్రియను, సంబంధమును, భావమును, ఉచ్చనీచస్థితులను, కేంద్రకోణములను, పరస్పరసంబంధ దృష్టులను, మిత్ర శత్రు సమభావములను సమాగమమును ఋజు వక్రగతులను; బక్షమాస ఋత్వయనాదులను కాలమును సంక్రాంతులభేదములను దెలుసుకొనుటకును ముహూర్తములకును జననకాలములకును లగ్ననిర్ణయములకును, ప్రశ్నలకును ఫలితాంశములకును దడితరములగు ననేకకార్యములకును మార్గమే లేకుండెడిది. రాసుల పరిహద్దులే లేనిచో నేమియును గనుఁగొనలేక తారుమారగుచుంటిమి. అనేక విషయాదులతో నిండియుండుటచేత రాసులని నామాంతరమేర్పడెను. సమష్టితేజస్సులో నేమియును గనుఁగొనలేక మననిత్యవ్యవహారములకుఁజాల శ్రమలపాలగుచుంటిమి. ఈరాసులు సర్వాధారములైయున్నవి. ఈరాసులు జాతకభాగమునందు ద్వాదశభావఫలముల కత్యంతావశ్యకములు. ప్రశ్నలకుఁగూడ చాలముఖ్యములు. ఈ రాసులతో మాసములేర్పడి యేమాసమం దేకార్యములుచేయుట ముఖ్యమో వానినిఁదెలుపును. ఈరాసులు శింశుమారములో రాహుకేతువుల మండలములాదిగాఁగ్రమముగ, సూర్య, చంద్ర, బుధ, శుక్ర, కుజ, గురు, శని మండలముల వఱకు నేకముగ వ్యాపించి సర్వమండలములకు సమానసంబంధము గలదై వలయాకారముగ శింశుమారములోఁబుష్పమాలవలెనున్నవి. ఈరాసులకుఁ జలనమెటులనిన శింశుమార చలనముతో నక్షత్రములకుఁ జలనమేర్పడి క్రమముగా సూర్యునిసంబంధముతో మార్పులేర్పడుచుండును. ఒక్క ఆధారమునకుఁ జలనము ప్రధమమున గలిగినప్పుడు క్రమముగ దానినాశ్రయించువాటి కన్నిటికినిఁ జలనము సహజముగ గలుగుచుండును. అదియునుగాక మఱలనిందులో నున్నవాటికి స్వయముగాఁగూడ గతులుగలుగవచ్చును. ఇందుకు దృష్టాంతములు, యంత్రములు, గడియారములు, మూలమగుజగత్తునకే భ్రమణమున్నపు డందులోఁజేరిన వాటికన్నిటికి భ్రమణ మెటులదప్పును? ఈ భ్రమణయే లేనిచో నన్నియు శాశ్వతములుగనే యుండి యుండెడిది. అప్పటికిఁ బ్రళయమే లేదు. అందుచేత సిద్ధాంతము లన్నియును భ్రమతోఁజేరినవైయుండును. ఒకదానికొకటి సంబంధముతోఁ బృథివివఱకు నన్నిటికి భ్రమణలున్నవి. కొన్నిటికి స్వయముగఁ జలనము కొన్నిటికి

అధిష్ఠానచలనముతో కొన్నిటికిఁ దామున్న చోటుననే స్వపరిభ్రమణము గలుగుచుండును. ఈగతులు దూరమువలనను కేవల మందభ్రమణవలనను మనము కనిపెట్టలేనంతటి సూక్ష్మముగఁ గనుపట్టును. కొన్ని మనకుఁ దెలియునట్లుగను గొన్ని తెలిసి తెలియనట్లుగ నుండును. ఇదిప్రకృతిలో సహజమేకాని విపరీతమేమియును లేదు. ప్రకృతితోనే మార్పులు, భ్రమలు సహజములు. గ్రహములన్నియు వాటిగతిక్రమముతో స్వయముగా నడుచుచు నీద్వాదశ రాసులందు సంచరించుచుండును. ఈ గతులతో నేగ్రహ మేరాశియం దేయంశయం దుండునది కనుఁగొనఁగలుగుదుము. ఏవేళ కేముహూర్తమును గనిపెట్టవలెనన్న సూర్యగతినిబట్టి ఉదయరాశి మొదలుకొని దానిలో భుక్తినిఁ గనిపెట్టుకొని మరల కావలసిన కాలమున కారాశిప్రమాణ ఘటికలతో గణించి తెలుసుకొనగలము. గ్రహములకు నిటులనే గ్రహగతిగల నక్షత్రము దెలుసుకొని యానక్షత్ర మేరాశియగునో యారాశియందు గ్రహమున్నదని తెలిసి ఫలములను నిశ్చయించుకొనఁగలుగుదము. నక్షత్రమునకు నాలుగుపాదములు. ఇరువదేడునక్షత్రములకు పాదములు ౧౦౮. ఒక్కొక్కరాశికి తొమ్మిదిపాదములగును. ఈప్రకారము ౧౦౮ పాదములకుఁ బండ్రెండురాసులు సరిపోవును. నక్షత్రముల భాగములకే రాసులని పేరుగలిగెను. రాసులనునవి ప్రత్యేకించినవిగా లేవు. ఈనక్షత్రరాసుల గతులచే మాసము లేర్పడినవి. ప్రారంభమున మేషరాశియు ముగింపు మీనరాశియునగును. మేషరాశియనగా (అశ్వినినక్షత్రముతో నారంభముగ) అశ్వినిలోని నాలుగుపాదములు, భరణినక్షత్రములోని నాలుగు పాదములు కృత్తికనక్షత్రములోఁ దొలిపాదము చేరి (తొమ్మిదిపాదములు) యగును ఈలాగుననే ప్రతిరాశికిఁ దొమ్మిదిపాదములు క్రమముగ మిగతరాసుల నేర్పరుచుకొనవలెను. ఈ నక్షత్రము లిరువదేడు మరొక ప్రమాణముతో నిరువదెనిమిది. ఎక్కువగాగల నక్షత్రమునకే అభిజిన్నక్షత్రమని పేరు. శ్రవణనక్షత్రోత్తరార్ధము ధనిష్ఠనక్షత్రపూర్వార్ధమునకు నీసంజ్ఞ అంతర్హితము. సర్వగ్రహనక్షత్రసంచారములచేత నానక్షత్రపాద మేరాశికిఁజేరునో యాగ్రహ మారాశిలో నున్నదని స్పష్టము. నక్షత్రములకును, వీనిననుసరించిన రాసులకును స్వయముగ గతులు లేవు. ఇవి శింశుమారములో స్థాననియామకములతో వాయుస్థంభములందున్నవి. శింశుమారగతితో వీటికి గతులుగానున్నట్లగపడుచుండునే కాని యదివాస్తవముగాదు. గ్రహములన్నిటికిఁ గాలగతులు సమానములుగ లేవు. అటులుండినచో నన్నియును, సమానరాశిలో సమానకాలముతో భేదములు లేక యుండియుండవలెను.

మనయనుభవ మటులలేదు. చంద్రుఁడొకమాసమునకే పండ్రెండురాసులు తిరుగును. రవి,బుధ, శుక్రు లొక్కొక్క మాసమొక రాశిలో నుందురు. కుజ డొకటిన్నర మాసము గురువొకసంవత్సరము, శనిముప్పదిమాసములు, రాహుకేతువులు పదునెనిమిది మాసములు నొకరాశిలో నుందురు. సూర్యచంద్రులకుఁదప్ప మిగతగ్రహములకు వక్రగతియు ఋజుగతియు స్తంభనముగలదు అందుచేత సమకాలగతిగాఁగల గ్రహములకు రాశిభేదస్థితులు సహజముగఁగొంచె మించు మించు గలుగుచుండును గ్రహణములు సూర్యచంద్రులకుఁదప్ప నితరగ్రహములకుఁ గలుగనేరవు గ్రహమండలముపై నుండుటచేత రాహుకేతువులఛాయ యంతదూరముపోదు. ఇందుకు మరొక కారణము సముద్ర మథన చరిత్రలోనున్నది. శింశుమారము సవ్యముగఁ దిరుగుచుండుటచేత సర్వగ్రహములు నక్షత్రములు మనకుఁదూర్పునుండి పశ్చిమమునకు వచ్చునట్లు కనఁబడును ఇందుకుఁగారణము శింశుమారగతిభేదము. ధ్రువాధారముతోనన్నియు నాకర్షింపఁబడి సప్తవాయుసూత్రములతో బద్ధమై స్థూలగోళములో స్థూలాగలన్నియును దిరుగుచున్నవి. ధ్రువుఁడే సూర్యుఁడు సూర్యుఁడే భూమి· ఈలాగు నన్నియు నొకదానిసంబంధము మరొకదానికిఁగలిగి యాకర్షింపఁబడి తిరుగుచున్నవి. అందుచేతనే భూమిమధ్యభాగములోనున్నది భూమికిఁగుడివైపున శని, గురు, కుజకక్ష్యలును, ఎడమవైపున సూర్యచంద్ర బుధ, శుక్ర కక్ష్యలునున్నవి. అందుచేతఁగొన్ని సమీపములోను మరికొన్నిదూరములోనునున్నవి. శింశుమారముతో సూర్యుఁడును సూర్యునితో శింశుమారమును దిరుగుచున్నది సూర్యగతితోనే మనకు కాలగతి ముఖ్యముగఁ దెలియుచున్నది. శింశుమారము విశాలముగ నున్నందుచేతఁ దిరుగుచున్నట్లు మనకు బాగుగ నగపడుచున్నది సూర్యుఁడలాతచక్రము వలె తానున్నచోటుననే తిరుగుచుండుటచేత మనముదెలియలేము. ఈలాగునఁ బండ్రెండు మాసములకుఁ బండ్రెండు భేదములుగ సూర్యునిమహిమ కాలగతితో ఫలభేదములతో ద్వాదశాదిత్య సంఖ్యకుఁగారణము నున్నది.

రాసులీప్రకారముగ సర్వసంబంధములతో రాహుకేతు మండలమునుండి శని మండలములవఱకు నున్నందుచేత సర్వవిధముల రాసులకును గ్రహములకును బరస్పర సంబంధములతో ఫలముల కవకాశమార్గము లేర్పడెను. ఈరాసులకు రెండు ముఖ్యసంధులున్నవి. ఉత్తరాయణ సంజ్ఞతో నారు రాసులు. శింశుమారములో ఉత్తరదిశార్థముగను, దక్షిణాయనసంజ్ఞతో నారురాసులు శింశుమారములో దక్షిణ

దిశార్ధమ నసునున్నవి. ఉత్తరాయణము మకరమాదిగా మిథునరాశ్యంతము వఱకును, దక్షిణాయనము కటకరాశ్యాదిగ ధనూరాశ్యంతమువరకు నుండును. ఈరాసులక్రమముతో ననేకాపూర్వవిషయాదులకు మార్గములున్నవి. మకర, కుంభములకు శనియధిపతి. కటక సింహరాసులకు సూర్యచంద్రులధిపతులు. వీరము గ్గురు సమానాంశములతో నేకస్వరూపులైయుందురు. అందచేత ఆద్యంతములందున్నారు. గ్రహములు గ్రహశక్తులతోను గ్రహగతులతో నొకటిపైన నొకటను మఱొకప్పుడు నొకటిక్రింద మఱొకటున్నట్లు మనకు భ్రమణగా నగపడుచుందురు. ఇది సహజము. రాసులు వలయాకారముగఁ గ్రిందనుండి పైవరకుఁ గ్రమముగా అంతస్తులుగా నుండుట చేత గ్రహము లాయారాసులందుఁ బ్రవేశించుటచేత శింశుమారములో నుభయపార్శ్వములందును రాసులుండుటచేతను శింశుమార మేటవాలుగా నుండుట చేతఁ నధోవాభాగముల గ్రహములున్నట్లగపడుచుండును. మనభూమియు నటులనేయున్నది. గ్రహమండల కక్ష్యలు రాసులననుసరించిన ఆధిపత్యముల వఱుసలతో నొకదానిపైన మఱొకటి యున్నది. సింహరాశినుండి మకరరాశివఱకు క్రిందినుండి పైకిగాని, లేక మకరాదిగ సింహరాశ్యంతము వరకుఁ గ్రిందికిఁగాని యెటుజూచినను గ్రహకక్ష్యల వరుసలు రాశ్యధిపతులక్రమము సరిపోవుచున్నవి. నక్షత్రములను, గ్రహములను త్రిశంకుస్వర్గము నకును, (దక్షిణమున) స్వర్గమునగల ధ్రువమునకుఁ జేరినవిగా నున్నవి దక్షిణధ్రువ మగస్త్యుఁడే. సూర్యచంద్రులకుఁదప్ప తక్కిన గ్రహములకు రెండేసిరాసుల కాధిపత్యములున్నవి. దక్షిణార్ధగోళములోఁ గొన్నియును, ఉత్తరార్ధగోళములోఁ గొన్నియును, సమానాంశదిశలలో సూటిగనున్నవి. ఉభయపార్శ్వములకు సూర్యచంద్రు లధిపతులుగ నుండుటచేత వారలకేకరాశ్యాధిపత్యముగలిగినది. రాసులవిషయ ప్రయోజనములనుగుఱించి యాలోచించినంత పెరుగుచు నేయుండునుగాని అంతముగా నేరదు. నక్షత్రములు కృత్తికాదిగ, విశాఖాంతము దక్షిణగోళధ్రువమునఁగల త్రిశంకుస్వర్గమునకును అనూరాధాదిగ భరణ్యంతమువఱకు ఉత్తరధ్రువగోళ దేవస్వర్గమువరకుఁ జేరినదిగనున్నవి. త్రిశంకుస్వర్గమే మనపితరులది, పురాణములందు వేదములందును దీనిచారిత్రక ప్రమాణములు చాలయున్నవి. దక్షిణదిశ నక్షత్రములు యమ నక్షత్రములనికూడ గొన్ని మంత్రభాగములందు జెప్పఁబడినవి. మనపుణ్యాహవాచన మంత్రములలో గ్రహములను జెప్పునపుడు "శుక్రాంగారక బుధ బృహస్పతి సోమసహిత ఆదిత్య పురోగాః సర్వే గ్రహాః" యని యున్నది. దీనికారణముల నాలోచించినఁ గొంతస్పష్టమగుచున్నది.

గ్రహములకుచ్చ నీచరాసులను జెప్పునపుడు రెండురాసులు సమానాంశభాగము లుగ నుచ్చరాశికి నేడవరాశినే నీచరాశిగఁ జెప్పిరి. దీనిచేత మేషరాశి సూర్యునికి ఉచ్చరాశిగను తులారాశి నీచరాశిగ నేర్పడినది మేషరాశిలోఁ గృత్తిక మొదటి పాదము చేరినది. అట్టి మేషరాశిలో సూర్యుఁడుండిన దేవలోకములో మధ్యాహ్నమగును. తులారాశిలో సూర్యుఁడుండినవారలకు రాత్రికాలములో అర్ధ రాత్రియగును. సూర్యుఁడుదయాస్తమయముల సంధితోఁ జేరినవాఁడగును మధ్యా హ్నసూర్యుఁడేసంధికినిఁ జేరక సర్వలోకములను ప్రకాశింపఁజేయు వాఁడగును. మనకా మేషరాశిలో సూర్యుఁడుండు కాలమే సౌరవత్సరారంభమగును. అప్పటికి మనభూభ్రమణతో మనము స్వర్గమునకు నేరుగా సూటిగ నున్నవారలమగుదము. ఈసూటి నిలుఁలనే యాధ్రువాంతముతోను ఆవలమరల కారణధ్రువాంతముతోను బరాపరాత్మవరకు నీతేజస్సు చేరికగ నేరుగనుండుటచేత నిదిముఖ్యకాల ప్రారంభ ముగ నున్నదగును. మనస్వర్గగోళము కృత్తికాదిగఁ బ్రారంభమైనది. మనది అగ్నిప్రధాన దేవతాత్మకలోకము కృత్తిక అగ్నిప్రధానాత్మక నక్షత్రము. మేషరాశి అంగారకాధిపత్యరాశి. కృత్తికప్రథమపాదముతోను మేషరాశ్యంత భాగముతోఁ గాలము ప్రారంభమైనది. కాననే మేషమాదిరాశి.

క్రింది గ్రహముల మండలములు విశాలముగనుండి క్రమముగఁ బైకి పోను పోను కుఱచయగును విశాలమండలములుగాఁగల గ్రహగతి తీవ్రముగను కుఱుచ గాఁగల మండలముల గ్రహగతులు మందముగ నుండుటచేత గురు, శనుల గతులు మందము. అన్నియు బింబప్రతిబింబములుగ, సర్వమునకు భ్రమణమున్నందుచేత దేనినిః శ్చయించుటకుఁ గుదురదు. మనకగపడు సూర్యుఁడు ప్రతిబింబరూపుఁడు. చంద్రుఁడుగూడ ప్రతిబింబరూపుఁడే. అందుచేత మూలమును దెలిసినచో వివాద ముల కాస్పదమేయుండదు. మూలము దెలియనిచో నన్నియును సందేహములు, పూర్వపక్షములు, రాద్ధాంతము లేయగును. సూర్యుఁడు గ్రహములకురాజు. చంద్రుఁడు నక్షత్రములకురాజు. సూర్యచంద్రసమ్మేళనముతోనే జగత్సృష్టియగును. శింశుమారములో సూర్యుఁడు మధ్యలో నున్నాఁడు. సింహరాశియు మధ్యలోనే యున్నది మనకు వారములుగూడ సూర్యవారముతోనే ప్రారంభముగనున్నది. అంత్యవారము శనివారము. అది ఉభయసంబంధము శని సూర్యునికిఁ బుత్రుఁడు. గ్రహశక్త్యల ననుసరించి రాసులును, వారములును అనుకూలములైయున్నవి.

రాసులనిర్ణయముతో గ్రహస్థాననిర్ణయములును, ఫలములకు ముఖ్యావకాశములుగ నున్నవి. ఈరాసుల నిర్ణయమే లేనిచో నేమియు నూహింపరాని వారలమై అంధప్రాయులమై మంచి చెడుగులు దెలియక ప్రాప్తానుసార మనుభవింపవలసియుండెను. నివారణోపాయమే యుండక కష్టపరంపరలకుఁగూడ పాల్పడియుండి యుండెడిది. ప్రతిరాశికి గలప్రమాణ ఘడియలు భేదములుగ నుండుటచేతనే అయనభేదములతో అహోరాత్రముల కాలభేదములుగ దీర్ఘమంద సమకాలగతులతో, శింశుమార ముభయభాగముల నిడివిప్రమాణములు కొంచెము దీర్ఘముగను గుఱుచగనున్నవి.

ఈరాసులలో జలరాసులు, కీటకరాసులు, మనుష్యరాసులు, చతుష్పాద్రాసులుండుటచే భేదసంజ్ఞలతో ఫలములను గణిపెట్టి చెప్పునట్టి యవకాశములుగూడ నున్నవి. వివాహాదులందు దంపతులమైత్రిని గనిపెట్టుట కుపయోగములుగ నున్నవి. వర్షయోగములకును, బ్రశ్నలకును ఇతరానేకవిషయాదులందుఁ జాల ముఖ్యములుగ నున్నవి. శింశుమారముతో నక్షత్రములు, గ్రహములు, రాసులు తిరుగుచుండుటచేత మనపైన ప్రతిదినము కాలానుసారము రాత్రియందుఁగాని పగటియందుగాని వీటితేజస్సు తప్పక మనమీద పడుచుండును. పరస్పరసంబంధముతో వాటిఫలములను మనముతప్పక పొందచున్నాము. మనజన్మరాశియు నక్షత్రరాశియు నామనక్షత్రరాశియును రాసులలోనున్న గ్రహముల సంబంధముతో మనకు తత్తత్ఫలముల నొసఁగుచుండును. ఇందకు దృష్టాంతము గ్రహణాదులందు గ్రహణచ్ఛాయలను గర్భవతులయందఁగాని నక్షత్రరాశితో సంబంధము గాఁగల జాతకులయందుగాని పడనీయక నివారణోపాయములను జేయుచున్నాము. కాలకర్మల ననుసరించి వీటిఛాయలతో శుభాశుభములు తప్పక గలుగుచున్నవి. ఇంకను నక్షత్ర, గ్రహ, జప, దాన హోమాది క్రియలతో శాంతులుగూడ జేయుచున్నాము. వీనినంతయు రాసులయాధారముతోనే తెలుసుకొనఁ గలుగుచున్నాము. సూర్యచంద్రులు రాసులు రాత్రింబగళ్లకు సృష్టిస్థితిలయములకు నివృత్తి ప్రవృత్తి మార్గములకును గారణములగుచున్నవి. గీతలోఁజెప్పిన ధూమాద్యర్చిరాది, మార్గములకు నీరాసులు ఉత్తరాయణ, దక్షిణాయన, సంజ్ఞతో నాలేసి రాసులుగ విభజింపఁబడియున్నవి. ఉత్తరాయణమార్గ మారురాసులు సూర్యజ్యోతితో స్వర్గమున పగలుగను, దక్షిణాయన మారురాసులు చంద్రజ్యోతితో స్వర్గమున రాత్రికాలముగ నున్నవి. మనకు జన్మకాలమునుబట్టి దేహమునకు సంబంధముగ నారురాసులు కుడిభాగాంగములుగను దక్షిణ యారురాసు లెడమభాగాంగములుగ నున్నవి.

సర్వాంగ ఫలములను శాస్త్రముల ననుసరించి చెప్పునవకాశము నీరాసులతోనున్నది. ఈరాసులు శీర్షోదయరాసులు పృష్ఠోదయరాసులుగానున్నవి. మనజన్మకాలము ననుసరించినరాశినిబట్టి జన్మకాల ఫలమును బ్రసవాద్యనేక విషయములఁ జెప్పుట కవకాశమున్నది. జాతకభాగమునకును, ముహూర్త భాగమునకును, సిద్ధాంతభాగమునకును, నీరాసులత్యంతోపయుక్తములుగనున్నవి. కాలస్వరూపమే రాసులుగనున్నవి ఈబ్రహ్మాండములో నంతర్గతముగనున్న ఈరాసులు నక్షత్రగ్రహములేలాగుననున్నవో బ్రహ్మాండస్వరూప పిండాండమగు జీవులదేహాదులందుఁగూడ అంశాంశములు సూక్ష్మరూప, ధాతుగుణములతో నన్నియునున్నవి. అందుచేతఁ బరస్పర సంబంధములుగ బాహ్యములోను అంతరములోనున్నవి. సమష్ట్యనంత స్వరూప ప్రకాశముతోనున్న తేజోరాశిని వేదాంగమగు జ్యోతిశ్శాస్త్రముతో లోకానుభవ ఫలసిద్ధికొరకు యజ్ఞయాగాదిగ సర్వకర్మల కనుకూలముగను, ప్రవృత్తి నివృత్తిమార్గముల కనుకూలముగ గాలస్వరూపముతో ద్వాదశభాగములు సరిహద్దులుగ విభజించినవే రాసులని దెలియవలెను. ఈజ్యోతిశ్శాస్త్రము సర్వదేశములందు బ్రచారములోనున్నదని తప్పక చెప్పవలెను. మనమున్నచోటునుండి సర్వమును దెలుసుకొనులాగున మనవేదఋషులు తమదివ్యదృష్టితో జ్యోతిశ్శాస్త్రమును వెలువరించి మహోపకారము చేసి పూజ్యులైరి. గణితశాస్త్రముగూడ నిందులో ననేకవిధములుగఁజేరినదై యున్నది. అట్టిగణితకు ప్రసిద్ధిచెందిన లీలావతిగణిత మెల్లరెరిగినదే ఈవర్తమానకాలములో నీగణితశాస్త్రము సర్వదేశ కళాశాలలందుఁ బ్రకాశించుచున్నది. ఈరాసులందుఁ ద్రింశాంశములు డిగ్రీలుగా నేటివర్తమానకాల గణితశాస్త్రములందుఁ జేర్పఁబడినది. శింశుమార మొకచుట్టు తిరిగిన రాసులన్నియు నొకచుట్టుతిరుగును వీటిననుసరించి కాలచక్రస్వరూపుఁడగు సూర్యుఁడొకచుట్టు తిరిగినట్లగును. దీనినే సంవత్సరమందుము. మరలకాలచక్ర మారంభమగును. ఈలాగున సంవత్సర సంజ్ఞతో మనుష్యమానము మొదలు బ్రహ్మమానమువరకు మధ్యలో ననేకమానభేదములుగ, యుగములు, మన్వంతరములు కల్పములు జరుగుచున్నవి. కాలాత్మకుఁడగునా సూర్యస్వరూపము ద్వాదశరూప సూర్యులుగఁ జెప్పఁబడినది. సర్వవిషయములను వేదములందు సవిమర్శముగ గూఢములైయున్నవి. కొందరుచూడక, దెలిసికొనలేక, అందులోలేవని చెప్పుదురు. వేదములనంతములు. ప్రతిబ్రహ్మకల్పమందును వేదములున్నవి. ఇట్టిబ్రహ్మకల్పములు, బ్రహ్మాండములెన్నిజరిగినవో ఎవరూహించిచెప్పువారు అందుచేత వేదములనంతములని తెలియ

వలెను. మనకు ప్రచారములోఁగల వేదభాగ మంశాంశముగ నున్నదే కాని సంపూర్ణముగాదు. దీనిబట్టియే మనువులవలన స్మృతులును, కల్పములును, మహర్షుల వలనఁ బురాణములును, సూత్రము లుత్పన్నములైనవి. వీటికిముఖ్యాధారభాష సంస్కృతము. అట్టిసంస్కృతభాషతో సర్వశాస్త్రములందు బ్రావీణ్యతగలిగి మఱల పూర్వమీమాంసాది శాస్త్రపాండిత్యములుగలిగి అనుస్యూత సాంప్రదాయ సిద్ధార్థమును గ్రహించినగాని బోధకాఁజాలవు. సులభములుకాఁజాలవు. రాశియనగా దేశకాలపాత్ర మంత్ర తంత్ర వేదశాస్త్ర క్రియాకర్మల సమూహముతోఁ జేరిన రాశియని యూహించవలెను.

శింశుమారములోఁగల సమష్టినామాత్మకవీధులు:- (౧) ఐరావతవీధి, (౨) జరద్గవవీధి, (3) వైశ్వానరవీధి. ఈమూడును నక్షత్రరాసుల ననుసరించి యున్నవి. తొమ్మిదినక్షత్రములు నాలుగురాసులు చేరి యొకవీధియగును. రాసుల ననుసరించి షడ్బలసాధనమునకును ముఖ్యాధారములుగ నున్నవి. జాతకభాగములో దశలు కృత్తికాదిగనే యున్నవి. ఈనక్షత్రము మొదటిపాదము మేషరాశిగను సూర్యునకు ఉచ్చరాశిగనున్నది ఇది అగ్నిదేవతా నక్షత్రమగుటచేతను అంగారక రాశియగుటచేతను భూకక్ష్య అంగారకగ్రహ సమీపమగుటచేత బృథివీభాగమునకు నీనక్షత్రముచేఁగాలారంభమయ్యెను. భూకక్ష్యకు రెండవపార్శ్వకక్ష్యలు శుక్ర, బుధ, చంద్ర, సూర్యులు భూగ్రహములకు మధ్యకక్ష్యలో అశ్వినిమొదలుగా బైలోకాదుల స్వర్గసృష్టి ప్రారంభమయినది. పృథివీభూతసృష్టి కృత్తికాంత్య పాదములోఁ బ్రారంభమైనది. అందుచేత గృత్తికాదిగఁ గాలమారంభమాయెను. సృష్టిపైనుండి క్రమముగా వచ్చుటతోఁ గొంతకాలము దేవతలసృష్టి, ఋషులసృష్టియు నీత్రివర్గము గడిచినవెనుక పృథివీభూతసృష్టి ప్రారంభమైయున్నది. మనువులసృష్టి దీనికిఁబైనగల లోకములోఁ జేరినది. మనకు సృష్టికర్తలువీరలే వీరలకు సృష్టికర్త హిరణ్యగర్భబ్రహ్మ. వేదనిర్ణయమును, కాలనిర్ణయమును, ఆద్యంతమును గనిపెట్టుట మానవమాత్ర సాధ్యము కాదు. అన్నియు నూహలతో నిర్ణయించిన నేమిఫలమగును? ఈసృష్టిభేదములకే కల్పాదులు యుగాదులు మన్వాదులేర్పడినవి. ప్రతిమన్వంతరములో నీత్రివర్గ ప్రళయమగుచు మరల నన్నియు నూతనసృష్టిగఁ బ్రారంభమగుటలో నిపుడున్న ఆధిపత్యస్థానములకు మరొకరు నియామకులుగఁ గాఁగలరని పురాణములందు భవిష్యదధికారులను గొందఱి ముఖ్యులగువారిని వ్రాసియేయున్నారు. ఇట్టిఅవాంతరములతో గాలనిర్ణయము సులభసాధ్యముగాదు.

ఇది ఆకాశమును దోటీలతో సంకుకొనునట్లిదగును. గ్రహదశలు గ్రహములవరుస క్రమము లేక కొంతమార్పులతోనున్నది. మేషాద్యచ్చ రాసుల ననుసరించిన రాశ్యధిపతుల వరుసకో గ్రహదశక్రమమున్నది.

మనభూమి అగ్నితత్త్వదేవతాధి దైవతస్వరూపము. ఈఅగ్నితత్త్వము ఆదిత్యాంశమగుఅగ్నిస్వరూపకము గా మార్పుచెందెను. భూమిలో నీఅగ్నితత్త్వము చేతనే సృష్టి, స్థితిలయాదులు కలుగును. స్వర్గములో సూర్యతత్త్వముగను, త్రివర్గాతీతముగను ధ్రువతత్త్వాత్మక హిరణ్యగర్భ బ్రహ్మతత్త్వముగను సర్వాతీతములో ఆత్మతత్త్వ స్వరూపముగనున్నది. పంచభూతాదుల ననసరించి ఆత్మచైతన్యముగు తేజస్సులాగున భూతాదులతో ఆవరణములై మార్పులుచెందినది. క్రిందియావరణాతముతో నుపరియావరణ స్వరూపమేర్పడుచుండును. ఈలాగున సర్వాంతము వరకు నగుచుండును.

ఈరాసుల విశేషాంశములను మనమూహించి చెప్పలేము. సర్వాభరణములకు బంగారము మూలమువలెనున్నది. రాసులకు రూపములు, వర్ణములు, ధాతువులు, గుణములు, వస్తువులు, ద్రవ్యములు, దేశములుండుటచేత సర్వములను దెలుసుకొను సాధనములుగనున్నవి. విమర్శించుటచేత ప్రయోజనకారియగును.

—•—

శనిమండలకక్ష్య.

శ్రీమద్భాగవతము. - పంచమస్కంధం - అధ్యా. ౨౨

తత ఉపరిష్టాద్యోజన లక్షద్వయాత్ ప్రతీయమాన శ్శనైశ్చర ఏకైకస్మిన్ రాశౌ త్రింశన్మాసాన్ విళంబమాన స్సర్వానేవానుపర్యేతి తావద్భిరనువత్సరైః ప్రాయేణాసర్వేషా మశాంతికరః॥ ౧౫ ।

—• రథవివరము. •—

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. ౧౨

ఆకాశసంభవై రశ్వై శ్శబలై స్స్యందనంయుతం। సమారుహ్య శనైర్యాతి మందగామీ శనైశ్చరః॥ ౨౦ ॥

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౨ - పుట ౭౯.

తతః శనైశ్చరోఽశ్వైస్తైః శబలైర్వ్యోమ సంభవైః। కార్ష్ణాయసం సమారు

హ్యస్యాదసౌ యాతివై శనైః॥ ౨౯॥

శ్రీమద్దేవీభాగవతం - అష్టమస్కంధం - అధ్యా. ౧౬

తతః శనైశ్చరో ఘోరో లక్షద్వయ పరోమితః। యోజనైస్సూర్యపుత్రోయం త్రింశన్మాసైః పరిభ్రమః ॥ ౩౮॥ ఏకైకరాశౌ పర్యేతి సర్వానాశీన్మహాగ్రహః సర్వేషామశుభోమందః ప్రోక్తః కాలవిదాంవరైః॥ ౩౯॥

—♦ శ ని మ ం డ ల క థ్య. ♦—

గురుమండలముపైన రెండులక్షల యోజనముల దూరమున శింశుమార పుచ్ఛమందు శనైశ్చర గ్రహమండలమున్నది. ఒక్క రాశియందు శని ముప్పదిమాసములుండును. పండ్రెండురాసులు దిరుగుట కాగ్రహమునకొక్క యనువత్సరమగును. ఆయనువత్సరము తృతీయమానము. సామాన్యముగ నీగ్రహమెల్లరకు నశాంతికరుఁడు. ఇతఁడు గగనసంభవంబులు చిత్రవర్ణయుతంబులగు నగు నశ్వంబులుగల నీలరథము నెక్కి మందగమనంబునఁ జరించును. ఇతనిరూపు ఘోరమై నల్లనై యుండును. ఇతఁడొక్క మహాగ్రహంబు. వాతస్వరూపుండగుటచే నీతఁడు ప్రాణికోటి పిండాండదేహమున మణిపూరస్వాధిష్ఠాన కమలముమధ్యఁ వాతరూపుఁడై యుండును.

—o—

గు రు మ ం డ ల క థ్య.

శ్రీమద్భాగవతము - పంచమస్కంధం - అధ్యా ౨౨

తత ఉపరిష్టా ద్విలక్ష యోజనాంతరతో బృహస్పతి రేకైకస్మిన్ రాశౌ పరివత్సరం పరిచరతి యదినవక్రస్స్యాత్ప్రాయశోభనో బ్రాహ్మణకులస్య॥ ౧౪॥

—♦ ర థ వి వ ర ము. ♦—

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. ౧౨

అష్టాభిః పాండురైర్యుక్తైర్వాజిభిః కాంచనేరథే। తస్మిన్ తిష్ఠతి వర్షాంతే రాశౌ రాశౌ బృహస్పతిః॥ ౧౫॥

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౨ - పుట ౨౯.

తతస్త్వాంగిరసోవిద్వాన్ దేవాచార్యోబృహస్పతిః। శ్లోణైరశ్వైః కాంచనేన స్యందనేన పరిసర్పతి॥ 22 ॥ యుక్తస్తు వాజిభిర్దివ్యై రష్టాభిర్వాతసమ్మితైః। నత్

తేనzబద్ధనివసతి సవేగస్తేనగచ్ఛతి॥ ౨౮ ॥

శ్రీమద్దేవీభాగవతం - అష్టమస్కంధం - అధ్యా ౧౬.

తతోద్విలక్షమానేన యోజనానాంచ గీష్పతిః॥ 3౨ ॥ ఏకైకస్మిన్రాశౌ భుంక్తే సంవత్సరంచరన్ యదివక్రోభవేన్నైవానుకూలో బ్రహ్మవాదినాం॥ 33 ॥

అంగారక గ్రహమండల కక్ష్యకుపరిభాగమున లక్షద్వయ యోజనదూరమున బృహస్పతిగ్రహమండల కక్ష్యగలదు. బృహస్పతియొక్కొక్కరాశి యందొక్కొక్క సంవత్సరకాలముండును. ద్వాదశరాసుల ద్వాదశవత్సరములఁ దిరిగి వచ్చును. ఈకాలమునకు పరివత్సరమాన సంజ్ఞకలదు వక్రగతుండుకాని బృహస్పతి శుభప్రదుండగు ఇతఁడే దేవగురుండు. శోణవర్ణ హయాష్టకబద్ధమగు కాంచనరథంబునెక్కి యాకసమునఁ దిరుగును. తేజోరూపుఁడగు నీతఁడు ప్రాణుల పిండాండదేహంబున మణిపూరానాహత కమలముల మధ్యగల మనఃపీఠ సామీప్యంబున దక్షిణభాగమునఁ దేజోరూపుఁడై యుపాసనామార్గకారణ భూతుఁడై వెలుఁగుచుండు.

—♦—

అంగారకమండలకక్ష్య.

శ్రీమద్భాగవతం - పంచమస్కంధము - అధ్యా. ౨౨

తత ఊర్ధ్వ మంగారకోపి యోజనలక్షద్వితయ ఉపలభ్యమానః త్రిభిస్త్రిభి పక్షైరేకైకశో రాశీన్ ద్వాదశానుభుంక్తే యదివక్రేణాభివర్తతే ప్రాయేణాశుభగ్రహోఘశంసః॥ ౧3 ॥

—♦ రథవివరము. ♦—

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. ౧౨.

అష్టాభిః కాంచనశ్శ్రీమాన్ భౌమస్యాపి రథోమహాన్। పద్మరాగారుణై రశ్వైస్సంయుక్తో వహ్నిసంభవైః॥ ౧౮ ॥

శ్రీమద్దేవీభాగవతం - అష్టమస్కంధం - అధ్యా. ౧౬.

ఉపరిష్టాత్తతో భౌమో యోజనానాం ద్విలక్షతః॥ 3౦ ॥ పక్షైస్త్రిభిః స్త్రిభిః సోయంభుంక్తే రాశీనథైకశః। ద్వాదశాపిచదేవర్షే యదివక్రోనజాయతే॥ 3౧ ॥

ప్రాయేణాశుభకృత్సోzయం గ్రహాణాంఘూనాం చసూచకః॥

బుధగ్రహమండలకక్ష్య కుపరిభాగమున లక్షద్వితీయ యోజనదూరంబున నంగారక గ్రహకక్ష్యకలదు. అంగారకుఁడు పద్మరాగారుణాశ్వయుత కాంచన రథమధిరోహించి యొక్కొక్క రాశియందు మూడు పక్షముల (ఒకటిన్నర నెల) కాలము దిరుగుచు ద్వాదశ రాసుల నొకటిన్నర సంవత్సర కాలమునఁ జుట్టిరాగలఁడు. ఈతండు వక్రిందుకాఁగచో నశుభుండు పాపియునగు అగ్నిరూపుండగుటచే నీతఁడు ప్రాణికోటి పిండాండశరీరమున నగ్నిరూపుండై భ్రూద్వయమధ్యమునవుండు.

—○—

బుధమండలకక్ష్య.

శ్రీమద్భాగవతం - పంచమస్కంధం - అధ్యా. ౨౨

తత ఉపరిష్టాద్విలక్ష యోజనతో మేధస్సౌమ్య ఉపలభ్యమానః ప్రాయేణ శుభకృద్యథార్కస్య తిరిచ్యతే- తవాతి వాతాభ్రప్రాయానా వృష్ట్యాదిభయ మాశంసతే॥ ౧౨॥

—♦ రథము వివరము. ♦—

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. ౧౨

వాయ్వగ్నిద్రవ్యసంభూతో రథశ్చంద్ర సుతస్యచ। పిశంగై స్తురగైర్యుక్త స్సోష్టాభిర్వాయు వేగభిః॥ ౧౬॥

గతి. శ్రీదేవీభాగవతం - అష్టమస్కంధం - అధ్యా ౨3

శీఘ్రమంద సమానాభిర్గతిభి శ్చక్రవత్సదా॥

రథం. శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౨ పుట. ౭౫.

తోయ తేజోమయః శుభ్రః సోమ పుత్రస్యవైరథః॥ యుక్తోహయైః పిశంగైస్తు అష్టభిర్వాతరంహసైః॥ ౭౨॥ నవరూథః సానుకర్షః సూతో దివ్యోరథోమహా॥ సోపాసంగ పతాకస్తు సధ్వజో మేఘసన్నిభః॥ ౭3॥

శుక్రగ్రహమండల కక్ష్యకుపరిభాగమున రెండులక్షల యోజనములదూరమున బుధగ్రహమండలమున్నది. వాయువేగంబుగల పసుపుపచ్చని గుఱ్ఱంబులు నెనిమిదింటిఁ బూన్చిన వాయ్వగ్ని ద్రవ్యజనితంబగు తేరునెక్కి తిరుగుచుండును,

ఒక్కొక్క రాశిలో నొక్కొక్క నెల వసించుచు నొకయేడాదికాలమున ద్వాదశరాసులఁదిరిగివచ్చు. సామాన్యంబుగ సూర్యునివలె నీతండు శుభుండు. అనావృష్టి సూచకుండు. సూర్యశుక్రసమానగతి యీతనికున్నది. తేజోరూపుఁడై ప్రాణి పిండాండ దేహమణిపూరానాహత కమలము మధ్యగల మనఃపీఠసామీప్యంబున వామభాగమున నుండును.

—o—

శుక్రమండలకక్ష్య.

శ్రీమద్భాగవతము - పంచమస్కంధం - అధ్యా. 22

తత ఉపరిష్టాద్ద్విలక్ష యోజనత ఉపలభ్యతే। పురతః పశ్చాత్సహైవార్కస్య శైఘ్ర్యమాంద్య సామ్యాభిర్గతి భిరర్కవచ్చరతి- లోకానాం నిత్యదానుకూల ఏవప్రాయేణ వర్షం యచ్ఛారేణాను మీయతే సవృష్టి విష్టంభ గ్రహోపశమనః ఉశన సాబుధో వ్యాఖ్యాతః॥ 11 ॥

—• రథవివరము. •—

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. 12

సవరూధస్సానుకర్షోయుక్తోభూ సంభవైర్హయైః। సోపాసంగ పతాకస్తు శుక్రస్యాపి రథో మహాన్॥ 12 ॥

అంశః ప్రజాపత్యంశయు శక్త్యంశయు - శ్రీవాయుపురాణం - అధ్యా. 53
పుట 68 - శ్లో. 38

గతి, శ్రీ దేవీ భాగవతం - అష్టమస్కంధం - అధ్యా. 16

పురః పశ్చాత్సహైవాసౌ వర్కస్యపరివర్తతే॥ 26 ॥ శీఘ్రమంద సమానాభిర్గతిభిర్విచరన్విభుః లోకానామనుకూలోయం ప్రాయశః ప్రోక్త శ్శుభావహః॥ 28

శుక్రరథం - శ్రీవాయుపురాణం - అధ్యా. 52 - పుట. 68

భార్గవస్య రథః శ్రీమాన్ స్తే భిస్సూర్య సన్నిభః। పృథివీస-భవైర్యుక్తో నానావర్ణైర్హయోత్తమైః॥ 28 ॥ శ్వేతః పిశంగః సారంగో నీలః పీతో విలోహితః। కృష్ణశ్చ హరితశ్చైవ పృషతః పృష్టిరేవచ। దశభిస్తైర్మహాభాగైర కృశైర్వాత వేగితైః॥ 29 ॥ అష్టాశ్వః కాంచనః శ్రీమాన్సోమస్యాపి రథో భవతు। అస్యగైర్గా

హి తైర శ్శ్వైః సర్వైగైరగ్ని సంభవైః। సర్వ తేజసా కుమారోవై బుజావకాన్నుచక్రగః॥ ౨౬॥

నక్షత్రమండల కక్ష్యకూర్ధ్వభాగమున రెండుఁ లక్షల యోజనముల దూరమున శుక్రమండలముండును. శుక్రుఁడు సూర్యసన్నిభంబునుఁ బతాకావిరాజితంబును నానావర్ణ విరాజమాన భూసంభవోత్తమాష్ట హయయుతంబునునగు మహారథము నధిష్ఠించి బుధసూర్య సమాన వేగంబునఁ దిరుగుచుండును. బుజావక్రసమములను మూఁడుగతులు గలవాఁడు. సామాన్యముగ లోకహితకారియై వర్తించును. ఈతండు వర్షకారకుఁడు. ఆ జ్యోతిరూపుండై ప్రాణిపిండాండ దేహమందు మూలాధార స్వాధిష్ఠాన మధ్యమున నున్నవాఁడై శుక్లోత్పత్తికిఁ బ్రధానకారకుఁడైయుండును.

—o—

నక్షత్ర మండల కక్ష్య.

శ్రీమద్భాగవతము - పంచమస్కంధము - అధ్యా ౨౨

తత ఉపరిష్టాల్లక్షయోజనతో నక్షత్రాణి మేరుం దక్షిణేనైవ కాలాయన ఈశ్వర యోజితాని సహాభిజితాష్టా వింశతిః॥ ౧౦॥

చంద్రమండలమునకుఁ బైభాగమున లక్షయోజన దూరమున నక్షత్రమండలంబు నొప్పుచుండు. అయ్యది కాలచక్రమున మేరుభూధర దక్షిణభాగంబున నున్నది. అందలి నక్షత్రము లభిజిత్తుతోఁ జేరి యిరువదెనిమిది. ఉత్తరాషాఢా శ్రవణనక్షత్రములసంధిని నయ్యభిజిత్తుకలదు. "అభిజిన్నామ నక్షత్రం ఉపరిష్టాదషాఢానాం అధస్తాచ్ఛ్రోణా"అని శ్రుతిప్రమాణము. ఇరువదేనిమిది నక్షత్రములు తేజోరూపమునఁ బ్రాణికోటి పిండాండ దేహమునందంతట వలయాకారమున వ్యాపించియున్నది.

చంద్ర విషయ విశేషము.

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౨ - పుట. ౭౮

సోమస్య శుక్లపక్షాదౌ భాస్కరే పురతస్థితే। ఆపూర్యతే పురస్యాంతః సతతం దివసక్రమాత్॥ ౫౫॥ దేవైః పీతంక్షయే సోమమాప్యాయయంతి నిత్యదా।

ఏతంపంచ దశాహాంతు రశ్మినేకేన భాస్కరః॥ ౫౮ ॥ ఆపూరయఞ్ సుషుమ్నేన భాగం భాగమహః క్రమాత్। సుషుమ్నాప్యాయమానస్య శుక్లావర్ధంతి వైకలాః ౫౭ ॥ తస్మాత్ద్రసంతివై కృష్ణేశుక్ల ఆప్యాయయంతిచ। ఇత్యేవం సూర్యవీర్యేణ చంద్రస్యాప్యాయితాతనుః॥ ౫౮ ॥ పౌర్ణమాస్యాం సదృశ్యేత శుక్లః సంపూర్ణమండలః। ఏవమాప్యాయితః సోమః శుక్లపక్షే దినక్రమాత్॥ ౫౯ ॥ తతోద్వితీయ ప్రభృతి బహుళస్యచతుర్దశీ। అపాంసార మయస్యేందో రసమాత్రాత్మకస్యచ॥ పిబంత్యంబుమయందేవా మధుసౌమ్యం సుధామయం॥ ౬౦ ॥ సంభృతంచార్ధమాసేన అమృతం సూర్యతేజసా। భక్షార్థమమృతం సౌమ్యం పౌర్ణమాస్యముపాసతే॥ ౬౧ ॥ ఏకరాత్రిం సురైః సర్వైః పితృభిశ్చ మహర్షిభిః। సోమస్యకృష్ణ పక్షాదౌ భాస్కరస్యాభిముఖస్యచ॥ ౬౨ ॥ ప్రక్షీయతే పురస్యాంతః పీయమానాః కలాః క్రమాత్। క్షీయంతే తస్మాత్ కృష్ణేయాః శుక్లే హ్యాప్యాయ యంతితాః॥ ౬౩ ॥ ఏవందిన క్రమాతీతే విబుధాస్తు నిశాకరం। పీత్వాऽర్ధమాసం గచ్ఛంతి అమావాస్యాం సురోత్తమాః॥ పితరశ్చోపతిష్ఠంతి అమావాస్యాం నిశాకరం॥ ౬౪ ॥

—♦ చంద్ర విషయము. ♦—

చంద్రుఁడు పశ్చిమదిశయందుత్పత్తియగుచుండును. లీనము, తూర్పుదిశయందగును. శుద్ధవిదియ ఘడియలలో సాయంకాలమందు సూర్యుఁడస్తమించగానే చంద్రుఁడు బాలరూపముతోఁ బశ్చిమదిశయందగపడును. ఇదేచంద్రోత్పత్తి. అమావాస్యయందు తూర్పుదిశఁ జంద్రశేషకాళాంశము సూర్యునిలోఁ జేరియుండుటచేత నీదిశలో అస్తమయమని చెప్పవచ్చును. ఈ రెంటికి అంతరాయము పదునాలుగురోజులు. చంద్రగతి చారముతో బ్రతిరోజు రెండుఘడియల ప్రకారము క్రమముగ దగ్గుచురాఁగా పదునాలుగురోజులకు సూర్యుడున్న తూర్పుదిశకుఁ గృష్ణపక్షములో అమావాశ్యనాటికి చంద్రుఁడు సూర్యునిఁజేరును ఇటులనేశుక్లపక్షమందుఁ బ్రతిదినము రెండుఘడియల ప్రకారము చంద్రగమనగతి తగ్గుచుండుటచేత శుద్ధపౌర్ణమినాటికి బూర్ణకళాస్వరూపుఁడై రాత్రిప్రారంభ సమయమునకుఁదూర్పుదిక్కునఁబూర్ణచంద్రబింబము మనకుఁ గానవచ్చును. ఈప్రకారము చంద్రుఁడొక్కమాసమునకు సూర్యునిచుట్టు తిరిగివచ్చుటచేతఁ జాంద్రమానముతో నొక్కమాసము, ఇట్టిపండ్రెండుమాసము లొక సంవత్సరము. పితృలోకమువారికి శుక్లపక్ష కృష్ణపక్ష మొకదినముగనగుచు నీలాగున పండ్రెండు మనచాంద్రమాసములు

చేరి వారలకొకమాస సంజ్ఞగనగును. ఇదేపితరులు దేవత్వమనుబొంది దేవలోక మానుజేసిన శింశుమారసూర్యవిగతితో మనసంవత్సరము వారలకొకదినమగును. మనము పితృకర్మలందు ప్రేతత్వవిముక్తివఱకు చంద్రసంజ్ఞగా చంద్రమాసములను మాసికాదులుగాఁజేయుదుము. ఈసంజ్ఞతో సంవత్సరానంతరము విలోకముతో దేవత్వముతో స్వర్గలోక కాలమాన ప్రకారము మనసంవత్సరము వారలకొకదినముగా నగుచుండును. మనసంవత్సర శ్రాద్ధములు దేవత్వముఁజెందిన పితరులకు దినసంజ్ఞగా నగుచుండును.

చంద్రుఁడు శుద్ధపాడ్యమినుండి పౌర్ణమివఱకు దినదినప్రవర్ధమానము చెందుచుండును. ఇందుకుఁగారణము సూర్యునియందుఁగల సుషుమ్నానాడియే.

—♦ చంద్రకళలపానవిశేషవిధానము. ♦—

కృష్ణపక్ష పాడ్యమినుండి చంద్రికళలను ద్యులోకమందలి వారు సర్వులు వారిభాగాంశములుగ నిక్రిందినిర్ణయ తిథులందు వరుసప్రకారము పానము చేయుదురు. ఇది వారలకుఁ దశఘటికాలములో అయిదుఘడియలకాలముగనుండును. చంద్రుని మాసము దేవతలకొకదినములో రెండవభాగము. (అయిదుఘడియలకాలమగును) ఇట్టివి చంద్రుడెండుమాసములు పానముజేసినవి దేవతలకొక దినపానముగ నగుచుండును. ఈ అమృతపానముచేతనే దేవతలకు నితరకల్పితాహారాదులనావశ్యకరములాయెను. మనలోకాదులలోవలె నిరంతరము ప్రయత్నములతోఁ గల్పించబడి తయారుచేయవలసినంత అవసరములు లేదు. మనకువలె వారికిఁ బరిపక్వాదులు కల్పితములుకాని మనయాహార మోషధీకల్పితముగుట నమృతముకాజాలదు. వారలయాహారము సూర్యకృతమగుట నమృతమనబడును. దానిఁద్రావి వారమర్త్యులైరి. అన్నాదులచేత మృతస్వరూపులమై మనము మర్త్యులమైతిమి. ఏలోకములో నుండుటమేలో నిప్పుడైనను దెలిసి ఆశ్రయింపవలెను లోకములే లేవని ఉదాసీనముతోనున్న నేమియు ఫలములేదు. ఇటులనే సర్వవిషయాదులందున తారతమ్యము లనంతములుగనుండును. చంద్రికళల వృద్ధితో శుక్లపక్షమనియు క్షీణతతోఁ గృష్ణపక్షమనియు మనవ్యావహారికము.

చంద్రసూర్యుల అంతరాయకాలమే తిథిసంజ్ఞలు. నక్షత్రములు. ఏమానముతోనైనను తుదకు సంవత్సర సంజ్ఞతో ముగిసి మరల ప్రారంభమగును. మనుష్యమానము మొదలు బ్రహ్మమానపర్యంతము సర్వులకు ఆయుఃపరిమితి శతసంవత్సర

(౫) చంద్రకళల చిత్రపటవివరము.

ఈచిత్రపటమునుగురించి అనేక విశేషాంశముల నాలోచించి తెలుసుకొనఁ దగినదియున్నది. ఇందులో మధ్యలోఁగల సూర్యుని సమయసందర్భానుసారముదయాస్తమయదిశల భేదములతోను, బూర్వార్ధోత్తరార్ధగోళములతోను, జంద్రకళలను నుదయాస్తమయ దిశలననుసరించియు నన్వయించవలెను. మనకు సాయంకాలమునఁ బశ్చిమదశలో సూర్యునకుఁ దూర్పునఁ జంద్రోదయమును మనకుఁదూర్పున నుషఃకాలమున సూర్యునకుఁ బశ్చిమములోఁ జంద్రోదయాస్తమయములును గలుగునట్లును (అమావాస్యయందు) సర్వవిషయములందు సూర్యుఁడుభయమధ్యలో నుండునట్లును గ్రహించవలెను. ఈచంద్రుఁడు మనకు నిత్యముగపడు భౌతికజలభూతమగు నిత్యషంచదశ కలాత్మక చంద్రుఁడనియు, సూర్యునికధోభాగమున నున్నచంద్రుని ప్రతిబింబరూపుఁడనియు గ్రహించవలెను మరొకవిధముతో సూర్యాంతరోపరి షోడశీకల సోమముగను, ధ్రువకళతోఁ బరాపరమువరకు నాత్మశాంత శుద్ధసత్త్వ సప్తదశీకళగను దనుపరి నాత్మస్వరూపముగను నన్వయించి యుపాసించవలెను. ధ్రువమును ధ్రువాంశమును గనిపెట్టువారలకే సులభగోచరముకాదు. కేవల ప్రత్యక్ష ప్రతిబింబమునఁ బ్రకృతిలోఁజూచినవన్నియుఁ గల్పితములై యనంత భ్రమలకును, భిన్నములకును గారణమగును. మూలము దెలసినచో విపరీత సంశయముల కాస్పదముండదు. ఆత్మస్వరూప నిశ్చయజ్ఞానముతో సత్యధ్రువము దోచునంతవరకు నీప్రకృతిధ్రువమే ప్రత్యక్షప్రమాణముగఁదోచి బాధించు చుండుటచేతఁ దదుపరిలోఁగల సత్యధ్రువవిషయము బోధకాఁజాలదు. అందుచేత సందేహములు విడవాడవు. సిద్ధాంతము దొరకదు. చుట్టునుగల చంద్రకళల కేంద్రభాగములో భూమిగోళాకారముగనున్నది ఈ భూమిచుట్టును జంద్రకళలు జలభూత భ్రమణతోఁ దిరుగుచుండును. ఈ రెంటికిని భ్రమణాలున్నవి. భూమికెదురుగ లోపలిభాగములోని చంద్రకళలు రాత్రి మనకగపడును. అవలవైపుననున్న చంద్రకళలు పగలుకనఁబడును. అవియే శుక్లకృష్ణపక్షతిథుల సంజ్ఞలు. శ్రీవిద్యలోని యాకళల నామములును, వాటికిసరిగ రాత్రికళలను, బగటికళలను వ్రాయఁబడినవి. భూమికిఁగల యుదయాస్తమయముల సంధ్యలు, మధ్యాహ్నవేళయందు భూమికిసూటిగాఁ గల సవితృసంబంధ సావిత్రీకళయుఁ జూపఁబడినవి. దీనినే మన కుపనయనకాలమునందు శ్రీగాయత్రిగా ముఖ్యోపాసనగాఁ బ్రాణాదితో బ్రహ్మోపాసనగా నుపదేశించి యుపాసింపఁజేసిరి. ఈచిత్రపటమును సావకాశముతో సవిస్తరముగఁ జూచినచో ననేకవిషయములు తెలియగలవు. ఉత్తరాయణమందు సూర్యుఁడుపరి శింశుమార వలయార్ధభాగములో నుండుటచేతఁ జంద్రుఁడు కృష్ణపక్షమం దుత్తరాయణ

దిశలో సూర్యుని సమీపించుచు నమావాస్యయందు సూర్యునిజేరును. శుక్లపక్ష మందుఁ జంద్రుఁడు శింశుమార దక్షిణార్ధ వలయములో సంచరించుచుండును. ఇటు లనే దిశలభేదములతో దక్షిణాయనమందుఁ జంద్రుఁ డుభయభేదములతోఁ ద్వైవిధ్య మునకు వ్యతిరేకమునఁ దిరుగుచుండునని తెలియవలెను. ఇందులోని పెద్దయంకెలు చంద్రకళల సమీపములో నున్నవాటిని శుక్ల కృష్ణపక్ష తిథులుగఁ తెలియవలెను. చంద్రకళలు సూర్యునికి వెనుకపార్శ్వములోఁ గృష్ణపక్షమందు సూర్యుని సమీపిం చుకొలఁది కళాహీనమగుచుండును. ఈకళలు శుక్లపక్షమందు సూర్యుని ముందు పార్శ్వములో పౌర్ణమాసివరకు దినదిన ప్రవర్ధమానమగుచుండును. పౌర్ణమాసి రోజునకు సూర్యునకు సూటిగాఁ (నెదురుగా) ప్రతిబింబము సంపూర్ణమైనవాఁడగు చుండును. ఇది సూర్యుని మధ్యలోగల యుపరిషోడశీ సోమకళ. దీనిని శుద్ధ సాత్త్వి కాంశ శాంతాత్మకళగా నెఱుఁగవలయును. ఈకళయాత్మనుండి యధోముఖముతోఁ గ్రమముగావచ్చి సూర్యునిలోఁజేరి నిలిచినది. అందుచేతనే 'మనకుపనయనములో బ్రహ్మస్వరూపిణిగాఁ బరాపర ప్రకృతియగు సావిత్రిస్వరూపిణిగా నుపదేశించిరి. ఈకళ భూతాదులలో భూతాంశ గుణాదుల ప్రకాశమునకనుసరించిన తేజస్సుతోను, జీవరాసులలో మనస్సగు నుభయపక్షముగా సంకల్పవికల్పాత్మకముగనున్నది. ఈ బ్రహ్మాండమునకే పరిభ్రమణయుండుటచేత నందులోని వాటికఁతటికిని గూడ భ్రమణ సహజముగా నుండియేతీరును. బ్రహ్మాండాంతరములో నున్నవాటికుభయ భ్రమణాలుగూడనుండును. మనమున్న పృథివి యంత్యభూతమగుటచేతఁ గడపటి భ్రమణతోనున్నది. మనకుపరిలోఁగల నితరభూతాదులన్నింటికిని భ్రమణాలున్నం దుచేత సిద్ధాంతముజేసి జెప్పుటకష్టము. కాబట్టి మనసిద్ధాంతము నన్నియు భ్రమ లోని సిద్ధాంతములేయగును వేదము భగవద్వాక్యముగాన వేదసిద్ధాంతమే ప్రమా ణము. తదితరసిద్ధాంతములకు సర్వదా మార్పులుతప్పవు. మనకుపరిలోఁగల జల భూతమునకు భ్రమణయుండుటచేత నిత్యచంద్రకళలు వృద్ధిక్షయాత్మకముతోఁ బ్రతి బింబితమై తదుపరి తేజోభూతరాశియగు సూర్యునికిని మనకును మధ్యలో వెనుక ముందుగాఁగల యుభయపక్ష చంద్రకళల కవకాశ కారణములుగలిగెను. ప్రతిభూ తమునందు నాత్మచైతన్య తేజస్సు గుణత్రయామలతోఁ దప్పక కాలకర్మక్రియాదుల కై యున్నదని నిశ్చయించి తెలియవలెను. ఈచంద్రకళల చలనము సూర్యస్వపరి భ్రమణ జలభూతభ్రమణ పృథివీభూతభ్రమణ భూతాదులభ్రమణ, దిశలభేదములు నొకదానికొకటి కారణములై యాత్మనుండి బింబప్రతిబింబ న్యాయానుసారమగు చున్నవని తెలియవలెను. మనకుఁబండ్రెండుమాసములు, రెండయనములు, రెండు

పక్షములు ఆరోహణావరోహణ మార్గములు, నూర్ధ్వమధ్యాధోభాగస్థానములు మున్నగాఁగల భేదము లనేకములున్నవి. ఈ త్రిభువనములకు సూర్యుఁడే మూలాధారభూతుఁడు. సూర్యుననుసరించియే సర్వమున్నది. అందుచేతఁ జంద్రుఁడు, మాసభేదములతో నయనభేదములతో శింశుమారగతి భేదములతోఁ బక్షభేదములతో నారోహణావరోహణ మార్గములతో నూర్ధ్వమధ్యాధోభాగములతో మార్పులుగా మన కుపరిలో మనచుట్టు నిత్యము మాసాధిపతియై దిరుగుచున్నాఁడు. ఈకళయే లేనిచో మనము జీవింపఁజాలము.

ఇందు వెంటగల మరొక చిత్రపటమున (బంచభూతముల పరస్పర సూత్రాకర్షణ సంబంధములు, భూతాదుల కక్ష్యలు, చంద్రకక్ష్యలు కలవు. చూచి గ్రహింపవచ్చును. ఆపోభూత (చంద్ర)మండలము తేజోభూతము (సూర్యుని) చుట్టును దిరుగుట కొకమాసము మన మానముతో నగును. ఆపోభూతలోకమున కిదొక దినసంజ్ఞ. దీనినే మనము శుక్లకృష్ణపక్షములందుము. ఈ భూతలోకవాసుల కీయుభయపక్షములు రాత్రింబగళ్ళగును. మనదినము వారికి రెండుఘటియలగును. మనమున్న పృథివీభూతము శుక్లపక్షమంతయు సూర్యునకు తూర్పుపార్శ్వములో (మనకు పశ్చిమములో) దినదినాభివృద్ధి గాగల చంద్రకళలు పెరుగుచు సూర్యునికి దూరమగు మనకు రాత్రులందగపడుచుండును. మరల కృష్ణపక్షమందీకళలు సూర్యునకు వెనుక ఉత్తర (పశ్చిమ)దిశగా (మనకు తూర్పున) దినదినము హీనకళలతో నాపోభూతముతో సూర్యునిఁజుట్టు తుదకమావాస్యయందు మనకుఁ దూర్పున సూర్యోదయమునకుముందే సూర్యునితో సమీపించిచేరును. ఇందుకు గారణమాపోభూత భ్రమణమే. ఇందులోఁ బ్రతిబింబితమే చంద్రుఁడు. ఈ శుక్ల కృష్ణపక్షము లాపోభూతము. ఇది సూర్యుని సమీపించుటలోఁ గ్రమముగాఁ గృష్ణపక్షముగను, మరల సూర్యునినుండి దూరమగుటలో శుక్లపక్షములుగనునగును. తేజోభూతాధిపతి సూర్యుఁడుగను ఆపోభూతాధిపతి చంద్రుఁడుగను దెలియవలెను. ఈ ఉభయ మధ్యలోనున్నదే మనపృథివీభూతము (అగ్ని) ఈకారణములచేతనే చంద్రకళలకు వృద్ధిక్షయాదులగుచుండును.

సృష్టియనఁగఁ గ్రమముగ బింబప్రతిబింబన్యాయము. ఆత్మనుండి ప్రతిభూతావరణమందును వాయూభూతగుణానుసార స్వరూపతత్త్వముతో నాత్మచైతన్యప్రకాశకళ లాస్వరూపమునకు నామగుణములతో నేర్పడి యాయాకార్యప్రకాశఫలానుభవగతి నడచుచుండును. ఇది యాదిభూతమగు నాకాశములో బ్రహ్మస్వరూపముగను, వాయూభూతములో ధ్రువస్వరూప మేరువుగను. తేజోభూతములో

నాదిత్యుఁడుగను, జలభూతములోఁ జంద్రుఁడుగను, బృథివీభూతములో నగ్నిగను నాయాభూతాధి దైవతములై ప్రకాశించి సృష్టిస్థితిలయాదులకుఁ గారణభూతములై యుండును. ఈ భేదములకొకయుదాహరణము. క్షీరముష్ణగుణముకలది. దధి శీతగుణముకలది. క్షీరమునుండియే దధియుత్పన్నమైనది. భూతగుణావరణ భేదములో నొకటి యగ్నితత్త్వము, మరొకటి జలతత్త్వమునాయెను. ఈ లాగుననే యన్నియు నాద్యంతములందేకాంశమే తత్త్వముతోనగును. మధ్యలోనే భేదములుండును. ఇది ప్రకృతి సహజగుణము. ఊహించినంత ముందుకుబోవుచు నేయుండునుగాని అంతము సిద్ధాంతముగానేరదు. ఇందుకు భ్రమణయేకారణము అందుచేతనే శ్రీమదాదిశంకరులు పర్యాయపదముల జగత్తునుభ్రాంతితో మిథ్యయని చెప్పిరి. ఏమియును లేనిదానిలో నేమియును లేనిదెట్లనేకములకుఁ గారణమాయెనని మూలమునుదెలిసి యాలోచించిన ధీరులు మిథ్యయనక మరేమందురు? వీటినే కారణకార్యములందురు. రెండవదానితోనే భిన్నముగాఁ జూపుగలిగెను. సంపూర్ణములో నేచూపునులేదు. చూపేరెండవది. అందుచేతనే తత్త్వవేత్తలు చూపుచూపులో గలియవలెనందురు. ఇదేమనోలీనము. చూపే ప్రమాదము. చూపుతోనే ప్రత్యేకము, భిన్నము, ననంతము, అభిమానవ్యామోహాదులు, భ్రాంతులు, సృష్టిస్థితిలయాదులు నగుచుండును. ఇందుకు మనసుష్టియే యుదాహరణము. మనచూపుకడపటిది. మనకు బాహ్యములో సర్వమ్మున్నట్లగపడి భ్రమింపఁజేయుచు. తదుపరి వ్యామోహాతిశయముతో సర్వానా బాహ్యమునే యభిమానింపజేయుచున్నది. ఈ పొరబాటంతరములోని చూపును దెలియునంతవరకును బోఁజాలదు. ఈ పొరబాటునుదెలిసి తన్నుదనలోఁదా నేచూచుట తెలిసినచో నిప్రమాదముదొలఁగును. చూచి చూపేలేకజేసుకొన్నచో స్వస్వరూపమేనిలుచును. ఈ చూపునే యనేకవిధములుగ జెప్పిరి. ఇది కార్యభేదములతో ననేకములైనది. సర్వప్రమాదములకుఁ జూపె కారణము. చూపుతోనే సర్వావర్ణనములు, గుణాదులు, ద్వంద్వములు, ననంతబిన్నములు, భ్రమణలుగలిగెను. ఆదిలోని మూపిటుల వచ్చెనో మరల నటులనే వెనుకకుమరలి తుదకేమియు లేకపోవుటే యాత్మస్వస్వరూపము. ఇదితెలిసినచో నన్నియును మిథ్యలగును. తెలియుట బహుదుర్లభము. చూపు సకలకల్పితములకుఁగారణము. చూపే యిహపరసాధనము. చూపేరూపము. రూపమేయాదిత్యుఁడు. చూపేమనస్సు. మనస్సేచంద్రుఁడు. ఒకటితేజోనేత్రము మరొకటి మనోనేత్రము. విచారమంతయు మానవానాము, వేదగమ్యము, మరికొన్నివిషయములను జంద్రవిశేష విషయమందుఁ జూడవచ్చును.

—♦ చంద్రకళల - విమర్శనము - విశేషము. ♦—

చంద్రకళలను విమర్శింప దలంచినచో ననేకవిధములుగ విమర్శింపవచ్చును. అది మనస్సునకును దృష్టికిని సమాధానముగ జేయుండి 'వారివారి యోగ్యతకొలది వారికి సత్యముగనే తోచుచుండును. అన్నియుందమతమమార్గములకును సరిపోవు నట్లే తోచుచుండును. అందుచేత ననేకవిధములుగ విమర్శింపవలసివచ్చెను. తుదకు సత్యమును ధ్రువమును దెలిసినవారలకు వేదమార్గమే ప్రమాణమగును. మిగత మార్గములన్నియు తాత్కాలికములే. ఇపుడు మరొకవిధముగ విమర్శించుచున్నాను. గమనించవలెను

పృథివీభూత భ్రమణనుబట్టి చంద్రకళల నొకవిధముగం బశ్చిమాదిగను మరొకవిధముగ సూర్యోదయ దిశనుబట్టియు నుండును. భూమికి దినమునకొక భ్రమణయు చంద్రలోకమగు జలభూతమునకల మనమాసమునకొక భ్రమణయుం గలుగును. శింశుమారములో సూర్యగతితో మనసంవత్సర మొకదినముగను మన భూభ్రమణగతి ప్రారంభము సాయమాదిగ నేయున్నది. ముందు రాత్రియు మరల బగలును నగుచున్నవి. ఇది తమోలోకము. జలపృథివీభూతములు తమోగుణ ప్రధానములు. శింశుమారము (స్వర్గము) తేజోలోకగుణ ప్రధానమైనది. మహర్లోకాదుత్తర త్రిలోకములగు జన. తపస్సత్యలోకాదులు వాయుభూతలోకాదులగును. ఉభయమధ్యకేంద్రమే మహర్లోకము. ఉపనిషత్తులోం బృథివీ విషయమును జెప్పు నపుడు శిక్షావల్లి ప్రథమానువాకమున "అగ్నిః పూర్వరూపమ్ ఆదిత్య ఉత్తరరూపమ్, ఆదిత్యఉత్తరరూపమ్, ఆపః సంధిః వైద్యుతస్సంధానమ్" అని యున్నది. మనకు అగ్న్యధిదేవతాకము ప్రధానముగను ప్రారంభముగను నున్నది. అగ్నితమోలోకమునకే. అగ్నినిని వరుణికిని సన్నిహిత సంబంధముకలదు. మనసృష్టిక్రియా కర్మాదుల సాయమాదిగనే ప్రారంభము. శ్రీవేదమాత గాయత్రీ సంధ్యావందనము గూడ సాయమాదిగనే ప్రారంభము. ఔపాసనాదులు సర్వకర్మలు క్రియలు సాయమాదిగ నేయున్నవి. అందుచేత నుపనిషత్తులు "అగ్నిః పూర్వరూప"మని జెప్పినవి దీనినింబట్టి సాయమాదిగనే పర్వారంభమున వచ్చును. "ఆదిత్యఉత్తరమ్" అని చెప్పి నందుచేత పగలు రెండవదిగా నున్నదనుట స్పష్టము. సాయంకాలమునకు మన భూమి వరుణదిశను జేరును. వరుణుండు మనకును సూర్యునకును మధ్యలో మన కుపరిగ్రహముగ నున్నాండు. కాబట్టి సాయంకాలమునకే చంద్రకళ మనకు ప్రారంభముగనున్నది. ఈ కళలు దినదినాభివృద్ధిం మనకాలమానములో రెండేష్టమునియు లధికముగాం జంద్రకళ కాంతులు పెరుగును. మనకును శుక్లపక్షమందు దివ


దినము రెండుఘడియలకాలముచొప్పున కళలప్రకాశమునకు గాలమునకుఁ బెరుగు
దలయున్నది. ఈ రెండుఘడియలకుఁ గారణము జలభూత భ్రమణగతి. మన
కాలమానముతో రెండుఘడియల కాలముచొప్పున గతితో మన మాస మాలోక
మున నొకరాత్రియు బగలునగును. ఈతెరఁగుతో మరల కృష్ణపక్షమందుఁగూడ
కళలహీనమానములుగూడ సరిపోవుచున్నవి. మన భూభ్రమణగమనవేగముతోఁ
బ్రథమ దివసమున రెండుఘడియలుగను మరల క్రమముగా జలభూత గమనముతో
ముందుకు వచ్చుటతో వెనుకటిరెండుఘడియలు మరునటిరెండుఘడియలుచేరి రెండవ
తిథియందు నాలుగుఘడియలకాలమధికమగును. ఈలాగునఁ బున్నమవరకును ముప్ప
దిఘడియలుగను మరల నిదేవిధముగనే జలభూతభ్రమణ సూర్యునికిముందు వెళ్ళు
టచేతఁ జంద్రికళలు దూరమగుచుఁ గృష్ణపక్షముగ దినదినము కళలు దూరకాలవ్య
వధులతో సూర్యునకుత్తరదిశ చేరుటచే మనకుఁగళలు క్రమక్రమముగఁ దగ్గుచూ
కృష్ణపక్షమగును. జలభూతము రోజునకు రెండుఘడియలచొప్పున గతితో మనకు
ముందుగాఁ బోవుచుండును. మరల జలభూతకాలమాన దినాంతములో మనకుసమీ
పించుటచేత నెదురుగా శుక్లవిదియకళ మనకు బశ్చిమములోఁ గనిపించును. కృష్ణ
పక్షకళలు మనకుఁ దూర్పుననుండి యుత్తరదిశకు దూరముగను, మరల సూర్యునికి
వెనుకభాగమందు సమీపించి మరలమనదృష్టితో భూభ్రమణతో మనకుఁ దూర్పు
దిశ నమావాస్యయందీ చంద్రికళ సూర్యునిఁజేరును. ఉభయదిశలకు ముఖ్యకార
ణము మన భూభ్రమణ, జలభూతభ్రమణ. సూర్యునికి ముందువెనుకలుగఁ బ్రాక్ప
శ్చిమములం దుదయాస్తమయముగా శుక్లకృష్ణ పక్షభేదములతో వృద్ధిక్షయాత్మకము
తో జంద్రికళలు దినమునకు రెండేసిఘడియల సంఖ్యతోఁ గ్రమముగాఁ జరుగుచు
న్నది. లేకున్న వేరుమార్గమే లేదు. ఇదిగూడముఖ్యమార్గమని వివరించితిని. వేదశాస్త్ర
ప్రమాణాదరాభిమాన సంపన్నులీరహస్యములు తప్పకదెలుసుకొన సమర్థులు.
తదితరులు ప్రకృతి ప్రమాణ ప్రత్యక్షముతో భ్రమణ గతిద్వయముతో సత్యమును
దెలియరు. సేతుల వచో

పూర్వపశ్చిమ భ్రమణలతోఁ గలిగినదే పైభేదము వేరు గాదు. పశ్చిమమే
పూర్వము, పూర్వమేపశ్చిమము. ఎప్పటికిని ఆద్యంతము లేకము లేను. భ్రమణ
లేనిచోఁ బూర్వములేదు. పశ్చిమములేదు. పూర్వపశ్చిమములు రెండును నేక
ములే. "సవితా పశ్చాత్తాత్సవితాపురస్తాత్స వితోత్తరాత్స వితాధరాత్తాత్సవితానో
రాసతామ్ అనివేదము. అందుచేత సత్యములేదు. సిద్ధాంతములేదు. జగత్సత్య
మని యెంతవరకుఁజెప్పిరో నిదియునంతవరకే. జగన్మిథ్యమని యెప్పుడుచెప్పిరో

యప్రపన్నియు మిథ్యలేను. మూలస్వరూపజ్ఞానము గలుగునంతవర కేమియును నిశ్చయింపఁజాలము. నిశ్చయించినను అనుమానముతీరదు. అందుకే వేదములు పూర్వమే స్వయముద్భవమై సత్యమును ఘోషించినవి. మిగతవన్నియును మధ్యలోఁ గాలముచేత అంతరాంతరములుగా ముందెంతవరకు ఉత్పన్నములగునో తెలియఁజాలరు. వేదముసత్యము. ఋతువులకుఁ జంద్రుఁడే కారణుఁడు. ఇందుకు చిత్తిపన్నమునం దెనిమిదవ అనువాకములో "సువర్ణం గోశగ్ం రజసావరీవృతం, దేవానాం వసుధానీం విరాజం, అమృతస్యపూర్ణా తాముకలాం విచక్షతే, పాదగ్ం షడ్ఢోతుర్నలానివిత్సే॥ ౮ ॥" అని ప్రమాణముకందు.

ఈబ్రహ్మాండాంతరములో షడ్ఢోతృరూపముతో సూర్యుఁడు నగ్ని హోతృఁడు మొదలగు సర్వదేవతలందుఁ బూర్ణానందామృత స్వరూపముండును. అందుచేతనే యాత్మాంశ కళారూపుడుగా మధ్యలో చంద్రుడు మనస్సుగా సందర్భానుసారముగఁ బ్రకాశించుచు షడ్ఢోరూప మంత్రదేవతగానున్నాఁడు "యేనర్తవః పంచధోతక్లృప్తాః ఉతవాషడ్ధామవసోతక్లృప్తాః తగ్ం షడ్ఢోతారమృతుభిః కల్పమానం, ఋతస్యపదే కవయోనిపాంతి॥ ౮ ॥" అని శ్రుతి కాలకర్మల నిమిత్తముగా షడ్ఢోతృ దేవతారూప స్వరూపము చంద్రుఁడు. పంచహోతృ దేవతారూప స్వరూపము చంద్రుఁడు చంద్రమండలమును దలంచి యాత్మగాభావించినవారికి మనస్సే తుదకాత్మగా స్వస్వరూపము గానగును. షడ్ఢోతృ పక్షనుని కొందరందురు. పంచహోతృపక్షమనియు కొందరియభిప్రాయము. ఎటులైనను నొక్కటే. హేమంత శిశిరఋతువులనొక్కటేయని కొందరిమతము.

"ఆతః ప్రవిష్టం కర్తారమేతం, అంతశ్చంద్రమసి మనసా చరన్తం, సహైవ సన్తం నవిజానన్తి దేవాః, ఇంద్రస్యాత్మానగ్ం శతధాచరన్తం॥ ౧ ॥ ఇంద్రో రాజా జగతోయ ఈశే॥ చంద్రుఁడనగా సమస్తజీవరాస్యంతర్యామి స్వరూపుడు, మనస్సు. దీనిఁ దెలియుటే యాత్మస్వరూప వేదవిజ్ఞానము. ఇది భూతాదులకును బంచభూతాత్మలకును సమన్వయము. చంద్రుఁడు సర్వజీవరాసులందునుగల సంకల్పమాత్రస్వరూపుఁడే పరమాత్మయే, దీనినే జ్ఞానస్వరూపముతోఁ దెలిసిన ధన్యుఁడగును. అజ్ఞానముతో దేవేంద్రుడైనను బొత్తిగాఁ దెలియఁజాలము. వేదవిజ్ఞానముతో సర్వములభించును.



6. పంచభూతముల పరస్పరసంబంధ వివరములు,

(6) పంచభూతముల పరస్పర సంబంధ వివరములు.

1 ఆకాశములో నుపరిభాగమాత్మ. క్రిందిభాగమాకాశము, 2 వాయుభూతము, 3 తేజోభూతము, 4 జలభూతము, 5 పృథివీభూతము. ఇవి క్రిందినుండి యొకదానికంటె మరొకటి దశాంశాధిక్యములో నున్నదని గ్రహించవలెను. రెండు భూతముల సంధిస్థానమే ధ్రువపదసూత్రసంబంధము. ప్రతిభూతమునకును మిగత భూతములతో సంబంధాకర్షణ లున్నందుచేతనే ఒకదానిచేనొకటి యాకర్షింపఁబడి సృష్టి స్థితిలయాదులతోను, గాలకర్మలతోను బరిభ్రమణలుగలిగి ప్రవృత్తికిని బ్రళయమునకును, లీనమునకును మార్గములైయున్నవి. దీననుసరించి రాత్రియుఁ బగలుచుగూడఁ గలుగుచున్నవి. ఒకభూతార్థభాగ ముపరిభూతార్థభాగదిశలోఁ జేరినపుడు రాత్రికాలముగను, ప్రత్యేకించి తదుపరి తేజోభూతదిశను బొందినపుడు పగలుగను దెలియవలెను. ఈ పంచభూతములే సప్తవ్యాహృతులకుఁగూడ నన్వయము. ఉపరిభూతముతోఁ క్రిందిభూతముల వాయుస్తేజస్సూత్రాకర్షణమే మేరువు. ఈభూతములమధ్యములందుఁగల ఆత్మతేజః ప్రకాశమే యాకాశాదిగ బ్రహ్మ ధ్రువ, సూర్య చంద్రాగ్నులుగ మూర్తీభవించి బింబప్రతిబింబ న్యాయముతోఁ జైతన్యవంతముగ సృష్టి, స్థితిలయాదులతోఁ బ్రకాశించుచున్నారు. మిగత విషయాములనుగూడఁ జైచిత్రపటములోఁ జూడవచ్చును.

సృష్టిస్థితిలయ పంచభూతాదుల విమర్శ:

సృష్టిపిమ్మట లయముండవలెను. అందుచేతఁ బంచభూతములు రెండువరుసలుగా ననులోమ విలోమములతో నుండియే తీరవలెను. ఆకాశాది భూతక్రమముతో సృష్టియు, మరలఁ బృథివ్యాదిగా నాకాశాంతముతోఁ బ్రళయము. నొకదానికొకటి వెంటనంటియుండవలెను. ఆత్మస్వప్రకాశచైతన్యరూప తేజోగ్ని క్రమముగా అన్నిటియందంతర్వ్యాప్తమైయుండి ప్రకాశించుచున్నంతవరకు నీపంచభూతము లతిక్రమించక విరాడ్బ్రహ్మాండములోను జీవదేహములోను "భీషాస్మాద్వాతః పవతే- భీషోదేతిసూర్యః- భీషాస్మాదగ్నిశ్చేంద్రశ్చ మృత్యుర్ధావతి పంచమ ఇతి"అను ఉపనిషత్ప్రమాణానుసారము నడచుచుండును. దీనికంత్యకాలము గలిగినపుడు మొదట నీశ్వరచైతాగ్ని యూర్ధ్వముఖముఁ కాగానే పైయుపనిషద్వాక్యమునకు విరుద్ధముగా నతిక్రమించి జలభూతాభివృద్ధితోఁ బృథివియతమగను తేజోభూతాగ్న్యభివృద్ధితోఁ దేజోభూతాంతమై, ఆకాశభూతాభివృద్ధితో వాయుభూతాంతమై, తుదకాకాశము నిశ్శబ్ద నిర్వికారమగును. దీనికిమూలకారణమువాయువు. ఆదిలో

సీవాయువభివృద్ధియై సర్వభూతములను దారుమారుజేయును. మొదటిసృష్టిలోఁ నాధారముగ నుండినదైనందుచేత మరల నంతములోఁదాను నిలువకపోవుటచేత మిగతభూతములన్నియు వైపరీత్యమొంది పంచత్వమునొందును. ఈవాయ్వగ్నియే జీవరూపము. ఈరెంటిలోనే యొక్కటి కదలినను రెండును స్థానమువిడుచును. ఈరెంటికిని నవినాభావసంబంధము. సృష్టిలో నుపరిభూతాదు లొకదానికంటె మరొకటి క్రమముగాఁదగ్గుచుఁ గ్రిందిభూత గుణాధిక్యమగుచు స్థూలదేహమగు పృథివివరకువచ్చును. స్థితిలోనన్నియు సమములుగానుండును. అంతములో మరల నుపరిభూతము లాధిక్యతనొంది క్రిందిభూతములను దమలోఁజేర్చుకొనును.

అంతికాలములో మొదట వాతాభివృద్ధితో నుష్ణాభివృద్ధియుఁ (జ్వరము) దర్వాత, శీతాభివృద్ధితోఁ బృథి (స్థూలదేహము) వ్యంతమగును. ఇదేమృత్యువు. వీటినేనాడులననుసరించి మనభిషజ్ఞులు దెలిసి చెప్పుదురు. వీరలు జహద జహల్లక్షణావృత్తిగా నున్నదానిని లేనిదిగను, లేనిదాని నభివృద్ధిగను విపర్యాసభావములతో నీలోకములో వాడుకగాఁ జెప్పుచున్నారు ఈభూతములనే మొదటి సహజస్వభావములుగాఁగల పంచభూతములుగను జెప్పుట లోకములో వాడుకగనున్నది. వీటికనుకరణముగా ఛాందోగ్య తృతీయపాఠక త్రయోదశఖండములో మొదటనే హృత్పుండరీకవిషయము నందీవిధముగనున్నది. "హృదయస్థానమందు నాలుగు సూక్ష్మరంధ్రములున్నవి. వాటియందు నాల్గువిధముల భూతాదుల ననుసరించిన శబ్దోత్పత్తిగలుగుచుండును" వీటిననుసరించి మనహస్తమూలమున నాడులుస్ఫురించుచుండును. వీటినింజట్టి ఆయుర్వేదశాస్త్రజ్ఞులు ఫలములను జెప్పుచుందురు. యాలోపతివైద్యులు స్టెతస్కోపుతో హృదయమునందుఁగల నాలుగువిధముల సూక్ష్మరంధ్రములనుండివచ్చు శబ్దములనుగ్రహించి గుణఫలముల నూహించి చెప్పుదురు. ఇదే, ఉభయ తారతమ్యమార్గభేదములు. తుదకు రెండును నేక మార్గఫలయుతములే యగును.

వీటిననుసరించి యాధ్యాత్మిక యోగమార్గముతో నంతరములో నాదానుభవ సంధానమును నభ్యాసయోగముతో నిరంతర నాదానుసంధానముతోఁ (దుదకు) నాదలీనముతో నాత్మస్వస్వరూపుఁడగును. బాహ్యములో నీనాద మీవిధిగ దేహమునకు దేహాత్మకును, నంతరములో నాత్మస్వరూపమునకు ఉభయమిశ్రిత మార్గమగనున్నది.

ములే. చంద్రశబ్దమీలోకవాచకము ఈచంద్రునికి వృద్ధిక్షయములున్నవి. వీనినే పంచదశకళలుగాఁజెప్పిరి. ఇవేతిథులు. ఈపంచదశకళలకతీతముగా షోడశకళ ధ్రువసంజ్ఞగనున్నది దీనికతీతముగ సప్తదశధ్రువకళ మఱొకటి కేవల శుద్ధముగ ఉపరిలోనున్నది. మనకీచంద్రకళాంశశేషము సూర్యుని సుషుమ్నానాడీద్వారా ఓషధులలోఁజేరి వ్రీహ్యాది రూపములుగ మనలను బోషించుచున్నది. "సోమాధారం జగత్సర్వం"అని యిదివరకే వాయుపురాణ ప్రమాణము లక్షకముల నుదహరించినాము. మన దేహములో సప్తమచరమధాతు రూపము సోమాంశమే. అందుచేతనే ఘృతము సోమాంశము. ఈఘృతము దేవతల యాజ్యాహుతికి ముఖ్యరూపమాయెను. చంద్రుఁడు ప్రతిమాస శుక్లపక్షములలో నుత్పత్తియగుచుండుటచేతనే వేదము "నవోనవో భవతి జాయమానోహ్నాం......... భాగం దేవేభ్యోవిదధాత్యాయన్ ప్రచంద్రమాస్తిరతి దీర్ఘమాయుః"అనియున్నది. మనశిరస్సులో సహస్రారము పైనున్నది సోమసంబంధము. ఉత్తమలోకాదులు సోమసంబంధములే. ఉపనిషత్తు "మహ ఇతి చంద్రమాః చంద్రమసావావ సర్వాణిజ్యోతీగంషి మహీయంతే"అని. సాయంకాలమునుండి సూర్యునికెదురుగ సమీపమునుండి క్రమముగ దూరమగుచున్న చంద్రవృద్ధి కళాంశమే శుక్లపక్షము. పౌర్ణమినుండి సూర్యునికి సమీపముగా రాత్రులందుఁ జేరవచ్చు చంద్రకళాహీనతయే కృష్ణపక్షము. సోమోత్పత్తిలో "దేవతానాం కళాపానం"అను శీర్షికలోఁ బ్రథమాంపిబతే-హ్ని ద్వితీయాం పిబతేఽవిః। విశ్వేదేవాస్తృతీయాంతు చతుర్థీం సలిలాధిపః। పంచమీంతు వషట్కారః షష్ఠీంపిబతివాసవః। సప్తమీమృషయో దివ్యామష్టమీ మజఏకపాత్। నవమీం కృష్ణపక్షస్య యమః ప్రాశ్నాతి వైకళామ్। దశమీం పిబతే వాయుః పిబత్యేకాదశీముమా। ద్వాదశీం పితరస్సర్వేసమం ప్రాశ్నంతిభాగశః। త్రయోదశీం ధనాధ్యక్షః కుబేరః పిబతే కళాం। చతుర్దశీం పశుపతిః బ్రహ్మా పంచదశీం కళాం ప్రజాపతిః। పీతోసమ్యక్కళ ఏకస్యాత్ చంద్రమాః నప్రకాశతే। సిష్టితకళావశేషశ్చంద్రమా నప్రకాశతే। ౧। కళాషోడశికాయాతు హ్యాపః ప్రవిశతేసదా। అమాయాంతు సదాసోమ ఓషధీః ప్రతిపద్యతే। తమోషధీ గతాగావః పిబంత్యంబుగతంచయత్। తత్ క్షీరమమృతం భూత్వామంత్రపూతం ద్విజాతిభిః। హుతమగ్నిషు యజ్ఞేషు పునరాప్యాయతేశశీ। దినేదినే కళావృద్ధిః పౌర్ణమాస్యాంతు పూర్ణతా."

— చంద్రస్థితి. —

"త్రిముహూర్తం వసేదర్కే త్రిముహూర్తం వసేజ్జలే. త్రిముహూర్తం వసేత్పృతౌ।"

—♦ అథ సోమోత్పత్తిః ♦—

కౌతూహల సముత్పన్నా దేవతాఋషిభిస్సదా। సంశయం పరిపృచ్ఛంతి వ్యాసం ధర్మార్థకోవిదు। కథంవా వర్ధతే సోమః క్షీణో వా వర్ధతే కథ-। ఇమం ప్రశ్నం మహాభాగ బ్రూహి సర్వమశేషతః॥ వేదవ్యాస ఉవాచ- శృణ్వంతు దేవతాస్సర్వా యదర్థమిహచాగతాః। తదహం సంప్రవక్ష్యామి సోమస్యగతిముత్తమామ్॥ అగ్నౌ హుతంచ దత్తంచ సర్వం సోమ గతిర్భవేత్। తత సోమ స్సముత్పన్న శ్శీతాంశు ర్హిమలక్షణః। అష్టాశీతి సహస్రాణి విస్తీర్ణం యోజనానితు। ప్రమాణం తత్ప్రవిజ్ఞేయం కళాః పంచదశైవతు। షోడశీతు కలాక్షయ్యా ఇత్యేకే విబుధా బుధాః। తంచ సోమం వప్రదేవాః పర్యాయేణానుపూర్వశః॥

—♦ చంద్రుఁడు వనస్పతియందుండగాఁ జేయఁగూడని కార్యము. ♦—

సోమోత్పత్తిజ్యోతిశ్శాస్త్రయో ర్విరోధ పరిహారః

నన్వత్ర చంద్రకలానాం సూర్యకిరణేష నిర్గమా హేతూపశ్లీయతే। సోమోత్పత్తౌతు వహ్న్యాది దేవతా అతో విరోధ ఇతిచేత్। నాయందోషః అస్మవాది దర్శనా దితయా జ్యోతిశ్శాస్త్రస్య ప్రవర్తనాత్। సోమోత్పత్తౌతు వహ్న్యాది దేవతా తృప్తిస్సర్వదాపి కలాప్రయుక్తా ఏవ ప్రతిపదాది తిథయః। నను సావన దివసేషు సౌర దివసేషుచ తన్నిర్ణయ ముపేక్ష్యచాంద్ర తిథిష్వేవ కుతోనిర్ణయోద్యమ ఇతిచేత్। సందేహ సంభవాదితిబ్రూమః। నఖలుసౌరసావన దివసయో స్సందేహాస్తి యత పరిమాణత్వాత్। తచ్చబ్రహ్మసిద్ధాంతే దర్శితం। సావనం స్యాదహోరాత్ర ముదయా దుదయోరవేః। రవేస్త్రింశత్తురాశ్యాంశ సత్తిథిర్భోగ పిండితమితి ఏకస్మిన్ రాశౌ యావతంకాలం రవిర్వర్తతే తావతః కాలస్యత్రింశో యోయమంశస్స సౌరో దివసః। తిథిశ్చ కలాతత్సంభోగ ఇందోర్యావతా కాలేన నిష్పద్యతే తదేకైకం దినం దినం। నచాత్రసౌరసావన యోరివ చాంద్రదినే సందేహాభావ శ్శంకనీయః। హ్రాస వృద్ధివశేన సందేహసంభవాత్ ” అనికలదు.

తా॥ బహుళపాడ్యమియందు అగ్నియు, విదియనాఁడు రవియు, తదియయందు విశ్వేదేవతలు, చతుర్థియందు వరుణుఁడును, పంచమియందు వషట్కారులును, షష్ఠియందు వాసవులును, సప్తమి దివ్యఋషులును, అష్టమి అజైకపాదులును, నవమి యముండును, దశమి వాయువు, ఏకాదశి ఉమాదేవియును, ద్వాదశి సర్వపితరులును, భాగములపరిహారమును, త్రయోదశి కుబేరుఁడును, చతుర్దశి శివుఁడును, పంచదశిబ్రహ్మయుఁ గాన మొనర్తురు.

—◆ చంద్రకళల పానవిశేషము. ◆—

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౨ - పుట ౭౯

పితరశ్చోపతిష్ఠంతి అమావాస్యాం నిశాకరణం తతః పంచదశే భాగే కించిచ్ఛిష్టే కళాత్మకే। అపరాహ్ణే పితృగణా జఘన్యం పర్యుపాసతే। ౬౫॥ పిబంతి ద్వికళా కాలం శిష్టాతస్యతు యాకళా। నిఃసృతం తదమావాస్యాం గభస్తిభ్యః స్వధామృతం॥ తాం స్వధాం మాసతృప్త్యై తుపీత్వాగచ్ఛంతి తేzవ్యయాః॥ ౬౬॥ సౌమ్యా బర్హిషదశ్చైవ అగ్నిష్వాత్తా స్తథైవచ। కవ్యాశ్చైవ తు యేప్రోక్తాః పితరః సర్వ ఏవచ॥ ౬౭॥ సంవత్సరాస్తు వైకావ్యాః పంచాబ్దా యేద్విజైః స్మృతాః। సౌమ్యాస్తు ఋతవోజ్ఞేయా మాసాబర్హిషదః స్మృతాః॥ అగ్నిష్వాత్తార్తవశ్చైవ పితృసర్గాహివై ద్విజాః॥ ౬౮॥ పిత్ృభిః పీయమానస్య పంచదశ్యాంకలాతువై। యావన్నక్షీయతే తస్యభాగః పంచదశస్తుసః ౬౯॥ అమావాస్యాంతరా తస్యాంతమాపూర్యతే పర। వృద్ధిక్షయేవైపక్షా దౌషోడశ్యాం శశినః స్మృతౌ॥ ౭౦॥ ఏవం సూర్యనిమిత్తైషా క్షయవృద్ధి ర్నిశాకరే।

అర్థము.

సోమపానపితరులవివరము,

పితరులు నాల్గుసంజ్ఞలతోనున్నారు.

౧. సోములు - వీరలుఋతుకాలసంజ్ఞలు.

౨. బర్హిషదులు - వీరలుమాసకాల సంజ్ఞలు.

3. అగ్నిష్వాత్తులు. వీరలార్తవకాల సంజ్ఞకలవారు.

౪. కవ్యులు - సంవత్సరకాల సంజ్ఞకులనియుఁ బంచసంవత్సర కాలసంజ్ఞకులనియు వీరలు వివరింపబడిరి.

మనపితరులు అమాకళచంద్రుని అపరాహ్ణమందు అరుఘుటికలు కాలమందు మాత్రము స్వల్పముగ ఆస్వాదింతురు. అదిచాలనందుచేతనే మనమిచ్చు తర్పణాదులతో సంపూర్తిగఁ దృప్తులగుదురు. ఇది త్రిశంకుస్వర్గాధోముఖ లోకవాస పితరుల సంబంధముగఁ దలంచవలెను.

చంద్రుఁడు సూర్యునికెదురుగ నున్నభాగమెప్పటికిని కళాంశము క్షీణతగాదు. సూర్యుని కావలివైపుగ నున్నభాగమునకే వృద్ధిక్షయములు. తుదకు చంద్రకళ క్షీణముగాని ధ్రువకళాంశము అమావాస్యనాఁడు మిగిలిన కళయే సూర్యునియందుఁ జేరును. ఇది మరల శుక్లపాడ్యమియందు సూర్యునినుండి బయలుదేరి శుద్ధవిదియ

ఘడియలు రాగానే యీధ్రువకళాభాగము అతిసూక్ష్మముగ నగపడును. సూర్యుఁడు అమావాశ్యకు నేదిక్కున అయనభేదముతో నుదయించునో ఆదిశకే చంద్రగతిగయుండును. మరల చంద్రోత్పత్తినాఁడు సూర్యుఁడేదిశ అస్తమించునో ఆదిశనే యుండును. మధ్యలో చంద్రాస్తమయములు ఉదయములు భేదములుగ నుండును.

చంద్రుఁడే శుద్ధమూలప్రకృతిని బ్రకృతిపురుషులకు గారణము.
,, శుద్ధతత్త్వము ఉభయతత్త్వము.
,, క్షీరము శుద్ధజలము
,, సర్వశాంతకళ రజోగుణ తమోగుణకళ
,, కారణబిందువు విమర్శనప్రత్యేకబిందువు
,, శుక్లపక్షవృద్ధికళ కృష్ణపక్షక్షీణకళ.
చంద్రునివృద్ధి క్షీణకళలే జగత్తువృద్ధిక్షీణములు.
చంద్రుఁడే శుద్ధమాయ మనస్సు
,, త్రిగుణకారణుఁడు త్రిగుణకార్యరూపి
,, పరిపూర్ణుఁడు భిన్నముతో అనంతరూపుఁడు
,, శుద్ధవీర్యము రజోగుణ తమోగుణవీర్యము
,, రసస్వరూపము ద్రవ, చలన, దర్పణములు
,, మాతృస్వరూపము సంతానరూపము
,, నిష్కామకళ కామకళస్వరూపము
,, కామేశ్వరుఁడు శివకామేశ్వరి స్వరూపము
,, రుధిరము దేహము
,, సప్తధాతువులు సర్వదేహము
,, సుధాసింధువు సుధాశిశుధార
,, సోమము యజ్ఞము అమృతము
,, ఘృతము దధి
,, సర్వవేదస్వరూపము సర్వవేదక్రియారూపము
,, సర్వమంత్రస్వరూపము సర్వతంత్రస్వరూపము
,, సర్వాధారకారణము సర్వజగదాశ్రయము
,, సర్వాత్మదీశుఁడు సర్వఫలస్వరూపుఁడు

చంద్రుఁడే	రజతము	సువర్ణము
,,	పుష్పము	ఫలము
,,	జ్ఞానము	అజ్ఞానము
చంద్రునితో	ఆత్మప్రాప్తి	యజ్ఞముతో సోమప్రాప్తి
చంద్రుఁడే	తత్పదార్థము	అసి, త్వంపదార్థము
,,	నేను	నీవు
,,	ఆత్మ ఈశ్వరుఁడు	జీవుఁడు
,,	బ్రహ్మాండము	అండము పిండాండము
,,	బ్రహ్మరంధ్రము	కంఠము
చంద్రునిచే	సముద్రవృద్ధి	సముద్రక్షీణము
,,	పూర్ణిమరాక	అమావాస్య కుహూరాక
,,	శుక్లపక్షములో వెలుఁగు	కృష్ణపక్షముతో అంధకారము
చంద్రుఁడే	సముద్రములో అలలకును	అలలశాంతమునకుఁ గారణము
,,	పంచభూతములు	ప్రళయములు
,,	సూర్యుఁడు	చంద్రుఁడు
,,	ద్యులోకములో క్షీరము	ఈలోకములో జలము
చంద్రుని	ధరించినదేవుఁడే దేవుఁడు	ధరించినదేవియే దేవి
చంద్రుఁడే	ప్రాణపంచకము	ఉపవాయుపంచకము
,,	దర్పణము	సర్వము ప్రతిబింబితాధారము
,,	ఉదానస్వరూపుఁడు	ప్రాణప్రధాన మనోరూపుఁడు
,,	సహస్రారములో సోముఁడుగను గంఠములోఁ జంద్రుఁడుగను నుండును	
,,	సత్త్వముగను, రజోగుణముతో సూర్యుఁడుగను, తమోగుణాగ్నిగను నుండును	

చంద్రసూర్యుల మధ్యలోని ఘనపదార్థమే భూమి.

చంద్రచలనము చేతనే పృథివికిఁ జలనము సర్వమునకుఁ జలనము

చంద్రచలనముతోనే సర్వసృష్టి చంద్రునికిఁ జలనమే లేనిచో సృష్టియును లేదు

చంద్రునికిఁ గలిగిన స్థితియే జగత్తునకుఁ గలుగుచుండును

చంద్రునికి లయము గలిగినచో జగత్తులయ మగును
చంద్రరూపమే దేహములో సోమరూప శ్లేష్మపంచకము
శ్రీవిద్యలో చంద్రకళాంశమే చాలప్రధానముగ నున్నది
శ్రీలలితాదేవి సహస్రారములోఁగల చంద్రమండలమధ్యలోనున్నదని వర్ణించిరి.

సంపూర్ణాత్మక శాంతామృతాంశమే ప్రకృతితో నంశాంశగా సోమ నిత్య కళగా జగదుత్పత్తికిఁ గారణ రూపత్వముగ నొప్పును. ఇది కేవల శుద్ధసత్వజ్ఞానాంశము. దీనినే సప్తదశ ధ్రువకళయందురు. ఇది సమష్ట్యంశము. ఈకళను మూల ప్రకృతికిఁగూడ ఆవరించుటకు బొత్తిగ నెంతమాత్రముఁ గానేరదు. ఈకళయే ఈశ్వరాది సర్వజీవరాశియందును వ్యష్టిరూపముతో అమృతాంశముగ నున్నందు చేతనే మరల స్వస్వరూపమగుటకుఁ గారణాంశముగనున్నది. ఇది ప్రకృత్యావరణ కత్వములతో గుణభేదములుగ నున్నది. అందుచేతనే "సోమసూర్యాగ్నిలోచనః" యనిరి. ఇదిసమష్టి ఈశ్వరదృష్టిలోని జగద్రూపము. ఇది ప్రవృత్తితో నధోముఖధారగను, నివృత్తితో నూర్ధ్వముఖ ధారగను స్థితితో నర్ధచంద్రాకృతిగ నున్నదగును. ఇదే పూర్ణముతో బిందురూపము నొందును. అధోముఖముతో షోడశీ కళగ మార్పుచెందును. ప్రకృత్యావరణముతో బింబ ప్రతిబింబ న్యాయముగ అధోముఖముతోఁ బ్రకృతము మనబ్రహ్మాండములో మనకగపడు చంద్రుఁడుగ అనిత్యపంచదశ కళలతో నున్నది. ఈపంచదశ కళల సంజ్ఞతో దీనికుపైలోఁగల కళకు షోడశీకళ యనుపేరి సంపూర్ణాత్మలోఁగలది సప్తదశియని నీరెండును ధ్రువ కళలని నివృత్తిమార్గముతో బోధించిరి. ప్రవృత్తిలో పంచదశకళ లనిత్యములనిరి. ఆత్మయొక్క శాంత్యమృతానందకళను సోముఁడనియు చైతన్యప్రకాశాంశమును సూర్యుఁడనియు భూతాంశతో నగ్నియనియుఁ దెలియవలెను. "రసోవై సః" అని శ్రుతిలో ఆత్మరసస్వరూపుఁడని కూడ వర్ణించిరి. దీనికారణము సోమాంశమే. అమృతతత్వ రసాంశముతో సోమకళగను, చైతన్యప్రకాశముతో సూర్యుఁడుగను ఉభయసమ్మేళనముతో భూతాంశముగ అగ్నిగఁ బ్రపంచకారణమయ్యెను. ఈరెండే జగత్తునకు సర్వాధారము. వాయుపురాణములో అధ్యా॥ ౫౧॥ శ్లో॥ ౧౫ లో "సోమాధారం జగత్సర్వం" అని కలదు. సోమము శుద్ధసత్వము. రజోగుణమే సూర్యుఁడు. తమోగుణమే అగ్ని. ఇవియే ఈశ్వరత్వము దేవత్వము జీవత్వము.

"చంద్రమా మనసో జాతః చక్షోస్సూర్యో అజాయత ముఖాదింద్రశ్చాగ్నిశ్చ" అని శ్రుతిప్రమాణము. సూక్ష్మాత్మకారణ రూపమగు మనో నేత్రము చంద్రుఁడు

గను గార్హపత్యరూపమైన నేత్రము సూర్యుడుగను స్థూలరూపమగు ముఖము అగ్నిగ ఉపనిష త్తుబోధించెను. మనస్సు సర్వప్రధానముతో (ప్రవృత్తి నివృత్తిమార్గములకు) జంద్రతత్త్వముగ మూలకారణముగ నున్నది. కార్యముతో సూర్యతత్త్వముగ నున్నది. కర్మలతో స్థూలశరీరమునకు అగ్ని ప్రధానముగనున్నది. ఉపాసనాదులతో సూర్యాగ్నిస్థానముగను వైరాగ్య శాంత్యమృతత్వకారణముతో సోమాత్మకానంద మనస్సుగనున్నది. ఇదే మనదేహములో చివరభాగమగు సహస్రారముపైన సోమామృతాంశ రససింధువుగ బ్రహ్మరంధ్రము క్రిందుగనున్నది. సహస్రారమే సూర్యాంశము. దీనిక్రిందుగనున్న భ్రూమధ్యమునందే అగ్నితత్త్వాంశమున్నది. లలితాసహస్రనామములతో "మహాపద్మాటవీసంస్థాయైనమః" యని శ్రీపరదేవతకు స్థానము జెప్పిరి. కేవల శుద్ధజ్ఞాన మోక్షరూపిణియగు పరాశక్తిస్థానమది. శ్రీవిద్యయనగా సర్వవేదాంత శాస్త్రములు బోధించినవానికి ఉపరిభాగములో దేహాంతభాగములో అనంత తత్త్వమును బోధించిన శుద్ధజ్ఞాన రహస్యవిద్య ఇదేమోక్షవిద్య ఈవిషయ విమర్శనమునకు లలితాసహస్రము చాలును. ప్రకృతియే ప్రపంచము. ప్రకృతి తోనే సోమము. ప్రకృతి క్రీడించు సోమము. ఈమూడును ఏకరూపములే. యజ్ఞ ఫలమునందు "తేసోమం ప్రాప్నువంతి" యని ప్రమాణమున్నది. సోమమున ఆత్మయే సోమస్వరూపిణి శ్రీలలిత పరాశక్తిగాన సోమస్వరూపవిషయము సంపూర్ణమును దెలియుటకు శ్రీవిద్యయే ముఖ్యము. ఈరెంటిని దెలిసిన మహాపురుషుండే సదా శివుడు.

—౦—

చంద్ర కక్ష్య రథాదుల వివరము.

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౩.

పీతేతి దేవానమృతేన సూర్యః సోమం సుషుమ్నేన వివర్ధయిత్వా। శుక్లేతు పూర్ణం దివసక్రమేణ తం కృష్ణపక్షే విబుధాః పిబంతి॥ 32 ॥ పీతంతు సోమం ద్వికళావశిష్టం కృష్ణక్షయే రశ్మిభిస్తం క్షరంత। సుధామృతం తత్పితరః పిబంతి దేవాశ్చ సౌమ్యాశ్చ తథైవ కవ్యాః॥ 38 ॥ సూర్యాగ్నోభిస్తు సముద్ధృతాభిరద్భిః పునశ్చైవ సముద్ధృతాః॥ వృష్ట్యాతి వృద్ధాభిరథౌషధీభిర్మర్త్యాః క్షుధం త్వన్నపానైర్జయం

తి॥ ౩౯॥ అమృతేనతృప్తిః స్వధామాసం సురాణాం మాసాత్తృప్తిః స్వధయాపి తౄణామ్॥ అన్నేనశశ్వత్తు దధాతిమర్త్యాన్ సూర్యః స్వయం తచ్చబిభర్తి గోభిః॥ ౪౦ అయం హరిస్తైర్హరి భిస్తురంగైరయన్ హిమాపోహారతీతిరశ్మిభిః। విసర్గకాలే విసృజంశ్చతాః పునర్బిభర్తి శశ్వత్ సవితాచరాచరమ్॥ ౪౧॥ హరిర్హరిద్భిర్హ్రియతే తురంగమైః పిబత్యథాపో హరిభిః సహస్రధా। తతః ప్రముంచత్యపి తాస్స్వసౌ హరిః సముహ్యమానో హరిభిస్తురంగమైః॥ ౪౨॥ ఇత్యేవమేకచక్రేణ సూర్యస్తూర్ణం రథేనతు। భద్రైస్తైరక్షతైరశ్వైః సర్పతేzసౌ దినక్షయే॥ ౪౩॥ అహోరాత్రాద్రథేనాసౌ ఏకచక్రేణ తుభ్రమన్। సప్తద్వీపసముద్రాంతం సప్తభిః సప్తభిర్హయైః॥ ౪౪॥ ఛందోభిరశ్వరూపైస్తైర్యతశ్చక్రం తతఃస్థితైః। కామరూపైః సకృద్యుక్తైరమితైస్తైర్మనోజవైః॥ ౪౫॥ హరితైరవ్యయైః పింగైరీశ్వరైర్బ్రహ్మవాదిభిః। అశీతి మండలశతం భ్రమత్యబ్దేన తేహయాః॥ ౪౬॥ బాహ్యమభ్యంతరంచైవ మండలం దివసక్రమాత్। కల్పాదౌ సంప్రయుక్తాస్తే వహంత్యాభూత సంప్లవాత్॥ వృతావాలఖిల్యైస్తైర్భ్రమంతే రాత్ర్యహానితు॥ ౪౭॥ గ్రథితైస్స్వవాగ్భిరగ్ర్యైః స్తూయమానో మహర్షిభిః। సేవ్యతే తస్మాద్యశ్చ గంధర్వైరప్సరోగణైః। పతంగః పతగైరశ్వైర్భ్రమమాణో దివస్పతిః॥ ౪౮॥ వీథ్యాశ్రయాణి చరతి నక్షత్రాణి తథాశశీ। హ్రాసవృద్ధి తథైవాస్యరశ్మీనాం సూర్యవత్స్మృతే॥ ౪౯॥

— చంద్రరథము. —

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౨ - పుట ౭౮.

శ్లో॥ త్రిచక్రోభయతఃపార్శ్వస్థో విజ్ఞేయశ్శశినో రథః। అపాంగర్భసముత్పన్నో రథః సాశ్వః ససారథిః। శతారైశ్చ త్రిభిశ్చక్రైర్యుక్తః శుక్లైర్హయోత్తమైః॥ ౫౦ దశభిస్తు కృశైర్దివ్యైరసంగైస్తైర్మనోజవైః। సకృద్యుక్తో రథేతస్మిన్ వహంతే చాయుగక్షయాత్॥ ౫౧॥ సంగృహీతే రథేతస్మిన్ శ్వేతశ్చక్షుశ్శ్రవాస్తువై అశ్వాస్తమేవ వర్ణాస్తేవహంతే శంఖవర్చసం॥ ౫౨॥ యయుశ్చ త్రిమనాశ్చైవ వృషో రాజీవలోహయాః అశ్వోవామస్తురణ్యశ్చ హంసోవ్యోమీ మృగస్తథా॥ ౫౩ ఇత్యేతేనామభిః సర్వేదశ చంద్రమసోహయాః ఏతేచంద్రమసందేవం వహంతి దివసక్షయాత్॥ ౫౪॥ దేవైః పరివృతః సోమః పితృభిశ్చైవగచ్ఛతి॥

—♦ చంద్రకక్ష్య వివరము. ♦—

శ్రీమద్భాగవతం - పంచమస్కంధం - అధ్యా. ౨౨

ఏకం చంద్రమా అర్కగభస్తిభ్య ఉపరిష్టాల్లక్షయోజనా ఉపలభ్యమానో ర్కస్య సంవత్సరభుక్తిం పక్షాభ్యాం మాసభుక్తిం సపాదర్క్షాభ్యాం దినేనైవ పక్షభుక్తి మగ్రచారీ ద్రుత తరగమనోభుఙ్క్తే। ౮॥ అథచాపూర్యమాణాభి రపక్షీయమాణాభిశ్చ కలాభిః పిత్రూణా మహోరాత్రాణి పూర్వపక్షా పరపక్షాభ్యాం విదధానః సర్వజీవనివహప్రాణో జీవశ్చైకమేకం నక్షత్రం త్రింశతా ముహూర్తై ర్భుఙ్క్తే। ౯॥ యఏషషోడశ కలః పురుషోభగవా న్మనోమయోన్నమయో మృతమయో దేవపిత్రు మనుష్యభూత పశు పక్షి సరీసృప వీరుధాం ప్రాణాప్యాయన శీలత్వా త్సర్వమయ ఇతివర్ణయంతి

—♦ చంద్రవిషయము ప్రమాణాధారములు ♦—

విష్ణుపురాణము - ద్వితీయాంశం - అధ్యా. ౭.

శ్రీపరాశరః-

రవిచంద్రమసో ర్యావన్మయూఖై రవభాస్యతే। ససముద్ర సరిచ్ఛైలాతావతీ పృథివీస్మృతా॥ 3॥ యావత్ప్రమాణాపృథివీ విస్తార పరిమండలాత్। భూమేర్యోజన లక్షేతుమైత్రేయ రవిమండలం లక్షదివాకరస్యాపి మండలం శశినఃస్థితం। ౫॥ పూర్ణేశతసహస్రేతు యోజనానాం నిశాకరాత్। నక్షత్రమండలం కృత్స్నముపరిష్టాత్ప్రకాశతే॥ ౬॥

—♦ రథవివరము. ♦—

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. ౧౨.

శ్రీపరాశరః

రథస్త్రిచక్రస్సోమస్యకుందాభాస్తస్యవాజినః। వామదక్షిణతోయుక్తా దశతేన చరత్యసౌ। ౧॥ వీథ్యాశ్రయాణి ఋక్షాణి ధ్రువాధారేణ వేగినా। హ్రాసవృద్ధి క్రమస్తస్య రశ్మీనాం సవితుర్యథా॥ ౨॥ అర్కస్యేవహి తస్యాశ్వా స్సకృద్యుక్తావహంతి తే। కల్పమేకం మునిశ్రేష్ఠ వారిగర్భ సముద్భవాః॥ 3॥ క్షీణం పీతం సురైస్సోమ మాప్యాయయతి దీప్తిమాన్। మైత్రేయైక కలంసంతం రశ్మినైకేన భాస్కరః॥ ౪॥ క్రమేణయేన పీతోసా దేవైస్తేన నిశాకరం। ఆప్యాయయత్యనుదినం భాస్కరో వారితస్కరః॥ ౫॥ సంభృతం చార్ధమాసేన తత్సోమస్థం సుధా

మృతం। పిబంతి దేవామైత్రేయ సుధాహారాయతోఽమరాః॥ ౬ ॥ త్రియస్త్రింశ త్సహస్రాణి త్రయస్త్రింశ చ్ఛతానిచ।

—♦ చం ద్ర మం డ ల క క్ష్య వి వ ర ము. ♦—

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. ౧౨.

త్రియస్త్రింశత్తథాదేవాః పిబంతిక్షణదాకరం॥ ౭ ॥ కళాద్వయాఽవశిష్టస్తు ప్రవిష్టస్సూర్యమండలం। అమాఖ్యరశ్మౌ వసతి అమావాస్య తతస్స్మృతా॥ ౮ ॥ అప్సుతస్మిన్ అహోరాత్రే పూర్వంవిశతి చంద్రమాః। తతోవిరుత్సువసతి ప్రయాత్యర్కం తతఃక్రమాత్॥ ౯ ॥ ఛిన త్తివీరుధోయస్తు వీరుత్సంస్థే నిశాకరే। పత్రం వాపాత యత్యేకం బ్రహ్మహత్యాం సవిందతి॥ ౧౦ ॥ సోమం పంచదశభాగే కించిచ్ఛిష్టే కళాత్మకే। అపరాహ్ణే పితృగణా జఘన్యం పర్యుపాసతే। ౧౧ ॥ పిబంతి ద్వికళాకారం శిష్టాతస్య కలాద్వయా। సుధామృత మయీంపుణ్యా తామిందోః పితరోమునే॥ ౧౨ ॥ నిస్సృతంతదమావాస్యాంగభస్తిభ్య స్సుధామృతం మాసతృప్తి మవాస్యాగ్ర్యాం పితరస్సంతి నిర్వృతాః। సౌమ్యాబర్హిషదశ్చైవ అగ్నిష్వాత్తాశ్చ తేత్రిధా॥ ౧౩ ॥ ఏవందేవాన్ సితేపక్షే కృష్ణపక్షే తథాపితౄన్ వీరుధశ్చామృతమయైః శీతై రప్పరమాణుభిః॥ ౧౪ ॥ వీరుదోషధి నిష్పత్త్యా మనుష్యపశుకీటకాన్। ఆప్యాయయతి శీతాంశుః ప్రకాశాహ్లాదనేనచ॥ ౧౫ ॥

—♦ చం ద్ర గ తి వి వ ర ము. ♦—

శ్రీమద్దేవీపురాణం - అష్టమస్కంధం - అధ్యా. ౧౬.

ఉపలభ్యమానో మిత్రస్య సంవత్సర భుజంచనః। పక్షాభ్యాం చౌషధీనాథో భుక్తేమాస భుజంచసః॥ ౧౮ ॥ సపాదాఖ్యాం దివసభుక్తిం సభుజంచరేత్। ఏవం శీఘ్రగతిస్సోమో భుక్తే మాసంభచక్రకమ్॥ ౧౯ ॥ పూర్యమాణ కళాభిశ్చ మరాణాం ప్రీతిమావహన్। క్షీయమాణకలాభిశ్చ పితౄణాం చిత్తరంజకః॥ ౨౦ అహోరాత్రాణి తన్వానః పూర్వాపర సుపక్షైః। సర్వజీవనిశాయస్య ప్రాణో జీవస్సఏవహి॥ ౨౧ ॥ భుక్తేచైకైక నక్షత్రం ముహూర్త త్రింశతావిభుః। సఏవ షోడశకలః పురుషోఽనాది రుత్తమః॥ ౨౨ ॥ మనోమయోఽన్నమయోఽమృతధామాసుధాకరః। దేవపితృమనుష్యాదిసరీసృపసవీరుధామ్॥ ౨౩ ॥ ప్రాణాప్యాయన శీలత్వాత్స సర్వమయఉచ్యతే తతోభచక్రం భ్రమతి యోజనానాం త్రిలక్షతః। మేరుప్రదక్షిణేనైవ యోజితం చేశ్వరేణతు। అష్టావింశతి సంఖ్యాని గణితాని సహోఽభిజిత్॥ ౨౪ ॥

సూర్యుఁడాకాశమండలమున నేకచక్రరథంబునఁ దిరుగును. ఆరథంబునకు వాలిఖిల్యజనితంబులగు హరిదశ్వంబుఁ (ఆపోజ్యోతిందశ్వశ్వంబు) లేడుండును. సప్త ద్వీపములను సప్తసముద్రములనుదాటి యయ్యవి తిరుగుచుండును. ఆ హయంబు లొకవత్సరమున కశీతిశత (౧౮౦) మండలములఁ జరించును. ఈ మండలములే డిగ్రీలు. ఈమకరరేఖనుండి కర్కటకరేఖకు ౧౮౦ మండలములు. సూర్యుఁడా రోహణావరోహణములు చేయుటచే 3౬౦ యగును. కల్పాంతమునను ఛందాశ్వ ములగుటచే నీయశ్వములు వశింపవు. సూర్యుఁడు నిజకిరణంబుల మాటిమాటికి నాకర్షించి సుషుమ్నవలన విడిచిన జలంబులఁ జంద్రుండు గ్రహించి రాత్రికాలంబున నోషధుల నమృత కిరణప్రసరణంబుల సంవర్ధన మొనరించు చుండును. ద్విజుల య్యోషధులచేతను దక్షిణజులచేతను జలములచేతను క్షుత్పిపాసల జయింతురు. చంద్రుఁడు మూఁడుచక్రంబుల రథంబున గగనమునఁ దిరుగును. ఆయరదంబునకు శ్వేతాశ్వంబులు కట్టఁబడియుండును అయ్యవి (౧) యయుపు, (౨) త్రిమనము, (3) వృషము, (౪) రాజీవలము, (౫) అశ్వము, (౬) వామము, (౭) తుర ణ్యము, (౮) హంసము, (౯) వ్యోమి, (౧౦) మృగము. ఈ గుఱ్ఱంబులు దివస క్షీణంబుఁ జంద్రుని వహించును. ఇయ్యవి రథ వామ దక్షిణ పార్శ్వంబుల నుండు చంద్రుఁడు నక్షత్రవీధుల ధ్రువాధారమున రవి కిరణ ప్రసరణమును బట్టి వృద్ధిక్షయములఁ బొందుచుండును. సూర్యచంద్రుల కిరణప్రసరణ మెంతకాలముం డునో యంతవఱకు సముద్ర సరశ్శైలవతియగు పృథివి విస్తరించి వెలయుచుండను. భూమండలమునకు లక్షయోజన దూరమున సూర్యమండలము, తదుపరి లక్షయో జనదూరమునఁ జంద్రమండలముగలదు. చంద్రమండ లోపరిభాగమున లక్ష యోజన దూరమున నక్షత్రమండలమున్నది. క్షీణచంద్రకళను దేవతలు పానమొనరించి తృప్తినందగ మిగిలిన రెండుకళలు సూర్యునాశ్రయించును. ఈ రెం టిలో నొకకళ యమావాస్యకుఁ బూర్వమున నీటను, మరొకటి పితృపానార్థమును విడువఁబడును. జలంబుల విడువఁబడిన కళ యోషధులఁజేరి లోకవృద్ధి కుపయోగ పడును. అందుచే నీదినముల నోషధుల నెంతమాత్రము జిదుమరాదు. ఒక్కయా కును జిదిమినమాత్రమున బ్రహ్మహత్యా దోషంబు వాటిల్లు. కావుననే వైద్యశా స్త్రమునం దీదినములందు నోషధీగ్రహణము నిషేధింపఁబడినది. ఈచంద్రకళతో నోషధులు వృద్ధిపొంది ఫలవంతములై సర్వజీవకోటి కన్నమయ మనోమయ ప్రాణ మయామృత మయమగు చున్నది. పైఁజెప్పిన దినములందేమాత్రము వానిఁద్రుం

చిన (గళానష్టమునొంది ఔషధులు నశించుటచే జీవుల కత్యంతాపకారమగును. కాన బ్రిహ్మహత్యాదోషము సంభవించుట సత్యము. చంద్రుఁడు ప్రతినక్షత్రమునఁ జరించుచు భచక్రంబున మూడులక్షల యోజనములు దిరుగును. కేవలసూర్యుఁడే సర్వదాయుండినచో (బ్రిపంచ మాసూర్యుని వేడిమికిఁదాళలేక భస్మీభూతమగుచుం డెను. అమృతజల రసస్వరూపుఁడగు చంద్రుండా త్మాంశముగ నుండుటచేతనే ప్రపంచము నిలిచియున్నది. సూర్యునివలన ప్రాణవాయువు (Oxygen) పుత్పత్తి యగును. దీనివలననే అగ్నిపుట్టుచున్నది. నిశాకరునివలన నత్రిజని పుట్టుచున్నది. ఈనత్రిజని (Nitrogen) లేకపోయిన ప్రాణవాయు జనితాగ్నిచే సర్వము భస్మమై యుండెడిది. పిండాండ దేహములో శ్లేష్మజల రూపాంశముతో నయ్యేదియున్నది. పృథివీభూతమునకు జలమేయోని. జలాంశమే చంద్రుఁడు. చంద్రుడు పిండాండ దేహమందుఁ గంఠస్థానమున నున్నాఁడు. జలముతో భూమి. మనకుజలమే ప్రధానము. కంఠ మెప్పటికిని ద్రవముగ నుండవలెను. కంఠము వాయువు ప్రసరించు మార్గము. వాయుసంచారమువలనఁబుట్టు వేడిమితో శుష్కించును. అందుచం ద్రుఁడు శ్లేష్మజలరూపామృతాంశముతో నుంచుటవలన నట్టిప్రమాదముండదు.

—o—

చాంద్రసౌరమానములు.

చంద్రచారమునుబట్టి చంద్రమానము వచ్చును. ప్రతిపౌర్ణిమ తిథియందుఁగల నక్షత్రనామము ననుసరించి యాయామాస నామములుగలిగెను. మాసదినసంఖ్య కంటె నక్షత్రములు తక్కువగనుండుటచేత చాంద్రమానమునఁదక్కువగును. అందు చేత సంవత్సరపరిమితికూడ సౌరమానముకంటెఁ దక్కువగానుండును. ఈతక్కువ రోజులు నధికమాసముపేరఁ బ్రతిరెండుసంవత్సరముల యనంతరము మూడవసంవ త్సరమందొక మాసము చైత్రాది భాద్రపదమాసముపఱకు మాత్రమే వచ్చుచుం డును. అటుపిమ్మటఁగల మాసములందధిక మాసమురానేరదు ఈమాసములం దొకానొక శతాబ్దముల సంఖ్యలందొక మాసము క్షయమాసమురాగలదు. అధిక మాసముతో దేశమునకు కొంత మేలుగను క్షయమాసముతో క్షోభగనుండును మనభూమియందు (జాంద్రమానము, సౌరమానముగాక ఉత్తరమున (కాశీప్రాంతము) బార్హస్పత్యమానముగూడ నున్నది. బార్హస్పత్యమానమునకును మనకును పం

డ్రెండు సంవత్సరములు భేదముతో వెనుకముందుగాఁ గాలమానమున్నది. మనకు దినములు మాత్రము భూభ్రమణతోనే కలుగుచున్నది. మనకుఁగల రాత్రింబగళ్లచే సూర్యచంద్రుల మానములు తిథులు ముఖ్యములాయెను. సూర్యసంచార రాశిప్రవేశమునుబట్టి నాయారాశినామముతో సౌరమాసములుగలిగెను. చంద్రచారముతోఁ బ్రతిపౌర్ణిమయందుఁగల నక్షత్రనామము ననుసరించిన నామముతోఁ జైత్రాదిగఁ బండ్రెండు మాసములేర్పడెను. ఈ ఉభయభేదముల సమ్మేళన సవరణకే అధికమాసము నేర్పరిచిరి. ఇట్లే పాశ్చాత్యులు సంవత్సర పరిమితి కొంతతగ్గుటచే నాలుగేండ్లకొకతూరి లీపుసంవత్సరమనుపేర నొకదినమధికముగ లెక్కించిరి. ఫిబ్రవరిలో నప్పుడొకదినమెక్కువ. అందవలనఁ గొంచెమెక్కువగుటచే శతసంఖ్యవత్సరముల నాల్గుమార్లకొకతూరియే లీపుసంవత్సరమువచ్చును. చైత్రశుద్ధపౌర్ణిమయందుఁ జిత్తానక్షత్రముండుటచేతఁ జైత్రమాసనామముగలిగెను. ఇట్లునే ప్రతిమాసమునకు నక్షత్రనామము లేర్పడెను. మధ్యలోఁ బ్రతిమాసనక్షత్రములు మాసనామమునకు సరిగా మధ్యలోఁగల సంవత్సరములందుఁ గొంచె మించుమించుగా నున్నను అధికమాసమువచ్చిన సంవత్సరములో సరిపోవును. అందులకే అధికమాసమేర్పడెను. చంద్రుఁడొకమాసమునకే పండ్రెండురాసులు తిరిగివచ్చును. సూర్యుఁడు పండ్రెండుమాసము లొకసంవత్సరమునకుఁ దిరుగును సూర్యుని సంచారక్రమముతో మనకు సంవత్సరమేర్పడెను. చంద్రచారముతోఁ బండ్రెండుసంవత్సరములుగ నొక సౌరసంవత్సర మయినట్లగును. ఈ భేదములైదు. అందుచే "పంచసంవత్సరమయం"అని వేదము బలికెను. ఈ భేదముల నన్నిటికి సవరణలకు సమానత్వమునకు సంవత్సర సంఖ్య అరువదిగ నేర్పరించిరి. ఇందులో సంవత్సరభేదములన్నియు నిమిడి తుదకు ఆద్యంతములందన్నియు నేకమగును. సంవత్సరభేదములు పంచసంవత్సర సంఖ్యాభేదమునకంటె అధికముగ లేవనియే పంచసంవత్సరమయం అని వేదముపలికెను ఈలాగుననే ఆవృత్తులతో మానభేదములతో మనుకల్పములు యుగములు బ్రహ్మమానము అతిదీర్ఘకాలముతో సంవత్సరాత్మకముగ నున్నవి. ఇవిపంచభూతముల ననుసరించిన భ్రమణ భేదములతో నాయాభూతగుణానుసార కాలములు లోకములుండును. ఇవేస్థూల సూక్ష్మకారణావస్థలుగఁ దెలియవలెను. వీటిననుసరించి దినమాస ఋత్వయన 'సంవత్సరములను గణించవలెను. ఆదిభ్రమణతో విచిత్ర చిత్రములుగ నూహింపరానిదై మతభేదములుగ నున్నది. ఉదాహరణము: సినీమా యంత్రభ్రమణలో ననేక విచిత్రచిత్రములుగ

స్థిరములేనిదై చలనముతో జూచువారలకనేక భ్రాంతిభేదములుగ నున్నది. మూలయంత్రమునకే భ్రమణచలనమే లేనిచో నున్నదున్నట్టుగ, నేవిభేద భ్రాంతులు లేకయుండెడిది. దానకాలగతి కర్మలుండవు. స్తబ్ధముగ నుండెడివి.

ఇట్టిసందర్భముతో బ్రత్యక్షప్రమాణములు స్వసిద్ధాంతములు కుదురవు. ఎవరికివారే యాలోచించి నిశ్చయించవలెను. మనభూమిలోఁగల కాలభేదములనే మనముసరిగఁ దెలియలేము. సిద్ధాంతశిరోమణి గోళాధ్యాయములో "శ్లో॥ లంకాకుమధ్యే యమకోటిరస్యాః ప్రాక్పశ్చిమే రోమక పట్టణంచ। అధస్తతః సిద్ధపురి సుమేరుః సౌమ్యేథయామ్యే బడబానలశ్చ" అనియున్నది. కు=పృథివి, యమకోటి=యమపురి, సిద్ధపురి=అమెరికా. ప్రతిభాగమునకు తొంబది డిగ్రీల ప్రకారము నాలుగుభాగములకు మూడువందల యరువది డిగ్రీలగును. మేరువునకు లంకకు తొంబదిభాగములు, లంకకు దక్షిణమునఁ దొంబదిభాగములు, బడబానల పర్వతమునకు లంకకుదూర్పునఁ దొంబదిభాగములు యమకోటిపట్టణము, పడమర తొంబదిభాగములు రోమకపట్టణమని, లంకకుఁ గ్రింద నూటయెనబదిభాగములు సిద్ధపురియున్నదనిరి. అమెరికా మనమున్న అర్ధగోళమునందేయున్నది. భూభ్రమణతో మనకును అమెరికాకును నొకేసంబంధముతో రాత్రిపగలు భేదములుగ నున్నది. మనకుత్తరములో నుపరిలోనున్నచో, యీభేదముల కవకాశములేక సంబంధములేక యుండెను. ఈక్రింద, పైన అనుశబ్దముల నన్వయించుటలోఁగొంతభ్రమణతో భేదార్థములేగాని వాస్తవములో రెండునొకటేయగును. ఉభయులు నొకేభాగార్ధములో గ్రిందను పైనున్నందుచేత భూభ్రమణతో సమముగా నొకసారిగ ఉభయులకు గాలభేదములు సమముగ బగలు రాత్రి భేదములకుఁ గారణముగ నున్నది, ఇది స్థిరసూర్యవిషయము, నిరయనము. మనభూమియు అమెరికాభూమియు నొకభూభాగార్ధముననేయుండి తిరుగుచుండుటచేతఁ గ్రమముగఁ బగలు రాత్రి వరుసలుగ సంబంధములున్నవి. చైత్రశుద్ధపూర్ణిమ చిత్తనక్షత్రయుక్తమయి యుండుటచేతఁ జైత్రమాసమని పేరుగలిగెను. వైశాఖమాస పూర్ణిమ విశాఖానక్షత్రసంబంధముతో వైశాఖనామ మాసమాయెను. నక్షత్రము లిరువదేడుమాత్రమే యుండుటచేత నక్షత్రముల పరిమితిసంఖ్యదాటి ఇవరిగా రెండవనక్షత్రమగు విశాఖ యేర్పడెను. ఈలాగుననే ప్రతిమాసమునకును రెండేసి నక్షత్రము లెక్కువగాఁ జేర్చుకొన్నచో నాయామాస నామనక్షత్రము లేర్పడును. ఇటులనే పూర్ణిమనుండి అమావాస్యకుఁ బదునైదురోజులగును. అమావాస్యనాటి నక్షత్రము సూర్య

సంచార నక్షత్రమగును. ఇది కొంచెము మించుమించుగా పూర్ణిమకును అమావాస్యకును మధ్యలోఁగల రోజులసంఖ్యానక్షత్రము సూర్యసంచార నక్షత్రరాశి మాసముగూడ ఏర్పడుచుండును. రెండును బరస్పర సంబాధములుగా నుండును. కాల మీవిధముగ సర్వసంబంధములతోఁ బరస్పరములైయున్నవి. అందుచేత వేదాంగ జ్యోతిషశాస్త్రము చాల ప్రాముఖ్యతగ నన్ని దేశములవారికి ఆవశ్యకతగ నేర్పడెను. అమావాస్యయందు సూర్యుఁడున్న నక్షత్రమునఁగాని సూర్యుఁడున్న రాశియందుఁగాని సహజముగ చంద్రసూర్యు లేకములగుదురు పూర్ణిమయందుభయులు సమసప్తకరాసులందుందురు. చంద్రమండలమే జలభూతము. మనదిపృథివిభూతము. సూర్యమండలమే తేజోభూతము. ఈభూతములు నొకదానికొకటి ఆకర్షణగలిగి యొకదానిచుట్టు మరొక భూతము క్రిందుగాఁ దిరుగుచుండును క్రిందిభూతమునకుఁ బైనున్న భూతమే మేరువసంజ్ఞగా నగును. మేరువనునఁగా అంతరాళ నాళమని తెలియవలెను. అందుచేతఁ దేజోభూతము (సూర్యుని) చుట్టు జలభూతము, (చంద్రుఁడు) జలభూతముచుట్టు పృథివీభూతము. నీమూడునువాయుభూతాంతర్వర్తియగు ధ్రువుని చుట్టును, ఆధ్రువుఁడు ఆకాశభూతాంతర్వర్తియగు బ్రహ్మమునకుఁ జుట్టును ఒకదానికొకటి ఆశ్రయములై నొకదానిక్రింద మరొకటి తిరుగుచుండును. ఈభూతాదుల మధ్యలోనున్న ఆకాశావకాశ నాళసూత్రమే మేరువు. అందుచేతనే మేరువు పంచభూతాత్మకమని వాయుపురాణమందుఁ జెప్పబడెను. ఈలాగున నొకదానికొకటి అంతస్థులయి ఆకర్షింపఁబడి బ్రహ్మప్రపంచ వ్యవహారముతోఁ గాలహేతువై బ్రహ్మాండ మూహింపరానిదై మహాభ్రమణతోనున్నది.

షష్టి సంవత్సరముల విమర్శన.

ఈషష్టిసంఖ్య (౬౦) లిప్తలకు విలిప్తలకు, విఘడియలకు ఘడియలకు, సంవత్సరములకు సమానవిధమున నున్నది. ఇది మానుషమానము. ఇటులనే దేవఋషి మనుకల్పమానములు దేవఋషి మనుకల్పమానలిప్తలు విలిప్తలు. విఘడియలు ఘడియలు, సంవత్సరము లొకదానికంటె మరొకటధిక పరిమాణముగ నున్నవి. అతీతమాన సంఖ్యాకాలమునే యుగాదులుగ బరిమితి సాంఖ్యాక్రమముగ యుగముల సంజ్ఞలో మహామాన గణసంఖ్యగల పరిమితి ననుసరించి యుగములతో గణించిరి.

మనది కేవలముతుదిగాఁగల అత్యాంతాల్పకాలమగుచేత విలిప్తలాదిగా సంవత్సర పరిమితితో అంతముగా నిలిపిరి. అందుచేత నీసంవత్సరములను నాయామానానుసార పరిమితి నిర్ణయాను క్రమణికాను సారముగ దిన పక్ష మాస ఋత్వయనాబ్దములను గ్రహించవలెను. అతీతమాన పరిమితిగలవారలకు యుగముల సంఖ్యతో వారి కాలమానములను గణనవాచకములుగ నున్నవి.

ఈ అరువది సంవత్సరముల పరివర్తన సంఖ్య నాలోచించినచో నవగ్రహముల రాశిసంచార పరిమితికిని న్యూనాధికములుగ నున్నవి. గ్రహములగతి ననుసరించి హోరాద్రేక్కాణ నవాంశ ద్వాదశాంశ త్రింశాంశలచేత, నవగ్రహముల రాశి సంచార కాలపరిమితి కలదు. శనికి ద్రింశన్మాసములును, గురువునకు ద్వాదశ మాసములును, కుజునికొక మాసమును మాసార్ధమును బుధ, శుక్ర రవులకు మాసము చంద్రునికి సపాద దినద్వయము భూమికి ముప్పదిరోజులు. ప్రతిరాశికిని ఆద్యంతపరిమితికాలము. అన్నిటికి షష్టిసంవత్సరములు దుదకు సమానపరివర్తన భాగములుగ సరిపోవును. సులభముగ భిన్నములులేక సమానభాగాంశలుగనిమిడి యుండును. ఈకారణాంతరములచేత సంవత్సరపరిమితి సంఖ్యకు అవకాశ కారణ ముతో వేదాంగ జ్యోతిషశాస్త్రము ప్రధాన సంఖ్యపరిమితిగ నేర్పరిచిరి. ఈ క్రమముతో శని అరువదిసంవత్సరములలో పండ్రెండురాసులు రెండుసారులు చుట్టి వచ్చును. గురువు అయిదుసారులు చుట్టివచ్చును. కుజుడు ఒకటిన్నరసంవత్సర మునకు పండ్రెండురాసులు దిరుగుటచే నలుబదిసారులు తిరుగను. రవి బుధ శుక్రు లరువది సారులు చుట్టివత్తురు. చంద్రుఁడొక మాసమునకు పండ్రెండురాసులుచుట్టి వచ్చుటచే అధికమాసములతోఁజేరి అరువది సంవత్సరముల కేడువందల నలువది మారులు చుట్టివచ్చును. భూమి యిరువదొక్కవేలు ఆరువందలుసారులు దిరిగివ చ్చును ఈలాగుననే రాహుకేతువులు నలువదిమారులు చుట్టివత్తురు. ఈక్ర మముతోఁ బంచసంవత్సరమయముల ననుసరించి ఆయాగ్రహ సంవత్సరములతో గణితప్రకారము మానవమాన సంవత్సరములో రాసులందు ప్రతిరాశికిని నాయా గ్రహగతుల ననుసరించి అల్పాంశమగు భాగలుగ ద్రేక్కాణాదిగ త్రింశాశలు (భాగలు)గ సర్వకార్యములందు షడ్వర్గులుగాఁజూచి సుముహూర్తములను గని పెట్టి యాయాగ్రహముల శుభఫలములను అంశాంశలతోఁ బొందజేయుబడినది. మనకాలమాన మల్పమయినందుచేత గ్రహగతులకాలము కేవలాల్పాంశములుగ నిమిత్త మేర్పడెను. ఈఅంశాంశలకాలము మంచిదైనచో శుభఫలములను

దోషమైనచోఁ జెడుఫలమును బొందుచున్నాము. దీనినే లగ్నాదులందు శుభపుష్కరాంశగా సాధించుచున్నాము. ఈవిధానముననే పుష్కరాంశయని నామకరణముచేసిరి. దీనితోఁ బుష్కరద్వీపసంబంధ మధ్యభాగమేర్పడి మనకా గ్రహముల వీక్షణ గలుగుచున్నది. దీనిని సూర్యసంచారవిషయములో బుష్కరద్వీపగత సూర్యవిషయమునఁ జాలవిమర్శించిరి. పుష్కరమన చివరకేంద్రాంశయని ఉత్తమాంశయని బ్రహ్మాంశయని ప్రకాశాంశయని కాలస్వరూపముతో ఉత్తమకాలసుముహూర్తమని యనఁదగును. ద్వీపములన్నిటికంటెను బుష్కరద్వీపముగూడ శ్రేష్ఠమనికూడఁ దెలియవలెను.

—o—

సోమసూర్యులకళలు.

సోమసూర్యకళలాత్మనుండి క్రమముగాఁ బ్రకృతిలోనికి వచ్చినవి అందొకటి శాంతామృతానందనిత్య సత్యకళ. ఇది ఊర్ధ్వములో నుండునది. ఈకళనే సప్తదశీ, షోడశీయని శుద్ధసత్త్వప్రకృతిలోఁ జెప్పుదురు. ఇది మూలబింబస్వరూపము. ఇయ్యదియధోముఖముతోఁ బ్రతిబింబరూపముగఁ బంచదశ కళలతో వృద్ధిక్షయములుగ బ్రహ్మాండత్రివర్గములోఁ జంద్రరూపముగనున్నది. మరియునిది యధోముఖముతో అనిత్యకళలకుఁ గారణముగనున్నది. ఇదియే శ్రీవిద్యలోఁ జాలముఖ్యముగ వర్ణింపఁబడి యుపాస్యముగఁ జేయఁబడినది. ఈకళలనేయవతంసనామమున నంతరములోను, బాహ్యములోను బ్రాముఖ్యముగ శిరస్సునఁ బ్రకాశింపఁజేసి దీనిని శుద్ధసత్త్వగుణ ప్రకృతితో ఉపాసించుటే వేదసాంప్రదాయము. (దీనినిగేవల మహాశాంతమనస్సుతోనే ఉపాసింపవలెను.) ఇతరగుణ మెంతమాత్రమున్నను బతనమేయగును. ప్రకృత్యుపాసకుడుదీనిని ముఖ్యముగ గ్రహించవలెను. ఇది వ్యష్టివిషయము. అతీతముతో సమష్టిలో శుద్ధమూల ప్రకృతియగును. అందుచేత విద్యలు రెండువిధములు. ఒకటి సోమోపాసన. రెండవది సూర్యోపాసన. మనకు మొదటి ఉపాసన సూర్యోపాసన. (ఇదియేగాయత్ర్యుపాసన). దీనినిఆత్మస్వరూపముగనే ఉపాసించి తదనంతరము సోమోపాసన చేయవలెను ఈధ్రువసోమకళ సూర్యాంతర్గర్భితమై నిత్యసత్య ప్రకాశముతో ఊర్ధ్వముఖముతో షోడశీ కళగా మహాశాంత స్వరూపానందముతో అమృతస్వరూపముతోనున్నది. సూర్యమండల

భేదనముతో నీకళ దర్శనమగును. సూర్యమండల భేదనమే రజోగుణభేదనము. విరజావిమోచనము శ్రుతిప్రమాణము. "సూర్యద్వారేణ తేవిరజాః ప్రయాంతి యత్రామృతః సపురుషో హ్యవ్యయాత్మా" "సతావత్ క్షీయ్యన్నసావాదిత్యం గచ్ఛతి" అనుటచేతనే సూర్యుఁడు రుద్రుఁడు. రుద్రుఁడే ప్రళయమూర్తి. ప్రళయకాలమందు ద్వాదశాదిత్యస్వరూప దివ్య తేజస్సుతో (సంవర్తాగ్ని)నే స్థూలమునంతయు నతఁడు భస్మీభూతముచేయును. తరువాత నీతేజస్సు వాయువునందు లయించి సూక్ష్మకారణముగ మిగులును. ఈ వాయువు ఆకాశమందు లీనమగును. ఆకాశమేమియును లేనిదిగానున్నను సర్వమునకు నాధారమై సర్వమును ధరించియున్నది. (మనస్సు వలె ఉదాహరణము) స్థూలముగఁ గనబడునవన్నియు బ్రహ్మాండమంతటిలోనైనవేకాని అపరిమితమెన్నటికిని గాఁజాలదు. భూతముల నీలాగునఁ దెలియవలెను. రజోగుణ నివృత్తితో సత్త్వగుణ సోమకళమిగులును. ఈయనుభవమునే సోమపానముగఁ జెప్పుదురు. మనదేహములోఁగూడ సహస్రమనెడి సూర్యునియందు సోమమున్నదందురు. అదియే తెల్లని స్వాదురసాంశము దీనియందే సుధాసింధురస మున్నది. ఇది అమృతస్వరూపము, ఇది ఆధ్యాత్మికము ఇది మనసహస్రారములో నున్నఁత కాలము దేహము అమృతమయమై సర్వనాడులు, కోశములు, ధాతువులు, జీవవంతములై వృద్ధిగా నుండును. ఈ రసక్షీణమే మృత్యుహేతువు. సోమాంశ మూర్ధ్వములో నున్నదనుటకిదేకారణము. సోకళయేలేనిచో శాంతామృతానంద ములుండవు. సూర్యున కథోభాగమున నసత్య పంచదశకళలను, సూర్యగర్భమున షోడశీకళయును, సూర్యునికూర్ధ్వమున కేవల శుద్ధప్రకృత్యంతములో (పరాపరమున) నమృతానంద శాంతాత్మకముగ స్వరూపకారణమై సప్తదశీకళయును నుండును. అందుచేతనే శ్రీవిద్యలో పరాపరవిద్యగ సోమకళను జరమమున నుపాసించునట్లు చెప్పిరి యజ్ఞాంతమున సోమపానఁబుకలదు ఈసోమ(పాన)కళాపాన మధ్యాత్మిక శ్రీవిద్యతోఁ బొందునట్టి స్వస్వరూప సోమప్రాప్తి ఈకళావతంసయే పరాశక్తి. ఈవిషయంబు శ్రీలలితా సహస్రనామమునఁ గాననగు.

"సోమ సూర్యాగ్నిలోచన"యని పరబ్రహ్మకు ఆత్మబోధక లక్ష్యవాక్యముగ జెప్పిరి. సోమముతో సచ్చిదానందాత్మ స్వరూపముగను, సూర్యునితో బ్రహ్మాండాంతరాత్మగను, శుద్ధసత్త్వములో రజోగుణముతో జగదాత్మగను, బరబ్రహ్మయుండును. "సూర్యఆత్మాజగతః"అని వేదప్రమాణము. దీనిని మధ్యాహ్నిక సంధ్యోపస్థాన మందుఁజెప్పిరి. దీనినే తమోగుణ స్థూలపృథివీలోక-మందగ్నిగనుజెప్పిరి.

సూర్యునికిని అగ్నికిని ఉష్ణదాహక గుణశక్తులున్నవి. ఈగుణములచేత సూర్యాగ్ని రుద్రుఁడనిరి. అతఁడు స్థూలరూపి. కాబట్టి సూర్యాగ్నులు శాశ్వతములుకాక లీనములగుచున్నవి. ఉపరిలోనున్న ఆత్మస్వరూప సోమకళ కేవల శుద్ధశాంతామృతానందాత్మ కళయనియు, రెండవది శుద్ధసత్వములోఁగల రజోగుణాత్మక సూర్యుఁడనియు, మూడవది శుద్ధసత్త్వములోఁ దమోగుణాత్మ కాగ్ని యనియు దెలియవలెను. సూర్యుడేఁ దక్షిణనేత్రమని చెప్పుటచేఁ గొందరికీవిషయసందేహముగలుగవచ్చును. గీతలో "ఊర్ధ్వమూల మధశ్శాఖః యను ప్రమాణానుసారము సృష్టియధోముఖముగాన సృష్టిలోని విరాట్టునకు సృష్టి దక్షిణ దిశదేగాన బ్రతిబింబమందు విపర్యాసముతో దక్షిణనేత్రముగావచ్చును. అనిత్యకళలతోఁ జంద్రుఁడు వామనేత్రముగ గావచ్చును. సోమకళ కేవలాత్మస్వరూపమందు వామనేత్రమునకును దక్షిణనేత్రమునకును మధ్యఊర్ధ్వములో మూలకేంద్రస్వరూప సోమాంశగానుండుట నిశ్చయము. కేవల లోకవ్యావహారికాసత్య ప్రపంచమునఁగల విషయోదాహరణములతో ఉపమానముగఁదలంచి ఉపాసకులన్వయించరాదు

ఇందులోఁగల దీనివివర చిత్రపటమును విమర్శించినచోఁ దెల్లమగును.

—♦ రెండవది - సూర్యకళ. ♦—

సూర్యకళ విషయము కొంతవఱకు పైఅంశలోనే సందర్భమునుబట్టి విమర్శించితిని. ఇది ప్రకృతితోఁ బ్రకృతిలో బింబ ప్రతిబింబ న్యాయముగ స్థూల కారణరూపుఁడుగ శుద్ధసత్త్వములో రజోగుణముతో నధోముఖముగ నీబ్రహ్మాండమునందు రజోగుణ సంబంధోష్ణ దాహకశక్తులతో ఆత్మచైతన్య మీలాగున జీవరూపముగ జీవాత్మగ విరాజాదిగ సర్వజీవరాసులందు వ్యవహార హేతుభూతముగ బంచభూతముల మధ్యలోఁ దేజోంశభూతముతో భూతాధారముగ ఆత్మచిత్స్వరూప చైతన్యాంశముతో సూర్యరూపమై నేత్రాధిష్ఠానమైయున్నది. దీనికాధారముగ శుద్ధసత్త్వములోఁ దమోంశగ నధోలోకమున అగ్నిగా నిదే ప్రతిబింబ స్వరూపమైయున్నది. ఈఅగ్ని ఉష్ణదాహక గుణాదులు గలిగియున్నది. ఇవియేసృష్టిస్థితిలయాది గుణకారణశక్తులు. ఇవియేప్రమాదములు, ఆవరణములు. వీటిభేదనమే సూర్యపుటభేదనము. అందుచేత నీలోకమున నిది ప్రథమకారణముగ నుండుటచేత ప్రథమోపాసనగ ఆధారాది ఆజ్ఞాచక్రాంతము వఱకుఁ బ్రధానముగ నున్నది. దీనిపైననే సోమోపాసన. ఈశ్వరవిరాడ్దేహమందీలాగున నున్నందుననే మనదేహమునందుఁ

గూడ దదంశగానున్నది. అందుచేత విరాడాదులుగూడ నీఉపాసనాక్రమముతోనే ఉపాసించి ధన్యులై మరల మనలనుపాసింపఁజేసిరి. మనకేకాదు. విరాడీశ్వరులు సహితము పరాశక్తినుపాసించిరి. మనమెంతటివారలము? సజాతీయత్వము, సమానత్వము వాక్కులతో సులభమగునేమోకాని ఫలానుభవములో నంతలోనేయుండదు. పృథివీభూతాదులు తమయందలి యగ్నినశించగానే నశించి యుపరిభూతమగు జలభూతములోఁజేరును. మరల నచటనున్న అగ్ని నశించగానే తదుపరిభూతమగు తేజోభూతమునఁ జేరును. అచ్చటనున్న సూర్యతేజస్సు నశించగనే వాయువులోఁజేరును. మరల నావాయువాకాశములోఁ జేరును. ఆవలనే ఆత్మానందామృతాంశమగు స్వరూప సచ్చిదానందములోఁజేరును. అందుచేత విరాడీశ్వరులాదిగ బ్రహ్మాదిదేవతలు, ఋషులు, అవతారులు, బ్రహ్మమానసఋషులు మనువులాదిగ సర్వులు శ్రీమహావిద్యోపాసకులై ధన్యులైరి. శ్రీమహావిద్యాంశమే శ్రీవేదమాత గాయత్రీ మంత్రానుష్ఠాన సంధ్యాదేవి. ఈకారణములఁబట్టి మనకు నిత్య నిరంతరోపాస్యముగ ఉపనయనమున సంధ్యాదేవి నుపదేశించి మహర్షులు మనల ధన్యులఁగావించిరి.

కళలో (బ్రకాశము స్వరూపమున్నది. అందుచేత చంద్రకళయు, సూర్యప్రకాశ చైతన్యము నీరెండును విదితముగాబహిఃప్రకాశముతోనే దేవునియందుఁగాని యే దేవియందుగాని ధరింపబడిమనకు దెలియులాగునఁ బ్రకాశించునో యట్టివారలే దేవానదేవతలని పరాపరులని సర్వదా ఉపాస్యులని తెలియవలెను. ఇంతకంటె వేరుదాహరణము లేల.

ఓం తత్సత్.

—•—

చంద్రోదయాస్తమయ సంధిపర్వకాలాదుల వివరము,

చంద్రుఁడు మనకుఁ బశ్చిమములో సూర్యునినుండివరుణునిలోఁ బ్రతిబింబితుఁడగుచున్నాఁడు. వరుణునిలోఁ (జలభూతములో) బ్రతిబింబించుటచేత శీతాంశముతో శీతకరుఁడుగను, జలయోగకారకుఁడుగను నాయెను. ఓషధులకు ముఖ్యాధారము జలముగాన ఓషధీశుఁడాయెను. చరజీవగాసులకు నాఓషధి అన్నరూపముతో ముఖ్యప్రాణాధారమాయెను. ఇటులనే పరస్పరసంబంధములుగా సృష్టికా

ర్యక్రమముండును. పంచభూతములు .తమంతకుఁదాము తనచుట్టును బ్రళయము వరకుఁదిరుగుచు రూపనామభేదములతో ఒకదానికొకటి కార్యకారణములుగా ఆధారాధేయములుగా ఁబరిభ్రమణలుగల ప్రక్రియతో లీనములగుచుండును స్వపరిభ్రమణ నిలుచుటే ప్రళయమునకుఁగారణము. అంతవరకుఁ గాలకర్తవశమై యుండును.

ప్రతిభూతము తిరుగుటలో నాభూతకాలమాన సంజ్ఞలేర్పడుచుండును. ఈ కాలమానసంజ్ఞ నాయాభూతాదుల గమనకాలమునుబట్టి యొకదానికంటె నొకటి స్థూల సూక్ష్మ కారణాదుల ననుసరించి ఊర్ధ్వమధ్యాధోభాగ స్థానాదులననుసరించి భేదములుగ నుండును. అందుచేతనే పృథివీభూత మతిస్థూలతతో దినసంఖ్యాహో రాత్రముల సంజ్ఞగను, చంద్రుఁడు పక్షములతో అహోరాత్ర సంఖ్యాసంజ్ఞగను, సూర్యుఁడయనములతో అహోరాత్ర సంజ్ఞగను, ధ్రువుఁడు సావత్సరాత్మక సంజ్ఞగను, దదుపరి బ్రహ్మామనువులయుగ సంజ్ఞతో అహోరాత్రములసంజ్ఞగనునుందురు. కాలమానసంఖ్యాసంజ్ఞ లతిదీర్ఘ భేదములుగా నొకదానికంటె నొకటి యతిశయించిన దీర్ఘముగనున్నవి. ఈదినసంజ్ఞతో మిగతకాలసంఖ్యలను పక్షర్త్వయన సంవత్సరాదులను గణింపవలెను.

మనకుఁ జంద్రునిచేఁ దిథులేర్పడెను. ఈతిథులు జలభూత భ్రమణతోఁ జంద్రునకేర్పడిన పంచదశకళల ననుసరించి వృద్ధిక్షయాదులతో శుక్ల కృష్ణపక్షము లేర్పడెను. చంద్రుఁడు మనకుఁదూర్పుదిక్కున అస్తమించును. (సూర్యునితోఁగలి యును). చంద్రుని ఉదయాస్తమయములు సూర్యునియందే కలుగుచుండును. ఈ రెండును సంధ్యలు. సంధ్యలేపర్వములు. ఈపర్వములు వేదమాతగాయత్రీదేవికిఁ జాలముఖ్యములగుటచేత గాయత్రీ జపసంఖ్య అంగుళీపర్వసంఖ్యలతో గణించుట ఉత్తమమని శాస్త్రములు శాసించెను. పర్వము లైదువిధములు. (౧) ఉదయా స్తమయకాల పర్వములు, (౨) పౌర్ణిమామావాస్యలు, (3) కర్కాటక మకర సంక్రాంతులు, (౪) యుగాదులు, (౫) మన్వంతరములు. ఇవి సంధిపంచ పర్వములు. మహాదీర్ఘసంధులు భూతప్రళయాదులు. వీనికతీతము బ్రహ్మప్రళయము. మిగతవిసంధిపర్వములు సామాన్యములు.

పృథ్వీలోకమునకు భూభ్రమణతో నొకప్రదక్షిణ మొకదినము. వరుణ లోకమునకు జలభూతాధిదైవతమగు చంద్రభ్రమణతో నుభయపక్షములొకదినము. తేజోభూతలోకమునకు సూర్యభ్రమణతో నయనద్వయ మొకదినము. ఇటులనే

తదూర్ధ్వాది లోకాదులకు వాయుభూతము లోకాదులలో మనువులతో దినము బ్రహ్మకుఁగలుగుచుండును. వీటిననుసరించి మాసములు అయనములు సంవత్సరములు గణనయగును. శుద్ధపాడ్యమ్యనంతరము చంద్రోదయసంధి కాలము శుద్ధపూర్ణిమమధ్యకాలము మధ్యాహ్నసంధిపర్వము బహుళామావాస్యనాడుచంద్రుఁడు సూర్యునియందు లయమగుటచే అస్తమయ సంధిపర్వమగును. ఇదివరుణలోకమున కొకదినము. ఇటులనే తేజోలోకములో సూర్యునిఁబట్టి గ్రహించవలెను. ఈసంధులు భూభ్రమణతోఁ బృధివీలోకములో భూభాగార్ధభాగాంతముతో నొకసంధిగను మరొకభాగార్ధముతో మరొకసంధిగను నుండును. ఇటులనే సర్వభూతలోకాదులందును ఊహించవలెను ఇవియే చంద్రసూర్యసంధిపర్వములు. శింశుమారములో గలగునదయునసంధిపర్వము జలభూత భ్రమణతో జలభూతము సూర్యునిసమీపించుచు ప్రారంభించినదానిలో సూర్యప్రతిబింబిత బింబమే శుక్లపక్ష చంద్రాకారముదినదినము కళలతో అభివృద్ధికాంచును. సూటిగా జలభూతమధ్యలోఁగల భ్రమణకాలమే సంపూర్ణప్రతిబింబిత పూర్ణిమాచంద్రుఁడు. మరల క్రమముగా భ్రమణతో జలభూతముప్రక్కకుఁబోయి తిరుగుటలో దానియందు బ్రతిఫలించినదే క్షీణచంద్రుఁడుగ కృష్ణపక్షముగ ఉభయపార్శ్వములుభయ పక్షములాయెను. ఒకభూతముచుట్టు మరొకభూతమధోభాగములోనుండి తిరుగును. ప్రతిభూతమునిటులనే ఇదిసహజము. చంద్రవృద్ధిక్షయములే సముద్రవృద్ధిక్షయాములకుఁగారణము చంద్రచారమే పితృకాలమానము. సూర్యచారమే దేవతలకాలమానము. ఇటులనే ధ్రువునితో మనువుఁకును, మనువులచారముతో బ్రహ్మకుఁగాలమానము. ఈత్రివర్గములో సూర్యుఁడే సర్వులకు దిశలకుఁగారణుఁడు. ఒకభూతమున కొకవిధభ్రమణయు, మరొకభూతమునకు మరొకవైపు భ్రమణాలున్నవి. అన్నిటికి నొకేవిధముగ సమానదిశభ్రమణాలు లేవు. అందుచేత ఒక్కొక్క లోకమునకు ఉదయాస్తమయములు పూర్వపశ్చిమలు భేదములుగఁ గలుగుచున్నవి.

జలభూతాధి దైవతముగు చంద్రుఁడీలాగునఁ దేజోభూతాధి దైవతముగు సూర్యునిచుట్టు తిరుగుటలో శుక్ల కృష్ణములతో మనపృథివీలోకమునకు రాత్రిలందుఁ బ్రకాశమాన రూపుఁడగుచు తన అమృతకిరణ జాలములచే మనమున్నదిశగాఁ దిరుగుచు ఓషధులకును మనకును అమృతత్వమును గలుగఁజేసి సంరక్షించుచుండును. కృష్ణపక్షములో నాచంద్రుఁడు దేవలోకముగు స్వర్గమువైపుగాఁ దిరుగుచు నాదిశను దేవతలకు అమృతపానభాగ్యుఁడుగా అమృతరూపుఁడై క్రమముగా నాపక్ష

మంతయు సురలకు వరుసగాఁ బానయోగ్యుఁడగుచుండును. జలభూతార్ధభాగగోళ మొకపక్షము మనకును మరొకగోళార్ధభాగపక్షము దేవలోకనకు (దిరుగుటచే ఉభయలోకమునకుఁ జంద్రుఁడమృత కరుఁడగుచున్నాఁడు. ఇదేమనకు మాసముగను, జలభూతలోకరాసులకు దినముగను, స్వర్గలోకవాసులకు దినద్వాదశాంశముగవగను. (అనగా స్వర్గలోకవాసులకు అయిదుఘడియలకాలము.)

—•—

సూర్య త్రి వి ధ భే ద ము.

మత్స్యపురాణం.

[సూర్యుఁడు మూఁడువిధములుగనున్నాఁడు. పచనముతోఁ బావకుఁడనియుఁ దపింపఁ జేయుటచే సూర్యుఁడనియు, పచ్యాగ్నియనియు, జఠరాగ్నిచే వైశ్వానరుఁడనియు వైశ్వానరుడనియును జెప్పఁబడుచున్నాఁడు సూర్యతేజస్సు రాత్రులందగ్నియందుండును.

—○—

సూర్యుడు ఉదయాస్తమయములందు అగ్నిరూపు(డగుటకు (గారణము.

ఉదయాస్తమయములకుఁ గారణము తమస్సు. ఉదయమునకుఁబూర్వము తమస్సుచే నావరింపబడియుండును అస్తమయముగూడ తమస్సుచేతనే కలుగును. ఈతమస్సు మనకునుసూర్యునికిని మధ్యలో నీటి(నిడ) యోగ్యతోనున్నందుచేతఁ గలుగుచున్నది. ఇదిమనకుఁ బ్రకృతములోఁగలది మొదటితమస్సు. అదిలో తమస్సే సర్వజగత్కారణము. ఈతమస్సునందుఁ ద్రివిధములగు సత్వ, రజ స్తమోగుణము లున్నవి. ఈతమోగుణముచేతనే సంపూర్ణాద్వితీయ స్వప్రకాశానందాత్మతేజస్సు క్రమముగ మధ్యలో గల్పనలతో సత్వగుణముతో సోమరూపముగను, రజోగుణముతో బంగారుకాంతితో సూర్యుఁడుగను, తమోగుణముతో అగ్నిరూపముగ నెఱ్ఱగను, నగుచున్నది. సూర్యుఁడు త్రివిధగుణములతో నాయాలోకాదుల గుణముల ననుసరించును. మనది తమోగుణప్రధానమైనందుచేత నుదయమునందు

తమస్సునుండి వచ్చినపు డగ్నిరూపుఁడుగ సూర్యుఁడు గనఁబడుచున్నాఁడు. మధ్యాహ్నమునఁ దమోగుణము దూరమగుటచేఁ దెల్లగనుండును అస్తమయమందు మరలఁ దమస్సంబంధముతో నెఱ్ఱగఁగాన్పించును. త్రివిధగుణములు రూపములు సృష్టిలో సర్వమునకు నున్నవి. దీనికిఁ బ్రధానమైన మూలప్రకృతి స్వభావమే కారణము. అందుచేత ఉదయాస్తమయములం దగ్నివర్ణముగను నితరకాలమందు స్వచ్ఛముగ నగపడుచున్నాఁడు. ఒకముఖ్యోదాహరణము. మధ్యాహ్నమందు సూర్యబింబము స్వచ్ఛముగనే నగపడుచుండును. గ్రహణాదులం దీబింబమును జూడగోరువారలు ఒకఅద్దమునకు నల్లనిమసిపోగను కల్పించి చూచునపుడు సూర్యుడాయద్దమందు ఎఱ్ఱని అగ్నిరూపుడుఁగనే కానవచ్చుచున్నాఁడు. ఇటులనే శుద్ధశ్వేతముగా నున్నచంద్రుఁడను గ్రహణకాలమందు తమశ్ఛాయతో ఎఱ్ఱగనే యగపడుచుండును. కనుక అగ్నిరూపత్వమునకు తమస్సు నావరణమే కారణము. గుణములు రూపములు మార్పులగుట కిదియేముఖ్యకారణము ఇదిప్రకృతిసృష్టివైచిత్ర్యము. ఇట్టివైచిత్ర్యములేకున్నచో సృష్టిపరిణామ, వికారాదులు, మార్పులుబొత్తిగ కానేరవు. ఈప్రకృతిలేనిచో ఉన్నది ఉన్నట్టుగనే శాశ్వతముగ నుండెడిది. అప్పటికీసృష్టియులేదు. దీనినే ఆత్మస్వరూపమని జ్ఞానశాస్త్రములు నిర్ణయించెను ఈ నిశ్చయజ్ఞానము తెలియకపోవుట సర్వావస్థపరంపర దుఃఖములకుఁగారణము. శుద్ధజ్ఞానముకూడ నీత్రిగుణములతో మార్పులుచెందెను. తమస్సు జ్ఞానముతోఁ జాల ప్రమాదములకుఁ గారణము, ఇందుచేతనే సూర్యునికిఁ త్రిగుణాత్ముఁడని త్రిమూర్తిస్వరూపుఁడని (దీనిననుసరించి) త్ర్యవస్థలకుఁ గారణుడని బోధించిరి. దీనినే మన నిత్యసంధ్యావందనములోఁ దుదకు ఏకరూపునిగ ఁబ్రార్థించుచున్నాము. కాలభేదములతో ఉదయము, మిత్రుఁడనియు మధ్యాహ్నము, సవితృరూపుఁడనియు, సాయంకాలము వరుణరూపుఁడనియుఁ బ్రార్థించుచున్నాము. వ్యష్టిసమష్ట్యాత్మకముగ ఉపాసించుచున్నాము. ఈవిధములుగ సర్వకర్మసాక్షిగను దుదకు ఆత్మస్వరూపుఁడుగనున్నందుచేత జగదాత్మ సూర్యుఁడు ఉదయాస్తమయములందు అగ్నిరూపకారణముగా సర్వదా విడువక ముఖ్యముగ ఉపాసింపఁజేసిరి. సూర్యుఁడు అగ్నిరూపుఁడగుటచేతనే యీభూలోకములో అగ్నిప్రత్యక్షముగ నున్నందుచేత సర్వకర్మలకు అగ్నినిప్రధాన మొనరించిరి. అగ్ని తేజఃప్రధానమగుటచేత సర్వదేవతలు నగ్నిప్రధానులు. "అగ్నిప్రథమోదేవతాః" "అగ్నిముఖావైదేవాః"అని శ్రుతిపురాణములు.

—♦ మిత్ర వరుణోపాసనలకు వేదప్రమాణము. ♦—

తైత్తరీయ సంహిత కాండము ౬ - ప్రపాఠకము ౪ - అనువాకము ౮
మిత్రావరుణ గ్రహ బ్రాహ్మణము.

నవా ఇదం దివా న నక్త మాసీ దవ్యావృత్తం తే దేవా మిత్రా వరుణా వబ్రువ న్నిదం నో వివాసయత మితి తా వబ్రూతాం వరం వృణావహా ఏక ఏవావత్పూర్వో గ్రహో గృహ్యాతా ఇతి తస్మా దైంద్రవాయవః పూర్వో మైత్రా వరుణా ద్గృహ్యతే ప్రాణాపానా హ్యేతా యదు పాగ్ం శ్వన్తర్యామౌ మిత్రో ఽహ రజనయ ద్వరుణో రాత్రిం తతో వా ఇదం వ్యౌచ్ఛద్య న్మైత్రా వరుణో గృహ్యతే వ్యుష్ట్యై ॥ 3౬ ॥

—♦—

సూర్యునియందుగల రంగులకు గారణము.

సూర్యునియం దనేకరంగులున్నవి. ఈరంగులనేక గుణ కర్మఫలములకుఁ గారణము. ఈరంగులు ఏడువర్ణములుగనున్నవి, ఈ యేడువర్ణములలో మరల ననేకవర్ణము లుండుచున్నవి. ఈరంగులు సాత్వికాది గుణయుక్తములుగ నున్నవి. ఈజగత్తునకు సూర్యుఁడు సర్వకార్యకారణ మూలభూతుఁడుగాన సర్వము సూర్యుని యందున్నది. ఈ యేడురంగులు సప్తగ్రహము లకును, రూపకారణముగ నున్నవి. సూర్యప్రకాశముతో నీయేడు గ్రహములు ప్రకాశించుచున్నవి. సూర్యునియందుగల రంగులవరుస ననుసరించి గ్రహకక్ష్యామండలాదులున్నవి. శనినీలవర్ణముగను బృహస్పతి బంగారువర్ణముగను, అంగారకుఁడు ఎరుపుగను, శుక్రుఁడు పీతమిశ్రిత శుక్లముగను, బుధుఁడు కరపుపచ్చగను, చంద్రుఁడు తెల్లగనున్నాఁడు ఈగ్రహములుండుస్థలములు అంత్యములుగ నుండుటచే కక్ష్యలనియు, దిరుగుటచేత మండలములనియుఁ దెలియవలెను. వీటిననుసరించి వారములు, రాసులుఁగూడనున్నవి. ఈరంగుల ననుసరించి గ్రహములు సప్తధాతురూప ఫలములను, పదార్థములను, లోహాదులను, రుచులు మొదలగు సమస్తఫలములను జెప్పునవకాశములున్నవి. రాహు - కేతు గ్రహములు ఛాయా రూపులు. ఈ తమస్సుయొక్క చివరభాగము రాహువు

గను, మరొకచివర కేతుసంజ్ఞగనున్నవి. సూర్యునికి క్రిందిభాగములో నుండుట చేత వీటిఛాయ లప్పడపుడు సూర్యచంద్రుల నాచ్ఛాదించును. రంగులు సూర్యునియందు ఆవరణ శక్త్యులుగ గుణముల ననుసరించియున్నవి. ఈ సూర్యునిముందు వెనుకభాగములందు ఉపచ్ఛాయ లుండుటచేత వీటిని భార్యలుగఁ జెప్పిరి. మనలో నేడురంగులు ధాతురూపకముగ నున్నందుచేతనే రంగు తగ్గిపోవునో దానిననుసరించి సూర్యాదిగ నారంగుల ననుసరించిన గ్రహములు చాలవని వానిని జ్యోతిశ్శాస్త్రములో నారాధన తన్నివారణార్థముగఁ జేయమహర్షులు సిద్ధాంతీకరించిరి. సూర్యునారాధించినను అతనియందీరంగులన్నియు నుండుటచేత ఆరోగ్యభాగ్యము గలుగుననిగూడ చెప్పిరి. “ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్”అని ప్రమాణము. ప్రకృతి చికిత్సలో నీరంగుల ననుసరించిన విధానములున్నవి. ఈరంగులే సప్తఛందోరూప సూర్యరథాశ్వములు.

రంగులకుఁగారణము నీరు. ఈరంగులు నీటిలో ప్రతిఫలించి భిన్నరూపములుగ నగపడుచున్నవి. రంగులన్నియు మూలముగ తెలుపునుండియే కలుగుచున్నవి. తేజోభూతములో నీరంగులు స్పష్టముగ నగపడవు. ఇందుకు దృష్టాంతము మణులందును, వజ్రములందును, కిరణప్రకాశములకు అందులోని నీటిగుణమే కారణము. ఇచ్చట తన్మాత్రస్వరూపముతో నున్నవని తెలియవలెను. ఇంద్రధనస్సుగూడ నీరంగులతో నుండును. ఇంద్రధనస్సు వర్షాకాలమునందుఁదప్ప యితరకాలములందగపడదు. రంగులకు జలగుణమే ముఖ్యకారణము. తేజస్సు జలములో ప్రతిబింబితమై జలగుణముతో ననేక వర్ణవిభాగము లగును. ఈజలము సూర్యునియందుఁగూడ సూక్ష్మరూపముతో నున్నందుచేతనే రంగులుండును. “యోపాం పుష్పం వేద”యను మంత్రములో అన్నిటికిని బ్రమాణముగనున్నది. జలబిందువులందు సూర్యప్రకాశముతోఁ జాలరంగులుగ నగుబడుచుండును. తేజోభూతము క్రింద జలభూతముండుట చేతనే రంగులు సూర్యునిక్రిందనే యగుపడును. తేజోభూతమున ఉపరిలోగల వాయుభూతములో రంగులగపడవు. శుద్ధతేజస్సుగూడ నగుపడకపోవచ్చును. భూతగుణముతో స్థూలముతో ప్రతిక్షేపింపఁబడి కానఁబడుచుండును. రంగులు సర్వదా ప్రధానశ్వేతవర్ణమున నున్న సహజముగ సృష్టితో ననేకరంగు లగుచుండును. ఇందుకు దృష్టాంతము. గ్రుడ్డు తెల్లని కాయయందు పక్వానంతరము క్రమముగ కొంచెము పసపుఛాయ:దిగ్గాప్రారంభించినదేమరల యెరుపుగను తర్వాత కేసరివర్ణముగను దుడకు నలుపవు. చుండును. తరాంత

వలయపురంగుపోయి మరల పూర్వరూపమగు తెలుపునే పొందును- ఈరంగులు పంచభూతాదులలో నుండుటచేత తజ్జన్యములగు తాటియుండు తప్పకయుండును.

—o—

మేషాదిరాసుల సంజ్ఞలు పర్వకాలములు దీప్తుల నామసంఖ్యలు ఋతువిశేషాదులు,

(౧) ఇంద్రుడు = ఇంద్రరూపముతో స్వర్గమునందుండి దేవతల వైరులను ధ్వంసము జేయుచున్నాడు.

(౨) ధాత = సమస్త జీవజంతువులను సృష్టించును.

(3) పర్జన్యుడు = ప్రకాశమండలముతో దనకిరణములచే జలమును ఆరు మాసములు గ్రహించి వర్షమును గురిపించును.

(౪) త్వష్ట = (వనజమిత్రుడు) ఈవృక్షములను ఓషధులను పెంచిపోషించును.

(౫) పూష = అన్నమునందు పుష్టినిగలుగజేసి ప్రజలను వృద్ధిబొందించును.

(౬) అర్యమ = అర్యమయను వాయువుతో క్షమను గలుగజేయును.

(౭) భగ = త్రిదశతతి నాశ్రయించి పస్మ్మద మొసగుచుండును. ప్రాణి శరీ బరంబులందుండును.

(౮) వివస్వాన్ = జఠరాగ్నియందుజేరి జీర్ణపఱచి బలమునువృద్ధిజేయుచుండును.

(౯) విష్ణు = దేవతలందుజేరి శత్రువులను నాశనముచేయును.

(౧౦) అంశుమాన్ = మంచిగాలినిచ్చి ఆహ్లాదము, బలమును గలుగజేయును,

(౧౧) వరుణ = నీటియందుజేరి ప్రజలను శక్తిచే వృద్ధిచేయుచుండును.

(౧౨) మిత్ర = జగద్ధితమును జేయును.

సూర్యునకు సహస్రాంశుడనిపేరు - వెయ్యికిరణములుగలవాడు. చంద్ర, మేధ్య కాంత, జ్యోత్స్నలు అను అమృతకిరణములు ౪౦౦ ఇవి వర్షమును గురిపించును. ఇవిచంద్రునియందుండును. చంద్ర, తార, అగ్నులను శీతగుణములు గలిగిన 3౦౦ కిరణములు హిమమును గురిపించును. ఇవిమిగులపవిత్రములు సంతోషకరములు, శుక్లములు, శుభములు, గోవులు, విశ్వభృత్తులు మొదలగునవి 3౦౦ వందలు. ఇవి ఆతపమును గలుగజేయును. ఋతుభేదములచే సూర్యకిరణభేదములు గలుగును. వీటికే త్రినాభిచక్రమనిఅర్థము. త్రికాలములకే త్రినాభులనిపేరు.

రాసులు. సంజ్ఞలు.	పర్వఘటియలు.	మాసములు.	నామములు.	దీప్తికిరణము.
౧ మేషరాశి విషుసంజ్ఞ	ప్రాగూర్ధ్వ పంచదశ ఘటికా పుణ్యకాలము దశదశేత్యేకే	చైత్రి మాసము.	విష్ణువు	౧౨౦౦
౨ వృషభము విష్ణుపదము	పూర్వాః షోడశ	వైశాఖ	అర్యముడు	౧౩౦౦
౩ మిథునయు షడశీతి	పరాః షోడశ	జ్యేష్ఠ	వివస్వంతుడు	౧౪౦౦
౪ కటకము అయన	పూర్వాస్త్రింశత్	ఆషాఢ	అంశుమంతుఁడు	౧౫౦౦
౫ సింహము విష్ణుపద	పూర్వాః షోడశ	శ్రావణం	పర్జన్యుఁడు	౧౪౦౦
౬ కన్య షడశీతి	పరాః షోడశ	భాద్రపద	వరుణుఁడు	౧౩౦౦
౭ తుల విషుసంజ్ఞ	ప్రాగూర్ధ్వం చ పంచదశ, దశ,దశేత్యేకే	అశ్వయుజము	ఇంద్రుఁడు	౧౨౦౦
౮ వృశ్చికము విష్ణుపద	పూర్వాః షోడశ	కార్తికం	ధాత	౧౧౦౦
౯ ధనుస్సు షడశీతి	పరాః షోడశ	మార్గశిర	మిత్రుఁడు	౧౦౦౦
౧౦ మకరము అయన	పరాశ్చత్వారింశత్	పుష్య మాసము	పూష	౯౦౦
౧౧ కుంభము విష్ణుపద	పూర్వాః షోడశ	మాఘము	భగుఁడు	౧౩౦౦
౧౨ మీనము షడశీతి	పరాః షోడశ	ఫాల్గుణము	త్వష్ట	౧౦౦౦

కిరణముల నామములు.	వర్ణములు.	ఋతువులు వర్ణములు.	వివరా
విష్ణు కిరణములు		వసంతఋతువు పీతవర్ణములు కపిలవర్ణములు	ఈ కిరణము లుత్తరాయణములో వృద్ధియగుచుండును. (మకరాది మిధునాంతరాసులు) దక్షిణాయనములోన క్షీణుడగును. సలిలమే పరిధిగా నావహించి సూర్యుడుండును.
క్రాంతులు గభస్తులు		గ్రీష్మఋతువు బంగారువర్ణము	
అరుణగభస్తులు మయూఖ కిరణములు	ఎఱుపువర్ణము మయూఖ వర్ణము	వర్షఋతువు శ్వేతవర్ణము	సూర్యుడెనిమిది లేక ఆరుమాసములు జలమును గ్రహించును. ఆవల వర్షించును సూర్యుడు తీక్ష్ణకిరణములతో జలమును గ్రహించి చంద్రునికిచ్చును. చంద్రుడు వాయువునాడులతో ఆకసమున విడుచును.
రచనలు దీప్తులు		శరదృతువు పాండువర్ణము	
ఘృణులు జ్యోతిస్సులు	వెన్నెల వర్ణము	హేమంత ఋతువు తామ్రవర్ణము	ఈనాడులు, వాతాతివాత దహన జలనాడులు: ఆవిరి, ధూమము, అగ్ని, వాయువులే మేఘములు. జలమును ఆకర్షించి యుంచుకొని ఆవల వాయు
కిరణములు ఘృణులు	మయూఖ వర్ణము.	శశిఋతువు లోహిత వర్ణము	నాడులతో గాలగుణకర్మానుసారముగ వర్షించును. సూర్యుడు నాలుగువిధములుగ జలమును గ్రహించును.

కొన్ని పదముల విశేషార్థము,

భూతము:- పంచభూతములకును, సత్యమునకును, ప్రాణిమాత్రమునకును, అతీతకాలమునకును, సదృశవస్తువునకును సమన్వయము.

కిరణః:- కిరతి తమఇతి కిరణః=తమస్సును పోగొట్టునది.

గభస్తిః - పోవుచు ప్రకాశించునది.

ఘృణిః - జలమును జారనిచ్చు కాంతి.

మరీచిః - ఈదీప్తిచేత క్షుద్రజంతువులుగాని, అంధకారముగాని నశించును.

మేరు - మినాత్యసురానితి మేరుః — అసురులను హింసించునది. మిఙ్ — హింసాయాం మినోతిక్షిపతి శిఖరై ర్జ్యోతీంషీతి మేరుః=శిఖరములచే నక్షత్రాదుల వహించునట్టిది. డుమిఞ్ ప్రక్షేపణే. సుష్ఠు మనోతీతి సుమేరుః=మేరుశబ్దమునకు. హేమ మయోద్రి ర్హేమాద్రిః=బంగారు కొండ రత్న మయాస్సానవోయస్య సః=రత్నసానుః. రత్నమయములైన చఱులుగలది. సురాణామాలయ స్సురాలయః=సురులకు స్థానము.

—♦ దేవతల ఆధిక్య వివరము. ♦—

అమరాః=చావనివారలు, నిర్జరాః=ముదిమిలేనివారలు. దేవాః=క్రీడించువారలు, త్రిదశాః=ఉత్పత్తిస్థితి నాశనములేనివారలు, అనగా యెల్లప్పుడును బంచవింశతి వార్షికాః=సర్వదా 25 సంవత్సరముల వయస్సుగలవారుగ నుందురు. త్రిదశాః=ముప్పదిమూడ్లకులోబడినవారలు.

విబుధాః = విశేషముగా నెఱింగినవారలు. సురాః=ఐశ్వర్యయుక్తులు లేక భక్తిచే నిచ్చిన హవిరాదులను లెస్సగాగ్రహించువారలు, లేక శుభమును జెప్పెడువారలు, లేక సముద్రమునందు బుట్టిన అమృతమును ద్రావినవారలు, లేక లెస్సగా వాంఛిత ఫలములనిచ్చువారు. సుపర్వాణః=లెస్సగా అభీష్టముల నిండించువారలు. శుభకరమైన యుత్సవములు గలవారలు. స్వర్గమునకు ప్రభువులు. లేఖాః—కంఠ హస్తపాదములందు మంచిరేఖలు గలవారలు. ప్రాణులకు శుభఫలమును వ్రాసెడువారలు. ఋభవః=సత్యముతోఁబుట్టినవారలు. అస్వప్నాః=నిద్రలేనివారలు. అమర్త్యాః=చావనివారలు, అమృతము అన్నముగా గలవారలు. బర్హిర్ముఖాః=అనగా అగ్నియందు హోమము చేయబడిన హవిరాజ్యములవలన

ధృప్తి జెందువారలు. క్రతుభుజాః=యజ్ఞమందు భుజించువారు. గీర్వాణాః= శాపరూపమైనవాక్కు బాణముగా గలవారు.

శరవర్యాః=వ్యాపారమునుగాని దినమునుగాని చెరచునది. అన్నిటిని స్వల్పముగా జేయునది రాత్రియందు ప్రథమ యామము జేష్టాసమయము. అంత్యయామము=విబోధకాలము. నీరెంటిమధ్యయామము సగము.

విభావరీ=సూర్యకాంతినిగప్పునది. చంద్రాదులచేఁ బ్రకాశించునది.

అనుమతి=ఒకకళ తక్కువైన చంద్రుడుగల వెన్నెల; దీనియందు దేవతలు పితృసహితులై సేవగొరకుఁ దలఁపఁబడుదురు.

—o—

సూర్యుని ఆరోహణావరోహణ క్రమముతో తీవ్రమాంద్య సమగతులకు గారణము.

శింశుమారగతితో సూర్యునికి ఆరోహణావరోహణ క్రమముతో తీవ్రమంద సమగతులేర్పడుచున్నవి శింశుమారమర్ధ చంద్రాకృతిగల రెండుభాగములుగ నున్నది. దీనినే బాహ్యవలయమనియు అంతర్వలయమనియు నందురు. బాహ్యవలయము మనదృష్టిలో ఈశాన్యమున నుండి కర్కటక రాశ్యాదిగ నారురాసుల వరకు అవరోహణక్రమముతో క్రిందికి దిగుచు తుదకు ధనూరాశ్యంతమగునప్పటికి ఆగ్నేయభాగమునకువచ్చి చేరును. శింశుమారముయొక్క యీభాగార్ధము నిడివి కొంచెమెక్కువగ అవరోహణ క్రమముగనుండును. అందుచేత నీరాసుల ప్రమాణ ఘటియలు ఉత్తరాయణరాసులకంటె నధికముగ నున్నవి. ఈదిశలో డిగ్రీలుగూడ నూటయెనుబదారున్నట్లు పురాణములందుఁ జెప్పఁబడినది. ఇదిమనలెక్కతో నారుమాసముల కాలమగును. మనదేశములో సహజముగ రైతులు దీనినే దిగు పొద్దుకాలమని యందురు ఈమాసములు పగలు పొద్దుతక్కువగను. రాత్రి అధికముగనుండును. రాసులఘడియలధికములుగ నుండినను దిగుడుచే తీవ్రగతిగ నుండుటచేత సరిపోవును. దీనినే దక్షిణాయనమనెదరు. ఈమార్గమధ్యలోఁ దులారాశియున్నది. ఈరాశియందుమాత్రము సమగతిగ సూర్యుఁడుండును. అప్పటికిఁ బగటిభాగము, రాత్రిభాగము సమానఘడియలుగ నుండును. అందుచేత

సమగతియని విషుసంజ్ఞగఁజెప్పబడెను. కటకము, సింహము, కన్య, వృశ్చికము, ధనస్సులలో సూర్యుఁడున్నప్పుడు ఒక్కొక్క ఘడియప్రకారము పగలు ప్రొద్దు తగ్గుచుండును. దీనికిఁబంచాంగములందు అహఃప్రమాణమునఁ దెలుపుచుందురు. దీనినిఁబట్టియే సూర్యుని ఉదయాస్తమయకాలమును గని పెట్టు నవకాశము న్నది. సూర్యుఁడు శింశుమారచక్రములోఁ దిగుటచేతఁబగలు ప్రొద్దుతీవ్రగతితో తక్కువగను రాత్రియెక్కువగను నుండును మనలోకానుభములోఁ గూడ సూర్యుడు ఈశాన్యదిశనుండి క్రమముగఁ గ్రిందికిదిగివచ్చుచు తుదకు ధనురాశ్యంతమునకు ఆగ్నేయదిశకు వచ్చుట చూచుచున్నాము. శింశుమారచక్రము యొక్క నీయీభాగార్థము ధనురాకారముగ నుండుటచేత పైనుండి క్రిందికి వచ్చుటలో త్వరగా దిగుటచేత తీవ్రగతి గలిగియుండును. ఈగతి సూర్యబింబము యొక్క భాగార్ధమునకు మాత్రమే సూర్యుఁడు తానున్నచోటుననే స్వపరిభ్రమణ కలిగియుండును. దీనిని, ఇతరులు సామాన్యముగ గ్రహించుట కష్టతరము. సూర్యుడుగూడ ధ్రువసంజ్ఞతో జేరినాడు. ధ్రువుడన్నను సూర్యుఁడన్నను నొకటే సమగతిమాత్రము శింశుమారముయొక్క యితరభాగార్ధవలయములోఁగల మేషరాశియందునను నుండును. శ్రీభాగవతములోఁగూడ శ్రీభక్త పోతనగారు పంచమస్కంధము అధ్యా. ౨. ఆ॥ మేషతులలయందు మిహిరుం డహోరాత్రులందుఁ దిరుగు సమవిహారములను, బరగ వృషభమాది పంచమాసముల నొక్కొక్క గడియరాత్రి దక్కి నడుచు॥ ౭౭ ॥ ఆ॥ మించివృశ్చికాది పంచమాసముల నొక్కొక్కగడియరాత్రి నిక్కినడచు దివసములందు నెల్లఁదిగజాఱు నొక్కొక్కగడియ నెలకు దప్ప్రకారమునను॥ ౭౮ ॥

—♦ ఆరోహణవిషయము. ♦—

సూర్యారోహణము నుత్తరాయణమందురు. ఆరోహణ యనగా క్రిందినుండి పైకెక్కుమార్గమని తెలియవలెను. ఎక్కుడుమార్గ మేదానికైనను మందగతిగనే యుండును. ఇదిసర్వులకుఁదెలసినదే. ఇది శింశుమారముయొక్క అంతర్వలయ భాగార్ధ దిశయని తెలియవలెను. ఈ భాగము నిడివివెనుకటిభాగమునకంటెఁ గొంచెము తక్కువగనుండును మందగతిని, మార్గము కలుచకును దగినట్టు లీభాగమున మకరరాశినుండి మిథునాంతమువఱకు గలనారురాసుల ప్రమాణఘడియలు తక్కువకలిమికిగలవి. ఇదిగాక ఆరోహణకుఁ దగినట్టుగా అహఃప్రమాణ మధిక

ముగ ఒక్కొక్క గడియ క్రమముగాఁ బగలు మిథునరాశివరకు హెచ్చుచుండును. రాత్రిఘడియలు తగ్గుచుండును. సూర్యుఁడారోహణవలన మందగతిగలిగి యుండుటచేఁ బగటిరాసు లారునుగాక యేడవరాశినిఁ బగలేపొందును కాన అహఃప్రమాణ మధికమై మిగిలిన యైదురాసులే రాత్రి మిగిలి కాలముతక్కువగును. హెచ్చుతక్కువలచే నన్నియుఁ దుదకు సరిపోవును. ఈమార్గమధ్యలో మేషరాశి యున్నదికాన నీమేషరాశియందు అహఃప్రమాణ తులారాశివలెనే సమగతితో నున్నది. అందుచేతనే యీరాశికి విషుసంజ్ఞ యేర్పడినది. ఈఉత్తరాయణములో సూర్యుఁడు ఆగ్నేయదిశనుండి ఈశాన్యదిశకు దినదినము క్రమముగ నెక్కుచున్నట్టుగఁ గనఁబడుచుండును. సూర్యుఁడుత్తరదిశకుఁ బోవుటచేత ఉత్తరాయణమని జెప్పఁబడెను. ఈ ఉత్తరాయణము దేవతలకుఁ బగలుగను, దక్షిణాయనము రాత్రిగనున్నది. ప్రతిరాశిని ముప్పదిభాగములప్రకారము పండ్రెండురాసులు మూడువందలఱువదిభాగములగును. ఇవియే సంవత్సరములో దినములు. రాసుల ముప్పదిభాగములే ముప్పది దినములై మాసముగనేర్పడెను. రాశిద్వయముతో ఋతువులుగను రాశిషట్కముతో అయనముగ కాలసంజ్ఞ యేర్పడెను. శింశుమారగతితో ఆరోహణముతో సూర్యబింబము మిగతభాగార్థము దిరుగును. శింశుమారచక్ర సంపూర్ణగతితో సూర్యబింబ మచ్చటనే గడియారములో మధ్యలోనున్న చక్రము మూలములోనే తిరిగినట్లు సంవత్సరాంతమున కొకచుట్టు సంపూర్ణముగఁ దిరుగును మకరాదిగనున్న యారురాసులఘడియల ప్రమాణ మరువదేడున్నరఘడియలగును. తుదకు అహఃప్రమాణ మిరువదేడున్నర ఘడియలకేనిలుచును కటకాదిగఁగల యారురాసుల సూర్యుడున్నపుడు ముప్పదిరెండున్నర ఘడియల అహఃప్రమాణముండును. ఈరాసులే అయనభేదములతోను, ఆరోహణావరోహణ భేదములతో రాత్రింబగళ్ల పరివర్తన భేదములతోనొకటి అహస్సుగను మరొకటి రాత్రికాలముగ నుండును. కాలభేదములు, గతిభేదములు, అహోరాత్రుల ఘడియలభేదములు, నన్నిటికిని ముఖ్యకారణము శింశుమార చక్రగతియే. ఇది ద్యులోకసంజ్ఞ.

ఇక మనలోక సంజ్ఞతో దక్షిణాయనములో సూర్యుఁడు కర్కటక రాశ్యాదిగ ఈశాన్యదిశనుండిఁ క్రిందికి వచ్చుటచేతఁ గర్కటకరాశి మన కుపరిలో నున్నందుఁజేత మనభూభ్రమణతో సూర్యుని వేడిమి తక్కువగుచున్నది. ఇది క్రమక్రమముగా దిగుటచేత మకరరాశికి వచ్చునప్పటికి దక్షిణదిశయగును. ఈరాశిమనకు దక్షిణమున నున్నదగుటచేత నీరాశినుండి సూర్యుఁడారోహణముతో నుత్తరమునకుఁ

బోనుపోను సూర్యుని వేడిమి క్రమక్రమముగ నెండలతిశయించు చుండును.

ఈకాలభేదములచేతను భూభ్రమణచేతను, శింశుమార భ్రమణచేతను, సూర్యుని ఆరోహణావరోహణములచేతను, సమీపదూరములచేతను, సూర్యరథ చక్ర త్రినాభిచేతను, త్రికాలములేర్పడెను. ఇదియునుగాక శింశుమారము తేజో రాశిభూత దిశభేదముచేతను మన కుపరిలో జలభూతరాశిదిశభేదముచేతను మన పృథివీభూతమున్న దిశభేదముచేతను వీటిభ్రమణలచేతను భగవన్నియామకముతో నీకాలచక్ర మీలాగునఁ గాలత్రయ గుణభేదములతో నడుచుచుండును. దీనిని మనము మార్పులెంతమాత్రము జేయలేము. కాలములుమూడు. అవి (౧) ఎండ కాలము, (౨) వర్షాకాలము, (3) చలికాలము, గాలి సర్వదాయుండును. జ్యేష్ఠాషాఢాదులం దతిశయించును. దీనిని ఋతుకాలముక్రిందఁ జేర్పఁలేను రాత్రులందు చలువదనముండుట సహజము. మనమున్నభూభాగము రాత్రిలపాం పతియగు వరుణదిశను బొందును. శింశుమారములో సహజక్రమముగా వృశ్చికాది నాలుగురాసులు స్వర్గలోకమందుకూడ రాత్రికాల సంబంధరాసులై యుండుటచేత చలువగుణముతో మనకు నీకాలము హిమ శిశిఋతువులుగా నున్నవి ఈ రాసుల కాలమంతయును శింశుమారమునుగూడ అపాంపతియగు వరుణదిశను జేరియుండుట చేత శీతకాలము అచ్చటివారలకును మనకును అది స్వర్గలోకములవారికి రాత్రికాలములోని భాగముగను మనకు నాలుగుమాసముల కాలముగను నుండును. ఈ లాగుననే ఎండకాలము ద్యులోకమునఁ బగటికాలమగునప్పుడు మనకు నాలుగు మాసములకాల మెండకాలముగనుండును. ఈ కాలము ద్యులోకమునం దుత్తరాయణకాలమగును. వారికిదే పగలు మనమున్న భూభాగము సూర్యుఁడున్నదిశకు భ్రమణతో జేరుటచేఁ బగళ్లయందు ఎండలతివేడిమిగా సూర్యప్రకాశముతోఁ గలుగుచుండును. మకరాది నాలుగురాసులు ద్యులోక వాసులకు ఒక్క పగటి భాగకాలమగుటచేత మనకీనాలుగు రాసులకాలములందు నెండలతిశయించి వేడిమిని గలుగజేయును మనభూభ్రమణతోఁ గాలమానమును గణించినచోఁ బ్రతిదినము నందీమూడుకాలములు మార్పులఁ జెంద సర్వదాయుండెడిది. మనయనుభవమటుల లేదు. ద్యులోకము ననుసరించి కాలవిడంబము కాలభేదములు జరుగుచున్నవి.

—o—

సూర్య చంద్రుల గతి విశేషము.

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౦

అతఊర్ధ్వం ప్రవక్ష్యామి సూర్యాచంద్రమసోర్గతిం। సూర్యాచంద్రమసావేతౌ భ్రమంతౌ యావదేవతు। ప్రకాశతః స్వభాభిస్తౌ మండలాభ్యాం సమాస్థితౌ॥ ౫౭॥ సప్తానాంచ సముద్రాణాం ద్వీపానాంతు సవిస్తరః। విస్తరార్థం పృథివ్యాస్తు భవేదన్యత్ర బాహ్యతః॥ ౫౮॥ పర్యాసపారిమాణ్యంతు చంద్రాదిత్యౌ ప్రకాశతః। పర్యాసపారిమాణ్యేన భూమేస్తుల్యః దివంస్మృతం॥ ౫౯॥ అవతిత్రీన్ మాన్ లోకాన్ యస్మాత్తు సూర్యః పరిభ్రమన్। అవధాతుః ప్రకాశాఖ్యో హ్యవనాత్స రవిస్స్మృతః॥ ౬౦॥

—♦ సూర్యచంద్రమండల విస్తారగతి ♦—

అతః పరం ప్రవక్ష్యామి ప్రమాణం చంద్రసూర్యయోః। మహితత్వాన్మహీశబ్దో హ్యస్మిన్వర్షే నిపాత్యతే॥ ౬౧॥ అస్యభారత వర్షస్య విష్కంభంతు సువిస్తరం మండలం భాస్కరస్యాథ యోజనానాం నిబోధత॥ ౬౨॥ నవయోజన సాహస్రో విస్తారో భాస్కరస్యతు। విస్తారాత్త్రిగుణశ్చాస్య పరిణామోఽథ మండలం। విష్కంభో మండలస్యైవ భాస్కరాద్ద్విగుణః శశీ॥ ౬౩॥

—♦ పృథివి విస్తారః. ♦—

అతః పృథివ్యాం వక్ష్యామి ప్రమాణ యోజనైః సహ। సప్తద్వీప సముద్రాయా విస్తారో మండలంచయతు॥ ౬౪॥ ఇత్యేగదిహ సంఖ్యాతం పురాణం పరిమాణతః। తద్వక్ష్యామి ప్రసంఖ్యాయ సాంప్రతైరభిమానిభిః॥ ౬౫॥ అభిమానివ్యతీతా యేతుల్యాస్తే సాంప్రతైరిహ। దేవాయేవై హ్యతీతాస్తే రూపైర్నామభిరేవచ॥ ౬౬॥ తస్మాత్తు సాంప్రతైర్దేవైర్వక్ష్యామి వసుధాతలం। దివస్తుసన్నివేశోవై సాంప్రతైరేవ కృత్స్నశః॥ ౬౭॥ శతార్థకోటివిస్తారా పృథివీకృత్స్నశస్స్మృతా। తస్యావార్ధ ప్రమాణేన మేరోర్వై చాతురంతరం॥ ౬౮॥ పృథివ్యావార్ధవిస్తారో యోజనాగ్రాత్ప్రకీర్తితః। మేరుమధ్యాత్ ప్రతిదిశం కోటిరేకా దశస్మృతాః॥ ౬౯॥ తథాశత సహస్రాణి ఏకోనన వతిఃపునః। పంచాశచ్ఛ సహస్రాణి పృథివ్యావార్ధ విస్తరః॥ ౭౦॥ పృథివ్యావిస్తరం కృత్స్నం యోజనైస్తన్నిబోధత। తిస్రఃకోట్యస్తు విస్తారః సంఖ్యాతః సచతుర్దిశం॥ ౭౧॥ తథాశత సహస్రాణా మేకోనాశీతి రుచ్యతే।

సప్తద్వీప సముద్రాయాః పృథివ్యాస్తే వ్యవిస్తరః॥ ౨౨ ॥ విస్తారాత్ త్రిగుణం చైవ పృథివ్యాంతస్య మండలం। గణితం యోజనాగ్రంతు కోట్యస్త్వేకాదశ స్మృతాః॥ ౨౩ ॥ తథాశత సహస్రాంతు సప్తత్రింశాధికానితు। ఇత్యేతద్వై పరిసంఖ్యాతం పృథివ్యాం తస్యమండలం॥ ౨౪ ॥ తారకా సన్నివేశస్య దివియావద్ధిమండలం। పర్యాసః సన్నివేశస్య భూమ్యస్తావత్తు మండలం॥ ౨౫ ॥ పర్యాసపారిమాణ్యేన భూమేస్తుల్యం దివంస్మృతం। సప్తానామపిలోకానా మేతన్మానం ప్రకీర్తితం॥ ౨౬ ॥ పర్యాసపారిమాణ్యేన మండలానుగతేంచ। ఉపర్యుపరిలోకానాం ఛత్రివత్పరిమండలం॥ ౨౭ ॥ సంస్థితిర్విహితాసర్వా యేషుతిష్ఠంతి జంతవః। ఏతదండ కటాహస్య ప్రమాణం పరికీర్తితం॥ ౨౮ ॥

అండస్యాం త స్త్విమే లోకాః సప్తద్వీపాచమేదినీ। భూర్లోకశ్చ భువశ్చైవ తృతీయః స్వరితిస్మృతః। మహర్లోకో జనశ్చైవ తపఃసత్యశ్చ సప్తమః॥ ౨౯ ॥ ఏతే సప్త కృతాలోకాశ్ఛత్రాకారావ్యవస్థితాః। స్వకైరావరణైః సూక్ష్మైర్ధార్యమాణాః పృథక్పృథక్॥ ౩౦ ॥ దశభాగాధికాభిశ్చ తాభిః ప్రకృతిభిర్బహిః। ధార్యమాణా విశేషైశ్చ సముత్పన్నైః పరస్పరమ్॥ ౩౧ ॥ అస్యాండస్య సమంతాశ్చ సన్నివిష్టో ఘనోదధిః। పృథివీమండలం కృత్స్నం ఘనతోయేన ధార్యతే॥ ౩౨ ॥ ఘనో దధిపరేణాథ ధార్యతే ఘనతేజసా। బాహ్యతో, ఘనతేజస్తు తిర్యగూర్ధ్వంతు మండలం॥ ౩౩ ॥ సమంతాద్ఘనవాతేన ధార్యమాణం ప్రతిష్ఠితమ్। ఘనవాతాత్తథాకాశ మాకాశంచ మహాత్మనా॥ ౩౪ ॥ భూతాదినావృతం సర్వం భూతాదిర్మహతావృతః। వృతో మహానసంతేన ప్రధానేనావ్యయాత్మనా॥ ౩౫ ॥ పురాణిలోకపాలానాం ప్రవక్ష్యామి యథాక్రమం। జ్యోతిర్గణ ప్రచారస్య ప్రమాణం పరివక్ష్యతే॥ ౩౬ ॥

—♦ సూర్యచంద్రుల మండలము ♦—

ఈజగత్తులో సూర్యచంద్రుల భేదముతో రాత్రింబగళ్లని విపరీతవ్యవహార భేదములుగ మూలప్రకృతిమాయతో నజ్ఞానలోకమునందు ఉదయాస్తమయములతో పూర్వపశ్చిమ దిగ్భేదములుగ గల్పింపబడిన దేగాని సత్యముగు జ్ఞానదృక్కుతో నంతమాత్రమును భేదములేదు. దీనిననుసరించియే కాలభేదములున్నవి. శ్రుతిప్రమాణము తైత్తిరీయం "పూర్వాపరంచరతో మాయయైతౌ। శిశూక్రీడంతౌ పరియాతో అధ్వరం। విశ్వాన్యన్యోభువనాzభిచష్టే। ఋతూనన్యో విదధజ్జాయతేపునః" ఇది ఈవాయు పురాణమందుఁ జెప్పఁబడియున్నది.

సూర్యచంద్రులు భగవన్మాయచేఁ దమ కాంతితో నెంత తిరుగుచున్నారో ముందుజెప్పబడినది. ఈఅండ కటాహములో సప్తద్వీప సప్తసముద్రము లందును నీవ్యవహారిక స్వర్గమని జెప్పబడుచున్న యీయాకాశమంతయు మండలాకారముతో దిరుగుచు ప్రకాశింపఁజేయుచున్నాడు. ఈలాగుననే పార్థివాండమగు జీవదేహ పిండాంశములందును జఠరాగ్నిగా మండలముతో త్రికరణములను బొంది హృదయాకాశాదిత్యుఁడై ప్రకాశించి సర్వవ్యవహారాదులను జేయుచున్నాఁడు.

అవతీతిజం - అని అవధాతువు ప్రణవార్థకమై అటులనే రౌతీతిరవిః - అని రవధాతువు నాదార్థకమై సకలజగద్రక్షక మగుచుండుటచే ప్రణవార్థకమగు మనోమయుఁడే రవిశబ్దార్థమగు సూర్యుడని గ్రహకోష్ఠములోఁ జెప్పబడుచున్నాడు.

సూర్యచంద్రుల మనోవాక్కుల మండల ప్రమాణ మెటులన, సకలదేవ తీర్యఙ్మనుష్యాది మహాత్మ్యమునకు గుణభేదములతో మహీశబ్దము భూవాచక మగుచు. జంబూద్వీపములోఁగల నవవర్షములోని పాతపదము యొక్క ప్రతిసర్గార్థము ననుసరించి వాగర్థ శక్తిపాత న్యాయముచే భూమధ్యాక్షమగు నీభరతవర్షమే మహీశబ్దార్థమగును. భూమండల త్రినాభిచక్ర విష్కంభమునకు భారతవర్షము స్థానమగుటచే దీనివిస్తారము ననుసరించి సూర్యమండల విస్తారమును ముందుగాఁ దెలియవలెను.

భామసూర్యమండలవిస్తారము తొమ్మిదివేల యోజనములు. దీనికంటె మూడంతల పరిమాణము అంతరిక్ష సూర్యమండల పరిణామమున్నది. ఈ అంతరిక్ష సూర్యునికి భామసూర్యమండలము విష్కంభస్థానమగునట్లే, అంతరిక్షసూర్యుఁడు కూడ తనకంటె మూడవస్థానములో ఉపరిలోనున్న సత్యలోక చంద్రమండల విస్తారమునకు రెండంతలధిక పరిమాణమున్నందుచేత నీమండలమునకు అంతరిక్షసూర్యమండలము విష్కంభముకాగాఁ బ్రకాశించుచున్నాడు. పృథివి ప్రమాణము యోజనములను సప్తద్వీప సముద్రావధిగా మండలవిస్తారమును లెక్కించవలెను

శాస్త్రపురాణము లందుఁ జెప్పిన పరిమాణము కేవల పరమార్థతత్వ జిజ్ఞాస చింతతో కర్మయోగాదులతో దేవత్వ మన్వంతర కల్పపరిమాణమునకు ఆధునిక కేవల ప్రకృతి ప్రత్యక్ష ప్రమాణకాల పరిణామములకును అభిప్రాయభేదము లుండును.

ఈలాగున పృథివీవిస్తారము యేబదికోటుల యోజనములున్నది. ఇందులో కొంతభాగము మేరుపుయొక్క చతుర్దిగంత రాశమని జెప్పఁబడుచున్నది. మేరువ

నుండి ప్రతిదిక్కునకు పదునొకండు కోటుల యోజనవిస్తారము పృథివ్యర్ధవిస్తారము. ఈప్రకారము మరికొందరు శతసహస్ర యోజనములనియు, యెనుబదితొమ్మిది యనియు, గొందరు పంచాశత్కోటియని చెప్పుచున్నారు. ఇది సమస్తభూగోళ ఘనపరిమాణము. కడపటచెప్పినవారల గణితప్రకారము ధ్రువస్థానమునకు నలుదిక్కులయందు, ఒక్కొక్కదిక్కునకు మూడుకోట్ల విస్తారమనియుఁ జెప్పబడినది. ఈవిధముగ మరికొందరు నూరువేల డెబ్బదితొమ్మిదియనియు భౌమమేరుమండలము మేరువకంటె త్రిగుణవిస్తారమనిరి.

ఈలాగున భిన్నమతములతోఁగాక సాంఖ్యశాస్త్రము ననుసరించియు యోగతంత్రముల ననుసరించియు, శివునితోఁజెప్పఁబడినవిగాక, యోగతారావళిలో శ్రీశంకరభగవత్పాదాచార్యులును, శ్రీమద్భాగవతములోను, భారతములో అష్టావక్రునికివందిఅను పేరుగల వరుణపుత్రునకు, సౌందర్యలహరిలో ౧౪-వ శ్లో॥ క్షితౌషట్పంచాద్విసమధిక పంచాదశ దుదకే హుతాశ ద్వాషష్టిశ్చతురధిక పంచాశదనిలే దివిద్విషట్త్రింశ న్మనసిచ చతుష్షష్టిరితియే మయూఖాస్తేషా మప్యుపరి తవపాదాంబుజయుగం అనియు పృథివి మొదలుజేసి మనఃపర్యంతముగ పరిసంఖ్యానము వర్ణించి చెప్పిరి. తత్కాలీన జ్యోతిర్మయూఖములును ప్రణవమందే నామరూపాంశములతో సుప్రతిష్ఠములై యున్నవనియు, ఆప్రణవమును, వేదాంతములం దేకరూపమై ప్రకాశించుచున్న ఆత్మప్రకృతియందే లీనములై యున్నవి. ఇట్టిపరమార్థరూపుఁడే మహేశ్వరుఁడు. శ్రుతిప్రమాణం "యోవేదాదౌ స్వరః ప్రోక్తో వేదాంతేచ ప్రతిష్ఠితః। తస్యప్రకృతిలీనస్యయః పరస్సమహేశ్వరః" శ్రీమన్నారాయణోపనిషత్తు.

మండలత్రయ సన్నివేశముగల తారకాసన్నివేశమంతయు భూమశబ్దార్థమగు బ్రహ్మస్వరూపమే గావున తారకామండలమంతయు ప్రస్తుత వైవస్వత మన్వంతరములోనిదే. ఈభూగోళము చిత్త, స్వాత్యంతరాళ కన్యారాశిలోనేయుండి ఉదయించుచున్నట్టు అథర్వణవేదాంగ జ్యోతిష్యములోని శ్లో॥ శ్రవణస్యోదయే ప్రాచి కృత్తికాయాస్తథోదయే। చిత్రాస్వాత్యంతరే ప్రాచీనప్రాచీ చంద్రసూర్యయోః" అనువచనములోనున్నది. ఈవ్యవహారిక భూరాది సత్యలోకాంతము అలౌకిక వ్యాహృత్యర్థరూపముతో మూలప్రకృతి సంబంధమగు నీలోకాదుల ఉదయాస్తమయములు నీవ్యవహారిక చంద్రసూర్యులననుసరించి నిర్ణయింపఁగూడదని నిషేధమునుజెప్పెను. ఇంకను యజ్ఞసంబంధ శాలవేదికల దిఙ్నిర్ణయము లనంతములై యున్నవి. భూమరూపమగు తారకామండలముగల సన్నివేశమెంత పరిమితిగలదో

ఆకాశమండల పరిమితికూడ సమానమనియే యున్నది. ఇట్లుభూరాదిసప్తలోక పరిమాణముగూడ సమానమనియే తెలియవలెను. పృథివీలోకమునందును ద్యావాభూముల పర్యాస పరిమాణ్యముగల మండలాదులు ఉపర్యుపరిభాగములుగ ఛత్రాకారమువలె నున్నట్లుగ గణితముజేసి లెక్కించినను మిగిలియేయుండును. ఈలాగున నాయాలోకాములందున్న జీవరాసులు, వారిలోకసంస్థితి సమానముగనే యుండును. మాయాపరిమాణాండకపాలము లోపలనే భూరాదిసప్తలోకాదులున్నవి. ఈసప్తలోకములు పృథివీలోకమునకు సూక్ష్మములగు సప్తావరణములతో నావృతములై అనంతమూలప్రకృతిచే ధరింపబడియున్నవి. బ్రహ్మాండమున కావల మాత్రియు నీసప్తావరణములు మహదావరణములుగాఁ బదిరెట్లధికముగ నున్నవి.

ఈభూమండల ముప్పునీటిని బోలిన ఘనోదధి ఆవరణముగనున్నది. దీనిని విద్యున్మయమగు మేఘతేజస్సుచే నాక్రమించియున్నది. ఈ ఆగ్నేయ విద్యున్మండలము తిర్యగూర్ధ్వగతితో నున్నది. తరువాత జలవాయువుచేనవగా క్షుత్పిపాసలుగల ప్రాణవాయువుచే ధరింపఁబడి యాదివ్యమేఘ తేజస్సున్నది దీనిపైనఆకాశము. భూతములకాదియగు అహంకారమును దీనికుపరిభాగముగా మహత్తత్వము; దానిపైన అనంతమగు అవ్యక్తము ఆవరించియున్నది.

—o—

సూర్యోదయాస్తమయముల వివరము,

శ్రీవాయుపురాణం అధ్యా. ౫౦ - పుట. ౭౩.

శ్లో॥ లోకపాలో పరిష్టాత్తు సర్వతో దక్షిణాయనే। కాష్ఠాగతస్య సూర్యస్య గతిస్తాత్తాం నిబోధత। ౯౨ ॥ దక్షిణేప్రక్రమే సూర్యః క్షిప్తేషు రివసర్పతి। జ్యోతిషాం చక్రమాదాయ సతతం పరిగచ్ఛతి॥ ౯౩ ॥ మధ్యగశ్చామరావత్యాం యదాభవతి భాస్కరః। వైవస్వతే సంయమనే ఉదయస్తత్ర ఉచ్యతే। ౯౪ ॥ సుఖాయా మర్ధరాత్రించ మధ్యగః స్యాద్విభావర్యదా। సుఖాయామథవారుణ్యా ముత్తిష్ఠన్ సతుదృశ్యతే। ౯౫ । విభాయామర్ధరాత్రిం స్యాన్మహేంద్ర్యా మస్తమేతిచ। తదాదక్షిణ పూర్వేషా మపరాహ్ణో విధీయతే॥ ౯౬ ॥ దక్షిణాపరదేశ్యానాం పూర్వాహ్ణః పరికీర్త్యతే। తేషామపర రాత్రించ యేజనా ఉత్తరాపథే॥ ౯౭ ॥

దేశాదుత్తరపూర్వాయే పూర్వరాత్రింతుతాః స్మృతి। ఏవమేవోత్తరేష్వర్కో భువనేషు విరాజితే॥ ౯౮ ॥ సుఖాయామథ వారుణ్యాం మధ్యాహ్నేచార్యమాయదా। విభావర్యాం సోమపుర్యాముత్తిష్ఠతి విభావసుః॥ ౯౯ ॥ రాత్ర్యర్ధం చామరావత్యామస్తమేతి యమస్యచ। సోమపుర్యాం విభాయాంతు మధ్యాహ్నే స్యాద్దివాకరః౧౦౦ మహేంద్రస్యామరావత్యాముత్తిష్ఠతి యదారవిః। అర్ధరాత్రం సంయమనే వారుణ్యామస్తమేతిచ॥ ౧౦౧ ॥ సశీఘ్రమేతి పర్యేతి భాన్కరోzలాత చక్రవత్। భ్రమన్ వైభ్రమమాణాని ఋక్షాణి గగనేరవిః॥ ౧౦౨ ॥ ఏవంచతుర్షుద్వీపేషు దక్షిణాంతేన సర్పతి। ఉదయాస్తమనే నాసావుత్తిష్ఠతి పునః పునః॥ ౧౦౩ ॥ పూర్వాహ్ణే చాపరాహ్ణేతు ద్వౌద్వౌ దేవాలయౌ తుసః। తపత్యేకంతు మధ్యాహ్నే తైరేవ తుసరశ్మిభిః॥ ౧౦౪ ॥ ఉదితోవర్ధమానాభి రామధ్యాహ్నం తపన్ రవిః॥

దక్షిణాయనమార్గమందు సూర్యుఁడు విడిచిపెట్టిన బాణమువలె జ్యోతిశ్చక్రమునుగూడ పరిగ్రహించి వేగముగఁబోవును. తూర్పునఁగల ఇంద్రపురియగు అమరావతియందు సూర్యుఁడు మధ్యాహ్నకాలమందుండునపుడు దక్షిణమునగల యమపురియగు సంయమనీపురమున ఉదయకాలమని జెప్పఁబడును. పశ్చిమమున వారుణపురియగు సుఖపురియందర్ధరాత్రియగును. ఆసుఖపురియం దుదయించునపు డుత్తరమునగల కుబేరపురియగు విభావరియందర్ధరాత్రకాలమున ఇంద్రపురియగు అమరావతియం దస్తమయకాలమునగును. అపుడు దక్షిణపూర్వమగు ఆగ్నేయదిక్కునందుండువారి కపరాహ్ణమని చెప్పఁబడు చుండును అటులనే దక్షిణాపరదేశీయులగు నిర్ఋతిదిక్కునందుండువారికి పూర్వాహ్ణమైయుండును. ఉత్తరాపథమందు అనగా విభావరినగరమందుండు వారికి అపరరాత్రమగుచుండును ఉత్తరపూర్వపుదిక్కగు ఈశాన్యదిక్కునందుండు వారలకుఁ బూర్వరాత్రమగును. ఇది దక్షిణాయనగతివిషయము. ఇటులనే ఉత్తరాయణగతియందుగూడ సూర్యుఁడు భువనములందుఁ బ్రకాశించును. ఎటులనగా వారుణపురియగు సుఖపురి మధ్యాహ్నమునుబొందినపుఁడు సోమపురియగు విభావరినగరమందు ఉదయమగును. అమరావతినగరమందర్ధరాత్రమును యమపురియగు సంయమనీపురియం దస్తమయకాలమునగును సోమపురియగు విభావరియందు మధ్యాహ్నమగునపు డమరావతియందుదయమగును. యమపురియగు సంయమనీపురి యందర్ధరాత్రమగుచో వారుణపురియగు సుఖపురియం దస్తమయమగును. ఇట్లుసూర్యుఁడు అలాతచక్రమువలె గగనమందుఁ దిరుగుచున్న నక్షత్రములను జుట్టివచ్చుచున్నట్లు కనఁబడు

చుండును. (ఈసూర్యగతి మానుషసూర్యగతిమొదలుగా దివ్యసూర్యగతివఱకు నీయుదయాస్తమయాదిగతులు సరిగనేయుండును.) ఇట్లునాలుగు ద్వీపములయందును దక్షిణాంతగతిచే నడచుచున్నవాఁడై ఉదయాస్తమయగతిచే మరల మరల సూర్యుఁడుదయించుచుండును. మఱియు పూర్వాహ్ణాపరాహ్ణములందు రెండురెండేసి దేవలోకములందుఁ బ్రకాశించుచు మధ్యాహ్నమందు నారశ్మలచేతనే శిరోగతుఁడగుటచే నిశ్చాయఁడై యొక్కలోకమును మాత్రమే ప్రకాశింపఁజేయుచుండును. ఉదయించునపుడు వృద్ధినిఁబొందుచున్న రశ్మలచేత మధ్యాహ్నమువఱకుఁ బ్రకాశించుచు మధ్యాహ్నోత్పరమందు క్షయించుచున్న రశ్మలచే అస్తమయమును బొందుచుండును. సూర్యుని యుదయాస్తమయములచేతనే దిక్కులు చెప్పఁబడుచున్నవి.

వి శే ష ము.

సూర్యుని నిశ్చాయయే మధ్యాహ్నము. ఇదిసావిత్రీస్వరూపము. శుద్ధసత్వము. తమోసంబంధమగు ఉదయాస్తమయు సంధివర్జితము. అందుచేత ఉభయచ్ఛాయా వర్జితము. కేవల సవితృరూపము. ఈరూప తేజస్సు నేరుగా ధ్రువమండలముద్వారా ఊర్ధ్వలోకాదులగుండా హిరణ్యగర్భ బ్రహ్మలోకముచేరి తదుపరి స్వస్వరూపాత్మబ్రహ్మమునుజేరును. అందుచేతనే ఉపనయనమందు నీ సావిత్రీస్వరూపము శుద్ధసత్వబ్రహ్మస్వరూపమగుటచేత బ్రహ్మప్రాప్తిగాఁగల సావిత్రీస్వరూపమును బ్రధానముగఁ బరాపరప్రకృతిగా "భోసావిత్రీం అనుబ్రూహి"యని ప్రార్థింపఁజేయుదురు. గాయత్రీసత్యస్వరూపమే సావిత్రీస్వరూపము. మిగత రెండుభయపార్శ్వ సంధిస్వరూపములు. ఈరెంటికావలనున్నదే తమోరూపము. అందుచేత సంధ్యాప్రారంభము సాయమాదిగను నిర్ణయించి ఉపాసింపఁజేసిరి. సాయం సంధ్యోపాసనమందు రాబోవు (రాత్రి) యనే, తమస్సు నడ్డగించుటకును ఉదయసంధ్యలో మనము తమస్సు (రాత్రి) లోనుండి వచ్చినందుచేత నివారణార్థముగను, మరల స్వరూపధ్యాన జ్ఞానమునకును, గారణములుగనున్నది. కేవల సత్యస్వరూపమే మధ్యాహ్న సవితృసంబంధ సావిత్రీస్వరూపము. అందుచేతనే సావిత్ర్యుపదేశము బ్రహ్మోపదేశమనికూడ పిలువఁబడుచున్నది. మధ్యాహ్న సంధ్యోపస్థాన మంత్రమందీవిషయము వివరింపఁబడియున్నది. తురీయాశ్రమమగు సన్న్యాస స్వీకారమందు మరల "అహం సావిత్రీం ప్రవేశయామి"యని చెప్పుదురు. ఇదిచెప్పినఁగాని తాను బ్రహ్మీభూతుండుగాజాలఁడు. సవితృరూపము పురుషవాచకముతోను సావిత్రీరూపము కేవలశుద్ధజ్ఞానమోక్షరూపిణియగు పంగాలప్రకృతిగనున్నది.

ఉదయాస్తమయ రూపవర్ణ వివరము.

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౦.

ఉదితోవర్ధమానాభి రామధ్యాహ్నం తపన్‌రవిః॥ అతః పరం హ్రసంతీభిర్గో భిరస్తం సగచ్ఛతి॥ ౧౦౫ ॥ ఉదయాస్తమయాభ్యాం హిస్మృతే పూర్వాపరేదిశౌ యావత్పురస్తాత్తపతి తావత్ పృష్ఠేతు పార్శ్వయోః॥ ౧౦౬ ॥ యత్రోద్యన్ దృశ్యతే సూర్యస్తేషాం సఉదయః స్మృతః। యత్రప్రణాశమాయాతి తేషామస్తః సఉచ్యతే। ౧౦౭ ॥ సర్వేషాముత్తరే మేరుర్లోకాలోకస్తుదక్షిణే। విదూరభావాదర్కస్య భూమేర్లేఖావృతస్యచ॥ హ్రియంతే రశ్మయో యస్మాత్తేనరాత్రౌ నదృశ్యతే॥౧౦౮ గ్రహనక్షత్ర తారాణాం దర్శనం భాస్కరస్యచ। ఉచ్ఛ్రాయస్య ప్రమాణేన జ్ఞేయమస్త మానోదయం॥ ౧౦౯ ॥ శుక్లచ్ఛాయోగ్ని రాపశ్చ కృష్ణచ్ఛాయా చమేదినీ। విదూరభావాసర్కస్య ఉద్యతస్య విరశ్మితా। రక్తభావో విరశ్మిత్వాద్రక్తత్వాచ్చాప్యనుష్ణతా॥ ౧౧౦ ॥ లేఖయావస్థితః సూర్యోయత్ర తుదృశ్యతే। ఊర్ధ్వంగతః సహస్రంతు యోజనానాం సదృశ్యతే॥ ౧౧౧ ॥ ప్రభాహిసౌరీపాదేన అస్తంగచ్ఛతి భాస్కరే। అగ్నిమావిశతేరాత్రౌ తస్మాద్దూరాత్ ప్రకాశతే। ౧౧౨॥ ఉదితస్తు పునః సూర్యః అస్తమాగ్నేయమావిశత్। సంయుక్తో వహ్నినా సూర్యస్తతః సతపతేదివా॥ ౧౧౩ ॥ ప్రకాశ్యంచ తథౌష్ణ్యంచ సూర్యాగ్నేయాచతేజసీ। పరస్పరానుప్రవేశా దాప్యాయేతే దివానిశం॥ ౧౧౪ ॥ ఉత్తరేచైవభూమ్యర్ధే తథా తస్మింశ్చదక్షిణే। ఉత్తిష్ఠతి తథాసూర్యే రాత్రిరావిశతేత్వపః। తస్మాత్తామ్రా భవంత్యాపో దివారాత్రి ప్రవేశనాత్॥ ౧౧౫ ॥ అస్తంయాతి పునఃసూర్యేదినంవై ప్రవిశత్యపః। తస్మాచ్ఛుక్లా భవంత్యాపో నక్తమహ్నః ప్రవేశనాత్॥ ౧౧౬ ॥ ఏతేన క్రమయోగేన భూమ్యర్ధే దక్షిణోత్తరే। ఉదయాస్తమానేzర్కస్య అహోరాత్రం విశత్యపః॥ ౧౧౭ ॥ దినంసూర్య ప్రకాశాఖ్యం తామసీరాత్రిరుచ్యతే। తస్మాద్వ్యవస్థితారాత్రిః సూర్యాపేక్ష్యమహః స్మృతం॥ ౧౧౮ ॥

ఉదయము సూర్యుఁడు మధ్యాహ్నపర్యంతము వృద్ధినిఁబొందుచున్న కిరణములచేఁ బ్రకాశించుచుండును. రవిమధ్యాహ్నానంతరము మరల నీకిరణహ్రాసమునుబొందుచు తుదకస్తంగతుఁడగును. సూర్యోదయాస్తమయములచే పూర్వాపరదిక్కులు చెప్పఁబడును. ఎంతవఱకు సూర్యుఁడు ప్రకాశించుచుండునో యంత

వజుప వృష్ఠపార్శ్వములందున్న వారికి సూర్యోదయమని చెప్పఁబడుచున్నది. క్రమాశ మును బొందినట్లగపడు వారి కదియే అస్తమయమని చెప్పఁబడును. సర్వదిక్కుల వారికిని మేరుపర్వతముత్తరమందును లోకాలోక పర్వతము దక్షిణమున నుండును. భూరేఖతో నావరింపఁబడిన సూర్యుని దూరభావము ననుసరించి సూర్యరశ్మిల హ్రాసమున సూర్యుఁడు కనఁబడని వారికది రాత్రియగును. భూచ్ఛాయయే రాత్రికిఁగూడ కారణము. గ్రహనక్షత్ర తారల దర్శనము, భాస్కరోచ్ఛాయ ప్రమాణము, అస్తమయోదయములు. అగ్ని అప్పులు శుక్లచ్ఛాయ యనియుఁ, బృథివి కృష్ణచ్ఛాయయనియుఁ దెలియవలెను. ఉదయించుచున్న సూర్యునికి దూరభావమున విరశ్మితయు, (పోయినరశ్మిలు) విరశ్మితనుబట్టి రక్తభావమును, రక్తత్వమునుబట్టి అనుష్ణతయుఁగలుగుచున్నది. భూరేఖలో సూర్యుఁడూర్ధ్వ దిగ్గతుఁడై యోజన సహస్రదూరము చూడఁబడుచుండును. పార్శ్వగతితో (భూరేఖ) సూర్యుఁడస్తమయమును బొందినవాఁడగుచుండగా, రాత్రియందు సూర్యకాంతి అగ్నియందావేశించుచుండును. మరల ఉదయమును బొందినవాఁడగుచుండగా నాసూర్యునియందీయగ్ని తేజస్సావేశించుచుండును. ఈలాగున వహ్నియుక్తుఁడై సూర్యుఁడు పగటి భాగమందు ప్రకాశించుచుండును, ఇట్లు ప్రకాశమాత్ర తేజస్సు సూర్యతేజస్సనియును, దాహకగుణముగు తేజస్సు అగ్నియనియు, రాత్రింబగళ్లయందు పరస్పరానుప్రవేశమువలన జగత్తును తేజస్సు తృప్తిపరచుచున్నది భూమియొక్క ఉత్తరార్ధమందును, దక్షిణార్ధమందును, సూర్యుఁడుదయించుచు రాత్రులందు అప్పులను ప్రవేశించును. అందుచేత ఉదయాస్తమయములందు నాఅప్పులు, తామ్రవర్ణములుగలవియై కనఁబడుచుండును. సూర్యుఁడస్తమయమును బొందినవాడగుచుండగా దినభాగము అప్పులందుఁ బ్రవేశించినదగును. అందువలన రాత్రిభాగము అహర్భాగముతో మిశ్రమమైనందుచేత అప్పులు శుక్లవర్ణముగ నగపడును. ఈక్రమయోగముచే భూమ్యర్ధభాగములగు, దక్షిణోత్తరధ్రువములు. సూర్యుని ఉదయాస్తమయములయందు, అప్పులయందుండును అనగా భూభాగార్ధము నొకభాగము అగ్నియందును నొకభాగార్ధము సూర్యుని దిశయందును మఱలనీభాగము అప్పులయందున అప్పులయందుండినభాగము సూర్యదిశయందు నీలాగున విపర్యాసముతో రెండుభాగములగు నహోరాత్రములు అప్పులందు ప్రవేశించు చుండును.

"వేదప్రమాణము: సంహితసోమయాగము - ఆరవకాండ - నాలుగవప్రశ్నము రెండవఅనువాకములోచివర" వరుణేనాస్య యజ్ఞం గ్రాహయేద్యద్వైదివాభవత్య

హోరాత్రిః ప్రవిశతి తస్మాత్తామ్రా ఆపోదివా దదృశ్రే యన్నక్తం భవత్యహోzహః ప్రవిశతి తస్మాచ్చన్ద్రా ఆపోనక్తం దదృశ్రేఛాయాయై చాతపతశ్చ స్థాగృహ్ణాత్య హోరాత్రయో రేవాస్మైవర్ణం గృహ్ణాతి హవిష్మతీరిమా ఆపఇత్యాహ హవిష్కృతానామేవ గృహ్ణాతి హవిష్మాగ్ం అస్తు ॥ ౯ ॥ సూర్యఇత్యాహ సశుక్రాణామేవ గృహ్ణాత్య నుష్టుభా గృహ్ణాతి॥

అందువలన సూర్యప్రకాశమే దినమనియు, నాసూర్యుని దర్శనము లేకపోవుటే రాత్రియనియుఁ జెప్పఁబడును.

—o—

ఉదయాస్తమయ సూర్యబింబావలోకన నిషేధకారణము.

ఉదయాస్తమయములందు రౌద్రరూపముతో సూర్యుఁడుండును. కారణమే మన సూర్యోదయాస్తమయములందు మందేహ రాక్షసులడ్డగించుటచేత వారలను ప్రతిఘటించి ఉదయించుటకై మహాక్రోధముతో ఉగ్రరూపుఁడైయుండును తేజస్సున కంధకారము సర్వదావిరుద్ధము, తేజోంధకారములే సూర్యమందేహారుణులు పైరెండువేళలలో నొకటి ప్రళయోదయకాలము, మరొకటి ప్రళయ (అస్తమయ) కాలము. అందుచేత నీరెండువేళల రౌద్రరూపముతో సూర్యుఁడుండును. అట్టితరి సూర్యబింబదర్శనము బాధలకుఁ గారణమగును. కాన దాని నిషేధించిరి. ఇట్టిసమయములందు గ్రహశాంతి నివృత్తికిని సుముఖతకును బ్రవృత్తికిని (సంధ్యాకాలమున) ధ్యానోపాసనాది యోగాదులకు ముఖ్యపర్వకాలసంధులని తెలిపి మనమహర్షులు పరమోపకారమును జేసిరి. దీనిననుసరించినవే గ్రహణాదులు. మరియు నీవేళలుకూడ శివతాండవసమయము. శివుఁడే ప్రళయరుద్రమూర్తి ఈ సమయమునఁ బ్రకించక ప్రవృత్తి నిషేధ ధర్మముల నాచరింపఁ బ్రమాదములు కలుగును. కాన నివృత్తిధర్మములగు ధ్యానోపాసనాది యోగాదులచే ధన్యులుకావలయును లేకున్న నారుద్రునికిఁ గోపముగలుగునని కొన్నిపురాణములందుఁగలదు.

ఎటులనైన నీరెండుకాలములు ప్రాణులకు ముఖ్యోపాసనాది యోగకాలములని తెలియవలయు. అందుచేతనే సూర్యుఁడీరెండు కాలములందును రౌద్రరూపమగు అగ్నిరూపుఁడుగ మనకగపడుచుండును. ఇదిచూచుటకుగూడ మిక్కిలి భయంకరాకారాగ్నివలె నిజముగఁ దోచుచుండును దీని ననుసరించినవే సంధ్యావందనాదులు లోకములో సమస్త జీవరాసులు జన్మాస్తమయ కాలములందుఁ బ్రమాదములకు లోనై భయకంపాదులతో నేమియునుదోచక నీకాలముగడుపును ఆసమయము లందు సర్వులుచూచి సహించఁజాలక తద్బాధానివృత్తికై శ్రీభగవధ్యానమునే చేయుచుండుట మననిత్యానుభవము. అల్పజీవరాసులకే యిటులుండగ జగదాత్మగా జగజ్జనకుఁడుగా సర్వసృష్టికిఁ గారణభూతుఁడుగా అనంతానంతాంశములతో నుండు నీమహాతేజోమూర్తి యుదయాస్తమయకాలములలో మన మామహోగ్ర తేజస్సును జూచుటకంటె ధ్యానోపాసనాది యోగాదులఁజేయుటే పరమధర్మము గాని బింబమునుజూఁచుట ప్రమాదము. కేవల ప్రకృతి ప్రత్యక్షప్రమాణ ధర్మములు నిరంతర ప్రమాదములకే కారణము.

పృథివీభూతమునకు అపోభూతమునకుఁగల ఉభయసంధ్యయే సంధ్యాపర్వము. ఈరెండుసంధ్యలుగూడ ఉగ్రప్రమాదకరములు. జలభూతములో (రాత్రి) సూర్యుఁడగపడఁడు సూర్యునికిబదులుగాఁ దత్స్వరూపముగా లోకశాంతికొరకు నీప్రళయకాలరాత్రియందుఁ జంద్రుఁడు శాంతిరూపముతో మనకగపడుచున్నాఁడు. మరల పగటికాలమందుఁ దేజోభూతములో సూర్యుఁడుగానే యుండును. ఈ రెండుభూతములే దితియు అదితియు. తత్పుత్రులే దైతేయాదితేయులు. ఇది కేవల తమోప్రకృతి ప్రపంచయుగధర్మము. లోకములో జన్మకాలసమయమందును అస్తమయమగు ప్రాణోత్క్రాంతి సమయమందును జూచి సహించలేరు. అది మహాభయకంపాదుల సమయమైనందుచేత నెట్టివారుగాని భగవంతునిఁ దలంతురేగాని ధైర్యముతోఁజూడఁజాలరు. సూర్యుఁడు రాత్రిప్రళయములోనుండి విరోధించి వచ్చుసమయములో మహోగ్రరూపముతోనున్నఁగాని తమస్సువిడువఁజాలదు. ప్రళయమందుఁ బ్రవేశించునప్పుడుగూడ ఉగ్రరూపమునేబొందును. లోకములో కోపతాపసమయములందు నెవరుకాని అట్టివారికెదుటనిలచి చూడఁజాలరు. శ్రీలక్ష్మీనృసింహావతారమునందు దేవతలు స్వామిని శాంతింపజేయఁజాలని వారలై భయకంపితులై సంధిమాత్రుఁడు, సంధ్యారూపుఁడు మహాప్రశాంతుఁడు ఉభయాతీతానందరూపుఁడునగు ప్రహ్లాదునిఁబంపి శాంతింపఁజేసిరి ఇతఁడు రాక్షసులకును దేవతలకు

నుభయసంధియైన సంధ్యామూర్తి. ఆహ్లాదకరుఁడు. మహాపరమభాగవతోత్తముఁడు. అందుచేత వృథాగా సూర్యబింబమునుజూచి ఉగ్రప్రమాదమునుబొందక ధ్యానోపాసనాది యోగాదులతో ఉపాసకుఁడై లోకకల్యాణ మొనరించుట వేదవిధి ఉత్తమ ధర్మమార్గము.


విశ్వరూపమును అర్జునునికి దివ్యదృష్టినిఁ గలుగఁజేసినను జూడఁజాలక భయ కంపితుఁడయ్యెను. అట్టిచో సామాన్యమానవ చర్మ చక్షువులతో నెవఁడారుద్ర మూర్తియగు సూర్యునిఁజూచి ఉగ్రప్రమాదముల ననుభవించఁ గలఁడు అసమయ మందు విశ్వరూపునే తలంచి ధ్యానాదులతో నుండుటే పరమోత్తమధర్మము, వేద విహితము. మందేహాది రాక్షసులనగా అంధకారారోమయాకారులు. అంధకార మునకును దేజస్సునకును సర్వదా పరస్పరవిరుద్ధము. అదియే యుద్ధముగా భావించవలెను. ప్రకృతిలో నొకదానికొకటి భిన్నము విరుద్ధము ప్రమాదము. సంధి పర్వసంజ్ఞ. అందుచే గాయత్రీజపమును అంగుళీపర్వగణనవిధానమునఁ జేయుట ముఖ్యముగ విధింపఁబడినది.

—♦—

నక్షత్రధ్రువసూర్యుని త్రింశాంశగతి విశేషము.

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౦

ఏవంపుష్కరమధ్యేన యదాసర్పతి భాస్కరః। త్రింశాంశకంతు మేదిన్యా ముహూర్తేనైవగచ్ఛతి। ౧౯ ॥ యోజనాగ్రాన్ముహూర్తస్య ఇమాం సంఖ్యాం నిబోధత। పూర్ణం శత సహస్రాణా మేకత్రింశత్తుసాస్మృతాః।౨౦ ॥ పంచాశత్తు తథాన్యాని సహస్రాణ్యధికానితు। మౌహూర్తికీ గతిర్హ్యేషా సూర్యస్యతు విధీయతే। ౨౧ ॥ ఏతేన గతియోగేన యదాకాష్ఠాంతు దక్షిణాం। పర్యాగచ్ఛేత్తదాదిత్యో మాఘేకాష్ఠాంతమేవహి। ౨౨ ॥ సర్పతే దక్షిణాయాంతు కాష్ఠాయాంత న్నిబోధత। నవకోట్యః ప్రసంఖ్యాతా యోజనైః పరిమండలం॥ ౨౩ ॥ తథాశత సహస్రాణి చత్వారింశచ్చ పంచచ। అహోరాత్రాత్పతంగస్య గతిరేషా విధీయతే। ౨౪ ॥ దక్షిణాద్వినివృత్తోఽసౌ విషువస్థో యదారవిః। క్షీరోదస్య సముద్రస్య ఉత్తరాంతా ద్దిశశ్చరన్॥ ౨౫ ॥ మండలం విషువద్వాపి యోజనైస్తన్ని బోధత। తిస్రః కోట్యస్తు విస్తీర్ణా విషువద్వ్యాపి సాస్మృతా। ౨౬ ॥ తథాశతసహ



7. సూర్యుని, ఆరోహణావరోహణ ఉదయాస్తమయాది విషయాదులను తెలుపు చిత్రపటము.

(7) సూర్యుని, ఆరోహణావరోహణ ఉదయాస్తమయాది విషయాదులను తెలుపు చిత్రపటము.

సూర్యునిచే దిశలను, ఆరోహణావరోహణములను దీవ్రిమాంద్యసమగతులను, రాసులభేదములను, నయనములనుఁ వీనినిఁబట్టి యుదయాస్తమయ దిశలభేదములను, సూర్యసంచారగతి మార్గములను దెలియనగును. మధ్యలోనున్నదిభూమి. దీనిమధ్యలో చతురస్రముగనున్నది. యొకగృహము. ఆయింటిలోని గవాక్షముననుండి సూర్యప్రకాశముత్తర దక్షిణాయనములలోఁ గ్రమముగా ఆరోహణావరోహణములతో నింటిలోని కుడ్యముపైఁబడుటనుబట్టి రాశిసంక్రాంతి ప్రవేశకాలములు నయనభేదములు దెలుసుకొనఁ గలుగుదుము. పశ్చిమములోనున్నది రాత్రికాలమగుటచేత నలుపుగానున్నది. దానినిఁబట్టి సూర్యాస్తమయ దిశలభేదములను దెలియఁగలము. తూర్పుదిశఁగలది పగటికాలము. అందుసూర్యోదయాది దిశలను దెలియఁగలము. చుక్కలుచుక్కలుగానున్నగీతలు సూర్యసంచార దిశామార్గములు. ఇవి తూర్పుననుండి బశ్చిమమునకుఁ బోవుమార్గములు.

స్రాణా మశీత్యేకాధికాపునః। శ్రవణే చోత్తరాం కాష్ఠాం చిత్రభానుర్యదాభవేత్॥ శాకద్వీపస్యషష్ఠస్య ఉత్తరాంతాం దిశశ్చరన్॥ ౧౨౭॥ ఉత్తరాయాంచ కాష్ఠాయాం ప్రమాణం మండలస్యచ। యోజనాగ్రాత్ప్రసంఖ్యాతా కోటిరేకా తుసాద్విజైః॥ ౧౨౮॥ అశీతిర్నియుతానీహ యోజనానాం తథైవచ। అష్టపంచాశతంచైవ యోజనాన్యధికానితు॥ ౧౨౯॥ నాగవీథ్యుత్తరావీథీ అజవీథీ చ దక్షిణా। మూలంవ తథాషాఢో ద్వ్యజవీథ్యుదయాస్త్రియః। అభిజిత్పూర్వతః స్వాతిర్నాగవీథ్యుదయాస్త్రియః॥ ౧౩౦॥ కాష్ఠయోరంతరం యచ్చ తద్వక్ష్యే యోజనైఃపునః। ఏతచ్ఛత సహస్రాణా మేకత్రింశోత్తరం శతం॥ ౧౩౧॥ త్రయస్త్రింశాధికాశ్చాన్యే త్రయస్త్రింశచ్చ యోజనైః। కాష్ఠయోరంతరం హ్యేత ద్యోజనాగ్రాత్ ప్రకీర్తితం॥ ౧౩౨॥ కాష్ఠయోర్లేఖయోశ్చైవ అంతరే దక్షిణోత్తరే।

—♦ నక్షత్రధ్రువసూర్యుని త్రింశాంశగతి విశేషము. ♦—

నక్షత్రచక్రమునకు ధ్రువునివలన గతిగలుగుచున్నది. ధ్రువునియందుఁగల ఆగ్నేయ తేజస్సు భూమియందు ప్రసరింపఁజేయుటచేత సూర్యుఁడు కూటగ్రహనక్షత్రమని వర్ణించుచు నరుణమంత్రప్రపాఠకమున నూటయిరవై తొమ్మిదిపనసలున్నవి. ద్వాదశరాశి చక్రముయొక్క విషువదయనాంత సంపాతగతిని భూమియందుండి చూచువారల భౌమదృష్టికి (త్రింశాంశక్రాంతిని మాత్రమే భాగించగా పుష్కరమధ్యముఁను మూలాధార సర్పరూపుఁడై వచ్చుచున్నట్లగపడుచుండును. దక్షిణోత్తర ధ్రువములయొక్క సమానాంతరాళములో నారాశి విషువదయన గతిభేదముచేఁ దిరుగుచున్నది భూమియేగాని ధ్రువసూర్యుఁడు గానేరఁడు. అట్టిభౌమనక్షత్రగతియే గ్రహమను పేరుతో సూర్యునియందారోపింపఁబడినట్లు చెప్పఁబడుచున్నది. ఈవిధముగా నీచక్రగతిని అవగాహనము చేసుకొనవలెను. ఇటులాసూర్యుఁడు పుష్కర మధ్యవీధిగతితో సర్వదా ప్రతిరాశియొక్క మధ్యకేంద్రమునకు వచ్చితా నే మూలాధార సర్పిణివలెఁ గనపడును. ఇడాపింగళలోని సుషుమ్నా నాడీచక్రమే త్రినాభిచక్రమని చెప్పఁబడునట్లుగ అనుభవములో ప్రత్యక్షముగఁ దెలియఁబడుగతియే భౌమసూర్యుని ముహూర్తగతిరూపముగ లెక్కించఁబడును. అట్టిముహూర్తములు పదునైదుపగటిభాగము సూర్యగతి. మందుఁడని చెప్పఁబడుచున్న శనిగ్రహమే చంద్రరాశియగు కటకము మొదలుగ సప్తమస్థానముగు మకరరాశివరకుఁగల రాశిషట్కములో ఉచ్చయగు తులారాశితో (బ్రకాశించి వక్రాదిగతివిశేషములతో నుండుటచే

సూర్య సంవత్సర చక్రములో నది యతనికి రాత్రికాలమగును. అట్టిరాత్రికాలములో సూర్యునకు (బగటిభాగముగ ఉత్తరాయణగతి మాంద్యమును బొందును. ఈ శనైశ్చరుడు నిజరాసులగు మకరాది మిథునాంత రాసులవరకు, మేషరాశిలో నీచుఁడై నిశాకరుఁడనికూడ చెప్పఁబడును. అహోరాత్రములలోఁ బగటి పదునైదు ముహూర్తములను దివాకరుఁడను పేరునను రాత్రిముహూర్తములను నిశాకరుడఁను పేరునను, అనుభవించుచున్నట్లు ప్రభవాది క్షయసంవత్సరాంతములు గణింపఁబడుచుండును.

ఈషష్టిసంవత్సరముల క్రాంతిచక్రమందుఁగూడ ముప్పదిసంవత్సరములు సూర్యభాగము. తక్కినముప్పదిసంవత్సరములభాగము శనిభాగము. భరణీనక్షత్రమునకు అధిదేవతయగుచు వివస్వత పుత్రుఁడగుటచే శనియోగులకు మన్వంతరాధిపతియుఁ దదితరులకు వారికర్మఫలవశానుసారముగ (బక్షపాతములేక ఈశ్వరాజ్ఞ ప్రకారము ఫలమునిచ్చుటకై తననక్షత్రమగు భరణికి "అపభరణి" యనియు యముఁడనియు నామరూపములనుగూడ మార్చుకొన్నాఁడు. భూచ్ఛాయాది ఛాయాగ్రహ సహకారముతో నిశాకరుఁడుగ (బరికల్పితుఁడై గ్రహనక్షత్రరాశ్యంత త్రినాభిచక్రమంతయు దనతండ్రియగు సూర్యునివలె భూమికి అతిదూరములోనుండినను గ్రహశ్రేష్ఠమును జేరి పూజింపఁబడుచున్నాఁడు. అందుచేత షష్టిసంవత్సరాంత క్రాంతిచక్రములో అరువదిరోజులు పరిమితిగల క్రాంతిఋతుచక్రములో ముప్పదిరోజులు గల ఋతుసంఖ్యార్ధముతో మాసముగను, నీమాసములో మరల ముప్పదిపగళ్ళుగను ముప్పదిరాత్రులుగను తదర్ధముగాను, శుక్లకృష్ణపక్షభేదములాయెను. దీనినను సరించి భౌమచంద్రునిగతితోఁగూడ మాసముపూర్తియగుచున్నది కనుక భూమియొక్క ముప్పదంశల దూరము పాశ్చాత్యగణిత శాస్త్రప్రకారముగ ముప్పది డిగ్రీలని చెప్పబడుచున్నది. డిగ్రీయనగా రమారమి డెబ్బదిమైళ్ళదూరమగుచున్నది. దీనినే ముప్పదితో గుణించగా రెండువేలు ఒకవందయు. దీనిని మరల దశాంశ, ద్వాదశాంశలచే గుణించినచో భూమియొక్క పుచ్ఛాత్మ (సంపూర్ణగతి)కూడ వచ్చునని వేదమందు మహావ్రతప్రకరణములో "పంచవింశ ఆత్మాభవతి। ఏకవింశం పుచ్ఛం।" అనియున్నది.

పాసుమతక్రాంతిగల భౌమసూర్యగతినిఁ జెప్పుటయేకాక యీభూమి ముప్పది యోజనముల క్రాంతిపరిమితిగల క్రాంతియోజనముల ప్రదేశమందు మాత్రమే వేదోక్తయజ్ఞయాగాది కర్మలకు వేదరూపముగాఁ (బవిత్రప్రదేశమగుటచే "ఇంద్ర

యోని" యను పేరుతో మహాశ్రుతిచే స్తుతింపబడుచున్నది. "త్రింశదస్యాజఘనం యోజనాని। ఉపస్థఇన్ద్రిగ్ స్థవిరంభిభర్తి। సేనాహనామ పృథివీధనంజయా। విశ్వవ్యచా అదితిస్సూర్యత్వక్। ఇంద్రాణీదేవీ ప్రాసహాదదానా।" ఇట్టిపృథివియొక్క నాప్పది అంశలదూరము ఒకముహూర్తకాలములో నడచుచున్నట్లు గణితశాస్త్రిదృక్కుచేఁగనబడును. ఈగతిభూమియొక్క గతియేగాని ధ్రువసూర్యునిగతిగాదు.

ఒక క్రాంతి ముహూర్తముయొక్క యోజనాగ్రమును లెక్కకట్టుకొని ఆలెక్కవలన నీసంఖ్యను దెలియవలెను. ఇందులో భౌమగతి నూరువేలయోజనములపైన ముప్పదియొక యోజనములగతి సంఖ్యయని తెలియవలెను. ఇట్టిభౌమగతినిఁబట్టి భూసూర్యుఁడని చెప్పఁబడుచున్న గ్రహసూర్యునిగతి కొంచెమధికముగ నేబదివేల యోజనములనియు, ఇదిగ్రహసూర్యునికి ముహూర్తగతి కాలమనియు వేదముచే విధింపఁబడుచున్నది.

ఇట్టిగతియోగముతో గ్రహసూర్యుఁ డెంతకాలములోఁ గటకరాశ్యాదిగా దక్షిణాయన దిగ్గతికలిగి కటకరాశివరకుఁ దిరిగి పోవుచున్నట్లగుబడునో తదాదిగ మాఘమాసమునం దుత్తరాయణగతిలో రెండుముహూర్తములు విషువద్గతితోఁ దిరిగి స్వస్థానముజేరును. ఈ భేదముకీయ లుత్తరాయణమందుఁ దక్కువగను, కటకాది దక్షిణాయనమం దెక్కువగ నుండును. గతిఉత్తరాయణమం దెక్కువగను, దక్షిణాయనమందుఁ దక్కువగనుండును. దీనికారణము ఆరోహణ అవరోహణ మార్గమే.

దక్షిణదిగ్గతిగల మండలముల పరిమాణము తొమ్మిదికోటుల యోజనములు. ఒక అహోరాత్రమునకు నలుబదియెనిమిదివందలవేల యోజనములగతి యనియు, నీగతిమనచర్మచక్షుస్సునకే కనబడుచున్న కాశ్యపసూర్యునిగతిగాక నేడు గురుసూర్యులకు తండ్రియగు కశ్యపునకు నీభౌమనక్షత్ర ధ్రువసూర్యునకు మధ్యకేంద్రమగు మహర్లోకమందుఁగల పతంగుఁడనుపేరుగలసూర్యుని గతిపరిమాణమేయనియు వేదముచే విధింపఁబడినది. క్షీరసముద్రముయొక్క ఉత్తరాంతదిక్కునుండి తిరిగి దక్షిణ విషువస్థానమునకు రవిగ్రహమువచ్చుదూరము మూడుకోట్ల విస్తీర్ణమని చెప్పఁబడుచున్నది. ఈప్రకారము శ్రవణమందనగా మకరరాయనమం దుత్తరదిక్కును సూర్యుఁడెప్పుడు పొందునో యప్పటి కొక్కలక్షయెనుబదియొక భాగములనుబొందును. అప్పటికి శాకద్వీపముయొక్క ఉత్తరదిగంతగతియు పూర్తియగును. ఈఉత్తరదిగ్గతసూర్యమండలముయొక్క పరిమాణమును లెక్కించుటలో దార్శనికు

లగు ద్విజులచే మతభేదమునను సరించి కొందరు యోజనాగ్రము మొదలు ఒక్కకోటి యని జెప్పుచున్నారు. మఱికొందరు ఎనుబదివేలయోజనముల పరిమాణమనియు, కొందరు కొంచమధికముగ ఏబది యెనిమిదివందల యోజనపరిమాణమనియు ననేకవిధములుగ తమగణితశాస్త్రిజ్ఞత్వాహంభావముతోఁ జెప్పుచున్నారు. ఇదఃతయు భూమియందుండిచూచుచున్న విషయిక చర్మచక్షుస్సంబంధమగుటచేత బాహ్యగణిత ఫలములన్నియు సత్యములుగావని తెలియవలెను.

ఈలాగునఁ దొమ్మిదేసి నక్షత్రములతో నొకవీధిపరిమాణముగల నక్షత్రిత్రినాభి చక్రమందుఁగూడ, మధ్యలోనున్న ఐరావతవీధికి నిరుపార్శ్వములందు (దక్షిణోత్తరములందు) అజ నాగవీధులున్నవి. వీటిలో మూలనక్షత్రము మొదలు ఉత్తరాషాఢవరకుగల నక్షత్రోదయములు అజవీధియనియు, దీనితరువాత, అభిజిత్తు మొదలు స్వాతినక్షత్రమువరకుగల నక్షత్రములు ముందు దక్షిణోత్తర వీధిదిగంతరమును యోజనములతోఁ జెప్పుచున్నారు.

ఇది నూరువేలయోజనములపై ముప్పదియొకవందల యోజనముల లంబపరిమాణము. మరికొందరు యోజనాగ్రపరిశిష్టమైన దిగంతరాళమునే ముప్పది మూడువందలనియు, వేలనియు, ముప్పదిమూడు మాత్రమేయనియు మతభేదములుగ జెప్పుచున్నారు.

—o—

ధ్రువసౌరాది నక్షత్ర ధ్రువాంతమండల క్రాంతివిశేషము.

శ్రీవాయుపురాణం - అధ్యాయం ౫౦

కాష్ఠయోర్లేఖయోశ్చైవ అంతరే దక్షిణోత్తరే। తేతువక్ష్యామి సంఖ్యాయ యోజనైస్తన్నిబోధత ॥ ౧౩౩ ॥ ఏకైకమంతరం తస్యా నియుతాన్యేక సప్తతిః। సహస్రాణ్యతిరిక్తాశ్చ తతోఽన్యాపంచ సప్తతిః॥ ౧౩౪ ॥ లేఖయోః కాష్ఠయో శ్చైవ బాహ్యాభ్యంతరయోః స్మృతం। అభ్యంతరంతు పర్యేతి మండలా న్యుత్తరాయణే॥ ౧౩౫ ॥ బాహ్యతో దక్షిణేచైవ సతతంతు యథాక్రమం। మండలానాం శతంపూర్ణమశీత్యధిక ముత్తరం॥ ౧౩౬ ॥ చరతే దక్షిణేచాపి తావదేవ విభావసుః। పరిమాణం మండల స్యాథ యోజనాగ్రాన్నిబోధత॥ ౧౩౭ ॥ ఏకవింశద్యోజనానాం సహస్రాణి సమాసతః। శతేద్వే పునరప్యన్యే యోజనానాం ప్రకీర్తితే॥ ౧౩౮ ॥

ఏకవింశతి భిశ్చైవ యోజనై రధికైర్వృతే। ఏతత్ప్రమాణ మాఖ్యాతం యోజనై
ర్మండలం హితత్ ॥౧౩౯॥ విష్కంభో మండలస్యైష తిర్యక్ సతువిధీయతే। ప్రత్య
హంచరతే తాని సూర్యోవై మండలక్రమం॥ ౧౪౦॥ కులాలచక్రపర్యంతో యథా
శీఘ్రం నివర్తతే। దక్షిణేప్రక్రమే సూర్యస్తథాశీఘ్రం నివర్తతేః ౧౪౧॥ తస్మా
త్ప్రకృష్టాం భూమించకాలేనాల్పేనగచ్ఛతి। సూర్యోద్వాదశభిః శీఘ్రం ముహూర్తై
ర్దక్షిణోత్తరే। ౧౪౨॥ త్రయోదశార్ధ మృక్షాణా మహ్నను చరతేరవిః। ముహూ
ర్తైస్తావదృక్షాణి నక్తమష్టాదశైశ్చరః॥ ౧౪౩॥ కులాలచక్రమధ్యస్తు యథామం
దం ప్రసర్పతి। తథోదగయనే సూర్యః సర్పతే మందవిక్రమః॥ ౧౪౪॥ త్రయో
దశార్ధ మర్ధేన బుక్షాణాం చరతేరవిః। తస్మాద్దీర్ఘేణ కాలేన భూమిమల్పాం నిగ
చ్ఛతి॥ ౧౪౫॥ అష్టాదశ ముహూర్తైస్తు ఉత్తరాయణ పశ్చిమం। అహార్భవతి
తచ్చాపి చరతే మందవిక్రమః॥ ౧౪౬॥ త్రయోదశార్ధమర్ధేన బుక్షాణాం చరతే
రవిః। ముహూర్తైస్తావదృక్షాణీనక్త మష్టాదశైశ్చరః॥ ౧౪౭॥ తతోమందతరం
తాభ్యాంచక్రం భ్రమతివైయథా। మృత్పిండ ఇవమధ్యస్థో ధ్రువోభ్రమతివైయ
థా॥ ౧౪౮॥ త్రింశన్ముహూర్తానేవాహు రహోరాత్రం ధ్రువోభ్రమః ఉభ
యోః కాష్ఠయోర్మధ్యే భ్రమతో మండలాని సః॥ ౧౪౯॥ కులాలచక్రనాభిస్తు
యథాతత్రైవ వర్తతే। ధ్రువస్తథా హివిజ్ఞేయస్తత్రైవ పరివర్తతే॥ ౧౫౦॥
ఉభయోః కాష్ఠయోర్మధ్యే భ్రమతో మండలానితు। దివానక్తంచ సూర్యస్యమందా
శీఘ్రాచవైగతిః॥ ౧౫౧॥ ఉత్తరేప్రక్రమే త్విందోర్దివా మందగతిఃస్మృతా। తథై
వచ పునర్నక్తం శీఘ్రా సూర్యస్యవైగతిః॥ ౧౫౨॥ దక్షిణేప్రక్రమేచైవదివా
శీఘ్రం విధీయతే। గతిః సూర్యస్యనక్తంవై మందాచాపి తథాస్మృతా॥ ౧౫౩॥
ఏవంగతి విశేషేణ విభజన్ రాత్ర్యహానితు। తథావిచరతేమార్గంసమేన విషమేణ
చ॥ ౧౫౪ లోకాలోకేస్థితా యేతే లోకపాలాశ్చతుర్దిశం। అగస్త్యశ్చరతే తేషా
ముపరిష్టాజ్జవేనతు। భజన్నసావహోరాత్రమేవం గతి విశేషణైః॥ ౧౫౫॥ దక్షిణే
నాగవీధ్యాయాం లోకాలోకస్యచోత్తరం। లోకసంతారకో హ్యేష వైశ్వానర పథా
ద్బహిః॥ ౧౫౬॥ పృష్ఠేయావత్తు ప్రభాసౌరీ పురస్తాత్ సంప్రకాశతే। పార్శ్వ
యోః పృష్ఠతస్తావల్లోకాల్లోకస్య సర్వతః। ౧౫౭॥ యోజనానాం సహస్రాణి
దశోర్ధ్వంతూచ్ఛ్రితోగిరిః। ప్రకాశశ్చా ప్రకాశశ్చ సర్వతః పరిమండలః। ౧౫౮॥
నక్షత్రచంద్ర సూర్యాశ్చ గ్రహాస్తా రాగణైఃసహ। అభ్యంతరం ప్రకాశంతే లోకా
లోకస్యవైగిరేః॥ ౧౫౯॥ ఏతావానేవలోకస్తు నిరాలోకస్త్వతః పరం। లోకాలోక

ఏకధాతు నిరాలోకస్స్వనేకధా॥ ౧౬౦॥ లోకాలోకఁతు సంధత్తే యస్మాత్ సూర్యః పరిగ్రహం। తస్మాత్సంధ్యేతి తామాహురుషావ్యుష్ట్యోర్యదంతరం। ఉషారాత్రిః స్మృతావిప్రైర్వ్యుష్టిశ్చాపి త్వహః స్మృతం॥ ౧౬౧॥ సూర్యంహిగ్రసమానానాం సంధ్యాకాలేహి రక్షసాం। ప్రజాపతినియోగేన శాపస్తేషాం దురాత్మనాం। అక్షయత్వంచ దేహస్య ప్రాపితా మరణంతథా॥ ౧౬౨॥

ధ్రువ, సూర్యమండలాది నక్షత్రపర్యంతరము, దినము, ఋతువు, అయనము మొదలు మాసాంతక్రాంతిగల మానభేదములకుఁ గారణభూతమగు దిక్కు దృగ్గ్రాగ్రభాగ గణిత విశేషములను శ్లో॥ ౧33 మొదలు ౧౬౨ శ్లోకములవరకు జెప్పుచున్నాడు.

దిక్కులయొక్కయు, తూర్పు, పశ్చిమ, దక్షిణోత్తర నిడివిరేఖల అంతరసామ్యావైషమ్యములకు, మూలాధారములగు మండలచక్రగతిని తెలియుటకొరకై యోజనసంఖ్యలతో సంఖ్యాకాలమానముగ రెంటినిఁజేర్చి జెప్పఁబడుచున్నది.

దీర్ఘవిషువద్వృత్తాకృతిగల దక్షిణోత్తర దిగంతరము డెబ్బదియొక్కలక్ష సంఖ్యయు (నియుతం) మిగత సౌర, సావన, దిగంతరము మొదలు నక్షత్రసావనము వరకుగల నాయాసావనమాన దిగంతరము డెబ్బదియొక్కవేలసంఖ్యయనియు, దెలియవలెను. అన్నిటికిని గ్రేడుగాగల నక్షత్ర, సావన దిగంతరము డెబ్బదియైదు యోజనమాత్రసంఖ్యయని స్మృతులచేఁ జెప్పఁబడుచున్నది. ఇట్లుజెప్పిన, దిగ్రేఖాంతరాళసంఖ్యలో దక్షిణోత్తర దిగంతరాళమండలగతి, అయనాంతిగతిమాత్రమే యగును. దిగంతరాళసంఖ్య తక్కువపరిమితియనియు, క్రాంతిగతి సంవత్సరాంత కిరణవ్యాప్తిగల దగుటచేత లోకాలోకావధిగా నధికపరిమాణము గలదనియుఁజెప్పఁబడుచున్నది. సూర్యుఁడుత్తరాయణమును బొందినప్పుడు మధ్యాహ్నము (అనగ భూమికి భూమధ్యమువలెనున్న లంకాగ్రహోదయస్థానము) మనభారతకర్మభూమికి ధనుష్కోటినిగాని, కన్యాకుమారీఅగ్రమునుగాని, మొదలుచేసికొని కొలతవేశిన-చో నూరుయోజనముల దూరముండుటచే మనకర్మభూమికి మిక్కిలిదగ్గరగును, గనుకనే ఉత్తరాయణములో యజ్ఞయాగాద్యభ్యుదయిక జన్మవృద్ధి కామ్యకర్మలును, ముముక్షువులకు నిష్కామకర్మయోగాదులను జేయఁబడుచున్నవి. ఉత్తరాయణమున భూమికినవ్యాపించి అంతరాళమండలములందే తిరుగుచు సూర్యుఁడు తపించుచున్నట్లు మనదృష్టికిఁగూడ ప్రత్యక్షమగుచుండును ఇటులనే దక్షిణాయనమందు శీతమధిక

ముచే భూమికి వెలుపలగ దూరస్థుడగుచున్నట్లగపడుచు సర్వదా నూటయెనుబదొక్క యోజనములుగల మండలగతితో తిరుగుచుండును. ఇటులనే దక్షిణగతితో వాస్తవమగు మండలపరిమితి యోజనాగ్రమును, మొదలును దెలియవలెను. ఈలాగున భారతభూమియందు పావన సూర్యధ్రువమండల పరిణామమువలెనే మిగిలిన చాంద్రమాన ధ్రువుని, నక్షత్రధ్రువుని మండలపరిమాణము, సంక్షేపముగ ఒక్కొక్కటి యిరువదియొక్క వేల యోజనములుపైన రెండువందల యోజనములని జెప్పఁబడుచున్నది. ఈజెప్పఁబడిన యోజనమానము నాయాధ్రువస్థానములతోఁగల మండలయోజనములని తెలియవలెను. ఆయామండల స్థానములయొక్క తిర్యగ్విష్కంభమును(లేక మండలవ్యాసమని అర్థము) ఆమండల స్థానములను సూర్యుఁడు ప్రతిదినము తనమండలకాంతితో కిరణప్రసారముచే సంచరించుచుండును. దక్షిణోత్తరధ్రువములచే ఉత్తరమున్నతాక్షముగను, దక్షిణాక్షము నిమ్నముగా నగుటచే కుమ్మరివానిచక్రము నిమ్న భాగమునకెట్లు శీఘ్రముగా ప్రవృత్తిగాననగునో నటులనే సూర్యునిగతి దక్షిణాయనములో అవరోహణతో గతిశీఘ్రమునుగను నగపడుచుండును. అందుచేత స్వల్పకాలములో మిక్కిలిదూరమగు భూవలయమును దిరిగివచ్చునట్లగపడుచుండును. వాస్తవములో పండ్రెండు ముహూర్తములలోనే దక్షిణోత్తరగతిగలవాఁడగుచున్నాఁడు.

పదుమూఁడున్నరరోజులుగా కార్తిప్రవేశ కాలపరిమాణము నక్షత్రాహఃపరిమాణముతో ఉత్తరాయణవిషురాశి పగటియందుఁ బురుషనక్షత్రమండలము మఘాది విశాఖాంత దేవనక్షత్ర సప్తకమేగాక శ్రవణోదయమగువరకుఁ (అనగ మకరాయనమువరకు)గల నక్షత్రమండలము లన్నియు, (మఘాది పదుమూఁడునక్షత్రములవరకని) స్త్రీనక్షత్రములైన మకరాదిగా, "శ్లో॥ పంచసంవత్సరమయం యుగాధ్యక్షం ప్రజాపతిం" అని వేదాంగ శిక్షలోజెప్పిన ప్రకారము యుగాయనకాలమందు పంచఋతుపక్షమునే గ్రహించినపుడు, పూర్వముజెప్పిన ప్రాతస్సంగమాదికాల్య పంచకములనుగాని, లేక కర్మమాత్రాధికారమేగల పంచ ఉపస్సులనుగాని పూర్వనక్షత్ర పరిమాణముతోఁగలిపి కూడినయెడల కొంచెమధికముగా పదునెనిమిది ముహూర్తములుగా నక్షత్రధ్రువమండలగతితో సరిపడును. అందుచేత దక్షిణాయనరాత్రియందు పదునెనిమిది ముహూర్తములుగ నక్షత్రమండలముచు సంచరించును లేక రాత్రియామములనెడి నామాంతరములుండుటచేత నక్తంచరులగు రాక్ష

సులద్మకృతో ఉత్తరాయణమే నక్తశబ్దముచే వాడుటచే, "శ్లో॥ యానిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ" యను గీతావాక్యప్రమాణానుసారముగ, ఉత్తరాయణగతియే నక్తశబ్దమగును. అందుచేత పదునెనిమిది ముహూర్తములకాలము రాత్రియందు ధ్రువసూర్యునికి మండలగతియని ౧౪౩-వ శ్లోకార్థము.

దీనినే దక్షిణాయనమందు శనైశ్చరుని, సూర్యగతిగా ముందుశ్లోకమందు జెప్పుచున్నాడు. కుమ్మరిసారె మధ్యలోc దిరుగుచున్న చీమ మొదలగు జంతువు లెట్లు మందగతితో తిరుగుచుండునో యటులనే ఉదగయనమునుపొందిన నక్షత్ర ధ్రువుడగు శనియు మందగతిగలవాcడేయగును.

పైనజెప్పబడిన పదుమూడు ముహూర్తములలోని పగముకాలములో ఊర్ధ్వోచ్చగల నక్షత్రమండలము తిరుగునటులనే అధోనీచగల భూమండలాల్పభాగమును అధికకాలముచే పదునెనిమిది ముహూర్తముల కాలములో దిరుగును. పదునెనిమిది ముహూర్తములలో నాఉత్తరాయణములోగూడ పశ్చిమముగా సూర్యోదయమగుచుండను. దానికూడ శనియేతిరుగుచుండును. సూర్యపుత్రుడగుశని పదునెనిమిదిముహూర్తములకాలము రాత్రినక్షత్రచక్రమును తిరిగివచ్చుకాలది, నక్షత్ర ధ్రువచక్రసూర్యుడు తనధ్రువముయొక్క శీఘ్రగతిని పొడిగించుకొని పైనజెప్పిన పదుమూడు ముహూర్తముల అర్ధకాలములోనే భూమిసమీపమునకువచ్చి శీఘ్రముగ తిరుగుచుండునట్లగపడుచుండును. శని పూర్వాపుశీఘ్రమందోచ్చ నీచగతుల కంటె మందగతిగలిగి చరించు చుండునటుల నంతకంతకు భౌమధ్రువమును సమీపించి కుమ్మరసారెయొక్క మధ్యకేంద్రమందుండు మృత్పిండమువలె అత్యంతమందగతితో అండమున గూఢచారివలె సూర్యుడు సంచరించుచుండును. ఇట్లహోరాత్రములయందు ధ్రువసూర్యుని, ఆహోరాత్రసమగతికాలమును దిం(?)శన్ముహూర్తాత్మికముగ నె జెప్పుచున్నారు. ఈలాగునc దిరుగుచున్న ధ్రువుడును తూర్పు పశ్చిమ, దక్షిణోత్తర ధ్రువాయత (మండల) రేఖలను తప్పకతిరుగుచున్నాడు.

కుమ్మరిసారెయొక్క నాభి (అక్షము) యెట్లుధ్రువస్థానమును విడువక యచ్చటనే తిరుగుచుండునో, ధ్రువమునcగూడ నటులనే దెలియవలెను. ఉభయదిగ్గత గ్రహరాశి నక్షత్రమండలముల తిరుగుచున్న ధ్రువసూర్యుని శీఘ్రమందోచ్చ, నీచగతి సామ్యవైషమ్యముల నిట్లుదెలియవలెను.

ఉత్తరాయణమందు చంద్రునికి మందగతి పగటియందును, శీఘ్రగతి రాత్రులందెటులనో, నటులనే సూర్యునికి అహోరాత్రగతి విపరీతమగును. ఈలాగున

సూర్యునికి దక్షిణాయనమందుఁ బగటిగతి శీఘ్రముగను, రాత్రిమందముగనుండును. ఇట్లు సమవిషమ గతివిశేషముతో నక్షత్రాది బ్రహ్మాండమువరకుఁగల సవమానములయందును అహోరాత్రి కల్పములను విభజించుచు, సూర్యుఁడే సంచరించుచున్నాఁడు. మనకంటికి గనబడుచున్న దివ్యధ్రువకిరణమే ఈవ్యావహారిక సూర్యుఁడనియు, ఆదివ్యధ్రువుఁడు మనచర్మచక్షుస్సునకు కానరాని సహస్రకిరణుఁడనియు, జెప్పఁబడినది. "నసందృశేతిష్ఠతి రూపమస్య నచక్షుషాపశ్యతి కశ్చనైనం" అని నారాయణోపనిషత్తులోఁగలదు.

లోకాలోకాచలమునకు లోనగు మానసోత్తర గిరిపైన నలుప్రక్కలందుఁగల పురములందుండిన లోకపాలురకుఁ బైమార్గములో దక్షిణాగస్త్య ధ్రువమందు సప్తర్షిమార్గములో నీసూర్యునికంటె వెయ్యిరెట్లధిక శీఘ్రగతితో అగస్త్యధ్రువుఁడు తిరుగుచున్నాఁడు. ఇతనిగతితో నీసూర్యుని మహాయుగ మొకఅహోరాత్రి పరిమితిగలదగును.

ఈఅగస్త్యుని స్థానమేదియనగా నాగవీథికి దక్షిణముననున్న లోకాలోకాచలమున కుత్తరమందు మధ్యలోనున్న ఐరావతవీథికి బహిర్భాగమునగల వైశ్వానర పథమునుకూడ దాటియుండునది.

సూర్యకిరణక్రాంతి సూర్యునిపృష్ఠపార్శ్వ పురస్తాద్భాగములయందు సూర్యుని నలుదిక్కులందు లోకాలోకాచలమునుదాటక యెంతదూరము వ్యాపించుచున్నదో దీనికావల (యనగ లోకాలోకాచల పర్వతమునకావల) అగస్త్యునికాంతి కిరణము ప్రకాశించుచుండును. ఆలోకాలోక పర్వతము పదివేలయోజనముల యెత్తుగలిగి నలుదిశలందు సిద్ధులకు యోగులకు జ్ఞానులకుమాత్రమే కనబడుచుండును. ఇతరులకు మండలాకృతిగ తమస్సుతో పరివేష్టితమయి యుండును. కాబట్టి నక్షత్ర, చంద్ర, సూర్యాది గ్రహములు, తారాగణములతోసహా నీలోకాలోక పర్వతాంతరాళములోనే ప్రకాశించుచున్నవి. ఇంతవరకే సాధులకు లోకమనియు, దీనిపైన నిరాలోకమనియుఁ జెప్పఁబడును. లోకాలోకముమాత్ర మేకాకృతిగలది. నిరాలోకమనేక ప్రకృతులతో అర్థానర్థముల రెంటినిదెలియని సాధకదృక్కునకు వికారమును గలిగించును. సూర్యుఁడాలోకాలోకమున ననుసంధించుట రాత్రింబగళ్ళంతరాళమగు సంధికాలమని జెప్పుచున్నారు. అట్టిసంధికాలమందు సూర్యుని మ్రింగుటకు ప్రయత్నించు మందేహాదిరాక్షసులు బ్రహ్మశాపముచే దేహమునకు మూర్ఛగలిగి ప్రాణములకు

మరణసంజ్ఞగా అధోదృష్టిగలిగి పతనమునొందుచున్నారు. అజ్ఞానులు తమస్సులోనే జననమరణప్రవాహమగు సంసారమును ఇహమును సత్యమని తలతురు. మందేహాది రాక్షసులన అజ్ఞానులనేఅర్థము. వారలు సంధ్యోపాసనాది సత్కర్మలను విడచి నిరంతరము దుష్కర్మలందే యాసక్తిగలవారలగుచున్నారని తాత్పర్యము.

—•—

మందేహాది రాక్షసుల వివరము.

శ్రీవాయుపురాణం - అధ్యా॥ ౫౦ - పుట ౭౪.

శ్లో॥ లోకాలోక ఏకధాతు ర్నిరాలోకస్త్వ నేకధా॥ ౧౬౦ ॥ లోకాలోకం తు సంధత్తే యస్మాత్ సూర్యః పరిగ్రహం। తస్మాత్సంధ్యేతి తామాహు రుషావ్యుష్ట్యోర్య దంతరం। ఉషా రాత్రిః స్మృతా విప్రైర్వ్యుష్టశ్చాపిత్యహః స్మృతం॥ ౧౬౧ ॥ సూర్యంహి గ్రసమానానాం సంధ్యాకాలే హిరక్షసాం। ప్రజాపతి నియోగేన శాపస్తేషాం దురాత్మనాం। అక్షయత్వంచ దేహస్యప్రాపితా మరణం యథా॥౧౬౨॥ తిస్రః కోట్యస్తు విఖ్యాతాః మందేహా నామరాక్షసాః। ప్రార్థయంతి సహస్రాంశు ముదయంతి దినేదినే। తాపయంతో దురాత్మనః సూర్యమిచ్ఛంతి బాధితుం ॥౧౬౩॥ అథ సూర్యస్యతేషాంచ యుద్ధమాసీత్ సుదారుణం। తతో బ్రహ్మాచ దేవాశ్చ బ్రాహ్మణాశ్చైవ సత్తమాః। సంధ్యేతి సముపాసంతః క్షేపయంతి మహాజలం॥ ౧౬౪ ఓంకార బ్రహ్మసంయుక్తం గాయత్ర్యా చాభి మంత్రితం। తేనదహ్యంతి తేదైత్యాః వజ్రభూతేనవారిణా॥ ౧౬౫ ॥ తతఃపునర్మహాతేజా మహాద్యుతి పరాక్రమః। యోజనానాం సహస్రాణి ఊర్ధ్వముత్తిష్ఠతేశతం॥ ౧౬౬ ॥ తతఃప్రయాతి భగవాన్ బ్రాహ్మణైః పరివారితః। వాలఖిల్యైశ్చమునిభిః కృతార్థైః సమరీచిభిః॥ ౧౬౭ ॥

ఇట్లే విష్ణుపురాణ ద్వితీయాంశం - అధ్యా. ౪౮ శ్లో॥ ౫౪ నుండి ౭ వరకు ప్రమాణములున్నవి.

మనలోకమున కవ్వలిభాగము నిరాలోకము లోకాలోక మొక్కటిగను నిరాలోకమనునది యనేకములుగను నుండును. లోకాలోకమును సూర్యుడు పొందును. నిరాలోకమును బొందడు. లోకాలోకమును బొందుటచేత

నాభాగము సంధ్యయనిచెప్పఁబడును. దానిని రాత్రింబగళ్ల మధ్యభాగముగ చెప్పు చున్నారు. ఉషయనఁ బ్రాతస్సంధ్య వ్యుష్టియనఁ బగలనియు బ్రాహ్మణులచే నామకరణము చేయఁబడినది. ఇట్టిసంధ్యాకాలమందు సూర్యునిమ్రింగబోవుచున్న మందేహులనురాక్షసులు బ్రహ్మదేవుని శాపముచే మరణముకలిగినను మరల అక్షయత్వముకూడ పొందియున్నారు. ఆమందేహాదిరాక్షసులు మూఁడుకోట్లసంఖ్య గలవారు. ప్రతిదినము నుదయించుచున్నసూర్యుని మ్రింగుసంకల్పముతో నెదుర్కొని యతనిని దహింపఁజేయుచుందురు. తర్వాత సూర్యునకు వారలతో దారుణమగు యుద్ధము సంభవించును. అందుచేత బ్రాహ్మణులు, దేవతలు, బ్రహ్మదేవుఁడు సత్పురుషులు సంధ్యోపాసనయను పేరుతో మహాజలమును ఓంకారగాయత్రీమంత్ర ముతో అభిమంత్రించి యాజలము నూర్ధ్వముఖముగ జల్లుదురు. ఆజలము వజ్ర యుధముగ పరిణమించి వారలఁగూల్చుచుండును. తర్వాత నాసూర్యుఁడు మహాతే జశ్శాలియై యనేక శతసహస్రయోజనములను ఊర్ధ్వముఖుడై ఆక్రమించుచుండును. "తాఏతా ఆపోవజ్రీభూత్వా తాని రక్షాగ్ంసి మందేహారుణేద్వీపే ప్రక్షిపంతి యత్ప్ర దక్షిణం ప్రక్రమంతి తేన పాప్మానమ వధూన్వ ఉద్యన్తమస్తం యంతమాదిత్య మభిధ్యాయ కుర్వ బ్రాహ్మణో విద్వా సకలం భద్రమశ్నుతే అసావాదిత్యో బ్రహ్మేతి బ్రహ్మైవ సన్బ్రహ్మాప్యేతి యఏవంవేద" అని వేదప్రమాణము. తర్వాత బ్రాహ్మణులతోనున్న మరీచితోఁగలసి కృతార్థులైన వాలఖిల్యాది మునులతోను గలసి సూర్యుఁడు నడుచుచుండును.

మందేహాది రాక్షసులు సూక్ష్మశరీరులగుటచేత వారలకు మరణములేదు. వీరలు తమోరూపులు. ఆదిరాక్షసులు. వీరిపేరులనుబట్టి వీరున్నద్వీపముల కా పేరుగలిగెను. వీరలను మనమిచ్చు శాపోదకములు వజ్రాయుధములై మూర్ఛ పొందించును. అందుచేతసూర్యునికి మార్గమేర్పడును. వీరలు ప్రళయాంతము వఱకునుందురు. వీరు తేజస్సును బ్రకాశింపకుండ జేయువారలు.

మనదేహములో వీరలను మనస్సుకు సమన్వయించవలెను. మనస్సుఅరూ పము, జడము, తమోరూపము. వీరలసంఖ్యమూఁడుకోట్లని చెప్పుటచేత అనంత సంఖ్యయని భావన. మనస్సుయొక్క సంకల్పములు వికారములు అనంతసంఖ్యలుగా నున్నవి. ఇవికోట్లకొలదియుండి బుద్ధిని అడ్డగించి ప్రకాశింపజేయదు. ఆవిమనస్సుకు మరణములేక ఉన్నంతకాలము నిత్యమైశాశ్వతముగనుండును. దేహాదులే కల్పములు. సృష్టియున్నంతకాలము మనస్సుండును. దేహాదులనాశము ప్రళయబుద్ధియనగా

సూర్యుఁడు సంధ్యయనగా దీనికి సంబంధించినదేవు. అజ్ఞాననివృత్తికే సంధ్యోపాసన. ప్రకృతిధ్యానమే సంధ్య. అర్ఘ్యమే తేజస్సు, అస్త్రము, నివృత్త్యుపాయము.

—o—

సూర్యమార్గ మధ్య పర్వతశృంగములు.

శ్రీవాయు పురాణం - అధ్యా ౫౦

శ్వేతస్యోత్తరతశ్చైవ శృంగవాన్నామ పర్వతః। త్రిణితస్యతు శృంగాణి స్పృశంతీవ నభస్తలం॥ ౧౫౯॥ తైశ్చాపి శృంగవాన్నామ సర్వతశ్చైవ విశ్రుతః। ఏకమార్గశ్చ విస్తారో విష్కంభశ్చాపి కీర్తితః॥ ౧౬౦॥ తస్యవై సర్వతః శృంగం మధ్యమంతద్ధిరణ్మయం। దక్షిణం రాజతంచైవ శృంగంతు స్ఫాటికప్రభం॥ ౧౬౧॥ సర్వరత్నమయంచైకం శృంగముత్తరముత్తమం। ఏవంకూటైస్త్రిభిః శైలైః శృంగవానితి విశ్రుతః॥ ౧౬౨॥ యత్తద్విషువతం శృగం తదర్కః ప్రతిపద్యతే। శరద్వసంతయోర్మధ్యే మధ్యమాంగతిమాస్థితః॥ అహస్తుల్యామథోరాత్రిం కరోతి తిమిరాపహః॥ ౧౬3॥ హరితాశ్చ హయాదివ్యాస్తేనియుక్తా మహారథే। అనులిప్తా ఇవాభాంతి పద్మరక్తైర్గభస్తిభిః॥ ౧౬౪॥ మేషాంతేచ తులాంతేచ భాస్కరోదయతః స్మృతాః। ముహూర్తా దశపంచైవ అహోరాత్రిశ్చతావతీ॥ ౧౬౫॥

సూర్యమార్గమున నుత్తరమున శృంగవాన్ అను పర్వతమున్నది. దానికి మూడుశృంగములు నాకాశమును దగులుచున్నట్లున్నవి. దానిచేత శృంగవాన్ అను పేరు సార్థకమైయున్నవి. ఇది సూర్యచంద్రులకు మార్గమనియు దీనివిస్తారమునకే విష్కంభమనియు ఇదివరకే చెప్పఁబడియున్నది. ఆశృంగపర్వతముయొక్క మధ్య శృంగముత్తరదిశ బంగారుకాంతితోఁ బ్రకాశించుచున్నది॥ దక్షిణశృంగము స్ఫటిక కాంతిగలదై రాజతశృంగమనుపేరఁ బ్రకాశించుచున్నది. మూడవశృంగము రత్నమయమై అద్వితీయ ప్రకాశముతో నుత్తరదిశయందున్నది, ఈలాగున మూడుశిఖరములచే శృంగవంతమని యాపర్వతము జెప్పఁబడెను. ఈశృంగములు తత్త్వముతో సోహమ్మనియు, ప్రణవమనియు, హంసయనియు, అక్షరములతో శ, మ, స, హ, లనియుఁజెప్పుదురు. దానిలో విషువత్తని పేరుగల శృంగమేది గలదో దానిని భాస్కరుఁడు పొందచుండును. ఎట్లనగా శరద్వసంతముయొక్క మధ్యయందీ మధ్యగతిని బొందినవాఁడై రాత్రిపగలుకాలము సమానపరిమాణము

కలదాని నొనర్చుచు, రాత్రులందు నిశాకరరూపముతోఁ దిమిరమును బోఁగొట్టుచున్న వాఁడగుచుండును. సూర్యరథమునకుగల ఛందోశ్వములు ఆకవచ్చరంగు కలిగి దివ్యములగు అశ్వములుగాఁ జెప్పఁబడి రథమునకుముందు నియోగింపబడి యుండును. ఈ అశ్వము లెఱ్ఱనిపద్మములకాంతిగల కిరణములచే పూయఁబడినట్లు ప్రకాశించుచుండును. ఈప్రకారము మేషతులాసంక్రమణములందు సూర్యోదయమున నగపడుచుండును. రాత్రింబగళ్ళు సమకాలమగుటచే విషుసంజ్ఞగాఁ జెప్పఁబడెను.

—♦—

సూర్యచంద్రులతో జలోష్ణకారణ మేఘోత్పత్తివివరము.

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౧

సూర్యః కిరణ జాలేన వాయుయుక్తేన సర్వశః। జగతో జలమాదత్తే కృత్స్నాద్విజసత్తమాః॥ ౧౩ ॥ ఆదిత్య పీతం సూర్యాగ్నేః సోమం సంక్రమతేజలమ్। న్యడీభిర్వాయు యుక్తాభిర్లోకాధానం ప్రవర్తతే॥ ౧౪ ॥ యత్సోమాత్ స్రవతే సూర్యస్తదగ్రే వ్యవతిష్ఠతే। మేఘావాయు నిఘాతేన విసృజంతి జలంభువి॥ ౧౫ ॥ ఏవముత్క్షిప్యతే చైవ పతతేచ పునర్జలం। నానాప్రకారముదకం తదేవ పరివర్తతే॥ ౧౬ ॥ సంధారణార్థం భూతానాం మాయైషా విశ్వనిర్మితా। అనయా మాయయావ్యాప్తం త్రైలోక్యం సచరాచరమ్॥ ౧౭ ॥ విశ్వేశో లోకకృద్దేవః సహస్రాంశుః ప్రజాపతిః। ధాతాకృత్స్నస్యలోకస్య ప్రభుర్విష్ణు ర్దివాకరః॥ ౧౮ ॥ సర్వలౌకిక మంభోవై యత్సోమాన్నభసః సృతమ్। సోమాధారం జగత్సర్వమే తత్తథ్యం ప్రకీర్తితమ్॥ ౧౯ ॥ సూర్యాదుష్ణం నిస్రవతేసోమాచ్ఛీతం ప్రవర్తతే। శీతోష్ణవీర్యాద్వావేతౌ యుక్తౌధారయతో జగత్॥ ౨౦ ॥ సోమాధారా నదీగంగా పవిత్రా విమలోదకా। సోమపుత్రి పురోగాశ్చ మహానద్యోద్విజోత్తమాః॥ ౨౧ ॥ సర్వభూతశరీరేషు ఆపోహ్యనుగతాశ్చయాః॥ తేషుసందహ్యమానేషు జంగమస్థావరేషుచ। ధూమభూతాస్తుతాఆపో నిష్క్రామంతీహ సర్వశః॥ ౨౨ ॥ తేనచాభ్రాణి జాయంతే స్థానమభ్రాంభసాంస్మృతమ్। అర్కంతేజో హిభూతేభ్యోహ్యాదత్తే రశ్మిభిర్జలం॥ ౨౩ ॥ సముద్రాద్వాయుసంయోగా ద్వహన్త్యాపోగభస్తయః। యతస్త్వర్తు వశాత్కాలే పరివర్తో దివాకరః। యచ్ఛత్యపోహిమేఘేభ్యః శుక్లాః శుక్లగభస్తిభిః॥ ౨౪ ॥ అభ్రే

స్థాపితంత్వాపో వాయునా సముదీరితాః। సర్వభూత హితార్థాయ వాయుభిశ్చర మంతతః॥ ౨౭ ॥ తతో వర్షంతి షణ్మాసాన్ సర్వభూతవివృద్ధయే। వాయువ్యం స్తనితంచైవ వైద్యుతం చాగ్నిసంభవమ్॥ ౨౮ ॥ మేహనాచ్చ మిహేర్ధాతోః మేఘత్వం వ్యంజయంతిచ। నభ్రశ్యంతి యతస్త్వాపస్తదభ్రం కవయోవిదుః। మేఘానాంపునరుత్పత్తి స్త్రివిధాయోనిరుచ్యతే॥ ౨౯ ॥

సూర్యుఁడు వాయువుతోఁగూడిన తనకిరణజాలముచే జగత్తునందలి జలము నాకర్షించును. ఈలాగున నాసూర్యుని తేజస్సుచే నాకర్షింపఁబడిన సంతప్తజలము సూర్యునియందుఁజేరి తర్వాత శీతవీర్యముగల జలాంశభూత చంద్రునియందుజేరును. వాయుయుక్తనాడులచే సూర్యచంద్రుల సంబంధముతో లోకమునకు వర్షపతన మాధానమై సర్వసృష్టికిఁ గారణమగును. ఈజలమే కాలక్రమమునఁ బర్జన్యరూప ముతో మేఘములందు చంద్రునిచే విడువఁబడుచుండును. ఆదిత్యుఁడీలాగున మన లోకమునకు వర్షముగను ఉపరిలోకాదులకు శీతగుణముగను లోకాదులననుసరించిన గుణాదులతో జల, రస శీతాదులను భూరాది జనలోక పర్యంతము తదనుసార గుణ ఫలాది రూపకముగఁ గలుగజేయుచుండును. ఈపంచలోకాదులనే అధ్యాత్మిక దృష్టియోగముతో ఉపాసనాదులతో భూరాదిగ జనలోక పర్యంతము వ్యాహృతి పంచకముగ వేదమంత్రరూపముగ యజ్ఞములుగఁ బలికిరి. అందుచేత సర్వవ్యా హృతులందును భూరాది జనలోక పర్యంతముగల లోకనాథులందును లోకాదులం దును లోకాదుల చివరభాగములందును సూర్యుఁడు సర్వవ్యాపిగనుండును. "తదగ్రే వ్యవతిష్ఠతే"అని ప్రమాణము. మేఘములకుఁగూడ సూర్యుఁడేకారణము. వర్షము పడుటకుఁగూడ ఉష్ణశీతములు ప్రధానములు. సూర్యచంద్రులు జగత్తునకు సర్వ కార్యకారణులుగ నున్నారు. దీనిననుసరించియే కాలఋతువులతో సూర్యచం ద్రులప్రధానముతో జలచంద్రయోగాదులుగను వాతముతో నాడులుగను (వాతా శ్రితమైన నాడులగ) భూసంబంధముతో అంగారక చలనముతోను గ్రహాదులసేర్ప రచి లోకహితార్థము కొఱకు భావికాలఫలమును దెలుసుకొనుటకై కాలారూప జ్యోతిశ్శాస్త్రముగ వేదాంగములో నొకయంగముగ నిర్ణయించిరి. ఈలాగుననే సర్వశాస్త్రములలో కొన్ని విధానదృష్టితో ఫలసాధనములుగాఁగల శాస్త్రరూప ములుగ నిర్ణయించిరి. వేదప్రమాణం నారాయణప్రశ్నలో ఉపాంత్య ఖండలో "యూనదాదిత్యస్తపతి రశ్మిభిస్తాభిః పర్జన్యో వర్షతి పర్జన్యేనౌషధి వనస్పతయః

ప్రజాయన్తే"

ఈలాగున సర్వదా జగత్తున్నంతవరకు జరుగుచుండును. ఈప్రకారము నానా జలమనగా దివ్యగంగాజలము మొదలు చండాలవాటీజల పర్యంతము ఉచ్చనీచ జాతిమతకుల గోత్రాదులతో సంబంధము లేకయే సర్వము నాకర్షింపఁబడును. "నానాప్రకార"శబ్దార్థము సర్వానుభవము. ఈప్రకారము సర్వజలము కాలకర్మ గతి ననుసరించి క్రిందినుండి పైకిని మరల పైనుండి క్రిందికిని పరివర్తనములగుచుం డును. కనుకనే శ్రీజగద్గురు శంకరవిజయములో వేదవ్యాసమహర్షికిని ఆచార్యుల వారికిని గలిగిన సంభాషణలో "శ్లో॥ కిం గంగాంబు నిబింబితేऽంబరమణౌ, చండాలవాటీ పయఃపూరే వాంతరమస్తి, కాంచనఘటీ మృత్కుంభ యోర్వాంऽబరే ప్రత్యగ్వస్తుని నిస్తరంగ సహజానందావ బోధాంబుధౌ విప్రోయం శ్వపచోయ మిత్యపి మహానోయం విభేదభ్రమః॥"అని జెప్పగా శ్రీశంకరాచార్యులు భావద్వైతము నంగీకరించి "చండాలోస్తు సతుద్విజోస్తు గురురిత్యేషా మనీషామమ"యని మనీషా పంచకమును వ్రాసిరి.

దీనికే భూరాద్యాకాశాంత భూతసంధారణకొఱకును భౌతిక గుణాదులస్థితి కొఱకును సీవిశ్వమందీశ్వర నిర్మిత సర్వమును మాయయని యనఁబడుచున్నది ఇట్టి మాయచే భూరాది స్వర్గాంతము చరాచర సృష్టిజాల త్రైలోక్యమంతయు వ్యాపింపబడియున్నది. అందుచేత ఆదిత్యుఁడే విశ్వేశ్వరుఁడని సృష్టికర్తయని, సహస్రాంశుఁడని, ప్రజాపతియని, విధాతయని విష్ణుశబ్దమువఱకు పర్యాయ పదవాచకములుగఁ జెప్పఁబడుచున్నాఁడు.

సర్వలోక ప్రాణ్యాధార జీవభూతమగు జలము వర్షరూపముతోఁ జంద్రుని వలన వాతనాడులచే నేహేతువువలన స్రవించుచున్నదో యాహేతువుచే జగత్తంతయు సోమాధారమై సత్యమని పురాణములచేఁ జెప్పఁబడుచున్నది. ఈలాగున సూర్యునివలన ~~ఉష్ణవీర్యయుగను~~ సోమునివలన శీతవీర్యఁడగను నీయుభయసంయోగముచే జగత్తుగా పరిణామాదులు జెందినందుచే ~~నాగాగులని చెప్పఁ~~

బడుచున్నారు. చకోణములును, త్రినాభియునుగల

మహాపవిత్రవంతమై స్వచ్ఛమగు గంగమును బోగొట్టునట్టి షట్ప్రకృతులు ర్యాది పుణ్యనదులన్నియు సోమపుత్రుఁడగు బుధథమునెక్కి భాస్కరుఁడు స్వప్ర వనియుఁ జెప్పఁబడుచున్నవి. ఈలాగు సర్వభూతము వెడల్పు పదివేల యోజనముల తావత్రియములతోఁ దపింపఁబడునపుడు స్థావర క్షప్రమాణము రెండురెట్లధికము

ధూమరూపములతో (అవిరి) ధూమాదిమార్గములతోఁ గ్రిందిలోకమునుండి పైలోకమునకు, యాతాయాతములగుచుండును. ఈలాగున వర్షోదకప్రధానములై మేఘములు పుట్టిఆకసమున వ్యాపించి మనకగపడుచున్నవి. అందుచేత మేఘములందుఁగల జలము ఆపోజ్యోతీస్వరూపముగ సంధ్యావందనాదులందుఁ దురీయపాదముగఁ జెప్పఁబడినది.

వర్షఋతువులందు ఆదిత్యుఁడే ఋతువశముచే శరత్కాలచంద్రునివలె తెల్లని శుక్లకిరణములచే మేఘములవలన శుక్లరూపముగ జలమును దనతపోబలముచే వర్షించుచున్నాఁడు. ఈలాగున వాయువుచే మేఘములు ప్రేరేపింపఁబడినవై అంతటను సర్వభూతహితము కొఱకు వర్షరూపముగ స్రవించుచున్నవి. ఈలాగు దేవతలకు రాత్రికాలమగు నారుమాసములు సూర్యుఁడు వర్షింపజేయుచున్నాఁడు. మేఘములందుఁగల స్తనిత. నిర్ఘోషాదికములు వాయుసంభవమనియు, వైద్యుత, తేజస్సంతయు అగ్నిసంబంధమనియుఁ జెప్పబఁడుచున్నవి. "ఏతద్వాఅహ్నారూపం యద్రాత్రిః సూర్యస్యరశ్మయోవృష్ట్యా ఈశతే"అనియు "సత్యంవాఏతత్। యద్వర్షతి అనృతం యదాతపతివర్షతి"అనియు శ్రుతివాక్యములు "మహి" ధాతువు మేహనార్థము కలదిగ యగుటచేత మేఘములనియు, అకాలమునందు జలములు మేఘములనుండి భ్రంశమునెందక పోవుటచే అభ్రములనియుఁ జెప్పఁబడినవి.

—o—

సూ ర్య ర థ వి వ ర ము,

శ్రీవాయుపురాణము - అధ్యా. ౫౧

అతఃసూర్యరథస్యాథ సన్నివేశం నిబోధత। సంస్థితేనైక చక్రేణ పంచారేణ త్రివాభినా। ౫౨ ॥ హిరణ్మయేన భగవాన్ పర్వకాతు మహౌజసః। నష్టవర్ణాంధ క్షాణేణ షట్ప్రమితా గ్రీ భాసంబంధమక్రేణ భాస్వతా సూర్యః స్యందనేన ప్రసర్ప రచి లోకహితార్థము కొఱకు భావిస్తారా యామతఃస్మృతః। ద్విగుణోऽస్య రథో జ్యోతిశ్శాస్త్రముగ వేదాంగములో సతస్యబ్రహ్మణాసృష్టో రథోహ్యర్థవశేనతు। సర్వశాస్త్రములోకొఱకు విధానపరమగ్రై ర్వామైః। ౫౭ ॥ ఛందోభిర్వాజిరూపైస్తు ములుగ నిర్ణయించిరి. వేదప్రసాదనస్యేహాతకైః సదృశస్తుసః తేనాऽసౌ సర్పతి "యావదాదిత్యస్తపతి రశ్మిభిస్తాః। ౫౮ ॥ అథేమానితు సూర్యస్య ప్రత్యంగాని

రథస్యతు। సంవత్సరస్యావయవైః కల్పితాని యథాక్రమం ॥౮౯॥ అహస్తునాభిః సూర్యస్య ఏకచక్రః సవైస్మృతః। ఆరాః పంచర్తవస్తస్య నేమిః షడృతవః స్మృతాః॥౯౦॥ రథనీడః స్మృతోహ్యబ్దస్త్వయనే కూబరావుభౌ। ముహూర్తా బంధురాస్తస్యశమ్యా తస్యకలాః స్మృతాః॥౯౧॥ తస్యకాష్ఠాః స్మృతాఘోణా ఈషాదండః క్షణాస్తువై। నిమేషాశ్చాను కర్షోఽస్య ఈషాచాస్యలవాః స్మృతాః॥౯౨॥ రాత్రిర్వరూథోధర్మోఽస్యధ్వజ ఊర్ధ్వసముచ్ఛ్రితః। యుగాక్షకోటీ తేతస్య అర్థకామావుభౌస్మృతౌ॥౯౩॥ సప్తాశ్వరూపాశ్ఛందాంసి వహంతే వామతోధురాం। గాయత్రీచైవ త్రిష్టుప్చ అనుష్టుబ్జగతీతథా॥౯౪॥ పఙ్క్తిశ్చ బృహతీచైవ ఉష్ణిక్చైవతుసప్తమం। అక్షే చక్రం నిబద్ధంతుధ్రువే త్వక్షః సమర్పితః॥౯౫॥ సహచక్రో భ్రమత్యక్షః సహాక్షో భ్రమతిధ్రువః। అక్షః సహైవ చక్రేణ భ్రమతేఽసౌ ధ్రువేరితః॥౯౬॥ ఏవమర్థవశాత్తస్య సన్నివేశో రథస్యతు। తథాసంయోగభాగేన సంసిద్ధోభాస్వరోరథః॥౯౭॥ తేనాఽసౌ తరణిర్దేవస్తరసా సర్పతేదివి। యుగాక్షకోటిసంబద్ధారశ్మీ ద్వౌస్యందనస్యహి॥౯౮॥ ధ్రువేణభ్రమతోరశ్మీ విచక్రయుగయోస్తువై। భ్రమతో మండలానిస్యుః ఖేచరస్య రథస్యతు॥౯౯॥ యుగాక్షకోటీ తేతస్యదక్షిణే స్యందనస్యతు। ధ్రువేణ సంగృహీతేవై ద్విచక్రే శ్వేతరజ్జువత్॥౨౦॥ భ్రమంతమనుగచ్ఛేతాం ధ్రువం రశ్మీతు తావుభౌ। యుగాక్షకోటీ తేతస్యవాతోర్మీస్యందనస్యతు॥౨౧॥ కీలాసక్తా యథారజ్జుర్భ్రమతే సర్వతోదిశం। హ్రసతస్తస్యరశ్మీ తౌమండలేషూత్తరాయణే॥౨౨॥ వర్ధతే దక్షిణేచైవ భ్రమతో మండలానితు। ధ్రువేణ సంగృహీతౌతు రశ్మీవై నయతోరవిం॥౨౩॥ ఆకృష్యేతే యదాతౌవైధ్రువేణ సమధిష్ఠితౌ। తదాసోఽభ్యంతరం సూర్యోభ్రమతే మండలానితు॥౨౪॥ అశీతిమండలశతం కాష్ఠయో రుభయోశ్చరన్। ధ్రువేణ ముచ్యమానాభ్యాం రశ్మిభ్యాం పునరేవతు॥౨౫॥ తథైవ బాహ్యతః సూర్యోభ్రమతే మండలానితు।

వ్రిపంచరూపముతో సంస్థితమగు పంచకోణములును, త్రినాభియునుగల బంగారుకాంతితో మహాతేజోవంతము అంధకారమును బోగొట్టునట్టి షట్ప్రకృతులు గలిగి యొకే అంచుగలిగిన చక్రముతో గూడిన రథమునెక్కి భాస్కరుఁడు స్వప్రకాశ రూపుఁడై తిరుగుచుండును. ఆరథము నిడివి వెడల్పు పదివేలయోజనముల ప్రమాణము గలిగియుండును. వెడల్పునకంటె నొకప్రమాణము రెండురెట్లధికము

(లంబము ౨౦,౦౦౦). ఆరథము బ్రహ్మచే స్వర్ణమయకాంతిచే పరమగతిగలిగి యసంగమై యోగయుక్తమై యుండు ఛందాశ్వములతో సృజింపబడియున్నది. అశ్వరూపముచు బొందిన శుక్రుడెట్టువై పుండునో యావైపునకే అశ్వములు లాగు చుండును. ఇదిప్రవృత్తిధర్మముని సృష్టికిగారణ కార్యముగా లాగునని తెలియ వలెను. వారుణరథముయొక్క లక్షణములతో సమానలక్షణములుగలిగి సూర్య రథము ప్రకాశించుచుండును. ఇట్టిరథముతో సాయంకాలము రాత్రివేళయందు పశ్చిమదిశలో నీరథముతో నాకాశమందు దివాకరుడు సంచరించుచుండును. ఈ సూర్యరథమునకు బ్రత్యంగములన్నియును సంవత్సరాత్మక కాలచక్రముయొక్క అవయవములచే యథాక్రమముగా గల్పింపబడినవి. సూర్యనాభి ఏకచక్రమై అహోరాత్రరూపముగ జెప్పబడుచున్నది. దానికి బంచఋతువులే నేమి. ఇవేచాం ద్రమానముతో షడృతువులుగా నిందులోనే భాగింపబడినవి. నేమియన చక్రము నకుగలకమ్మి. ఇదేఋతుభాగసంజ్ఞగ జెప్పబడుచున్నది. ఆరథముయొక్క మూతయే అబ్దముగను దీనివిభాగములు రెండును దక్షిణోత్తరాయణములని తెలియ వలెను. వరూథమున రథముయుక్క పార్శ్వములందుగల నొగల నాల్గుపార్శ్వము లందమర్చబడిన గుంజలు (చిన్నకొయ్యలు) ముహూర్తములని యర్థము. రథ చీలలు కలలనియు, కాష్ఠలనియు, రథాశ్వముయొక్క నాసికము ఈపాదండనుని యు, వాయుసంచారమార్గమనియు ఉచ్ఛ్వాస నిశ్శ్వాసములు నిమిషములనియు దెలియ నగును. వీటిచేగాలమాకర్షింపబడుచున్నది. నొగయొక్కరంధ్రములు లవము లుగను, (నొగ=లాంగలదండము) రాత్రిభాగము తెరయనియు, పగటిభాగము ధ్వజమనియు, నీకాత్రింబగల్లే అర్థకామములనియు దక్షిణోత్తర ధ్రువములు కోటు లనియు జెప్పబడుచున్నవి. ఛందస్సులు: ౧ గాయత్రి, ౨ త్రిష్టుప్, 3 అనుష్టుప్, ౪ జగతి, ౫ పఙ్క్తి, ౬ బృహతి. ౭ ఉష్ణిక్, ఈ ఛందాశ్వము లేడు నేకరూపము గనున్నది. రథముయొక్క యిరుసు చక్రాక్షమం దమర్చబడియున్నది. దీనికి ధ్రువసంబంధముగలిగియున్నది. అందుచేత జక్రము తోగూడి అక్షము ను అక్ష ముతోగూడి ధ్రువము దిరుగుచుండును. ఇట్లుధ్రువముచే ద్రిప్పబడుచున్న అక్షము, చక్రముతో కలసియే భ్రమించుచుండును లేక భ్రమింపజేయుచుండును. ఈలాగున "తరణి యను పేరుగల నీసూర్యుడు వేగముగ నాకాశమందు పరస్పర గతితో ధ్రువునితోగూడ తిరుగుచుండును. ఇట్లాకాశమందు సంచరించుచు తాను భ్రమించుచున్నట్లగపడుచున్న యాసూర్యరథమునకు మండలములు బహుసంఖ్యలతో

విరాజిల్లుచుండును. ఆరథమునకు దక్షిణాక్షమందు రెండుయుగాక్షకోటులు ధ్రువముచే సంగృహీతములై రెండుచక్రములవలె భ్రాంతితోఁదెల్లనిపగ్గములవలె బ్రకాశించుచుండును. ఇట్లుభ్రమించుచున్న యాధ్రువము ననుసరించి, ముందురెండు రశ్మిలును, వెనుకరెండు రశ్ములును, మధ్యేసూర్యుడుగనుండును. ఆరథముయొక్క వాయుమయములగు నారశ్మిలే యుగాక్షకోటులని పేర్కొనఁబడుచున్నవి. సూర్యరథము కాడిమానుపకుఁగల చీలకుఁగట్టిన పచ్చెడవలె నారశ్మిలు సర్వదిక్కులకు ననుకూలముగఁ దిరుగుచుండును. ఈవాతరశ్మి లుత్తరాయణమందుఁగల మండలములందు హ్రాసమును జెందుచుండును. దక్షిణాయనమందుగల మండలములందు హ్రాసమును జెందుచుండును. దక్షిణాయనమందుగల మండలము లందు వృద్ధినిఁ బొందించుచుండును. ఇట్లుధ్రువునిచే సంగ్రహింపఁబడిన నారశ్మిలు సూర్యుని నడుపుచున్నవి. ధ్రువునిచే అధిష్ఠింపఁబడిన యారశ్మిలెప్పుడు ధ్రువునిచే నాకర్షింపఁబడునో యప్పుడాసూర్యుఁడు అంతరములోఁగల మండలములోఁజేరి ఆరోహణమార్గమునఁ దిరుగుచుండును. శింశుమారములోగల అంతర్వలయమునే, ఉత్తరాయణమని తెలియవలెను. ఈలాగున దక్షిణోత్తర దిక్కులందు (అనగా ఆయనములని) నూటయెనుబదివందల మండలములను దిరుగుచున్నవాఁడై మరలధ్రువునిచే విడువఁబడుచున్న రశ్మిలచేఁ దిరిగి బాహ్యమండలమగు దక్షిణాయనమున అవరోహణమార్గమునఁ దిరుగుచుండును. ఈలాగున నుభయపక్షములందు మహావేగముతో కాలచక్రముగఁ దిరుగుచున్నాఁడు.

—•—

సూర్యరథ సమీప పరివారగణములు.

శ్రీవాయుపురాణం - అధ్యాయం. ౫౨.

సూతఉవాచ-

సరథోఽధిష్ఠితో దేవై రాదిత్యైఋషిభిస్తథా। గంధర్వైరప్సరోభిశ్చ గ్రామణీ సర్పరాక్షసైః॥ ౧॥ ఏతేవసంతి వై సూర్యేద్వౌద్వౌమాసౌ క్రమేణతు। ధాతార్యమా, పులస్త్యశ్చ పులహశ్చ ప్రజాపతిః॥ ౨॥ ఉరగోవాసుకిశ్చైవ సంకీర్ణారశ్చతావుభౌ। తుంబురుర్నారదశ్చైవ గంధర్వౌ గాయతాంవరౌ॥ 3॥ క్రతుస్థల్యప్సరశ్చైవ తథా వై పుంజికస్థలీ। గ్రామణీరథ కృచ్ఛ్రశ్చ తపోర్యశ్చైవతా

ఉభౌ॥ ౪ ॥ రక్షో హేతిః ప్రహేతిశ్చ యాతుధానా ఉదాహృతౌ। మధుమాధవయోరేష గణోవసతి భాస్కరే॥ ౫ ॥ వాసంతౌ గ్రైష్మికౌ మాసౌ మిత్రశ్చ వరుణశ్చహ। ఋషిరత్రిర్వసిష్ఠశ్చ తక్షకోరంభ ఏవచ॥ ౬ ॥ మేనకాసహజన్యాచ గంధర్వాచ హాహాహూహూః। రథస్వనశ్చ గ్రామణ్యోరథ చిత్రశ్చతావుభౌ॥ ౭ ॥ పౌరుషేయో వధశ్చైవ యాతుధానా వుదాహృతౌ। ఏతేవసంతివై సూర్యేమాసయోః శుచిశుక్రయోః॥ ౮ ॥ తతఃసూర్యే పునస్త్వన్యా నివసంతీహ దేవతాః। ఇంద్రశ్చైవ వివస్వాంశ్చ అంగిరాభృగురేవచ॥ ౯ ॥ ఏలాపర్ణస్తథాసర్పః శంఖపాలశ్చ తావుభౌ। విశ్వావసూగ్రసేనాచ ప్రాతశ్చైవా రుణశ్చహ॥ ౧౦॥ ప్రమ్లోచేతి చవిఖ్యాతా నిమ్లోచేతిచ తేశుభే। యాతుధానస్తథాసర్పో వ్యాఘ్రశ్శ్వేతశ్చతావుభౌ॥ నభోనభస్యయోరేష గణోవసతి భాస్కరే. ౧౧ ॥ శరదృతౌ పునశ్శుభ్రావసంతి ముని దేవతాః। పర్జన్యశ్చాథ పూషాచ భరద్వాజః సగౌతమః॥ ౧౨ ॥ విశ్వావసుశ్చ గంధర్వాస్తథైవ సురభిశ్చయః। విశ్వాచీచ ఘృతాచీచ ఉభేతే శుభలక్షణే॥ ౧౩ ॥ నాగఐరావతశ్చైవ విశ్రుతశ్చ ధనంజయః। సేనజిచ్చ సుషేణశ్చ సేనానిగ్రామణీశ్చతౌ॥ ౧౪ ॥ ఆపోవాతశ్చ తావేతౌ యాతుధానా వుభౌస్మృతౌ। వసంత్యేతే తువైసూర్యే మాసయోశ్చ ఇషోర్జయోః॥ ౧౫ ॥ హైమంతికౌతు ద్వౌమాసౌ వసంతితు దివాకరే। అంశోభగశ్చద్వావేతౌ కశ్యపశ్చ ఋతుశ్చహ॥ ౧౬ భుజంగశ్చ మహాపద్మః సర్పః కర్కోటకస్తథా। చిత్రసేనశ్చ గంధర్వఊర్ణాయుశ్చైవతావుభౌ॥ ౧౭ ॥ ఊర్వశీవిప్రచిత్తశ్చ తథైవాప్సరసౌశుభే। తార్క్ష్యశ్చారిష్టనేమిశ్చ సేనానీగ్రామణీశ్చతౌ॥ ౧౮ ॥ విద్యుత్స్ఫూర్జశ్చ తావుగ్రౌ యాతుధానా వుదాహృతౌ। సహేచైవ సహస్యేచ వసత్యేతే దివాకరే॥ ౧౯ ॥ తతః శైశిరయోశ్చాపి మాసయోర్నివసంతివై। త్వష్టావిష్ణుర్జమదగ్ని ర్విశ్వామిత్రస్తథైవచ॥ ౨౦ ॥ కాద్రవేయా తథానాగౌ కంబళాశ్వతరావుభౌ। గంధర్వో ధృతరాష్ట్రశ్చ సూర్యవర్చాస్తథైవచ॥ ౨౧ ॥ తిలోత్తమాప్సరాశ్చైవ దేవీరంభా మనోరమా। ఋతజిత్సత్యజిచ్చైవ గ్రామణ్యౌ లోకవిశ్రుతౌ॥ ౨౨ ॥ బ్రహ్మోపేతస్తథాదక్షో యజ్ఞోపేతశ్చస స్మృతః। ఏతేదేవా వసంత్యర్కే ద్వౌమాసౌ తుక్రమేణతు॥ ౨౩ ॥ స్థానాభిమానినో హ్యేతే గణాద్వాదశ సప్తకాః। సూర్యమాప్యాయయంత్యేతే తేజసా తేజఉత్తమం॥ ౨౪ ॥ గ్రథితైస్తైర్వచోభిస్తు స్తువంతి మునయోరవిం। గంధర్వాప్సరసశ్చైవ గీతనృత్యైరుపాసతే॥ ౨౫ ॥ గ్రామణీయక్షభూతాస్తు కుర్వతేభీశుసంగ్రహం। సర్పావహంతిసూర్యంచ యాతుధానానుయాంతిచ। వాలఖిల్యానయంత్యస్తం పరి

చార్యోదయాద్రిం॥ ౨౬॥ ఏతేషామేవ దేవానాం యథావీర్యం యథాతపః। యథాయోగం యథాసత్వం యథాధర్మం యథాబలం॥ ౨౭॥ యథా తపత్యసౌ సూర్యస్తేషాం సిద్ధస్తు తేజసా। ఇత్యేతే వై వసంతీహ ద్వౌద్వౌమాసౌ దివాకరే॥ ౨౮॥ ఋషయో దేవగంధర్వాః పన్నగాప్సరసాంగణాః। గ్రామణ్యశ్చ తథాయక్షా యాతుధానాశ్చముఖ్యశః॥ ౨౯॥ ఏతేతపంతి వర్షంతి భాంతి వాంతి సృజంతిచ। భూతానామశుభం కర్మవ్యపోహంతీహకీర్తితాః, 3౦॥ మానవానాం శుభంహ్యేతే హరంతి దురితాత్మనాం। దురితంహిప్రచారాణాం వ్యపోహంతి క్వచిత్ క్వచిత్॥ 3౧॥ విమానేచస్థితా దివ్యేకామగా వాతరంహసః। ఏతేసహైవసూర్యేణ భ్రమంతి దివసానుగాః॥ 3౨॥ వర్షంతశ్చ తపంతశ్చ హ్లాదయంతశ్చవైప్రజాః। గోపాయంతితు భూతాని సర్వాణీహ మనుక్షయాత్॥ 33॥ స్థానాభిమానినామేతత్ స్థానం మన్వంతరేషు వై। అతీతానాగతానాంవై వర్తంతే సాంప్రతంతుయే॥ 3౪॥ ఏవం వసంతివై సూర్యే సప్తకాస్తే చతుర్దశం। చతుర్దశ సుసర్గేషు గణామన్వంతరేషుచ॥ 3౫॥ గ్రీష్మేహిమేచ వర్షాసు ముంచమానాఘర్మం హిమంచవర్షంచ దినం నిశాంచ। కాలేనగచ్ఛత్యృతువశాత్। పరివృత్తరశ్మిర్దేవాన్ పితౄంశ్చ మనుజాంశ్చ తర్పయన్ వై॥ 3౬॥ ప్రీణాతి దేవానమృతేన సూర్యః సోమం సుషుమ్నేన వివర్ధయిత్వా శుక్లేతుపూర్ణం దివసక్రమేణ తంకృష్ణపక్షే విబుధాః పిబంతి॥ 3౭॥

దీనిననుసరించియే శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. ౧౧
శ్లో॥ ౧ ౨3 వరకునున్నది.

వెనుక వర్ణింపఁబడిన సూర్యరథ మదితిపుత్రులగు దేవతలచేతను, ఋషులచేతను, గంధర్వులచేతను, అప్సరసలచేతను, గ్రామనాయకులగు సర్వరాక్షసాదులచేతను, అధిష్ఠింపఁబడియుండును. వీరలందరు రెండేసిమాసములు క్రమముగా నుందురు. దేవగంధర్వులు, తుంబురుఁడు, నారదుఁడు, గాయకశ్రేష్ఠులు, రథకృచ్ఛ్రీఁడు తపోర్యుఁడు గ్రామనాయకులు, రక్షోహేతి, ప్రహేతియనువారలు యాతుధానులు. క్రతుస్థితియు, పుంజకస్థలియు అప్సరసలు. ధాత, అర్యముఁడు పులస్త్యుఁడు, పులహుఁడు, ప్రజాపతులు, వాసుకి, సంకీర్ణారుఁడు ఉరగులు. వీరలందరు చైత్ర వైశాఖ మాసగణములు. వీరలు భాస్కరుని రథసమీపమును బొందియుందురు. ఈ రెండుమాసములు మధుమాధవ మాసములు. ఇదియే వసంతఋతువు.
ఇటులనే గ్రీష్మఋతుమాసములగు శుచిశుక్రమాసములందు మిత్ర, వరుణుల

దేవతలును, అత్రి, వసిష్ఠులు, ఋషులును, తక్షకుఁడు రంభుఁడనువార లురగులు, మేనక, సహాజన్యులనువారప్సరసలు, హాహా, హుహూ యనువారలు గంధర్వులు; రథస్వనరథ చిత్రులు గ్రామణులు; పౌరుషేయుఁడు, ధవుఁడనువారలు యాతుధానులు;

వర్షర్తుమాసములగు నభోనభస్యమాసములందు ఇంద్రుఁడు, వివస్వంతుఁడనువారు దేవతలు; అంగిరస భృగులు ఋషులు. ఏలాకర్ణుఁడు, శంఖపాలుఁడనువారలిద్దరు సర్పరాజులును విశ్వావసూగ్రసేనులు ప్రాతఃకాలారుణ స్వనూరు గంధర్వులు. ప్రిమ్లోచన నిమ్లోచనులు అప్సరసలు. సర్పుఁడు, వ్యాఘ్రుఁడనువారలు యాతుధానులు.

శరదృతుమాసములగు ఇషోర్జమాసములందు మునిదేవతాదులందరును, పర్జన్యపూషలు దేవతలు. భరద్వాజ, గౌతములు ఋషులు; విశ్వావసువు సురభుఁడు గంధర్వులు. విశ్వాచియు ఘృతాచియు నప్సరసలు. ఐరావత, ధనంజయులు నాగరాజులు. సేనజితుషేణులు గ్రామనాయకులు ఆపోదేవతయు వాయుదేవతయు యాతుధానులు.

హేమంతఋతు మాసములగు సహాసహాస్యలందు, అంశుఁడు, భగుఁడనువారలు ఆదిత్యులు. కశ్యపుఁడు ఋతుఁడనువారలు ఋషులు. భుజంగ, మహాపద్మ కర్కోటకులు సర్పరాజులు. చిత్రసేనోర్ణాయువులు గంధర్వులు. ఊర్వశీ, విప్రచిత్తు లప్సరసలు. తార్క్ష్యా. రిష్టనేము లిద్దరు సేనానాయకులు. విద్యుత్స్ఫూర్జులుగ్రలగుయాతుధానులు.

శశిఋతుమాసములగు తపోఫాల్గునికములందు, త్వష్టయు విష్ణువును ఆదిత్యులు; జమదగ్ని, విశ్వామిత్రులు ఋషులు; కంబళాశ్వతరులిద్దరు నాగరాజులు; ధృతరాష్ట్రసూర్యవర్చసు లిద్దరు గంధర్వులు; తిలోత్తమారంభ లిద్దరు అప్సరసలు. ఋతజిత్సత్యజితు లిద్దరు గ్రామనాయకులు; బ్రహ్మోపేయుఁడు, యజ్ఞోపేతుఁడు యాతుధానులు.

ఈగణదేవతలు ద్వాదశసప్తకములై స్థానాభిమాన దేవతలై సూర్యునిఁద్రిప్తిపరచుచున్నవారలై తేజస్సుచే నుత్తమమగుదివ్యతేజస్సు నిచ్చుచుందురు. ఇట్లు వేదప్రసిద్ధములగు స్తుతివాక్యములచేత మునులు సూర్యుని స్తుతించు చుందురు. గంధర్వాప్సరసలు గీతనృత్యములచే నుపాసించుచుందురు. గ్రామనాయకులు, యక్షస్వరూపులై భయంకరతేజస్సును సంగ్రహించుచుందురు. సర్పరాజులు పగ్గములై

యుందురు. యాతుధానులు సూర్యరథమును అనుగమించుచుందురు. వాలఖిల్య మహర్షు లుదయము మొదలస్తమయపర్యంతము సూర్యమండలమును నడపుచుందురు. ఈదేవతల వీర్యమును తపస్సననుసరించి యోగబలము సత్యము, ధర్మము మొదలగు వాటితో నెట్లుప్రకాశింపుచున్నవో అట్టితేజస్సుతో సూర్యుఁడుస్థితుఁడగుచున్నాఁడు.

ఈప్రకారము రెండేసిమాసము లీచెప్పినవారలందరు సూర్యుని నుపాసించుచుందురు. వర్షమును కురిపించుచుందురు; నక్షత్రరూపులై ప్రకాశించుచుందురు. వాయురూపులై వీచుచుందురు. సృష్టినిఁజేయుచుందురు. భూతముల పాపకర్మలనుబోఁగొట్టి శుభముల నిచ్చుచుందురు. జన్మాంతరపాపములను సహితముబోఁగొట్టుచుందురు.

ఈలాగున దివ్యవిమానమందు కామగమనమును వాయువేగమును గలవారై వీరలందరు సూర్యునితోఁగలసి సూర్యుని పగటిభాగముల ననుసరించి తిరుగుచుందురు. వర్షింపఁజేయుచు తపింపఁజేయుచు ఋతుధర్మానుసార గుణఫలములతోఁ బ్రజలను సంతోషపరచుచున్నవారలై యుందురు. సర్వభూతములు ప్రజలున్నంతకాలము ప్రళయమువఱకు రక్షించుచుందురు. ఈలాగున మన్వంతరములందు స్థానములనభిమానించుచున్న వీరికి నీసూర్యుఁడే పరమగతి. అతీతులకును, రాబోవువారికిని వర్తమానులకునుగూడ నీసూర్యుఁడేగతి. ఈచెప్పఁబడిన సప్తగణములు సూర్యునికి నలుదిశలందు నివసించియుందురు. మన్వంతరములందు సర్గప్రతిసర్గలయందు చతుర్దిక్కులందీగణములే గ్రీష్మ, వర్ష, హిమవంతఋతువులయందు ఘర్మము (వేడిమిని) వర్షము హిమమును (మంచును) పగటిని, రాత్రిని గలుగజేయుచున్నవారలై యుందురు. కాలకర్మలచే ఋతుధర్మములచేఁ బరివృత్తరశ్మలు గలవారలై తిరుగుచుందురు. దేవతలను, పితురులను, ఋషులను, మనుష్యులను దృప్తినిబొందించుచున్నారు. సుషుమ్నద్వారా శుక్లపక్షమందు అమృతమును వృద్ధిగావించి కృష్ణపక్షమందు దినక్రమముతో సర్వదేవతలకును అమృతపానము జేయించుచు అంత్యకళతో ఓషధీరూపములో పృథివియందుగల సర్వజీవరాసులను వ్రీహ్యాదిఫలరూపాదులతోఁ దృప్తినిఁ బొందించుచున్నారు. ఈలాగున సర్వకార్యకారణుఁడు నాసూర్యుఁడే యగుచున్నాఁడు. సూర్యమహిమ వర్ణనాతీతము.

—1 వి శే షాం శ ము. —

ఈలాగుననే మనదేహమునందు సమన్వయ క్రమముతో నన్నియును సరిపోవును. సహస్రారమే సూర్యస్థానము, సప్తగణములే మూలధాతువులు. శబ్దస్పర్శ

రూప రసగంధాదులే ఫలములు. మనస్సే మన్వంతరము. అధోముఖ గమనముతో సహస్రారము నాశ్రయించిన వాడులే వాలఖిల్యఋషులు. ఋతువులే గణాదులు. కామరూపత్వమే మనదేహరథము. కాలకర్మల ననుసరించి చేయుటచేత సర్వము శాంతినిఁబొంది అప్యాయమానమగును. త్రికాలములందు మనమేయుందుము. గాన మనశుభకర్మలతోనే సహస్రారము వృద్ధిచెంది త్రికాలఫలమునిచ్చును. మూలాధారాది షట్కమలము లేటవదగు సహస్రారముతోఁగూడి యేఁడురశ్ము లుగా నెంచవలెను. ద్వాదశాంతమే ద్వాదశసంఖ్యసూర్యులు ఈలాగు నెంతకాల ముండినను జననమన్వంతరము లనేకములు గడచినను నీస్థితితప్పదు. కామరూప భావదేహమును (సూర్యుని) విడిచి స్వస్వరూపాత్మభావముతో నిష్కామకర్మలతో జ్ఞానవైరాగ్యములతో నున్నవార లీకామరూపాదిత్యునిద్వారా అతీతాదిత్యుఁడగు నాత్మనుబొందుదురు. ఈలాగు లేకున్న నీయాదిత్యుఁడు తప్పఁడు. ప్రళయములు రాత్రింబగళ్ళు తప్పవు. ఇందులో నియామకులుగనున్న సప్తగణదేవత లాయాకా ర్యమును జేయనిచో నాయాఫలములులేక యెట్లుతపించి ఋతుధర్మములు నిలిచి పోయి శ్రమలు బాధలుగలుగునో యటులనే మనదేహములోఁగూడ దీనికి సూటిగ నే మనమనుభవింతుము.

ఈలాగున స్థూలదేహకర్మలతోను సూక్ష్మదేహ తపస్సుతోగల తేజస్సు తోను కారణముతో శాంతిగలిగిన ధన్యతగలుగును. ఇంద్రియాదులే దేవతలు కర్మస్వరూపులు. శమదమాదులే ఋషులు, సాత్వికశాంతియుత నిష్కామకర్మలతో బాహ్యబ్రహ్మాండమును జయించి అంతరములో ధ్యానయోగముతో గ్రంధిభేదన ముతో కపాల కటాహస్ఫోటనముతో సర్వాతీతముతో స్వస్వరూపుడగు నీకాని స్ఫోటకముతో రాబడినది మరల స్ఫోటముతోనే మోక్షముగావలెను. అన్నియును ఆత్మపరముగను దేహపరముగను సమన్వయములగును. ఇచ్ఛానుసారము తిరుగు చుండును.

—o—

సూ ర్యా ధి క్య త.

శ్రీవాయుపురాణం - అధ్యా ౫౩ - పుట ౮౦.

భవత్యస్య జగత్కృత్స్నం సదేవాసుర మానుషం॥ ౩౮ ॥ రుద్రేంద్రో

పేంద్ర చంద్రార్కాణాం విప్రేంద్రా స్త్రిదివౌకసాం। ద్యుతిర్ద్యుతిమతాం కృత్స్నా యత్తేజః సార్వలౌకికం॥ ౩౫ ॥ సర్వాత్మా సర్వలోకేశో మూలం పరమదైవతం। తతః సంజాయతే సర్వం తత్రైవ ప్రలీయతే॥ ౩౬ ॥ భావాభావౌ హి లోకానా మాదిత్యాన్నిః సృతౌ పురా। జగజ్జ్ఞేయో గ్రహో విప్రా దీప్తిమాన్ సుగ్రహో రవిః॥ ౩౭ ॥ యత్ర గచ్ఛంతి నిధనం జాయంతే చ పునః పునః। క్షణా ముహూర్తా దివసా నిశాః పక్షాశ్చ కృత్స్నశః। మాసాః సంవత్సరాశ్చైవ ఋతవోఽబ్దా యుగాని చ॥ ౩౮ ॥ తదాదిత్యా దృతే తేషాం కాలసంఖ్యా న విద్యతే। కాలాదృతే న నిగమో న దీక్షా నాహ్నిక క్రమః॥ ౩౯ ॥ ఋతూనామ విభాగశ్చ పుష్పమూల ఫలం కుతః। కుతః సస్యాభి నిష్పత్తి స్తృణౌషధి గణాదివా॥ ౪౦ ॥ అభావో వ్యవహారాణాం దేవానాం దివి చేహ చ। జగత్ప్రతాప నమృతే భాస్కరం వారితస్కరం॥ ౪౧ ॥ సఏవ కాలశ్చాగ్నిశ్చ ద్వాదశాత్మా ప్రజాపతిః। తపత్యేష ద్విజశ్రేష్ఠా స్త్రైలోక్యం సచరాచరం॥ ౪౨ ॥ సఏవ తేజసాంరాశిః సమస్తః సార్వలౌకికః। ఉత్తమం మార్గ మాస్థాయ వాయో ర్భాభి రిదంజగత్। పార్శ్వమూర్ధ్వ మధశ్చైవ తాపయత్యేష సర్వశః॥ ౪౩ ॥

సూర్యుని యాధిక్యతచే, దేవాసుర మనుష్యులతోఁ గూడుకొనిన సకలజగత్తు రుద్రేంద్ర విష్ణు, చంద్రులయొక్కయు, దేవతలయొక్కయు, దేవాసుర విభూతిగల యితర దేవాసుర యోనులయొక్కయు ప్రకాశ తేజస్సులు సర్వలోక వ్యాపకమై సూర్యునితోఁ బ్రకాశించుచున్నది. అందుచేతనే సర్వలోక సమష్ట్యాత్మక సకల లోక స్వరూపుఁడైన పరమదైవముగ సూర్యుఁడున్నాఁడనియు నతనివలననే యీ సర్వము సృష్టి స్థితిలయము లతనియందే యగుచున్నవనియు జెప్పబడుచున్నవి. పురా కల్పమందుఁగూడ సకలలోకముల భావాభావములు రెండును ఆదిత్యునివలననే ఆవిర్భావ తిరోభావములు గలుగుచున్నవి. కావున ప్రకాశయుక్తుఁడును, గ్రహ రాజునగు సూర్యుఁడే సర్వజగత్తని తెలియవలెను. సకలభూతము లెవని యందు లయముచు బొందుచున్నవో మఱల నతనివలననే ఆవిర్భవించుచున్నవి. క్షణముహూర్త దివారాత్రి పక్షమాస ర్త్వాయన సంవత్సర యుగాదులకుఁ గారణ మాదిత్యుఁడే. సూర్యునిఁబట్టి నిగమాగమ దీక్షాహ్నిక పారాయణాదులు జరుగు చున్నవి. అతఁడులేమి ఋతువిభాగములు, సస్యౌషధీ పుష్పఫలాదులు, జీవరాసు లెట్లుసంభవించును? స్వర్గమందు దేవతలయొక్కయు, భూమియందు మనుష్యుల

యొక్కయు, సర్వవ్యవహారముల కభావమే. అందుచేత సూర్యుఁడే కాలమనియు, అగ్నియనియు, ద్వాదశాత్మకుఁడనియు ప్రజాపతియనియు పిలువఁబడుచున్న వాఁడై చరాచరాత్మకమగు నీత్రిలోక్యమును బ్రకాశింపఁజేయుచున్నాఁడు. సూర్యుఁడే సర్వతేజోరాశియై సర్వలోక ప్రకాశుఁడగుచున్నాఁడు. సూర్యుఁడున్నత సుగమార్గము నధిష్ఠించి వాతకిరణములచే నీజగత్తును బార్శ్వములందును ఊర్ధ్వాధోమధ్యభాగములందునుఁ బ్రకాశించుచుండుటచే సర్వాధికుఁడని మహిమాతిశయుఁడని మహాదేవుఁడని చెప్పఁబడుచున్నాఁడు.

—o—

సూర్యరథము.

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౨

ఇత్యేష ఏకచక్రేణ సూర్యస్తూర్ణం రథేనతు। భద్రైస్తైరక్షతైరశ్వైః సర్పతేzసావిశ్రాంతః॥ ౪౩ ॥ అహోరాత్రౌ దర్థేనాసౌ ఏకచక్రేణ తుభ్రమన్॥ సప్తద్వీప సముద్రాంతం సప్తభిః సప్తభిర్హయైః॥ ౪౪ ॥ ఛందోభిరశ్వరూపైస్తై ర్యతశ్చక్రం తతః స్థితైః। కామరూపైః సకృద్యుక్తై రమితైస్తైర్మనోజవైః॥ ౪౫ ॥ హరితైరవ్యయైః పింగై రీశ్వరై ర్బ్రహ్మవాదిభిః॥ అశీతిమండలశతంభ్రమం త్యబ్దేన తేహయాః॥ ౪౬ ॥ బాహ్యామభ్యంతరంచైవ మండలం దివసక్రమాత్। కల్పాదౌ సంప్రయుక్తాస్తే వహంత్యాభూతసంప్లవాత్। ఆవృతా వాలఖిల్యైస్తే భ్రమంతే రాత్ర్యహానితు॥ ౪౭ ॥ గ్రథితైర్వచోభిరగ్య్రైఃసూయమానో మహర్షిభిః। సేవ్యతే గీతనృత్త్యైశ్చ గంధర్వైరప్సరోగణైః। పతంగః పతగైరశ్వై ర్భ్రమమాణో దివస్పతిః॥ ౪౮ ॥ వీథ్యాశ్రయాణి చరతి నక్షత్రాణితథాశశీ। హ్రాసవృద్ధీ తథైవాస్య రశ్మీనాం సూర్యవత్స్మృతే॥ ౪౯ ॥

సూర్యుఁడేకచక్రమును నక్షత భద్రాశ్వములుగల రథము నెక్కి యాకసమందు సప్తద్వీప సప్తసముద్రాంతము అహోరాత్రములు చుట్టుచుట్టి తిరుగుచున్నాఁడు ఈలాగున తనరథచక్రమే వైపునకుండునో ఆవైపునకే నడచుచు కామరూపములుగలిగి మనోవేగముతోను, ఆకుపచ్చనిరంగులుఁగలిగి వేదములను పఠించుచున్న ఛందోzశ్వములచేఁ దిరుగుచుండును. ఈ ఛందోzశ్వములు నూటయెనుబది

మండలములు నొకసంవత్సరకాలములోఁ దిరిగివచ్చుచుండును. ఈమండలముల బాహ్యాంతరములందుండి క్రమానుసారము తిరుగుచుండును. ఈఛందోఽశ్వములు కల్పాదియందుఁ గట్టఁబడియున్నందుచేత మఱలభూతప్రళయమగువఱకు నీలాగుననే నిలువక తిరుగుచునేయుండును. మఱియు నీఛందోశ్వములఁజుట్టుచుట్టి అరువదివేల వాలఖిల్యాది మహర్షులు తిరుగుచుందురు. సూర్యరథమునకు ముందుభాగమున ప్రసిద్ధములు అపౌరుషేయములునగు వేదవాక్యములచే మహర్షులు స్తుతించుచుందురు. సూర్యుఁడు గంధర్వాప్సరోగణములచే గీతనృత్యాదులచే సేవింపఁబడుచున్నవాఁడగుచుండును. ఈలాగున దివాకరుఁడగు నాసూర్యుఁడు పతంగుఁడను పేరుగలవాఁడై గాలిపడగలవంటి పతంగములగు అశ్వములచే శింశుమారములోఁగల అజ గజ, వైశ్వానరవీథుల నాశ్రయించిన నక్షత్రముల నాశ్రయించి తిరుగుచుండును. ఇటులనే చంద్రుఁడుగూడ తిరుగుచుండును. సూర్యునికి అహోరాత్రభాగములందుండు హ్రాసవృద్ధులవలెనే చంద్రునికిగూడ తనకళారశ్ములకుఁగల హ్రాసవృద్ధులు తిథిక్రమములుగ నగుచుండును ఇందుకు వేదములందుఁబ్రమాణములు 'సువర్ణంఘర్మా' నువాకమునందును, ఛాందోగ్యము మొదలుగా ననేకస్థలములందు సుప్రసిద్ధములుగ నున్నవి

—౦—

సూర్యరశ్ముల వివరము,

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౩ - పుట. ౮౦.

సాహస్రపాదఃసోఽగ్నిస్తు వృత్తః కుంభనిభః శుచిః। ఆదత్తే తత్తురశ్మీనాం సహస్రేణ సమంతతః॥ ౧౮ ॥ నాదేయీశ్చైవ సాముద్రీః కౌప్యాశ్చైవ సధాన్వనీః। స్థావరా జంగమాశ్చైవ యశ్చసూర్యో హిరణ్మయః। తస్యరశ్మిసాహస్రంతు వర్షశీతోష్ణనిః స్రవం॥ ౧౯ ॥ తాసాంచతుశ్శతా నాడ్యోవర్షంతి చిత్రమూర్తయః వందనాశ్చైవ వంద్యాశ్చ ఋతనా నూతనస్తథా। అమృతానామతః సర్వారశ్మయో వృష్టిసర్జనాః॥ ౨౦ ॥ హిమవాహాశ్చ తాభ్యోఽన్యా రశ్మయస్త్రిశతాః పునః। దృశ్యామేధ్యాశ్చ వాహ్యశ్చ హ్రాదిన్యోహిమసర్జనాః॥ ౨౧ ॥ చంద్రాస్తానామతః సర్వాః పీతాభాస్తు గభస్తయః। శుక్లాశ్చ కకుభశ్చైవగావో విశ్వభృతస్తథా॥ ౨౨ ॥ శుక్లాస్తానామతః సర్వాస్త్రిశతా ఘర్మసర్జనాః। సమంబిభర్తి తాభిస్తు

మనుష్యాః పితృదేవతాః॥ ౨౩ ॥ మనుష్యానౌషధేనేహ స్వధయాచపితౄనపి।
అమృతేన సురాన్ సర్వాన్ త్రీం త్రీభిస్తర్పయత్యసౌ॥ ౨౪॥ వసంతే చైవగ్రీ
ష్మేచ శతైః సతపతేత్రిభిః। వర్షాస్వథో శరదిచ చతుర్భిః సంప్రవర్షతి॥ ౨౫॥
హేమంతే శిశిరేచైవ హిమం సస్పృజతే త్రిభిః। ఓషధీషు బలంధత్తే స్వధయాచ
పితౄనపి। సూర్యోఽమరత్వ మమృత త్రయం త్రిషునియచ్ఛతి॥ ౨౬ ॥ ఏవంరశ్మి
సహస్రంతత్ సౌరం లోకార్థసాధకం। భిద్యతేఋతుమాసాద్య జలశీతోష్ణనిస్రి
వం॥ ౨౭ ॥ ఇత్యేతన్మండలం శుక్లం భాస్వరం సూర్యసంజ్ఞితం। నక్షత్రగ్రహ
సోమానాం ప్రతిష్ఠాయోనిరేవచ। ఋక్ష చంద్రగ్రహాః సర్వేవిజ్ఞేయాః సూర్యసం
భవాః॥ ౨౮ ॥

సహస్రకిరణుఁడగు నాసూర్యుఁడు కుంభమువలె వృత్తాకృతిగలిగి శుచియని పేరుగలవాఁడైనాఁడు. ఆయన్మండలరూపమే సహస్రకిరణముల నన్నివైపుల నుండి సమస్తమును నాకర్షించుచున్నది. ఆరశ్ములభేదములు నాదేయములు అనగా నదీనదసంజ్ఞలుగను సముద్రసంబంధములుగను కూపసంబాధములుగను సుధన్వసంజ్ఞలుగను స్థావరజంగమములుగను నుండును. వీనిమూలము సువర్ణమయసూర్యుఁడే సూర్యసహస్రరశ్ములు వర్షశీతోష్ణములను బ్రసరింపఁజేయుచున్నవి. వాటిలో నాలుగువందల కిరణనాడులు చిత్రమూర్తులుగలవై వర్షించుచున్నవి. మరికొన్ని వందలసంజ్ఞగలవియై నమస్కరింపఁబడుచు నవీనములగు కర్మఫలములనుసృజించుచు అమృతసంజ్ఞగలిగి వర్షమునుసృజించుచున్నవి. తక్కిన మూఁడువందల రశ్ములు మంచును వహించుచున్నవి. అవి త్వగింద్రియములకు స్పర్శనీయములై హ్రాదినులను సంజ్ఞతో హిమమును సృజించుచున్నవి ఆకిరణములు చంద్రసంజ్ఞఁబడ్చని కాంతిగలవగుచున్నవి. తెల్లరశ్ములు దిక్కులనెడి పేరుతో విశ్వమును భరించుచున్నవి. మూఁడువందల రశ్ములు శుక్లసంజ్ఞచే వేడిమిసృజించుచున్నవి. రశ్ములచేతనే సూర్యుఁడు మనుష్యులను బితృదేవతలను సమముగా భరించుచున్నాఁడు. మనుష్యుల నోషధులచేతను, స్వధాశక్తిచేఁబితృదేవతలను అమృతముచే సురలను దృప్తినొందించుచున్నాఁడు. వసంతగ్రీష్మర్తువులందు నామూఁడువిధముల రశ్మిలచే నధికముగఁ దపింపఁజేయుచున్నాఁడు. వర్షశరదృతువులయందు నాలుగువిధములగు రశ్ములచే నాకర్షించుచున్నాఁడు. హేమంతశిశిరఋతువులందు మూఁడువిధములగు రశ్ములచే మంచును సృజించుచున్నాఁడు. స్వధాశక్తిచేఁబితరుల నుద్దేశించి ఓషధులకు బలమునిచ్చుచున్నాఁడు. ఇట్లుసూర్యుఁడు దేవపితృమనుష్యులఁ దృప్తి

నొందించుచున్నాఁడు. ఈప్రకారము సూర్యరశ్మిసాహస్రము లోకులకు అర్థసాధకమగుచున్నది. సూర్యుఁడే నక్షత్రములకు, గ్రహములకు చంద్రునకు సృష్టిస్థితికారణుఁడగు చున్నాఁడు.

రవేరశ్మి సహస్రం యతుప్రాఙ్మయా సముదాహృతం। తేషాం శ్రేష్ఠాః పునః సప్తరశ్మయో గ్రహ యోనయః॥ ౪౪ ॥ సుషుమ్నో హరికేశశ్చ విశ్వకర్మాతథైవచ। విశ్వశ్రవాః పునశ్చాన్య, సంపద్వసురతః పరం। అర్వావసుః పునశ్చాన్యో మయూచాత్రి ప్రకీర్తితః॥ ౪౫ ॥ సుషుమ్నః సూర్యరస్మిస్తు క్షీణం శశినమేధయేత్ తిర్యగూర్ధ్వప్రభావోऽసౌ సుషుమ్నః పరికీర్త్యతే॥ ౪౬ ॥ హరికేశః పురస్తాద్యో ఋక్షయోనిః ప్రకీర్త్యతే। దక్షిణే విశ్వకర్మాతు రశ్మిర్వర్ధయతే బుధం॥ ౪౭ ॥ విశ్వశ్రవాస్తు యః పశ్చాత్ శుక్రయోనిః స్మృతో బుధైః। సంపద్వసుశ్చ యో రశ్మిః సయోనిర్లోహితస్యచ॥ ౪౮ ॥ షష్ఠస్త్వర్వావసు రశ్మిర్యోనిస్తు సబృహస్పతేః। శనైశ్చరం పునశ్చాపి రశ్మిరాప్యాయతే స్వరాట్॥ ౪౯ ॥ ఏవంసూర్యప్రభావేణ గ్రహనక్షత్రతారకాః। వర్ధంతే విదితాః సర్వా విశ్వం చేదం పునర్జగత్॥

సూర్యరశ్మిసహస్రములలో శ్రేష్ఠములగు నేడురశ్ములే గ్రహయోనులు. అవి ౧ సుషుమ్న, ౨ హరికేశము, 3 విశ్వకర్మ, ౪ విశ్వశ్రవసువు, ౫ సంపద్వసువు, ౬ అర్వావసువు, ౭ స్వరాట్టు అనఁబడును. ౧ సుషుమ్నయనుపేరుగల సూర్యరశ్మి క్షీణుఁడగుచంద్రుని వృద్ధినొందించుచున్నదై తిర్యగూర్ధ్వగతి ప్రభావుఁడుగఁ జెప్పఁబడుచున్నాఁడు. దీనినిఅగ్నిప్రధానోర్ధ్వగతిగను, సూర్యప్రధానతిర్యగ్గతిగను దెలియవలెను. ౨ హరికేశమనుపేరుగల సూర్యరశ్మి నక్షత్రయోనియని చెప్పఁబడుచున్నది. 3 దక్షిణభాగమందు విశ్వకర్మయను పేరుగల మూఁడవరశ్మి బుధుని సంబద్ధుజేయుచున్నది. ౪ విశ్వశ్రవసువను నాలుగవరశ్మి పశ్చిమభాగమందు శుక్రయోనియని చెప్పఁబడుచున్నది. ౫ సంపద్వసువను అయిదవరశ్మి అంగారక గ్రహమునకు యోనియగుచున్నది. ౬ అర్వావసువను నారవరశ్మి బృహస్పతిగ్రహయోనియనియు. ౭ స్వరాట్టనెడు నేడవసూర్యాత్మరశ్మి శనైశ్చరుని ఆప్యాయనము చేయుచున్నది. ఇట్లుసూర్యప్రభావ రశ్ములచేతనే గ్రహనక్షత్రతారలన్నియు ప్రకాశింపఁజేయఁబడుచు వృద్ధినిఁబొందుచు కల్పాద్యంతములయందు విశ్వజగత్త్రయుఁ జెప్పబడుచున్నవి.

సూర్యునియందుగల విష్ణుశక్తి ఇతరవిషయాదులు.

శ్రీవిష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యా. ౧౧

మాసిమాసి రవిర్యోయ స్తత్రతత్ర హిసాపరా। త్రయీమయీ విష్ణుశక్తి రవస్థానం కరోతిహి॥ ౯॥ ఋచస్తువంతి పూర్వాహ్ణే మధ్యాహ్నేచ యజూంష్యథ। బృహద్రథం తదాదీని సామాన్యహ్నః క్షయేరవిం॥ ౧౦॥ అంగమేషా త్రయీవిష్ణోః ఋగ్యజుస్సామ సంజ్ఞితా। విష్ణుశక్తిరవస్థానం సదాదిత్యేకరోతిసా॥ ౧౧॥ నకేవలం రవేశ్శక్తి ర్వైష్ణవీ సాత్రయీమయీ। బ్రహ్మాథపురుషో రుద్ర స్త్రయమేతత్త్రయీమయీ॥ ౧౨॥ సర్గాదావృఙ్మయో బ్రహ్మాస్థితౌ విష్ణుర్యజుర్మయః। రుద్రస్సామమయోంతాయ తస్మాత్తస్యాశుచిర్ధ్వనిః॥ ౧౩॥ ఏవం సాసాత్వికీ శక్తిర్వైష్ణవీ యా త్రయీమయీ। ఆత్మసప్తగణస్థంతం భాస్వంతమధితిష్ఠతి॥ ౧౪॥ తయాచాధిష్ఠితస్సోపి జాజ్వలీతి స్వరశ్మిభిః॥ తమస్సమస్తజగతాం నాశంనయతి చాఖిలం॥ ౧౫॥ స్తువంతి చైనంమునయో గంధర్వైర్గీయతే పురః। నృత్యంత్యప్సరసోయాంతి తస్య చాను నిశాచరాః॥ ౧౬॥ వహంతిపన్నగాయక్షైః క్రియతే భీషుసంగ్రహః। వాలఖిల్యాస్తథైవైనం పరివారత్యమాసతే॥ ౧౭॥ నోదేతానాస్తమేతా చకదాచిచ్ఛక్తిరూపధృత్। విష్ణుర్విష్ణోః పృథక్తస్య గణస్సప్తవిధోవ్యయం॥ ౧౮॥ స్తంభస్థదర్పణస్యైతి యోయం మానస్సతాంవరః। ఛాయాదర్శన సంయోగం ససప్రాప్నోత్యథాత్మనః॥ ౧౯॥ ఏవంసావైష్ణవ శక్తిర్నైవాపైతి తతోద్విజ। మాసానుమాసం భాస్వంతం మధ్యాస్తే తత్రసంస్థితం॥ ౨౦॥ పితృదేవ మనుష్యాదీన్ ససదాప్యాయయన్ ప్రభుః। పరివర్తత్యహోరాత్రకారణం సవితాద్విజ॥ ౨౧॥ సూర్యరశ్మిస్సుషుమ్నాయా స్తర్పితస్తేన చంద్రమాః। కృష్ణపక్షేఽమరైశ్శశ్వ త్పీయతేవై సుధామయః॥ ౨౨॥ పీతం తం ద్వికలం సోమం కృష్ణపక్షక్షయేద్విజ। పిబంతి పితరస్తేషాం భాగ-రాత్తర్పణంతథా॥ ౨౩॥ ఆదత్తే రశ్మిభిర్యంతు క్షితిసంస్థం రసం రవిః। తముత్సృజతి భూతానాం పుష్ట్యర్థం సస్యవృద్ధయే॥ ౨౪॥ తేనప్రీణాత్యశేషాణి భూతాని భగవాన్ రవిః। పితృదేవ మనుష్యాదీనేవ మాప్యాయయత్యసౌ॥ ౨౫॥ పక్షతృప్తింతు దేవానాం పితౄణాం చైకమాసికీం। శశ్వత్తృప్తించ మర్త్యానాం మైత్రేయార్కః ప్రయచ్ఛతి॥ ౨౬॥

ఇతి శ్రీవిష్ణుపురాణే ద్వితీయాంశే ఏకాదశోధ్యాయః.

ప్రతిమాస ఋతువులందును మార్పుజెందుచున్నట్లగపడుచున్న సూర్యుడె చ్చటుండినను త్రియీగుణాత్మికమగు విష్ణుశక్తియు నచ్చటనేయుండి ప్రకాశించు చుండును ఋగ్వేదమంత్రములు ఉదయమునను, మధ్యాహ్నమందు యజుర్వేద మంత్రములును బృహద్రథంతరాది సామములు సాయంకాలమునను, త్రివేద స్వరూపుడగు నీసూర్యుని స్తుతించుచుండును. ఈ వేదత్రయాత్మక సూర్యస్వరూప విష్ణువను అంగరూపకముగా మణివలెశక్తియు బ్రకాశించుచుండును. త్రిమూర్తి స్వరూపుడనగ బ్రహ్మ, విష్ణు, రుద్రస్వరూపుడని తెలియవలెను.

సృష్టియందు ఋగ్వేదమయుడగు బ్రహ్మగను, స్థితియందు యజుర్వేదాత్మక విష్ణుమూర్తిగను. సంహారమందు సామవేదాత్మక రుద్రుడుగను నీసూర్యుడేయగు చుండును. మాసాంతమందురుద్రదైవత్య పితృకల్పమగు దర్శయందువలె నవవధూ గృహప్రవేశాది కార్యములు నిషేధింపబడి పితృకార్యాదులు చేయబడుచున్నవి. మనుస్మృతియందు అనధ్యాయ ప్రకరణములో బైకారణములచే సామములు నైమి త్తికముగా నితరవేదవాక్కులకు లయమగుటచే అశుచియని చెప్పబడుచున్నవి. త్రియీమూర్తియగు నీసూర్యునియందు సప్తలోకపాలగణములుగూడ అధిష్ఠించి యున్నందుచేత తనరశ్మలచే దానును స్వయంప్రకాశుండై సకలలోకములను బ్రకాశింపజేయుచుండును.

సూర్యుని ముందుభాగమున, మునులు స్తుతించుచుందురు. గంధర్వులుగాన ముచేయుచుందురు. అప్సరసలు నృత్యములుచేయుచుందురు. వెనుకపార్శ్వమున నిశాచరులచే అనుగమింపబడుచుండును. పన్నగములు వాజులపగ్గములుకాగా యక్షులు రశ్మలధరింపగ వాలఖిల్యాదిమహర్షి పరివారములతో రథము నడుచుచుం డును విష్ణుశక్తిచే అధిష్ఠింపబడిన సూర్యుడు ఉదయాస్తమయములులేక అనంత రూపులైయున్నాడు. సూర్యునకు భిన్నముగ మరియొకసప్తవిధ గణముగలదు. ఈ సప్తగణములు స్తంభమునకు వ్రేలాడగట్టిన అద్దమువలె వికృతిగనుండును. వీరలను దర్శించువారలు ఆత్మచ్ఛాయా దర్శనమగు యోగమును బొందుదురు. ఈవికృతి సప్తకమందుగూడ నీవైష్ణవీశక్తి అధిష్ఠించియుండును. ఈలాగు నాసూర్యుడు అహోరాత్రి కాలకర్మాత్మక కారణభూతుడైనందుచేత సవితయనికూడ జెప్ప బడుచున్నాడు. సూర్యరశ్మియగు సుషుమ్నానాడివలననే చంద్రుడు సంపూర్ణుడై శుక్లమందంతయు సుధామయుడై కృష్ణపక్షమునందు దేవతలచే పానముచేయబడును. మిగిలిన కళాద్వయమును పితరులుపానముచేయగ శేషకళ మరల సూర్యునిచే

అప్యాయితమై వృద్ధినిఁబొందును. ఈలాగున వృద్ధిపొంది భూమియందుఁగల సర్వరసములను తనరశ్మిలచే నాకర్షించుచు మరల నారసముసే భూతముల పుష్టికొరకు సుషుమ్నవాడిద్వార విడుచుచు నోషధీపోషణ మొనరించును. అందుచేత సర్వజీవరాశికి పోషకుఁడై పితృ, దేవమనుష్యాదులకుగూఁడ అప్యాయనము చేయుచుండును. దేవతలకు ఁబక్షతృప్తిగను, పితురులకు మాసతృప్తిగను మర్త్యులకు సర్వదాతృప్తి కరుడుగనున్నాడు.

—o—

హి ర ణ్య గ ర్భ మా ర్తాం డ వి వ ర ము.

శ్రీమద్భాగవతం - స్కంధం ౫ - అధ్యా. ౨౦.

అండమధ్యగత స్సూర్యోద్యావా భూమ్యోర్యదంతరం। సూర్యాండగోళయోర్మధ్యే కోట్యస్యుః పంచవింశతిః॥ ౪౨ ॥ మృతేండ ఏష ఏతస్మిన్ యత్తో మార్తాండ ఉచ్యతే హిరణ్యగర్భ ఇతియద్ధి రణ్యాండ సముద్భవః॥ ౪౩ ॥ సూర్యేణహి విభజ్యాంతే దిశః ఖం ద్యౌర్మహీంభిదా। స్వర్గాపవర్గ నరక రసౌకాంసిచ సర్వశః॥౪౪॥ దేవతిర్యఙ్మనుష్యాణాం సరీసృప్తగ వీరుధామ్। సర్వజీవనికాయానాం సూర్యఆత్మా దృగీశ్వరః॥ ౪౫ ॥

మనస్సృష్టికి ఆకాశమందగపడుచున్న సూర్యుఁడు తనమాయచే రచింపఁబడిన నానాలోక పరిణామ ప్రవృత్తిననుసరించి లోకసంరక్షణార్థముగఁ బ్రకాశించుచున్నాఁడు. వేదప్రమాణము "ఉతైనంగోపాలదృశన్న దృశన్నుదహార్యః। ఉతైనం విశ్వా భూతాని సదృష్టో మృడయాతినః।" అని శ్రీరుద్రప్రపారకమంత్రి మీయర్థముసే తెలుపుచున్నది. దీనిచేఁ బ్రకాశశూన్యమగు అలోకమునుగూడ జెప్పఁబడినది. అనఁగా ఆత్మానుభవములేని జన్మమే అలోకమనిస్పష్టము.

భూరాది సత్యలోకాంతము సప్తవ్యాహృతులతోఁగలదు. మధ్యలోనున్న మహర్లోకము సర్గప్రతిసర్గ వైభవముచే నొకబ్రహ్మాండమని చెప్పఁబడుచున్నది. ఈ బ్రహ్మాండమధ్యలో మార్తాండుఁడని చెప్పఁబడుచున్న ఈవ్యవహారసూర్యుఁడు శాస్త్రములకంతకుఁ బరమార్థసూర్యుఁడై పంచాశత్కోటి యోజనవిస్తారమగు నీబ్రహ్మాండమునలో అర్థమాత్రమేబ్రకాశింపఁ జేయుచున్నాఁడు ఇతఁడు హిరణ్యగర్భసంజాతుఁడైనందుచేతఁ దనప్రకాశముచే గైరికమగుబంగారు పుటములతో నెట్లుపరిశుద్ధ

మగునో యటులనే యీద్యావాపృథ్వ్యులనంతయు హిరణ్యరూపము నొందించును.
ఈసూర్యునిచేతనే దిక్కులు, ద్యావాభూమ్యంతరాళములు, స్వర్గ, నరకలోకాదులును మోక్షమును మర్త్యపాతాళాదులును ద్వంద్వాదులగు సర్వమును గలుగుచుండును. ప్రమాణము "దీర్ఘస్వప్న స్ఫురంత్యేతే స్వర్గమోక్షాది విభ్రమాః। స్వప్నస్థరాజ్యభిక్షాభ్యాం యోగీనస్పృశ్యతేసదా॥"

సర్వలోకాదులకును సర్వజీవరాసులకును సత్యమగు మహర్లోకసూర్యుడే ఆత్మయనియు, దృక్కనియు, ఈశ్వరుడనియు దెలుసుకొనునంతవఱకు నీసూర్యుడు వాస్యుడై యున్నాడు. ప్రమాణము "సూర్యఆత్మాజగతః"

—o—

సూర్యగతికాలగతివిశేషము.

శ్రీమద్భాగవతం - స్కం. ౫ - అధ్యా. ౨౧.

శ్రీశుకః- చూ॥ ఏతావానేవ భూవలయస్య సన్నివేశః ప్రమాణలక్షణతో వ్యాఖ్యాతః ఏతేనహిదివోమండలమానం తద్విద ఉపదిశంతి యథాద్విదళయో ర్నిష్పావాదీనాం తదంతరేణాంతరిక్షం తదుభయసంధితం యస్మిన్సూర్యగతో భగవాంస్తపతాంపతిస్తపన ఆతపేన త్రిలోకీం ప్రతపత్యవభాసయత్యాత్మభాసా॥ ౧ ॥ సఏష ఉదగయన దక్షిణాయన వైషువత సంజ్ఞాభిరారోహణావరోహణాభ్యాం మందశీఘ్రసమానాభిర్గతి భిరారోహణా వరోహణ సమస్థానేషు యథాసవనమభిపద్యమానో మకరాదిషు రాశిష్వహోరాత్రాణి దీర్ఘహ్రస్వ సమానాని విధత్తే॥ ౨ ॥ యదా మేష తులయోర్వర్తతే తదాహోరాత్రాణి సమానిభవంతి॥ 3 ॥ యదావృషభాదిషు పంచసు రాశిషుచరతి తదాహాన్యేవ వర్ధంతే హ్రసతిచ మాసిమాస్యేకా ఘటికా రాత్రిషు యదావృశ్చికాదిషు పంచసువర్తతే తదాహోరాత్రాణి విపర్యయాని భవంతి॥ ౪ ॥ యావద్దక్షిణాయన మహానివర్ధంతే యావదుదగయనం రాత్రయః ఏవంనవకోటి య ఏకపంచాశల్లక్షాణిచ యోజనానాం మానసోత్తరగిరి పరివర్తన స్యోపదిశంతి॥ ౫ ॥ తస్మిన్నైంద్రీం పురీం పూర్వస్మాన్మేరో దేవధానీం నామ దక్షిణతో యామ్యాం సంయమనీం నామ- పశ్చాద్వారుణీ నిమ్లోచనీం నామ- ఉత్తరతస్సౌమ్యాం విభావరీం నామ॥ ౬ ॥ తాసూదయ మధ్యాహ్నాస్తమయ నిశీ

ఘాసీతి భూతానాం ప్రవృత్తి నివృత్తి నిమిత్తాని- సమయవిశేషేణ మేరోశ్చతుర్దిశం తత్రత్యానాం దివసమధ్యగత ఏవ సదాదిత్యస్తపతి- సవ్యేనాచలం చలన్ దక్షిణేన కరోతి॥ ౭॥ యత్రోదేతి తస్యహిసమాన సూత్రనిపాతే నిమ్లోచతి- యత్రక్వచన స్యందే నాభితపతి తస్యహ్యేష సమానసూత్రే నిపాతే ప్రస్వాపయతి— తత్రగతం నపశ్యంతి- యేతమనుపశ్యేరన్॥ ౮॥ యదాహైంద్ర్యాః పుర్యాః ప్రచలతి- పంచ దశ ఘటికాభిర్యామ్యాం- సపాదకోటిద్వయం యోజనానాం సార్ధద్వాదశ లక్షాణి సాధికానిచోపయాతి- ఏవం తతోవారుణీం సౌమ్యామైంద్రీం చ పునః తథాన్యేచ గ్రహాస్సోమాదయో నక్షత్రైస్సహజ్యోతిశ్చక్రే సమభ్యుద్యంతి సహ వాభినిమ్లోచంతి॥ ౧౦॥ ఏవం ముహూర్తేన చతుస్త్రింశల్లక్షయోజనాన్యష్ట శతాధి కాని సౌరోరథ స్త్రయీమయుశ్చతసృషు పరివర్తతే పురీషు- యస్యైకంచక్రం ద్వాదశారం షణ్ణేమిత్రినాభి సంవత్సరాత్మకం సమామనంతి॥ ౧౧॥ తస్యాక్షో మేరో ర్మూర్ధనికృతో మానసోత్తరే కృతేతర భాగోయత్ర ప్రోతం రవిరథచక్రం తైలయంత్ర చక్రవన్మానసోత్తర గిరౌ పరిభ్రమతి॥ ౧౨॥ తస్మిన్నక్షేకృతమూలో ద్వితీ యోక్షస్తురీయమానేన సంమితస్తైల యంత్రాక్ష వద్ధ్రువేకృతో పరిభాగః॥౧౩ రథనీడస్తు షట్త్రింశల్లక్షయోజనాయతస్తురీయభాగ విశాలస్తు తావాన్ రవిరథ యుగః॥ యత్రహయాశ్ఛందో నామాన స్సప్తారుణయోజితావహంతి- దేవమా దిత్యం పురస్తాత్సవితు రరుణః పశ్చాచ్ఛనియుక్తస్సౌత్యకర్మణి కిలాస్తే॥ ౧౪॥ తథావాలఖిల్యా ఋషయోంగుష్ఠ పర్వమాత్రాః షష్టిసహస్రాణి పురతస్సూర్యం సూక్తవాకాయ నియుక్తాస్సంస్తువంతి॥ ౧౫॥ తథాన్యేచర్షయో గంధర్వాప్సరసో నాగాగ్రామణ్యో యాతుధానా దేవా ఇత్యేకైకశోగణాస్సప్త చతుర్దశ రథస్థో మాని మాసిమాసి భగవంతం సూర్యమాత్మానం నానా నామానః పృథఙ్నానః పృథక్కర్మభిః ద్వంద్వశఉపాసతే॥ ౧౬॥ లక్షోత్తర సార్ధనవకోటియోజన పరిమం డలం భూవలయం యస్యక్షణేన ద్విశత గవ్యూత్యుత్తర ద్విసాహస్రయోజనాని సభుఙ్క్తే॥ ౧౭॥

ఇతి శ్రీమద్భాగవతే - పంచమస్కంధే - ఏకవింశోధ్యాయః.

రాజా యదేతద్భగవత ఆదిత్యస్య మేరుంధ్రువంచ ప్రదక్షిణేన పరిభ్రమతో రాశీనామభిముఖం ప్రచలితం భవతోప వర్ణితం అముష్యవయం కథమను మిమీమ హీతి॥ ౧॥ సహోవాచ యథాకులాలచక్రేణ పరిభ్రమతా సహ భ్రమతాంత దాశ్రయాణాం పిపీలికాదీనాం గతిరన్యైవ ప్రదేశాంతరేష్వప్యుపలభ్యమానత్వాత్

ఏవంనక్ష త్రరాశిభి రుపలక్షి తేన కాలచక్రేణ ధ్రువం మేరుంచ ప్రదక్షిణేన పరిధావతా సహపరిధావమానానాం తదాశ్రయాణాం సూర్యాదీనాం గ్రహాణాం గతి రన్యైవ నక్షత్రాంతరే రాశ్యంతరే చోపలభ్యమానత్వాత్ ॥ ౨॥ సఏషభగవా నాది పురుషఏవ సాక్షాన్నారాయణో లోకానాం స్వస్తయ ఆత్మానం త్రయీమయం కర్మవిశుద్ధి నిమిత్తం కవిభిరపి వేదేన జిజ్ఞాస్యమానో ద్వాదశథా విభజ్య షట్సు వసంతాదిషు ఋతుషు యథోపజోషం ఋతుగుణాన్ విదధాతి॥ ౩ ॥ తమేత మిహపురుషా స్త్రయ్యా విద్యయా వర్ణాశ్రమాచారానుపథా ఉచ్చావచైః కర్మభి రామ్నాతైర్యోగ వితానైశ్చ శ్రద్ధయా యజంతోఽంజసా శ్రేయ స్సమధిగచ్ఛంతి॥౪

శ్రీధరవ్యాఖ్యానము:-

తమితి వర్ణాశ్రమాచా రానువర్తినః పురుషాః త్రయ్యా ఆమ్నాతైః కర్మభిః ఇంద్రాదిరూపం యోగవితానైశ్చ ధ్యానాదిభిః అంతర్యామిరూపం పూజయంతః

అథఏష ఆత్మలోకానాం ద్యావాపృథివ్యోరంత రేణ నభోవలయస్య కాలచక్రగతో ద్వాదశమాసాన్ భుజ్తే రాశిసంజ్ఞాన్ సంవత్సరావయవాన్ మాసం పక్ష ద్వయం సపాదఋక్షద్వయం దివానక్త్రి చేతివదంతి॥ ౫ ॥ యావతాకాలేన షష్ఠ మంశం భుంజీత సవాఋతు రిత్యుపదిశంతి సంవత్సరావయవః అథ యావతార్థేన నభోవీథ్యాం ప్రచరతి తంకాల మయన మాచక్షతే॥ ౬ ॥ అథచయావన్నభో మండలం సహద్యావాపృథివ్యోర్మండలాఖ్యాం కార్త్స్న్యేన సహభుంజీత తంకాలం సంవత్సరం పరివత్సర మిడావత్సర మనువత్సర మిద్వత్సర మితిర్భానో ర్మాంద్య శైఘ్ర్య సామ్యగతిభిస్సమానంతి॥ ౭ ॥

ద్విదళబీజముల ద్విదళసంధియందు ద్విదళయుతమగు, అంకుర, పత్రపుష్పా దులవలె నాయాలోకాంతరాళములున్నవి. అంతరిక్షము నాయాలోక సంధినిహిత ధ్రువోదయరూపముగ ఉపసంధితమైయున్నది. ఆయాలోకముల అంతరిక్ష మధ్య గతుఁడై సర్వప్రకాశాధిపతియు, షడ్గుణైశ్వర్య సంపన్నుఁడగు సూర్యభగవానుఁడు, తనఆతపముచేఁ దాఁబ్రకాశించుటయేకాక తనకాంతిచే సర్వమును బ్రకాశింపఁ జేయుచున్నాఁడు. ఈ సూర్యుఁడు ఉత్తరదక్షిణ విషువాశ్వయన హారిపద, విష్ణుపద సంజ్ఞలచే సంక్రాంతములగు నెనిమిది విధములగు గతులచే మందక్షిప్ర సమానము లనెడి స్ఫుటాస్ఫుట మధ్యమ పరిమాణముగల దృగ్గోచర గతివిశేషముచే ఆరోహ ణావరోహణ గతులచేఁ ద్రికూటకాలచక్రముగఁ జెప్పబడుచున్నాఁడు త్రినాభిచక్ర

త్రివిధములగు గతిస్థానములయందు యథాసవనముగఁ బ్రాతర్మాధ్యందిన తార్తీయాకముల నడి సవనత్రియ మతిక్రమించక మకరాదిగ వెనుకఁ జెప్పిన లోకసంధి విహిత ధ్రువోదయము మొదలుగా నాయాద్వాదశ రాశిచక్రములం దహోరాత్రములను దీర్ఘహ్రస్వ సమమానములుగఁ జేసెను. గీత శ్లో॥ "సహస్రయుగపర్యంత మహర్యద్బ్రహ్మణో విదుః। రాత్రింయుగ సహస్రాంతాం తేఽహోరాత్ర విదో జనాః" ఈ విరాడ్బ్రహ్మ మానముయొక్క అహోరాత్ర పరిమాణము మొదలు మానుషాహోరాత్ర పర్యంత పరిమాణములవలె సర్వమానములున్నవి

శ్లో॥ బ్రాహ్మందివ్యం తథాపిత్ర్యం ప్రాజాపత్యం గురోస్తథా। సౌరంచసావనం చాన్ద్రమార్క్షం మానానివైనవ" అని జ్యోతిస్సిద్ధాంతములో నవమానములు చెప్పఁబడినవి. పారమార్థిక బ్రహ్మదైవత్యముగఁ బ్రద్యుమ్న ద్విజరాజగోళమని పిలువఁబడుచున్న కార్యబ్రహ్మమగు అభిజిన్నక్షత్రమానము మొదలు వ్యావహారిక నక్షత్రమానము వరకుఁగల నవవిధకాలమానముల ననుసరించి తాత్కాలిక దృగ్విపర్యయ శబ్దమాత్రము గ్రాహ్యములగు అహోరాత్ర పరిణామాదులు విపర్యయమునొందినవి. ఆయాలోక లోకాధిపతులకుఁ దదుపాసకులకుఁ దనదర్శనా దర్శనముల నిమిత్త మహోరాత్రములను సృజించినాఁడని "విధత్తే" శబ్దమునకర్థము.

ఇట్లు ద్వాదశ మాస మానాత్మకరాశి రశ్మికాలచక్రమందు దీర్ఘహ్రస్వాహోరాత్రముల భేదములు సామాన్యాకారముగఁ జెప్పఁబడినవి. ఇట్టి కాలావయవ రాశిచక్రమందు సమవిషువదహోరాత్ర సామ్యము మొదలు రాశ్యాదిగ మధ్యాంతములయందుండి దృగ్గోచరమగుచున్న సూర్యగతి ప్రకాశ ప్రకారమహోరాత్ర భేదమునుగూడ చెప్పుచున్నాఁడు. ఎటులన దృగ్గతిననుసరించి, మేషతులారాసులందు సూర్యుడుండునది సమకాలము. "శ్లో॥ మహాయుగో వాస్తవసౌరవర్షః" అను జ్యోతిశ్శాస్త్రము ననుసరించి సూర్యుని సంవత్సర పరిమాణము ౪౩ ౨౦,౦౦౦. మానుషాబ్దములుగఁ దివ్యమహాయుగమే పారమార్థిక సౌరవర్షమానము. భౌమ మానవృద్ధి దృక్సూత్ర కాలచక్రమునం దగపడుచున్న శుక్లకృష్ణపక్ష భేదములననుసరించి కర్మచక్ర నితరదృష్టికిని మూఁడువందల యరువది సావనాహోరాత్ర పరిమాణముచేఁ గర్మదేవతలగు త్రైవర్ణికుల యజ్ఞార్థసిద్ధికొరకై ప్రతిమాస సంక్రాంతియందును నక్షత్ర ద్వైనందిన వృద్ధిహ్రాసాదుల ననుసరించి మేషాద్యయన సంక్రాంత్యాదులున్నవి. దీని ననుసరించియే పంచాంగములలో "మేషేరవిః, వృషభేరవిః" యని వ్రాయుచున్నారు. ఇట్లుదశాంశగల భౌమాక్షగతినే సూర్యునియం దారోపించి పంచాంగములలో

చంద్రాదురాసుల సంక్రాంత్యాదులు మనదృష్టికి (భూచరుల) గోచరించు చుండుట చేత ఆసూర్యుఁడే మేషతులారాసులయందుండి ప్రత్యక్షమగుచుండుటచే మానుషాహోరాత్రసంవత్సర మానపరముగ అర్థముచేయుచున్నారు. "వర్తతే"అను పదమున కీలాగున అర్థమును మార్పుచేయవలసియుండును. ఇట్లునవాంశ, ద్వాదశాంశ, త్రింశాంశలుగల రాశ్యంత చక్రభేదము ననుసరించి "వర్తతే"యను ధాత్వర్థములో జ్యోతిర్వ్యుత్పత్త్యంశలుకూడ సృష్టిలో వృద్ధిని, సంహారమునఁ క్షయమును బొందుచుండునని తెలియవలెను. అటుల మేషతులారాసులయందుండునపు డహోరాత్రములు సమపరిమాణముగలవైయుండును.

ఈ ప్రకారము వృషభాది పంచ రాసులయందు సూర్యుఁడు సంచరించునపుడంతయు నొక్కొక్క ఘడియ పగలు పెరుగుటయు, రాత్రులందు దగ్గిపోవుటయుం దటస్థించును. ఇటులనే మరల వృశ్చికాది పంచరాసులయందు సూర్యుఁడు సంచరించునపుడంతయు నొక్కొక్క ఘడియప్రకారము పగలు తగ్గుటయు, రాత్రులందు వృద్ధియగుటయుం దటస్థించును. భాగవతములో పోతనభాగవతోత్తముఁడు, "పంచమస్కంధం రెండవఆశ్వాసమున ౭౭-౭౮ పద్యములందు" మేషతులలయందు మిహిరుండహోరాత్రులందుం దిరుగు సమవిహారములను బరంగ వృషభమాది పంచమాసముల నొక్కొక్కగడియ రాత్రి దక్కనడుచు ౭౭. ఆ॥ మించి వృశ్చికాది పంచ మాసముల నొక్కొక్కగడియ రాత్రి నిక్కనడచు దివములందు నెల్లదిగజాఱు నొక్కొక్క గడియ నెలకుఁదత్ప్రకారమునను ౭౮."

ఇట్లు మానుషాబ్దముల కాలములననుసరించి కర్మదేవతలు మొదలుగా ఇంద్రాది దేవతలవరకుఁగల దేవయుగములందుండువారల ననుసరించి మానభేదముల ప్రకారము కాలమునడుచు చుండును.

—♦ విశేషార్థము - అధ్యాత్మికము. ♦—

సూర్యుని మానసోత్తరగిరి పరివర్తనము నవకోటిసంఖ్యాకముగనున్నది. నవవిధ వర్షఖండాంత గుణిత మాతృకాక్షరములుగల వాస్తుమండప గృహరూపమునకు మూలాధారమగు క్షిణవాక్షరము ప్రకృతిరూపము. యోజనములతో ఏకపంచాశల్లక్షసంఖ్యయని అక్షరసాంఖ్య తత్వజ్ఞులు చెప్పుకొనుచున్నారు. పార్థివమాతృకాక్షర పీఠము సోమసూర్యాగ్ని దైవతముగ త్రిఖండోపేతమైయున్నది. ప్రతిఖండము త్రివృత్కరణముతో గుణకారముచేయఁగాఁ బ్రతిఖండమగును, నవఖండాత్మకముగ

మాతృకావాస్తు మంటపరూపముగఁ బ్రణవాత్మక నక్షత్రసప్తవింశతి (3×9=27) రహస్యదశారూపముతో బ్రణవదశాత్మక మాత్రమేయగును. అట్టిప్రణవ దశా రశ్మి చక్రమను పద్మవ్యూహమును భేదించిన మహావీరునకు మాతృకావాస్తుమంటపమున నొకపార్శ్వమున ఆదిక్షాంతైక పంచాశన్మాతృకాక్షర రశ్మిరూపముగ సాత్త్వికప్రకాశ దివ్యకిరణములతో దేవతాపీఠముండును. మరొకపార్శ్వమునందు సామవేదమయమగు అవ్యక్తనాదమండలము ఏకాశీతిశాక్త పదపరిమాణముగల మాతృకావాస్తు మండపములో సగుణమాత్రమే తమోగుణ ప్రధానముతో లోకాలోకాచలము, చక్రవాళనామాంతరముతో నుండును. మానుషరశ్మిమండలాత్మకముగ భూచ్ఛాయా గ్రహమండలమగు రాహుకేతుమండలములు రెండుకొనలతో ఏకశరీరముగ శిరము రాహువుగను కబంధము కేతువుగను, ఏకశరీర సమసన్న గ్రహాష్టక సమష్టితో బ్రణవాకృతిగ నవకోటియనఁబడును వ్యష్టిరూపముతో ఏకపంచాశన్మాతృకాక్షర సముదాయయోగమందు (అక్షరసాంఖ్యయోగమందు, లక్ష్యశుద్ధినిఁగాని, చిత్తశుద్ధినిఁగాని సాధించిన సాధకుః సిద్ధియాగిక యోగసిద్ధి. ఇది ఏకపంచాశల్లక్షయోజన శబ్దార్థరహస్యము. "శుక్రం తే అన్యద్యజతం తే అన్యత్" అనెడి శుక్రగ్రహ మూలమంత్ర వేదప్రమాణముచేతను, భగవద్గీతయందలి అక్షరపరబ్రహ్మయోగాష్టమాధ్యాయము, మరికొన్ని ఆప్తప్రమాణవచనములు బహుళముగనున్నవి.

ఆమానసోత్తర గిరియందే మేరువునకుఁ దూర్పుభాగమున "దేవధాని"యను పేరుగల ఇంద్రపురము, దక్షిణదిశయందు యమునిపట్టణమగు "సంయమినీ" పురియుఁ బశ్చిమమున "నిమ్లోచని"యను వరుణపురియు, ఉత్తరమున "విభావరీ"యను కుబేరపురియుఁగలవు. వీటికి సాంప్రదాయరహస్యార్థములున్నవి. ఇందులో ఉపదిశంతి యనుపదమీవిధమునే బోధించుచున్నది.

సూర్యుఁడింద్రపురమగు దేవధానినుండిక్రమముగ సంచరించుటలో, ఇంద్రపురమందుదయించిన మనకుదయకాలమగును. యమపురియగు సంయమిలోనున్న మధ్యాహ్నమగును. పశ్చిమమునఁగల వరుణపురి నిమ్లోచనియందున్న సాయంకాలమగును. ఉత్తరదిక్కునన్న నడురాత్రియగును. భౌమగతియందుమాత్రమే యీలాగుననుండును. ప్రజలయొక్క అధికార తారతమ్యానుసారముగ మేరువునకుఁ జతుర్దిక్కులందున్నవారలకుఁ బ్రవృత్తి, నివృత్తి విశేషకర్మలుండును. మేరుమధ్యయందు మాత్రమచలగతిగనుండుటచేత అచ్చటనున్నవారలకు పూర్వముచెప్పిన "సహస్రయుగపర్యంత" ప్రమాణముగ బ్రహ్మదినమందుఁగూడ దివసమధ్యగతుండై

సదాప్రకాశించుచుండును. సూర్యుఁడుత్తరమార్గములో నున్నపుడు మానోత్తర పర్వతము (చక్రవాళము) దక్షిణముగనున్నట్లును, సూర్యుఁడు దక్షిణమార్గమున నున్నపుడు మానసోత్తరపర్వతముత్తరదిశనున్నట్లు గోచరించు. అంతరదృష్టి నెఱుగక బాహ్యప్రకృతిదృష్టితోమాత్రమే చూచుచుండెడిమనుష్యులకు సూర్యుఁడింద్రజాలమువలెఁ జలనములేకపోయినను, జలనమున్నట్లు తనమాయచే లోకములను భ్రమపెట్టుచున్నాఁడు. దేవ, యమ, నక్షత్ర చక్రవిభాగము వేదప్రమాణములేకాక "శ్లో॥ అనులోమగతిర్నాస్థః పశ్యత్యచలావిలోమగం యద్వత్। అచలానిభానితద్వత్సమపశ్చిమగాని లంకాయాః॥" అని జ్యోతిశ్శాస్త్ర ప్రమాణవచనములున్నవి.

సూర్యుఁడుదయించునట్లగపడు స్థానమున కెదురుగ సమానస్థానమం దస్తమించునట్లగపడుచుండును. సూర్యుఁడేపురములోఁ దనరథముచే శిరోగతుఁడై తపింపఁజేయుచున్నట్లగపడునో యాదిక్కున కెదురుగానున్నవారిని గాఢసుషుప్తిలో నిద్రింపఁజేయుచుండును. ఈనలుదిక్కులలోఁదను తన ప్రాగ్దిక్కుయంటుఁగాని పార్శ్వములంటుఁగాని సూర్యునిఁజూడఁగలిగినవారలు, ప్రత్యగ్దిగ్గతుఁడైన యాసూర్యుని(ప్రత్యగాత్మను) సుషుప్తిదశలోఁ జూడలేవట్టి ప్రత్యగాత్మనుగూడ చూడలేనివారలగుదురు.

సూర్యుఁడు ఇంద్రపురినుండి బయలుదేరి పదునైదుఘడియలకు యమపురియందగపడును. దీనిప్రమాణయోజనములు పండ్రెండులక్షలు యేబదివేలు. ఇది త్రినాభిచక్రాక్షరమార్గము. ఇంతదూరముగాని కొంచెమధికముగఁగాని సూర్యుఁడునడుచుచుండును. దినినే సపాదకోటిద్వయపరిమాణముగల అవ్యక్తప్రణవ ప్రకృతిగాఁ దెలియవలెను. ఈప్రకారమే మరలయమపురినుండి వారుణపురివరకు నైప్రమాణయోజనసంఖ్య కాలఘడియలను ఇంద్రపురమువరకు వరుసగ గుర్తించవలెను. సూర్యునివలెనే సోమాదిగ్రహములన్నియును నక్షత్రములతోసహా జ్యోతిశ్చక్రమగు శింశుమారమందు గలసి యే - ఉదయాస్తమయములతో నగపడుచుండును. "సూర్యఏకాకీచరతి చంద్రమాజాయతేపునః "నక్తందదృశ్రెకు హచిద్దివేయుః" అని తారాగ్రహనక్షత్రాదుల గమనమునుగూర్చి వేదప్రమాణములుగలవు.

ఇట్లుసూర్యుని త్రయీజ్యోతిర్మయ రథగతి ముహూర్తకాలములో ముప్పదినాలుగులక్షలు యెనిమిదినూర్లయోజనములు. ఆసూర్యరథమున కొకేచక్రము, పండ్రెండంచులు, నారునేములు (ఇవేఋతుమాసములు) త్రినాభులు- (కాలత్రయ

ములు) ఇట్టివలయమునే సంవత్సరాత్మక చక్రమని వైదికులు చెప్పుచున్నారు. త్రినాభియును నానాంతరకముగల త్ర్యక్షచక్రము గలదగుటచే నారథము న్నతమగు ఉత్తరాక్షము మేరుశిఖరమందును; దక్షిణాక్షము మానసోత్తర పర్వత మందును గాలకర్మలతోను, ఉభయత్ర తైలయంత్రమువలె మానసోత్తర పర్వత మందే తిరుగుచున్నట్లు లోకమున కగపడి పరిభ్రమింపఁజేయుచున్నది.

ఇట్లు భ్రామధ్రువాక్షమందు దీనికిమూలమగు రెండవఅక్షము, తురీయమాన పరిమితమై ఉపరిభాగమందుఁగల తైలయంత్రమూర్ధ్వములోఁగలదానివలె దివ్యధ్రువ మందుఁ గృతోపరిభాగమందు సంబంధముగలదానివలె నిర్మింపఁబడినది. వివరము: తైలయంత్రమధ్యలోఁగల పెద్దరోలే మేరువు. ఈ ప్రమాణమూలనుచుట్టు అర్ధభాగము నంటి తిరుగుచున్నదే మేరువునకుసంబంధముగల సూర్యరథాక్షము, ఈ పెద్దరోటిలో మధ్యలో ఎత్తుగాఁగల స్తంభముకొనయే ధ్రువమూలము దీనినంటి సంబంధముగ నున్నదేమరియొకఅక్షము. పెద్దమానురోలుకంటె అర్ధవలయముగ అవల నిడుపుగా నున్న కొననంటియున్నదే మానసోత్తరము.

ఇట్టిరవిరథనీడము (రథికుడు కూర్చుండదగినగూడు) ముప్పదియారులక్షల యోజన పరిమాణముగలది. ఆరథయుగము (కాడిమాను) తొమ్మిదిలక్షల యోజన పరిమాణముకలది. ఆరథమునకు ఛందస్సులనెడి పేరుగల యేడుముఖములుగాఁగల యొకేగుఱ్ఱము, అరుణుఁడను సారథిచే గట్టిబడినదై రథమును లాగుచుండును. ఈ అరుణుఁడు సూర్యుని రథసారథి. ఇతఁనే అనూరుడనికూడ బిలుతురు సూర్యుని ముందుభాగమందు అరువదివేలమంది వాలఖిల్యాదులంగుష్ఠపర్వపరిమాణులై సార సూక్తములను జెప్పుచుందురు. ఇటులనే యితరఋషులును గంధర్వాప్సరసలును, నానాగ్రామ నాయకులగు దేవయోని విశేషులును, యాతుధానులును మొదలగు పదునాలుగు గణములు గణదేవతలుగఁ బ్రతిమాసమందును రథభేదములతోను పరివార గణభేదములతోను స్తుతులతోను సకలజగదాత్ముఁడగు సూర్యుని ద్వాదశ మాసరూపభేదములుగఁగర్మభేదములతో ద్వంద్వభావములతో ఉపాసించుచున్నారు. ఆసూర్యుఁడు లక్షోత్తరసార్ధనవకోటి (౯,౫౧,౦౦,౦౦౦) యోజనపరిమండల మాన ముగల త్రిభువన భూవలయమును క్షణకాలములో ద్విశతగవ్యూత్యుత్తర ద్విసహస్రయోజనములను(౨౦౦౦ యోజనములు-౨౦౦ క్రోసులని) ఆక్రమించుచున్నాఁడు.

కుమ్మరివాని సారెవలె సృష్టిచక్రము కాలముతోఁజేరి పరిభ్రమించు చుండఁగాఁ గుమ్మరివానిచక్రమునాశ్రయించి అనులోమ వృత్తిలోమగతిగాఁ దిరుగు

చున్న పిపీలకాదులవలెనే సృష్టిస్థితిసంహారముల నిడి త్రినాభిగలజ్యోతిఃస్కాలచక్రము నాశ్రయించి గతిద్వయభేదములతోఁ బ్రవృత్తినివృత్తి ధర్మాధర్మగతి భేదముచేఁ బరావర్తనులగుదురు. ఈప్రకారజీవులగతి కాలచక్రముయొక్క మూటవ గతికంటె వేరుగనుండును. కాలచక్రము నాశ్రయించిన పిపీలికాదులవలె జీవు లీకాలచక్రము నాశ్రయించి స్థలభేదముచేతను గాలభేదముచేతను గతిభేదములతో నీస్థూలదేహమును మాత్రమే కాలాధీనముచేసి సూక్ష్మతైజసదేహముతో లింగభంగ మగువరకు నీకాలమునకు స్వాధీనులైయున్నారు. సూర్యుఁడును ఉదయాస్తమ యాది గమనాగమనాభాసలచే సముద్రములోఁ బడవలను నముపువానివలె నక్షత్ర రాశ్యాదులతోను శింశుమారముతోనుగూడి వ్యావహారిక కాలచక్రముచేదివ్యధ్రువ మును, మేరువును, ప్రదక్షిణముగఁ దాను దిరుగుచున్నట్లు గనుబడుచు లోకములను బరిభ్రమింపఁజేయుచున్నాఁడు. ఇటులనే యాదివ్యసూర్యజ్యోతిశ్చక్రము నాశ్రయించి తిరుగుచున్న భౌమ సూర్యచంద్ర నక్షత్రగ్రహ తారాదులగతియుఁ, పిపీలికాదులవలెను, జీవులగతివలెను, దనగతికంటె వేరుగానున్నదని తెలుసుకొనుటకు సంశయములేదు. జీవులయొక్క భిన్నదేశ కాలావస్థలవలెనే యాభౌమ సూర్య చంద్ర నక్షత్రగ్రహ తారాదుల ఉచ్చనీచ, ఋజు, వక్రాది గతిభేదములతోఁ గల్పితనక్షత్ర రాశ్యాదికాలచక్రములో నొకకాలమందు అశ్విన్యాది నక్షత్రములతో మేషాది రాసులలోఁ జూడబడుచుండును. ఈలాగునఁజూడబడువానిని నక్షత్రరాశ్యాది భేదములతోఁ గాలగతితో ఋజు, వక్రగతులతోను దృగ్గోచరముగఁ జూచుచున్నాము. సంశయమే లేదని శుకయోగీంద్రులు విస్తరించి ప్రత్యుత్తరమిచ్చిరి.

అదివ్యధ్రువసూర్యుఁడు షడ్గుణైశ్వర్య సహజసంపన్నుఁడైన సాక్షాచ్ఛ్రీమన్నారాయణుఁడై సకలలోక కల్యాణముకొరకు త్రయీవిహిత కర్మకాండ విశుద్ధ్యర్థమై గుణభేదములతో త్రిమూర్తిస్వరూపుఁడుగ తత్త్వజిజ్ఞాసులకును, గర్మకులకును, వేదములకును, సర్వదా ఉపాస్యుఁడగుచు త్రయీమయమగు తనమండలమునే పంద్రెండు మాసములుగ రాశిచక్రమును విభజించి నారుఋతువులందు వసంతాదిగ ఋతుగుణములతో సకలసృష్ట్యాదికమును జేయుచున్నాఁడు. ఇట్టిసూర్యునికర్మ భూమిలోఁ (బుహ్మశ్రేష్ఠులందరు) త్రయీవిద్యచేతను, వర్ణాశ్రమాచారమార్గములచేతను. పాకహవిస్సోమాది యజ్ఞత్రయాది యోగములతోను, వేదవిహిత ప్రకృతివిభాగముతోఁగూడిన వైతానికసప్తతంతువులచే శ్రద్ధతో జయించినవారలు స్వధర్మములతో సులభమార్గముతో శీఘ్రగతితో అవిద్యనువదలి జ్ఞానముతో

మోక్షసామ్రాజ్యమును బొందగలరు.

గ్రహమండలములో సూర్యస్థానమునందుఁ గల్పితభూస్థానములో (ద్రినాభిచక్రమధ్యవర్తిగాఁ గల్పింపఁబడి (మనస్సుగా) వేదాంగ జ్యోతిర్విహిత యజ్ఞకాలార్థసిద్ధికై పంచసంవత్సరమయయుగ సమష్ట్యాత్మక బ్రహ్మసావన దినమానము మొదలుగ "దినర్త్వయనమాసాంగం" అని జెప్పిన శ్రుతిప్రమాణానుసారము శుక్లకృష్ణ పక్షయోగముగల యోగసంబంధ మాసాంతమువరకుఁ గల సర్గప్రతిసర్గ విధులచేఁ గల్పింపఁబడిన గ్రహసూర్యుని భౌమసూర్యునిగఁ దెలియవలెను. అట్టి ఈభౌమసూర్యుఁడు లౌకికుఁడగుటచే భూరాడసన్యలోకాంత సప్తలోకములయొక్క ద్యావాభూములమధ్యభాగమందైన నభోవలయముయొక్క కాలచక్రమును బొందెను. ఈవిధముగ బంద్రెండుమాసములను రాశిసంజ్ఞలను సంవత్సరావయవములుగను పక్షద్వయములు రాశిలోని నవాంశమును, రాత్రింబగళ్లనెడు కాలావయములను, అయనద్వయ ప్రతినిధిగనుగూడ అనుభవించు చుండునని పెద్దలు చెప్పచున్నారు. ఎంతకాలము కల్పితద్వాదశార కాలచక్రములోని యారవాంశము ననుభవించునో యదియే ఋతువనియు అర్ధభాగముచే నభోవీధియందు సంచరించుకాలమును అయనమని (ఆమమాఁములు)యుఁజెప్పుచున్నారు. ఆకాశమందు శింశుమారమును బూర్తిగఁదిరిగిన సంవత్సరమనిరి. సంవత్సర, పరివత్సరే, దాదావత్సరే నువత్సద్వత్సరములుగ అరువది సంవత్సరములను విభజించిరి. సూర్యుని తీవ్రమందసావ్యగతిభేదముచే సృష్ట్యాదినుండి త్రివృత్కరణముతో విభజింపఁబడిన పంచోషస్సులకుఁ బ్రతినిధిగాఁ బంచభేదములుగాఁ బాచసంవత్సరములుగ వేదములో వ్యష్టేష్టకా మంత్రములో "వధూర్జజాన నవగజ్జని త్రిత్రియుపనాం మహిమానస్సచంతే" అనియు "పంచభిర్ధాతా విదధా విదం యత్తాసాక్ స్వసృజనీయత్వంచపంచ। తిగ్ త్స్వసార ఉపయంతి నిష్కృతగ్ సమానంకేతుం ప్రతిముంచమానాః। ఋతూగ్ స్తన్వతేకవయః ప్రజానతీర్మధ్యే ఛందసః పరియంతి భాస్వతీః।" అని విస్తారముగనున్నవి.

కాపురుషమహాగ్నిచయన యోగముగల యాగములందుఁగూడ పురుషప్రమాణము నూటయిరువది అంగుళములుగల షట్పదమాత్రమానమై సార్ధసప్తమను పేరుతో పకశతవిధ శుల్పభేదములను బ్రకృతియగుచు గణితశాస్త్ర పరిభాషకుఁ గూడ నెరిపడుచున్నది.

—•—

సూర్యోదయాస్త మయాదివిషయ వివరము.

సూర్యోదయాస్తమయములు సర్వదా మనభ్రమతోఁ గాలభేదములుగ నగుచుండును. ఉదయాస్తమయములసంధి నిరంతరము ప్రతిక్షణమందును, భూమియున్నంతకాలము ముందుకుఁ జెరుగుచు వెళ్ళుచునే యుండునుగాని నిలువఁజాలదు. ఇది నిలుచుటే ప్రళయము. అందుచేత సంధ్యలు నిత్యనిరంతరములు. పరిభ్రమణ లేనిచో సంధ్యలుండవు. సర్వదా ప్రకాశమే యున్నదానిలో మధ్యేకల్పితములుగాఁ బగలు, రాత్రియను విభేదము గలిగినందుచేత నీరెండు ముఖ్యములైన సంధ్యలేర్పడెను. మధ్యాహ్నసమయమునుగూడ సామాన్యసంధ్యగా వచింతురు. దీనికిరుపార్శ్వములందుఁ ఉభయకాల భేదగుణములు లేనందుచేతను ఉభయపార్శ్వములందుఁ బ్రకాశమే యున్నందుచేతను సూర్యుఁడు ధ్రువమునకు సూటిగాఁ దనస్వప్రకాశమందే యున్నందుచేతను ఛాయ యుభయపార్శ్వములందు బొత్తిగా లేనందుచేతను, సూర్యుఁడు స్వస్వరూప తేజోరాశి మధ్యభాగ కేంద్రమందుండుటచేత ఆధిక్యతగా సంధ్యలు కొంతవరకు లేవని చెప్పఁదగును. ఒకవేళ చెప్పినను నది ఉభయతేజోమయ మధ్యసంధిగాఁ జెప్పవలెనేకాని, కేవలాంధకారమునకును బ్రకాశమునకును మధ్యలోఁగల సంధివంటి సంధ్యగాఁ జెప్పఁజాలము. అందుచేతనే ఉపనయనమందు శ్రీవేదమాతయు, సవితృసంబంధ సావిత్రియు నుభయమధ్యస్వరూపిణియునగు గాయత్రీమంత్రోపదేశమునే ప్రధానముగ వేదఋషులేర్పరచిరి. వారిఆదేశముతో మనము దాని జపించుచున్నవారలమైతిమి. మనయుభయపార్శ్వములందుఁగల ఛాయ (నీడ) మనయందే అంతర్హితమై లీనమైయుండును. రాత్రింబగళ్ళ సంధ్యలే ప్రమాదములు. మధ్యాహ్నసంధ్య ప్రమాదము లేనిది. అధ్యాత్మిక దృష్టితో నాలోచించిన నీకాలము సవితృస్వరూపము సూటిగ మూలస్వరూపమునకును, ధ్రువమునకును, సత్యలోకబ్రహ్మకును, బ్రిణాడిగ సుషుమ్నతో సంబంధించియున్నదిగాఁగూడ నుండును.

విష్ణుపురాణము ద్వితీయాంశము అష్టమోధ్యాయము, పదునాలుగవ శ్లోకభాష్యమున- ముఖ్యా ఉదయాస్తమయా సర్వదా మధ్యాహ్నఏవ సతత ఇత్యుక్తేస్తస్య సన్త ఏవ- ఇది కాలమును జ్యోతిశ్శాస్త్రరీత్యా అభిజిన్ముహూర్తము, సర్వదోషఘ్నము. ప్రాతస్సాయం సంధ్యలందాదిత్యుఁడు రజస్తమోగుణములతో అగ్నిరూపుఁడుగఁగానవచ్చును. మధ్యాహ్నమందు సత్వగుణముతో సాత్వికము (తెలుపు)

గాఁ గానవచ్చు చున్నాడు. జ్ఞానాజ్ఞానములఁ బ్రాతస్సాయం సంధ్యలుగ తత్త్వ శాస్త్రములందుఁ గైకొని, ఇందులకొక ఉదాహరణ ప్రమాణము "మమమోహ మయీ మాతా మృతా- జ్ఞానసుతోత్పన్నా। సూతకద్వయసంప్రాప్తౌ కథం సంధ్యా ముపాసీత యని యొకవిషయముగఁ జెప్పిరి తత్త్వభావముతో రెండునొకటియే. ఈ ద్వంద్వవిధానములు సర్వత్ర బ్రహ్మాండములో నున్నవలెనున్నది. ఇందులోఁగల కేవల శుద్ధమగు పగలెంతమాత్రముగాదు. తమస్సు మిశ్రితమగునగలే, సృష్టికిఁ గారణ మట్టితమస్సే. తమస్సు(అజ్ఞానము)న్నంతకాలము సంధ్యలుతప్పవు. సత్య సూర్యుని కెంతమాత్రము ఉదయాస్తమయ సంధ్యలులేవు.

విష్ణుపురాణము, ద్వితీయాంశము, అష్టమోధ్యాయము శ్లో॥ ౧౫.

నైవాస్తమయనం మర్కస్య నోదయస్సర్వదా సతః।
ఉదయాస్తమనాఖ్యంహి దర్శనా దర్శనం రవేః॥ ౧౫॥

వీటినే ఉషచ్ఛాయలుగ పురాణములందువ్రాసిరి. సూర్యునివెనుకఛాయయు, సూర్యునిముందుభాగమున ఉషయు మధ్యవరుణుఁడు నున్నట్లుగఁ జెలిపిరి. ఇవి క్రమముగ నీభౌమసూర్యుఁడున్నంతకాల ముందును గతితోఁ గాలమునను, గాలగతితో ఉషచ్ఛాయలును నిరంతరము సంధ్యలుగ సూర్యునివెంబడించి యెడతెగనివిగాఁ బరిభ్రమణయున్నంతకాలము పరివర్తనములుగ నుండును. జ్ఞానోదయముతోఁ గవి నశించును.

మొదట సంధ్యలులేనిదియు శుద్ధస్వరూపముగలదియు స్వరూపమునకుఁ బ్రకాశిగ నూటిగనున్నదియునగు సావిత్రీమంత్రోపదేశముతో స్వప్రకాశమును గలుగఁజేసి తపనుస్థానముతో సాయంకాలము వచ్చువచ్చే ప్రారంభమందు సంధ్య నుపాసింపఁజేయుదురు. తమోరూపమగు అజ్ఞానరాత్రి వీని నీబ్రహ్మాండముతో సంబంధముగా నున్నంతకాలము విడువదని తెలిసి నివారించుటకై అరుస్థానోపాస్యములుగ పసంగముతో బ్రహ్మోగపూరితవిధిగా మనమహర్షులు విధించి యాచరించి ధన్యులై మనకుమార్గదర్శకులైరి. సంధ్యాదేవిని ప్రార్థనాది జపాదులతో ఉపాసించి తదనుగ్రహమును బొందినయెడల ధన్యులగుదురను మహోద్దేశ్యముతో దేవతాస్వరూపముగ ధ్యానింపఁజేసిరి. మరల నీ ప్రళయనిశీధిని గడవగానే శ్రీకళ్యాణిమగ్నుఁడై పరబ్రాటుతో మరచి ప్రమాదము నొందియుండునని మరల రాత్ర్యంతము దినసాదియునగు ఉదయకాలముననే (జ్ఞానోదయము) ప్రాతస్సంధ్య నుపాసింపఁజేసిరి. అంకుశతో తమస్సునకు పూర్వమునను దమోంతమునను బ్రహ్మా

దముల కాస్పదములేకుండా నీసంధ్యల నుపాస్యములుగ మనవేదమహర్షులు నిత్యములుగ విధివిహితాచారములుగ విధించి యాచరింపఁజేసిరి.

ఉపనయనమన సమీపనయనమనియు, నయనమన మనస్సుగాన సమీప మనస్కమనియు, నూతనవికాసనేత్రము దెరవఁబడుటయనియు యన్వయింపఁదగును. ఈకర్మతోఁ దొంటి యజ్ఞానాంధకారము తొలఁగి నూతన జ్ఞానతేజస్సామీప్యగతుఁడగుట. వటువున కీయది ద్వితీయ జన్మప్రారంభము. ఉపనయన మహిమ వర్ణనాతీతముగాన దెలియక ఉదాసీనుఁడై దూరస్థులై తుదకు ధూర్తులగుచున్నారు. మరల నేనాటికి సమీపింతురో తెలియరాదు. బ్రాహ్మీసరస్వతులుభయ పార్శ్వజ్ఞలు. వీనినే మరొకవిధముగ శ్రీపురుషసూక్తమందు "హ్రీశ్చతే లక్ష్మీశ్చపత్న్యౌ। అహోరాత్రే పార్శ్వే"యనిరి. సావిత్రీస్వరూపము సవితృంతర్గత సుషుమ్నశక్తిస్వరూపము, ప్రిణాడి, గమ్యము. ఈ సవితృసంబంధ సావిత్ర్యుపాసనతోనే భూరాది సప్తలోకములు, భూరాదివ్యాహృతులతోఁ బ్రథమముగఁ దనలోఁ జేరును. తరువాత తనపిండదేహము బ్రహ్మాండస్వరూపత్వమునొంది నీవ్యాహృతులతో సమష్టిగా సర్వముఁ లీనమగును. దీని అర్థమును, ఉపాసనను, విధానమును, వేద వమంను, దెలియక ఉదాసీనులగుచున్నారు. సత్యమును దెలిసిన నేనాటికైనను భారతీయు లుపాసకులగుదురు అట్టికాలము రాకతప్పదు. మనలనుజూచి తుదకు సర్వదేశస్థులుగూడ నీమార్గమునే యనుసరింతురు. ఇదితప్పదు.

యమపురి మార్గవివరము.

యమపురి మనకుఁబైన నెనుబదియారువేలయోజనముల దూరముననున్నది. భూమేరువువీధికి సమానముగ దక్షిణదిశనుండును. గతించగనే జీవుఁడు యమపురి మార్గమున నించుమించు దినమునకు రెండువందల నలుబదేడు యోజనములదూరము పోవుచుండును. మార్గమధ్యలోఁ బదునారుపురములున్నవి. ఈపురములగుండా యమభటులు జీవునిఁదీసుకొని వెళ్ళుదురు. జీవునికిది యాతనాశరీరము. మాతాపితరులచే జనింపని దేహము. దైవనిర్మితమైనది. యమభటులు మహాభయంకర రూపులు.

పురములు:- ౧ సౌమ్యపురము, ౨ సౌరిపురము, 3 నాగేంద్రపురము,

౪ గంధర్వనగరము, ౫ శైలాగమపురము, ౬ క్రౌంచనగరము, ౭ క్రూరపురము, ౮ విచిత్రభవనము, ౯ బహ్వాపదపురము, ౧౦ దుఃఖదపురము, ౧౧ నానాక్రందపురము. ౧౨ సుతప్తభవనము, ౧౩ రౌద్రపురము, ౧౪ పయోవర్షణపురము, ౧౫ శీతాఢ్యపురము, ౧౬ బహుభీతిపురము.

మార్గములో విశేషముచలియు, ముండ్లు, విషసర్పములు, సింహములు, పులులు, కుక్కలు, తేళ్ళు, అగ్నియు నుండును అసిపత్రవనముగూడ నీమార్గమధ్యలో నేయున్నది. దీనిలో నాకులు వాడియైనకత్తులవలె నుండును. ఈ పత్రములు దేహమునకుఁ దగులుచుండుటచేత దేహము ముక్కలు ముక్కలుగాఁదెగుచు రక్తధారలు స్రవించుటచేత జీవుఁడు పరితపించుచుండును. ఈలాగున యమభటు లీడ్చుచు నీవనముగుండా తీసుకొనిపోవుచుందురు. ఈవనవిస్తీర్ణము రెండువేల యోజనములు. ఈ వనమందు కాకులు, గూబలు, గ్రద్దలు, తేనెటిగలు, దోమలు మొదలుగాగలవి, వాడిగలముక్కులతోను గోళ్లతోను మార్గమునడచుచున్న జీవుని మిక్కిలిబాధించుచుండును ఇంకను వేడియిసుకయు, బూడిదయు, నిప్పులు సహితము మార్గమధ్యములో నున్నవి. మరల విశేషవర్షమును, పిడుగులుబడుటయు, శిలావర్షములు, రక్తవర్షముపడుచుండును. మార్గములో అంత్యములోఁగల బహుభీతిపురమునకు యమపురి నలువదినాలుగుయోజనముల దూరమునయుండును. ఈ మార్గమధ్యలో అయిదుయోజనముల విస్తారముతోను ఒకయోజనమెత్తుగల అగ్నివృక్షమొకటియున్నది. జీవుఁడు దీనిబాధయు ననుభవించవలెను.

జీవుఁడు వాయువేగముతోఁబదునేడుదినములకు మొదటిపురమగు సౌమ్యపురముచేరును. ఊర్ధ్వలోకమునకుఁబోవువారలకు శరీరము సూక్ష్మరూప మేర్పడును. ఈస్థూలదేహము స్థూలలోకమునకు మాత్రమే. ఈదేహమిక్కడనే విడుచును. మనకుపైన ప్రేతపిశాచాదిలోకములున్నవి జీవునికి ప్రేతదేహమేర్పడియుండును. ఈ ప్రేతదేహము నిరంతరము అమిత క్షుత్పిపాసాదులతో బహు బాధపడుచు, అందుచేఁ గర్మలలో క్షుత్పిపాసాది నివృత్తిక్రియ ముఖ్యముగాఁ జేయబడుచున్నది. యమపురిచేరువఱకు మార్గమధ్యదేహమిది. యమపురిచేరగానే యీప్రేతదేహము మార్పుచెందును. ఇదిదైవనిర్మిత యాతనాదేహము. ప్రేతత్వనివారణార్థముగను, మార్గములోఁ జీవునికి ఆకలిదప్పులబాధానివృత్తికిని ప్రారంభకర్మలుముఖ్యములు. ఈసౌమ్యపురమందు పుష్పభద్రనదియు, విశ్రమించుటకు నొకమఱ్ఱిచెట్టున్నది ఇచ్చట జీవుఁడు మహాచింతతోనను మార్గా

యాసముతోను దన దేహబంధువులను స్మరించుచు దనకేమియు నుపకారములు చేయ లేదని పరితపించుచుండును. ఇచట మొదటి మాసిక పిండ దానముతోఁ దృప్తినిఁ జెందును. లేకున్న ఉపవాసమేగతి.

జీవుఁడొకమాసమునకు రెండవదియగు సౌరిపురము చేరును. ఈపురమునకు జంగముఁడురాజు. త్రైపక్షిక శ్రాద్ధ పిండదానముతోఁ దృప్తిచెంది బయలు దేరును. ప్రేతశరీరులు పిండమునేభుజింతురు. ఇదివారికి ముఖ్యము. అందులకే ప్రేత పిండమనెదరు.

రెండవమాసములో మూడవదియగు నాగేంద్రపురమును జేరును. అసిపత్రారణ్యమిచ్చటనున్నది, రెండవమాసిక పిండదానముతో నిచ్చట తృప్తి చెంది ముందుకు వెళ్ళును.

మూడవమాసమున నాలుగవదియగు గంధర్వనగరము చేరును. ఇదిగంధర్వ లోకము. యమపురిమనకు దక్షిణములోనున్నది. ఈమార్గము బహుకష్టతరము. మృతిచెందిన పాపులగువారికిమాత్రమే యీమార్గగమనము. మిగిలినవారలు ఊర్ధ్వలోకాదులకు వెళ్ళుమార్గములు వేఱుగనున్నవి. యమపురి దక్షిణద్వార మార్గము ప్రేతజీవుల మార్గము. ఇచ్చట మూడవమాసిక పిండదానముతోఁ దృప్తి చెంది ముందుకు వెళ్ళును.

నాలుగవ మాసమున అయిదవదియగు శైలాగమపురము చేరును. ఇచ్చట శిలావర్షము నిరంతరము కురుచుండును. ఈబాధ లనుభవించకతప్పదు. ఇచ్చట నాలుగవమాసిక పిండదానముతోఁ దృప్తి చెందును.

అయిదవమాసమున ఆరవదియగు క్రౌంచనగరము చేరును. ఇది హింసాపురము. ఇచ్చట అయిదవమాసిక పిండదానముతోఁ దృప్తిజెంది ముందుకువెళ్ళును.

ఆరవమాసమున నేడవదియగు కూరపురము చేరును. ఇచ్చట ఊనషాణ్మాసిక పిండానముతోఁ తృప్తిచెందును ఇప్పటికి నూటయెబ్బదియొక్క రోజులగును. ఉదకుంభదానముతో మధ్యలోదప్పిదీరును, లేకున్న బాధననుభవించవలెను. ఇచ్చట విశ్రాంతి రెండుఘడియలకాలము మాత్రమే.

ఏడవమాసమున నెనిమిదవదియగు విచిత్రభవనము చేరును. ఈపురమునకు యమునిసోదరుఁడు ప్రభువు. ఇతనిదర్శనము మహాభీతికరముగనుండును. ఇచ్చట మహావైతరణినదియున్నది. దీనినిదాటవలెను, ఇది నూరుయోజనముల వైశాల్యము. ఇందులో చీము, రక్తము, ఎముకలు, మాంసము, వెంటకుక్కలు, నీటికోతులు,

చేపలు, తాఁబేళ్లు చాలయుండును. వీటి బాధల ననుభవించుట కష్టతరమగును. గోదానఫలముతో దీనిదాటునవకాశ మేర్పడును. గోదానముచేయకపోయిన యమభటులు ప్రేతజీవ్ననినాలుకకు గొళ్ళముల్లుగుచ్చి యీడ్తురు. ఇదిమహాఘోరము. ఇచ్చట ఆరవమాసిక పిండదానముతోఁ దృప్తిచెందక యింకను ఆకలిబాధతో ఁజింతించి బయలుదేరును.

ఎనిమిదవ మాసమున ఁదొమ్మిదవదియగు బహ్వాకదపురముచేరును. ఇచ్చట నేడవమాసిక పిండదానముతోఁ దృప్తిచెందును. ఇచ్చటినుండి ఆకాశగమనమే.

తొమ్మిదవమాసమున పదియవదగు దుఃఖదపురముచేరును. ఎనిమిదవ మాసిక పిండదానముతోఁ దృప్తినిఁజెందును.

పదియవమాసమునఁ బదునొకొండవదియగు నానాక్రందపురము నుజేరును. ఇచ్చటి ప్రేతగణము లనేకవిధములుగ దుఃఖబాధలనుభవించు చుందురు ఈ పుర నామము సార్థకముగనున్నది. ఇదికొంచెమించుమించు జనరల్ ఆస్పత్రివలెనుండును. ఇదిచూచిన యమలోకానుభవము స్ఫురించును. ఈదుఃఖధ్వనులు వినఁగ నీ జీవుఁడు తాను భయకంపితుఁడై ఏడ్వనారంభించును. ఇచ్చట తొమ్మిదవ మాసికపిండ దానముతోఁ దృప్తిచెందును.

పదునొకొండవ మాసమున ఁబండ్రెండవదియగు సుతప్తభవనముచేరును. ఇచ్చట పదియవమాసిక పిండదానముతోఁ దృప్తిచెందును. పిదప పదునైదుదినములకు, ఁబదుమూడవదియగు రౌద్రపురమునుజేరును. ఇది మహాభీకరముగ నుండును. ఁబదునొకొండవమాసిక పిండదానముతోఁ దృప్తిచెందును.

పండ్రెండవమాసమున పదునాలుగవదియగు పయోవర్షణపురమునుజేరును. ఇచ్చట మహాఘోరవర్షములో బాధచెందును. ఇచ్చట ఊనాబ్దికమాసిక పిండ దానముతోఁ దృప్తినిఁ జెందును.

సంవత్సరము పూర్తికాగానే పదునైదవదియగు శీతాతుఢ్యపురమునుజేరును. ఇచ్చటనెండకాయుచున్నను చలిబాధ సహింపరాక నూరంతలధికముగనుండును. ఈ చలిబాధ ననుభవింపలేక తనబాంధవులను మాటి మాటికిఁదలంచి ఉపకారులంకారైరని పరితపించుచుండును. ప్రథమాబ్దిక పిండదానములోఁ గొంచెము తృప్తినిఁజెంది ధైర్యమును దెచ్చుకొని పదునారవదియగు బహుభీతిపురమునుజేరును. ఇది బహుభీతికరముగ నుండును. ఇచ్చటికి యమపురి సమీపముగనుండును. ఇచ్చటికి నీప్రేతదేహము హస్తమాత్రి (మూరెడు) ప్రమాణమై ప్రేతదేహత్యాగమగును.

ఇచ్చటినుండి లింగశరీరమగు సూక్ష్మదేహము కలవాఁడగును. ఈలింగశరీరము అంగుష్ఠమాత్రప్రమాణ దేహము. ముందుప్రారబ్ధానుభవ నిమిత్తముగా స్వప్నానుభవ శరీరమువలె నగును. యాతనాశరీరము నధిష్ఠించును. ఇది దుఃఖానుభవ దేహము. ఇచ్చటనుండి పాపులతోఁగలసి వెళ్ళును.

—♦ పిండవృద్ధిక్రమము. ♦—

ప్రారంభ కర్మలతోఁ బిండప్రదానములతోఁ బిండదేహమునకు,

మొదటిరోజు	పిండముతో	=శిరస్సేర్పడును
రెండవరోజు	"	=కంఠమేర్పడును
మూడవరోజు	"	=హృదయమేర్పడును
నాలుగవ	"	=పృష్ఠమేర్పడును
అయిదవ	"	=నాభియేర్పడును
ఆరవ	"	=గుహ్యమేర్పడును
ఏడవ	"	=ఊరువులేర్పడును
ఎనిమిదవ	"	=పిక్కలేర్పడును
తొమ్మిదవ	"	=పాదములేర్పడును
పదియవ	"	=ఆకలిదప్పులబాధలు వ్యక్తముగాప్రారంభమగును

ఏకాదశ, ద్వాదశ పిండములను స్వీకరించి యమభటులచేఁ బాశబద్ధుఁడై మహాశైల, దుర్గమ, కంటక, సిపాతమృగ, పక్షి కీటకాదులమార్గమున వెళ్ళును. మొదటిదేహము నశించుటచేత మరల నూతనదేహమేర్పడవలెను. ఇటులనే మనజన్మము మాతృగర్భములోఁగూడ మాసముల ననుసరించియే దేహావయవములు ఆకలిదప్పులేర్పడును. విధానమంతయునొక్కటే. ఆయాలోకానుసారమనుభవ భూతదేహములు మొదటి దేహము నశించగానే రెండవదేహ ముత్పత్తిక్రమముగా నేర్పడవలెను.

—♦ యమపురి వివరము. ♦—

ఈపురము సురాసురులకును ఛేద్యముగానిది. దీనిప్రాకారములలోహమయములు. యమపుర మేడంతస్థుల మేడలతోను, ఉద్యానవనములతోను, దేవగంధర్వుల సంగీతాదిధ్వనులతోను అప్సరస్త్రీల నాట్యములతోను మణిమయఖచిత దివ్యసింహాసనముతోను మహాజన సభతోను నిండియుండును.

యమపురి పూర్వద్వార మతిమనోహరమగు మణిరత్న ఖచితముగనుండును.

సర్వభోగములకుఁ గల్పవృక్షముండును విమానములు రాజహంసలుండును. అమృత సరోవరముండును. ఈద్వారమున మహాపుణ్యాత్ములును, బ్రహ్మర్షులును, నిర్మల రాజర్షులును, శివభక్తులును, దానధర్మాది కార్యములనొనరించిన ధర్మాత్ములును, గ్రీష్మకాలమునందును, శీతకాలమందును, వర్షాకాలమందును, క్షామములందు సౌకర్యములు గలుగఁజేసినవారలును గామాదిగుణవర్జితులును, గురుశుశ్రూషలు, భూదానములు, గృహదానములు, గోదానములు, విద్యాదానములును, యజ్ఞాదులను జేసిన మహాపుణ్యపురుషులు యమపురమును బ్రవేశింతురు. వీరలకు యముఁడు కేవలశాంతుఁడుగను ధర్మస్వరూపుఁడుగనుండి యెదుర్కొని ఆహ్వానించి ఉపచారములనొనర్చును.

యమపురోత్తరద్వారము అనేకరథములతో ఆవరించి నిండియుండును. నరయానములుగూడనుండును. సుగంధచందనాదుల సంధియుండును. హంస, చక్రవాకములతోనుండు సరస్సులును, శుకపికాది ధ్వనులును, అమృతసరస్సులుండును. వేదవిహితకర్మరతులు, సూర్యోపాసకులు, శ్రీద్యోపాసకులు, ధర్మయుద్ధమున మృతిజెందినవారలు, అనశనవ్రతముతో మృతులైనవారలు, కాశ్యాది తీర్థంబులందు మృతులు, యోగముతో దేహమును త్యాగమొనర్చినవారును, మహాదాతలు నీద్వార ప్రవేశమునందుందురు వీరలకుసహితము యముఁడు బహు శాంతస్వరూపముతో స్వాగతమిచ్చును. పైలోకములకు వెళ్ళువారలు నీద్వార మార్గమున వెళ్ళవలెను. అందులకే యానములు రథములు సిద్ధముగనుండును. ఇచ్చట ఘంటానాదము నిరంతరము మ్రోగుచుండును.

పశ్చిమద్వారము, రత్నఖచితము, అమృతానందరసయుక్తము, ఐరావత, మత్త, మాతంగ, ఉచ్చైశ్రవహయములున్నవి. ఆత్మజ్ఞానులు, విష్ణుభక్తులు, గాయత్ర్యుపాసకులు, స్వదారరతులు, జితేంద్రియులు, నిత్యాగ్నిహోత్రులు, వేదపాఠకులు, బ్రహ్మచారులు, వానప్రస్థాశ్రమవాసులు, తపస్వులు, సన్యాసులు, జ్ఞానవైరాగ్యాదిసంపన్నులు, బ్రహ్మవిదులు, ఋణత్రయవిముక్తులు, పంచమహాయజ్ఞములను జేసినవారలు, సకాలనిరంతర సంధ్యోపాసకులు, విమానారూఢులై, అమృతపానముచేసి అప్సరస్సేవితులై యీ పశ్చిమద్వారమున యమపురమును బ్రవేశింతురు. యముఁడు మహాశాంతస్వరూపుఁడై యెదుర్కొని స్వాగతమిచ్చును. వీరలు తనపురమునందుండువఱకు అతిథిసత్కారముల నొనర్చుచుండును. శ్రద్ధాభక్తి పరమాదరణతో ఉపచరించును. వీరలు సూర్యలోకమును భేదించుకొని విష్ణు

పథమగు ధ్రువమునుజేరి ముందులోకాదులకు వెళ్ళుదురు.

యమపురి దక్షిణద్వారము మహాఘోరరూపమున (జూపుల కగుపించుచుండును దీనిఁజూడగనే జీవులు మహాభయకంపితులగుదురు. ఇది మహానీలవర్ణముతోఁ బ్రకాశించుచుండును. జీవుని నీద్వారముచెంతఁ జేర్చగానే చారులు వీనివిషయము యమధర్మరాజునకుఁ దెలుపుదురు. ధర్మధ్వజులు ద్వారపాలకులు. ఈ ద్వారపాలకులద్వారా జీవునిఁ జిత్రగుప్తులవద్దకుఁ బంపుదురు. చిత్రగుప్తులు వీనిఁ జూడగనే పాపుఁడనిగ్రహించి వీనిపాపకృత్యములను దెలుసుకొని త్రికరణములతోఁ జేసిన పాపములన్నిటిని యమునికెఱింగింతురు. వానిపాపములనుబట్టి నరకలోకములకు (దోయింతురు. మానవులుగాని దేవతలుగాని యీత్రివర్గములో నెవరుకాని త్రికరణములతోఁ జేసినవియును. రహస్యకృతములునగు పాపములనుసహితము నచ్చటినుండియే గ్రహించుచుందురు. దీనికిమన టెలిఫోనులే నిదర్శనము. వారలకు ఈశ్వరబలముతో సర్వశక్తులునుండును. మనది ప్రకృతిబలము వారలదాధ్యాత్మికబలము. పాపజీవులకు యముఁడు మహాఘోరవికృతాకారముతోను నీలవర్ణుఁడుగను మహిషవాహనుఁడుగను, బ్రళయాగ్ని నేత్రస్వరూపుఁడును, దండధరుఁడునై ముప్పదిరెండుభుజములు కలిగి, మూడుయోజనములు పొడవుగను దీర్ఘనాసికుఁడుగను నగపడును.

తర్వాత వెనుకజెప్పిన అగ్నిహోత్ర వృక్షమునకు జీవుని వ్రేలాడగట్టి కొట్టుదురు. యమపురి సింహాసనముందిరమునందు (జిత్రగుప్త లోకపార్శ్వమునందును, ఉగ్రతపంబుజేసినవారలును, సువ్రతులును, సత్యవ్రతులును, సన్యాసులును, సిద్ధులును, మహాపుణ్యకర్మరతులును, మరొకపార్శ్వమునందును ఇంకొకపార్శ్వమున (బాశదండధరులగు యమభటులునుందురు. మరొకపార్శ్వమునందు అగ్నిష్వాత్తాది పితృగణములు, సోమపాయులు, అర్యమాదిపితరులు, మునులగు అత్రి, వశిష్ఠుఁడు పులహుఁడు, దక్షుఁడు, క్రతువు; అంగీరసుఁడు, జమదగ్ని, భృగువు, పులస్త్యుఁడు, నారదుఁడు మొదలగువారలుందురు. ఇంకను ననేకులుందురు. వీరలందరు ధర్మములనుజెప్పుచు ధర్మనిర్ణయమును జేయుచుందురు. మరొకపార్శ్వమునందు మనువు, దిలీపుఁడు, మాంధాత, సగరుఁడు, భగీరథుఁడు. అంబరీషుఁడు, ముచికుందుఁడు, నిమి, పృథువు, యయాతి, నహుషుఁడు, పురూరవుఁడు, దుష్యంతుఁడు శిబి, నలుఁడు భరతుఁడు, శంతనుఁడు, పాండురాజు, కార్తవీర్యార్జునుఁడు, సూర్యచంద్రవంశరాజశ్రేష్ఠులు, అశ్వమేధములనుజేసిన రాజన్యులు. ఆర్యముఁడు మొదలగువారలందరును

నీసభనలంకరించి సేవించుచుందురు. ఈసభయందు కేవలధర్మపరులు, పక్షపాతములులేనివారలు, సత్యవాదులు, పుణ్యపురుషులు, యమునినుపాసించుచుందురు. ఈసభవారలు దక్షిణద్వార దిశలందుండు పాపులనుగాని దక్షిణాయనమార్గముగ వచ్చువారలనుగాని చూడరు. వీరలకు పాపులదర్శనమేలేదు.

చిత్రగుప్తుని గృహమునకు దూర్పుదిశ జ్వరాదిగృహములు, దక్షిణమున శూలాదిరోగ గృహములు పశ్చిమమున యమపాశాజీర్ణరోగ గృహములు, ఉత్తరమున రాజయక్ష్మరోగ గృహములు, ఆగ్నేయమున మూర్ఛాదుల గృహములు, నైరృతి అతిసారాదులరోగ గృహములు, వాయుదిశ శీతాదులరోగ గృహంబులు, ఈశాన్యమున శిరోరోగగృహములు వెయ్యియోజనముల విశాలముతో జౌకముగ నుండును.

ఈచిత్రగుప్త పురమునకు నిరువదియోజనములపైన యమధర్మరాజమందిరము మహామణుల కాంతితో బ్రకాశించుచుండును. ఈపురము రెండువందల యోజనములపొడవును, రెండువందలయోజనముల వెడల్పును, బదియోజనముల యెత్తునుండును. వెయ్యిస్తంభములతోను సమస్తాభరణములతోను, మహాసూర్య ప్రకాశముగను, సమశీతోష్ణంబుగను, ఆహ్లాదకరంబుగను, బాల్యాద్యవస్థలులేకను, ఇష్టాభీష్టసిద్ధిగను, శీతోష్ణోదక కుండములతోను, మహాపుణ్యశ్రవణంబుగను, షడ్రసోపేత పదార్థములు మొదలగువానితో సర్వానుకూలంబై యుండులాగున విశ్వకర్మచే సాటిలేనిపురముగ దైవముచేనిర్మింపబడినది.

యముడు పితృగణములలో నొకగణమునకు జేరినవాడు. నరకములు దీని క్రిందుగ బాతాళమున నున్నవి. నరకలోకములకు రాకపోకల సంబంధములున్నవి. నరకలోకమనగా అంధకారలోకములు, అధోలోకములు. పాపములధికములై పుణ్యమల్పమైనచో పుణ్యానుభవానంతరమే పాపానుభవము. పాపముస్వల్పమై పుణ్యమతిశయించినచో మొదటనే పాపానుభవమగును పితృలోకము మనకుపైనున్నది. అందుచేతమనముచేయు పండ్రెండురోజులకర్మలు ప్రేతమునకు పండ్రెండుమాస సంఖ్యలకు సరిపోవును. ప్రారంభ కర్మలలో నీలాగునజేయుచు, మరల క్రమముగ శ్రద్ధాభక్తులుకల ఆస్తికులు, మాతాపితృభక్తి పరాయణులు క్రమముగ పండ్రెండుమాసములందు మాసికశ్రాద్ధాదులను ఊనత్రయాదులను జేయుదురు. కొందఱుచేయుటకు దేశకాలభేదములతోను ఇతరవైపరీత్యములతోను అసందర్భములతో జరుగునోలేదోయని ముందుగా అపకర్షించి పండ్రెండురోజులలో

నే యాబ్దశ్రాద్ధములఁ జేయుదురు. మరలఁ జేయక పోయినను దీనితోనే సరిపడును. లేక మరల ఉపరిగాఁ జేసిన అధికఫలమే యగునుగాని వృధా కానేరదు. పదిరోజుల కర్మలు ప్రేతపు స్థూలదేహసంబంధ దహనాదులనిమిత్తము శాంత్యర్థముగను, దేహదహనతాపోపశాంత్యర్థముగను క్షుత్పిపాస నివృత్తికిని నీసంకల్పాదులతోనే కర్మలు జేయుదురు. ప్రేతత్వ విముక్తికర్మలుగూడ నిందులోనే మిశ్రితములై యున్నవి. ప్రారంభమునుండి పదిరోజులకర్మలవరకు మృతిచెందినవారలిచ్చటనే వాసనారూపముతోనుండుటచేతనే, నీక్రియాకర్మలుచేయవలెను. సంవత్సరాంతముతో విమోకము సాపిండ్యముతో వసురుద్రాదిత్యరూపము చెందెదురు. ముందుగానే అపకర్షించి చేయుటచేత మాసికాదులందు వసురుద్రాదిత్య రూపములను జెప్పుటకు వీలగును. ఆవల ప్రతిసంవత్సరమున నొకసారిచేయు కాలశ్రాద్ధము పితరులు దేవత్వమును బొందుటచేత నిత్యశ్రాద్ధములగును. ప్రతిరోజును భుజించుచున్నవారలవలె నుందురు. దానాదుల ఫలములతో (జనిపోయినవారలకు మార్గమధ్యమునఁగలబాధలు నివారితములై అనుకూలములగును. పరోపకారములు, దానధర్మములు. క్రియాకర్మలెప్పటికిని నిష్ప్రయోజనములుగాక ఫలమునే తప్పక ఏలోకములందైనను నీయగలవు. ఎప్పటికివ్యర్థాగానేరవు. ఈపితృకార్యక్రియా కర్మలు ప్రతిమతములవారును ప్రతిదేశములవారలును వారలకుఁ దోచినంతచేయుచునేయున్నారుగాని బొత్తిగా విడచినవారలెవరును లేరుకాన సంశయమే లేదు. ఈసంవత్సరాశౌచమునుగూడ విదేశీయులుసహిత మాచరించుచునేయున్నారు. స్వర్గాది పుణ్యలోకములున్నవని సర్వులు వచించుచునేయున్నారు.

—•—

పితరుల చరిత్ర విశేషము.

మనపుట్టుకకు మూలకారణము పితరులు. పితరులు స్వర్గలోకములోను, ధ్రువాదూర్ధ్వలోకములోను నీలోకములోను మూడువిధములుగనున్నారు, ధ్రువాదూర్ధ్వలోకమగు, బ్రహ్మలోకములోని వారలు నిత్యశాశ్వత పితరులు; పునరావృత్తిరహితులు; ఊర్ధ్వరేతస్కులు, బ్రహ్మతో సాయుజ్యమును జెందువారలు. స్వర్గలోకములోనివారలు దేవాంశ సంభూతులు. దేవతలతో సమానులై యజ్ఞాదులందు హవిర్భాగములనొందువారలు. మననిత్యకర్మాదులలోను జయాదిహోమా

మాదులందును వీరికి ఆజ్యభాగములున్నవి. వీరలలోఁగొందఱు మనవంశపితరులు. వీరలు చంద్రలోకము నాశ్రయించినవారలై శ్రాద్ధాదులచే సంతృప్తులగుచుందురు. మరల వీరలు పుణ్యక్షీణముతో మనలోకములో జననమొందుదురు. దేవలోక పితరులు కొంతకాలమునకు మన్వంతరముతో ధ్రువాదూర్ధ్వలోకాదులను బొందుదురు. చంద్రలోకములోని మనవంశపితరులు పుణ్యాతిశయనిష్కామ కర్మలతోను జ్ఞానముతోను దేవత్వ ఋషిత్వముల నొందుచు ఊర్ధ్వలోకములగు బ్రహ్మలోకాదులను సహితము పొందుదురు. పై త్రివిధ పితరులయనుగ్రహము మనజన్మాదులకు ముఖ్యకారణము. ఉత్పత్తి పైనుండియే క్రమముగా మనవరకువచ్చినది. అందుచేత వారికిమనకు సర్వసంబంధములున్నవి.

మనకీలోక జన్మాదులు లభింపఁ బంచాగ్నిహోత్రవిద్యననుసరించిన విధానముతో మన తండ్రిదేహము మనఉత్పత్తికిఁగారణము. ఈవిద్యావివరము ఈప్రథమ భాగములో వివరించఁబడినది. సృష్టిలోఁ బ్రతివిషయమునకు నొక మూలకారణముండితీరును. లేకున్నఁ బరంపరాప్రాప్తిగా రానేరదు. లోకాదులుసహితమిట్లునే ఊర్ధ్వలోకాదులనుండియేపుట్టును, ఆలోచించినచోఁ దుదకు పరాపరము రెండునైక్యమునొందియే సర్వమూలమైయున్నది. ఇది తెలియకను దెలుసుకొన నిచ్ఛలేకను నీలాగుననే భిన్నపరంపరలతో లోకాదులలోఁ బుట్టి గిట్టుచుందురు. ఇవే బంధములు వాసనలు.

శింశుమారముతోఁబితరుల సంబంధ విషయాదు లనేకములున్నవి. శింశుమారములోఁ బితృయానమార్గములుగూడ నున్నవి. శింశుమారములోఁగల చంద్రసూర్యాదులతోను బితరులకనేక సంబంధములున్నవి. మనఋషులు మనగోత్రాదులకు సంబంధులై నిరంతరముమనకు క్షేమాభివృద్ధులు గలుగులాగున ఆశీర్వదించుచుందురు. ఇంకను బ్రహ్మాండాధారమూర్తియగు శ్రీఆదిశేషుని సహితము నిరంతరము స్తుతించుచుందురు. తమసంతతివారలు నీబ్రహ్మాండములో నున్నారనియు వారలను జక్కఁగాఁగాపాడుభారము నీది. నీవు సంకర్షణుడవు; కాలాగ్నిరుద్రుండవు. నీయనుగ్రహముండవలెనని సర్వదా అనంతరూపుఁడగు ఆదిశేషునిఁగూర్చి స్తుతించుచుందురు. పురాణములలో ఆదిశేషాంశ ప్రసిద్ధప్రమాణములున్నవి. మనపితరులకును సర్వలోకసంచారాది సర్వశక్తులును దేవతలతో సమానముగనున్నవి. ఇతరదేవతలవలెఁ గామాదులతోఁ బరస్పర యుద్ధములతో లోకాదులను జయింపవలెనని యుద్దేశముగలవారలుగారు వారు.

భూతాదిబ్రహ్మాండ భువనకోశ విన్యాసము - శింశుమారము.

—♦ భవిష్యత్పురాణ - పుటము 665. ♦—

పితరులు సప్తవిధరూప గణములుగనున్నారు. వీరలు, సోమ, పితృ, యమాంగీరసాగ్న్యగ్ని ష్వాత్త-వ్యవాహనులు. మరల నీయేడుగణములలో నొక్కొక్క-గణ మేకువిధములుగనున్నది. వీరలు మొత్తము నలుబదితొమ్మిది సంఖ్యలుగ నున్నారు. ఈపితరులగ్నులతో యజ్ఞయాగాది కర్మలతో సాగ్నులుగను అనగ్నులుగను యజ్వలుగనున్నారు. శ్రీవిష్ణుపురాణ ప్రథమాంశము దశమో ధ్యాయములో ౧౬, ౧౭, ౧౮ శ్లోకములందు జూడవచ్చును. శ్రుతిప్రమాణము "యేవాఅయజ్వానోగృహమేదినస్తే పితరోగ్నిష్వాత్తాః। యేవైయజ్వానస్తే పితరో బర్హిషదఇతి" ఈయజ్ఞము సప్తపాకయజ్ఞములు, సప్తహవిర్యజ్ఞములు, సప్తసోమ యజ్ఞ విశేషాదులుగనున్నవి.

సప్తపితృగణములలో ధ్రువాదూర్ధ్వములో బ్రహ్మలోకాదులందు సోమ గణము, పితృగణము, యమగణములనువారలు ముప్వురున్నారు. వీరలీబ్రహ్మలో కాదులలో వాయురూప భూతదేహాదులతో నిరంతరధ్యానయోగాదులతో తృప్తి పాసాదులు లేనివారలలై పునరావృత్తిలేని ఊర్ధ్వరేతస్కులైయున్నారు. ఈకల్ప ములో బ్రహ్మతో ముక్తులగుదురు.

మిగతనాలుగుగణములు, అంగీరసగణము, అగ్నిగణము, అగ్నిష్వాత్తగణము, కవ్యవాహన గణములనువారలు ఈ త్రివర్గమగు కర్మలోకాదుల సంబంధములుగల వారలై స్వర్గముననుందురు. వీరలీ మన్వంతరముతో ఉపరిబ్రహ్మలోకాదులను బొందుదురు కొందరు తైత్తిరీయ భృగ్వానందవల్లిలోఁ జెప్పిన చిరలోకపితరులను గుఱించిన ఆనందమును బొందునట్లు వివరింపఁబడెను.

పితరులు మూర్తామూర్తులుగఁగూడ నున్నారు. దీనివివరము శ్రాద్ధమంత్ర మునఁగూడనున్నది. మూర్తులందరును దృశ్యరూపములో స్వర్గమును జంద్రలోకము నాశ్రయించి తేజస్స్వరూపములతో నుందురు. ఈనాలుగు గణములవారలు నాలుగువర్ణములతోను రూపములతోను నుందురు.

పితరులకు వసురుద్రాదిత్యరూపములున్నవి. వసులోకసంబంధపితరులు వసు రూపులుగను, రుద్రలోకసంబంధ పితరులు రుద్రరూపులుగను, ఆదిత్యలోకసంబం ధము పితరులాదిత్యరూపులుగను ధ్రువాదూర్ధ్వలోకముల నుందురు. పరిపక్వదశతో నీరూపాదులను బొందునవకాశములు వర్గసంబంధముండుటచేత ఏనాటికైనను తపో బలముతో అచ్చటనుండి తమపరిలోకాదులను బొందవచ్చును.

ఇంకను మనలోకములో స్వర్గపాథేయ శ్రాద్ధమునొకదానిని ఆచరింతురు. ఈ శ్రాద్ధాది దేవత పితురుఁడు. ముందు తమజ్ఞాతులలో నెవరికిఁగాని త్రివర్గరూపాదులలో సంబంధముండని యతఁడు అతని నుద్దేశించి చేయుకార్యజ్ఞ మీస్వర్గపాథేయము.

—o—

పితృశ్రాద్ధములు యజ్ఞతుల్యములు.

సర్వదేవతలకు హవిర్భాగముల నిచ్చుకర్మయే యజ్ఞము. వేదమంత్రములతో సామముతో వషట్కారములతో ఆహ్వానించి నియమానుసారముగ హవిర్భాగములను సర్వదేవతా స్వరూపమగు అగ్నియందు వ్రేల్చుట యందలి ముఖ్యకర్మాంగము. ఈయజ్ఞములైదువిధములు. అందుఁబితృయజ్ఞమొకటి. దీనిని ప్రథమభాగములోఁ జాలావివరించియున్నాను. "దేవయజ్ఞః పితృయజ్ఞో భూతయజ్ఞస్తథైవచ। మనుష్యబ్రహ్మయజ్ఞాచ పంచయజ్ఞాః ప్రచక్షతే।" స్మృతిముక్తాఫలము వివరము "యత్పితృభ్యః స్వధాకరోత్యృత్యస్తత్పితృ యజ్ఞస్సంతిష్ఠతే" పితృయజ్ఞస్తుతర్పణమ్। పితృశ్రాద్ధాదులందు మన సంబంధ పితృలకేకాక అసంస్కారులై నరకలోకములోఁ జాలకాలమునుండి పరితపించుచున్నవారలనుగూడ తృప్తిపరచు విధానాది క్రియలున్నవి. మనకర్తవ్యములోఁ బిండతర్పణాదుల నొసగఁబడని యితరపితరులనేకులున్నారు. వారలకు సంతతివారలుండవచ్చును లేకపోవచ్చును. దీనిని మనము నిశ్చయించలేము. సంవత్సరమున కొకసారి మహాలయశ్రాద్ధమున సర్వపితురులకు సంబంధములు గలుగఁజేసి వారందరిని దృప్తిపరచులాగున నేర్పరచిరి. దేవమానముతో మనసంవత్సరకాలమువారల కొక్కదినమగును కాబట్టి మన సంవత్సర శ్రాద్ధములవారలకు నిత్యశ్రాద్ధములగును. ఇంకను గయాది మహాశ్రాద్ధములతో మనజ్ఞాపకము గలిగిన వారలెవ్వరినైనను మృతిచెంది ప్రేతవిముక్తి లేక కర్మలు లేకయున్నవారలకు సహిత ముద్దేశించి పిండదానము చేసినచో వారలకు ప్రేతత్వవిముక్తి తత్క్షణమేయగునని వేదప్రమాణములున్నవి. ఇదెంతసూక్ష్మమైనను ప్రేతత్వ మనుభవించువారలకు మనమెంత ఉపకారులమైతిమో వర్ణనాతీతము. "అనాథ ప్రేతసంస్కారాత్ కోటియజ్ఞఫలం లభేత్" అని యున్నది. ఈసంస్కారమన్నివిధముల నాచరింపఁదగును. శ్రాద్ధము నెంతశ్రద్ధతోఁజేసిన నంతఫలవంతమగును.

ఈపితృకార్యములు సర్వదేశములవారికిని సర్వమతములవారికి నున్నవి. శ్రాద్ధము పితృగణములందరిని మనమారాధించు విధానమగుటచేత యజ్ఞమనఁదగను. యజ్ఞమనగా సమష్టిరూపము. వీనిహాచరించుటవలన దేవతలకును, పితురులకును, ఋషులకును, భూతములకును, మనుష్యులకును మనమెంత మహోపకారులుగ నున్నామో తెలియవలెను. ఇట్టిమనము నాస్తికులమైనచో మనజన్మమెంత నిరర్థకమగునో యెంతఋణములపాలగునో తెలియదు. ఋణములనుదీర్చినఁగాని బంధవిముక్తులము జ్ఞానులము గానేరము. వేదముల విమర్శించిన మనకన్నివిషయములు తేటతెల్లమగును. దానమన విధ్యుక్తముల నాచరించి సుకృతి గననగు. కాన వేదము మనల నుద్ధరించు ననవచ్చును.

గంధముతీయునపుడు క్రిందపడు గంధపుబిందువులు నరకలోకములోనున్న మనసంతతివారలను గొందరినిఁ దృప్తిపరచుచున్నవి. పిండప్రదానసమయములో క్రిందపడు జలబిందువులతో నరకలోకవాసులగు మనసంతతివారలు కొందరు తృప్తులగుచున్నారు. కర్మానంతరము సమార్జనముతోఁ గ్రిందఁబడిన జలబిందువులతో నరకలోకవాసులగు మనసంతతివారలు కొందరు తృప్తులగుచున్నారు.

బ్రాహ్మణశుద్ధాచమనీయముతోను, పాదప్రక్షాళన జలబిందువులతోను, నిమంత్రిత బ్రాహ్మణ జలాన్నవిక్షేపముతోను గొందరు తృప్తులగుచున్నారు. వికిరాన్నప్రదానకర్మలతోను, వికిరపిండ ప్రదానముతోను, మనవంశములో అసంస్కారులు, కులత్యాగులును, యజ్ఞభాగములులేని దేవతలు అగ్నిదగ్ధులు అనగ్నిదగ్ధులునై గతించినవారలు సంతృప్తులగుచున్నారు. ఈ క్రియామంత్రములందే అర్థవిమర్శనలున్నవి. ఇట్టిసంపూర్ణశ్రాద్ధమహిమను దెలియకను దెలిసికొనలేకను సంపూర్ణశ్రాద్ధములను విడనాడి తుదకు సంకల్పశ్రాద్ధములను బ్రహ్మార్పణములను మాత్రము కాలమహిమతోఁ జేయుదురు. ఇంకను దర్పణానంతరము యజ్ఞోపవీత సూత్రనిష్పీడనోదకముతోను, ఆవలఁగొన్ని తర్పణాదులతోను బంధువులకును, బంధువర్గముగానివారలకును, సర్వులకును దృప్తికలుగును. ఇదియుఁగాక స్నానాదులందు వస్త్రనిష్పీడనోదకముచేతను, ఉత్తరాపోశనమందు హస్తగతశేషోదకము విడుచుటచేతను గొందరు తృప్తిపడుచుందురు. అందుచేతనే సంధ్యావందనాదిసర్వకర్మల నాచరించుట యెల్లరకు మరవరానిది. తప్పక శ్రద్ధాభక్తులతో శ్రాద్ధముల నాచరించుట చాలముఖ్యము. కలికాలమున సర్వధర్మములకు గ్లానిగలిగినది. మనమున్నంతలో విడువక యాచరించితీరవలెను. కాలమునకు మార్పురాఁగలదు.

కాలము శాశ్వతముగాదు.

శ్రాద్ధమున బ్రాహ్మణులకు నిష్టాపూర్తి భోజనముతో బ్రదక్షిణనమస్కారముతో అర్ఘ్యపాద్యాచమనాదులతో పాదప్రక్షాళనముతో, అర్చనాదులతో, వస్త్రములతో, నూతనపదార్థములతో, బహువిధపాక పరిపక్వపదార్థములతో, సంపూర్ణతృప్తి కాములుగఁ జేయుచున్నాము. యజ్ఞదక్షిణసహిత తాంబూలాదులతోను ఔపచారికములతోను వాహనాదుల సౌకర్యములఁగావించి సంపూర్ణతృప్తి పరచి అనుగ్రహపాత్రులగుచున్నాము. తుదకు మనతలిదండ్రులు, గురువులు, పండితులు, అభ్యాగతాతిథులు సహితము మనయింటికివచ్చినచో నిట్టిశ్రద్ధతో బూజించవలెను. తలిదండ్రులు తీర్థయాత్రలుచేసి తీర్థమును దెచ్చినను వారలను మన యింటికి రాగానే యీవిధముగా అర్చింతుము. ఇవన్నియు క్రమముగా నిత్యకృత్యములుగాఁ జేయవలసినవి.

తుదకు తగినయోగ్యులు, మహనీయులు, లభించినరోజునఁ బ్రత్యేకించి శ్రాద్ధమును దప్పక చేసిన నధికఫలమున్నదని ప్రమాణములున్నవి. ఇట్టివారలు లభించుట అరుదు. లభించినరోజు మహాపర్వముగా భావించి చేయుట ఉత్తమధర్మమనిరి. శ్రాద్ధకాలమందు కర్త చాలానియమాదులతో నిగ్రహశక్తి యుక్తుఁడై యుండవలెను. భోక్తలుగూడ పూర్వమందును భోజనానంతరమందును నియమాదులతో నుండవలెను. ఉభయులు భోజనానంతరము మరిదేనిని ఆశించి భుజించరాదు. నీరుమాత్రము విధిలేక తీసుకొనవచ్చును. మరునటిరోజు "పరేహణి" స్నానముతో విముక్తియగును. బ్రాహ్మణులు నిమంత్రితస్నానముతో, మరుదినము ఉదయముననే స్నానముచేసి, గాయత్రీమంత్రముతో నెనిమిది మారులు అభిమంత్రిత హస్తోదకపానమును ముమ్మారు ప్రాశనము చేసినగాని పరిశుద్ధులుకారు. అవలఁ బ్రత్యేకించి శతగాయత్రీ మంత్రజపమును దప్పక చేయవలెను. సంధ్యావందనమును సంక్షేపముగా కర్తచే నీయఁబడిన దర్భాంకురములను భద్రపరచుకొని చేయువలెను. మన పితృశ్రాద్ధములేకాక అనేక విధములగు శ్రాద్ధములున్నవి. మన్వాదులందును, యుగాదులందును, సంక్రమణములందును, పర్వములందును, అష్టకాదుల నిత్యశ్రాద్ధములు ననేకవిధములుగఁ జేయవలసినవి యున్నవి. నక్షత్రశ్రాద్ధములును, మఘానక్షత్రయుత శ్రాద్ధమును గయాశ్రాద్ధము కన్యారాశిలో సూర్యుడుండు మహాలయశ్రాద్ధము, భాద్రపద బహుళపక్షమున క్రమముగ అన్నితిథులను నక్షత్రములననుసరించి శ్రాద్ధములను

ధనుర్మాస శ్రాద్ధములును, అత్యుత్తమములు. యోగిగాని జ్ఞానిగాని నిమంత్రణకు లభింపఁజేసిన శ్రాద్ధము మహిమ వర్ణనాతీతము.

వృద్ధిశ్రాద్ధములు గొన్నియున్నవి. సర్వశుభకార్యములందు నివి ముఖ్యముగఁ జేయవలెను. ఇవి ఉభయవర్గములకుఁ (సపత్నీకముగా) జేయవలెను. తిర్యగ్యోనియందు జన్మించినవారలు, వృక్షరూపమునొందినవారలు స్నానకాలమందు వస్త్రమును సమచెరుగులతో నాలుగుమడతలతో ముందుగా మలినముపోవులాగున ఉదకము వేసి పిండినవెనుక మరల జలమును వేసి ఉపరివస్త్రముతోఁ బిండినఉదకముతోఁ దృప్తులగుదురు, "ఏకవాసనోననిమజ్జేత్" అను గౌతమసూత్రప్రకార మొంటి వస్త్రముతో స్నానముచేయరాదు. అట్లుచేసి కట్టుకొన్నవస్త్రమును బిండిన బైవారికి రేతః పానమగును అందుచే ఉపరివస్త్రోదకము నీయవలెను.

సంతానార్థముగ మధ్యమపిండమును మంత్రపూర్వకముగా భార్యకు నీయవచ్చునని శాస్త్రము బోధించును. కొన్ని దేశములందీయాచారమున్నది. పూర్వము ఛాయయను భూపత్ని మధ్యమపిండమును దినినందుచేత నరకాసురుఁడుపుట్టెను.

సింధునదికుత్తరమున, నర్మదానదికి దక్షిణభాగములోఁగల కరతోయనదివద్ద తీర్థశ్రాద్ధము నిష్ఫలమగును.

నిత్యశ్రాద్ధములదైవంబులు, నైమిత్తికముల సద్దైవతములు. కామ్యశ్రాద్ధములు ప్రతిసంవత్సరమునందును శ్రాద్ధకర్తయొక్క కోరిక వేదావిరుద్ధమైనయెడల దప్పక చేయవచ్చును.

శ్రాద్ధములో "ఊర్జంవహంతీ రమృతంఘృతం పయఃకీలాలమ్"అను మంత్ర క్రియాకర్మలున్నవి

ఊర్ధ్వచంద్రుణికుమార్తె. ఈమెనుమనపితరులు మోహించుటచేత శాపదగ్ధులై భూమిలోజన్మించిరి. విశ్వేదేవతలు మోహించక ధన్యులై స్వర్గమున నిలిచిరి. అనిపౌరాణిక చరిత్రకలదు. ఈమెతండ్రి కోపముతో హిమాలయపర్వతమునందుఁ "గోక"యనునదిగాఁ బుట్టెను. కొంతకాలమునకు దైవికముగఁ బితరులీనదిలో స్నానముచేయుసమయములో శ్రీయజ్ఞస్వరూప వరాహమూర్తి చిమ్మివేయగాఁ బితరులు, ఆనదియును శాపవిముక్తులైరి. వరాహరోమములే దర్భలు. స్వేదోదక బిందువులే తిలలయ్యెను. అందుచేత నివిముఖ్యములు. మరల శ్రాద్ధాదులందు విశ్వేదేవతలరప్పించి మొదటఁపూజించుటచేత బితరులుధన్యులైరి. అందుచేత శ్రాద్ధాదులందు విశ్వేదేవతలు ముఖ్యులైరి. ఊర్జంవహంతీ అనుమంత్రములో,

వేయుచేరు "కోకనదీ" తీర్థమనెడి భావముతోఁ బిండప్రదానము చేయుటచేతఁ బితరులకుఁ దృప్తికరములగును. ఈఅర్థమునే "తిలోసిసోమదేవత్యాః"అను మంత్రము కూడచెప్పుచున్నది, దీనరాక్షసులు రాకుండ నివారణయగును. పిండములకు నిది యొక యావరణమగును. కీలాలం=నీళ్లకును, అగ్నిజ్వాల నడ్డగించుటకును అర్థముగనున్నది. బంధనమనిగూడ అర్థమున్నది. ఊర్జయనగా=ఉత్సాహమని అర్థము. ఛాయయను భూపత్నిచేతను సోముఁడధిదేవత యగుటచేతను స్వధాయను సామముగలిగెను.

అగ్ని=పితృనివాస స్థానము. సప్తపితృగణములలో అగ్నియొక పితృగణము. వాయువు, సూర్యుఁడును బితరులకు నివాసస్థానములు. దక్షపుత్రికలు, ఊర్జ, కీలాల, మధు స్వధాయనువారలు. కోకమును నది జలముగను, అగ్నిసంబంధముగ నుండుటచేతఁ బితరులప్రీతికై చేయుదురు. మధుపీనదీజలమే శ్రాద్ధములకు, మధువు, తిలలు, దర్భలు, రజతము, గయాగదాధరుడు, మధ్యమ, స్వధాకారము, పిండము, ముఖ్యములు.

మహాలయమందును, గయాశ్రాద్ధమందును ధర్మపిండము లనేకములువేయ తగినవియున్నవి. ఇది సర్వులకు మహోపకార క్రియాకర్మ.

ఈకారణములతో శ్రాద్ధము యజ్ఞవరాహ రూపముదాల్చినదై యజ్ఞమాయెను. దేవతాగణసమూహముతో దేవయజ్ఞము పితృగణసమూహముతోఁ బితృయజ్ఞమగును.

(౧) అష్టకాదులు, మన్వంతరములు. అన్వష్టకములు మాతృపూర్వకములు. (౨) గ్రహణ, వ్యతీపాతామావాస్యా, జన్మనక్షత్ర గ్రహశాంతులందు శ్రాద్ధములు పితృపూర్వకములు. (3) అయన, విషువద్వయబిందు, సంక్రాంతులు మంత్రవిధిగను బిండరహితముగ ఁజేయవలెను.

శ్లో॥ ప్రత్యబ్దాబ్దనుమాసికే త్రిపురుషం తీర్థేగయాయాం సకృత్పక్షే తద్బహు
దైవతం ప్రతిదినం శ్రాద్ధం త్వమంత్రంతత॥ మద్దైవత్యము మాసునై మనుయుగ
క్రాంతేషు పాతేధృతో। వృద్ధ్యష్టగ్రహణే నవాత్మకమిదం అన్యేషు షడ్దైవతం॥

పిండసంబంధులు: పితృ, పితామహ, ప్రపితామహులు, దేవసంబంధులు, పితామహ, ప్రపితామహ, ప్రప్రపితామహులు మాతృపూర్వక శ్రాద్ధములలోఁ బంచముఁడును ఁబితృపూర్వక శ్రౌతశ్రాద్ధాదులలో సప్తముఁడనియూ సాపిండ్య నివృత్తినిఁగూర్చి చెప్పుటలో నిర్ణయసింధుగ్రంథమందు కమలాకరుఁడు, శ్లో॥ కవిా

పత్ర ప్రమాణేనత అని స్మృతివాక్యము నుదహరించి వ్యాఖ్యానించినాఁడు గ్రంథవిస్తర భీతిచే వ్రాయలేను. అచ్చటఁజూచుకోవలెను.

యజమానుఁడు మొదలుగా సప్తర్షులు పూర్వాపరపంక్తిలోఁ బిండభాక్కు లగుటచే నొకేపురుషరూపముగా లెక్కింపఁబడెదరని తెలియవలెను.

యజ్ఞయాగాదులలోను దేవతాపూజలందును సర్వకర్మలందును మధ్యలోఁ గ్రిందఁబడు జలబిందువులు, నాజ్యబిందువులు హవిస్సంబంధమైన మెతుకులు వృథాకాక యజ్ఞభాగములులేనివారలకుఁ దృప్తినిఁగలిగించును. ఆకారణంబుగఁ యజ్ఞశేషములన్నియూ వేదినతిక్రమించకుండ పృథివిపైఁబడిన వేవియుఁగాని యొంతమాత్రము వృథాఁకాఁజాలదు. ఏదోయొకవిధమగు జీవరాశి దానినిగ్రహించును. తుదకు బృథివికూడ నాసారమునులాగును. అందుచేతనే మనధర్మములలోఁ గ్రిందఁబడినవాటిని మరలగ్రహించరాదని ధర్మజ్ఞులైన మనపెద్దలుచెప్పుదురు. ఇప్పటి వైజ్ఞానికులు-ప్రకృతిప్రత్యక్ష దృష్టిలో నీలాగుననే గ్రహింతచఁగూడదని చెప్పుదురు. మనవారలు క్రిందఁబడిన వుచ్ఛిష్టములనికూడఁ జెప్పుదురు. ఈలాగున సర్వమును ప్రకృతిదృష్టితో విమర్శించి నన్నియును ఆధ్యాత్మికదృష్టితోను విమర్శించవగును. ప్రకృతిదృష్టితో దేహసంబంధములుగను ఆధ్యాత్మదృష్టితో ఆత్మసంబంధములుగ నగును. అభిమాన మనస్సుల నాశ్రయించి భేదములుగ నుండును.

—♦ శ్రాద్ధదినేదాతృ భోక్తృనియమః. ♦—

బృహస్పతిః- తాం నిశాం బ్రహ్మచారీస్యాచ్ఛ్రాద్ధకృచ్ఛ్రాద్ధికైస్సహ। అన్యథావర్తమానౌ తౌ స్యాతాం నిరయగామినౌ। మత్స్యః - పునర్భోజన మధ్వానం యానమాసనమైథునే। శ్రాద్ధకృచ్ఛ్రాద్ధభుక్చైవ సర్వమేతద్వివర్జయేత్। స్వాధ్యాయం కలహంచైవ దివాస్వాపంచ స్వేచ్ఛయా। యమః - పునర్భోజనమధ్వానం భారాధ్యయన సంగమాః। సంధ్యాం ప్రతిగ్రహం హోమం శ్రాద్ధభుక్త్వష్టవర్జయేత్। దంతధావన తాంబూల క్షౌరాభ్యంగన భోజనమ్। రత్యౌషధ పరాన్నాని శ్రాద్ధకర్తా విసర్జయేత్॥ సంధ్యాహోమయోః ప్రతిషేధస్స్వకృత ప్రాయశ్చిత్తస్య, కృతేప్రాయశ్చిత్తే కుర్యాత్॥ అతఏవ భవిష్యత్పురాణమ్ - దశకృత్వః పిబేచ్చాపో గాయత్ర్యా శ్రాద్ధభుగ్ద్విజః। తతస్సంధ్యాముపాసీత జపేచ్చజుహుయాదపి. ఇతి। జుహుయాదిత్యేతదన్యస్య హోతురలాభే ద్రష్టవ్యమ్ తల్లాభేతు తేనైవహావయేత్। యదాహ కాత్యాయనః - హుతే కేచ ప్రవాసేచవ్యాశక్తౌ శ్రాద్ధభోజనే। ఏవమాదినిమిత్తేషు హావయేద్వేతి యోజయేత్॥ ఇతి హావయేద్వేతి

యద్గోభిలాది భిరుక్తం తదేవమూది నిమిత్తేషు తూజయేదిత్యర్థః॥ పరేద్యురపి తత్పిత్రై బ్రాహ్మణా భోజయేద్ద్విజః। అనకేత్త్యస్తత స్యైవ శాపం దత్వావ్రజం తితే॥

శ్రాద్ధంబుచేయుట ముఖ్యకర్తవ్యములలోనొకటి. ఇందుభోక్తలు కర్తయుఁ గొన్ని నియమములఁ బాటించవలయును. కృచ్ఛ్రాదులతోను, బ్రహ్మచర్యముతోను శ్రాద్ధదినరాత్రము గడపవలయును. అట్లుగావింపనివాఁడు నిరయంబునందును. నాఁడుపునర్భోజనము, తోత్రనడచుట, మైథునము వర్జింపవలయును. మరియు నధ్యయనకలహ దివానిద్రల వర్జింపవలయును. పునర్భోజ శాధ్వగమన భారవహాధ్యయన సంగమ సంధ్యావందన ప్రతిగ్రహ హోమాంతాష్ట కర్మలవిడువవలయునని యముఁడువలికెను. శ్రాద్ధకర్త దంతధావన తాంబూలక్షౌ రాభ్యంగ భోజన రత్యౌషధ పరాన్నభోజనకర్మల నాచరింపరాదు. (భోజనమన శ్రాద్ధకర్మమునకు ముందునకల నేవిధమైన యాహారము గొనరాదనిభావము) కర్తకు నిషేధింపఁబడిన ఆభోజనము ఏకాదశ్యాది వ్రతాంగోపవాస విషయమని తెలియతగినవి. సంధ్యా హోమనియమములుగలవారలు ప్రాయశ్చిత్తంబుగ స్నానమాచరించి గాయత్రీ మంత్రంబుచే నభిమంత్రించిన జలములఁబదితడవలు పానముచేసి యాచరింపవచ్చును. నియమరహితులాచరించరాదు. ఆచరించిన నిష్ఫలంబగు మృతాశౌచ జాతాశౌచ ప్రవాసగతాశక్తులు హోమక్రియ కనర్హులు. శ్రాద్ధదినమునకు మరుసటిదినమున భోక్తల భోజనాదుల సంతృప్తుల నొనర్పవలయును.

—o—

అపరాహ్ణకాలమెట్లు పితరులకు ముఖ్యము.

మనకుఁగల పగటికాలము నయిదుభాగములుగఁ జేయఁగ నందు (౧) ప్రాతఃకాలము, (౨) సంగమకాలము, (3) మధ్యాహ్నకాలము, (౪) అపరాహ్ణకాలము, (౫) సాయంకాలము. మనకుఁగావలసిన తిథియందు, అపరాహ్ణకాలమెంతయధిక వ్యాప్తిగా నేదినముందుండునో ఆనాఁడు తిథినిర్ణయము చేయవలెను. రెండుదినములందు సమముగ వ్యాప్తిగానున్నచో మొదటిరోజు తిథినేగ్రహించి పితృకార్యాదులను జేయవలెను. ఏలననగా మొదటిరోజునందు మనకుఁగావలసిన తిథి దీర్ఘకాలవ్యాప్తితో మరుసటిరోజున అపరాహ్ణములో గొంతవఱకు వ్యాప్తిగా

నుండును.

పితృలోకము స్వర్గలోకములో (శింశుమారములో) దక్షిణదిశలో యమపురమునకుఁ బశ్చిమదిశ సమీపమున నున్నది. అన మానసోత్తర పర్వతమునకును లోకాలోకపర్వతమునకును మధ్యలో శింశుమారములో మృగవీథియందుఁ బితృలోకమున్నది. కాబట్టి మనకు అపరాహ్ణకాలమునకు సరిగా పితృలోకములో సూర్యసంచార మేర్పడి వారికి సంగమకాలముగా నేర్పడును. ఈకాలము మనకును బితృలోకమునకును కర్మసాక్షియగు సూర్యసంబంధము కలది. సూర్యోదయముతో నే కర్మలకు ముఖ్యావకాశము, రాత్రికాలము తమస్సుతోఁ బ్రళయకాలముగ నుండుటచేత గర్మలకు నిషిద్ధము. మనము పితరుల నుద్దేశించి చేయు దానధర్మాదులు శ్రాద్ధాది కార్యములు పగటికాలములో బితరులకుఁ జెందినచో వారికి, నివి భోగ్యములుగా నుండును. రాత్రికాలములో నెవరికిని బ్రయోజనములుగావు. మనము చేసినవి ఉపకారములుగాక ప్రళయములోఁ జేరినవగును. వృథాశ్రమ యగును. ప్రార్థనలు, హోమాదులందు ఆహుతులు, నైవేద్యములు, అర్చనాదులు, ధ్యానాదులు మనసంకల్పానుసారము మనస్సంబంధముతో మనస్సులో నాయామూర్తిని నిలిపి తదాకార చిత్తవృత్తితోఁ జేయ దేవతలు వేదమంత్రావాహనతో నాశ్రుతిమలందును, గార్యస్థలమందును అర్చించుమానవులందును ఆవహించియుందును. మనముగూడ ఆరాధన కాలాంతమువఱకును దదేకధ్యానభావముతో దత్స్వరూపముగను మనత్రికరణములు నుండునే కాని యితరభావముతో సహజముగ నుండదు. మనము మనస్సులో కోరికలను సంకల్పములతో ముందుగా నాలోచించనిదే యేకార్యము స్థూలములో సిద్ధించదు. ఈలాగుననే మనస్సంకల్ప భావనలతోఁ గార్యముల నీలోకములో మరల ప్రత్యక్షఫలముగాంచి అనుభవింతుము. కోరికలు నెరవేరును. అనుకొన్నవి ప్రత్యక్షానుభవములే భావనయు, మనస్సు సంకల్పములు లేనివారి విషయమును గుఱించి ఆలోచింపఁబనిలేదు. మనకర్మలన్నియును అగ్నిసాక్షిగను, సూర్యచంద్రాదులసాక్షిగను, అఖండజ్యోతిరూప దీపసాక్షిగను శ్రీగణపతి దేవతాసాక్షిగ వేదమంత్రోచ్చారణతోఁ బ్రతికార్యములను జేయుచున్నాము. శూన్యముగ శూన్యరూపముతో రిక్తహస్తములతో వస్తుహీనముగ జేయము. ఇవన్నియు మనకర్మలకు సాక్షిగానుండును. ఇందులకు మనకర్మలలోఁ గడపటివాక్యము మంత్రహీనము, క్రియాహీనము, భక్తిహీనము, పొరపాటున జరిగినచో సర్వము జనార్దనస్మరణచేఁ బరిపూర్ణమగు గాతయని. తెలియనిలోపాదులను గుఱించి నమ

సాకారరూపముతోఁ బ్రార్థించి ఈశ్వరార్పణము చేయుదుము. సర్వదేశమతముల వారందరును దమకార్యముల నీలాగుననే చేయుచున్నను మనల నుమాత్రము తృణీకరింతురు. మనయొక్క భిన్నభావము, అభిమానహీనత స్వధర్మత్యాగము మనల నిట్టిస్థితికిఁ దెచ్చినవి. ఇతరదేశీయులు తమస్వధర్మమును, మతమును త్యాగ మెవ్వరు నింతవరకుఁ జేసినది లేదు. తమ మతములో మనలను జేర్చుచుండుటసత్యము ప్రత్యక్షానుభవము. ఎవరేమిచేసినను పైవిధానము ననుసరించియే చేయవలెనుగాని, మరేవిధానముగాని మార్గముగాని లేదు. సర్వమతములీవిధానమార్గముననే నడువవలెను.

సూర్యుఁడు జగదాత్మగాఁ దనతేజస్సుతో సృష్టిస్థితిలయాదులతో జగత్ప్రభువుగను లోకభర్తగను నుండుటచేతను బరిపాలనతో సర్వులకును అందఁ జేయుభార మాయనయందున్నది. మనరాజ్యములో మన సర్వవ్యవహారాది కార్యములను ఎవరెవరికిఁ జెందవలసినవి మనము చిరునామా చక్కగా వ్రాసినచో టపాలాశాఖద్వారా యెట్లు వారలకుఁ జెంది ఫలానుభవములుగా నగుచున్నవో యటులనే మహాశక్తి సంపన్నుఁడగు త్రిమూర్తిస్వరూపుఁడగు సూర్యునిగురించి చేయుక్రియ లాతనిఁజెంది ఫలవంతములగును.

దీనినాలోచించి మనపితృశ్రాద్ధములను ద్వివిధకర్మలుగాఁ జేసిరి. ఏలనగా మనపితరులు, పితృలోకములో నుండవచ్చును, పుణ్యక్షీణముతో మర్త్యలోకమగు నీలోకములో మానవులుగను లేక యితర జీవరాసులుగను వారికర్మానుసారము జన్మించియుండవచ్చును. అందులకే శ్రాద్ధమును అగ్నౌకరణముతో యజ్ఞేశ్వరుని యందు ఆహుతులతో దేవలోకములందుండినచో అచ్చటికి చేరులాగునను, బ్రాహ్మణభోజనాదులతో నీలోకములో మానవాకృతితో సజాతీయ సంబంధులైన వారికిఁ జేరులాగునను, పిండప్రదానముల నితరజీవరాసులలో జన్మించినచోఁ జెందులాగున నియమించిరి.

అగ్నియందుఁ జేసిన ఆజ్యాద్యాహుతులు, కర్మలను దేజోరూపములై ఆదిత్యప్రకాశ సుషుమ్నాదులతో ఆదిత్యునిఁ జేరును. ఆదిత్యుఁడు జగత్ప్రభువుగాన ఆయాలోకముల వారలకుఁ గర్మరూపఫలము లందఁజేయును. ఈ ఫలములతో లోకానుసారసుఖము లనుభవింతురు. మనరాజ్యములో ప్రభువులకు విన్నవించి మనకార్యసాధనములను జేసుకొన్న విధానముగను డపాలు, రైల్లద్వారా పంపినవి మనవారలకెట్లు చేరగలవో అటులనే విధానము: సమన్వయము.

మనకు పూర్వదిశన సూర్యోదయమైనచో నన్ని దిక్కుల వారికిని పూర్వన సూర్యోదయముగా నేరదు. సూర్యగమనసంచారక్రమముతో నాయాదిశలలో ము లను సూర్యుఁడు బొడచుచుపుడే సూర్యోదయమగును. మనసూర్యోదయము దక్షిణదిశలోఁగల సంయమనీపుర వాసులకు రాత్రికాలమగును, మనకుమధ్యా హ్నము వారలకుదయకాలముగను, మనకపరాహ్ణము వారికి సంగమ మధ్యాహ్న ముగను గొంచెమించుమించుగా నగుచుండును. మన కపరాహ్ణము వారికి సంగమ మధ్యాహ్నమిశ్రిత ప్రసకాలమగును. సూర్యోదయము సర్వులకు నొకేవిధముగ మనలోకమునఁగాని మరేయితరలోకములవారికిఁగాని, యొకేకాలముగ నుండదు. సూర్యోదయాదినుండి మనకు మధ్యాహ్నమగుటకు బదునైదుఘడియల కాలము పట్టును. మరల పదునైదుఘడియల కాలము అస్తమయమగును ఉదయదిశనుండి దక్షిణదిశకుఁ బదునైదుఘడియలకాల దూరముననున్నది. దక్షిణదిశనుండి పశ్చి మము అస్తమయదిశనుఁ బదునైదు ఘడియలకాల దూరముననున్నది. దీనినే శింశుమారముతో సూర్యసంబంధముగా మనభూమికి దినమొక డిగ్రీప్రకారము సంవత్సరమునకు మూడువందల అఱువది అంశలుగా (డిగ్రీలుగ) విభజించిరి, ఇవే మనకు దినసంజ్ఞలుగను, మనసంవత్సరము స్వర్గలోకములవారి కొకదినముగ (అరు వదిఘడియలు) నేర్పడెను.

కాబట్టి పితృకార్యములు అపరాహ్ణములోఁజేయుట పితరులకు ముఖ్యకాల మగును. విపరీతములుగఁజేసిన అకాలకార్యములగును. ఈలోకములో ఒకరి కొకరు పరోపకారములు చేయుచున్నట్లుగ మనము పితరులసంతతిలోఁ జేరినవార లగుటచేతను, పితరులుండు లోకములో, గర్మల కవకాశమార్గము లేనందుచేతను, మనము వారిసంపాదనతో భోష్యవర్గములోఁజేరి కొంతకాలము వృద్ధియైనందుచేతను, వారల యనుగ్రహాశీర్వాదములను బొందుటకును శ్రాద్ధాదులను దర్పణాదులను జేయుట ధర్మము.

మనము సంకల్పరూపముతో నామగోత్రోచ్చారణతో మంత్రరూపముతోఁ జేయుట వారిచిరునామావలెనగుచు వారినే తప్పక పొందును. ఉదకరూపముతోఁ దర్పణాదులు చేయుటచేత నాశివకములు రథరూపములై వారిలోకమునఁజేర్చును. ఇందుకు మంత్రవిశేషమున్నది. “దేవస్యత్వాసవితుః ప్రసవే. అశ్వినోర్బాహు భ్యాం పూష్ణోహస్తాభ్యాం రాజాత్వావరుణో దేవిదక్షిణే హిరణ్యం” ఈ పృథివి లోని సర్వవస్తువులు మనకు పైలోకమునుండియే క్రమముగా వచ్చుటచేత మరల

వహ్నియును అంత్యమునఁ బైలోకమునే చేయును. సూర్యరశ్మియున్నిటిని ఆకర్షించుచుఁ బైలోకమునుజేర్చును. సూర్యునియందు సర్వశక్తులున్నవి, పితృలోకమునకును త్రిశంకుస్వర్గమునకు సంబంధముగలదు. పితృలోకదిశయుబట్టి యమధర్మరాజు పితృలోకాధిపతిగనున్నాఁడు. అందుచేతఁ బితరులకును యమధర్మరాజునకు సంబంధము కలదు. త్రిశంకుస్వర్గ మధోముఖముగ నున్నది. (అధోముఖసృష్టికి స్థానముగ నున్నది.) ఇదియే పితృలోకము పితృకర్మలు అపసవ్యములుగా నుండుటకుఁ గారణము. పితృకర్మలుగూడ నిత్యకర్మల యనంతరముచేయవలెను. పితృకర్మల నాచరించినవెనుక మరేకర్మలను జేయరాదు. చేసినచోఁ బితరులకు విరుద్ధముగాఁ జేసినట్లగును. వారలు తృప్తిఁజెందరు. పితృలోకము దక్షిణదిశతోను, అపరాహ్ణకాలముతోను ఇతరకర్మలు మధ్యాహ్నమునకే ముగించవలసినవిగా నుండుటచేతను కాలభేదముచేతను లోకభేదముచేతను వీరలనుగురించిజేయు కర్మలంత్యములుగా నేర్పడెను. అపరాహ్ణానంతరము సాయాహ్నమే మిగులును. పితృకార్యానలం దితర సంబంధములే యుండరాదు. పితరులకుమాత్రమే సంబంధించినవై యుండవలెను. ఇతరస్పర్శలు పితరులకు సరిపోవు.

—♦—

విషుసంజ్ఞ అమావాస్య విశేషము పితరులసంబంధము.

శ్లో॥ కృత్తికానాం యదాసూర్యః ప్రథమాంశ గతోభవేత్। విశాఖానాం తథాజ్ఞేయ శ్చతుర్థాంశే నిశాకరః॥ ౧౯౬ ॥ విశాఖాయాం యదాసూర్యశ్చరతేంఽశం తృతీయకంతదా చంద్రం విజానీయాత్ కృత్తికాశిరసి స్థితం॥ ౧౯౭ ॥ విషువంతం తదావిద్యాదేవమాహుర్మహర్షయః। సూర్యేణవిషుదం విద్యాత్ కాలం సోమేనలక్ష్యతే॥ ౧౯౮ ॥ సమారాత్రిరహశ్చైవ యదాతద్విషు వద్భవేత్। తదా దానాని దేయాని పితృభ్యో విషువత్యపి। బ్రాహ్మణేభ్యో విశేషేణ ముఖమేతత్తు దైవతం॥ ౧౯౯ ॥ ఊనరాత్రాధి మాసాచ వలాకాష్ఠా ముహూర్తకాః। పౌర్ణమాసీ తథాజ్ఞేయా అమావాస్యా తథైవచ। సినీవాలీ కుహూశ్చైవ రాకాచానుమతిస్తథా॥ ౨౦౦ ॥ తపస్తపస్యౌ మధుమాధవౌచ శుక్రః శుచిశ్చాయన ముత్తరా స్యాత్। నభోనభస్యోఽథ ఇషః సహోర్జః సహః సహస్యావితి దక్షిణా స్యాత్॥ ౨౦౧ ॥ సంవత్సరాస్తతోజ్ఞేయాః పంచాబ్దా బ్రహ్మణః సుతాః। తస్మాత్తు

ఋతవో జ్ఞేయా ఋతవో హ్యంతరాః స్మృతాః॥ ౨౨ ॥ తస్మాదనుముఖా జ్ఞేయా అమావాస్యస్య పర్వణః। తస్మాత్తు విషువం జ్ఞేయం పితృదైవహితం సదా॥ ౨ 3 ॥ ఏవం జ్ఞాత్వా నముహ్యేత దైవే పిత్ర్యే చ మానవః। తస్మాత్ స్మృతం ప్రజానాం వై విషువత్సర్వగం సదా॥ ౨౪ ॥

సూర్యుఁడు కృత్తికల ప్రథమాంశ మెప్పుడుపొందునో యపుడు విశాఖ చతుర్థాంశయందు చంద్రుఁడుండును. విశాఖయందెప్పుడు సూర్యుఁడు మూడవ యంశమును బొందియుండునో యప్పుడు చంద్రుడు కృత్తికకు శిరోగతుఁడై యుండునని తెలియవలెను. అనఁగా వైశాఖ కార్తీకమాసములని యర్థము. ఇవి చంద్ర సూర్యుల యుచ్చరాసులు. చంద్రసూర్యులకు విషువత్కేంద్రములని మహర్షులు చెప్పిరి. ఇట్లు సూర్యునిచే విషువత్సంజ్ఞయనియుఁ విశాఖాగాధిపుఁడగు సోమునిచే చాంద్రమానకాలమనియుఁ దెలియవలెను. ఎపుడహోరాత్రులు స్వస్వమాసారంభచక్రము మొదలు యుగాదిచక్రమువరకూ సమపరిమాణ కాలములోనుండునోయపుడు విషువత్పుణ్యకాల మగుచుండును. అపుడు చాతుర్వర్ణ్యకర్మ దేవతలగువారు తమతమ స్వధర్మముల నతిక్రమించక అధికారిక గణములోని పితరులకొఱకు బ్రాహ్మణులకు దానములనిచ్చుట శ్రేష్ఠము. బ్రాహ్మణుఁడే దేవపితరులకు ముఖమని చెప్పఁబడుచున్నాఁడు.

ఇట్లుక్షయాధిక మాసములును గలాకాష్ఠా ముహూర్తముల నెడి కాలావయవములును, సినీవాలి, కుహూ అమావాస్యయనియు రాకానుమతులు పౌర్ణమాస్యఅనియుఁ దెలియవలెను. మాఘఫాల్గుణములును, చైత్రవైశాఖములును, జ్యేష్ఠాషాఢములును, ఉత్తరాయణమగును. శ్రావణభాద్రపదములును, ఆశ్వీజకార్తీకములును, మార్గశీర్ష పుష్యములును దక్షిణాయనసంజ్ఞకలవియగును. ఇటులనే అయిదుసంవత్సరములుకూడ కార్యబ్రహ్మకు పుత్రులగుచూ ఆపంచసంవత్సరముల సమష్టివలన పంచర్తువులు లేక షడృతువులని కాలావయవములే సంతానముగాఁ జెప్పఁబడుచున్నవి. అందువలన నీపంచసంవత్సర సమష్ట్యాత్మకమగు కార్యమానమువలననే కార్యమాన కాలముయొక్క పర్వమునకు అమావాస్యఅనునది ఏకాష్టకాపౌర్ణమాస్యలతోఁగూడ సంవత్సరానిముఖ మదియు నాపర్వము పితృదేవహితమగుటచే బంచర్తుపంచమాస కంచోషస్సుల పర్యంతముగా బారమార్థిక విషువనియుఁ దెలియవలెను. అధికమాసములతోఁగూడి పంచసంవత్సరయుగములో అరువదిరెండమావాస్యలు భూతాగ్నిచక్రములో సంభవించును గనుకనే సౌందర్యల.

హారిలో శంకరాచార్యులు, శ్లో॥ "త్రీ,త్రౌషట్పంచాశతీ"అను శ్లోకములో త్రైజన శుషూఖలు అర్కైరెంశని కంఠోక్తిగాజెప్పిరి. ఇట్లు కార్యవిరాడ్బ్రహ్మమానమును దెలుసుకొనిన మానవుఁడు దైవకర్మయందును పితృకర్మయందును మోహమునుబొందరు. అందువలన ద్విజులకు విషువత్పుణ్యకాలమగును.

వేదాంగజ్యోతిషములో నీవిషయమంతయు సూత్రప్రాయముగ వివరింపఁబడియున్నది.

పితృప్రసూః=పితౄన్ ప్రసూతఇతి పితృప్రసూః, షూఙ్ప్రాణిగర్భవిమోచనే=పితృదేవతలను బుట్టించునది. సంధ్యాయాః బ్రహ్మశరీరత్వాత్ పితృప్రసూరితి పురాణప్రసిద్ధిః - సంధిబ్రహ్మశరీరము గనుక పితృలోకమును బుట్టించుటచేత (పితృప్రసువంబనఁబడును. (సూర్యోదయమునకు వెనుక మూడుఘడియలు, సూర్యాస్తమయమునకు ముందు మూడుఘడియలు).

ప్రాహ్ణః, అపరాహ్ణః, సాయాహ్నములు త్రిసంధ్యలు. అహ్నః ప్రారంభః ప్రాహ్ణఃఅహస్సుయొక్క మధ్యభాగము మధ్యాహ్నః అపరాహ్ణము అహస్సుయొక్క కడపటిభాగమే సాయాహ్నమగును. ఇట్లుమానుషాహోరాత్ర సావనతిథిమొదలు సహస్రయుగ ద్వయాత్మక బ్రాహ్మసావ నాహోరాత్రము వరకు ద్విభాగములుచేయగా ఇరవైయేడు సంఖ్యతో ఇరవైయెనిమిదవదగు అభిజిన్నక్షత్రమే నక్షత్రధ్రువములేక ధ్రువనక్షత్రమని తేలును. "బ్రహ్మణో వా అష్టావిగ్ం శోనక్షత్రాణి; అనివేదముకూడ చెప్పుచున్నది.

అమావాస్యకును పితరులకునుగల సంబంధవిశేషము.

పితరులకు చంద్రలోకసంబంధముండుటచేతను, చంద్రవిశేషకళను అమావాస్యయందు పితరులల్పకాలము పానముచేయుటచేతను, అమావాస్యయందు చంద్రుఁడు సూర్యునియందు చేరుటచేతను, పితరులకమావాస్య ముఖ్యము. చంద్రశేషకళాంశపానముతోఁ బితరులకుసంతృప్తి కానందుచేత మనముచేయు శ్రాద్ధతర్పణాదులును పితృప్రీతిగాఁజేయు దానధర్మములును వారికిఁజెంది సంపూర్ణతృప్తులగుదురని మనమహర్షులు తమదివ్యదృష్టితోఁదెలిసి నిర్ణయించిరి. ఇందుకుఫలము పితరులు సర్వతృప్తులై మనకుక్షేమము శుభము గలుగునట్లుగా ఆశీర్వదించుటయే

పితరులకును మనకును నెడతెగని సంబంధములు సర్వదాయుండుటచేత శ్రాద్ధతర్పణాదు లాచరించుట మనకర్తవ్యము.

మనమాసము వారలకొకదినమగును. వారున్నది చంద్రలోకముగాన చాంద్రమాన మాససంజ్ఞయు మననిత్యవ్యవహారములోనిదే మనకృష్ణపక్షము వారికిఁ బగలుగను, శుక్లపక్షమువారికి రాత్రిగనున్నది. చాంద్రమానము పౌర్ణమాదిగఁ బౌర్ణిమవఱకును కృష్ణపక్షాంత్యము పగటికాలములోఁ బితృలోకమునకు చంద్రసంచారమార్గము అపరాహ్ణ సాయాహ్న సంధిరూపముగఁ గాలగతికలదై యుండును. శుక్లపక్షములో సూర్యునివెనుక చంద్రసంచారగతియు గృష్ణపక్షములో నిత్యాభిజిన్ముహూర్తమందు శిరోగతుఁడైన సూర్యస్థానమునకుఁ గృష్ణాష్టమీ సూర్యాస్తమయకాలమునకుఁ జంద్రుఁడు కాంతిమంతుఁడై తదాదిగాఁ గలాక్షైణ్యము క్షీణచంద్రుఁడైనను అమావాస్యనాటి సూర్యసంయోగమును గోరినవానివలె ప్రాగ్గతితోఁ దూర్పుదిక్కునందె పూర్ణముగా కలంకనాశనముకాగా దిరిగి శుక్లపక్షమాపాదియందుఁ బశ్చిమదిక్కునందు బుట్టినవానివలె జగత్పూజ్యుఁడగుచున్నాఁడని "సూర్యఏకాకీచరతి చంద్రమాజాయతేపునః" అనెడి బ్రహ్మాద్యమంత్రలింగములో వేదముకూడ చెప్పుచున్నదిగావున సూర్యాస్తమయానంతరము చంద్రసంచారమార్గము పితరులలోకమునకు దగిలి రాత్రియగును శుక్లాష్టమినుండి బహుళాష్టమివఱకుఁ బూర్ణచంద్రుఁడని బలవంతుఁడని సర్వకార్యములకు ఉత్తమకాలమని పూర్ణచంద్రబలముతో మనకును మనకార్యాదులకును సంపూర్ణబలముయుండునని జ్యోతిశ్శాస్త్రవేత్తలు నిర్ణయించిరి. మిగతకాలమున క్షీణచంద్రుఁడని ప్రశస్తముగాదని సామాన్యమని తెలిపిరి. చంద్రసంబంధము మనకును మనపితరులకును సర్వదాయున్నది నీచ చంద్రుఁడును, అష్టమరాశిలోనున్న చంద్రుఁడును మనకు సర్వకార్యములందును వర్జితుఁడని జ్యోతిశ్శాస్త్రవేత్తలు తెలిపిరి. దీనిననుసరించి ఆయుర్వేదశాస్త్రమునఁ గూడ ఓషధు లౌషధములకు ముఖ్యకారణమనియు ఓషధులకుఁ జంద్రకళాసంబంధమున్నదనియు వ్రాయఁబడినది. ఓషధులను గ్రహించుట జ్యోతిశ్శాస్త్రము ననుసరించియే ఓషధులగ్రహించుటకు బహుళామావాస్యను జతుర్దశిని నిషేధించిరి. చంద్రుని కళాపానమును గుఱించి చంద్రకళ విషయములో నిందుకు సంబంధించిన కొన్నివిషయాదులను జూడవలెను.

—०—

గ్రహణములందుఁ బితృతర్పణము లెందుకు చేయవలెను.

చంద్రగ్రహణము పూర్ణిమాంత్యఘడియలకును కృష్ణపాడ్యమీ ప్రారంభ ఘడియలకును మధ్యనుభయతిథుల సంధిఘడియలతోఁ జేరిన కాలమందగును. సూర్యగ్రహణ మిటులనే అమావాస్యాంత్యఘడియలు శుక్లప్రతిపదాది ఘడియలు చేరిన కాలములో గ్రహణకాలము పదిఘడియలను సహజముగ మించదు. ఇంతకులోపల సందర్భానుసారముగ గ్రహణకాలముండును. దీనిననుసరించియే శ్రీచక్రముయొక్క మధ్యస్థితిచక్రములో మంత్రయంత్ర తంత్రభాషాసంకేతముతో మధ్యకేంద్రమందైన దశారద్వయమును అంతర్బహిర్భేదముచే దశారద్వాదశార రూపముగా అంతర్మాతృకాన్యాసమందు డఫకశాక్షర సాహిత్యముతోఁ గూడ గుర్తుతో తమోగ్రహైక్యమే వర్ణింపఁబడి ప్రత్యక్షరేఖాత్మకముగాఁ గూడ లిఖింపఁబడుచున్నది. గ్రహణము కేవల తమస్సంబంధమగు రాహుకేతువులతోఁ దమశ్ఛాయతో ఆచ్ఛాదించుటచేత అపవిత్రదోష మేర్పడుటచేత లోకాదులకును లోకస్థులకును మాలిన్య దోషసంబంధము గలిగినందుచేత, జపతప దానధర్మాదులకును శ్రాద్ధదేవపూజాదులకును ముఖ్యావకాశముగలిగెను. చంద్రసూర్యగ్రహణానంతరము మరల పూర్ణిమవఱకు నీదోషముండును. కాబట్టి మనము చేయు తర్పణాదులన్నియుఁ బితరులకుఁ దృప్తికారకములగును. ఈశుక్లకృష్ణపక్షమంతయు శుభకార్యములు చేయరాదు. అమృతస్వరూపులగు చంద్రసూర్యులను రాహుకేతువు లాచ్ఛాదించుటచే జరుపఁగూడదు.

సూర్యచంద్రులతోఁ బితరులకుసంబంధముగూడ నుండుటచేతను అమావాస్య తర్పణములును, దర్వాత గ్రహణతర్పణాదులనుగూడ జేయవలెను.

దీనిననుసరించియే సూర్యునిఉదయాస్తమయములందు మందేహులనెడి ఆదిరాక్షసులు, పదివేలసంఖ్యగలవారలు అడ్డగింతురని దీని నివారణకొఱకే మననిత్య సంధ్యావందనము అర్ఘ్యప్రదాన మంత్రోచ్చారణతో జలముదివ్యాస్త్రమయములై వారలను సంహరించును. సంధ్యావందనములో అర్ఘ్యప్రదానమును ముఖ్యముగ జాతాశౌచమందును, మృతాశౌచమందును విడువక చేయునట్లుగా వేదఋషులు తీర్మానించిరి. ఈరాక్షసులు కేవల-కారణరూపదేహు లగుటచేత అస్త్రములతో మృతిఁజెందక మూర్ఛఁజెందుదురు.

మృతులుకానందుచేతనే మరల ప్రతిరోజు ఉదయాస్తమయములందు మా

మూలుగనే సూర్యునడ్డగించుచుందురు. వీరలు తమోరూపులు సూర్యతేజస్సు వీరికి విరుద్ధము. తిమిరమే ప్రధానము. సంధ్యలోని అర్ఘ్యప్రదానముతో మరల సూర్యప్రకాశము లోకమునకు కాంతిగలుగును. వీరలు మందేహారుణ ద్వీపము లందుందురు. ఇవి ఉదయాస్తమయ దిశలందున్నవి.

—o—

భాద్రపద కృష్ణపక్షము పితరులకెట్లు ముఖ్యకాలము.

పితరులలోకము దక్షిణదిశలో మృగవీథియందున్నది. దీనికి సంబంధముగ మఖనక్షత్రము సింహరాశిలోనిది. శింశుమారములో నీరాశియు నక్షత్రము దక్షిణదికయందే ధూమాదిమార్గమున నున్నది. రవికన్యారాశిగతుండు కాగానే పితరులకు మధ్యాహ్నము దేవతలకు మధ్యరాత్రి కాలమునగును. మహాలయసంకల్పముతో "కన్యాగతే సవితరి ఆషాఢ్యాది పంచమహాపరపక్షే"యని చెప్పుచున్నారు. "వృశ్చికే సమతిక్రాంతే పితరో దైవతస్సహ"అని ధర్మశాస్త్ర ప్రమాణములున్నవి. కావున దేవపితరులు మనమిచ్చునట్టి శ్రాద్ధమును గ్రహించి దీపావళిరోజున వారిలోకమార్గదర్శనముకొరకై చూపబడునట్టు ఉల్కాప్రదర్శనముతో వారిలోకమునకుఁబోగా బలిప్రతిపత్తుకు రెండవదగు యమ ద్వితీయదినమున పితృపతియగు యముఁడు యమునానదీ గృహద్వారమున భూలోకములోదిగుననియు నదాదిగ మూడుపక్షములు యమదంష్ట్రాధీనములగుటచే యమకాలమనియు వేదపురాణాములయందు ఋషివచనములు ప్రమాణము పైలోకవ్యవహారముచేఁగూడ ప్రసిద్ధిచెందియున్నది కావున అప్పుడు మనచేఆచరింపఁబడిన మహాలయశ్రాద్ధ శరన్నవరాత్రివ్రత పూజా జపహోమయాగాదులచే తృప్తులై మనము తమసంతతివారమైనందుచేత నీకార్యమును జేసిరని ఆనందించి ఆశీర్వదించి వృశ్చికమాసాంతములో తమలోకమును జేరుదురు. అందుచేత పితరులు మనలోకమునకు వచ్చుటచేత భాద్రపద బహుళపక్షము మహాలయశ్రాద్ధాదులకు ముఖ్యము.

ఈపక్షములో మనము మహాలయాదిశ్రాద్ధాదులను జేయనిచో పితరులు దారుణశాపములనిత్తురు. మనలోకములో సర్వవర్ణములవారును నీరూపముతో నొకదినమందు తప్పక శ్రాద్ధమ ను జేయుచున్నారు. ఈపక్షమునకుఁ పితృపక్షమని వాడుక. ఈపక్షము శ్రాద్ధాదులకుఁదప్ప శుభకార్యములకు నింద్యము. తుదకు

మహాష్ట్మ్యాదియులు సహితము పెద్దలపండుగయని ప్రత్యేకించి ఒకమాసమందాచరింతురు. వారును రాత్రికాలమునే ముఖ్యముగఁ జూతురు. పగటియందు ఆచరించరు. పితరులు కార్తీకమాసము వఱకును కాచుకొనియుందురు. ఇ తవఱకుఁగూడ నెవరైనను శ్రాద్ధాదులను జేయనిచో నిట్టూర్పులు విడిచి వేసరి తమసంతతివార లిట్టివారగలైరని నిరాశ చెంది దారుణశాపము లిచ్చి తమలోకమునకు వెళ్లుదురు వారికిఁ జీకటిగానుండునని మార్గదర్శననిమిత్తముగ మనము కార్తీకమాసములో ఆకాశదీపములు పెట్టి దేవాలయాదులలో కార్తీకదీపోత్సవాదులను ముఖ్యముగాఁ జేయుదుము. మనలోఁగొందఱు వైష్ణవమతస్థులు పితృకార్యములను రాత్రియందే ముఖ్యముగా ఆచరింతురు. కొందఱితరవర్ణస్థులు రాత్రికాలమందే పితృకార్యములాచరింతురు. దేవతలకు రాత్రికాలమగు ఆశ్వీజమాసము సర్వదేవతలకును, శక్తులకును జపపారాయణాదులకును హోమాదులకును అర్చనాదులకును ముఖ్యమగుపండుగలు వేడుకలు: ముఖ్యకాలము. ప్రదోషపూజాదులకును శివవిష్ణు దేవపూజలకును, పితరులకును సర్వదేవతలకును ముఖ్యముగనున్నవి. ఈ ఆరుమాసములు స్వర్గలోకములో రాత్రికాలము మనకారుమాసములు. తొలిమూడుమాసములు దేవతలకు పూర్వరాత్రియగుటచేత మనకు సర్వపూజాది కార్యములకు ముఖ్యము.

శ్రాద్ధములందు అగ్నౌకరణము, బ్రాహ్మణభోజనము పిండదానము తర్పణాదులు ముఖ్యములు. వీటితోసంతృప్తులై మరల వృశ్చికమాసాంతములో నిజనివాసలోకమును జేరుదురు. మనమిచ్చుదీపాదుల వెలుతురు మనలోకము దాటువరకే. ఆవల వారికి చంద్రలోక తేజస్సు సహకారముగ నుండును. పితరులలోకము ద్యులోకమునకుఁ జేరినది. ఇచ్చట నక్షత్రప్రకాశముగూడ అతిశయించియుండును. పితరులు ప్రకృతము నీమూడుమాసములు మనలోకములో నున్నందుచేత ఔపచారికముగ మనము దీపములతో మార్గదర్శనము గావించినవారలగుదుము. చాంద్రమానము ననుసరించి మనుష్యపితరుల కాలమానము మాసముగను దేవపితరులు బార్హస్పత్యమానాబ్ద సంబంధులగుటచే వారికి శుక్లకృష్ణపక్ష సంధియగు పూర్ణమావాస్యాదిగా మరల పౌర్ణమి వరకు మాససంజ్ఞయు అగుచున్నది. అందుచేత మన కృష్ణపక్షము పితరులకు శుక్లపక్షమగును. స్వర్గలోక సాయంకాలము పితరులుండులోకమునుబట్టి ప్రాతఃకాలమగును. మనలోకములోఁగల ఉదయాస్తమయకాలభేదములు దిశలనుబట్టి యెటుల భేదములుగనున్నవో యటులనే శింశుమారములోఁ

గల సాయంకాలము పితరులుండు లోకదిశనుబట్టి వారికిఁ బగలుగ అపరాహ్ణముగఁ గూడ నగును.

—o—

సంకల్పము లేల చెప్పవలెను.

మనస్సున్నంతకాలము సంకల్పములుండును. ఇవే కోరికలు. సంకల్పము నకుమూలమే మనస్సు. ఇవి రెండువిధములు. నిష్కామముతో నివృత్తిధర్మముగను, కామముతోఁ బ్రవృత్తిధర్మముగను నున్నవి. మనము మొదలే విధముగ నుంటిమో తెలియదు. ప్రకృతము మాత్రము కామములతో నిరంతర సంకల్పరూపులై యున్నాము. మనము ప్రారంభముతో వ్యష్టిగనున్నందుచేత సంకల్పపూర్వక ముగ సర్వకర్మలు ప్రారంభించవలెఁగాని యేకార్యదీక్షఫలము తుదముట్టఁజాలదు. మధ్యలో భంగములు గలుగకుండుటకై దీక్షతోఁ బ్రారంభమందు సంకల్పాదుల తోనే కార్యములుచేయుట ప్రథమాంశము. ఈలాగున కొంతకాలమునకు మన మీవ్యష్టిత్వమును విడిచి సమష్టికి రాఁగలుగుదుము. వ్యష్టిసంకల్పములో బ్రహ్మ కల్పము, మన్వంతరము, యుగము, పాదము, క్షేత్రము, ఖండము వర్తమాన సంవత్సర ఋతుమాసపక్ష, తిథి, వారనక్షత్రములు గూడియుండుటచే తాను ఫలానివాఁడని గోత్రనామోచ్చారణ చేయుటచేత నాకర్మలఫలములు తనకుఁజెంది స్థూలదేహ పాతానంతరముత్తర దేహ ఫలములును, లోకాదులును, ఉత్తరజన్మా దులును నొందుచుండుచు.

ఈలాగున కొంతకాలమునకుఁ బరిపక్వముతో జ్ఞానోదయముగలిగి సాత్త్విక నిష్కామకర్మలకవకాశము గలుగును. సంకల్పములతోఁ గర్మఫలములు దేవలోక ములో నియామకముగానిలిచి తానుస్థూలదేహపాతానంతరము సూక్ష్మశరీరము తేజోలోక శరీరముతో దీర్ఘకాలము కేవలసుఖానందమునే యనుభవించి స్వర్గలోక నివాస పుణ్యక్షీణముతో మరల నీలోకములో ఉత్తమజన్మమును జెందుచు. సహజ ముగ మానవరాజ్యములోను మనపేరుతోఁ జేయఁబడిన కార్యవ్యవహారము లన్ని యును మనకే సంభవించినవై మనలచే ననుభవింపబడుచున్నట్లు లోకాంతరమందుఁ గూడ జరుగును. సందేహమే లేదు. సంకల్పము సంపూర్ణమగు చిరునామవంటిది. వీటి చేత నెవరికొఱకు గర్మలఁజేయుదురో, వారెందున్నను తత్ఫలములననుభవింతురు.

సంకల్పములులేనిచో దదితరు లాకర్మఫలము ననుభవించవచ్చును. ఇది శ్రీమాద కరమగును. నియమములేనిదగును. ఈలాగైనచో మరెవ్వరును వేదవిధకర్మలు చేయునవకాశముండదు. చేయనివారును జేసినవారును సమానులగుదురు. విమర్శలులేక విపరీతముల కవకాశములుగలుగును. సంకల్పముచేత నవరెవరి కర్మఫలముల వారువారనుభవించు నవకాశములుగలిగి ముందు ఋజుమార్గులగుదురు. ఈలాగునఁజేయఁగ మనస్సు పరిపక్వదశకు వచ్చి నివృత్తివైరాగ్యాదులతో ధన్యులగుదురు. సమష్టివిరాడీశ్వర దేహములోఁజేరి నిస్సంకల్పులగువరకు నీలాగునఁజేయుచుండవలెను. అంతేకాని సంకల్పములు శాశ్వతములని చెప్పఁజాలము. మనస్సు, గుణములు, వ్యష్టిత్వము, కామాదులున్నంతకాలము ప్రవృత్తిధర్మముతో సంకల్పాదులుండును. క్రమముగా వివేకవిచారముతో సంశయనివృత్తిగలిగి సంకల్పములు లేనివారలై ముక్తులగుదురు.

బంధముతో మనము నిరంతరమున్నాము. బంధరూపమే దేహము. బంధమే ఆవరణము. బంధమేసంకల్పము. బంధమేమనస్సు. అన్నియును దత్త్వదృష్టితోఁ బరస్పరసంబంధములుగనున్నవి. స్థూలదృష్టితో నన్నియును బరస్పర భిన్నముగ నగపడును. ఇట్లగపడుటకు తమోగుణమే హేతువు తమోగుణముతో భిన్నములు. ప్రత్యేకము, స్థూలము, దుఃఖముకలుగును, మనస్సుతోఁ బరస్పర భిన్నసంకల్పములుగను, వాక్కుతో భిన్నశబ్దముగను బాహ్యములో బ్రత్యేకింపఁబడియున్నది. ఈలాగున అహంకారాజ్ఞానాదులుండును. కాబట్టి సంకల్పముతో గర్మలాచరించి మధ్యలో వివేకవిచారములతో జ్ఞానోదయముతో సంకల్పరహితుఁడగును. దురితక్షయాదుల కొఱకే సంకల్పముతో బ్రారంభముచేసి తద్ద్వారా చిత్తశుద్ధిగలిగి మంచిదేహమును సంపాదించి దీనిద్వారా సంకల్పరహితుఁడై ద్వంద్వాతీతుఁడై ఊర్ధ్వముఖ గమనముతో ఏకాగ్రచిత్తవృత్తితో శాంతిసమాధిసిద్ధుఁడగును.

సంకల్పములకుఁ గర్మలకు సంబంధముగలదు. సంకల్పరూపమేకర్మ. కర్మలున్నంతకాలము సంకల్పములుదప్పవు. సంకల్పము లేనిదే యేకర్మయుఁజేయఁజాలము. వీటినే త్రివిధములుగ "మనోవాక్కాయకర్మ"లని చెప్పిరి. ఈమూడును దేహసంబంధములై దేహమునాశ్రయించి యున్నవి. కర్మలకు ఫలములున్నవి. ఫలమున్నంతకాల మనుభవింపవలయును. ఫలమునిశ్శేషముకాగానే మరల సంకల్పరూపముతోఁ గర్మలు ప్రారంభములగును ఈలాగున నెడతెగనివై పరంపరలుగా

నుండును. అందుచేత వీటిని దాటుట చాలదుర్లభము.

ధ్యానాదియోగాదు లట్టుగాదు. వానికిస్థూలదేహకర్మలు లేవు సూక్ష్మదేహవాక్కుతోను లేక మానసికముగ ధ్యానించుచు రూపదర్శనమును జేయవచ్చును. లేక కేవల రూపదర్శన ప్రధానముతోనే యుండవచ్చును. సందర్భానుసార మాయాదేహాదుల సంబంధముతోనుండును. కారణదేహముతో నిష్సంకల్ప సమాధినిఁ బొందవచ్చును.

—•—

జలతర్పణాదుల ప్రాముఖ్యత - తిలాదులప్రాముఖ్యత - పాలాశపత్రి ధర్భలప్రాముఖ్యత.

పితరులున్నది జలభూతలోకమగు చంద్రలోకము. ఇది చంద్రాధిదైవత్యము, కాబట్టి పితరులకెక్కువగఁ దర్పణాదుల విధుమనపెద్దలేర్పరచిరి. పృథివి యోషధీమయమగుటచే నన్నరూప పిండప్రదానము తరువాత పితరులు అగ్నిముఖులగుటచే అగ్నౌకరణ బ్రాహ్మణభోజనములును ప్రధానములని ముఖ్యతవహింపఁజేసిరి. ద్యులోకము తేజోసంబంధమగుటచే సందాపోజ్యోతి ప్రాధాన్యత వహించినది. అందలి పితరులకు ఆజ్యయుక్త హవిర్హోమముబుగల యగ్నౌకరణము ముఖ్యము.

"ఆపఃపునంతుపృథివీ" అను వేదప్రమాణానుసారముగ మొదటఁబృథివి నిజాధిదైవతమగు జలముచేఁ బవిత్రమగును పృథివినుండి చంద్రలోకమున కేగిన పితరులకు మనమిచ్చుట నిచ్చుజలతర్పణము తృప్తిపరచును. "ఆపోజ్యోతీ రసోఽమృతం బ్రహ్మభూర్భువస్సువరోమ్" అను వేదవచనానుసారము ద్యులోక పితరుల కగ్నౌకరణముతోఁ దృప్తి కలుగును. దీనిననుసరించియే మొదటిది జలతర్పణము రెండవది అగ్నౌకరణము. మూడవది పిండప్రదానము. ఇవియే కర్మత్రయమన నొప్పును.

— తిలాదులప్రాముఖ్యత —

తిలాదు లోషధీజన్యములు. ఇవిజలప్రధాన దైవతమగు చంద్రాంశతోను, తేజఃప్రధానదైవతమగు సూర్యాంశతోను, స్వరూపాంశమగు స్థిత్యంశముతోను వ్యాప్తిగా విష్ణువుతోను దండుల గోధూమతిలలు కర్మత్రయమునకుఁ బ్రశస్తములు.

"తిలాః కృష్ణాస్తిలాశ్వేతా స్తిలాస్సౌమ్యావశానుగాః। తిలాఃపునంతుమేపాపం యత్కించిద్దురితం మయిస్వాహా। చోరస్యాన్నం నవశ్రాద్ధం బ్రహ్మహాగురుతల్పగః। గోస్తేయగ్ం సురాపానం భ్రూణహత్యా తిలా శాంతిగ్ం శమయతు స్వాహా। శ్రీశ్చ లక్ష్మీశ్చ పుష్టీశ్చకీర్తించా నృణ్యతామ్। బ్రహ్మణ్యంబహుపుత్రతామ్। శ్రద్ధామేధే ప్రజ్ఞాతు జాతవేదస్సం దదాతుస్వాహా॥"అను వేదప్రమాణమునుబట్టి తిలకుఁ దర్పణాదులం దతిప్రశస్త్యముఁగలిగినదని "శ్లో॥ తిలోసిసోమదేవత్యో"అను స్మృతివచనమును జెప్పుచున్నదిగాని ఆతిలలు బొత్తిగాచిక్కనియెడల సర్షపములచేగాని ఇతర నల్లధాన్యములచేఁగాని వ్రత్యాబ్దికాదుల నిర్వాహముఁ జేరకు యథాసంభవముగాఁ గైకొనందగు. ఇవి సూర్యసంబంధాంశము; తండులములు చంద్రాంశసంబంధములు. శనిగ్రహాది దైవత్యముగల తి ల లు విష్ణుసంబంధాంశము. ఈమూడును శ్రాద్ధాదులందతి ప్రాముఖ్యము గలవైయున్నవి. మాషాముద్గములు వీర్యవత్తరములగుటచేత వీటికిసహకారములు.

దర్భలు కన్నగాడినివారణార్థ ముపయోగకరము. గరుడుడమృతకలశము వీని పైనుంచుట కిదియేకారణము. కుశపవిత్రోదకము సోమపానసమము. "కుశంపూతం తోయం కుశాగ్రమిశ్రితంతోయం సోమపానసమం"అని గౌతమధర్మసూత్రప్రమాణము. పలాశపత్రమన్నాది పదార్థక్షేపణకుఁ బ్రశస్తము. దీనిచే రాక్షసబాధానివృత్తియగును. ఇదిగాయత్రీస్వరూపము. ఒకప్పుడు శ్రీగరుడుఁడు రాక్షసులచే బాధగలిగినపుడు నీపలాశ వృక్షముక్రిందఁజేరగా వారలు సమీపించక పలాయనమైనందుచే దీనికానామముగలిగెను. శ్రాద్ధములందును యజ్ఞములందును రాక్షసాదులబాధలు సహజము, అందుచేతనివి ముఖ్యాంశములుగఁ గైకొనిరి.

—o—

మ ను యు గ క ల్ప జ య ం త్యా దు లు,

సప్తకల్పాదయః — ధర్మసింధు - పుట ౯౭.

వైశాఖశుక్లతృతీయా ఫాల్గునకృష్ణ తృతీయా శుక్లాచైత్రపంచమీ మాఘే

త్రయోదశీ కార్తికేసప్తమి మార్గశీర్షేనవమీ ఇత్యేతేకల్పాదయో బోధ్యాః। ఆసు శ్రాద్ధాత్పితృతృప్తిః॥

౧ చైత్రశుద్ధపాడ్యమి = శ్వేతవరాహకల్పాది
౨ చైత్రశుద్ధపంచమి = కూర్మవరాహకల్పాది
౩ వైశాఖశుద్ధతదియ = పార్థివవరాహకల్పాది
౪ కార్తికశుద్ధసప్తమి = సావిత్రీవరాహకల్పాది
౫ మార్గశిరశుద్ధనవమి = ఉదయవరాహకల్పాది
౬ మాఘశుద్ధత్రయోదశి = వరాహకల్పాది
౭ ఫాల్గుణబహుళతదియ = బ్రహ్మవరాహకల్పాది

—♦ చతుర్దశమన్వాదయః - ధర్మసింధు. ♦—

చైత్రశుక్లతృతీయా పౌర్ణమాసీచ। జ్యేష్ఠేపౌర్ణమా। ఆషాఢ శుక్లదశమీ పౌర్ణమాసీచ। శ్రావణస్యకృష్ణాష్టమీ। భాద్రపదస్య శుక్లతృతీయా। ఆశ్వినస్య శుక్లనవమీ। కార్తికస్య శుక్లద్వాదశీపౌర్ణమాసీచ పౌషేశుక్లైకాదశీ మాఘేశుక్ల సప్తమీ। ఫాల్గునస్య పౌర్ణమాస్యమావాస్యాచేతి చతుర్దశజ్ఞేయాః॥ మన్వాదిషు పిండరహితం శ్రాద్ధం కార్యం అత్రశ్రాద్ధే ద్విసహస్రవర్షం పితౄణాం తృప్తిః। మన్వాదిశ్రాద్ధంచనిత్యం। ఏతదకరణే "త్వంభువః ప్రతిమానమితి" ఋఙ్మంత్రస్య శత వారం జలేజపః ప్రాయశ్చిత్తంకార్యం.

—♦ మ న్వా దు లు. ♦—

౧ చైత్రశుద్ధతదియలు = ఉత్తమమన్వాది
౨ చైత్రశుద్ధపౌర్ణమి – రౌచ్యమన్వాది
౩ జ్యేష్ఠశుద్ధపౌర్ణమి = భౌచ్యమన్వాది
౪ ఆషాఢశుద్ధదశమి = చాక్షుషమన్వాది
౫ ఆషాఢశుద్ధపౌర్ణిమ = రుద్రసావర్ణికమన్వాది
౬ శ్రావణబహుళాష్టమి = అగ్నిసావర్ణికమన్వాది
౭ భాద్రపదశుద్ధతదియ = తామసమన్వాది
౮ ఆశ్వీజశుద్ధనవమి = సారోచిషమన్వాది
౯ కార్తికశుద్ధద్వాదశి = స్వాయంభువమన్వాది
౧౦ కార్తికశుద్ధపౌర్ణమి = దక్షసావర్ణికమన్వాది

౧౧ పుష్యశుద్ధైకాదశి = రైవతమన్వాది

౧౨ మాఘశుద్ధసప్తమి = వైవస్వతమన్వాది

౧౩ ఫాల్గుణశుద్ధపౌర్ణమి = బ్రహ్మసావర్ణికమన్వాది

౧౪ ఫాల్గుణబహుళామావాస్య = సూర్యసావర్ణికమన్వాది

—♦ యుగాదులు. ♦—

వైద్యనాథీయమ్ యుగాదిశ్రాద్ధః రూపణమ్.

వైశాఖశుక్లపక్షస్య తృతీయాయాం కృతంయుగమ్। కార్తికేశుక్లపక్షే చ త్రేతాతు నవమేహని। అథభాద్రపదే కృష్ణేత్రయోదస్యాం ద్వాపరంయుగమ్। మాఘేతుపౌర్ణమాస్యాంతుఘోరం కలియుగంతథా॥ యుగారంభాస్తిథయో యుగాద్యాస్తేన విశ్రుతాః

కృతయుగాది = వైశాఖశుద్ధతదియ

త్రేతాయుగాది = కార్తికశుద్ధనవమి

ద్వాపరయుగాది = భాద్రపదబహుళత్రయోదశి

కలియుగాది = మాఘశుద్ధపౌర్ణమి

—♦ యుగాంతములు. ♦—

వైద్యనాథీయం.

యుగాంతేష్వేవం శ్రాద్ధముక్తం స్మృత్యంతరే॥

శ్లో॥ సూర్యస్యసింహసంక్రాంత్యామంతః కృతయుగస్యతు। తథావృశ్చిక సంక్రాంత్యామంతస్త్రేతాయుగస్యతు। జ్ఞేయస్తువృషసంక్రాంత్యాం ద్వాపరాంతశ్చ సంజ్ఞయా। తథాచకుంభసంక్రాంత్యా మంతఃకలియుగస్యతు। యుగాదిషుయుగాంతేతు శ్రాద్ధమక్షయ్యముచ్యతే॥

కృతయుగాంతము సూర్యుఁడు సింహరాశినిఁ బ్రవేశించువాఁడగును.

త్రేతాయుగాంతము సూర్యుడు వృశ్చికరాశినిఁ బ్రవేశించునాఁడగును.

ద్వాపరయుగాంతము రవి వృషభరాశినిఁ బ్రవేశించు దినముననగును.

కలియుగాంతము రవికుంభరాశిఁజేరు నాఁడగును.

—♦ అష్టకాదులు. ♦—

ధర్మసింధు పుట ౧౫౭

మార్గశీర్షాది మాసచతుష్టయస్య కృష్ణాష్టమీ ష్వష్టకశ్రాద్ధాని। తత్పూర్వ

సప్తమీషు పూర్వేద్యుః శ్రాద్ధాని। తదుత్తరనవమీషు చాన్వష్టక్యశ్రాద్ధాని కర్తవ్యాని॥

మార్గశిరబహుళసప్తమి - అష్టమి - నవమీ
పుష్యబహుళసప్తమీ, అష్టమీ, నవమీ
మాఘబహుళసప్తమి అష్టమి, నవమీ
ఫాల్గుణబహుళసప్తమీ, అష్టమి, నవమి.

—♦ షణ్ణవతి శ్రాద్ధములు. ♦—

(౧) అమావాస్యలు పండ్రెండు, (౨) యుగాదులునాలుగు, (3) మనువులుపదనాలుగు, (౪) సంక్రాంతులుపండ్రెండు, (౫) ధృతులుపండ్రెండు (౬) పాతలుపండ్రెండు, (౭) మహాలయాదులుపదునైదు, (౮) అష్టకాదులైదు, పూర్వేద్యువులైదు. శ్రాద్ధైర్నవతిశ్చషట్॥

ఇవన్నియుగలసి తొంబదియారు శ్రాద్ధములగును.

—♦ జయంతులు. ♦—

ధర్మసింధు పుట ౫౯.

౧ చైత్రశుక్ల తృతీయాపరాహ్ణే = మత్స్యోత్పత్తిః
౨ చైత్రశుక్లనవమ్యాం మధ్యాహ్నే = దాశరథిరామవ్యక్తిః
3 చైత్రకృష్ణద్వాదశ్యాం = వరాహోత్పత్తిః
౪ వైశాఖశుక్ల చతుర్దశ్యాంసాయాహ్నే = నారసింహావతారః
౫ వైశాఖశుక్ల పూర్ణిమాయాంసాయాహ్నే = కూర్మోత్పత్తిః
౬ వైశాఖశుక్లతృతీయాయాం మధ్యాహ్నే = పరశురామోద్భవః
ప్రదోషేఇతిబహవః
౭ శ్రావణకృష్ణాష్టమ్యాం నిశీథే = శ్రీకృష్ణావిర్భావః
౮ శ్రావణశుక్లషష్ఠ్యాం సాయాహ్నే = కల్కిర్జాతః
౯ భాద్రపదశుక్లద్వాదశ్యాంమధ్యాహ్నే = వామనప్రాదుర్భావః
౧౦ ఆశ్వీజశుక్లదశమ్యాంసాయాహ్నే = బుద్ధోఽభూత్॥

—♦ ఇతరజయంతులు. ♦—

వైశాఖశుక్లపంచమీ = శ్రీఆద్యశంకరభగవత్పాదోత్పత్తిః
వైశాఖశుక్లసప్తమీ = గంగోత్పత్తిః

వైశాఖశుక్లద్వాదశి = శంకరభగవత్పాదారాధనము
జ్యేష్ఠశుక్లదశమి = దశహరా
ఆషాఢశుక్లఏకాదశి = విష్ణుశయనైకాదశి
శ్రావణశుక్లపౌర్ణిమా = ఉపాకర్మ
శ్రావణకృష్ణపాడ్యమి = హయగ్రీవావతారము - సహస్రగాయత్రీజపము
శ్రావణకృష్ణామావాస్య } కుశగ్రహణము.
భాద్రపదకృష్ణామావాస్య }
ఆశ్వీజకృష్ణచతుర్దశి = నరకచతుర్దశి
కార్తీకశుక్లపాడ్యమి = బలిపాడ్యమి
కార్తీకశుక్లద్వాదశి = విష్ణూత్థానద్వాదశి బృందావనపూజ
మార్గశిరశుక్లత్రయోదశి = హనుమజ్జయంతి
మార్గశిరశుక్లపౌర్ణిమ = దత్తాత్రేయజయంతి
మార్గశిరకృష్ణపాడ్యమి = బలరామజయంతి
పుష్యశుక్లైకాదశి = ముక్కోటైకాదశి
మాఘశుక్లసప్తమి = రథసప్తమి
మాఘశుక్లాష్టమి = భీష్మాష్టమి
మాఘశుక్లనవమి = మధ్వనవమి
మాఘకృష్ణచతుర్దశి = మహాశివరాత్రి
ఫాల్గుణశుక్లపౌర్ణిమ=కామదహనం హోళికోత్సవము కార్తవీర్యార్జునజయంతి
జ్యేష్ఠశుక్లత్రయోదశి - శ్రీవిద్యారణ్యస్వామి, శ్రీరామానుజాచార్యారాధనము
ఆషాఢశుద్ధపౌర్ణిమ - శివపవిత్రారోపణము
శ్రావణశుద్ధద్వాదశి = విష్ణుపవిత్రారోపణము

—o—

శ్రా ద్ధ ప్ర శం స.

వైద్యనాథీయము.

సుమంతుః- శ్రాద్ధాత్పరతరం నాన్యచ్ఛ్రేయస్కరముదాహృతమ్। తస్మాత్సర్వప్రయత్నేన శ్రాద్ధంకుర్యాద్విచక్షణః॥ దేవలః॥ ఆరోగః ప్రకృతిస్థశ్చ చిరా

యుః ప్రత్ప్రౌత్రాన్। అక్షయానర్థకామాంచ శ్రాద్ధకామో భవేదిహ॥ పరత్రచ పరాంతుష్టిం లోకాంశ్చ వివిధాంశ్చుభాన్। శ్రాద్ధకృత్సమవాప్నోతి యశశ్చవిపులంనరః॥ యమోపి॥ యేయజంతి పితౄన్దేవాన్ బ్రాహ్మణాన్ సహుతాశనాన్। సర్వభూతాంతరాత్మానం.విష్ణుమేనజయంతితే। ఆయుఃపుత్రాన్ యశస్స్వర్గం కీర్తిః పుష్టిం బలంశ్రియమ్। పశూన్సుఖం ధనంధాన్యం ప్రాప్నుయాత్పితృపూజనాత్॥ బృహస్పతిః॥ యఏవం వేత్తిమతిమాన్ సస్యశ్రాద్ధఫలంభవేత్। ఉపదెష్టానుమంతాచ లోకేతుల్య ఫలౌస్మృతౌ॥ హారీతోపి॥ ఇమం శ్రాద్ధవిధింపుణ్యం కుర్యాద్వాపి పఠేత్తుయః॥ సర్వకామైస్సమృద్ధస్సన్ మృతత్వంచగచ్ఛతి॥ అకరణేపి దోషస్తైనైవదర్శితః॥ నతత్రవీరాజాయంతే నారోగానశతాయుషః॥ నచశ్రేయోzధిగచ్ఛంతి యత్రశ్రాద్ధం వివర్జితమ్॥ ఆదిత్యపురాణేపి॥ నసంతిపితరశ్చేతి కృత్వామనసియోనరః। శ్రాద్ధ-నకురుతేతత్ర తస్యరక్తం పిబంతితే॥ మార్కండేయః॥ అన్యాయోపార్జితద్రవ్యైర్య చ్ఛ్రాద్ధం క్రియతే నరైః। తృప్యంతితేన చండాలాః పుల్కసాద్యాశ్చయోనయః॥ నసుప్రతిస్వీక శుభాశుభ కర్మవశేన స్వర్గనరకాది గతానాం దూరస్థకవ్యభోక్తృత్వ సామర్థ్యరహితానాం మనుష్యాణాం పుత్రాదిభిర్దత్తైరన్నపానాది భిస్తృప్త్యసంభవాత్సం భవేపి స్వయమాత్మనా మప్యనీశానాః కథం స్వర్గాదిఫలం ప్రయచ్ఛంతి తత్రాహ యాజ్ఞవల్క్యః॥ శ్లో॥ వసురుద్రాదితిసుతాః పితరశ్శ్రాద్ధదేవతాః ప్రీణయంతి మనుష్యాణాం పితౄన్ శ్రాద్ధేన తర్పితాః॥ ఆయుఃప్రజ్ఞాం ధనంవిద్యాం స్వర్గంమోక్షం సుఖానిచ। ప్రయచ్ఛంతి తథారాజ్యం ప్రీతానౄణాం పితామహాః॥ అత్రవిజ్ఞానేశ్వరః॥ నహ్యత్రదేవదత్తా దయఏవ శ్రాద్ధకర్మణి సంప్రదానభూతాః పిత్రాదిశబ్దై రుచ్యంతే। కింత్వధిష్ఠాతృవస్వాదిదేవతా సహితాఏవ, యథాదేవదత్తాది శబ్దైర్న శరీరమాత్రం నాప్యాత్మమాత్రం కింతు శరీరవిశిష్టాఆత్మాన ఉచ్యంతే ఏవమధిష్ఠాతృదేవతా సహితాఏవ దేవదత్తాదయః పిత్రాదిశబ్దైరుచ్యంతే. అతశ్చాధిష్ఠాతృదేవతా వస్వాదయః పుత్రాదిభిర్దత్తాన్నపానాదితృప్తాస్సంతస్తానపి దేవదత్తాదీం స్తర్పయంతి, కర్తౄంశ్చపుత్రాదీన్ ఫలేన యోజయంతి॥ శాతాతపః॥ శ్లో॥ వసవః పితరోజ్ఞేయా రుద్రాజ్ఞేయాః పితామహాః ప్రపితామహాస్తథాదిత్యా ఇత్యేషావైదికీ శ్రుతిః॥ పైఠీనసిః॥ వసవః పితరోరుద్రాః పితామహా ఆదిత్యాః ప్రపితామహాయ ఏవం విద్వాన్ పితౄన్ యజతె వసవో రుద్రాఆదిత్యాశ్చాస్య ప్రీతాభవంతి॥ మనురపి॥ వసూన్వదంతితు పితౄన్

రుద్రేనేన పితామహః । ప్రపితామహం స్తథాదిత్యా శ్రుతిరేషా సనాతనీం
వ్యాసః॥ శ్లో॥ యథాగోషు ప్రణష్టాం వై వత్సో విందతి మాతరమ్। ఏవం శ్రాద్ధేష్వ
ముద్దిష్టం మంత్రః ప్రాపయతే పితౄన్॥ మత్స్యేపి॥ నామగోత్రం పితౄణాం తు
ప్రాపకం హవ్యకవ్యయోః। నామమంత్రాస్తథాఽఽదేశా భవాంతరగతానపి ప్రా
ణినః ప్రీణయంత్యేతే తదాకారత్వమాగతాన్। దేవో యదిపితా జాత శ్శుభకర్మాను
యోగతః। తస్యాన్నమమృతం భూత్వా దేవత్వేప్యనుగచ్ఛతి। దైత్యత్వే భోగ్యరూ
పేణ పశుత్వే తు తృణం భవేత్॥ శ్రాద్ధాన్నం వాయురూపేణ నాగత్వేప్యుపతిష్ఠతి।
పానం భవతి యక్షత్వే గృధ్రత్వే చ తథాఽఽమిషమ్। దనుజత్వే తథా మాంసం ప్రేతత్వే
రుధిరోదకమ్। మానుషత్వేన్నపానాది నానాభోగకరం తథా॥ రతిశక్తిః స్త్రియః
కాంతా భోజ్యం భోజనశక్తతా। దానశక్తి స్సవిభవా రూపమారోగ్యమేవ చ॥ శ్రా
ద్ధపుష్పమిదం ప్రోక్తం ఫలం బ్రహ్మసమాగమః॥ నామాని - దేవదత్తయజ్ఞదత్తా
దీని. మన్త్రాః - "తృప్యేతేవాత్రం" ఇత్యాదయః, ఆదేశాః - ఇదమన్నోదకమము
ష్మై భవత్విత్యేవమాది నిర్దేశాః, పుష్పం - అవాంతరఫలం, బ్రహ్మసమాగమః
బ్రహ్మప్రాప్తిః పరమఫలం ప్రోక్తమిత్యర్థః॥ హారీతః॥ కాలేప్యథాగతం పాత్రే
విధినా ప్రతిపాదితమ్। ప్రాప్నోత్యన్నం తథా దత్తం జంతుర్యత్రావతిష్ఠతే। యన్నా
మ్నా పారయే త్పిండం తంనయేద్బ్రహ్మశాశ్వతమ్॥ ఇతి ॥

శ్రాద్ధకర్మంబుకంటె శ్రేయస్కరంబగు కర్మంబు లేదు కానదానిం జేయ
నన్నివిధంబుల యత్నంబుగావించి నెరవేర్పవలయు. శ్రాద్ధంబు సేయువాఁడు చిరా
యుః పుత్రపౌత్రనామఐశ్వర్యంబు లిహంబునను బరంబునఁ బరాతుష్టియు వివిధ
శుభంబులను, యశంబునందు. "దేవపితృబ్రాహ్మణుల హుతాశనసహితంబుగఁ
దృప్తిపఱచు నతఁడు సర్వభూతాంతరాత్ముండగు విష్ణునిం జయించియాయుః కీర్తి
యశోబల స్వర్గ పశుపుత్ర ధనధాన్య సుఖశ్రీలఁ బడయు"నని యముండు తెల్పియు
న్నాఁడు. "ఎవ్వఁడు నిర్మలమనంబున శ్రాద్ధంబు సేయు నెంచునో యాతఁడు శ్రాద్ధ
ఫలముల బొందుననియు, శ్రాద్ధంబొనర్పఁ బ్రేరేపించువాఁడు, నమస్కరించువాఁడు
తుల్యంబుగఁ దత్ఫలంబుఁ గాంచు"నని బృహస్పతి చెప్పియున్నాఁడు. దీనిఁ జేయని
వానికులంబున వీరులు, నారోగ్యవంతులు, శతాయుష్మంతులు జనింపరు. అట్టివాని
రక్తంబును బితృదేవతలు పానమొనర్తురు. అన్యాయార్జితంబగు విత్తంబునఁ జేయఁ
బడు శ్రాద్ధంబువలనఁ జండాల పుల్కసులమాత్రము తృప్తినొనర్చినట్లగును.

"శుభాశుభకర్మలచే స్వర్గనరకంబులనున్న పితరులెట్లు కవ్యభోక్తృత్వసమర్థులగు దురు? పుత్రపౌత్రాదిదత్తాన్నపానాదులచే వారెట్లుతృప్తినందగలరు?" యని శంక వొడమవచ్చును. అదిసహజము. మనము శ్రాద్ధములందు పితృపితామహ ప్రపితామహుల నావాహనగావించి వారికై ఆసనభోజన పిండప్రదానము లొనర్తుము తండ్రి పంచభూత స్థూలదేహమును విడిచి వసురూపమంది ద్యులోకమున నుండును. పితామహుండు రుద్రరూపంబును, ప్రపితామహుండాదిత్యరూపంబును బొందియుందురు. వారలదేహంబులు తేజోవాయురూప భూతంబులైయుండు, మనముచేయు శ్రాద్ధాదికర్మ లీలోకసంబంధముచే స్థూలములు. శ్రాద్ధమునకై బ్రాహ్మణుల నిమంత్రించి వారియందు పితృపితామహ ప్రపితామహాదుల స్థూలరూప నామములకు వసురుద్రాదిత్యరూపములఁజేర్చి యుచ్చరించి యావాహన మొనర్తుము. ప్రతి మానవునియందును ప్రాణశక్తియుండును. దానిశక్తియఖండము. దీనినే (Personal Magnetism) అనియందురు. యోగాభ్యాసమున నీశక్తినివృద్ధిబొందించిన జగత్త్రయముగూడ జేయవచ్చును. అట్టిమనశ్శక్తిచేతను మంత్రబలముచేతను నాహ్వానింపఁబడిన పితరులు తమతేజోవాయురూపమునవచ్చి యాబ్రాహ్మణులం బ్రవేశించి తృప్తినందుదురు. అట్టిశక్తిద్వయముచే నొసంగు తిలాంజలులు మున్నగునవి వారినిఁగూడచేరును. శబ్దవిస్తారకయంత్రముకడ మనముచ్చరించు శబ్దపు గాలులు విద్యుల్లీనమై వాయువుంజేరి తత్తరంగములలోవచ్చి శబ్దగ్రాహక యంత్రపుఁ దంత్రిచే లాగఁబడి యంత్రమున శబ్దతరంగములుగమారి యందున్న జనులచెవుల బడునట్లే మనుజ మనోగతంబులగు భావనలు ప్రాణమంత్రశక్తులతోఁగూడి పితరు లెందున్న నటకేగి వారిఁజేరును. శిలాదుల మనముచేయు విష్ణ్వావాహనాదులు, మనమొసగు షోడశోపచార పూజాదులు సఫలంబులెట్లయగును. నిమంత్రితులగు బ్రాహ్మణులను నీలోకస్థూలదేహధారులైనను శ్రాద్ధకర్మాంతమువరకుఁ బితృభావనతోఁ ద్రికరణశుద్ధితోఁ జూతుము 'యద్భావం తద్భవతి' ఇందుమనోదృఢభావమే ప్రధానము.

ఇట్టిది భారతీయులకు జనపరంపరాదిగ స్వాభావికము. పితరు లేలోకమున నేరూపమున నుందురో నాలోకగుణానుసార రూపముతో మనమిచ్చు భోజనాదులు చేరును. వారు దేవత్వమందిన యమృతరూపమునను, నాగలోకముననున్న వాయురూపమునను, నీలోకమున మనుష్యరూపముననున్న మనమిచ్చు స్థూలాన్నరూపమునను, పశుపక్షి జలచరాదుల రూపముననున్నఁ దత్తదాహార రూపమునను, ప్రేత

త్వమునుబొందియున్న రక్తరూపమునను వారిఁజెందుచు. అందుచే శ్రాద్ధాదుల దగ్నౌకరణ బ్రాహ్మణభోజన పిండప్రదానమనెడి కర్మక్రియముల నాచరింపజేసిరి దీనివలన పితరులెందున్నను వారిజేరు ముఖ్యావకాశముండును. శ్రాద్ధఫలమనంతము నక్షయము.

—o—

గయా క్షేత్ర ప్రశంస.

శ్రీ మహాగరుడ పురాణం పూర్వఖండం - అధ్యాయం ౮౧

— సంక్షేపతో గంగాది సర్వతీర్థ వర్ణనమ్. —

సూతఉవాచ॥ సర్వతీర్థానివక్ష్యామి గంగా తీర్థోత్తమోత్తమా। సర్వత్ర
సులభా గంగా త్రిషుస్థానేషు దుర్లభా॥ ౧॥ గంగాద్వారే ప్రయాగేచ గంగా
సాగర సంగమే। ప్రయాగం పరమం తీర్థం మృతానాం భుక్తిముక్తిదం॥ ౨ ।
సేవనాత్కృత పిండానాం పాపచిత్కామదం నృణాం। వారాణసీ పరంతీర్థం విశ్వేశో
యత్రకేశవః॥ 3 ॥ కురుక్షేత్రం పరంతీర్థం దానాద్యైర్భుక్తి ముక్తిదం। ప్రభాసం
పరమంతీర్థం సోమనాథోహి తత్రచ॥ ౪ ॥ ద్వారకాచపురీరమ్యా భుక్తిముక్తి ప్రదా
యికా॥ ప్రాచీ సరస్వతీపుణ్యా సప్తసారస్వతం పరం॥ ౫ ॥ కేదారం సర్వపాప
ఘ్నం సం(శం) బలగ్రామ ఉత్తమః। నరనారాయణం తీర్థం ముక్త్యైబదరి కాశ్ర
మః॥ ౬ ॥ శ్వేతద్వీపంపురీ మాయానైమిశం పుష్కరం పరం। అయోధ్యా
చార్ఘ్యతీర్థంతు చిత్రకూటంచ గోమతీ॥ ౭ ॥ వైనాయకం మహాతీర్థం రామగిర్యా
శ్రమం పరం। కాంచీపురీ తుంగభద్రా శ్రీశైలం సేతుబంధనం॥ ౮ ॥ రామేశ్వరం
పరంతీర్థం కార్తికేయం యథోత్తమం। భృగుతుంగం కామతీర్థం తీర్థం చామర కంట
కం॥ ౯ ॥ ఉజ్జయిన్యాం మహాకాలః కుబ్జకే శ్రీధరోహరిః। కుబ్జామ్రకం మహా
తీర్థం కాలసర్పిశ్చకామదం॥ ౧౦ ॥ మహాకేశీచకావేరీ చంద్రభాగా విపాశయా॥
ఏకామ్రం చ తథాతీర్థం బ్రహ్మేశ దేవకోటకం॥ ౧౧ ॥ మథురాచ పురీరమ్యా
శోణశ్చైవ మహానదః॥ జంబూసరో మహాతీర్థం తాని తీర్థాని విద్ధిచ॥ ౧౨ ॥ సూర్యః
శివోగణోదేవీ హరిర్యత్రచ తిష్ఠతి ఏతేషుచ యథాన్యేషు స్నానం దానం జప
స్తపః॥ ౧౩ ॥ పూజా శ్రాద్ధం పిండదానం సర్వంభవతి చాక్షయం. శాలగ్రామం
సర్వదర స్యాత్తీర్థా పశుపతేః పరం॥ ౧౪ ॥ కోకాముఖంచ వారాహం భాం

(భుం) డీరం స్వామి సంజ్ఞకం। లోహార్గళం మహావిష్ణుర్మందరే మధుసూదనః॥ ౧౫ ॥ కామరూపం మహాతీర్థం (కామాఖ్యా) యత్ర తిష్ఠతి। పుండ్రవర్ధనకం తీర్థం కార్తికేయశ్చ యత్రచ॥ ౧౬ ॥ విరజస్తు మహాతీర్థం తీర్థం శ్రీ పురుషోత్తమం మహేంద్రపర్వతస్తీర్థం కావేరీచ నదీపరా॥ ౧౭ ॥ గోదావరీ మహాతీర్థం పయోష్ణీవరదా నదీ। వింధ్యః పాపహరం తీర్థం నర్మదాభేద ఉత్తమః॥ ౧౮ ॥ గోకర్ణం పరమం తీర్థం తీర్థం మాహిష్మతీపురీ। కాలంజరం మహాతీర్థం శుక్లతీర్థ మనుత్తమం॥ ౧౯ ॥ కృతే శౌచే ముక్తిదంచ శార్ఙ్గధారీ తదంతికే। విరజం సర్వదం తీర్థం స్వర్ణాక్షం తీర్థ ముత్తమం॥ ౨౦ ॥ నందితీర్థం ముక్తిదంచ కోటితీర్థ ఫలప్రదం। నాసిక్యంచ మహాతీర్థ గోవర్ధనమతః పరం॥ ౨౧ ॥ కృష్ణవేణీ భీమరథీ గండకీ యా త్విరావతీ। తీర్థం బిందుసరః పుణ్యం విష్ణుపాదోదకం పరం। ౨౨ ॥ బ్రహ్మధ్యానం పరం తీర్థం తీర్థమింద్రియ నిగ్రహః। దమస్తీర్థంతు పరమం భావశుద్ధిః పరం తథా॥ ౨౩ ॥ జ్ఞానహ్రదే ధ్యానజలే రాగద్వేష మలాపహే। యః స్నాతి మానసే తీర్థ సయాతి పరమాంగతిం॥ ౨౪ ॥ ఇదం తీర్థమిదం నేతి యే నరా భేద దర్శినః। తేషాం విధీయతే తీర్థగమనం తత్ఫలంచయత్॥ ౨౫ ॥ సర్వం బ్రహ్మేతి యోఽవేత్తి నాతీర్థం తస్యకించన। ఏతేషు స్నానదానాని శ్రాద్ధం పిండమథాక్షయం॥ ౨౬ ॥ సర్వానద్యః సర్వశైలాః తీర్థం దేవాదిసేవితం। శ్రీరంగం చ హరేస్తీర్థం తాపీ శ్రేష్ఠా మహానదీ॥ ౨౭ ॥ సప్తగోదావరం తీర్థం తీర్థం కోణగిరిః పరం। మహాలక్ష్మీర్యత్ర దేవీ ప్రణీతా పరమానదీ॥ ౨౮ ॥ సహ్యాద్రౌ దేవదేవేశ ఏకవీరః సురేశ్వరీ। గంగాద్వారే కుశావర్తే వింధ్యకే నీలపర్వతే॥ ౨౯ ॥ స్నాత్వా కనఖలే తీర్థే సభవేన్న పునర్భవే। సూతఉవాచ॥ ఏతాన్యన్యాని తీర్థాని స్నానాద్యైః సర్వదానిహి॥ ౩౦ ॥ శ్రుత్వాఽబ్రువిద్ధరేర్బ్రహ్మ వ్యాసం దక్షాదిసంయుతం। ఏతాన్యుక్త్వాచ తీర్థాని పునస్తీర్థోత్తమోత్తమమ్॥ గయాఖ్యం ప్రాహసర్వేషా మక్షయం బ్రహ్మలోకదం॥ ౩౧ ॥ ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సర్వతీర్థ మాహాత్మ్యం నామైకాశీతి తమోఽధ్యాయః॥

గంగాతీర్థము, గంగాద్వారము, ప్రయాగ, గంగాసాగర సంగమమను మూడు చోట్ల గంగదుర్లభము. అచ్చటిగంగ సులభంబుగ ముక్తినిచ్చును. మృతులగు వారికి భుక్తిముక్తుల నిచ్చుటలోఁ బ్రయాగ శ్రేష్ఠమైనది. కాశికాపురియందు శివకేశవులుందురు. అయ్యదియు శ్రేష్ఠమైనతీర్థము. కురుక్షేత్రమున దానాదులు

చేయు భుక్తియు ముక్తియునబ్బు. ప్రభాసము, సోమనాథపురము, ద్వారక, ప్రాచీ సరస్వతీ, సప్తసారస్వతము, కేదారము, శంబలగ్రామము, బదరికాశ్రమము, శ్వేతద్వీపము, మాయానైమిషము, పుష్కరము, అయోధ్య, చిత్రకూటము, గోమతి, వైనాయకము, రామగిర్యాశ్రమము, కాంచి, తుంగభద్ర, శ్రీశైలము, సేతువు, రామేశ్వరము, కార్తికేయము, భృగుతుంగము, కామతీర్థము, ఉజ్జయిని, కుబ్జకము, కుబ్జామ్రకము, కాలసర్పి, మహాకేశి, కావేరి, చంద్రభాగా, విపాశ, ఏకామ్రము, బ్రహ్మేశము, దేవకోటకము, మధుర, శోణనది, మహానది, జంబూసరస్సు, శాలగ్రామము, కోకాముఖము, వారాహము, భాండీరము, లోహదండము, మందరము, కామరూపము కామము, పుండ్రవర్ధనము, విరజ, మహేంద్రపర్వతము, గోదావరి, వింధ్యము, గోకర్ణము, మాహిష్మతి, కాలంజరము, శుక్లతీర్థము, స్వర్ణాక్షము, నందితీర్థము, కోటితీర్థము, నాసిక్యము, గోవర్ధనము, కృష్ణవేణి భీమరథి, గండకీ, ఇరావతి, బిందుసరము, విష్ణుపాదోదకము, అను తీర్థములు శ్రేష్ఠములై భుక్తియు, ముక్తియు, నొసంగును. వీనికన్న బ్రహ్మధ్యానముత్తమము, దానికన్న నింద్రియనిగ్రహము, దానికన్న దమము, అంతకన్న జ్ఞానసిద్ధియు, నుత్తమములు. మానసతీర్థంబున ధ్యానజలంబుచే రాగద్వేషమలములను గడిగినవాఁడే యుత్తముఁడు, దుఃఖాతీతుఁడు. పైతీర్థంబుల స్నాన, దాన శ్రాద్ధ, పిండప్రదానమొనరించిన ముక్తిగలుగును. అన్నిటికన్న గయాక్షేత్ర తీర్థంబుత్తమంబు. దీనిసేవింప బ్రహ్మసాయుజ్యంబు ప్రాప్తించును.

శ్రీగరుడ మహాపురాణం పూర్వఖండం - అధ్యాయం ౮౨.

బ్రహ్మోవాచ - సారాత్సారతరం వ్యాసగయామాహాత్మ్యముత్తమం। ప్రవక్ష్యామి సమాసేన భుక్తిముక్తిప్రదం శ్రుణు॥ ౧ ॥ గయాసురోఽభవత్పూర్వం వీర్యవాన్పరమః సచ। తపస్తప్యన్మహాఘోరం సర్వభూతోపతాపనం॥ ౨ ॥ తత్త్వస్తాపితా దేవాస్తద్వధార్థం హరింగతాః। శరణం హరిరూచే తాన్ భవిత్యం శివాత్మభిః॥ 3 ॥ పాత్యతేఽస్య మహాదేహో తథేత్యూచుః సురాహరిం। కదాచిచ్ఛివపూజార్థం క్షీరాబ్ధేః కమలానిచ॥ ౪ ॥ ఆనీయ కీకటే దేశే శయనం చాకరోద్బలీ। విష్ణుమాయా విమూఢోఽసౌ గదయా విష్ణునాహతః॥ ౫ ॥ అతో గదాధరో విష్ణుః గయాయాం ముక్తిదః స్థితః। తస్య దేహో లింగరూపీ స్థితః శుద్ధః పితామహః॥ ౬ ॥ జనార్దనశ్చ కాలేశస్తథాన్యః ప్రపితామహః। విష్ణురాహాథ మర్యాదాం పుణ్యాక్షే

త్రిం భవిష్యతి॥ ౭॥ యజ్ఞం శ్రాద్ధం పిండదానం స్నానాది కురుతే నరః। సస్వర్గం బ్రహ్మలోకం చ గచ్ఛేన్న నరకం నరః॥ ౮॥ గయాతీర్థం పరం జ్ఞాత్వా యాగం చక్రే పితామహః బ్రాహ్మణాన్పూజయామాస ఋత్విగర్థముపాగతాన్॥ ౯॥ మహానదీం రసవహాం సృష్ట్వా వాప్యాదికం తథా। భక్ష్యభోజ్యఫలాదీంశ్చ కామధేనుం తథాసృజత్॥ ౧౦॥ పంచకోశం గయాక్షేత్రం బ్రాహ్మణేభ్యో దదౌ విభుః। ధర్మయాగేషు లోభాత్తు ప్రతిగృహ్య ధనాదికం॥ ౧౧॥ స్థితా విప్రాస్తదా శప్తా గయాయాం బ్రాహ్మణాస్తతః మాభూత్త్రిపురుషీ విద్యా మాభూత్త్రిపురుషం ధనం॥ ౧౨॥ యుష్మాకం స్యాద్వారివహా నదీపాషాణ పర్వతాః। శప్తైస్తు ప్రార్థితో బ్రహ్మనుగ్రహం కృతవాన్ప్రభుః॥ ౧౩॥ లోకాః పుణ్యాగయాయాం హి శ్రాద్ధినో బ్రహ్మలోకగాః॥ యుష్మాన్యే పూజయిష్యంతి తైరహం పూజితః సదా॥ ౧౪॥ బ్రహ్మజ్ఞానం గయాశ్రాద్ధం గోగృహే మరణం తథా। వాసః పుంసాం కురుక్షేత్రే ముక్తిరేషా చతుర్విధా॥ ౧౫॥ సముద్రాః సరితః సర్వా వాపీకూపహ్రదాస్తథా। స్నాతుకామా గయాతీర్థం వ్యాసయాంతి నసంశయః॥ ౧౬॥ బ్రహ్మహత్యా సురాపానం స్తేయం గుర్వంగనాగమః। పాపం తత్సంగజం సర్వం గయాశ్రాద్ధాద్వినశ్యతి॥ ౧౭॥ అసంస్కృతా మృతా యే చ పశుచోరహతాశ్చ యే। సర్పదష్టా గయాశ్రాద్ధాన్ముక్తాః స్వర్గం వ్రజంతి తే॥ ౧౮॥ గయాయాం పిండదానేన యత్ఫలం లభతే నరః। నతచ్ఛక్యం మయావక్తుం వర్షకోటి శతైరపి॥ ౧౯॥ ఇతి శ్రీగారుడే - మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారఖండే గయామాహాత్మ్యం నామద్వ్యశీతితమోఽధ్యాయః॥

— గయా శ్రాద్ధ మహిమ. —

తొల్లిగయుఁడను రాక్షసుండు మహాబలపరాక్రమవంతుఁడుగలఁడు. ఆతండు శివునిఁగూర్చి ఘోరతపంబుచేసెను తత్తపోగ్నిజ్వాలలు స్వర్గలోకంబువరకు వ్యాపించినవి. దానితాపాధిక్యమునకు ముల్లోకంబులు తల్లడిల్లినవి. దేవతలప్పుడు శ్రీమహావిష్ణువుకడకేగి మొరలిడిరి. విష్ణువంతట వారికభయమిచ్చి పంపెను. గయుండు క్షీరాబ్ధియందలి కమలములఁ దెచ్చుచు విష్ణుమాయా మోహితుఁడై కీకటదేశంబున (గయ) శయనించియుండెను. అట్టిసమయమున విష్ణువు వానిఁ దనగదచే సంహరించెను. అతని మృతకళేబరము పంచక్రోశప్రమాణ దూరదేశము నావరించి పడియుండెను. అదియే గయాక్షేత్రము. (కీకటదేశము) అందు గదాధరుండై

విష్ణుండు ముక్తినొసఁగు నిమిత్తము నిలిచెను. గయుని దేహంబంత లింగరూపంబు నందెను. హరిహర బ్రహ్మలందే నిలిచిరి. విష్ణువునంతట నాక్షేత్రమున యజ్ఞ శ్రాద్ధపిండప్రదాన దానంబులొనరించువారు బ్రహ్మలోకంబు బొందుదురని మర్యాదావాక్యంబులఁ దెలిపెను. బ్రహ్మయు నందు యజ్ఞంబు గావించి బ్రాహ్మణుల నర్చించి ఋత్విజుల నర్థతృప్తులఁగావించె. పితామహుఁడంతు భక్ష్యభోజ్య ఫలాదులను గామధేనువును సృజించి ద్విజుల కైదుక్రోసుల దూరక్షేత్ర మొసఁగెను. అధర్మయజ్ఞంబున బ్రాహ్మణులు లోభంబున నత్యధికధనాదుల గ్రహించియుఁ దృప్తిఁ జెందనివారగుట వలన నజుండు వారివంశములు మూఢుతరములు విద్యాధన హీనగఁ బొందునట్లును వారిదేశము నదీపాషాణపర్వత మయమగునట్లును శపించెను. అంత విప్రులు ప్రార్థింప శాపంబు మరలింపఁబడెను. గయ యందెవరు శ్రాద్ధంబు చేయుదురో వారు బ్రహ్మలోకంబుఁ జేరుదురు. అందలివిప్రుల నెవరుపూజింతురో వారలందు బ్రహ్మపూజకర్త్తలగుదురు ముక్తి నాల్గువిధంబులు, (౧) బ్రహ్మజ్ఞానము, (౨) గయాశ్రాద్ధము, (3) గోశాలయందలి మరణము, (౪) కురుక్షేత్రనివాసము. సముద్రనదీ సరోవాపీ కూపప్రవాద స్నానఫలంబులన్నియు గయాతీర్థంబునఁగలుగును. బ్రహ్మహత్య సురాపాన చౌర్య గురుపత్నీ సంగమాది పాతకంబులు సహితము గయాశ్రాద్ధంబు చేయుటచే నశించును. గయాశ్రాద్ధంబుచే మృతులై సంస్కారములేనివారు, చోరహతులు, సర్పదష్టులుకూడ స్వర్గముం జేరుదురు, గయలోఁబిండప్రదానంబుచేయుటచేఁ గలుగు సుకృతంబు కోటిసంవత్సరములు వర్ణించి చెప్పుటకును సాధ్యముకాదని బ్రహ్మ వ్యాసులకుఁజెప్పెను.

శ్రీమహాగరుడపురాణం - పూర్వఖండ - అధ్యా. ౮౬

బ్రహ్మోవాచ- యేయం ప్రేతశిలాఖ్యాతా గయాయాం సా త్రిధాస్థితా। ప్రభాసే ప్రేతకుండే చ గయాసుర శిరస్యపి॥ ౧ ॥ ధర్మేణధారితా భూత్యై సర్వదేవమయీ శిలా। ప్రేతత్వాం యేగతా స్వాణాం మిత్రాద్యా బాంధవాదయః॥ ౨ ॥ తేషాముద్ధరణార్థాయ యతః ప్రేతశిలాశుభా। అతోఽత్రమునయో భూపా రాజపత్న్యాదయఃసదా॥ 3 ॥ తస్యాం శిలాయాం శ్రాద్ధాదికర్తారో బ్రహ్మలోకగాః। గయాసురస్యయన్ముండం తస్యపృష్ఠే శిలాయతః॥ ౪ ॥ ముండపృష్ఠో గిరిస్తస్మాత్సర్వదేవమయోహ్యయం। ముండపృష్ఠస్య పాదేషు యతో బ్రహ్మ సరోముఖాః॥ ౫ ॥ అరవిందవనం తేషు తేనచైవోపలక్షితః। అరవిందో గిరిర్నామ క్రౌంచపాదాంకితో

యతః॥ ౬ ॥ తస్మాన్నగ్నిః క్రౌంచపాదః పితౄణాం బ్రహ్మలోకదః। గదాధరాదయో దేవా ఆద్యాశ్చ దావ్యవస్థితాః॥ ౭ ॥ శిలారూపేణ చావ్యక్తా స్తస్మాద్దేవ మయీ శిలా। గయాశిరశ్ఛాదయిత్వా గురుత్వాదాస్థితా శిలా॥ ౮ ॥ కాలాంతరేణావ్యక్తశ్చ స్థితఆదిగదాధరః మహారుద్రాది దేవైస్తు అనాదినిధనో హరిః ॥ ౯ ॥ ధర్మసంరక్షణార్థాయ అధర్మాది వినష్టయే। దైత్యరాక్షసనాశార్థం మత్స్యః పూర్వం యథా భవత్.౧౦॥ కూర్మోవరాహో నృహరిర్వా మనోరామప్రాజ్ఞితః, యథా దాశరథీ రామః కృష్ణోబుద్ధోఽథ కల్క్యపి ౧౧ ॥ తథావ్యక్తోఽవ్యక్తరూప ఆసీదాదిగదాధరః। ఆదిరాదా పూజితోఽత్ర దేవైర్బ్రహ్మాదిభిర్యతః ౧౨ ॥ పాద్యాద్యైర్గంధ పుష్పాద్యైరర్చ ఆదిగదాధరః। గదాధరం సుసైః సార్ధమాద్యం గత్వాదదాతి యః ౧౩ ॥ అర్ఘ్యం పాత్రంచ పాద్యంచ గంధపుష్పంచ ధూపకం। దీపం నైవేద్యముత్కృష్టం మాల్యాని వివిధానిచ॥ ౧౪ ॥ వస్త్రాణిమకుటం ఘంటా చామరం ప్రేక్షణీయకం। అలంకారాదికం పిండమన్నదానాదికం తథా॥ ౧౫ ॥ తేషాం తావద్ధనం ధాన్యమాయురారోగ్య సంపదః। పుత్రాదిసంతతిః శ్రేయోవిద్యార్థం కామమూప్సితం॥ ౧౬ ॥ భార్యాస్వర్గాదివాసశ్చ స్వర్గాదాగత్యరాజ్యకం। కులీన సత్వసంపన్నో రణేమృద్ధితశాత్రవః॥ ౧౭ ॥ వధబంధవినిర్ముక్తశ్చాంతే మోక్షమవాప్నుయాత్। శ్రాద్ధపిండాదికర్తారః పితృభిర్బ్రహ్మలోకగాః॥ ౧౮ ॥ జగన్నాథం యేఽర్చయంతి సుభద్రాం బలభద్రకం। జ్ఞానం ప్రాప్యశ్రియం పుత్రాన్ వ్రజంతి పురుషోత్తమం॥ ౧౯ ॥ పురుషోత్తమరాజస్య సూర్యస్యచ గణస్యచ। పురతస్తత్ర పింశాది పితౄణాం బ్రహ్మలోకదః॥ ౨౦ ॥ నత్వా కపర్ది విఘ్నేశం సర్వవిఘ్నైః ప్రముచ్యతే। కార్తికేయం పూజయిత్వా బ్రహ్మలోక మవాప్నుయాత్॥ ౨౧ ॥ ద్వాదశాదిత్య మభ్యర్చ్య సర్వరోగైః ప్రముచ్యతే। వైశ్వానరం సమభ్యర్చ్య ఉత్తమాం దీప్తి మాప్నుయాత్॥ ౨౨ ॥ రేవంతం పూజయిత్వాథ అశ్వానాప్నోత్యనుత్తమాన్। అభ్యర్చ్యేంద్రం మహైశ్వర్యం గౌరీం సౌభాగ్యమాప్నుయాత్॥ ౨౩ ॥ విద్యాం సరస్వతీం ప్రాప్య లక్ష్మీం సంపూజ్యచ శ్రియా। గరుడం చ సమభ్యర్చ్య విఘ్నవృందాత్ప్రముచ్యతే॥ ౨౪ ॥ క్షేత్రపాలం సమభ్యర్చ్య గ్రహ వృందైః ప్రముచ్యతే। ముండపృష్ఠం సమభ్యర్చ్య సర్వ కామ మవాప్నుయాత్॥ ౨౫ ॥ నాగాష్టకం సమభ్యర్చ్య నాగదష్టో విముచ్యతే। బ్రహ్మాణం పూజయిత్వా చ బ్రహ్మలోక మవాప్నుయాత్॥ ౨౬ ॥ బలభద్రం సమభ్యర్చ్య బలారోగ్య మవాప్నుయాత్। సుభద్రాం పూజయిత్వాతు సౌభాగ్యం పరమాప్నుయాత్॥ ౨౭ ॥

సర్వాన్ కామానవాప్నోతి సంపూజ్య పురుషోత్తమం। నారాయణంతు సంపూజ్య నరాణామధిపోభవేత్॥ ౨౮ ॥ స్పృష్ట్వానత్వా నరాసింహం సంగ్రామే విజయీ భవేత్। వరాహం పూజయిత్వాతు భూమిరాజ్యమవాప్నుయాత్॥ ౨౯॥ మాలా విద్యాధరౌ స్పృష్ట్వా విద్యాధరపదంలభేత్। సర్వాన్కామానవాప్నోతి సంపూజ్యాది గదాధరం॥ ౩౦ ॥ సోమనాథం సమభ్యర్చ్య శివలోక మవాప్నుయాత్। రుద్రేశ్వరం నమస్కృత్య రుద్రలోకే మహీయతే॥ ౩౧॥ రామేశ్వరం నరోనత్వా రామవత్సుప్రియోభవేత్। బ్రహ్మేశ్వరం నరః స్తుత్వాబ్రహ్మలోకాయ కల్ప్యతే॥ ౩౨॥ కాలేశ్వరం సమభ్యర్చ్య నరః కాలంజరోభవేత్। కేదారం పూజయిత్వాతు శివలోకే మహీయతే॥ ౩౩॥ సిద్ధేశ్వరం చ సంపూజ్య సిద్ధసిద్ధిపురం వ్రజేత్। ఆద్యైరుద్రాదిభిః సార్ధం దృష్ట్వా హ్యాదిగదాధరం॥ ౩౪ ॥ కులానాం శత ముద్ధృత్యనయే ద్బ్రహ్మపురం నరః। ధర్మార్థీ ప్రాప్నుయాద్ధర్మ మర్థార్థీ చార్థమాప్నుయాత్॥ ౩౫॥ కామాన్ సంప్రాప్నుయాత్కామీ మోక్షార్థీ మోక్షమాప్నుయాత్। రాజ్యార్థీ రాజ్యమాప్నోతి శాంత్యర్థీశాంతి మాప్నుయాత్॥ ౩౬ ॥ సర్వ మాప్నోతి సంపూజ్యాదిగదాధరం। పుత్రాన్ పుత్రార్థినీ స్త్రీచ సౌభాగ్యం చతద ర్థినీ॥ ౩౭ ॥ వంశార్థినీ చ వంశాన్వైప్రాప్యార్చ్యాది గదాధరం। శ్రాద్ధేన పిండదానేన అన్నదానేన వారిదః॥ ౩౮ ॥ బ్రహ్మలోక మవాప్నోతి సంపూజ్యాదిగదాధరం। పృథివ్యాం సర్వతీర్థేభ్యో యథాశ్రేష్ఠా గయాపురీ। ౩౯॥ తథాశిలాది రూపశ్చ శ్రేష్ఠశ్చైవగదాధరః॥ తస్మిన్ దృష్టే శిలాదృష్టా యతఃసర్వం గదాధరః॥౪౦

ఇతిశ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే - ఆచారకాండే గయామాహాత్మ్యం నామషడశీతి తమోఽధ్యాయః.

శ్రీమహావిష్ణువాస్థిత గదాహతుండగు గయుని ప్రేతదేహము శిలారూప మంది త్రిభాగములఁ బ్రసిద్ధికెక్కెను. ఆతనిశిరము ప్రభాసప్రేతకుండమయ్యెను. సర్వదేవమయంబై యాశిల భూతములకౌఁ ఆకు ధర్మయుతంబైయున్నది. ఆప్రేతశిల ప్రేతత్వమందిన జనులనుద్ధరించును. అందుమునులు, రాజులు రాజపత్నులు మున్నగువారలు శ్రాద్ధమొనరించి బ్రహ్మలోకమునందిరి. శిరసునకు గ్రిందిభాగ మగు వక్షస్థలము శిలారూపమై గిరిరూపమందెను. అదియు సర్వదేవతా మయంబై వెలసె. దీనికథోభాగము (పాదము) శిలారూపమై బ్రహ్మసరోవరాదులకు నెల వయ్యెను. ఆసరస్సులలోఁ గమలమండంబులు కమలవండువు సేయుచుండు,

అందరవింద గిరియొందు క్రౌంచపదచిహ్నితమై పితరులకు బ్రహ్మపదము నొసంగు నదై యొప్పును. శిరసుకడ గదాధరాది దేవతలు నిలిచియున్నారు. గదాధరుం డగు విష్ణుండు ధర్మసంరక్షణార్థము నధర్మనాశనార్థము తొలినుండి నిలిచి యుండియు న్నాఁడు అతండు సృష్ట్యాదినుండియు రాక్షస సంహారణార్థము మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ, శ్రీరామ, కృష్ణ, బౌద్ధ, కల్క్యవతా రంబులంది వ్యక్తావ్యక్తరూపుఁడై యున్నవాఁడు. అతఁడు బ్రహ్మాదులచేఁ బూజింపఁబడెను.

ఎవఁడు గదాధరునకర్ఘ్యపాద్యాద్యాచమనీయ స్నాన గంధపుష్పాక్షత ధూప దీపనైవేద్య తాంబూల నీరాజన మాల్యవస్త్ర కిరీట ఘంటాచామరాదుల షోడశోప చారంబులనర్చించి పిండప్రదాన మాచరించునో యతఁడు ధనధాన్యాయురారోగ్య పుత్రాదుల నందఁగలఁడు కోరినకోరికలన్నియు నందు గదాధరునర్చింప నెరవే రును జగన్నాథ బలభద్ర సుభద్రలఁ బూజించిన జ్ఞానంబు లభించు. సూర్యగణ పురుషోత్తముల నెదుట పిండప్రదానముసేయ బ్రహ్మసాయుజ్యంబుగలుగు. కపర్ది విఘ్నేశ కార్త్తికేయులఁ బూజింప విఘ్నములుదొలఁగి బ్రహ్మలోకంబు సిద్ధించు ద్వాదశాదిత్యార్చనంబున సర్వరోగములు దొలఁగు వైశ్వానరు నర్చింప. గాంతి మంతుంటగు. రేవంతుని, మహేంద్రుని, గౌరిని, లక్ష్మిని, సరస్వతిని, గరుడ క్షేత్రపాలక నాగాష్టక బలభద్రుల నర్చింప అష్టైశ్వర్యసౌభాగ్యవిద్యా సంపదవిఘ్న గ్రహాభయ వాగాభయ బ్రహ్మలోకారోగ్య బలములబ్బును. దశావతారముల నర్చింప సంగ్రామ విజయరాజ్యాధిపత్య విద్యాధర పదములబ్బును. నారాయణు నర్చింప నరాధిపత్యము గలుగు. ఏయేదేవత నర్చించిన నేయేఫలములబ్బునో యాయాఫలముల నాదేవతల గదాధరునందావహించి యర్చించినఁ బొందఁదురు.

—♦—

గయాక్షేత్ర యాత్రా వర్ణనము — తత్ఫలము.

—♦ పంచకోశపరిమితి గయాక్షేత్రస్థిత యాత్రావర్ణనం. ♦—

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం అద్యాయం ౮3.

బ్రహ్మోవాచ॥ కీకటేషు గయా పుణ్యా పుణ్యం రాజగృహం వనం। విష యశ్చారణః పుణ్యో నదీనాంచ పునః పునా॥ ౧ ॥ ముఁడపృష్ఠంతు పూర్వ

స్మిన్పశ్చిమే దక్షిణోత్తరే। సార్ధక్రోశద్వయంమానం గయాయాం పరికీర్తితం॥ ౨ ॥ పంచక్రోశం గయాక్షేత్రం క్రోశమేకం గయాశిరః। తత్రపిండ ప్రదానేన తృప్తిర్భవతి శాశ్వతీ॥౩। నాగాజ్జనార్దనాచ్చైవ కూపాచ్చోత్తరమానసాత్॥ ఏతద్గయాశిరః ప్రోక్తంఫల్గుతీర్థం తముచ్యతే॥౪॥ తత్రపిండప్రదానేన పితౄణాం పరమాగతిః।గయాగమనమాత్రేణ పితౄణామనృణోభవేత్॥౫॥ గయాయాం పితృరూపేణ దేవదేవోజనార్దనః। తందృష్ట్వా పుండరీకాక్షం ముచ్యతేవైఋణత్రయాత్॥౬॥ రథమార్గం గయాతీర్థే దృష్ట్వారుద్రపదాదికే।, కాలేశ్వరం చ కేదారం పితౄణామనృణో భవేత్॥ ౭ ॥ దృష్ట్వాపితామహం దేవంసర్వపాపైః ప్రముచ్యతే। లోకం త్వనామయం యాతిదృష్ట్వాచ ప్రపితామహం॥౮॥ తథాగదాధరం దేవంమాధవం పురుషోత్తమం॥ తంప్రణమ్య ప్రయత్నేన నభూయో జాయతే నరః॥ ౯॥ మౌనాదిత్యంమహాత్మానం కనకార్కం విశేషతఃదృష్ట్వామానేన విప్రర్షే పితౄణా మనృణోభవేత్॥౧౦॥ బ్రహ్మాణం పూజయిత్వాచ బ్రహ్మలోక మవాప్నుయాత్। గాయత్రీం ప్రాతరుత్థాయ యస్తు పశ్యతిమానవః॥ ౧౧ ॥ సంధ్యాం కృత్వా ప్రయత్నేన సర్వవేద ఫలంలభేత్। సావిత్రీంచైవమధ్యాహ్నేదృష్ట్వా దానఫలంలభేత్॥౧౨॥ సరస్వతీంచ సాయాహ్నే దృష్ట్వాదానఫలం లభేత్। నగస్థమీశ్వరందృష్ట్వా పితౄణామనృణో భవేత్॥ ౧౩ ॥ ధర్మారణ్యం ధర్మమీశం దృష్ట్వా స్యాదృణనాశనః। దేవం గృధ్రేశ్వరం దృష్ట్వాకోన ముచ్యేతబంధనాత్॥౧౪॥ ధేనుందృష్ట్వా ధేనువనేబ్రహ్మలోకం నయేత్పితౄన్। ప్రభాసేశం ప్రభాసేవ దృష్ట్వాయాతి పరాంగతిం। ౧౫ ॥ కోటీశ్వరం చాశ్వమేధం దృష్ట్వాస్యాదృణనాశనః। స్వర్గద్వారేశ్వరందృష్ట్వా ముచ్యతే భవబంధనాత్॥ ౧౬ ॥ కామేశ్వరం గదాలోలం దృష్ట్వా స్వర్గమవాప్నుయాత్ బ్రహ్మేశ్వరం తథాదృష్ట్వాముచ్యేతబ్రహ్మహత్యయా॥౧౭॥ ముండపృష్ఠే మహాచండీం దృష్ట్వాకామానవాప్నుయాత్ ఫల్గ్వీశం ఫల్గుచండీంచగౌరీం దృష్ట్వాచ మంగలామ్॥౧౮॥ గోమంతం గోపతిం దేవంపితౄణా మనృణోభవేత్। అంగారేశంచ సిద్ధేశం గయాదిత్యం గజంతథా॥౧౯॥ మార్కండేయేశ్వరందృష్ట్వా పితౄణామనృణో భవేత్। ఫల్గుతీర్థేనరః స్నాత్వా దృష్ట్వా దేవం గదాధరం॥ ౨౦ ॥ ఏతేన కిం న పర్యాప్తంనృణాం సుకృతకారిణాం। బ్రహ్మలోకం ప్రయాంతీహ పురుషా ఏకవింశతిః॥ ౨౧ ॥ పృథివ్యాం యాని తీర్థానియేసముద్రాః సరాంసిచ। ఫల్గుతీర్థంగమిష్యంతి వారమేకం దినే దినే॥ ౨౨ ॥ పృథివ్యాంచ గయా పుణ్యాగయాయాంచ గయాశిరః। శ్రేష్ఠం తథా ఫల్గుతీర్థం తన్ముఖంచ సురస్యహిం॥ ౨౩ ॥ ఉదీచీ కన

కానద్యోనాభితీర్థంతు మధ్యతః। పుణ్యం బ్రహ్మసదస్తీర్థం స్నానాత్స్యాద్బ్రహ్మ లోకద ॥ ౨౪ ॥ కూపే పిండాదికం కృత్వా పితౄణా మనృణో భవేత్। తథా క్షయవటే శ్రాద్ధీ బ్రహ్మలోకం నయేత్పితౄన్ ॥ ౨౫ ॥ హంసతీర్థేనరః స్నాత్వా సర్వపాపైః ప్రముచ్యతే। కోటితీర్థే గయాలోలే వైతరణ్యాంచ గోమకే। ౨౬ ॥ బ్రహ్మలోకం నయేచ్ఛ్రాద్ధీ పురుషానేక వింశతిం। బ్రహ్మతీర్థే రామతీర్థే ఆగ్నేయే సోమతీర్థకే॥ ౨౭ ॥ శ్రాద్ధీ రామహ్రదే బ్రహ్మలోకం పితృకులం నయేత్। ఉత్తరే మానసే శ్రాద్ధీ నభూయో జాయతే నరః॥ ౨౮ ॥ దక్షిణే మానసే శ్రాద్ధీ బ్రహ్మలోకం పితౄన్నయేత్। స్వర్గద్వారే నరః శ్రాద్ధీ బ్రహ్మలోకం నయేత్పితౄన్। భీష్మతర్పణ కృత్తస్యకూటే తారయతే పితౄన్। గృధ్రేశ్వరే తథా శ్రాద్ధీ పితౄణా మనృణో భవేత్॥ ౨౯ ॥ శ్రాద్ధీచ ధేనుకారస్యే బ్రహ్మలోకం పితౄన్నయేత్। తిలధేనుప్రదః స్నాత్వా దృష్ట్వాధేనుం నసంశయః॥ 30 ॥ ఐన్ద్రోవా నరతీర్థంచ వాసవే వైష్ణవేతథా। మహానద్యాం కృతశ్రాద్ధో బ్రహ్మలోకం నయేత్పితౄన్॥ 3౧ ॥ గాయత్రే చైవసావిత్రే తీర్థే సారస్వతే తథా। స్నానసంధ్యాతర్పణకృచ్ఛ్రాద్ధీ చైకోత్తరం శతం। 3౨ ॥ పితౄణాంతు కులం బ్రహ్మలోకం నయతి మానవః। బ్రహ్మయోనిం వినిర్గచ్ఛేత్ప్రయతః పితృమానసః॥ 33 ॥ తర్పయిత్వా పితౄన్దేవాన్ నవిశేద్యోని సంకటే। తర్పణే కాకజంఘాయాం పితౄణాం తృప్తిరక్షయా॥ 3౪ ॥ ధర్మారణ్యే మతంగస్య వాప్యాం శ్రాద్ధాద్దివం వ్రజేత్। ధర్మకూపేచ కూపేచ పితౄణా మనృణో భవేత్॥ 3౫ ॥ ప్రమాణం దేవతాః సంతు లోకపాలాశ్చ సాక్షిణః। మయాగత్యమతం గేఽస్మిన్పితౄణాం నిష్కృతిః కృతా॥ 3౬ ॥ రామతీర్థే నరఃస్నాత్వా శ్రాద్ధం కృత్వా ప్రభాసకే। శిలాయాం ప్రేతభావాత్స్యుర్ముక్తాః పితృగణాః కిల॥ 3౭ ॥ శ్రాద్ధకృచ్చ స్వపృష్టాయాం త్రిఃసప్తకుల ముద్ధరేత్। శ్రాద్ధకృన్ముండ పృష్టాదౌ బ్రహ్మలోకం నయేత్పితౄన్॥ 3౮ ॥ గయాయాం నహితత్స్థానం యత్ర తీర్థం నవిద్యతే పంచక్రోశే గయాక్షేత్రే యత్రయత్రతు పిండదః। 3౯ ॥ అక్షయం ఫలమాప్నోతి బ్రహ్మలోకం నయేత్పితౄన్। జనార్దనస్య హస్తేతుపిండం దద్యాత్స్వకంనరః॥ ౪౦ ॥ ఏషపిండో మయాదత్త స్తవహస్తే జనార్దన। పరలోకం గతేమోక్ష మక్షయ్యముపతిష్ఠతామ్॥ ౪౧ ॥ బ్రహ్మలోక మవాప్నోతి పితృభిః సహనిశ్చితం। గయాయాం ధర్మపృష్ఠేచ సరసిబ్రహ్మణస్తథా॥ ౪౨ ॥ గయాశీర్షేఽక్షయవటే పితౄణాందత్త మక్షయం। ధర్మారణ్యం ధర్మపృష్ఠం ధేనుకారణ్యమేవచ॥ ౪3 ॥ దృష్ట్వైతాని

పితౄంశ్చార్యవంశ్యాన్వింశతిముద్ధరేత్। బహ్మారణ్యం మహానద్యాః పశ్చిమో
భాగ ఉచ్యతే॥ ౪౪ ॥ పూర్వో బ్రహ్మసదో భాగో నాగాద్రిర్భరతాశ్రమః। భరత
స్యాశ్రమే శ్రాద్ధీ మతంగస్య పదే భవేత్॥ ౪౫ ॥ గయాశీర్షాద్దక్షిణతో మహానద్యా
శ్చ పశ్చిమే। తత్స్మృతం చంపకవనం తత్ర పాండుశిలాస్తి హి॥ ౪౬ ॥ శ్రాద్ధీ తత్ర
తృతీయాయాం నిశ్చిరాయాశ్చ మండలే। మహాహ్రదే చ కౌశిక్యా మక్షయం ఫల
మాప్నుయాత్॥ ౪౭ ॥ వైతారణ్యాశ్చోత్తర తస్తృతీయాభ్యో జలాశయః। పదాని
తత్ర క్రౌంచస్య శ్రాద్ధీ స్వర్గం నయేత్పితౄన్॥ ౪౮ ॥ క్రౌంచపాదాదుత్తరతో నిశ్చి
రాభ్యో జలాశయః। సకృద్యాత్రాభిగమనం సకృత్పిండ ప్రపాతనం॥ ౪౯ ॥ దుర్ల
భం కిం పునర్నిత్య మస్మిన్నేవ వ్యవస్థితిః। మహానద్యా ముపస్పృశ్య తర్పయేత్పితృ దే
వతాః॥ ౫౦ ॥ అక్షయాన్ప్రాప్నుయాల్లోకాన్కులం చాపి సముద్ధరేత్। సావిత్రే
పఠ్యతే సంధ్యా కృతా స్యా ద్ద్వాదశాబ్దికీ॥ ౫౧ ॥ శుక్లకృష్ణావుభౌ పక్షౌ గయాయాం
యో వసేన్నరః। పునాత్యాసప్తమం చైవ కులం నాస్త్యత్ర సంశయః॥ ౫౨ ॥ గయా
యాం ముండపృష్ఠంచ అరవిందం చ పర్వతం। తృతీయం క్రౌంచపాదం చ దృష్ట్వా
పాపైః ప్రముచ్యతే॥ ౫౩ ॥ మకరే వర్తమానే చ గ్రహణే చంద్రసూర్యయోః।
దుర్లభం త్రిషు లోకేషు గయాయాం పిండపాతనం॥ ౫౪ ॥ మహాహ్రదే చ కౌశి
క్యాం మూలక్షేత్రే విశేషతః। గుహాయాం గృధ్రకూటస్య శ్రాద్ధం దత్తం (సప్త)
మహాఫలం॥ ౫౫ ॥ యత్ర మాహేశ్వరీధారా శ్రాద్ధీ తత్రానృణో భవేత్। పుణ్యాం
విశాలామాసాద్య నదీం త్రైలోక్య విశ్రుతాం॥ ౫౬ ॥ అగ్నిష్టోమ మవాప్నోతి
శ్రాద్ధీ ప్రాయాద్దివం నరః। శ్రాద్ధీ మాసపదే స్నాత్వా వాజపేయ ఫలం లభేత్॥ ౫౭ ॥
రవిపాదే పిండదానాత్పితౄద్ధారణం భవేత్। గయాస్థో యో దదాత్యన్నం పితర
స్తేన పుత్రిణః॥ ౫౮ ॥ కాంక్షంతే పితరః పుత్రాన్నరకాద్భయభీరవః। గయాం
యాస్యతి యః కశ్చిత్సోఽస్మాన్ సంతారయిష్యతి॥ ౫౯ ॥ గయాప్రాప్తం సుతం
దృష్ట్వా పితౄణాముత్సవో భవేత్। పద్భ్యామపి జలం స్పృష్ట్వా అస్మభ్యం కిల దాస్య
తి॥ ౬౦ ॥ ఆత్మజో వాతథాన్యో వా గయాకూపే యదా తదా। యన్నామ్నా పాత
యేత్పిండం తం నయేద్బ్రహ్మ శాశ్వతం॥ ౬౧ ॥ పుండరీకం విష్ణులోకం ప్రాప్ను
యాత్కోటి తీర్థగః। యాసా వైతరణీ నామ త్రిషు లోకేషు విశ్రుతా॥ ౬౨ ॥ సావతీ
ర్ణా గయాక్షేత్రే పితౄణాం తారణాయ హి। శ్రాద్ధదః పిండదస్తత్ర గోప్రదానం
కరోతి యః॥ ౬౩ ॥ ఏకవింశతి వంశ్యాన్సంతా రయేన్నాత్ర సంశయః। యది పుత్రో
గయాం గచ్ఛేత్కదాచిత్కాల పర్యయే॥ ౬౪ ॥ తానేవ భోజయే ద్విప్రాన్ బ్రా

హ్మణా యే ప్రకల్పితాః। తేషాం బ్రహ్మపదః స్థానం సోమపానం తథైవ చ॥ ౮౫ ॥
బ్రహ్మప్రకల్పితం స్థానం విప్రా బ్రహ్మప్రకల్పితాః। పూజితైః పూజితాః సర్వే
పితృభిః సహ దేవతాః॥ ౮౬ ॥ తర్పయేత్తు గయావిప్రాన్ హవ్యకవ్యైర్విధానతః।
స్థానం దేహపరిత్యాగే గయాయాంతు విధీయతే॥ ౮౭ ॥ యః కరోతి వృషోత్సర్గం
గయాక్షేత్రే హ్యనుత్తమే। అగ్నిష్టోమశతం పుణ్యం లభతే నాత్ర సంశయః॥ ౮౮ ॥
ఆత్మనోఽపి మహాబుద్ధి ర్గయాయాంతు తిలైర్వినా। పిండనిర్వాపణం కుర్యాదన్యేషా
మపి మానవః॥ ౮౯ ॥ యావంతో జ్ఞాతయః పిత్ర్యా బాంధవాః సుహృదస్తథా
తేభ్యో వ్యాస గయాభూమౌ పిండో దేయో విధానతః॥ ౯౦ ॥ రామతీర్థే నరః స్నా
త్వా గోశతస్యాప్నుయాత్ఫలం। మతంగవాప్యాం స్నాత్వా చ గోసహస్రఫలం
లభేత్॥ ౯౧ ॥ నిశ్చిరాసంగమే స్నాత్వా బ్రహ్మలోకం నయేత్పితౄన్। వసిష్ఠస్యా
శ్రమే స్నాత్వా వాజపేయంచ విందతి॥ ౯౨ ॥ మహాకౌశ్యాం సమావాసా దశ్వ
మేధ ఫలం లభేత్। పితామహస్య సరసః ప్రసృతా లోకపావనీ॥ ౯౩ ॥ సమీపే
త్వగ్నిధారేతి విశ్రుతా కపిలా హి సా। అగ్నిష్టోమఫలం శ్రాద్ధీ స్నాత్వా త్రికృతకృత్య
తా॥ ౯౪ ॥ శ్రాద్ధీ కుమారధారాయా మశ్వమేధఫలం లభేత్। కుమారమభిగమ్యా
థ నత్వా ముక్తిమవాప్నుయాత్॥ ౯౫ ॥ సోమకుండే నరః స్నాత్వా సోమలోకే చగ
చ్ఛతి। సంవర్తస్య నరో వాప్యాం సుభగః స్యాత్తు పిండదః॥ ౯౬ ॥ ధౌతపాపో నరో
యాతి ప్రేతకుండే చ పిండదః। దేవనద్యాం లేలిహానే మథనే జానుగర్తకే॥ ౯౭ ॥
ఏవమాదిషు తీర్థేషు పిండదస్తారయే త్పితౄన్। నత్వా దేవా న్వసిష్ఠేశ ప్రభృతి
న్ఋణసంక్షయం॥ ౯౮ ॥ ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశా
ఖ్యే ఆచారకాండే గయామాహాత్మ్యం నామ త్ర్యశీతి తమోఽధ్యాయః॥

గయాక్షేత్రము కీకటదేశంబునఁ గలదు. అయ్యది పుణ్యతమంబు అందలి వనంబు రాజగృహంబై యొప్పుచుండు. తద్విషయంబులు పుణ్యప్రదములు. అందు జరించువారలు పుణ్యాత్ములు. అందలినదులు పుణ్యప్రదములు. గయాముండ పృష్ఠప్రదేశములకు నాల్గుదిశలందు నర్ధక్రోశప్రమాణ దూరదేశంబు గయాక్షేత్రం బనంబడు. అయ్యది పంచక్రోశ విస్తృతిఁ గలిగియుండు. గయాశిరవ్యాప్త ప్రదేశ మొక్క క్రోసుదూరంబు వ్యాపించినది. అందుఁ బిండంబిడఁ బితరులు తృప్తిఁ జెంది శాశ్వత బ్రహ్మలోకం బందఁగలరు. నాగజనార్దన మానస సరస్తీరముల కుత్తరమున గయా శీర్షంబుగలదు. అయ్యదియే ఫల్గుతీరము. గయకేగిన మాత్ర

మున బితరుల ఋణంబుతీరును. అందుఁబితృరూపమున జనార్దనుఁడుండును. కాన నాతనిం గన్న నరుఁడు ఋణత్రయ విముక్తుండగును. గయాతీర్థమున రుద్రపదమందు రథమార్గమును గాలేశ్వర కేదారేశ్వరులఁ గాంచఁ బితృఋణంబుతీరును. వేదమయుండగు పితామహుంగన్న సర్వాఘరోగంబు లడఁగును. గదాధరుండగు మాధవుని కొలిగినఁ బునర్జననంబులేదు. మౌనాదిత్యుఁడగు కనకార్కునిం జూచిన మాత్రనఁ బితౄణవిముక్తికలుగును. బ్రహ్మనర్చింప బ్రహ్మలోకప్రాప్తికలుగును. అందు బ్రాహ్మీ ముహూర్తంబున లేచి సంధ్యావందన గాయత్రీజపంబులు సేయ సర్వవేదఫలంబును, సాయాహ్నంబున సరస్వతింగన్న సర్వదానఫలములు గలుగును. తన్నగస్థుఁడగు నీశుదర్శనమునఁ బితరులఋణంబుపోవును. ధర్మారణ్యంబున నీశ్వరుంగన్న సర్వఋణంబులు సమయును. గృధ్రేశుంగాంచిన నరుండు సర్వబంధముక్తుఁడగును. అందలి ధేనువనమున ధేనువుందిలకింప బ్రహ్మలోకము లభించును. ప్రభాస తీర్థంబునఁ బ్రభాసుని దర్శనమునఁ బరాంగతిఁ బొందనగు. కోటీశ్వరు నాలోకింప ఋణవిముక్తియు నశ్వమేధ ఫలప్రాప్తిఁ బొందఁదగును. స్వర్గద్వారేశ్వాలోకనమున భవబంధభయంబులు వాయు. గదాలోలుండగు రామేశ్వరుంగనిన స్వర్గమొందనగును. బ్రహ్మేశ్వరుఁదిలకింప బ్రహ్మకోపంబుకూడ పోవును. గయాముండపృష్ఠంబునంగల మహాచండీ దర్శనమునఁ గామక్రోధాదు లడంగును. ఫల్గీశుని ఫల్గుచండిని గౌరిని విలోకింప సర్వమంగళములబ్బు. గోమక గోపతులఁ జూచినఁ బితౄణంబు సమయు. ఫల్గుతీర్థమునఁ దానమాడి, గదాధరు, మార్కండేయేశ్వరు, నంగారేశు, సిద్ధేశ్వరు, గయాదిత్యు, గజంబును విలోకనమొనర్పఁ బిత్రూణ విముక్తిసిద్ధించు. దీనివలనఁజాల పుణ్యప్రాప్తికలిగి యిరువదొక్కతరముల పితరులు పుణ్యలోకమున కరుగుదురు. పృథ్విం గల సర్వతీర్థాంభోనిధి సరస్సులన్నియు ఫల్గుతీర్థంబున నిలిచియుండు. భూమండలమున గయయు, గయలో గయాశిరంబును, గయాశిరంబున, ఫల్గుతీర్థంబును బ్రశస్తంబులు. తత్తీర్థము సురలకుఁ బ్రియంబగు వాసస్థానము. కనకనదికుత్తరదిశఁగల నాభితీర్థము, బ్రహ్మతీర్థము పుణ్యప్రదంబులు. అందుస్నానంబుచేసిన బ్రహ్మపదలాభంబును; కూపంబునఁ బిండంబువేయఁ బితౄణముక్తియుఁగలుగు. అక్షయవటవృక్షచ్ఛాయ శ్రాద్ధంబుగావింప బ్రహ్మలోకంబు కరతలామలకంబగు. హంసతీర్థస్నానమున సర్వపాప పరిహారంబగు కోటితీర్థ గయాలోల వైతరణీ, గోమకంబుల స్నానపిండదానంబులు గావింప నిరువదొక్కతరములవారు తరింతురు. బ్రహ్మతీర్థ, రామతీర్థాగ్ని,

సోమతీర్థ. రామహ్రదంబుఁగావించు జలకేళీశ్రాద్ధంబులవలనఁ బితృకులంబు బ్రహ్మస్థానముచేరు. మానసోత్తర ప్రదేశమునఁజేయు శ్రాద్ధంబు భవబంధముల సడలించు మానస దక్షిణతీర కృతశ్రాద్ధంబు పితరుల సత్యలోకంబుఁజేర్చు కూటంబున భీష్మతర్పణమొనరింపఁ బితృవర్గంబు తరించు. గృధ్రేశ్వరములోని శ్రాద్ధము బ్రహ్మప్రాప్తినిచ్చు. అందు ధేనువుఁజూచి తిలధేను దానంబుఁజేయఁదరింపవచ్చును. ఐంద్రనదీతీర్థ. వాసవ, వైష్ణవ, మహానదీతీర్థంబులఁ జేయుశ్రాద్ధము పితరుల బ్రహ్మపదస్థులంజేయు గాయత్రీ, సావిత్రీ, సరస్వతీ తీర్థంబుల స్నానసంధ్యాతర్పణశ్రాద్ధంబులు సేసిన నూటొక్కమంది పితృలు తరింతురు. పితృభక్తియుతుండగు మనుజుండు పవిత్రుఁడై సంకటక్షేత్రమున దేవపితృతర్పణములఁజేయ బ్రాహ్మణజననంబే కలుగుచుండును. కాకజంఘాక్షేత్రమునఁ దర్పణమొనరింపఁ బితరులతిప్రీతిఁజెందుదురు. ధర్మారణ్యమున మతంగవాపిఁజేయు పితృకార్యము పితౄణముక్తిహేతుభూతంబగు. రామతీర్థమునఁ బ్రభాసమున నరుండుస్నానమాడి శ్రాద్ధముసేయఁ బితృలు ముక్తులగుదురు. స్వపృష్ఠ తీర్థకృత పితృకార్యం బిరువదొక్కతరములవారిఁ దరింపజేయు. పంచక్రోశవ్యాప్త గయాతీర్థంబున నేచోటఁ బిండంబిడినను బ్రహ్మలోక ప్రాప్తితప్పదు. నరుఁడు జనార్దను హస్తంబునఁ దనకుఁదానే పిండంబిడ మోక్షంబు లభించు నిస్సంశయంబు. దానఁబితరులుకూడ తరింతురు. గయాశిర దక్షిణదిశను మహానదికిఁ బడమటిదిశనుగల చంపకావనమునఁ బాండుశిల కలదు. అందు శ్రాద్ధముసేయువాఁడు పుణ్యపురుషుండగు. వైతరణి కుత్తరమునఁ దృతీయ నామకజలాశయంబునఁ గ్రౌంచపదమునఁ జేయుశ్రాద్ధమవ్యయపదంబునిచ్చు. క్రౌంచపాదమున నుదగ్దిశ నిశ్మిరమను జలాశయమున్నది దానఁబిండంబిడ పుణ్యం బాడగూడు. గయాక్షేత్రమునఁ బంద్రెండేడులు వసింప నక్షయలోకంబు గలిగి వంశంబంతయు నుద్ధరింపఁబడును. శుక్లకృష్ణపక్షంబులందుండ నేడుతరములవారుద్ధరింపఁ బడుదురు. గయాముండపృష్ఠమును, నరవిందపర్వతమును దృతీయ క్రౌంచపాదముంగన్న నఘములెల్లఁబాయు. మకరసంక్రాంతియందును సూర్యచంద్రోపరాగ పర్వకాలంబులందును గయలోఁబిండప్రదానముసేయఁగలుగు సుకృతము నిరుపమంబు. మాహేశ్వరీధారయందుఁ జేయుశ్రాద్ధంబున సర్వఋణంబులు సమయు. పుణ్యప్రదమగు విశాలనదికేగ నగ్నిష్టోమ ఫలంబును మానసపదంబున స్నానమొనర్ప వాజపేయ ఫలంబును గలుగఁగలదు. రవిపాదకృత పిండదానము పితరులనుద్ధరించు. గయకేగు పుత్రుంగని పితరులత్యుత్సాహ మందుదురు. అందుఁ

పిండంబిడి గోదానంబుసేయ నూరునొక్క వంశంబులు తరించు. అందు హవ్యకవ్య విధానంబున విప్రులఁదృప్తిసేసినను దేహత్యాగమైనను, వృషోత్సర్జనము చేసినను నగ్నిష్టోమ ఫలములభించు. మానవుఁడు గయలోఁ దనకుఁదానే నూవులులేక పిండంబువేసుకొనవలయు. వ్యాసగయయందుఁ బిండంబిడుట ముఖ్యంబు. గామతీర్థ స్నానము గోశతదాన ఫలంబును, మతంగవాపీస్నానంబున సహస్రగోదాన ఫలంబును, నిశ్చిరాసంగమస్నానమున బ్రహ్మలోకప్రాప్తియు, వసిష్ఠాశ్రమ తీర్థస్నానంబున వాజపేయఫలంబును, మహాకౌశీస్నానమున నశ్వమేధఫలమును, కుమారధార కృత శ్రాద్ధంబున నశ్వమేధఫలమునుగలుగు. నరుఁడు సోమకుండమున మజ్జన మొనరించిన సోమలోకంబులభించు. సంవర్తవాపియందుఁబిండమిడ సుభగుఁడగు. ప్రేతకుండముననిడ పాపంబు నమసిపోవు. పైపుణ్యతీర్థములఁ బిండమిడఁ దత్ఫలంబులుతప్పవు। తద్దేవతాస్మరణంబు, వసిష్ఠేశ ప్రభృతిస్మరణంబు సర్వఋణంబుల సమయఁజేసి నరుఁని దరింపఁజేయుచుండును.

—o—

గయా శ్రాద్ధ మహిమ.

శ్రీమహాగరుడపురాణం - పూర్వఖండం ప్రథమాంశం - గయామాహాత్మ్యం - అధ్యాయం ౪.

బ్రహ్మోవాచ-

ఉద్యతస్తు గయాం గంతుం శ్రాద్ధం కృత్వావిధానతః। విధాయకార్పటీవేషం గ్రామస్యాపి ప్రదక్షిణం॥ ౧ ॥ తతో గ్రామాంతరంగత్వా శ్రాద్ధశేషస్యభోజనం। కృత్వాప్రదక్షిణంగచ్ఛే త్ప్రతిగ్రహ వివర్జితః॥ ౨ ॥ గృహాచ్చలితమాత్రస్య గయాయాం గమనంప్రతి। స్వర్గారోహణ సోపానం పితౄణాంతు పదేపదే॥ 3 ॥ ముండనం చోపవాసశ్చ సర్వతీర్థేష్వయంవిధిః। వర్జయిత్వా కురుక్షేత్రం విశాలాం విరజాంగయాం॥ ౪ ॥ దివాచసర్వదారాత్రౌ గయాయాం శ్రాద్ధకృద్భవేత్। వారాణస్యాం కృతంశ్రాద్ధం తీర్థకోణనదేతథా॥ ౫ ॥ పునః పునమహాన్నద్యాం శ్రాద్ధీ స్వర్గం పితౄన్నయేత్। ఉత్తరం మానసంగత్వా సిద్ధింప్రాప్నోత్యనుత్తమాం॥ ౬ ॥ తస్మిన్నివర్తయేచ్ఛ్రాద్ధం స్నానంచైవ నివర్తయేత్। కామాన్సలభతే దివ్యాన్మోక్షోపాయంచసర్వశః ॥ ౭ ॥ దక్షిణంమానసం గత్వామౌనిపిండాదికారయేత్।

ఋణత్రయాపాకరణం లభేద్దక్షిణ మానసే॥ ౮ ॥ సిద్ధానాం ప్రీతిజననైః పాపానాం
చ భయంకరైః। లేలిహానైర్మహాఘోరై రక్షితైః పన్నగోత్తమైః॥ ౯ ॥ నామ్నా
కనఖలం తీర్థం త్రిషులోకేషు విశ్రుతం। ఉదీచ్యాం ముండపృష్ఠస్య దేవర్షిగణసేవి
తం॥ ౧౦ ॥ యత్రస్నాత్వా దివంయాతి శ్రాద్ధందత్తమథాక్షయం। సూర్యంనత్వా
త్వేదంకుర్యాత్కృతపిండాది సత్క్రియః॥ ౧౧ ॥ కవ్యవాహస్తథాసోమో యమ
శ్చైవార్యమాతథా। అగ్నిష్వాత్తా బర్హిషదః సోమపాః పితృదేవతాః॥ ౧౨ ॥ ఆగ
చ్ఛంతు మహాభాగా యుష్మాభీ రక్షితాస్త్విహ। మదీయాః పితరోయేచ కులేజా
తాః సనాభయః॥ ౧౩ ॥ తేషాంపిండ ప్రదానార్థ మాగతోఽస్మి గయామిమాం।
కృతపిండః ఫల్గుతీర్థే పశ్యేద్దేవం పితామహం॥ ౧౪ ॥ గదాధరం తతఃపశ్యేత్పిత్రా
ణామనృణోభవేత్। ఫల్గుతీర్థే నరఃస్నాత్వా దృష్ట్వాదేవం గదాధరం॥ ౧౫ ॥ ఆత్మా
నం తారయేత్సద్యో దశపూర్వాన్దశాపరాన్। ప్రథమేహ్నివిధిః ప్రోక్తో ద్వితీయదివ
సే వ్రజేత్॥ ౧౬ ॥ ధర్మారణ్యం మతంగస్యవాప్యాం పిండాదిశ్రద్ధ్వపేత్। ధర్మా
రణ్యం సమాసాద్య వాజపేయఫలంలభేత్॥ ౧౭ ॥ రాజసూయాశ్వమేధాభ్యాం
ఫలం స్యాద్బ్రహ్మతీర్థకే। శ్రాద్ధం పిండోదకం కార్యం మధ్యేవై కూపయూప
యోః॥ ౧౮ ॥ కూపోదకేన తత్కార్యం పితౄణాందత్తమక్షయం। తృతీయేఽ
హ్ని బ్రహ్మసదో గత్వాస్నాత్వాథతర్పణం॥ ౧౯ ॥ కృత్వాశ్రాద్ధాదికం పిండం
మధ్యేవై యూపకూపయోః। గోప్రచార సమీపస్థా ఆబ్రహ్మబ్రహ్మకల్పితాః॥ ౨౦
తేషాంసేవన మాత్రేణ పితరోమోక్షగామినః। యూపం ప్రదక్షిణీ కృత్వ వాజపేయ
ఫలంలభేత్॥ ౨౧ ॥ ఫల్గుతీర్థే చతుర్థేఽహ్నిస్నాత్వా దేవాదితర్పణం। కృత్వాశ్రా
ద్ధం గయాశీర్షే కుర్యాద్రుద్రపదాదిషు॥ ౨౨ ॥ పిండాన్దేహిముఖేవ్యాసే పంచాగ్నౌ
చ పదత్రయే। సూర్యేందు కార్తికేయేషు కృతంశ్రాద్ధం తథాక్షయం॥ ౨౩ ॥
శ్రాద్ధంతు నవదైవత్యం కుర్యాద్ద్వాదశదైవతం। అన్వష్టకాసువృద్ధౌచ గయాయాం
మృతవాసరే॥ ౨౪ ॥ అత్రమాతుః పృథక్ శ్రాద్ధమన్యత్ర పతినాసహ। స్నాత్వా
దశాశ్వమేధేతు దృష్ట్వాదేవం పితామహం॥ ౨౫ ॥ రుద్రపాదం నరః స్పృష్ట్వా న
చేహావర్తతే పునః। త్రిర్విత్తపూర్ణాం పృథివీం దత్త్వాయత్ఫలమాప్నుయాత్॥ ౨౬ ॥
సతత్ఫలమవాప్నోతి కృత్వాశ్రాద్ధం గయాశిరే। శమీపత్రప్రమాణేన పిండం
దద్యాద్గయాశిరే॥ ౨౭ ॥ పితరోయాంతి దేవత్వం నాత్రకార్యా విచారణా। ముండ
పృష్ఠే పదంన్యస్తం మహాదేవేన ధీమతా॥ ౨౮ ॥ అల్పేన తపసాతత్ర మహాపుణ్య
మవాప్నుయాత్। గయాశీర్షేతు యః పిండాన్నామ్నా యేషాంతు నిర్వపేత్॥ ౨౯ ॥

నరకస్థా దివం యాంతి స్వర్గస్థా మోక్షమాప్నుయుః। పంచమేహ్ని గదాలోలే స్నా
త్వా వటతలే తతః॥ ౩౦ ॥ పిండాన్ దద్యాత్పితౄణాం చ సకలం తారయేత్కులం।
వటమూలం సమాసాద్య శాకేనోష్ణోదకేన వా॥ ౩౧ ॥ ఏకస్మిన్ భోజితే విప్రే కోటి
ర్భవతి భోజితా। కృతే శ్రాద్ధేఽక్షయవటే దృష్ట్వా చ ప్రపితామహం॥ ౩౨ ॥ అక్ష
యాల్లభతే లోకాన్ కులానాముద్ధరేచ్ఛతం। ఏష్టవ్యా బహవః పుత్రా యద్యే
కోఽపి గయాం వ్రజేత్॥ ౩౩ ॥ యజేత వాశ్వమేధేన నీలం వా వృషముత్సృజేత్।
ప్రేతః కశ్చిత్సముద్దిశ్య వణిజం కించి దబ్రవీత్॥ ౩౪ ॥ మమ నామ్నా గయాశీర్షే
పిండనిర్వాపణం కురు। ప్రేతభావా ద్విముక్తః స్యాం స్వర్గదో దాతురేవ చ॥ ౩౫ ॥
శ్రుత్వా వణిగ్గయాశీర్షే ప్రేతరాజాయ పిండకం। ప్రదదావనుజైః సార్థం స్వపితృ
భ్యస్తతో దదౌ॥ ౩౬ ॥ సర్వే ముక్తా విశాలోఽపి సపుత్రోఽభూచ్చ పిండదః। విశా
లాయాం విశాలోఽభూద్రాజ ప్రత్రోఽబ్రవీద్ద్విజాన్॥ ౩౭ ॥ కథం పుత్రాదయః
స్యుర్మే విప్రాశ్చోచుర్విశాలకం। గయాయాం పిండదానేన తవ సర్వం భవిష్యతి॥ ౩౮ ॥
విశాలోఽథ గయాశీర్షే పిండదోఽభూచ్చ పుత్రవాన్। దృష్ట్వాకాశే సితం రక్తం కృష్ణం
పురుషమబ్రవీత్॥ ౩౯ ॥ కే యూయం తేషు చైవైకః సితః ప్రోచే విశాలకం।
అహం సితస్తే జనక ఇంద్రలోకం గతః శుభం॥ ౪౦ ॥ మమ పుత్రః పితా రక్తో బ్రహ్మ
హా పాపకృత్పరః। అయం పితామహః కృష్ణ ఋషయోఽనేన ఘాతితాః॥ ౪౧ ॥ అవీ
చిం నరకం ప్రాప్తౌ ముక్తౌ జాతౌ చ పిండద। ముక్తీకృతాస్తతః సర్వే వ్రజామః స్వర్గ
ముత్తమం॥ ౪౨ ॥ కృతకృత్యో విశాలోఽపి రాజ్యం కృత్వా దివం యయౌ। యేఽ
స్మత్కులే తు పితరో లుప్తపిండోదకక్రియాః॥ ౪౩ ॥ యే చాప్యకృతచూడాస్తు
యే చ గర్భాద్వినిస్సృతాః। యేషాం దాహో న క్రియా చ యేఽగ్నిదగ్ధాస్తథా
పరే॥ ౪౪ ॥ భూమౌ దత్తేన తృప్యంతు తృప్తా యాంతు పరాం గతిం। పితా పితా
మహశ్చైవ తథైవ ప్రపితామహః॥ ౪౫ ॥ మాతా పితామహీ చైవ తథైవ ప్రపితా
మహీ। తథా మాతామహశ్చైవ ప్రమాతామహ ఏవ చ॥ ౪౬ ॥ వృద్ధప్రమా
తామహశ్చ తథా మాతామహీ పరం। ప్రమాతామహీ తథా వృద్ధప్రమాతామహీ
తి వై॥ ౪౭ ॥ అన్యేషాం చైవ పిండోఽయ మక్షయ్యముపతిష్ఠతాం॥ ౪౮ ॥

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే
గయామాహాత్మ్యం నామ చతురశీతితమోఽధ్యాయః

గయాక్షేత్రమునకేఁగఁదలఁచినవాఁడు స్వగృహమునుండి విధివిధానమున

నాందీశ్రాద్ధమొనర్చి, కార్పటీవేషధారియై స్వగ్రామప్రదక్షిణ మొనరించి బయలుదేరి శ్రాద్ధశేషభోజనమును గ్రామాంతరమునఁ జేయవలయును. అటనుండి గయకేగవలయును. త్రోవలో దానాదులఁగొనరాదు. గయకేగ గృహమునుండి వెడలినమాత్రాన పితృలు ప్రతిపదమందును స్వర్గసోపానముఁ జేరుచుందురు. ఎల్ల పుణ్యక్షేత్రములఁ జేరఁగానే నాటిరాత్రి యుపవసించి మరుసటిదినమున క్షౌరముఁ జేసుకొనుటవిధి. కురుక్షేత్రము విశాల అనగా ఉజ్జయినీ, విరజా, గయాక్షేత్రములయందుమాత్రము శ్రాద్ధమే మొదటిదగుటచే శ్రాద్ధమునుజేయక ముండనాదులను చేయరాదుగావున గయకేగి యందుశ్రాద్ధమొనర్పవలయును. వారాణసియందును. శోణనదీతీర్థంబునను, మహానదీతీర్థంబులందును, శ్రాద్ధమొనర్పఁ బితృవులు స్వర్గమునకేగుదురు. మానస సరోవరోత్తరభాగమున స్నానంబుసేసి శ్రాద్ధంబొనర్పఁ గోరికలీడేరి మోక్షంబు లభించు. దానిదక్షిణతీరంబున శ్రాద్ధముఁజేసిన ఋణత్రయంబుతీరును. సిద్ధులకుఁ బ్రీతిదమును, పాపులకు భయంకరము పన్నగరక్షితమునగు కనఖలతీర్థము ముల్లోకప్రసిద్ధము. గయాశీర్షముండ పృష్ఠోత్తరభాగమునందు సర్వదేవర్షి గణంబులుందురు. అందుశ్రాద్ధమాచరించిన నక్షయంబగు. సూర్యునారాధించి పిండప్రదానం బొనరింపవలయును. కవ్యవాహన, సోమాంగిరోగ్నిష్వాత్త బర్హిషద యమనామక పితృదేవతలారా! మీచేరక్షితులగు మత్కులజపితరులు నిర్భయులైయున్నవారలు. వారికిఁ బిండప్రదానమొనరింప నీగయకు వచ్చితిని. అని ఫల్గుతీర్థమునఁ బితామహుసన్నిధిఁ బిండప్రదాన మొనర్పవలయును. నరుఁడు ఫల్గునీతీర్థమున స్నానముచేసి గదాధరుఁగని తన్నుఁదనకు ముందు వెనుకలఁ బదితరములవారినిఁ దరింపజేయఁ బ్రార్థింపవలయును.

తీర్థప్రదేశముఁజేరిన తొలిదివసంబు నియమయుక్తంబుగఁ గడపి ద్వితీయదివసమున ధర్మారణ్యమునకేగుటచే వాజపేయఫలంబును, బ్రహ్మతీర్థగమనంబున రాజసూయాశ్వమేధ ఫలంబులును, లభించును. వీటికేగుత్రోవను కూపయూపంబుల శ్రాద్ధపిండోదకములఁ జేయవలయు. కూపోదకంబులఁ జేయుటచేఁ బితరుల కక్షయ పుణ్యలోకంబుగలుగు.

మూడవదివసంబు బ్రహ్మసదస్సునకేగి మజ్జనమొనరించి శ్రాద్ధపిండప్రదాన తర్పణంబులఁ జేయవలయును. ఆతీర్థసేవవలనఁ బితరులు మోక్షమునకేగుదురు. అందుఁబ్రదక్షిణచేయుటవలన వాజపేయఫలంబు లభించు.

నాలవదినంబున ఫల్గుతీర్థమున స్నానముచేసి పితృతర్పణ మొనరింపవలయు.

గయాశీర్షమున రుద్రపదాదులందు శ్రాద్ధమొనర్చి వ్యాసముఖమునఁ బిండమొసగి పదత్రయమునఁ బంచాగ్నులందు, సూర్యేందు కార్తికేయ క్షేత్రముల శ్రాద్ధము సేయ నక్షయమగును. పితృమృత దివసమున గయయందు నవదైవత్యముగను, ద్వాదశదైవత్యముగను శ్రాద్ధంబుఁ జేయవలయు. అన్వష్టకాదులు వృద్ధిశ్రాద్ధము చేయుట ప్రశస్తము. ప్రత్యేకించి మాతృశ్రాద్ధము పిత్రాదివర్గముతోను నితర స్త్రీలకుఁ బతియుతముగ శ్రాద్ధముఁ జేయవలయును. స్నానము చేసి పితామహు దర్శించినను, రుద్రపాదము స్పృశించినను బునర్జనంబులేదు. శమీపత్రప్రమాణ ముతో గయాశిరమునఁ బిండప్రదానమొనర్పఁ బితరులు దేవత్వముందుదురు. ఇంద నుమానమే లేదు. గయాశీర్షమున నెవరిపేరుచ్చరింపఁబడి పిండములు వేయఁబడునో వారు నరకమ ననున్నను మోక్షపద మందుదురు.

ఐదవదినమున శుచిస్నానముఁ జేసి వటతటమునఁ బిండమిడఁ బితరులందరుఁ దరింతురు. ఆవటఁబుకడ శాకపాకాదులతో నొక్క బ్రాహ్మణునకు భోజనంబిడ కోటిబ్రాహ్మణ సంతర్పణ సమంబగు. వటతటమున శ్రాద్ధముఁ గావించి పితామహుఁ గన్న నక్షయంబగు. కులమందొకండు గయకేగిన కులముద్ధరింపఁబడును. ఒక ప్రేతకార్పటవేషధారియగు వణిక్కును దనపేర గయాశీర్షంబునఁ బిండంబునిడఁ గోరెను. వణిజుండు తనపితరులకు నాప్రేతకుఁ బిండంబిడ నెల్లరు స్వర్గస్థులైరి. విశాలపురియందలి విశాలనామక రాజకుమారుండై పుట్టిన నావణిజుడు ప్రేతతోఁ దనపితృశ్రాద్ధమొనర్చిన దోషముచే పుత్రహీనుండై బ్రాహ్మణులతో పుత్రులెట్లు కల్గుదురనినవారు పితరులకుఁ బిండంబు గయాశీర్షంబున నిచ్చిన గల్గుదురనిరి, అతఁ డట్లొనర్చి పుత్రవంతుఁడయ్యెను. విశాలకుండాకసమున సితరక్తనీలవర్ణులగు పురుషులంగాంచి వారేల యట్లుండిరో తెలుపఁగోరెను. అంతసితవర్ణుండు "నేనునీజనకుఁడను స్వర్గమున నున్నాఁడ. ఈరక్తవర్ణుండు నాజనకుఁడు. బ్రహ్మహానిగావించె. కృష్ణవర్ణుఁడగు నీతండు నాపితామహుఁడు; ఋషిఘాతకుఁడు. గయాశీర్షమునఁ బిండమువీరికిడ, మేమెల్లరము స్వర్గమున నుందుము" అనెను. అంతవిశాలకుండట్లొనర్ప వారు త్రిదివంబునందిరి. లుప్తపిండోదక క్రియులు, చూడాకర్మమునకుమునుపే గతించినవారలు, గర్భమున గతించినవారు, అనగ్నిసంస్కారులు, అగ్నిసంస్కారులయ్యు నుత్తరక్రియావిహీనులు, పితృ పితామహ ప్రపితామహులు, మాతాపితామహీప్రపితామహులు, మాతామహ, మాతుఃపితామహ, మాతుః ప్రపితామహులు, మాతామహీ, మాతుఃపితామహీ మాతుః ప్రపితామహులు, వృద్ధ

ప్రమాతామహులు, తదితరులు గయాశీర్షమున బిండప్రదానంబు సేయుటంజేసి మోక్షపదవిం గందురు.

—o—

ధర్మపిండములు.

శ్రీ మహాగరుడపురాణం పూర్వఖండం అధ్యాయం ౮౫.

బ్రహ్మోవాచ-స్నాత్వా ప్రేతశిలాదౌతు వరుణాస్థామృతేనచ। పిండం దద్యాత్తతో మంత్రైరావాహ్యచ పితౄన్ పరాన్॥ ౧ ॥ అస్మత్కులే మృతాయేచ గతిర్యేషాం న విద్యతే। ఆవాహయిష్యే తాన్ సర్వాన్ దర్భపృష్ఠే తిలోదకైః॥ ౨ ॥ పితృవంశే మృతాయేచ మాతృవంశేచ యేమృతాః। తేషాముద్ధరణార్థాయ ఇమం పిండం దదామ్యహం॥ ౩ ॥ మాతామహకులే యేచ గతిర్యేషాం నవిద్యతే। తేషాముద్ధరణార్థాయ ఇమంపిండం దదామ్యహం॥ ౪ ॥ అజాతదంతా యేకేచిద్యేచ గర్భప్రపీడితాః। తేషాముద్ధరణార్థాయ ఇమం పిండం దదామ్యహం॥ ౫ ॥ బంధువర్గాశ్చయే కేచిన్నామగోత్రవివర్జితాః। స్వగోత్రే పరగోత్రే వా గతిర్యేషాం నవిద్యతే। తేషాముద్ధరణార్థాయ ఇమం పిండం దదామ్యహం॥ ౬॥ ఉద్బంధనమృతాయేచ విషశస్త్రహతాశ్చయే। ఆత్మోపఘాతినో యేచ తేభ్యః పిండం దదామ్యహం॥ ౭ ॥ అగ్నిదాహే మృతాయేచ సింహవ్యాఘ్రహతాశ్చయే। దంష్ట్రిభిః శృంగిభిర్వాపి తేషాం పిండం దదామ్యహం॥ ౮ ॥ అగ్నిదగ్ధాశ్చయే కేచిన్నాగ్నిదగ్ధాస్తథాపరే। విద్యుచ్చోరహతా యేచ తేభ్యః పిండం దదామ్యహం॥ ౯ ॥ రౌరవే చాంధతామిస్రే కాలసూత్రే చ యేగతాః॥ తేషాముద్ధరణార్థాయ ఇమం పిండం దదామ్యహం॥ ౧౦ ॥ అసిపత్రవనే ఘోరే కుంభీపాకే చ యేగతాః। తేషాముద్ధరణార్థాయ ఇమం పిండం దదామ్యహం॥ ౧౧ ॥ అన్యేషాం యాతనాస్థానాం ప్రేతలోకనివాసినాం। తేషాముద్ధరణార్థాయ ఇమం పిండం దదామ్యహం॥ ౧౨ ॥ పశుయోనిం గతాయేచ పక్షికీట సరీసృపాః। అథవా వృక్షయోనిస్థాస్తేభ్యః పిండం దదామ్యహం॥ ౧౩। అసంఖ్యయాతనా సంస్థాయేనీతా యమశాసనైః। తేషాముద్ధరణార్థాయ ఇమం పిండం దదామ్యహం॥ ౧౪ ॥ జాత్యంతర సహస్రేషు భ్రమంతి స్వేన కర్మణా। మానుష్యం దుర్లభం యేషాం తేభ్యః పిండం దదామ్యహం॥ ౧౫ ॥

యే బాంధవాzబాంధవా వాయేzన్య జన్మని బాంధవాః। తేసర్వే తృప్తిమా యాంతు పిండదానేన సర్వదా॥ ౧౬ ॥ యేకేచిత్ప్రేతరూపేణ వర్తంతే పిత రోమమ। తేసర్వే తృప్తిమాయాంతు పిండదానేన సర్వదా। ౧౭ । యేమే పితృ కులే జాతాః కులే మాతుస్తథైవచః గురుశ్వశుర బంధూనాం యే చాన్యే బాంధ వామృతాః॥ ౧౮ ॥ యేమే కులేలుప్తపిండాః పుత్రదార వివర్జితాః। క్రియాలోప హతాయేచ జాత్యంధాః పంగవస్తథా॥ ౧౯ । విరూపా ఆమగర్భాశ్చ జ్ఞాతా జ్ఞాతాః కులేమమ తేషాంపిండమయా దత్తో౽హ్యక్షయ్య ముపతిష్ఠతాం॥ ౨౦॥ సాక్షి ణః సంతు మేదేవా బ్రహ్మేశానా దయస్తథా। మయాగయాం సమాసాద్య పితౄ ణాం నిష్కృతిఃకృతా॥ ౨౧ ॥ ఆగతో౽హం గయాం దేవ! పితృకార్యే గదాధర। తన్మేసాక్షీ భవత్వద్య అనృణో౽హ మృణత్రయాత్॥ ౨౨ ॥ మహానదీ బ్రహ్మ సరో ౽క్షయో వటః ప్రభాస ముద్యంతమహాహో! గయాశిరః సర్వతీ ధర్మకధేను పృష్ఠా ఏతే కురుక్షేత్రగతా గయాయాం॥ ౨౩ ॥

ఇతి శ్రీ గారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే గయామాహాత్మ్యం నామ పంచాశీతి తమోzధ్యాయః

గయాది శ్రాద్ధకర్మలయందును మహాలయ శ్రాద్ధమందును గడపట మృతులై యజ్ఞాతులై గతులులేని వారలకుంగూడ పిండదానము చేయుటచేత ననేక సంవత్సరములు ప్రేతత్వవిముక్తిఁజెందని వారలుకూడ సద్గతి నందుదురు. గయా శ్రాద్ధ మన్నిటికన్న చాలయుత్తమము.

దనగోత్రమునఁ దనమాతామహగోత్రమున గతులులేనివారలకును, గర్భము లోనే మృతులైనవారికిని, దంతములు మొలవకముందుగనే గతించినవారికిని, బంధు వులలో నామగోత్రవిసర్జనమొనర్చినవారికిని, బంధనముననుు, విషశస్త్రములవలనను, గతించినవారలకును, ఆత్మహత్యాపరులకును, నగ్నిదగ్ధులై గతించినవారలకును, సింహవ్యాఘ్రాది మృగదంష్ట్రములచేతను, బశుశృంగములచేతను హతులైనవారికిని మృతులై యగ్నిలోదహింపఁబడి కర్మలులేనివారికిని, గతించినవెనుక నగ్నిదహింపఁ బడనివారికినిఁ బిడుగువలన గతించినవారికిని, రౌరవాది నరకములఁ బడినవారికిని, బశుపక్షి మృగకీటక సరీసృపాది యోనులందును, వృక్షాదియోనులందును జన్మించిన వారికిని, యమశాసనంబున మితిలేని యాతన ననుభవించువారికినిఁ దమపూర్వకృత దుష్కర్మలచే జాత్యంతరమున జనించినవారికిని, మానుషజన్మమును మరల బొందఁజా లనివారలకును ఈజన్మమునఁ బూర్వజన్మముల నంబంధముగల బాంధవులకును,

ప్రేతత్వముఁబొందిన తనగోత్రజులకును, దనగోత్రమునందును, మాతృవంశమునందును గురువంశమునందును, శ్వశురవంశమునందును, బంధువర్గగోత్రములందును గతించి పుత్రదారాదులు లేక కర్మలు లేకున్నవారలకును జాత్యంధులకును, గుంటివారలకును విరూపులకును, వంధ్యులకును, గోత్రమునఁ దెలసియుఁ దెలియనివారలకును, గురుక్షేత్రమున సర్వతీర్థాత్మక ధేనుపృష్ఠమున బ్రహ్మేశానుల సాన్నిధ్యమున, నక్షయవటవృక్షచ్ఛాయ యందుఁ బంచక్రోశ గయాశీర్షమున ఫల్గునీమహానదియందును, బ్రహ్మసరస్సునందును, ప్రభాసతీర్థమందును, పిండప్రదానముపై నెవరెవరికిఁ గ్రమముగఁ జెప్పఁబడిన మంత్రశ్లోకములచు జెప్పుచుఁ దానుగయాక్షేత్రమున గదాధరాదిక్షేత్ర దేవతాసాక్షిభూతముగఁ దనసర్వపితరుల ఋణత్రయ విమోచనమునకై పిండప్రదానముఁజేయవలయును. దానివలన పైఁ బేర్కొనఁబడిన వారలు తత్క్షణమే సద్గతినంది సంతసించి కర్తనాశీర్వదింతురు. ఈలాగున బంధవిముక్తిఁజేయుటకై తనజన్మములో గయయందు శ్రాద్ధముచేయుట ప్రధానానుష్ఠేయకార్యము. తుదకు వంశజులుగాని మఱియేయితరులుగాని తమసంతతి తరములలో నెవరైన నొక్కరు మాత్రమైనవెళ్లి గయయందుఁ గ్రమముగ నన్ని శ్రాద్ధములైనను తుదకుఁ గొన్నిముఖ్యములైనవి మాత్రముగానిఁ జేసిన తనవారలయొక్కయు నితరులయొక్కయు ఋణత్రయములు దీరును. గానవారు ధన్యులగుదురు. ఇంతకంటె నుత్తమమగు ఋణత్రయ విమోచనమార్గము లేదు. గయాశ్రాద్ధ మాహాత్మ్యము వర్ణనాతీతము. సర్వోత్కృష్ట మహాఫలదము. జ్ఞానులు వేదాంతులుసహిత మీావిధముగఁ బితృవంశ ఋణత్రయ విమోచనమార్గముఁగఁ జేయవలెఁగాని వేరుమార్గము లేదు.

—०—

త్రి శం క స్వ ర్గ వి వ ర ము.

మనసృష్టి దక్షిణధ్రువము నాశ్రయించి దానిమూలమునుండి యధోముఖముగా దక్షిణములోనున్న అంత్యక్షేత్రమగు అంత్యభూతపృథివియందు అధోముఖయోనినై అధోముఖములో ఊర్ధ్వములోనున్న తేజము నధోముఖనాడిగా ననుభవించవలెననుఁ కోరికతో త్రిప్పుచుఁ త్రిశంకునికొరకై విశ్వామిత్రకృతసృష్టిస్వరూపము

తోఁగానగును. ఈసృష్టిక్రమము ఉత్తరములో ఊర్ధ్వలోకములుగలిగి క్రిందికి దిగుచు ననేక ధ్రువసూర్యులనుదాటి వచ్చినది. ఇదిమొదట శబ్దస్పర్శరూపరస గంధసూక్ష్మ తత్వములలో శబ్దాదిగాఁ బ్రారంభమై మరల స్థూలాంగములతో స్థూల రూపమై "అధోగచ్ఛంతి తామసాః"యను ప్రమాణానుసారము కేవల కులధర్మముకు బదులు మలాతిశయపూరితమై సర్వమును మలరూపమునే చేయుచున్నదాయెను. అధోముఖనాడిద్వారా దిగిన తేజ మగ్నిరూపమగుటచే బుభుత్సుత్వముకు బదులు బుభుక్షుత్వమతిశయించి నిరంతర తత్స్వరూపావస్థతోఁ గాలమును గడుపుచున్నది. ఇదే యధోముఖ పతనహేతుమూల చండాలత్వము ఈరహస్యమునే వేదపురాణాదులందు త్రిశంకచరిత్రముగ గురుశాప కారణమున చండాలత్వ ప్రాప్తియు నధోముఖముగ స్వర్గకతనము సూచించుచున్నది. ఉత్తరమే ఊర్ధ్వము. దక్షిణమే అధోముఖము. ఇదిఏటవాలు చలనముతో గతితోఁగాలముతో నగుచున్నది. ఇదే భూతాంశము. స్థూలము. ఇదేమర్త్యలోకము. దీనికిఁ గార్యమే త్రిశంకు స్వర్గ నిర్మాణముచరిత్రద్వారా యిదిగలుగుచున్నది. దీనిని పూర్ణకతనము జేప్రనకుగాకుండ నివారించినవాఁడే విశ్వామిత్రుఁడు. దీనికిఁబైనున్న వాఁడే వసిష్ఠుఁడు. విశ్వామిత్రుఁడు వసిష్ఠుఁడు కావలెనన్నచో బ్రాహ్మతపస్సుఁ జేయవలెను. క్షాత్రమే విశ్వామిత్ర తపము. క్షాత్రముతోఁ బతనమును నిగ్రహించి వసిష్ఠునితో స్పర్థచేసి బ్రహ్మవిద్యను సంపాదించి బ్రహ్మమును నిలిపెను. తానుగూడ బ్రహ్మత్వమును పొందెను. ఇవే "నర, ఋషి, దేవ ద్రువాణ, విష్ణు రుద్రాద్యుదీరితం, ఉత్తరోత్తరస్యాత్పూర్వ పూర్వ ప్రబాధరమ్" అను ప్రమాణము ననుసరించును. కర్మజ్యేష్ఠుఁడై సంసారనివృత్తిని బొందవలెను. కనిష్ఠమాదిగఁ గ్రమముగ జ్యేష్ఠముగు అంగుష్ఠమువరకు కర్మజ్యేష్ఠత్వమును సంపాదించినపిమ్మట, జన్మమే ఐదవలోకమో లేక మరణమే ఐదవలోకమో యను విషయమును (వేదాంతములందు చెప్పఁబడిన) గ్రమసృష్ట్యక్రమసృష్టుల తత్త్వవిమర్శతోఁ బంచపదక్రమముల బాధితములను విషయము దెలిసి నిజమగు రుద్రపదము (మరణము) ప్రాప్తించిన వెనుక సాధకుఁడీ రహస్యమును దెలియగలఁడు. ఇదే "నారుద్రః క్రమపాఠకః" యని యందురు. దీనిని ఊర్ధ్వలోకాదుల విశేష వివరమున నింకలో నుదహరించిన దానినిఁ జూడ వచ్చును. క్రిందినుండి దేహేంద్రియాహంభావమరణమే జీవన్ముక్తి అను పేరుతో సృష్ట్యాది కృత్యపంచకములో ఐదవదగు దైవానుగ్రహమై ప్రకాశించి స్వరూప తత్త్వము తెలియగలదు. అందుచేత ఏనాటికైనను మరణమే అంత్యము. ఇదియే

రుద్రస్వాహాకమని మృత్యుంజయత్వమనియుఁ జెప్పఁబడును.

చండాలత్వమనిన నరజన్మమే. ఇది అయిదవవర్ణము, కనిష్ఠవర్ణము. ఇది గురుదేవశాపపాపాదులకు ఫలరూపమై పాపకర్మలచేతను బతనజన్మము. అనఁగాఁ దలక్రిందై దక్షిణదిశాంతములో (విరాట్ఛరీరమునఁగాని జీవశరీరమునఁగాని ఊర్ధ్వరేతస్క-ధర్మమునకు వ్యతిరేకముగా) అధోరేతోగామినిగ అధోముఖముగఁ (తలక్రిందుగా) బడుచే త్రిశంకుస్వర్గసృష్టియని అర్థము. ఆస్థానమే త్రిశంకుస్థానము. త్రిశంకాశ్రయక్షేత్రమే. భూతములలో నధోముఖముతో అంత్యభూతభూమియందైన పార్థివాన్నమయశరీరయోని. దీనిస్థానమే దక్షిణదిశ. ఇదిమలాదుల కాశ్రయభూమి. మలాదులే చండాలస్వరూపము. పృథివియే భూతకనిష్ఠాంశము. కనిష్ఠశబ్దముగూడ నీయర్థమునే తెలుపును. వర్ణభేదములు, చండాలత్వము, నరకాదులు, కేవల మలాదులీలోకముననేయున్నవి త్రిశంకునిచేతనే నీలోకాదులు గలిగినవి. అందుచేత మనము త్రిశంకుసృష్టితో విశ్వామిత్రానుగ్రహమున గలిగిన వారలమని తెలియవలెను. ఇదేసృష్టికిఁ బ్రతిసృష్టియని యందురు. ఇంద్రియ స్థానము పితృలోకస్థానము, ఇంద్రియపతనమే పితృలోకస్థానభ్రంశము. మనము మనలోకము త్రిశంకుసృష్టికిని దక్షిణధ్రువమునకుఁజేరియున్నట్లు తెలియవలెను. అందుచేత అధోముఖత్వము, చండాలత్వము. త్రిశంకుస్వర్గమును బోగొట్టుకొనుప్రయత్నము జేసుకొని పైకిమమునుబొందవలెను. అందుచేతనే మంత్రానుష్ఠాన న్యాసక్రియములందు ఉపాసనాదులుగాఁగల యోగములతో నీసర్వమును దాటవచ్చును. అంగ న్యాసములతో మొదటివ్యష్ట్యాత్మకముగను గరాంగుళీయన్యాసముగను మరల సమష్ట్యాత్మక దేహన్యాసముగ మనయందే చూపి తద్ద్వారా నీబంధముక్తియగు మార్గమును మంత్రయోగమందుఁగూడజూపిరి. ఈన్యాసమునందు ప్రణవమాదిగ నమోంతముతో వ్యాహృతులుగను, న్యాసములుగను, ఉపాసనలుగనుఁబ్రతిమంత్రానుష్ఠానమందు ముఖ్యముగ విధివిహితాచార సాంప్రదాయానుసారము వైదికములుగాఁ ద్విచతుఃపంచ షట్కాంతము పాత్రమగు ఉపాసనాక్రమము "పృథివ్యంతరిక్షం ద్యౌర్దిశోఽవాంతరదిశాః" అని తైత్తిరీయదిక్షావల్లితో అధిభూతాధ్యాత్మ భేదముతోఁ గూడ (జెప్పఁబడుచున్నది. దీనినే తంత్రాగమాదులయందుఁగూడ నవనాథ సంప్రదాయముగాఁ జూపిరి. ఇది కనిష్ఠాది మధ్యమాంగుళీయమువలన హుం, ఫట్, స్వాహాదులతో ద్యాగముగను, కర్మాంగలోకత్రయములకును, గృతకములుగను, త్యాగములుగను దరువాత లోకత్రయాదులగు జనతపస్సత్యలోకాదులను బొందఁ

దగినవిగను. జరాంతముతో సర్వాంతముగను మరణమే లేని అమృతత్వముగను నుండును. కడపటి వాటిని బ్రహ్మవిష్ణు రుద్రత్రయాత్మకాది విద్యాదైవతములుగఁ ద్రివృత్కరణముతో ముగించిరి. కాబట్టి మనము త్రిశంకుసృష్టిలోఁ దుదకు పితృ లోకమునుగూడ బొందనట్టివారమైతిమి. పితృలోకము మనకుఁ బైనున్నలోకము. తదుపరిలోనే యితరలోకాదులు. అందుచేతనే మనసృష్టికిఁ గారణలోకమగు పితృ లోకము క్షేత్రోపాసనాక్రమములోను బితరులు క్షేత్రజ్ఞోపాసనలోను ముఖ్యము లైరి. త్రిశంకుసృష్టితోనే మనకు నరకలోకసంబంధముకూడనున్నదని తెలియ వలెను. ఇవిమనకు సమీపములుగఁగూడ మనదిశయందేయున్నవి. నరకములు మనకు నిత్యస్వాభావికములుగ నంటియున్నవి. పితృలోక రుణవిముక్తిద్వార ముగాఁదదుపరి లోకాదులను బొందువరకు మనకివి తప్పనివేయగును. ఇదేధూమాది మార్గము పునరావృత్తిమార్గము. పితృకర్మలు మనకు నిరంతరము తప్పవు. కాబట్టి పితృఋణమును ముందుదీర్చి దేవఋషుఋణములనుదీర్పవలెను. ఈవిష యాదులను దెలిసియే మనమహర్షులు ఋణత్రయవిమోచనకర్మలుగా నన్నిటిని సంపుటీకరణముగ బ్రహ్మయజ్ఞముచేయ నియమించిరి. తదాచరణతో మనము కృతార్థులమై ధన్యులగుచున్నాము. మనమెంతటివారలమో మనస్థితియెంతటిదో యాలోచించి యేమిచేయవలెనో తెలియవలెను. మనము త్రిశంకుసృష్టికిఁజెందిన మర్త్యులమే (మరణముకలవారమే) కాని అమృతజన్మముకలవారముకాము. మనకూ ర్ధ్వలోకమగు జనలోకమందున్నవారలే అట్టిఅమృతజన్ములని మనము తెలుసుకొని తుద కేమొదటిక్లాసుసర్టిఫికెటునైనను బొందినయెడల వైదిక విశ్వవిద్యాలయములోఁ దరువాతశ్రాద్ధవిద్యాపీఠమున కర్హులమగుదుమేమో. లేనియడల విశ్వవిద్యకుఁగూడ మనమే నాశకులమై ఇప్పుడు మనకున్నస్థితికంటెకూడ అథఃపతితులమగుదుమేమో అను భీతితో ఇంతదూరము వ్రాసినందుకు క్షంతవ్యుఁడనని విజ్ఞాపించుకొనుచున్నాను.

—o—

రా హు కే తు మ ం డ ల ము లు.

కేతు రథ ప్రమాణము. శ్రీవిష్ణు అంశం ౨ అధ్యా. ౧౨.

తథా కేతూరథస్యాశ్వా అష్టౌ వాతరంహసః। పలాలధూమ్ర వర్ణాభా లాక్షారసని భారుణాః ॥ ౨౩ ॥ సర్వే ధ్రువే మహాభాగ ప్రబద్ధా వాయురశ్మిభిః॥

తైల యంత్రనిభం చక్రం భ్రమంతో భ్రామయంతివై॥ తదాభ్రమంతి జ్యోతీంషి వాత విద్ధానిసర్వశః॥ ౨౭ ॥

శ్రీ వాయుపురాణం అధ్యా. ౫౨ పుట ౭౯.

(తథా)

అధకేతు జథస్యాశ్వా అష్టాష్టౌ వాతరంహసః। పలాల ధూమ సంకాశాః ఖబళా రాసభారుణాః॥ ౮౨ ॥ శ్రీదేవీభాగవతములో కేతువిషయములు లేదు.

రాహుమండలమున కెదుట కేతుమండల ముండును. అతని రథాశ్వము లెనిమిది. అయ్యవి. రక్తలాక్షారసవర్ణముతో నలరుచుండును.

శ్రీ దేవీభాగతములో అష్టమస్కందం అధ్యా ౧౮

—♦ శ్రీ నారాయణ ఉవాచ. ♦—

అధస్తాత్సవితుః ప్రోక్తమయుతం రాహు మండలం। నక్షత్రవచ్చరతిచ సైంహికేయోఽతదర్హణః॥ ౧ ॥ సూర్యాచంద్రమసో రేవంమర్దన స్సింహికాసుతః। అమరత్వంచ ఖేటత్వం లేభేయో విష్ణ్వనుగ్రహాత్॥ ౨ ॥ యదధస్తర ణ్బింబం తపతో యోజనాయుతమ్। తచ్ఛాదకోఽసురో జ్ఞేయోఽప్యర్క సాహస్ర విస్తరం॥ 3 ॥ త్రయోదశ సహస్రంతు సోమస్యాచ్ఛాద కోగ్రహః। యఃపర్వసమయె వైరాను బంధీచ్ఛాదకోఽభవత్॥ ౪ ॥ సూర్యాచంద్ర మసోర్ద్వా రాద్భవేచ్ఛాదన కారకః। తన్నిశమ్యోభయతాపి విష్ణునా ప్రేషితం స్వకం॥ ౫ ॥ చక్రం సుదర్శనం నామ జ్వాలా మాలాతి భీషణం। తత్తేజసా దుస్సహేన సమంతాత్పరివారితం॥ ౬ ॥ ముహూర్తోద్విజమానస్తు దూరాచ్చకిత మానసః। ఆరాన్నివర్తతేఽయ ముపరాగ ఇతీహయః॥ ౭ ॥ ఉచ్యతే లోకమధ్యేతే దేవర్షే అవబుధ్యతాం। తతోఽధస్తాత్సమా ఖ్యాతాలోకాః పరమ పావనాః॥ ౮ ॥ ఇదే విధముగ వాయుపురాణమున ౫౨-వ యధ్యాయమునను విష్ణుపురాణమందలి ద్వితీయాంశమున ౧౨ వ యధ్యాయమున గలదు.

సూర్యమండలమునకుఁ గ్రిందుగానున్న రాహుమండలము పదుమూడు వేల యోజనములు. సూర్యచంద్రమండలములకంటె రాహుకేతువుల మండలము విశాలముగనుండుటచే నొకప్పుడు నారెంటినాచ్ఛాదించును ఆరాహుకేతువు లమృతపాన సమయమున దేవతల నడుమనుండి సూర్యచంద్రులచేఁ జూపఁబడుటవలనఁ గలిగిన వైరానుబంధమున నాసూర్యచంద్రుల పయికి వ్యాపించి ఆచ్ఛాదించిన వార

శౌరి. వీరలు తమోరూపులగు నసురులు, సూర్యచంద్రుల రక్షణార్థమై నీ తమో గ్రహములను బరమ పురుషుండగు భగవంతుఁడు తన సుదర్శనంబనెడి చక్రమును బ్రయోగించి ఆచ్ఛాదింపబడిన తమస్సును లోకహితార్థము నాశనము చేయుచున్నాఁడు. సహింపరాని యాసుదర్శనము వారిచుట్టును దిగుచుండగా దీని కెదుఱుగఁ గొంతసేవుండి వారుభయకంపితులై తొలఁగిపోవుదురు. అట్లు నీ తమోగ్రహములగు రాహుకేతువులు సూర్యచంద్రులను సమీపించి తమ తమస్సుచే సూర్య చంద్ర మండలముల నాచ్ఛాదించుటనే శాస్త్రమందుఁగూడ గ్రహణమని చెప్పుచున్నారు. రాహుమండలము సూర్యమండలమున కధోభాగముననున్నది రాహు రథాశ్వములు తమోమయంబులు. ఆయశ్వంబు లెనిమిది.

—♦—

దే వ తా యో ని భే ద ము లు.

(౧) విద్యాధరులు, (౨) అప్సరసులు, (3) యక్షులు, (౪) రక్షస్సులు, (౫) గంధర్వులు, (౬) కిన్నరులు, (౭) పిశాచములు, (౮) గుహ్యకులు, (౯) సిద్ధులు, (౧౦) భూతములు.

(౧) విద్యాధరః=మూలికాంజనాది విద్యాః ధరంతీతి, విద్యాధరాః= మూలకాంజనాది విద్యలను ధరించిన జీమూతవాహనుఁడు మొదలగువారలు ధృ ధాఞ్ ధారణ పోషణయోః

(౨) అప్సరసలు. వీరలు ఊర్వశీప్రభృతులు నఱువదివేలు.

(3) యక్షులు—కుబేరానుచరులు.

(౪) రక్షస్సులు=విభీషణాదులు.

(౫) గంధర్వులు=హాః, హాః, హూ, హూ, ప్రభృతులు.

(౬) కిన్నరులు=అశ్వముఖంబును, నరశరీరంబును గలవారలు.

(౭) పిశాచాదులు=పిశితమశ్నంతీతి పిశాచాః మాంసమునుభుజించువారు, కుబేరానుచరులు, అశ=భోజనే, ధూమ్రవర్ణముగలవారు, శివభక్తులు.

(౮) గుహ్యకః=నిధీన్గూహంతీతి గుహ్యకాః నిధులనుగాంచువారు. గుహూ=సంవరణే ప్రాయేణగుహ్యం కుత్సితంకాయంతి వదంతీతివా, తఱుచుగా కుత్సితములు పలికెడువారు. మణిభద్రుఁడు మొదలగువారు నిధిపాలకులు. కైశబ్దే.

(౯) సిద్ధః=అణిమాదిసిద్ధిర్యేషామస్తీతిసిద్ధాః=అణిమాది సిద్ధులుగలవారలు. విశ్వావసు ప్రభృతులు.

(౧౦) భూతః=ఇష్టంప్రాప్నువ తీతి భూతాః బాలగ్రహాదయః-ఇష్టము నొందెడి బాలగ్రహాదులు. భూప్రాప్తావాత్మనేపదీ.

—o—

సిద్ధాదిలోకాదులు.

శ్రీదేవిభాగవతం - అధ్యా. ౧౮ - పుట. 33౦

తతోఽధస్తాత్సమాఖ్యాతా లోకాః పరమపావనాః॥ ౮ ॥ సిద్ధానాం చారణాంచ విద్యాధ్రాణాంచ సత్తమ। యోజనాయుతవిఖ్యాతా లోకాః పుణ్యనిషేవితాః॥ ౯ ॥ తతోఽప్యధస్తాద్దేవర్షే యక్షాణాంచ సరక్షసామ్। పిశాచప్రేతభూతానాం విహారాజిర ముత్తమం॥ ౧౦ ॥ అంతరిక్షంచ తత్ప్రోక్తం యావద్వాయుః ప్రవాతిహి। యావన్మేఘాస్తతోద్యంతి తత్ప్రోక్తంజ్ఞానకోవిదైః॥ ౧౧ ॥ తతోధస్తాద్యోజనానాంశతం యావద్విజోత్తమైః। పృథివీపరిసంఖ్యాతా సుపర్ణశ్యేనసారసాః॥ ౧౨ ॥ హంసాదయః పోత్పతంతిపార్థివాః పృథివీభవాః। భూసన్నివేశస్థానతత్ యథావదుపరిస్థితం॥ ౧౩ ॥ అధస్తాదవనేస్సప్త దేవర్షే వివరాస్స్మృతాః। ఏకైకశోయోజనానామాయా మోచ్ఛ్రాయతఃప్రనః॥ ౧౪ ॥

వైదికతత్వజ్ఞానము దెలియక దుష్కర్మలనుజేయక, విద్యలనుదాచిపెట్టక యితరులకు తమకుఁదెలిసినవాటిని బోధించి సంసారములందున్నవారలే సిద్ధచారణగంధర్వాదులు. వీరలు ధ్రువాదూర్ధ్వమునుబొందనేరరు. ఇట్టివారలు సామాన్యవైరాగ్యముతో నీలోకమును బొందుదురు. ఈలోకము పదివేలయోజనవిస్తారముతోనున్నది.

వీనిక్రిందనే యక్షరాక్షస పిశాచాములలోకములున్నవి. ఇవియు విస్తారమునందుఁబై పరిమితికిఁ జేరినలోకాదులే. దీనిక్రిందనే మేఘమండలాదులున్నవి ఇవి శతయోజనవిస్తారముకలవి.

సిద్ధాదిలోకలోకేశచరిత్రము - దేవీభాగవతం - అధ్యా. ౧౮ - పుట. 33౦.

రాహుమండలముక్రింద యక్షరాక్షసాది దేవయోనుల లోకములున్నవి. వీరలకు సంబంధముగ (బిశాచప్రేత భూతగణముల లోకాదులున్నవి. వీరలనే

అమరకోశములో "విద్యాధరోప్సరోయక్ష రక్షోగంధర్వకిన్నరాః। పిశాచోగుహ్యకఃసిద్ధో భూతోమీ దేవయోనయః।"అని వివరించిరి. మఱియు వేదములో అరుణ ప్రపాఠకమునఁ దొమ్మిదవ అనువాకములో అంతరిక్షమునుగురించియున్నది. పైదేవయోని పదవివరములను అర్థమును ముందుచూడవచ్చును

భూసంబంధవాయువులెంతవరకు (బ్రసరింపుచుండునో యంతవరకు (జెప్పఁబడిన ధ్రువసంబంధ సప్తవాయువులతో నావహమనెడి వాయువుచేరినదై మేఘములను వర్షింపఁజేయుచుండును. ఈలోకమంతయు అంతరిక్షమని పండితులచేఁ జెప్పబడుచున్నది. దీనికి నూరుయోజనములు క్రిందుగ గ్రద్దలు, హంసలు, సారసపక్షులు మొదలుగాఁగలవి తిరుగుచుండును. పై మేఘములే కాలానుసారమంతరిక్షమునుండి మనకుసమీపములోనికి దిగివచ్చు నవకాశములుఁగూడనుండును.

శాస్త్రదృష్టితో భూరాదిలోకత్రయము వ్యాహృతి త్రయముచేఁజెప్పఁబడు భూమిఅంతయును అవధాతువుప్రణవార్థకమగుటచేఁ బార్థివప్రణవమునకు బదులుగా అవనియేగావున అట్టిఅవని కధోభాగమంతయును, విజ్ఞానప్రణవరూపుఁడగు అష్టావక్రమహామునియొక్క ఏడువంకరలవలె సప్తపాతాళాదులుగను, సప్తవ్యసనములుగనున్నవి. ఇట్టి ఈభూమియే రామాయణేతిహాసములో మందరఅను పేరుగల కేకయరాజపుత్రియొక్క సైరంధ్రి (దాసి)గను శ్రీమద్భాగవతము మొదలగువాటిలోఁ ద్రివక్రకుబ్జనామముగల కంసుని సైరంధ్రిగను వర్ణింపఁబడి తుదకు భగవదనుగ్రహపాత్రురాలుగఁగూడ (జెప్పఁబడెను కావున మనపార్థివాన్నమయ కోశగతవక్రతలు మొదలుగాఁ బార్థివప్రణవాద్యష్టాక్షర దృగ్గతవక్రతలవలె మనమానసికవక్రతలతో సహా మహాకాల ప్రవాహములో నెప్పటికి శూన్యమగునో అప్పటికిఁగాని మనకు మహాశూన్యమగు మనస్స్వరూపతత్త్వము గోచరించి ముక్తికాంతయొక్క స్వయంవరము ప్రాప్తించదని ముఖ్యముగా తెలియతగ్గినది.

—o—

మేఘోత్పత్త్యాదులు.

శ్రీ వాయుపురాణం అధ్యాయం ౫౧

ఆగ్నేయా బ్రహ్మజాశ్చైవ పక్షజాశ్చ పృథగ్విధాః। త్రిధాఘనాః సమాఖ్యాతాస్తేషాం వక్ష్యామి సంభవం॥ ౨౮ ॥ ఆగ్నేయాస్త్వర్ణజాః ప్రోక్తాస్తేషాం

తస్మాత్ ప్రవర్తనం। శీతదుర్దిన వాతాద్యే స్వగుణాస్తే వ్యవస్థితాః॥ ౨౯ ॥ మహిషాశ్చ వరాహాశ్చ మత్తమాతంగ గామినః। భూత్వాధరణి మభ్యేత్య విచరంతి రమంతిచ॥ ౩౦ ॥ జీమూతానామ తే మేఘా ఏతేభ్యో జీవసంభవః। విద్యుద్గుణ విహీనాశ్చ జలధారా విలంబినః॥ ౩౧ ॥ మూకాఘనా మహాకాయాః ప్రవహస్య వశానుగాః। క్రోశమాత్రాశ్చ వర్షంతి క్రోశార్ధా దపివాపునః॥ ౩౨ ॥ పర్వతాగ్రనితంబేషు వర్షంతిచ రమంతిచ। బలాకా గర్భదాశ్చైవ బలాకా గర్భధారిణః॥ ౩౩ ॥ బ్రహ్మజానామ తే మేఘా బ్రహ్మనిశ్వాస సంభవాః। తేహివిద్యుద్గుణోపేతాః స్తనయంతి స్వనప్రియాః॥ ౩౪ ॥ తేషాం శబ్ద ప్రణాదేన భూమిః స్వాంగరుహోద్గమా। రాజ్ఞీరాజ్యాభిషిక్తేవ పునర్యౌవనమశ్నుతే తేష్వాయం ప్రీతిమాసక్తా భూతానాం జీవితోద్భవా॥ ౩౫ ॥

మేఘములు గౌణనామములతో మూడువిధములుగ క్షేత్రములని చెప్పఁబడుచున్నవి. మేఘములు: (౧) ఆగ్నేయములు, (౨) బ్రహ్మజన్యములు, (౩) పక్షజన్యములు. తరువాత వేర్వేరునామరూపములతోఁ బుట్టి భూమియందువర్షించుచున్నవి.

(౧) ఆగ్నేయమేఘములు ప్రాకృతవర్ణముగలిగి శీతదుర్దినవాతములు కలవై తమగుణములకుఁ దగినట్లు మహిషములవలెను, వరాహములవలెను, మదగజములవలెను, వడఁచుచు భూమికేవచ్చి స్వేచ్ఛగాసంచరించుచుండును. ఈ మేఘములకే జీమూతములని పేరు. వీటివల్లనే జీవులకు జీవనములుగలుగుచున్నవి. ఇవి మెరుపులులేక నిరంతరము ధారాసంహితముగఁ గురియును మరియు నురుములు లేకపోవుటచే మూగవారివలె మహాకాయముగలవైనను, కాలప్రవాహమునుబట్టి పోవుచు పాత్రాపాత్ర మెరుఁగక దానముజేయు దాతవలె భూమియందుఁ గ్రోసు దూరమునఁగాని అర్ధక్రోసుదూరమునఁగానియుండి వర్షముకురియుచుండును. మిగిలిన వర్షముపయోగములేని పర్వతాగ్ర నితంబములందు వర్షించును. బెగ్గురుపక్షులకు (సారసపక్షి) తనదర్శనమైనంతమాత్రముననే గర్భధారణ యగునట్లుచేసి ప్రబలమైన మైధునేచ్ఛగల భూములయందే స్వల్పవర్షము గురియుచుండును. ఇదిఆగ్నేయ మేఘస్వభావము. ఈమేఘములు ఆవహమనువాయువు నాశ్రయించియుండును.

(౨ బ్రహ్మజములగు మేఘములు బ్రహ్మనిశ్వాస సంభూతములై మెఱుపులసమూహముతోఁగూడి సామవేద ధ్వనివలెనురుముచుండును. వీటియురుము వినినంతమాత్రముచేతనే, సత్కులీన యగుకన్యక రాజ్యాభిషిక్తయగు రాణి

వలె తనయందివిడియున్న సత్సంతాన బీజముతో గర్భోత్పాటుగలిగి, ఉత్తమ కులీనుఁడగు యువరాజునకు రాజ్యపట్టాభిషేకమైనపుడు రాజమహిషియగు భార్యవలె యౌవనమును బొందినదగును. ఇట్లా మేఘములందుఁ బ్రీతిగల సీభూమియు, భూతములకుఁదగిన ఓషధులను గనుచుండును ఈ మేఘములు జీమూతములను పేరుతో ప్రవహామను వాయువు నాశ్రయించినడుచును. ఇవి యోజనదూరముగాఁగాని, క్రోసు లేక రెండుక్రోసులదూరముగఁగాని దానకర్ణునివలె ధారాసంపాతముతో జీవనమిచ్చుచుండును. ఇదియే యాగాదులందు యజింపఁబడి స్తుతింపఁబడుచు యాగాదిస్తుతులతో సంతృప్తిచెంది యజించినవారలకు వర్షప్రదానము చేయుచుండును. ఇది బ్రహ్మమేఘములచరిత్ర.

నక్షత్రగ్రహచక్రముయొక్క భౌమధ్రువాయనమెట్లన, సూర్యుఁడు తన రాశిగృహమునుండి బయలుదేరి రాశ్యంతమును బొందుటకు రమారమి పదమూడురోజులుపట్టును. వారాంతమునకు, ధ్రువుచేఁ బరివేష్టింపఁబడిన యా నక్షత్రధ్రువము భూమధ్యకువచ్చి సూర్యునిఁ బ్రవేశించినట్లు గణితముచేతఁ దెలియఁదగును. కావున నదియే నక్షత్రధ్రువమని చెప్పబడుటచేఁ గర్మదేవతలగు త్రైవర్ణికులకు దేవప్రాచీదిక్సాధనతో నిరయనసూర్యానీతతిథియే శ్రౌతస్మార్తాది నిత్యకర్మలయందును వ్యావహారిక చాంద్రసౌరమానానీతతిథి నైమిత్తిక కర్మలయందను గ్రాహ్యమగుచున్నది.

—•—

మేఘనామములు - తద్వర్ష వివరము.

మత్స్యపురాణము - అధ్యాయం ౧౨౫ - పుట. ౪

జీమూతా నామ తే మేఘా యదేభ్యో జీవసంభవః ॥ ౧ ॥ ద్వితీయ ఆవహ వాయుర్మేఘాస్తేత్వభిసంశ్రితాః। ఇతో యోజనమాత్రాచ్చ అధ్యర్ధవికృతా అపి ॥ ౧౦ వృష్టిసర్గస్తథా తేషాం ధారాసారః ప్రకీర్తితః। పుష్కరావర్తకా నామ యే మేఘాః పక్షసంభవాః ॥ ౧౧ ॥ శక్రేణ పక్షాశ్ఛిన్నా వై పర్వతానాం మహౌజసా। కామగానాం సమృద్ధానాం భూతానాం నాశమిచ్ఛతాం ॥ ౧౨ ॥ పుష్కరా నామ తే పక్షా బృహంతస్తోయధారిణః। పుష్కరావర్తకా నామ కారణేనేహ శబ్దితాః ॥ ౧౩ ॥ నానారూపధరాశ్చైవ మహాఘోరస్వరాశ్చ తే। కల్పాంతవృష్టేః స్రష్టారః కల్పాంతాగ్నే

ర్నియామకాః॥ ౧౪ ॥ వాయ్వాధారావహంతేవై సామ్ప్రతాః కల్పసాధకాః।
యాన్యస్యాండస్య భిన్నస్య ప్రాకృతాన్య భవంస్తదా। ౧౫ ॥ యస్మిన్బ్రహ్మ
సముత్పన్నశ్చతుర్వక్త్రః స్వయంభువః। తాన్యేవాండకపాలాని సర్వేమేఘాః ప్రకీ
ర్తితాః॥ ౧౬ ॥ తేషామాప్యాయనంధూమః సర్వేషామవిశేషతః। తేషాం శ్రేష్ఠశ్చ
పర్జన్యశ్చత్వారశ్చైవ దిగ్గజాః॥ ౧౭ ॥ గజానాం పర్వతానాంచ మేఘానాం భోగి
భిః సహ। కులమేకం ద్విధాభూతం యోనిరేకాజలం స్మృతం॥ ౧౮ ॥ పర్జన్యోదిగ్గ
జాశ్చైవ హేమంతే శీతసంభవం। తుసారవర్షం వర్షంతి వృద్ధా హ్యన్నవివృద్ధయే। ౧౯
షష్ఠః పరివహోనామ వాయుస్తేషాం పరాయణః। యోఽసౌ బిభర్తి భగవాన్ గంగా
మాకాశగోచరం॥ ౨౦ ॥ దివ్యామృతజలాం పుణ్యాం త్రిపథామితి విశ్రుతామ్।
తస్యా నిష్యందితం తోయం దిగ్గజాః పృథుభిః కరైః॥ ౨౧ ॥ శీకరాన్ సంప్రముం
చంతి నీహార ఇతిసస్మృతః। దక్షిణేన గిరిర్యోఽసౌ హేమకూట ఇతిస్మృతః॥ ౨౨ ॥
ఉదగ్ధిమవతః శైలస్యోత్తరేచైవ దక్షిణే। పుండ్రంనామ సమాఖ్యాతం సమ్యగ్వృష్టి
వివృద్ధయే॥ ౨౩ ॥ తస్మిన్ప్రవర్తతే వర్షం తత్ తుసార సముద్భవం। తతోహిమ
వతో వాయుర్హిమం తత్రసముద్భవం॥ ౨౪ ॥ ఆనయత్యాత్మవేగేన సించయానో
మహాగిరిం। హిమవంత మతిక్రమ్య వృష్టిశేషం తతఃపరమ్॥ ౨౫ ॥ ఇభాస్యేచ
తతః పశ్చాదిదం భూత వివృద్ధయే। వర్షద్వయం సమాఖ్యాతం సమ్యగ్వృష్టి వివ
ర్ధయే॥ ౨౬ ॥ మేఘాశ్చాప్యాయనం చైవ సర్వమేతత్ ప్రకీర్తితమ్। సూర్య
ఏవతు వృష్టీనాం స్రష్టాసముపదిశ్యతే। ౨౭॥ వర్షం ధర్మం హిమం రాత్రిం సంధ్యే
చైవ దినంతథా। శుభాశుభఫలానీహ ధ్రువాత్ సర్వం ప్రవర్తతే। ౨౮ ॥ ధ్రు
వేణాధిష్ఠితాశ్చాపః సూర్యోవై గృహ్యతిష్ఠతి। సర్వభూతశరీరేషు త్వాపో హ్యను
సృతాశ్చయాః॥ ౨౯ ॥ దహ్యమానేషు తేష్వేవ జంగమస్థావరేషుచ। ధూమ
భూతాస్తు తాహ్యాపో నిష్క్రామంతీహ సర్వశః॥ ౩౦ ॥ తేన చాభ్రాణి
జాయంతే స్థాన మభ్రమయం స్మృతం। తేజోభిః సర్వలోకేభ్య ఆదత్తే రశ్మిభిర్జ
లం॥ ౩౧ ॥ సముద్రాద్వాయు సంయోగా ద్వహం త్యాపో గభస్తయః తతస్త్వృతు
వశాత్ కాలే పరివర్తన్ దివాకరః॥ ౩౨ ॥ యచ్ఛత్యాపోన్య మేఘేభ్యః శుక్లాః
శుక్లాస్తు రశ్మిభిః। అభ్రస్థాః ప్రపతంత్యాపో వాయునా సముదీరితాః॥ ౩౩ ॥ తతో
వర్షతి షణ్మాసాన్సర్వ భూతవివృద్ధయే। వాయుభిఃస్తనితంచైవ విద్యుతస్త్వగ్నిజాః
స్మృతాః॥ ౩౪ ॥ మేహనాచ్చ మిహేర్ధాతోర్మేఘత్వం వ్యంజయంతిచ। నభ్రి
శ్యంతే తతో హ్యాపస్తస్మా దభ్రస్యవై స్థితిః। స్రష్టాఽసౌ వృష్టిసర్గస్య ధ్రువేణా

ధిష్ఠితో రవిః॥ 3౭ ॥ ధ్రువేణాధిష్ఠితో వాయుర్వృష్టిం సంహరతే పునః। గ్రహాన్ని వృత్యా సూర్యాత్తు చరతే ఋక్షమండలమ్। 3౮ ॥ చారస్యాంతే విశత్యర్కం ధ్రువేణ సమధిష్ఠితమ్। అతసూర్య రథస్యైవ సన్నివేశం ప్రచక్షతే॥ 3౯ ॥ ఇతిపై విషయమే శ్రీ వాయుపురాణము అధ్యాయము ౫౧ లో 3౮ శ్లోకమునుండి ౫3 శ్లోకమువరకు నున్నది.

భూలోకమున మనకగపడు మేఘములు ఆహవమను వాయువును యోజన దూరమునఁగలని వర్షించును పుష్కరా(లా) వర్తకములనెడి మేఘములు పర్వత పక్ష జనితములు. పుష్కల జలధరములగుటచే వీనికాపేరు సార్థకమైనది. ఇందుఁగొన్ని ప్రళయ వృష్టినిఁ గురిపించును. కొన్ని ప్రళయాగ్నినిఁ జనింపఁజేయును కొన్ని యమృతసహిత కల్పసాధకములై సృష్టిని వహించుచుండును ధ్రువునినుండి వచ్చిన పరివహమను నారవ వాయువుచే మేఘములు రక్షింపఁబడుచుండును. అండకపాల భిన్న సమయమున నభిన్నముగనున్న కపాలావయవములు ప్రాకృత మేఘములుగనే యున్నవి. బ్రహ్మ యండకపాలమందు వేదచతుష్టయాత్మక ముఖచతుష్కముగ జనించినట్లు మేఘములు (పైవివరింపఁబడినట్లు) నాల్గువిధములయ్యెను వీనికాప్యాయన కారి ధూమము. ఆనాల్గువిధంబులగు మేఘస్తోమంబులలో నాల్గుమేఘంబులు శ్రేష్ఠంబులు. దిగ్గజంబులు తత్తుల్యంబులు. దిగ్గజ మేఘంబులు హేమంతఋతువునందు తుషారంబు వర్షించును ఆరవదగు పరివహవాయువు పర్జన్యాదుల జన్మభూమి. అయ్యది దివిజగంగను ధరించియున్నది. ఆకాశగంగ త్రిపథగామిని కాగాఁ దజ్జలముల దిగ్గజములుగొని శీకరంబులఁ జల్లుచున్నవి. ఆశీకరములే నీహారమనుపేర వ్యవహృతమైనవి. హిమశైల దక్షిణోత్తరదిశలగల హేమకూట పుండ్రపర్వత జనిత మేఘపఙ్క్తులఁ బుట్టిన హిమముతోఁ గూడిన వాయువు వీచును. అది యాత్మ వేగమున హిమగిరినిఁ దడిపి తదుపరి తుషారవృష్టి శేషమును వర్షించును. ఈతుషారవృష్టి భూతవృద్ధికొరకును సస్యములకొఱకును గురియుటచే రెండు విధములయ్యెను. సకల వర్షములకు సూర్యుఁడే సృష్టికర్త. వర్షము, ప్రవృత్తి, ధర్మము హిమము, రాత్రిందివములు, సంధ్యలు శుభాశుభాదులు సారధ్రువమువలనఁ గలుగును ధ్రువాధిష్ఠిత జలమును సర్వ భూతములనుండి సూర్యుఁడుగ్రహించి ధ్రువస్థానమునుంచుచున్నాఁడు. ప్రళయమున భూతస్థితజలము ధూమ రూపమున నిష్క్రమించును. ఆధూమమునుండి మేఘములు జనించును. సూర్యుఁడు సర్వలోక

సముద్రములనుండి జలములను గ్రహించి వాయు సంయోగముచే వహించును. అతఁడే నిశాకరరూపముతోఁ బరివర్తమానుఁడగును. ఆయాఋతువశమునఁ గాల కర్మ పరివర్తకుఁడుకూడ నగును. మేఘమండలమున వాయువుచే నుఱుములును, విద్యుదగ్నిచే మెఱుపులును, పిడుగులును నాకసమున జనించును.

కిం పురుషాద్యష్ట వర్షంబులందు మేఘములు వర్షింపవు. ప్లక్ష ద్వీపాది ద్వీప షట్కములందుఁగూడ వర్షింపవు. ఇవి జలభూత లోకాదులగుటచేత జలభాగ మతిశయించియే యుండును. మనభూమి కేవలపృథివీభూతమగుటచేఁ బ్రత్యేకించి జలమావశ్యకమైయున్నందున వర్షమావశ్యకము. కాన మేరువునకు దక్షిణదిశలోనే మేఘసంచారమున్నది.

—o—

జంబూద్వీపాదివిషయ విమర్శనము.

ఈబ్రహ్మాండాంతర్వర్తులగు సప్తద్వీప సముద్రాదులు వేదవాఙ్మయమందు "సప్త ప్రాణాః ప్రభవంతి తస్మాత్సప్తార్చి షస్సమిధ స్సప్తజిహ్వాః" అను కొన్ని మంత్రములతో మూడవదగు ఆగ్నేయప్రాణనేత్రమును విప్పుకొని తపోబలముచే విషయాభిముఖములగు కామక్రోధాద్యంతశ్శత్రుగణమును భస్మముచేసుకొనుటకును, వైదికమగు శమదమాది మిత్రవర్గమును మిత్రలాభముతోఁ బూజించుకొరకును, "యో వేదాదౌస్వరః ప్రోక్తః" అని వేదాద్యంతములయం దేకరూపముగను, శ్లో॥ వాచకః ప్రణవోయస్య క్రీడావస్త్వఖిలం జగత్" అని వాచ్యవాచకా భేదరూపముగను వర్ణింపఁబడిన ప్రణవాత్మతత్త్వమును సాక్షాత్కారముతో ననుభవించి ముక్తినిఁజెందుటకును, అధ్యారోపాపవాద న్యాయముగా లేక అన్యోన్యాధ్యాసరూపముగాఁజెప్పఁబడిన పాంచభౌతిక భూమధ్రువమే ఛత్రాకారముగాఁ దామరపద్మమువలె ఛాయలతోఁగూడ నవవర్షఖండాంత విరాజితవాస్తుమండప రూపముగాను విరాడ్బ్రహ్మరూపముగాను, ఛాయాగ్రహములను మినహాయించి సప్తద్వీప సముద్రవ్యాహృతి ఛందోమయ యజ్ఞవాహనమూర్తియగు గరుత్మంతుని స్వరూపముతోఁ ద్రిసువర్ణకాల కర్మత్రయాత్మకముగాను, పురాణవాఙ్మయమంతయు అర్థప్రధానమై చరిత్రాత్మకమగుటచే దివ్యావతార పురుషులు మొదలు మాయామానుష లీలావతారపురుషుల వరకుఁ జరిత్రరూపముగా, త్రివర్గఫలాపేక్షులకుఁ ద్రివర్గఫల లాభముకొరకును

ముముక్షువులకు మోక్షలాభముకొరకును, పురాణములయందేకాక ధ్వన్యర్థజీవిత మగు కావ్యవాఙ్మయమందుఁగూడ మహాకవులచే అధ్యారోపాపవాద న్యాయముచేఁ దత్త్వమును దెలుసుకొనిన మానవజన్మధన్యతకొరకును, కృతార్థతకొరకును, అనేక ప్రకారములవర్ణింపఁబడినదంతయు జంబూద్వీపవర్ణనమే. కావునఁజివరకు మేరుపర్వతమంతయు జంబూద్వీపముగాఁ ద్రిణాభిచక్రరూపమున వర్ణింపఁబడియున్నది. ఇందుకు "యద్వేదాత్ప్రభుసమ్మితా దధిగతం శబ్దప్రధానాచ్చిరం యచ్చార్థప్రవణాత్పురాణవచనాదిష్టం సుహృత్సమ్మితాత్। కాంతాసమ్మితయా యయా సరసతామాపాద్య కావ్యశ్రియాఽకర్తవ్యేఽకుతుకీబుధో విరచితస్తస్యై స్పృహాంకుర్మహే" అని చెప్పిన మహాకవిసూక్తికూడ సాక్ష్యమిచ్చుచున్నది. ఈకవిసూక్తియందు నాల్గవ పాదములోఁ గర్తవ్యేకుతుకీ అనుస్థలమందు అకార ప్రశ్లేషతోను రెండవపాదములోఁ బురాణవచనాదిష్టం అనుస్థలమందుఁ బురాణవచనాత్+ఇష్టంఅను పదచ్ఛేదముతోను పురాణవచనాదిష్టంఅను ఏకపదాన్వయమందు శబ్దప్రాధాన్యముచేఁ బ్రభుసమ్మితమగు వేదార్థము శబ్దమునకు అర్థముకూడ శబ్దమేఅయి రాజాజ్ఞవలె హేతువాదమునకుఅనగా ప్రశ్నించుటకు అవకాశములేకుండఁజేసి లోకదృష్టిలో శబ్దార్థములకుఁగల వికల్పముచేఁ బరస్పరశబ్దార్థ పరివర్తనమును సహించుచు సుహృత్సమ్మితమగు పురాణవచనము "శతృవదాదాదేశోఽనవ్విధా" అనునట్లు పాణినీయ న్యాయప్రకారము శబ్దప్రధానమగు వేదార్థస్థానమందుఁ జరిత్రాత్మకార్థ ప్రాధాన్యముచే అదిష్టమగు పౌరాణికార్థము లోకదృష్టిగల స్త్రీ శూద్రద్విజ బంధ్వాదులు ఆధిదైవిక భక్తిశాస్త్రప్రామాణ్యముచేఁ జరిత్రమాత్రదృష్టిగలవారేగావున వారికొరకై మంత్రార్థవాదాదులవలె వైదికార్థస్థానములోఁ బౌరాణికార్థము అదిష్టమైనదనియే విశేషార్థలాభముతో విచ్ఛిత్తివిశేషమును అందుచే ఆపౌరాణికార్థమే కావ్యవాఙ్మయములో 'గాంతాసమ్మితమై ధ్వన్యర్థమే "జీవితం వ్యంగ్యవైభవం" అనునట్లు కావ్యమునకు ప్రాణమువంటిదగుటచే బుధుఁడనగా విద్వాంసుఁడు. కర్తవ్యాకర్తవ్యములలోఁ దనకర్తవ్యములోఁ గౌతుకముకలవాఁడగునట్లే అకర్తవ్యమందు అకౌతుకము కలవాఁడగునను విశేషార్థము లభించును.

ఈబ్రహ్మాండాంతర్భాగమునఁగల సప్తద్వీపాదుల కంతర్వర్తియై మధ్యలోఁ గోళంబువలెఁ బద్మాకారముతో ఒకలక్షయోజన విస్తారముతోఁ దామరాకువలె సమవర్తులమై జంబూద్వీపమున్నది. ఈబ్రహ్మాండములోనాభివలె సర్వద్వీపము

లకును ఊర్ధ్వాదిలోకావలకు, అధోలోకాదులకును ఆధారపద్మమై మనదేహములోఁ గల వేణుదండమునకు మూలాధారచక్రమువలె నీబ్రహ్మాండములోఁగల మేరుపర్వతమునకును మూలాధారమా అనునట్లు నామరూపములచే మనవలెనే బంధింపబడి యున్నది. ఈ మేరుపర్వతాధారముతో జంబూద్వీప భూపద్మము సర్వలోకాదులకు అంతరములో మూలాధారమై సర్వపరిభ్రమణలకుఁ గారణమై సర్వద్వీపముల నాకర్షించి అంతస్థులుగా స్థాయిగానిలిచి సర్వవ్యవహారహేతుభూతమై పద్మము వలెనుండుటచే ఆధ్యాత్మదృష్టిననుసరించి వేదాంతములయందు అధ్యారోపాసనాదులచే అన్యోన్యాధ్యాసయని చెప్పఁబడుచున్నది. ఈ జంబూద్వీపము ననుసరించి దీనిఉపరిభాగములో సముద్రములును నితరద్వీపములును అంతస్థులుగ ఒకదానిపైమరొకటినిలిచి మేరువును దమఅంతరాళములోఁ జేర్చుకొని మేరువునుగూఁడ దానుచుట్టునట్టు అవకాశములు గలిగించుకొనియున్నవి. ఇట్టుగసావయవములుగల ప్రణవరహస్యతత్త్వమే "యోవేదాదౌస్వరః ప్రోక్తో వేదాంతేచప్రతిష్ఠితః అను మంత్రములోను "సప్తప్రాణాః ప్రభవంతి" అను మంత్రములోను ఇంకననేకస్థలములలోఁగూడ వేదముచేఁ జెప్పబడుచున్నది. సప్తద్వీప సముద్రములు సప్తరసధాతువులు మన దేహములోనున్నట్టుగా బ్రహ్మాండముననున్నవి. ఈసప్తధాతుగుణరూప రసములే శుద్ధోదకాది లవణసముద్రమువరకుఁగల సముద్రములుగా దత్త్వముతో గ్రహించవలెను పురాణములలో స్థూలముగఁ దలంచవలెను. స్థూలములో సర్వము భిన్నములుగనేయుండును. సూక్ష్మములో ఏకములుగనేయుండును. జ్ఞానముతో నేమియునుండఁజాలవు. ఇవే వేదశాస్త్రపురాణముల రహస్యములు.

సృష్టిలోఁ బంచభూతములకంటె అరవదగు భూతాదితపోవ్యాహృత్యర్థమగు స్వరూపతపస్సుచేరక్షణ గుణములేక నిలిచినపుడే క్షీరసముద్రమగును దానికాధారమగు సోహంమంత్రార్థ విమర్శయే ప్రణవార్థరూపముతోఁ బుష్కరద్వీపమగును. కడపటిజలభాగమే లవణసముద్రము. ఇది తపోబలముచే క్షారగుణము నశించి క్షీరముగాను మంచినీటిసముద్రముగను మార్పుచెందును. ఒకదానికొకటి ద్విగుణీకృత విస్తారాకాశయముతోనున్నవి. ఈద్వీపములలోని నదులు క్రిందఁగల సముద్రములందే చేరునట్లుగఁ బ్రవహించును. ఈద్వీపాదులలో సర్వదా కృతయుగధర్మకాలమునడుచును. యుగభేదములేదు. వీరలకు వర్షముతోఁబనిలేదు. నీరు భూమిపైకుబికి పారుచుండును. తఱచుగాదేవతలునహా నిచ్చటకువచ్చు నవకాశములున్నవి. ఇచ్చటిప్రజలఆయువు పదివేలవత్సరములు. ఈద్వీపములో ఆరాధనలు

పంచభూతాత్మకోపాసనలుగ మనకు పంచాయతన దేవతోపాసనలవలెనున్నవి. మనకు సమష్టిపంచాయతన దేవతామూర్తులున్నవి. వీరలకు ఒక్కొభూతాది దేవతాత్మికముగా ఉపాసనాదులున్నవి. ఇందలినదీజలపానంబు లమృతపానములు. దీన దేహారోగ్యములనొంది వలీపలితములులేక దేహసౌఖ్యముతో నిరంతర సత్యధ్యాన యజ్ఞతపోయోగాదులతో సంతుష్టిమానసులై యిందలివారలుందురు. వర్ణింపనలవిగాని అత్యుత్తమాధిక సుఖసుందరులు వీరు. మనభూమివలె నాభూమికఠినగుణాధిక్య భూప్రదేశముకాదు. ఇట్టిమహాభూములనువిడిచి మనమున్నలోకాదులే శాశ్వతములని అధికములనితలంచి అభిమానించుటెట్టిదో తెలియదు. ఈలోకాదులచరిత్రలవినుట కెంతో ఆశ్చర్యానందకరముగనున్నది. అనుభవించినచో మరెంత యతిశయముగ నున్నదో తెలియరాదు. మనభారత భూప్రదేశమే అంత్యభూమి. కేవలకర్మభూమి. నిరంతరము జన్మావధిగ గృషివాణిజ్య వ్యవహారాదులకు శాశ్వతనిలయభూమి ఇవిలేకున్నచో క్షణముగూడ జరుగనేరదు.

ఈసప్తద్వీపముల వరుసలు భేదములుగలవి. బహుపురాణసమ్మతములుగా నున్నవరుసలను వివరించి వ్రాసితిని. సముద్రములుమాత్రము అన్నిపురాణములందు నొకవిధములుగనేయున్నవి. భేదములులేవు. జంబూద్వీపములో దక్షిణదిశలోని కొన్నివర్షములుతప్ప మిగతవర్షములు మిగత ఆరుద్వీపములు మేఘమండలమునకుపరిలోగ్రమముగానున్నవి. మేఘమండలమున కుపరిభాగములోనుండుటచేత వాటికివర్షముతోఁబనియేలేదు. వర్షము మేఘమండలముల క్రిందిభాగమునకే యావశ్యకము. ఆద్వీపములు కేవల జలభూతగుణద్వీపములు. హిమము ఘనీభవించినభూములు. అందుచేతనే వర్షముతో వారలకుఁబనిలేదు

బ్రహ్మలోకమగు సత్యలోకమువఱకు భూతాంశాధిక్యభూతగుణానుసారముగ భూమియుండును ఈశ్వరునికిది స్థూలబ్రహ్మాండముగను మనకు సమష్టిగా ద్రివిధరూపబ్రహ్మాండముగనున్నది. సప్తద్వీపములందుఁగలభూమి మనభూమివలె స్థూలముతోఁ గఠినమై పంచగుణాధిక్యమైనదిగాదు. క్రమముగా ఊర్ధ్వములో దేలికగా నుండును. ఈలాగున అంతస్థులుగాలేని సూర్యరథచక్రము పుష్కరద్వీపములోనున్న మానసోత్తర పర్వతమున కంటజాలదు. కాబట్టి యొకదానికొకటి ఉపరిలో అంతస్తులుగానున్నవి. ఈద్వీపములు మనదేహముతో సరిపోల్చినప్పుడు అన్నియు సమానపరిధులుగ నెట్లుండును? ఈద్వీపములు దూరదర్శన యంత్రముల కందజాలని దూరములోనున్నవి. హిమము మధ్యలోనున్నది. మనహిమాలయపర్వత

మునకు మంచుగడ్డ లీపర్వతమునకుఁ బైనుంచియే పడుచున్నవి. స్వర్గగంగయు హిమాలయోన్నత శిఖరములపైననే జలపాతముగఁ బడుచుండును. దీనినే గంగోత్తరి శిఖరమని పిలుతురు నేటివైజ్ఞానికులు తుదకు హిమాలయపర్వతాగ్రోన్నత శిఖరమువఱకు జూడగలిగిరి. ప్రత్యక్షములోనున్న హిమాలయ శిఖరమునే చూడఁజాలని వారలు కర్మచక్షుస్సామర్థ్యముకాని కేవల హిమస్వరూపమావరించి అడ్డముగా దట్టముగానున్న ద్వీపాదులను లోకాదులనెట్లు చూడగలరు. భగవచ్ఛక్తితో అచింత్యచింతనముగనున్నది. పరిభ్రమణతో లవణసముద్రమే దాటనివ్వక క్రిందికిఁద్రోసి ప్రారంభస్థలమునకే చేర్చునుగాని దాటనివ్వదు. మనకుఁబైన కేవలహిమవంతలోకము. అచ్చటికిఁబోవులోపలనే మనస్థూలపృథివీ శరీరములు శీతలముతో బ్రద్దలగును. ఏబదికోట్లయోజనముల విస్తీర్ణభూమియనియనగా భూరాది సత్యలోకాంతముపఱకుఁగల భువనకోశమంతయుఁజేరును. గమ్యస్థానమంతయును భూమియే. ఆలోకాదులకును లోకప్రజలకును మనకును సర్వవిషయాదులందును సామ్యములేదు. అవిసిద్ధభూములు. మనలోకాదులవలెఁబంటల బండించునట్టి భూములుగావు. అవి కేవల తపోలోకములు. తపస్సుతో ధ్యానాది యోగాదులతోఁ బరమేశ్వరుని మెప్పించి మనోభీష్టములను బొందునట్టివి. వారి దేహాదులు ఆయువులందు సుఖాదులందు గుణములందు మనకంటె అతీతములు.

మేరుపర్వతమునకు దక్షిణదిశలోనే మేఘ సంచారమున్నది కాని మేరువునకుత్తరదిశలో లేదు. మనకుఁ బూర్వసముద్రమునుండి పశ్చిమ సముద్రమునకు వెళ్ళుచు మరలఁ బశ్చిమమునుండి తూర్పునకును నలుదిశల కోణములకుమాత్రమే మేఘములు దిరుగునట్లు కనఁబడుచుండును. మేఘమండలము మనకెన్నోనూర్ల యోజనములపై నున్నది. అటుపైన లోకాదులలో మేఘములే లేవు. ఇందుకు మన పంచాంగములలోఁగల మేఘోత్పత్తిని జూచిన సందేహముతీరును. పృథివికిఁ గారణము జలము. జలోష్ణములతో జలములోని స్థూలాంశము ఘనీభవించి కఠినత్వఁ జెందును. ఈజలగుణానుసారముగఁ బృథివీ గుణమేర్పడును. కడపటిదియగు లవణ సముద్రముతో గలిగినది మన యంత్యభూమిగాన దాని గుణాదులటునే యుండును. ఇది అంత్యభూమి. ఇటులనే లవణసముద్రముపైనున్న సముద్రముల గుణాదుల ననుసరించి నాయా ద్వీపాదులుండును. ఉపరి సముద్రములుత్తమ ధాతురూప గుణాదులతో నున్నందుచేత నాద్వీపాదులు సహితము మనభూమికంటె నతిశయరూప గుణాదులతోనున్నవి. తుదకు బుష్కరద్వీపము అన్నిటినిమించి సర్వాధిక్యతతో

నున్నది. దీనిపైన కేవల శుద్ధోదక సముద్రమున్నది. ఇది మనకు వాడుకలో నున్న శుద్ధోదకముగాదు. వేదములోఁ జెప్పఁబడు "ఆపోవా ఇదమ్ సర్వం" అనెడి మంత్రమునఁ జెప్పఁబడిన శుద్ధోదకము. ఇది సర్వకారణ శుద్ధమూల, దివ్యజలము. ఇది వర్షోదకముగాదు. దివ్యసృష్టిలోఁ జేరినది. ఇది శ్రీమన్నారాయణ స్వరూపాంశము. అందుచేత ఁబుష్కరద్వీపమత్యుత్తమమై బ్రహ్మకు స్థానముగ నున్నది. మన సముద్రము భూమియుఁ గడపటివి. అవి నిస్సారములు. ఇందుకు దాని గుణములే దృష్టాంతము. సప్తసముద్రములు సప్తద్వీపములు మనదేహములోని సప్తధాతువుల గుణాదులవలెనున్నవి. సప్తసముద్రము లావరించి వాటి గుణాదుల ననుసరించినవై సప్తద్వీపము లేర్పడెను. మన దేహములోను సప్తధాతువులు సప్తద్రవరూపముగను, ఘనీభవించిన సప్తస్థూల పదార్థములుగనున్నవి. ఇవి గుణాదుల ననుసరించిన స్థూల, సూక్ష్మ, కారణరూపములతోనున్నవి. వివరించినంత విపులమేయగును. ఈలాగునఁ దెలియుటే వేదభూగోళాశయము. సప్తధాతువులెటుల నొకదానికంటె నొకటి ఊర్ధ్వములో మనదేహములోనున్నవో యటులనే బ్రహ్మాండవిశ్వములో ద్వీప సముద్రములు నొకదానికొకటి ఊర్ధ్వములోనున్నవి. మనభూమివలె మిగతభూతాదులలో నెంతమాత్రముండదు. ఇది మార్పులతోఁ దత్త్వస్వరూపములతో అంశాంశముగఁ దన్మాత్రాస్వరూపముతో నుండును. మనపృథివీ లోకములోఁగల చరాచరజీవరాసులు జలప్రధానముతో జీవవంతములుగను, జలభూతములో తేజఃప్రధానముగను, తేజోలోకములో వాత ప్రధానముగను, వాయులోకములో . ఆకాశగుణ శబ్దప్రధాన ప్రతీతిగనుండును. అచ్చట కార్యక్రియారూప గుణాదులుసహితములనేయుండును. వీటిననుసరించి కర్మ, భక్తి, జ్ఞాన వైరాగ్యాదులుండును. కాబట్టి మనభూమి కేవలకర్మలోకము. జలతేజోభూతలోకములు భక్త్యుపాసనా లోకములు. తదూర్ధ్వములోనున్న వాయ్వాకాశ లోకాదులు జ్ఞానవైరాగ్య సమాధిలోకములు. తుదకన్నియు శబ్దప్రణవరూపమేయగును. అందుచేత ఆది భూతజనితశబ్దము ప్రతిభూతమునందుఁ బ్రధానముగనున్నది మరల నుత్పత్తి కావలసినచో దీనిమూలముతోనే క్రమముగా అధోగతిగానగును. అందుచేతఁ బ్రణవము సర్వమూలవాచక ప్రధానోపాస్యముగ నున్నదని వేదములోఁ దెలుపఁబడినది. ఈశబ్దముస్థూలములందు బాహ్యముగను సూక్ష్మాదులందు అంతరముగనుండి తుదకు స్వస్వరూపమున లీనమగును. ప్రతిభూతమునందును తేజస్సుప్రధానముగ నుండును. ఈతేజస్సు భూతాదులలో భూతతేజస్సుగను భూతాతీతములో ఆత్మస్వతేజస్సుగ

నిలుచును. దీనిననుసరించి మనపృథివియందు అగ్నితేజస్సున్నది. ఇదిరాత్రిలం దెక్కువగాఁ బ్రకాశించును. పగలు సూర్యతేజస్సుతో జీవులకుగోచరింపను రాత్రిలందుఁ బక్షులు భూమిపైవ్రాలవు. చెట్లపైననేయుండును. ఇందుకుఁగారణము భూమియందుఁగల అగ్నితేజస్సే. ఖగోళశాస్త్రిములో భూమినిఁగూడ ఉపగ్రహముక్రిందఁజేర్చిరి. గ్రహములు తేజస్సంబంధములు. ఈతేజస్సుల కనేకపర్యాయనామములాయాలోకాదుల ననుసరించి క్రాంతులనియు దీప్తులనియు మరీచికలనియు నక్షత్రములనియు విద్యుత్తులనియుఁ గిరణములనియు మయూఖములనియుఁ గలవు.

—o—

సప్తద్వీపవిషయం - జంబూద్వీపము.

శ్రీమద్భాగవతం - అధ్యా. ౧౬ - పుట. ౪౩౧ - స్కంధం. ౫

రాజాః - ఉక్తస్త్వయా భూమండలాయా మవిశేషోయావదాదిత్యస్తపతి యత్ర యత్ర చాసౌ జ్యోతిషాంగణైశ్చంద్ర మావాసహదృశ్యతే- తత్రాపి ప్రియవ్రతరథ చరణపరిఖాతైస్సప్త సింధవ ఉక్లృప్తాః॥ ౧ ॥ యత ఏతస్యాస్సప్తద్వీప విశేషవికల్పస్త్వయా భగవన్ ఖలుసూచితః॥ ౨ ॥ ఏతదేవాఖిల మహం మానతో లక్షణతశ్చసర్వం జిజ్ఞాసామి భగవతోగుణమయ ఏవ స్థూలరూప ఆవేశితం మనో హ్యగుణేపి సూక్ష్మతమ ఆత్మజ్యోతిషి పరేబ్రహ్మణి భగవతి వాసుదేవాఖ్యే సాక్షాత్సమావేశితం తదుహైతద్గురోర్హార్హస్యాను వర్ణయితు మితి॥ 3 ॥

శ్రీశుకః - నవైరాజన్మహాభగవతో మాయాగుణ విభూతేః స్థానవిశేషాణాం నామరూపతః కాష్ఠాం మనసావచసా- వాధిగంతు మలం విబుధాయుషాపి పురుషస్తస్మా త్ప్రాధాన్యేనైవ భూగోళవిశేషం నామరూప లక్షణతోవ్యాఖ్యాస్యామః॥ ౪ ॥

—♦ ఇళావృతవర్షం. ♦—


యోవాయం ద్వీపః కువలయకమలకోశాభ్యంతరకోశో నియుతయోజన విశాలస్సమవర్తులో యథాపుష్కరపత్రం - యస్మిన్నవవర్షాణి నవయోజన సహస్రాయామాన్యష్టభిర్మర్యాదా గిరిభిస్సువిభక్తాని భవంతి॥ ౫ ॥

—♦ మే రు ప ర్వ త ము: ♦—

ఏషాంమధ్యే ఇళావృతం నామాభ్యంతరంవర్షం - యస్యనాభ్యామవస్థితస్స ర్వ తస్సౌవర్ణః కులగిరి రాజో మేరుః - ద్వీపాయామ సమున్నాహః కర్ణికాభూతః - కువలయ కమలస్య మూర్ధని ద్వాత్రింశత్సహస్రయోజన వితతో మూలేషోడశ సహస్రయోజన విస్తారవత్యాం భూమ్యాం ప్రవిష్టః॥ ౬ ॥ ఉత్తరోత్తరే ణేళా వృతం నీలః శ్వేతః శృంగవానితి త్రయోరమ్యక హిరణ్మయ కురూణాం త్రయా ణాం వర్షాణాం మర్యాదాగిరయః ప్రాగాయతాః ఉభయతః క్షారోదావధయో ద్విసహస్రం పృథవ ఏకైకశః పూర్వస్మా త్పూర్వస్మా దుత్తరోత్తరోత్తరో దశాం శాధికాం శేనదైర్ఘ్య ఏవహ్రసంతి॥ ౭ ॥ ఏవందక్షిణే నేళావృతం నిషధో హేమ కూటో హిమాలయ ఇతిప్రాగాయతాః యథానీలాదయోఽయుత యోజనోత్సేధా హరివర్ష కింపురుషవర్ష భారతవర్షాణాం యథాసంఖ్యః॥ ౮ ॥ తథైవేళావృత మపరేణ చ మాల్యవద్గంధ మాదనావా నీల నిషధాయతా ద్విసహస్ర పృథూ కేతుమాల భద్రాశ్వయోస్సమానం విదధాతే॥ ౯ ॥

—♦ మే రు వి ష య ం. ♦—

మందరో మేరుమందరః సుపార్శ్వః కుముదః॥ ఇత్యయుత యోజనవిస్తారో న్నాహాః మేరోశ్చతుర్దిశ మవష్టంభ గిరయ ఉపక్లుప్తాః॥ ౧౦ ॥ చతుర్ష్వపి తేషుచూత జంబూ కదంబన్యగ్రోధాశ్చత్వారః పాదపప్రవరాః పర్వత కేతవ ఇవాధిక శతసహస్ర యోజనో న్నాహాస్తావ ద్విటపవితతయః॥ ౧౧ ॥ శతయోజన పరీణాహాః హ్రదా శ్చత్వారః పయోమధ్విక్షు రసమృష్టబలాః యదుపస్పృశ్య ఉపదేవ గణా యోగై శ్వర్యాణి స్వాభావికాని భరతవర్షం ధారయంతి॥ ౧౨ ॥ దేవోద్యానానిభవంతి చత్వారి నందనం చైత్రరథం వైభ్రాజకం విశ్వతోభద్రమితి యేష్వమర పరిబృఢాః సహాసుర లలనా లలామ యూథపతయః॥ ఉపదేవ గణైరుప గీయమాన మహిమా నః కిల విహరంతి॥ ౧౩ ॥ మందరోత్సంగ "ఏకాదశ శతయోజనోత్తుంగ" దేవ చూత శిరసోగిరిశిఖరే స్థూలాని ఫలాన్యమృతకల్పాని పతంతి॥ ౧౪ ॥ తేషాంవిశీర్య మాణానామతి మధుర సురభిగంధి బహుళారుణ రసో దేనారుణోదా నామనదీ మం దరగిరి వర శిఖరాన్నిపతంతీ - పూర్వేణేళావృత ముపప్లావయతి - యదుపజోషణా ద్భవాన్యా అనుచరీణాం పుణ్యజన వధూనామ వయవస్పర్శ సుగంధవాతో వాతో దశయోజనం సమంతాదనువాసయతి॥ ౧౫ ॥ ఏవం జంబూఫలానా మత్యుచ్చ నిపాత విశీర్ణానామనస్థి ప్రాయాణామిభకాయనిభా నాం రసేన జంబూనదీ మేరు


घृतवृक्ष.
क्षीरह्रदम्
भद्राश्व वर्षः वेद प्रतिष्ठित
हयग्रीवोपासका.

(8) జంబూద్వీపచిత్రపటమునగల సంఖ్యలవివరము.

పెద్ద సంఖ్యల వివరము.

1 మేరూపరిపీఠము, 2 లవణసముద్రము, 3 ఉత్తరకురువర్షము, 4 శృంగపర్వతము, 5 హిరణ్మయవర్షము, 6 శ్వేతపర్వతపజ్క్తి, 7 రమ్యకవర్షము, 8 నీలపర్వతపజ్క్తి, 9 మధ్యలో నిలావృతవర్షము, 10 మేరుపర్వతమూలము, 11 తూర్పున గంధమాదనపర్వతపజ్క్తి, 12 భద్రాశ్వవర్షము, 13, 14 దక్షిణమున నిషధపర్వతపజ్క్తి, 15 హరివర్షము, 16 హేమకూటపర్వతపజ్క్తి, 17 కింపురవర్షము, 18 హిమాచలపజ్క్తి, 19 భారతవర్షము, 20 పశ్చిమమున మాల్యవంతపర్వతపజ్క్తి, 21 కేతుమాలవర్షము.

ఇచ్చట 20, 21 సంఖ్యలు పశ్చిమదిశలోఁ బొరబాటుతో వేయలేదు.

మేరూపరిపీఠమునఁగల యష్టదిక్పాలకుల పురములఁదెలుపు చిన్నతెలుఁగు సంఖ్యలున్నవి.

౧ తూర్పున నమరావతి, ౨ ఆగ్నేయమునఁ దేజోవతి, 3 దక్షిణమున సంయమి, ౪ నైఋతిదిశఁ గృష్ణాంగన, ౫ పశ్చిమమున శ్రద్ధావతి, ౬ వాయువ్యమున గంధవతి, ౭ ఉత్తరమున మహోదయము, ౮ ఈశాన్యమున యశోవతి.

మేరూపరిమధ్యలో శాతకౌంభియను బ్రహ్మపురిగలదు. దాని చతుర్దిక్కుల నుండి నాల్గుశాఖలుగఁ బడుచున్న గంగాజలపాత నామముల వివరము.

౧ తూర్పున భద్రాశ్వవర్షమునఁబడుచున్న సీతాగంగ, ౨ దక్షిణమున నలకనద. ఇదియే మన భారతవర్షములో హిమాచలమునీదపడు గంగ, 3 పశ్చిమమునఁ గేతుమాలవర్షమునఁ బడుచున్నది చాక్షుసగంగ, ౪ ఉత్తరమునఁగురువర్షమునఁబడుచున్నది భద్రియనుగంగ.

మధ్యలోనున్న యిలావృతవర్షములోఁగల సంఖ్యలవివరము.

మేరుపర్వతమూలమునఁ జతుర్దిక్కులందుఁగల మహాపర్వతములు ౪.

సంఖ్యలు చిత్రించలేదు. తూర్పుదిశన మందరపర్వతము, దక్షిణదిశ మేరుమందరము, పశ్చిమమున సుపార్శ్వపర్వతము, ఉత్తరమున కుముదపర్వతముగలవు.

ఈ మహాపర్వతములఁపైనకల వృక్షరాజము ౪.

౧ తూర్పున మందరపర్వతమునఁ జూతవృక్షము, దక్షిణమున మేరుమందర

పర్వతమున జంబూవృక్షము, పశ్చిమమున సుపార్శ్వపర్వతమునఁ గదంబవృక్షము, ఉత్తరమునఁ గుముదపర్వతమున న్యగ్రోధవృక్షములుకలవు.

ఈవృక్షరాజముల పండ్లరస ప్రవాహముల వివరము ౪.

తూర్పున చూతవృక్షఫలరస ప్రవాహమునవైన యరుణోదయనదికలదు. దక్షిణమున జంబూవృక్ష ఫలరస ప్రవాహమునవైనది జంబూనది. పశ్చిమమునఁ గదంబవృక్ష ఫలరస ప్రవాహ మధురధారలుఁగలవు. ఉత్తరమున న్యగ్రోధవృక్ష ఫలరస ప్రవాహసంబంధ శతవలిశధారలుగలవు. వీటికిని సంఖ్యలు వేయలేదు.

ఈమహాపర్వతములందుఁగల మహాహ్రదములు ౪.

౧ తూర్పున క్షీరహ్రదము, ౨ దక్షిణమున మధురహ్రదము,
పశ్చిమమున ఇక్షురసహ్రదము, ఉత్తరమున నిర్మలజలహ్రదము గలవు.

మహావనములు ౪.

తూర్పున నందనవనము, దక్షిణమున చైత్రరథవనము
పశ్చిమమున వైభ్రాజవనము, ఉత్తరమున విశ్వతోభద్రవనముకలవు.

మేరువునకుఁజుట్టునుగల పర్వతములు ౮.

తూర్పున జఠర, దేవకూటపర్వతములును, దక్షిణమునఁ కైలాస, కరవీర పర్వతంబులును, పశ్చిమమునఁ పవన, పారియాత్ర పర్వతములును, నుత్తరమున శృంగ, మకరపర్వతములునుగలవు ఇవి మేరువునకుఁ బ్రదక్షిణములుగ భద్రత కైయున్నవి. వీటికిని సంఖ్యలు లేవు.

పైవానిచుట్టుఁగల పర్వతములు ౧౮.

తూర్పునఁ గరంగ కురర, కుంభ, వైకంకత, త్రికూటపర్వతములును, దక్షిణమున శిశిర, పతంగ, రుచక, నిషధపర్వతములును, పశ్చిమమున సితివాస, కపిల, శంఖ, వైడూర్యపర్వతములును, నుత్తరమున చారువిహంగ, ఋషభ, నాగ, కాలాంజన, నారదపర్వతములునుగలవు. వీటికిని సంఖ్యలులేవు. కొన్నిటినిఁదెలుఁగు లిపిలో వ్రాయలేదు. బాలబోధలిపిలోనున్నవి. మిగత విశేషములు జంబూద్వీపమునఁ జూడఁదగును.

మందర శిఖరాదయుతయోజనాదవనీతలే పతతి ॥ ౧౬ ॥ దక్షిణేనాత్మానం యావదిలావృత ముపస్యందయతి - తావదుభయో రపి రోధసోర్యా మృత్తికా తద్రసే నానువిధ్యమానా చ వాయ్వర్క సంయోగవిపాకేన సదామరలోకాభరణం - జాంబూనదం నామ సువర్ణం భవతి యదుహ వావ విబుధాదయస్సహ యువతిభిర్ముకుట కటకకటిసూత్రాద్యాభరణం రూపేణ ఖలు ధారయంతి ॥ ౧౭ ॥ యస్తు మహాకదంబ స్సుపార్శ్వ నిరూఢస్తస్య కోటరేభ్యో వినిస్సృతాః పంచాయామ పరిణాహాః పంచమధుధారాః - సుపార్శ్వ శిఖరాత్పతంత్యో పరేణాత్మాన మిలావృత మనుమోదయంతి - యాహ్యుపయుంజానానాం ముఖనిర్వాసితో వాయుస్సమం తాచ్ఛతయోజన మనువాసయతి ॥ ౧౮ ॥ ఏవం కుముద నిరూఢో యశ్శతవల్శో నామవటస్తస్య స్కంధేభ్యో నీచీనాః పయోదధిమధుఘృత గుడాన్నా ద్యంబరశయ్యాసన నాభరణాదయ స్సర్వ ఏవ కామదుఘానదాః - కుముదాగ్రాత్పతంత స్తముత్తరేణేలావృత ముపభాజయంతి ॥ ౧౯ ॥ యానుపజోషమాణానాం కదాచిదపి ప్రజానాం వలీపలి తక్లమ స్వేద దౌర్గంధ్య జరామరణామయాపమృత్యుశీతోష్ణవైవర్ణ్యోపసర్గాదయ స్తాప విశేషా న భవంతి - యావజ్జీవం సుఖం నిరతిశయమేవ కురంగ కురర కుసుంభవైకంకత త్రికూట శిశిర పతంగ రుచక నిషధ శితివాస కపిలశంఖ వైడూర్య చారువిహం గర్షభ నాగకాలాంజననారదాదయో మేరోః కర్ణికాయా ఇవ కేసరభూతాః - మూలదేశే పరిత ఉపక్లుప్తాః - జఠర దేవకూటౌ మేరుం పూర్వేణాష్టాదశయోజన సహస్ర ముదగాయతౌ ద్విసహస్రం పృథుతుంగౌ భవతః - ఏవమపరేణ పవన పారియాత్రౌ దక్షిణేన కైలాస కరవీరౌ ప్రాగాయతౌ - ఏవముత్తరతస్త్రిశృంగ మకరా విష్టభిరేతైః - పరిశ్రితోగ్నిరివ పరితశ్చకాస్తి కాంచనగిరిః ॥ ౨౦ ॥

—♦ ఆకాశగంగ. ♦—

మేరోర్మూర్ధ్ని భగవత ఆత్మయోనేర్మధ్యత ఉపక్లుప్తాం పురీమయుత యోజన సాహస్రీం సమచతురశ్రాం శాతకౌంభీం వదంతి తామను పరితోష్ట లోకపాలానాం యథాదిశం యథారూపం తురీయమానేన పురోష్టావుపక్లుప్తాః ॥ ఇతి శ్రీమద్భాగవతే - పంచమస్కంధే - షోడశోధ్యాయః ॥

శ్రీశుకః - తత్ర హ భగవతస్సాక్షాద్యజ్ఞలింగస్య విష్ణోర్విక్రమతో వామ పాదాంగుష్ఠ నఖనిర్భిన్నోర్ధ్వాండకటాహ వివరేణాంతః ప్రవిష్టాయా బాహ్య జలధారా, తచ్చరణ పంకజావనేజనారుణ కింజల్కోపరంజితాఖిలజగదఘమలాపహా ఉపస్పర్శనామలా, సాక్షాద్భగవత్పదీత్యనుపలక్షిత వచోభి

ధీయమానాతిమహతా కాలేనయుగ సహస్రోపలక్షణేన దివో మూర్ధన్యవతతార॥ ౧॥
యత్తద్విష్ణు పదమాహుః॥ ౨ ॥ యత్రహవావ. వీరవ్రతఔత్తానపాదిః పరమభా
గవతోఽస్మత్కులదేవతా చరణారవిందోదక మితియామనుసవనం వర్ధమాన భగవ
ద్భక్తియోగేన దృఢం క్లిద్యమానాంఽతర్హృదయ ఔత్కంఠ్యవివశామీలితలో
చన యుగళకుట్మల విగళితామల బాష్పకళ యాఽభివ్యజ్యమాన రోమపులక కులకో
ధునాపి పరమాదరేణ శిరసాబిభర్తి॥ ౩ ॥ తతస్సప్త ఋషయస్తత్ప్రభావాభిజ్ఞా
ఇయం ననుతపస ఆత్యంతికీ సిద్ధిరేతావతీ వేతి భగవతి సర్వాత్మ నివాసుదేవేఽన
పరత భక్తియోగలాభే నైవోపేక్షితాన్య పురుషార్థాత్మ గతయోముక్తిమివాగ
తాం ముముక్షవఇవస బహుమాన మద్యాపి జటాజూటై రుద్వహంతి॥ ౪ ॥ తతో
ఽనేక సహస్రకోటి విమానానీక సంకులదేవయానే నావతరం తీందు మండలమా
వార్య బ్రహ్మసదనే నిపతతి॥ ౫ ॥ తత్రచతుర్ధాభిద్య మానా చతుర్భిర్నామభిశ్చ
తుర్దిశమ భిస్పందంతీ నదనదీపతి మేవాభిని విశతి, సీతా, లకనందా, చక్షుర్భద్రే
తి॥ ౬ ॥ సీతాతు బ్రహ్మసదనా త్కేసరాచలాది గిరి శిఖరేభ్యః కుముదకుర
రాది శిఖరాణ్యతీత్యా ధోధః ప్రస్రవంతీ గంధమాదన మూర్ధసుపతిత్వాంతరేణ
భద్రాశ్వవర్షం ప్రాచ్యాందిశి క్షారసముద్ర మభిప్రవిశతి॥ ౭ ॥ ఏవంమాల్యవచ్ఛి
ఖరాన్నిష్పతంతీ తతఉపరతవేగా కేతుమాల మభితశ్చక్షుః ప్రతీచ్యాందిశి సరిత్పతిం
ప్రవిశతి॥ ౮ ॥ భద్రాచోత్తరతో మేరుశిఖరాన్నిష్పతంతీ - గిరిశిఖరాద్గిరి మతి
హాయ శృంగవత శ్శృంగాదవస్యందమానా మానసోత్తరాంస్తు కురూనభిత ఉదీ
చ్యాం దిశిలవణార్ణవం ప్రవిశతి॥ ౯ ॥ తథైవాలకనందా దక్షిణేనతు బ్రహ్మసదనా
ద్బహూనిగిరి కూటాన్యతిక్రమ్య హేమకూట హిమకూటాన్యతి రభస తరంరంహసా
లుఠంతీ భారతమభివర్షం కర్మక్షేత్రం దక్షిణస్యాం దిశి జలధిమను ప్రవిశతి॥ ౧౦ ॥
అన్యేచనదానద్యశ్చ వర్షేవర్షే సంతి బహుశో మేర్వాదిగిరిదుహిత రశ్శత సహస్ర
శః॥ ౧౧ ॥ అత్రాపి జంబూద్వీపే భారతమేవవర్షం కర్మక్షేత్రమన్యాన్యష్టవర్షాణి
స్వర్గిణాం పుణ్యశేషోపభోగస్థానాని భౌమస్వర్గపదాని వ్యపదిశంతి॥ ౧౨ ॥ ఏతేషు
పురుషాణామయుత పురుషాయుర్వర్షాణాం దేవకల్పానాం నాగాయుత ప్రాణానాం
వజ్రసంహనన బలవయోమోద ప్రముదిత మహాసౌరత మిథున వ్యవాయాపవర్గాక
వర్షాయుధృతైక గర్భకళత్రాణాం త్రేతాయుగసమః కాలోవవర్తతే॥ ౧౩ ॥
యత్రహదేవ పతయస్స్వైస్స్వైర్గణనాయకై ర్విహితమహార్హణా స్సర్వర్తు కుసుమ
స్తబకఫల కిసలయ శ్రియానమ్యమాన విటపలతా విటపిభిరుప శుంభమాన రుచిర

కాననాశ్రమాయతన వర్షగిరి ద్రోణీషు తథాచామల జలాశయేషు వికచ వివిధ నవ వనరుహామోద ముదిత రాజహంస జలకుక్కుట కారండవసారస చక్రవాకాదిభి ర్మధుకర నికరాకృతిభిరుప కూజితేషు జలక్రీడాది భిర్విచిత్ర వినోదైస్సులలిత సుర సుందరీణాం కామకలిత విలాసహాసావలోకా కృష్టమనో దృష్టయః స్వైరం కిలవిహ రంతి॥ ౧౪॥ నవస్వపివర్షేషు భగవన్నారాయణో మహాపురుషః పురుషాణాం తదనుగ్రహాయాత్మ తత్త్వవ్యూహేనాత్మనాద్యాపి సన్నిధీయతే। ౧౫॥ ఇళావృతే తు భగవాన్ భవఏకఏవ పుమాన్నహ్యన్యస్తత్రాపరః ప్రవిశతి భవాన్యాశ్శాప నిమిత్తానభిజ్ఞో యత్ప్రవిశ్య కశ్చనసానుచర స్త్రీస్వభావంగతః - తత్పశ్చాద్వక్ష్యామి॥ ౧౬॥ భవానీనాథః స్త్రీగణార్బుద సహస్రైరవరుధ్యమానో భగవతశ్చతు ర్మూర్తే ర్మహాపురుషస్య తురీయాం మహాతామసీం మూర్తిం ప్రకృతి మాత్మనస్సం కర్షణసంజ్ఞామాత్మని సమాధిరూపేణ సన్నిధాప్యైత దభిగృణన్ భవఉప ధావతి॥౧౭

శంకరః - ఓంనమో భగవతే వాసుదేవాయ సర్వగుణసంఖ్యానా యావ్యక్తా యనమఇతి॥ ౧౮॥ భజేభజన్యారణ పాదపంకజం భగస్యకృత్స్నస్యపరం పరాయణం - భక్తేష్వలంభావిత భూతభావనం భవాపహంత్వాం భవభావ మీశ్వరం॥ ౧౯ నయస్యమాయాగుణ చిత్తవృత్తి భిర్నిరీక్షతోహ్యణ్వపిదృష్టిరజ్యతే। ఈశేయథా నోజితమన్యు రంహసాంకస్తం నమస్యేత జిగీషురాత్మనః॥ ౨౦॥ అసద్దృశోయః ప్రతి భాతిమాయయాక్షీబోపిమధ్వాసవ తామ్రలోచనః। ననాగవధ్వోఽర్హణ ఈశిరే వ్రీడయాత్పాదయోః స్పర్శన ధర్షితేంద్రియాః॥ ౨౧॥ యమాహురస్యస్థితిజన్మ సంయమం త్రిభిర్విహీనం యమనంత దృష్టయః। నవేదసిద్ధార్థ మివక్వచిత్ స్థిత భూమండలంమూర్ధసహస్రధామసు॥ ౨౨॥ యస్యాద్యా అసీద్గుణ విగ్రహో మహాన్విజ్ఞానధిష్ణ్యో భగవానజఃకిల। యత్సంభవోహం త్రివృతాస్వతేజసా వైకారికం తామసమైంద్రియంసృజే॥ ౨౩॥ ఏతేవయం యస్యవశేమహాత్మనః స్థితాశ్శకుంతా ఇవసూత్రయంత్రితాః। మహానహం వైకృత తామసేంద్రియాః సృజామసర్వే యదనుగ్రహాదిదం॥ ౨౪॥ యన్నిర్మితాం కర్హ్యపి కర్మపర్వణీం మాయాం జనోయం గుణసర్గమోహితః। నవేదవిస్తారణ యోగమంజసా తస్మైనమస్తే విలయోదయా త్మనే॥ ౨౫॥ ఇతి శ్రీమద్భాగవతే - పంచమస్కంధే సప్తదశోధ్యాయః

ఇలావృత వర్షము.

జంబూద్వీప విస్తారము లక్షయోజనములు. ఇది తామరాకువలె వర్తులమై యితరద్వీపములకు మూలాధార ద్వీపముగనున్నది. ఇది తొమ్మిదివర్షములుగ భాగింపఁబడెను. (౧) ఇలావృతవర్షము. (౨) భద్రాశ్వవర్షము, (౩) భారత వర్షము. (౪ కింపురుషవర్షము, (౫) హరివర్షము, (౬) కేతుమాలవర్షము, (౭) రమ్యకవర్షము, (౮) హిరణ్మయవర్షము. (౯) కురువర్షము. ఇట్లుసదస చ్ఛాయల సర్గప్రతిసర్గలచే మొదట నవవిధముగా విభజింపబడెను. ప్రతివర్షవిస్తారము తొమ్మిదివేలయోజనములు. ఇందు ప్రతివర్షమునకును మధ్యతో నెల్లలుగ సీమాపర్వతములుగలవు. ఈజంబూద్వీపమధ్యలో ఇలావృతవర్షమనునది కర్ణికగాఁ దొమ్మిదివేల యోజనముల విస్తారముతో నాలుగుమూలలుగ భూస్వర్గమువలె మహావైభవోపేతముగ నున్నది. కొందరు స్వర్గలోకపుణ్యక్షయముతో నీ యిలావృత వర్షమందుజన్మించి మరల మనభూమియందు శేషపుణ్యముతో శ్రీమంతుల యింటఁగాని సదాచారసంపత్తిగల వారింటియందుఁగాని యోగులయింటఁగాని జన్మింతురని పురాణప్రమాణములున్నవి. ఈవర్షమధ్యలోఁగల పర్వతముల కధిపతియగు మేరుపర్వతరాజము కర్ణికవలె బంగారువలెఁ బ్రకాశించుచున్నది.

—♦ మేరు పర్వత రాజము. ♦—

ఈపర్వతౌన్నత్యము ఆమూలాగ్రము లక్షయోజనములు. ప్రమాణము. వాయుపురాణము - అధ్యా. ౩౪ - భువనకోశవిన్యాసము - శ్లోకం ౫౦.

శ్లో॥ చతురాశీతి సాహస్ర ఉత్సేధేన ప్రకీర్తితః। ప్రవిష్టః షోడశాధస్తాద్విస్తృతస్తావదేవతు। సశరావస్థితః పూర్వం ద్వాత్రింశన్మూర్ధ్ని విస్తృతః॥
ఈపర్వతమునకంటె నెత్తైన పర్వతమే లేదు. అందుచేత నీలోకములో సామెత "మహామేరువువలె" నున్నావని. దీని యడుగుభాగ విస్తారము చిన్నదిగఁ బదునారువేల యోజనములున్నది. భూమియందుఁ బదునారవేల యోజనముల లోతుగఁ బాతుకొనియున్నది. భూమినుండి శిఖరమువరకు యెనుబదినాలుగువేల యోజనములు. ఇది యుపరిలోఁ గ్రమముగా గొంచెము కొంచెము విశాలమగుచు చివర భాగము మూకుడువలె ముప్పదిరెండువేల యోజన విస్తారముతోనున్నది. దీని మధ్యలో బ్రహ్మపురి శాతకౌంభియను పేరుతో బదివేల యోజనములు విస్తార

ముతో జతురశ్రమై యొప్పుచున్నది. దీని తూర్పుదిశయందు "అమరావతి"యను పేరతో నింద్రపురము రెండువేల యేడువందల యోజనముల వైశాల్యముతో నున్నది ఆగ్నేయదిశలోఁ "తేజోవతి"యను అగ్నిదేవునిపురము రెండువేలయేడువందల యోజనముల వైశాల్యముతో నున్నది. దక్షిణదిశలో యమునిపురమగు "సంయమనీ పురము" రెండువేల యేడువందల యోజనముల విస్తారముననున్నది. నైరృతిమూల యందు "కృష్ణాంగన" పురము రెండువేల యేడువందల యోజనముల విశాలముతో నిర్ఋతిపురమున్నది. పశ్చిమదిశలో "శ్రద్ధావతి"పురము రెండువేల యేడువందల యోజనముల వైశాల్యముతోనున్నది. ఇది వరుణపురము. వాయువ్యమూల"గంధవతీ" పురము రెండువేలయేడువందలయోజనముల విశాలముతోనుండును. వాయుపురము ఇదియే. ఉత్తరమున"మహోదయ"మను రెండువేలయేడువందలయోజనముల విశాలముకల కుబేరపురమున్నది. ఈశాన్యమూల "యశోవతి" యను పేర రెండువేల యేడువందల యోజనముల వైశాల్యముతో ఈశానపురమున్నది. స్వర్గపథగామిని యగు గంగానది ధ్రువమండలమగు విష్ణుపథమునుండి మేరువుపై మధ్యలోఁగల బ్రహ్మపురి సరస్సులోఁబడి నాలుగు శాఖలుగఁ దూర్పుదిశకును, దక్షిణదిశకును, పశ్చిమదిశకును, ఉత్తరదిశకును వెళ్లి మహాజలధారలతో మేరువునకు నలువైపులఁ గలఁ క్రింది జంబూద్వీపమందుఁగల వర్షములలోఁబడి సముద్రములను జేరును. ఇంకను గంగవిషయ వివరముల స్కందులో 258-వ పుటనుండీ చూడ వచ్చును. మేరుపర్వత మూలమునఁ దూర్పుదిశమందర పర్వతమిలావృత వర్షములోఁ బదివేల యోజనముల యెత్తుతో మేరువున కాధారముగ నున్నది. దక్షిణదిశ నిలావృత వర్షములో మేరుమందరమను పర్వతము పదివేలయోజనముల ఔన్నత్యముతో మేరుపర్వతమున కాధారముగ నున్నది. పశ్చిమదిశయందిలావృత వర్షములో సుపార్శ్వ పర్వతము మేరుపర్వతమూలమున ఆధారముగఁబదివేల యోజనముల ఔన్నత్యముతో నున్నది. ఉత్తరమున నిలావృత వర్షములో మేరుపర్వతమూలమున ఆధారముగఁ కుముదపర్వతము పదివేల యోజనములు యెత్తున మేరువునకు నాలుగు దిశలయందు ఆధారపర్వతములుగ దైవనిర్మితములైయున్నవి. ఈనాలుగు పర్వతములందు గొప్ప ఫలవృక్షములున్నవి.

(౧) తూర్పుదిశయందుఁగల మందరపర్వతమునఁ జూతవృక్షము (మామిడి వృక్షము) పదునొకండువేల యోజనముల యెత్తుగల్గి నూరువేల యోజనముల పొడవుగ శాఖలతో నున్నది. దీనిఫలములు ఏనుగులను మించిన పరిమాణము నుండును.

ఈఫలములరసము అమృతతుల్యములై యుండును. ఆఫలములు బాగుగా పరిపక్వములై క్రిందఁబడి శిథిలములు కాగా వానివలన బ్రవహించు రసము మధురమై సుగంధముకలదై, మిక్కిలి యరుణకాంతుల నొప్పుచు "అరుణోద" యను నదీ రూపమునొంది మందర పర్వతశిఖరమునుండి క్రిందికిఁ బ్రవహించి ఇలావృతవర్ష పూర్వభాగమునంతయు దడుపుచు, అచ్చటి వారలకు అమృతతుల్యాలుగను సురభి సుగంధపరిమళ యుతులుగను ప్రకాశింపఁజేసి ధన్యులఁజేయును. ఈ యిలావృతము నందీ యరుణోదనదియందుఁ బార్వతీదేవి పరిచారికలతోఁగూడి యమృతతుల్య రసమును ద్రావి నూతన యౌవనవతియై సుగంధపరిమళముతో రంజిలుచుండును. ఈసుగంధవాసనలు పదివేల యోజనముల దూరము పాకుచుండును. ఈపర్వతమునందుఁ జైత్రరథమను దేవోద్యానవముగలదు. ఈవనమునందు సురవరులు, దేవ గంధర్వులు సంతతము గానముచేయుచు విహరించుచుందురు. ఇందు క్షీరహ్రదము కలదు. ఇది శతయోజన విస్తారముండును. ఇందులో స్నానాదులతోచేసి దేవ గంధర్వులాదిగాఁ గలవారలు స్వభావసిద్ధములగు నణిమాద్యష్టైశ్వర్యములు గలిగి నిత్యానంద సంతుష్టులై వెలయుచుందురు

(౨) ఈమేరువునకు దక్షిణదిశలోఁగల మేరుమందర పర్వతమున నొప్పది యగు నొకజంబూవృక్షము పదునొకండువేల యోజనముల ఔన్నత్యముకలది. దీని శాఖలు నూరుయోజనముల పొడవుగలవి. ఈజంబూవృక్షముచేతనే దీనికి జంబూ ద్వీపమని పేరు. ఈజంబూవృక్షఫలములు గజశరీరములంత ప్రమాణముగలవై సూక్ష్మబీజములతోనుండును. ఆఫలములుపైనుండి క్రిందఁబడి శిథిలములైన రస ప్రవాహము బ్రవహించుచున్నది. ఆప్రవాహమే జంబూనదియని పేరొంది యిలావృత దక్షిణభాగమును దడుపుచున్నది. ఈనది యీలాగుగఁ బ్రవహించుచున్న ప్పుడుభయతీరములందును గలమన్ను తద్రసముతో సంయుక్తమై వాయ్వగ్ని (సూర్యకిరణ) సంయోగమువలన విపాకమునొంది సువర్ణమగుచున్నది. ఈజంబూ నదివలన గలిగినదిగనుకనే సువర్ణమునకు జాంబూనదమనెడి నామముగలిగెను. ఈ సువర్ణమును దేవతలు తమయువతీలలామలతోగూడ గిరీటములు, కడియములు, మేఖలాదులుగ నిర్మించుకొని సతతంబుధరించి ప్రకాశించుచున్నారు. ఈపర్వతమందు మధుహ్రదంబుగలదు. ఇది శతయోజనవిస్తారముగలదు. అందుస్నానపానాదులచే దేవగంధర్వాదిగణములు స్వభావసిద్ధములగు నణిమాద్యష్టైశ్వర్యములతోఁ బ్రకాశించుచున్నారు. ఇందువైభ్రాజమనెడు దేవోద్యానము

గలదు. అందు దేవతాలలామలు, సురవరసహితలై గంధర్వగణములు సంతతము తమమహిమలను మధురగీతాలాపములం బాడుచు సంతసంబున విహరించుచుందురు.

(3) మేరువునకు పశ్చిమదిశతో మూలమున సుపార్శ్వపర్వతమున, గొప్ప కదంబవర్షరాజముగల ఇదియును పదునొకండు వేల యోజనములౌన్నత్యంబుగలది. దీనిమూలశాఖలు నూరుయోజనముల పరిమితి దీర్ఘములుగ వ్యాపించియుండును. ఈ వృక్షరాజమునుండి యైదు మధురధారలీసుపార్శ్వ పర్వత శిఖరమునుండి క్రిందికిం బ్రవహించుచు నిలావృత పశ్చిమభాగమును బరిమళింపజేయుచున్నవి ఈమధుర ధారలను బానముచేసినవారి ముఖపు సుగంధవాయువు శతయోజనదూరమువఱకి పరిళమింపచుండును. ఇందు వైభ్రాజమును దేవోద్యానముగలదు. సురవరసహితులైన దేవతాలలామలు గంధర్వగణములు సంతతము తమ మహిమాతిశయములను మధురగీతాగానములతోం బాడుచు సంతసంబున విహరించుచుందురు. ఈ పర్వతమందు ఇక్షురసహ్రదము శత యోజన విస్తారముతోనున్నది. దీనియందు స్నాన పానాదులంజేయు గంధర్వగణములు అణిమాద్యష్టైశ్వర్యములనుబొంది ప్రకాశించు చున్నారు.

(4) మేరువునకుత్తరపార్శ్వమునం గుముదపర్వతమున గొప్పవటవృక్షరాజమున్నది. ఇది పదునొకండువేలయోజనముల యౌన్నత్యంబు కలిగియుండును. దీనిమూలశాఖలు నూరుయోజనములదూరము వ్యాపించియుండును. ఈవృక్షఫలములనుండి యుదయించునదులు పాలు, నెయ్యి, పెరుగు మధుయుక్తాన్నమువలె స్వాదురసముతోం బ్రవహించుచున్నవి. వీటిపానము అంబరశయ్యాసనాభరణాది వస్తువాంఛల దీర్చును. ఈనదులు కుముదపర్వత శిఖరమునుండి క్రిందికిం బ్రవహించి ఇలావృతవర్షోత్తరభాగంబుననున్న లోకులను సంతసింపంజేయుచున్నవి. ఈనదులందు స్నానపానాదులంజేయుటచే వారలయావజ్జీవమును వలీపలిత స్వేదదుర్గంధజరామరణ శీతోష్ణబాధలులేక సుఖవంతులైయొప్పుదురు. రోగద్వేషభయాదులుండవు ఇందు బర్హిలోదక హ్రదము శతయోజన విస్తారముతోనున్నది. స్నానపానాదులచేం బై సుఖములనే పొందుదురు. ఇందు విశ్వతోభద్రయను దేవోద్యానముకలదు.

ఈ మేరువునకుంజుట్టును, (1) కురంగము, (2) కురరము, (3) కుంభము, (4) వైకంకతము, (5) త్రికూటము, (6) శశిరము, (7) పతంగము, (8) రుచకము, (9) నిమధము, (10) సితివాసము, (11) కపిలము, (12) శంఖము, (13) వై(దూ)దూర్యము, (14) చారువిహంగము, (15) ఋషభము

(౧౬) నాగము, (౧౭) కాలాంజనము, (౧౮) నారదము మొదలగు పర్వతములు కేసరములవలెఁ దనర్చుచున్నవి. మఱియు ౧ జఠర, ౨ దేవకూటపర్వతములు మేరువునకు దూర్పున వేయియోజనముల విస్తారముగను, పదునెనిమిది వేల యోజనముల దైర్ఘ్యముగలిగి రెండేసి వేల యోజనముల యున్నతముగలవై దక్షిణముననుండి ఉత్తరదిశకువిస్తరించి యొప్పుచున్నవి. దైర్ఘ్యమునందును, నౌన్నత్యమునందును, వైశాల్యమునందును, నీపర్వతసమానములగు, ౩ పవన ౪ పారియాత్ర పర్వతములు మేరువునకు బశ్చిమభాగంబుననుండు. దక్షిణంబున గ్రమముగాఁ దూర్పునకు విస్తరించుచున్న ౫ కైలాస ౬ కరవీరపర్వతములును, ఉత్తరంబునఁ ౭ త్రిశృంగ ౮ మకరపర్వతములును గలవు. ఈయెనిమిదిపర్వతములచేఁ బరివృతమైన మేరుపర్వత ముపరిస్తరణములచేఁ బరివృతమగు నగ్నిహోత్రుని చందమునఁ బ్రకాశించుచున్నది.

ఇలావృతవర్షమునకుఁదూర్పుదిశ యెల్లగా సీమాపర్వతముగ గంధమాదన పర్వతమున్నది. ఈపర్వతము దక్షిణదిశనుండి ఉత్తరమువరకు దీర్ఘంబుగా రెండు వేలయోజనములపొడవుగలిగి ఉత్తరముననున్న సీమాపర్వతమగు నీలపర్వతమును దక్షిణమున సీమాపర్వతమగు నిషధపర్వతమునునంటి ఈరెంటిమధ్యలోఁదూర్పునఁగల భద్రాశ్వవర్షమునకును నిలావృతవర్షమునకును మధ్యలోనున్నది. ఈవర్షమువరకుఁ బశ్చిమమున ఎల్లగా సీమాపర్వతముగ మాల్యవంతపర్వతమున్నది. ఈపర్వతము నైఋతిమూలనుండి వాయువ్యమూలకు దీర్ఘముగ రెండువేలయోజనముల పొడవుగ ఉత్తరముననున్న సీమాపర్వతమగు నిషధపర్వతమునంటియున్నది. పశ్చిమమునఁగల కేతుమాలవర్షమునకును యిలావృత వర్షమునకు మధ్యలో నిది సీమాపర్వతముగనున్నది. ఈవర్షమునకుత్తరదిశ ఎల్లగా సీమాపర్వతముగ నీలపర్వతమున్నది. ఈపర్వతము పశ్చిమ లవణసముద్రముననుంకి తూర్పున లవణసముద్రాంతమువఱకు రెండుదిశల సముద్రములనంటి దీర్ఘముగ రెండు వేల యోజనములపొడవుగ ఉత్తరమున రమ్యకవర్షమునకును యిలావృతవర్షమునకును మధ్యలోనున్నది. ఈవర్షమునకు దక్షిణదిశలో ఎల్లగా సీమాపర్వతముగ నిషధపర్వతమున్నది. ఈపర్వతము తూర్పున లవణసముద్రముననుండి పశ్చిమమున లవణసముద్రాంతమువరకు రెండు దిశల సముద్రములనంటి దీర్ఘముగ రెండువేలయోజనముల పొడవుగ దక్షిణమున సీమాపర్వతముగ. హరివర్షమునకును యిలావృతవర్షమునకును మధ్యలోనున్నది. ఈనాలుగుపర్వతములు చౌకముగనున్నవి. వీటిమధ్యలో యిలావృతవర్షము చౌకముగనున్నది. ఇలావృతవర్షమునకుఁదూర్పున భద్రాశ్వవర్షము తొమ్మిది వేలయో

జనవిస్తీర్ణముగఁ దూర్పునఁగల లవణసాగరాంతమువఱకు వ్యాపించియున్నది. ఇటులనే ఇలావృతవర్షమునకుఁ బశ్చిమమునఁ గేతుమాలవర్షము తొమ్మిదివేలయోజన విస్తీర్ణముగ పశ్చిమమునగల లవణసముద్రాంతమువఱకు వ్యాపించియున్నది. ఇలావృతవర్షమునకు దక్షిణదిశయందుఁగల సీమాపర్వతమగు నిషధపర్వతమునకు దక్షిణమున హరివర్షము తొమ్మిదివేలయోజనముల విస్తారముగలిగి పూర్వపశ్చిమములుగ దీర్ఘముగనున్నది. ఈహరివర్షమునకు దక్షిణమున మఱల సీమాపర్వతముగ హేమకూటమనుపర్వతము ప్రాక్పశ్చిమ లవణసముద్రములనంటి నిషధపర్వతము లోఁ బదునొకొండవ వంతుపొడవు గగ్గియున్నది. దీనిపొడవు ఒకవెయ్యి యెనిమిదినూర్లయోజనములు. ఈ హేమకూటపర్వతమునకు దక్షిణదిశలోఁ గింపురుషవర్షము తొమ్మిదివేలయోజన విస్తారముతోఁ బూర్వపశ్చిమముల మధ్యలో దీర్ఘముగనున్నవి. ఈవర్షమునకు దక్షిణమున సీమాపర్వతముగ హిమాలయపర్వతము పూర్వపశ్చిమములుగ సముద్రములనంటి హేమకూట పర్వతములోఁ బదునొకొండవ వంతు కుఱచదై పదునారునూర్లయోజనవిస్తారముతో (పొడవుతో) నున్నది. ఈ హిమాలయమునకు దక్షిణదిశలో భారతవర్షమగు కర్మభూమియున్నది. దీనికి దక్షిణమున లవణసాగరమావరించియున్నది.

ఇలావృతవర్షమున కుత్తరమున సీమాపర్వతమగు నీలపర్వతమునకుత్తరమున రమ్యకవర్షము తొమ్మిదివేలయోజనవిస్తారముగ పూర్వపశ్చిమ లవణసాగరాంతము ఉభయపార్శ్వములందంటియున్నది. దీనికుత్తరదిశ సీమాపర్వతముగ శ్వేతపర్వతము నీలపర్వతములోఁ బదునొకొండవవంతు కుఱుచదై పూర్వపశ్చిమములు దీర్ఘంబుగా లవణసముద్ర ముభయపార్శ్వములందుఁగలదై పదునెనిమిదినూర్ల యోజనముల నిడుపుగనున్నది. ఈపర్వతమున కుత్తరదిశయందు హిరణ్మయవర్షము తొమ్మిదివేలయోజన విస్తారముతో పూర్వపశ్చిమముల నిడుపుగ లవణసముద్ర ముభయపార్శ్వములందుగలదైయున్నది ఈవర్షమున కుత్తరదిశ సీమాపర్వతముగ శృంగపర్వతము పూర్వపశ్చిమముల నిడుపుగలిగి లవణసముద్ర ముభయపార్శ్వములందుఁగలిగి శ్వేతపర్వతములోఁ బదునొకొండవవంతుతగ్గి పూర్వపశ్చిమములుగ శృంగపర్వతము పదునారునూర్లయోజనముల నిడుపుగా నుభయపార్శ్వములందు లవణసముద్రములంటియున్నది. ఈశృంగపర్వతమున కుత్తరదిశయందు కురువర్షము తొమ్మిదివేలయోజనవిస్తారముతోఁ బూర్వపశ్చిమంబులు నిడివిగలిగి ఉభయపార్శ్వములందు లవణసముద్రముతో ఆవరింపఁబడియున్నది.

ఈ యిలావృతవర్షంబందు త్రేతాయుగ కాలధర్మంబులు నడుచుచుండును. దీనికధిపతి ఈశ్వరుఁడు. ఇచ్చట వనములోఁ బార్వతీదేవి తనయనుచరస్త్రీలతో విహారమునల్పుటచేత పురుషులు రాకుండునట్లు శాపముపెట్టును. ఎవరేనిఁ బ్రవేశించినచో వారలు స్త్రీలగుదురు. అందుచేత శంకరుఁడుసహా ప్రవేశించని వాఁడాయెను.

పూర్వము సూర్యునిభార్య సూర్యుని తేజస్సునకుఁదాళలేక యిలావృతవర్షములో ఈశాన్యభాగమునగల ఉద్యానవనములో అశ్వరూపముతోనుండగా నది దెలిసి సూర్యుఁడశ్వరూపముదాల్చి విహరించగా అశ్విని దేవతలుపుట్టిరి. ఇలావృతవర్షమునందు దేవతలు సర్వదానివసించియుందురు. కనుకనే భూస్వర్గమనిరి. ఇందలి ప్రజలు సహస్రాయుష్మంతులు, వజ్రదేహులు, అమృతవంతులు మహాపుణ్యపురుషులకు నిలయమగు పుణ్యభూమి.

ఆకాశవర్ణవివరము.

మనకుఁదారామండలమునఁ గనఁబడుచున్న ఆకాశము పంచభూతాత్మక మూలప్రధానమైనదికాదు. ఇది తేజోభూతాంతమునున్న వాయుస్వరూపాకాశము. ప్రతిభూతమందు నాకాశమంశాంశముగనుండుట సహజము. ఆకాశమున కేస్వరూపముగాని, వర్ణములుగాని, చిత్రములుగాని లేవు. ఆకాశమనగా సర్వశూన్యము. మన కుపరిలోనగపడు నాకాశము నీలముగఁ గనఁబడుచున్నది. మన లోకములో దూరస్థలములుగ నున్నవన్నియు స్నిగ్ధముగ సమముగ నీలవర్ణముతో నగపడుచుండుట సహజము. పంచభూతములు సర్వత్ర నెటుచూచినను అన్నిటిలో నన్నియుండుట స్వాభావికధర్మము. దూరమైనకొలది వాయుభూతావరణముతో నన్నియు వాయురూపముతో అరూపముగ స్థూల కఠినస్థావరాదులు సహిత మీలాగుననే నగపడుటను మన మీలోకముననే చూచుచున్నాము. మనకుపరిలో అత్యంతదూరములోనున్న భూతలోకాదులలో నున్న వాటినిఁ జూచుటలో నింతకంటె అతిశయముగఁ గనఁబడుచుండును. ఇది సామాన్యసహజవిషయము.

ఇదిగాక మేరు పుపరిలో నలుదిశలందుఁ గొన్నిపర్వతశృంగములున్నవి. అందు తూర్పుదిశన ఇంద్రపర్వతము, జ్యోతిశ్శృంగము పద్మరాగకాంతితో నుండుటచేత నాకాశము తూర్పునఁగొంచె మరుణధాతువుగ నగపడును. మేరువున కుపరి దక్షిణ దిశలో వైడూర్యపర్వతము, నీలశృంగము నుండుటచేత దక్షిణదిశనున్న మనకు

అంతరిక్షము నీలముగ నగపడుచున్నది. మేరూపరిభాగమునఁ బశ్చిమదిశలో నిర్రృతిఁ చిత్రపర్వత శిఖరములుండుటచేతఁ గేసరివర్ణముతో (పసపు, ఎరుపు, మిశ్రితవర్ణము) తో నగపడుచుండును. మేరూపర్యుత్తరదిశ స్ఫటిక, మరుత్పర్వత శృంగములుండుట చేత నాదిశ తెల్లని వర్ణముగ నగపడుచుండును ఈలాగున నలుదిశల నాలుగువర్ణములతో మనకగుపడు నీలాకాశమున్నదని తెలియందగు.

—o—

మేరువు విషయ వివరము.

శ్రీ వాయుపురాణము భువనకోశవిన్యాసము అధ్యాయం 38.

ఇదియొక మహదాకార భూత చైతన్య విశేషరూపము. ఇది ఘనవస్తు రూపముతో నున్నందుచేత సృష్టి చరాచరరూపములలోఁ బర్వతనామముతో రూపగుణాదులు చేర్చి వ్రాయఁబడినది. లోకవ్యవహార నిమిత్తము సృష్టిలోని పదార్థములను సంజ్ఞలతో విజ్ఞానమునకై యొకరూపమేర్పరచి చెప్పుట సగుణలక్షణము (మన) సృష్టికి గారణము పంచభూతములు. అందుచేత ఈ బ్రహ్మాండములో నన్నియుఁ బంచభూతాత్మక తత్స్వరూప గుణవికారభేదములతో నుండుట సృష్టి సహజ వైచిత్ర్యము. ఆయా భూతాధిక్య గుణాతిశయ భాగములతో నాయాభూత స్వరూపాకార గుణములు కలిగియుండుట సహజము. మనము కేవల పృథివీభూత లోకము నందేయుండి మనచుట్టునున్న వస్తురూపగుణాదులవలె, మన కుపరిలోనున్న యన్ని భూతాదులలో దృగ్గోచరముగా నొకేవిధముగ నుండవలెనని నది సమంజస భావము కాదు. అది విజ్ఞానముకూడ నెంతమాత్రము గానేరదు. పృథివీభూత లోకములోఁ గేవల పృథివీభూతభాగరూప గుణాధిక్యముతోను, జలభూత లోకములో జలభూతరూప గుణాధిక్యముతో నుండును. ఇటులనే యితర భూతలోకములలో నాయా భూతాదిరూప గుణాధిక్యతతో నచ్చటచ్చటఁ జరచరాచర సృష్టియంతయు నుండును. పైలోకాదులందుఁగల వారలకును మనకు నేవిధముగా రూపగుణాది భేదములున్నవో యటులనే మిగిలిన క్షేత్రసృష్టి యంతయుఁ దదనుసారముగనే తప్పకయుండునని తలంచవలెను. అందుచేత బ్రహ్మాండమునుగూర్చి వేదశాస్త్ర పురాణాదులు వివరించి వ్రాసిన దానినంతయు దీర్ఘాలోచనతోఁ దెలియుటుత్తమము. విజ్ఞానమయ వేదముల కర్థముపారము. సామాన్యుల యూహాల కతీతము.

వేదశాస్త్ర ప్రవచనముకూడ నిదియే. కేవల ప్రకృతి విజ్ఞాన నిర్ణయముల వంటిది కాదు. సర్వచరాచర సృష్టినంతయు నీలాగుననే నిశ్చయించవలెను. అదియే వేద శాస్త్ర పురాణాది సమ్మత విజ్ఞానము.

ఉదాహరణము- మన హిమాలయపర్వత మూర్ధ్వములోఁ గేవల జలభూత సంబంధమై మంచుగడ్డలతో నిండినదేకాని మనమున్న పృథివీభాగాధిక్యత యచ్చట చాలఅరుదు. మనకూర్ధ్వములోగల జలభూతలోకమునకు నీపర్వత సంబంధము సమీపించుటతో నీలాగున అధికముగానున్నది. తదుపరి కేవల జలస్వరూప భూత లోకములో నింకను అత్యధిక జలాంశాకారముగ నుండుననే కాని తక్కువగా నుండఁ జాలదు. ఇది ప్రత్యక్ష ప్రమాణము. ఇది ప్రకృతిభూత సృష్టిగుణము మేరువు కూడా మన కుపరిభూత లోకాదులలోఁ జేరి సర్వభూతాదులందును నొక మేఢీస్తంభాకారముగ నాకర్షణసూత్రముగాఁ బంచభూతాదులకు సంబంధించినదై పంచభూత రూప గుణాదులతోఁ బంచభూతాత్మకముగా నున్నదని శ్రీ వాయుపురాణమునందు వివరించిరి. ఇది సర్వభూతముల నాకర్షించి అంతస్థులుగా నుండి ఆధారాధేయ భూతముగా సూత్రప్రాయమై సుషుమ్న వేణు దండమువలె సర్వభూతాకార మేరువుగా నున్నదని తలంచవలెను. ఇతర పురాణములందు దీని తేజస్సునుబట్టి చైతన్యమునుబట్టి బంగారుకొండయని నిరూపించి అధికభావముతో వ్రాసిరి. తేజస్సు సర్వభూతములకుఁ జైతన్యము. సృష్టస్థితిలయాదులకు, నీ త్రివర్గములకుఁ, దేజస్సే ప్రధానమగుటచేతఁ దృతీయ భూతమగు తేజో ప్రధానరూపముగ వర్ణించిరనియే తెలియవలెను. ఒక్కొక్కపురాణ మొక్కొక్కభావముతో బోధనాత్మకముగా నుండును. అన్నియు నొకేవిధముగానే యుంచినచో మిగతభావము నేలాగునఁ దెలియగలుగుచుంటిమి? కాన విమర్శనలతో ఆలోచించినఁగదా సత్యముతో మన విజ్ఞానము సార్థకమగును. లేనిచో అనర్థమే యగును.

ఈలాగున మనవేద మహర్షులు తమ దివ్యదృష్టితో ఒక్కొక్కరొక విధముగా స్వానుభవమున మన మేలుకొఱకుఁ దాము దెలుసుకొన్నవాటిని వేదములందున్నవాటిని సమన్వయముచేసి మనకుఁ దేట తెల్లముగా లోకవిజ్ఞానమునకై మహోపకారములుగ వ్రాసినవే శాస్త్ర పురాణములు.

ఈకాలములోఁగూడ నీవిధముగనే సర్వులు సర్వ పరిశోధనాంశములను ప్రకృతి విజ్ఞానమును ప్రతియొకరు నొకరిపైనొకరు విమర్శించి వ్రాయుచుండుటను, మన మనుసరించి నడుచుటను గమనించినచో వేదశాస్త్ర పురాణము లటులనే

యున్నవని తెలియును. మన విజ్ఞానమునకివియే మూలకారణములు. ఇవియే లేకున్నచో మనము పశుతుల్యులముగా నుండెడివారము. ఇదియునుగాక ఈ బ్రహ్మాండము పైనుండి క్రిందికేట వాలుగా నుండుటచేత ఒక భూతలోకముకంటె మరొకభూతలోకము రాను రాను క్రిందికి దిగుచువచ్చినవి. అందుచేత మేరువు మనజంబూ ద్వీపమందలి యుపరిభాగములోఁగల ఇలావృత వర్ష భూభాగమధ్యలో సర్వభూత లోకాదుల నాక్రింది క్రిందినుండి ఆకాశభూత లోకమువరకు నాయా భూతానుసార రూపగుణాదులతో నున్నది. ఈలాగున నుపరిలో ఇలావృతవర్ష మధ్య ప్రారంభమైన మేరువు నీభరతవర్షములో (జూపించుమన్నచో నదెటుల సాధ్యమగు నని యూహించక ప్రశ్నించినచోఁ జూపు టెవరితరము. అంతమాత్రములోనే పరిహసించుట ఉత్తమ ధర్మముగాదు.

ఇంకొకదృష్టాంతము - పురాణములనుబట్టి యాలోచించినచో గోచరించు ఆకాశగంగ పృథివీభూత జంబూద్వీపములో మేరువునుండి క్రిందికి నలువైపుల జలపాతముగ పతనమైనట్లువ్రాసిరి. ఈజలపాతము నేరుగా మేరుమూర్ధమునుండి క్రిందికిఁబడుటలో సమీపములోనున్న ఇలావృతవర్షమునందు బొత్తిగాబడక, దానికి రెండవ వర్షమగు హరివర్షభాగ భూమియందునుబడక, మూడవదియగు కింపురుష వర్షభాగమందునుబడక కింపురుషభరతవర్షముల సీమాపర్వతమైన హిమవచ్ఛిఖరము పైన పడినట్టువ్రాసిరి. మేరువుయొక్క ఔన్నత్యమును గంగాజలపాతదూరమును గణితశాస్త్రప్రకార మాలోచించినచో సరిపోవును అప్పుడు మేరుమూలము తెలియునుకాని సామాన్యముగఁ దెలియలేము.

మనలోకానుభవములో నితరనదులవలె మనగంగానది క్రిందినుండి ప్రారంభమైనదికాదనుట సర్వులకువిదితము. హిమవచ్ఛిఖరముపై జలపాతముగా బడివచ్చినదనుటస్పష్టము. ఇదివర్షధార జలముగాదు, దివ్యగంగ. మూలస్వరూపమునుండి స్వయముగ నుద్భవమై ప్రతిభూతలోకమందును సుషుమ్నగాఁ బ్రవహించి అంత్యభూతమగు మనభూమికి వచ్చినదేకాని సామాన్యజలరూప గంగయెంతమాత్రముగాదు. దానిగుణాతిశయములే నిదర్శనములు. ఇటులనే మేరువునుగూడఁ దలంచవలెను. దీనినిఁబట్టి మేరువిచట లేదనుట స్పష్టము. వేదశాస్త్రపురాణములను విమర్శించిచూడక, సత్యమెఱుఁగక, దీర్ఘాలోచనచేయక, యిష్టమువచ్చినట్లు పలుకుట సామాన్యము. నాస్తికము. ఇట్టిదృష్టాంతముల నాలోచించినచో నింక ననేకములుండునుగాని మనము కనుఁగొనలేము. ఊరక వాదించిన అసమర్థవాదము

లగును.

మేరువు అన్ని పర్వతములకన్న నధికౌన్నత్యము గలదగుటచేతనే మనలోకములో ఆధిక్యవిషయమున నుదహరించుచున్నాము. దీనికిఁ గారణము పంచభూతములందు నిది ఆధారాధేయముగ అగ్నిభూతాదులను గేంద్రప్రాయముగ నున్నదని తలంచవలెను. శ్రీమహాబలిచక్రవర్తి సర్వస్వము దానమిచ్చినవెనుక దానమీయవలదని తనగురువు బోధించగా "మేరువు దలక్రిందైనను దానము చేయుట మానననెను. ఈమాటను ఆలోచించిన యెంతటి విషయార్థమో యూహింపరానిదిగానున్నది. తుదకు తత్త్వవిజ్ఞాన శాస్త్రరీతిగను నిది సమంజసమగును. తత్త్వముతో సూర్యధ్రువులే మేరువనియు నొకవిధముగ నూహింపనగును. మనలోకములోవలెఁ గేవల బ్రకృతిరూపాత్మకముగ మేరువున్నదనుట కేవల జడప్రకృతి వికృతిమిశ్రితవాదమగును. ఇది దాని నిజస్వరూపము నెరుగక బోధగాకున్నవారల ప్రశ్నయని తలంచవలెను. మేరువును "దివ్య" శబ్దపూర్వకముగ ప్రారంభించి ఉచ్చరించుటే వేదసమ్మతముగాని సామాన్యవాచ్యమెంతమాత్రముగాదు.

మరొకవిధముతో మేరువు జడస్థిర స్థావరాత్మక బాహ్యబ్రహ్మాండ భువనములో కులగిరులవలె నున్నదని యెంతమాత్రము దలంచరాదు. ఇది పంచభూతమధ్యలోనున్న తేజోభూతరూపముఁ బంచభూతాదుల మధ్యలోనుండి సర్వభూతాధారమై యెట్లు ప్రకాశింపజేయుచున్నదో యటులనే యిదియున్నది, ఈ తేజోభూతమే మధ్యలో లేనిచో నన్నియు అంధకారబంధురములై కేవల జడములేయైయుండెడివి.

మన దేహములో మూలాధారమునుండి సహస్రారమువరకు సుషుమ్నవేణుదండ మెటు సర్వాధారమైయున్నదో యటులనే క్షేత్రరూప బ్రహ్మాండములో నీ మేరువున్నది. మేరువకు మనస్సు ఉపమానముగనున్నది. అదెటులనిన ఈపిండాండ దేహమున, ఆపాదమస్తకమువరకు మన స్సేవిధముగా వ్యాపించి సర్వాధారమై సర్వసంబంధముతో నున్నదో నటులనే మేరువున్నది. మనస్సు సగుణనిర్గుణ మూర్తామూర్తముగ వ్యక్తావ్యక్తముగ నున్నదనినచో నున్నది, లేదనినచో లేదు. అదే విధముగ మేరువకూడ వాయుభూతప్రధానముతో నున్నది. ఇట్టిపంచభూతాత్మక మేరువును నిర్ణయించి యిటనున్నది యట లేదని నిరూపించుట కెవరికి సాధ్యము. మన మనస్సెటులనున్నదని నిర్ణయించుటే ముఖ్యము. మనస్సేవిధముగ ఉభయమధ్యదేహమగు కంఠమునందు వాయుభూతముతో నున్నదో నటులనే బ్రహ్మాండమధ్యలో సర్వసంధిగా ప్రాణనాడి వాత తేజోమయముగా జంబూద్వీపమధ్య నిలావృతవర్షమధ్యలో

నున్నది. రూపము లేదని స్థాననిర్ణయము లేదని వాదింతుమా? సర్వవర్ణాత్మకముగా బ్రహ్మాండాంతరములో సర్వాధార సువర్ణమై ప్రకాశించుచునేయున్నది. కనుఁగొనవలెనని పరీక్షించితిమా! దొరకుటదుర్లభము. మనస్సును గనుగొన్నచో మేరువును గనుఁగొనఁదగును. ఈ రెండును సమానాంశములు. మనస్సునకు జ్ఞానప్రధానమెటులనో మేరువుగూడ జ్ఞానప్రధానముగనే చైతన్యప్రకాశక్షేత్ర రూపముగనున్నది. మేరూపరిభాగము సర్వదేవతా నివాసముగనున్నది. మనస్సుగూడ సర్వదేవతలకు నివాసభూమిగనున్నది. సర్వవిద్యలకు ఉపాసనలకు జపతపాదులకు యజ్ఞాదులకు సర్వకర్మలకు మనసెట్లు ప్రధానాధారముగనున్నదో మేరువుకూడ నీబ్రహ్మాండ విరాడ్దేహములో సర్వప్రధానముగనున్నది. శ్రీలలితా సహస్ర నామములో శ్రీపరమేశ్వరికి మేరువు మేరుశృంగములు ఆధారపీఠములుగ నున్నటులనే మనస్సుకూడనున్నది. మనస్సునకు శృంగములే సంకల్పములు. "సుమేరుశృంగమధ్యస్థాయైనమోనమః"అని చెప్పఁబడినది. సుమేరువనగా దివ్యజ్ఞానమయమనస్సు, శృంగమధ్యస్థానమే- మనస్సుయొక్క చిత్తైకాగ్రస్థానము. పరమేశ్వరి యనగాఁ కేవల పరిశుద్ధజ్ఞానమునకే అర్థము. మనస్సునకుఁ ద్రిగుణములు, త్రివరణత్రికరణము లెట్లున్నవో మేరువునకుఁ ద్రిశృంగములు ద్రివర్ణలోకములు త్రికరణములటులనే యాకృతకలోకత్రయమునందున్నవి. మనస్సునకు గుణాతీతముతో నేకముఖమెట్లుకలుగునో అకృతకలోకాదులలోను దదుపరిలో మేరువునకు ఏకశృంగమేయున్నది. సర్వము భావనాప్రధానము; గమ్యము; యోగమార్గము. కాబట్టి మనస్సును మేరువును ఆద్యంతముల నిర్ణయించలేము. ఈరెంటిని సమానోపమాన ప్రధానముగ జెప్పుటే వైదికవేదభూగోళార్థము. మేరువంతముతో సర్వాంతము, పరాపరము ఆత్మ. మనస్సంతముతోను బరాపరము ఆత్మస్వస్వరూపము ఈరెండును క్షేత్రసంబంధము. ఆవరణసంబంధములు పీఠస్థానములు. సర్వయజ్ఞక్రియాకర్మలకు భక్తిజ్ఞానయోగాదులకు మిక్కిలి ప్రాముఖ్యములు. అందుచేత మేరువుదివ్యరూపము, జ్ఞానరూపము. జ్ఞానగోచరము చైతన్యరూపము చైతన్యము. ఇది తపస్సులకు వేదవిజ్ఞానులకుఁ జైతన్యహిరణ్మయ ప్రకాశస్వరూప పర్వతరూపముగ విజ్ఞానదృగ్గోచరముగాని తదితరులకుశూన్యము. ఇట్టి విషయరహస్యములను దెలియక బోధనార్థముగఁ బురాణములందుఁ జెప్పినదానిని మనమున్న భూమిలోనే చూపుమన్న నెవరితరము. విశ్వరూప సందర్శనమువలె జ్ఞాననేత్రగోచరముగనున్నదగును.

అక్షరసాంఖ్యశాస్త్రరీతిగా-

మేరువు=మే=౫, రు=౨, వు=౪. ౫+౨+౪=౧౧.

జ్ఞానేంద్రియములైదు, కర్మేంద్రియములైదు వెరశిపది. పదునొకొండవది మనస్సు. అదే మేరువుగానగును. ఈ విరాడ్బ్రహ్మాండ దేహములో లోకాదులే యింద్రియాదులు. మేరువే మనస్సు. సర్వసంబంధసూత్ర సుషుమ్నగాయున్నది. సుషుమ్న ప్రకాశరూపమని షట్చక్రనిరూపణ శాస్త్రములందు వివరముగలదు. ఇదిమహాశక్తివంతమనియుగూడగలదు. ఇది రెండువిధములుగనున్నది. ఊర్ధ్వ అధోముఖములతో సర్వయోగాదుల కతిప్రధానాధారాధేయముగనున్నది. మేరువుగూడ నటులనే ఊర్ధ్వఅధోముఖములగనున్నది. ఈ మేరూర్ధ్వశిఖర శృంగములో శక్తిరూపమగు శ్రీపరమేశ్వరికి స్థానమున్నది. జ్ఞానేంద్రియలోకాదు లూర్ధ్వమహానాది లోకములు. కర్మేంద్రియములే గుణభేదముచే అధోలోకత్రయమై సర్గప్రతిసర్గ భావముచే అధోలోకసప్తకముగాఁ జెప్పఁబడినవి. ఈకారణాంతములచే మేరువునకును మనస్సునకును ఉపమానము. మనవేదశాస్త్ర పురాణములు, యోగతత్త్వ భావనాతిశయానంత విధానములతో ప్రకాశ మార్గగమ్యములై సర్వోత్కృష్టప్రధాన ప్రమేయములు. దీనినేమకొకవిధానముతో జాతవేదస్స్వరూప ప్రకాశ పర్వతమనిజెప్పిరి. అనగాఁ దేజోభూతము. సర్వభూతములందుఁ బ్రసిద్ధాధారముగ నున్నది. అగ్నిధ్యానమంత్రములో "చత్వారిశృంగా"అని చెప్పిరి. మేరువునకుఁ జతుశ్శృంగములు ముఖ్యములైనవి ఉన్నవి. ఇవి నాలుగు వేదములకుఁగూడ సమన్వయము. దేహములో వీణాదండోపరిభాగమునకుఁ బోల్చఁదగును. సప్తద్వీపములు దీనినాశ్రయించి చుట్టియున్నవి. ఈ ద్వీపములే మూలాధారాది షట్కమలములు. ఏడవదే సహస్రారము. ఈ ఆధారకమలములు వేణుదండమునాశ్రయించి మన దేహములో నున్నట్టుగనే బ్రహ్మాండములో నీసప్తద్వీపములు మేరువునాశ్రయించి యున్నవి. దీనిననుసరించియే శ్రీవిద్యావిధానమంతయు నున్నది.

మేరువుశిఖరముపైన మఱికొన్ని పర్వతశృంగములు.

(౧) ఇంద్రపర్వతశృంగము= విషుసంజ్ఞరాసులందు సూర్యుఁడీపర్వతము నందుండును.

(౨) జ్యోతిశ్శృంగము=పద్మరాగకాంతి, సూర్యుఁడు దక్షిణాయనమున ఈపర్వతశిఖరమున సంచరించును.

(3) అగ్నిపర్వతశృంగము = ఇది ఆగ్నేయభాగమున మేరువుపైనున్నది.
(౪) నిఋతిపర్వతశృంగము = మేరువుపైన నైఋతిదిశనున్నది.
(౫) చిత్రశృంగము = శుభము సర్వ వేదమయము.
(౬) స్ఫటికపర్వతశృంగము = మేరువుపైన కుబేరదిశనున్నది.
(౭) మరుత్పర్వతశృంగము = మేరువుపైన వాయువ్యదిశనున్నది.
(౮) చంద్రరాజస్క పర్వతశృంగము — రజతమయము.
(౯) ఈశానపర్వతశృంగము = ఈశాన్యభాగమున మేరువుపైనున్నది.
(౧౦) సౌమనస్యపర్వతశృంగము = ఇది మేరువుపైన తూర్పుభాగముననున్నది.

కాంచనమయశృంగము, ఉత్తరాయణపర్వతశృంగము. వీనియందు సూర్యుడుత్తరాయణమున సంచరించును.

రజతశృంగము.

సుమేరుశృంగము = మేరూఉన్నతశృంగము శ్రీలలితాపరమేశ్వరీ నిలయస్థానము.

వైడూర్యశృంగము = ఇది నీలముగా ఉండుటచేతనే ఆకాశము నీలవర్ణముగ నగపడుచున్నది.

మేరువునకుఁదూర్పున పద్మరాగకాంతితో జ్యోతిశ్శృంగముండుటచేత తూర్పుదిశన ఆకాశము పద్మరాగకాంతితోనుండును.

మేరువునకుఁబశ్చిమముననున్న పర్వతశృంగము కేసరివన్నెతో నున్నందుచేత నాదిశాకాశ కాంతియుండును

మేరువునకుత్తరమున స్ఫటికశృంగముతో ఉత్తరదిశాకాశము తెల్లనికాంతిగ వగపడుచుండును.

—•—

శ్రీ మే రు వు వి ష య ప్ర మా ణ ము.

శ్రీవాయుపురాణము - భువనకోశవిన్యాసము - అధ్యా 3౪

హిమపాత్రయశ్చహిమవాక్ హేమకూటశ్చ హేమవాక్। తరుణాదిత్యవర్ణాభో హైరణ్యోనిషధః స్మృతః॥ ౧౪ ॥ చాతుర్వర్ణస్తు సౌవర్ణో మేరుశ్చోచ్ఛ్రితమః స్మృతః। వృత్తాకృతిప్రమాణశ్చ చతురశ్రః సముచ్ఛ్రితః॥ ౧౫ ॥ నానావర్ణస్తు

పార్శ్వేషు ప్రజాపతిగణాన్వితః। నాభిబంధన సంభూతో బ్రహ్మణోఽవ్యక్త జన్మ
నః॥ ౧౬ ॥ పూర్వతః శ్వేతవర్ణోఽసౌ బ్రాహ్మణ్యస్తస్య తేనతత్। పీతశ్చదక్షిణేనా
సౌ తేనవైశ్యత్వమిష్యతే॥ ౧౭ ॥ భృంగపత్రనిభశ్చాసౌ పశ్చిమేన మహాబలః॥
తేనాస్యశూద్రతా దృష్టామేరోర్నానార్థకారణాత్॥ ౧౮ ॥ పార్శ్వముత్తర తస్తస్య
రక్తవర్ణం స్వభావతః। తేనాస్యక్షత్రతా చస్యాదితి వర్ణాః ప్రకీర్తితాః। వ్యక్తః
స్వభావతః ప్రోక్తో వర్ణతః పరిమాణతః॥ ౧౯ ॥ నీలశ్చవైదూర్యమయః శ్వేతశృం
గో హిరణ్మయః। మయూరబర్హవర్ణస్తు శాతకౌంభస్తు శృంగవాన్॥ ౨౦ ॥ ఏతే
పర్వతరాజానః సిద్ధచారణసేవితాః। మహాద్వీపాస్తు విఖ్యాతాశ్చత్వారః పత్రసం
స్థితాః। తతఃకర్ణిక సంస్థానో మేరుర్నామ మహాబలః॥ ౪౬ ॥ నానావర్ణేషు పార్శ్వే
షు పూర్వతః శ్వేత ఉచ్యతే। పీతంతుదక్షిణా తస్యశృంగంకృష్ణం తథాపరమ్॥ ౪౭ ॥
ఉత్తరం తస్యరక్తంవై శోభై ర్వర్ణ సమన్వితమ్। మేరుస్సుశోభతే శుభ్రోరాజవత్సతు
ధిష్ఠితః॥ ౪౮ ॥ తరుణాదిత్యవర్ణాభో విధూమ ఇవపావకః। చతురాశీతి సాహస్ర
ఉత్సేధేన ప్రకీర్తితః॥ ౪౯ ॥ ప్రవిష్టషోడశాధస్తా ద్విస్తృతస్తావదేవతు। సశరావ
స్థితః పూర్వంద్వాత్రింశన్మూర్ధ్నివిస్తృతః॥ ౫౦ ॥ విస్తారాత్ త్రిగుణశ్చాస్యపరీణా
హః సమంతతః। మండలేన ప్రమాణేన త్రియస్త్రింశత్తదిష్యతే॥ ౫౧ ॥ చత్వా
రింశత్సహస్రాణి యోజనానాం సమంతతః। అష్టాభిరధికాని స్యుస్త్ర్యకీమానే ప్ర
కీర్తితమ్॥ ౫౨ ॥ చతురస్రేణ మానేన పరిణాహః సమంతతః॥ చతుః షష్టిసహస్రాణి
యోజనానాం విధీయతే॥ ౫౩ ॥ స పర్వతో మహాదివ్యో దివ్యౌషధి సమన్వితః
భువనైరావృతః సర్వైర్జాతరూపమయైః శుభైః॥ ౫౪ ॥ తత్ర దేవగణాః సర్వేగం
ధర్వోరగ రాక్షసాః। శైలరాజే ప్రదృశ్యంతే శుభాశ్చాప్సరసాంగణాః॥ ౫౫ ॥
సతు మేరుః పరివృతో భువనై ర్భూతభావనః। చత్వారో యస్యదేశావై నానాపా
ర్శ్వేష్వధిష్ఠితాః॥ ౫౬ ॥ భద్రాశ్వో భరతశ్చైవ కేతుమాలశ్చ పశ్చిమః। ఉత్తరా
కురవశ్చైవ కృతపుణ్యప్రతి శ్రియాః॥ ౫౭ ॥ కర్ణికా తస్యపద్మస్య సమంతాత్పరి
మండలా। యోజనానాం సహస్రాణి నవతిః షట్ప్రకీర్తితాః। చత్వారశ్చాభ్యశీ
తిశ్చ అంతరాంతరధిష్ఠితాః॥ ౫౮ ॥ త్రిశతంచ సహస్రాణి యోజనానాం ప్రమా
ణతః। తస్యకేసరజాలాని విస్తీర్ణాని సమంతతః॥ ౫౯ ॥ శతసహస్రికాయామా సా
శీతి పృథులాయతా। చత్వారితస్య పత్రాణి యోజనానాం చతుర్దిశం॥ ౬౦ ॥ తత్ర
యాసౌ మయాపూర్వం కర్ణికేత్యభిశబ్దితా। తాం వర్ణ్యమానామేకాగ్రాః సమాసేన
నిబోధత॥ ౬౧ ॥ శతాశ్రిమేనం మేనేఽత్రిః సహస్రాశ్రి మృషిర్భృగుః అష్టాశ్రి

మేసం సావర్ణిశ్చతురస్రంతు భాగురిః॥ ౬౨ ॥ వార్ష్యాయణిస్తు సాముద్రం శరావం చైవగాలవః। ఊర్ధ్వవేణీకృతం గార్గ్యః క్రోష్టుకిః పరిమండలమ్। ౬౩ ॥ యద్యద్యస్య హి యత్పార్శ్వం పర్వతాధిపతేఋషిః। తత్తదేవాస్య వేదాసా బ్రహ్మైనా వేద కృత్స్నశః॥ ౬౪ ॥ మణిరత్నమయం చిత్రం నానావర్ణప్రభాయుతమ్। అనేకవర్ణని చయం సౌవర్ణమరుణప్రభమ్। ౬౫ ॥ కాంతంసహస్ర పర్వాణం సహస్రోదక కంద రమ్। సహస్ర శతపత్రం తం విద్ధిమేరుం నగోత్తమమ్॥ ౬౬ ॥ మణిరత్నార్పితస్తంభై ర్మణిచిత్రితవేదికైః। సువర్ణమణి చిత్రాంగం తథా విద్రుమతోరణైః॥ ౬౭ ॥ విమాన యానైః శ్రీమద్భిః శతసంఖ్యైర్దివౌకసామ్। ప్రభాదీపిత పర్యంతం మేరుం పర్వణి పర్వణి॥ ౬౮ ॥ తస్యపర్వసహస్రేఽస్మిన్ నానాశ్రయ విభూషితే। సర్వదేవనికా యాని పన్నివిష్టాన్యనేకశః॥ ౬౯ ॥ తమావనచోర్ధ్వతలే దేవదేవశ్చతుర్ముఖః। బ్రహ్మబ్రహ్మవిదాంశ్రేష్ఠో వరిష్ఠస్త్రిదివౌకసామ్। ౭౦ ॥ మహాభువన సంపూర్ణైః సర్వైః కామఫలప్రదైః। మహాసురసహస్రైస్తం దిక్ష్వనేక సమాకులమ్। ౭౧ ॥ తత్ర బ్రహ్మసభారమ్యా బ్రహ్మర్షిగణసేవితా। నామ్నామనోవతీనామ సర్వలోకేషు విశ్రుతా॥ ౭౨ ॥ తత్రేశానస్యదేవస్య సహస్రాదిత్యవర్చసమ్। మహావిమానం సంస్థాప్య మహిమ్నానర్తతేసదా॥ ౭౩ ॥ తత్రిపర్షిగణా దేవాశ్చతుర్వక్త్రస్యతే తదా। తదేవ తేజసా రాశిర్దేవానాం తత్రకీర్త్యతే॥ ౭౪ ॥ తత్రాస్తేశ్రీపతిః శ్రీ మాన్ సహస్రాక్షః పురందరః। ఉపాస్యమానస్త్రిదశైర్మహాయోగైః సురర్షిభిః॥ ౭౫ ॥ తత్రిలోకపతేః స్థానమాదిత్య సమవర్చసః। మహేంద్రస్య మహారాజ్ఞః సర్వసిద్ధైర్న మస్కృతమ్॥ ౭౬ ॥ తమింద్రలోకం లోకస్య బుద్ధ్యావరమయాయుతమ్। దీవ్యతే త్వమరశ్రేష్ఠైః త్రిదశైర్నిత్యసేవితమ్। ౭౭ ॥ ద్వితీయేఽప్యంతరతటే వైదిశ్యే పూర్వ దక్షిణే। నానాధాతుశతైశ్చిత్రైః సురమ్యమతితేజసమ్॥ ౭౮ ॥ నైకరత్నార్థితతల మనేకస్తంభసంయుతమ్। జంబూనదకృతోద్యానం నానారత్నసువేదికమ్। ౭౯ ॥ కూటాగారైర్వినిక్షిప్తమనేకైర్భవనోత్తమైః। మహావిమానంప్రథితం భాస్కరం జాత వేదసమ్॥ ౮౦ ॥ సాహితేజోవతీనామ హుతాశస్య మహాసభా। సాక్షాత్తత్ర సురశ్రేష్ఠః సర్వదేవముఖోఽనలః॥ ౮౧ ॥ శిఖిశతసహస్రాఢ్యో జ్వాలామాలీ విభావసుః। స్తూయతేహూయతేచైవ తత్రిపర్షిగణైః సురైః॥ ౮౨ ॥ అధిదైవకృతం విప్రైర్విశేషః సతుఉచ్యతే, సవిభాగంచతేజశ్చ సర్వఏవ నసంశయః॥ ౮౩ ॥ భోగాంతరమనుప్రాప్త ఏకతేజో విభుఃస్మృతః। పృథక్త్వంచ వాయుక్త్యాఃసు కార్య కారణమిశ్రితమ్॥ ౮౪ ॥ తమగ్నిం లోకలోకజ్ఞైస్తద్వైర్యైస్తత్పరాశ్రమైః। మహా

త్మభిర్మహాసిద్ధైర్మహాభాగైర్నమస్కృతమ్। ౪౫ ॥ తృతీయేప్యంతరతలే ఏవమేవ మహాసభా। వైవస్వతస్య విజ్ఞేయా లోకేఖ్యాతాస్తు సంయమా॥ ౪౬ ॥ తథాచతుర్థదిగ్దేశే నైఋత్యాధిపతేః సభా। నామ్నాకృష్ణాంగనా నామ విరూపాక్షస్యధీమతః॥ ౪౭ ॥ పంచమేఽప్యంతరతలే ఏవమేవ మహాసభా। వైవస్వతస్య విజ్ఞేయా నామ్నాశుభవతీసతీ। ఉదకాధిపతేః ఖ్యాతా వరుణస్య మహాత్మనః। ౪౮ ॥ పరోత్తరే తథాదేశే షష్ఠేఽన్తరతలేశివే। వాయోర్గంధవతీ నామసభా సర్వగుణోత్తరా॥ ౪౯ ॥ సప్తమేఽప్యంతరతలే నక్షత్రాధిపతేః సభా। నామ్నా మహోదయానామ శుద్ధవైదూర్యవేదికా॥ ౫౦ ॥ తథాష్టమేంతరతలే ఈశానస్యమహాత్మనః। యశోవతీనామ సభాతప్తకాంచన సుప్రభా॥ ౫౧ ॥ మహావిమానాన్యేతాని ద్విక్ష్వష్టాసు శుభానిహి। అష్టానాం దేవముఖ్యానామింద్రాదీనాం మహాత్మనాం॥ ౫౨ ॥ ఋషిభిర్దేవగంధర్వైరప్సరసోభిర్మహోరగైః సేవితాసి మహాభాగైరుపస్థానగతైః సదా॥ ౫౩ ॥ నాకపృష్ఠం దివం స్వర్గమితియైః పరిపఠ్యతే। వేదవేదాంగవిద్భిర్హి శబ్దైః పర్యాయవాచకైః॥ ౫౪ ॥ తదేతత్సర్వదేవానా మధివాసే కృతాత్మనాం। దేవలోకే గిరౌ తస్మిన్ సర్వశ్రుతిషుగీయతే॥ ౫౫ ॥ నియమైర్వివిధైర్యజ్ఞైర్బహుభిర్నియతాత్మభిః। పుణ్యైరన్యైశ్చ వివిధైర్నైకజాతి శతార్జితైః। ప్రాప్నోతిదేవలోకం తం సస్వర్గఇతిచోచ్యతే॥ ౫౬ ॥ ఇతి శ్రీమహాపురాణే వాయుప్రోక్తే జంబూద్వీపవర్ణనం నామచతుస్త్రింశోఽధ్యాయః॥

మేరువునకుఁగల వర్ణంబులునాలుగు. పూర్వభాగము తెల్లగను, దక్షిణదిశ పసుపుపచ్చగను, పడమట నల్లగను, నుత్తరదిశ ఎఱ్ఱగను నుండును. మేరువు మనసునకుఁ బోల్పఁదగియున్నదికాన మానసిక చాతుర్వర్ణ సమన్వయము యుక్తమే. రెండును బ్రణవమువలె నాదోపాసనాలయ యోగసిద్ధులకుఁదప్ప నితరులకసదృశోత్తరముగ స్ఫురించును. మానవ మనస్తత్వము దివ్యమైయొప్పుటకు నాదలయసిద్ధి యావశ్యకము. తత్సిద్ధికిమూలాధారము మనస్సు. అయ్యది సౌవర్ణమయమై ఉచ్ఛ్రితమై ప్లుతాకారనాద పరిణామముకలదై చతురస్రాకారముతో విరాజిల్లును. ప్లుతాకారనాదపరిణామ మన 'అ' కార, 'ఉ' కార, మకారార్థ సూత్రములతో నాల్గువర్ణసూత్రములుగల నాదపరిణామము. మేరువర్ణముగు ప్రణవము పార్శ్వములందు నానావర్ణములుగలిగి ప్రాజాపత్యగుణముతో సృష్టికర్తృత్వగుణములతో నున్నది. కనుకనే మహావిష్ణునాభిబంధవ సంభూతాస్యక్త జవనవిరాజిత బ్రహ్మ

సంభవమైనదని చెప్పఁబడినది. ఆదిలో ఇడాపింగళ సుషుమ్నలనెడి అనహతాక్షర త్రినాభిచక్రమందు ఋ ౠ, స్వరములు రెండు. గాఢసుషుప్తి దశలోని యుచ్ఛ్వాస నిశ్వాస వాయుసంభవమగు ముఖ్యప్రాణ శరీరముతోనుండును. సుషుప్తితుల్య మగు నజ్ఞానదశ (నిత్యప్రళయము)యందు జీవుఁడు ప్రేతతుల్యుఁడు. ముఖ్యప్రాణము జీవించి జాగ్రతయందుండినను నపుంసకునివలె సామర్థ్యములేకయుండును. కాన అ 'ఋ' 'ౠ' 'ఌ' 'ౡ' వర్ణ చతుష్టయము పండచతుష్టయము చిద్గగనచంద్రికా తంత్రాలోకాది గ్రంథములందుఁ జెప్పఁబడినది.

పూర్వోదాహృతవర్ణములో నాదివర్ణము తెలుపు. దీనికే వేదవిహితబ్రాహ్మ ణ్యమనియర్థము. దక్షిణదిశగలది పసుపువర్ణము. ఇది దాక్షిణ్యమగుట వైశ్య త్వముకలదైయున్నది. పశ్చిమదిశనల్లగనున్నది. అదియు జ్ఞానరహితమై శూద్ర త్వమందినది. ఉత్తరదిశ యెరుపుగనుండియు ప్రాకృతాత్మవీర్యముచే క్షత్రియ త్వమునందినది. ఇయ్యవి యవ్యక్తసంభవ బ్రహ్మకచతురంగములు అవ్యక్తమగు నీచాతుర్వర్ణ్యములు వ్యక్తమై నాల్గుపర్వతశృంగములైనవి. నీలశ్వేతహిరణ్మయ చిత్రవర్ణములతో హేమకలశ శిఖరముతోఁ బ్రోవయూపమై మేరువు వెలయుచు న్నది. ఇందు సిద్ధులుందురు. ప్రణవమే మేరుద్రుమము. ఇందు సర్గ ప్రతిసర్గలతో 81 లేక 84 లక్షల జీవరాసులుకలవు. నవవర్షఖండాదులన్నిటికిఁ బ్రణవ మేమూలము. అయది నాల్గుదళములతో ధర్మసృష్టికిఁగూడ మూలాధారమైనది. 'అ' కార 'ఉ' కార 'మ కారార్థమాత్రలే దళములు. నానావర్ణములగు పార్శ్వదళములందు శ్వేతద్వీపముకలదు. మేరువువలె నిదియుబ్రత్యేకవర్ణశోభిత పార్శ్వములందు శృంగ ములుగలిగియొప్పుచున్నది. తూర్పునఁబీత శృంగము, దక్షిణమునఁశృంగము పడ మట శ్వేతశృంగము, ఉత్తరమున రక్తవర్ణశృంగము శ్వేతద్వీపమునగలదు. గైరికాది ధాతువిరాజమానుండగు హిమవంతునివలె నీశ్వేతద్వీపము శృంగవర్ణములు మిశ్రిత మై వెలుగుచుండ శోభాయమానంబైయుండు బాలార్కచ్ఛాయతోఁ జతుస్సహస్ర జీవరాసులుగ భాగమును మేరువే. భూగర్భమందు మేరువు షోడశ సహస్రయో జన పరిమాణము ప్రవేశించి యంతేపరిమాణ వ్యాప్తికలిగి ముప్పదిరెండుయోజన ముల పరిమాణము బోరగిల యమర్చబడినట్లు శరావాకృతితో నూర్ధ్వపీఠమున గంగాభాగీరథీ సామ్యముకలదైయున్నది. దానిమండలప్రమాణము ముప్పదిమూడు వేలు. అడ్డపుఁగొలత యెనుబదివేలని కొందరందురు, మఱికొందరు చతురస్రాకృ తితో నరువదినాలుగు వేల యోజనములుకలదని పలికిరి. ఎట్లైనను మేరువు దివ్యౌ

షధీ సమన్వితమై స్వర్ణమయానంత భువనవ్యాప్త విరాట్సృష్టికి మూలస్తంభమై యున్నది. దీనినాశ్రయించి యనేకగంధర్వోరగరాక్షసాప్సర స్త్రీగణంబులుండురు. చుట్టును నాల్గుదేశములు విరాజిల్లుటంజేసి యిది తత్కేంద్రమున బంధువువలెను, కర్ణికవలెను నున్నది, ఆచతుర్దిశలంగల దేశంబులు ఇలావృత, భారత, కేతుమా, లోత్తరకురువర్షనామకంబులు. ఇయ్యది పుణ్యాత్ములకు జన్మభూమి, మేరుమధ్యకర్ణిక తొంబదియారువేలయోజన పరిమాణము కలదై యుండును. ప్రతి దేశమధ్యమై శాల్యము యెనుబదినాల్గువేల యోజనములు. ఒక్కొక్కదేశమునందు పద్మపత్రి కింజల్కములంటువలె మూడువందల మూడునూర్ల వేల యోజనవిస్తారము సృష్టియున్నది. ఒక్కొక్కపత్రము నూటయెనుబదివేల వైశాల్యముగలదై యున్నది. అట్టిపత్రములు నాల్గుదిశలంగలవు. అది ద్వాదశరాశిచక్ర విషువదయన కేంద్రమునుబోలినది. దీనినాశ్రయించి యుపాసించిన యత్రిభృగుసావర్ణిమాను భాగురులు, వంచులుగలదిగను, సహస్రాశ్రిగను అష్టాశ్రిగను చతురస్రముగను దెలిపిరి. వార్షాయణి సాముద్రజలముగను, గాలవుఁడు మూఁపురూపముగను, గార్గుడూర్ధ్వవేణీరూపముగను నున్నట్లువర్ణించిరి. కాన దీనినిజస్వరూపము వేదపురుషుఁడే యెఱుంగును. కనకాచలమనిచెప్పఁబడు నీమేరువు నానామణిమయధాతు చిత్రితమై యరుణప్రభకలదైయున్నది. ఇదిసహస్రదళ గుహాకందరములుగలదై సహస్రశతపద్మపత్రములఁగలిగి కలిమలధ్వంస భారతకంకజమనికూడ చెప్పవచ్చును. ఇందుఁ జాలవిమానంబుగడువెలయుచుండును. దీనినాశ్రయించి దేవతాగణంబులుండును. దీనియూర్ధ్వభాగమున దేవాగ్రగణ్యుఁడగు బ్రహ్మవిరాజిల్లుచుండును. అందుసకల కామఫలద భువనంబు వాసబ్రహ్మర్షిగణసేవితుండయి మనోవతియను సభయందు బ్రహ్మదేవుఁడుండు. కేశవేశానుల సభామంటపంబులుగలవు. తన్నికటంబున దేవేంద్రసభయున్నది. అందలిమహేంద్ర సింహాసనంబు సూర్యసమాన తేజోమయంబై యొప్పెడిని. మేరుద్వితీయతటంబున నాగ్నేయమున నానాధాతు చిత్రవిచిత్ర రత్నస్థగితస్తంభ విరాజితవేదికాయుత స్వర్ణోద్యానంబుకలదు. అవ్వనంబు సుందరమందిర విరాజమానంబై జాతవేదసమానంబై భాస్కరవిమానంబునా నొప్పు. అయ్యదే తేజోవతినామకాగ్నిహోత్రసభామంటపము. అందు శతసహస్రవిభూతులతో జ్వాలామాలయగు నాహుతాశనుండు మహర్షిగణసేవితుండు. తత్సంస్తూయమానుండు హూయమానుండునైయుండును. విప్రులాత్మని సధిదైవాధిభూతాత్మ తేజోవిభాగముచేఁ బ్రకాశించునని వర్ణింపబడుచున్నాఁడు. అతఁడే

కాలకర్మోభయ సంకర్షణుఁడు. ఆ మేరువు మూడవచటియందు వైవస్వతమను సభయగు సంయమనియు, నాలవచటియందు నిరృతివసించు కృష్ణాంగనానామక సభయు, నైదవదగు సుమేరుపృష్ఠ తటంబున వివస్వత్పూరపుత్రుఁడును, జలగ్రాహాధిపతియునగు వరుణనివాసయోగ్యమగు శుభవతీనామసభా భవనంబును, నారవదానియందు వాయువుదేవుని గంధవతీనామ సభామందిరమును, నేడవదానియందు నక్షత్రాధిపతియగు కుబేరసోముని వైడూర్యవేదికా సంరాజిత మహోదయనామ సభాస్థలంబును, నెనిమిదవ భృగూత్తమంబునఁగల యాశోవతీపురమధ్యంబున శంకరు నివాసపూత శుద్ధవిద్యాసభయుఁగలవు. ఆదిక్పాలుర విమానంబు లాసుమేరు పృష్ఠంబున తత్తత్సభావాంగణంబులఁగలవు. సకలదేవాధవాసములం దీసుమేరువు శిక్షితాంతర్బహిరింద్రియవృత్తులుగల ధన్యులచే గీర్తింపఁబడుచున్నది. శ్రుతులందును నిది గానముచేయఁబడుచున్నది. నానావిధ నియమ యజ్ఞయాగయోగాదులచేతను విరాజిలు పూజనీయులు దీనిని సేవించుచుందురు. ఎట్టివాసనకలవాఁడట్టిస్వర్గమునుబొందును.

ఇట్లుబింబగర్భిత చతురస్రాకృతిగల చాతుర్వర్ణ్య చాతురాశ్రమ్య కథారూపముగా లక్ష్యశుద్ధికొఱకై సాంఖ్యయోగ పరిమాణవాచక శబ్దములతో వర్ణింపబడిన కృత్రిమ మేరుధ్రువచక్రవర్ణనచే వర్ణింపబడిన ప్రవృత్తిధర్మ చక్రమందైన కాలకర్మ చక్రరహస్యముఁకూడ తెలిసెను.

—o—

భద్రాశ్వవర్షము.

మహాభారతం స్కంధం ౫ - అధ్యా, ౧౮ - పుట, ౪౩౬

శ్రీశుకః - తథాచ భద్రశ్రవానామ ధర్మసుతస్తత్కులపతయః పురుషాః భద్రాశ్వవర్షే సాక్షాద్భగవతో వాసుదేవస్య ప్రియాం తనుం ధర్మమయీం హయశీర్షాభిధానాం పరమేణ సమాధినా సన్నిధాప్యేదమభిగృణంత ఉపధావంతి॥ ౧ ॥ భద్రశ్రవస ఊచుః - ఓంనమోభగవతే ధర్మాయాత్మ విశోధనాయనమ ఇతి॥ ౨ ॥ అహోవిచిత్రం భగవద్విచేష్టితం ఘ్నంతం జనోయం హిమిషన్నపశ్యతి। ధ్యాయన్నసద్యర్హి వికర్మసేవితుం నిర్హృత్యపుత్రం పితరం జిజీవిషుః॥ 3 ॥ వదంతివిశ్వం

కవయస్స్మనశ్వరం పశ్యంతి చాధ్యాత్మ విదో విపశ్చితః। తథాపిముహ్యంతి తవాజ మాయయా సువిస్మితం కృత్యమజం నతోఽస్మితం॥ ౪ ॥ విశ్వోద్భవస్థాన నిరోధకర్మ తే హ్యకర్తు రంగీకృత మప్యపావృతః। యుక్తం న చిత్రం త్వయికార్యకారణే సర్వాత్మని వ్యతిరిక్తేచ వస్తుతః॥ ౫ ॥ వేదాన్ యుగాంతే తమసా తిర స్కృతాన్ రసాతలాద్యో నృతురంగ విగ్రహః। ప్రత్యాదదే వైకవయేభియాచతే తస్మైనమస్తే వితథేహితాయ॥

ఈభద్రాశ్వవర్షాధిపతి భద్రశ్రవుఁడను పేరుగలరాజు. ఇతఁడు సర్వసుగుణోపేతుఁడు ధీరుఁడును, తపశ్శాలియునైనవాఁడు ఈవర్షమున సర్వులు శ్రీహాయగ్రీవమూర్తి స్వరూపుఁడగు పరమాత్మను సర్వదా కర్మభక్తి జ్ఞాన యోగాదులతోఁ బూజింతురు. సర్వవిద్యాస్వరూపమూర్తియు వేదస్వరూపుఁడును బ్రహ్మప్రాప్త స్వరూపుఁడును, ప్రకృతిగుణాతీతుడును. సర్వాంతర్యామియు సృష్టిస్థితిలయాధీశుండును శాశ్వతసచ్చిదానంద స్వరూపుఁడును నగు శ్రీహాయగ్రీవమూర్తిని సర్వదా ధ్యానించి ధన్యులగుచుందురు. దీనిమూలమంత్రము ఉపాసించువారలు పైమూలము నందుఁజూచి గ్రహించవచ్చును. ఇది శ్రీహాయగ్రీవమూర్త్యుపాసన నిలయక్షేత్రము. ఈవర్షమున వియద్గంగానది మేరువుపైన బ్రహ్మసదనమునుండి తూర్పుగా నొకశాఖగాఁబ్రవహించి మేరువుపైనుండి జలపాతముగా నిలావృతవర్షమునందుగల మందర పర్వతముపైఁబడి మఱల భద్రాశ్వవర్షమునకు సీమాపర్వతముగానున్న గంధమాదన పర్వతముమీఁదఁబడి భద్రాశ్వవర్షమునందు సీతానదిగా ఆకాశగంగశాఖ ప్రవహించి అచ్చటవారలనందరిని పునీతులుఁగాఁజేసి తూర్పువ లవణసముద్రముఁజేరును.

—•—

భా ర త వ ర్ష ము.

శ్రీమద్భాగవతే - స్కంధే. ౫ - అధ్యాయ ౧౯ - పుట. ౪౪౧

చూ॥ భారతే పి వర్షే భగవాన్ నారాయణాఖ్య ఆకల్పాంత ముపచిత ధర్మ జ్ఞానవైరాగ్యైశ్వర్యో పశమో పరమ మాత్మోప లంభన మనుగ్రహాయాత్మవదా మనుకంపయా తపోఽవ్యక్త గతిశ్చరతి॥ ౭ । తంభగవాన్నారదో వర్ణాశ్రమ భవతీభిర్భారతీభిః ప్రజాభిర్భగవత్ప్రోక్తాభ్యాం సాంఖ్యయోగాభ్యాం భగవదనుభవోప

వర్ణనం సావర్ణేరుపదేక్ష్యమాణః పరమభక్తియోగే నోపసరతి॥ ౮ ॥ ఇదంచాపి గృణాతి- ఓం నమో భగవతే- ఉపశమశీలాయ- ఉపరతానాత్మ్యాయ- నమోఽకించనవిత్తాయ- ఋషిఋషభాయ-నారాయణాయ- పరమహంసాయ- పరమగురవే ఆత్మారామాధిపతయే- నమోనమ ఇతి॥ ౯ ॥ గాయతిచేదం॥ ౧౦ ॥ శ్లో॥ కర్తాస్య సర్గాదిషు యోనబధ్యతే నహన్యతే దేహగతోఽపిదైహికైః। ద్రష్టుర్నదృగ్యస్య గుణైర్విదూష్యతే తస్మై నమోఽసక్త వివిక్తసాక్షిణే॥ ౧౧ ॥ ఇదంహి యోగేశ్వర యోగనైపుణం హిరణ్యగర్భోభగవాన్ జగాదయత్। యదంతకాలేత్వయి నిర్గుణే మనోభక్త్యాదధీతోజ్ఝిత దుష్కళేబరః॥ ౧౨ ॥ యథైహికాముష్మిక కామలంపట స్సుతేషుదారేషు ధనేషు చింతయన్। శంకేతవిద్వాన్ కుకళేబరాత్యయాద్యస్తస్య యత్నః శ్రమ ఏవకేవలమ్॥ ౧౩ ॥ తన్నః ప్రభోత్వం కుకళేబరార్పితం త్వన్మాయయాహం మమతామధోక్షజః భింద్యామయేనాశువయం సుదుర్భిదాం విధేహి యోగంత్వయినస్స్వభావజమ్॥ ౧౪ ॥

చూ॥ భారతేప్యస్మిన్వర్షే సరిచ్ఛైలాస్సంతి బహవః మలయో మంగళప్రస్థోమైనాక స్త్రికూట ఋషభః కూటకః కొల్లకస్సహ్యో వేదగిరి ఋశ్యమూక శ్శ్రీశైలో వేంకటో మహేంద్రో వారిధరో వింధ్యశ్శుక్తిమానృక్షగిరిః పారియాత్రో ద్రోణశ్చిత్రకూటో గోవర్ధనో రైవతకః కకుంభోనీలః కాకముఖ ఇంద్రకీలోరామ గిరిరితిచ అన్యేచ శతసహస్రశైలాః- తేషాంనితంబ ప్రభవానదానద్యశ్చ సంత్యసంఖ్యాతాః॥ ౧౫ ॥ ఏతాసామపో భారత్యః ప్రజానామభిరేవపునంతి నామాత్మనా చోపస్పృశంతి చంద్రవశా తామ్రపర్ణీ అవటోదా కృతమాలా వైహాయసీ కావేరీ వేణీ పయస్వినీ పయోదా శర్కరావర్తా తుంగభద్రా కృష్ణవేణీ భీమరథీ గోదావరీ నిర్వింధ్యాపయోష్ణీ తాపీరేవా శిలా సురసా నర్మదా చర్మణ్వతీ సింధుశ్శోణశ్చనదౌ మహానదీ వేదస్మృతీ ఋషికుల్యాత్రిసమా కౌశికీ మందాకినీ యమునా సరస్వతీ దృషద్వతీ గోమతీ సరయూ రోధస్వతీ సప్తవతీ సుషోమా శతద్రూ చంద్రభాగా మరుద్వృధా వితస్తా అసిక్నీ విశ్వేతి మహానద్యః॥ ౧౬ ॥ అస్మిన్నేవ వర్షే పురుషైర్లబ్ధ జన్మభిశ్శుక్లలోహిత కృష్ణవర్ణేన స్వారబ్ధేన కర్మణా దివ్యమానుష నారకగతయో బహ్వ్యఆత్మన ఆనుపూర్వ్యేణ సర్వాహ్యేవ సర్వేషాం విధీయంతే- యథా వర్ణవిధానమపవర్గశ్చాపిభవతి॥ ౧౭ ॥ యోసౌభగవతి సర్వభూతాత్మన్యనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనే పరమాత్మని వాసుదేవే అనన్య నిమిత్తభక్తియోగ లక్షణో నానాగతి నిమిత్తా విద్యాగ్రంధి రంధన ద్వారేణ భవతి యథాపి మహాపురుష

పరిసంగః॥ ౧౮ ॥ ఏతదేవహి దేవాగాయంతి॥ ౧౯ ॥

శ్లో॥ అహోఽమీషాం కిమకారి శోభనం ప్రసన్న ఏషాం స్విదుత స్వయం హరిః। యైర్జన్మలబ్ధం నృషు భారతాజిరే ముకుందసేవోపయికం స్పృహాహినః॥ ౧౯॥ కిందుష్కరైర్నః క్రతుభిస్తపోవ్రతై ర్దానాదిభిర్వాద్యుజయేన ఫల్గునా। నయత్ర నారాయణ పాదపంకజస్మృతిః ప్రముష్టాతిశయేంద్రియోత్సవాత్॥ ౨౦ ॥ కల్పాయుషాం స్థానజయాత్పునర్భవాత్ క్షణాయుషాం భారత భూజయోవరః। క్షణేన మర్త్యేనకృతం మనస్వినస్సన్న్యస్య సంయాంత్యభయం పదంహరేః॥ ౨౧ ॥ నయత్ర వైకుంఠకథా సుధాపగా న సాధవో భాగవతాస్తదాశ్రయాః। నయత్ర యజ్ఞేశమఖామహోత్సవాస్సురేశలోకోపినవై స సేవ్యతామ్॥ ౨౨ ॥ ప్రాప్తాం నృజాతిం త్విహయేచ జంతవో జ్ఞానక్రియా ద్రవ్యకలాప సంభృతామ్। నచేద్యతేరన్న పునర్భవాయతే భూయోవనౌకా-ఇవయాంతి బంధనం॥ ౨౩ ॥ యైశ్రద్ధయా బర్హిషి భాగశోహవిర్నిరుప్తమిష్టం విధిమంత్రవస్తుతః। ఏకః పృథఙ్నామభిరాహుతో ముదాగృహ్ణాతిపూర్ణస్స్వయమాశిషాం ప్రభుః॥ ౨౪ ॥ సత్యం దిశత్యర్థితమర్థితో నృణాం నైవార్థదో యత్పునరర్థితాయతః। స్వయం విధత్తే భజతామనిచ్ఛతామిచ్ఛాపిధానం నిజపాదపల్లవమ్॥ ౨౫ ॥ యద్యత్రనస్స్వర్గ సుఖావశేషితం స్విష్టస్య సూక్తస్య కృతస్యశోభనం। తేనాజనాభేస్స్మృతిమజ్జన్మనస్స్యాద్వర్షే హరిర్యద్భజతాం శంతనోతి॥ ౨౬ ॥

చూ॥ జంబూద్వీపస్య రాజన్నుపద్వీపానష్టావిహైక ఉపదిశంతి- సగరాత్మజై రశ్వాన్వేషణే- ఇమాం మహీం పరితో నిఖనద్భిరుపకల్పితాః॥ ౨౭ ॥ తద్యథా స్వర్ణప్రస్థశ్చంద్రశుక్ల అవర్తనో రమణకో మందేహారుణః పాంచజన్యః సింహళో లంకేతిఏవం భారతోత్తమ జంబూద్వీప వర్షవిభాగో యథోద్దేశముపవర్ణితః॥ ౨౮

ఇది శ్రీమద్భాగవతే - పంచమస్కంధే - ఏకోనవింశోధ్యాయః

భారతవర్షమున భగవంతుడు నారాయణ నామమున నొప్పుచుండును. ఈ కల్పాంతమువఱకు బదరికాశ్రమంబున నివసించి తపంబొనర్చుచు లోకహితార్థమై శమాదిషట్క సంపత్తితో వర్తించుచుండు. అట్టినారాయణుని నారదమహర్షి వర్ణాశ్రమధర్మములననుసరించుచున్న భారతవర్ష జనులతోఁగూడి సాంఖ్యయోగాదులను, కర్మభక్తి జ్ఞాన-వైరాగ్యాదులను సాధనములను సావర్ణిక మనువున కుపదేశించుచు పరమభక్తితో నారాధించుచుండును. స్తోత్రమంత్రములను పురాణము

లందుఁజూచి ఉపాసకులుగావచ్చును. ఈవర్షమునకు ముఖ్యాధిదైవతము నారాయణుఁడు. ఈభారతవర్షమునందు మలయము, మంగళప్రస్థము, మైనాకము, త్రికూటము, ఋషభము, కూటకము, కొల్లము, సహ్యము, వేదగిరి ఋశ్యమూకము, శ్రీశైలము, వేంకటము, మహేంద్రము, వారిధరము, వింధ్యము, శుక్తిమంతము, ఋక్షగిరి, పారియాత్రము, ద్రోణము, చిత్రకూటము, గోవర్ధనము రైవతకము, కకుంభము, నీలము, కాకముఖము, ఇంద్రకీలము, రామగిరి, మొదలగు పెక్కుపర్వతములుగలవు. ఇంకను నూర్లకొలదిపర్వతములుఁగలవు. ఆపర్వతములం దుద్భవించిన నదీనదంబులును పెక్కులుగలవు అవియన్నియును మిక్కిలి పుణ్యదాయకములయినవి. భారతవర్షీయులానదులందు సుస్నాతులయి వానినామస్మరణంబుగావించి పవిత్రులగుచున్నారు. చంద్రవస, తామ్రపర్ణి, అవటోద, కృతమాల, వైహాయసి, కావేరి, వేణి, పయస్విని, పయోద, శర్కరావర్త, తుంగభద్ర, కృష్ణవేణి, భీమరథి, గోదావరి, నిర్వింధ్య, పయోష్ణి, తాపి, రేవ, శిల, సురస, నర్మద, చర్మణ్వతి, మహానది, వేదస్మృతి, ఋషికుల్య, త్రిసామ, కౌశికి, మందాకిని, యమున, సరస్వతి, దృషద్వతి, గోమతి, సరయు, భోగవతి, సుషమ, శతద్రు, చంద్రభాగ, మరుద్వృధ, వితస్త, అసిక్ని, విశ్వ, విపాశ, సింధుశోణాది నదములు, మహానది, వేదస్మృతి, ఋషికుల్య, మందాకిని, యమున, సరస్వతి, గోమతీసరయు చంద్రభాగాదినదులునయ్యవి. ఈభారతవర్షమునందుఁబుట్టిన పురుషులు సత్త్వరజస్తమోగుణ కల్పిత పుణ్యపాపములను దమకర్మములచే నానావిధములగు గతులను బొందుచున్నారు. అందు సాత్త్వికకర్మలకు స్వర్గగతియు, రాజసకర్మలకు మానవలోకగతియుఁ దామసకర్మలకు నధోలోకగతియు గలుగును. ప్రమాణము గీతావాక్యము "ఊర్ధ్వంగచ్ఛంతి సత్త్వస్థామధ్యే తిష్ఠంతి రాజసాః। జఘన్యగుణవృత్తిస్థా అధోగచ్ఛంతి తామసాః" కర్మలననుసరించి గుణములును, గుణములననుసరించి వర్ణంబులును, వర్ణములననుసరించి మోక్షసాధనములగు ననేకధర్మములు నిర్ణీతములై యున్నవి. పురుషుఁడు (శ్రేష్ఠుడు) ఉభయులకు నవ్యయము. పుణ్యపాపమగు విద్యను ముందుగాఁదెలుసుకొని దానివలన భగవత్ప్రసంగము నలవఱచుకొనవలెను. ఇదేమోక్షసాధనము. దీనివలన భగవంతునియందనన్య ఫలరూపమగు భక్తియోగముదయించును. భక్తితో జ్ఞానముగలుగును. దీనితో అమనస్కముకలిగి పరవశముఁజెందును. కొంతకాలమునకు దార్ఢ్యముతో దీర్ఘకాలానుభవముతో సమాధినిశ్చలుఁడై జీవన్ముక్తుఁడగును. ఈభారతవర్ష ప్రాశస్త్యమునుగుఱించి ఊర్ధ్వలోక

దేవతలుచాల ప్రశంసించి గానముఁజేయుచున్నారు.

భారతవర్షమున భగవంతుని యవతారస్వరూపముఁ తోఁదర్శించుభాగ్యము లభించుచుండును. ఇది భారతవర్షమహాత్మ్యము. భారతవర్షము కర్మభూమి. కర్మలచేతఁ ద్రివర్గములు లభించును భక్తిజ్ఞాన వైరాగ్యాదులతో బ్రహ్మలోకాదులు లభించును. ఇంద్రియసుఖాదులు శాశ్వతములుగావు. వస్త్వంతరములు. భక్తిజ్ఞాన వైరాగ్యాదులు కొంతవరకు దేహసంబంధముతోను మనస్సంబంధముతో నుండుటచేత నిమిత్తమాత్రకర్మలకుఁ గొంతవఱకు నవకాశముండును దేహాతీతముతో లోకాతీతముతో కర్మలుముగియును. ఇతరలోకాదులు కల్పాంతాయువుతో బహుదీర్ఘకాలము నేమియును జేసుకొనవీలులేని లోకాదులుగనున్నవి. భారతభూమియందు శతసంవత్సరాయువుక్షణికమే. కాబట్టి అల్పకాలమైన సమస్తపదవులను సాయుజ్యమునొందవచ్చును. అందుచేతనే భారతవర్షమునందూర్ధ్వలోకముల వారు జన్మించి ధన్యులు ముక్తులునగుచున్నారు. ఇట్టిభారత భూమియందు యజ్ఞయాగాదులుగాని, దానవ్రతాదులుగాని, ధర్మకార్యములుగాని. దేవతాదిప్రతిష్ఠలుగాని, ఇష్టాపూర్తములు మొదలైనవిగాని పితృయజ్ఞాదులగు శ్రాద్ధాదులుగాని, మంత్రజపానుష్ఠానములుగాని, ధ్యానయోగాదులుగాని తుదకు పరోపకారములుగాని యెద్దానినిఁజేయని మానవజన్మము మృగతుల్యము. జ్ఞానేంద్రియాదులు, కర్మేంద్రియాదులు, సర్వవిద్యలు, వేదశాస్త్రపురాణాదులు విజ్ఞానసర్వస్వమునిచ్చనను ఆలోచింపక ఈదేహమే శాశ్వతమని ఉత్తమకర్మలను చేయనిచో నీజన్మము నిరర్థకమై ముందేజన్మమురాగలదో యూహింపలేము- తుదకేయొకమార్గముతోనైనను ధన్యులుగావచ్చును. మనస్సననుసరించి గుణములు, గుణములననుసరించి కర్మలు, కర్మలననుసరించి దేహాదులు, దేహాదులననుసరించి లోకాదులు సుఖదుఃఖాదులు పరివర్తనములందుచుండును. మనస్సు జడమగునొకస్థాణువు (మొద్దు). ఈస్థాణువును పాతిబెట్టి పెంచగా మధ్యలోగౌణముగా చిగిర్చి పుష్పఫలాదులవంటి సువర్ణశబ్ద, స్పర్శరూప రస, గంధాదులు వాక్పాణిపాద పాయూపస్థలేర్పడును. వీటితో ఈస్థాణువు చిగిఱించి కొమ్మలు. పత్రములు, పూలు, కాయలుగలిగి అభివృద్ధిఁజెంది తుదకు నివన్నియును సంబంధములుతప్పి దూరములగును. ఎప్పటివలెనే స్థాణువునిలిచి తుదకు అగ్నికి ఆహుతి కాకమానదు. ఇట్టిది కంటకవృక్షమైనచో సర్వత్ర సర్వులకు కంటకముగ నేయుండును. అటులలేక సుగంధపరిమళముగల వృక్షముగా చిగిర్చినచో దీనిపత్రములు, పుష్పములు, ఫలములు దేవపూజార్హ

ములై నివేదించబడి యజ్ఞరూపకముతో భగవదర్పితమై యనంతఫలదాయకమగును. ఇట్టి యింద్రియాదులను బాహ్యములో నుపయోగించక అంతర్యాగ యాగజలముచే వాసుదేవస్వరూపమునకు నివేదించి దివ్యశబ్ద స్పర్శరూప రసగంధాదులుగ మార్పు జెందించి తుదకు వీటినన్నిటిని వదలి మనస్సనొకదానినేనిలిపి నిజస్వస్వరూప తేజోంశములో దహింపజేయుటే జ్ఞానయోగసిద్ధిమార్గము.

ఈజంబూద్వీపమునకు లవణసముద్రముచుట్టును ఆవరణముగ వలయాకారముతో లక్షయోజనముల విస్తారముగలిగియున్నది. పూర్వము సగరచక్రవర్తి కుమారులు అశ్వమును వెదుకుటకై భూమినిద్రవ్వి నిర్మించిన యుపద్వీపము లెనిమిది గలవని పురాణములందుగలదు. అవి (౧) స్వర్ణప్రస్థము, (౨) చంద్రశుక్లము, (౩) ఆవర్తనము, (౪) రమణకము, (౫) మందేహారుణము, (౬) పాంచజన్యము (౭) సింహళము, (౮) లంకాద్వీపముఅను నామములచేత వ్యవహరించఁబడుచున్నవి. ఈవర్తమానకాలములో నీనామము లన్నియును మార్పులుచెంది క్రొత్త నామములతో నుండుటచేతఁ బ్రత్యక్షములుగా నున్నవాటిని సహితము తెలియజాలకున్నాము. ఈలాగున అన్యాక్రాంతముతో నన్నిటికిని విరూపభిన్ననామములేర్పడెను. ఈలాగున దివ్యయుగాంతరములనాటి సృష్టికిని నిప్పటికి నెన్నిఅవాంతరపు మార్పులున్నవో తెలియదు. పర్యాలోచనచేయక మాటాడుట నిష్ప్రయోజనము. ఈవర్షమున ఆకాశగంగ మేరువుపైన బ్రహ్మసరస్సులోపడి నాలుగుశాఖలుగా నాలుగుదిశలు ప్రవహించును. ఈనదిశాఖ దక్షిణదిశయందు మేరువుపైనుండి జలపాతముగా ఇలావృతవర్షమునఁగల మేరుమందర పర్వతశిఖరమునఁబడి యామీద సీమాపర్వతముగాఁగల హేమకూట పర్వతశిఖరమునఁబడి, పిమ్మట సీమాపర్వతముగాఁగల హిమాలయ పర్వతశిఖరమునఁబడి భారతభూమియందు అలకనంద నామముతో ఆకాశగంగాశాఖ ప్రవహించి బదరీ, హరిద్వార ప్రయాగలదాటి కాశీక్షేత్రమున విశ్వేశ్వరునికిఁ బ్రదక్షిణముగాఁ బ్రవహించి కలకత్తాతీరమున తొమ్మిదిశాఖలుగా బంగాళాఖాతముజేరును. వీటిమధ్యగల భూభాగములను నవద్వీపములనికూడపిల్తురు. ఈనది భారతభూమిలో సర్వులను పునీతులుగఁ జేయుచున్నది. గంగామహిమ వర్ణనాతీతము.

—o—

భారతవర్షమున కొన్నిపర్వతములు, నదులు, సరోవరములు, వనములు.

(మత్స్యపురాణము.)

—♦ కైలాసపర్వతము. ♦—

హిమాలయపర్వత పృష్ఠభాగముననున్నది. దీనియందు కుబేరుఁడనేక గుహ్యకులతో (దేవయోనిజాతులై) నివసించియుండును. దీనియందనేక సరోవరములున్నవి. ఇచ్చటశివుండుండును. ఇదిశివునికి ముఖ్యపర్వతము,

—♦ సువేలపర్వతము. ♦—

మందాకినియను ఆకాశగంగ దీనియందుఁబడును. శ్రీరామాయణమందీ పర్వతము లంకలోనున్నటుల జెప్పబడియున్నది. ఈపర్వతనదీతీరమునఁ నందనవనమున్నది.

—♦ చంద్రప్రభయను పర్వతము. ♦—

సువేలపర్వతమున కెదురుగ నీపర్వతమున్నది. దీని సమీపములో అచ్ఛోదమను సరస్సున్నది. ఈసరస్సునుండి అచ్ఛోదమను పేరుతో నొకనది ప్రవహించుచున్నది. దీనితీరమునఁ జైత్రరథమను వనమున్నది. ఈచంద్రప్రభయను పర్వతమందు యక్షసేనాధిపతియగు మణిభద్రుఁడు వసించియుండును.

—♦ శబలపర్వతము. ♦—

ఈపర్వతమున కెదుట సూర్యప్రభ లేక స్వయంప్రభయను వనంబుగలదు. దీనియందు లోహితంబను కమలాకరంబున్నది. దీనియందు తాహిత్యంబనునది యుత్పన్నమై నదీరూపమున ప్రవహించుచుండును. ఈ నదీతీరమున దేవారణ్యంబను వనంబుగలదు. అందు మణిధరుండను యక్షుఁడు గుహ్యకపరివారముతో పరివేష్టితుఁడై వసించియుండును.

—♦ కకుద్మంతపర్వతము. ♦—

ఇది కైలాసపర్వతమునకుఁ బశ్చిమంబునఁగలదు. దీనియందు సరోవరములున్నవి. ఈసరోవరములనుండి యుద్భవించి ప్రవహించునదే సరయూనది యగుచున్నది. దీనితీరమున వైభ్రాజమను వనంబుగలదు. ఇందు, కుబేరానుచరుఁడగు ప్రహేతి సుతుఁడునగు బ్రహ్మధాముఁడు నివసించియున్నాఁడు.

—♦ అరుణ - ముంజవంతం - పర్వతములు. ♦—

ఈ రెండు పర్వతములు పై కకుద్మంత పర్వతమునకు వెనుకభాగమందుఁగలవు. ముంజపర్వతమునందు శైలోదంబను సరోవరమున్నది. దీనినుండి శైలోదమను నది ప్రవహించుచున్నది. ఈనది దక్షు, సీతయను నదులమధ్యఁ బ్రవహించి సముద్రమును చేరును. ఈనది శివునికి ముఖ్యస్థానము, దీనినే శిలానదియనికూడ చెప్పుదురు.

—♦ గౌరిపర్వతము లేక గౌరీశిఖరము. ♦—

కైలాస పర్వతమున కుత్తరదిశనున్నది. ఇందుఁగాంచన వాలుకమను పుష్కరిణియున్నది. దీనినుండి బిందుసరోవరమను నది ప్రవహించుచున్నది. ఇచ్చట భగీరథుండనేక సంవత్సరములు గంగను దెచ్చుటకై తపంబుజేసెను. ఈగంగానదియేడు శాఖలై ప్రవహించి సముద్రమును జేరెను: ఈగంగ శివుని తపోయోగమహిమచేఁ గట్టఁబడినందునఁ గుపితురాలై శివుని నిగ్రహించి పాతాళమునకేగుటకు సమకట్టిన దానిని శివుండు దెలిసికొని బ్రహ్మవాక్యముస్మరించి వదలినందున నాగంగ ప్రవాహముగ వెడలి అందులో నళిని, హ్లాదిని, ప్లావని, యను మూడుప్రవాహంబులు తూర్పు దిక్కునను, సీత, చక్షు, సింధు యను మూడు ప్రవాహంబులు పశ్చిమదిక్కునను, ఏడవది భగీరథునివెంబడించి దక్షిణదిక్కునఁ బ్రవహించినది. భగీరథుని వెంబడించుటచేత భాగీరథియను పేరు దక్షిణదిక్కునవచ్చిన శాఖబడసెను. మరల దీనియందనేకోపనదులు కలిసెను.

వస్వోకసారంబను నదీతీరమున సురభియను వనంబుగలదు. అరిసు కుబేరాను చరుఁడగు హిరణ్యశృంగుఁడను బ్రహ్మరాక్షసుఁడు విద్యాదృబృందములతోడ నివసించియుండును.

హేమకూటపర్వతమున సరస్వతియను సరోవరమునుండి సరస్వతియను నది జనించెను. దీనినుండిజనించినవి గాంధారి, కల యను రెండునదులుగలవు.

మానస సరోవరమనునది హిమవత్పర్వతమునందుత్తరదిశయందున్నది. దీనియందు. జ్యోత్స్న, అమృతకాంత యను నదులుపుట్టెను.

కురుదేశమున వైజయంబులను పండ్రెండు హ్రదంబులున్నవి. వీటినుండి, శాంతి, సంధ్యలను రెండునదులు ప్రవహించును.

—♦ సముద్రమున మునిగిన పర్వతములు. ♦—

ఋషభ, మైనాక, బాలక, చంద్రకాంత, ద్రోణ, సుమహాంత, చక్రి,

రుధికర, నారద, జీమూత, ద్రావణాదులు. ఇవి చతుర్దిశలయందు మునిగియున్నవి.

—♦ సంవర్తక పర్వతము. ♦—

ఇది వజ్రమైనాక పర్వతంబుల మధ్యనున్నది. ఇది అగ్నిపర్వతము. ఇది ఉదకపానమును జేయుచుండును.

—♦ చిత్రసానుపర్వతము - మానసపర్వతము. ♦—

శుద్ధోదక సముద్రమునఁ బూర్వదిశయందుఁగలదు. ఇది ౨౯౦౦౦ యోజనాయతము. దీనికుత్తరమున మానసంబను పర్వతము ౨౪,౦౦౦ యోజనపరిమితి గలిగియున్నది.

ఇంకను ననేకపర్వతములు సముద్రమున మునిగియున్నవి. కాలానుసారముగ నన్నియు బయలుదేరి దెలియుచుండగలవు. ప్రకృతిపరిణామ ప్రవృత్తితో సర్వదా యుండునేగాని యూరకయుండజాలదు.

—o—

కిం పు రు ష వ ర్ష ము.

శ్రీమద్భాగవతే - స్కంధ ౫ - అధ్యా. ౧౯ - పుట ౪౪౦.

శ్రీశుకః - చూ॥ కింపురుషే భగవంతమాది పురుషం లక్ష్మణాగ్రజం సీతాభిరామం రామం తచ్చరణ సన్నికర్షాభితతః పరమభాగవతోత్తమో హనుమాన్ సహ కింపురుషై రవిరతభక్తి రుపాస్తె- ఆర్ష్టిషేణేన సహగంధర్వైరనుగీయమానాం పరమకళ్యాణీం భర్తృభగవత్కథాం సంశృణోతి స్వయం చేదంగాయతి॥

ఓం నమోభగవతే- ఉత్తమశ్లోకాయ- నమ ఆర్యలక్షణ శీలవ్రతాయ- నమ ఉపశిక్షితాత్మన- నమఉపాసితలోకాయ- నమస్సాధువాద నికర్షణాయ- నమో బ్రహ్మణ్యదేవాయ- మహాపురుషాయ- మహారాజాయ నమఇతి। ౧ ॥

శ్లో। యత్తద్విశుద్ధానుభవైకమాత్రం స్వతేజసాధ్వస్త గుణవ్యవస్థం। ప్రత్యక్ప్రశాంతం సుధియోపలంభనం హ్యనామరూపం నిరహంప్రపద్యే॥ ౨ ॥ మర్త్యావతార స్త్విహమర్త్య శిక్షణం రక్షోవధాయైవ నకేవలంవిభోః॥ కుతోన్యథాస్యాద్రమతస్స్వఆత్మనః సీతాకృతాని వ్యసనా నీశ్వరస్య। 3 ॥ నవైస ఆత్మాత్మవతాం సుహృత్తమః సక్త స్త్రిలోక్యాం భగవాన్వాసుదేవః। నస్త్రీకృతం కశ్మల మశ్నువీ

తనలక్ష్మణంచాపి విహాతుమర్హతి॥ ౪ ॥ నజన్మనూనం మహతోన సౌభగం నవాపి బుద్ధిర్నాకృతిస్తోష హేతుః। తైర్యద్విసృష్టానపినోవనౌక సశ్చకార సఖ్యేబత లక్ష్మణాగ్రజః॥ ౫ ॥ సురోసురో వాథనరోథవానరః- సర్వాత్మనాయ స్సుకృతజ్ఞముత్తమమ్। భజేత రామం మనుజాకృతిం హరిం య ఉత్తరానన యత్కోసలాన్దివమ్॥ ౬ ॥

శ్రీకింపురుష వర్షాధీశుండు ఆంజనేయుఁడు. భగవంతుఁడగు శ్రీరామచంద్రమూర్తియు లక్ష్మణున కగ్రజుండును, సీతాభిరాముండునగు మహాపురుషుని పాదకమల సేవాసక్తుఁడును బరమభాగవతోత్తముండును నగు హనుమంతుండు కింపురుష వర్షస్థులగు ప్రజలతోఁగూడి యవిచ్ఛిన్నకర్మ భక్తిజ్ఞాన వైరాగ్యములతో సర్వదా నుపాసించుచుండును. ఈ ఉపాసనా మూలమంత్రమును పై మూలము నందుఁ జూచిగ్రహింపవచ్చును.

—o—

హరివర్షము,

శ్రీమహాభారతే - స్కంధ. ౫ - అధ్యా. ౧౮ - పుట. ౩౬.

హరివర్షేచాపిభగవాన్ నరహరిరూపేణాస్తే- తద్రూపగ్రహణ నిమిత్తముత్తరత్రాభిధాస్యే। ౭ । తద్దయితం రూపం మహాపురుషగుణ భాజనం మహాభాగవతో దైత్యదానవ కులతీర్థీకరణ శీలాచరితః। ప్రహ్లాదోzవ్యవధానాద నన్యభక్తియోగేన సహ తద్వర్ష పురుషైరుపాస్తే॥ ౮ ॥ ఇదంచోదాహరంతిః ఓంనమో భగవతే నరసింహాయ నమస్తే జస్తేజసే ఆవిరావిర్భావ వజ్రనఖ వజ్రదంష్ట్ర కర్మాశయాన్ రంధయ రంధయ నమ ఉగ్రస్వభావాయ మహాత్మన- తమోగ్రసగ్రస స్వాహా. అభయమభయమాత్మని భూయిష్ఠాఇతి॥ ౯ ॥ శ్లో॥ స్వస్త్యస్తువిశ్వస్య ఖలః ప్రసీదతాం ధ్యాయంతుభూతాని శివంమిథోధియా। మనశ్చభద్రం భజతాదధోక్షజే హ్యావేశ్యతాం నోమతి రప్యహైతుకీ॥ ౧౦ ॥ మాగారదారాత్మజ విత్తబంధుషు సంగోయదిస్యాద్భగవత్ప్రియేషునః। యఃప్రాణవృత్త్యా పరితుష్టఆత్మవాన్ సిధ్యత్యదూరాన్న తథేంద్రియప్రియః॥ ౧౧ ॥ యత్సంగలబ్ధం నిజవీర్యవైభవం తీర్థంముహుస్సంస్పృశతాం హిమానసం। హరత్యజోంతశ్శ్రుతిభిర్గతోంగజం కోవైనసేవేత ముకుంద విక్రమం॥ ౧౨ ॥ యస్యాస్తిభక్తిర్భగవత్యకించనా సర్వైర్గుణై స్తత్రసమా

సతేసురాః। హరావభక్తస్య కుతో మహద్గుణా మనోరథే నాసతి ధావతో బహిః॥౧౩
హరిర్హిసాక్షాద్భగవాన్ శరీరిణా మాత్మాఝషాణా మివతోయమీప్సితం। హిత్వా
మహాంస్తం యదిసజ్జతే గృహేతదా మహత్త్వం వయసా దంపతీనాం॥ ౧౪ ॥ తస్మా
ద్రజోరాగ విషాదమన్యుమాన స్పృహాభయదైన్యాదిమూలం। హిత్వాగృహం సం
సృతిచక్రవాళం నృసింహపాదం భజతాకుతోభయం॥ ౧౫ ॥

ఈవర్షాధిపతి ప్రహ్లాదుడు. ఇదిదైత్యదానవులకు నిలయభూమి. వీరలందరు దైత్యకులాధీశుండగు ప్రహ్లాదునితోఁగూడి సుస్నాతులై సదాచార సంపదతో శ్రీలక్ష్మీనృసింహావతారమూర్తిని, కర్మభక్తిజ్ఞాన యోగాదులతోఁ బరమభక్తితో నారాధింతురు. ప్రహ్లాదానుచర దైత్యదానవులందరు ప్రహ్లాదునియందు పరమభక్తిభావముతో మెలగుచుందురు. కేవలపరమాత్మరూపముతో నీనృసింహమూర్తిని సర్వదా ధ్యానించి ధన్యులగుచున్నారు. దీని మూలమంత్రమును ఉపాసకులు పైమూలమునందుజూచి గ్రహించవచ్చును.

—♦—

కేతుమాలవర్షము,

శ్రీమద్భాగవతే - స్కంధ. ౫ - అధ్యాయం ౧౮ - పుట. ౪౩౭

గద్యః - కేతుమాలే భగవాన్ కామదేవస్వరూపేణ లక్ష్మ్యాః ప్రియచికీర్షయా ప్రజాపతేర్దుహితౄణాం పుత్రాణాంచ తద్వర్షపతీనాం పురుషాయుషా హోరాత్ర పరిసంఖ్యాతానాం యాసాంగర్భా మహాపురుష మహాస్త్రతేజ సోద్వేజిత మనసాం విధ్వస్తాః వ్యసవస్సంవత్సరాంతేనిపతంతి॥ ౧౬ ॥ అతీవసులలిత గతివిలాస లసిత రుచిరహాస లేశావలోకలీలయా కించిదుత్తంభిత సుందర భ్రూమండల సుభగ వదనారవింద శ్రియారమాం రమయన్నింద్రియాణి రమయతే॥ ౧౭ ॥ తద్భగవతో మాయామయం రూపం పరమసమాధియోగేన రమాదేవీ సంవత్సరస్య రాత్రిషుప్రజాపతే ర్దుహితృభి రుపేతా హస్సుచ సంవత్సరాదిభిస్తద్భర్తృభిరుపాస్తే॥౧౮ ఇదంచోదాహరంతి.- ఓం హ్రాం - హ్రీం - హ్రూం - ఓంనమో భగవతే- హృషీకేశాయ- సర్వగుణవిశేష విలక్షితాత్మనే ఆకూతీనాం- చిత్తీనాం- చేతసాంచ- విశేషాణాంచాధిపతయే షోడశకళాయ- ఛందోమయాయ- అన్నమయాయ- అమృత

మయాయ- సర్వమయాయ- సహసే- ఓజసె- బలాయ- కాంతాయ- కామాయ నమస్తె- ఉభయత్రభూయాదితి॥ ౧౯ ॥ శ్లో॥ స్త్రియోవ్రతైస్త్వాం స్వహృషీకమీశ్వరం హ్యారాధ్యలోకేపతి మాశాసతేన్యమ్। తాసాం నతేవై పరిపాంత్యపత్యం ప్రియం ధనాయూంషి యతోస్వతంత్రాః॥ ౨౦ ॥ సవైపతిస్స్యాద కుతోభయస్స్వయం సమంతతః పాతిభయాతు రంజనమ్। సఏకఏవేత రథామిథో భయానైవాత్మలాభాదధిమన్యతే పరమ్॥ ౨౧ ॥ యాతస్యతే పాదసరోరుహార్హణం నకామయేత్సాఖిల కామలంపటా। తదేపరాశీప్సిత మీప్సితోర్చితో యద్భగ్నయాచ్ఞా భగవన్ప్రతప్యతే॥ ౨౨ ॥ మత్ప్రాప్తయజ్ఞేశ సురాదయః ప్రభో తప్యంత ఉగ్రం తప ఐంద్రియాదయః। ఋతే భవత్పాద పరాయణాన్న మాంవిందంత్యహం త్వద్ధృదయా యతోజిత॥ ౨౩ ॥ సత్వం మమాప్యచ్యుత శీర్ష్ణివందితం కరాంబుజం యత్త్వదధాయి సాత్వతామ్। బిభర్షిమాం లక్ష్మవరేణ్య మాయయా క ఈశ్వరస్యేహితమూహితుం విభుః॥ ౨౪ ॥

ఈ కేతుమాలవర్షంబునఁ బ్రజాపతికి రాత్ర్యభిమాన దేవతలనెడి పుత్రికలును, అహరభిమానదేవ్రులనెడి పుత్రులుంగలరు. రాత్రిందివాధిష్ఠాతలగు వారలే శతవత్సర రూపమగు నాయుర్దాయమును గణించుచుందురు. వారలే కేతుమాలవర్షమున కధిపతులు. మహాపురుషుఁడైన నారాయణునిఁ జక్రకాంతులు వీరిగర్భస్థజీవులను సంవత్సరాంతంబున నిర్జీవభావంబుగ బ్రసవింపఁజేయును. అందుచేత శ్రీలక్ష్మికిని రాత్ర్యభిమాన దేవతలకును, అహరభిమాన దేవతలకును బ్రియంబుజేయదలంచి శ్రీభగవంతుఁడు ప్రద్యుమ్నరూపంబున వర్తించుచుండును. ఈవర్షప్రజలు తనుకు సంతానములు కలిగి దీర్ఘాయువులుగానుండుటకై రమాదేవిని అభిమాన దేవతలను ప్రద్యుమ్నమూర్తిని సర్వవిధములతోఁ గర్మభక్తిజ్ఞాన వైరాగ్యములతోఁ బ్రీతి కలుగులాగున ఉపాసించి సర్వసుఖ సంపదలను బొందుదురు. ఈ ఉపాసనామూల మంత్రమును పైమూలమందుజూచిగ్రహింపవచ్చును.

ఈవర్షమున స్వర్గగంగ మేరుపర్వతము పైనగల బ్రహ్మసరస్సునందు జేరి నాలుగుశాఖలుగా నలుదిశలందు జలపాతముగాఁ గ్రిందఁబడును. ఇదియే మేరు పర్వత పశ్చిమదిశనుండి క్రిందికి ఇలావృతవర్షమునందుఁగల సుపార్శ్వపర్వత శిఖరమునఁబడి మఱల సీమాపర్వతముగాగల మాల్యవంత పర్వతము శిఖరమునఁబడి యీ కేతుమాలవర్షమునఁ జాక్షుష నామముతోఁ బ్రాచీనసరస్వతిగా బ్రవహించి

పశ్చిమదిశయందుఁగల లవణసముద్రముఁ జేరుచుండును. ఈనదీప్రవాహము నీ వర్షప్రజలందరినిఁ బునీతులుగఁ జేసి ధన్యతఁగావించును. గంగామహిమ వర్ణనాతీతము.

—♦—

రమ్యకవర్షము.

శ్రీమద్భాగవతే - స్కంధే ౫ - అధ్యా. ౧౮ - పుట. ౪౩౮+౪౩౯.

చూ॥ రమ్యకేపి- భగవతః ప్రియతమం మాత్స్యమవతార రూపం తద్వర్ష పురుషస్యమనోః ప్రాక్ప్రదర్శితం ఇదానీమపి మహతా భక్తియోగే నారాధయతి.

ఇదంచోదాహరతి- ఓంనమోభగవతే ముఖ్యతమాయ నమస్సత్త్వాయ ప్రాణాయౌజసే సహసే బలాయ మహామత్స్యాయ నమఇతి॥ ౨౫॥

శ్లో॥ అంతర్బహిశ్చాఖిల లోకపాలకై రదృష్టరూపో విచరస్యురుస్వనః। స ఈశ్వరస్త్వం యఇదం వశే యన్నామ్నా యథా దారుమయీం నరః స్త్రియమ్॥ ౨౬ యం లోకపాలాః కిలమత్సర జ్వరాహిత్వాయ తంతోపి పృథక్సమేత్యచ। పాతుం నశేకుర్ద్వి పదశ్చతుష్పదస్సరీసృపం స్థాస్నుయదత్రదృశ్యతే॥ ౨౭॥ భవాన్ యుగాంతార్ణవ ఊర్మిమాలిని క్షోణీ మిమామోషధి వీరుధాంనిధిమ్। మయాసహోరుక్రమ తేజ ఓజసా తస్మైజగత్ప్రాణ గుణాత్మనేనమః॥ ౨౮॥

రమ్యకవర్షమునకు మనువధిపతి. అతఁడు యుగాంతమందుఁజూచిన భగవత్స్వరూప మత్స్యమూర్తిని అభివిచ్ఛిన్న కర్మభక్తి జ్ఞానవైరాగ్యాదులతో సర్వదా స్తుతించుచు పరమభక్తితో నారాధించుచుండును. ఈ ఉపాసనా మూలమంత్రమును పైమూలమునందుఁ జూచి గ్రహింపవచ్చును.

—♦—

హిరణ్మయవర్షము.

శ్రీమన్మహాభాగవతే - స్కంధే. ౫ - అధ్యా. ౧౮ - పుట ౪౩౯

చూ॥ హిరణ్మయేతు భగవాన్నివసతి కూర్మతనుం బిభ్రాణస్తస్య తత్ప్రియతమాం తనుమర్యమాసహ తద్వర్షపురుషైః పితృగణాధిపతి రుపధావతి- మంత్రమిదం

చానుజపతి॥ ఓం నమోభగవతే- అకూపారాయ- సర్వసత్త్వగుణవిశేషణాయ నోపలక్షితస్థానాయ నమోవర్ష్మణే నమోభూమ్నే నమోవస్థానాయ నమస్తేఇతి॥ శ్లో॥ యద్రూపమేతన్నిజమాయయార్పితం చార్థస్వరూపం బహురూపరూపితమ్॥ సంఖ్యానయస్యాస్త్యయథో పలంభ నాత్తస్మైనమస్తే వ్యపదేశరూపిణే॥ 30 ॥ జరాయుజం స్వేదజమండజోద్భిజం చరాచరం దేవర్షిభూతమైంద్రియమ్॥ ద్యౌః ఖం క్షితి శ్శైల సరిత్సముద్రా ద్వీపగ్రహర్క్షే త్యభిధేయఏకః॥ 31 ॥ యస్మిన్నసంఖ్యేయ విశేషనామరూపాకృతౌ కవిభిః కల్పితేయమ్। సంఖ్యాయయాతత్త్వదృశాపనీయతే తస్మైనమస్సాంఖ్య నిదర్శనాయ॥ 32 ॥

హిరణ్మయవర్షమున శ్రీభగవంతుండు కూర్మరూపమునొంది వర్తించు చుండును. పితృగణంబుల కధిపతియగు నర్యముఁడు భగవంతునికిఁ బ్రియతమ మగు నాకూర్మరూపమున నావర్షమునందుండు జనులతోఁగూడి స్తోత్రములచేతను మంత్రములచేతను మానసిక కర్మభక్తి జ్ఞానవైరాగ్యాదులతో నుపాసించును. ఈ యుపాసనా మూలమంత్రమును పైమూలమునందుఁ జూచిగ్రహించవచ్చును.

—•—

కు రు వ ర్ష ము.

శ్రీమద్భాగవతం స్కంధం 5 అధ్యాయం 18 పుట 43

చూ॥ ఉత్తరేషు కురుషు భగవాన్యజ్ఞ పురుషః కృతవరాహ రూపఆస్తే తంతుదేవీ హ్యేషాభూస్సహ కురుభిరస్ఖలిత భక్తియోగే నోపధావతి ఇమాంచ పరమాం వారాహీముపనిషద మావర్తయతి॥

ఓం నమోభగవతే మంత్రతత్త్వలింగాయ యజ్ఞక్రతవే మహాధ్వరావయవాయ మహీధరాయ మహాపురుషాయనమః కర్మశుక్లాయ త్రియుగాయా గుణాయ నమస్తే ఇతి॥ 33। శ్లో॥ యస్యస్వరూపం కవయోవిపశ్చితో గుణేషు దారుష్వివ జాతవేదసం- మథ్నంతి మథ్నామనసాదిదృక్షవో గూఢం క్రియార్థైర్నమ ఈరితాత్మనే॥ 34 ॥ ద్రవ్యక్రియాహేత్వయనేశ కర్తృభిర్మాయాగుణైర్వస్తు నిరీక్షితాత్మనే। అన్వీక్షయాంగాతిశయాత్మబుద్ధిభిర్నిరస్తమాయాకృతయే నమోనమః॥ 35॥ కరోతి విశ్వస్థితి సంయమోదయం యస్యేప్సితం నేప్సిత మీక్షితుర్గుణైః। మాయా

యథారూపో భ్రమతే తదాశ్రియం గ్రహ్ణోనమస్తే గుణకర్మసాక్షిణే॥ ३८ ॥
ప్రమథ్య దైత్యం ప్రతివారణం మృధే యోమాం రసాయా జగదాది సూకరః।
కృత్వాగ్రదంష్ట్రే నిరగాదుదన్వతః క్రీడన్నివేభః ప్రణతోస్మితం విభుమ్॥ ३९ ॥
ఇతి శ్రీమద్భాగవతే పంచమస్కంధే అష్టాదశోధ్యాయః

కురువర్షమునందు భగవంతుఁడు వరాహరూపమున వసించుచుండును. భూదేవి ఇచ్చటి ప్రజతో అవిచ్ఛిన్నభక్తియోగమున నారాధించుచు ఉపనిషద్వాక్యమును జపించుచుండును. కేవల యజ్ఞరూప భగవదవతార వరాహమూర్తిఁగఁ కర్మభక్తి జ్ఞానవైరాగ్యాదులతో నారాధించి ధన్యులగుచున్నారు. ఈ ఉపాస నామాల మంత్రము ను పైమూలమందు గ్రహించవచ్చును

ఈవర్షమున స్వర్గగంగ మేరుపర్వతముపైగల బ్రహ్మసరస్సునుండి ఉత్తరదిశ శాఖగా భద్ర యనుపేరుతో మేరూపరినుండి జలపాతముగ నిలావృత వర్షమునఁ గల కుముదపర్వత శిఖరమునఁబడి, మఱల నీలాపర్వతమగు నీలపర్వతశిఖరమునఁ బడి, మరల శృంగపర్వత శిఖరమునఁబడి కురువర్షమునందుఁ బ్రవహించి ఉత్తర లవణసముద్రముఁ జేరుచున్నది. ఈ గంగానదిమహిమ వర్ణనాతీతము. ఈనదియందు స్నానాదులొనర్చినవారు పరిశుద్ధులై ధన్యులగుదురు.

—♦—

ప్లక్షద్వీపము.

శ్రీమద్భాగవతే - పంచమస్కంధే - వింశోధ్యాయః - పుట. ४४३

శ్రీశుకః - చూ॥ అతః పరం ప్లక్షాదీనాం ప్రమాణలక్షణ సంస్థానతో వర్ష విభాగోయన్నోద్దేశ ముపవర్ణ్యతే। జంబూద్వీపో యావత్ప్రమాణ విస్తారస్తావతా క్షారోదధినా పరివేష్టితో యథా మేరు ర్జంబ్వాఖ్యేన లవణో దధిరపి తతోపిద్విగుణ విశాలేన ప్లక్షాఖ్యే నపరిక్షిప్తః। యథాపరిఘా బాహ్యోపవనేన॥ ౧ ॥ ప్లక్షో జంబూప్రమాణో ద్వీపాఖ్యాతికరోహిరణ్మయ ఉత్థితో యత్రాగ్ని రుపాస్తే సప్త జిహ్వః తస్యాధిపతిః ప్రియవ్రతాత్మజ- ఇధ్మజిహ్వ- స్స్వంద్వీపం సప్తవర్షాణి విభజ్య సప్తేభ్యో వర్షనామేభ్య ఆత్మజేభ్య ఆకలయ్య స్వయమాత్మయోగే నోపరరామ॥ ౨॥ శివం యశస్యం సుభద్రం శాంతం క్షేమ మభయ మమృతమితి వర్షాణి- తేషుగిర యో- పద్యశ్చసప్తైవాభిజ్ఞాతాః- మణికూటో- వజ్రకూట ఇంద్రసేనో జ్యోతిష్మాన్

(౧) సప్తద్వీప సముద్రముల చిత్రపట సంఖ్యల వివరము.

— పెద్దసంఖ్యలు —

(౧) మేరోపరి పీఠము, (౨) సూర్యరథ ఈషాదండము యిరుసు, (మేరువునకు సంబంధము) (౩) సూర్యుడు, (౪) సూర్యరథ సారథి అనూరుడు, (౫) సూర్యరథచక్ర త్రినాభి, (౬) సూర్యరథ ఈషాదండమునకును ధ్రువునికిగల సంబంధ రెండవదండము (యిరుసు) (౭) సీతాయను పేరుగల గంగాధార, ఇది మేరుపీఠ మధ్యలోగల బ్రహ్మపురమునుండి వెడలి తూర్పుదిశనుండి గ్రిందికి జలపాతముగా గంధమాదన పర్వతశిఖరమునఁబడి జంబూద్వీపములో దూర్పుదిశనగల భద్రాశ్వవర్షములోఁ బ్రవహించి దూర్పుగా లవణసముద్రములో గలియును. (౮) అలకనంద మేరుపీఠ మధ్యలోఁగల బ్రహ్మపురమునుండి దక్షిణదిశలోఁ గ్రిందికి బడు గంగాజలపాతము. ఇది హిమాచలశిఖరమునఁబడి మనభారతభూమిలో బ్రవహించు గంగానది, (౯) భద్రయను గంగా జలపాతము. ఇది మేరుపీఠమధ్యలోఁగల బ్రహ్మపురమునుండి ఉత్తరదిశలో వెలువడి జంబూద్వీపము నుత్తర దిశలోగల శృంగవచ్ఛిఖరంబునఁ బడి కురువర్షములోఁ బ్రవహించు గంగా ప్రవాహము (౧౦) చాక్షుష యను గంగాధార. ఇది మేరుపీఠ మధ్యలోగల బ్రహ్మపురమునఁ బశ్చిమ దిశనుండి గ్రిందికిబడు గంగా జలపాతము. ఇది జంబూద్వీప బశ్చిమములో గల కేతుమాల వర్షంబున బ్రవహించు గంగా ప్రవాహము. (౧౧) మానసోత్తర పర్వత ముత్తరదిశనగల సుందరమగు విభావరియను గుబేరపురము. (౧౨) రాహు కేతువుల మండలము. (౧౩) సిద్ధచారణ మండలము. (౧౪) యక్షరక్ష రాక్షసాదుల మండలము. (౧౫) మేఘమండలము. (౧౬) సూర్యరథముయొక్క. (౧౭) సూర్య రథాశ్వముల కాడిమాను. (౧౮) సూర్యరథాశ్వ సప్తకము. ఛందోశ్వములు (అశ్వమున సప్తగుణములు గలది) అశ్వముల వివరము ముందు చిన్నసంఖ్యలలోఁ జూడుము. (౧౯) మానసోత్తరపర్వతమున దూర్పుదిశనగల దేవధానియగు నింద్రపురము (౨౦) లోకాలోక పర్వతము. (౨౧) స్వర్ణభూమి (అగ్నిమార్గము). (౨౨) శుద్ధోదక సముద్రము (౨౩) పుష్కర ద్వీపార్ధభాగము (౨౪) మానసోత్తర పర్వతము, ఇది పుష్కరద్వీపమధ్యలో నున్నది. దీనిపైననే సూర్యరథ చక్రము దిరుగుచున్నది. (౨౫) పుష్కరద్వీపార్ధ భాగము. (౨౬) క్షీరసముద్రము. (౨౭) శాల్మలీద్వీపము. (౨౮) దధిసముద్రము. (౨౯) శాకద్వీపము. (౩౦) సర్పిసముద్రము. (౩౧) క్రౌంచద్వీపము. (౩౨) సురాసముద్రము (౩౩) కశద్వీపము, (౩౪) ఇక్షుసముద్రము. (౩౫) ప్లక్షద్వీపము. (౩౬) లవణసముద్రము. (౩౭)

జంబూద్వీపము (దీని ప్రత్యేకించిన చిత్రపటమును జూడుము) (౩౮) మేరుపర్వతము. దీనినిగురించి విశేషమును జూడుము. (౩౯) మేరుపర్వత మూలము. ఇది జంబూ ద్వీపమధ్యలోగల ఇలావృతవర్షమధ్యలో నున్నది. (౩౯) మేరుపర్వతమూల వలయము. (౪౦) మానసోత్తర పర్వతమున దక్షిణదిశలోగల సంయమినీపురము. (౪౧) మానసోత్తర పర్వతమున పశ్చిమదిశలోగల వారుణియను వరుణపురము. (౪౨) సప్తపాతాళాదులు. (౪౩) మహాజలము (౪౪) నరకములు. (౪౫) మహాభీకరకాలాగ్ని. (౪౬) జలము. (౪౭) కాలాగ్ని. (౪౮) సంరక్షణస్వరూప ఆదిశేషుడు. (౪౯) ఆదికూర్మము. (౫౦) ఆదియజ్ఞ వరాహము. (౫౧) ఆధారశక్తి. (౫౨) సప్తావరణములు.

ప్లక్షద్వీపాది పుష్కరద్వీపాంతములోగల పర్వతసంఖ్యల నదుల సంఖ్యలాదిగా విషయాదులను నాయా ద్వీపాదుల విషయ విమర్శనలో జూడవచ్చును.

—♦ చిన్నసంఖ్యల వివరము ♦—

మేపటిలోగల చిన్న తెనుగు సంఖ్యల వివరము. (౧) ఇంద్రపురము సప్తద్వీప సముద్రముల చిత్రపటసంఖ్యల వివరము. (౨) అగ్నిపురము. (౩) యమపురము. (౪) నైరృతిపురము. (౫) వరుణపురము. (౬) వాయుపురము. (౭) కుబేరపురము. (౮) ఈశానపురము.

—♦ ఆంగ్ల సంఖ్యల వివరము ♦—

(1) ఇంద్రపర్వతము (ప్రాగాదిగ) (2) జ్యోతిష్కశృంగ పర్వతము. (3) నీలపర్వతము. (4) నైరృతి పర్వతము. (5) చిత్రశిఖర పర్వతము. (6) స్ఫటికశృంగ పర్వతము. (7) మరుత్పర్వతము (8) చంద్రోజస్క పర్వతము. (9) ఈశాన పర్వతము. (10) సౌమనస్య పర్వతము. (11) రజతశృంగ పర్వతము. (12) సుమేరుమధ్యశృంగ పర్వతము. (13) వైడూర్య పర్వతము.

—♦ సూర్యరథాశ్వముల సంఖ్యల వివరము ♦—

"ఏకో అశ్వో వహతి సప్తనామా" అని ఉపనిషత్ప్రమాణము. అశ్వమన సప్తవిధ గుణములు గలదని యర్థము. గుణములే రంగులు. జలభూతముతో తేజస్సు చేరుటచేత రంగులుగా మారును. ఇవియే అశ్వములుగను (స్థూలరూపము) ఆకాశ

వాయువుతో వేద ఛందస్సులుగను తేజోభూతముతో అనూరుడుగను, యేకచక్రమే పృథివిగను, చక్రముయొక్క త్రినాభులే త్రికాలములుగను సప్తాశ్వములే సప్తగుణ రూపసముద్ర-ద్వీపములుగను తెలియవలెను.

సూర్యరథాశ్వముల సంఖ్యల వివరము. (౧) గాయత్రీ ఛందోరూపాశ్వము. (౨) బృహతీ ఛందోరూపాశ్వము. (3) ఉష్ణిక్ ఛందోరూపాశ్వము. (౪) జగతీ ఛందోరూపాశ్వము (౫) త్రిష్టుప్ ఛందోరూపాశ్వము. (౬) అనుష్టుప్ ఛందోరూపాశ్వము (౭) పఙ్క్తి ఛందోరూపాశ్వము ఇవి సప్తగుణరంగులతోనున్నవి.

స్థూలరూప పృథివికి (బ్రహ్మాండము) జలమే కారము. క్షేత్రరూప బ్రహ్మాండములో సప్తద్వీప సముద్రములకు మూలకారణము శుద్ధోదకము. "ఆపోవా ఇదగ్ం సర్వం" సప్తద్వీప సముద్రముల చిత్రపట సంఖ్యల వివరము అను ఉపనిషత్ప్రమాణానుసారముగ శుద్ధోదక సముద్రముతో సప్తవిధ గుణధాతు రూపాంతరములుగ సప్తవిధ సముద్రములును వీటిననుసరించి యీసముద్రములతో ఘనీభవించినవే సప్తవిధగుణధాతు రూపాంతర ద్వీపములు. ఇవి ఒకదానికంటె మరొకటి నూర్ధ్వములో గుణాధిక్య వర్ణములతో సర్వవిధముల ప్రకాశించి సుఖానుభవములుగా నున్నవి. వీటినే క్షీరాదిగ లవణ సముద్రాంతములుగను, పుష్కర ద్వీపాంగ జంబూద్వీపాంతములుగనుఁ బురాణములందు స్థూలబోధగ చెప్పిరి. పురాణములు స్థూలములు గాన స్థూలరూపబోధగ చెప్పబడెను. ఆదినుండి క్రమముగ క్రమముగఁ నధోముఖముతో నన్నియును స్థూలతామసగుణ రూపాంతరముల వరకు వచ్చుట సృష్టి సహజము. ఈస్థూల రూపాక్షేత్రాదుల ననుసరించి గలిగినవే జీవదేహాసులు. ఇందులో నూర్ధ్వములోనున్న శుద్ధోదకామృతరూప రససుధా సింధులే శుద్ధోదక సముద్రము క్రమముగాఁ నధోరూపాంతరములతో సప్తధాతు గుణరంగులతో సప్తవిధ ద్రవావరణములతోను సప్తవిధధాతు రూపపదార్థములతో సప్తద్వీపాదులుగ నున్నవి. ఇవి సాత్వికాది తామసాంతముతో నానావిధ గుణ రూప రుచులుగ మధురాది లవణాంతములుగ మార్పుజెందినవి సుధాసింధువుతోనే సర్వాధారమై స్థూలదేహమునకు సృష్టిస్థితిలయాదులకుఁ గారణ శుద్ధోదక సముద్రముగా నున్నది. జలములో తేజస్సు చేయుటచే సప్తగుణరూప వన్నెలుగ రూపాంతర పదార్థ వస్తు ద్రవ్యములుగ అశ్వములై ప్రకాశించినవి. వీటినే ఛందస్సులుగ చెప్పదగును. మిగత విషయాదు లాయాద్వీప విషయాములందు చూడవచ్చును.

— దివ్య మేరువ (సుమేరువ) విషయము. —

మేరువ విషయము సామాన్యముగ నర్థముగాని నిగూఢ రహస్యముగ నున్నది. ఇది తెలియకను విచారము లేకను సామాన్య భావములు పైకి స్ఫురించు పురాణములఁ జదివినవారలు వేదవిజ్ఞానము లేకను నుపాసనాది యోగవిజ్ఞానము లేకను బలువిధములుగఁ దాము కేవల పృథివీభూత స్థూలరూపగుణ ప్రకృతిబద్ధులై నందునను కేవల స్థూలరూప జడవస్తు దర్శనముగనే భావించినచో నదెట్లగుపడు నవకాశ మేలాగునగునో యోచింపరైరి. ఇది యీశ్వరాంశ చైతన్య తేజోవీర్యమే గాని జడపదార్థముగాదు. భూతముగాదు, తమోగుణముతో దర్శనముగాదు. జీవు డే విధముగ నాత్మనుండి మాయతో నావరణగుణ భూతాదులతో విరాడాదిగ నింత వరకు రాగలిగెనో యటులనే జడభూత క్షేత్రాదులందీ మేరువు చైతన్యవంత భూత రూపమై యాకాశాదిగఁ బంచభూతములందు నానా గుణవికారరూపాదులతో జడచేతనాచేతన చిజ్జడభూతములకు ముఖ్యాధార జీవచైతన్యమై సృష్టి స్థితిలయాదులను గలుగఁజేసి ప్రకాశింపఁజేయుచున్నది ఇది సమష్టి మహాపంచభూత విశ్వములో మేరువుగను, చైతన్య జీవదేహాదులలో వీణాదండముగను, ప్రణవాది శబ్ద మాతృకా స్వరూప పరాపశ్యంతి మధ్యమ వైఖరిలో సర్వవాఙ్మయ అక్షరస్వరూప మూలబీజ చైతన్య సువర్ణస్వరూప ప్రణవ బీజముగను, మూర్త్యాదులలో మూల బ్రహ్మగను, నానావిధగుణస్వరూపములతో సర్వమూలాధార చైతన్య వీర్యవంతమై యున్నది. ఇదే సర్వజీవ దేహాదులలో సర్వజీవోత్పత్తికై బిందురూప చైతన్య వీర్య రస స్వరూపముతోఁ బంచభూతములతో పంచేంద్రియ స్వరూపేంద్రియముగ సర్వ జీవోత్పత్తికిఁ గారణరూపాంశమై యున్నది. ఈ మేర్వాంశమే లేనిచో జగత్తే లేదు. సర్వదా ప్రళయమే యుండును. దీనితో నన్నియు నాకర్షింపఁబడి సృష్టిస్థితిల యాదులు గల్గి విరాడ్విశ్వమని యనిపించుకొనుచున్నది ఇది సూత్రప్రాణాది చైతన్య స్వరూపము. కనుక ప్రతిదానియందు నేది మూలాధారసూత్రమో యదియే మేరువు అందుచేతఁ బురాణములందుఁ బంచభూతాత్మిక స్వరూపగుణరూపాదులతో నాయా భూతప్రధాన పురాణములందు నానా భూతగుణములుగ వర్ణించిరి. పర్వతమన మహదాకార స్వరూపమని యర్థమేగాని సామాన్య తమోరూపగుణ జడస్థాణు వంతమాత్రముకాదు. అటులేనిచో మేరువును జుట్టి సర్వము దిరుగుచున్నదని పురాణములందున్న ప్రమాణమున కేమియర్థము? ఈ యాత్మచైతన్య వీర్యతేజస్సునకు సర్వతత్త్వములు గుణములు కర్మభక్తి జ్ఞానవైరాగ్యములు యోగాదులు సర్వ

క్రియలు మేరువును మధ్యలోఁ జేసుకొని నిరంతరము భ్రమణగలిగి తిరుగుచున్నవి. దీనినే శింశుమారములోను, దధూర్ధ్వ కాదులలోను, బృథివ్యాద్యాకాశాంత భూత లోకాదులును, లోకస్థులును కర్మల సంయోగముతో భ్రమణలో బద్ధులై యీ దివ్య సుమేరువును బ్రదక్షిణముగాఁ దమధన్యతకొరకై యధ్యాత్మికముతోఁ దిరుగుచున్నారనే దలంచుటే ధన్యజీవుల మార్గము. ఈ మేరువే మధ్యలో లేనిచో సర్వమునకు భ్రమణయే లేదు; కాలకర్మల సంయోగమే లేదు. ఏమియును లేదనే భావము. కేవల సంపూర్ణమే. ఈ మేరువునకే క్షేత్రజ్ఞుఁడనియు పురుషుఁడనియుఁ బేరు. ఇట్టి దివ్య సుమేరువును జూపించమనినఁ గేవల తమోగుణ జడప్రకృతిభూత క్షేత్రములందెట్లు చూపించనగునో యోచింపవలెను. ఎవరికి వారే యోచింపవలెను. పురాణములన్ననేమి? ఎందుకుఁ బురాణములు చెప్పఁబడెను. అల్పబుద్ధులకును విజ్ఞానసముపార్జనము సేయఁ బ్రారంభించిన వారికిఁ బురాణములు స్థూలముగ బోధింప వ్రాసిరి. మేరువు యన సామాన్య శబ్దవాచ్యముగాదు. "దివ్య శబ్దవాచ్యముతో దాని నుచ్చరింపవలెను. ప్రాకృత కాలములో నీదివ్య శబ్దము సర్వత్ర సామాన్యముగ నుచ్చరించుటచేత నిది సామాన్యవాచ్యముగ నీ లోకమున వ్యవహరింపబడుచున్నది. కేవల ఈశ్వర చైతన్యమునకుమాత్రమే యుపయోగించవలెను. కాన 'దివ్య' మేరువనియు సుమేరువనియు నుచ్చరించినచో నది శోభించును. మేరువుతోనే భ్రమణ. భ్రమణ యున్నంతకాలము మేరువ యుండితీరును. భ్రమణతోనే పంచభూతము లుండును. భ్రమణతోనే కాలకర్మలు నుండును. ఉండినచో నన్నియు నుండవలెను. లేనిచో నన్నియును బోవలెను.

పురాణములందు దివ్యమేరువును పైభాగమున విశాలముగనుఁ, గ్రింది భాగము దక్కువగను వర్ణించిరి. అనగా సమష్టిరూపముతో సర్వదేవర్షులాదిగాఁగల వారలకును దివ్యజ్ఞానమునకునుఁ బ్రకాశమునకును, శిరస్సుగా ననంతరూపముతోఁ బూర్ణముగను గ్రమముగఁ గ్రిందికి వచ్చుటలో వ్యష్టిరూప వీర్యబిందువుగ జీవోత్పత్తికిఁ గారణముగఁ దమోలోకమునందుఁ గొంచెము నున్నదని తెలియవలెను. ఇది వీర్య బిందువగుటచేత క్షేత్రము నాకర్షించి యున్నది. ఇటులనే యీ బ్రహ్మాండములో నుపరిలో దివ్య మేరువు విశాలాధేయమై దేవతలకు ఋషులకు నిలయమై జ్ఞానతేజోఽర్ధ్వరేతస్సై మహర్లోకాదిగ సర్వాంతముతో స్వరూప కారణముఁ బూర్ణమగుచున్నది. వ్యష్టిలో బిందువుగను (జీవుడుగను) సమష్టిలో స్వరూపముగను (ఆత్మ). అందుచేత దివ్యమేరువు గ్రిందిభాగమణువుగను నుపరిలో విశాలము

గను నున్నదని భావము. దివ్యమేరువు ప్రమాణములో సంఖ్యావాచకముగ లక్ష పరిమితినిఁ జెప్పిరి. ఇందులోఁ బదునారుసంఖ్యల ప్రమాణము జంబూద్వీపమధ్యలోఁ గల ఇలావృతవర్షమధ్యలోఁ గలదు. అదియే దీనిపాతు ఇళ యన స్త్రీకిని భూమికిని యర్థము. ఈరెండు శ్రీవిష్ణువు భార్యలఁ బేర్లు. అనగా క్షేత్రరూపమగుఁ బృథివీ మధ్యయోనిలో నున్నందుచేత నిది. బిందురూప షోడశకళాత్మకముగ నుండును. జీవుల జన్మభూమియగు క్షేత్రము మేరురూప వీర్యమునకు, బిందు పాతునకు) స్థానమై షోడశసంఖ్య కళాత్మకముగనున్నదని భావము. ఉపరిలో విశాల మెను బదినాల్గువేలని చెప్పిరి సమష్టి పూర్ణములో నెనుబదినాలుగులక్షల జీవరాసులకు స్థానమని తెలిపిరి. జీవరాసులకు భూమిక్షేత్రము, యోని మధ్యస్థానము. యీ భావమున కనుగుణ్యముగ జంబూద్వీప మధ్యనిళావృతవర్ష మధ్యలో మేరువు పాతు గూడనున్నది. అందుచేత దివ్యసుమేరువు చైతన్య వీర్యస్వరూపముగఁ గూడనున్నదని భావము. ఇట్టి దివ్యసుమేరువును జూడదలఁచిన స్వవీర్యమునే చూడఁదలఁచిన వారలగుదురు. ఇది స్థూలరూపముతోఁ గర్మేంద్రియాదులకు నిలయమగు క్షేత్రములకు వీర్యము వంటిది. దీని యుపరిపీఠమే జీవదేహములో హృదయ స్థానము. హృదయము సర్వదేవతలకును, నుపాసనలకును, యోగాదులకును, విశాల తేజో పీఠ కేంద్రము, సర్వమునకు నాశ్రయస్థానము. దివ్యసుమేరువు స్వరూపముతో నాత్మగను, సృష్టిచేతనభూతాదులలో తేజోవీర్యముగను, అచేతన స్థూలభూతాదులలో మేరువుగను దెలిసి యుపాసించినచో ధన్యులగుదురు. ఇట్టి దివ్యసుమేరువును గేవల పృథివీరూప స్థాణువుగా సగుణారాధకులకును, ప్రారంభులకును స్థూలబోధగాఁ జెప్పఁబడినది. దీనినే పరమావధిగా భావించక క్రమముగా నేవిధముగ నున్నదో వేదవిజ్ఞానముతో నుపాసించి ధన్యులుగావలెను. పురాణములకంటె వేదములు పరమావధి ప్రమాణసత్యములు పురాణములతో సామాన్య బోధ యగునేకాని పరమావధిగాదు. జపమాలిక (తావళము) మధ్యలో మూలముగనున్న దానిని దివ్యసుమేరువు సంజ్ఞగాగూడ జెప్పిరి. సర్వ మాతృకావర్ణములలో క్షం మేరువుగను, వేదమంత్రములలోఁ బ్రణవమే మేరువుగను జెప్పిరి. మూర్తులలో సదాశివపిండే మేరువు. స్వరూపముతో నాత్మయే మేరువు. ఈలాగున సర్వవిధముల స్వరూప మూలముగను, ఆత్మచైతన్య తేజోవీర్యముగను దెలియుడమే యుపాసనా యోగ విధానము. మేరూల్లంఘనముఁ జేయరాదని ప్రమాణవచనమున్నది. మేరూల్లంఘనమే యాత్మోల్లంఘనమగును. మేరువునకు మూలాధారకమలమగు పృథివీభూత

క్షేత్రమందు మనదేహములోఁ బ్రజాపతియగు బ్రహ్మయు గణపతియు నుందురు. వీరిపై నాపోభూత రసస్వరూప మేరుసంబంధ కమలమందు శ్రీవిష్ణువు గలడు. అతనిపై జగదాత్మ తేజస్స్వరూపాదిత్యుఁడును నతనిపై వాయుస్వరూప రుద్రుఁడును, నతనిపై నాకాశస్వరూప సదాశివుండును నాధారాధేయ స్వరూపులై యున్నారు. సుషుమ్నకుగూడ స్థానము మేరువు. ఈమేరువునకుఁ బ్రతిస్వరూపమే జీవదేహములలో వీణాదండము. దీని నాశ్రయించి సుషుమ్నయు, షడాధారకమలములు, దీనియం దధిదేవతలు, నుపరి సహస్రారము సర్వాధార పీఠముగను, సుధాసింధువును గలవు. ఇట్టి యనంతరస్వరూప దివ్యసుమేరువును (బంగారు కొండను) వివేక విజ్ఞానముతోఁ దెలియక ప్రత్యక్ష బాహ్యగోచరమునకుఁ జూపుమన్నచో శ్రీరామచంద్రుఁడు తన బాల్యములో స్వర్లోకమున బ్రకాశించుచున్న చంద్రుని తన నేత్రసమీపములో ప్రత్యక్షముగ జూపుమని చెప్పిన మూర్ఖదశవలెనగును. ఈ మేరువు ఆకాశభూతముతో సర్వావకాశ స్వరూపముగను, వాయు భూతముతో ధ్రువరూపముతో వాయు సూత్రముగను, తేజోభూతముతో ఆదిత్యునితోఁ తేజోసూత్రముగను, (బంగారుకొండ) జలభూతముతో జంద్రరూపముతోఁ జలసూత్రముగను పృథివీభూతముతో పృథివినాకర్షించి భూధరపర్వతాకార సూత్రముతో సృష్టిస్థితిలయాది గుణములతో సర్వాధారమహదాకారభూత సువర్ణకాంతితో దివ్యమేరువుగ బంగారుకొండగ నున్నదని వర్ణించిరని భావము. దివ్యమేరువు దివ్యదేవతలకును, మహర్షులకు నూర్ధ్వరేతస్కులకును, సుమేరువు సువర్ణాక్షరములకూ సువర్ణమూల మేరు వత్సరప్రణవబీజముగను తేజస్సుతో సువీర్యముగను, వేదముతో జ్ఞానస్వరూపముగను నాడీసూత్రములలో సుషుమ్నగను, సర్వస్వరూప పూర్ణములో నాత్మగను దెలిసినవారలకుఁ జూడ సాధ్యమగును గాని మూఢాసురులెంతమాత్రము సమీపించజాలరు, జూడజాలరు. వారికి తమస్సే మేరువు. మేరువన పురుషసూక్తమే, పురుష స్వరూపమే, దీనికి భూతాద్యావరణములన్నియు క్షేత్రస్వరూపయోనులు. అందుచేత నన్నియు మేరువునాకర్షించి బద్ధములై యున్నవి. క్షేత్రజ్ఞుడే మేరువు దీని నాశ్రయించినదే కుండలినీశక్తి. దీనిమూలములో నున్నదే అధఃకుండలిని. దీని కూర్ధ్వములో నున్నదే నూర్ధ్వకుండలిని. ఈమేరువు శ్రీవిద్యలో భూప్రస్తారముగను, మేరు ప్రస్తారముగ నుపాసకులకు నారాధనరూపముగ నున్నది. అధోముఖముతో సృష్టికిని, నూర్ధ్వముఖముతో మోక్షములకుఁ గారణముగ నున్నది. ఇంకను ననేక విషయాదులు గలవు.

ధూమ్రవర్ణో హిరణ్యగ్రీవో మేఘమాల ఇతిసప్తసేతు శైలాః ౩॥ అరుణా నృమణా అంగిరసీ సావిత్రీ సుప్రభాతా ఋతంభరా సత్యంభరేతి మహానద్యః- యాసాంజలోపస్పర్శన విధూత రజస్తమసో హంసపతంగ గోర్ధ్వాయన సత్యాంగ సంజ్ఞాశ్చత్వారోవర్ణా స్సహస్రాయుషో విబుధోపమ సందర్శన ప్రజననాః స్వర్గద్వారం త్రయ్యావిద్యయా భగవంతం త్రయీ మయం సూర్యమాత్మానం యజంతే॥ ౪ ॥ ప్రత్నస్య విష్ణోరూపం యత్సత్యస్య ఋతస్య బ్రహ్మణ అమృతస్య మృత్యోశ్చ సూర్యమాత్మాన మీమహీతి॥ ౫ ॥ ప్లక్షాదిషు పంచసు పురుషాణామాయు రింద్రియ మోజస్సహోబలం బుద్ధిర్విక్రమ ఇతిచ సర్వేషా మౌత్పత్తికీ సిద్ధిరవిశేషేణ వర్తతే ప్లక్షస్తు- సమానే నేక్షురసో దేనావృతో యథా॥

ఈద్వీపము జంబూద్వీపమునకు పైన చుట్టుచుట్టి వలయాకారముగనున్నది. దీని వైశాల్యము ౨౦౦౦౦౦ (లక్షల) యోజనవిస్తీర్ణము. దీనికుపరిలో ఇక్షురస సముద్రము చుట్టుచుట్టియున్నది. ఈయిక్షుసముద్ర వైశాల్యము ౨,౦౦,౦౦౦ (లక్షల) యోజన విస్తీర్ణమే. ఈ ద్వీపమునందు గొప్పదియగు ప్లక్షవృక్షముండుటచేత దీనికా పేరు గలిగెను. ఈవృక్షము బహుప్రకాశ వంతముగను నున్నతముగను నుండును. దీనిమూలము సప్తజ్వాలలతో అగ్నిహోత్ర ప్రకాశముతో నుండును. దీనిని బ్రియవ్రతునికుమారుఁడు ఇధ్మజిహ్వుఁడు బహుకాలముపాలించి తన ఏడుగురు కుమారులకుఁ బంచిపెట్టెను. ఈభాగములకుఁ దనకుమారుల నామములనే యుంచెను. పిమ్మట తాను భగవదుపాసనా యోగముతో ముక్తుఁడయ్యెను. (౧) శివము, (౨) యశస్యము, (౩) సుభద్రము, (౪) శాంతము, (౫) క్షేమము, (౬) అభయము (౭) అమృతమని ఏడు నాభాగములపేర్లు. ఈ పేరులుగలవారలే రాజులు.

ఇందలినదులేడు. (౧) అరుణ, (౨) నృమణి, (౩) అంగీరస, (౪) సావిత్రి, (౫) సుప్రభాత, (౬) ఋతంభర, (౭) సత్యంభర. ఈనదులయందు స్నానమాచరించువారలకు రజస్తమోగుణములు తొలగి సత్వగుణాభివృద్ధిచే పుణ్యమూర్తులగుదురు.

సీమాపర్వతములేడు. (౧) మణికూటము, (౨) వజ్రకూటము, (౩) ఇంద్రసేనము, (౪) జ్యోతిష్మంతము, (౫) ధూమ్రవర్ణము. (౬) హిరణ్యగ్రీవము, (౭) మేఘమాల. ఈపర్వతములే యందలి భాగముల కెల్లలు.

ఇచ్చట చాతుర్వర్ణ్యమువారలుందురు. (౧) హంసలు, (౨) పతంగులు,

(3) ఊర్ధ్వాయనులు, (౪) సత్యాంగులు. వీరల సంతానరూపాదులు దేవతలను మించియుండును.

వీరి ఉపాసన:- వేదోక్త కర్మమయుఁడును, వేదమయుఁడును, ఆదిత్య స్వరూప శరీరుఁడునగు, భగవంతుని సర్వదా ధ్యానాదియోగములతో బూజాదులతోను, జగత్కారణుఁడనియు, నిర్వికారుఁడనియు, నిరతిశయఫలదాతయనియు, బంధమోక్షహేతుఁడనియు, జగన్నాథుఁడనియు, సూర్యుడనియు నొప్పుచున్న ఆదిత్యుని సర్వదా ఉపాసించుచున్నారు.

వీరల యాయువు వెయ్యిసంవత్సరములు. వీరలు మనోబలముగలవారు. ఇంద్రియపటుత్వమును, దేహబలమును, బుద్ధిబలమును, సర్వులకును సహజములుగా నుండును. ఈద్వీపములో ఉద్యానములును, అగడ్తలును, కొలనులును, అన్నివైపులందుండును.

షట్చక్రోపాసకులకు నీద్వీపము స్వాధిష్ఠానచక్రము: స్థానము స్వాయంభువ లింగము: నిత్యక్లిన్నాశక్తి నిత్యానామము; ఈబీజము: ఇంస్వరము: శుక్లపక్ష ద్వితీయ తృతీయ చంద్రకళాయుగ్మము బహుళపక్షము త్రయోదశి చతుర్దశీయుగ్మము, పక్షద్వయ సామరస్యముచే చంద్రకళాత్మకముగ నుపాసింతురు.

కుశద్వీపము.

శ్రీమద్భాగవతే పంచమస్కంధే ౨౦ అధ్యాయం పుట ౪౪౪.

ఏవం సురోదాద్బహిస్తద్ద్విగుణః సమానే నావృతో ఘృతోదేన యథాపూర్వం కుశద్వీపం- యస్మిన్ కుశస్తంభో దేవకృత స్తద్ద్వీపాఖ్యాకరో జ్వలన ఇవాపరః స్వశష్ప పుష్పరోచిషాదిశో దశ విరాజయతి॥ ౧౧ ॥ తద్ద్వీపపతిః ప్రైయవ్రతో రాజాహిరణ్యరేతానామ స్వంద్వీపం సప్తభ్యస్స్వ సుతేభ్యో యథాభాగం విభజ్య స్వయంతు తపఆతిష్ఠత్॥ ౧౨ ॥ వసు, దాన, దృఢరుచి, నాభిగుప్త, సత్యవ్రత, విప్ర, వామదేవ, నామభ్యః పుత్రేభ్యః। తేషాం వర్షేషు సీమాగిరయో నద్యశ్చాభిజ్ఞాతా స్సప్తసప్తైవ॥ ౧౩ ॥ బభ్రుశ్చతుశ్శృంగః కపిలశ్చిత్రకూటో దేవానీక. ఊర్ధ్వరోమా ద్రవిణ ఇతి॥ ౧౪ ॥ రసకుల్యా, మధుకుల్యా, శ్రుతవిందా, మిత్రవిందా, దేవగర్భా ఘృతచ్యుతా, మంత్రమాలేతి, యాసాంపయోభిః కుశద్వీపా

కసః, కుశలకోవిదాః అయుక్తకులక సంజ్ఞాః భగవంతం జాతవేదస్వరూపిణం కర్మకౌశలేన యజంతే॥ ౧౫ ॥

శ్లో॥ పరస్య బ్రహ్మణ స్సాక్షాజ్జాతవేదో సిహవ్యవాట్। దేవానాం పురుషాంగానాం యజ్ఞేన పురుషం యజేతి॥ ౧౬ ॥ తథాబహిః క్రౌంచ ద్వీపోద్విగుణః సమానేన దధిమండోదేనపరిత ఉపక్లప్తో వృతోయథా కుశద్వీపో ఘృతోదేన॥

ఈద్వీపము వెలుపల సురాసముద్రముచే ఆవరింపబడియున్నది. ఈ ద్వీపము క్రింది భాగములోకూడ సురాసముద్రమా వరణముగనున్నది ఈద్వీప వైశాల్యమెనిమిదిలక్షల యోజనములు. దీనికి సమానముగనే ఉపరిలోనున్న ఘృతసముద్రవైశాల్యము యెనిమిదిలక్షల యోజనములు. దీనియందు కుశస్తంభ మొకటి యగ్నివలె బహుప్రకాశముతో బ్రహ్మచే నిర్మితమై యున్నందుచేత దీనికి కుశద్వీపమని సార్థకనామము కలదు. ఈకుశస్తంభముయొక్క వెలుతురు అరుణకిరణముల కాంతివలె దశదిశలయందు వ్యాపించియుండును. ఈద్వీపమునకుఁ బ్రియవ్రతుని కుమారుఁడు హిరణ్యరేత సుండధిపతి. ఇతడు కొంతకాలము పరిపాలించి ఈద్వీపము నేడు విధములుగా విభజించి, తన యేడ్వురుకుమారులను రాజ్యాభిషిక్తులుగఁచేసి తాను దపంబునకేగి ముక్తినిఁబొందెను. ఈద్వీపాధిపతులనామములచేతనే నీయేడువర్షముల నామములు బ్రకాశించి వ్యవహరింపబడుచున్నవి. దీనియందు వర్షవిభాగములుగ యేడు సీమాపర్వతములున్నవి. అవి (౧) బభ్రు, (౨) చతుశ్శృంగ, (3) కపిల, (౪) చిత్రకూట, (౫) దేవానీక, ౬) ఊర్ధ్వరోమ, (౭) ద్రవిణ.

వర్షాధిపతులు: (౧) వసువు, (౨) దానుఁడు (3) దృఢరుచి, (౪) నాభిగుప్తుఁడు, (౫) సత్యవ్రతుఁడు, (౬) విప్రనాముఁడు, (౭) దేవనాముఁడు వీరలచేఁ బరిపాలితములైయున్నవి.

ఈ ద్వీపమందుఁగల మహానదులు: (౧) రసకుల్య. (౨) మధుకుల్య, (3) శ్రుతవింద, (౪) మిత్రవింద, (౫) దేవగర్భ, (౬) ఘృతచ్యుత, (౭) మంత్రమాల యను నామములుగలవి అందలి ప్రజలు మహాపవిత్ర నదీజలంబుల స్పర్శచే నిర్ధూతకల్మషులైరి. ఈద్వీపమందు, (౧) కుశలులు, (౨) కోవిదులు, (3 అభియుక్తులు, (౪) కులకులని చాతుర్వర్ణ్యంబుల వారలుగలరు. వీరగ్ని స్వరూపుండగు భగవంతు నారాధించి స్తుతింతురు. "పరమేశ్వరా జాతవేద స్వరూపుడవై యజ్ఞరూపుండవై ఇంద్రాది దేవతలకు హవిర్భాగంబులను గొనిపోయి తృప్తిపరుచు

చుంచువు. శ్రీ భగవదంశ స్వరూపులగు ఇంద్రాది దేవతలంకు అంతరాత్మయగు పర మాత్మరూపుడుగ యాగాదులలో యజ్ఞరూపుడవై తృప్తిజె ది బ్రీతిని గలిగించి అనుగ్రహింపు'మని సర్వదా అగ్నిరూపుని ధ్యానించి పూజించుచుండుదురు.

శ్రీ విద్యతో షట్చక్రోపాసకులు కుశద్వీపస్థానయునాభిగను, మణిపూర చక్రముగను, నిత్యానామకచంద్రిక శుక్లపక్షమందు చతుర్థీపంచమీ యుగ్మాధి పత్యముగల భేరుండావహ్నివాసినీ శక్తిగను కృష్ణమందు ప్రతిపదాది చంద్రకలా గణన తారుమారగునుగావున తత్స్థానములో శివదూతీ మహావజ్రేశ్వరీ శక్తియుగ్మ ముగను తత్త్వన్యాయా విసర్గబిందుబీజములగు హ్రీంకారస్వరోర్ధ్వ యుగళముగను ధ్యానించి ఆరాధించుచుందురు.

—o—

క్రౌంచద్వీపము.

శ్రీమద్భాగవతే - పంచమస్కంధే - వింశోధ్యాయః - పుట. ౪౪౪.

తథాబహిః క్రౌంచద్వీపో ద్విగుణః సమానేన దధిమండోదేన పరిత ఉపక్లు ప్తో వృతోయథా కుశద్వీపో ఘృతోదేన యస్మిన్ క్రౌంచోనామ పర్వత రాజో ద్వీపనామ నిర్వర్తక ఆస్తే॥ ౧౮ ॥ యోసౌ గుహప్రహరణో న్మథిత నితంబ కుంజోపి దధి మండోదేనా సిచ్యమానో భగవతావరుణే నాభిగుప్తో విభయో బభూవ॥ ౧౯ తస్మిన్నపి ప్రైయవ్రతో ఘృతపృష్ఠోనామాధిపతిః స్వేస్వేద్వీపే వర్షాణి సప్తధావిభ జ్యతేషు పుత్రనామసు సప్తరిక్థాదాన్ వర్షపాన్ నివేశ్యస్వయం భగవాన్ భగవతః పరమకల్యాణ యశస ఆత్మభూతస్య హరేశ్చరణారవింద ముపజగామ॥ ౧౯ ॥ ఆమో దో మధుపృహో మేఘపృష్ఠస్సుధామా ఋషిజ్యో లోహితార్ణో వనస్పతిరితిఘృత పృష్ఠసుతాః తేషాం వర్షగిరయస్సప్త నద్యశ్చాభి ఖ్యాతాః॥ ౨౦ ॥ శుక్లో వర్ధమానో భోజన ఉపబర్హిణ ఆనందో నందన స్సర్వతోభద్ర ఇతి అభయా అమృ తౌఘా ఆర్యకా తీర్థవతీ తృప్తిరూపా పవిత్రవతీ శుక్లేతి యాసామంభః పవిత్రం సకల ముపయుంజానాః - గురు ఋషభ ద్రవిణక దేవక సంజ్ఞావర్షపురుషా ఆపోమయం దేవమయమపాం పూర్ణేనాంజలినా యజంతి॥ ౨౧ ॥

శ్లో॥ ఆపః పురుష వీర్యాః స్థ పునంతీర్భూర్భువస్సువః। తానః పునంత్వమీ వఘ్నీస్స్పృశతామాత్మ నాభువఇతి॥ ౨౨ ॥ చూ॥ ఏవం పరస్తాద్దధి మండోదా

త్పరిత ఉపవేశిత శ్శాకద్వీపో ద్వాత్రింశల్లక్ష యోజనాయామః సమానేన చ క్షీరోదేన పరివేష్టితో యస్మిన్ శాకో నామ మహీరుహః॥

ఈద్వీపమున కుపరితో దధిసముద్రము చుట్టుచుట్టి ఆవరించియున్నది. ఈద్వీపము క్రిందిభాగములో ఘృతసముద్రము ఆవరించియున్నది. ఈద్వీపవైశాల్యము బహునాలుఁలక్షలయోజనములు. దీనికుపరిలోగల దధిసముద్ర వైశాల్యము బదునాలుఁలక్షల యోజనములు. ఈద్వీపమందు క్రౌంచపర్వతమున్నందుచేత నాపేరుతో ఖ్యాతిజెందెను. పూర్వము కుమారస్వామికిని పరశురామునకును గల బలమును పరీక్షచేయుసమయములో కుమారస్వామి బాణములచే భిన్నమై దధిసముద్రమునందు మునుఁగగా మరల వరుణదేవునిచే రక్షితమై పూర్వస్థానముజేరి నిలిచెను. ఈ క్రౌంచపర్వతముయొక్క ప్రక్కలెగిరిపోవఁగా మూలమునిలిచి ధధిసముద్ర పుటలతో ఆవరింపఁబడియున్నది. ఈద్వీపమును బ్రియవ్రతుని కుమారుండు ఘృతపృష్ఠుండనురాజు పరిపాలించెను. పిమ్మట నతఁడాద్వీపమును నేడుభాగములుగా విభజించి తనఏడ్వురుకుమారుల కొప్పగించి, స్వయంప్రకాశుండును, నిరతిశయ మంగళరూపుఁడునగు పరమాత్మయందు మనస్సునిలిపి తత్సాన్నిధ్యమును జెందెను. అతని కుమారులు, (౧) ఆమోదుఁడు, (౨) మధువహుఁడు, (౩) మేఘపృష్ఠుఁడు, (౪) సుదాముఁడు, (౫) ఋషీజ్యుఁడు, (౬) లోహితార్ణుఁడు, (౭) వనస్పతి యనువారలు. వీరినామంబులచేతనే వీరిభాగంబులు వ్యవహృతములు. ఈ యేడువర్షవిభాగములకుఁగ సీమాపర్వతములేడున్నవి. అవి (౧) శుక్లము, (౨) వర్ధమానము, (౩) భోజనము, (౪) ఉపబర్హణము, (౫) ఆనందము, (౬) నందనము, (౭) సర్వతోభద్రము. ఈ ద్వీపమునందు సుప్రసిద్ధములగు నదులు, (౧) భయ, (౨) అమృతౌఘ, (౩) ఆర్యక, (౪) తీర్థవతి, (౫) తృప్తిరూప, (౬) పవిత్రవతి, (౭) శుక్ల యను నామంబులతో యేడున్నవి. ఈనదీజలంబులు మహాపవిత్రవంతములు. ఇందు నాలుగువర్షములగు ప్రజలు, (౧) గురువులు, (౨) ఋషభులు, (౩) ద్రవిణకులు, (౪) దేవకులని ప్రసిద్ధిజెందిరి. వీరలానదుల విమలజలంబుల నుపయోగించుకొనుచు, జలభూతస్వరూపుఁడగు పరమపురుషుని నుదకాంజలులతో నారాధించుచు స్తుతించుచుందురు. భగవంతుని దశావతారములు మొదలుగాగల లీలామానుషావతార పురుషులందరూ ధ్రువాకాశగంగా జలరూపముగు ఈనక్షత్ర వీధీమార్గముగానే భూమియందవతరింతురని వేదప్రమాణముకూడ నున్నది. - ఈ ఉదక

ములు అందువలన శ్రీమన్నారాయణాంశముతో పరమాత్మస్వరూపములుగనున్నవి. త్రివర్గములగు భూలోక, భువర్లోక, సువర్లోకములును గంగాప్రవాహముచే మహా పవిత్రము చేయఁబడుచున్నవి.

శ్రీవిద్యతో షట్చక్రోపాసకులు, ద్వీపస్థానము హృదయము, అనాహత చక్రము, శివదూతీ నిత్యనామకచంద్రకళాశక్తి, సంబీజరి, ఋుస్వరము, శుక్లసప్తమి చంద్రకళతిథి, బహుళపక్షమున నవమిగా ధ్యానించి అరాధింతురు.

—o—

శా క ద్వీ ప ము.

శ్రీమద్భాగవతే - స్కంధ ౫ - వింశోధ్యా. - పుట ౪౪౯.

చూ॥ ఏవం పరస్తాద్దధిమండోదాత్పరిత ఉపవేశిత శ్శాకద్వీపో ద్వాత్రింశల్లక్ష యోజనాయామః సమానేన చ క్షీరోదేన పరివేష్టితో యస్మిన్ శాకో నామ మహీరుహః స్వక్షేత్రవ్యపదేశః యస్యహ్యమహాసురభిగంధస్తం ద్వీపమనువాసయతి॥ ౨౩॥ తస్యాపి ప్రైయవ్రత ఏవాధిపతి ర్నామ్నా మేధాతిథిః సోపివిభజ్య సప్తవర్షాణి పుత్రనామాని తేషు స్వాత్మజాన్ పురోజవ మనోజవ వేపమాన ధూమ్రానీక చిత్రరథ బహురూప విశ్వధార సంజ్ఞాన్నిధాప్యాధిపతీన్ స్వయంభగవత్యనంత ఆవేశిత మతిస్తపోవనం ప్రవివేశ- తేషాంవర్ష మర్యాదాగిరయో నద్యశ్చసప్త సప్తైవాసన్॥ ౨౪॥ ఈశాన ఉరుశృంగో బలభద్రశ్శతకేసర స్సహస్రస్రోతా దేవపాలో మహాసనఇతి॥ ౨౫॥ అనఘాయుర్దా ఉభయస్పృష్టి రపరాజితా పంచపదీ సహస్రశ్రుతిః నిజధృతిరితి॥ ౨౬॥ తద్వర్షే పురుషా ఋతవ్రత సత్యవ్రత దానవ్రత సువ్రత నామానోభగవంతం వాయ్వాత్మకం ప్రాణాయామ విధూత రజస్తమసః పరమసమాధినా యజంతే॥ ౨౭॥ శ్లో॥ అంతః ప్రవిశ్యభూతాని యోబిభర్త్యాత్మకేతుభిః। అంతర్యామీశ్వర స్సాక్షాత్పాతునో యద్వశే ఇదమ్॥ ౨౮॥ చూ॥ ఏవమేవ క్షీరోదాత్పరతః పుష్కరద్వీపస్తతో ద్విగుణాయామ స్సమంతత ఉపకల్పితస్సమానేన స్వాదూదక సముద్రేణ బహిరావృతః॥

ఈద్వీపమున కుపరిలో క్షీరసముద్రము ఆవరించియున్నది. ద్వీపవైశాల్యము ముప్పదిరెండులక్షలు. క్షీరసముద్రవైశాల్యము ముప్పదిరెండుఃక్షలు. ఈద్వీపము

క్రింద ఆవరించిన దధిసముద్రవైశాల్యము బదునాఱులక్షల యోజనములు. ప్రియవ్రతునికుమారుఁడగు మేధాతిథి పరిపాలించి తనకుమారుల నామములతో వ్యవహృతములగువర్షముల నేడింటిని విభజించి కుమారులకిచ్చి తాను భగవంతుఁడగు వాసుదేవస్వరూపునియందు మనస్సునిలిపి తపోవనంబు ప్రవేశించెను. ఈద్వీపమున గొప్పదియగు శాకవృక్షమున్నందుచేత సీనామముగలిగెను. దీనిపుష్పముల పరిమళములచే నీద్వీపమెల్లను బరిమళింపఁజేయును. మేధాతిథికుమారులు తమతమ భాగములను జక్కగ ధర్మయుక్తముగ బరిపాలిరిచుచున్నారు. (౧) పురోజవుఁడు (౨) మనోజవుఁడు, (3) వేపమానుఁడు, (४) ధూమ్రానీకుఁడు, (౫) చిత్రరథుఁడు, (౬) బహురూపుఁడు, (౭) విశ్వవాసుఁడు నను నామములుగలవారు. ఈ నామములే నీయేడువర్షములపేర్లు. ఈవర్షములకు సరిహద్దులుగ మర్యాదాగిరులేడుగలవు. అవి (౧) ఈశానము, (౨) ఉరుశృంగము, (3) బలభద్రము, (४) శతకేసరము, (౫) సహస్రస్రోతము, (౬) దేవపాలము, (౭) మహానసము నను నామములుగలి. ఈయేడు వర్షంబులందేడు నదులున్నవి. అవి (౧) అనఘ (౨) ఆయుర్ద, (3) ఉభయస్పృష్టి, (४) అపరాజిత, (౫) పంచనద (౬) సహస్రశ్రుతి, (౭) నిజధృతియని పిలువఁబడుచున్నవి. ఈవర్షంబునందలిప్రజలు (౧) ఋతవ్రతులు, (౨) సత్యవ్రతులు, (3) దానవ్రతులు, (४) సువ్రతులు ననువర్ణములు గలవారై ప్రాణాయామాదులచే రజస్తమోగుణములను దొలగించుకొని నిశ్చల సమాధి నవలంబించి వాయుశరీరకుఁడగు నోపరమాత్మా! ఎవడుముఖ్యప్రాణరూపముగా సమస్త జీవులలోను ప్రవేశించి సర్వజీవరాసుల ప్రాణముల నుద్ధరించుచున్నాఁడో ఎవని ఆధీనమై యీజగమంతయు వర్తించుచున్నదో అట్టిసర్వాంతర్వర్తియగు పరమాత్మకుఁడగు నీవు రక్షింపుమని సర్వదా ధ్యానించి స్తుతించుచుందురు. శ్రీవిద్యతోషడాధార కమలోపాసనగా భాగస్థానము విశుద్ధచక్రముఃకంఠము. కుల సుందరీ నిత్యచంద్రికళాశక్తి. హంబీజము, ఔంస్వరము, శుక్లపక్షనవమి బహుళ పక్షముతో సప్తమి చంద్రికళ శుక్లకృష్ణపక్షభేద మించుకైనమూలేక పక్షద్వయ మధ్యమందు త్వరితా నిత్యాకలా గర్భితమై త్రిణాభిచక్రరూపముగా చతురస్రాకృతితోకూడ విరాజిల్లుచున్నది.

శా ల్మ లీ ద్వీ ప ము.

శ్రీమద్భాగవతే - స్కంధే ౫ - వింశోధ్యాయః - పుట. ౪౫౪

ప్లక్షస్స్వసమానేనేక్షురసోదేనావృతో యథాతథా। సద్వీపోపి శాల్మలో ద్విగుణవిశాల స్సమానేన సురోదేనావృతః। పరితః యత్ర హి వై శాల్మలిః ప్లక్షాయామా యస్యాం వాధః కిల నిలయన మాహుర్భగవత శ్ఛందస్తు తస్య పతత్త్రిరాజస్య సాద్వీపస్య హూతయ ఉపలక్ష్యంతే॥ ౬ ॥ తద్ద్వీపాధిపతిః ప్రియవ్రతాత్మజో యజ్ఞబాహుస్స్వసుతేభ్య స్సప్తభ్యస్తన్నామాని సప్తవర్షాణివ్యభజత్ - సురోచనం సౌమనస్యం రమణకం దేవబర్హం పారిబర్హ మాప్యాయన మభిజ్ఞాతమితి॥ ౭ ॥ తేషు వర్షాద్రియో నద్యశ్చ సప్తైవాభిజ్ఞాతాః - స్వరస శ్శతశృంగో వామదేవః కుముదో ముకుందః - పుష్పవర్ష శ్శతశ్రుతి రితి అనుమతి స్సినీవాలీ సరస్వతీ కుహూరజనీ నందా రాకేతి॥ ౮ ॥ తద్వర్షపురుషాః శ్రుతధర విద్యాధర వసుంధరే ధ్మధర సంజ్ఞాః భగవంతం వేదమయం సోమమాత్మానం వేదేన యజంతే॥ ౯ ॥

శ్లో॥ స్వగోభిః పితృదేవేభ్యో వ్యభజ౯ శుక్లకృష్ణయోః। అంధః ప్రజానాం సర్వాసాం రాజానస్సోమ అస్త్వితి॥ ౧౦ ॥ చూ॥ ఏవం సురోదాద్బహిస్తద్ద్విగుణః సమానే నావృతో ఘృతోదేన యథాపూర్వః కుశద్వీపః॥

ఈశాల్మలీద్వీపమునకుపరి ప్రతిసర్గచే సురాసముద్రముచేఁజుట్టు ఆవృతంబై యున్నది. దీనిక్రింది భాగమున నిక్షురస సముద్రమావృతముగ నున్నది. ఈద్వీప విస్తారము నాలుగులక్షల యోజనములు. దీనికుపరిలో ఆవరించియున్న సురాసముద్రవిస్తారము. ద్వీపవిస్తీర్ణసమానము. ఈ ద్వీపమున శాల్మలీవృక్షము ప్లక్షవృక్షమంత యౌన్నత్యము గలిగియున్నది. ఈశాల్మలీవృక్షనామమే యీద్వీపమునకుఁ గలిగి ప్రఖ్యాతిఁ జెందెను. గాయత్రీస్వరూపాత్మక ఛందస్సులే యవయవములుగాఁ గలవాఁడును పక్షులకధిపతియునగు గరుత్మంతుని కావృక్షము నిలయమైయున్నది. ప్రియవ్రతుని కుమారుఁడగు, యజ్ఞబాహుఁడు బహుకాలము పరిపాలించి తనయేడ్వుర కుమారులకు నీద్వీపము నేడుభాగములుగ విభజించి రాజ్యాభిషిక్తులుఁజేసి తాను తపోవనంబుఁజేరెను. ఇతని కుమారులు (౧) సురోచనుఁడు, (౨) సౌమనస్యుఁడు. (3) రమణకుఁడు, (౪) దేవబర్హుఁడు, (౫) పారిబర్హుఁడు, (౬) ఆప్యాయుఁడు, (౭)అభిజ్ఞాతుఁడను ఈనామములే ఆయాభాగములుగాఁగల వర్షనామంబులు. ఈ ద్వీపమున వర్షవిభాగములుగ మర్యాదాగిరులు ఉభయవర్షభాగముల మధ్యలో

(౧) స్వరస, (౨) శతశృంగ, (౩) వామదేవ, (౪) కుముద, (౫) ముకుంద. (౬ పుష్పవర్ష, (౭) శతశ్రుతియనికలవు. ఈ ద్వీపమునం దేడువర్షము లందేడు మహానదులున్నవి. అవి (౧) అనుమతి, (౨) శినీవాలి, (౩) సరస్వతి, (౪) కుహూ (౫) రజని, (౬) నంద, (౭) రాక యని నామంబులుగలవి. ఇవిమహాపవిత్రములు. ఈనదీజలములచేఁ బ్రజలు మహాపుణ్యవంతులగుచున్నారు. ఇచ్చటిపురుషులు, (౧) శ్రుతధరులు, (౨) విద్యాధరులు, (౩) వసుంధరులు, (౪) ఇధ్మధరులని నాలుగువర్ణంబులవారు. వీరలు వేదోక్తవర్ణాశ్రమ ధర్మనిరతులు. సోమరూపుఁడగు పరమాత్మను, అమృతరూప చంద్రికళలతో శుక్లపక్షమునందమృతము వృద్ధిరూపముతోను కృష్ణపక్షమందు దేవపితృగణంబులకొసంగి అమృతతుల్యులుగఁజేయునట్టి సోమరూప పరమాత్ముని ధ్యానయోగాదులతోను అర్చనాదులతోను స్తోత్రములతో సర్వదాఆరాధించి అనుగ్రహమును బొందుచుందురు.

శ్రీవిద్యతో షట్చక్రోపాసకులు, శాల్మలీ ద్వీపమును భ్రూమధ్యస్థానమున గల ఆజ్ఞాచక్రమందు నిత్యానామక చంద్రికళాశక్తియగు, నీలపతాకను అధిదేవతగను హ్రీంబీజము, ఏంస్వరముగను, శుక్లఏకాదశి చంద్రికళతిథి సంజ్ఞగను బహుళపక్షమందు పంచమికళగను ధ్యానించి ఆరాధింతురు.

పుష్కరద్వీపము.

మానసోత్తరపర్వతం.

శ్రీమద్భాగవతే - పంచమస్కంధే - వింశోధ్యాయః - పుట. ౪౪౫

ఏవమేవ క్షీరోదాత్పరతః పుష్కరద్వీపస్తతో ద్విగుణాయామః సమంతత ఉపకల్పితః సమానేన స్వాదూదక సముద్రేణ బహిరావృతః- యస్మిన్ బృహత్పుష్కరం జ్వలన శిఖామల కనకపత్రాయుతాయుతం భగవతః కమలాసనస్యాధ్యాసనం పరికల్పితమ్ ॥ ౨౯ ॥ తద్ద్వీపమధ్యే మానసోత్తరనామైక ఏవార్వాచీన పరాచీనవర్షయోర్మర్యాదాచలోఽయుతయోజనోచ్ఛ్రాయాయామః -యత్ర చతసృషు దిక్షు చత్వారి పురాణి లోకపాలానామింద్రాదీనాం యదుపరిష్టాత్సూర్య రథస్య మేరుం పరిభ్రమతః సంవత్సరాత్మకం చక్రం దేవానామహోరాత్రాభ్యాం చక్రవత్పరిభ్రమతి ॥ ౩౦ ॥ తద్ద్వీపస్యాధిపతిః ప్రైయవ్రతో వీతిహోత్రో నామ

స్వాత్మజారమణకధాతక నామానౌ వర్షపతీ నియుజ్యస్వయం పూర్వజవద్భగవత్కర్మశీల ఆస్తే॥ ౩౧ ॥ తద్వర్షపురుషాః భగవంతం బ్రహ్మరూపిణం సకర్మకేణ స్వకర్మణాచారాధయంతి॥ ౩౨ ॥ ఇదం చోదాహరంతి॥ శ్లో॥ యత్తత్కర్మమయం లింగం బ్రహ్మలింగం జనోర్చతి। భేదేనైకాంత మద్వైతం తస్మైభగవతేనమ ఇతి॥ ౩౩ ॥ చూ॥ తతః పరస్తాత్ -

—♦ లోకాలోక పర్వతః. ♦—

లోకాలోకో నామాచలో లోకాలోకయోరంతరాళే పరిత ఉపక్లుప్తః॥ ౩౪ । యావాన్మానసోత్తర మేర్వోరంతరం తావతీభూమిః కాంచన్యాన్యాదర్శతలోపమా, యస్యాం ప్రహితః పదార్థోన కథం చిత్పునః ప్రత్యుపలభ్యతే।

శ్రీమద్భాగవతే - పంచమస్కంధే - వింశోధ్యాః - పుట. ౪౪౬

తస్మాత్సర్వ సత్త్వపరిహృతా ఆసీత్ । ౩౫ ॥ లోకాలోక ఇతి సమాఖ్యా యదనేనాచలేన లోకాలోకయోరంతర్వర్తినా వ్యవస్థాప్యత ఇతి సలోకత్రయాంతే పరిత ఈశ్వరేణ విహితః యస్మాత్సూర్యాదీనాం ధ్రువాపవర్గాణాం జ్యోతిర్గణానాం గభస్తయోర్వాచీనాం స్త్రీన్ లోకానావితన్వానాః నకదాచిత్పరాచీనా భవితు ముత్సహంతే। ౩౬ । తావదున్నహనాయామః ఏతావానేవ లోకవిన్యాసో మాన లక్షణ సంస్థాభిశ్చింతితః కవిభిః। ౩౭ ॥ సతు పంచాశత్కోటి గుణితస్య భూగోళస్య ద్వాదశధావిభక్తేరాశి మయేచ రశ్మిచక్రే తురీయభాగోయం లోకాలోకాచలః - (౧౨,౫౦,౦౦,౦౦౦)

ఈద్వీపమరువదినాలుగులక్షల యోజనవిశాలముతో వలయాకారముగ శాల్మలీద్వీపమున పరిభాగమందున్నది. దీనికి శుద్ధోదక సముద్రము అరువది నాలుగులక్షల యోజనావృతమై ఉపరిభాగమందున్నది. దీనిని బ్రియవ్రతుని కుమారుఁడు మొదటపాలించి తనయిర్వురుకుమారులగు, రమణ, ధాతకులకుఁ బంచి యిచ్చి సత్కర్మశీలుండై తనపూర్వసోదరులవలె బరమ బురుషునందు భక్తి సంయుతుఁడై పరమపదముఁనుబొందెను. ఈ ద్వీపమందు పుష్కరమను గొప్పకమల మొకటికలదు. ఈకమలమునకు బంగారువంటి కాంతిగల లక్షపత్రములుగలవు. ఈపత్రముల కాంతినలుదిశలందును ప్రకాశించుచుండును. ఈకమల మధ్యలో బ్రహ్మఆధిష్ఠించియుండి యిచ్చటిప్రజలచే సేవింపఁబడుచుండును. ఈ పుష్కరము చేత నీద్వీపమునకు-పుష్కరద్వీపమని నామంబుగలిగెను. ఈ-పుష్కరాసనముతో

బ్రహ్మకు బుష్కరాసనుండని నామముకలిగెను.

—♦ మానసోత్తరపర్వతము. ♦—

ఈద్వీపమధ్యభాగములో ద్వీపముచుట్టు వలయాకారముగ మానసోత్తరపర్వతమొకటి మర్యాదగిరి ఉభయభాగ సంధిగానున్నది. దీనియౌన్నత్యము పదివేల యోజనములు. ఈ పర్వతముపైన నాలుగుదిక్కులందు నింద్ర యమ వరుణ కుబేర పురంబులుగలవు. ఈ యింద్రాది పురముల మీదుగా మేరువునకుఁ బ్రదక్షిణముగాఁ దిరుగుచున్నది. సూర్యునిరథంబునకుఁజక్రమై స్వర్గలోక దేవతల కహోరాత్రములతో మనకు సంవత్సరాత్మకంబుగా ఉత్తరాయణ, దక్షిణాయన సంజ్ఞలుగ భూమియే బండిచక్రమువలె బరిభ్రమించుచుండును. ఈద్వీపప్రజలు చతుర్ముఖుండగు భగవంతుని కర్మయోగ విశిష్టమయిన భగవదుపాసనచే నారాధించుచుందురు. ఇంకను "ఓ దేవా! చరాచరాత్మక ప్రపంచమును సృజించివిశ్వకర్మస్వరూపుఁడుగనున్నావు. పరమాత్మకు శరీరుఁడుగనున్న నిన్ను జనులందఱును కామాదులచే భిన్నుఁడుగఁదలంచు చున్నారు. నీవు జగత్కర్తవు. నీకునమస్కారము"లని బ్రహ్మను బొగడుచున్నారు. ఇచ్చట చాతుర్వర్ణ్యములు లేవు సర్వులు సమానులే. ప్రజలు సంకల్పసిద్ధులు, నిత్యతృప్తులు. పదివేల సంవత్సరము లాయుష్యవంతులు.

షట్చక్రోపాసకులు, సహస్రారస్థానము. సర్వమంగళాశక్తి దేవత. శుక్లత్రయోదశి చంద్రకళ, కం బీజము, ఓం స్వరము బహుళపక్ష సంజ్ఞతో తృతీయకళగఁగొనియుపాసింతురు.

ఈ పుష్కరద్వీపమందుఁగల మానసోత్తరపర్వతము మేరుపరిధికి సమానముగనుండను. కాబట్టి సూర్యరథమును సంచారమార్గ చక్రముగనున్నది.

—♦ సప్తద్వీప సప్తసముద్రముల సమన్వయ స్వరూప వివరము, ♦—

బ్రహ్మాండమున శుద్ధోదకమునుండి క్షీరసముద్రాది లవణసముద్ర పర్యంతము క్రమముగ సముద్రములుద్భవించి వ్యాపించియున్నవి. ఇక్లేప్రాణులందుఁ బానరూపమునఁ జేరిన శుద్ధోదకము క్షీరాదిగ క్షారజలాంతము సప్తరూపములందిది ద్రవరూప ధాతుసప్తక పదార్థరూపమందెను. ఇదేరీతి సప్తసముద్రములు ఘనీభవించి సప్తద్వీపములయ్యెను. లోకమునక్షీరము దధిఘృతమధు (ఇక్షు) తక్రములు

పాత్రిభేదముచే చక్రాకృతినొందుటను చూచుచున్నాము. వీటియంత్య నిస్సారమే లవణరూపద్రవము, తత్సారపదార్థము- వేదప్రమాణము "ఆపోవా ఇదగ్ం సర్వం"అను అనువాకము- "అమ్భస్యపారే భువనస్యమధ్యే"యను నారాయణ ఉపనిషత్తు.

—♦—

చ తు ర్ది క్పా ల కు ల పు ర ము లు.

శ్రీవాయుపురాణం - అధ్యా. ౫౦

మేరోః ప్రాచ్యాం దిశి తథామానసస్యైవమూర్ధని। వస్వోకసారా మహేంద్రీ పుణ్యాహేమ పరిష్కృతా॥ ౮౭ ॥ దక్షిణేన పునర్మేరోర్మాన సస్యైవమూర్ధని। వైవస్వతో నివసతి యమః సంయమనీపురే॥ ౮౮ ॥ ప్రతీచ్యాంతు పునర్మేరో మానసస్యైవమూర్ధని। సుఖానామ పురీరమ్యా వరుణస్యాపిధీమతః॥ ౮౯ ॥ దిశ్యుత్తరస్యాం మేరోస్తు మానసస్యైవమూర్ధని। తుల్యామాహేంద్ర పుర్యాతు సోమస్యాపి విభావరీ॥ ౯౦ ॥ మానసోత్తరపృష్ఠేతు లోకపాలాశ్చతుర్దిశం। స్థితాధర్మ వ్యవస్థార్థమ్ లోకసంరక్షణాయచ॥ ౯౧ ॥ లోకపాలో పరిష్టాత్తు సర్వతో దక్షిణాయనే। కాష్ఠాంగతస్యసూర్యస్య గతి ర్యాతాం నిబోధత॥ ౯౨ ॥

మేరువునకుం దూర్పుదిక్కున మానసోత్తర పర్వతమునందు మనోమయ లోకానంతరము విజ్ఞానమయకోశమందున్న విజ్ఞానమువలె నవనిధులతో ఇంద్రుని పురమగు అమరావతీపురము బంగారుమయమైయున్నది. మేరువునకు దక్షిణదిగ్భాగములో నామానసోత్తరగిరియందు సూర్యునికుమారుడగు యముడు నివసించు సంయమనీపురమున్నది. మేరువునకు పడమటిదిశయందు బుద్ధిమంతుడగు వరుణదేవుని పురమగు సుఖపురి యామానసోత్తరపర్వతమునందున్నది. మేరువునకుత్తరదిశయందు మానసోత్తర పర్వతమునం గుబేరుని నివాసమగు విభావరి ఇంద్రపురివలెనున్నది. ఇట్లు నామానసోత్తర పర్వతశిఖరమునందు నలుదిక్కులయందు లోకపాలురు ధర్మ వ్యవస్థకొరకు లోకసంరక్షణార్థముగనున్నారు. ఇట్టిలోకపాలుర కుపరిభాగమందు పూర్వదేవతలకువలె పితృమానముచే పారమార్థికదినములయందు శ్లో॥ యానిశా సర్వభూతానాం తస్యాం జాగర్తిసంయమీ' అనునట్లు ఎల్లప్పుడును దక్షిణాయనమే యుండి సూర్యుడా దక్షిణాయన గతినేపొందుచుండును. దేవతలకదే పగటిభాగ

పైనిరంతరమూ సూర్యదర్శనమగుచునే యుండును.

శుద్ధోదక సముద్రము.

పుష్కరద్వీపమునకుఁ జుట్టుచుట్టి ఆవరణముగ వలయాకారముతో కేవల శుద్ధోదక సముద్రమున్నది. దీనివైశాల్యమునువదినాల్గులక్షలయోజనములు. ఈ శుద్ధోదకమే యీసప్తద్వీపములకు ముఖ్యకారణము. మనలోకములోఁగల శుద్ధోదకమువంటిదికానేరదు. మనశుద్ధోదకము లవణసముద్రావరణముతోఁగల మిశ్రితమే. కేవలశుద్ధోదక మిప్పటికినిఁగాదు. ఈ శుద్ధోదక సముద్రజలమునుండి పృథివికి జనించినది ఇందుకువేదప్రమాణము. "ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వాభూతా న్యాపః ప్రాణావాఆపః సరవఆపోఽన్నమాపోఽమృతమాప స్సంమ్రాడాపో విరాడాప స్స్వరాడాపశ్ఛందాగ్ంస్యాపో జ్యోతీగ్ంష్యాపో యజూగ్ంష్యాప స్సత్యమాప స్సర్వాదేవతా ఆపో భూర్భువస్సువరాపఓమ్"

"ఆపమాపా మపస్సర్వాః" "యోపాం పుష్పంవేదా పుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్భవతి." నారాయణ ఉపనిషత్తు సూక్తము. ఇత్యాదివేదప్రమాణము లనేకములున్నవి. నీటియందుగల తేజోభాగము తగ్గుటచేత ఘనీభూతమగును. కొన్నిపదార్థములు వేడిమితో ద్రవత్వమునుబొందును. ద్రవత్వముగానున్నదానిని వేడిమితగ్గించిన ఘనీభవించును. మనశరీరములోగల శల్యాదులకు కారణము మనలోని ద్రవరూపజలమే. టెంకాయ మొదలగువాటిలోని జలభాగమునకు ఈజలమేకారణము. పాషాణాది లోహాదులకు వృక్షములకు దారువులకు సర్వకార్యములకు కారణముగనున్నది జలమే. మనశరీరములో షడ్రుచులుగ సప్తధాతువులుగాగల ద్రవములకును, మాంసమునకును, ఉత్తమమధ్యమ కనిష్ఠములకును సప్తచైతన్య జడపదార్థములకును జలమే ముఖ్యకారణము. మఱల ఉపరిలో తేజోభూతమునకు నీజలమే కారణము. "ఆపోజ్యోతీ రసోఽమృతం బ్రహ్మభూర్భువస్సువరోమ్" అని మన నిత్యగాయత్రీ మంత్రోపాసనముతో నేయున్నది. ఒక్కభూతిమన్ని

మేధ్యామేధ్యములుగా అనుభవములతో నీవ్యష్టి పిండదేహములో నున్నట్లుగనే బ్రహ్మాండములో బ్రహ్మాండమునకు దగినట్లుగా నుండును మనదేహము బ్రహ్మాండములోని పదార్థరూపమేకదా? జగత్కారణకర్త భగవంతుడు (పదార్థములు) విస్తారముతో ప్రకృతిలోనున్నదంతయు విస్తారమగుచు తుదకు నిస్సారమై శూన్యమగును. విస్తారమే ప్రళయము.

పురాణాదులలో ప్రియవ్రతుని రథము వలయముగా దిరుగుటచేత రథచక్రఘట్టనాతిశయముతో "బల్లములు సముద్రములుగను మిగతభాగము ద్వీపములుగ నేర్పడెనని కారణములు చూపిరి. అట్టి ఆయెత్తుపల్లములు మన మనస్తత్త్వముతో సరిచూచుకున్నయెడల అన్నియూ సరిపడును. ఈజలములు రెండువిధములుగ భూతరూపములతో నున్నవి. ఒకటి జ్ఞానరూపకారణముతో ఆవరణాంతరములో సుషుమ్నగా కేవల ఆత్మ స్వస్వరూపకారణాంశముతో జైతన్యముతోఁ బ్రతిదేహాంతరములోఁ బ్రణాడిగ జ్ఞానప్రకాశముతోనున్నదే ఆకాశగంగ. అది దివ్యజ్ఞాన స్వరూపిణిగనున్నది. ఇది క్షేత్రజ్ఞస్వరూపము. రెండవది క్షేత్రములకుఁ గారణభూతముగ బ్రహ్మాండముపరిలో శ్రీమన్నారాయణ స్వరూపోదక వాచ్యముగనున్నదే. మరల సప్తద్వీపముల కుపరిలో మూలకారణ స్వరూపములో శుద్ధోదక సముద్రముగ ఆవరణ దివ్యరూపముతో సత్త్వప్రధాన గుణముతో నున్నది. ఇటులనే పదార్థములలోఁగూడ కొన్ని కేవలక్షేత్రాదుల వృద్ధికొరకు ద్రిగుణములతోను గొన్ని క్షేత్రజ్ఞునికి బుష్టిరూపముగ క్షేత్రజ్ఞ స్వరూపాభివృద్ధికై ఓజోవంతములై శ్రేష్ఠములుగ నున్నవి. సత్వగుణ ప్రధానములగు వీనిని నిర్ణయించి వేదశాస్త్రములందుఁ దెలిపి, మనకు నిత్యమును వాడుకలోనికి దెచ్చి వాటి సహకారముతో ఉత్తమక్షేత్రమగుట కొఱకును (దేహాదులుగను) ఉత్తమ క్షేత్రజ్ఞతకొరకును గారణముగను నాచరింపఁ జేసి ఆచారమని అనుష్ఠానమని విధియని నిర్ణయించి బోధించిరి. ఇవే సదాచారములు. ఈలాగునఁ దెలిసి ఆచరించుటే వేదమార్గవిహితము. గీతాదులలో వీటినే దైవసంపత్తుగఁ జెప్పిరి తదితరములే ఆసురీసంపత్తులు. వీటితో ఆసురసంపద లేల లభించును. దైవసంపత్తుతో దేవత్త్వము లభించును. కనుక నీశుద్ధోదక దివ్యజలము శింశుమారములో ధ్రువపథమునుండి వచ్చుచున్న దివ్యగంగయునియు, మహాపవిత్రవంతములు, దివ్యములనియుఁ దెలిసి ఉపాసకుఁడు గావలెను.

—o—

సముద్రముల వృద్ధిక్షయములు.

శ్రీమత్స్యపురాణం అధ్యాయం ౧౨౩ పుట ౧౧౬.

ఉదయద్యవ్యనేవ్పూర్వే సముద్రః పూర్యతేసదా ప్రక్షీయమాణే బహుళే క్షీయతేzస్తమయేతథా॥ ౩౦ ॥ ఆపూర్యమాణో హ్యుదధిరాత్మనైవాభి పూర్యతే। తతోవై క్షీయమాణేతు స్వాత్మన్యేవ హ్యపాంక్షయః॥ ౩౧ ॥ ఉదయాత్పయసాం యోగాత్పుష్ణన్త్యాపో యథాస్వయమ్ తథాసతు సముద్రోzపి వర్ధతే శశినోదయే॥ ౩౨ ॥ అన్యూనా నతిరిక్తాస్తాః వర్ధం త్యాపో హ్రసంతిచ. ఉదయేzస్తమయే చేన్దోః పక్షయోః శుక్లకృష్ణయోః॥ ౩౩ ॥ క్షయావృద్ధీ సముద్రస్య శశివృద్ధిక్షయే తథా। దశోత్తరాణి పంచాహు రంగుళానాం శతానిచ॥ ౩౪ ॥ అపాంవృద్ధిః క్షయోదృష్టః సముద్రాణాంతు పర్వసు ద్విరాపత్వా త్స్మృతో ద్వీపో దధానాచ్చో దధిః స్మృతః। కానిగీర్ణత్వాచ్చ గిరయో పర్వబంధాచ్చ పర్వతాః॥

తూర్పున చంద్రుడుదయించుచుండ సముద్రుఁడు శుక్లపక్షమందు సదాపూరితుఁడగు చుండును. బహుళపక్షమందు చంద్రుఁడు క్షయమునొందుచు నస్తమించుచుండ సముద్రుఁడు క్షీణుఁడగుచుండును. (అనగా చంద్రోదయకాలపు సముద్రపు వృద్ధి ఆనందబాష్పరూపమనియు చంద్రక్షయాస్తమయముల యందుఁగలది. సముద్రునికి దుఃఖబాష్పమనియు భావము). చంద్రుని వృద్ధిక్షయములవలెనే సముద్రునికి క్షయవృద్ధులును తిథిక్రమములనుబట్టి పదిహేనువందల యంగుళము లధికముగా నైదువందల యంగుళములవఱకు వృద్ధియు, క్షయమునగు చుండును.

ఇట్లు సముద్రసంబంధోదకముల వృద్ధిక్షయములు పర్వములయందుఁగూడ నుండును. ఇట్లు ద్వివిధములగు ఆపో దేవతాసంబంధమువలనను వృద్ధిక్షయములను ఉచ్ఛనీచస్థితులతో నొంపు జలమున ధరించుటవలనను ఉదధియనుపేరు సముద్రము నకుఁ గలిగెను.

—♦—

జీవరాసుల సంఖ్యాది భేదములు.

పురాణాంతరే చతురశీతి లక్షజీవరాశీనామాహార భాషావాఙ్మయాది భేద నిరూపణమ్॥ యథా॥ శ్లో॥ ఏకాశీతి పదేవాస్తుమండపే వస్తురూపతః। చాతుర్లక్షం

మానవాఖ్యం మధ్యకేంద్రే వ్యవస్థితం॥ ఇత్యన్యత్ర పురాణే మానవధ్రువాక్ష్యోక్తేః త్రిలక్షా చంద్రికాహారాః మాంసంషోడశలక్షకం॥ పర్ణాన్నస్థలక్షకంస్యాత్ తృణభక్షం కామభక్షం త్రిలక్షకం। మకరందే చతుర్లక్ష మంధకారం త్రిలక్షకం॥ ౨ ॥ ఆప పాశి త్రిలక్షంచ వాయుభక్షం త్రిలక్షకం॥ 3 ॥ లక్షం చైవ ఫలాహారం మహా హారం త్రిలక్షకం। పాషాణాశి చతుర్లక్షం మూలాహారం త్రిలక్షకమ్॥ ౪ ॥ ధూమా హారం త్రిలక్షంచ శోణితం చాష్టలక్షకమ్। శల్యాహారం ద్విలక్షంచ విష్ఠాహారంతు లక్షకం॥ ౫ ॥ చతుష్టయాశీతి లక్షం జీవానాం రాశిభేదతః। ఏషా మాహారభేదో సా చిత్స్వరూప మథశ్రుణం॥ ౬ ॥ లక్షంతు వేదాశ్చత్వారో లక్షం భారతముచ్యతే। నవలక్షంతు వ్యాకరణం చాతుర్లక్షం జ్యోతిషం॥ ౭ ॥ ఆయుర్వేదోష్టలక్షం స్యాచ్ఛాలిహోత్రంతుషోడశంద్వా త్రింశన్మాలినీశాస్త్రం చాష్టి భరతం విదుః॥ ౮॥ జలజానవలక్షాస్యుః స్థావరా లక్షవింశతిః। కృమయో రుద్రసంఖ్యాస్యుః పక్షిణోద శలక్ష ః॥ ౯ ॥ త్రింశల్లక్షం గజాశ్వాది చాతుర్లక్షాశ్చ మానవాః। జీవాశ్చతుష్ట యాశీతి ర్యత్రిసంఖ్యాతిరంత్యజా॥ ౧౦ ॥ అంత్యజన్మ శతాద్ధ్యాద్రిః పంచవింశతి తశ్చవిట్। నవభ్యో వైశ్యజన్మభ్యో రాజాస్యాత్ మశ్చిరగ్రజః॥ ౧౧ ॥ సద్విజో జ్ఞానదేహేన దేవత్వమధిగచ్ఛతి। సద్విజో జ్ఞానహీనశ్చే జ్జీవయోనిః పునః పునః॥ ౧౨ ॥ అవిద్యైవ పతన్నిత్యం జడసంసార మృచ్ఛతి॥

—♦ మాలినీశాస్త్ర వివరము. ♦—

ద్వాత్రింశన్మాలినీ లక్షం తద్భేదో త్ర నిగద్యతే। విశ్వకర్మం విశ్వవేమం విశ్వ సారంతు చైత్రికం॥ ౧ ॥ వాస్తుబోధం మహాతంత్ర మార్గం స్యాద్భిత్రికాపిలం। కల్హారం భానుమద్వృత్తం విద్యావతి బహుశ్రుతం॥ ౨ ॥ విశ్వబోధం మానబోధం శాస్త్రికం విశ్వకాశ్యపమ్। కాలయూపం నలమయా విశాలం మానవిన్మయు॥ 3 ॥ పారాశర్యం వాదిసారం సంకీర్ణం సామసంహితా। త్ర్యక్షం బ్రాహ్మం చైద్రిసారం వజ్రం దృష్టం తథైవచ॥ ౪ ॥ మానసారం తథాప్రోక్తం విద్వద్భి శ్శిల్పవేదిభిః॥ ఇత్థం తన్మాలినీశాస్త్రం ద్వాత్రింశల్లక్ష సంజ్ఞితం॥ ౧౫ ॥ మాలినీ శాస్త్రమనగ, యంత్ర, తంత్ర, నిర్మాణక్రమము యుద్ధనౌకాది కార్యక్రమ విధానము: అధి భౌతి కాధ్యాత్మిక లక్షద్వగైక రహస్యముతోఁ జెప్పఁబడిన వైదిక రాసాయనిక మంత్ర భాషా శాస్త్రమే మాలినీశాస్త్రమని వాస్తుమండపములో జెప్పఁబడుచున్నది. ఇది వైదికమనియే చెప్పవలెను. బౌద్ధమని చెప్పరాదు. "ఋషీణాం భారతీ భాతి సరళా

గవనాంతరా॥ ధీరాస్తత్తత్వమిచ్ఛంతి ముహ్యంతి ప్రాకృతాజనాః॥ అని ఆర్యభట్ట సిద్ధాంతరీత్యా పారమర్ష భారతీభాషా నియమముచే నిర్మింపఁబడుటచే వైదికమని తీర్మానము ఆహారనామ భాషావాఙ్మయాది భేదములతో జీవరాసు లెనుబది నాలుఁగులక్షల రకములని పురాణములఁ జెప్పఁబడినవి. వాస్తుమండపము (బ్రహ్మాండము)న వస్తురూపమున నెనుబదియొకటి లక్షలున్నవి. అందు నాల్గులక్షలు జ్ఞానచైతన్య స్వరూపమానవాఖ్యగ మధ్యకేంద్రమునఁ గలవు. మానవధర్మశాస్త్రమున నాహారభేదములచే జీవరాసు లీక్రిందిరీతిఁ జెప్పఁబడినవి. ఫలంబుల విష్ఠ బురుగొనున వారొకటి లక్షయు, శల్యంబులఁ దినునవి రెండులక్షలును, వెన్నెలను, గడ్డిని, దారువును, నాతపంబును, ననలంబును, ననిలంబును నన్నంబును, వేరులను, ధూమంబును గొనునవి మూడులక్షల వంతునను, నంధకారమున నుండునవి మూడు లక్షలును, మట్టిని, మకరందమును, పాషాణంబును గొనునవి నాలుగేసిలక్షలును, నాకులఁగొనున వేడులక్షలును, జలమును, శోణితమును గొనున వెనిమిదేసి లక్షలును, మాంసముఁ దినునవి పదునారులక్షలు జీవరాసులు గలవు.

చతుర్వేదంబు లొకలక్ష సంఖ్యయు, భారతమొకలక్ష సంఖ్యయు వ్యాకరణంబులు తొమ్మిది లక్షలును, జ్యోతిషంబు నాల్గులక్షలును, నాయుర్వేదం బెనిమిది లక్షలును శాలీహోత్రంబు షోడశలక్షలును, మాలినీశాస్త్రంబు ముప్పదిరెండు లక్షలును, భరతశాస్త్రి మరువదినాల్గులక్షలు గలవు.

జలజంతువులు తొమ్మిదిలక్షలును, స్థావరము లిరువదిలక్షలును, క్రిములు పదునొకండు లక్షలును, పక్షులు పదిలక్షలును, గజాశ్వాదులు ముప్పదిలక్షలును, మానవులు నాల్గులక్షలు జీవరాసులు నుండును. అన్నియుఁజేరి యెనుబదినాలుఁగు లక్షలు.

అంత్యజ జన్మములు నూరు గడచిన శూద్రజన్మ కలుగును అట్టి శూద్ర జన్మము లిరువదియైదు గడచిన విడ్జన్మ లభించును. తొమ్మిది వైశ్యజన్మల యనంతరము రాజవంశమునఁ బుట్టుక లభించు. ఆరు రాజజననంబులు గతించిన బ్రాహ్మణ జననము కలుగును. బ్రాహ్మణుండు సదాచార వైదికధర్మ సంపత్తిగలవాఁడై జ్ఞాన దేహముచే దేవత్వముఁ బొందును. బ్రాహ్మణుండు జ్ఞానహీనుఁడైన మరల మరలఁ బలుజీవయోనులఁ బుట్టుచునే యుండును.

మాలినీశాస్త్రము ముప్పదిరెండులక్షలు. (౧) విశ్వకర్మము, (౨) విశ్వవేషము, (౩) విశ్వసారము, (౪) చైత్రికము, (౫) వాస్తుబోధము, (౬) మహాతంత్రము,

(౭) ఆర్షం, (౮) చిత్రము, (౯) కాపిలం, (౧౦) కహ్లారము, (౧౧) భానుమస్వ్రత్తము, (౧౨) విద్యావతి, (౧౩) బహుశ్రుతము, (౧౪) విశ్వబోధము, (౧౫) మానబోధము, (౧౬) శాస్త్రికము, (౧౭) విశ్వకాశ్యపము, (౧౮) కాలయూపము, (౧౯) నలశాస్త్రము, (౨౦) మయశాస్త్రము, (౨౧) మానవిట్యాస్త్రమును, (౨౨) మనుశాస్త్రము, (౨౩) పారాశర్యము, (౨౪) వాదిసారము. (౨౫) సంకీర్ణము, (౨౬) సామసంహితము, (౨౭) త్ర్యైణం, (౨౮) బ్రాహ్మము, (౨౯) ఐంద్రసారము, (౩౦) వజ్రము, (౩౧) దృష్టము, (౩౨) మానసారము. ఇట్లు దివ్యమానవమంత్రి భావసర్గముచే తత్త్వమును తెలిసి అనుభవించిన పిమ్మట ప్రకృతిలో యంత్రతంత్రాది నిర్మాణముచే సృజింపబడుచున్న సృష్టిని చెప్పునదే మాలిసీ శాస్త్రమని చెప్పబడును.

—o—

కింది బ్రహ్మాండ వివరము.

పాతాళాదుల క్రిందనుండుజలము కొంతభాగమే. ఆవల నరకలోకాదులున్నవి. పాతాళముక్రింద జలము, దీనిక్రింద కాలాగ్నియుండును. ఈకాలాగ్ని క్రింద ఆదిశేషుఁడున్నాఁడు. ఈఆదిశేషానంతసంకర్షణ సంజ్ఞామూర్తిక్రింద కూర్మము, దీనిక్రింద వరాహము, దీనికినధోభాగమున ఆధారశక్తి ఆవరణములతోనున్నది. ఇది విశ్వసమష్టి విరాడీశ్వర శరీరస్థూల బ్రహ్మాండగోళ రూపము నగుఁదుది. ఆవల నేమియునులేని అతీతాత్మస్వరూపమే. మహాసంకల్పములో దీని వరుసక్రమమంతయు స్పష్టముగా నున్నది.

—•—

పంచ భూతములు.

శ్రీవాయుపురాణము భువనవిన్యాసము అధ్యాయము ౫౦ పుట.

సూతఉవాచ:- అధఃప్రమాణ మూర్ధ్వంచ వర్ణ్యమానం నిబోధత। పృథివీ వాయురాకాశ మాపో జ్యోతిశ్చ పంచమమ్। అనంతధాతవో హ్యేతే వ్యాపకాస్తు

ప్రకీర్తితా॥ ౧ ॥ జననీ సర్వభూతానాం సర్వభూత ధరాధరా। నాగాజిన పదా
కీర్ణా నానాధిష్ఠాన పత్తనా॥ ౨ ॥ నానానద నదీశైల నైకజాతి సమాకులా।
అనంతాగీయతే దేవీ పృథివీ బహువిస్తరా॥ ౩ ॥ నదీనద సముద్రస్థా స్తథా
క్షుద్రాశ్రియాః స్థితాః। పర్వతాకాశ సంస్థాశ్చ అంతర్భూమి గతాశ్చయాః॥ ౪ ॥
ఆపోఽనంతాశ్చ విజ్ఞేయాస్తథాగ్నిః సర్వలౌకికః। అనంతః పర్యతేచైవ వ్యాపకః
సర్వసంభవః॥ ౫ ॥ తథాకాశ మనాలంబం రమ్యం నానాశ్రియం స్మృతమ్। అనంత
పరిధితం సర్వం వాయుశ్చాకాశ సంభవః॥ ౬ ॥ అపఃపృథివ్యాము దకే పృథివీచో
పరిస్థితా॥ ఆకాశంచాపరమథః పునర్భూమిః పునర్జలమ్॥ ౭ ॥ ఏవమంత మనంతస్య
భౌతికస్య నవిద్యతే। పురాసురైరభిహితం కథితంతునిబోధత॥ ౮ ॥ భూమిర్జల
మథాకాశమితి జ్ఞేయాఃపరంపరాః స్థితిరేషాతు విజ్ఞేయా సప్తమేఽస్మిన్ రసాతలే ౯॥
దశయోజన సాహస్రమేక భౌమం రసాతలమ్ సాదుభిఃపరి విఖ్యాతమేకైకం
బహువిస్తరం॥ ౧౦ ॥

—॥ పంచభూత సప్తలోక వివరం. ॥—

క్రిందిలోక ప్రమాణములను, నూర్ధ్వలోక ప్రమాణములను జెప్పెదను. (౧) పృథివియు, (౨) వాయువు, (౩) ఆకాశము, (౪) జలము, (౫ జ్యోతిస్సు. ఈఅయిదును అనంతధాతువులనియు వ్యాపకములనియుఁ జెప్పఁబడుచున్నవి. సకల భూతములకు జననియు సకల భూతములను ధరించునదియును భూమియే. ఆభూమి నానాజనపదములతో వ్యాపింపఁబడి యనేకాధిష్ఠాన పట్టణములు గలిగియున్నది. మరియు నానానద నదీశైలములు గలదియై యనేకజాతులతో సంకులమై బహువిస్తారమగు నీభూమి అనంతమనియు, దేవియనియుఁ జెప్పఁబడుచున్నది. నదీనద సముద్రస్థితములగు భూతములు క్షుద్రమైన యాశ్రయములు గలిగియున్నది. అటులనే అప్పులు పర్వతములయందు, ఆకాశమందు స్థితికలవై భూమ్యంతర భాగములందుఁగూడ నున్నవి. అటులనే సర్వలోకములను వ్యాపించిన యగ్నియు అన్ని భూతములనుండి పుట్టుచున్నవాఁడై వ్యాపకుఁడై అనంతుడని పఠింపఁబడుచున్నాఁడు. అటులనే నిరాలంబమును నానాశ్రయమును మనోహరమునైన యాకాశముగూడ అనంతమని చెప్పఁబడుచున్నది. అటులనే వాయువుకూడ ఆకాశసంభవమై యున్నది. అప్పులుఁ బృథివియందుండు. అనీరే పృథివిపై నుండును. క్రిందిభాగమున నాకసము దానిపై మరల భూమియు జలముసుండును. ఇట్లనంత భౌతికతత్త్వమునకు అంతము లేకయుండును. భూమియు, దానిపైన జలము, దానిపైన మరల నాకాశమున

నీలాగున భూతపరంపర తెలియవలెను. ఇది యేడవదగు రసాతలమందుఁగల స్థితి. పదివేలయోజనములు వైశాల్యముగలిగి రసాతల మేకభూతత్వముగా నున్నది. (ఇది సప్తభూమికా ప్రాసాదమునకుఁ బునాది. సత్పురుషులచేత నీలాగు నొక్కొక్కటి బహువిస్తరములదై చెప్పఁబడుచున్నది. వీటిలో ప్రథమ మతలము. ప్రతిభూతము నందును బరమాత్మ స్వరూపచైతన్యబింబ ప్రతిబింబమొకటి యుండి ప్రకాశించు చుండును. పృథివియందగ్నియు, జలమునందుఁ జంద్రుఁడును, తేజస్సునందు సూర్యుఁడును, వాయువునందు ధ్రువుఁడును, ఆకాశమునందు బ్రహ్మయునుండి సృష్టిస్థితి, సంహారాధికారముతో నున్నారు.

ఈలాగున భువనములు శ్రీ శంకరభగవత్పాదులు శ్రీ సౌందర్యలహరిలో ౧౪ శ్లోకమందు మహీతత్త్వమునందు ఏబదియారు జ్వాలలును ఉదకతత్త్వమునందు ఏబదిరెండు జ్వాలలును, (ఇవి అగ్నికి సంబంధము) తేజస్తత్త్వమునం దరువదిరెండు కిరణములును, వాయుతత్త్వమునందు ఏబదినాల్గు కిరణములను (ఇవి సూర్యసంబంధములు), ఆకాశతత్త్వమునందు డెబ్బదిరెండు కళలును, మనస్తత్త్వమునందు అరువదినాలుగు కళలును (ఇవిసోమునకుచేరినవి) మొత్తము మూడువందల నరువదియారును.

—•—

పాతాళాదుల వివరము.

శ్రీవాయుపురాణము - భువనవిన్యాసము - అధ్యాయం ౫౦ - పుట ౭౨

దశయోజనసాహస్రమేకభౌమం రసాతలం। సాధుభిః పరివిఖ్యాత మేకైకం బహువిస్తరం॥ ౧౦ ॥ ప్రథమ మతలంచైవ సుతలంతు తతః పరం। తతః పరతరం విద్యాద్వితలం బహువిస్తరం॥ ౧౧ ॥ తతోగభస్తలం నామపరంతశ్చ మహాతలం। శ్రీతలంచ తతః ప్రోక్తః పాతాళం సప్తమం స్మృతం॥ ౧౨ ॥ కృష్ణభౌమంచ ప్రథమం భూమిభాగంచ కీర్తితం। పాండుభౌమం ద్వితీయంతు తృతీయం రక్తమృత్తికం॥ ౧౩ ॥ పీతభౌమం చతుర్థంతు పంచమం శర్కరాతలం। షష్ఠం శిలామయం చైవ సౌవర్ణం సప్తమంతలం॥ ౧౪ ॥

శ్రీమద్భాగవతము - పంచమస్కంధము - అధ్యా. ౨౪

ఉపవర్ణితం భూమేర్యథా సన్నివేశావస్థానం- అవనేరప్యధస్తాత్సప్త భూవివరాః - ఏకైకశో యోజనాయుతాంతరేణా యామవిస్తారేణోపక్లప్తాః - అతలం

వితలం సుతలం రసాతలం తలాతలం మహాతలం మహాతలం పాతాళమితి॥ ౫॥ ఏతేషు హి బిలస్వర్గేషు స్వర్గాదప్యధిక కామభోగైశ్వర్యానందభూతిభిః విభూతి సుసమృద్ధ భవనోద్యాన క్రీడావిహారేషు దైత్యదానవ కాద్రవేయాః నిత్యప్రముదితానురక్త కళత్రాపత్య బంధుసుహృదనుచరాః గృహపతయ ఈశ్వరాదప్యప్రతిహత కామమాయాః వినోదానివసంతి॥ ౬॥ యేషుమహారాజ మయేన మాయావినాభినిర్మితాః పురోనానామణి ప్రవర ప్రవేకక విరచిత విచిత్రభవన ప్రాకారగోపుర సభాచైత్యచత్వరాదిభిర్నానా సురమిధున పారావత శుకశారికాకీర్ణ కృత్రిమభూమిభి ర్వివరేశ్వర గృహోత్తమైః సమలం కృతాశ్చకాసంతి॥ ౭॥ ఉద్యానాని చాతితరాం మన ఇంద్రియానందిభిః కుసుమ ఫలస్తబక సుభగకిసల యావనతరుచిర విటపినాం కనకలతాంగా లింగితానాం – శ్రీభిస్సముదిత మిధున వివిధ విహంగకుల కోలాహల జలాశయానాం అమలబల పూర్ణానాం ఝషాకులోల్లంఘనక్షుభిత నీరనీరజకుముద కువలయ కహ్లార నీలోత్పల లోహిత శతపత్రాది వనేషు కృతనికేతనానాం – ఏకవిహారాకుల మధుకర నికరాణాం మధురవివిధ స్వరాదిభి రింద్రియోత్సవై రమరలోక శ్రియమతిశయితాని॥ ౮॥ యత్రహవా వనభయ మహోరాత్రాదిభిః కాలవిభాగై రుపలక్ష్యతే- యత్రమహాహిప్రవర శిరోమణయ స్సర్వం శార్వరం తమః ప్రబాధంతే॥ ౯॥ నవాఏతేషు వసతాం దివ్యౌషధి రస రసాయనాశన పానస్నానాది భిరాధయోవ్యాధయః పరిపతిత జరాదయశ్చ దేహవైవర్ణ్య దౌర్గంధ్య స్వేదక్లమ గ్లానిరితి వయోవస్థాశ్చ న భవంతి॥ ౧౦॥ నహితేషాం కల్యాణానాం ప్రభవతి కుతశ్చన మృత్యుర్వినా భగవత్తేజ సశ్చక్రాపదేశాత్ యస్మిన్ ప్రవిష్టే సురవధూనాం ప్రాయః పుంసవనాని భయాదేవ స్రవంతి పతంతిచ॥ ౧౧॥

భూలోకమునకు గ్రిందుగా నేడుభూవివరములుగలవు. అందొక్కొక్కటి పదివేలయోజనముల యొన్నత్యమును నంత వెడల్పును దైర్ఘ్యమునుగలిగి యొప్పుచున్నది. భూలోకాదులకంటెను సర్వవిషయాదులధిక భోగాధికములుగనున్నవి. స్వర్గమునకంటె అత్యధిక సుఖానంద భోగ్యభూములుగా నుండుటచేత వీటికి బిలస్వర్గములనుపేరుగలిగెను. అవిక్రమముగా (౧) అతలమనియు, (౨) వితలమనియు (౩) సుతలమనియు, (౪) రసాతలమనియు, (౫) తలాతలమనియు, (౬) మహాతలమనియు, (౭) పాతాళమనియుం జెప్పంబడుచున్నవి. ఈబిలస్వర్గములందు స్వర్గాదులకంటె నధికముగ కామభోగాదులుగలవు. వీనియందున్న యైశ్వర్యము స్వర్గాదులందు లేదు. వీనియందున్న యానందసమృద్ధియు, విభూతియుందక్కినవాని

యం దరుదు. ఇవి సర్వవస్తు సమృద్ధములగు మణిమయమందిరములచేతను నుద్యా
నవనములచేతను క్రీడాస్థానములచేతను, బ్రకాశించుచున్నవి. ఇచ్చటదైత్యదా
నవ గదూత్రసంతతులు వసింతురు. వారలు సంతతానందమును ననురాగమునుగలిగిన
భార్యాజనమును, నపత్యములును, బంధువులును, మిత్త్రులును, ననుచరులును గలిగి
సేవనలతో మదించిన గృహపాలకులుగలిగియుందురు. వారలకోర్కె లీశ్వరునికైనఁ
బ్రతిహతములు కానేరవు. వారుసర్వదా మాయావినోదులయి వర్తించుచుందురు.
మహామాయాబలవంతుఁడగు మయుడు నానావిధ విశేషసౌకర్యంబులుగఁ బురంబు 7
లను నిర్మించె. ఆపురములు నానావిధ రత్నశ్రేష్ఠములచే విరచితములగు విచిత్ర
భవనములచేతను, బ్రాకారముచేతను, గోపురములచేతను, సభామందిరములచేతను,
రథ్యావృక్షములచేతను, గవాటములచేతను, నాగ రాక్షస మిథునములచేతను
బావురములకును, శుకశారికాది పక్షులసమూహముల కాటపట్టగు కల్పితభూముల
చేతను అధిపతులచేతను నలంకృత బింబస్వర్గములయి విరాజిల్లుచున్నవి. అందు బహు
సుందరములగు నుద్యానవనంబులుగలవు. అందలివృక్షములు లతాసుమ గుచ్ఛ
ములచేతను వంగినవై సుందరములయి బ్రకాశించుచున్నవి. అందున్న పద్మాకర
ములు జతలుగట్టి విహరించుచున్న నానావిధ విహంగకోలాహల ధ్వనులచే నొప్పుచు,
నిర్మలజలపూరితములయి మత్స్యాదుల విహారములచేఁ జలించుచుండును. అందలి
జలములందున్న పద్మములును, గలువలును, దెల్లగలువలును, నెఱ్ఱగలువలును,
నీలోత్పలములును, నెఱ్ఱవిపద్మములు మొదలగువాని సమూహములతో శోభితము
లైయుండును. ఆపద్మవనములందు బలువిధములు విహరించుచున్న మధుకరబృం
దములు ఝుంకారములచే మనోహరములయి సకలేంద్రియముల కానందముఁ గొస
గుచుండును. అట్టియుద్యానంబులచే నివి స్వర్గాదులను మీఱుచున్నవి. అచ్చటి
వారలు చిరకాలజీవులయి యుండుటచేఁ గాలమున కవయవభూతములగు నహో
రాత్రాదులచే భయపడ నవసరములేదు అచ్చట నహోరాత్రముల విభజించు
వెలుఁగునిచ్చు సూర్యాదులు లేకపోయినను, మహాసర్పముల ఫణామండలములందు
వెలయురత్నములు కాంతిసంతతులచే జీకట్లను దఱుముచున్నవి. సూర్యకాంతి
లేనందునఁ గర్మల ప్రసంగములులేవు. అచ్చటివారు దివ్యౌషధములసేవించి
రసాయనములఁ ద్రావి స్నానాదులు నాచరించినవారగుటచే వారికి మనఃపీడయు,
రోగములును, శరీరపు ముడుతలు, తలనెఱయుటయు, ముదుపలితనము మొదలగు
నవిలేవు. దేహవైవర్ణ్యము, దుర్వాసన, చెమ్మట, శ్రమ, నిరుత్సాహము మొదల

గునవి సంభవింపనేరవు. శ్రీవిష్ణుచక్ర భయకంపాదులుతప్ప నెద్దానిభయమును లేదు. విష్ణుచక్రముతోనే వారలకు మృత్యుభయమున్నది. కావున నాచక్రమన్నవారెంతయోభయపడుదురు. ఒకప్పుడాచక్రము ప్రవేశించెనేని భయాతిరేకముచే నచ్చటి స్త్రీలగర్భములు నేలబడుచుండును. ఇదెపుడువచ్చునోయని కలవరించుచుండురు.

ఈసప్తపాతాళములు నేడువిధములుగాగల భూములుగానున్నవి. (౧) కృష్ణభూమి, (౨) పాండుభూమి, (౩) రక్తమృత్తిక, (౪) పీతభూమి, (౫) శర్కరభూమి (మొరపనేల) (౬) శిలామయభూమి, (౭) సౌవర్ణభూమిగ నున్నది.

ఈబిలస్వర్గభూము లనుభవించువారలు తపోవిశేష పుణ్యమూర్తులుగా నున్నవారలు. వీరలకుపరిలో స్వర్గలోక తేజోభూతములోనేల స్థానము లేకపోయెనని శంకించవచ్చును. వీరలు రాజస తామస గుణప్రధానులైనందుచేత వారితపస్సులు నట్టివిగానుండుటచేత స్వర్గానుభవమునకుఁ గొంతకాలము పరిపక్వదశనొంద నిచ్చట ప్రత్యేకించి సర్వసుఖసంపత్తితో నియమితులైరి. వీరలు మరొకకల్పమందు స్వర్గలోకమున కధికారులుకాగలరు. ఇందుకుబలిచక్రవర్తి యీలోకనివాసిగా నుండుటచేత విశదమగుచున్నది. వీరలు సర్వవిధముల దేవతలనుమించిన తపస్సంపన్నులుగాని గుణభేదములతో నీలాగున ప్రకృతమీకల్పములో నిదివఱకు నియంతలుగా నున్నవారలుండుటచేతను, వీరికిపరిపక్వకాలమునకుఅవధిగా నంతరాళములో భగవన్నియామకముగానున్నారు. కొన్నివిషయాదుల నాలోచించితే స్వర్గమునకంటె నధికములుగా నేయున్నవి.

—o—

అతలము.

శ్రీమద్భాగవతము పంచమస్కంధం అధ్యాయం ౨౪.

శ్లో॥ అథాతలే మయపుత్రో బలోనామాసురో నివసతి- యేనహవా ఇహ సృష్టాః షణ్ణవతీర్మాయాః కాశ్చనాద్యాపి మాయావినోధారయంతి- యస్యచ జృంభమాణస్యముఖతస్త్రియ స్త్రీగణా ఉదపద్యంత- తాస్స్వైరిణ్యః కామిన్యః పుంశ్చల్యఇతి- యానైర్బిలయానం ప్రవిష్టం పురుషం రసేన హాటకాఖ్యేన సాధయిత్వా స్వవిలాసావలోకనాను రాగస్మిత సల్లాపోప గూహనాదిభిస్స్వైరం కిల రమయంతి॥ ౧౨ ॥ యస్మిన్నుపయుక్తే పురుష ఈశ్వరోహం సిద్ధోహ మిత్యయుత

మహాగజబల మాత్మానమతిమన్యమానః కత్థతే మదాంధఇవ॥ ౧౩ ॥

శ్రీ వాయుపురాణము భువనకోశవిన్యాసము అధ్యాయము ౫౦.

ప్రథమేతు తలేఖ్యాత మసురేంద్రస్య మందిరం। నముచేరింద్ర శత్రోర్హి మహానాదస్య చాలయం॥ ౧౪ ॥ పురంచశంఖకర్ణస్య కబంధస్యచ మందిరం। నిష్కులాదస్య చపురం ప్రహృష్ట జనసంకులం॥ ౧౫ ॥ రాక్షసస్యచ భీమస్యశూల దంతిస్యచాలయం। లోహితాక్ష కలింగానాం నగరం శ్వాపదస్యతు॥ ౧౬ ॥ ధనంజయస్యచపురం మాహేంద్రస్య మహాత్మనః। కాళియస్యచ నాగస్యనగరం కల సస్యచ॥ ౧౭ ॥ ఏవంపుర సహస్రాణి నాగదానవ రక్షసాం। తలేజ్ఞేయాని ప్రథమే కృష్ణభౌమే నసంశయః॥ ౧౮ ॥

అతలమందు మయపుత్రుడు బలుండనువాఁడు ప్రబలుఁడుగ నున్నాఁడు. అతఁడు మహామాయావి. మాయలు తొంబదియారుగలవు. ఇవి వీనికి స్వాధీనములు వాఁడావులింపగా వానినోటినుండి మూడు స్త్రీ గణములు పుట్టినవి. వారు స్వైరిణు లనియుఁ, గామినులనియు బుంశ్చలులనియు, నామములుగలవారు. స్వజాతివారితోఁ గ్రీడించువారు స్వైరిణులనఁబడుదురు. స్వేతరజాతి సంభవులతోగూడ విహరించు వారు కామినులనఁబడుదురు. అట్లు విహరించుటలో మతి చాంచల్యము గలవారు పుంశ్చలులు ఆస్త్రీగణములు బిలమును బ్రవేశించి వచ్చిన పురుషుని హాటకమను రసాయనముచే సంభోగసమర్థునిగా జేసికొని తమ విలాసావలోకనములచేతను, నను రాగ సూచకమగు మందహాసములచేతను, రహస్య సంభాషణములచేతను నాలింగ నాదులచేతను, స్వవశునిగాఁచేసుకొని వానితో రమించుచుందురు. ఆహాటకరసము నిరుపమ ప్రభావము గలది. దీని నుపయోగించిన పురుషుఁడు బది వేల దిగ్గజముల బలము లేక సహజబలముగలిగి మదాంధుడై తానేయీశ్వరుఁడనియు, సిద్ధుఁడనియు, శ్లాఘించుకొనుచుండును. ఈలాగున మదాంధుడై రమించుచుండును. ఇది భూలోక ప్రభావము.

ఈచోట మొదట నసురేంద్రునిపురంబు గలదు. ఆపయివరుసగ నముచి, శంఖకర్ణ, కబంధ, నిష్కులాద, శూలదంత, లోహితాక్ష, ధనంజయ, కాళియాది నామములుగల నాగులపురంబులు మనోహరంబులైయుండు. వీరందరు దేవేంద్ర శత్రువులు. మరియు నాగదానవ పురసహస్రంబులుండును. ఇయ్యది కృష్ణభూమి యనఁబడును.

వి త ల ము,

శ్రీమద్భాగవతము - పంచమస్కంధము - అధ్యా. ౨౪

తతోఽధస్తా ద్వితలే హరో భగవాన్ హాటకేశ్వరః స్వపార్షద భూతగణావృతః ప్రజాపతిసర్గోప బృంహణాయ భవాన్యా సహమిధునీ భూయాస్తే- యతః ప్రవృత్తా సరిత్ప్రవరా హాటకీనామభవయో ర్వీర్యేణ- యత్రచిత్రభానుర్మాతరిశ్వనా సమిధ్యమాన ఓజసాపిబతి- తన్నిష్ఠ్యూతం హాటకాఖ్యం సువర్ణం భూషణేన సురేంద్రా వరోధేషు పురుషాస్సహ పురుషీభిర్ధారయంతి॥ ౧౪ ॥

శ్రీవాయుపురాణము - భువనకోశము - అధ్యా. ౫౦

శ్లో॥ ద్వితీయోఽపి తలేవిప్రాదైత్యేంద్రస్య సురక్షసః। మహాజంభస్యచతథా నగరం ప్రథమస్యతు॥ ౨౦ ॥ హయగ్రీవస్యకృష్ణస్య ని కుంభస్యచ మందిరం। శంఖాఖ్యయస్య చ పురంనగరం గోముఖస్యచ॥౨౧॥ రాక్షస్యచ నీలస్య మేఘస్య క్రథనస్యచ। పురంచ కురుపాదస్య మహోష్ణీషస్య చాలయం॥ ౨౨ ॥ కంబళస్య చ నాగస్య పురమశ్వతరస్యచ। కద్రూపుత్రస్యచపురం తక్షకస్యమహాత్మనః॥ ౨3 ॥ ఏవంపుర సహస్రాణి నాగదానవ రక్షసాం। ద్వితీయేస్మిన్ తలేవిప్రాః పాండుభూమావనసంశయః॥ ౨౪ ॥

వితలమందు భగవంతుండగు రుద్రుడు హాటకేశ్వరుడను నామముధరించి తనభక్తులగు ప్రమధగణములచే సేవింపఁబడుచుండును. బ్రహ్మచే ప్రజావృద్ధిని జేయుమని యాజ్ఞాపించఁబడిన రుద్రుండు సృష్టిని వృద్ధిచేయఁగోరి భవానీదేవితోఁ గ్రీడించుచుండెను. వారట్లు మిధునకర్మ మొనర్చుచుండగా వారివీర్యము ప్రవాహరూపముగా బాటిహాటకినీయను నదియయ్యె. అగ్నిహోత్రుఁడు వాయు ప్రసారమువలన దీప్తుండయి తనబలముచే దానినిభక్షించి యుమ్మివేయగా నది హాటకమనెడుపేరుతో సువర్ణనది యయ్యెను. నివాసులగు స్త్రీపురుషు లా సువర్ణముతో నాభరణములు చేయించుకొని యలంకరించుకొనుచుందురు. ఈ కారణము చేత హాటకేశ్వరుండనెడి నామము నీశుఁడు దాల్చెను. దీనినిదేవతావనితలుగూడ ధరించిరి. ఇందుకు చిదంబరనటతంత్రములో "ఆకాశేతారకాలింగం పాతాళేహాటకేశ్వరం, మర్త్యలోకే మహాకాళం దృష్ట్వాముక్తి మవాప్నుయాత్"అని భూరాదిలోకత్రయ లింగమాత్రదర్శనము చేతనే జీవన్ముక్తికూడ చెప్పబడి ప్రమాణమగు చున్నది.

రెండవయధోలోకంబగు వితలము దైత్యరాక్షస నిలయంబు. అందు మొదటి పురము మహాజంభునిది. ఆపయి నికుంభునిపురంబుగలదు. దానితరువాత గోముఖుని శంఖాఖ్యపురంబొప్పును. పిదప క్రోధన, కురుపాదాది రాక్షసపురములు. కంబళ, అశ్వతరతక్షక నాగాదుల పట్టణములుకలవు. ఇట్లునాగదానవ పురసహస్రంబులుగలిగి పాండుభూమియందా వితలంబు ప్రకాశించు.

—o—

సుతలము.

శ్రీమద్భాగవతము పంచమస్కంధము అధ్యాయము ౨౪.

శ్లో॥ తతోఽధస్తాత్సుతలే ఉదారశ్రవాః పుణ్యశ్లోకో విరోచనాత్మజోబలిః భగవతా మహేంద్రస్య ప్రియంచికీర్షమాణేనాదితేర్లబ్ధకాయో భూత్వావటుర్వామన రూపేణ పరాక్షిప్తలోకత్రయో భగవదనుకంపయైవ పునః ప్రవేశితః- ఇంద్రాదిష్వవిద్యమానయా, సుసమృద్ధయా శ్రియాభిజుష్టః స్వధర్మేణారాధయంస్తమేవ భగవంత మపగత సాధ్వస ఆస్తేఽధునాపి॥ ౧౮॥ నోఏవైతత్సాక్షాత్కారో భూమిదానస్య యత్తద్భగవత్యశేషజే- అశేష జీవనికాయానాం జీవభూతాత్మభూతేపరమాత్మని వాసుదేవే తీర్థతమేపాత్ర ఉపపన్నే- పరయా శ్రద్ధయా పరమాదర సమాహితమనసా సంప్రతిపాదితస్య సాక్షాదపవర్గ ద్వారస్య యద్బిల నిలయైశ్వర్యమ్॥ ౧౯ ॥ యస్యహావావ- క్షుతపతన ప్రస్ఖలనాదిషు వివశ స్సకృన్నామాభి గృణన్ పురుషః కర్మబంధన మంజసా విధునోతి- యస్యహైవ ప్రతిబంధనం త్వహముముక్షవోన్యథైవోపలభ్యంతే- తద్భగవతో భక్తానాం సర్వేషా మాత్మనామాత్మదే - ఆత్మతమే॥ ౨౦ ॥ నైవభగవాన్నూనమముష్యానుజగ్రాహ - యదుతపునరాత్మానుస్మృతిమోషణం మాయామయభోగైశ్వర్యమే వాతనుతేతి॥ ౨౧ ॥ యత్తద్భగవతాఽనధిగతా న్యోపాయేన యాచ్ఞాచ్ఛలే నాపహృత స్వశరీరావశేషిత లోకత్రయః వరుణపాశైశ్చ సంప్రతిముక్తః- గిరిదర్యాం చాపవిద్ధ ఇతి హోవాచ భగవాన్ బలిః॥ ౨౨ ॥ నూనంబతాయం, భగవానర్థేషు ననిష్ణాతో యోఽసావింద్రోయస్య సచివో మంత్రాయ వృతఏకాంతతో బృహస్పతిః- తమతిహాయస్వయ ముపేంద్రేణాత్మాన మయాచతాత్మనశ్చాశిషోనో ఏవైతద్దాస్య మతిగంభీర వయసః కాలస్య మన్వంతర పరివృత్తం కియ

శ్లోకత్రయ మిదం॥ ౨౦ ॥ యస్యానుదాస్య మేవాస్మత్పితామహః కిలవరేణ్యస్య పితృవ్యం యదుతా కుతో భయం పదం దీయమానం భగవతో పరతేస్వపి తరి॥ ౨౧ ॥ తస్య మహానుభావస్యాను పథమల మమృదితకషాయః కోవాస్మద్విధః పరిక్షీణః భగవదనుగ్రహము పజిగమిషతీతి॥ ౨౨ ॥ తస్యానుచరితము త్తరస్మాద్విస్తరిష్యతే- యస్యభగవాన్ స్వయమఖిల జగద్గురుర్నారాయణో ద్వారిగదాపాణి రవతిష్ఠతే- నిజజనానుకంపిత హృదయః- యేనాంగుష్ఠేన పదాదశకంధరో యోజనాయుతాయుతం దిగ్విజయ ఉచ్చాటితః॥ ౨౩ ॥

శ్రీ వాయుపురాణము భువనకోశము అధ్యా. ౪౦

తృతీయేతు తలేఖ్యాతః ప్రహ్లాదస్య మహాత్మనః। అనుహ్లాదస్య చపురం దైత్యేంద్రస్యమహాత్మనః॥ ౨౪ ॥ తారకాఖ్యస్య చపురం పురంత్రిశిరసస్తథా। శిశుమారస్య చపురం హృష్టపుష్ట జనాకులం॥ ౨౬ ॥ చ్యవనస్యచ విజ్ఞేయం రాక్షస స్యచమందిరం। రాక్షసేంద్రస్య చపురం కుంభిళ స్యఖరస్యచ॥ ౨౭ ॥ విరాధస్యచ క్రూరస్య పురముల్కాముఖస్యచ। హేమకస్యచ నాగస్యతథా పాండురకస్యచ॥ ౨౮ ॥ మణిమంత్రస్య చపురం కపిలస్య చమందిరం। నందస్య చోరగపతేర్విశాలస్యచ మందిరమ్ ఏవం పురసహస్రాణి నాగదానవరక్షసాం। తృతీయేఽస్మింస్తలే విప్రాఃపీత భూమౌ నసంశయః॥ ౩౦ ॥ భాగవతాగ్రగణ్యుండును విపులకీర్తివంతుండును విరోచనుని కుమారుండునగు బలిచక్రవర్తి సుతలమందుఁ బ్రకాశించుచున్నాఁడు. ఇంద్రాదులకు సైతములేని యైశ్వర్యములతో వెలయుచు భయరహితుండై స్వధర్మముచే భగవంతు నారాధించుచు నిప్పటికిని వర్తించుచున్నాఁడు. పూర్వము బలిచక్రవర్తి త్రిలోకములను జయించి నిరంకుశముగాఁ బరిపాలించుచుండెను. అంత భగవంతుడగు విష్ణువు దేవేంద్రునకుఁ బ్రియముననర్పఁదలచిఁ తానదితి గర్భమున వామనుఁడయి యుదయించి బ్రహ్మచారి వేషముఁ దాల్చి లోకత్రయము లతనివలన దీసుకొని యతని సాత్వికోదార సుగుణములకు మిక్కిలి దయగలవాఁడై సుతలమందుండ నియమించెను. అది మొదలతఁ డా భగవంతు నారాధించుచుఁ నందే యున్నాఁడు. భగవదవతారమూర్తియగు వామనుని కిట్టి మహాసాత్వికదానముఁ చేసిన మహాత్యాగ తపస్వికి నీసుతలసుఖ నివాస మెంతటిది! నిరతిశయాపవర్గమే ముఖ్యఫలముగాను యిది ఫలముకానేరదు. ఇతఁడు తన ప్రారబ్ధకర్మశేష ఫలమును గొంతకాల మనుభవింపవలసి యున్నందుచేత నీసుతలమందుండ భగవంతుఁడు నియమించెను. ఇది భగవదాజ్ఞగా శిరసావహించి ఇచట

నిరంతర భగవదారాధన పరాయణుండై బలి నిలిచెను. ఇంతకు మించిన ఐశ్వర్యమే లేదు. ఇది శాశ్వతైశ్వర్య ద్వారము. ఇది కేవల సర్వసన్యాసస్థితిని జ్ఞానమేకాని వేరుకాదు. ఇది సమాధిస్థితికాని వేఱుగాదు. ఇట్టి మహా పరమపవిత్ర జ్ఞానికి విషయసుఖము లెంతటివి? బ్రహ్మాద్యాధిపత్యముగూడ దీనిముందెంత? భక్తికిని జ్ఞానమునకును భేదమే లేదు. ఇతడు ప్రహ్లాదుని మనుమఁడు గాన వేఱుగాఁ జెప్పవలెనా? కల్పాంతమందు నింద్రపదవికి రాఁబోవును. అందుచేత నిచ్చట కాలము గడుపుచున్నాఁడు. నిఖిల జగద్గురుఁడును, భగవంతుడునగు శ్రీ మహావిష్ణువు గదాపాణియై తనకుఁ బరమభక్తుఁడయిన బలియందనుగ్రహంబు గలవాఁడయి యాతని ద్వారమును సర్వదా కాచుకొనియున్నాడు. ఒకనాఁడు దిగ్విజయార్థము రావణుం డచ్చటికి వచ్చి యాద్వారమును జొచ్చుచుండగాఁ దనకాలి అంగుష్ఠముచే విష్ణువు పదివేలయోజనముల దూరము పడునట్లు మీటివైచెను. బలిచక్రవర్తియొక్క మహిమాతిశయముల నెవరు వర్ణింతురు?

మూడవది సుతలము. ఇది వితలమునకుఁ గ్రిందిభాగమున నుండును. ఇందు మహాత్ముండును బ్రహ్లాదుని పౌత్రుండునునగు బలిపురంబు కడుశోభాయమానంబుగ నుండును. పిమ్మట తారకుని నగరంబుండు తరువాత శిశుమార, కుంభిక, ఖర, విగా, ధోల్కాముఖాద రాక్షసపురంబులును, హేమక, పాండురిక, మణిమంత్రి, కపిల, నందాది నాగులపురములు గలవు. ఇట్లు రాక్షసనాగపుర సహస్రంబులుగలిగి పీతభూమియైన సుతలము కనులపండువై యుండును.

—o—

తలాతలము.

శ్రీమద్భాగవతము - పంచమస్కంధము - అధ్యాయ. ౨౪

తతోఽధస్తాత్తలాతలే మయోనామ దానవేంద్రస్త్రిపురాధిపతిర్భగవతా త్రిపురారిణా త్రిలోక్యాశ్శం చికీర్షుణా నిర్దగ్ధ పురత్రయస్తత్ప్రసాదాల్లబ్ధపదో మాయావినామాచార్యో మహాదేవేన పరిరక్షితో విగత సుదర్శన భయోమహీయతే.౨౮।

శ్రీవాయుపురాణము - భువనకోశము - అధ్యా. ౫౦

చతుర్థేదైత్యసింహస్య కాలనేమే ర్మహాత్మనః। రజకర్ణస్య చ పురంనగరం

కుంజరస్యచ॥ 30 ॥ రాక్షసేంద్రస్య చ పురం సుమాలేర్బహువిస్తరం। ముంజస్య లోకనాథస్య వృకవక్త్రస్యచాలయం॥ 32 ॥ బహుయోజన సాహస్రం బహుపక్షి సమాకులం। నగరంవైనతేయస్య చతుర్థేzస్మిన్ రసాతలే॥ 33 ॥

సుతలంబునకుఁ గ్రిందిభాగమున తలాతలంబుకలదు. అందుమయుఁడను దానవేంద్రుఁడు గలఁడు. వాఁడాలోకవాసులచేఁ బూజింపబడుచుండును. వాడ త్రిపురముల కధిపతియైయుండెడివాఁడు. లోకరక్షకుండును భగవంతుండునునగు రుద్రుండు పురత్రయమును బూర్వముదహించె. అప్పుడు మయుండు మిక్కిలి వేడుకొనగా నతనియందనుగ్రహించి రుద్రుండతని కాతలాతలము నొసంగి చక్రము వలని భయమునుబాపె. అందుచేతమయుఁడు నిర్భీకుండయి సుఖవంతుఁడయి యిందునివసించుచున్నాఁడు.

ఇందుమొదట కాలనేమిపురంబుగలదు. పిమ్మట కుంజరుని పురంబుండు. క్రమముగ ముంజసుమాల్యాదుల పురంబులుండు. ఆపురంబులు బహుపక్షిసమాకులంబై బహుయోజన విస్తారంబైయుండు. చతుర్థమంబగు నింటు వైనతేయునగరంబు ననన్యసామాన్యంబై ప్రకాశించుచుండును.

మ హా త ల ము.

శ్రీమద్భాగవతము - పంచమస్కంధము - అధ్యా. ౨౪

శ్లో॥ తతోఽధస్తాన్మహాతలే కాద్రవేయాణాం నైకశిరసాం క్రోధవశానాం గణః- కుహక- తక్షక- కాళీయ- సుషేణాది ప్రధానా మహాభోగవంతః - పత త్రిరాజాధిపతేః పురుషోత్తమవాహా దనవరత ముద్వేజమానాః స్వకళత్రాపత్యసుహృత్కుటుంబసంగేన క్వచిత్ప్రమత్తావిహరంతి॥ ౨౫ ॥

శ్రీవాయుపురాణము - భువనకోశము - ౫౧.

శ్లో॥ పంచమే శర్కరాఖ్యే బహుయోజన విస్తృతే। విరోచనస్య నగరం దైత్యసింహస్య ధీమతః॥ 34 ॥ వైడూర్యస్యాగ్నిజిహ్వస్యహిరణ్యాక్షస్యచాలయం పురంచ విద్యుజ్జిహ్వస్య రాక్షసస్యచ ధీమతః॥ 35 ॥ మహామేఘస్య చ పురం రాక్షసేంద్రస్యశాలినః। కర్మారస్య చ నాగస్య స్వస్తికస్య జయస్యచ॥ 36 ॥ ఏవం పురసహస్రాణి నాగదానవరక్షసాం॥

తలాతలాధోభాగమున మహాతలమున్నది. అందు గద్రూసంభూతులు ననేక శిరస్కులు నగు సర్పసమూహములుగలవు. ఇవి క్రోధస్వరూపములు. ఆసర్పగణము (౧) కుహకుఁడు, (౨) తక్షకుఁడు, (౩) కాళియుఁడు, (౪) సుషేణుఁడు మొదలగువారు ప్రధానులు. వారుదీర్ఘకాయములతో నొప్పుచున్నారు. వారు పరమ పురుషుండగు వాసుదేవునకు వాహనమగు గరుడునివలన నెల్లప్పుడును భయమందుచు, దమభార్యలందును, సంతానములందును, స్నేహితులందును, నధికాసక్తిగలవారయి ప్రమత్తులయి విహరించుచుందురు.

ఇయ్యది శర్కరాభూమి. బహుయోజన విస్తీర్ణమైయుండును. ఇందువిరోచన, హిరణ్యాక్ష, విద్యుజ్జిహ్వ, మహామేఘాది రాక్షసపురంబులు, జయాది నాగపురంబులు నుండును.

—♦—

రసాతలము.

శ్రీమద్భాగవతము - పంచమస్కంధం - అధ్యా, ౨౪.

తతోఽధస్తాద్రసాతలే దైతేయా దానవాః పణయో నామ నివాతకవచాః కాలేయా హిరణ్యపుర నివాసిన ఇతి విబుధ ప్రత్యనీకా ఉత్పత్త్యా మహౌజసో మహాసాహసినో భగవతః సకలలోకాను భావస్య హరేరేవ తేజసా ప్రతిహత బలావలేపా బిలేశయా ఇవనివసంతి- యేవై సరమ యేంద్రదూత్యా వాగ్భిర్మంత్రవర్ణాభి రింద్రాద్బిభ్యతి॥ ౨౯ ॥

శ్రీవాయుపురాణము - భువనకోశము - అధ్యా. ౫౦

శ్లో॥ షష్ఠేతలే దైత్యపతేః కేసరేర్నగరోత్తమం। సుపర్వణః సులోమ్నశ్చ నగరం మహిషస్యచ। రాక్షసేంద్రస్య చ పురముత్క్రోశస్య మహాత్మనః॥ ౩౮ ॥ తత్రాస్తే సురసాపుత్రః శతశీర్షో ముదాయుతః। కశ్యపస్య సుతః శ్రీమాన్ వాసుకిర్నామ నాగరాట్॥ ౩౯ ॥ ఏవంపురసహస్రాణి నాగదానవరాక్షసాం। షష్ఠే తలేఽస్మిన్ విఖ్యాతే శిలాభౌమే రసాతలే॥ ౪౦ ॥

మహాతలమున కధోభాగమున రసాతలమున్నది. అందు దితిసంతతివారు నివసించుచున్నారు. వారలంకరింపఁబడిన ఫణములచే నొప్పియున్నారు. వారు

(౧) నివాతకవచులనియు, (౨) కాలకేయులనియు (3) హిరణ్యపురవాసులనియు మూడు తెగలవారైయుందురు. వారు దేవతలకు శతృవులై వర్తించుచుందురు. వారుపుట్టువుచేతనే మహాబలవంతులు. వారెక్కుడుసాహసముగలవారు. సర్వలోకములందును బ్రభావముగల నారాయణుని చక్రముచే బ్రతిహతబలులై సర్పముల చందమున వర్తించుచుందురు. ఇంతియుగాక యింద్రదూతికయగు సరమ పలికిన మంత్రవర్ణరూపములగు వాక్కులకును నిందునకును భయమందుచుందురు. దేవతల హవిర్భాగముల నాశించి అడ్డగించినవారై గరుత్మంతునితో హతులైరి. మంత్రము "హతాఇంద్రేణ పణయః శయధ్వమితి"

ఆరవదిరసాతలము. ఇయ్యది మహాతలమునకుం గ్రిందిభాగముననుండును. ఇందు కేసరియను రాక్షసరాజు పురంబువెలయును. పిమ్మట సులోమ్ను, మహిషో త్క్రోశ, సురసాత్మజాదిదానవుల పురంబులు, వాసుక్యాదినాగనాథుల పురంబులొప్పుచుండును. దానవనాగపుర సహస్రంబులెంతయు మనోజ్ఞంబులైయుండును. ఇయ్యది శిలాభూమియన నొప్పుచుండును.

—♦—

పా తా ళ ము,

శ్రీవాయుపురాణ - భువనవిన్యాసం - అధ్యా. ౫౦ - పుట. ౭౨

శ్లో॥ సప్తమేతు తలేజ్ఞేయం పాతాళే సర్వపశ్చిమే। పురం బలేః ప్రముదితం నరనారీసమాకులం॥ ౪౧ ॥ ఆసురాశీవిషైః పూర్ణముద్ధృతై ర్దేవశతృభిః। ముచుకుందస్యదైత్యస్యాతత్రైవ నగరంమహత్॥ ౪౨॥ అనేకై ర్దితిపుత్రాణాం సముదీర్ణైర్మహాపురైః॥ తత్రైవనాగ నగరైబుద్ధిమద్భిః సహస్రశః॥ ౪3 ॥ దైత్యానాం దానవానాంచ సముదీర్ణైర్మహాపురైః। ఉదీర్ణై రాక్షసావాసై రనేకైశ్చ సమాకులం॥ ౪౪ ॥ పాతాళాంతే చవిప్రేంద్రా విస్తీర్ణే బహుయోజనే। ఆస్తేరక్తారవిందాక్షో మహాత్మాహ్యజరామరః॥ ౪౫ ॥ ధౌతశంఖోదర వపుర్నీలవాసా మహాభుజః విశాలభోగో ద్యుతిమాంశ్చిత్రమాలా ధరోబలీ॥ ౪౬ ॥ రుక్మశృంగారధాతేన దీప్తాస్యేన విరాజితా। ప్రభుర్ముఖసహస్రేణ శోభతేవై సకుండలీ॥ ౪౭ ॥ సజిహ్వా మాలయా దేవోలోలజ్వాలానలార్చిషా। జ్వాలమాలా పరిక్షిప్తః కైలాస ఇవ లక్ష్యతే॥ ౪౮ ॥ సతునేత్ర సహస్రేణ ద్విగుణేన విరాజతా। బాలసూర్యాభితా

మేరిణశోభతే స్నిగ్ధమండలః॥ ౪౯ ॥ 'తస్యకుందేందువర్ణస్య అక్షమాలావిరాజతే। తరుణాదిత్యమాలేవ శ్వేత పర్వతమూర్ధని॥౫౦॥ జటాకరాళో ద్యుతిమాన్ లక్ష్యతే శయనాసనే। విస్తీర్ణ ఇవమేదిన్యాం సహస్రశిఖరోగిరిః॥ ౫౧ ॥ మహాభోగైర్మహాభాగైర్మహానాగైర్మహాబలైః। ఉపాస్యతే మహాతేజా మహానాగపతిః స్వయం॥ ౫౨॥ సరాజా సర్వనాగానాం శేషోనామ మహాద్యుతిః। సావైష్ణవీ బాహ్యాతనుర్మర్యాదాయాం వ్యవస్థితా। ౫౩ । ,సప్తైవమేతే కధితా వ్యవహార్యారసాతలాః। దేవాసుర మహానాగ రాక్షసాధ్యుషితాః సదా॥ ౫౪ ।

శ్రీమద్భాగవతము - పంచమస్కంధము - అధ్యా. ౨౪

తతోధస్తాత్పాతాళే - నాగలోక పతయోవాసుకి ప్రముఖాః శంఖ-కులిక- మహాశంఖ- శ్వేతధనంజయ- ధృతరాష్ట్ర- శంఖచూడ- కంబళాశ్వతర-దేవదత్తాదయో- మహాభోగినో మహామర్షానివసంతి- యేషాముహవైపంచ షట్సప్తదశ శత సహస్ర శీర్షాణాం ఫణాసువిరచితా మహామణయో రోచిష్ణవః పాతాళవివరతిమిర నికరం స్వతేజసా విధమంతి॥ ౨౭ ॥

ఇతి శ్రీమద్భాగవతే పంచమస్కంధే చతిర్వింశోధ్యాయః

రసాతలమున కధోభాగమునఁ బాతాళమున్నది. ఆపాతాళమున (౧ వాసుకియు, (౨) శంఖకులికుఁడు, (౩) మహాశంఖుఁడు, (౪) శ్వేతుఁడు, (౫) ధనంజయుఁడు, (౬) ధృతరాష్ట్రుఁడు. (౭) శంఖచూడుఁడు, (౮) కంబళుఁడు (౯) అశ్వతరుండు మొదలగు సర్పరాజులు, మహాకోప్రలు, మహాఫణములుగలవారునగు దేవదత్తాదులగు సర్పములును, నివసించుచున్నారు. అమహాసర్పములందుఁ గొన్ని యైదుశిరస్సులు, కొన్నిపదిశిరస్సులు, కొన్నినూఱుశిరస్సులు, కొన్ని సహస్రశిరస్సులు గలిగియున్నవి. వానిఫణములందున్న మహామణులు సర్వదా ప్రకాశించుచు తమకాంతులచేఁ బాతాళమందున్న చీకట్లను దఱుముచుండును.

రసాతలమునకుఁ గ్రిందిభాగమునఁ బాతాళమున్నది. ఇందుఁ బడమటిదిశ బలిపురంబుగలదు. ఈపురంబు నరనారీకుల సంకులమై ప్రకాశించుచూ గృహములచే నొప్పుచుండును. ముచుకుందాదిదైత్య నగరంబులు బహురాక్షస సముదీర్ణంబులై యాలోకంబున నుండును. ఈలోకంబు బహుయోజన విస్తీర్ణంబయి యాజరామరులగు నారలచే నిండియుండును. ధౌతశంభోదరశరీరులు, నీలాంబరులు, మహాద్యుతిమంతులు, చిత్రమాలాధరులు, బలవంతులు నగునాగులిందుందురు. కుండలాకృతి

గలిగి ఫణాసహస్రంబుల, జిహ్వామాలల నొప్పునాగులచే నీయది కైలాసంబువలె నుండును. నాగుల కధిపతియై ద్విసహస్ర నేత్రంబులతోఁ దరుణాదిత్య సంకాశ మాలా జాలంబులతో, మహాభోగంబులు, మహాద్బలంబులుగల మహాభాగులగు నాగకుమారులు సేవింప శేషుండు వెలయుచుండును. దేవాసురమహానాగ రాక్షసవిహార భూమియై యీపాతాళం బొప్పుచున్నది.

—♦—

న ర క ము ల వి వ ర ము.

నరకః- నృణాతి ప్రాపయతి పాపినః స్వసమీపమితి నరకః నరక ఏవ నారకః నృనయనే- పాపిష్ఠులను తన సమీపమును బొందించునది. కావున మూలాధారాధో భాగమందు మలవిసర్గస్థానములో వర్ణింపబడినది. ఇందుకు "భూతభావోద్భవ కరోవిసర్గః కర్మసంజ్ఞితః అని గీతాచార్యుని వాక్యము.

ఇవి కొన్నిపురాణములందు సార్ధత్రికోటియని అనంతములని వ్రాసిరి. సంఖ్య సహజముగ జీవుల సృష్టి అధికముగా నగుచుండుటంబట్టి పాపులధికులుగా నగుట సహజము. అందుచేత నరకముల సంఖ్య పెరుగుచుండును. ఇది మన లోకరాజ్యము నందుగూడ ననుభవముగ నున్నదే. ప్రపంచవృద్ధితో నన్నియు వృద్ధియగుచుండను. అనేకసంఖ్యకు బర్యాయపదముగ అనంతమనిగూడ చెప్పుదురు. విశేష మేమియును లేదు.

ఈనరకాదులుగూడ పంచభూతగుణానుసార రూపములుగ నున్నవి. ఆయాయ గుణతత్త్వమునుబట్టి నిర్ణయించవచ్చును.

ఇందులకొక దృష్టాంతవార్త యిటీవల వచ్చినది. అమెరికాదేశమున నొక నాడు కొందరు గొప్పకనుమల ప్రాంతమువెళ్లి యచ్చట విశ్రాంతిగానున్న సమయమున నేదోయొక గొప్పఆర్తధ్వని వినబడినదట. ఆలోచించగా తమచుట్టు నేప్రాణి సంచారము బొత్తిగనుండుట అసంభవమని జూచి కొంతసేపాలోచించగా సమీపములో నేదోకొండలందు చిన్నబిలమునుజూచి సమీపించగా నద్దానినుండి సూక్ష్మముగ నీఆర్తధ్వనులు వచ్చినవి. దానిఁదెలిసి యిచ్చటేదో జీవులకు బాధగల లోక మధోభాగములో దూరముగ నుంటయే యీశబ్దమునకుఁ గారణమని వెల్లడించిరి. ఈకారణముచేత దక్షిణదిశలో భూగర్భమందీనరకలోకాదులున్నవని దృఢముగఁ

చెప్పవచ్చును. పురాణప్రమాణము లటులనే యున్నవి. విష్ణుపురాణము ద్వితీయాంశము అధ్యా ౫ తతశ్చనరకాని విప్రభూధస్సతిలస్యచ। పాపినోయేషు పచ్యంతే తానా శృణుష్వ మహామునే॥ ౧ ॥ రౌరవస్సూకరోధస్తా త్కాలోపిపిను నస్తథా........సర్వానధః పశ్యంతి నారకాః। 33 । పాతాళాదీన్సర్వాణి తథైవనరకాద్యజ॥ ౫.౨ ॥

—♦ నరకముల వివరములు - స్వవిషయం. ♦—

ఈనరకాదులు కేవల మంధకారలోకములు, నధోలోకములు. ఇవి మల సంబంధ దుర్గంధలోకాదులుగా నుండుటచేత నధోభాగమున సృజింపఁబడినవి. సహజముగా మనలోకములోఁ గారాగృహములు ప్రత్యేకించి యేమూలనో దూరముగ అంధకారయుతముగ నిర్మింపఁబడుచున్నవి. ఇవి దుష్కృత కర్మానుభవములు గాన సుఖము దుర్లభము. 'దుఃఖ' పదమునకుఁ బర్యాయపదముగా మనవారలు 'పాప' పదమును వాడుదురు. కొందరీపద వివరమాలోచించక హేళన చేయుచు తిక్కంతురు. స్వరూపము దెలియకుండుటే యిట్టి అవకతవక తర్కావకాశములకుఁ గారణము. ఏ, బి, సీ, క్లాసులతో శ్రీకృష్ణజన్మాగారములని భావవికర్యయముచే ఆత్మస్వాతంత్ర్యమును గోల్పోయిన మనసోదరులను చూచియేయున్నాము.

మనదేహములో దుర్గంధమలభాగ మధోభాగములో నున్నది. మన లోకములోగూడ నిటులనే కారాగారము లేమూలనో నిర్మితములుగా నుండును ఇవి సహజముగా అంధకారస్థలములుగానే యుండును. భగవన్నియామకమున లోకహితార్థముగ భూగర్భలోకాదులుగ అంధకారములుగ నరకములున్నవి. ఇచ్చట సూర్యరశ్మికి మార్గము లేదు కల్పితసౌకర్యముల కవకాశములు లేవు. సహజముగా మన లోకములోఁ గారాగృహములందు దీపనియామకములు లేవు. ఇవియు నటులనే యని సర్వవిషయాదులందును దలంచవలెను. మనలోకములో జనరల్ ఆస్పత్రులలో నూతనముగా బోయినవారలకుఁ బ్రారంభములో అచ్చటి వారల బాధలను చూచి సహింపరాక భయకంపాదులతో స్తబ్ధత్వము మూర్ఛకలుగును. అది చాల వికారములుగ నేత్రములకుఁ దోచును. మనమే వారల ఘోర దుఃఖానుభవములను చూడలేక యెంతటి పాపములను చేసిరోయని యనుకొనుచుందుము. పాప పదము దుష్కృత్యానుభవములకు సూచనపదముగాని వేరుగాదు. ఈ నరకలోకాదులందేలాటి సౌకర్యము లుండవు. అవి నిరంతర ఘోరబాధలతోను దుర్గంధపు

గర్తములతోను సహింపరానివిగ ఆర్తధ్వనులతో నిండి సహజములుగా నుండును. ఇచ్చటి వారల దేహములు ఆభాసలుగా నుండును. దేహముతోనున్నట్టుగా యనుభవించువారలకు దోచియుండును. ఇవి సూక్ష్మ శరీరములుగా నుండును. అనఁగా స్వప్నతుల్యదేహములు. లేకున్న యనుభవబాధ ప్రవృత్తులు వెంటనే నివృత్తియై మరల బాధలకవకాశముగా సర్వాంగము లుండినట్లును సాకారవంతుడుగ నుండునట్లుండును స్థూలదేహమే యైనచో యొకసారి అంగచ్ఛేదనానుభవముతో వికలాంగత్వ మేర్పడును. మఱల అంగసంపూర్ణత రాదు? స్థూలదేహముతోనున్నది అసంభవము. కాబట్టి మనఃప్రధాన సూక్ష్మదేహముగ నది యుండును మన లోకానుభవముతో నొకసారి అంగచ్ఛేదనగలిగిన జన్మావధికాలోపించి నాయంగము వికలముగా నుండునేగాని మఱల సంపూర్తికాజాలదు. దీర్ఘకాలము బాధల ననుభవింప నవకాశము సూక్ష్మశరీరముతో నుండును. మనము కొందరిని బిచ్చగాళ్లు వగైరాలనేగాక సంపన్నులనుకూడ చూచుచుంటిమి. అదియునుగాక నీస్థూలదేహమిచ్చటనే త్యాగమైనది. ఈనరకములకు మీరిన నరకమే మనలోకములోని స్థూలశరీరానుభవము జన్మావధిగా దీర్ఘకాలానుభవముగ సహింపరానిదిగా నుండును. అయ్యదన్ననో కష్టతరము. దుఃఖవిముక్తి లేకనే మరణింతుము. ఈలాగు ననేక దుష్కార్యానుభవఫలముల నెన్నిజన్మాదులతో మరణాంతమగునట్లు క్రమముగ ననుభవింపవలెనో తోచరానిదిగా నుండును. కాబట్టి నరకలోకాదులు సూక్ష్మదేహముతో సర్వదుష్కృతములన్నిటిని నొకేసారి యనుభవముగా సంపూర్తిగా నగుటకై మనమేలు కొఱకై నియమింపఁబడియున్నవి. ఇది తెలియక విపరీత మనోభావనలతో లోకాదులెచ్చట యున్నవని నరకాదు లెక్కడివని ప్రశ్నింతురు. నీ స్థూలశరీరముతోనే ఆజన్మావధిబాధతో యనేక జన్మములుగ దీర్ఘకాల వ్యవధితో నిచ్చటనే ననుభవింపవచ్చును. ఎచ్చట యనుభవించినను నవి నరకములుగను నరక లోకాదులుగ నుండును. నరకలోకాదులు పాపఫలితముగఁ దప్పకుండును. ఎట్లైననేమి? అనుభవమొక్కటే. అనుభవించుట కష్టతరములని తలంచి పుణ్యకార్యప్రవృత్తులుగా సర్వదా నగుచుందురుగాక. సర్వవిధములుగ నింతపమింఁచిన దృష్టాంతము ననుభవముకంటె మరొకటిలేదు. సంశయముతో విపరీత ఫలానుభవములకే మూలకారణమగును. ఎక్కువగా వివరింపనేల? గుణముల ననుసరించి మనోభావములు సంకల్పములుత్పత్తియగుచుండును. నరకలోకము కేవల దుర్గంధయుతము, ఘోరదుఃఖదమై, దారుణ భీకర భయకంపాదులతో నిండియున్న పాపభూయిష్ఠ

కారాగార తుల్యములు. సామాన్యముగ మనలోకమునందును అక్రమ కార్యము లను హింసాది క్రూరకృత్యములను చేసి శిక్షితులైన వారలకుఁగూడ నెక్కడనో అభుక్తమూలయందు ప్రబల ప్రాకారములలోను మరెవ్వరికి బ్రవేశింపరాకను, అజ్ఞాతముగ గుహలవలె గృహముల నిర్మించి వెలుతురుగాని దీపాదులుగాని లేనట్టు ప్రత్యేకముగఁ దలుపుల బిగించి కారాగారభటుల కాపుదలతో సర్వకార్యములను వారలతోనే చేయించి యనుభవింపచేయుదురు బ్రహ్మాండభువనమున కధికారిగాగల విరాట్టు లోకములో నీనరకములు అధోభాగమందు అంధకారలోకములుగా నిర్మించుటలో విపరీతాంశమేమియు నుండదు. తుదకీభాగములు దేహములో చూచినను, గృహములందు చూచినను గ్రామములందు చూచినను నీపాపభూయిష్ఠ దుర్గంధ మలస్థానములను యేమూలనో నిర్మించుచున్నాము. తల్లిగర్భములోగల శిశువు సహితము మలావరణ గర్భ సంబంధనరక మనుభవించలేకను క్రిమి కీటకాది బాధల కోర్వలేకను అంధకారమయాధోభాగములో నుండఁజాలక పరితపించుచు జ్ఞానోదయ మగుటచే నీగర్భనరకబాధను త్వరలో తొలగింపుమని ప్రార్థించుచుండునని మన పురాణములందే వివరించిరి

నరకములు సార్ధత్రికోటులని పురాణములందు వివరించిరి. ఇదేమి విపరీతాంశముగాదు. ఇందులో కేవలప్రాముఖ్యనరకములు కొందరిరువదియొకటియనియు, కొందరిరువది యెనిమిదనియు కొందరెనుబదారనియు వివరించిరి. ఇవి మన రాజ్యములో ముఖ్యకేంద్ర కారాగృహములవలె ముఖ్యముగనున్నవని యనుకొనవచ్చును. సామాన్య కారాగృహము లెన్నోయున్నవి. లెక్కపెట్టినచో నీలోకములోను అసంఖ్యాకములుగ నుండవచ్చును. చిన్నరాజ్యములోనే అసంఖ్యాకములుగనున్నచో నీబ్రహ్మాండములో సార్ధత్రికోటి నరకములుండుటలో నాశ్చర్యమేమి? సార్ధత్రివలయాకారకాలసర్పిణియూ సప్తమాతృకాఖండమూల రూపిణియూ అగు కులాధరస్థిత మాతృ కాక్షరశక్తులచే మనోవాక్కాయ కర్మలయందుండ వక్రభావముల శిక్ష కొరకై సృజింపబడినవే ఈనరకలోకములని తెలియుటకై సృష్టిలో జీవరాసుల ననుసరించి నరకాదు లనంత సంఖ్యలుగనుండుట సామాన్యమే. గావున జీవరాసులలోఁ బాపులసంఖ్యయే యధికము.

వీరలకు బుణ్యకర్మల కవకాశమే లేక నిర్బంధితులై యవధికాల మంతయుగ కలకు యమభటులచే శిక్షింపఁబడుచు దుఃఖబాధల ననుభవించవలసియున్నందుచేత దుఃఖనివృత్తిగాగల పుణ్యకర్మల కవకాశముండజాలదు. అట్టి వారల గురించి

మనముచేయు పుణ్యకర్మసాధనములగు తీర్థాది గయాది శ్రాద్ధములును, దానధర్మములతో నరకలోక విమోచనకాగలదు మన కర్మలలోఁగూడ నిట్టివారిని గుఱించిన సూక్ష్మకర్మలు సామాన్యముగాఁ జేయుచునేయున్నాము. వీటి వివరముల నిదివరకే పంచమహాయజ్ఞములతో నిందులో వివరించియున్నాను. కాబట్టి యితరకర్మల కంటె శ్రాద్ధకర్మ లతిప్రముఖ్యములుగా నున్నవి. శ్రాద్ధమహిమలను వర్ణించలేము. పరోపకారములలో నిది యత్యంత ప్రధానము. ఈలోకములో నిర్బంధితుల గుఱించి సహజముగ మనము వారల విమోచనములకై యనేకవిధముల వ్యవహారాదులతోను, సౌకర్యముల విధానసాధనలతోను సమయానుసారముగఁ జేయుచునే యున్నాము. ఇదియు నటులనేయని తలంచవలెను. అన్నియు నొక్కే విధానములుగనే యున్నవి. కాని భేదము లెంతమాత్రము లేదు. ఇందుకు వైశ్వదేవమందలి భూత బలి మంత్రముకూడ అర్థముతో "యేభూతాః ప్రచరంతిదివానక్తం బలిమిచ్ఛంతో వితుదస్య ప్రేష్యాః। అనునది పాపభూత వికృతులనే యమభటులనియూ అట్టివాటికి పిండదానము మాత్రమే అనుగ్రహమనియూ చెప్పుచున్నది.

ఈలోకములోఁ గారాగారనియమిత భటులవలె నరకలోకములో కృష్ణవర్ణులుగనే యుందురు. ఇంకనునతిశయ ఘోర వికృతాకారములతో భీకరులై భయకంపాదులఁ గలిగించు వారలుగా నుందురు. ఈలాగు లేకున్న పాపులు భయపడరు. వీరలు మొదట నేవిధముగ పాపభీతిలేక ఉగ్రులై రౌద్రరూపముతో చేసిరో దాని ననుసరించియే ప్రాప్త యమభటుల యాకృతి కనఁబడును. తాను చేసిన దానినే మఱల తాను యనుభవింపక తప్పదు. అందుచేతనే భయముగలిగి నీనరక లోకానుభవమును బొందకుండ పుణ్యకర్మలను చేయుమని ధర్మశాస్త్రములు, నీతిశాస్త్రములు జ్ఞానశాస్త్రములు మిక్కుటముగా బోధించినవి. ఆతురతతో విచారవివేకము లేక మనస్సును స్వాధీనపరచుకొనలేక యిష్టమువచ్చినట్లుచేసి, తర్వాత దుఃఖపడిననేమి లాభము? అనుభవింపక తప్పదు. శాంతమే సర్వసమాధాన తపస్సు. కొంచెము ముందువెనుకల నాలోచించవలెను. ఎక్కువగా వ్రాయనేల? శిక్షాస్మృతులు, కారాగారములు, నరకలోకములు, యమభటులు, దండనాధికారియు, లేకున్న నే రాజ్యములోను పరిపాలన జరుగజాలదు. ఇవి యుండినను నిర్భయులై స్వేచ్ఛాపరులై యున్నారు కాని భయమును జెందని వారలనేకులున్నారు. గుణభేదము ననుసరించిన శాస్త్రములవలె శాసకులుకూడ ఈలోకములోనే మూడు రకములుగా నున్నారు. ఎట్లనగా గురురాత్మవతాం శాస్తా రాజా శాస్తా దురాత్మనాం। ప్రచ్ఛన్న

కృతపాపానాం శాస్తా వైవస్వతో యమః। అని చెప్పియున్నారు. వైవస్వతయము డనగా పాపులు చేసిన ప్రచ్ఛన్న పాపఫలము ననుభవింపచేయుచున్న శనిగ్రహమని యే తెలియగలరు.

జీవుఁడు గతించగానే యమభటుల స్వాధీనుఁడై యమపురి దక్షిణ ద్వారముఁ జేరి యమదర్శనము చేయును. కాలసూత్రి యమదండమును శిరస్సుపైన బెట్టగానే జీవులు తమ వెనుకటి దినచర్యలను కాలసూత్రముగు కాలునియమదండ మహామహిమతో వాఙ్మూలముగా నిత్తురు. పాపమతిశయమై పుణ్యము లేశముగ నున్నచో మొదట పుణ్యసుఖానుభవానంతరము పాపము ననుభవింపజేయుదురు. పుణ్యమతిశయమై పాపలేశముగ నున్నచో మొదట పాపమనుభవింపజేసి యావల పుణ్యసుఖానుభవ మనుభవింపజేయుదురు. మన లోకములో నెంత ప్రమాణములరు చేయించినను నిర్భయులై కూటసాక్షులుకూడ ప్రమాణములన బలుకుదురు. అచ్చట కాలసూత్రి యమదండమహిమతో అనృతమును చెప్పతలచినను చెప్పజాలరు. అందుకే యమ-ధర్మరాజ నామమతనికి సార్థకము. సృష్టికర్తచే నిది నియమితము. మనవి సామాన్య ద్వంద్వ గుణాధికములుగాఁగల లోక విషయములు. ఇచ్చట అంతర బాహ్యముల భేదములతో వ్యవహరింతురు. అచ్చట వీటి కాస్పదము లుండజాలవు. అచ్చట సాక్షులు చిత్రగుప్తులు. ఇచ్చటి సాక్షులలోఁ గొందరట్టి వారుకారు. పాట్రీల చిత్రములను నిష్పక్షపాతముగా వెలిబుచ్చుదురు. ఆ చిత్రగుప్తులు సర్వుల యందు సర్వదా ప్రత్యక్షులుగ జీవుల నేత్రము నాశ్రయించేయున్నారు. మనస్సు గూడ నేత్రమే. అందులకే మనలోకములో మనస్సాక్షిని గోరుచున్నాము. అన్నియు భగవన్నియామకములు. భగవదాజ్ఞను శిరసావహించిబద్ధులుగా నుందురేగాని మన లోకములవలె నెంతమాత్రముకాదు. ఈలోకముల వారివలె, వేతనాదులు, ఫలితాసులు, అంతరంగికాశలు వారికి లేవు. వారలకు కేవల పరమార్థసాధనమే ముఖ్యాశయము. ఇచ్చట ధనసాధనమే ముఖ్యావశ్యము. అదియే కాలక్రమముచే తన కర్తవ్యమును తోచనివ్వక నిధనసాధనమగును.

నరకములు నీబ్రహ్మాండములోఁ జేరియుండుటచేత ముఖ్యముగా దెలుసుకొనవలసిన విషయముగా నున్నది. ఈలోకములో సర్వవిషయాదులు నెట్లు ప్రచారమూలకముతోను, పాఠశాలలతోను, వ్యవహారములతో నెట్లు దెలుసుకొని జీవితాంశములుగా నున్నవో యటులనే నరకాదులవిషయవృత్తాంతముతో భయముగల వారలై సాత్త్వికకర్మనిరతులు కాగలుగుదురని పురాణములందు వివరించిరి.

ఈనరకములు పంచభూతాను గుణ్యములుగఁ బంచభూత స్వరూపములుగ నున్నవి. కోపతాపసమయములందు సహజముగా మనము "అధోలోకములో పడి పోదువుగాక" యని శపింతుము. నరకలోకములు, అధోలోకములు, అంధకార లోకములు, ఘోరభయంకరాకార దారుణలోకములు. వీరలు శ్రీమహావిష్ణు స్మరణతోను మనముచేయు శ్రాద్ధాది దానధర్మములతోను ముక్తులగుదురు.

—♦—

న ర క కుం డ ము లు.

—♦ ౨౮ నరకాదుల విశేషవివరము. ♦—

శ్రీమద్భాగవతమ్ - పంచమస్కంధే - షడ్వింశోఽధ్యాయః

రాజాః - నరకానామ భగవన్ కిందేశ విశేషా అథవా బహిస్త్రిలోక్యా ఆహోస్విదంతరాళఇతి॥ ౪ ॥

ఋషిః - అంతరాళఏవ త్రిజగత్యాస్తు దిశిదక్షిణస్యా మధస్తాద్భూమే రుప రిష్టాదండ జలాశయస్య యస్యామగ్నిష్వాత్తాదయః పితృగణాః స్వానాం గోత్రాణాం పరమేణ సమాధినా సత్యావా శిషఆశాసా నానివసంతి- యత్రహ భగవాన్ పితృ రాజో వైవస్వతః స్వవిషయం ప్రాపితేషు స్వపురుషైర్జంతుషు సంపాతేషు యథా కర్మా వద్యమె వానుల్లంఘిత భగవచ్ఛాసనః సగణో దమం ధారయతి। ౬ ॥ తత్ర హైకే నరకా నేకవింశతిం ప్రాహుః అథ తాంస్తే రాజన్నామ రూపలక్షణతోను క్రమిష్యామః,

శ్రీవాయుపురాణము - ఉపసంహారపాదము - అధ్యా. ౩౯

అధోగతీనాం వక్ష్యామి భూతానాం స్థానకల్పనాం। గచ్ఛంతి ఘోరకర్మాణః ప్రాణినోయత్ర కర్మభిః॥ ౧౪౫ ॥ తామసానరకాః సర్వేయమస్యవిషయేస్థితాః। తేషు దుష్కృతకర్మాణః పతంతీహ పృథక్ పృథక్॥ ౧౫౦ ॥ భూమేరథస్తాత్తే సర్వేరౌరవాద్యాః ప్రకీర్తితాః॥ ౧౫౧ ॥ ఏవమాది క్రమేణైవ వర్ణ్యమానాన్ని బోధత॥ భూమేరంధస్తా త్తస్మైవ నరకాః పరికీర్తితాః॥ ౧౫౮ ॥ తత్రానుభూయతే దుఃఖం క్షీణే కర్మణి వైపునః॥ ౧౬౭ ॥ తిర్యగ్యోనౌ ప్రసూయంతే కర్మశేషేణగతే తతః। దోశ్చనరకాశ్చైవ హ్యూర్ధ్వంబాధశ్చ సంస్థితాః॥ ౧౬౬ ॥ ధర్మాధర్మ నిమిత్తేన సద్యోజాయంతి మూర్తయః। ఉపభోగార్థ ముత్పత్తి ప్రాపపత్తిక కర్మ

తః॥ ౧౮ ॥ పశ్యంతినారకాం దేవా హ్యధోవక్త్రాన్ హ్యధోగతాన్ నారకా
శ్చ తథా దేవాన్ సర్వాన్పశ్యంత్యధోముఖాన్॥ ౧౯ ॥

శ్రీమద్దేవీభాగవతము - స్కంధం ౯ - అధ్యా. 3౨

శ్రీనారాయణ ఉవాచ - మాయాబీజం మహామంత్రం ప్రదత్వా విధిపూ
ర్వకం। కర్మాశుభవిపాకంచ తామువాచ రవేస్సుతః॥ ౧॥ ధర్మరాజ ఉవాచ -
శుభకర్మవిపాకాన్నరకం యాతిమానవః। కర్మాశుభవిపాకంచ కథయామి నిశా
మయ॥ ౨॥ నానాపురాణభేదేన నామభేదేన భామిని। నానాప్రకారం స్వర్గంచ
యాతి జీవః స్వకర్మభిః॥ 3 ॥ శుభకర్మ విపాకాన్నరకం యాతికర్మభిః। కు
కర్మణాచ నరకం యాతి నానావిధం నరః॥ ౪ ॥ నరకానాంచ కుండానిసంతి నా
నావిధానిచ। నానాశాస్త్రప్రమాణేన కర్మభేదేన యానిచ॥ ౫ ॥ విస్తృతాని
చగర్తాని క్లేశదానిచ దుఃఖినాం। భయంకరాణి ఘోరాణి హేవత్సే కుత్సితానిచ॥ ౬
షడసీతిచ కుండాని చైవ మన్యాని సంతిచ। నిబోధ తేషాం నామాని ప్రసిద్ధాని శ్రుతౌ
సతి॥ ౭ ॥ వహ్నికుండం- తప్తకుండం- క్షారకుండం- భయానకం-॥ విట్కుండం-
మూత్రకుండం- చ- శ్లేష్మకుండం- చ- దుస్సహం॥ ౮ ॥ గరకుండం- దూషికా
యాః- వసాకుండం- తథైవచ। శుక్రకుండం అసృక్కుండం- అశ్రుకుండం చ
కుత్సితమ్॥ ౯ ॥ కుండంగాత్రమలానాంచ కర్ణవిట్కుండమేవచ। మజ్జాకుండం-
మాంసకుండం- నఖకుండం- చదుస్తరం॥ ౧౦ ॥ లోమకుండం- కేశకుండం- అస్థి
కుండం- చ దుస్తరం। తామ్రకుండం- లోహకుండం ప్రతప్తం క్లేశదం మహత్॥౧౧
చర్మకుండం- తప్తసురాకుండం- చ పరికీర్తితం। తీక్ష్ణకుండక కుండంచ- విషోదం-
విషకుండకం॥ ౧౨॥ ప్రతప్తకుండం- తైలస్య కుంతకుండం- చ దుర్వహం। కృమి
కుండం- పూయకుండం- సర్పకుండం దురంతకం॥ ౧౩ ॥ మశకుండం- దంశకుండం-
భీమం గరళకుండకం। కుండంచ- వజ్రదంష్ట్రాణాం వృశ్చికానాంచ సువ్రతే॥ ౧౪ ॥
శరకుండం- శూలకుండం- ఖడ్గకుండంచ భీషణం। గోలకుండం- నక్రకుండం- కాక
కుండం శుచాస్పదం॥ ౧౫ ॥ మంథానకుండం- బీజస్య వజ్రకుండం- చదుస్సహం।
తప్తపాషాణకుండం- చతీక్ష్ణపాషాణకుండకం॥ ౧౬ ॥ లాలాకుండం- మసీకుండం-
చూర్ణకుండం- తథైవచ చక్రకుండం- వక్రకుండం- కూర్మకుండం- మహోల్బ
ణం-॥ ౧౭ ॥ జ్వాలాకుండం- భస్మకుండం దగ్ధకుండం- శుచిస్మితే। తప్తసూచీ-
మసీపత్రం- క్షురధారం- సూచీముఖం॥ ౧౮ ॥ గోకాముఖం- నక్రముఖం- గజ

దంశం- చ గోముఖం। కుంభీపాకం- కాలసూత్రం- మత్స్యోదం- కృమికంతుకం॥౧౯
పాంసుభోజ్యం- పాశవేష్టం- శూలప్రోతం- ప్రకంపనం- ఉల్కాముఖ మంధకూపం
వేధనం- తాడనం- తథా॥ ౨౦ ॥ జాలరంధ్రం- దేహచూర్ణం- దలనం- శోషణం
కషః। శూర్పం- జ్వాలాముఖంచైవ- ధూమాంధం- నాగవేష్టనం॥ ౨౧ ॥ కుండా
న్యేతాని సావిత్రి పాపినాం క్లేశదానిచ। నియుక్తైః కింకరగణైరక్షితానిచ సంతతం॥ ౨౨
దండహస్తైః పాశహస్తై ర్మదమత్తైర్భయంకరైః। శక్తిహస్తై ర్గదాహస్తై శ్శూలహస్తై
స్సుదారుణైః॥ ౨౩ ॥ తమోయుక్తై ర్దయాహీనై రనివార్యైశ్చ సర్వతః। తేజస్వి
భిశ్చనిశ్శంకై ధాతామ్రైః పింగళలోచనైః॥ ౨౪ ॥ యోగయుక్తై స్సిద్ధియుక్తై ర్నా
నారూపధరైర్భృశైః। ఆసన్నమృత్యుభిర్దృష్టైః పాపిభిస్సర్వజీవిభిః॥ ౨౫ ॥ స్వక
ర్మనిరతై స్సశైవై శ్శాక్తై స్సౌరైశ్చ గాణపైః। అదృశ్యైః పుణ్యకృద్భిశ్చ సిద్ధైర్యో
గిభిరేవచ॥ ౨౬ ॥ స్వధర్మనిరతైర్వాపి విరక్తైర్వా స్వతంత్రకైః। బలవృద్ధిశ్చ
నిశ్శంకైస్స్వప్న దృష్టైశ్చ వైష్ణవైః॥ ౨౭ ॥ ఏతత్తే కథితంసాధ్వి కుండసంఖ్యానిరూ
పణం। యేషాం నివాసో యత్కుండే నిబోధ కథయామి తే॥ ౨౮ ॥

శ్రీదేవీభాగవతే మహాపురాణే నవమస్కంధే ద్వాత్రింశోధ్యాయః.

మానవులు శుభకర్మంబుల నాచరించిన నరకంబున కేగాక స్వర్లోకాదులకేగి సుఖింతురు. కుకర్మంబుల నాచరించినవారలకుఁ బలువిధంబులైన నరకంబులఁ బొందుట తప్పదు. కుకర్మకృతమనుజగణంబులు తత్కర్మఫలంబులందఁ భూమికి దక్షిణదిశ నధోభాగంబున సంయమినీపురికి క్రిందుగా భయంకరంబులు, క్లేశదుఃఖదంబులు, కుత్సితంబులు, నతిమాత్ర విస్తృతంబులునగు నరకకుండంబులు పలువిధంబులుండును. అయ్యవి యెనుబదియారు సంఖ్యగలవి. (౧) వహ్నికుండము, (౨) తప్తకుండము, (౩) క్షారకుండము, (౪) విట్కుండము. (౫) మూత్రకుండము, (౬) శ్లేష్మకుండము, (౭) గరకుండము, (౮) దూషికాకుండము, (౯) వసాకుండము (౧౦) శుక్రకుండము, (౧౧) అసృక్కుండము, (౧౨) అశ్రుకుండము, (౧౩) గాత్రమలకుండము, (౧౪) కర్ణవిట్కుండము, (౧౫) మజ్జాకుండము, (౧౬) మాంసకుండము, (౧౭) నఖకుండము, (౧౮) లోమకుండము, (౧౯) కేశకుండము, (౨౦) అస్థికుండము, (౨౧) తామ్రకుండము, (౨౨) లోహకుండము (౨౩) ప్రతప్తకుండము, (౨౪) చర్మకుండము, (౨౫) తప్తసురాకుండము, (౨౬) తీక్ష్ణకుండము, (౨౭) విషోదకుండము, (౨౮) విషకుండకము, (౨౯) ప్రతప్త

కుండము, (౩౦) తైలకుంతకుండము, (౩౧) కృమికుండము, (౩౨) పూయకుండము (౩౩) సర్పకుండము, (౩౪) మశకుండము, (౩౫) దంశకుండము, (౩౬) గరళకుండము, (౩౭) వజ్రదంష్ట్రకుండము, (౩౮) వృశ్చికకుండము. (౩౯) శరకుండము, (౪౦) శూలకుండము, (౪౧) ఖడ్గకుండము, (౪౨) గోళకుండము, (౪౩) నక్రకుండము. (౪౪) కాకకుండము, (౪౫) మంథానకుండము, (౪౬) బీజకుండము, (౪౭) వజ్రకుండము. (౪౮) తప్తపాషాణకుండము, (౪౯) తీక్ష్ణపాషాణకుండము, (౫౦) లాలాకుండము, (౫౧) మసీకుండము, (౫౨) చూర్ణకుండము, (౫౩) చక్రకుండము, (౫౪) వక్రకుండము, (౫౫) కూర్మకుండము, (౫౬) జ్వాలాకుండము, (౫౭) భస్మకుండము, (౫౮) దగ్ధకుండము, (౫౯) తప్తసూచీకుండము, (౬౦) అసిపత్రకుండము, (౬౧) క్షురధారాకుండము, (౬౨) సూచీముఖకుండము, (౬౩) గోకాముఖకుండము, (౬౪) నక్రముఖకుండము, (౬౫) గజదంశకుండము, (౬౬) గోముఖకుండము, (౬౭) కుంభీపాకకుండము, (౬౮) కాలసూత్రకుండము, (౬౯) మత్స్యోదకుండము, (౭౦) కృమికంతుకకుండము, (౭౧) పాంసుభోజ్యకుండము. (౭౨) పాశవేష్టకుండము, (౭౩) శూలప్రోతకుండము, (౭౪) ఉల్కాముఖకుండము, (౭౫) అంధకూపకుండము. (౭౬) వేధనకుండము, (౭౭) తాడనకుండము, (౭౮) జాలరంధ్రకుండము. (౭౯) దేహచూర్ణకుండము, (౮౦) దలనకుండము, (౮౧) శోషణకుండము, (౮౨) కషకుండము, (౮౩) శూర్పకుండము, (౮౪) జ్వాలాముఖకుండము, (౮౫) ధూమాంధకుండము, (౮౬) నాగవేష్టనకుండము.

ఈనరకకుండములు గదాదండశూల పాశశక్తి దారుణహస్తులు, మదమత్త భయంకరులు, తమోయుక్తులు. దయాహీనులు, సుదారుణులు, తామ్రపింగళాక్షులు యోగసిద్ధియుక్తులు, నానారూపధరులునగు యమభటులచే రక్షింపఁబడుచుండును. ఈకుండములు పలువిధంబులగు పాపంబులొనర్చిన జీవలోకంబుఁచే నిండియుండును. స్వధర్మనిరతులు, పుణ్యాత్ములు, నల్పపాపము లొనర్చినవారగు సారగాణపశాక్తేయ సిద్ధయోగు లీనరకకుండంబుల స్వప్నంబునంబోలెఁ దిలకింతురు.

—♦ నరకకుండ లక్షణ వివరములు. ♦—

శ్రీమద్దేవీభాగవతము - నవమస్కంధము - ౩౭ అధ్యాయము.

ధర్మరాజ ఉవాచ - పూర్ణేందు మండలాకారం సర్వం - కుండంచవర్తులం।

నిమ్నంపాషాణ ఖేదైశ్చపాటితం బహుభిస్సతి॥ ౧ ॥ న నశ్వరం చాప్రళయం నిర్మితం చేశ్వరేచ్ఛయా। క్లేశదం పాతకానాంచ నానారూపం తదాలయమ్॥ ౨ ॥

నరకకుండములు నిండుచందురుమండలమువలె గుండ్రముగ లోతై పలువిధ పాషాణములచే నిర్మింపఁబడి పాపులకుఁ బ్రాయశ్చిత్తముకొరకై యుండు. ఇయ్యవి ఈశ్వరునిచే నిర్మితమగు ప్రళయమున నశింపవు.

(౧) వ హ్ని కుం డ ము.

జ్వలదంగార రూపంచ శతహస్తశిఖాన్వితమ్। పరితః క్రోశమానంచ వహ్నికుండం ప్రకీర్తితం॥ 3 ॥ మహాశబ్దం ప్రకుర్వద్భిః పాపిభిః పరిపూరితమ్। రక్షితం యమదూతైశ్చ తాడితైశ్చాపి సంతతమ్॥ ౪ ॥

వహ్నికుండము ధగధగమని నూర్లకొలది జ్వాలఁతోనుండు వహ్నివలెనుండును. ఇందలిపాపులు మహాశబ్దంబు గావించుచుందురు. యమభటులు పాపులఁ గొట్టుచు నీకుండమునురక్షింతురు.

(౨) ప్ర త ప్తో ద క కుం డ ము.

ప్రతప్తోదకైః పరిపూర్ణంచహింస్రజంతు సమన్వితమ్। మహాఘోరం కాకుశబ్దం ప్రహారేణ దృఢేనచ॥ ౫ ॥ క్రోశార్ధమానం తద్ధూతైస్తాడితైర్యమపార్షదైః।

ప్రతప్తోదకకుండము హింసింపఁబడు పాపులగు జీవులచేనిండి యర్ధక్రోశవిస్తారముగలిగి మహాఘోరంబగు కాకుస్వనంబులచేఁ బ్రతిధ్వనించుచుండును.

(3) త ప్త క్షా రో ద క కుం డ ము.

తప్తక్షారోదకైః పూర్ణం పునః కాకైశ్చసంకులమ్॥ ౬ ॥ సంకులం పాపిభిశ్చైవ క్రోశమానం భయానకమ్। త్రాహీతిశబ్దం కుర్వద్భిర్యమదూతైశ్చ బాధితైః॥ ౭

తప్తక్షారోదక కుండము ఫెళఫెళమని యుడుకునుప్పునీటిచేతను, గాకిమూకలచేతను నిండి క్రోశదూర విస్తారముగలిగి పాపిసంకులమై మహాభయంకరమైయుండును. యమభటులుకొట్టుచుండ 'త్రాహి' 'త్రాహి' యను పాపుల యరపులచే నిది మరియు ఘోరముగనుండును

(౪) వి ట్కుం డ ము.

ప్రచలద్భిరనాహారైశ్శుష్కకంఠోష్ఠతాలుకైః విడ్భిరేవకృతం పూర్ణంక్రోశమానంచకుత్సితం॥ ౮ ॥ అతిదుర్గంధి సంసక్తం వ్యాప్తంపాపిభిరన్వహం తాడితైర్యమదూతైశ్చ తరాహారైస్సుదారుణైః॥ ౯ ॥ రక్షేతిశబ్దంకుర్వద్భిస్తత్కృమైరేవ భక్షితైః॥

విట్కుండమన నమేధ్యకుండము. పాపులిందు నాహారములేక కంఠమును, తాలువులు, నోష్ఠము నెండఁదపించి పొర్లుచుందురు. ఇది క్రోశదూరంబు విస్తరించియుండును. యమభటులందుఁ బాపులఁ బ్రతిదినంబును తీవ్రప్రహారంబుల శిక్షించుచుందురు. పాపులాహారంబునకు, నందలికీటకంబుల కాటులకునోచ్చి రక్షింపుమని యరచుచుందురు.

(౫) మూ త్ర కు ం డ ము.

తప్తమూత్రద్రవైః పూర్ణం మూత్రకీటైశ్చ సంకులం। ౧౦ ॥ యుక్తంమహాపాతకిభిస్తత్కీటై ర్భక్షితైస్సదా గవ్యూతిమానం ధ్వాంతాక్తం శబ్దకృద్భిశ్చ సంతతం॥ ౧౧ ॥ మద్దూతైస్తాడితైర్ఘోరై శ్శుష్కకంఠోష్ఠతాలుకైః॥

మూత్రకుండ ముడుకుచుండు మూత్రంబుచే నిండియుండును. అందు కీటకకోటులునిండి మిలమిలమని తేలుచుండును. రెండుక్రోసులదూరంబు వ్యాపించి పాపులుమునిఁగి తేలుచుండఁ గడుహేయంబుగ నుండును. పాపులిందుఁగల క్రిమికూటంబులచే భక్షింపఁబడుచు, యమదూతాయుధ ప్రహారంబులందుచు శుష్కించిన యోష్ఠకంఠ తాలువలచే నరచుచునుందురు.

(౬) శ్లే ష్మ కు ం డ ము.

శ్లేష్మపూర్ణం క్రోశమితం తత్కీటైః పూరితంసదా॥ ౧౨ ॥ తద్భోజిభిః పాపిభిశ్చ వేష్టితం వేష్టితైస్సదా క్రోశార్ధం।

శ్లేష్మకుండము శ్లేష్మకీటక పూరితంబై, యరక్రోసుదూరము వ్యాపించియుండును. పాపులిందాకీటక భక్షితులై భటశిక్షితులై దుఃఖించుచుందురు.

(౭) గ ర కు ం డ ము.

గరకుండంచ కృమిభిర్గరభోజిభిరన్వితం॥ ౧౩ ॥ గరకీటైర్భక్షితైశ్చ పాపిభాపూర్ణమేవచ తాడితైర్యమ దూతైశ్చ శబ్దకృద్భిశ్చ కంపితైః॥ ౧౪ ॥

గరకుండము విషముచేతను విషకీటకములచేతను నిండియుండును. పాపులిందు విషమునుభక్షించుచుఁ బ్రాణసంకటవేదనంబడియుఁ బ్రాణముపోక భటుల యరపులకుఁ గంపితశరీరులై యేడ్చుచుందురు.

(౮) దూ షి కా కు ం డ ము.

సర్పాకారైర్వజ్రదంష్ట్రైశ్శుష్కకంఠైస్సుదారుణైః నేత్రయోర్మలపూర్ణంచ క్రోశార్ధం కీటసంయుతం॥ ౧౫ ॥

దూషికాకుండము కంటిపిసరుచేనిండియుండును. పాపులు సర్పాకారులు,

వజ్రదంష్ట్రిలు, శుష్కకంఠముకలవారై నేత్రములంబునఁ దిగబడి వసించుచుందురు. దీనివిస్తీర్ణము క్రోశార్ధము.

(౯) వసాకుండము.

పాపిభిస్సకులం శశ్వద్భ్రమద్భిః కీటభక్షితైః వసారపేన సంపూర్ణం క్రోశ తుర్యం సుఘన్సనాం॥ ౧౬ ॥

వసారసముచేనిండి కీటకపూరితమై క్రోసులో నాలవభాగదూరము వ్యాపించి వసాకుండముండును. ఓర్వరాని యీకుండంబునఁ బాపులతిదుఃఖితులై యుందురు.

(౧౦) శుక్రకుండము

తద్భోజభిః పాతకిభిః యమదూతైశ్చతాడితైః శుక్రకుండం క్రోశమితం శుక్రకీటైశ్చ సంయుతం॥ ౧౭ ॥ పాపిభి స్సంకులం శశ్వ ద్భ్రమద్భికీట భక్షితైః।

శుక్రకీటమిశ్రిత శుక్రంబుచేనిండి క్రోశదూరవ్యాప్తమై శుక్రపాన పాపుల చేఁగూడి శుక్రకుండముండును. పాపులాకీటకంబులచే భక్షింపఁబడుచు దూతాయుధ తాడనంబులనొచ్చుచు దుఃఖంబులందుచుందురు.

(౧౧) అసృక్కుండము.

దుర్గంధి రక్తపూర్ణంచ వాపీమానంగభీరకం॥ ౧౮ ॥ తత్భోజభిః పాపిభిశ్చ సంకులం కీటభక్షితం।

క్రోశవిస్తృతమై, దుర్గంధరక్తపూరితమై క్రోసులోతుకలదై రక్తకీటక భక్షితావయవ పాపులచే నిండి యసృక్కుండముండును. అందలిపాపు లారక్తపానంబు చేయుచుందురు.

(౧౨) అశ్రుకుండము.

పూర్ణనేత్రాశ్రుభిస్తప్తం బహుపాపిభిరన్వితం॥ ౧౯ ॥ వాపీతుర్య ప్రమాణంచ రుదద్భిః కీటభక్షితైః।

తప్తంబులగు మనుజాశ్రువులచేనిండి యశ్రుకీటభక్షిత పాపి సమన్వితమై క్రోసునాలవపాలు దూరసువ్యాప్తమై యశ్రుకుండంబున్నయది.

(౧౩) గాత్రమలకుండము.

నృణాంగాత్రమలై ర్యుక్తం తద్భక్షై పాపిభిర్యుతం॥ ౨౦ ॥ తాడితైర్యమదూతైశ్చవ్యగ్రైశ్చ కీటభక్షితైః।

గాత్రమలకుండము నరదేహ మలపూర్ణంబైయుండును. పాపులిందా మల భక్షణసేయుచు, తన్మలకీటభక్షితులగుచు దూతశిక్షల నొచ్చుచుందురు.

(౧౪) కర్ణవిట్కుండము.

కర్ణవిట్పరిపూర్ణంచ తద్భక్షైః పాపిభిర్యుతం॥ ౨౧ ॥ వాపీతుర్య ప్రమాణంచ బిలవద్భిః కీటభక్షితైః॥

కర్ణమలంబుచేనిండి క్రోసులో నాలవపాలు విస్తీర్ణమై, కర్ణవిట్కుండమున్నది. పాపులాగుబిలినమలుచు కీటకంబులచేఁ గరవఁబడుచు దుఃఖించు చుందురు.

(౧౫) మజ్జాకుండము.

మజ్జాపూర్ణం నరాణాంచ మహాదుర్గంధసంయుతం॥ ౨౨ ॥ మహాపాతకిభిర్యుక్తం వాపీతుర్యప్రమాణకం।

నరులమజ్జచేనిండి, దుర్గంధయుతమై, క్రోసులో నాలవపాలు దూరమువ్యాపించి మహాపాతకులచేనిండి మజ్జాకుండంబుగలదు.

(౧౬) మాంసకుండము.

పరిపూర్ణం స్నిగ్ధమాంసై ర్యమదూతైశ్చతాడితైః॥ ౨౩ ॥ పాపిభిస్సంకులంచైవ వాపీమానం భయానకం।

నరస్నిగ్ధ మాంసపూర్ణమై, క్రోశవిస్తీర్ణమై యమభటసంతాడిత పాపిజనసంకులమై, భయానకమై మాంసకుండంబుండును.

(౧౭) నఖకుండము.

కన్యావిక్రయిభిశ్చైవ తద్భక్షైః కీటభక్షితైః॥ ౨౪ ॥ పాహీతిశబ్దం కుర్వద్భిః త్రాసితైశ్చ భయానకైః వాపీతుర్య ప్రమాణంచ నఖాదిక చతుష్టయం॥ ౨౫

కన్యావిక్రేతలు, నఖకీట భక్షితదేహులు, త్రాహిశబ్దంకరులు, భయానకరూపులు భయచకితులునగు పాపులచేనిండి నఖకీటకయుతమై, నఖఖండపూరితమై క్రోశమాత్రప్రమాణదూరవ్యాప్తిగలిగి నఖకుండంబుండును.

(౧౮) లోమకుండము.

నఖకుండమువలె లోమకుండము రోమములచేనిండియుండును.

(౧౯) కేశకుండము.

నఖలోమకుండములవలె కేశకుండంబునుండును.

(౨౦) అస్థికుండము.

పైమూడు కుండములవలెనే యస్థికుండముండును.

(౨౧) తామ్రకుండము.

పాపిభిస్సంయుతం శశ్వన్యమదూతైశ్చతాడితైః ప్రతప్త తామ్రకుండంచ

తామ్రేపర్యల్పమ్రకాన్వితం॥ ౨౮ ॥ తామ్రాణాం ప్రతిమాలక్షైః ప్రతప్తం వ్యాప్తంసదా। ప్రత్యేకం ప్రతిమాశ్లిష్టై రుదద్భిః పాపిభిర్యుతం॥ ౨౭ ॥ గవ్యూతి మానం విస్తీర్ణం యమదూతైశ్చ తాడితైః।

కరగిన తామ్రలోహంబుచేనిండి తామ్రకుండముండును. ఇందు తామ్రపుం గొరపులుండును. పాపులిందలి వేడిమికోర్వక యమభటశిక్షల ననుభవింపఁజాలక హాహాకారంబులు చేయుచుందురు. ఎఱ్ఱఁగగాఁగి తామ్రప్రతిమలీకుండమున లక్షల కొలఁదియుండును. పాపులీవిగ్రహముల నాలింగనముచేయుచుఁ దాళలేక యర చుచుందురు. రెండుక్రోసులీకుండము విస్తరించియున్నది.

(౨౨ లో హ కు ం డ ము.

ప్రతప్తలోహధారంచ జ్వలదంగార సంయుతం॥ ౨౮ ॥ లోహానాం ప్రతి మాశ్లిష్టైరుదద్భిః పాపిభిర్యుతం। ప్రత్యేకం ప్రతిమాశ్లిష్టై శ్శశ్వత్ప్రజ్వలి తైర్భియా॥ ౨౯ ॥ రక్షరక్షేతి శబ్దంచ కుర్వద్భిర్దూత తాడితైః మహాపాతకి భిర్యుక్తం ద్విగవ్యూతి ప్రమాణకం॥ ౩౦ ॥ భయానకం ధ్వాంతయుక్తం లోహకుండం ప్రకీర్తితం।

లోహధారఁతోనుండు నగ్నికలదై లోహకుండముండును. అందునెఱ్ఱఁగఁ గాలిన లోహప్రతిమలుండును. పాపులీప్రతిమల నాలింగన మొనరింపవలయును. వారలాలింగన భయములో రక్షింపు రక్షింపుమని యరచుచుండ యమభటులు తాడనమొనరించి యాలింగనముచేయింతురు. అదినాలుగుక్రోసుల వైశాల్యము కలదై, భీకరంబై గొప్పశబ్దముతోఁ గూడియుండును.

(౨౩) ప్ర త ప్త కు ం డ ము.

ఇయ్యది లోహకుండమువలెనే యుండును.

(౨౪) చర్మకుండము. (౨౫) తప్తసురాకుండము.

చర్మకుండం తప్తసురాకు డం వాప్యర్థమేవచ॥ ౩౧ ॥ తద్భోజపాపిభిర్వ్యాప్తం యమదూతైశ్చతాడితైః।

చర్మతప్తసురాకుండము లర్ధక్రోశ ప్రమాణములుకలవై యుండును వీని లోనిపాపులను కృతాంతభటసంతతి శిక్షించుచుండును.

(౨౬) తీ క్ష్ణ కు ం డ ము. (శాల్మలీవృక్షకుండము)

అతశ్చశాల్మలీకుండం వృక్షకంటకశోభితం॥ ౩౨ ॥ లక్షపౌరుషమానంచ క్రోశమానంచదుఃఖదం। ధనుర్మానైః కంటకైశ్చ సుతీక్ష్ణైః పరివేష్టితం॥ ౩౩ ॥

ప్రత్యేకం విద్ధగాత్రైశ్చ మహాపాతకిభిర్యుతం వృక్షాగ్రాన్నిపతద్భిశ్చ యమదూతైశ్చ పాతితైః॥ ౩౪॥ జలందేహీతి శబ్దంచ కుర్వద్భిశ్శుష్కతాలుకైః। మహాభియాతివ్యగ్రైశ్చ దంష్ట్రైస్సంభగ్నమస్తకైః॥ ౩౫॥

తీక్ష్ణకుండము (శాల్మలీవృక్షకుండము) బూరుగుచెట్లచే నిండియుండును. వీని ముండ్లు హస్తచతుష్టయ దీర్ఘమైనవి. ఈకుండము పదునైదుయోజనముల పొడవు క్రోసు వెడల్పుకలిగి కంటకవేష్టితమై యుండును. ఇదికడుంగడు దుఃఖదంబు. పాపులీచెట్లనెక్కి కంటకబాధకోర్వక పడుచుండ శమనదూతలాయుధములెత్తి వారి శిరముల శాత్రవులనుబోలెఁ బగులఁగొట్టుచుందురు. పాపాత్ములు నోరార జలమిమ్మని బ్రతిమాలుచుందురు.

(౨౭) విషోదకుండము.

ప్రచలద్భిః యథాతప్తతైల జీవిభిరేవచ। విషోద్రైస్తక్షకానాంచ పూర్ణంచ క్రోశమానకం॥ ౩౬॥ తద్భ్రష్టైః పాపిభిర్యుక్తం యమదూతైశ్చ తాడితైః తప్తతైలంబుల నుండువారలవలె తక్షకాద్యురగ విషపూరితంబగు విషోదకుండంబునందలి పాపులు పరితపించుచుఁ బ్రచలించుచుందురు. యమభటులు విషభోక్తలగు వారల తీవ్రదండనముల బాధించుచుందురు.

(౨౮) విషకుండము.

విషకుండము విషోదకుండము వంటిది.

(౨౯) ప్రతప్తకుండము (౩౦) తైలకుండము.

ప్రతప్తతైల పూర్ణంచ కీటాది పరివర్జితం॥ ౩౭॥ మహాపాతకిభిర్యుక్తం దగ్ధాంగారైశ్చ వేష్టితం కాకుశబ్దం ప్రకుర్వద్భిశ్చలద్భిర్స్ఫూత పీడితైః॥ ౩౮॥ ధ్వాంత యుక్తం క్రోశమానం క్లేశదంచభయానకం। శూలాకారైస్సు తీక్ష్ణాగ్రైర్లోహ శస్త్రైశ్చ వేష్టితం॥ ౩౯॥ శస్త్రతల్ప స్వరూపంచ క్రోశతుల్య ప్రమాణకం వేష్టితం తత్పాతకిభిః కుంత విద్ధైశ్చ వేష్టితైః॥ ౪౦॥ తాడితైర్యమ దూతైశ్చ శుష్కకంఠోష్ఠతాలుకైః శస్త్రశయ్యలఁ బోలుచు ప్రతప్త, తైలకుండములు చిమ్మచీకటికలవై క్రోశదూర వ్యాప్తములై క్లేశద భయంకరములై యుండును. వీని మండెడి యగ్నిజ్వాలలు చుట్టియుండును. శూలాదిలోహ శస్త్రధరులై యమభటులు పాతకుల నిందు దండించుచుందురు. పాపులు భటులచే శిక్షింపఁబడుచు కంఠ తాలువులెండఁ దపించుచుందురు

(3౧) కృమికుండము.

కీటైశ్చ శంఖ పరిమితై స్సర్వమాసైర్భయంకరైః ॥ ౪౧ ॥ తీక్ష్ణదంత్రైశ్చ వికృతైర్వ్యాప్తం ధ్వాంతయుతంనసి। మహాపాతకి భిర్యుక్తం యమదూతైశ్చ తాడితైః ॥ ౪౨ ॥ శంఖపు నాకారముగల క్రిములచే నిండి భయంకరమై తమోవ్యాప్తి గలిగి దూతమర్దిత పాపులచే నిండి కృమికుండముండును.

(3౨) పూయకుండము.

ద్విగవ్యూతి పరిమాణంచ పూయకుండం ప్రచక్షతే। తద్భక్షైః పాపిభిర్యుక్తం యమదూతైశ్చతాడితైః ॥ ౪3 ॥ పూయకుండము నాల్గు యోజనములు వ్యాపించి యందలి మలమును భక్షించుచు యమభటతాడనంబుల దుఃఖించుచున్న పాపులచే నిండియుండును.

(33) సర్పకుండము.

తాళవృక్ష ప్రమాణైశ్చ సర్పకోటి భిరావృతం సర్పవేష్టిత గాత్రైశ్చ పాపిభి స్సర్పభక్షితైః ॥ ౪౪ ॥ సంకులంశబ్ద కృద్భిశ్చయమ దూతైశ్చతాడితైః। తాటిచెట్టు పొడవుగల సర్పములచే భక్షింపఁబడుచు, దూతతాడనంబు లందుచు పెద్దపెట్టున నరచుచున్న పాపులచే నిండి సర్పకుండముండును.

(3౪) మశకుండము. (3౫) దంశకుండము. (3౬) గరళకుండము.

కుండత్రియం మశాదీనాం పూర్ణంచ మశకాదిభిః ॥ ౪౫ ॥ సర్వం క్రోశార్థ మానంచ మహాపాతకి భిర్యుతం। హస్తపాదాది బద్ధైశ్చ క్షతజాఘేన లోహితైః ॥ ౪౬ ॥ హాహేతిశబ్దం కుర్వద్భిస్తాడితైర్యమపార్షదైః। మశకదంశ గరళ కుండములు మశకదంశ గరళపూర్ణములై యొక్కొక్క క్రోసుదూరము వ్యాపించి యుండును. యమదూత లందలి మహాపాపుల బంధించి కొట్టుచుందురు. పాపులు హాహా యని యరచుచుందురు.

(3౭) వజ్రదంష్ట్రకుండము (3౮) వృశ్చికకుండము.

వజ్రవృశ్చిక యోఃకుండం తాభ్యాం చ పరిపూరితం ॥ ౪౭ ॥ వాప్యర్థం పాపి భిర్యుక్తం వజ్రవృశ్చిక దంశితైః।

వజ్రదంష్ట్ర వృశ్చికకుండములు వజ్రకీటకదంశములచే నిండియుండును. వీని విస్తీర్ణ మర్ధక్రోశదూరము. వజ్రదంశముచేఁ గరవఁబడుచు పాపులు యాతనముల పాలగుచుందురు.

(౩౯) శరకుండము, (౪౦) శూలకుండము, (౪౧) ఖడ్గకుండము.

కుండత్రియం శరాదీనాం తైరేవ పరిపూరితం॥ ౪౮ ॥ తైర్విద్ధైః పాపిభిర్యుక్తం వాప్యర్థం రక్తలోహితైః॥

శరశూలఖడ్గకుండములు శరశూలఖడ్గములచే నిర్మింపబడియుండును. వీని విస్తృతి యరక్రోసుదూరము. పాపులీకుండములఁబడి లేచుచుండుటవలన వారిశరీరముక్షత యుక్తమై యుండును. వారిక్షతములఁ గారినరక్తముచేఁ గుండము లెఱ్ఱవాఱియుండును.

(౪౨) గో ళ కుం డ ము.

తప్తతోయోదకైః పూర్ణం సధ్వాంతం గోళకుండకం। ౪౯ ॥ కీటైస్సంకులమానైశ్చ భక్షితైః పాపిభిర్యుతం। వాప్యర్థమానం భీతైశ్చ పాపిభిః కీటభక్షితైః॥౫౦ రుదద్భిః క్రోశమానైశ్చ యమదూతైశ్చ తాడితైః అతిదుర్గంధి సంయుక్తం దుఃఖదం పాపినాంసదా। ౫౧ ॥

దుర్గంధతప్తజలపూరితంబు గోళకుండంబు ఆనీటివేడికి వాసనకు యమభటతాడనంబులకుఁ దాళలేక పాపులు కడువాపోవుచుందురు. జలమందలి కీటకంబులచే వారుభక్షింపఁబడుచుందురు. దీనివిస్తీర్ణము క్రోసుదూరము. ఇది చాల చీకటికుండము.

(౪౩) న క్ర కుం డ ము.

దారుణైర్వికృతాకారైర్భక్షితం పాపిభిర్యుతం వాప్యర్థం పరిపూర్ణంచ జలస్థైరత్నక్రకోటిభిః।

నక్రకుండము దారుణనక్రకోటిచే నిండియుండును. ఇది యరక్రోసుదూరము వ్యాపించియుండును. ఇందు మొసళ్లచే భక్షింపఁబడుచు పాపులుందురు.

(౪౪) కా క కుం డ ము.

విణ్మూత్రశ్లేష్మ భక్షైశ్చ సంయుతం శతకోటిభిః కాకైశ్చవికృతాకారై ర్భక్షితైః పాపిభిర్యుతం। ౫౩ ॥

నూరుకోట్లకాకులచే సంకులమై మలశ్లేష్మములచేనిండి కాకకుండముండును. వికృతరూపకాకములచేఁ పాపులు భక్షింపఁబడుచు బాధలనందుచుందురు.

(౪౫) మంథానకుండము. (౪౬) బీజకుండము.

మంథానకుండం బీజకుండం తాభ్యాంపూర్ణం ధనుశ్శతం భక్షితైః పాపిభిర్యుక్తం శబ్దకృద్భిశ్చసంతతం॥ ౫౪ ॥

మంథానబీజకుండములు నూరుధనువుల శరవేగ ప్రమాణదూరము విస్తరించి యుండును. వానిలోని కీటకములచేఁ భక్షింపఁబడుచు గట్టిగ నరచుచుఁ బాపు లుందురు.

(౪౭) వ జ్ర కుం డ ము.

ధనుశ్శతం జీవయుక్తం పాపిభిస్సంకులం సదా। శబ్దకృద్భిర్వజ్ర దంష్ట్రైస్సాంద్రధ్వాంతమయం పరం॥ ౫౫ ॥

నూరుధనువుల ప్రమాణదూరము వ్యాపించి కటికచీకటికలదై వజ్రకుండ ముండును. పాపులు యాతనకోర్వక యరచుచుందురు.

(౪౮) త ప్త పా షా ణ కుం డ ము.

వాపీద్విగుణమానంచ తప్తప్రస్తర నిర్మితం జ్వలదంగార సదృశం చలద్భిః పాపిభిర్యుతం॥ ౫౬ ।

మండునిప్పులవంటి వేడిగల పాషాణములచే నిర్మింపఁబడి రెండుక్రోసుల దూరము వ్యాపించి పాపులచేనిండి తప్తపాషాణ కుండముండును.

(౪౯) తీ క్ష్ణ పా షా ణ కుం డ ము.

క్షురధారోపమైస్తీక్ష్ణైః పాషాణైర్నిర్మితంపరం। మంగలికత్తుల వాదరబోలు పాషాణములచే నిర్మింపఁబడి తీక్ష్ణపాషాణ కుండముండును.

(౫౦) లా లా కుం డ ము.

మహాపాతకిభిర్యుక్తం లాలాకుండంచ లోహితైః॥ ౫౭ ॥ క్రోశమాత్రంచ గంభీరం యమదూతైశ్చతాడితైః।

లాలాజలముచేనిండి లోహనిర్మితమై లాలాకుండముండును. దీనిలోతు క్రోసుదూరము. యమభటులందుఁ బాపులఁగొట్టుచు బాధింతురు.

(౫౧) మ సీ కుం డ ము.

తప్తాంజనాచలాకారైః పరిపూర్ణం ధనుశ్శతం॥ ౫౮ ॥ చలద్భిః పాపిభిర్యుక్తం యమదూతైశ్చ తాడితైః।

తప్తమగు నంజనపర్వతమువలె మసిచేనిండి యోర్వరాని వేడిమిచే నూరుధనువులదూరము వ్యాపించి మసీకుండముండును. పాపులీవేడికోర్వక తపించుచుండ యమభటులు తీవ్రముగ దండించుచుందురు.

(౫౨) చూ ర్ణ కుం డ ము.

పూర్ణం చూర్ణద్రవైః క్రోశమానం పాపిభిరన్వితం॥ ౫౯ ॥ తదోభ్యజిభిః ప్రద

గ్ధైశ్చ మహమాత్రైశ్చ తాడితైః।

వేడిపిండిచేనిండి క్రోసుదూరము వ్యాపించి పాపులచేనిండి చూర్ణకుండముండును. పాపులాపిండి మొసవికాలుచు యమభటశిక్ష లొందుచుందురు.

(౫౩) చక్రకుండము.

కుండం కులాలచక్రంచ ఘూర్ణమానంచసంతతం॥ ౬౦ ॥ సుతీక్ష్ణం షోడశారంచ చూర్ణితైః పాపిభిర్యుతం।

తాకినఁబిండిచేయు వాడిగల పదునారంచులు గలిగిన కులాలచక్రములతోఁ పాపియుతమై చక్రకుండముండును.

(౫౪) వక్రకుండము.

అతీవవక్రం నిమ్నంచ ద్వగవ్యూతి ప్రమాణకం। ౬౧ । కందరాకారనిర్మాణం తప్తోదైశ్చ సమన్వితం। మహాపాతకి భిర్యుక్తం భక్షితైర్జల జంతుభిః ॥ ౬౨ ।

చాలవక్రము లోతుగలిగి నాల్గుక్రోసులు వ్యాపించి గుహాకారంబుగ కాలు నీటివశై వేడిమిగల్గి జలజంతుపూర్ణమై వక్రకుండముండును. ఇందలి జలజంతు భక్షితపాపులు యాతనమనుభవింతురు.

(౫౫) కూర్మకుండము.

జలద్భిశ్శబ్ద కృద్భిశ్చ ధ్వాంతయుక్తం భయానకం। కోటిభిర్వికృతాకారైః కచ్ఛపైశ్చసుదారుణైః॥ ౬౩ । జలస్థైసంయుతం తైశ్చ భక్షితైః పాపిభిర్యుతం।

మంటలచేఁగూడిన జలపూరితమై చీకట్లుక్రమ్మి వికృతాకారపుఁ దాఁబేళ్లచే నిండి కడుభయంకరమై కూర్మకుండముండును. తజ్జలములందలి మొసళ్లు పాపుల భక్షించును.

(౫౬) జ్వాలాకుండము.

జ్వాలాకలాపైస్తేజోభిర్నిర్మితం క్రోశమానకం॥ ౬౪ ॥ శబ్దకృద్భిః పాతకిభిస్సంయుతం క్లేశదం సదా।

మంటలుగల వహ్నిగలిగి క్రోసుదూరము వ్యాపించి యెల్లప్పుడును దుఃఖము కలిగించుచు పాతకులశబ్దములతోఁగూడి జ్వాలాకుండముండును.

(౫౭) భస్మకుండము.

క్రోశమానంచగంభీరం తప్తభస్మభిరన్వితం। ౬౫ । శశ్వజ్జ్వల ద్భిస్సంయుక్తంపాప భిర్భస్మభక్షితైః।

క్రోసుపరిమాణములోతుగల్గి తప్తమగుబూడిదచేనిండి నది భస్మకుండము.

పాపులీబూాది మొనవుచు దుఃఖపడుచుందురు.

(౫౮) దగ్ధకుండము.

తప్తపాషాణలోహానాం సమూహైః పరిపూరితైః || ౬౬ || పాపిభిర్దగ్ధగాత్రైశ్చ సంయుక్తం శుష్కనాలుకైః | క్రోశమానం ధ్వాంతయుక్తం గంభీరమతిదారుణం || ౬౨ | తాడితైశ్చ ప్రదగ్ధైశ్చ దగ్ధకుండం ప్రకీర్తితం |

బాగుగఁగాలిన లోహపాషాణ జాలములచేనిండి దగ్ధకుండముండును. పాపులిందుఁ గాలినశరీరము, యెండినదవడలుఁగలవారైయుందురు. ఈకుండము చీకటి నుండి క్రోసుప్రమాణము లోతుగలిగియుండును. దూతలు పాపులదండించుచుందురు.

(౫౯) తప్తసూచీకుండము.

ప్రతప్తసూచీకుండంచ కీర్తితంచ భయానకం| కాలియెఱ్ఱవడిన సూదులుగలిగి కడుభయంకరమై తప్తసూచీకుండముండును.

(౬౦) అసిపత్రకుండము.

అసీపధారా పత్రిస్యాప్యుచ్చైస్తాలతరోరథః || ౨౧ || క్రోశార్ధమానం కుండంచ పతత్పత్రి సమన్వితం పాపినాంరక్తపూర్ణంచ వృక్షాగ్రాత్పలితాంధ్రుపం|| ౨౨ | పరిత్రాహీతిశబ్దంచ కుర్యాతామసతామపి గంభీరధ్వాంతసంయుక్తం రక్తకీటసమన్వితం|| ౨౩ || తదసీపత్రకుండంచ కీర్తితంచ భయానకం|

కత్తివాదరవంటి వాదరగల యాకులతోనిండి క్రోసుదూరమువ్యాపించి అసిపత్రకుండముండును. అనుభవశూన్యములగు తత్త్వమస్యాది దొంగవేదాంతోపదేష్టలగు పాపులు సీయసిపత్రములు వ్రాలుచుండ వారిశరీరములు తెగి రక్తధారలు కారుచుండును. చిమ్మచీకటిగల యీకుండమునఁ బాపులు దిక్కు తెలియక కాపాడుమని యరచుచుందురు. ఇందలి రక్తకీటకంబులు పాపులగాయంబులదూరి కరచుచుండును.

(౬౧) క్షురధారాకుండము.

ధనుశ్శతప్రమాణంచ క్షురధారాస్త్ర సంయుతం|| ౨౪ | పాపినాంరక్తపూర్ణంచ క్షురధారం భయానకం|

నూరుధనువులప్రమాణముకలిగి మంగలికత్తులవాదరలజనించిన రక్తముచేనిండి క్షురధారాకుండముండును. క్షురముచేఁదెగిన పాపులరక్తముచూడ భయంకరమైయుండును.

(౬౨) సూ చీ ము ఖ కుం డ ము.

సూచీముఖాస్త్రసంయుక్తం పాపిరక్తాఘపూరితం॥ ౭౫ ॥ పంచాశద్ధనురాయామం క్లేశదం సూచికాముఖం।

సూదిమొనలు దవిలి పాపులశరీరములనుండి కారిన రక్తపూరితమై యేబది ధనువుల ప్రమాణముకలిగి దుఃఖము నిచ్చునదై సూచీముఖకుండముండును.

(౬3] గో కా ము ఖ కుం డ ము.

కస్యచిజ్జంతుభేదస్య గోకాఖ్యస్య ముఖాకృతి॥ ౭౬ ॥ కూపరూపం రుధిరంచ ధనుర్వింశత్ప్రమాణకం। మహాపాతకినాంచైవ మహత్క్లేశప్రదం పరం॥ ౭౭ ॥ తత్కీటభక్షితానాంచ నమ్రాస్యానాంచ సంతతం।

గోకాముఖరూపముగలిగి యిరువది ధనువుల ప్రమాణదూరము వ్యాపించి కూపమువలెఁ జాల లోతుగలదై మహాపాతకులకుఁ గడుదుఃఖము గలిగించుచు గోకాముఖ కుండముండును. ఇందలి గోకాముఖ కీటకంబులచేఁ బాపులు భక్షింపఁ బడుచు తలలువ్రాల్చి దుఃఖించుచుందురు.

(౬౪) న క్ర ము ఖ కుం డ ము.

కుండం నక్రముఖాకారం ధనుష్షోడసమానకం॥ ౭౮ ॥ గంభీరం కూపరూపంచ పాపినాం సంకులంసదా।

పదునారుధనువుల ప్రమాణదూరమువ్యాపించి కూపరూపముతోఁ జాల లోతుగలిగి పాపులచేనిండి నక్రముఖకుండముండును.

(౬౫) గ జ దం శ కుం డ ము.

ధనుశ్శతప్రమాణంచ కీర్తితం గజదంశనం॥ ౭౯ ॥ నూరుధనువుల ప్రమాణదూరమువ్యాపించి గజదంశకుండ ముండును.

(౬౬) గో ము ఖ కుం డ ము.

ధనుస్త్రింశత్ప్రమాణంచ కుండం తద్గోముఖాకృతి। పాపినాంక్లేశదం శశ్వద్గోముఖం పరికీర్తితం॥ ౮౦ ॥

గోముఖమువలె ముప్పది ధనువులమాన దూరముగలిగి పాపులకు దుఃఖముఁ జేకూర్చుచు గోముఖ కుండముండును.

(౬౭] కుం భీ పా క కుం డ ము.

కాలచక్రేణ సంయుక్తం భ్రమమాణం భయానకం। కుంభాకారం ధ్వాంతయుక్తం ద్వికవ్యూతి ప్రమాణకం॥ ౮౧ ॥ కాలచక్రమువలె గిరగిర తిరుగుచు,

చీకటిగలిగి నాల్గుక్రోసులువ్యాపించి కుండరూపమునఁ గుంభీపాకకుండము భయంకర ముగనుండును.

శ్లో॥ లక్షపౌరుషమానంచ గంభీరం విస్తృతంసతి। పత్రిచిత్తప్తతైలంచ తామ్రాదికుండమేవచ॥ ౮౨ ॥ పాపినాంచ ప్రధానైశ్చ మూర్ఛితైః కృమిభిర్వ్యతం పరస్పరంచ నశ్యద్భి శ్శబ్దకృద్భిశ్చ సంతతం॥ ౮౩ ॥ తాడితైర్యమ దూతైశ్చ ముసలైర్ముద్గరైస్తథా ఘూర్ణమానైః పతద్భిశ్చమూర్ఛితైశ్చ క్షణం క్షణం॥ ౮౪ ॥ పాతితైర్యమదూతైశ్చ రుదస్త్య స్నక్షణం పునః। యావన్తః పాపినస్సంతి సర్వకుండేషుసుందరి॥ ౮౫ ॥ తతశ్చతుర్గుణాస్సంతి కుంభీపాకేచ దుఃఖదే సుచిరం వధ్యమానాస్తే భోగాదపి ననశ్వరాః॥ ౮౬ ॥ సర్వకుండప్రధానంచ కుంభీపాకం ప్రకీర్తితం।

తామ్రకుండము మొదలు తప్తతైలకుండమువరకు లక్షపౌరుషమాన దూరముండును. ఇందలిపాపులు నిరంతరము క్రిములచే భక్షింపఁబడుచు, నరచుచు యమభట ముసల ముద్గరాద్యాయుధ తాడనంబులచే క్షణక్షణము మూర్ఛిల్లుచు లేచుచు బాధల ననుభవించుదురు. అన్నికుండములలోఁ గుంభీపాకము ప్రధానమైనది. ఇతరకుండములకంటె నాలుగంతలధిక బాధాకరమైనది. పాపులభోగశరీరములు వధింపఁబడినను నశింపక పెరుగుచుండును

(౬౮) కా ల సూ త్ర కుం డ ము

కాలనిర్మిత సూత్రేణ నిబద్ధా యత్రపాపినః॥ ౮౭ ॥ ఉత్థాపితాశ్చదూతైశ్చ క్షణమేవ నిమజ్జితాః। నిశ్శ్వాసబద్ధాస్సుచిరం తతో మోహం గతాపునః॥ ౮౮॥ అతీవక్లేశసం యుక్తాదేహభోగేన సుందరి। ప్రతప్తతోయయుక్తంచ కాలసూత్రం ప్రకీర్తితం॥ ౮౯ ॥

కాలసూత్రముచే బంధింపఁబడిన పాపులచేనిండి కాలసూత్రకుండముండును. సలసలకాగు నీరిందుఁగలదు. ఈజలమున మునిఁగిన పాపులను భటులు దండింతురు. బాధల ననుభవించి తప్పులగ్రహించియు మరల మోహమునొందుచు నిట్టూర్పు పుచ్చుచు వారుపరితపించు చుందురు.

(౬౯) మ త్స్యో ద కుం డ ము

అవటః కూపభేదశ్చ మత్స్యోదస్స ఉదాహృతః। ప్రతప్తతోయ పూర్ణంచ చతుర్వింశ త్ప్రమాణకం॥ ౯౦ ॥ వ్యాప్తం మహాపాతకిభిర్వ్యాధ దగ్ధాంగైశ్చ సంతతం। మర్ద్ధితైస్తాడితైశ్చశ్వదవటోదం ప్రకీర్తితం॥ ౯౧ ॥

అవటకూపాకృతితో, నుడుకు మత్స్యజలముచేనిండి నిరువదినాల్గుధనువుల

ప్రమాణదూరవ్యాప్తితోఁ గాలినశరీరములుగల పాపులచేనిండి మత్స్యోదకుండ ముఁడును. భటులీపాపుల దండించుచుందురు.

(౨౦) కృమికంతుకకుండము.

యత్రోద్వస్పర్శమాత్రేణ సర్వవ్యాధిశ్చపాపినాం। భవేదకస్మాత్సతతాం యస్మిన్కుండే ధనుశ్శతే॥ ౬౨ ॥ అరుంతుదైర్భక్షితైస్తు ప్రాణిభిర్యచ్చసంకులం। హాహేతిశబ్దం కుర్వద్భిస్తదే వారుంతుదం విదుః॥ ౬౩ ।

మర్మములుతాకునట్లు కఱచు పురుగులచే నిండియుండునది కృమికంతుక కుండము. ఇందలిజలము పాపులఁడాకగనే సర్వవ్యాధులు సంభవించును. ఈకుండము నూరుధనువుల ప్రమాణదూరవ్యాప్తి కలది. పాపులరుంతుదక్రిములచేభక్షింపఁబడుచు హాహాకారంబులు సేయుచుందురు.

(౨౧) పాంసుభోజ్యకుండము.

తప్తపాంసుభిరాకీర్ణం జ్వలద్భిస్తు మహాంగారైః తద్భక్షైఃపాపిభిర్వ్యాప్తం పాంసుభోజైర్ధనుశ్శతం॥ ౬౪ ॥ కాఁగుగఁగాలినధూళిచేనిండి పాపులచే నాధూళిభక్షింపఁబడుటంజేసి యియ్యది పాంసుభోజ్య కుండంబునాఁబడు. దీనివ్యాప్తి ధనుశ్శత ప్రమాణదూరంబు.

(౨౨) పాశవేష్టకుండము.

పాశమాత్రేణ పాపీచ పాశేనావేష్టితోభవేత్। క్రోశమాత్రేణ కుండంచ తత్పాశావేష్టనం విదుః॥ ౬౫ ।

పాపులు పాశంబులచేఁ గట్టఁబడి శిక్షింపఁబడుటచే నీకుండము పాశవేష్టకుండ మనఁబడు. దీనివిస్తృతి యొక్కక్రోసుదూరము.

(23) శూలప్రోతకుండము.

పాతమాత్రేణ పాపీచ శూలేనావేష్టితోభవేత్। ధనుర్వింశత్ప్రమాణంచ శూలప్రోతం ప్రకీర్తితం॥ ౬౬ ॥

పాపులు శూలముల మధ్యనుంచఁబడి బంధింపఁబడుటవలన నీకుండము శూలప్రోతకుండమను పేరు గలిగియున్నది. దీనివ్యాప్తి యిరువది ధనువుల ప్రమాణదూరమైయున్నది.

(౨౪) ఉల్కాముఖకుండము.

పతతాంపాపినాం యత్రభవేదేన ప్రకంపనం। అతివహిమతోయుక్తం క్రోశార్థంచ ప్రకంపనం॥ ౬౭ । దదత్యేవ హిమే యాతా యత్రోల్కాః పాపినాంముఖే।

ధనుర్వింశ ప్రమాణంచ తదుల్కాభి స్సుసంకులం॥ ౯౮ ॥

అతిశీతలజలంబు, నుల్కాసముదాయముఁగలిగి యుల్కాముఖ కుండముం డును. ఇందుపాపులనోట నుల్కలు జొరబారుచుండును. ఇరువదిధనువుల ప్రమాణ దూరము వ్యాపించియుండును.

(౨౫) అంధకూపకుండము.

లక్షపౌరుషమానంచ గంభీరంచ ధనుశ్శతం। నానాప్రకార కృమిభిస్సంయుక్తంచ భయానకం॥ ౯౯ ॥ అత్యంధకారవ్యాప్తంచ కూపాకారంచ వర్తులం। తద్భక్ష్యైః పాపిభిర్యుక్తం ప్రణవ్యద్భిః పరస్పరం॥ ౧౦౦ ॥ తప్తతోయ ప్రదగ్ధైశ్చ జ్వలద్భిః కీటభక్షితైః। ధ్వాంతేనచక్షుషా చాంధై రంధకూపం ప్రకీర్తితం॥ ౧౦౧ ॥

లక్షమనుష్యమానదైర్ఘ్యంబును శతధనుప్రమాణ గాఁభీర్యమునుగలిగి పలువిధక్రిమికీటకములతోనిండి గుండ్రనిబావివలె కటికచీకట్లతోఁ బాపులచేనిండి యంధకారకుండము భయంకరమైయుండును. పాపులు కీటకములచే భక్షింపఁబడుచుఁ వేడినీటికిఁ దాళలేక చీకటిఁగన్నులు తెలియక పరితపించుచుందురు.

(౨౬) వేధనకుండము.

నానాప్రకార శస్త్రైశ్చైర్యత్ర విద్ధాశ్చపాపినః। ధనుర్వింశ ప్రమాణంచ వేధనం తత్ప్రకీర్తితం॥ ౧౦౨ ॥

నానావిధశస్త్రములచేఁ బాపులు బాధింపఁబడుటచే నిది వేధనకుండమనఁబడును. దీనివైశాల్య మిరువది ధనువుల ప్రమాణముండును.

(౨౭) తాడనకుండము.

దండేనతాడితాయత్ర యమదూతైశ్చపాపినః ధనుష్షోడశ మానంచ తత్కుండం దండతాడనం॥ ౧౦౩ ॥

యమభటులిందుఁ బాపులను దండములఁ దాడనమొనర్తురు. కాననిది తాడనకుండము. ఇది పదునారు ధనువుల ప్రమాణవిస్తృతికలది.

(౨౮) జాలరంధ్రకుండము.

నిరుద్ధాశ్చ, మహాజాలైర్యథామీనాశ్చ పాపినః। ధనుర్వింశత్ప్రమాణంచ జాలరంధ్రంప్రకీర్తితం॥ ౧౦౪ ॥

చేపలు వలఁజిక్కునట్లు రంధ్రములు గలిగి వలవలెనున్న జాలరంధ్రకుండమునఁ బాపులు చిక్కితపింతురు. దీనివిశాలత యిరువదిధనువుల ప్రమాణదూరము.

(౨౯) దేహచూర్ణకుండము.

పతతాంపాపినాంకుండే దేహశ్చూర్ణోభవేదిహ। లోహబంధ నిబద్ధానాం కోటి పౌరుషమానకం॥ ౧౦౫ ॥ గంభీరం ధ్వాంత సంయుక్తం ధనుర్వింశత్ప్రిమాణకం। మూర్ఛితానాం జడానాంచ దేహచూర్ణం ప్రకీర్తితం॥ ౧౦౬ ॥ పాపులదేహ మిందు పిండిచేయఁబడుట నియ్యది దేహచూర్ణకుండ నామకంబు దీనిలోతు కోటిమనుష్య మానంబు. ఇది యంధకార బంధురమైయుండును. దీనివైశాల్య మిరువది ధను వులప్రిమాణంబు. శరీరము పిండియగుచుండఁ బాపులు మూర్ఛమునిఁగియుందురు.

(౩౦) దలనకుండము.

దళితాఃపాపినోయత్రి యమదూతైశ్చ తాడితాః ధనుష్షోడ శమానంచ తత్కుండందళనం స్మృతం॥ ౧౦౭ ॥

పాపులు యమదూతలచేఁ బడఁగొట్టఁబడుటచే దీనికి దలనకుండమను నామంబు ప్రసిద్ధంబు. ఇయ్యది పదునారు ధనువుల ప్రిమాణదీర్ఘత గలిగి యున్నది.

(౩౧) శోషణకుండము.

పతన్నైవపాపీచ శుష్కకంఠోష్ఠతాలుకః। వాలుకాసుచతప్తాసు ధనుస్త్రింశత్ప్రిమాణకం॥ ౧౦౮ ॥ శతపౌరుషమానంచ గంభీరం ధ్వాంత సంయుతం। శోషణం కుండమేతద్ధిపాపినాం పరదుఃఖదం॥ ౧౦౯ ॥

వేడియిసుకగలిగి ముప్పది ధనువుల ప్రిమాణ దీర్ఘతయు నూరుమనుష్యమా నములలోతు నున్నదై చీకటితోఁగూడి పడినపాపుల కంఠోష్ఠముల శోషింపఁజేయు టచే శోషణకుండమనుపేర నియ్యదియొప్పుచున్నది. పాపులకిది కడునఃఖముగలి గించును.

(౩౨) కషకుండము.

నానాచర్మ కషాయోద కరిపూర్ణం ధనుశ్శతం। దుర్గంధియుక్తం తద్భక్ష్యైః ప్రాణిభిః సహలంకపం॥ ౧౧౦ ॥

పలువిధ చర్మకషాయపునీటిచేనిండి నూరుధనువుల ప్రిమాణదీర్ఘవ్యాప్తిచే దుర్గంధముగలదై పాపు లొకరొకరు రాపిడిచే బాధననుభవింపఁదగినదై యున్నందు చేత నిదికషకుండమనఁబడును.

(౩౩) శూర్పకుండము.

శూర్పాకారముఃఖం కుండం ధనుర్ద్వాదశ మానకం తప్తలోహై ర్వాలుకాభిః

పూర్ణం పాతకి సంయుతం॥ ౧౧౧ ॥ దుర్గంధయుక్తం తద్భస్త్యై పాపిభిస్సంకులం సతి। శూర్పాకార ముఖంకుండం ధనుర్ద్వాదశమాత్రికం। ౧౧౨ ॥

వేడియిసుక గలిగి దుర్గంధయుక్తమై పండ్రెండు ధనువులపరిమాణదూరము వ్యాపించి శూర్పకుండముండును. పాపులాదుర్వాసనగల యిసుకను భక్షించుచు బాధలనొందుచుందురు.

(౮౪) జ్వా లా కు ం డ ము.

ప్రతప్త వాలుకాపూర్ణం మహాపాతకి భిర్యుతం। అంతరగ్ని శిఖానాంచ జ్వాలావ్యాప్తముఖంసదా॥ ౧౧౩ ॥ ధనుర్వింశతి మాత్రంచ పరిమాణం యస్యసుందరి జ్వాలాభిర్దగ్ధగాత్రైశ్చ పాపిభిర్వ్యాప్తమేవచ। ౧౧౪ ॥ తన్మహాక్లేశదంశశ్చోత్కుండం జ్వాలాముఖంస్మృతం। పాతమాత్రాద్యత్రపాపీ మూర్ఛితోవైనరోభవేత్ ! ౧౧౫ తప్తేష్టకాభ్యంతరం వారక్షం జిహ్మకుండకం।

జ్వాలాకుండమున వేడియిసుకయుండును. దీనిమధ్యభాగమున నగ్నిజ్వాల లతిభయంకరముగ నుండును. పాపులీజ్వాలలచేఁ గాయంబులు గాలమహాదుఃఖులై యుందురు. ఇందుపడినవెంటనే పాపులు మూర్ఛగలుగుదురు. మధ్యజ్వాలలు చుట్టియుండుట దీనికి జ్వాలాకుండాఖ్య దగియున్నది. ఈజ్వాల లర్ధక్రోశదూరము వ్యాపించియుండును. ఇరువది ధనువుల పరిమాణదూర మీకుండముండును.

(౮౫) ధూ మా ం ధ కు ం డ ము.

ధూమ్రాంధకార సంయుక్తం ధూమాంధైః పాపిభిర్యుతం॥ ౧౧౬ ॥ ధనుశ్శతం శ్వాసరంధ్రై ర్ధూమ్రాంధం పరికీర్తితం।

పొగచేనిండి యంధకారబంధురమైయుండుట నియ్యది ధూమాంధకారకుండ మనఁబడును. దీనివిస్తీర్ణము నూరుధనువుల పరిమాణదూరము.

(౮౬) నా గ వే ష్ట న కు ం డ ము.

పాతమాత్రాద్యత్రపాపీ నాగైశ్చావేష్టితోభవేత్ ॥ ౧౧౭ ॥ ధనుశ్శతం రాగపూర్ణం తన్నాగైర్వేష్టితంభవేత్। షడశీతిచకుండాని మయోక్తాని నిశామయ। ౧౧౮

పాపులీకుండమునఁ బడగానే పాములచేఁ జుట్టపడుటచే నాగవేష్టకుండమన బడును. ఇది నూరుధనువుల పరిమాణదూరము వ్యాపించియుండును.

సంకర్షణ స్వరూపాది శేషుఁడు.

శ్రీమద్భాగవతము - పంచమస్కంధము - అధ్యా. ౨౫

శ్రీశుకః - తస్యమూలదేశే త్రింశద్యోజన సాహస్రాంతరస్తే - యావైకలా భగవతస్తామసీ సమాఖ్యాతానంత ఇతి -సాత్త్వతీయాఃయం ద్రష్టదృశ్యయో స్సన్ని కర్షణాదహమితి చాభిమాన లక్షణాత్సంకర్షణ ఇత్యాచక్షతే॥ ౧॥ యస్యేదం క్షితి మండలం భగవతో నంతమూర్తేః సహస్రశిరస ఏకస్మిన్నేవ శీర్షణి ధ్రియమాణాం సిద్ధార్థ ఇవలక్ష్యతే॥ ౨॥ యస్యహావాఇదం - కాలేనోప సంజిహీర్షతో మర్షవిర చిత రుచిరభ్రమ ద్భ్రువో రంతరేణ సన్నికర్షణోనామ రుద్రఏకాదశవ్యూహా స్త్ర్యక్ష స్త్రిశిఖంశూల ముత్తం భయన్ను దతిష్ఠత॥ 3॥ యస్యాంఘ్రికమలయుగళారుణ విశదనఖమణి షండమండలేష్వహీ పతయ స్సహసాత్త్వత ఋషభై రేకాంతభక్తియో గేనావనమంతః స్వవదనాని పరిస్ఫురత్కుండల ప్రభామండల మండితగండస్థలా న్యతి మనోహారిణీ ప్రముదిత మనసః ఖలువిలోకయంతి॥ ౪॥ యస్యైవహినాగ రాజకుమార్య ఆశిష అశాసాశ్చార్వంగ దవలయ విలసిత విశద విపుల ధవళసు భగరుచిర భుజజరాత స్తంభేష్వగరు చందన కుంకుమ పంకాను లేపేనావలింప మా నాస్తదభిమర్శనోన్మథిత హృదయ మకరధ్వజావేశ రుచిరలలితస్మితాః - తదనురాగ మదముదిత మదవిఘూర్ణితారుణ కరుణావలోకనయన వదనారవిందం సవ్రీడంకిల విలోకయంతి॥ ౫॥ సఏవభగవాననంతో నంతగుణార్ణవ ఆదిదేవ ఉపసంహృతా మర్ష రోషవేగో లోకానాం స్వస్తయఆస్తే॥ ౬॥ ధ్యాయమాన స్సురాసురోరగ సిద్ధగంధర్వ విద్యాధరమునిగణై రనవరత మదముదిత వికృత విహ్వలలోచన స్సుల లితముఖరితామృతే నాప్యాయమానః - స్వపార్షదవిబుధ యూథపతీన పరిమ్లానరా గనవనిజతులసి కామోద మధ్వాసవేనమాద్యన్మధుకర వ్రాతమధుర గీత శ్రియం వైజయంతీం స్వాం వనమాలాం నీలవాసా ఏకకుండలలోహ హల్లకే కకుదికృత సుభగసుందర భుజోభగవాన్మాహేంద్రో వారణేంద్ర ఇవకాంచనీం కక్ష్యాముదార లీలోబిభర్తి॥ ౭॥ యఏష ఏవమను శ్రుతోభిధ్యాయమానో ముముక్షూణా మనాదికాలకర్మ వాసనా గ్రథిత మవిద్యామయం హృదయగ్రంథిం సత్త్వ రజస్త మోమయ మంతర్హృదయంగతఆశు నిర్భినత్తి. తస్యానుభావ మిమం భగవాన్ స్వాయంభువో నారదస్సహతుంబురుణా సభాయాం బ్రహ్మణస్సంశ్లోకయామాస॥౮ శ్లో॥ ఉత్పత్తిస్థితిలయహేతవోస్య కల్యాస్సత్త్వాద్యాః ప్రకృతిగుణాయ దీక్షయాసన్

యద్రూపం ధ్రువమకృతం యదేకమాత్మన్ నానాధాత్కథ ముహవేద తస్య వర్త్మ॥ ౯॥ మూర్తిం నః పురుకృపయా బభార సత్త్వం సంశుద్ధం సదసదిదం విభాతి యత్ర। యల్లీలాం మృగపతిరాదదేఽనవద్యామాదాతుం స్వజన మనాంస్యుదారవీర్యః॥ ౧౦॥ యన్నామ శ్రుతమనుకీర్తయేదకస్మాదార్తో వాయది పతితః ప్రలంభనాద్వా। హంత్యంహః సపది నృణామశేష మన్యం కంశేషాద్భగవత ఆశ్రయేన్ముముక్షుః॥ ౧౧॥ మూర్ధన్యర్పిత మణివత్సహస్రమూర్ధ్నో భూగోళం సగిరిసరిత్సముద్రసత్త్వమ్। ఆనంత్యాదవిదిత విక్రమస్య భూమ్నః కోవీర్యాణ్యపిగణయేత్సహస్రజిహ్వః॥ ౧౨॥ ఏవం ప్రభావో భగవాననంతో దురంతవీర్యోపి గుణానుభావః। మూలే రసాయాః స్థిత ఆత్మతంత్రో యోలీలయాక్ష్మాం స్థితయేబిభర్తి॥ ౧౩॥

ఈబ్రహ్మాండమునకుఁ గ్రిందిభాగమున ముప్పదివేలయోజన వైశాల్యవ్యాప్తుఁడై ఆదిశేషుండు ఆధారభూతుండై యున్నాఁడు. ఇతఁడు తామసాహంకారమున కధిష్ఠాతయు అనంతస్వరూపుండునగు సంకర్షణాత్మక భగవత్కళాంశముగ వాయురూపభూతముగ సర్వాధారుండుగ నున్నాఁడు. ఆతనికాపేరు యాదృచ్ఛికము గావచ్చినదికాదు. అతఁడు జ్ఞాతయును, జ్ఞేయమునగు, నతీంద్రియవిషయకమగు శబ్దార్థజ్ఞానము నాపాదించుటంజేసి యట్లు చెప్పఁబడుచున్నాఁడు. ఇతఁడు జీవవర్గమున కభిమానియగు ముఖ్యప్రాణరూపదేవతయగుట వలన నహమ్మనెడి బుద్ధి వృత్తికి హేతుభూతుఁడగుచున్నాఁడు ఇతనికిఁగల యనంతనామముగూడ యాదృచ్ఛికమైనదికాదు. సహస్రఫణములుగల యీసంకర్షణుని యొక్క శిరంబున నీబ్రహ్మాండమంతయును నావగింజవలె గానవచ్చుచున్నది. ఇట్లితఁడపరిచ్ఛిన్నుఁడగుట వలన ననంతుఁడనిపించుకొనుచున్నాఁడు. రెండుపరార్థముల కాలముగడచినపిమ్మట నతఁడు సమస్త ప్రపంచమును సంహరింపదలంచి కోపమున కనుబొమ్మలు ముడివేయగా నాభ్రూమధ్యమునుండి సాంకర్షణాత్మకైకాదశరుద్రసమూహము మూఁడు నేత్రములతోను, త్రిశూలముతోను నుదయించి ప్రపంచమును సంహరింతురు. అచ్చట సర్పరాజులందఱును నతని పాదపద్మముల నఖకాంతి సమూహమునం దవ్యభిచరిత భక్తిగలవారలై నమస్కరించుచుందురు. భాసురకుండలముల కాంతిమండలములచే నలంకృతములగు గండస్థలంబులుగలవై మిక్కిలిసుందరములయిన తమ వదనంబు లానఖకాంతులందుఁ బ్రతిఫలించుచుండగా మనంబులు సంతసింప నధిక సుఖంబు గల్గునట్లుగా నతని విలోకించుచుందురు. అచ్చటి నాగకన్యలును నతని వలన బుద్ధిపార్థముల నభిలషించుచుండ సుందరములగు నంగదవలయ, ప్రకాశితాం

గుడై, నిర్మలుడై, దీర్ఘకోమల సుందర శరీరుఁడై, వెండిస్తంభముల బోలుచున్న యతని భుజములందగరు కుంకుమ చందనముల బూయుచుఁ దదీయభుజ స్పర్శచే సుందరమందహాస వదనులగు నాగకన్యలు ఆనందమున నుందురు. అనురాగాతిశయముచే ఘూర్ణితములై యరుణములై దయాపూరితములైయున్న నేత్రములతో ప్రకాశించుచున్నా సంకర్షణుని ముఖారవిందమందు నూతనప్రకాశము నాలోకించుచుందురు. అనంతుఁడును ననంత కల్యాణగుణ నిధియు, జగత్కారణ భూతుండును, నగు సంకర్షణుండు తన తేజస్సుచేఁ బ్రకాశించుచు, జగత్సంహార విషయమగు సహింపరాని క్రోధము నుపసంహరించి లోకములకు మంగళములు గలిగించుచు వర్తించును. మఱియు సురాసురులు, సిద్ధసాధ్య గంధర్వ యక్షకిన్నర, కింపురుష విద్యాధరులును, మునిగణములును, సర్వదాయమ్మహానుభావుని ధ్యానించు చుందురు. తన సుందర నేత్రములచేతను మృదుమధుర మంజులవాక్కులతో నందరిని సంతసింపఁజేయుచుండును. మకరంద రసయుక్త సుగంధపరిమళతులసీ వైజయంతీ వనమాలచేఁ బ్రకాశించుచున్నవాఁడును, నీలవస్త్రాలంకార భాసితుండును, దేదీప్యమాన మకరకుండలాలంకృత ప్రకాశుండును. హలాయుధ ధారియు భగవంతుండునునగు నాసంకర్షణుండు కాంచనసూత్రములచే వెలుఁగొందుచుండును. మఱియు భగవంతుఁడగు ననంతుండు తనచరిత్ర స్తోత్రములచే ధ్యానించుచున్న ముముక్షువులం దపార ప్రేమ గలవాఁడై వారిహృదయ కుహరంబులందుఁ బ్రవేశించి యనాది కామకర్మవాసనా నిలయమగు అవిద్యాత్మకమోగ్రంథిని భేదించుచుండును. సృష్టిస్థితిలయాత్మకుండును త్రిగుణములకాశ్రయ భూతుండును, ప్రకృతి కతీతుండును పరమ పురుషుండును స్వరాడ్రూపుండును, జగదాధారభూతరూపుడును అగు ఆసంకర్షణమూర్తికిఁ దుంబురనారదాది బ్రహ్మర్షులు, దేవతలు, పితృదేవతలాదిగా సర్వులును బ్రహ్మసభలో లోకానుగ్రహార్థమై నిరంతరము ననేక వేదములస్తుతులతో గానముచేయుచు అతని కణుమాత్రమైనను కోపము రాకుండ నిరంతరము కాచుకొనియుందురు. కోపము గలిగెనేని కాలాగ్నిరూప సంవర్తాగ్ని యతని నేత్రములం దుత్పత్తియై సర్వము నిమిషమున భస్మముచేయునని భీతిగలవారలై స్తుతించుచుందురు.

—♦ వి వ రా ర్థ ము. ♦—

పురాణముల నీలాగునను, తత్త్వముతోఁగేవల వాయుస్వరూపుఁడనియు వాయువే సర్వాధారభూతమనియు. ఉత్పత్తికిని, స్థితికిని, లయమునకు ఆద్యంతములందును బ్రధానభూతమనియు సర్పమే వాయుస్వరూప సగుణమూర్తియనియుఁ

ప్రాణాధార స్వరూపుండనియు ఈ బ్రహ్మాండమంతయు వాయ్వాధారముతో నిలిచి ప్రకాశించుచున్నదనియు కుండలనీశక్తిస్వరూప యోగాదులతో నన్వయింతురు. జ్ఞానస్వరూపముతో అనంతుఁడనియు పరిపూర్ణుండనియు, సర్వాధారస్వరూపాత్మగను స్వస్వరూపునిఁగఁ దెలిసికొందురు- పంచభూతముల వరుసతో నీఆదిశేషుఁడు వాయుభూతావరణాత్మకుండగును. ఇతనియందుఁగల కాలాగ్ని తేజోభూతము. "వాయోరగ్నిః అగ్నేరాపః, అద్భ్యః పృథివీ"యని యుపనిషత్ప్రమాణము దశాంశాధిక్యముతో మిగతభూతములకంటే త్రిదశాధికుఁడు కాన నితనివైశాల్యమును సమానముగాఁ నింతేవర్ణించినది.

వాయువునకుఁ దనక్రిందిభూతముల నన్నింటిని తనలోనికి లాగుకొని అరూపములుగజేయు శక్తి గలదు. ఇదే ప్రళయరూపము. వాయువునుండి తేజోభూతముత్పత్తియైనది. కాఁబట్టి ప్రళయములో ఆదిశేషుని నేత్రమునందు అగ్నిపుట్టును. ఈయగ్ని సర్వమును దహించి మరల వాయువులోనే యుపశమించును. జలభూతమున్నూ మూలాధారుడగు జఠరాగ్నికి ఆధారమైనదై జీవనమగుచున్నది. కాబట్టి సర్వస్వరూపుఁ డనంతుఁడు. మొదట శేషించి అంతమునందును శేషించునుగాన ఆదిశేషుఁడు. సర్వమును తనలోనికి లాగుకొనునుకాన సంకర్షణుఁడు ప్రళయమూర్తిగాన రుద్రుఁడు శ్రీరుద్రమునందు అంగన్యాస కరన్యాసములందుఁ బ్రారంభములో "సంకర్షణస్వరూపో యోఽసావాదిత్యః పరమపురుషస్సఏవ రుద్రోదేవతా"యని వివరించిరి. దీనిధ్యానశ్లోకమునందునింకను విశదముగ నేయున్నది.

ఈ బ్రహ్మాండ మెటులనున్న దనిన

ఒకప్రత్యక్ష దృష్టాంతమును జూపెదను. బ్రహ్మాండమునకును, పిండాండమునకు నేమియును భేదము లేదని యిదివరకే నిరూపించితిమి. బ్రహ్మాండమునకు ప్రకృతి మాయావరణమున్నట్లుగనే పిండమునకు మాయావరణ కోశమున్నది. బ్రహ్మాండము జలములో నుత్పత్తిస్థితిగా నున్నట్లుగనే మాయలోఁగల జలమునందు పిండాండమున్నది. ఈపిండాండమునకును జలమునకును లోపల వాయువు సర్వవిధములుగ నాధారభూతముగనున్నది. అటులనే బ్రహ్మాండమునకు ఆధారభూతముగ ఆదిశేషుఁడు నిలిచియున్నాఁడు ఈ వాయువే పిండాండమునకు సృష్టిస్థితిలయాదులకు ముఖ్యకారణము. పైనున్న ఋషులు, దేవతలు పితృదేవతలవలె మనము మనఆప్తులు, యాగరక్షణార్థముగ సుఖప్రసవమునకై నిరంతరము ప్రార్థించుచున్నాము. ఇచ్చట ముఖ్యకారణ ప్రార్థన స్వరూపుఁడే వాయువు,

అష్ట దిగ్గ జము లు.

ప్రకృతి - యహంకారాధారములు లేనిదే నిలువఁజాలదు. ఈ బ్రహ్మాండమునకు నాధారములుగ అష్టప్రకృతిరూప మహదహంకార స్వరూప చిహ్నములుగ పురాణములం దష్టదిగ్గజముల వివరించిరి. చైతన్య స్వరూపముతో గజమునకంటె నధికాకారముగల జీవరాసులు లేనందున ఔపచారికముగ వివరించిరి. ఈశ్వర దృష్టితో మనవలె నదియు నిశ్చయముగనే యుండును. వీటియందు సందేహము గలిగినచో మనవిషయాదులందు నన్నియు సందేహములగును. అనంతసృష్టికర్తకు నేమియు వింతలేదు సామాన్యమే. ఒకరధమును తయారుచేయుటలో ఆధారాధేయములుగ నొకదానికొకటి యుండవలెను. ఈబ్రహ్మాండము రధాకారముగనే యున్నది. ఈ అష్టదిగ్గజము లష్టచక్రములుగఁ దలంచవచ్చును. మనకుఁదోఁచినట్టు యంత్రములను కట్టడములను దయారుచేసినట్టుగనే ప్రకృతియున్నది. విపరీతములకు మనోభేదమే కారణము. బ్రహ్మాండము నిలుచుటకాధారభూతులుగ ఆదిశేషుడు. అష్టదిగ్గజములున్నవి - (౧) ఐరావతము, (౨) పుండరీకము, (3) వామనము, (౪) కుముదము, (౫) అంజనము. (౬) పుష్పదంతము, (౭) సార్వభౌమము, (౮) సుప్రతీకము అనునష్టదిగ్గజములు. మన మహాసంకల్పములో నీయష్టదిగ్గజములను వివరించిరి. ఇవన్నియు అష్టప్రకృతులుగ సమన్వయము. ప్రకృతిలోచేరినవిగాన నొకదానికొకటి భిన్నరూపములుగ నున్నవి. తుదకు ప్రకృతియొక్కటైనను సృష్టితో నీలాగుభిన్నమగును. అందుచేత ఒకటిభేదములుగను - మరొకటి దీనికతీతముగ అభేదముగను సంపూర్ణముగను స్వస్వరూపముగ నున్నది. దీనినే ఆత్మయని శాస్త్రములు బోధించెను. ప్రకృతిభిన్నము. దానితో సర్వముభిన్నము.

ఆ ది కూ ర్మ ము.

ఆదిశేషునిక్రింద కూర్మమాధారభూతరూపచక్రముగ నున్నది. అన్నియును భూతసంజ్ఞలుగ పంచభూతస్వరూపములతో వరుసగ ఒకభూతమునకు మరొకభూతమాధారాధేయములుగ నున్నవి. ఊర్ధ్వభాగములోను అధోభాగమునందు నీలాగుననే అనులోమ విలోమములుగనున్నవి. ఆదిశేషుఁడు వాయ్వాకాశభూత

రూపముతో నంతర్గత పంచభూతములతో మరల ప్రారంభములుగానగును. మరల నీవరుస క్రమముతోనే ఆదిశేషునిక్రింద అగ్నిభూతముగ అధోముఖముతోనుండును. తరువాత జలభూతస్వరూపమే కూర్మము. దీనినిస్థూలరూపముతో కూర్మాకారముగ వర్ణించిరి. ఇదినారాయణాంశ చక్రాకారరూపము. ప్రతిదేహమందును, బ్రహ్మాండమందును త్రివిధలింగముగ పంచభూతముల వరుసలు విలోమానులోమములతోనున్నవి.

ఈబ్రహ్మాండగోళభూమికి ఆధారస్వరూపముగ నున్నదే కూర్మము. మందర పర్వతచరిత్రలో జలమునందుఁ గూర్మరూపముతో శ్రీభగవంతుడు అవతారమూర్తిగా నిలిచెననికలదు. కూర్మముపైనగల మందరపర్వతమే బ్రహ్మాండభూమి. దాని చుట్టుగల వాసుకియే ఆదిశేషుడు. పురాణార్థము బాహ్యములో స్థూలార్థముగను అంతరములో తత్త్వార్థముతో సూక్ష్మముగను, జ్ఞానముతో సర్వము పూర్ణరూపముతో నేకరూపముగ సమన్వయము. కూర్మమునే పృథివిగాగూడ తలంచవచ్చును. ఇదియు బ్రహ్మాండగోళాకారమే.

యజ్ఞవరాహము - భూమి.

ఆదికూర్మముక్రింద ఆధారభూతస్వరూపమూర్తిగ నున్నదే వరాహము. ఇది శ్రీభగవత్స్వరూప దివ్యయజ్ఞవరాహముగాని సామాన్యవరాహముకాదు. గనుక ప్రవృత్తిధర్మచక్రములో మొదటవ్యక్తమైన కాలావయవమే వరాహము లేక కాలశక్తి అయినాకావచ్చును. "వరరూపేణఅహం" వారాహః అని అర్థము యజ్ఞరూపమని తెలిసి ఉపాసించవలెను. బ్రహ్మాండము, పాపాతిశయముతో జలప్రళయముతోఁ జేరుచుండగా విరాడ్రూప భగవంతుని యజ్ఞమూర్తిగ ఆరాధించుటచేత విరాడ్రూపయజ్ఞ వరాహావతారమూర్తిగ నతడుద్భవించి భూమినుద్ధరించి యథా రూపముననిలిపెను. వరాహమనఁగ పృథివీతత్త్వస్థూలరూపము. లేక భౌమధ్రువమగు త్రిణాభిచక్రము యజ్ఞముతో వరరూపాత్మగ అవతరించి భూమిని ఉద్ధరించిన విరాడవతార యజ్ఞవరాహమను మహాపవిత్ర భగవత్స్వరూప దివ్యమూర్తిగా ఉపాసించవలెనుకాని దీనిరహస్యమును దెలియక లోకమునందుఁగల హేయరూపమగు సామాన్య వరాహముగఁ దలంచినచో పాపహేతువునకుఁ గారణమగును.

కాన నీభావముతో నెంతమాత్రము నెప్పటికినిఁ దలంచరాదు. ఏభావముతోఁ దలంచిప్రార్థించిన నాభావరూప ఫలానుభవప్రాప్తి స్థితిరూపమే వారలకుఁ గలుగును. హేయమగు అపవిత్రమగు సామాన్యరూపముగఁ దలంచినచో నాఫలమునే బొందుదురు. దూరమాలోచించి ఉత్తమసాత్విక భగవద్రూప యజ్ఞవిరాట్టుగాఁ దలంచి ధ్యానించినచో నీఫలమునుబొంది సుఖలోకాదుల ననుభవించి భగవత్సన్నిధిఁజేరుదుము. అధమమార్గావలంబులుగాక ఉత్తమపుణ్యమార్గావలంబులుగావలెను. ఈవరాహమూర్తితో భూమికి అతిప్రశస్త్యముగలిగి సర్వసస్యాశ్రయమై మహాపుణ్యతీర్థములకును, శైలములకును, ఆరామములకు, దేవతానిలయములకును, కర్మభక్తిజ్ఞాన వైరాగ్యములకు మహాపవిత్రభూమియయ్యెను. ప్రమాణములు భూమిర్ధేనుర్ధరణీ లోకధారిణీ "ఉద్ధృతాసి వరాహేణ కృష్ణేన శతబాహునా" "అశ్వక్రాంతే రథక్రాంతే విష్ణుక్రాంతే వసుంధరా" "శిరసాధారయిష్యామి రక్షస్వమాం పదే పదే" "సర్వసస్యాశ్రయాభూమి ర్వరాహేణ సముద్ధృతా" ధేనువు ఏవిధముగా తనగర్భములో సమస్తబ్రహ్మాండము" నన్నింటిని నిముడ్చుకొని ఆధారభూతముగ నున్నదో యటులనే భూమియున్నది. భూమి సర్వసస్యములకును శేతనాచేతములకును, సర్వాధారముగనున్నది. (౧ అట్టిభూమిని శ్రీయజ్ఞవిరాడ్వరాహమూర్తి సంబంధముతోఁ దన సహస్రబాహువులకాంతితో ఆలింగనముతో నీటిలోఁ బ్రళయమగుచున్నదానిని ఆకర్షించి తనముఖదంష్ట్రముతో జలోపరిభాగమునందు నిలిపినందుచేతను, (౨) శ్రీత్రిమూర్తి స్వరూపమున్నూ ఆదిత్యరథాశ్వములునుఅగు వేదఛందస్సులపారఘట్టనమును మానసోత్తర పర్వత సంస్పర్శనము కలిగినందుచేతను, (3) సూర్యరథచక్రము మానసోత్తర పర్వతమునంటి తిరుగుటచేతను పవిత్రమైనది. మనస్సునుత్తరములో బుద్ధియున్నది. బుద్ధియే ఆదిత్యుఁడు. మనస్సే భూమి. మనస్సంకల్పములే సృష్టిజాలము. సుబుద్ధితో సుమనస్సుగా పవిత్రవంతమైనవని తత్త్వతాత్పర్యము. సదాచారమే రథము. అశ్వములే వేదములు. విష్ణుకాంతియేవ్యాప్తి. సర్వలోకవాసులిమహిమాతిశయమును దెలియవలయును. ధేనువును బూజించి దానిని ప్రదక్షిణముచేసి స్పృశించినమస్కరించిన సర్వపాపములు నశించును. (౪) విష్ణుకాంతే వసుంధర. యజ్ఞవరాహరూప విష్ణుపత్నిగా భూమియున్నందుచేత విష్ణుకాంతమైనందుచేతను మహాపవిత్రవంతురాలని తలంచి స్పృశించి ప్రార్థించి ధరించినవారల పుణ్యాతిశయమునువర్ణించలేము

బ్రహ్మాండభారమును మోయుచున్న ఆదిశేషుని బలమునే వర్ణింపజాలము.

అట్టిఆదిశేషునికి ఆధారముగ భగవత్స్వరూప కూర్మరూప చక్రమున్నది. దీని కాధారముగ సర్వభారమునువహించిన మూలవిరాడ్రూప యజ్ఞవరాహము భగవదవతారముతో స్థూలరూపముగ సర్వులకుపాస్యముగనున్నది. పురాణాదులలో హిరణ్యాక్షుఁడు భూమినిచుట్టి సముద్రములో ముంచెననియున్నది. అనగా బ్రహ్మప్రళయములో బ్రహ్మాండప్రళయము హిరణ్యకశిపుడు బ్రహ్మలలోఁ జేరినవాఁడు. అట్టిబ్రహ్మాండ ప్రళయము జలముతోనగును, జలము శ్రీమన్నారాయణాంశము. గాన మరలభూమిని ఉద్ధరించుటకే వరాహరూపమును ధరించెను. పృథివి యజ్ఞాదులకునిలయము. ప్రార్థనతో విష్ణువు వరాహమై పృథివిని ఉద్ధరించి తనయందు నిలుపుకొన్నాఁడనిభావము, పృథివికిని మనస్సునకు సమన్వయముగూడ నగును. హిరణ్యాక్షరాక్షసుఁడే దుష్టమనస్సు. సముద్రమేసంసారము. దీనిలోఁ తేలినవాఁడే శ్రీమన్నారాయణుఁడు.

యజ్ఞవరాహము.

యజ్ఞేన యజ్ఞమయజంతదేవాః యను అనువాకమంత్రార్థప్రమాణముతో యజించి ధన్యులగుదురుగాకయని ఫలితార్థము. అందుచేతనే పురుషసూక్తములో ఈఋఙ్మంత్రము అంత్యములో ఫలశ్రుతిగానున్నది. పురుషసూక్తము సర్వత్ర సర్వదా యోగ్యము. పఠనీయము; సర్వపాపహరము. బ్రహ్మాండములో నిదియు అంత్యభూమికగ సర్వాధారముగనున్నది. మనకంటె పూర్వులగు దేవతలీరీతిగఁ దెలిసి యజించి ధన్యులైరి. ఇంతటితో బ్రహ్మాండగోళము ముగిసెనుకాని మనము మనదేహాదులెడ తెగనివిగా నగుచునేయున్నవి. ప్రకృతకాలములో ప్రకృత్యుత్పత్తులకే ప్రాధాన్యముగనున్న ఆధ్యాత్మవిద్యకును, క్రియాకర్మలకు నాస్పదమే కష్టతరముగనున్నది. ప్రకృతివ్యామోహాతిశయము అనంతదేహాదులకే కారణముగును. సృష్టివిస్తారముతోఁ బ్రళయసమీపమునకే చేరుదుము. ప్రకృతి తనకుఁదానే విస్మృతితో తనప్రళయమునకే ఎదురుచూచుచుండునుకాని తనకతీతమై తనలోనిరంతరస్వరూపముగనున్న ఆత్మను దెలియనీయదు; చూడనీయదు. తాను క్షణికము; అశాశ్వతము; లేనిదిగనున్నందుచేత నింతతొందరలు గలుగజేయుచున్నది. శాశ్వతసత్యముగనే యుండినచో శాంతముగనే యుండెడిది. ఏమియును లేనిదిగ నున్నందుచేతనే దేనిని నుండనీయక సర్వప్రళయముచేయును. సుషుప్తిలో గాని యిదియాఁగదు. ఇది యున్నంతకాలము యోగనిద్రనుఁ గలుగజేయదు. సుషుప్తిలేకనే తాను స్వయముగా సర్వదా నుండఁజాలదు. మనకాసుషుప్తిని

సంపూర్ణముగఁ దెలియనీయదు: పొందనీయదు: దాటనీయదు: నిలువనీయదు. ఎటు జూచినను దీనితో మహాప్రయాసముగనున్నది. క్షణకాలమైన నొకచోట నిలువ నీయదు. మహాపరిభ్రమణతో భ్రమింపఁజేయుచున్నది. తూష్ణీంభావముతో నే నాటికైన సాధింపనగును. తనలోను దనబాహ్యములోను సర్వత్ర స్వరూపముం డియుఁ దెలియనీయక వ్యవహరింపజేయుచున్నది. దీనిసర్వమునుదెలిసి ఋషులెట్లు ధన్యులైరో దెలియదు. ఎవరికివారే దీర్ఘాలోచనతోఁ దెలుసుకొనవలెను. అంతవ రకుఁ దెలియఁజాలదు. నాస్తికతతో సర్వదా ప్రళయములేతప్పదు. ప్రకృతిపదార్థ వస్తువిజ్ఞానానందముతో నెంతమాత్రము ధన్యులుగానేరము. అధ్యాత్మవిజ్ఞాన ముతోనే సర్వజయము.

పృథివీభూత మంత్యభూతమగుటచేత సర్వభూతములిందులో జేరియున్నందు చేత సర్వభూతములసార మిందులోనున్నందుచేత నిది మహాపవిత్రతకును సర్వాశ్ర యమునకును ప్రధానముగనున్నది. ఆదియునుగాక విరాట్టునకు నిది పాదతలమగుట చేత అత్యంతపవిత్రము. పాదమూలము సర్వమూలము, ప్రనాడిగ ఊర్ధ్వగతికిఁ బ్రాపకము, గమ్యస్థానము. "త్వయిసర్వం ప్రతిష్ఠితే"అని ఉపనిషత్ప్రమాణము. అందుచేత నిదిముఖ్యాశ్రయము, భూతములకును, సృష్టికి నిది అంత్యభూమిగ స్థూల బ్రహ్మాండగోళముగ నున్నది. "సర్వసస్యాశ్రయాభూమి వరాహేణ సమృద్ధృత." సస్యమూలముతో ఓషధీవ్రీహ్యాదులు, ఫలాదులు కలుగును. ఇవియే సర్వజీవరా సుల యుత్పత్తికిని స్థితికిని జీవనాధారము. ప్రాణాధారము. పృథివికి గంధగుణ ముం డుటచే సర్వసస్యములు పుష్పించుటకును, ఫలించుటకు ముఖ్యావకాశముకలిగినది. పుష్పము ఇహపరసాధనలకుఁగూడమూలము. కాబట్టి యీపృథివి మనకు మాతృ భూమిక; ఉపాస్యదైవము. "శిరసాధారయిష్యామి రక్షస్వమాం పదేపదే, గచ్ఛాం తిపరమాంగతిమ్"అని ఉపనిషత్ప్రమాణము. ఇది తెలియక ఉదాసీనభావముతోఁ జూచినచో మనపతనమునకును, నిచటనే పరంపరజన్మాదులును స్థిరస్థావరాదిగఁ గ్రిమికీటకాద్యచేత సజన్మాదులును సంభవించును. ప్రకృతవిజ్ఞానముతో నీవిజ్ఞాన మునకుఁ బ్రకాశప్రవృత్తి లేదాయెను. కలికాలమహిమను వేదఋషులు ముందు గనే పురాణములందు వివరించినను దెలియలేకయున్నాము.

వే ద ప్ర మా ణ ము.

"భూమిర్ధేను ర్ధరణీలోకధారిణీ। ఉద్ధృతాసి వరాహేణ కృష్ణేణశతబాహునా। మృత్తికేహనమేపాపం యన్మయా దుష్కృతం కృతమ్। మృత్తికే బ్రహ్మద

త్వాసి కాశ్యపేనాభి మంత్రితా। మృత్తికేదేహిమే పుష్టిం త్వయిసర్వం ప్రతిష్ఠితే। త్వయాహ తేనపాపేన గచ్ఛామి పరమాంగతిం॥" మిగతకొన్ని వేదమంత్రములను పైననేఉదహరించి విమర్శించినాను.

ఓంశాన్తి శ్శాన్తి శ్శాన్తిః

—♦—

ఆ ధా ర శ క్తి.

ప్రతివస్తువునకు ఆద్యంతములని రెండుచివరభాగములున్నవి. ఒకటి ఊర్ధ్వములో చివరభాగాంశముగను మరొకటధోభాగములో అంత్యాంశముగనున్నవి. పైభాగముననున్నదే మూలప్రకృతి. పరాశక్తిస్థానము. క్రిందనున్నదే ఆధారశక్తి. అనగా ఆదిశేషస్థానము. మొత్తము త్రిఖండలోకత్రయ వృత్తాకృతితో త్రిణాభిచక్రమై వాగర్థమూల ప్రణవరూపలోకత్రయ ధ్రువస్థానమని చెప్పబడుచున్నది. ఈ రహస్యమే తంత్రాగమములయందు "అర్థశ్శబ్దైసవేదేన గాయత్ర్యాం వ్యాహృతి ప్రియం। తాజమితచ్ఛితౌసాఖె తద్బ్రహ్మద్వయ మస్మ్యహం"అనిచెప్పబడుచున్నది. ఈ రెంటిశక్తులచేతనే సర్వముధార్యమయి సృష్టిస్థితిలయాదులతో వ్యవహారములుగ బ్రకాశించుచుండును. ఇవి అణుమాత్రమునకైనను మహాశక్తిగానుండును సర్వాధారము. ఈ రెంటి ఆధారములతో బ్రహ్మాండమునకు భ్రమణపరిణామాదులు గలిగియుండును.

దీనికి ఆవరణములున్నవి. ఈ ఆవరణములకు అంతరమేమియును లేదు. అదే అవ్యక్తము. ఈ అవ్యక్తమే మహామూలప్రకృతి. జ్ఞానముతోఁ దెలియఁదగినది. ఈలాగు ననంతముగా నెంతపెంచినను యేతుదకైన అంతముగావలెను. అటుల లేకున్న అనవస్థ పరిప్రాప్తమగును. స్థూలసూక్ష్మకారణములన్నియును దృశ్యములు, ప్రకృతిమూలములు, కల్పితములుగాన శాశ్వతసత్యములుగావు. దీనికి సరిహద్దులు నిర్మాణ కార్యక్రమముతో ముగియును. ఇది ఈశ్వరదృష్టిలోఁగల స్థూలబ్రహ్మాండము.* మనదృష్టి స్థూలములో స్థూలసూక్ష్మకారణముగ మనమున్నాము. మనలోను మూడువిధములుగ. శరీరములున్నవి. ఇవి మనకు బాహ్యాములో అనంతరూపముగ ఈశ్వరశరీర బ్రహ్మాండమున్నది. దీనికతీతముగ జ్ఞానరూపముతోనున్నదే శుద్ధమూలప్రకృతి. పరాశక్తి. దీనికతీతమాత్మయే,

- - - -

ప్రళయముల వివరము.

మహాప్రళయములు నాలుగువిధములు. (౧) నిత్యప్రళయము, (౨) నైమిత్తికము. (౩) ప్రాకృతికము, (౪) ఆత్యంతికము. నిత్యమన సుషుప్తిలో మనము నిత్యముగా అనుభవించుచున్నదే. నైమిత్తికమనగ సహస్రయుగపర్యంతమగు బ్రాహ్మ దినమును నిమిత్తముగాజేసి అగునట్టి భౌతికప్రళయమే. ఇందుకు "సూర్యాచంద్రమసౌ ధాతాయథా పూర్వమకల్పయత్"అను మంత్రము ప్రమాణముగావున ఇదియే త్రైలోక్యప్రళయము. ధ్రువమండలమువఱకుమాత్రము. ఇది మహాభయంకరముగ శ్రీవిష్ణుపురాణ షష్ఠాంశ తృతీయాధ్యాయమందు వర్ణింపఁబడినది. శ్రీమహావిష్ణువు సూర్యుని సప్తరశ్ములయందుఁ బ్రవేశించి, సమస్తజలములను బీల్చివేసి, కాలాగ్నిరుద్రుఁడై స్థూలాదులగు పర్వతారణ్యస్థావర జంగమాత్మక త్రిలోకములను దహింపజేసి, మహాజ్వాలలతోఁ బ్రజ్వలించుచుండఁగ, దుస్సహతాపమును సహింపజాలక ఇంద్ర, మను, పితృదేవతలును, సిద్ధసాధ్యయక్షాదులును, స్వర్గలోకమును విడిచి మహర్లోకమును బ్రవేశింతురనియు, నచ్చటను తాపముగలిగినేని జనలోకమును, అచ్చటినుండి తపోలోకమునకు నేగుదురనియు, మఱల ప్రళయము నివర్తించి, సృష్టి మొదలిడఁగనే, అచ్చటినుండి తమతమలోకములకు వత్తురనియు నీదిగువ శ్లోకములచే వాయుపురాణమందుఁ జెప్పబడినది.

శ్లో॥ పితృభిర్మనుభిశ్చైవ సాధ్యైస్సప్తర్షిభి స్తథా। యజ్వానశ్చైవ యేప్యన్యే తద్భక్తాశ్చైవతైస్సహా। మహర్లోకం గమిష్యంతి త్యక్త్వాత్రైలోక్య మీశ్వరాః।

మహర్లోకం పరిత్యజ్య గణాస్తేవై చతుర్దశ। సశరీరాశ్చ యాంత్యన్యే జనలోకం సహానుగైః, ఏవం దేవా స్సపితరఋషయో మానవాశ్చయే॥ మిత్రైస్సహోర్ధ్వం గచ్ఛంతి వ్యావర్తంతే చతైస్సహా, జనలోకా త్సురాస్సర్వే దశకల్పాన్ పునః పునః॥ పర్యాయకాలే సంప్రాప్తే సంభూతా నిధనేష్విహ, అవశ్యం భావినాఽర్థేన సంబధ్యంతే తథాతుతే॥ నివర్తంతే తథావృత్తా తేషాం సద్యోనివిస్తరః। మహర్జనం చాపిజనాత్తపు చాప్యేకాంత తస్త్రానిభవంతిసత్యే॥ మన్వంతరాణాం పరివర్తనాని ముంచంతి పత్యేన తపోవరాణి. తపోఽభియోగా ద్విషయప్రహాణా ద్విశంతితేఽపీశ్వర మేవదేవం।

పుణ్యకర్మ ఫలానుభవార్థము జనలోకమునుండి మహర్లోకమునకు, మహా

ర్లోకమునుండి స్వర్గలోకమునకు, ఆధికారిక పదవులుగల దేవతలు లోనగువారలు ప్రతికల్పాంతమందు వచ్చుచుఁ బోవుచుందురుకాని, తపస్సంపన్నులును, జితేంద్రియులును, ద్వంద్వరహితులును, నిష్కాములునగు మహర్షులు, సనకాది మునీశ్వరులు ఉత్తమదేవతలు, ఊర్ధ్వరేతస్కులై బ్రహ్మదేవునితోడ సత్యలోకమున నుండి మన్వంతరములయందును, కల్పప్రళయమందును, రాకపోకలుచేయక బ్రహ్మతోడఁ బ్రాకృతిక మహాప్రళయమందుఁ బరమాత్మయందు లీనమగుదురు.

శ్లో॥ చతుర్ముఖ దినస్యాంతే జగదేతచ్చరాచరమ్। తదాహి దహ్యతేసర్వం త్రైలోక్యం భూర్భువాదికమ్॥

విష్ణుపురాణం - ద్వితీయాంశం - అధ్యాయం ౭

త్రైలోక్యమేతత్కృతకం మైత్రేయ పరిపఠ్యతే, జనస్తపస్తథా సత్యమితి చాకృతకం త్రయమ్॥ ౧౯ ॥ కృతాకృతకయోర్మధ్యే మహర్లోక ఇతిస్మృతః। శూన్యోభవతి కల్పాంతే యోఽత్యంతం నవినశ్యతి॥ ౨౦ ॥

విష్ణుపురాణే.

భూర్లోక, భువర్లోక, స్వర్లోకములు మూడును, త్రైలోక్యము. ఇది కృతక మనఁగా, బ్రహ్మదేవుని దినాంతమగు ప్రళయమందు దహింపఁబడి, మరలఁ గల్పాదియందు సృజింపబడునది. జనస్తపస్సత్యలోకములు మూడును అకృతకములనఁబడును. అనఁబ్రతికల్పాంతమందు నశింపక, కల్పాదియందు సృజింపఁబడక, బ్రహ్మదేవునాయుః పరిమితివఱకు నుండి, బ్రహ్మ పరమాత్మయందు లీనమైనపుడు ప్రకృతియందిమికి ప్రాకృతిక ప్రళయముగలిగినపుడు బ్రాహ్మప్రకృతితోపాటుగా నశించును. కృతక, అకృతకలోకములమధ్యయందు మహర్లోకముండును. నైమిత్తిక ప్రళయమందుఁ ఈక్రింది త్రైలోక్యము దహింపఁబడఁగ ఆధికారిక దేవతలు, మనువులు, పితరులు, ఋషులు లోనగు వారలు మహర్లోకమందు నివసించువారు కల్పాంతవాసులు ప్రళయాగ్నిజ్వాలా సంతప్తులై మహర్లోకవాసు లెల్లరతోడ జనలోకమును, అచ్చటినుండి తపోలోకమును, బ్రవేశింతురు మహర్లోకము కల్పాంతమందు శూన్యముగ నుండునుగాని, ఆత్యంతికముగ నశింపదు. ప్రళయాగ్నిచల్లారి కల్పాదియందు సృష్టి ప్రారంభింపఁగనే, అధికారిక పదవులును, పుణ్యకర్మానుభవములుగల దేవతలు, పితరులు, మనువులు, లోనగువారలు ఊర్ధ్వలోకములనుండి మహర్లోకములోనికి బ్రవేశించి యచ్చటినుండి స్వర్గలోకముఁజేరుదురు. మహర్లోకము కృతాకృతకలోకములకు సంధిస్థానము. దేవతలందఱు జనలోకమునుండి పది

కల్పముల పర్యంతము వచ్చుచుఁ బోవుచునుండి పిమ్మట నివృత్తిమార్గము నవలంబించి పరమాత్మయందైక్యమును జెందుదురు. వారివారి కర్మఫలమునుబట్టి కొందఱు యుగప్రళయమందును, మఱికొందఱు, మన్వంతర ప్రళయమందును, కొందఱు నైమిత్తిక కల్పప్రళయమందును, కొందఱు ప్రాకృతిక కల్పప్రళయమందును, కొందఱు ప్రాకృతికప్రళయమందును స్వస్వరూపమందు లయింతురు. ప్రాకృతికప్రళయమన కాలాది సిసృక్షాసంకల్పము నశించగా ఉద్యోగమునుండి విరమించిన అధికారివలె తనప్రకృతితో కలిసి తనతన కల్పాంతమగువరకూ ఆనందనిమగ్నుడగుటయే యగును. ఆత్యంతిక ప్రళయమనఁ బునరావృత్తిరహితమగు మోక్షము. ఇట్లు ప్రళయభేదములుగలవు. బ్రహ్మదేవుని దినాదియందు సృష్టికల్పమును, దినాంతమందు ప్రళయకల్పమును గలుగుచు, ౩౬౦ దినములైన సంవత్సరమును, ౧౦౦ సంవత్సరములైన సత్యలోకస్థులతోడఁ బరమాత్మయందు లీనమునగుచుందురు.

శ్లో॥ ఏకార్ణవేతు త్రైలోక్యే బ్రహ్మనారాయణాత్మకః, భోగిశయ్యాగతశ్శేతే త్రైలోక్యగ్రాసబృంహితః॥ జలస్థైర్యోగిభిర్దేవైశ్చింత్యమానోఽబ్జసంభవః వ్యతీతాయాంతు శర్వర్యాం సబుద్ధ్వాసృజతేపునః॥ ఏవంతు బ్రహ్మణోవర్షం తథావర్షశతంభవేత్। గతేవర్షశతే బ్రహ్మపరమాత్మని లీయతే॥

కల్పప్రళయమందుఁద్రైలోక్యము దహింపఁబడి యేకార్ణవమైయుండ నారాయణస్వరూపియగు బ్రహ్మ శేషశయ్యాగతుఁడై యోగనిద్రను జెందును. ఇట్లు రాత్రికడపి జలముమీదనుండు యోగులచేతను దేవతలచేతను, ప్రార్థింపఁబడి బ్రహ్మవుత్థానదశనొంది (యనగా మేల్కొని) మఱల సృష్టింపఁ బ్రారంభించును.

ప్రాకృతిక ప్రళయమందు శతాయుః పరిపూర్తి చెందిన బ్రహ్మ అకృతకలోకస్థులతోడఁ బరమాత్మయందు లీనము చెందఁగ సమస్తలోకములు, పంచభూతములు, త్రిగుణములు. నన్నింటిని గ్రసించి శ్రీమన్నారాయణమూర్తి మహాప్రళయార్ణవమందు వటపత్రశాయియై కొంతకాలముండి విలాసముచే మఱల చతుర్ముఖబ్రహ్మను, సమస్తలోకములను బంచభూతములు గలుగునట్లు సంకల్పించును.

శ్లో॥ ద్వాత్రింశదబ్దకోట్యస్తు తథాబృందాష్టకం భవేత్। ఖర్వద్వయం నిఖర్వంచ శంకుత్రియ యుత తథా॥ పద్మమేకం సముద్రాశ్చ త్రయోబ్రహ్మసమాగతే। బ్రహ్మవిష్ణుదినే చైకః పత్యేవం వదంతితే। మనీషిణ స్తథావిష్ణురహన్యగ్రిస్య శంకరః। ఈశ్వరస్య తథాదాసా ససాంఖ్యప్రకృస్తతేథా। అతః పరం పరేధామ్ని కాలసంఖ్యా నవిద్యతే। బ్రహ్మణోఽతః పరం సంఖ్యానాస్తి చైతన్మతం

హిన॥

ఇత్యగ్నిపురాణమ్.

మానవమానముచే ద్విపరార్థసంఖ్యగల బ్రహ్మయు నిదివఱలో జెప్పఁబడెను. బ్రహ్మపతనము విష్ణువున కొకదినమును, విష్ణుపతనము శివునకొకదినమును, శివుని పతనము పరమేశ్వరున కొకదినమునగును. నిర్గుణుడును, నిరంజనుడును, అనంతుఁడును నై సాంఖ్యప్రకృతిగల పరమేశ్వరునకుఁ గాలసంఖ్యాపరిమితి లేనందున పతనములేదు. కాన అచ్యుతుఁడనబడును. నిత్యశాశ్వతవిభూతియు, స్వరజ్ఞ, సర్వశక్తియుక్త సచ్చిదానంద స్వరూపియునగు పరమేశ్వరు విలాసముచేఁ ద్రిగుణాత్మకమగు సృష్టి కలుగుచుండునని భావము. కాలము అనంతము, అపరిచ్ఛిన్నము, పరమాత్మ స్వరూపము. పరిచ్ఛిన్నమైనచో నియమితిచేఁ బతనము కలుగుచుండును.

శ్లో॥ ద్విపరార్థాత్మకః కాలః కథితో యోమయాతవ, తదహస్తస్య మైత్రేయ విష్ణోరీశస్య కథ్యతే॥ విష్ణుపురాణే షష్ఠాంశే, చతుర్థోధ్యాయే, శ్లో॥ ౪౭.

ద్విపరార్థకాలపరిమితిగల బ్రహ్మపతనము శ్రీమహావిష్ణువు కొకదినమనివిష్ణుపురాణమందును జెప్పబడినది.

మహాసంకల్పమందు "శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః" అని చెప్పుటవలన నింతకుమున్ను కొందఱు బ్రహ్మలుండి లయించినట్లును ప్రకృతపుబ్రహ్మయొక్క కల్పము జరుగుచున్నట్లును స్పష్టమగుచున్నది. అంధకారబంధురమగు మహాప్రళయార్ణవమందు అనంతభోగిశయ్యాగతుఁడగు శ్రీమన్నారాయణమూర్తి నాభికమలమునుండి జనించిన చతుర్ముఖబ్రహ్మ అనిరుద్ధరూప విష్ణువును గూర్చి స్తుతించిన సందర్భములోఁ బైవిషయము స్పష్టమగుచున్నది.

శ్లో॥ త్వత్తో-మే మానసం జన్మప్రథమం ద్విజపూజితమ్। చాక్షుషం వైద్వితీయంమే జన్మచాసీత్ పురాతనమ్॥ త్వత్ప్రసాదాత్తు మేజన్మ తృతీయం వాచికం మహత్। త్వత్తశ్శ్రావణజం చాపి చతుర్థం జన్మమేవిభో॥ నాసత్యం చాపి మేజన్మ త్వత్తః షష్ఠం వినిర్మితమ్। అండజంసప్తమం జన్మ పద్మజమ్మేతి మేఃభో॥ సర్గేసర్గేహ్యహం పుత్రస్తవ త్రిగుణవర్జిత॥

శ్రీమహాభారతే శాంతిపర్వణి.

ఓపరమేశ్వర! మొదట నీమనస్సువలన జనించుటంజేసి మానసబ్రహ్మనైతిని. ద్వితీయకల్పమందు నీచక్షుస్సువలన నుత్పత్తియగుటంజేసి చాక్షుషబ్రహ్మనైతిని. తృతీయకల్పమున మీవాక్కునండి పొడముటవలన వాచికబ్రహ్మనయితి.

చతుర్థకల్పమున మీ శ్రవణమువలన నుత్పత్తియగుటంజేసి శ్రావణబ్రహ్మనై పరగితి. పంచమకల్పమున మీ నాసాపుటమువలన జనించుటంజేసి నాసత్యబ్రహ్మనై వెలసితి. షష్ఠకల్పమున అండమువలన నుత్పత్తియగుటవలన అండజబ్రహ్మనైతి. సప్తమ కల్పమున అవగా నిప్పుడు మీ నాభిపద్మమునుండి జనించుటవలన నాభిపద్మజ బ్రహ్మ యనియు, పద్మసంభవుడనియు, పాద్మకల్పీయ బ్రహ్మయనియు బిలువఁబడుచు న్నాను. మీ యనుగ్రహమువలన నిదిసప్తమజన్మము. ప్రతికల్పమందును (సృష్టి యందును) త్రిగుణరహితుఁడవగు నీకు నేను పుత్రుండను. నీవుతండ్రిగనుంటివి. అని మహాభారత శాంతిపర్వ మోక్షధర్మపర్వమునందు పాద్మకల్పీయబ్రహ్మ స్తుతించినట్లుకలదు.

ఇటులనే మనకును బ్రళయములు సర్గప్రతిసర్గలతో నాల్గువిధములుగ బ్రహ్మకువలె నున్నది. నిత్యప్రళయము నిద్రాకాలము. దేహమునకు రోగాదులతోఁ బ్రకృతిసంబంధ దేహప్రళయము కొంతవఱకుగలిగి మఱల ఆరోగ్యము సంభవించగనే సర్వసంపూర్ణమగుట ఇదిరెండవది. బ్రహ్మాదులకువలె అధికారిక పదవీవాంఛను విడచుటే ప్రాకృతప్రళయము. ఆత్యంతిక ప్రళయమే మనదేహాభిమానత్యాగము, ఇందులో నిజీవుఁడు బ్రహ్మాండములోఁజేరును. మరల శ్రీమన్నారాయణ నాభీకమలమునుండి సృష్టియై వచ్చినట్లు మనఉత్తరజన్మము, కాన మన సృష్టియు బ్రహ్మసృష్టియు సమానము. జ్ఞానముతో సర్వము బ్రహ్మస్వరూపభావనాయోగముగనుండును. తప్పక తత్స్వరూపులమే యగుదుము. సర్వకార్యములు ఫలములు అనుభవములు భావనాయోగ సిద్ధిరూపముగనే యున్నవి. మనకు తండ్రితాతగానున్న బ్రహ్మ ఈలాగున తనమూలమును దెలిసి ధన్యుఁడైనందుచేత మనము సర్వవిధముల తెలుసుకొన్నవారలమై ఆచరణతో అనుభవసిద్ధి ఫలరూపప్రాప్తులగుదుము. లేక ఇదే శాశ్వతమని తలంచినచో నిదే శాశ్వతముగనే కాని యితరమెట్లు రాగలదు. మనస్సునాశ్రయించి వాసనలు కోరికలుండును. వాసనలెఱుగుట కష్టతరము. తెలిసినను పోగొట్టుకొనుట మరింతకష్టతరము. మన వేదఋషులెంతటి ధర్మమార్గము లెన్నివిధములుగ వివరించి చూపిరో తెలియజాలని వారలమైతిమి. ఎంతటి పరోపకారులో గ్రహించలేకపోతిమి. వేదశాస్త్ర పురాణాదులు నిత్యానుభవములో నున్నను నమ్మకము సమాధానము శాంతియు గలుగలేమ. ఇది కలిధర్మము.

బ్రహ్మాండమునుగుఱించి చివరసమష్టిస్తుతి.

ఏపరమాత్మ - అవిచ్ఛిన్న సత్యానంద స్వరూపముతో సర్వసంపూర్ణుఁడై మహాప్రకాశముతోనుండి యీయనేక బ్రహ్మాండ భూగోళములను సృజించి యిందులోఁజేరి సృష్టిస్థితిలయ కార్యకారణుఁడై వెలుఁగుచున్నాఁడో,

ఏపరమాత్మ - బోధక బోధనా స్వరూపుండై శ్రీమహాగురుస్వరూపముతోను, బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివులకు సర్వాధిపుండై మహాకారణికుఁడై యీబ్రహ్మాండ భూగోళములందు సర్వస్వరూపుఁడుగ లీలావినోదుఁడై వెలయుచున్నాఁడో!

ఏపరమాత్మ - అనేకానంత బ్రహ్మాండ భూగోళములకు సృష్టిరూప వీక్షణముతో లక్ష్యలక్షుఁడై అనంతానంత ప్రకృతులతోఁజేరి తేజోవిలాస భాసితుఁడై యున్నాఁడో,

ఏపరమాత్మ - పంచబ్రహ్మలాదిగ సనకాదిబ్రహ్మర్షులు, మహర్షులు, దేవతలాదిగ సర్వస్వరూపములుగను, నక్షత్ర తారాగణయుక్త శింశుమార దివ్యదేహములతోను, చరాచరరూప నామములతో నిత్యప్రకాశకుండై ఈబ్రహ్మాండ భూగోళములో వెలుగుచున్నాఁడో,

ఏపరమాత్మ - శ్రుతి స్మృతి పురాణేతిహాస సర్వశాస్త్రములతోను సర్వవిద్యలతోను, శ్రీమహావిద్యతోను ప్రబోధితుండై కేవల వేదవేద్యుఁడై యీ బ్రహ్మాండ భూగోళములోఁ బ్రకాశించుచున్నాఁడో,

ఏపరమాత్మ - సమస్త చరాచర సృష్టిరూపాంతర విశిష్ట వాసుదేవరూపాంతర్యామియై వాసుదేవుండై, అనంతుఁడై వెలయుచు సమష్టిబ్రహ్మాండ గోళములోఁగూడ సమష్టిగఁ బ్రకాశించి తుదకేకరూపుఁడై పూర్ణుఁడైయున్నాఁడో,

ఏపరమాత్మ - కాండద్వయోపపాద్య యజ్ఞయాగాది స్వరూపముతో నీబ్రహ్మాండగోళమును సృజించి ప్రళయములతో మరల యజ్ఞరూపుఁడై ఉద్ధరించుచు నిందులోనే, త్రివర్గ త్రివర్గాతీత లోకాదులఁ గల్పించి తుదకు నన్నిటిని తన సత్యస్వరూపములో లీనముచేసి శాశ్వతానందదాయకుఁడగుచున్నాఁడో,

ఏపరమాత్మ - శ్రీత్రివిక్రమ పాదాంగుష్ఠ నభోర్ధ్వ సంస్పర్శతో అండకటాహభిన్నమై ఉద్భవమైన జ్ఞానతీర్థ స్వరూపిణియగు గంగా స్వరూపముతో సత్యలోకాదిగ ధ్రువమండలమునుండి క్రిందికి శింశుమారముతోఁజేరి మేరు శిఖరమందుఁగల

బ్రహ్మసరస్సుఁజేరి నలుదిశల ద్వారంబులనుండి జలపాతముతో జంబూద్వీపముతో నలుదిశలందుగల వర్షంబులందుఁ బ్రవహించి సాగరంబులను బాతాళాదులనుజేరి, ఆదిత్యస్వరూపముతో వృష్టిప్రధాన పర్జన్యరూపుఁడై సమస్తప్రాణికోటి సృష్టికి నిరంతరము కారణమై రసవంత వ్రీహ్యాది ఫలరూపముతో సంరక్షించి, గంగాప్రవాహముతో మునిఁగినవారలఁను బునీతులుగఁజేసి యీ బ్రహ్మాండగోళములో ముక్తినిచ్చుచున్నాఁడో,

ఏపరమాత్మ - వలన బ్రహ్మచర్యాద్యాశ్రమ ధర్మవృక్షమూలముఁతో నుత్తమ పరమహంసలుగను, సంయమీంద్ర, దేశికేంద్ర శ్రీభగవత్పాద పూజ్యులుగ ఇంద్ర, సరస్వతీ, భారతీ గిరి, తీర్థానందేత్యాది నామమాత్రభేద కేంద్రరూపులుగ నుద్ధరించి యీ బ్రహ్మాండములో సూర్యమండల భేదనముతో ధ్రువముఁజేర్చుచుఁ దుదకు స్వస్వరూపానందుల నొనర్చుచున్నాఁడో,

ఏపరమాత్మ - సమస్త పాపక్షయకరములగు, పుణ్యనదీ, తీర్థ, క్షేత్ర, శైల, దుర్గ, గుహ, వనారామాదుల రూపమునను, పాంచభౌతిక రూపాత్మక మూర్తి స్వరూపులుగను విభూతియోగాదులందుగల, గజ, సింహాశ్వ, ధేను, వృక్ష, పర్వత చక్రవర్త్యాదిగను మంత్ర, తంత్ర యంత్రాక్షర, ఋతు, మాస, పక్షాది కాలస్వరూప విభూతి విశేషముతోఁ బ్రకాశించి యీబ్రహ్మాండములో ఆనందింప జేయుచున్నాఁడో,

ఏపరమాత్మ - కాలస్వరూపముతో, లవ తృటికాదిగ, మనుష్యదేవగంధర్వ పితృ. దేవ, మను, బ్రహ్మమానముల పర్యంతము పరమాయుః పరిమితిగాగల కాలాత్మక స్వరూపుఁడై సర్వసృష్టిని దేశకాలైకరూపిణియగు తనమాయాశక్తిప్రభావముచే భ్రమింపజేసి పరిభ్రమణగా భూత భవిష్యద్వర్తమాన కాలభేదములతో ననేకమూర్తులతో బద్ధులుగజేసి సప్తావరణములకులోనై యుండినట్లుగా యీబ్రహ్మాండగోళములోనే కాలాత్మక కాలస్వరూపుఁడై వెలుఁగుచున్నాఁడో,

ఏపరమాత్మ - పంచాశత్కోటియోజన విస్తారమగునింకలో పాతాళాదిగ భూలాది స్వర్గలోకాంత శింశుమారచక్ర ధ్రువాంతముగను, ఆపై బ్రహ్మలోకాదులతోను, తదూర్ధ్వలోకాదులతోను విరాడ్ఢిరణ్యగర్భావ్యాకృత దేహపరతత్త్వములతో, దత్త్వరూపుఁడుగను, వ్యష్టిదేహములలో విశ్వ, తైజస, ప్రాజ్ఞలుగను, మూలాధారాది ద్వాదశాంత చక్రములతోను, బంచకోశములతోను గ్రంథిత్రయముతోను, అగ్నిత్రయాదులతోను, షణ్ణవతి తత్వములతోను, బంచభూతములతోను బ్రకృతిపురుష, జీవేశ్వర, గురుశిష్యులు, స్వామిసేవక భేదములతోను, త్రిపుటి

భేదములతోను, ద్రిపుష్ట్యైక్యముతోను, ప్రాణస్వరూప వాయ్వగ్న్యాధార ప్రధానముతో జీవాదిగ హిరణ్యగర్భస్వరూపాంతమువరకును మాయా మనోరూపముతో, సర్వాధార, సర్వాధిష్ఠాన, స్వరూపుఁడుగ నీబ్రహ్మాండ గోళములోనున్నాఁడో, అట్టి సర్వాంతర్యామియొక్క ఉపాధిభేదములే భేదములుగఁదోఁచి పశ్వాసుర ప్రకృతిబద్ధులగువారిని భ్రమింపఁజేసి సర్వానర్థదాయకములాయెను. ఇందుకనేక ఉపనిషత్ప్రమాణములుండియు అజ్ఞానముతో భేదవాదపరవశులమైతిమి. విచారవివేకముతో సర్వము ఏకస్వరూపము పూర్ణము. ఇట్టిస్వరూపావస్థానము, సాత్విక నిష్కామ సత్కర్మల ఫలముతోఁ గలుగును.

—♦ విరాట్ విశ్వరూప దర్శనము. ♦—

జ్ఞానోదయమునకు, ఒక విస్మయ, విస్మృత, విశ్వదర్శనము ఆకస్మికముగఁ జూపిననేకాని, విస్మయముజెంది ఈవిశ్వవిస్మృతిజెంది, విశ్వవిస్మయుఁడై తదేకనిష్ఠతో విశ్వాసముతోఁ దనమనస్సును మరలింపనేరనివాఁడై, స్థూలములోనుండి, సూక్ష్మములోఁజేరి, మరల స్థూలములోఁ బ్రవేశించుటకు స్మృతిలేనివాఁడై కొంతవరకైనను తదేకనిష్ఠతోనుండజాలఁడు. ఆవల నిటులనే మనస్సును మరలించునుపాయములయొక్క అయినా ఉపాసనాయోగముతోఁ గ్రమముగఁ గొంతకాలమవధిగాఁగల సమాధితో అభ్యాసదార్ఢ్యముతోఁ గొంతకాలమునకుఁ బరిపక్వదశతో బాత్రిగా నీస్థూలదేహ సంబంధమును విడచి కారణముజేరి ఏతుదకైన బాత్రిగ విడచుట తటస్థించకతప్పదు. ఇందుకు దృష్టాంతము- శ్రీకృష్ణభగవానులు అర్జునునికెంతబోధించినను జ్ఞానోదయము గలుగకుండెను. తుదకు విశ్వరూప సందర్శనముతో జ్ఞానోదయమాయెను. అటులనే యీబ్రహ్మాండములోని విషయాదులతోను జిత్రపటములతోను, మనస్సునకొకవిధమైన లక్ష్యభావముతో మార్పుగలుగును.

ఇట్టి విశ్వరూప దర్శనమునకు సంబంధ సంబంధిగా మనము ప్రతిరోజును జేయుచున్న ముఖ్యకర్మల నిర్బంధముగ మనవేదఋషులు నిశ్చయించి ఆచరింపఁజేసిరి. ఏతన్మంత్రోపాసనయే, శ్రీపురుషసూక్త, శ్రీరుద్రోపనిషత్తులు, గీతాది యోగ శాస్త్రములు, పురాణములు, యజ్ఞాదులు, ఆరాధనలు, తపస్సులు, అధ్యయనములు, పూజాదులు, జపాదులు, ధర్మములు, క్షేత్ర, తీర్థారామాదుల మాహాత్మ్యాదుల దర్శనములు, వీనినిబోధించి విధివాక్యములచే నిత్యానుష్ఠాన కర్మలనుఁజేసి మనలను సత్తమసంతతివారినిగా తయారుచేసి ధన్యులైరి.

ఈసదాచారముతో నేనాటికైన పరిపక్వదశకు రాగలిగి తపఃప్రభావముతో విస్మయ విశ్వరూప భావోదయముగలిగి ఆవల దర్శనీయుఁడై మానవుడు ధన్యుఁడగును అందుచేత విధిగాజెప్పిరి. అనగా చేసియేతీరవలెనని తీర్మానము. తప్పక ప్రతివారలును గ్రమసంస్కారులై చేయవలెను. సంధ్యయింపలో తమతమ కుల శాస్త్రవిధిప్రకారము అమంత్రకముగాను సమంత్రముగాను మానవమాత్రునకెల్ల ప్రథమకర్తవ్యము.

ఈలాగున ఉభయత్ర పరస్పర సంబంధ త్రిపుటితో మిధునీభావముతో వీని యందదియును, దానియందువీఁడును. పరస్పరాశ్రితులై జ్ఞానోత్పత్తిగలిగి ధన్యులగుదురు. తద్వారా మోక్షముగాని ఇహముగాని పరముగాని తప్పకలభించును. తరువాతనైన వివేకవిచారజ్ఞానోదయములు గలుగును. తప్పవు- "హరిః ఓంతత్సత్"

—•—

సా మ్రా జ్య మం త్ర స్వ రూ ప ము.

హరిః ఓం=సామ్రాజ్యం భౌజ్యం స్వారాజ్యం వైరాజ్యం పారమేష్ట్యం రాజ్యం మహారాజ్య మాధిపత్యమయం సమన్తపర్యాయీ స్యా త్సార్వభౌమ స్సార్వాయుః అంతాదా పరార్ధాత్ పృథివ్యై సముద్ర పర్యంతాయా ఏకరాడితి॥

(౧ సామ్రాజ్యం భౌజ్యం, ౨ స్వారాజ్యం. 3 వైరాజ్యం.)

(౪ పారమేష్ట్యం రాజ్యం, ౫ మహారాజ్యమాధిపత్యమయం)

అర్థము:- త్రిపాత్తులోని మధ్యమపాదము సామ్రాజ్యము, భోజ్యమగును. (౨) స్వారాజ్య, (3) వైరాజ్యములు ఆదియందుఁ గ్రమసృష్టితోను, (3) వైరాజ్యము సంపూర్ణమైన పిమ్మట, (3) వైరాజ్యమే, (౨) స్వారాజ్యముగను, (౨) స్వారాజ్యము, (3) వైరాజ్యముగను విపర్యాసమగును. (పరివర్తనమగును.) అనఁగా త్రిమూర్తులలో ఆద్యంతములందుఁ జెప్పబడుచున్న బ్రహ్మయు, రుద్రుడును దమ అధిసృష్టి సంహారాధికారములతో తారుమారగుటే క్రమాక్రమసృష్టియని చెప్పఁబడును.

తరువాత నాలుగవదగు మహత్తత్వమందు (వ్యాహృతియందు) శుద్ధజీవునకే, ౪ పారమేష్ట్యమనెడి పదము (తురీయపదము) అదియును క్రమక్రమసృష్టివైభవముచే

మొదటప్రకృతి రంజనముగాను అవల స్వయంప్రకాశ పదముగాను రాజ్యమై ప్రాప్తించును. తదనంతరము అయిదవదియగు "జన" వ్యాహృతియందు, సకలాధిపత్యరూపమగు '(౫) మహారాజ్యముతోఁగూడ నీమైదు పదములందు సమంత పర్యాయముగా, (అనగా నీమైదుపదములందు స్వేచ్ఛానుసారముగ) సంపూర్ణవ్యాప్తితో ఆరోహణావరోహణములు చేయుచు చతుస్సముద్రపర్యంతముగల భూమికి ఏకరాజై, సృష్టి, స్థితిలయాంతముగా నీత్రయాధికారమునుకూడ తానొకఁడే పొందునని సారాంశము. ఆస్థితి సదాశివునకే యున్నది.

(౧) మహారాజ్యమాధిపత్యం = సదాశివత్వము, సదాశివుఁడు ఈశానమంత్రస్వరూపుఁడు.

(౨) పారమేష్ఠ్యం= ఈశ్వరుడు తత్పురుషమంత్రస్వరూపుఁడు.

(౩) వైరాజ్యం = రుద్రుఁడు, అఘోరమంత్రస్వరూపుడు.

(౪) స్వారాజ్యం = విష్ణు, వామదేవమంత్రస్వరూపుఁడు.

(౫) సామ్రాజ్యం = బ్రహ్మ, సద్యోజాత మంత్రస్వరూపుఁడు.

— క్రమ సృష్టి. —

(౧) వైరాజ్యం=క్రమసృష్టిలో మూడవవాఁడైన రుద్రుఁడగును.

(౨) సామ్రాజ్యం=(విష్ణువు) కర్మఫలభోక్త మాత్రస్వరూపమగునుగాని తన విష్ణుస్వరూపమందుకూడ సంపూర్ణజ్ఞాన స్వరూపముండదు. ఇతఁడు సంరాట్= బాగుగ ప్రకాశించునభిమాని.

(౩) స్వారాజ్యం=బ్రహ్మ.

మొదటివైరాజ్యము పూర్తికాగా అనగా క్రమసృష్టి పూర్తికాగాయని.

(౧) వైరాజ్యమునకు, మార్పులుగ, రుద్రునకు బ్రహ్మత్వమును.

(౨) సామ్రాజ్యమునకు—మార్పులుగ స్వారాజ్యముగల బ్రహ్మాత్మక రుద్రత్వమును బొందును.

(౩) స్వారాజ్యము=విష్ణువునకుమాత్రము మార్పులు లేవు ఆద్యంతములందుగల సామ్రాజ్య, వైరాజ్యములకుమాత్రమే మార్పులు, బ్రహ్మత్వ అధికారముగలవారిస్థానమున రుద్రత్వ అధికారమును. రుద్రత్వాధికారముగల స్థానమునకు బ్రహ్మత్వాధికారమును మార్పుజెందుచుండును. క్రమసృష్టితో ఒకవిధముగను వ్యత్క్రమములో మరొకవిధముగను మార్పులుగ నగుచుండును. అనఁగా మొదటి క్రమముతో సామ్రాజ్యకర్త బ్రహ్మయు, వైరాజ్యకర్త రుద్రుడుగను, మరల

వ్యుత్క్రమములో, వైరాజ్యకర్త బ్రహ్మయు, సామ్రాజ్యకర్త రుద్రుఁడగును. ఈ లాగున మార్పులు జెందుదురు. మధ్యలోనున్న స్వారాజ్యముమాత్రము మార్పు జెందక ఉభయత్ర విష్ణ్వధికారము క్రిందనేయుండును: భూః, భువః, సువః అనునవి వ్యాహృతులు:

నాలుగవది- మహర్లోకవ్యాహృతి. ఇదిమహత్తత్వము. పారమేష్ఠ్యసంబంధాధికారముగలది. మధ్యలోగలది విష్ణుపదము. రజోగుణముతోఁగూడి సృష్టి. స్థితి. సంహారములనుబొంది జగత్కారణమగును.

సాక్షిత్వముతోను, శుద్ధసత్వప్రధానములగు సృష్టిస్థితిలయాదులతో జగన్నాటకసూత్రధారిత్వము పొందిన పారమేష్ఠ్యమగుదానినే రాజ్యముఖమని చెప్పవచ్చును. అట్టి జగత్కారణమునకుఁగూడ సాక్షియగుటచే అయిదవవ్యాహృతియగు "జన"లోకమునకు మహారాజ్యమునకు విశ్వేశానుఁడు (సదాశివుఁడు) సర్వాధిపత్యమునుబొంది సముద్రపర్యంతమగు అనగాఁ (లోకాలోక) చక్రవాళాంతమువరకు గలసృష్టికంతటికిని భువనములకంతకును గుణభేదములేనట్టి మహాకారణుఁడగును. ఇదే సకల ప్రపంచాధికారము.

—♦ ఈసామ్రాజ్యమంత్రముయొక్క సంపూర్ణార్థవివరము. ♦—

ఇదిమూఁడువిధముల యధికార వర్గముతోనున్నది. అన్నిటికంటె నుపరి వర్గముతో సంపూర్ణాద్వితీయానందముతో ఆత్మస్వరూపమునే వాచ్య వాచకైక రూపమగు ప్రపంచముతో మనకు గుణతుగా నిర్లిప్త సాక్షిభూత తత్త్వముతో ఈశానస్వరూపమగు సదాశివతత్త్వముగా "మహారాజ్యమాధిపత్యముతో స్వరాట్టుగా ఈశానమంత్రార్థముగ దెలియవలెను. ఇది కేవల శుద్ధప్రకృతికి పరాపరముగా నౌపచారికముగా నిమిత్తమాత్రముగా జెప్పఁబడును. ఇందులో సప్తవ్యాహృతులుండవు. వ్యాహృతల కతీతము. తుదకు ఎవఁడు ఏకముగా మిగిలియుండునో అట్టివానివిషయము (సప్తవ్యాహృతుల కతీతము.) ఇది అంతరబాహ్యములం దానంద స్వరూపముతో అద్వితీయమే. ప్రకృతిలీనము. ప్రకృతితోనే రెండవదిగానగును. "తస్యప్రకృతిలీనస్య యఃపరస్స మహేశ్వరః" అను శ్రుతి ప్రమాణము,

రెండవది "పారమేష్ఠ్యంరాజ్యం"పైనజెప్పిన మహారాజ్య మాధిపత్యమగు సదాశివతత్త్వమగు స్వరాట్టునకుఁ గ్రిందిభూమిక రెండవది. ఇది సప్తవ్యా

హృతులలోఁ దుదియు వ్యాహృతియగు మహర్లోకవ్యాహృతి. దీనిక్రిందఁ ద్రివిధ వ్యాహృతులగు "భూః భువః సువః" అనునది యొకవర్గముశోఁ బరంపరలుగా యాతాయాతములతో పునరావృత్తులుగ విలోమానులోమములుగా ఆద్యంతములందు భేదములతోఁగల పరివర్తనముతోనుండును. ఇది భోజ్యము. ఈతురీయ వ్యాహృతిలో పారమేష్ఠ్య సంబంధరాజ్యముగ గ్రింది త్రివిధ బ్రహ్మ, విష్ణు, రుద్ర మూర్తులలో మధ్యలోఁగల విష్ణుస్వరూప తత్త్వముతో రజోగుణముతో క్రింది త్రివర్గముల కతీతముగ గ్రింది త్రివర్గవ్యాహృతులకు నిది సృష్టిస్థితిలయాదుల కాశ్రయమై నిమిత్తకారణభూమికగ సంరాట్టుగ, ఈశ్వరత్వముతోనున్నది. ఇదియు మహత్తత్త్వమే, దీనికిపైన కేవల శుద్ధసత్త్వ ప్రధాన నిమిత్తమాత్రముతో స్వరూప గుణముతో కారణభూమికగనున్నది. అయిదవదియగు సదాశివస్వరాట్టు- ఈశానమంత్రార్థతత్త్వము. సాక్షి మహారాజ్యమాధిపత్యములని నామాంతరములు. ఈ రెండవదానికే రాజ్యమని పేరు ఇది వామదేవమంత్రస్వరూపము. సంరాట్టు ఈశ్వరత్వము. నాలుగవది. అంతరములో శుద్ధసత్త్వప్రధానము. బాహ్యములో రజోగుణముతో జగత్కారణము. దీనికి పైతత్త్వములో నీత్రివిధగుణములుండవు. ఎటుజూచినను సంపూర్ణము, ఆనందము. ఇందులోనుండి భిన్నత్వమైనదే శుద్ధ కేవలజ్ఞానస్వరూపిణి. ప్రకృతిదీనిలోఁగల వ్యాహృతులు "జన, తప, సత్య"ములు. అయిదవదియగు మహారాజ్యాధిపత్యములో (దీనికిపైనున్నదానిలో) నీవ్యాహృతులుండవు. వ్యాహృతులకతీతము. ప్రళయములతో వ్యాహృతులుండును. వ్యాహృతులతోఁ బ్రళయములుండును. రెండును పరస్పర సంబంధములు. పైసదాశివములో ప్రళయమే లేదుగాన వ్యాహృతులుండవు. సర్వాతీతము అద్వితీయ సంపూర్ణతత్త్వముతో దీనిభావబోధకమగును. అందుచేత నీనాలుగవదియగు పారమేష్ఠ్యరాజ్యము విష్ణువ్యాప్తితో విష్ణువుగా మూల త్రివర్గమధ్యలో విష్ణువుగా ఉభయమధ్యలో స్థితిగామార్పుల కవకాశములేకుండా ఆదినుండియైన అంత్యమునుండియైన నే క్రమముతోనైనను మధ్యలోనేవచ్చునదిగానున్నది త్రివర్గ త్రిగుణమూర్తులంధధిష్ఠానముతో వ్యాప్తిగా విష్ణురూపముతో మరల నీత్రివర్గములపైన నాలుగవదిగానున్నది. దీనికివ్యాప్తియే లేనిచో ముందు త్రివర్గ త్రిగుణ త్రిమూర్తుల భేదావభాసమున కవకాశకారణమేయుండదు. ఒకదానిలోనుండి మరొకటిగాఁ గ్రమగుణకారణవ్యాప్తితో తావలెనేకాని అన్నియు నొకేసారి గలుగనేరవు. ఉత్పత్తి విధ్వంసమార్గ మీలాగుననేయగును. ఇది మంత్రభేదములలో వామదేవస్వరూప

మని, సంరాట్టని, శ్రీమహావిష్ణువని, పారమేష్ఠ్యరాజ్యమని లోకముతో మహర్లోకమని, వ్యాహృతితో "మహ"యని మహత్తత్త్వమని నామాంతరములుకలది. దీనిలో జన, తప సత్యములంతర్గతములై యుండును. ఇందులో ప్రకృతిశుద్ధ రజోగుణముతో బహిర్ముఖముతో సృష్టి, స్థితిలయ జగత్కారణమును బొందినదగును. అంతరముతోఁ గేవల సత్త్వగుణ ప్రధాన స్వరూపము. కాబట్టి ద్వివిధముల కవకాశకారణ స్వరూపముగ నేర్పడెను.

సాక్షిత్వముతోను, శుద్ధసత్త్వ ప్రధానముతోనుగల శుద్ధరజోగుణముతో సృష్టిస్థితి సంహారములతో మహాపంచభూత జగత్కారణత్వమును బొందిన పారమేష్ఠ్యమగుదానినే "రాజ్య"మని జెప్పనగును.

దీనికిసాక్షిగా కారణస్వరూపుఁడుగా, భూతస్వరూప జనలోకమునకు, విధ్యేశానుఁడుగ సదాశివుఁడుగ, స్వరాట్టుగ, మహారాజ్యమునకుఁగూడ సాక్షియై నిశ్చలుఁడై సర్వాధిపత్యమునుబొంది సముద్రపర్యంతమగు, లోకాలోకమువఱకుగల సృష్టికంతటికిని సప్తభువనముల కతీతమై నిర్గుణముతో మహాకారకుండగును. సముద్రముతో భూమియు. భూమిలోసముద్రము పరస్పర సంబంధము కలిగియుండును. ఇదే ప్రకృతిపురుషులుగను సూర్యచంద్రాదులుగను, సృష్టికిఁగారణార్థముగను, రాజ్యమునకాధారముగను, స్థితిగను సమన్వయము. ఇదే యీశానమంత్రాభిప్రాయము. పంచభూతములలో నేభూతిసృష్టినిఁ జెప్పినను మిగతభూతములసృష్టి అంతర్గతములుగ తప్పకయుండుననియే తెలియవలెను. ఇవిస్థూల, సూక్ష్మ, కారణసృష్టులతో వాయుభూతాదుల గుణముల నాశ్రయించిన సృష్టితోనుండును. భూతాదుల ననుసరించి సప్తవ్యాహృతులును, వ్యాహృతుల ననుసరించి సృష్టిస్థితిలయములును, వ్యాహృతులతోనే పరివర్తనములై జ్ఞానోదయమగునంతవరకు ఎడతెగనిదిగా బృంహితమగుచు ప్రవృత్తియే యగుచుండును. అందుచేత వేదములలో వ్యాహృతులుగ జెప్పిరి. ఈ వ్యాహృతులను జ్ఞానపరముగాఁ దెలిసినచో నివృత్తిమార్గముతో ధన్యుఁడగును. వ్యాహృతులతోనే లోకములు, లోకాదుల ననుసరించి సృష్టియు నగుచుండును. దీనికిఁగారణము గుణములు. ఈవ్యాహృతులు బాహ్యములోను, అంతములోను ద్వివిధములుగ నున్నవి. బాహ్యములో త్రిలోకాదులుగను అంతరములో త్రినాభిచక్రాదులుగను, ధాతురూపములుగను, కోశాదులుగను, మనదేహమునందున్నవి. జ్ఞానముతోఁ దనయందును అజ్ఞానముతోఁ దనకు బాహ్యమునందున్నవి. ఈరెంటినిఁ దెలియుటే జ్ఞానము. ఇదే శ్మ

యజ్ఞము. అది బాహ్యయజ్ఞము. పరపీడనము. ఇది తనలోఁగల భేదభావము నశించునంతవఱకు నీవాసనలుడుగవు, వాసనలకుఁ దనలోఁదానేమూలము. ఇదే బంధము. దీనితోనే బాహ్యబంధము. వ్యాహృతులకుఁబ్రణవము మూలము. ప్రణవమునకు త్రిపుణ్ణమగు పరబ్రహ్మమేమూలము. ఈప్రణవమును స్వరూపముతోఁజూచిన బ్రకృతిలీనమును, ప్రకృతిలోఁజూచిన నీప్రణవము కామరూప ప్రవృత్తి ప్రపంచమునగును. ఇవి సగుణ నిర్గుణ ప్రవృత్తి నివృత్తి భేదములుగ నుండును. ఈవ్యాహృతులు వేదమంత్రములతో యజ్ఞరూప వ్యాహృతి మంత్రములుగను, పురాణః తంత్రములతో లోకాదులుగను, కాలస్వరూపములుగను ఉపాసనగను అధికారపదవులుగను. భోగరూపములుగను, తత్త్వశాస్త్రములతో స్వరూపకారణములుగను, మనస్సునాశ్రయించి నామ, రూప, గుణ ఫలభేదములతోఁ జెప్పినను; తుదకన్నియు జ్ఞానముతోనే నేకరూపమేయగును. భిన్నమెంతమాత్రములుగానేరవు. మనస్సున్నంతకాలము గుణత్రయములుదప్పవు అవస్థాత్రయములుదప్పవు.

—♦ మూడు, నాలుగు; అయిదవరాజ్య విమర్శనము. ♦—

3 వైరాజ్యం, ౪ స్వారాజ్యం, ౫ సామ్రాజ్యం. ఇవేమఱల వ్యుత్క్రమముతో అయిదవది మూడవదిగను, నాలుగవది సర్వత్ర ఏమార్పులు లేకను, మూడవది అయిదవదిగను, విలోమానులోమములతో బ్రహ్మరుద్రుడుగను, రుద్రుఁడుబ్రహ్మగను మార్పులగుచుండును. బ్రహ్మయందు రుద్రాంశమును, రుద్రునియందు బ్రహ్మాంశముండును. ఇవే సృష్ట్యంశము బ్రహ్మగను, లయాంశము రుద్రుడుగ నగుచుండును. సృష్ట్యంతము లయమును లయాంతము సృష్టియు నగును. బ్రహ్మరుద్రులు పరస్పర సంబంధములతో పరివర్తన లందుచుండురు. ఈ మూడు, నాలుగు, అయిదును జేరి త్రివర్గమనబడు విరాట్ఛరీరము ఇవి భూః, భువః, సువః యను వ్యాహృతిలోకములు.

మూడవదియగు వైరాజ్యము అఘోరమంత్రస్వరూపుఁడగు రుద్రలోకము. రెండవదియగు స్వారాజ్యము వామదేవమంత్రరూప విష్ణులోకము. క్రింది మొదటిది సామ్రాజ్యము సద్యోజాత మంత్ర బ్రహ్మస్థూలమునకు కారణము మహత్తత్త్వములో (శుద్ధతత్త్వములో) రజోంశములో పారమేష్ట్య సంరాట్టులో బాహ్య తమోగుణములో మఱల త్రివృత్కరణముతో సత్త్వ రజస్తమోగుణ పరివర్తనముగల వరుసతో మూర్తులుగఁ దెలియవలెను. త్రివృత్కరణముతో బ్రతిగణమందును

ప్రతిసృష్టియు భేదములగుచుండును. ఈలాగున సమన్వయముతో భేదములకవకాశమే లేదు. భేదములన్నియు ప్రకృతిలో గలిగినవి. గుణములు ప్రకృతిలోనివేను. ఆత్మఒక్కటే ప్రకృతిలో ప్రకృతితో త్రివిధకారణ కార్యముల నిమిత్తముగా మార్పులుగా జెందెనేగాని స్వస్వరూపములో నేమియును లేని పూర్ణస్వరూపమే. ఇదే పరమరహస్యమని తలంపవచ్చును.

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

Printed at the Desabandhu Press, Tadpatri.